UPTO 50 % OFF

లక్కీ ఆడీ సేల్

ఇదిదా సర్ ప్రైజ్!

LUCKY shopping mall

WOMEN • MEN • KIDS

జగదాంబ సెంటర్

దాబా గార్డెన్స్

గోపాలపట్నం - గాజువాక

అనకాపల్లి

ఈనాడు

అల్లూరి సీతారామరాజు

శనివారం 19 జులై 2025

GENERAL SAREES

ప్రింటెడ్ జార్జెట్ శారీస్ 95/- ~~195/-~~	మంగళగిరి ప్రింటెడ్ శారీస్ 99/- ~~199/-~~	వారాహి పట్టు శారీస్ 149/- ~~299/-~~
కేరళ కాటన్ శారీస్ 199/- ~~399/-~~	కుబేరా పట్టు శారీస్ 249/- ~~499/-~~	దివ్య పట్టు శారీస్ 299/- ~~599/-~~
బెంగాలీ కాటన్ శారీస్ 5pcs @ 499	శ్రీకళా శారీస్ 5pcs @ 999	సూపర్ ఫాస్ట్ కాటన్ శారీస్ 4pcs @ 899
ఇక్కత్ మస్లిన్ శారీస్ 4pcs @ 999	పూర్వి సిల్క్ శారీస్ 3pcs @ 799	గ్రీన్ మ్యాంగో శారీస్ 3pcs @ 899
ధరణి పట్టు శారీస్ 349/- ~~699/-~~	మోతి మహల్ బ్లౌజ్ శారీస్ 379/- ~~699/-~~	కాంచీపురం పట్టు శారీస్ 399/- ~~799/-~~
సాఫ్ట్ శిల్క్ శారీస్ 499/- ~~999/-~~	మందాకిని పట్టు శారీస్ 549/- ~~1099/-~~	శిల్క్ ఎంబోజ శారీస్ 599/- ~~1199/-~~
రుద్ర పట్టు శారీస్ 699/- ~~1399/-~~	భాగ్యశ్రీ వర్క్ శారీస్ 749/- ~~1599/-~~	నక్షత్ర పట్టు శారీస్ 899/- ~~1499/-~~
డ్రీమ్ వర్క్ శారీస్ 999/- ~~1999/-~~	గంగోత్రి పట్టు శారీస్ 1099/- ~~2199/-~~	గాయత్రి పట్టు శారీస్ 1199/- ~~2399/-~~

LADIES WEAR

6 లెగ్గింగ్స్	399/-
7 డ్రస్ మెటీరియల్స్	499/-
7 కుర్తీస్	499/-
4 ఫ్యాన్సీ కాటన్ టాప్స్	499/-
3 కుర్తి సెట్	899/-
5 బోటమ్స్	499/-
2 కార్డ్ షర్ట్	799/-
4 వెస్టర్న్ టాప్స్	999/-
7 టీ- షర్ట్స్	499/-
4 వెస్టన్ షార్ట్ ఫ్రాక్స్	999/-
4 నైటీస్	499/-
షరార	UPTO 30% OFF

PATTU SAREES

శ్రీ వేదా పట్టు శారీస్ ₹ ~~2499/-~~ ₹ 1249/-

కంచి పడయా శారీస్ ₹ ~~3999/-~~ ₹ 1999/-

సహస్ర పట్టు శారీస్ ₹ ~~4999/-~~ ₹ 1999/-

యశోద బ్రొకేడ్ శారీస్ ₹ ~~2999/-~~ ₹ 5999/-

క్యాటలాగ్ శారీస్ UP TO 30%

గాగ్రాస్ UP TO 40%

డిజైనర్ వర్క్ శారీస్ UP TO 50%

కలంకారీ గాగ్రాస్ ₹ ~~499/-~~ ₹ 899/-

డిజిటల్ ప్రింటెడ్ హాఫ్ శారీస్ ~~599/-~~ 1199/-

MENS WEAR



OXEMBERG, COOLCOLORS, TWILLS, BLUE JERSEY — Buy 2 @ 1599/-

CANOE, ROOKIES, CRIMSOUNE CLUB, spykar — BUY 2 GET 50% OFF

MUFTI — Flat 50% Off

LINEN CLUB, parx, U.S. POLO ASSN. — Buy 2 Get 2 FREE

Branded Tracks 2@499/-

KILLER, Levi's, FLYING MACHINE — Buy 1 Get 1 FREE

Jeans 2@899/- to 1499/-

Shirts 2@899/- to 1499/-

Cottons 2@899/- to 1499/-

HANDLOOM

4 డోర్ కర్టెన్స్ ₹ 299	4 బెడ్‌షీట్స్ ₹ 499 (4x6)
5 బెడ్‌షీట్స్ ₹ 999 (6x6)	పిల్లోస్ 1+1 ₹ 99
4 టవల్స్ ₹ 199	7 పెట్టీ కోట్స్ ₹ 499

KIDS WEAR

1+1 & COMBO OFFERS

*T&C Apply

విద్యా అవస్థకు ఆనవాళ్లు

పందిరిమామిడిలో పూరిపాకలో జీపీఎస్ పాఠశాల

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏళ్లు గడుస్తున్నా లోతట్టు ప్రాంతాల్లో నేటికి పాకలు, రేకుల షెడ్లలోనే అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు కొనసాగుతున్నాయి. పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ఇబ్బందుల్లేకుండా పక్కా భవనాలు నిర్మిస్తున్నట్లు గత ప్రభుత్వం గొప్పగా ప్రకటించింది. మన్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలకు చాలా చోట్ల పక్కా భవనాలు నేటికీ లేవు. తప్పని పరిస్థితుల్లో పూరిపాకలు, రేకుల షెడ్లు, అద్దె భవనాల్లో తరగతులు నిర్వహించాల్సి వస్తోంది.

★ దేవిపట్నం మండలం లోతట్టు ప్రాంతమైన తున్నూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం పక్కా భవనం లేక రేకుల షెడ్డులో నడుస్తోంది. ఈ కేంద్రంలో 45 మంది పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతలున్నారు. వర్షం కురిస్తే ఇబ్బందులు రెట్టింపు అవుతున్నాయి. పక్కా భవనం మంజూరు చేయాలని ఐటీడీఏ పీవో, ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా ఫలితం లేదని సర్పంచి విజయ భాస్కరరెడ్డి, ఉప సర్పంచి పోసిరెడ్డి పేర్కొన్నారు.

★ రంపచోడవరం మండలం పందిరిమామిడి గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాల ఏళ్ల తరబడి పూరి పాకలోనే నడుస్తోంది. గత ప్రభుత్వం భవన నిర్మాణానికి నాడు-నేడులో రూ. 40 లక్షలు మంజూరు చేసింది. క్షేత్రస్థాయిలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో భవన నిర్మాణం పూర్తి కాలేదు.

★ ఐటీడీఏకు 2.5 కి.మీ. దూరంలో ఉన్న పందిరిమామిడిలోనే పరిస్థితి ఇలా ఉందంటే లోతట్టు ప్రాంతాల్లో ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తున్నూరులో రేకులషెడ్డులో అంగన్‌వాడీ కేంద్రం

శాకంబరిగా ముత్యాలమ్మ

ఆషాఢమాసం ఆఖరు శుక్రవారం పురస్కరించుకుని చింతపల్లి గ్రామస్థుల ఇలవేల్పు ముత్యాలమ్మతల్లి శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి వినాయకరావు, తాడి రమణ ఆధ్వర్యంలో కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు పులిహోర, ప్రసాదాలు పంపిణీ చేశారు. కోడి వెంకటేశ్, జీయో రాము, పంతులు జగన్, గాజుల శ్రీను, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

– చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

మట్టిలో మాణిక్యాలకు మంచిరోజులు!

ఆదర్శ క్రీడా పాఠశాలల ఏర్పాటుకు చర్యలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

మన్యంలో క్రీడాకారులకు మంచి రోజులొచ్చాయి. ఒకప్పుడు వాలీబాల్, విలువిద్య తదితర క్రీడలపై గిరి విద్యార్థులకు ఎంతో ప్రావీణ్యం, పట్టు ఉన్నా సరైన ఆదరణ లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతానికే పరిమితమయ్యేవారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచే వీరికి ప్రోత్సాహం అందించేలా ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికి ఏజెన్సీ పదకొండు మండలాల్లో ఐదు ఆదర్శ క్రీడా పాఠశాలలకు ఏర్పాటుకు కసరత్తు ముమ్మరం చేస్తుంది. ప్రత్యేక క్రీడా పాఠశాలల ఏర్పాటుతో ఏజెన్సీ నుంచి మరింత ప్రతిభావంతులు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉంది.

వాలీబాల్ శిక్షణలో ఉల్లాసంగా..

పాడేరు డివిజన్‌లో వివరాలు

గిరిజన ఆశ్రమాలు : 117
ఆదర్శ క్రీడా పాఠశాలలు : 5
ఏర్పాటుకు నిధులు : రూ.10 కోట్లు(పీఎం జన్‌మన్)
ఎక్కడెక్కడంటే: పాడేరు, గుత్తులపుట్టు, మోదాపుట్టు, కొయ్యూరు, డోకులూరు
ప్రధాన క్రీడలు: విలువిద్య, మల్లయుద్ధం, కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్
పర్యవేక్షణ బాధ్యత: గిరిజన ఆశ్రమాల వ్యాయామ సంచాలకులు, క్రీడా ఉపాధ్యాయులు
ఏజెన్సీలో చదువుతున్న విద్యార్థులు: సుమారు 80 వేల మంది

మంచి అవకాశం

చదువుతోపాటు క్రీడల ప్రాధాన్యం గుర్తించిన ప్రభుత్వం గిరిజన ఆశ్రమాల్లో క్రీడా ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులతో ఎంపికచేసిన పాఠశాలల్లో ప్రత్యేకంగా విద్యాబోధనతోపాటు క్రీడలపై తర్ఫీదు ఇస్తాం. గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాణించాలంటే ఇదొక మంచి అవకాశం. – **రజిని, గిరిజన సంక్షేమ శాఖ, ఉప సంచాలకులు, ఐటీడీఏ**

అద్భుత ప్రతిభ

ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేకపోయినా తమ స్వశక్తి, నైపుణ్యాలతో వందల సంఖ్యలో గిరిజన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారు. విలువిద్య, వాలీబాల్, కబడ్డీ, మల్లయుద్ధం, కరాటేలో ఇక్కడి విద్యార్థుల్లో అద్భుత ప్రతిభ ఉంది. విలువిద్యలో బైరాగినాయుడు జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ కోటాలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. క్రీడలకు ప్రాధాన్యమిస్తూ అరకులోయలో గతంలో క్రీడా గురుకులం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పీఎం జన్‌మన్ నిధులతో గిరిజన ఆశ్రమాల్లో ఐదు క్రీడా ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రాథమిక స్థాయి నుంచే వారికి ప్రత్యేక తర్ఫీదు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

నేటినుంచి తపాలా సేవలకు అంతరాయం

పాడేరు, న్యూస్‌టుడే: ఈనెల 19 నుంచి 22 వరకు భారత తపాలా సేవలకు అంతరాయం ఉంటుందని పాడేరు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ వై.దిలీప్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక కారణాలతో సేవలు నిలిపేస్తున్నామని పేర్కొన్నారు. ఖాతాదారులు గమనించాలని కోరారు. ఈనెల 23వ తేదీ నుంచి యథావిధిగా పోస్టల్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు.

నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, న్యూస్‌టుడే: జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐటీడీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గిరిజన మహిళా అభ్యర్థులు 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్హత కలిగి, రెండు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. జి.ఎన్.ఎం. నర్సింగ్ కలిగిన అభ్యర్థులు మూడు సంవత్సరాలు అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నంలో 8 నుంచి 10 నెలల శిక్షణ అందించి జర్మన్ భాషను నేర్పిస్తారని చెప్పారు. అనంతరం ఉచిత రవాణా సౌకర్యాలు కల్పించి ఆ దేశానికి పంపించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులకు భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.2 లక్షల వరకు జీతం పొందుతారని వివరించారు. పూర్తి వివరాలకు గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ

ఎటపాక, న్యూస్‌టుడే: స్థానిక జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ శిక్షణకు నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్ శుక్రవారం తెలిపారు. 50 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందన్నారు. ఒక్కో బ్యాచ్‌కు 30 మంది చొప్పున రెండు బ్యాచ్‌లు ఉంటాయన్నారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందజేస్తారన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ కార్డు, కుల, విద్యార్హతల పత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 91828 18207 నంబరులో సంప్రదించవచ్చన్నారు

ఆశావహ జిల్లాల అభివృద్ధికి సహకారం

కేంద్రమంత్రి రావ్ ఇంద్రజీత్‌సింగ్ వెల్లడి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఆశావహ జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు, ప్రణాళిక శాఖ మంత్రి రావ్ ఇంద్రజీత్ సింగ్ అన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో ఆశావహ జిల్లాల జాబితాలో ఉన్న అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీఓలు, ఇతర అధికారులతో వేరువేరుగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 49 ముఖ్య అంశాల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని కలెక్టర్లు ఎ.ఎస్.దినేష్‌కుమార్, ఎ.శ్యామ్‌ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధివైపు దూసుకెళ్లాలని కేంద్ర మంత్రి సూచించారు. పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు బి.విజయచంద్ర, ఎన్.జయకృష్ణ వివిధ అంశాలపై కేంద్రమంత్రికి విన్నవించి, నిధులు మంజూరు చేయాలని కోరారు.

★ ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను కేంద్రమంత్రి సందర్శించారు. గిరిజన మహిళలు చేతితో రూపొందించిన పట్టుచీరను పరిశీలించి, మహిళల్ని అభినందించారు. అల్లూరి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, చింతూరు పీఓ అపూర్వభరత్, ట్రైనీ సహాయ కలెక్టర్ సాహిత్, పార్వతీపురం పీఓ శ్రీవాత్సవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాఫీ స్టాల్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి ఇంద్రజీత్ సింగ్, ఇతర అధికారులు

వన్‌ధన్.. పట్టించుకుంటే వందనం!

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఐటీడీఏ, వెలుగు ఆధ్వర్యంలో గతంలో చర్యలు చేపట్టారు. గిరిజనులు సంఘాలుగా ఏర్పడి తయారుచేసిన ఉత్పత్తులను ఐటీడీఏ ద్వారా మార్కెట్‌లో విక్రయించేలా వన్‌ధన్ వికాస్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అనంతగిరి మండలంలోని శివలింగపురంలో 2022 సంవత్సరంలో అప్పటి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ చేతులమీదుగా ఈ కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. రూ.4 లక్షల నిధులతో విస్తరాకులు తయారుచేసే మిషనరీని కొనుగోలు చేశారు. వీటిని వెలుగు ద్వారా మార్కెటింగ్ చేసి వచ్చిన డబ్బులను సంఘాలకు అందజేసేవారు. యంత్రాల వినియోగంపై గిరి మహిళలకు సరైన అవగాహన లేక, మార్కెటింగ్ సక్రమంగా లేక ప్రారంభించిన కొన్ని వారాలకే ఇది మూలకు చేరింది.

బూరుగలోనే బియ్యం పంపిణీ

ఈనాడు కథనానికి స్పందన

అనంతగిరి, న్యూస్‌టుడే: ఎట్టకేలకు మారుమూల బూరుగ, చిన్నకోనెల గ్రామాల ప్రజలకు రేషన్ కష్టాలు తీరాయి. రొంపల్లి పంచాయతీ పరిధిలోని ఈ గ్రామాల్లో గిరిజనులు రేషన్ సరకులు తెచ్చుకునేందుకు సుదూర ప్రాంతాన ఉన్న పంచాయతీ కేంద్రానికి వెళ్లాల్సి ఉంది. సుమారు 16 కిలోమీటర్లు నడిస్తే గానీ సరకులు తెచ్చుకోలేని పరిస్థితి. దీనిపై ఈనెల 12వ తేదీన 'ఈనాడు' ప్రధాన సంచికలో 'పడుతూ లేస్తూ.. కిలోమీటర్లు నడిస్తేనే రేషన్' శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. ఉన్నతాధికారులు గ్రామానికి వచ్చి విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ రెండు గ్రామాల ప్రజలకు జీసీసీ సిబ్బంది బూరుగలోనే రేషన్ సరకులు అందించారు. ఏళ్ల తరబడిగా ఎదుర్కొంటున్న సమస్యకు 'ఈనాడు' చొరవతో పరిష్కారం దొరికిందని కృతజ్ఞతలు తెలిపారు. రెండు గ్రామాల గిరిజనులకు స్థానికంగానే సరకులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టిన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ శంకరరావు, అధికారులకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

బూరుగలో బియ్యం పంపిణీ చేస్తున్న సిబ్బంది

దారి.. మహాదారుణం!

బీఎన్ రోడ్డు గోతులు పూడ్చడంలోనూ జాప్యమే

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

భీమిలి-నర్సీపట్నం (బీఎన్) రోడ్డు.. జిల్లాలోని రహదారుల్లో ప్రధానమైనది. 81 కి.మీ. పొడవుండే ఈ రోడ్డు చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలను కలుపుతుంది. రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయి. 20 ఏళ్లలో దీనికి కనీసం ఒక్కసారి కూడా మరమ్మతులు చేయలేదు. దీంతో చాలాచోట్ల రూపురేఖలు లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో మహాదారుణంగా తయారైంది. గత ఐదేళ్లలో 8 మందికిపైగా గోతుల్లో పడి మృతి చెందారు. 50 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. వందల సంఖ్యలో వాహనాలు మరమ్మతుకు గురయ్యాయి.

గోవాడ కర్మాగారం సమీపంలో చెరువును తలపించే గుంత

నిధులిచ్చినా పనులు శూన్యం: చోడవరం మండలం గంధవరం నుంచి నర్సీపట్నం వరకు, బుచ్చెయ్యపేట మండలం వడ్డాది నుంచి మాడుగుల మండలం తాటిపర్తి వరకూ రహదారి అభివృద్ధికి గత ప్రభుత్వంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) రూ. 110 కోట్లు మంజూరు చేసింది. కానీ.. వైకాపా ప్రభుత్వం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో గుత్తేదారు పనులు గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పనుల్లో పురోగతి లేదు.

గ్రానైట్, క్వారీ వాహనాలు భారీగా తిరగడంతో బీఎన్ రోడ్డు పలుచోట్ల ఛిద్రమైంది. పాలకులు, అధికారులు దీని మరమ్మతులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ రోడ్డులో ప్రయాణమంటే నరకంలా తయారైందంటూ చోడవరానికి చెందిన కొంతమంది న్యాయవాదులు కోర్టులో పిటీషన్ వేశారు. దీంతో న్యాయాధికారి జిల్లా కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 26న కలెక్టర్‌తో సహా మరికొంతమంది అధికారులు న్యాయస్థానంలో హాజరు కావాల్సి ఉంది. దీంతో జిల్లా అధికారిక యంత్రాంగం ఆగమేఘాలపై తాత్కాలికంగా గోతులు పూడ్చే కార్యక్రమం చేపట్టింది. కనీసం ఈ పనులైనా సక్రమంగా చేస్తున్నారా.. అంటే అదీ లేదు. మొత్తం గోతులు పూడ్చడం మానేసి కేవలం పెద్దగుంతలను మాత్రమే కప్పుతున్నారు. వాటిలోనూ కంకర, మట్టి వేసి రోలర్ తిప్పి.. మమ అనిపించేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పనులు ఇప్పటికీ ప్రారంభించలేదు. అధికారులు న్యాయస్థానంలో సమాధానం చెప్పేందుకు తూతూమంత్రంగా పనులు చేస్తున్నారని వాహనదారులు మండిపడుతున్నారు. నాలుగు రోజులు వానలు పడితే ఇప్పుడు కప్పిన మట్టి కొట్టుకుపోయి మళ్లీ గోతులు తేలుతాయి. పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణంపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు...

బీఎన్ రోడ్డు అధ్వానంపై న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది వాస్తవమే. రోడ్డు పరిస్థితిని మేమూ గుర్తించాం. గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. తొలుత ప్రజలకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేస్తున్నాం. తర్వాత పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపడతాం.

– సాంబశివరావు, ఆర్‌అండ్‌బీ ఈఈ, అనకాపల్లి

మీకోసంలో 141 ఫిర్యాదులు

పాడేరు, న్యూస్‌టుడే: మీకోసంలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం మీ కోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్‌ఓ, ప్రత్యేక ఉప కలెక్టర్ లోకేశ్వరరావు సంయుక్తంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా 141 ఫిర్యాదులు అందాయి. తాగునీటి సమస్య, రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తరణలో దుకాణాలు నష్టపోయిన బాధితులకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలని ఎక్కువగా వినతులు అందాయి. పాడేరు మండలం బడిమెల మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పక్కన డ్రైనేజీలు నిర్మించాలని డి.రాజు వినతిపత్రం సమర్పించారు. మీ కోసం ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఉద్యానాధికారి రమేష్‌కుమార్‌రావు, పరిశ్రమలశాఖ ఏడీ రమణారావు, జిల్లా ఆసుపత్రి డిప్యూటీ పర్యవేక్షకులు డాక్టర్ ఎర్రయ్య, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్‌ఓ పద్మలత, ఎస్‌డీసీ లోకేశ్వరరావు

డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం

మాట్లాడుతున్న ఎస్పీ అమిత్ బర్దార్, చిత్రంలో అదనపు ఎస్పీ ధీరజ్ తదితరులు

పాడేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి.. ప్రణాళికతో చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఎస్పీ అమిత్ బర్దార్ ఆకాంక్షించారు. స్థానిక ఆదర్శ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో పేరిట శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సీఐ దీనబంధు, ఎస్సై సురేష్, కళాశాల ప్రిన్సిపల్ హరిబాబు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. పోతంగి పంచాయతీ పనసపుట్టు మోడల్ కాలనీలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై కరపత్రాలు అందజేశారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ కాలనీలో వసతులు కల్పించాలని స్థానికులు కోరారు. తెదేపా మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, నేతలు భీమరాజు, దన్నెరావు, స్వామి పాల్గొన్నారు.

పనసపుట్టు మోడల్ కాలనీలో ప్రచారం చేస్తున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్‌కుమార్

(c) eenadu

విధి నిర్వహణలో అప్రమత్తం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం ఆయన ముంచంగిపుట్టు మండలంలోని బాబుసాల, జోలాపుట్టు పంచాయతీల్లో పర్యటించారు. బాబుసాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పరిసరాల శుభ్రత, తడి, పొడి చెత్తల విభజన, వ్యాధులు, జ్వరాల నివారణకు చేపడుతున్న చర్యలపై గిరిజనులతో మాట్లాడి ఆరా తీశారు. జోలాపుట్టు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. గ్రామాల్లో అందుబాటులో ఉండి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓ సూర్యనారాయణమూర్తి, ఈఓఆర్డీ చిన్నన్న, కార్యదర్శులు ఆనంద్, సూర్యనారాయణ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

బాబుసాలలో పారిశుద్ధ్యంపై ఆరా తీస్తున్న డీపీఓ చంద్రశేఖర్

కలెక్టరేట్లో ఉద్యోగుల గ్రీవెన్స్

పాడేరు, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ పద్మలత, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు సంయుక్తంగా శుక్రవారం ఉద్యోగుల కోసం గ్రీవెన్స్ నిర్వహించారు. ఉద్యోగుల నుంచి ఆరు ఫిర్యాదులు స్వీకరించారు. పదోన్నతులు కల్పించాలని రెవెన్యూ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. పదోన్నతుల్లో 9 నెలలుగా జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.

తగ్గిన వరద.. తొలగిన ఇక్కట్లు

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండి పోశమ్మ ఆలయం వద్ద గోదావరి వరద ప్రవాహం తగ్గింది. అమ్మవారి ఆలయంతోపాటు దుకాణాలు బయటపడటంతో స్థానికులు దుకాణాలను శుభ్రం చేయడంలో నిమగ్నమయ్యారు. వరద ఉద్ధృతికి కొన్ని తాటాకిళ్లు నేలకూలాయి. పాపికొండల విహారయాత్రకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక మీదుగా గంగంపాలెం వైపునకు కొండ మార్గంలో ఇందుకూరుపేట వైపునకు ప్రజలు రాకపోకలు సాగిస్తు

పోశమ్మగండి వద్ద దుకాణాలు

న్నారు. సీతపల్లి వాగులో వరద శాంతించడంతో రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. వరద మరింత తగ్గితే గండిపోశమ్మ అమ్మవారి దర్శనాలు ప్రారంభమవుతాయని అధికారులు పేర్కొన్నారు.

ఘాట్ రోడ్డులో రాకపోకలకు అంతరాయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - చింతూరు ఘాట్‌రోడ్డులో సాంకేతిక లోపంతో లారీలు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు శుక్రవారం అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలియడంతో కొన్ని ఆర్టీసీ బస్సులు, లారీలను మారేడుమిల్లిలోనే నిలిపివేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి మారేడుమిల్లి వైపు లోడుతో వస్తున్న లారీ గుజ్జుమామిడివలస పంచాయతీ వాలమూరు వద్ద ఘాట్ రోడ్డులోని వాలీసుగ్రీవ బొమ్మల మలుపులో సాంకేతిక లోపంతో ఆగిపోయింది. దీని పక్కగా కొంత ఖాళీ స్థలంలో ఉండటంతో చిన్న

నిలిచిన లారీలు

వాహనాలు వెళ్లడానికి ఆస్కారం ఉండేది. వెనుకనే వచ్చిన మరో లారీ పక్కగా వెళ్లేందుకు యత్నించగా చక్రాలు మట్టిలో కూరుకుపోయి నిలిచిపోయింది. ఫలితంగా ఇరువైపులా వాహనాలు బారులుదీరాయి.

అంటగట్టే ముఠా.. కొంటే తంటా!!

★ నకిలీ పత్రాలతో స్థలాలు అమ్మేస్తున్న మాయగాళ్లు
★ వరుస ఉదంతాలతో కలకలం

ఈనాడు-విశాఖపట్నం, మధురవాడ-న్యూస్‌టుడే: 'స్థలాల యజమానులు స్థానికంగా ఉన్నారా? లేరా?... వేరే చోట ఉద్యోగాలు చేస్తున్నారా? విదేశాల్లో ఉంటున్నారా? పట్టాదారుల్లో ఎవరైనా చనిపోయారా?' అని అక్రమార్కులు పక్కాగా ఆరా తీస్తారు. వారెవరూ ఇక్కడ లేరని తేలితే చాలు... రోజుల వ్యవధిలో నకిలీ పత్రాలు సృష్టించేస్తారు. వారసులు, హక్కుదారులుగా చెప్పుకొని దర్జాగా విక్రయించేస్తున్నారు. ఎప్పటికో ఈ విషయం తెలిసి.. అసలైన యజమానులు లబోదిబోమంటున్నారు.

బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీలో అక్రమార్కులు అమ్మేసిన ఓ స్థలం

మధురవాడలో కేటుగాళ్లు

మధురవాడలో స్థలాల విలువ చాలా ఎక్కువ. అందుకే ఇటీవల మధురవాడ కేంద్రంగా నకిలీ పత్రాలు సృష్టించే ముఠాలు పెరిగిపోయాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తుండటంతో ఒక్కో బాగోతం భయటపడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఐదు స్థలాలను నకిలీ పత్రాలతో కబ్జా చేసిన తీరు బయటపడింది. ఈ కేటుగాళ్ల ముఠాలకు కొందరు డాక్యుమెంట్ రైటర్లు, రాజకీయ నాయకులు అండదండగా ఉన్నట్లు సమాచారం.

ఇదీ పన్నాగం: లే-అవుట్లలో ఖాళీ స్థలాల వివరాలు రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి సంపాదిస్తారు. తొలుత ఆ యజమాని చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టిస్తారు. ఆ యజమానికి వారసులుగా ఓ మహిళను చూపించి ఫ్యామిలీ సర్టిఫికెట్ తీసుకుంటారు. ఈ పత్రాలతో స్థలాలు రిజిస్ట్రేషన్ చేయిస్తారు. ఈసీలో చూస్తే యజమాని పేరు అలాగే ఉన్నా..వారసుల పేరు మాత్రం నకిలీ మహిళది ఉంటుంది. ఈసీ చూపించి ప్లాట్లు చేతులు మార్చేస్తున్నారు.

★ అదేవిధంగా తాత ముత్తాతల నుంచి సంక్రమించిన స్థలం అంటూ నకిలీ అడంగళ్, ఎఫ్ఎంబీ సృష్టిస్తున్నారు. వాటి ఆధారంగా జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేసుకుంటారు. ఆ వెంటనే రిజిస్ట్రేషన్ చేసి సొమ్ములు సంపాదిస్తున్నారు.

వెలుగులోకి కొన్నే..

సందర్భం 1 బీచ్ రోడ్డులో రామానాయుడు స్టూడియో సమీపంలో 1986 నాటిదిగా ఒక డాక్యుమెంట్ సృష్టించారు. 2004, 2006, 2009లో మూడుసార్లు రిజిస్ట్రేషన్లు అయినట్లు పత్రాలు సృష్టించి స్థలంలో పాగా వేశారు. నిజమైన యజమానులు తెరపైకి రావడంతో స్టేషన్‌లో విచారణ చేపట్టారు. ఇరువర్గాలను పత్రాలు తీసుకురమ్మని చెప్పగా, అందులో పాగా వేసిన వారి మోసం బయటపడింది. దాదాపు రూ. 15 కోట్ల విలువైన 2,900 గజాలను కొట్టేసేందుకు యత్నించారు.

సందర్భం 2 మధురవాడ షిప్‌యార్డు లే-అవుట్‌లో 1980లో తాతముత్తాతల పేరుతో ఓ అడంగళ్ తెచ్చి నకిలీ పత్రాలు సృష్టించారు. రూ. 7కోట్ల విలువైన స్థలంపై కన్నేయడంతో యజమాని ఫిర్యాదు చేశారు.

సందర్భం 3 మధురవాడ సర్వేనెంబరు 203/14ఏలో బ్యాంక్ ఆఫీసర్స్ లేఅవుట్‌లో నకిలీ పత్రాలు సృష్టించి 1500 గజాలకు పైగా స్థలాన్ని కొట్టేసినట్లు గుర్తించి బాధితులు ఫిర్యాదు చేశారు.

సందర్భం 4 మధురవాడ టీచర్స్ లేఅవుట్‌లో ముగ్గురికి చెందిన 900 గజాలను 150 గజాల చొప్పున నకిలీ పత్రాలతో అమ్మేసిన బాగోతం వెలుగులోకి వచ్చింది. ఖతార్‌లో ఉండే ఓ కుటుంబం మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ముఠా మాటలు నమ్మి తాను ఓ 150 గజాలు తీసుకున్నానంటూ శుక్రవారం మరో బాధితుడు పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించడం గమనార్హం.

రిజిస్ట్రేషన్లు ఎలా?: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిజిస్ట్రేషన్లలో పారదర్శకతకు పెద్దపీట వేసింది. ఇలాంటి సమయంలోనూ నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్స్ జరుగుతుండటంపై అధికారులు, సిబ్బంది పాత్రపైనా ఆరా తీయాలని బాధితులు కోరుతున్నారు.

వారధికి దారొచ్చింది!

ఏడేళ్ల సమస్యకు పరిష్కారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

పురపాలక సంఘం 21వ పరిధిలోని గిరిజన ప్రాంతం లింగాపురం. ఈ గ్రామం చేరుకునేందుకు 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసింది. 2018 నాటికి వంతెన పూర్తయినా ఒకవైపు అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టలేదు. అవసరమైన భూమిని సేకరించే ప్రక్రియలో జాప్యమే ఇందుక్కారణం. ఏడాదిన్నర కిందట రూ.10 లక్షలు పరిహారంగా అందజేసి భూ యజమాని నుంచి వంద మీటర్ల పొడవు, ఆరు అడుగుల వెడల్పు భూమి తీసుకోవడంతో రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం అయింది.

★ కూటమి ప్రభుత్వం వచ్చాక సభాపతి అయ్యన్నపాత్రుడు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.26 లక్షలు మంజూరు చేయించారు. ఈ పనులు పూర్తయితే 767 మంది గిరిజనుల రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయి. పరిసరాల్లోని రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఇళ్లకు తరలించేందుకు వీలవుతుంది. అప్రోచ్ రోడ్డు కార్యరూపం దాల్చక ముందు వర్షాకాలంలో రైతులు నదిలో దిగి రాకపోకలు సాగించాల్సి వచ్చేది. గిరిజనులు అనేక

వంతెనకు నిర్మిస్తున్న అప్రోచ్‌రోడ్డు

సార్లు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కౌన్సిల్ సమావేశంలో ఆందోళనలు చేశారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

★ అప్రోచ్ రోడ్డు లేక వర్షాకాలంలో నదిలో నుంచి ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కులోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవి. రోజుల తరబడి చెత్త వాహనాలను ఊళ్లోనే ఉంచేసే వారు. ఇప్పుడా ఇబ్బందులు తొలగను న్నాయి. ప్రస్తుతం ఇక్కడ 6900 మెట్రిక్ టన్నుల చెత్త పోగుపడింది. దీన్ని బయటకు తరలించేందుకు టెండర్లు పిలిచారు. ఈ పనులు మరో నెల రోజుల్లో మొదలు కానున్నాయి.

★ ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కు పక్కనే రూ.70 లక్షల అంచనాతో జీవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు ఎకరా భూమి కేటాయించారు. ఊళ్లోని సెప్టిక్ ట్యాంకుల నుంచి ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు సేకరించిన వ్యర్థాలను అధిక శాతం వరాహ నదిలో వదిలేసే వారు. ఈ కేంద్రం ఏర్పాటైతే శుద్ధీకరణ ఇక్కడ చేపడతారు. తద్వారా స్వచ్ఛత సాకారమవుతుంది.

★ లింగాపురం నుంచి వంతెనకు కిలోమీటరు ముందు వరకు రోడ్డు గతుకులమయంగా మారింది. దీన్ని సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ.30 లక్షలు అవసరమని ప్రతిపాదించారు. వివిధ వార్డుల నిధులు ఇచ్చేందుకు సభాపతి అయ్యన్న సుముఖత వ్యక్తం చేశారు. వంతెనను ఆనుకుని ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కు ఉంది. ఇక్కడ వాహనాల రాకపోకలకు వీలుగా రూ.26 లక్షలతో కల్వర్టు, సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది.

లింగాపురం సమీపంలో వరాహానదిపై వంతెన

బోరు పనులకు శంకుస్థాపన

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పాలమామిడి పంచాయతీ వనబంగిపాడు, లక్కులు గ్రామాల్లో తాగునీటి సమస్య తీరనుంది. గ్రామాల్లో తాగునీటి బోర్ల నిర్మాణానికి జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి జడ్పీ నిధులు మంజూరు చేశారు. స్థానిక సర్పంచి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు ఈ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఉప సర్పంచి రాముస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వరరామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా పంచాయతీ నిధులతో తాగునీటి పథకం ఏర్పాటు చేసినట్లు పెద్దమట్టపల్లి సర్పంచి లక్ష్మి చెప్పారు. గుర్రాలగొంది తాగునీటి పథకాన్ని ఆమె ఎంపీపీ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. గ్రామస్థులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

వనబంగిపాడులో తాగునీటి బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు

సీసీఆర్‌ఐ లోగో అవిష్కరణ వేడుకలో కాఫీ రైతులు

అరకు కాఫీ రైతులకు గుర్తింపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర కాఫీ పరిశోధనా సంస్థ (సీసీఆర్‌ఐ) లోగో ఆవిష్కరణ వేడుకలకు అరకు కాఫీ రైతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యే అరుదైన గౌరవం దక్కింది. కర్ణాటక రాష్ట్రంలోని చికమగళూరులో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక వేడుకలకు అరకు కాఫీ రైతులు హాజరయ్యారు. కేంద్ర కాఫీ బోర్డు ఉప సంచాలకులు రమేష్ ఆధ్వర్యంలో వీరంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: లక్ష్మీపురం, బుంగాపుట్టు పంచాయతీల్లోని పది పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని లక్ష్మీపురం సర్పంచి త్రినాథ్, గిరిజన సంఘం నాయకులు శ్రీను పేర్కొన్నారు. ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ శుక్రవారం పాడేరులో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం అందించారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కించుమండ ఎస్‌బీఐ సిబ్బందిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని దుర్గమ్మ ఎస్‌హెచ్‌జీ సంఘ సభ్యులు కోరారు. మీకోసంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. బ్యాంకులో రుణాలు ఉన్నాయని తల్లికి వందనం, ఉపాధిహామీ వేతనం, పీఎం కిసాన్ నగదును ఖాతాల్లోంచి సిబ్బంది మళ్లిస్తున్నారని సంఘ అధ్యక్షురాలు గంపరాయి అమ్మి, కార్యదర్శి సీతమ్మ పేర్కొన్నారు.

అల్లం రైతుకు ఆవేదన

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కష్టపడి పండించిన పంటకు ధరలు లేక గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. అల్లం ధరలు అమాంతంగా తగ్గిపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది కేజీ రూ. 100 ఉన్న అల్లం ఈ ఏడాది కేవలం కేజీ రూ. 20కు అమ్ముడుపోతోందని చెబుతున్నారు. అరుకులో శుక్రవారం జరిగిన సంతలో తగిన ధర లేక గిరిజనులు నిరాశ చెందారు.

రహదారిపై పడిన చెట్టు తొలగింపు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి - బోదులూరు రహదారిలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి కుట్రవాడ సమీపంలో ఓ చెట్టు విరిగి పడింది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో సత్యసాయి రక్షిత తాగునీటి పథకం కార్మికులు స్పందించి కొమ్మలను నరికి చెట్టు తొలగించారు

వాగులో కొట్టుకుపోయి యువకుడి మృతి

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ మండలంలోని చొంపి వాగులో గల్లంతై ఓ యువకుడు మృతి చెందాడు. చొంపి గ్రామానికి చెందిన **కొర్రా సుధాకర్ (22)** ఈనెల 16న అరకులోయలో పనికి వచ్చి సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు కాలినడకన బయలుదేరాడు. జాతీయ రహదారి పనుల్లో భాగంగా చొంపి వంతెనను పునర్నిర్మిస్తుండటంతో వాగులో దిగి గ్రామానికి వెళ్లాల్సి ఉంది. అదేరోజు భారీగా వర్షం కురవటంతో వాగు ఉద్ధృతంగా ప్రవహించింది. సుధాకర్ వాగు దాటే క్రమంలో కొట్టుకుపోయాడు. యువకుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు విస్తృతంగా గాలించారు. ఎట్టకేలకు శుక్రవారం ఎండపల్లివలస సమీపంలో గెడ్డ వద్ద మృతదేహం లభ్యమైంది. అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలల ఏర్పాటుకు పరిశీలన

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పెదలోచలి పంచాయతీ మారుమూల వలసపాడు, గొడ్డుగురబంధ గ్రామాల్లో ఎన్ఆర్ఎస్టీలు(నాన్ రెసిడెన్షియల్ ప్రత్యేక శిక్షణ కేంద్రం) ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఐటీడీఏలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఆయా గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎంఈవో బాబూరావు ఆధ్వర్యంలో పెదలోచలి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బి.సత్యారావు, సీఆర్పీ వీరభద్రమ్మ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. బడిఈడు పిల్లల వివరాలు సేకరించారు. రెండు గ్రామాల్లో 12 మంది ఉన్నట్లు గుర్తించారు.

బడిఈడు పిల్లలు, తల్లిదండ్రులతో హెచ్‌ఎం సత్యారావు, సీఆర్పీ వీరభద్రమ్మ

బడుల్లో మెనూ అమలు తప్పనిసరి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా ప్రత్యామ్నాయ పాఠశాలల కోఆర్డినేటర్ కూర్మారావు పేర్కొన్నారు. వంజరి పంచాయతీ అడ్డతీగల గ్రామంలో శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. వారి సామర్థ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజనం మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ కూర్మారావు

సాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గిరిజన రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదలశాఖ సబ్‌డివిజన్ డీఈఈ జనార్దన్ అన్నారు. పెదవలస, కొడిసింగి, కొత్తగూడెం, అసరాడ, జె.రాళ్లగెడ్డ, బొడ్డుమానుపాకలు, నిట్టమామిడిపాలెం గ్రామాల్లో ఉపాధిహామీ ద్వారా చేపట్టిన చెక్‌డ్యాం మరమ్మతు పనులను శుక్రవారం ఏఈఈ నాగరాణితో కలసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా చెక్‌డ్యాంల మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.

చెక్‌డ్యాం పరిశీలిస్తున్న డీఈఈ జనార్దన్, ఏఈఈ నాగరాణి

నేటినుంచి విజయవాడ బస్సుకు రిజర్వేషన్

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు నుంచి విజయవాడ వెళ్లే బస్సుకు శనివారం నుంచి ఏపీఎస్ఆర్టీసీ అధికారులు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ఈ బస్సు బయలుదేరుతుందని, రిజర్వేషన్ సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.

గాయపడిన గుత్తేదారు మృతి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అనంతగిరి ఘాట్‌రోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయపడిన శంకర్ల వెంకటరావు (48) చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. అరకులోయ మండలం చొంపి పంచాయతీ పప్పుడువలస గ్రామానికి చెందిన భవన నిర్మాణ గుత్తేదారు శంకర్ల వెంకటరావు, తన కుమారుడు ప్రవీణ్‌తో కలసి ఈనెల 15న ద్విచక్రవాహనంపై విశాఖ బయలుదేరారు. అనంతగిరి ఘాట్‌రోడ్డు ఏసుక్రీస్తు ములుపువద్ద వాహనం అదుపుతప్పి కింద పడటంతో వెంకటరావు తలపై తీవ్రగాయాలయ్యాయి. కుమారుడు ప్రవీణ్‌కు చేయి విరిగింది. వెంకటరావు విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో మూడురోజులుగా చికిత్సపొందుతూ మృతి చెందారు. శుక్రవారం సాయంత్రం అరకులోయ నుంచి వెంకటరావు మృతదేహాన్ని భవననిర్మాణ యూనియన్ కార్మికులు, గ్రామస్థులు ర్యాలీగా గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. వెంకటరావు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకునేందుకు వెళ్లాల్సి ఉంది. ఇంతలోనే ఈ ప్రమాదంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

ప్రజా సేవలకు అధిక ప్రాధాన్యం

వై. రామవరం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ప్రజా సంబంధ సేవలు, అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో బాపన్నదొర సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆధార్ లేని పిల్లలను గుర్తించాలని, జనన, మరణ ధ్రువపత్రాలు, తల్లికి వందనం వంటి పలు సేవలను కర్మ యోగి యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. పారిశుద్ధ్యం, డ్రైడే, ఫ్రైడే, ఈ-ఆశ్రమ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించాలన్నారు. పి-4 అప్లికేషన్, మరుగుదొడ్లు, గృహ నిర్మాణం, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర

శరభవరంలో పీ4 గ్రామసభ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: శరభవరంలో శుక్రవారం పీ4 గ్రామసభను శరభవరం, కొండపల్లి సర్పంచులు ఎల్.రాజ్యలక్ష్మి, కె.జగన్నాథం అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభలో సచివాలయ పరిధిలో 92 పేర్లు ఆమోదించినట్లు పంచాయతీ కార్యదర్శులు శివ, హేమశ్రీ తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ ఎల్.లక్ష్మణరావు పాల్గొన్నారు.

పెంచిన నిధులు జమ చేయాలి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ పథకంలో గృహ నిర్మాణాలకు పెంచిన నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మన్నపడాల్ కోరారు. ఉప తహసీల్దారు ఈశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం నాయకులు నాగేష్, రంగారావు, బాలరాజు, అచ్చిబాబు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లలకు అర్థమయ్యేలా బోధన

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని ఎంఈవో సత్యనారాయణదొర సూచించారు. అనంతగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ఎంఈవో మాట్లాడారు. కిర్రాబు పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయిని అనంతగిరి పాఠశాలలో నియమిస్తామన్నారు.

ఎంవీవీ సేవలు చిరస్మరణీయం

కొయ్యూరు, న్యూస్‌టుడే: చింతపల్లి మాజీ ఎమ్మెల్యే ఎంవీవీ సత్యనారాయణ 18వ వర్ధంతిని ఆయన స్వగ్రామం కొయ్యూరులో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంవీవీ ఈప్రాంతానికి చేసిన సేవలను తెదేపా నేతలు యు.నాగేశ్వరరావు, చెన్నారెడ్డి, శివరామరాజు తదితరులు కొనియాడారు. ఆయన ఆశయసాధనకు నేతలంతా కృషిచేయాలన్నారు. జీసీసీ మాజీ ఛైర్మన్ ఎంవీవీ ప్రసాద్, ఆయన సోదరులు, తెదేపా నేతలు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సర్పంచులు బాలరాజు, వెంకటలక్ష్మి, చంద్రరావు, నేతలు కె.రామ్మూర్తి, గోవింద్, చిరంజీవి, పి.రాజు, కె.చంద్రరావు, శ్రీరామూర్తి, శ్రీను, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: జీకేవీధి మండలం గుమ్మళ్ల గొంది గ్రామంలో ఎంవీవీ సత్యనారాయణ చిత్రపటానికి తెదేపా నాయకులు నివాళులు అర్పించారు. గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, తెదేపా మండల అధ్యక్షుడు కొండలరావు, నాయకులు రమేష్, మహేష్, రామకృష్ణ, నూకరాజు, పాండురాజు, గిరిబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరులో చీరలు పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు ప్రసాద్ తదితరులు

జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో డేవిడ్ రాజు పేర్కొన్నారు. కె.కోడపల్లి పంచాయతీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. నిల్వ నీటిని పారబోయాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.కోడాపల్లిలో నిల్వ నీటిని పారబోస్తున్న ఆశా కార్యకర్తలు, ఎంపీడీవో

సబ్‌స్టేషన్‌కు మరమ్మతులు

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులోని 33/11 కె.వి. విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు పాడేరు ఈఈ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. కొత్త బ్రేకర్‌ని అమర్చారు. ఈ పనులతో పెదబయలు మండలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్తు సరఫరా లేదు. డీఈఈ ఆనందమురళి, ఏఈ బి.సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుట్టలపై మహిళ హత్య

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం మండలంలో మద్యం విషయమై జరిగిన ఘర్షణలో ఓ మహిళ హత్యకు గురైంది. ఈ ఘటన కూటూరు గుట్టలపైనున్న చింతలగండిలో గురువారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది. ఎస్సై లతశ్రీ కథనం ప్రకారం.. కూటూరుకు చెందిన వల్ల కన్నపురెడ్డి కల్లు విషయమై గ్రామానికి చెందిన వల్ల గంగమ్మతో ఘర్షణ పడ్డాడు. ఈ క్రమంలో చేతిలోని కర్రతో గంగమ్మ తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డుగా వెళ్లిన గంగమ్మ భర్త భీమిరెడ్డిపైనా దాడి చేయడంతో ఆయన చేయి విరిగింది. మృతురాలి కొడుకు మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి శుక్రవారం రాత్రి 7 గంటలకు కూనవరం చేరుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఘటనా స్థలానికి వెళుతున్న సీఐ, సిబ్బంది

గంగమ్మ(పాత చిత్రం)

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులకు గాయాలు

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి ఘాట్‌రోడ్డులో రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అరకులోయ వైపు నుంచి మైదాన ప్రాంతానికి వెళుతున్న పర్యాటకుల కారు, ఎదురుగా వస్తున్న మరో కారు మర్రిగుడ గ్రామానికి సమీపంలోని మలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు గాయాలపాలవగా.. స్థానికులు వారిని అనంతగిరి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం పొంది వారు మైదాన ప్రాంతానికి వెళ్లిపోయినట్లు తెలిసింది.

బైకు దొంగల ఆటకట్టు

హుకుంపేట, న్యూస్‌టుడే: తడిపుట్టు గ్రామంలో ద్విచక్రవాహనం దొంగతనం చేసి పట్టుకుపోతున్న నిందితులని గ్రామస్థులు వెంటాడి పట్టుకొన్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. తాడిపుట్టు సమీపంలో రైతు సుబ్బారావు వరినాట్లు వేసేందుకు తన ద్విచక్రవాహనంపై వెళ్లి రహదారి పక్కన బండి నిలిపారు. దీన్ని గమనించిన గాజువాక ప్రాంతానికి చెందిన హేమంత్, తిశాంత్ వాహనాన్ని తాడిపుట్టు మీదుగా పట్టుకుపోతుండగా.. కొందరు గ్రామస్థులు గమనించి ప్రశ్నించడంతో వారు భయంతో బైక్ వదిలి పరుగులు తీశారు. గ్రామస్థులు వెంటపడి ఒక దొంగను పట్టుకొని విద్యుత్తు స్తంభానికి కట్టి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని ద్విచక్రవాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొంత సమయం తరువాత గ్రామస్థులు మరో దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

నిందితుడిని స్తంభానికి కట్టేసిన గ్రామస్థులు

హుకుంపేటలో వరుస చోరీలు: హుకుంపేటలో వరుస చోరీలు జరుగుతున్నాయి. స్థానిక బరోడా బ్యాంకు ముందు ఉన్న దుకాణంలో వారం రోజుల్లో రెండుసార్లు దొంగతనం జరిగిందని యజమాని కొర్ర లక్ష్మి తెలిపారు. రూ. 20 వేల విలువైన సామగ్రి తీసుకెళ్లిపోయారని చెప్పారు. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డిపో ఎదురుగా అచ్చియమ్మకు చెందిన దుస్తుల దుకాణంలో దుస్తులు చోరీకి గురయ్యాయని ఆమె తెలిపారు.

REAL ESTATE
GENERAL
TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	87	76
లైవ్	109	96
డ్రెస్డ్	158	162
స్కిన్‌లెస్	180	172

మూడు నెలల్లో సికెల్‌సెల్ ఎనిమియా పరీక్షలు

పీహెచ్‌సీ సిబ్బందితో జాయింట్ డైరెక్టర్ ప్రసన్న

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సికెల్‌సెల్ ఎనిమియా గుర్తింపు పరీక్షల లక్ష్యాన్ని మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు సికెల్‌సెల్ ఎనిమియా రాష్ట్ర సంయుక్త సంచాలకుడు డాక్టర్ ప్రసన్న తెలిపారు. శుక్రవారం ఆమె రాజేంద్రపాలెం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని 19.19 లక్షల మందికి పరీక్షలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 12.65 లక్షల మందిని పరీక్షించాం.. 2,135 మందికి సికెల్‌సెల్ ఎనిమియా ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో 1.50 లక్షల మందికి పరీక్షలు చేయాల్సి ఉందన్నారు. వైద్యాధికారి హేమంత్, సికెల్‌సెల్ ఎనిమియా స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్, కన్సల్టెంట్ డాక్టర్ సౌమ్య, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బాబ్జి, సీహెచ్‌వో ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొందాం

చింతూరు, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనవచ్చని ఎన్డీఆర్‌ఎఫ్ కమాండర్, ఇన్‌స్పెక్టర్ రిషి ప్రకాష్ పిలుపునిచ్చారు. ఏజీ కోడేరు, మల్లెతోట ఆశ్రమ పాఠశాలల్లో విపత్తుల సమయంలో అప్రమత్తతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భవనాలు కూలి శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుంటే ఎలా రక్షించుకోవాలో ప్రదర్శనపూర్వకంగా వివరించారు. గుండెపోటు వస్తే బాధితులను ఆసుపత్రికి తరలించేలోగా సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. తహసీల్దార్ హుస్సేన్, సర్పంచి సుబ్బలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది

తక్షణ వైద్యం.. తప్పుతుంది ప్రమాదం!

జిల్లావ్యాప్తంగా పాముకాటు కేసులు పెరుగుతున్నాయి. బాధితులకు తక్షణ వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ఆసుపత్రుల్లో విష విరుగుడు(యాంటీ వీనమ్) మందు అందుబాటులో ఉన్నా.. సమయానికి చేరుకోలేక కొందరు.. ఆందోళనతో మరికొందరు.. నాటువైద్యాలతో కొంతమంది మృత్యువాత పడుతున్నారు. ఏటా వర్షాలంతోపాటు వరదల సమయాల్లో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది. అల్లూరి జిల్లాలో గత మూడేళ్లలో 3,856 మంది పాముకాటుతో చికిత్స పొందగా సుమారు 15 మంది మృతి చెందారు. – న్యూస్‌టుడే, పాడేరు

పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాముకాటుకు గురైన మహిళ

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

✦ పాము కరిచిన చోట కట్టు కట్టకూడదు. ✦ ఆ ప్రాంతాన్ని సబ్బుతో శుభ్రంగా కడగాలి. ✦ కాటువేసిన భాగం నుంచి నోటితో విషాన్ని తీయరాదు. ✦ కరిచిన పాము దొరికితే దాన్ని బంధించి ఆసుపత్రికి తీసుకొచ్చి చూపిస్తే దాని ఆధారంగా చికిత్స చేయవచ్చు.

అందుబాటులో మందులు..

అల్లూరి జిల్లాలోని 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 3,558, సీహెచ్‌సీల్లో 880, మూడు ఎస్‌డీహెచ్‌ల్లో 792, జీజీహెచ్‌లో 40 మొత్తం 5270 టీకాలు అందుబాటులో ఉండగా.. గత నెల నుంచి ఇప్పటివరకు 1175 వినియోగించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు స్నేక్ వీనమ్ పంపిణీ చేసినట్లు సెంట్రల్ డ్రగ్ స్టోర్ (సీడీఎస్) అధికారులు తెలిపారు.

వర్షాకాలంలో..

ప్రస్తుతం వర్షాకాలంలో పుట్టలు, బొరియల నుంచి పాములు గట్లపైకి చేరే అవకాశం ఉంటుంది. అలాగే వేడి ప్రదేశాలను ఎంచుకునే క్రమంలో ఇళ్ల పరిసరాలకు చేరతాయి. ఏటా జులై నుంచి సెప్టెంబరు వరకు.. వర్షాల సీజన్ కావడంతో మన్యంలో గిరిజనులు ముమ్మరంగా వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. పంట పొలాల్లో గట్లపై అనువుగా ఉండడంతో సర్పాల సంతతి పెరుగుతుంది.

ఆరు గంటల్లోపు ఆసుపత్రికి..

పాముకాటుకు గురైన బాధితులను ఆరు గంటల్లోపు ఆసుపత్రికి చేర్చాలి. పాడేరు జీజీహెచ్‌లో పూర్తిస్థాయి చికిత్స అందిస్తాం. గాయాలైన చోట కట్టు కట్టకుండా శుభ్రంగా కడిగి ఆసుపత్రికి తరలించాలి. – డాక్టర్ విశ్వేశ్వరరావునాయుడు, ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌ఓ

సీఐ ఉదారత

దివ్యాంగులతో మాట్లాడుతున్న సీఐ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: తన సొంత నిధులతో ట్రైసైకిళ్లు కొనుగోలు చేసి దివ్యాంగులకు అందించి ఉదారత చాటుకున్నారు గూడెంకొత్తవీధి సీఐ వరప్రసాద్. జీకేవీధి పంచాయతీ చైతన్యనగర్ గ్రామానికి చెందిన రాము, గాలికొండ గ్రామానికి చెందిన మరో దివ్యాంగునికి సీఐ తన సొంత నిధులతో ట్రైసైకిళ్లు కొనుగోలు చేసి శుక్రవారం వీటిని అందించారు. దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేశారు.

11వ రోజుకు కార్మికుల సమ్మె

దేవీపట్నం, న్యూస్‌టుడే: వేతన బకాయిలు చెల్లించాలన్న డిమాండుతో సత్యసాయి రక్షిత తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరింది. సమ్మె కారణంగా మన్యంతోపాటు మైదాన ప్రాంతాల్లోని 80 గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొల్లిశెట్టి సత్యనారాయణ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపినట్లు కార్మిక సంఘ ప్రతినిధి వీరబాబు పేర్కొన్నారు.

డోలీలో గర్భిణి తరలింపు

సీలేరు, న్యూస్‌టుడే: రహదారి సౌకర్యం లేకపోవడంతో గర్భిణిని డోలీకట్టి వాగును దాటించారు. దుప్పులవాడ పంచాయతీ చట్టిసిల్లి గ్రామానికి చెందిన కిల్లా సావిత్రికి నెలలు నిండడంతో శుక్రవారం ఉదయం నుంచి పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. ఈమెను సీలేరు పీహెచ్‌సీకి తరలించడానికి మార్గమధ్యలో పిల్లిగెడ్డ వాగు దాటాలి. ఇటీవల వర్షాలకు వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో డోలీ కట్టి ఆమెను పిల్లిగెడ్డ వాగు దాటించారు. అప్పటికే సిద్ధంగా ఉంచిన అంబులెన్సులో సీలేరు పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ఆమె మగబిడ్డను ప్రసవించింది. అధికారులు స్పందించి రహదారి సదుపాయం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

డోలీలో గర్భిణిని వాగు దాటిస్తున్న గ్రామస్థులు

అదే పేరు.. మారని తీరు

గుమ్మకోటలో

కురిడి సచివాలయంపై

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతోంది. పథకాలు, కార్యాలయాల పేర్లు మారినా పలువురు అధికారులు ఇంకా వైకాపా జపమే చేస్తున్నారు. కురిడి సచివాలయంపై ఇప్పటికీ నవరత్నాల లోగో కొనసాగుతోంది. దీనిపై కూటమి నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామ సచివాలయంపై నేటికీ మాజీ సీఎం జగన్ చిత్రం కొనసాగుతోంది. సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

ఆదమరిస్తే అంతే సంగతులు!

గోమంగి, సంతబయలు మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డులో కల్వర్టు ఇటీవల వర్షాలకు కోతకు గురైంది. ఇక్కడ ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదాలు జరిగే ముప్పు ఉంది. ఈ మార్గంలో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని జడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు తదితరులు కోరుతున్నారు. – పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

నిధులు వృథా.. తప్పని వ్యథ

అరడకోటలో వృథాగా సోలార్ పలకలు

పెదబయలు మండలం అరడకోట పంచాయతీ బొంగదారి జలపాతం నుంచి గ్రావిటీ ద్వారా నీరు అందించేలా ఏర్పాటు చేసిన సోలార్ పథకం మరమ్మతులతో నిరుపయోగంగా మారింది. సీతగుంట పంచాయతీలోని ఎనిమిది గ్రామాల ప్రజల తాగునీటి అవసరాల కోసం రూ.మూడు కోట్లతో నిర్మించిన ఈ పథకానికి విద్యుత్తుతోపాటు రూ.లక్షలు వెచ్చించి సోలార్ పరికరాలు అమర్చారు. ప్రస్తుతం ఇవి అలంకారప్రాయంగా మారి, సౌర పలకలు పాడవుతున్నాయి. తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయిస్తే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, పెదబయలు

అ వీ ఇ వీ
సంక్షేమ పథకాల అమల్లో విఫలం

చింతపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను అందించామని గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య అన్నారు. శుక్రవారం ఎర్రబొమ్మలు గ్రామంలో వైకాపా నాయకులు సమావేశమయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు, సర్పంచి పండయ్య, నాయకులు సుబ్బారావు, బాలరాజు, గంగన్నపడాల్ తదితరులు పాల్గొన్నారు.

పాలమామిడిలో జ్వరాల విజృంభణ

చింతపల్లి, న్యూస్‌టుడే: అంజలీశనివారం పంచాయతీలోని మారుమూల పాలమామిడి గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజై శుక్రవారం కోరారు. ఈ గ్రామంలో పలువురు జ్వరాలతో బాధపడుతున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన గెమ్మెలి ఝాన్సీ(12) తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ సరైన వైద్యం సకాలంలో అందక మరణించినట్లు తెలిపారు. రహదారి సదుపాయంలేక గిరిజనులు వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

విద్యాప్రమాణాల మెరుగుకు చర్యలు

అనంతగిరి, న్యూస్‌టుడే: విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుకు అధికారులు, పాఠశాలల సిబ్బంది చర్యలు చేపట్టాలని జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు అన్నారు. అనంతగిరి బాలికల-1 పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థినులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. మన్యంలో విద్యాప్రమాణాలు బాగోలేని కారణంగానే ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు పూర్తిగా దిగజారినట్లు చెప్పారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు

చల్లగా చూడాలి.. దండిగా పండాలి

చింతపల్లిలో సమరసత సేవ ఫౌండేషన్ సభ్యుల ర్యాలీ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు చింతపల్లిలో ర్యాలీ నిర్వహించారు. భక్తులు నారాయణదాస్, సహదేవ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా ఆలయం నుంచి పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. కొండవంచులు, పెద్దురు, బైలకించంగి, చరపల్లి, బెన్నవరం తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిపాటలు పాడుతూ ఊరంతా తిరిగారు. ప్రజలందర్నీ చల్లగా చూడాలని, దండిగా పంటలు పండాలని ప్రార్థించారు. ఆలయం వద్ద భజన, అన్నసమారాధన జరిగింది.

శాకంబరిగా ముత్యాలమ్మ

ఎటపాక, న్యూస్‌టుడే: నెల్లిపాకలో ముత్యాలమ్మ అమ్మవారు శుక్రవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించారు. అంతకుముందు అమ్మవారి నామస్మరణ చేస్తూ మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. సమరత సేవా ఫౌండేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నెల్లిపాక ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో మహిళలు

మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమష్టిగా పని చేసి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని నూతనంగా నియమితులైన ఛైర్‌పర్సన్ కిల్లో ఊర్మిళ అన్నారు. శుక్రవారం ఆమె చింతపల్లి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం తెదేపా నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఛైర్‌పర్సన్‌ను పలువురు అభినందించారు. తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, రీమల ఆనంద్, అంద్రుబు లక్ష్మణ్, మధు, గంగరాజు, బేతాళుడు, కంఠంనాయుడు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన ఊర్మిళ

మన్యంలో మంచు సోయగాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మన్యంలో రెండు రోజులుగా మంచు సోయగాలు కనువిందు చేస్తున్నాయి. ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ, వర్షంతో భిన్న వాతావరణం నెలకొంది. పర్యాటక కేంద్రం చాపరాయిలో మంచు అందాలను పర్యాటకులు ఆస్వాదిస్తున్నారు.

కాలనీల కష్టాలు పట్టించుకోరా?

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పునరావాస కాలనీల కష్టాలు పట్టించుకోరా అని ఎంపీపీ లక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి సంతోశ్‌కుమార్ ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితుల కోసం ఎటపాకలో కాపారం, కన్నాయిగూడెం, రాంగోపాలపురం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న పునరావాస కాలనీలను శుక్రవారం సందర్శించారు. వీఆర్‌పురం మండలంలోని ఇప్పూరు, కొల్లూరు, గొందూరు, కొటారుగొమ్ము, కల్తునూరు, చొక్కనపల్లి, తుష్టివారిగూడెం నిర్వాసిత కుటుంబాలతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం లేకపోవడంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్పంచి లక్ష్మి, సత్తిబాబు, సత్యనారాయణ, లక్ష్మణరావు, సుబ్బారావు, సుందరయ్య, శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం కాలనీ నివాసితులతో మాట్లాడుతున్న ఎంపీపీ తదితరులు

ఏడాదిలో ఎన్నో పథకాలు

ఎటపాక: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు నెల్లిపాకలో శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏడాదిలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. తెలుగు యువత నాయకులు శ్రీకాంత్, వెంకన్న, రామకృష్ణ, నరేష్, శ్రీను, ఠాగూర్, నగేష్, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

నెల్లిపాకలో తెదేపా నాయకుల ప్రచారం

మాదక ద్రవ్యాలతో జీవితాలు చిత్తు

గంగవరం: మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలు చిత్తవుతాయని, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై వెంకటేష్, శిక్షణ ఎస్సై రామకృష్ణ విద్యార్థులు, యువతకు సూచించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల, వసతి గృహం, జడ్పీ పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. హెచ్‌ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయిని ఉమాదేవి, సిబ్బంది, పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సైలు

లబ్ధి చేకూర్చేలా ఉపాధి పనులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు ప్రజలందరికీ లబ్ధి చేకూర్చేలా ఉండాలని, ఆయా పనుల్లో అవినీతి జరిగితే చర్యలు తప్పవని సామాజిక తనిఖీ బృందాల రిసోర్సు పర్సన్ పున్నపునాయుడు పేర్కొన్నారు పుల్లంగి, ఆకుమామిడికోట, తాడేపల్లి, వేటుకూరు పంచాయతీల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఆకుమామిడికోటలో వారపుసంత సందర్భంగా గిరిజనులకు సామాజిక తనిఖీలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సర్పంచులు జార్జిబాబు, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, మల్లీశ్వరి, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఏపీవోలు మణికుమారి, రెడ్డిబాబు పాల్గొన్నారు.

గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులు

అటవీ అభ్యంతరాలు అన్యాయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజనుల ఆధీనంలో ఉన్న భూములపైనా అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని గిరిజన సంఘ నాయకుడు మొట్టిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ శాఖ రేంజ్‌ల పరిధిలోని గ్రామాల్లో గిరిజనుల భూములకు పట్టాలు ఉన్నప్పటికీ, అవి అటవీశాఖకు చెందినవంటూ అధికారులు భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. కొన్ని గ్రామాల్లో ఇప్పటికే గ్రామసభలు పెడుతూ, భూములను ఖాళీ చేయాలంటున్నారని ఆరోపించారు. గిరిజనులంతా సంఘటితమై కలెక్టర్, ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతులు అందజేసినట్లు పేర్కొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

హుకుంపేట: అంకితభావంతో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని డిప్యూటీ డీఈవో చెల్లయ్య పేర్కొన్నారు. శోభకోట పంచాయతీ ఈదులగొంది మండల పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ.. ఆయన సేవలను కొనియాడారు. సర్పంచి శశిభూషన్ నాయుడు పాల్గొన్నారు.

శ్రీనివాస్ దంపతులను సత్కరిస్తున్న డిప్యూటీ డీఈవో, గ్రామస్థులు

25న 'హలో విద్యార్థి.. చలో విజయవాడ'

రంపచోడవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 25న 'హలో విద్యార్థి.. చలో విజయవాడ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షుడు ఐవీ రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవనంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నిరసన కార్యక్రమ గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. నాగరాజు, నగేష్, చంద్రశేఖరరెడ్డి, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: జీలుగులపాడు సమీపంలో గోస్తనీ నదిపై వంతెన పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. – సన్యాసిరావు, గ్రామస్థులు, ✔: త్వరలో పనులు ప్రారంభిస్తాం. – గణేష్, గిరిజన సంక్షేమశాఖ ఏఈ

పెదబయలు, న్యూస్‌టుడే: ?: పర్రెడ పంచాయతీ ఉర్రాడలో గ్రావిటీ పథకం మూలకు చేరి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. – మత్స్యరాజు, ఉర్రాడ, ✔: మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం. – మత్స్యలింగం, చిన్ననీటిపారుదల శాఖ, జేఈ

రంపచోడవరం, న్యూస్‌టుడే: ?: రంపచోడవరం - పెదగెద్దాడ రహదారి మలుపులో తుప్పలు పెరగడంతోపాటు ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. – పతి రమేష్, పెదగెద్దాడ, ✔: తుప్పలతోపాటు ఎండిన చెట్లను తొలగించేందుకు చర్యలు చేపడతాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, రంపచోడవరం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ?: అమినాబాద్ నుంచి కొమరాపురం వెళ్లే మార్గం గోతులమయంగా ఉంది. – చిన్నారావు, రాజవొమ్మంగి, ✔: పరిశీలించి మరమ్మతు చేయిస్తాం. – యాదగిరీశ్వరరావు, ఎంపీడీవో

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ?: కొండపడ గ్రామంలో రోడ్డు పక్కనే భారీ వృక్షం మొదలులో తొర్ర ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. దీన్ని తొలగించాలి. – రామన్న దొర, స్థానికుడు, ✔: గ్రామస్థుల సహకారంతో తొలగించేందుకు చర్యలు చేపడతాము. –శ్రీదేవి, ఏఈ, ర.భ.శాఖ, ముంచంగిపుట్టు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: స్థానిక సీఎస్ఐ చర్చి ఎదురుగా పైపులైను మరమ్మతు కోసం తవ్విన గొయ్యిని అలాగే వదిలేశారు. రహదారికి పక్కనే ఉండటంతో రాత్రి సమయాల్లో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – త్రిత్వదాసు, మారేడుమిల్లి, ✔: పంచాయతీ కార్మికులతో గోతిని పూడ్పిస్తాం. – శ్రీనివాసరావు, ఈవోఆర్డీ

ట్రాఫిక్ నియంత్రణకు చొరవ

స్పందనకు వందనం

చింతపల్లి: చింతపల్లిలో ప్రధాన రహదారిపై వాహనాలు నిలిపేస్తుండటంతో ప్రాంతీయ ఆసుపత్రికి రోగులు, అంబులెన్సుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై ఈనెల 18న 'ఈనాడు'లో 'మేమున్నాం మీకుతోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి సీఐ వినోద్‌బాబు స్పందించారు. చింతపల్లి ప్రధాన కూడలిలో ప్రైవేటు వాహనాలు నిలిపి ఉంచకుండా పోలీసులను విడతల వారీగా గస్తీ ఉంచుతున్నారు. ద్విచక్రవాహనాలు రహదారికి ఒకవైపు నిలిపేలా చర్యలు తీసుకున్నారు.

సారొస్తారా.. పరిష్కారం చూపుతారా?

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నేడు

ప్రజా సమస్యలపై చర్చించి వాటికి పరిష్కారం చూపేందుకు మూడు నెలలకోసారి నిర్వహించే మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాలు మొక్కుబడి తంతుగా మారాయి. ఆయా శాఖల అధికారులు హాజరుకాకుండా వారి స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపుతున్నారు. రాజవొమ్మంగి మండల పరిధిలో 29 శాఖలకు చెందిన అధికారులున్నారు. వీరిలో సమావేశాలకు విధిగా హాజరయ్యే వారిని వేళ్ల మీద లెక్కించొచ్చు. వారి స్థానంలో వచ్చే కింది స్థాయి సిబ్బంది ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని బదులిచ్చి మిన్నకుండిపోతున్నారు. ఫలితంగా సమావేశాలు కంటితుడుపుగా మారుతున్నాయి. సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపుతామని చెబుతున్నా.. ఇప్పటి వరకు గైర్హాజరైన వారిలో ఒక్కరిపైనా చర్యల్లేకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.
– రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

లబ్బర్తి వెళ్లే రోడ్డు పరిస్థితి ఇలా

సమస్యలివీ.. పరిష్కారం చూపరూ!

✦ రాజవొమ్మంగి శివారున వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తే శ్రీరామ్‌నగర్, శాంతినగర్, వయ్యేడు, బూరుగుపల్లి, ముర్లవానిపాలెం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. నెల్లిమెట్ల, లబ్బర్తి తదితర ప్రాంతాల్లో వాగులు పొంగితే రాకపోకలకు ఇబ్బందులు తప్పవు. ఆయా చోట్ల వంతెన నిర్మాణాలు చేపట్టాలి. తంటికొండ రహదారి నుంచి గింజర్తి, ఎర్రంపాడు మీదుగా వట్టిగెడ్డ రహదారి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ✦ మొల్లిమెట్ల, సీతారామపురం, లబ్బర్తి, లాగరాయి ప్రాంతాలకు, లక్కవరప్పాడు నుంచి రాజుపేట తదితర ప్రాంతాలకు వెళ్లే రోడ్లు రాళ్లుపైకి తేలి అధ్వానంగా ఉన్నాయి. డి.మల్లవరం, శాంతినగర్-వయ్యేడు తదితర గ్రామాలకు వెళ్లే ఏడు రోడ్ల నిర్మాణాలు ప్రారంభమైనా నేటికీ పూర్తికాలేదు. ✦ బడదనాంపల్లి పంచాయతీ రాజుపేట, లబ్బర్తి పంచాయతీ కొత్తపాలెం గ్రామాల ప్రజలు మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారు.

విద్యాశాఖ అధికారుల తీరు సరికాదు

గూడెంకొత్తవీధి: విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేక గిరిజన గ్రామాల్లో పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్య అందడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన శుక్రవారం జీకేవీధిలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ్యులు మాట్లాడుతూ.. తమ పంచాయతీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అధికశాతం ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం వల్ల బాలలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఎంఈవో రామన్న, ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యాసామర్థ్యంపై పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటి ఆధారంగా వెనకబడిన పిల్లలకు ప్రత్యేకంగా పాఠాలు బోధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులను సర్దుబాటు చేశామని, డీఎస్సీ నియామకాల్లో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు వస్తారని పేర్కొన్నారు. గుత్తేదారులు, అధికారులు కుమ్మక్కై పనులు చేపడుతున్నారని పలువురు ఆరోపించారు. ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనాలు విడుదల చేయాలని కోరారు. కొత్తగా వచ్చిన తహసీల్దార్ అన్నాజిరావు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్‌లను సత్కరించారు. వైస్ ఎంపీపీలు ఆనందరావు, దేముడు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తున్న ఏటీడబ్ల్యూవో జయనాగలక్ష్మి

(c) eenadu

బదిలీ ఉత్తర్వులకు ఏఎన్ఎంల ఎదురుచూపులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏఎన్ఎం గ్రేడ్-3గా పని చేస్తున్న వారు బదిలీ ఉత్తర్వుల కోసం శుక్రవారం రాత్రి వరకు కార్యాలయం వద్ద వేచి చూస్తూనే ఉన్నారు. పరస్పర, రిక్వెస్ట్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి కౌన్సెలింగ్‌ను పూర్తి చేశారు. అందుకు సంబంధించిన ఉత్తర్వుల కోసం కార్యాలయంలోనే పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏఎన్ఎంల బదిలీలపై ఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు, సిబ్బందిలో ఏమాత్రం మార్పు రాకపోవడంపై ఆరోగ్య కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కోర్టు అనుమతి లేకుండా బ్యానర్లు, షెడ్లు కట్టొద్దు

జిల్లా న్యాయమూర్తి సాయికల్యాణచక్రవర్తి ఆదేశం

గుంటూరు లీగల్ న్యూస్‌టుడే: జిల్లా కోర్టు ఆవరణతోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి ఆదేశించారు. జిల్లా కోర్టు ఆవరణలో కొన్నిచోట్ల అపరిశుభ్రంగా ఉందని, కొంతమంది వెదురుకర్రలతో షెడ్లను నిర్మించారని, మరికొన్నిచోట్ల బ్యానర్లు కట్టారని వాటిని వెంటనే తొలగించాలని బార్ అసోసియేషన్ న్యాయవాదులను కోరారు. కోర్టు వద్ద మంచి వాతావరణం ఉండేలా అందరూ సహకరించాలని సూచించారు. ఇక నుంచి జిల్లా కోర్టు ఆవరణలో బ్యానర్లు కట్టాలన్నా.. షెడ్లను ఏర్పాటు చేయాలన్నా.. జిల్లా కోర్టు అనుమతి పొందాలని పేర్కొన్నారు. కోర్టులో పలువురు బహిరంగంగా ధూమపానం చేస్తున్నారని, ఇది పలువురికి తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందన్నారు. చట్ట ప్రకారం బహిరంగ ధూమపానం చేయరాదని ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీటిపై తక్షణం చర్యలు చేపట్టాలని జిల్లా జడ్జి సాయికళ్యాణచక్రవర్తి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపునకు ఈ-లాటరీ నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్, ప్రత్యామ్నాయ ప్లాట్ల కేటాయింపునకు శనివారం విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో ఈ- లాటరీ జరగనుందని సీఆర్డీఏ కార్యాలయం శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ ద్వారా నవులూరు 2, కురగల్లు 1, 2, నిడమర్రు 1, 2, అబ్బరాజుపాలెం, అనంతవరం, రాయపూడి 1, 2, లింగాయపాలెం, బోరుపాలెం, నెక్కల్లు, ఉద్దండరాయునిపాలెం గ్రామాలకు చెందిన రైతులకు 126 ప్లాట్లను కేటాయిస్తారు.

హోరెత్తిన వాన..

- జిల్లావ్యాప్తంగా భారీవర్షం
- మేడికొండూరులో 13.6 సెం.మీ.

కలెక్టరేట్, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి దాటాక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అత్యధికంగా మేడికొండూరు మండలంలో 13.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. గత నెల రోజులుగా వర్షాల్లేక ఎదురుచూస్తున్న అన్నదాతకు ఈ వర్షం సంతోషాన్నిచ్చింది. సాగుకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడినట్లేనని రైతులంటున్నారు.

పర్చూరు రోడ్డులో నేలచప్టాపై వరద ప్రవాహంతో నిలిచిన ఆర్టీసీ బస్సు, వాహనాలు

నగరంలో చెరువుల్లా రోడ్లు...

శుక్రవారం కురిసిన భారీ వర్షానికి గుంటూరు నగరంలో రోడ్లు చెరువులా మారిపోయాయి. ప్రధాన రహదారులపైకి మురుగునీరు పోటెత్తింది. వర్షం తగ్గాక శుక్రవారం సాయంత్రానికి కూడా అవి చెరువుల్లానే కనిపించాయి. నల్లపాడు నుంచి గుంటూరు నగరంలోకి వచ్చే మార్గంలో ప్రధాన డ్రెయిన్ మూత పడిపోవడంతో అక్కడ నీరు పోయే మార్గం లేక రోడ్లపైకి పోటెత్తింది. ప్రధాన రోడ్లపైకి రావాలంటే మోకాళ్ల లోతు నీళ్లలో వెళ్లాల్సి వచ్చింది. అరండల్‌పేట, అమరావతి రోడ్డు, మిర్చియార్డు, వైజంక్షన్, బ్రాడీపేట్ రోడ్డు తదితర ప్రాంతాల్లోనూ రోడ్లపై నీరు నిలిచింది.

జిల్లావ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు సగటున 4.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రాంతం	వర్షపాతం (సెం.మీ.)
మేడికొండూరు	13.6
గుంటూరు తూర్పు	9.6
" పశ్చిమ	9.4
కొల్లిపర	6.0
తెనాలి	5.8
వట్టిచెరుకూరు	5.6
చేబ్రోలు	4.4
దుగ్గిరాల	4.3
ప్రత్తిపాడు	4.0
పెదనందిపాడు	3.4
ఫిరంగిపురం	2.9
మంగళగిరి	2.9
కాకుమాను	2.6
పొన్నూరు	1.9

పొంగిపొర్లిన వాగులు, కాల్వలు

ప్రత్తిపాడులో శుక్రవారం తెల్లవారుజాము నుంచి మూడున్నర గంటల పాటు ఎడతెరపి లేని భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో దంచికొట్టిన వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పొలాలు మడుగులను తలపించాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద నీరు చేరింది. ప్రత్తిపాడులో ఆర్టీసీ బస్టాండు నుంచి మల్లాయపాలెం కూడలి, అంకమ్మగుడి సెంటర్‌లో ప్రధాన రహదారి కాలువను తలపించింది. గొట్టిపాడు రోడ్డు, చినకొండ్రుపాడు రోడ్డులో నేలచప్టా, గుంటూరు-పర్చూరు రోడ్డులో బొర్రావారిపాలెం నేలచప్టా, ప్రత్తిపాడు శివారు జూనియర్ కళాశాల ఎదురు నేలచప్టా మీదుగా భారీగా వరద నీరు ప్రవహించడంతో దాదాపు గంటన్నర పాటు రాకపోకలు నిలిచాయి. పలు ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

"సంప్రదాయ ఇందన వనరుల వల్ల తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నాం. నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ వంటి ఇందనమే సరైన పరిష్కారం. తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి. ఇందన వ్యయం తగ్గి ప్రజలకు ప్రయోజనం కలగాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం."
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి.. హరిత ఇంధన ప్రగతి

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రంగా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సమ్మిట్-2025 ప్రారంభం

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - తుళ్లూరు

హరిత ఇందన ప్రగతికి అమరావతి కేంద్రబిందువు కావాలి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన భాగస్వామ్యం వహించాలి. ఆ దిశగా పరిశోధనలు జరగాలి. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. అందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. శుక్రవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ -2025 ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఇందన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈవోలు, ఎండీలతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, అనుకూల పరిస్థితులు, అవసరమైన సహకారంపై చర్చించారు. సభావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి ప్రాజెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి వెలిగించి సమ్మిట్‌ను ప్రారంభించారు. దీన్ని ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. వర్సిటీ - ఏపీ ప్రొ. ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ స్వాగతోపన్యాసంలో గ్రీన్ హైడ్రోజన్ పరిశోధనలకు విశ్వవిద్యాలయంపరంగా అందించనున్న సహకారాన్ని వివరించారు.

గ్రీన్ హైడ్రోజన్‌పై ప్రదర్శన తిలకిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రముఖులకు సత్కారం.. సదస్సు అనంతరం సీఎం చంద్రబాబును ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-ఏపీ ప్రొ ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సీఎం చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ వీకే సారస్వత్, కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ సతీష్‌కుమార్, సినర్జెన్ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రణవ్‌తంతి, సీఎస్ఐఆర్ డైరెక్టర్ ఆశిష్ లేలే, కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ భార్గవ్‌తేజ, సబ్ కలెక్టర్ సంజన తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలు జరగాలి



గ్లోబల్ వార్మింగ్ సవాల్‌గా మారింది. పర్యావరణానికి హాని చేయని, కాలుష్యాన్ని తగ్గించే గ్రీన్ హైడ్రోజన్ తయారీ, నిల్వ, రవాణా ప్రస్తుతం చాలా ఖరీదు. ఎలక్ట్రలైజర్ ప్రక్రియలో ప్లాటినం వంటి ఖరీదైన పదార్థాలను వాడుతున్నారు. తక్కువ ధరలో దొరికే ఖనిజాలను వాడేలా పరిశోధనలు జరగాలి. - ప్రొఫెసర్ యూవీ వరదరాజు

విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఎలక్ట్రలైజింగ్ ప్రక్రియలో ప్లాటినం బదులు మాంగనీస్, కాపర్ వంటి హెవీ మెటీరియల్‌ను వాడేలా పరిశోధనలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.
- లలిత, పీహెచ్‌డీ స్కాలర్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ

రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలి

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రధానంగా కావాల్సింది నీరు. సుదీర్ఘ సముద్రతీరం ఉండడం రాష్ట్రానికి కలిసివస్తోంది. రాష్ట్రం ప్రోత్సాహకాలు ప్రకటించాలి. తీర ప్రాంతాల్లో పోర్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇతర దేశాలకు గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతి చేయడం సులభమవుతుంది. - అజీజ్, కేపీఎంజీ సంస్థ ప్రతినిధి, తాడేపల్లి.

మూడో దశకు ముహూర్తం

- అంతరవలయ రహదారికి టెండర్ల ఆహ్వానం
- రూ.48 కోట్లు మంజూరు చేసిన సీఆర్డీఏ

ఈనాడు - అమరావతి

గుంటూరు నగరానికి అత్యంత కీలకమైన అంతరవలయ రహదారి మూడో దశ నిర్మాణంలో కదలిక వచ్చింది. దీనికి రూ.48 కోట్లు కేటాయించిన సీఆర్డీఏ శుక్రవారం టెండర్లు పిలిచింది. ఆగస్టులో గుత్తేదారుకు ఒప్పందం పూర్తి చేసి.. ఆ వెంటనే పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే ఒకటి, రెండు దశలు పూర్తయి ఆర్నెల్లయినా.. మూడో దశ వివిధ కారణాలతో పట్టాలెక్కలేదు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించినా.. వైకాపా ప్రభుత్వం వచ్చాక పక్కన పెట్టేసింది. కూటమి సర్కారు కొలువుదీరాక అంతరవలయ అభివృద్ధికి మార్గం సుగమమైంది.

అంతరవలయ రహదారి మూడోదశ నిర్మించే ప్రాంతం

రెండు దశాబ్దాల నిరీక్షణ

■ గుంటూరు నగరానికి అంతర వలయ రహదారిని 2005లో అప్పటి వీజీటీఎం ఉడా ప్రతిపాదించింది. ■ 2010-14 మధ్యకాలంలో తొలిదశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల నిర్మాణాన్ని పూర్తి చేసింది. ■ 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతినగర్ వరకు రెండోదశ 2 కిలోమీటర్లు రూ.29.08 కోట్లతో నిర్మించారు. ■ రాజధాని రాకతో సీఆర్డీఏ పరిధిలోకి వెళ్లడంతో మూడో దశ స్వర్ణభారతినగర్ నుంచి పలకలూరు మార్గానికి అనుసంధానిస్తూ 4.25 కిలోమీటర్ల నిర్మాణానికి 2019లో రూ.33 కోట్లు మంజూరు చేసింది. స్వర్ణభారతినగర్ వద్ద ప్రభుత్వస్థలంలో ఉన్న ఇళ్లను తొలగించకపోవడంతో పనులు ఆగిపోయాయి. వైకాపా అధికారంలోకి వచ్చాక పక్కన పెట్టేసింది. ■ కూటమి వచ్చాక స్వర్ణభారతినగర్ వద్ద 180 ఇళ్లను తొలగించి నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపించి సమస్య పరిష్కరించింది.

సాఫీగా రాకపోకలు

★ మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు మూడో దశ పూర్తయితే రాయలసీమ, హైదరాబాద్ వైపు నుంచి వచ్చేవారు గుంటూరునగరంలోకి రాకుండా పేరేచర్ల నుంచి నేరుగా అమరావతి, విజయవాడ చేరుకోవచ్చు. ★ పేరేచర్ల వైపు నుంచి అమరావతిరోడ్డు, లాంఫామ్, పంచారామం అమరావతి, రాజధాని అమరావతి ప్రాంతాలకు ఇది ప్రధాన అనుసంధాన మార్గం. ★ గుంటూరు నగరంలోని కొన్ని ప్రాంతాల నుంచి విజయవాడ వైపు వెళ్లేవారు ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించవచ్చు.

పనుల్లో నిమగ్నమైన కూలీలు

ఉపాధి హామీ వేతనాలకు ఎదురుచూపులు

మే 15 నుంచి కూలీలకు అందని సొమ్ము

ఈనాడు, అమరావతి

జిల్లా	బకాయిలు (రూ.కోట్లలో)
పల్నాడు	90
బాపట్ల	53.24
గుంటూరు	9

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు నెలలుగా వేతనాలు అందడం లేదు. మే 15 వరకు చెల్లించిన ప్రభుత్వం అప్పట్నుంచి బకాయిలు పెడుతూ వస్తోంది. కేంద్రం నుంచి నిధుల విడుదల జాప్యం కావడమే కారణం. కూలీలకు ప్రతి రోజూ పని కల్పిస్తూ 15 రోజులకు చెల్లింపులు చేయాలనేది నిబంధన. ఇందుకు భిన్నంగా బకాయిలు పేరుకుపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ కూలీ డబ్బులతో జీవనం సాగించే కుటుంబాలు ఎక్కువ. వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోకపోవడంతో ఉపాధి హామీనే నమ్ముకుని వెళ్తున్నారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభం కావడంతో పిల్లలకు పుస్తకాలు, దుస్తులు, ఇతరత్రా అవసరాలకు సొమ్ము అవసరమై ఇబ్బందులు పడ్డారు. సామగ్రి విభాగం కింద ఇటీవల విడుదల చేసిన నిధులను లబ్ధిదారుల ఖాతాలకు రెండురోజులుగా జమ చేస్తున్నారు. ఉపాధి పథకం అధికారి ఒకరు కేంద్రం నుంచి నిధులు విడుదల కాలేదని, వారం రోజుల్లో వచ్చే అవకాశం ఉందన్నారు. నిధులు రాగానే కూలీల ఖాతాలకు జమ చేస్తామన్నారు.

మాటలు మేడిపండు.. చేతలు వేరుగనుండు

ఆక్రమణలు ఏ స్థాయి వారు చేసినా తప్పే అంటూ ఉండవల్లిలో ప్రజావేదికను కూల్చడంతో తొలి వైకాపా పాలనకు శ్రీకారం చుట్టిన జగన్. కానీ ఈ చిత్రాలు చూడండి.. చెయ్యేదో వేదాలు వల్లించినట్లు ఉంది మీకు అనిపించకమానదు. తాడేపల్లిలోని తన ప్యాలెస్, క్యాంపు కార్యాలయానికి భారీ రక్షణ ఏర్పాట్లలో భాగంగా ఏకంగా ఇనుముతో ఏకంగా ఎత్తైన కోటగోడలే కట్టేశారు. దీని కోసం రహదారిపైనే ఇనుప కమ్మీలను పిల్లర్లు వేశారు. అది చాలదన్నట్టు ఆ పిల్లర్లను కలుపుతూ ఏకంగా గదులు నిర్మించారు. తన భద్రతకు వచ్చిన పోలీసులకు వాటినే తాత్కాలిక క్వార్టర్స్‌గా మార్చారు. గవర్నర్ బంగ్లా మొదలు సీపీలు, ఎస్పీల కార్యాలయాలు, నివాసాల వరకూ ఎక్కడచూసినా నిరంతరం పహారా కాసే భద్రతా సిబ్బంది కోసం భవనం లోపలే గది నిర్మిస్తారు. సేదదీరేందుకు సైతం గుడారాలో.. చిన్నపాటి గదులో ఏర్పాటు చేస్తారు. కానీ జగన్ రూటే సెపరేటు. నన్నెవరు ఆపేది..నా ఆక్రమణను ఎవరు ప్రశ్నించేది అనేలా ఉంటుంది. రూ.కోట్లు వెచ్చించి ఇనుప రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసి ప్రజాధనం వృథా చేశారని తెలిసినా కూటమి ప్రభుత్వం నేటికీ చర్యలు చేపట్టలేదు. తాడేపల్లిలోని జగన్ నివాసం, క్యాంపు కార్యాలయానికి వెళ్లే సీతానగరం-రేవేంద్రపాడు రహదారిపై ఆక్రమణ దృశ్యాలివి. - ఈనాడు, అమరావతి

జగన్ యథేచ్ఛగా రహదారినే ఆక్రమించి నిర్మించిన గదులు

జగన్ భద్రత సిబ్బందికి కేటాయించిన గదులు

స్వచ్ఛ రథం బాగుంది.. వినియోగించుకోండి

పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అన్నారు. గుంటూరు రూరల్ మండలంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి, మహిళలతో మాట్లాడారు. 'స్వచ్ఛ రథం ఏవిధంగా ఉపయోగపడుతుంది. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ఎటువంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. గ్రామంలోకి ఎన్ని రోజులకోసారి వస్తే బాగుంటుంది. కొద్ది రోజుల్లోనే మళ్లీ ఇంత మొత్తంలో ప్లాస్టిక్ సీసాలు వెంటనే రావు కదా.. ఎలా'.. అని ప్రశ్నించారు. మహిళలు మాట్లాడుతూ.. గతంలో ఇంటి పక్కనో.. ఎక్కడో ఒక చోట ప్లాస్టిక్ డబ్బాలు పడేసేవాళ్లం. పంచాయతీ అధికారులు వచ్చి స్వచ్ఛ రథం వాహనం గురించి అవగాహన కల్పించారు. అందువల్ల ఇంటిలోని పొడిచెత్తతో పాటు వాడిన ప్లాస్టిక్ సీసాలు, సంచులను ప్రత్యేకంగా ఒక గోతంలో ఉంచి స్వచ్ఛ రథం వచ్చిన సమయంలో వారికి అందిస్తున్నాం'. అని తెలిపారు. ఇదే వస్తువులను పాతసామగ్రి వారికి ఇవ్వొచ్చు కదా అని కమిషనర్ కృష్ణతేజ మహిళలను అడగ్గా.. వారి వద్ద తూకాల్లో తేడా ఉండడంతో పాటు ఉల్లిపాయలు మాత్రమే ఇస్తారని, ఇక్కడ ఉల్లిపాయలతో పాటు ఇతర నిత్యావసరాలు లభిస్తున్నందున స్వచ్ఛ రథం వద్దకు తీసుకొస్తున్నామని తెలిపారు. అనంతరం పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేశారు. స్వచ్ఛ రథం ఎంతో బాగుందని.. ఇదేవిధంగా కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సుధాకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచి లలితకుమారి పాల్గొన్నారు.

మహిళల అభిప్రాయం తెలుసుకుంటున్న పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, అదనపు కమిషనర్ సుధాకర్, జిల్లా అధికారులు

పర్యాటక ప్రాంతాలకు గుంటూరు మీదుగా ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను కలుపుతూ హైదరాబాద్-కన్యాకుమారి-హైదరాబాద్ మధ్య ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును గుంటూరు మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఆగస్టు 13 నుంచి అక్టోబరు 8 వరకు ప్రతి బుధవారం ఈ రైలు(07230) హైదరాబాద్‌లో 17.20 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ 17.45, నడికుడి 21.19, సత్తెనపల్లి 21.59, గుంటూరు 23.00, తెనాలి 23.38, తిరుపతి 07.30, అరుణాచలం, చిదంబరం, కుంభకోణం, తంజావూరు, కొడైకెనాల్, మధురై, నాగర్‌కోయిల్ మీదుగా కన్యాకుమారికి శుక్రవారం 02.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో (07229) ఆగస్టు 15 నుంచి అక్టోబరు 10 వరకు ప్రతి శుక్రవారం కన్యాకుమారిలో 05.15 గంటలకు ప్రారంభమై తిరుపతి 22.10, తెనాలి 05.00, గుంటూరు 05.50, సత్తెనపల్లి 07.00, నడికుడి 08.00, సికింద్రాబాద్ 13.05, హైదరాబాద్ 14.30 గంటలకు చేరుతుంది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / Union Bank of India

అసెట్ రికవరీ బ్రాంచ్
249/3RT, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్-500038 (టి.ఎస్)
మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

Ref: ARB/56000/2005-26/SLNFS-DN తేది: 10.07.2025, ప్రదేశం: హైదరాబాద్

కు,

రుణగ్రహీత: 1. మెసర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్స్: శ్రీ బ్రహ్మారౌతు రామరాజ్ వర్మ మరియు శ్రీమతి మునగ ఆదిలక్ష్మి, చిరునామా: ఇండియన్ ఆయిల్ రిటైల్ ఔట్‌లెట్, రిలయన్స్ పెట్రోల్ ఎదురుగా, బోర్గాన్, హైదరాబాద్ రోడ్, నిజామాబాద్ టౌన్ మరియు జిల్లా-503001.
పార్ట్‌నర్ కమ్ గ్యారంటర్: 2. శ్రీమతి మునగ ఆదిలక్ష్మి భర్త బాలకోటేశ్వరరావ్, చిరునామా: ఇంటి నెం.3-140, కూచినపూడి, నిజాంపట్నం, గుంటూరు జిల్లా, పిన్ కోడ్ 522313, ఆంధ్రప్రదేశ్
పార్ట్‌నర్ కమ్ తనఖారుణగ్రస్తులు కమ్ గ్యారంటర్: 1. శ్రీ బ్రహ్మారౌతు రామ్‌రాజ్ వర్మ తండ్రి బి.నర్సయ్య, చిరునామా (1): నివాసం: ఫ్లాట్ నెం.103, స్వరూప రెసిడెన్సీ, మున్సిపల్ నెం.1-12-129/సి/డి/103, శ్రీనగర్ కాలనీ, వినాయక్‌నగర్, నిజామాబాద్ టౌన్ మరియు జిల్లా-503001, చిరునామా (2): ఇంటి నెం.3-9-10, కోటగల్లి, నిజామాబాద్, తెలంగాణ-503001.
గ్యారంటర్ కమ్ తనఖారుణగ్రస్తులు: 2. శ్రీమతి బ్రహ్మారౌతు జయ లక్ష్మి భర్త బి. రామ్‌రాజ్ వర్మ, నివాసం: ఫ్లాట్ నెం.103, స్వరూప రెసిడెన్సీ, మున్సిపల్ నెం.1-12-129/సి/డి/103, శ్రీనగర్ కాలనీ, వినాయక్‌నగర్-503001,

ఆర్యా/ అమ్మా,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్13(3) తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందలి రుణగ్రహీతగా నెం.1, సంస్థ యొక్క పార్ట్‌నర్ కమ్ గ్యారంటర్‌గా నెం.2, సంస్థ యొక్క పార్ట్‌నర్ కమ్ తనఖారుణగ్రస్తులు కమ్ గ్యారంటర్‌గా నెం.3 మరియు గ్యారంటర్ కమ్ తనఖారుణగ్రస్తులుగా నెం.4 చిరునామాదారైన మీరు మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోడౌన్ రోడ్ శాఖ, నిజామాబాద్ (ఇప్పుడు ఖాతా ఆసెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్‌కు బదిలీచేయబడినది) నుండి దిగువతెలిపిన రుణసౌకర్యాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు/ వాయిదాలు/ వడ్డీని చెల్లించ లేదు/ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించ లేదు. అందువలన ఆర్‌బిఐ మార్గదర్శకాలు మరియు ఇన్‌కమ్ రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనల ననుసరించి మీ ఖాతాలు 01-03-2021 నాటికి నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినవి. 30-06-2025 నాటికి మీ ఖాతాల్లో రూ.57,03,929.62 (యాభై ఏడు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) బకాయి పడిఉన్నది.
పైనతెలిపిన ఖాతాలకు సంబంధించి మీలోని రుణగ్రహీతగా నెం.1, సంస్థ యొక్క పార్ట్‌నర్ కమ్ గ్యారంటర్‌గా నెం.2, సంస్థ యొక్క పార్ట్‌నర్ కమ్ తనఖారుణగ్రస్తులు కమ్ గ్యారంటర్‌గా నెం.3 మరియు గ్యారంటర్ కమ్ తనఖారుణగ్రస్తులుగా నెం.4 నుండి బ్యాంక్‌కు రావల్సిన బకాయి వివరాలు దిగువనీయబడినవి:

రుణ సౌకర్య రకం	30.06.2025 నాటికి ప్రస్తుతం లెడ్జర్‌లో ఉన్న బకాయి	30.06.2025 వరకు అపరిష్కృత వడ్డీ	బ్యాంక్‌చే భరించిన వ్యయాలు/ ఛార్జీలు	30.06.2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు
OCCGN038713100001839	రూ.38,52,149.61	రూ.17,55,616.01	రూ.96,164.00	రూ.57,03,929.62

బ్యాంక్‌కు బకాయి పడిన లేదా బకాయిపడే సొమ్మును తిరిగి చెల్లించుటకు హామీగా శ్రీమతి బ్రహ్మారౌతు జయ లక్ష్మి భర్త బి.రామ్‌రాజ్ వర్మ మరియు శ్రీ బ్రహ్మారౌతు రామ్‌రాజ్ వర్మ తండ్రి బి.నర్సయ్య 15.03.2018న డాక్యుమెంట్లను నిర్వహించారు మరియు దిగువ తెలిపిన స్థిరాస్తి యొక్క తనఖా రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను కల్పించారు.

స్థిరాస్తి వివరం

ఆస్తి (1): శ్రీమతి బ్రహ్మారౌతు జయ లక్ష్మి భర్త బి.రామ్‌రాజ్ వర్మ యజమానిగా ఉన్న ఆస్తి. రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజామాబాద్, వినాయక్‌నగర్ (సౌత్), శ్రీ నగర్ కాలనీ వద్ద బ్లాక్ నెం.(2), వార్డు నెం. (1) లోని, నిజామాబాద్ మండలం మరియు జిల్లా, నిజామాబాద్ శివారులో సర్వే నెం. 82/AA/భాగంలో ఉన్న ప్లాట్ నెం. (1)లో నిర్మించబడిన, రెగ్యులేషన్ ప్లాన్ (724.00 చ.గజాలు) (మున్సిపల్ నెంబరు కేటాయించబడలేదు)లో అవిభాజ్య వాటా (660.51 చ.గజాలలో 33.00 చ.గజాలు)తోపాటు (1111.50 చ.అడుగులు) నిర్మిత విస్తీర్ణం (కామన్ ఏరియాలు, మెట్లు మరియు బాల్కనీలు వగైరా మరియు కార్ పార్కింగ్ కలుపుకొని) స్వరూప రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాస ఫ్లాట్ నెం.103 యావత్తు. **అపార్ట్‌మెంట్ భూమికి సరిహద్దులు:** తూర్పు: రాజు ఇల్లు, పడమర: 60'0" వెడల్పు రోడ్, ఉత్తరం: 100'-00" వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ప్లాట్లు. ఫ్లాట్‌కి సరిహద్దులు: తూర్పు: మెట్లు మరియు 7'0" వెడల్పు కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: 5'0" వెడల్పు ఖాళీ, దక్షిణం: ఖాళీ.
టి.జి, ఎస్ఆర్ఓ నిజామాబాద్ (ఆర్.ఒ) వద్ద రిజిస్టర్ అయిన 28.07.2012 తేదీ నాటి సేల్ డీడ్ నెం.8989/2012 ప్రకారం.
ఆస్తి (2): శ్రీ బ్రహ్మారౌతు రామ్‌రాజ్ వర్మ తండ్రి బి. నర్సయ్య యజమానిగా ఉన్న ఆస్తి. రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజామాబాద్, కోటగల్లి వద్ద గల మున్సిపల్ నెం. (3-5-341) గల ఖాళీ ప్రదేశంతో ప్రస్తుత జి.ఐ షీట్ రూఫ్ మరియు ఎ.సి షీట్ రూఫ్ ఇల్లు. మొత్తం విస్తీర్ణం (233.75) చ.గజాలు లేదా (195.43) చ.మీటర్లు, జి.ఐ షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా (580.00) చ.అడుగులు, ఎ.సి షీట్ రూఫ్ ప్లింత్ ఏరియా (350.00) చ.అడుగులు. సరిహద్దులు: **ఉత్తరం:** బి.రాములు ఇల్లు, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** మంథని రాజన్న ఇల్లు, **పడమర:** ఎం. నర్సయ్య ఇల్లు.
టి.జి, ఎస్ఆర్ఓ నిజామాబాద్ వద్ద రిజిస్టర్ అయిన 09.05.2017 తేదీ నాటి సేల్ డీడ్ నెం.3395/2017, టి.జి, ఎస్ఆర్ఓ నిజామాబాద్ (ఆర్.ఒ) వద్ద రిజిస్టర్ అయిన 15.06.2017 తేదీ నాటి టి.జి. MODTD నెం.4332/2017, టి.జి, ఎస్ఆర్ఓ నిజామాబాద్ (ఆర్.ఒ) వద్ద రిజిస్టర్ అయిన 15.03.2018 తేదీ నాటి టి.జి. MODTD నెం.2748/2018. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) మేరకు ఈ నోటీసు అందిన తేది నుండి 60 రోజుల్లోగా మీచే కుదుర్చుకోబడిన రుణ పత్రాలలోని నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ మరియు చార్జీలతో బకాయి రూ.57,03,929.62 (యాభై ఏడు లక్షల మూడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) పూర్తిగా చెల్లించవల్సిందిగా, లేనియెడల సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగిస్తూ పైన తెలిపిన సెక్యూరిటీలను జప్తు చేసుకోవడం మాకు అనివార్యమౌతుందని సదరు చట్టం క్రింద మిమ్మల్ని ఇందుమూలముగా కోరడమైనది.
ఈ నోటీసు అందిన మీదట సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం, బ్యాంక్ సమ్మతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలను విక్రయించడం లేదా వాటితో లావాదేవీ జరపడం నుండి మిమ్మల్ని నిరోధించడమైనది/ నివారించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8) నందలి నిబంధనలను గమనించవల్సిందిగా మీకు విజ్ఞప్తి.

శ్రీ సిఆర్‌వి క్రిష్ణ కిషోర్
చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్

గమనిక: మా గతంలోని SARFAESI చర్యలు అన్నీ ఇందుమూలముగా ఉపసంహరించబడినవి.

ఈ నెల 16న గుంటూరు - విజయవాడ జాతీయ రహదారిపై ఆత్మకూరు వద్ద నడిచి వెళ్తున్న అధ్యాపకురాలు పద్మావతిని వేగంగా దూసుకొచ్చిన ఓ కారు ఢీకొంది. అటుగా వెళ్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆమెను తన వాహనంలో ఆసుపత్రికి తరలించినా ప్రాణం దక్కలేదు.

బుడంపాడు దాటాక జాతీయ రహదారిపై ఓ కారు అతివేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొంది. ముగ్గురు వైద్య విద్యార్థులు బలైపోయారు. ఆ సమయంలో కారు వేగం 150 కిలోమీటర్లుగా ఉందని పోలీసులు గుర్తించారు.

చుట్టుగుంట నుంచి నరసరావుపేట వెళ్లే మార్గంలో ఓ కారు డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డు అవతలివైపున వెళ్తున్న లారీకి తగిలింది. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో కారు 180 కిలోమీటర్ల వేగంతో వెళ్తోందని తేలింది.

స్పీడ్ గన్.. ఏమయ్యేను?

- మితిమీరిన వేగంతో వెళ్తున్న వాహనాలు
- అడ్డుకునే వ్యవస్థకు వైకాపా పాలనలో మంగళం

న్యూస్‌టుడే - నెహ్రూనగర్ (గుంటూరు)

రహదారి ప్రమాదాలకు ముఖ్యమైన కారణం.. మితిమీరిన వేగం. దీనికి కళ్లెం వేయడానికి అప్పట్లో తెదేపా ప్రభుత్వం రోడ్డు రవాణాశాఖకు నాలుగు, ట్రాఫిక్ పోలీసులకు రెండు స్పీడ్‌గన్‌లను అందించింది. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదకర ప్రాంతాల్లో పరిమితికి మించి వేగంతో వెళ్తున్న వాహనాలను వాటి సహాయంతో గుర్తించి, ఫొటోలు తీసేవారు. ఆ వాహనాలను ఆపి, కేసు నమోదు చేసి చలానా వసూలు చేసేవారు. ఎవరైనా ఆపకుండా వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తే పోలీసు బృందాలు అడ్డుకునేవి.

ఏడాది	రోడ్డు ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2023	638	352	912
2024	611	432	862



వాహనాల వేగాన్ని ఇలా స్పీడ్‌గన్‌లోని స్క్రీన్‌పై పరిశీలిస్తారు (పాతచిత్రం)

వైకాపా ప్రభుత్వం చేసిన పాపం!

అప్పటి ట్రాఫిక్ డీఎస్పీ సుప్రజ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై చిలకలూరిపేట మార్గంలో బోయపాలెం నుంచి బుడంపాడు బైపాస్, కాజా టోల్‌గేట్, మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో స్పీడ్‌గన్‌తో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేవారు. మితిమీరిన వేగంతో వెళితే రూ.300 వరకు జరిమానా వసూలు చేసేవారు. ఇలా రోజుకు 300కుపైగానే వాహనాలు పట్టుబడేవి. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చాక స్పీడ్‌గన్‌లను మూలన పడేశారు. వీటికి మరమ్మతులు చేయించాలంటే రూ. లక్షల్లో ఖర్చవుతుందని అధికారులు పట్టించుకోవడం లేదు.

★ ప్రస్తుతం ఆధునిక పరిజ్ఞానం కలిగిన స్పీడ్‌గన్‌లు అందుబాటులోకొచ్చాయి. వేగంగా వెళ్తున్న వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ నంబర్లతో గుర్తిస్తున్నాయి. ఇప్పటికే చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో వీటిని వినియోగిస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం అపరాధ రుసుం రూ.300 నుంచి రూ.3 వేలకు పెరిగింది.

జీజీహెచ్‌లో అరుదైన ట్యూమర్‌కు శస్త్రచికిత్స

వివరాలు తెలుపుతున్న సూపరింటెండెంట్ రమణ, పక్కన బీవీ రావు, జి.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, పోలయ్య, బాధితురాలు జీవనజ్యోతి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో ఓ మహిళకు అరుదైన ట్యూమర్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించినట్లు సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు. జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ శుక్రవారం మీడియాకు ఆ వివరాలు వెల్లడించారు. 'పర్చూరు లోని నుంచి పొట్ట మీద పైకి ఉబ్బుగా కనిపిస్తుండటంతో నొప్పితో గుంటూరుకు చెందిన జీవనజ్యోతి(28) జీజీహెచ్‌లోని జనరల్ సర్జరీ నాలుగో యూనిట్‌కు గత నెల 20న వచ్చారు. ఆ విభాగం అధిపతి ఆచార్య జి.కిరణ్‌కుమార్ ఆమెను పరీక్షించగా ఉదరంపై డెస్మాయిడ్ ట్యూమర్ ఉన్నట్లుగా గుర్తించారు. ఇటువంటి కణితి ప్రతి 10 లక్షల మందిలో ఇద్దరు నుంచి నలుగురికి మాత్రమే వచ్చే అవకాశముంది. ఆమెకు ఈనెల 5న శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించాం. రూ.ఆరు లక్షల ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సను ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచితంగా చేశాం. రెండేళ్ల కిందట గర్భిణిగా ఉన్నప్పుడు ఆమెకు బొడ్డు దగ్గర హెర్నియాకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సర్జరీ జరిగింది. తర్వాత రెండు నెలలకు కణితి కనిపించింది. ఆమె పలు ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో జీజీహెచ్‌కు వచ్చారు'.. అని వివరించారు. ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని సూపరింటెండెంట్ రమణతో పాటు సర్జరీ విభాగం అధిపతి వై.కిరణ్‌కుమార్, సీఎస్‌ఆర్ఎంవో బీవీ రావు ప్రత్యేకంగా అభినందించారు. సర్జరీలో జి.కిరణ్‌కుమార్‌తో పాటు అరుణ, గీతిక, అక్షయ్, సత్యదేవ్, రవి, పావని, వెంకటరమణ, మత్తు వైద్యులు పోలయ్య, శాంసన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (క్వింటా ధరలు)

వచ్చిన బస్తాలు:	40,141
అమ్మకాలు:	44,297
నిల్వలు:	3,365

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	9,500-13,000
నంబర్ 5	10,000-13,300
341	10,000-13,600
సూపర్ 10	10,000-13,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-14,000
బాడిగ	10,000-12,400
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-10,800

ఏసీ కామన్ వెరైటీ

334	9,500-12,800
నంబర్ 5	10,000-13,500
341	10,000-13,700
4884	10,000-12,400

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,800
బాడిగ	10,000-12,700
దేవనూరుడీలక్స్	10,000-12,600
తాలు	4,500-7,000

\- న్యూస్‌టుడే, మిర్చియార్డు

కొండవీడు దారి.. అవస్థలే మరి

గుంతలు తేలి దారుణంగా మారిన రోడ్డు

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో గల ప్రఖ్యాత పర్యాటక కేంద్రం కొండవీడు కోట ప్రధాన రహదారి గుంతలమయంగా దారుణంగా మారింది. నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులతో సెలవుదినాల్లో అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గం ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోలేదు. ఫిరంగిపురం నుంచి కొండవీడు ముఖ ద్వారం వరకు 2 కిలో మీటర్ల మేర ప్రయాణం నరక ప్రాయంగా [illegible] ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

\- ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే ఫిరంగిపురం (గ్రామీణ)

హౌస్‌గణేష్ గ్రామం వద్ద..

రూ.1.29 లక్షల విలువైన పురుగుమందులు స్వాధీనం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ శాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో అధికారులు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, గోదాముల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో రూ.1.29 లక్షల విలువైన 78.57 లీటర్ల పురుగు మందులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా రూ.23.60 లక్షల విలువైన 82.3 మెట్రిక్ టన్నుల విత్తనాలు, రూ.4.92 లక్షల విలువైన 1.13 టన్నుల ఎరువులను, రూ.44 వేల విలువైన 27.5 లీటర్ల పురుగు మందులను సరైన పత్రాలు లేని కారణంగా అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. తనిఖీల్లో ఏడీఏలు పి.మురళీకృష్ణ, తిరుమలాదేవి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు కె.వెంకటేశ్వర్లు, సీహెచ్.రవిబాబు, వ్యవసాయ శాఖ ఏవోలు సునీల్‌కుమార్, బి.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్చరీ క్రీడాకారిణి జ్యోతిసురేఖకు సన్మానం

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: ఆర్చరీలో అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి గర్వంగా నిలిచిన అర్జున అవార్డ్ గ్రహీత వెన్నం జ్యోతి సురేఖను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ విజయవాడ జోన్ జీఎం (ఫీల్డ్) సీవీఎన్ భాస్కర్‌రావు, విజయవాడ రీజియన్ హెడ్ ఎంవీ తిలక్ శుక్రవారం తాడేపల్లిలోని ఆమె నివాసంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-4లో మూడు విభాగాల్లో తలపడిన ఆమె రెండు రజత, ఒక కాంస్య పతకం సాధించడంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ రికార్డు సృష్టించారు. కార్యక్రమంలో సురేఖ తండ్రి సురేంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రియాంక పాల్గొన్నారు.

వచ్చే నెల 11 నుంచి జర్నలిజం పరీక్షలు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం డిప్లొమో కోర్సు చేసే విద్యార్థులు ఆగస్టు 11 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఈ అధికారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఈనెల 31లోపు ఫీజు చెల్లించాలన్నారు. రూ.100 అపరాధ రుసుంతో ఆగస్టు 2లోపు చెల్లించాలని సీఈ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పాత పింఛను పథకం అమలు చేయాల్సిందే

కలెక్టరేట్ ఎదుట డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ప్రదర్శన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: పాత పింఛను పథకం(ఓపీఎస్) అమలు చేయాలని డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పలువురు గుంటూరు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు మద్దతు తెలుపుతూ మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకుంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ 2003-డీఎస్సీ ఉపాధ్యాయులకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోపిదేవి శివశంకర్‌రావు మాట్లాడుతూ 2003లో నోటిఫికేషన్ ఇచ్చే నాటికి సీపీఎస్ ఊసే లేదన్నారు. కేవలం ప్రభుత్వ అలసత్వం వల్ల తాము పాత పింఛను పథకాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ఇదే విషయాన్ని తెలియజేస్తుందని తెలిపారు. తమకూ ఓపీఎస్ అమలు చేయాలని ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. జిల్లా కన్వీనర్ సలగల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సంపత్‌బాబు, నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు, ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం

కేఎల్‌యూ పరిశోధన విద్యార్థినికి పీహెచ్‌డీ

శ్రేయ కొసనం

తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాల పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత మందులతో నూతన పరిష్కారాలు చూపుతూ ఆమె సమర్పించిన థీసిస్‌కు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చక్రవర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై ఆమె పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమెయిల్ డెరివేటివ్ ఫ్రం అగోనస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా- రిప్యూజన్ ఇంజూరీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెలైన్ వారిడేషన్ యాంజింగ్ హెచ్-9 సీ2 కార్డియా మయోసైట్స్' అనే అంశంపై థీసిస్ సమర్పించారన్నారు.



నేడు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు అవగాహన

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2015-16 నుంచి 2018-19 వరకు వివిధ పథకాల్లో లబ్ధి పొందిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ, వాణిజ్య దుకాణాల సముదాయాల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో శనివారం ఉదయం పది గంటలకు నిర్వహించే కార్యక్రమానికి లబ్ధిదారులు విధిగా హాజరుకావాలని కోరారు.

సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

గుంటూరు వైద్యం: గుంటూరు వైద్య కళాశాలలో సహాచార్యులుగా పని చేస్తున్న వారిలో పదోన్నతికి అర్హులైన వారి సీనియారిటీ జాబితాను రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు శుక్రవారం ప్రకటించారు. దీనిపై అభ్యంతరాలుంటే ఈనెల 19వ తేదీ లోపు తెలియజేయలని సూచించారు.

PUBLIC NOTICE

The public are here by informed thatour client intends to develop the immovable property more particularly described in the schedule here under(referred to as **"scheduled property"**) by entering into a Joint Development Agreement with the owners of the property i.e., **1. Katragadda MadhusudhanRao, 2. Smt. MoparthiRadhamma, 3. Kothika Jaya Krishna, 4.Lokam Hari Prasad, 5.Lokam JanardhanRao, 6.Lokam Jagadeeshwara Rao, 7.Smt. KanaparthiSabitha, 8.Smt. Reddy BathulaSugunamma, 9.Ms. YellaDivya Sri, 10.Smt. YellaRajyalakshmi, 11.Smt. K.Vasundara, 12.Smt. Katragadda Vijaya Lakshmi, 13.Mr. Manchinella KoteswaraRao, 14.Smt. Leela Rani, 15.Valluru Samba sivaRao, 16.Chennu Teja Reddy, 17.Tadiparthi Sudha Rani, 18.Rachavula Sai Ram, 19.Rachavula Sai Krishna, 20.Muthe Sukanya, 21.Gopu Praneeth, 22.Gopu Seshuvani.** The owners have further represented to our client, that they are the absolute owners and in peaceful possession of the same and informed thatthe schedule property is free from all encumbrances, charges, lien, litigation and/or any third party rights/claims of any nature what so ever. Notice is hereby given to the general public that if any person/s, entity, company, firm, institution (corporate or otherwise) has or claims any right, title, interest, pending litigation, tenancy, mortgage, charge, lien or demand or any other interest of whatsoever nature in or upon the Schedule Property or any part thereof, the same may be brought to the notice of the undersigned in writing together with all details and documents in support of such claim within 14 (fourteen) days from the date of this Notice, failing which, it shall be deemed that the aforesaid ownershave a clear and marketable title to the Schedule Property and that none else has any right, title, interest or claim whatsoever in respect of the Schedule Property; and our Client would be at liberty to proceed with the development of the intended project over the scheduled property. Any objections and/or claims received after the expiry of 14 days shall neither be entertainednor be binding on our client. **Schedule of the Property:** All that part and parcel of land admeasuring an extent of Ac. 15.13 ½ cents in Survey No. 52/3, 3A, 5, 7, 9, 10, Sy.No 53/1, 2, 4, 5, 6, 8, 9, 10, 11, Sy. No. 54/1, 2, 3, 4, 5, 6, Sy.No. 68/1, 2, 3, 4, 5, 6 and Sy.No. 69 Situated at Vaddeswaram Village, TadepalliMandal, Guntur District, Andhra Pradesh,Andhra Pradesh State and bounded by: **East:** Irrigation Road, **South:** Katragadda MadhuSudhan Rao and K. Nageswarao Rao Road, **West:** Jetty Road, **North:** Properties belonging to 0MutheSrinivasa Rao, Rama KoteswaraRao and Gopu Subba Rao.

CKR ASSOCIATES
Advocates and Legal Advisors,
Flat No. 508, Varun Residency, Mangalagiri Bypass Road, Mangalagiri, Gutur District, Andhra Pradesh-522503.
cgr@ckrassociates.in,
Ph: 8645233322, 8645233422
Date: 15.07.2025, Mangalagiri

రైతు పక్షపాతి.. నిస్వార్థ నేత నల్లపాటి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి, ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, బ్రహ్మానందం తదితరులు

నరసరావుపేట, న్యూస్‌టుడే : రైతుల పక్షపాతి, నిస్వార్థ రాజకీయ నాయకుడు, నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు పాటించిన వ్యక్తి జీడీసీసీబీ మాజీ ఛైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు అని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నల్లపాటి సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. నరసరావుపేట రాజకీయాల్లో చంద్రశేఖరరావు తనదైన గుర్తింపు సాధించారని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జీడీసీసీబీ ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆయన రైతుల అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నల్లపాటి కిందిస్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, అరవిందబాబు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, సీపీఐ రాష్ట్ర నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాయపాటి శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.శ్రీనివాసరావు, దండా బ్రహ్మానందం, రావిళ్ల సత్యనారాయణ, నల్లబోతు వెంకట్రావు పాల్గొని నివాళులర్పించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम
జోనల్ కార్యాలయం, విజయవాడ, IV అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.- 520007, ఫోన్: 0866-2431225, ఇమెయిల్: zmvijayawada@mahabank.co.in

(అనుబంధం-IV A) (రూల్8(6)లోని నిబంధనలను చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటరు(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖా పెట్టిన/ చార్జిచేయబడిన దిగువతెలిపిన స్థిరాస్తి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధీకృత అధికారి, విజయవాడచే భౌతికంగా స్వాధీన పర్చుకోబడినది మరియు 1) **మెసర్స్ సాయి గణేశ్ ట్రేడర్స్, ప్రొప్రైటర్- శ్రీ జొన్నలగడ్డ మనోజ్ కుమార్(రుణగ్రహీత) తండ్రి జొన్నలగడ్డ భాస్కర్ రావు,** సర్వే నెం.39, వాటర్ ట్యాంక్ ప్రక్కన, ఎన్‌టీఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, పంచాయితీ కార్యాలయం, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా-522503 మరియు మరొక నివాసం: డి.నెం.2-108/ఎ/1, పంచాయతి కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా-522503. 2) **శ్రీ జొన్నలగడ్డ భాస్కర్ రావు (గ్యారంటర్),** డి.నెం.2-108/ఎ/1, పంచాయతి కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా-522503. 3) **శ్రీ ఒఖిలినేని ప్రవీణ (గ్యారంటర్),** డి.నెం.2-108/ఎ/1, పంచాయతి కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా- 522503. 4) **శ్రీ అబ్బూరు శ్రీనివాస రావు (గ్యారంటర్),** 2-30, శివాలయ వీధి, దాములూరు, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా- 521180వారి నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క బకాయి 18-7-2025 నాటికి **రూ.1,34,81,275.84 (ఒక కోటి ముప్పైనాలుగు లక్షల ఎనభైఒక్క వేల రెండువందల డెబ్బైఐదు రూపాయల ఎనభైనాలుగు పైసలు మాత్రమే) + 19-7-2025** నుండి వర్తింపుతో వర్తింపచేయబడని వడ్డీ/ వర్తించు రేటున భవిష్యత్ వడ్డీ- వ్యయం మరియు ఇతర ఖర్చులు వగైరాలను రాబట్టుకొనుటకు **19-8-2025న " ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే "** ప్రాతిపదికన విక్రయించబడును.

వేలం కొరకు ఆస్తి

1) రిజర్వు ధర: రూ.3,00,00,000/- (మూడు కోట్ల రూపాయలు మాత్రమే)
2) ధరావతు : రూ.30,00,000/- (ముప్పై లక్షల రూపాయలు మాత్రమే)
3) బిడ్ పెంపుదల సొమ్ము: 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరం

అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు రెవెన్యూ జిల్లా, మందడం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, వెలగపూడి గ్రామం మరియు గ్రామపంచాయితీ పరిధిలో టౌన్‌షిప్ నెం.10, సెక్టార్ 99, కాలని నం.464, బ్లాక్ నెం. 1748, ప్లాట్ నెం.9, సబ్‌డివిజన్ -సి18 (10-99-464-1748-9-సి18), డి.నెం. 72లో భాగమైన, 1000 చ.గ. విస్తీర్ణంగల ఖాళీ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 10-99-464-1748-10-సి18, **దక్షిణం:** 25.0 మీటర్ల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.10-99-464-1748-8-సి18, **ఉత్తరం:** 15.6 మీటర్ల రోడ్డు. పైనాలుగు సరిహద్దులు మరియు 1000 చ.గ. లేదా 836.1270 చ.మీ. విస్తీర్ణంగల నివాస స్థలంలో అన్ని ఇతర అనుభోగ హక్కులతో.

ముఖ్యమైన తేదీలు:

- **ఇ-వేలం తేది :19-8-2025 మ.1 గం.నుండి సా.5.00 గం.మధ్య. చివరి 5 నిమిషాల్లో** బిడ్ దాఖలు చేయబడిన పక్షంలో 5 నిమిషాల ఆటో పొడిగింపుతో.
- **అస్తుల తనిఖీ: 30-7-2025 నుండి 10-8-2025 వరకు ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.మధ్య.**
- బిడ్ దరఖాస్తు/ కెవైసి డాక్యుమెంట్స్ ఇఎండి రుజువు వగైరాల దాఖలుకు చివరి తేది: **baanknet.com** నిబంధనల ప్రకారం.

ఇ-వేలం సర్వీసు ప్రొవైడరు: పిఎస్‌బి అలయెన్స్ (baanknet.com)
పోర్టల్/వెబ్‌సైట్: https://baanknet.com
సపోర్ట్ కొరకు: ఇమెయిల్: support.BAANKNET@psballiance.com, ఫోన్ నెం. 8291220220.
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు "https://www.bankofmaharashtra.in/propsale.asp" మరియు BAANKNET పోర్టల్ (https://baanknet.com) పై కూడా చూడవచ్చును.

తేది: 18-7-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విజయవాడ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు

ప్రసంగిస్తున్న వెలమాటి రామనాథ్, వేదికపై కళాశాల ప్రతినిధులు, అతిథులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అంకిత భావంతో కృషి చేస్తున్నారని రిసోర్స్ పర్సన్, గ్లోబల్ ఫోరమ్ ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) వైస్ ఛైర్మన్, స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ డిజైన్ కమిటీ మెంబర్ వెలమాటి రామనాథ్ అన్నారు. పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ఆ కళాశాల కమిటీ అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో విజన్ ఇండియా - 2047, స్వర్ణాంధ్ర - 2047 పై ఏర్పాటు చేసిన సెమినార్ లో ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 దేశానికే ఆదర్శమన్నారు. సత్యానారాయణ మాట్లాడుతూ పెదనందిపాడు ప్రాంతంలో తమ సొసైటీ ద్వారా విద్యావ్యాప్తికి కృషి చేస్తూ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నామన్నారు. అనంతరం రామనాథ్‌ను సత్కరించారు. కమిటీ సభ్యుడు డి.శేషగిరిరావు, ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి పాతూరి శ్రీనివాస్, నంది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 211.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 23 ఫిర్యాదులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకు 23 అర్జీలు వచ్చాయి. సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రస్సల్ నోడల్ అధికారి జయశ్రీకు రైతులు, కార్మికులు, స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమీకరణ, గ్రామ కంఠాలు, వార్షిక కౌలు తదితర సమస్యలపై అర్జీలు అందించారు. భూమి వ్యవహారాలకు సంబంధించి 19, ప్లానింగ్ విభాగం 3, సామాజిక సంక్షేమం 1 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

BUSINESS OFFER

గుంటూరు సంగడిగుంట కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర బాపూజీ హైస్కూల్ ఎదురు రన్నింగ్‌లో ఉన్న కళ్యాణ మండపం అద్దెకు గాని, మేనేజ్మెంట్ గాని, గోడౌన్‌కి గాని, అద్దెకి ఇవ్వబడును. ✆ 92467 77627.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

MR Constructions
గుంటూరులో 2 & 3 BHK Flats For Sale
₹ 5,250 (Per Sq.Ft.)
2 BHK 1258, 1280, 1305, 1330
3 BHK 1690, 1783, 1965, 2010, 2055
(FULL FINISHED)
సంప్ర: ఎస్.వి.కోటేశ్వరరావు
✆ 93949 99945

LAND FOR SALE

GENERAL

★ మెగా ఆఫర్ ★ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ సమీపమున ఎకరం మూడు సెంట్లు (1.03 AC). ఒంక హద్దు గల వ్యవసాయ పట్టా భూమి అమ్మకమునకు కలదు. దయచేసి మధ్యవర్తులు సంప్రదించవద్దు. ✆: 89199 32066.

PLOT FOR SALE

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూడ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

TO LET

గుంటూరు, బ్రాడీపేట, 6/12 వ లైన్, శాంతి నిలయం అపార్ట్మెంట్, 2 BHK 1300 S.Ft., కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. ఉద్యోగులకు ప్రాధాన్యత. 94236 32159.

COMMERCIAL

గుంటూరు, లక్ష్మీపురం 4వ లైనులో డా॥ లక్ష్మణస్వామి హాస్పిటల్ ఎదురుగా వాణిజ్య అవసరాల కొరకు (కమర్షియల్) 5 రూములు పోర్షన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98492 85744.

చీరాల భాష్యం స్కూల్ ఎదురు 60x30 సైజ్ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించగలరు. ✆: 94412 69908.

JOBS

Wanted DTP Operators with Telugu and English Typing. Contact: Don Bosco Printing Press. Guntur. Ph: 98661 13331, 83309 60969.

Wanted English Speaking lady professional for data entry and drafting emails in Piduguralla. Contact: 9133492038.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration Mandatory. Contact: 63009 75241.

Wanted Maths, English, Hindi B.Ed experienced lady Teaches to teach high School. Call: 94918 98905. Between: 9:00 am to 5:00 pm.

కొత్తపేటలో 50 పడకల హాస్పిటల్‌కి సీనియర్ పి ఆర్ ఓ లు, నర్సులు (లేడీస్/ జెంట్స్ కావలెను). సంప్రదించాల్సిన నెంబర్ 62815 06491.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు ACDEMIC INCHARGE గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: డిగ్రీ నుండి పి.జి. వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 95739 26611.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం: 15,000/- Ph: 78931 36195.

గుంటూరు, ఒంగోలులో గల కాలేజీ హాస్టల్ నందు పనిచేయుటకు లేడి వార్డెన్స్ మరియు వంట చేయుటకు లేడి హెల్పర్స్ కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 81224 61164. 70327 10958.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్ (Female) కావలెను. జీతం: 10,000/- రూ. ఇతర అలవెన్స్ ఇవ్వబడును. Samaad. 94930 22639.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో తెనాలిలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

పూర్తైన సంపద సృష్టి కేంద్ర నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

కొర్నెపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: కొర్నెపాడులో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గత మార్చి3న 'నత్తనడకన పనులతో ఇబ్బందులు' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సంప్రదించి రూ.1.80 లక్షల నిధులతో పనులను పూర్తి చేయించారు. దీంతో చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఈ కేంద్రానికి తరలిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో రెడ్ల రామాలయం వీధిలో లైట్లు సక్రమంగా వెలగడం లేదు. కొంతసేపు వెలిగి, మరి కొంత సేపు ఆరిపోతున్నాయి. చీకటిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు సమస్యను మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 13న ప్రచురితమైన కథనానికి స్పందించిన పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి షేక్.ఖాజా వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

★ నడింపాలెం గ్రామ పంచాయతీ బోయకాలనీ వద్ద మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నాయని, రాకపోకలు సాగించలేకపోతున్నామని స్థానికులు సమస్యను 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 13న ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి జీవీఎస్ఎన్ మూర్తి స్పందించి కాల్వల పూడిక తీయించి నీరు రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ? ప్రత్తిపాడులో ఏకదండయ్య సత్రం వద్ద నివాసాల ఎదురు చెత్తా, వ్యర్థాలు కుప్పలుగా పడేస్తున్నారు. దుర్వాసనతో బయట కూర్చోలేకపోతున్నాం. **-స్థానికులు**

✔ పారిశుద్ధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తాం. **-షేక్.ఖాజా, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి**

? వంగిపురంలో ఎస్సీ కాలనీలో కాల్వల పూడిక తీయడం లేదు. మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచి దోమలకు ఆవాసంగా మారాయి. **-ప్రసాద్, వంగిపురం.** ✔ పరిశీలించి కాల్వల పూడిక తీయిస్తాం. **-పి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి.**

తాడేపల్లి, న్యూస్‌టుడే: ? ఎర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియా కాలనీ నుంచి శ్రీనగర్ కాలనీకి అనుసంధానం జరిగే ప్రాంతంలో మురుగునీరు రోడ్డుపై నిల్వ చేస్తోంది. దుర్వాసన భరించలేకున్నాం. **-శ్యామ్, శ్రీనగర్‌కాలనీ.** ✔ సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-అలీంబాషా, నగరపాలక కమిషనర్**

? భార్గవపేటలోని గోలీవారి కొట్టు ప్రాంతంలో డ్రైనేజీ మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. **-శామ్యూల్, మంగళగిరి**

✔ పరిశీలించి మురుగు సమస్య లేకుండా చేస్తాం.

? మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో వర్షానికి నీరు చేరింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-నివాసితులు**

✔ టిడ్కోలో వర్షపునీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు డ్రైనేజీ నిర్మాణం జరుగుతుంది. **-అలీంబాషా, కమిషనర్, మంగళగిరి.**

మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

కందంరాజుకొండూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: కంఠంరాజుకొండూరు మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి, మంగళగిరి క్లబ్ సభ్యులు శుక్రవారం మొక్కలు నాటారు. క్లబ్ సహాయ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పుట్టిన రోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆలయ ఈవో కోగంటి సునీల్‌కుమార్‌తో కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్, డిస్ట్రిక్ట్ లీడర్ అనిల్‌చక్రవర్తి, తెనాలి, మంగళగిరి క్లబ్‌ల అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రగడ రాజశేఖర్, జీవీ నారాయణ, నిరంజన్‌గుప్తా తదితరులున్నారు.

పంట విక్రయ సొమ్ము ఇప్పించరూ..

మంగళగిరి, న్యూస్‌టుడే: దుగ్గిరాల మండలం ఈమని గ్రామానికి చెందిన వ్యాపారి లక్ష్మణ్‌కుమార్ తమ వద్ద నుంచి జొన్న, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి నెలరోజులు గడుస్తున్నా రావాల్సిన రూ.40 లక్షలు చెల్లించలేదని అదే గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం మంగళగిరిలోని నియోజకవర్గ జనసేన కార్యాలయంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన పరిశీలించి న్యాయం చేయాలని దుగ్గిరాల పోలీసులను ఫోన్ ద్వారా కోరారు. మంత్రి లోకేశ్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం

తాడేపల్లి, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా భారంకానున్న విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కోరారు. మంగళగిరిలోని సీపీఐ కార్యాలయంలో వామపక్షాల ఆధ్వర్యాన శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి బీవీ జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మంగళగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళగిరి నగరపాలక కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(సీఐటీయూ) ఆధ్వర్యాన నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ఆరో రోజుకు చేరింది. ఈమేరకు నగరంలో కార్మికులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చంగయ్య, సీఐటీయూ పట్టణ కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

'రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు'

మంగళగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైకాపా మంగళగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఫిలోమీనా అన్నారు. మంగళగిరిలోని వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ మంగళగిరి అధ్యక్షురాలు సంకె సునీత, ఇతర నాయకులతో కలిసి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కృష్ణాజిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ హారికపై దాడి జరిగితే ప్రభుత్వ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు.

శుద్ధ జలం అందేనా.. జనం మురిసేనా..?

గ్రామాల్లో పనిచేయని ప్లాంట్లు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే

మండలంలోని పుల్లడిగుంట, కొర్నెపాడు గ్రామాలలోని మంచినీటి శుద్ధ జల కేంద్రాలు గడిచిన నాలుగేళ్లుగా కొండెక్కాయి. దీంతో తాగు నీటికి స్థానికులు అవస్థలు పడాల్సి వస్తోంది. పుల్లడిగుంట, కొర్నెపాడులో గతంలో 20 లీటర్ల నీటి క్యాను రూ.5కు వినియోగదారులు కొనుక్కునేవారు. ఇప్పుడు రూ. 10కు కొనుగోలు చేస్తున్నారు. దీని వల్ల పేదలపై ఆర్థిక భారం పడుతుందని స్థానికులు చెబుతున్నారు.

కుళాయిలకు కలుషిత జలం.. పుల్లడిగుంట, కొర్నెపాడు గ్రామాల్లోని తాగునీటి చెరువులు గడ్డి, తామరాకులు, నాచుతో నిండి ఉన్నాయి. ఆ నీటినే వడపోత నిర్వహించకుండా కొళాయిలకు అందిస్తున్నారు. దైనందిన అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2014లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల పథకంలో పరిశుభ్రమైన నీటిని అతి తక్కువ ధరకే గ్రామాలలో అందించారు. మళ్లీ ఆ పథకాలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛంద సంస్థలతో సంప్రదిస్తున్నాం.. ఆయా గ్రామాల్లో తాగునీటి శుద్ధ జల కేంద్రాలను వాడుకలోకి తెచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలతో సంప్రదిస్తున్నామని గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఏఈ లక్ష్మీప్రసాద్ తెలిపారు.

పుల్లడిగుంటలో వెదిగ్గా మూతబడిన కేంద్రం

కొర్నెపాడు మంచినీటి చెరువులో పెరిగిన నాచు

రామాలయ పునర్నిర్మాణానికి మంత్రి లోకేశ్ విరాళం

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని కొప్పురావుకాలనీలోని హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీరాములవారి ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ రూ.5 లక్షల విరాళాన్ని అందించారు. ఈ మేరకు నగదును ఆలయ కమిటీకి స్థానిక తెదేపా నాయకులు శుక్రవారం అందించారు. మంత్రి లోకేశ్ 20వ వార్డు ప్రజల కోరికపై ఆలయ నిర్మాణానికి శక్తిని అందించేందుకు లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని, విరాళంతోపాటు అవసరమైన కొంత స్థలాన్ని కూడా ఆయన సమకూర్చారని చెప్పారు. తితిదే పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఆ పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్ తెలిపారు. పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునగాల వెంకటరత్నం, బిట్రా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మిక

నగదును కమిటీ ప్రతినిధులకు అందజేస్తున్న అబద్దయ్య, జానకీదేవి తదితరులు

తడిసిన చేలు...అన్నదాతలకు మేలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: చాలా రోజుల తర్వాత గురువారం మధ్యాహ్నం, శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. కురిసిన వర్షంతో వేలాది రూపాయల ఖర్చు కర్షకులకు కలిసి వచ్చింది. దాదాపు నెల నుంచి సరైన వర్షం లేకపోవడంతో హోలికులు బెంబేలెత్తుతున్నారు. ఎక్కువ మంది 20 రోజుల నుంచి 22 రోజుల వ్యవధిలో వరి వెద పద్ధతిలో సాగు మొదలు పెట్టారు. చినుకు పడకపోవడంతో కొన్ని చేలల్లో విత్తనాలు మొలకెత్తుతాయో లేదోనన్న భయం కర్షకుల్లో నెలకొంది. మొలక వచ్చిన చేలల్లో మొక్క ఎండిపోతుందేమో అనే భయమూ వారిని వెంటాడుతోంది. కొందరు ఆయిల్ ఇంజిన్లతో నీరు పెడుతున్నారు. తడి పెట్టేందుకు ప్రతిసారీ రూ. 1000 వరకు ఖర్చు అవుతోంది. ఈ వర్షం కారణంగా నీరు పెట్టని రైతులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఉదయాన్నే పొలాలకు వెళ్లి చేలు చూసుకుని సంతృప్తి చెందారు. ఈ వర్షం వల్ల మొలక వస్తుందని విత్తనాలు మళ్లీ వేయాల్సిన అవసరం ఉండదని కర్షకులు చెప్పారు. దుగ్గిరాల మండలంలో శుక్రవారం 43.6 మి.మీ వర్షం కురిసింది.



ఈమని వద్ద వరి చేలో నీరు

పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి భూ కేటాయింపుపై హర్షం

మంగళగిరి, న్యూస్‌టుడే: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి ఎకరా భూమి కేటాయింపుపై మంగళగిరిలోని ఆయన విగ్రహానికి తెదేపా వాణిజ్య విభాగం ఆధ్వర్యాన పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థలం కేటాయించిన సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్‌కు శుక్రవారం ఉదయం కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణశ్రేష్టి, ఆ సంఘం నాయకులు ఎస్. బాలాజీగుప్తా, మద్దెల శివశంకర్ ప్రసాద్, వనమా కిరణ్‌కుమార్, మల్లికార్జునరావు, శ్రీలక్ష్మీనృసింహస్వామి ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు మేకల మోహన్‌రావు, నాయకులు ఆషాబాల తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలుపుతున్న తెదేపా వాణిజ్య విభాగం ప్రతినిధులు

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

తాడికొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన కంతేరు గ్రామంలో పర్యటించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను స్థానికులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై ఆరా తీసి... గ్రామాభివృద్ధికి భరోసా ఇచ్చారు. తెదేపా నాయకులు వాసిరెడ్డి జయరామయ్య, నాయకులు శిఖా శంకరరావు, పాల్‌బాబులు పాల్గొన్నారు.

తాడికొండ, న్యూస్‌టుడే: నిడుముక్కల గ్రామంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు చిగురుపాటి అనూప్ ఆధ్వర్యంలో శుక్రవారం 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలు పంచిపెట్టారు.

కంతేరులో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే:

తాడేపల్లి, న్యూస్‌టుడే: పెనుమాక, ఉండవల్లి గుహలకు వెళ్లే మార్గంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఒరిజనల్ లింకు దస్తావేజులు పోయినవి

బొందలపాటి శ్రీకాంత్, S/o. బొందలపాటి తిరుపతిరావు, ఫ్లాట్ నెం. 201, Door నెం. 1-5-9/81, గ్రీన్ హిల్స్ కాలనీ, హబ్సిగూడ, సికింద్రాబాద్, తెలంగాణ. నా యొక్క రిజిస్టర్ దఖలు దస్తావేజు నెం. 1420/2009 ద్వారా గోరంట్ల డి.నెం. 48లో 287 చ॥గ॥ స్థలము కలదు. ఆ స్థలము సంబంధించిన గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో ఒరిజినల్ లింకు దస్తావేజు 9130/1985 అయి ఉన్నది. సదరు ఆ దస్తావేజును 18-6-2025వ తేది మేడికొండూరు నుండి గుంటూరుకు మోటార్ సైకిల్‌పై వెళ్ళుచుండగా దారిలో పోయినవి. దొరికినవారు Ph: 98496 44529 కు తెలుపగలరు.

శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానము

బి.బి.గూడెం గ్రామము, గన్నవరం మండలం.

కృష్ణా జిల్లాకు చెందిన గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామంలోని సర్వే నెం. 50/1ఎలో య. 3.27 సెంట్ల మాగాణి భూమికి **ది. 22-07-2025వ** తేదీ ఉ. 10.00 గం॥లకు గ్రామ పంచాయతీ కార్యాలయం, కొలనుకొండ గ్రామము, గుంటూరు జిల్లా వద్ద మూడు సంవత్సరాల కాల పరిమితికి టెండర్ కమ్ బహిరంగ కౌలు హక్కు వేలం పాట పెట్టబడును. పాటలో పాల్గొనదలచినవారు రూ. 40,000/-లు ధరావత్తుగా చెల్లించి పాటలో పాల్గొనవలయును. మరిన్ని పాట షరతులు వేలం పాట రోజున తెలుసుకొనవచ్చును. మరిన్ని వివరాలకోసం సంప్రదించవలసిన **సెల్: 98908 57961.**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీలోని పి.యన్.బి హౌసింగు ఫైనాన్స్ లిమిటెడ్, అరండల్‌పేట బ్రాంచి వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా:-

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిలో కొంత భాగం బిట్రా మోక్షలక్ష్మీనరసింహస్వామి గారికి దఖలు దస్తావేజు.నెం.3073/2008 రు ద్వారా 212.5 చ॥గ లు స్థలము సంక్రమించియుండి మరియు వారికి పూర్వార్జితముగా చ॥గ 131 లు స్థలము సంక్రమించియున్నదని వారు మరియు వారి కుమార్తె అయిన నెల్లూరు సుజాత గారితో కలసి చ॥గ 340.5 లు స్థలము విక్రయించగా వారి వద్ద జొన్నాదుల తారకరామారావు దస్తావేజు.నెం.14778/2015 రు ద్వారా కొనుగోలు చేసి సదరు ఆస్తిని తన అవిచ్ఛిన్న స్వాధీన అనుభవములో అనుభవించుచూ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని విక్రయించ దలచి సదరు ఆస్తిపై ఏటువంటి దావా తగాద పేచీ వగైరాలు ఏమియు లేవని చెప్పి నమ్మించి విక్రయించదలచగా సదరు దామర్ల వీరాస్వామి వారి భార్య భార్గవి గార్లు కొనుగోలు చేయు నిమిత్తం ఋణము కొరకు నా క్లయింటు వద్ద ఋణము పొందుటకు దరఖాస్తు చేసుకొని యుంటిరి. కావున యావన్మందికి తెలియజేయడ మేమనగా యీ ప్రకటన వెలువడిన 10 రోజులలోపు ఎవరికైన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి దావా, తగాదా, తనఖా, పేచీ లేదా ఇతరత్రా క్లయిములు వున్న యెడల సదరు విషయమునకు సంబంధించిన పత్రములతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. ఒకవేళ ఎవరు సంప్రదించని యెడల సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నిష్పేచీభరితమైన ఆస్తిగా పరిగణించి నా క్లయింటు సదరు ఆస్తి కొనుగోలు చేయు నిమిత్తం ఋణము ఇచ్చుట గురించి తగు నిర్ణయం తీసుకొనగలరు. అటుపిమ్మట వచ్చిన క్లయిములేమియు నా క్లయింటును గాని సదరు ఆస్తిని గాని బైండు చేయజాలవు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

ఆస్తి షెడ్యూలు గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్.డి. యిలాకా, మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి గ్రామం తాలుకు సర్వే నెం.234, 235, 236 ర్లు యందులో మంగళగిరి మున్సిపల్ 8వ వార్డు చంత క్రింద కనకయ్య వీధి, డోరు.నెం.8-132రు గల చ.గ.340.5 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.తూర్పు- మున్సిపల్ బజారు హద్దు అ.41.3 లు దక్షిణం - బిట్రా వీరనారాయణ గారి ఆస్తి వైపు ఈ ఆస్తి స్వంత ప్రహరీ గోడ హద్దు అ.73.9 లు పడమర - కెంగార్ గజానన్ గారి స్థలము వైపు ఈ ఆస్తి స్వంత ప్రహరీగోడ హద్దు అ.41.10లు ఉత్తరం-జొన్నాదుల చలపతిరావు గారి ఇంటి హద్దు అ.73.9 లు ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ.340.5 లు లేక చ.మీ.284.69 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు లోగడ వున్న అన్ని ఈజ్‌మెంటు హక్కులతో నీకు వ్రాయించియిచ్చిన విక్రయ అగ్రిమెంటు.

జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్

Date :17.07.2025 అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు

గుంతలు తేలి.. రాకపోకలకు హడలి

పేరేచర్ల కూడలి నుంచి గుంటూరు వెళ్లే దారిలో వంతెన నాణ్యత దెబ్బతింటోంది. వారిధిపై అక్కడక్కడ గుంతలు పడ్డాయి. గోతులుగా మారాయి. రాత్రిళ్లు అవి కనిపించక ప్రమాదాలకు దారి తీస్తుంది. దీనికి తోడు వంతెనకు ఇరువైపులా నడకదారిలో వర్షం నీరు నిలుస్తుంది. ఎవరూ పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, మేడికొండూరు.

వంతెనపై ఏర్పడిన గుంతలు

బడికి వెళ్లేదెలా..?

పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ముందు వర్షపు నీరు నిలుస్తుంది. విద్యార్థులు లోపలికి వెళ్లాలంటే నీటిలో దిగాల్సిందే. విద్యార్థుల సౌకర్యార్థం పంచాయితీ అధికారులు పాఠశాల ముందు మెరక వేయించి నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, పెదనందిపాడు

పేదలకు అండగా పీ4

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పేదలకు అండగా నిలిచేందుకే పీ4 కార్యక్రమం అని ఎంపీడీవో లక్ష్మీదేవి అన్నారు. పుసులూరు, పమిడివారిపాలెంలలో శుక్రవారం జరిగిన పీ4 గ్రామ సభలలో ఆమె మాట్లాడారు. పుసులూరులో 83, పమిడివారిపాలెంలో 31 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఉప ఎంపీడీవో వరూధుని, కార్యదర్శి పృథ్వీ, సర్పంచి వెంకటసీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంతో పేద కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి సాధిస్తాయని ఎంపీడీవో రమేష్‌బాబు అన్నారు. ముట్లూరు, కోవెలమూడి గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. దాతలు ముందుకు రావాలని కోరారు. సర్పంచి ఎడ్లూరి మరియమ్మ, ఎంపీటీసీ గోగినేని కల్యాణచక్రవర్తి, ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి సాంబశివరావులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పటమట వాస్తవ్యులు M/s. Olive Green Infra Rep. by its Managing Partners 1) సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ గారి కుమారుడు సయ్యద్ హుస్సేన్ మరియు 2. కుంట కృష్ణారావు గారి కుమారుడు కుంట హరిబాబు గార్ల నుండి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా..

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింటు స్థల యజమాని అయిన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, ఏబిసి టవర్స్, ఫ్లాట్ [illegible]

జి. D.S.V. Prasada Rao, P. Subhashini

Advocates, Dattasai Towers, Flat No: 502, Alluri Sita Rama Raju Road, Azithsingh Nagar, Vijayawada

కాపలాదారుడిపై దాడి

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరులోని ఓ మద్యం దుకాణం వద్ద కాపలాదారుడిగా ఉన్న షేక్ చిన్నఆంజనేయులపై గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గాయపర్చారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు సీఐ నాగూర్‌మీరాసాహెబ్ తెలిపారు. మద్యం కోసం ద్విచక్రవాహనంపై వచ్చిన వ్యక్తులు చిన్నఆంజనేయులతో వాగ్వాదానికి దిగి కాళ్లతో, చేతులతో దాడి చేసి..పరారయ్యారు. బాధితుడికి రక్తపుగాయాలయ్యాయి. దాడి దృశ్యాలు సీసీ పుటేజీలో రికార్డయ్యాయి.

తప్పిన ప్రమాదాలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల నుంచి ఈమని వెళుతున్న ప్రైవేటు విద్యాసంస్థ బస్సు శుక్రవారం ఉదయం బురదలో కూరుకుపోయింది. ఈ మార్గంలో కొత్తగా రోడ్డు వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పక్కనే పోసిన గ్రావెల్ బాగా చిత్తడిగా మారింది. స్కూలు బస్సు కుడిపక్క అంచు దిగువకు వెళ్లడంతో చక్రాలు గ్రావెల్‌లో కూరుకుపోయాయి. దీంతో పిల్లలందరినీ దించేసి ఎలాగోలా వాహనాన్ని బయటకు లాగారు. ఆ సమయంలో బస్సులో 30 మంది వరకూ చిన్నారులు ఉన్నారు. బస్సు మరికొంత పక్కకు జారితే పంట కాల్వలోకి వెళ్లేది. ఈమని నుంచి మున్నంగి వెళ్లే రహదారిలో రోడ్డు పగలగొట్టి తూములు వేస్తున్నారు. వాహనాలు వెళ్లేందుకు పక్కగా దారి ఇచ్చారు. వర్షానికి అంతా బురదగా మారి గులకరాళ్లతో(చిప్స్‌తో) వచ్చిన లారీ అదుపు తప్పి మట్టిలో కూరుకుపోయింది. రెండు సంఘటనల్లోనూ ఎవరికీ ప్రమాదం లేదు.

మట్టిలో దిగబడిన లారీ

ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తంగా ఉండాలి

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వట్టిచెరుకూరు తహసీల్దారు క్షమారాణి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో కృష్ణావతార్ శుక్లా ఆధ్వర్యంలోని ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యుల బృందం స్థానికులతో సమావేశం అయ్యారు. వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాల నుంచి ఎలా బయటపడాలి, ఇతరులను ఎలా రక్షించుకోవాలన్న అంశాలను వివరించారు. గ్యాస్ సిలిండర్లు లీకై మంటలు ఏర్పడినప్పుడు ఎలా నియంత్రించాలో ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఎంపీడీవో రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దారు క్షమారాణి, వేదికపై ఎన్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులు

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ఫిరంగిపురం గ్రామీణం, దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఫిరంగిపురం మండలం పరిధిలో శుక్రవారం వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు కలిసి విత్తనం, ఎరువుల దుకాణంలో విస్తృత తనిఖీలు చేశారు. మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ కేంద్రం, శ్రీనివాస సీడ్స్‌లో దస్తావేజులు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. గ్రోమోర్ కేంద్రంలో సరైన ధ్రువీకరణపత్రాలు చూపకపోవడంతో రూ.58 వేలు విలువ గల ఎరువులు అమ్మకాలు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. అనంతరం తులసీ సీడ్స్ కంపెనీ సందర్శించారు. అంతర్ జిల్లాల తనికీ అధికారి మురళీకృష్ణ, విజిలెన్స్ విభాగం సీఐ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు. ✦ దుగ్గిరాల మండలం ఈమనిలో సరైన బిల్లులు లేని రూ.23.6 లక్షల విలువైన వరి విత్తనాలు, రూ. 52 వేలు విలువైన ఎరువులు, రూ.44 వేలు విలువైన పురుగు మందుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు.

ఫిరంగిపురం: తులసీ సీడ్స్ కంపెనీలో విత్తన నిల్వలు పరిశీలిస్తున్న వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు

స్త్రీనిధి బకాయిదారులకు నోటీసులు జారీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో స్త్రీనిధి రుణం తీసుకుని తిరిగి చెల్లించని డ్వాక్రా మహిళలకు డీఆర్‌డీఏ- వెలుగు పీడీ టీవీ విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఏపీఎమ్ వి.లాజర్, స్త్రీనిధి మేనేజరు ఆనంద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ప్రత్తిపాడులో గ్రూపు లీడర్లు, సభ్యుల నివాసాలకు వెళ్లారు. ప్రత్తిపాడు గ్రామైఖ్య సంఘం, రత్నశ్రీ గ్రామైఖ్య సంఘాలకు చెందిన 22 డ్వాక్రా గ్రూపులకు చెందిన 67 మందికి బకాయిలు వెంటనే చెల్లించాలని నోటీసులు అందించినట్లు ఏపీఎం చెప్పారు. తిరిగి వాయిదాలు 6 నెలలు, అంతకు పైబడి నెలల నుంచి చెల్లించడం లేదని పేర్కొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

వరగాని (పెదనందిపాడు) న్యూస్‌టుడే: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నతికి చేరుకోవాలని ఎంఈవో కెనడి అన్నారు. పెదనందిపాడు మండలం వరగాని ఎస్‌డబ్ల్యూయూ ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులకు దాత చెన్నుపాటి శివనాగేశ్వరరావు సమకూర్చిన రాతపుస్తకాలను శుక్రవారం వారు గ్రామపెద్దలతో కలిసి రాత పుస్తకాలు అందజేశారు. ఎన్. నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు అంచా రత్తయ్య, సాయిబాబు, తెదేపా నాయకులు సురేంద్రబాబు, రాంబాబు, హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తొలుత దాత శివనాగేశ్వరరావును పాఠశాల తరపున సత్కరించారు.

పెదనందిపాడు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును శుక్రవారం ఎంఈవోలు జాకబ్, కెనడీలు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ఏడాదిగా సొంత ఖర్చులతో పెరుగు సమకూర్చుతున్న ఉపాధ్యాయుడు రత్నారెడ్డిని వారు అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

రాత పుస్తకాలు అందజేస్తున్న దాత శివనాగేశ్వరరావు, ఎంఈవో కెనడి తదితరులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME పటమటలంక బ్రాంచ్ (63641), బెంజి సర్కిల్ దగ్గర, పటమటలంక, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, తండ్రి : హనుమంతరావు, టి.ఎస్.నెం.108, డి.నెం. 11-24-43, జనరల్ పోస్ట్ ఆఫీస్ దగ్గర, భవ్యనారాయణ వీధి, విజయవాడ - 520001. 1. శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, తండ్రి : హనుమంతరావు, ఇ.నెం.5-65, రాముల వారి గుడి దగ్గర, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503. 2. కుమారి నన్నపనేని ప్రవళ్ళిక, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.4-169/1, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503 (మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్ యొక్క పార్ట్‌నర్స్ మరియు హామీదారులు). 3. శ్రీమతి ముప్పాళ్ళ సుధారాణి, భర్త : శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, రాముల వారి గుడి దగ్గర, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503 (మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్ యొక్క హామీదారు).

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: సి.సి. ఖాతా నెం.42479685703.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.04-07-2025 నాటికి రూ.4,17,89,054/- (అక్షరాల నాలుగు కోట్ల పదిహేడు లక్షల ఎనభై తొమ్మిది వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 05-07-2025, ఎన్‌పిఏ తేది: 18-06-2025.

V) ఆస్తి వివరములు: హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తులు అనగా ప్రోగ్రెస్‌లో ఉన్న స్టాక్ / రా మెటీరియల్స్ స్టాక్స్, ఫినిష్డ్ గూడ్స్, స్పేర్స్, కంజుమబుల్స్, ప్లాంట్ & మెషినరీ మరియు డాక్యుమెంట్స్‌లో కంపెనీ తెలిపిన (షెడ్యూలు-బి) బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన ప్రస్తుత మరియు ప్రతిపాదిత ఇతర చర/ కరెంట్ అస్సెట్స్.

పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME పటమటలంక బ్రాంచ్ (63641), విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున/నోటీసులు తిరిగి వచ్చినందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 05-07-2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుంటూరు పశ్చిమ

నగరపాలక సంస్థకు అవార్డు అభినందనీయం

కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి అవార్డు, జ్ఞాపికలు ప్రదర్శిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు కలెక్టర్‌ని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆమె చేతుల మీదుగా పురస్కారం, జ్ఞాపికలు అందుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ అవార్డు సాధించడంలో మేయర్, కమిషనర్ల మార్గదర్శనంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజారోగ్య కార్మికుల సమష్టి కృషి ఎనలేనిదన్నారు. ఈ అవార్డు రానున్న కాలంలో నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కేటగిరిలో గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో గుర్తింపు అవార్డు అందుకున్న కలెక్టర్ నాగలక్ష్మికి.. కమిషనర్, అదనపు కమిషనర్లు అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? ఏటీ అగ్రహారం 11వ లైన్‌లోని చైతన్యనగర్ దగ్గర రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. ఆ మార్గంలో దుర్వాసనతో రాకపోకలు సాగించలేకపోతున్నాం. **- స్థానికులు, చైతన్యనగర్**

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగింపజేస్తాం.
- అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్

స్పందనకు వందనం

పిచ్చి మొక్కలు తొలగింపు: ఎన్జీవో కాలనీ నల్లకుంట రహదారి వెంబడి పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అంగడి రాజేష్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

కెమిస్ట్రీ ఫలితాలు విడుదల

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ కెమిస్ట్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను సీఈ శుక్రవారం విడుదల చేశారు. మొత్తం 529 మంది పరీక్ష రాయగా 416 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షా పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 28లోపు ఒక్కో పేపర్‌కు రూ. 1860 చెల్లించాలన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 31, వంగ 20, బెండ 16, పచ్చిమిర్చి 73, కాకర 28, బీర 28, క్యాబేజీ 23, క్యారెట్ 44, దొండ 26, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 32, దోస 14, సొర 10, పొట్లకాయ 23, అరటికాయ 7, చామదుంప 28, మునగ 6, బీట్‌రూట్ 30, కీరదోసకాయ 48, బీన్స్ 84, క్యాప్సికమ్ 84, కొత్తిమీర 12, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 26, అల్లం 55, వెల్లుల్లి 110. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

శిశువులు సేద తీరేదెలా?

ఇరుకు గదిలో ఇబ్బందులు

నగరపాలెం, న్యూస్‌టుడే

అప్పుడే పుట్టిన చిన్నారులను అరుబయట తిప్పితే ఇన్ఫెక్షన్లు సోకుతాయేమోనని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎన్నో జాగ్రత్తలు పాటిస్తారు. జీజీహెచ్ కాన్పుల విభాగంలో ప్రసవించిన బాలింత, శిశువులను చూసేందుకు కుటుంబ సభ్యులు వస్తుంటారు. ఇలా వచ్చే వారిని లోపలికి అనుమతించరు. సహాయకుల ద్వారా శిశువును తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. అయితే పిల్లలను ఎక్కడికి తీసుకెళ్లాలో తెలియక, ఆవరణలో ఏర్పాటు చేసిన చిన్నపాటి ఇరుకు గదిలో నేలపై పడుకోబెట్టి ఆడిస్తున్నారు. పదుల సంఖ్యలో చిన్నారులు ఉండడం, వారితో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉండడంతో ఆ ఇరుకు గదిలో గాలి తగిలే వీలు లేక అందరూ ఇబ్బంది పడుతున్నారు. జీజీహెచ్‌లో కాన్పుల విభాగంలో సేద తీరేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందల మంది కాన్పుల కోసం ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు. వారికి సరిపడా పడకలు లేకపోవడంతో ఒకే పడకపై ఇద్దరేసి గర్భిణులను పడుకోబెట్టడంతో పరిస్థితి దారుణంగా ఉంటుంది. ప్రసవించాక సైతం ఒకే పడకపై ఇద్దరు శిశువులు ఇద్దరు తల్లులు ఎదురెదురు పడుకోవాల్సి వస్తోందని బాలింతల కుటుంబ సభ్యులు వాపోతున్నారు. కుటుంబ సభ్యులు తీసుకెళ్లినా.. ఆ ఇరుకు గదిలో ఉంచడంతో ఊపిరి సలపక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మరుగుదొడ్లు శుభ్రంగా ఉండడం లేదని, నీటి సరఫరా అంతంతమాత్రంగానే ఉంటుందని బాలింతల సహాయకులు మండిపడుతున్నారు.

కాన్పుల విభాగం ఎదురుగా పరదా చిరిగిపోవడంతో ఇనుప గ్రిల్‌కు కట్టుకొని సేద తీరుతున్నారిలా..

జీజీహెచ్ కాన్పుల విభాగంలో నవజాత శిశువులను నేలపై పడుకోబెట్టిన బాలింతల సహాయకులు

సహాయకులు కూర్చునేందుకు జాగా లేదు

గర్భిణుల సహాయకులు ఆసుపత్రి ఆవరణలో కూర్చునేందుకు వీల్లేకపోవడంతో కాన్పుల విభాగం ఎదుట ఎండలోనే పడిగాపులు పడాల్సి వస్తోందని సహాయకులు పేర్కొంటున్నారు. ఇటీవల వేసవి నేపథ్యంలో వలువ పరదాలు ఏర్పాటు చేశారు. అవి చిరిగిపోవడంతో వాటినే ఇనుప గ్రిల్స్‌కు కట్టుకొని ఆ నీడన ఉండాల్సి వస్తోందని సహాయకులు అంటున్నారు. శిశువుల సేద తీరేందుకు, బాలింతల సహాయకులు కూర్చునేందుకు జీజీహెచ్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

నేడు గుంటూరుకు మంత్రి లోకేశ్ రాక

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శనివారం గుంటూరు నగరానికి రానున్నారు. ఉదయం 10 గంటలకు అమరావతి రోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్‌లో జరగనున్న స్మార్ట్ మెగా కాన్ఫరెన్స్ ఫర్ సీపీ స్టూడెంట్ కార్యక్రమాన్ని లోకేశ్ ప్రారంభించనున్నారు. సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం రోడ్డు మార్గాన గన్నవరం బయలుదేరి వెళ్లనున్నారు.

అనూష మృతిపై విచారణ జరపాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: రజక మహిళ తోరటి అనూష మృతిపై విచారణ జరిపించాలన్న డిమాండ్‌తో చలో డీజీపీ కార్యాలయం కార్యక్రమాన్ని ఈనెల 21న నిర్వహించనున్నట్లు రజక వృత్తి దోపిడీపై పోరాట పరిరక్షణ సమితి అధ్యక్షుడు చెన్నూరి చెన్నయ్య, అనూష తల్లి సావిత్రమ్మ తెలిపారు. నగరంలోని సమితి కార్యాలయంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. అనూష మరణానికి కారణమైన భర్త, కుటుంబ సభ్యులు, సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నిందితులను శిక్షించాలని కోరుతూ చలో డీజీపీ కార్యాలయం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తోరటి సాంబశివరావు, సత్తెనపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణపై సర్టిఫికేషన్ కోర్సు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాలలో హోంసైన్స్ విభాగం ఆధ్వర్యంలో నానీ కేర్ అండ్ న్యూట్రిషన్ (పిల్లల సంరక్షణ)పై ఏడాది సర్టిఫికేషన్ కోర్సును ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 90592 00037, 95420 32539 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఓపెన్ స్కూల్‌లో చేరికకు అవకాశం

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఓపెన్‌స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు దృష్టి సారించాలని డీఈవో రేణుక సూచించారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 14 సంవత్సరాలు పైబడి, చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్‌స్కూల్‌లో చేరి పదోతరగతి ఉత్తీర్ణత కావొచ్చని తెలిపారు. ఈ నెల 30 వరకు ప్రవేశాలకు గడువు ఉందని పేర్కొన్నారు. 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్ దూరవిద్య పరీక్షలు రాయవచ్చన్నారు.

అభివృద్ధికి అందరి సహకారం అవసరం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధికి సహకరించేందుకు అందరూ ముందుకు రావాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పిలుపునిచ్చారు. శంకరవిలాస్ వంతెన విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా భూసేకరణకు అంగీకరించిన వివిధ దుకాణాల యజమానులకు క్యాంపు కార్యాలయంలో పరిహారం చెక్కులను ఆమె శుక్రవారం అందజేశారు. అయిదుగురికి రూ. 25,50,000 చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ శంకరవిలాస్ వంతెన అభివృద్ధి ఎన్నాళ్లుగానో నిలిచిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేయించి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా నాణ్యత, ప్రమాణాలతో శంకర విలాస్ వంతెనను నిర్మిస్తామన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

దైవాసుర సంపద్విభాగ యోగంపై ప్రవచనాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని పద్మావతి కల్యాణ వేదికపై శుక్రవారం రాత్రి భగవద్గీత ప్రవచన ధారావాహిక కార్యక్రమం ముగిసింది. అయిదు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాన్ని జరుగుల బంగారు బాబు, శివకుమారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. భగవద్గీత 16వ అధ్యాయం దైవాసుర సంపద్విభాగ యోగంపై చిన్మయా మిషన్ స్వామి సువీరానంద ప్రవచనాలు చేశారు. తొలుత ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మాట్లాడుతున్న సువీరానంద స్వామి

అన్నదానానికి విరాళం

అలంపూర్, న్యూస్‌టుడే: అలంపూర్ ఆలయాల్లో నిర్వహిస్తున్న అన్నదానానికి గుంటూరుకు చెందిన ఎ. విజయ్ శైలేంద్ర రూ. 1,00,116 విరాళం అందజేసినట్లు ఈవో పురేందర్ తెలిపారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి దాతను శేషవస్త్రాలతో సత్కరించారు.

ఈవోకు విరాళం అందజేస్తున్న విజయ్ శైలేంద్ర

డీఈవో అభినందన

నగరపాలక సంస్థ: చేతిరాత శిక్షణ ఉద్యమంలో భాగంగా 127 తరగతులు పూర్తి చేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామమోహన్ రావు ఇతర ఉపాధ్యాయ బృందాన్ని డీఈవో రేణుక శుక్రవారం అభినందించారు.

చరవాణి అధిక వినియోగంతో ఆరోగ్య సమస్యలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: మొబైల్ అధికంగా వాడడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని రేడియాలజీ విభాగం ఆచార్యులు విజేత తెలిపారు. జీజీహెచ్‌లో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న 'మీ కోసం మేము' కార్యక్రమంలో విజేత మాట్లాడారు. మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడేవారిలో.. ఏ పనిలో ఉన్నా దానిపై ఏకాగ్రత లోపిస్తుందన్నారు. ఆందోళన, ఒత్తిడికి గురవుతుంటారన్నారు. ప్రశాంతంగా నిద్ర పోలేని పరిస్థితి వస్తుందన్నారు. అందువల్ల మొబైల్‌ను వినియోగించే సమయాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు. అనంతరం సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ మాట్లాడుతూ నూతన సెక్యూరిటీ పాలసీ ప్రకారం అటెండెంట్లు తప్పకుండా పాస్ తీసుకోవాల్సిందేనన్నారు. సర్వజనా సుపత్రిలోకి రోగి సహాయకులను పాస్ ఉంటేనే అనుమతిస్తామని, అందువల్ల ఎక్కువ మంది సహాయకులు రావొద్దన్నారు. ఒక రోగి వద్ద ఒకరినే అనుమతిస్తామన్నారు. అనంతరం జాగృతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ఔషధాలు అందజేశారు.

శిక్షణతో వ్యవసాయ రంగానికి యువత చేరువ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: భూసార పరీక్షల శిక్షణ యువతను వ్యవసాయ రంగానికి మరింత చేరువ చేస్తాయని ఐఏఎస్ డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా అన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏరీస్ అగ్రో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన భూసార పరీక్షల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఏరీస్ అగ్రో లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జయప్రదీప్ సుబ్రమణియన్ మాట్లాడుతూ భూమి ఆరోగ్యం గుర్తించడమే ప్రధానమని, ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టికోణాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల పొలాల నుంచి విద్యార్థులు మట్టి నమూనాలు సేకరించి, భూసార పరీక్ష కేంద్రాల్లో ప్రాక్టికల్ అవగాహనతో కూడిన శిక్షణ పొందారని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు, చిత్తూరు, నెల్లూరు ప్రాంతాల ఏరీస్ ఇన్‌ఛార్జి ఎన్.వి. రత్తయ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ర.జ్యోత్స్నకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా

వానొస్తే.. దారులన్నీ వాగులే..

ఆక్రమణలు పట్టించుకోని ఫలితం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అడిగేవారు లేకపోవడంతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఎక్కడికక్కడ డ్రెయిన్లను ఆక్రమించేసి టిఫిన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. రోడ్ల అంచులను ఆక్రమించేసి అద్దెలకు ఇచ్చేసి ఆదాయం గడిస్తున్నా నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా చిన్నపాటి వర్షం పడ్డా రహదారులు వాగుల్ని తలపిస్తున్నాయి.

డ్రెయిన్లపై ఆక్రమణల వల్ల తటాకాన్ని తలపిస్తున్న లక్ష్మీపురం ప్రధాన రహదారి

మురుగు ముంచెత్తుతున్నా..

లక్ష్మీపురం ప్రధాన రహదారిలో డ్రెయిన్లపై ర్యాంపులు ఏర్పాటు చేసి ఆక్రమించేశారు. వర్షపు నీరు పోయే వీల్లేకుండా దుకాణాల ముందు నిర్మించిన ర్యాంపుల మధ్యలో చిన్న మ్యాన్‌హోల్స్ మాత్రం పెడుతున్నారు. వాటిలో నుంచి రోడ్డుపై పడ్డ వర్షపునీరు కాల్వలోకి వెళ్లడం లేదు. ప్రధాన డ్రెయిన్లలో కనీసం పూడిక తీయడం కష్టంగా ఉంటుంది. గత ప్రభుత్వంలో ఆక్రమణల సంగతి పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు విమర్శిస్తున్నారు. పాటిబండ్ల సీతారామయ్య విగ్రహం ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పక్కన చంద్రమౌళీనగర్ రోడ్డులో ఓ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు రెండువైపులా డ్రెయిన్ మొత్తం ఆక్రమించారు. గత ప్రభుత్వంలో వైకాపా నేతల అండదండలు ఉండడంతో కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా అక్కడ ఆక్రమణలు తొలగించలేదు.

పూడిక తొలగించాలంటే ప్రయాసే...

బృందావన్ గార్డెన్స్ నగరపాలక సంస్థ సర్కిల్ కార్యాలయం దగ్గర నుంచి లక్ష్మీపురం యూనియన్ బ్యాంక్ సెంటర్ వరకు రోడ్లపై పడ్డ వర్షపునీరు కాల్వలోకి వెళ్లే వీల్లేకుండా సిమెంట్‌తో ఫ్లోరింగ్ చేసేసి రెండు వైపులా ర్యాంపులు ఏర్పాటు చేశారు. ఫలితంగా మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తొలగించాలంటే అవస్థలు పడాల్సి వస్తోంది. శానిటరీ అధికారులు ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను పలుమార్లు కోరినా అతీగతీ లేదు. షాపింగ్‌మాల్స్ హంగు, ఆర్భాటాలతో ఉన్నప్పటికీ వర్షం పడితే లోపలకు వెళ్లేందుకు మురుగునీటిలో నుంచే వెళ్లాల్సి వస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. శుక్రవారం వేకువజామున కురిసిన వర్షానికి మురుగునీరు, వర్షపునీరు ఏకమై ప్రధాన రహదారిని ముంచెత్తడంతో వాగును తలపించింది. రాకపోకలకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులకు మామూళ్ల మత్తు వదిలి డ్రెయిన్లపై ఆక్రమణల్ని తొలగించేలా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పూడిక తొలగించేందుకు అష్టకష్టాలు పడుతున్న పారిశుద్ధ్య సిబ్బంది

ఎట్టకేలకు నందివెలుగు పనులకు మోక్షం

నేడు పునఃప్రారంభించనున్న కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: గత ఆరేళ్లుగా నిలిచిపోయిన నందివెలుగు ఆర్వోబీ పనులు ఎట్టకేలకు పునఃప్రారంభమవుతున్నాయి. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక ఈ పనులను పూర్తిగా పక్కన పెట్టేసింది. సంబంధిత గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదు. 2021నాటికి పూర్తి కావాల్సి ఉన్నా.. రైల్వే విభాగం చేసిన పనులు తప్ప.. ఆర్అండ్‌బీ శాఖ చేయాల్సింది పెండింగ్‌లో ఉండిపోయింది. విసిగిపోయిన గుత్తేదారు పనులను అర్ధాంతరంగా వదిలేశారు. అసంపూర్తి వంతెన కారణంగా జనం పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఈ అవస్థలను 'ఈనాడు' అనేకసార్లు వెలుగులోకి తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పనులపై దృష్టి సారించారు. కేంద్రం నుంచి రూ. 36.91 కోట్లు మంజూరయ్యేలా కృషి చేశారు. దీనితో పనులు రైల్వే శాఖ నుంచే పూర్తి చేసేలా ప్రయత్నించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నందివెలుగురోడ్డు ఆర్వోబీ పనులను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించనున్నారు. ఆరు నెలల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసి పైవంతెనను వినియోగంలోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే నసీర్ ఇప్పటికే ప్రకటించారు.

పనులు ఆగిన నందివెలుగు రోడ్డులో ఆర్వోబీ

విశ్వబ్రాహ్మణ సమాజం ఎన్నికల నిర్వహణకు తీర్మానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: లోక్ అదాలత్ తీర్పు మేరకు ఆరు నెలల్లో శ్రీఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం కార్యవర్గ ఎన్నికలు నిర్వహించడానికి ఏకగ్రీవంగా తీర్మానించామని సమాజం అధ్యక్షుడు కందుకూరి లక్ష్మీనారాయణ చెప్పారు. అరండల్‌పేట విరాట్ విశ్వకర్మ సామాజిక ప్రాంగణంలో శ్రీ ఆంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ముఖ్య ఎన్నికల అధికారిగా వినుకొండ ప్రసాదరావును, సహాయకులుగా గోనుగుంట శేషగిరిరావు, చామర్తి శంకరశాస్త్రి, కూరపాటి కామాక్షిశర్మ, సిద్దు చిరంజీవాచారి, ఆలూరు శ్రీనివాస్, సిద్దు సాంబశివరావులను నియమిస్తూ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి మేడూరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనధికార విద్యుత్ కోత

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో గుజ్జనగుండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో రాత్రి 9.30 గంటల నుంచి 10.30 గంటల మధ్య పలుమార్లు విద్యుత్ తీస్తూ.. ఇస్తూ అనధికార కోత విధించారు. స్థానిక మారుతీనగర్, నాయీబ్రాహ్మణకాలనీ, సాయినగర్, కల్యాణినగర్, భాగ్యనగర్ ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడ్డారు.

వీవీఐటీ విశ్వవిద్యాలయానికి ఈఏపీసెట్ కోడ్‌ల కేటాయింపు

పెదకాకాని, న్యూస్‌టుడే : గుంటూరు జిల్లాలో నూతనంగా విశ్వవిద్యాలయం హోదా దక్కించుకున్న వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వీవీఐటీయూ, వీవీఐటీపీయూ అనే రెండు ఈఏపీసెట్ కోడ్‌లు కేటాయించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్ ఎంచుకునే విద్యార్థులు ఈ రెండు కోడ్‌లను వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీగా హోదా లేనప్పుడు కన్వీనర్ కోటాలో 70 శాతం సీట్లు వీవీఐటీయూ కోడ్‌ను, యూనివర్సిటీ హోదా పొందిన తర్వాత సీట్లకు వీవీఐటీపీయూ కోడ్‌ని కేటాయించినట్లు తెలిపారు. ఈ రెండు కోడ్‌ల ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేస్తుందని చెప్పారు. ఆయా కోడ్‌లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు బోధన క్రమంలో ఎటువంటి మార్పు ఉండదని, అందరినీ యూనివర్సిటీ విద్యార్థులుగానే పరిగణించి కోర్సు అనంతరం వీవీఐటీయూ పట్టా అందిస్తుందని ఆయన చెప్పారు.

ఆటో డ్రైవర్ మృతి

పట్టాభిపురం: ఆటో డ్రైవర్ మృతి చెందినట్లు అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఘటనలో కళాకారుల కాలనీకి చెందిన కట్టా మహేశ్(45) మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న మహేశ్‌కు భార్య నాగమణితో మనస్పర్థలు రావడంతో తొమ్మిదేళ్లుగా విడిగా ఉంటున్నారు. కళాకారుల కాలనీలో ఆయన నివాసం ఉంటున్న ఇంటి నుంచి దుర్వాసన వస్తుండగా స్థానికులు ఈ విషయాన్ని భార్య నాగమణికి తెలిపారు. ఆమె అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు పగలగొట్టి లోపలకు వెళ్లి పరిశీలించారు. మృతదేహం నుంచి దుర్వాసన వస్తుండడంతో కొవిడ్ ఫైటర్స్ ద్వారా మార్చురీకి తరలించారు. అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

నానో ఎరువులతో కాలుష్యం తగ్గుతుంది

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నానో ఎరువుల వినియోగంతో నేల, వాయు, నీటి కాలుష్యం తగ్గుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అయితా నాగేశ్వరరావు అన్నారు. కలెక్టర్ బంగ్లా రోడ్డులోని కృషి భవన్‌లో ఇఫ్కో ఆధ్వర్యంలో సహకార సంఘాల్లోని సీఈఓలకు నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ నానో ఎరువులతో రాయితీ భారం తగ్గుతుందని తెలిపారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడితే.. భూమి సారం దెబ్బతింటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నానో ఎరువుల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఇఫ్కో జిల్లా మేనేజర్ రఘు సురేంద్ర... నానో ఎరువులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహకార శాఖ అధికారి ఎం.వీరాచారి, నాబార్డు డీడీఎం శరత్, మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్ల ఎంపిక 20న

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జూనియర్, సబ్ జూనియర్ బాలికల కేటగిరీలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పేరేచర్ల క్రీడా మైదానంలో ఈనెల 20న జరుగుతాయని సంఘ జిల్లా అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు పేరేచర్ల క్రీడా మైదానంలో రిపోర్టు చేయాలన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చి ఎంపికైన వారు నల్లమల జోన్ లీగ్ మ్యాచ్‌ల్లో పాల్గొంటారన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. వివరాలకు 98660 40135, 73375 85790 నంబర్లలో సంప్రదించాలని కోరారు. సీఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణపత్రం, పాస్‌పోర్టు ఫొటోలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నేడు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒకసారి వినియోగించి పడేసే వస్తువుల నిషేధం, ప్రత్యామ్నాయాలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 గంటలకు బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం నుంచి లాడ్జి కూడలి వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ర్యాలీలో జిల్లా పాలనాధికారి నాగలక్ష్మి, జేసీ భార్గవ్‌తేజ, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్, రామాంజనేయులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొంటారని తెలిపారు.

శతకంతో విజృంభించిన హెన్రి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రకాశం జట్టుకు చెందిన డి. హెన్రి శతకంతో విజృంభించి స్కోర్ బోర్డును పరుగులు తీయించాడు. మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 అంతర్ జిల్లాల మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళగిరి మైదానంలో శుక్రవారం ప్రకాశం, పశ్చిమగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట నిలిపే సమయానికి 73 ఓవర్లలో అయిదు వికెట్లను కోల్పోయి 353 పరుగులతో కొనసాగుతోంది. జట్టులో డి. హెన్రి(157), సీహెచ్ బావేష్(86)రాణించగా.. కె. రామచంద్ర (19), ఎం. పృధ్వి(15)క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ప్రత్యర్థి బౌలర్ కె. రాయుడు (2/50)మెరిశాడు. పేరేచర్ల మైదానంలో కృష్ణా, గుంటూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన గుంటూరు జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 74 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ కేఎన్‌వీ కౌశిక్ (3/25)మెరిశాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు ఆట నిలిపే సమయానికి మూడు ఓవర్లలో ఒక పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లను కోల్పోయింది. గురువారం రాత్రి కురిసిన వర్షం కారణంగా మ్యాచ్‌లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.

(c) eenadu

గుంటూరు తూర్పు

సుద్దపల్లి డొంకరోడ్డులో చోరీపై కేసు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు సుద్దపల్లి డొంకరోడ్డులోని ఉప్పలపాటి అంకమ్మరావు ఇంట్లో చోరీ జరిగిందని పాతగుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పైపుల దుకాణంలో పని చేసే ఆయన ఈ నెల 11న ఉదయం కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. సాయంత్రం ఇంటికొచ్చేసరికి చోరీ జరిగినట్లు గుర్తించారు. బీరువాలోని 30 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండిపట్టీలు, రూ.2 లక్షల నగదు అపహరించుకుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

★ సంజీవయ్యనగర్ ప్రధానరోడ్డు కాలువలో పూడికలు చేరి మురుగునీరు కదలక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సుందరరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో పైపులైన్లలో పూడికలు తీయించారు.

★ మల్లికార్జునపేట మూడోలైన్‌లో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు మదన్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలపడంతో చెత్తకుప్పలు తొలగించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

స్పందనకు వందనం

ఓపెన్ స్కూల్‌లో చేరికకు అవకాశం

గుంటూరు విద్య: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఓపెన్‌స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు దృష్టి సారించాలని డీఈవో రేణుక సూచించారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 14 సంవత్సరాలు పైబడి, చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్‌స్కూల్‌లో చేరి పదోతరగతి ఉత్తీర్ణత కావొచ్చని తెలిపారు. ఈ నెల 30 వరకు ప్రవేశాలకు గడువు ఉందని పేర్కొన్నారు. 15 సంవత్సరాలు నిండిన వారు ఇంటర్ దూర విద్య పరీక్షలు రాయవచ్చన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 31, వంగ 22, బెండ 16, పచ్చిమిర్చి 72, కాకర 22, క్యారెట్ 40, క్యాబేజీ 23, బీర 24, దొండ 24, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 30, దోస 14, పొట్ల 23, చామదుంప 28, మునగ 6, గోంగూర 7, తోటకూర 8, చుక్కకూర 10, కొత్తిమీర 12, బీట్‌రూట్ 30, కీర 48, క్యాప్సికం 84, అల్లం 55, ఫ్రెంచి బీన్స్ 84, సొర 12, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

రేషన్ బియ్యంతో ఒకరి అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: రేషన్ బియ్యం తరలిస్తున్న వి.వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు. రాజాగారి తోటకు చెందిన నిందితుడు 40 బస్తాలతో పట్టుబడినట్లు చెప్పారు.

ఎట్టకేలకు నందివెలుగు పనులకు మోక్షం

నేడు పునఃప్రారంభించనున్న కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే

గత ఆరేళ్లుగా నిలిచిపోయిన నందివెలుగు ఆర్వోబీ పనులు ఎట్టకేలకు పునఃప్రారంభమవుతున్నాయి. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక ఈ పనులను పూర్తిగా పక్కన పెట్టేసింది. సంబంధిత గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదు. 2021 నాటికి పూర్తి కావాల్సి ఉన్నా.. రైల్వే విభాగం చేసిన పనులు తప్ప.. ఆర్ అండ్‌బీ శాఖ చేయాల్సింది పెండింగ్‌లో ఉండిపోయింది. విసిగిపోయిన గుత్తేదారు పనులను అర్ధంతరంగా వదిలేశారు. అసంపూర్తి వంతెన కారణంగా జనం పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ అవస్థలను 'ఈనాడు' అనేకసార్లు వెలుగులోకి తీసుకొచ్చింది.

ఈనాడులో వచ్చిన కథనం

పనులు ఆగిన నందివెలుగు రోడ్డులో ఆర్వోబీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఈ పనులపై దృష్టి సారించారు. కేంద్రం నుంచి రూ. 36.91 కోట్లు మంజూరయ్యేలా కృషి చేశారు. దీనితో పనులు రైల్వే శాఖ నుంచే పూర్తి చేసేలా ప్రయత్నించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నందివెలుగురోడ్డు ఆర్వోబీ పనులను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ప్రారంభించనున్నారు. ఆరు నెలల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసి పైవంతెనను వినియోగంలోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే నసీర్ ఇప్పటికే ప్రకటించారు.

నేడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఒకసారి వినియోగించి పడేసే వస్తువుల నిషేధం, ప్రత్యామ్నాయాలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.45 గంటలకు బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం నుంచి లాడ్జి కూడలి వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ర్యాలీలో జిల్లా పాలనాధికారి నాగలక్ష్మి, జేసీ భార్గవ్‌తేజ, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్, రామాంజనేయులు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్‌లు పాల్గొంటారని తెలిపారు.

శాకంబరీగా సరస్వతీదేవి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేటలోని శ్రీభద్రావతి సమేత శ్రీ భావనారుషి స్వామి దేవస్థానంలో ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం శాకంబరీ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలు, పండ్లతో అందంగా అలంకరించారు. శ్రీ జ్ఞానసరస్వతీదేవి శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని గణపతి, భద్రావతి, భావనారుషి, షిర్డీసాయిబాబాలను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో ఊరేగింపుగా సారె తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు.

బాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో..

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయశాఖకు చెందిన కొత్తపేటలోని బాలాత్రిపురసుందరీదేవి సమేత ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి పుష్పాలంకరణ వైభవంగా నిర్వహించారు. అర్చకులు దండిబొట్ల వేణు బృందం అమ్మవారికి కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు.

పుష్పాలంకరణలో అమ్మవారు

ఏడాదిలోనే పురోగతి సాధించాం..

ఎన్టీఆర్ సర్కిల్, నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కేవలం ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షత వల్ల పురోగతి సాధించామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. 57వ డివిజన్‌లో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాదిలో చేపట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, సాధించిన ప్రగతి వివరించారు. ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వారు పదవిని కేవలం వ్యాపారానికి మాత్రమే వినియోగించుకున్నారని ఆరోపించారు. తను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ షజీలా, తెదేపా నాయకులు దాసరి రాజామాస్టారు, బత్తిన శంకర్, వేములకొండ శ్రీనివాస్, ఎర్రగోపు నాగేశ్వరరావు, పాటిబండ్ల బలరాం, సముద్రాల గణేష్, ఖాదర్, గుడిపల్లి నవీన్, వాణి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే నసీర్, గుడిపల్లివాణి, దాసరి రాజామాస్టర్, నాయకులు

ఆషాఢ కృత్తికా అభిషేక పూజా మహోత్సవాలు రేపు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాత గుంటూరు మెయిన్‌రోడ్డులోని శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 20న ఆషాఢ కృత్తికా అభిషేక పూజా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు పాదర్తి శివన్నారాయణ మూర్తి తెలిపారు. శుక్రవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20వ తేదీ ఉదయం 5 గంటలకు స్వామివారికి మహన్యాస పూర్వకంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 7 గంటలకు దేవస్థాన ప్రాంగణం నుంచి కావడి ఉత్సవం ఉంటుందన్నారు. సమావేశంలో బొలిశెట్టి అశోక్‌కుమార్, కొల్లిపర వెంకటేశ్వరరావు, హేమాంగద గుప్తా, జూలూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార విద్యుత్ కోత

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో గుజ్జనగుండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో రాత్రి 9.30 గంటల నుంచి 10.30 గంటల మధ్య పలుమార్లు విద్యుత్ తీస్తూ.. ఇస్తూ అనధికార కోత విధించారు. స్థానిక మారుతీనగర్, నాయీబ్రాహ్మణకాలనీ, సాయినగర్, కల్యాణినగర్, భాగ్యనగర్ ప్రాంతాల వాసులు ఇబ్బందులు పడ్డారు..

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్ల ఎంపిక 20న

గుంటూరు క్రీడలు: జూనియర్, సబ్ జూనియర్ బాలికల కేటగిరీలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్ల ఎంపిక పేరేచర్ల క్రీడా మైదానంలో ఈనెల 20న జరుగుతాయని సంఘ జిల్లా అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు పేరేచర్ల క్రీడా మైదానంలో రిపోర్టు చేయాలన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చి ఎంపికైన వారు నల్లమల జోన్ లీగ్ మ్యాచ్‌ల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 98660 40135, 73375 85790లో సంప్రదించాలని కోరారు.

చేతిరాత శిక్షణ ఉపాధ్యాయులకు డీఈవో అభినందన

నగరపాలక సంస్థ: చేతిరాత శిక్షణ ఉద్యమంలో భాగంగా 127 తరగతులు పూర్తి చేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామమోహన్‌రావు ఇతర ఉపాధ్యాయ బృందాన్ని డీఈవో రేణుక శుక్రవారం అభినందించారు. ఇటీవల రెండు రోజులు కుప్పం ద్రవిడ యూనివర్శిటీలో పీజీ విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ విజయవంతంగా ఇచ్చినట్లు తెలిపారు.

కుండపోత

నీటి ముంపులో మూడు వంతెనల మార్గం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

నగరంలో శుక్రవారం కురిసిన కుండపోత వర్షానికి లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. గురువారం రాత్రి నుంచి చిన్నపాటి జల్లులతో మొదలైన వాన శుక్రవారం భారీ వర్షంగా మారింది. వేకువజాము నుంచి ఉరుములు, పిడుగులతో కుండపోతగా కురిసింది. కొద్దిగంటలసేపు బీభత్సం సృష్టించింది. ఫలితంగా కొత్తపేట, గుంటూరువారితోట, రాజాగారితోట, ఆర్టీసీ బస్టాండ్, రైలుపేట, ఉమెన్స్‌కళాశాల రోడ్డు, డొంకరోడ్డు, బొంగరాలబీడు, వసంతరాయపురం, శారదాకాలనీ, నెహ్రూనగర్, బుచ్చయ్యతోట, సీతానగర్, మంగళదాస్‌నగర్, శ్రీనగర్, పొట్టిశ్రీరాములునగర్, ఓల్డుక్లబ్‌రోడ్, పరమయ్యకుంట తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. మూడువంతెనల కింద మురుగునీటి ప్రవాహంతో చెరువును తలపించడంతో వాహనచోదకులు పడ్డ కష్టాలు వర్ణనాతీతం. నెహ్రూనగర్‌లోని షిర్డీసాయిబాబా ఆలయం వర్షపునీటితో నిండిపోయింది. రహదారులు చెరువులను తలపించడంతో ఉదయం వేళ పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులను తీసుకెళ్లడానికి వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు వెళ్లేవారు మురుగునీటితో అవస్థలు పడ్డారు. పలువురి వాహనాలు పాడైపోయి ఆగిపోయాయి. వాన తగ్గాక సూర్యుడు సెగలు పుట్టించడంతో జనం అల్లాడిపోయారు. వాన, ఎండల కారణంగా భిన్నమైన వాతావరణ పరిస్థితులను తట్టుకోలేకపోయారు.

నెహ్రూనగర్ సాయిబాబా ఆలయంలో వర్షంనీరు

గౌరీశంకర్ థియేటర్ రోడ్డులో...

ఈదురుగాలులకు విరిగిపడ్డ చెట్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరంలో గురువారం అర్ధరాత్రి వీచిన ఈదురుగాలులకు గౌరీశంకర్ థియేటర్ రోడ్డులో వేపచెట్టు నేలకు ఒరిగింది. శుక్రవారం ఉదయం ఇటుగా రాకపోకలు సాగించినవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తెదేపా స్థానిక నాయకులు, స్థానికులు సమాచారం అందించడంతో విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకొని దాదాపు మూడు గంటలపాటు శ్రమించి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును తొలగించారు.

రహదారికి అడ్డంగా వేస్తే రాకపోకలు ఎలా?

గుంటూరువారితోట 5వ వీధిలో ఇసుక, కంకర ఇతర సామగ్రిని రహదారిపై అడ్డంగా వేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఇరుకైన దారి... ఆపై నిర్మాణ సామగ్రితో రోడ్డును ఆక్రమించేయడం సమస్యగా మారిందని చెబుతున్నారు. ద్విచక్రవాహనాలు, తోపుడుబండ్లను రోడ్డుపై పార్కింగ్ చేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్, ఆసుపత్రులు, రైతుబజార్, మాయాబజార్, ఓల్డ్ క్లబ్ రోడ్డు తదితర ప్రాంతాలకు నిత్యం వేలాదిగా వెళుతుంటారు. కంకరరాళ్లను దాటుకుని వెళ్లే క్రమంలో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

రాకపోకల గందరగోళం

పూలమార్కెట్ సెంటర్లో వాహనాల రద్దీని కట్టడి చేయటంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమవుతున్నారు. హోల్‌సేల్ వ్యాపార సంస్థలు, బంగారం, పురుగుమందులు, కిరాణా దుకాణాలకు నెలవైన ఈ ప్రాంతానికి నిత్యం పెద్దసంఖ్యలో వాహనదారులు వస్తుంటారు. ట్రాఫిక్ పోలీసులు లేని కారణంగా వాహనచోదకులు ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఇటీవల అధికారులు పూలమార్కెట్ సెంటర్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి మైకుల ద్వారా సూచనలు చేస్తున్నా.. పరిస్థితి మారడం లేదు. ట్రాఫిక్ సిబ్బందిని పెంచి వన్ వే విధానాన్ని అమలు చేస్తే సమస్య కొంతమేర మెరుగుపడుతుందని పలువురు వ్యాపారవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

బండి పెడితే మాయం

ఎన్టీఆర్ రైతుబజారు ముందు భాగంలో వాహనాలు నిలపాలంటే భయపడాల్సిన పరిస్థితి. రైతుబజారులో పూలు, కూరగాయలు కొనుగోలు చేసేందుకు నిత్యం ఉదయం వేళల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. కొంతమంది తమ వాహనాలను రైతుబజారు ముందు భాగంలో నిలుపుతున్నారు. ఇదే అదనుగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వాటిని చోరీ చేస్తున్నారు. వీటిపై పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులందాయి. రైతుబజారు ముందు భాగంలో ఉన్న ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్‌కు వేలం పాట నిర్వహిస్తే అటు రైతుబజారుకు వేలంపాట ద్వారా ఆదాయం సమకూరటంతోపాటు, ఇటు వాహనాలకు రక్షణగా ఉంటుందని పలువురు వినియోగదారులు అభిప్రాయ పడుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

నిండా వ్యర్థాలే.. నీరు కదిలేదెలా?

నగర శివార్లలోని మెయిన్ డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయింది. నగరంలోని 6 డివిజన్ల నుంచి వచ్చే వ్యర్థపునీరు రాజీవ్‌గృహకల్ప సముదాయం శివార్లలోని మెయిన్ డ్రెయిన్ ద్వారా బయటకు ప్రవహిస్తోంది. ప్రస్తుతం రాజీవ్‌గృహకల్ప సముదాయం సెంటర్లోని రైల్వేగేటు కింది భాగంలోని మెయిన్ డ్రెయిన్ నిండా వ్యర్థాలే. దీనివల్ల మురుగునీటి ప్రవాహం నిలిచిపోయింది. అధికారులు ఎప్పటికప్పుడు పూడికతీత పనులు చేపట్టకపోవటం వల్లనే ఈ దుస్థితి నెలకొందని ఆ ప్రాంతవాసులు తెలిపారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

రజకులకు రక్షణ చట్టం చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం గుంటూరులోని కార్యాలయంలో మాట్లాడుతూ రజక లాండ్రీ వృత్తిదారులకు నెలకు 250 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ నెల 22న గుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహిస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో రజక ఉద్యోగులు, కార్మిక, యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుబ్బారావు, నరసయ్య, కైలాసం, రాంబాబు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు, సుబ్బారావు, నరసయ్య, కైలాసం, రాంబాబు

నగరపాలక సంస్థకు అవార్డు అభినందనీయం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరపాలక సంస్థ చరిత్రలో ఎన్నడూలేని విధంగా జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం అభినందనీయమని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు కలెక్టర్‌ని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆమె చేతుల మీదుగా పురస్కారం, జ్ఞాపికలు అందుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ అవార్డు సాధించడంలో మేయర్, కమిషనర్‌ల మార్గదర్శనంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజారోగ్య కార్మికుల సమష్టి కృషి ఎనలేనిదన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి కేటగిరిలో గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో గుర్తింపు అవార్డు అందుకున్న కలెక్టర్ నాగలక్ష్మికి.. కమిషనర్, అదనపు కమిషనర్లు అభినందనలు తెలిపారు.

కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా అవార్డు, జ్ఞాపికలు అందుకున్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

స్వచ్ఛ పురస్కారం ప్రజారోగ్య కార్మికులకు అంకితం: మేయర్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ పురస్కారానికి ఎంపికవడానికి ముఖ్యపాత్ర పోషించిన ప్రజారోగ్య కార్మికులకు ఈ అవార్డు అంకితమని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం జీఎంసీ కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.

వీవీఐటీ విశ్వవిద్యాలయానికి ఈఏపీసెట్ కోడ్‌ల కేటాయింపు

పెదకాకాని, న్యూస్‌టుడే : గుంటూరు జిల్లాలో నూతనంగా విశ్వవిద్యాలయం హోదా దక్కించుకున్న వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వీవీఐటీయూ, వీవీఐటీపీయూ అనే రెండు ఈఏపీసెట్ కోడ్‌లు కేటాయించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్ ఎంచుకునే విద్యార్థులు ఈ రెండు కోడ్‌లను వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీగా హోదా లేనప్పుడు కన్వీనర్ కోటాలో 70 శాతం సీట్లు వీవీఐటీయూ కోడ్‌ను, యూనివర్సిటీ హోదా పొందిన తర్వాత సీట్లకు వీవీఐటీపీయూ కోడ్‌ని కేటాయించినట్లు తెలిపారు. ఈ రెండు కోడ్‌ల ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేస్తుందని చెప్పారు. ఆయా కోడ్‌లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు బోధన క్రమంలో ఎటువంటి మార్పు ఉండదని, అందరినీ యూనివర్సిటీ విద్యార్థులుగానే పరిగణించి కోర్సు అనంతరం వీవీఐటీయూ పట్టా అందిస్తుందని ఆయన చెప్పారు.

పిల్లల సంరక్షణపై సర్టిఫికేషన్ కోర్సు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ మహిళా కళాశాలలో హోంసైన్స్ విభాగం ఆధ్వర్యంలో నానికేర్ అండ్ న్యూట్రిషన్ (పిల్లల సంరక్షణ)పై ఏడాది సర్టిఫికేషన్ కోర్సును ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 90592 00037, 95420 32539 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఇంతకన్నా నరకం ఉందా?

పట్నంబజారు, న్యూస్‌టుడే

ఏలూరుబజారు ప్రాంతవాసులు అపరిశుభ్ర వాతావరణంతో ఇబ్బందుల పాలవుతున్నారు. కొద్దిరోజులుగా రామమందిరం సెంటర్ నుంచి చేపల మార్కెట్ సెంటర్ వరకు అధికారులు రూ. 30 లక్షల వ్యయంతో సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టారు. వ్యర్థపునీటిని బయటకు పంపకుండా రోడ్డుపైకి వదిలేయడంతో ఏలూరుబజారు, పూలమార్కెట్ సెంటర్, చలివేంద్రం సెంటర్లలో ఇబ్బంది పరిస్థితి నెలకొంది. హోల్‌సేల్ వ్యాపార సముదాయాలకు నిలయమైన ఈ ప్రాంతాల్లో రోడ్లపై ప్రవహిస్తున్న వ్యర్థపు నీటిలోనే వ్యాపారులు, వినియోగదారులు, మురాకూలీలు రాకపోకలు సాగిస్తున్నారు. కొన్నిచోట్ల దుకాణాల నుంచి బయటకు రాలేని పరిస్థితి. వ్యర్థపునీటి నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా ఇక్కడ ఉండలేకపోతున్నామని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఏలూరుబజారు ప్రాంతంవైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని చంద్రమహేష్ అనే వ్యాపారి 'న్యూస్‌టుడే'కు వివరించారు. చేపలమార్కెట్ సెంటర్లో ఉన్న సైడు కాలువల్లోని వ్యర్థపునీటిని ఏలూరుబజారు ప్రాంతం వైపు మళ్లించటం వల్లనే ఈ దుస్థితి నెలకొందని ఆ ప్రాంతవాసులు తెలిపారు.

ఏలూరుబజారులో రోడ్లపై ప్రవహిస్తున్న వ్యర్థపు నీటిలోనే రాకపోకలు

ఇంజినీరింగ్ సిబ్బందికి మద్దతు

గుంటూరు నేరవార్తలు: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రామారావు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెంచాలని, వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలరావు, శ్రీనివాసరావు, బాషా, శ్రీకాంత, జోసఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, అప్పారావు, ముత్యాలరావు

ప్రమాదాల నివారణకు చర్యలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వర్షాల కారణంగా రైల్వేగేటు సమీపంలో కరెంట్ తీగల వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఆ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. శుక్రవారం సిబ్బంది సీతానగర్ రైల్వేగేటు సమీపంలో సిగ్నల్స్ ఉన్నచోట కరెంట్ సరఫరా తీరు పరిశీలించారు. ప్రజలు ప్రయాణించే మార్గంలో గేటుకు ఇరువైపులా ఎంత ఎత్తులో కరెంట్ తీగలు ఉన్నాయి? అక్కడ ఏర్పాటు చేసిన గడ్డరు కంటే కిందకు వేలాడుతున్నాయా? భారీ వాహనాలు వెళ్లేటప్పుడు తాకే అవకాశం ఉందా? పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకున్నారు.

రైలుపట్టాలు, సిగ్నల్స్ వద్ద కరెంట్ తీగలను బాగుచేస్తున్న సిబ్బంది

(c) eenadu

జీజీహెచ్‌లో అరుదైన ట్యూమర్‌కు శస్త్రచికిత్స

వివరాలు తెలుపుతున్న సూపరింటెండెంట్ రమణ, పక్కన బీవీ రావు, జి.కిరణ్‌కుమార్, వై.కిరణ్‌కుమార్, పోలయ్య, బాధితురాలు జీవనప్రవంతి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో ఓ మహిళకు అరుదైన ట్యూమర్‌ను శస్త్రచికిత్స ద్వారా తొలగించినట్లు సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు. జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ శుక్రవారం మీడియాకు ఆ వివరాలు వెల్లడించారు. 'చర్మం లోపలి నుంచి పొట్ట మీద పైకి ఉబ్బులా కనిపిస్తుండడంతో పాటు, కడుపులో నొప్పితో గుంటూరుకు చెందిన జీవనప్రవంతి(28) జీజీహెచ్‌లోని జనరల్ సర్జరీ నాలుగో యూనిట్‌కు గత నెల 20న వచ్చారు. ఆ విభాగం అధిపతి ఆచార్య జి.కిరణ్‌కుమార్ ఆమెను పరీక్షించగా ఉదరంపై డెస్మాయిడ్ ట్యూమర్ ఉన్నట్లుగా గుర్తించారు. ఇటువంటి కణితి ప్రతి 10 లక్షల మందిలో ఇద్దరు నుంచి నలుగురికి మాత్రమే వచ్చే అవకాశముంది. ఆమెకు ఈనెల 5న శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించాం. రూ.ఆరు లక్షల ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సను ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచితంగా చేశాం. రెండేళ్ల కిందట గర్భిణిగా ఉన్నప్పుడు ఆమెకు బొడ్డు దగ్గర హెర్నియాకు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సర్జరీ జరిగింది. తర్వాత రెండు నెలలకు కణితి కనిపించింది. ఆమె పలు ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో జీజీహెచ్‌కు వచ్చారు'.. అని వివరించారు. ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన బృందాన్ని సూపరింటెండెంట్ రమణతో పాటు సర్జరీ విభాగం అధిపతి వై.కిరణ్‌కుమార్, సీఎస్ఆర్ఎంవో బీవీ రావు ప్రత్యేకంగా అభినందించారు. సర్జరీలో జి.కిరణ్‌కుమార్‌తో పాటు అరుణ, గీతిక, అక్షయ్, సత్యదేవ్, రవి, పావని, వెంకటరమణ, మత్తు వైద్యులు పోలయ్య, శాంసన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	40,141
అమ్మకాలు:	44,297
నిల్వలు:	3,365

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	9,500-13,000
నంబర్ 5	10,000-13,300
341	10,000-13,600
సూపర్ 10	10,000-13,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-14,000
బాడిగ	10,000-12,400
దేవనూరు డీలక్స్	10,000-12,400
ఆర్మూర్	9,600-10,800

ఏసీ కామన్ వెరైటీ

334	9,500-12,800
నంబర్ 5	10,000-13,500
341	10,000-13,700
4884	10,000-12,400

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,800
బాడిగ	10,000-12,700
దేవనూరుడీలక్స్	10,000-12,600
తాలు	4,500-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

గుంతలు తేలి దారుణంగా మారిన రోడ్డు

కొండవీడు దారి.. అవస్థలే మరి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో గల ప్రఖ్యాత పర్యాటక కేంద్రం కొండవీడు కోట ప్రధాన రహదారి గుంతలమయంగా దారుణంగా మారింది. నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులతో సెలవుదినాల్లో అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గం ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోలేదు. ఫిరంగిపురం నుంచి కొండవీడు ముఖద్వారం వరకు 2 కిలో మీటర్ల మేర ప్రయాణానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- ఈనాడు గుంటూరు, న్యూస్‌టుడే ఫిరంగిపురం గ్రామీణం

హౌస్‌గణేష్ గ్రామం వద్ద..

రూ.1.29 లక్షల విలువైన పురుగుమందులు స్వాధీనం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ శాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో అధికారులు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, గోదాముల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో రూ.1.29 లక్షల విలువైన 78.57 లీటర్ల పురుగు మందులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా రూ.23.60 లక్షల విలువైన 82.3 మెట్రిక్ టన్నుల విత్తనాలు, రూ.4.92 లక్షల విలువైన 1.13 టన్నుల ఎరువులను, రూ.44 వేల విలువైన 27.5 లీటర్ల పురుగు మందులను సరైన పత్రాలు లేని కారణంగా అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. తనిఖీల్లో ఏడీఏలు పి.మురళీకృష్ణ, తిరుమలాదేవి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు కె.వెంకటేశ్వర్లు, సీహెచ్.రవిబాబు, వ్యవసాయ శాఖ ఏవోలు సునీల్‌కుమార్, బి.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీపై మెలకువలు

తెనాలి వీడియో, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కల్యాణ మండపంలో శుక్రవారం కేనన్ కార్యశాల నిర్వహించారు. కేనన్ అధ్యాపకుడు మాస్ట్రో డి.రాంబాబు హాజరై ఫొటోగ్రఫీలో మెలకువలను వివరించారు. సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. **-న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

వచ్చే నెల 11 నుంచి జర్నలిజం పరీక్షలు

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం డిప్లొమో కోర్సు చేసే విద్యార్థులు ఆగస్టు 11 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఈ అధికారి ఆలపాటి శివప్రసాద్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఈనెల 31లోపు ఫీజు చెల్లించాలన్నారు. రూ.100 అపరాధ రుసుంతో ఆగస్టు 2లోపు చెల్లించాలని సీఈ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

మెరుగైన విద్యాబోధనకు మరో అడుగు

ఉపాధ్యాయులకు పాఠ్యాంశ కరదీపిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మరింత మెరుగైన విద్యా బోధనకు రాష్ట్ర విద్యా శాఖ మరో అడుగు ముందుకు వేసింది. ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలు, తరగతుల వారీగా ప్రత్యేక కర దీపికలను అందుబాటులోకి తెచ్చింది. గతంలో పాఠ్య ప్రణాళిక (లెసన్ ప్లాన్)ను ఎవ్వరికి వారే ఉపాధ్యాయులు తయారు చేసుకునే వారు. ప్రస్తుతం ఆ విధానాన్ని ఆధునీకరిస్తూ, మరింత మెరుగైన రీతిలో సీనియర్ ఉపాధ్యాయులు, విద్యారంగ, పాఠ్యాంశ నిపుణులతో కూడిన బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, వాటికి పుస్తక రూపం ఇచ్చారు. ప్రతి పాఠ్యాంశాన్ని ఏ విధంగా బోధించాలో తెలియజేస్తూ, విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసే ప్రశ్నలు, చేర్పులు, కృత్యాలు తదితర అంశాలతో, మరింత సృజన జోడించి పుస్తకాలను తీర్చిదిద్దినట్లు మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ, జయంతి బాబు తెలిపారు. శుక్రవారం తెనాలి మండల విద్యా వనరుల కేంద్రానికి వచ్చిన పుస్తకాలను పాఠ్యాంశాలు, పాఠశాలల వారీగా వర్గీకరించి ఉపాధ్యాయులకు అందించే పనులు చేపట్టారు. తెనాలి మండలంలో 1 నుంచి 5వ తరగతి వరకు 1278 పుస్తకాలు, 6 నుంచి 10వ తరగతి వరకు 923 పుస్తకాలు అందినట్లు అధికారులు వివరించారు.

పాఠశాలల వారీగా పుస్తకాలను సర్దుతున్న మండల విద్యాశాఖాధికారులు

నేడు ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు అవగాహన

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2015-16 నుంచి 2018-19 వరకు వివిధ పథకాల్లో లబ్ధి పొందిన ఎస్‌సీ/ఎస్‌టీ, ఎస్‌సీ/కేవీ/ఎస్‌ఏ, వాణిజ్య దుకాణాల సముదాయాల లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. గుంటూరులోని వెన్నెల కల్యాణ మండపంలో శనివారం ఉదయం పది గంటలకు నిర్వహించే కార్యక్రమానికి లబ్ధిదారులు విధిగా హాజరుకావాలని కోరారు.

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధి జీబీసీ రోడ్డులో కనకదుర్గమ్మ శుక్రవారం పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు పాల్గొన్నారు.

సంక్లిష్ట గుండె సమస్యలకు నూతన పరిష్కారం

కేఎల్‌యూ పరిశోధన విద్యార్థినికి పీహెచ్‌డీ

శ్రేయ కొసనం

తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాల పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత మందులతో నూతన పరిష్కారాలు చూపుతూ ఆమె సమర్పించిన థీసిస్‌కు పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చక్రవర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై ఆమె పరిశోధనలు చేసినట్లు పేర్కొన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమెయిల్ డెరివేటివ్ ఫ్రం అగోనస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా- రిప్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెలైన్ వారిడేషన్ యాంజింగ్ హెచ్-9 సీ2 కార్డియా మయోసైట్స్' అనే అంశంపై థీసిస్ సమర్పించారన్నారు.

సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

గుంటూరు వైద్యం: గుంటూరు వైద్య కళాశాలలో సహాచార్యులుగా పని చేస్తున్న వారిలో పదోన్నతికి అర్హులైన వారి సీనియారిటీ జాబితాను రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు శుక్రవారం ప్రకటించారు. దీనిపై అభ్యంతరాలుంటే ఈనెల 19వ తేదీ లోపు తెలియజేయలని సూచించారు.

91.9FM Vijayawada ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297



PUBLIC NOTICE

The public are here by informed thatour client intends to develop the immovable property more particularly described in the schedule here under(referred to as **"scheduled property"**) by entering into a Joint Development Agreement with the owners of the property i.e.,**1. Katragadda MadhusudhanRao, 2. Smt. MoparthiRadhamma, 3. Kothika Jaya Krishna, 4.Lokam Hari Prasad, 5.Lokam JanardhanRao, 6.Lokam Jagadeeshwara Rao, 7.Smt. KanaparthiSabitha, 8.Smt. Reddy BathulaSugunamma, 9.Ms. YellaDivya Sri, 10.Smt. YellaRajyalakshmi, 11.Smt. K.Vasundara, 12.Smt. Katragadda Vijaya Lakshmi, 13.Mr. Manchinella KoteswaraRao, 14.Smt. Leela Rani, 15.Valluru Samba sivaRao, 16.Chennu Teja Reddy, 17.Tadiparthi Sudha Rani, 18.Rachavula Sai Ram, 19.Rachavula Sai Krishna, 20.Muthe Sukanya, 21.Gopu Praneeth, 22.Gopu Seshu vani.** The owners have further represented to our client, that they are the absolute owners and in peaceful possession of the same and informed thatthe schedule property is free from all encum brances, charges, lien, litigation and/or any third party rights/claims of any nature what so ever. Notice is hereby given to the general public that if any person/s, entity, company, firm, institution (corporate or otherwise) has or claims any right, title, interest, pending litigation, tenancy, mortgage, charge, lien or demand or any other interest of whatsoever nature in or upon the Schedule Property or any part thereof, the same may be brought to the notice of the undersigned in writing together with all details and documents in support of such claim within 14 (fourteen) days from the date of this Notice, failing which, it shall be deemed that the aforesaid ownershave a clear and marketable title to the Schedule Property and that none else has any right, title, interest or claim whatsoever in respect of the Schedule Property; and our Client would be at liberty to proceed with the development of the intended project over the scheduled property. Any objections and/or claims received after the expiry of 14 days shall neither be entertainednor be binding on our client. **Schedule of the Property:** All that part and parcel of land admeasuring an extent of Ac. 15.13 ½ cents in Survey No. 52/3, 3A, 5, 7, 9, 10, Sy.No 53/1, 2, 4, 5, 6, 8, 9, 10, 11, Sy. No. 54/1, 2, 3, 4, 5, 6, Sy.No. 68/1, 2, 3, 4, 5, 6 and Sy.No. 69 Situated at Vaddeswaram Village, TadepalliMandal, Guntur District, Andhra Pradesh,Andhra Pradesh State and bounded by: **East:** Irrigation Road, **South:** Katragadda MadhuSudhan Rao and K. Nageswarao Rao Road, **West:** Jetty Road, **North:** Properties belonging to 0MutheSrinivasa Rao, Rama KoteswaraRao and Gopu Subba Rao.

CKR ASSOCIATES
Advocates and Legal Advisors,
Flat No. 508, Varun Residency, Mangalagiri Bypass Road, Mangalagiri, Gutur District, Andhra Pradesh-522503.
cgr@ckrassociates.in,
Ph: 8645233322, 8645233422
Date: 15.07.2025, Mangalagiri

రైతు పక్షపాతి.. నిస్వార్థ నేత నల్లపాటి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి, ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, బ్రహ్మానందం తదితరులు

నరసరావుపేట, న్యూస్‌టుడే : రైతుల పక్షపాతి, నిస్వార్థ రాజకీయ నాయకుడు, నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు పాటించిన వ్యక్తి జీడీసీసీబీ మాజీ ఛైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు అని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నల్లపాటి సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. నరసరావుపేట రాజకీయాల్లో చంద్రశేఖరరావు తనదైన గుర్తింపు సాధించారని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జీడీసీసీబీ ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆయన రైతుల అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నల్లపాటి కిందిస్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, అరవిందబాబు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, సీపీఐ రాష్ట్ర నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాయపాటి శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.శ్రీనివాసరావు, దండా బ్రహ్మానందం, రావిళ్ల సత్యనారాయణ, నల్లబోతు వెంకట్రావు పాల్గొని నివాళులర్పించారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra भारत सरकार का उद्यम
జోనల్ కార్యాలయం, విజయవాడ, IV అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.- 520007, ఫోన్: 0866-2431225, ఇమెయిల్: zmvijayawada@mahabank.co.in

(అనుబంధం-IV A) (రూల్8(6)లోని నిబంధనలను చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటరు(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తనఖా పెట్టిన/ చార్జిచేయబడిన దిగువతెలిపిన స్థిరాస్తి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అధీకృత అధికారి, విజయవాడచే భౌతికంగా స్వాధీన పర్చుకోబడినది మరియు 1) **మెసర్స్ సాయి గణేశ్ ట్రేడర్స్, ప్రొప్రైటర్- శ్రీ జొన్నలగడ్డ మనోజ్ కుమార్(రుణగ్రహీత) తండ్రి జొన్నలగడ్డ భాస్కర్ రావు,** సర్వే నెం.39, వాటర్ ట్యాంక్ ప్రక్కన, ఎన్‌టీఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, పంచాయితీ కార్యాలయం, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా- 522503 మరియు మరొక నివాసం: డి.నెం.2-108/ఎ/1, పంచాయితీ కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా-522503. 2) **శ్రీ జొన్నలగడ్డ భాస్కర్ రావు (గ్యారంటర్),** డి.నెం.2-108/ఎ/1, పంచాయితీ కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా-522503. 3) **శ్రీ ఒబిలినేని ప్రవీణ (గ్యారంటర్),** డి.నెం.2-108/ఎ/1, పంచాయితీ కార్యాలయ వీధి, వెలగపూడి, తుళ్ళూర్ మండలం, గుంటూరు జిల్లా- 522503. 4) **శ్రీ అబ్బూరు శ్రీనివాస రావు (గ్యారంటర్),** 2-30, శివాలయ వీధి, దాములూరు, ఇబ్రహింపట్నం మండలం, కృష్ణాజిల్లా- 521180వారి నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర యొక్క బకాయి 18-7-2025 నాటికి **రూ.1,34,81,275.84 (ఒక కోటి ముప్పైనాలుగు లక్షల ఎనభైఒక్క వేల రెండువందల డెబ్బైఐదు రూపాయల ఎనభైనాలుగు పైసలు మాత్రమే) + 19-7-2025** నుండి వర్తింపుతో వర్తింపచేయబడిన వడ్డీ/ వర్తించు రేటున భవిష్యత్ వడ్డీ- వ్యయం మరియు ఇతర ఖర్చులు వగైరాలను రాబట్టుకొనుటకు **19-8-2025**న **" ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే "** ప్రాతిపదికన విక్రయించబడును.

వేలం కొరకు ఆస్తి

1) రిజర్వు ధర: రూ.3,00,00,000/- (మూడు కోట్ల రూపాయలు మాత్రమే)
2) ధరావతు : రూ.30,00,000/- (ముప్పైలక్షల రూపాయలు మాత్రమే)
3) బిడ్ పెంపుదల సొమ్ము: 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరం

అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, గుంటూరు రెవెన్యూ జిల్లా, మందడం సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, వెలగపూడి గ్రామం మరియు గ్రామపంచాయితీ పరిధిలో టౌన్‌షిప్ నెం.10, సెక్టార్ 99, కాలని నం.464, బ్లాక్ నెం. 1748, ప్లాట్ నెం.9, సబ్‌డివిజన్ -సి18 (10-99-464-1748-9-సి18), డి.నెం. 72లో భాగమైన, 1000 చ.గ. విస్తీర్ణంగల ఖాళీ నివాస ప్లాట్ యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 10-99-464-1748-10-సి18, **దక్షిణం:** 25.0 మీటర్ల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.10-99-464-1748-8-సి18, **ఉత్తరం:** 15.6 మీటర్ల రోడ్డు. పైనాలుగు సరిహద్దులు మరియు 1000 చ.గ. లేదా 836.1270 చ.మీ. విస్తీర్ణంగల నివాస స్థలంలో అన్ని ఇతర అనుభోగ హక్కులతో.

ముఖ్యమైన తేదీలు:
- **ఇ-వేలం తేది :19-8-2025 మ.1 గం.నుండి సా.5.00 గం.మధ్య. చివరి 5 నిమిషాల్లో** బిడ్ దాఖలు చేయబడిన పక్షంలో 5 నిమిషాల ఆటో పొడిగింపుతో.
- **ఆస్తుల తనిఖీ: 30-7-2025 నుండి 10-8-2025 వరకు ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.మధ్య.**
- బిడ్ దరఖాస్తు/ కెవైసి డాక్యుమెంట్స్ ఇఎండి రుజువు వగైరాల దాఖలుకు చివరి తేది: **baanknet.com** నిబంధనల ప్రకారం.

ఇ-వేలం సర్వీసు ప్రొవైడరు: పిఎస్‌బి అలయెన్స్ (baanknet.com)
పోర్టల్/వెబ్‌సైట్: https://baanknet.com
సపోర్ట్ కొరకు: ఇమెయిల్: support.BAANKNET@psballiance.com, ఫోన్ నెం. 8291220220.
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు "https://www.bankofmaharashtra.in/propsale.asp" మరియు BAANKNET పోర్టల్ (https://baanknet.com) పై కూడా చూడవచ్చును.

తేది: 18-7-2025
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

మార్కెట్ యార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధిలో నూతన పాలక వర్గ సభ్యులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతలపూడి పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ప్రకటించిన పఠాన్ రిజ్వానా, కూటమి నేతలు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ యార్డు ఛైర్మన్‌కు ముస్లిం మహిళను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు సుముచిత స్థానం కల్పించిందని తెలిపారు.

సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 23 ఫిర్యాదులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకు 23 అర్జీలు వచ్చాయి. సీఆర్డీఏ గ్రీవెన్స్ రిడ్రస్సల్ నోడల్ అధికారి జయశ్రీకు రైతులు, కార్మికులు, స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమీకరణ, గ్రామ కంఠాలు, వార్షిక కౌలు తదితర సమస్యలపై అర్జీలు అందించారు. భూమి వ్యవహారాలకు సంబంధించి 19, ప్లానింగ్ విభాగం 3, సామాజిక సంక్షేమం 1 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 211.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

అభివృద్ధి పనులకు భూమి పూజ

పొన్నూరు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నండూరు గ్రామానికి చెందిన ప్రవాస ఆంధ్రులు జొన్నలగడ్డ శేఖర్, శ్రీమాన్ అందించిన రూ.10 లక్షలతో శ్మశాన వాటికలో నిర్మిస్తున్న అభివృద్ధి పనులకు కూటమి నేతలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

BUSINESS OFFER

గుంటూరు సంగడిగుంట కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర బాపూజీ హైస్కూల్ ఎదురు రన్నింగ్‌లో ఉన్న కళ్యాణ మండపం అద్దెకు గాని, మేనేజ్మెంట్ గాని, గోడౌన్‌కి గాని, అద్దెకి ఇవ్వబడును. ✆ 92467 77627.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

MR Constructions
గుంటూరులో 2 & 3 BHK Flats For Sale
₹ 5,250 (Per Sq.Ft.)
2 BHK 1258, 1280, 1305, 1330
3 BHK 1690, 1783, 1965, 2010, 2055
(FULL FINISHED)
సంప్ర: ఎస్.వి.కోటేశ్వరరావు
✆ 93949 99945

LAND FOR SALE

GENERAL

★ మెగా ఆవకాడో ★ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ సమీపమున ఎకరం మూడు సెంట్లు (1.03 AC), డొంక హద్దు గల వ్యవసాయ పట్టా భూమి అమ్మకమునకు కలదు. దయచేసి మధ్యవర్తులు సంప్రదించవద్దు. ✆: 89199 32066.

PLOT FOR SALE

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూవ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

TO LET

గుంటూరు, బ్రాడీపేట, 6/12 వ లైన్, శాంతి నిలయం అపార్ట్మెంట్, 2 BHK 1300 S.Ft., కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. ఉద్యోగులకు ప్రాధాన్యత. 94236 32159.

COMMERCIAL

గుంటూరు, లక్ష్మీపురం 4వ లైనులో డా॥ లక్ష్మణస్వామి హాస్పిటల్ ఎదురుగా వాణిజ్య అవసరాల కొరకు (కమర్షియల్) 5 రూములు పోర్షన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98492 85744.

చీరాల భాష్యం స్కూల్ ఎదురు 60x30 సైజ్ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించగలరు. ✆: 94412 69908.

JOBS

Wanted DTP Operators with Telugu and English Typing. Contact: Don Bosco Printing Press. Guntur. Ph: 98661 13331, 83309 60969.

Wanted English Speaking lady professional for data entry and drafting emails in Piduguralla. Contact: 9133492038.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration Mandatory. Contact: 63009 75241.

Wanted Maths, English, Hindi B.Ed experienced lady Teaches to teach high School. Call: 94918 98905. Between: 9:00 am to 5:00 pm.

కొత్తపేటలో 50 పడకల హాస్పిటల్‌కి సీనియర్ పి ఆర్ ఓ లు, నర్సులు (లేడీస్/జెంట్స్ కావలెను). సంప్రదించాల్సిన నెంబర్ 62815 06491.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిష్ట్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు ACDEMIC INCHARGE గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము॥ 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు॥ డిగ్రీ నుండి పి.జి. వరకు. వయస్సు॥ 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్॥ 95739 26611.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు॥ 10:30 AM to 8PM. 90324 55294.

పూర్ణ ఎంటర్ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం॥ 15,000/- Ph: 78931 36195.

గుంటూరు, ఒంగోలులో గల కాలేజీ హాస్టల్ నందు పనిచేయుటకు లేడి వార్డెన్స్ మరియు వంట చేయుటకు లేడి హెల్పర్స్ కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 81224 61164. 70327 10958.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్ (Female) కావలెను. జీతం॥ 10,000/- రూ. ఇతర అలవెన్స్ ఇవ్వబడును. Samaad. 94930 22639.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో తెనాలిలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

ఇంజినీరింగ్ పనుల కేటాయింపు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపల్ అధికారుల, ఉద్యోగుల బదిలీలు పూర్తికావడంతో పట్టణంలోని 40 వార్డుల్లో ఇంజినీరింగు పనులను డీఈఈలు, ఏఈలకు కేటాయిస్తూ మున్సిపల్ కమిషనర్ వల్లూరు లక్ష్మీపతిరావు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. డీఈఈల వారీగా కె.శ్రీనివాసులుకు 1 నుంచి 15, అంకాల శ్రీనివాసరావుకు 16 నుంచి 32, ఆకుల శ్రీనివాసరావుకు 33 నుంచి 40 వార్డులు కేటాయించారు. ఏఈల వారీగా బి.సునీల్‌కుమార్‌కు 1 నుంచి 10 వార్డులు, మున్సిపల్ వాహనాలు, ఎస్కే.జానీబాషాకు 11 నుంచి 15 వార్డులు, తాగునీటి సరఫరా కేంద్రంలో పనులు అప్పగించారు. అలాగే ఏఈ బి.సూరిబాబుకు 16 నుంచి 27, ఎస్.కల్యాణచక్రవర్తికి 28 నుంచి 32, బి.ఆంజనేయులుకు 33 నుంచి 40 వార్డులు, పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్వహణ పనులు అప్పగించారు.

20న సినీ సంగీత విభావరి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 20న సాయంత్రం 6 గంటలకు సినీ సంగీత విభావరి నిర్వహించనున్నట్లు స్వరలయ వేదిక వ్యవస్థాపకుడు సాయి లక్కరాజు తెలిపారు. ఆ మేరకు స్థానిక వేదిక కార్యాలయంలో శుక్రవారం డీసీసీబీ విశ్రాంత సీఈవో డి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, రమణ, ఆర్థోపెడిక్ వైద్యుడు సత్యనారాయణతో కలిసి కార్యక్రమ ప్రతులు ఆవిష్కరించారు.

కెమిస్ట్రీ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎమ్మెస్సీ కెమిస్ట్రీ నాలుగో సెమిస్టర్ ఫలితాలను సీఈ శుక్రవారం విడుదల చేశారు. మొత్తం 529 మంది పరీక్ష రాయగా 416 మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షా పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 28లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ నందులపేట మసీదు ఎదురు రోడ్డులో కాలువలు చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలతో నిండి ఉన్నాయి. మురుగు పారుదల లేక దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **-రామారావు, నందులపేట** ✔ అడ్డంకులను తొలగించి సమస్య పరిష్కరిస్తాం.

? తెనాలి గంగానమ్మపేట పాత శివాలయం వెనుక మార్గం మలుపులో విద్యుత్తు నియంత్రిక వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. ఈ కారణంగా ఇబ్బందులు పడుతున్నాం. **-సురేష్, గంగానమ్మపేట** ✔ సమస్య పరిష్కరిస్తాం. **-లక్ష్మీపతిరావు, పురపాలక ఇన్‌ఛార్జ్ కమిషనర్**

? తెనాలి మండలం తేలప్రోలు రైతు సేవా కేంద్రం ఆవరణ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. **-స్థానికులు** ✔ పిచ్చి మొక్కలను తొలగిస్తాం. **-వైవీడీ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో, తెనాలి**

స్పందనకు వందనం

❖ తెనాలి పట్టణ వహాబ్‌రోడ్డు, కొత్తపేట ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు ఈ నెల 18న 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలియజేయగా స్పందించిన ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది మరమ్మతులు చేయించారు. **-న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఒకప్పుడు అధ్వానం.. నేడు పచ్చదనం!

తెనాలి టౌన్, న్యూస్‌టుడే:

స్థానిక వార్ఫ్ రోడ్డులోని తెనాలి పోలీసు సబ్ డివిజన్ కార్యాలయం ఎదురుగా, నిజాంపట్నం కాలువ ఒడ్డు గతంలో ముళ్లపొదలు, పిచ్చి చెట్లు, వ్యర్థాలతో అధ్వానంగా ఉండేది. డీఎస్పీ బి.జనార్దనరావు తమ కార్యాలయం వద్ద ఉన్న ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించారు. వ్యర్థాలను తొలగించి ఒడ్డున మొక్కలు నాటేందుకు అనువుగా తయారు చేయించారు. కార్యాలయ సిబ్బంది, పురపాలక వన విభాగ సహకారంతో వందల కొద్దీ పూలు, పండ్ల మొక్కలు నాటించారు. అంతటితో సరిపెట్టకుండా రోజూ ఉదయం వాటి సంరక్షణను బాధ్యతగా చేపట్టారు. నిరంతరం నీరు అందేలా మోటారు, పైపులైన్ వేయించారు. దాదాపు ఏడాది కిందట మొదలైన ఈ కార్యక్రమం రోజూ శ్రమదానంతో ప్రస్తుతం తుది రూపునకు చేరింది. మొక్కలు చిక్కటి చెట్లుగా మారి కాలువ ఒడ్డు పచ్చదనంతో నిండిపోయింది. ఇదే రీతిలో కార్యాలయ భవంతి పక్కనే ఉన్న వ్యర్థాలతో ఉండే ఖాళీ స్థలాన్ని కూడా బాగు చేయించి, అక్కడ కూడా చెట్లు నాటారు. కార్యాలయం వద్ద స్వచ్ఛత తీరు చూస్తుంటే ఆనందంగా ఉందని, మొక్కల సంరక్షణను కొనసాగిస్తామని డీఎస్పీ వివరించారు.

మొక్కలకు నీరు పోస్తున్న డీఎస్పీ జనార్దనరావు

కాలువ బారున బోన్సాయ్ జామ చెట్లు

కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

పురపాలక సంఘ కార్యాలయం వద్ద కార్మికుల ఆందోళన

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు కె.బాబుప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సత్వరం స్పందించక పోవడంతో నగరాలు, పట్టణాల్లో తాగునీరు, వీధి దీపాల సమస్యలు మరింత జటిలమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సంఘ నాయకులు షేక్ హుస్సేన్ వలి, కార్మికులు చక్రి, ప్రశాంత్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలోనే సంక్షేమం

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నండూరు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. జీబీసీ రహదారి నుంచి నండూరు గ్రామం వరకు రహదారి నిర్మాణ పనులకు రూ.కోటి, నండూరు నుంచి చిన ఇటికంపాడు గ్రామం వెళ్లే మార్గానికి రూ.కోటి వ్యయంతో చేపట్టిన పనులకు ఆయన భూమి పూజ చేశారు.

ముగిసిన పవిత్రోత్సవాలు

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 16న ప్రారంభమైన పవిత్రోత్సవాలు శుక్రవారంతో ముగిసినట్లు ఈవో లీలాకుమార్ తెలిపారు. చివరి రోజు విశేష సంధి, ద్వితీయ కాల యాగశాల పూజ, చతుర్వేద పారాయణాలు, మహా పూర్ణాహుతి, కలశాభిషేకం, పరివార దేవతా పవిత్రాల సమర్పణ, హారతి, కుంకుమ ప్రసాద వితరణ చేశారు. ఉదయం భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు చెప్పారు.

శాకంబరిగా పోలక్షమ్మ

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని నిడుబ్రోలులో డిల్లీ పోలక్షమ్మ తల్లిని ఆషాఢ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలతో శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

అధునాతన సెన్సార్లతో హెచ్చుతగ్గుల నియంత్రణ

నంబూరు (పెదకాకాని), న్యూస్‌టుడే : ఎలక్ట్రికల్ స్మార్ట్ గ్రిడ్లలో అధునాతన సెన్సార్లను వినియోగించడం ద్వారా విద్యుత్తు హెచ్చుతగ్గులను నియంత్రించడంతో పాటు ఎలక్ట్రికల్ పరికరాల కాల పరిమితి పెంచే అవకాశం ఉందని ఏపీ ట్రాన్స్‌కో అండ్ ఏపీఎస్‌పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్ డాక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అధునాతన సెన్సార్లు స్మార్ట్ గ్రిడ్, శక్తి, ఉత్పత్తి, పంపిణీ, వినియోగ విశ్లేషణ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐ ఆధారిత బిగ్ డేటా ద్వారా విద్యుత్తు ఉత్పత్తి, వినియోగాల మధ్య వ్యత్యాసాన్ని విశ్లేషణ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో అండ్ ఏపీఎస్‌ఎల్‌డీసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్‌వీఆర్ సంతోష్, ఐఈఐ ఏపీ సెంటర్ ఛైర్మన్ ప్రొఫెసర్ దేవకుమార్, వీవీఐటీయూ ఛాన్స్‌లర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఛాన్స్‌లర్ విద్యాసాగర్ తదితరులు

ఆడికృత్తిక మహోత్సవం ప్రారంభం

తెనాలి మండలం పెదరావూరు మహా విద్యా పీఠం శ్రీఅభయహస్త సుబ్రహ్మణ్య క్షేత్రంలో ఆడి కృత్తిక మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పుష్పార్చన, హోమాలు నిర్వహించారు. కార్యక్రమం పర్యవేక్షించారు. **-న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అభివృద్ధి పనులకు శంకుస్థాపన నేడు

పెదకాకాని: ఉప్పలపాడు నుంచి నంబూరు మీదుగా కాజకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు, తంగెళ్ల మూడి నుంచి నందివెలుగు రోడ్డుకు అనుసంధానం చేసే ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌తో కలిసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనుల అంచనా విలువ రూ.3.8 కోట్లు అని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.

20న ఉచిత వైద్య శిబిరం

తెనాలి(కొత్తపేట): పోస్ట్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కుందవరంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కాళీయ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ డి.లక్ష్మీకాంతారావు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ, మరమ్మతుల నిమిత్తం ఈ నెల 19న శనివారం తెనాలి పట్టణ ముత్తంశెట్టివారిపాలెం, ఇస్లాంపేట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ దుర్గారావు శుక్రవారం తెలిపారు.

CHANGE OF NAME

I, SHAIK ABEEDA (Old Name), W/o. SHAIK ISMAIL, resident of D.No:68-3-326, Sangadigunta, 3rd Lane, Guntur-522003, A.P. I have changed my name as SHAIK ABIDA (New Name), W/o. SHAIK ISMAIL. Hereafter my name is known as SHAIK ABIDA (New Name), W/o. SHAIK ISMAIL.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రామలింగేశ్వరపేట బ్రాంచి (09341): దేవి చౌక్, జంధ్యాల వారి వీధి, రామలింగేశ్వరపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఏపీ-522201

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలింగేశ్వరపేట బ్రాంచి ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము **ది. 30-06-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 9,78,361.40/- (అక్షరాలా తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల మూడు వందల అరవై ఒక్క రూపాయి నలభై పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, కాస్టులు మరియు ఛార్జీలు రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలింగేశ్వరపేట (09341)** బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 29-08-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఇ-వేలం తేది & సమయం : 29-08-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / తనఖాదారు వివరములు : 1) **మెస్సర్స్ ప్రాఫిట్ షూ మార్ట్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ షేక్ అల్లాభక్ష**, చిరునామా : డి.నెం. 3-10-14, లింగారావు సెంటర్, ఐతానగర్, తెనాలి – 522201. చిరునామా : షేక్ అల్లాభక్ష, తండ్రి : మెహబూబ్ జానీ, డి.నెం. 15-47, పెద్ద మసీదు దగ్గర, తేలప్రోలు, తెనాలి – 522201. **2) శ్రీ శ్యామల నాగేంద్రరెడ్డి**, చిరునామా : డి.నెం. 7-2-22, భవనం వారి వీధి, గంగానమ్మపేట, తెనాలి, గుంటూరు – 522201

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి మండలం, కఠెవరం పిరిధిలోని సర్వే నెం. 806/3, తేలప్రోలు పంచాయితీ, డి.నెం. 15-48 వద్ద 96.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి అందలి ఏసిసి షెడ్. **హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం) : తూర్పు :** 3 గజాల వెడల్పు జాయింట్ బజారు – 38.3 అ॥, **దక్షిణం :** 3 గజాల వెడల్పు జాయింట్ బజారు – 24.7 అ॥, **పడమర :** షేక్ బడే గారికి చెందిన ఆస్తి – 38.0 అ॥, **ఉత్తరం :** మొహమ్మద్ గలాబ్ మరియు తదితరులకి చెందిన పాత్‌వే – 20.6 అ॥ (ఈ సరిహద్దుల మధ్య **96.0 చ॥గ॥లు లేదా 80.26 చ॥మీ॥ల** విస్తీర్ణంలోని స్థలము మరియు అందలి ఏసిసి షెడ్)

రిజర్వుధర (రూ.) : 10,20,000/-, ధరావత్తు ధర (రూ.) : రిజర్వుధరలో 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com మరియు www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 18-07-2025 | అధీకృత అధికారి,
ప్రదేశం : తెనాలి | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామలింగేశ్వరపేట బ్రాంచి

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తెనాలి బ్రాంచి-05551
డోర్ నెం.2-2-9, తాడిబోయిన వారి స్ట్రీట్, గాంధీనగర్, తెనాలి, ఫోన్: 96533 05551

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

తేది: 15-04-2025
ప్రదేశము: తెనాలి

[illegible]

సదుపాయం	NPA తేది 06-04-2025 నాటికి బకాయి మొత్తం	వర్తించిన వడ్డీ	[illegible]	[illegible]	మొత్తం బకాయి
TLSUV	రూ.32,17,686.74 పై.	రూ.89,060.00 పై.	---	---	రూ.33,06,746.74 పై.
CCSUV	రూ.6,96,735.33 పై.	---	---	---	రూ.6,96,735.33 పై.
మొత్తం					రూ.40,03,482.07 పై.

[illegible]

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తెనాలికి 27వ ర్యాంకు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 పోటీలో 50 వేల నుంచి 3 లక్షల జనాభా కలిగిన మీడియం సిటీల విభాగంలో తెనాలి పురపాలక సంఘానికి జాతీయ స్థాయిలో 547, రాష్ట్ర స్థాయిలో 27 ర్యాంకులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతిరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 40 వార్డుల్లో ఇంటింటి చెత్తసేకరణలో 100, తడి, పొడి చెత్త వేరు చేసి అందజేయడంలో 60, రీసైక్లింగ్, ప్రాసెసింగ్‌లో 77 మార్కులొచ్చాయన్నారు. గార్బేజ్ ఫ్రీ సిటీలో వన్‌స్టార్, ఓడీఎఫ్‌లో ప్లస్ ప్లస్ వచ్చాయని పేర్కొన్నారు.

'పర్యావరణాన్ని పరిరక్షిద్దాం'

కొల్లిపర, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మొక్కలు నాటుదామని జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ పిలుపునిచ్చారు. వనమహోత్సం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొల్లిపర సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి ఐఎస్‌వో గుర్తింపు తీసుకురావడంలో సిబ్బంది కృషిని కొనియాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా దస్త్రాలను తనిఖీ చేశారు. సబ్‌రిజిస్ట్రార్ ఆదినారాయణరెడ్డి, జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కేంద్రం ఏర్పాటు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా పట్టణంలోని బోసురోడ్డులో చిట్టి ఆంజనేయ స్వామి గుడి వద్ద వ్యర్థాల సేకరణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వల్లూరు మహాలక్ష్మీపతిరావు తెలిపారు. ప్రజలు, వ్యాపారులు తమ వద్ద నున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ కేంద్రంలో అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని క్లీన్, గ్రీన్, ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయుటలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ కూరగాయల మార్కెట్ సెంటర్ నుంచి పురపాలక కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారుల, ఉద్యోగులు, సిబ్బంది ప్రదర్శన నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

తెనాలి డివిజన్‌లో 289 మిల్లీమీటర్ల వర్షం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి డివిజన్‌లో శుక్రవారం 289 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెనాలిలో 58.2, కొల్లిపర 60.2, చేబ్రోలు 44, దుగ్గిరాల 43.6, మంగళగిరి 29.4, కాకుమాను 26.4, పొన్నూరు 19.4, తాడేపల్లి 7.8 మిల్లీ మీటర్ల చొప్పున వర్షం పడిందని అధికారులు వివరించారు. తెనాలిలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు, కాలనీలు జలమయమయ్యాయి. బస్టాండ్ ఆవరణలోకి భారీగా నీరు చేరింది.

తెనాలి బస్టాండ్ ఆవరణలో నీరు ఇలా..

వీవీఐటీ విశ్వవిద్యాలయానికి ఈఏపీసెట్ కోడ్‌ల కేటాయింపు

పెదకాకాని, న్యూస్‌టుడే : గుంటూరు జిల్లాలో నూతనంగా విశ్వవిద్యాలయం హోదా దక్కించుకున్న వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీ(వీవీఐటీయూ)కి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ వీవీఐటీయూ, వీవీఐటీపీయూ అనే రెండు ఈఏపీసెట్ కోడ్‌లు కేటాయించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్ ఎంచుకునే విద్యార్థులు ఈ రెండు కోడ్‌లను వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీగా హోదా లేనప్పుడు కన్వీనర్ కోటాలో 70 శాతం సీట్లు వీవీఐటీయూ కోడ్‌ను, యూనివర్సిటీ హోదా పొందిన తర్వాత సీట్లకు వీవీఐటీపీయూ కోడ్‌ని కేటాయించినట్లు తెలిపారు. ఈ రెండు కోడ్‌ల ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేస్తుందని చెప్పారు. ఆయా కోడ్‌లలో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు బోధన క్రమంలో ఎటువంటి మార్పు ఉండదని, అందరినీ యూనివర్సిటీ విద్యార్థులుగానే పరిగణించి కోర్సు అనంతరం వీవీఐటీయూ పట్టా అందిస్తుందని ఆయన చెప్పారు.

ఎన్‌సీసీ శిక్షణకు ఎంపిక

తెనాలి టౌన్: తెనాలి కొత్తపేటలోని రావి సాంబయ్య పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్‌సీసీ శిక్షణకు ఎంపికలు చేశారు. 8, 9 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించి, 81 మందిని ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయిని భారతి తెలిపారు. ఎన్‌సీసీ విభాగ పర్యవేక్షకుడు గోవర్ధన, సుబేదార్ రాజేష్‌కుమార్, చరణ్, రామన్‌ఠాగూర్, నవ్య తదితరులు పర్యవేక్షించారు.

'స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి'

పెదకాకాని: త్వరలో గృహాలకు ఏర్పాటు చేయనున్న విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని వామపక్ష నాయకులు శివాజీ, సత్యనారాయణ పిలుపునిచ్చారు. పెదకాకానిలో శుక్రవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను క్రమంగా అదానీకి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల కారణంగా వినియోగదారులపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపించారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు బుడంపాడు గ్రామాల మధ్య ప్రధాన రహదారి వెంట శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి ఎస్సై వెంకట కృష్ణ మృతుడి వయస్సు సుమారు 65 ఉంటాయని చెప్పారు. మృతికి గల కారణాలు తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని గుంటూరు శవాగారానికి తరలించామన్నారు. వివరాలు తెలిస్తే పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

ఆటో ఢీకొని తీవ్ర గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆటో ఢీకొట్టడంతో వృద్ధుడు తీవ్రంగా గాయపడిన ఘటన తెనాలి బుర్రిపాలెం రోడ్డులో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. తెనాలి గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బుర్రిపాలేనికి చెందిన వృద్ధుడు పిచ్చయ్య గొర్రెల మందతో వెళుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఆటో అతడిని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయమైంది. బాధితుడు తెనాలిలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మారిస్‌పేటలోని ఓ ప్రైవేటు పాఠశాల వసతి గృహం నుంచి బాలిక(11) అదృశ్యమైందని నిర్వాహకులు తెనాలి త్రీటౌన్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాలిక నాలుగో తరగతి చదువుతూ, పాఠశాలకు అనుసంధానంగా ఉన్న వసతి గృహంలో ఉంటోందని, గత నెల 27న బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

8వ వర్ధంతి

శ్రీమతి మొవ్వా విజయలక్ష్మి స్మారక అవార్డు ప్రదానోత్సవం

అవార్డు గ్రహీత : జస్టిస్ డాక్టర్ శ్రీమతి వెంకట జ్యోతిర్మయి ప్రతాప గారు
గౌరవ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

2025 సం॥లో తెనాలి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో 550 ఆపై మార్కులు సాధించిన 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000/- చొప్పున 3 లక్షల నగదు, జ్ఞాపికల బహుకరణ

కీ॥శే॥ శ్రీమతి మొవ్వా (కొడాలి) విజయలక్ష్మి
రిటైర్డ్ టీచర్
జననం 15-08-1954 | మరణం 20-07-2017

మా సుఖసంతోషాల కొరకు జీవితంలో చివరి నిమిషం వరకు శ్రమించిన మిమ్ములను ఎన్నటికి మరువలేము.

మొవ్వా సత్యనారాయణ
Cell : 98497 10750
రోహిణి, రఘుబాబు

వేదిక : తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం
ది.19-07-2025 ఉ॥ 9.30 గం॥లకు

శ్రద్ధాంజలి



జననం: 1-7-1946 | మరణం: 5-7-2025

కీ॥శే॥ బొబ్బా జగన్మోహనరావు గారు
ఐతానగర్, తెనాలి. (యలవర్రు)

సౌమ్యులు, మితభాషి, క్రమబద్ధత కలిగి ఉన్నతమైన జీవితాన్ని గడిపి, మాకోసం నిరంతరం శ్రమించి మమ్ములను తీర్చిదిద్దిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: **బొబ్బా కాశీ విశాలాక్షి**

కుమార్తెలు - అల్లుళ్ళు:
డా॥ జెట్టి మాధురి - డా॥ అమర్‌చంద్
పావులూరి మహిత - శ్రీనివాస్
డా॥ సుంకర మనీల - డా॥ శ్రీనివాస్

మనుమలు: పావులూరి మహేష్, జెట్టి అభిరామ్, సుంకర సంజయ్
మనుమరాండ్రు: జెట్టి మహిమ, సుంకర శ్రావ్య
జెట్టి బ్రదర్స్ మరియు బొబ్బావారి, గుత్తికొండ వారి, సుంకరవారి కుటుంబసభ్యులు

పెద్దకర్మ: ది: 19-07-2025 శనివారం తెనాలి ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ గార్ల కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

ఈనాడు
అమరావతి
కృష్ణా
శనివారం జులై 19, 2025



(c) eenadu

ప్రతి ఒక్కరికీ పాత పింఛను అమలు చేయాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: అర్హులైన ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరికీ పాత పింఛను అమలు చేయాలని ఏపీ జేఏసీ సెక్రటరీ జనరల్, యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో-57కు లోబడి అర్హులైన వారందరికీ పాత పింఛను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మచిలీపట్నం ధర్నా చౌక్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కేంద్రం విడుదల చేసిన ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పాత పింఛను అమలు హామీని అమలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఐఏఎస్ అధికారులకు అమలు చేసి, మిగిలిన ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని పాత పింఛను అమలుపై ఉత్తర్వులు జారీ చేయాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఫోరం రాష్ట్ర కన్వీనర్లు కేవల్ శ్రీనాథ్, తమ్ము నాగరాజు తెలిపారు. కేంద్రం మెమో ఇచ్చి ఐదేళ్లు పూర్తయినా రాష్ట్రంలో అమలు చేయడం లేదని విమర్శించారు. సరైన పరిష్కారం చూపకపోతే ఆగస్టులో పెద్దఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్, దాస్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేవీ ఉమామహేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. వివిధ సంఘాల నాయకులు పెరుమాళ్లు, సతీష్, నయీమ్, మహిపాల్, జయరాజు, రమేష్, రషీద్, మెహరున్నీసా తదితరులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరసనలో నాయకులు, ఉపాధ్యాయులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 109, 117, 128 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

జడ్పీ ఛైర్‌పర్సన్ నివాసానికి సీఈవో

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం కృష్ణాపురంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక నివాసానికి సీఈవో కన్నమనాయుడు శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్‌తో కొద్దిసేపు ఆయన మాట్లాడారు. అనంతరం బయటకు వచ్చి ఇటీవల గుడివాడ ఘటనలో వెనుక గ్లాసు పగిలిన ఇన్నోవా కారును పరిశీలించారు. అక్కడ ఉన్న విలేకర్లు ఫొటోలు తీస్తుండగా వద్దని సీఈవో నిలువరించారు. అయితే ఛైర్‌పర్సన్‌ను శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సమావేశాలకు ఆహ్వానించేందుకు సీఈవో విచ్చేశారా..లేక ఇటీవల ఆమెపై గుడివాడలో దాడి జరిగిందన్న ప్రచారం నేపథ్యంలో పరామర్శకు వచ్చారా అన్నది తెలియలేదు.

జడ్పీ ఛైర్‌పర్సన్‌తో మాట్లాడుతున్న సీఈవో

APSRTC
టెండరు ప్రకటన

విజయవాడ జోన్ నందలి జోనల్ నాన్-ఆపరేషన్ యూనిట్లలో డేట్ పోర్టింగ్ ప్రాతిపదికన D.E.O./Typist లను ఏర్పాటు చేయుటకు అనుభవం, ఆసక్తి గల సంస్థలు/కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు తేది.21-07-2025 నుండి తేది.28-07-2025 వరకు ఉదయం 10.30 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు అన్ని ఆఫీసు పనిదినములలో డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ నందు పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.29-07-2025 మ.02.00 లోగా డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. ఇదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఏదీ కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.E1/797(02)/2025/Dy.CPM/VJA, తేది :18-07-2025 Dy.CPM/VJA Zone

ప్రకటన

మా క్లయింటు AMAR NEST LLP తరుపున సంజాయిషీ పొంది, తెలియజేయునది ఏమనగా! యీ దిగువ తెలిపిన ఐటం నెం.1 & 2 దాఖలా ఆస్తులను మా క్లయింటు, THE ROMAN CATHOLIC DIOCESE OF HYDERABAD DECCAN SOCIETY, Vijayawada వారి నుండి క్రయము పొందుటకు ఖరారుపడి కొంత సొమ్ము బయానాగా చెల్లించి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు.

సదరు విక్రయదారుకు ఐటం నెం.1 & 2 ఆస్తులను THE CONGREGATION OF THE SISTERS OF ST.ANNA OF PROVIDENCE వారు ది. 14-07-2021వ తేదీ దస్తావేజు నెం. 4303/2021 & 4293/2021రుగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు రిజిస్టరు కాబడిన రెండు వేరు వేరు దఖలు దస్తావేజుల ద్వారా దఖలుపర్చి షెడ్యూలు ఆస్తిని వారికి స్వాధీనపర్చియున్నారనియు మరియు దఖలు పొందిన వారు ఈ ఆస్తికి వారి పేరున పట్టాదారు పాసు పుస్తకము పొందియున్నారు. సదరు తేదీ నుండి ఐటం నెం. 1 & 2 దాఖలా షెడ్యూలు ఆస్తులు THE ROMAN CATHOLIC DIOCESE OF HYDERABAD DECCAN SOCIETY, Vijayawada వారి స్వాధీన హక్కుభుక్తములలో వుండియున్నవనియూ, మరియు సదరు విక్రయదారు సొసైటీ వారు ఐటం నెం.1 & 2 దాఖలా షెడ్యూల్ ఆస్తులను విక్రయించుటకు సొసైటీ వారి అవసరమైన యావత్తు తీర్మానములను పాస్ చేసి అనుమతి పొందియున్నారని, షెడ్యూలు ఆస్తులపై ఎటువంటి కోర్టు తగాదాలు గాని, జప్తులు గాని లేవని తెలిపి త్వరలో మా పేరున సక్రమమైన రిజిష్టరు విక్రయ దస్తావేజును వ్రాయించి, షెడ్యూలు ఆస్తులను మా క్లయింటుకు స్వాధీనం చేయబోవుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ హక్కులు, క్లయిములు, ఈజ్‌మెంట్ హక్కులుగాని వున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 14 దినములలోపు వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయగలరు. లేనిచో తదుపరి వచ్చు క్లయిములు గాని, అభ్యంతరములు గాని చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవు.

Schedule: Item No:1: An extent of Ac. 1.79 cents, in R.S.No. 581/2D, Sub Divided as R.S.No. 581/2D4 of Gollapudi Village, Vijayawada Rural Mandal, within the sub registry of Ibrahimpatnam, NTR District being **bounded by: East:** Land of Item No.2, **South:** Land in R.S.No.581/4, **West:** Property of Others, **North:** Land of CONGREGATION OF THE SISTERS & Others

Item No:2: An extent of Ac. 2.18 cents, in R.S.No. 589/1 of Gollapudi Village, Vijayawada Rural Mandal, within the sub registry of Ibrahimpatnam, NTR District being **bounded by: East:** Road, **South:** Land of Maddineni Ramakrishnan & Others, **West:** Land of Item No.1, **North:** Road.

ఇట్లు **D.P. రామకృష్ణ, B.రామారావు, D.వృద్ధి,** న్యాయవాదులు,
డోరు నెం. 59-5-2, ఐటిఐ బస్ స్టాప్ ఎదురుగా, అశోక్‌నగర్, విజయవాడ-10, సెల్: 98490 82858
విజయవాడ, తేది: 18-07-2025

విద్యుదాఘాతానికి వెల్డింగ్ కార్మికుడి మృతి

మరొకరు విజయవాడ ఆస్పత్రికి తరలింపు

మృతుడు జయరాజు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని ఆటోనగర్‌లో ప్రమాదవశాత్తూ ఓ వెల్డింగ్ కార్మికుడు విద్యుదాఘాతానికి మృతి చెందగా అతడిని రక్షించబోయిన మరో కార్మికుడూ తీవ్రంగా గాయపడ్డాడు. గుడివాడ టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం ఆటోనగర్‌లోని జయలక్ష్మీ ఇంజినీరింగ్ వర్క్సులో పెద ఎరుకపాడుకు చెందిన వర్రె జయరాజు (57) శుక్రవారం విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈక్రమంలో అక్కడే ఉన్న మరో వెల్డర్ గల్లా రాంబాబు అతడిని రక్షించబోయి విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఇంతలో మరో వ్యక్తి కూడా వచ్చి రక్షించాలని చూసి ప్రమాదం బారిన పడ్డాడు. ఈ ప్రమాదంలో జయరాజు మృతి చెందగా రాంబాబును మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించగా కోలుకుంటున్నాడు. జయరాజుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, భార్య ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘంటసాల మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు

మోపిదేవి, ఘంటసాల : కృష్ణా జిల్లా పరిధిలో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం 8గంటల వరకు ఘంటసాల మండలంలో అత్యధికంగా వర్షం కురిసినట్లు జిల్లా సహాయ గణాంకాధికారి కార్యాలయం పేర్కొంది. ఘంటసాల మండలంలో 81.4 మిల్లీమీటర్లు, కంకిపాడు 77.2, పమిడిముక్కలలో 76.4 వరుస మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లిలో 52.9, మోపిదేవి 26.9, నాగాయలంక 15.9, అవనిగడ్డ 15.8, కోడూరు మండలంలో 13.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ప్రియుడు తిట్టాడని యువతి ఆత్మహత్య

చినఓగిరాల (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రేమించిన వ్యక్తి దుర్భాషలాడటంతో మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్యకు యత్నించి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఉయ్యూరు రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఉయ్యూరు మండలం చిన ఓగిరాలకు చెందిన యువతి(22) బీటెక్ పూర్తిచేసి ఇంటి వద్దే ఉంటోంది. ఆమెకు ఏడాది కిందట కంకిపాడు మండలం నెప్పల్లికి చెందిన డొక్కు జితేంద్ర అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ఇరువురి సామాజిక వర్గాలు వేరు కావడంతో యువకుడి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఈ నెల 16న ఫోన్‌లో నీకు బతికే అర్హత లేదని, చనిపోతే ఎవరికీ బాధ ఉండదని జితేంద్ర తిట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి గురువారం రాత్రి ఇంట్లో ఉన్న మాత్రలు మింగింది. కుటుంబ సభ్యులు ఆమెను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు జితేంద్రపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కొండపల్లి సురేశ్ తెలిపారు.

హోంగార్డుపై హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

పెనమలూరు, న్యూస్‌టుడే: హోంగార్డుపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడిని పెనమలూరు పోలీసులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పని చేసే తాటికాయల అశోక్.. ఈ నెల 16న ఆటోనగర్‌లోని టైం ఆసుపత్రి వద్ద విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో అక్కడికి మద్యం మత్తులో వచ్చిన ఆటోనగర్‌కు చెందిన ఆలూరి వెంకన్న ద్విచక్ర వాహనంపై వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న అతడు బందరు రోడ్డు మధ్యలో వాహనం నిలిపి వెళుతుండటంతో హోంగార్డు అశోక్ వారించాడు. దీంతో కోపం పెంచుకున్న వెంకన్న ఇనుప రాడ్‌తో అశోక్ తలపై మోదడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్ర గాయాలైన అతడిని ఆసుపత్రికి తరలించారు. హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిందితుడు వెంకన్నను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, ప్రాంతీయ కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి యొక్క వివరాలు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కోసం: 79951 98451.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు : (1) M/s శ్రీ సాయి సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ మంగదొడ్డి సురేంద్ర & శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, ప్లాట్ నెం. 60, ఇండస్ట్రియల్ ఎస్టేట్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534203 మరియు మరియొక చిరునామా: డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201 మరియు మరియొక చిరునామా: ప్లాట్ నెం.63, 64, 65, 66 & 67, ఐడిఏ నెల్లిమర్ల, విజయనగరం-535002. (2) శ్రీ మంగదొడ్డి సురేంద్ర, డి.నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. (3) శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, డి నెం.19-16-126/2, దిరుసుమర్రు రోడ్డు, మురళీకృష్ణ నగర్, వివిఎస్‌కె డిగ్రీ కాలేజ్, భీమవరం-534201 మరియు మరియొక చిరునామా: 19-22-5/1ఎ, కాపు కళ్యాణ మండపం వీధి, వార్డు-26, బ్యాంక్ కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.

డిమాండ్ నోటీసు తేది: 04.12.2021, ప్రస్తుత బకాయి మొత్తం: తేది 14.07.2025 నాటికి రూ. 6,64,71,632/- + తేది 15.07.2025 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి సబ్-డివిజన్, భీమవరం మున్సిపాలిటీలోని గునుపూడి గ్రామం వద్ద గల సర్వే నెం.151, 152/2, 152/3, 153/1, 153/2 మరియు 157 (దగ్గరలో గల డి నెం.8-7-17), ప్లాట్ నెం.60 నందు విస్తీర్ణం 260.00 చ॥గ॥లులోని జి+3 రెసిడెన్షియల్ భవనం యావత్తు. గునుపూడి ఎస్ఆర్ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.150/2015, తేది.08.01.2015 ప్రకారం శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గలదు. హద్దులు : తూర్పు: గాడి సాయిబాబా, ప్లాట్ నెం.72, పడమర: 40' అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: గాడి అనంత లక్ష్మీ ప్లాట్ నెం.59, దక్షిణం: కామినేని శ్రీకృష్ణ, ప్లాట్ నెం.61.

రిజర్వు ధర : రూ.1,32,00,000/- ధరావత్తు : రూ.13,20,000/- బిడ్ పెంపుదల : రూ.30,000/-

ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామ పంచాయితీ, రాయలం గ్రామం, సర్వే నెం.224 వద్ద విస్తీర్ణం (డాక్యుమెంట్ ప్రకారం ఎకరా 0.17 సెంట్లు (లేదా) 822.80 చ॥గ॥లు) (రోడ్డు కొరకు వదిలిన తరువాత నికర స్థలం ఏరియా 530.38 చ॥గ॥లు) లోని ఖాళీ భూమి శ్రీ మంగదొడ్డి సురేంద్ర, తండ్రి: మాధవ రావు గారి పేరున గల రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.5062/2014 ఎస్ఆర్ఓ, భీమవరం ప్రకారం. హద్దులు: తూర్పు: 50 లింకుల రోడ్డు, పడమర: అమ్మకందారులు యొక్క ఆస్తి, ఉత్తరం: విజ్జురోతు భోగేశ్వర రావు మరియు ఇతరులుచే అమ్మిన భూమి, దక్షిణం: గొలుగూరి నాగిరెడ్డి గారి భూమి.

రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.3 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, 16వ మున్సిపల్ వార్డు వద్ద, డోర్ నెం.16/447 దగ్గర, ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 373 చ॥గ॥లు (లేదా) 311.828 చ॥మీ॥లులోని ఖాళీ స్థలం యావత్తు. మచిలీపట్నం ఎస్ఆర్ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 1768/2015, తేది. 03.03.2015 ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త: మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. హద్దులు: తూర్పు: పచల వెంకట రావు గారి స్థలం, పడమర : 20 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : రెబ్బ సత్తయ్య గారి స్థలం, దక్షిణం : 10 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.47,00,000/- ధరావత్తు : రూ.4,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి నెం.4 : కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, మాచవరం, డోర్ నెం.16/447 దగ్గర, 16వ మున్సిపల్ వార్డు వద్ద ఆర్.ఎస్ నెంలు.312, 311, 311/1 నందు విస్తీర్ణం 436 చ॥గ॥లులోని స్థలం యావత్తు. మచిలీపట్నం ఎస్ఆర్ఓ, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.1769/2015, తేది.03.03.2015 ప్రకారం శ్రీమతి మంగదొడ్డి రేవతి దేవి, భర్త : మంగదొడ్డి సురేంద్ర గారి పేరున గలదు. హద్దులు : తూర్పు : పినిశెట్టి కామేశ్వర రావు గారి స్థలం, పడమర : కన్నా మురళీ గారి స్థలం, ఉత్తరం : 10 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : నలవతి లక్ష్మీపతి గారి స్థలం.

రిజర్వు ధర : రూ.29,00,000/- ధరావత్తు : రూ.2,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 21-08-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 19-07-2025 నుండి తేది 20-08-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క 'వాలెట్'లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 15.07.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-వ[illegible]	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్వో చంద్రశేఖరరావు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఎంప్లాయీస్ గ్రీవెన్స్‌లో భాగంగా ఆయన వివిధ విభాగాలకు సంబంధించిన ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి నెలా మూడో శుక్రవారం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆదేశించిందన్నారు. గతంలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా అందిన 120 అర్జీల్లో 108కి పరిష్కారం చూపినట్లు తెలిపారు. మిగిలిన 12 అర్జీలు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖలకు చెందినవని చెప్పారు. ఈ రోజు వచ్చిన అర్జీలు 29లో ఎక్కువగా బదిలీలకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ప్రతి పది రోజులకు ఉద్యోగుల సమస్యలపై తీసుకున్న చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆహార కల్తీ.. అపరాధ రుసుం విధింపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కోర్టులో శుక్రవారం ఆహార కల్తీ కేసులపై జేసీ ఎస్.ఇలక్కియా విచారణ నిర్వహించారు. 8 కేసులకు సంబంధించి రూ.3.39 లక్షల అపరాధ రుసుం విధించారు. ఆహార తనిఖీ అధికారి ఎన్.రమేష్‌బాబు, సహాయ ఆహార నియంత్రణ అధికారి బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అన్ని కులాల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (19, జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. **ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఆషాఢ మాసం ప్రత్యేక ఆఫర్స్ ఈ నెల 24-07-2025 తో ముగుస్తాయి.** ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 80080 01686
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

డైట్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

అంగలూరు(గుడ్లవల్లేరు): మండలంలోని అంగలూరు డైట్ కళాశాలలో శుక్రవారం 2025-27 విద్యా సంవత్సరం డైట్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించారు. అంగలూరు ప్రభుత్వ డైట్, మచిలీపట్నం, విస్సన్నపేటల్లోని ప్రయివేట్ కళాశాలల్లో మొత్తం 250 సీట్లకు గానూ తొలి రోజు 9 మంది మాత్రమే హాజరై సీట్లు ఖరారు చేసుకున్నారు.

పీజీ రెండో సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం (కోనేరుసెంటరు): కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి పీజీ రెండో సంవత్సరానికి లేటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ డా.సుశీల తెలిపారు. యూజీ ఆనర్స్ డిగ్రీని పూర్తి చేసిన అభ్యర్థులు తగిన అర్హతతో పీజీ రెండో సంవత్సరంలో నేరుగా చేరేందుకు అర్హులన్నారు. దరఖాస్తులను ఈనెల 25వ తేదీలోపు విశ్వవిద్యాలయ అడ్మిషన్ల డైరెక్టరేట్‌కు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు అడ్మిషన్ల డైరెక్టరేట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆన్‌లైన్ జూదానికి బానిసై.. హంతకుడిగా మారి!

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ జూదానికి బానిసై అప్పులపాలైన ఓ వ్యక్తి.. వాటిని తీర్చడం కోసం వృద్ధురాలిని హత్య చేసి.. చివరకు కటకటాలపాలైన ఉదంతమిది. కంకిపాడు మండలం మంతెన గ్రామంలో ఈ నెల 13న ఇంట్లో ఒంటరిగా ఉన్న తిరుమల స్వర్ణకుమారి(70) అనే వృద్ధురాలు హత్యకు గురయ్యారు. ఈ కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని వారంలోపే నిందితుడిని అరెస్టు చేశారు. గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. 'హత్య జరిగిన ప్రదేశంలో మృతురాలి మెడకు ఛార్జింగ్ వైరు చుట్టి ఉండటం, చేతిమణికట్టు వద్ద కోసిన గాయంతో పాటు ఆ ప్రాంతంలో రక్తపు మరకలు గుర్తించాం. ఈ క్రమంలో ఆమె వినియోగించే చరవాణి కనిపించకపోవడంతో దాని లొకేషన్‌పై నిఘా పెట్టాం. మృతురాలి ఇంటివద్ద కొన్ని రోజులుగా తాపీపని, రంగులు, టైల్స్ పనిచేస్తున్నట్లు తెలుసుకుని కార్మికులపై నిఘా పెట్టాం. మంతెన గ్రామానికే చెందిన టైల్స్ పనిచేసే తిరువీధుల భవానీప్రసాద్ హత్య జరిగిన రోజు స్వర్ణకుమారి ఇంటి పరిసరాల్లో సంచరించినట్లు తేలింది. అనంతరం అతడి ఫోన్ ఇంటి వద్ద ఉంచి వెళ్లిపోవడంతో అతడి గురించి ఆరా తీయగా.. స్వర్ణకుమారిని హత్య చేసిన అనంతరం ఆమె చరవాణి తీసుకుని ఉప్పులూరు రైల్వేస్టేషన్ సమీపంలో సిమ్ కార్డు, ఫోన్ మరోచోట పడేసినట్లు గుర్తించాం. నిందితుడు కంకిపాడులోని ఓ ఖాళీ వెంచరులో ఉన్నట్లు గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడ'ని డీఎస్పీ చెప్పారు.

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, సురేష్‌కుమార్

చోరీ చేద్దామని ఆలోచించి.. పోలీసుల విచారణలో నిందితుడు భవానీ ప్రసాద్ తనకు ఆన్‌లైన్ గేమింగ్ ఆడే అలవాటుందని, ఈ క్రమంలో అప్పులపాలైనట్లు చెప్పాడు. వాటిని తీర్చేందుకు స్వర్ణకుమారి ఇంట్లో చోరీ చేద్దామని ఆలోచించి, భర్త లేని సమయంలో పగిలిపోయిన టైల్స్ కోసం ఆమె ఇంట్లోకి వెళ్లి దాడిచేసి పక్కనే ఉన్న ఛార్జింగ్ వైరు మెడకు చుట్టి ఊపిరాడకుండా చేశాడు. అనంతరం కూరగాయలు కోసే కత్తితో చేతి మణికట్టు వద్ద కోసి మెడలోని 47 గ్రాముల బంగారు నానుతాడును తెంపుకొని పరారయ్యాడు. నిందితుడి భవానీ ప్రసాద్ నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, ద్విచక్ర వాహనం, ఛార్జింగ్ వైరు, బంగారు నానుతాడును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతాచార్యులు, సురేష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుళ్లు చంద్ర, ప్రసాద్, కానిస్టేబుళ్లు బాజి, మూర్తి, అశోక్, నాగబాబు, గోపీ, వెంకటేశ్వరరావు, హోంగార్డు మురార్జీలను అభినందించి, రివార్డులు అందజేశారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

In as is where is condition, 2022 Model Maruti DZire VXI, Car, Reg.No: AP 39 RF 4678. Sundaram Finance Ltd, Vijayawada. ✆ 94409 09725 / 0866-2471171.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలు లోపు ఫైనాన్స్ చేయబడును (సిబిల్ చూడబడదు). JK అసోసియేట్స్, ✆ 96665 47338.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Kishore Paidi, have lost my Passport Bearing Number M4552389 on or around (24-09-2024) in the Vicinity of Vijayawada. If found, kindly Contact; 91183 45679 Reward will be given.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

GANNAVARAM

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, NHకి దగ్గర్లో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, సూపర్ మార్కెట్, జిమ్, బేబి డేకేర్, RO వాటర్ మొ॥ సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి రెడీగా కలవు. బ్యాంక్ లోన్ Upto 90%, No GST. ✆ 91000 83333.

41 లక్షలకే.. HCL, IT పార్క్‌కి అతి దగ్గర్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో 2 BHK ఫ్లాట్స్ RO వాటర్‌తో మరియు అన్ని సౌకర్యాలతో & బ్యాంక్‌లోన్ Upto 90%తో కలవు. No GST. ✆ 88856 81199.

GENERAL

Newly 3 B/R Flat 1786 S.Ft, North Face, Sree Chaitris Land Mark, UDS 79.6 Sq.yards, Full Furnished. Beside Siddhartha Engg. College Flyover, Kanuru. ✆ 99497 45000.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft. పార్క్వ్యూస్ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

HOUSE FOR SALE

GANNAVARAM

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో Elite బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165 చ.గ.లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ పూర్తి డెవలప్‌మెంట్స్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 85599.

SATYANARAYANAPURAM

HOUSE FOR SALE
విజయవాడ, సత్యనారాయణపురం, అబ్బూరి వారి స్ట్రీట్, బాంబే స్టూడియో ప్రక్కన 286 Sq.yds (35.10 రోడ్ ఫేసింగ్ X 73.4 లోతు) G+2 బిల్డింగ్ అమ్మకానికి కలదు. వెరి అర్జెంట్
7702404159
9390360679

GENERAL

నున్నలో SBI సెంటర్‌కి దగ్గర, న్యూ ఇండివిడ్యువల్ హౌసెస్ 143 చ॥గ॥, 124 చ॥గ॥, 72 చ॥గ॥, 84 చ॥గ॥లలో హౌసెస్ కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. బిల్డర్. ✆ 93474 47565.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా, కురిచేడు (మం)లో NSP మేజర్ కాల్వకు ఆనుకొని 45 ఎకరాల మంచి సాగుబడి కల్గిన వ్యవసాయ భూమి మొత్తం పైపు లైనులతో సహా అమ్మబడును. వివరాలకు Ph: 78425 99975.

మెగా అవకాడో ★ ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★ 5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

2 Acres South Face కమర్షియల్‌గా ఉపయోగపడు పొలము 95 వెడల్పు, 900 అడుగుల లోతు, 33 Feet డొంకరోడ్డు ఫేసింగ్‌తో, ఈడ్పుగల్లు ఊళ్లో అమ్మకం. ✆ 95334 30709.

PLOT FOR SALE

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

బందర్‌రోడ్‌కి అతి చేరువలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో ప్లాట్స్ కలవు. ✆ 99633 28823.

రూ.5 లక్షలపై రూ.2 లక్షలు - 38 లక్షలపై రూ.12 లక్షలు సం॥పు ఆదాయం 5వ సం॥ నుంచి 50 ఏళ్ల వరకు ★ వినుకొండలో అవకాడో పాం ల్యాండ్ కొనుగోలు ద్వారా సంప్ర: 93900 60136.

TO LET

TOLET
కొణతనపాడు గ్రామంలో ఒక ఎకరం స్థలంలో బందరు రోడ్డు అతి దగ్గర పార్కింగ్ కోసం చుట్టూ ఫెన్సింగ్ తో ఫైనాన్స్ కంపెనీలకు, హెవీ వాహనాలకు మరియు వాహనాల కోసం అద్దెకు ఇవ్వబడును. టాయిలెట్ సౌకర్యం కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి.
8309327118

COMMERCIAL

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

పటమట దానయ్య గారి బజారులో 1000 S.Ft. Double Bedroom Flat అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99891 89622.

JOBS

Wanted Experienced Godown Incharge & Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram. ✆ 9704071271

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 80881 48667.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

అనుభవం గల లేడి టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఆఫీస్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, సైట్ సూపర్ వైజర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆ 81214 84630.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో విజయవాడలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

ACCOUNTING

హాస్పిటాలిటీ రంగంలో Tally Accounts, MS Excel, GST లో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉన్న అకౌంటెంట్ కావాలి. తాడేపల్లి, విజయవాడ. ✆ 9704552999

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

ఈనాడు అమరావతి
కృష్ణా
శనివారం జులై 19, 2025
17

ప్రకృతి మాతా ప్రణామం..

కొలంకిరి ముహూర్తంల్లో భాగంగా అమ్మవార్లను పండ్లు, కూరగాయలతో అలంకరించి పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా గుడివాడలోని శ్రీ మహాలక్ష్మి రోడ్డులో శ్రీ విజయదుర్గ అమ్మవారి అలంకరణ ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, గుడివాడ

నాడు గుంతల గోడు.. నేడు మెరిసెను చూడు

గత వైకాపా ప్రభుత్వ పాలనలో రహదారులపై ఎక్కడ చూసినా గుంతలే.. పైగా వర్షం పడితే చాలు చెరువులను తలపించేవి. ప్రజలకు ప్రత్యక్ష నరకం చూపించాయి. నేటి కూటమి ప్రభుత్వంలో భారీ గుంతల దారులను ఇలా సీసీ రోడ్లుగా మార్చారు. జగన్ జమానాకు.. చంద్రబాబు పాలనకు ఎంత తేడా ఉందో కృష్ణా జిల్లా కనుమూరు అమరావతి కాలనీ 3వ రోడ్డును చూస్తే అర్థమవుతుంది. -ఈనాడు, అమరావతి

స్థాయి మరిచి.. సమస్యలు విడిచి

జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్, సభ్యుల డుమ్మా

వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న సీఈవో కన్నమనాయుడు.. వైకాపా సభ్యులు రాకపోవడంతో ఖాళీగా కుర్చీలు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జడ్పీ ఛైర్‌పర్సన్ అనుమతి మేరకు శుక్రవారం జడ్పీలో నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్‌తో పాటు ఆయా స్థాయీ సంఘాల సభ్యులు గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొనేందుకు కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన అధికారులు ఉదయాన్నే జడ్పీ సమావేశ మందిరానికి చేరుకున్నారు. ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన నిర్వహించాల్సిన ప్లానింగ్, ఆర్థికం(1వ స్థాయి), గ్రామీణాభివృద్ధి(2వ స్థాయి), విద్యా, వైద్య సదుపాయాలు (4వ స్థాయి), పనులు(7వ స్థాయి), వైస్‌ఛైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి అధ్యక్షతన చేపట్టాల్సిన వ్యవసాయం(3వ స్థాయి), ఉంగుటూరు జడ్పీటీసీ సభ్యురాలు దుట్టా సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించాల్సిన స్త్రీ సంక్షేమం, రక్షణ(5వ స్థాయి), వైస్ ఛైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు అధ్యక్షత నిర్వహించాల్సిన సాంఘిక సంక్షేమం(6వ స్థాయి) సమావేశాలకు అధ్యక్షులతో పాటు సభ్యులు హాజరవ్వకపోవడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు జడ్పీ సీఈవో కన్నమనాయుడు ప్రకటించారు. 6వ స్థాయీ సంఘ సభ్యుడిగా ఉన్న తెదేపాకు చెందిన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకటనగేష్ ఒక్కరే సమావేశానికి హాజరు కావడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలు పణంగా పెట్టి రాజకీయాలా?

వైకాపా పాలకపక్షంగా ఉన్న జడ్పీలో కేవలం ఇద్దరే తెదేపా సభ్యులు ఉన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలు, ఇతర ఇబ్బందుల గురించి స్థాయీ సంఘ సమావేశాల్లో విస్తృతంగా చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉంది. ప్రస్తుతం రైతులు సాగునీరు, ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి. వీటన్నింటిని సమీక్షించే బాధ్యతతో ఛైర్‌పర్సన్ ఇష్టానుసారం స్థాయీ సంఘ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇటీవల గుడివాడలో నిర్వహించిన వైకాపా సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లే సందర్భంలో తనపై దాడి చేశారని ఆరోపిస్తూ స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్‌తో సభ్యులు మొహం చాటేశారు. కేవలం తమ రాజకీయాల కోసం స్థాయీ సంఘ సమావేశాలను వాడుకోవడంపై పలువురు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యయప్రయాసలకోర్చి వచ్చిన తమ విలువైన సమయాన్ని వృథా చేయడం ఎందుకంటూ వారు చర్చించుకున్నారు. మొత్తం మీద ప్రజా సమస్యలను చర్చించాల్సిన విషయంలో ఛైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు వ్యవహరించిన తీరు వేలెత్తి చూపించేలా చేసింది.

అరాచకానికి కొమ్ము.. ఆధారాలన్నీ వమ్ము..!

డాక్టర్ శ్రీహరి హత్య కేసులో ముఖ్యాంశాల విస్మరణ ★ ప్రధానమైనవి చేజిక్కించుకోవడంలో పోలీసుల వైఫల్యం

ఈనాడు - అమరావతి, ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం

డాక్టర్ శ్రీహరి

వైకాపా హయాంలో సంచలనం సృష్టించిన డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసులో అప్పట్లో పోలీసులు ఉద్దేశపూర్వకంగా విస్మరించిన అంశాలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి. సీఐడీ ప్రాథమిక విచారణలో చాలా లోపాలు.. దర్యాప్తు సరిగా సాగలేదని తేలింది. అవనిగడ్డలో 2020 నవంబరు 27న అర్ధరాత్రి వైద్యుడు దారుణహత్యకు గురయ్యారు. ఇంట్లోని సీసీ కెమెరాల డీవీఆర్ కూడా గల్లంతైంది. ఈ ఘటనలో నాటి ప్రజాప్రతినిధి, అతని అనుచరులు ఉన్నారనే ఆరోపణలు గుప్పుమన్నాయి. దీంతో పోలీసులు నేతలకు అనుకూలంగా దర్యాప్తు నీరుగార్చేలా వ్యవహరించారు. ఘటనాస్థలికి వచ్చిన నాటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు దొరకలేదనడం అనుమానాలకు తావిచ్చింది. ఫలితంగా దోషులు తప్పించుకోగా.. నాలుగేళ్లుగా కేసు మిస్టరీగానే మిగిలింది.

కావాలనే వదిలేశారా?: కూటమి ప్రభుత్వం కొలువుదీరాక అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.. ఈ కేసు పునర్విచారణకు తీవ్రంగా ప్రయత్నించారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసును సీఐడీకి అప్పగించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ బుద్ధప్రసాద్.. డాక్టర్ హత్యోదంతంపై మాట్లాడారు. రెండు నెలల కిందట సీఐడీ అధికారులతో కలిసి ఆ విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్ అవనిగడ్డలో డాక్టర్ ఇంటిని పరిశీలించారు. శ్రీహరి కుమారుడు డాక్టర్ ప్రవీణ్‌తో చర్చించారు. తర్వాత సీఐడీ అధికారులు పలుమార్లు అవనిగడ్డ వెళ్లి స్థానికులు, పోలీసులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఐజీపీ ప్రాథమిక విచారణ పూర్తి చేసి నివేదిక రూపొందించారు. ★ నాటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ మహబూబ్ బాషా, సీఐ రవికుమార్‌లు దర్యాప్తు సరిగా చేయలేదని, పలు అంశాలను పరిగణించలేదని అభిప్రాయపడ్డారు. అవనిగడ్డ, సమీప ప్రాంతాల్లో నేరస్థుల కదలికలపై నిఘా పెట్టలేదు. వారి సీడీఆర్‌లను పూర్తిగా విశ్లేషించలేదని గుర్తించారు. ★ హత్యకు ఆరు నెలల ముందే గుర్తుతెలియని వ్యక్తి వైద్యుడి ఇంట్లోకి ప్రవేశించి.. నగదు, బంగారం చోరీ చేశారు. అప్పటి ఆనవాళ్లు సీసీ కెమెరాల్లో అస్పష్టంగా ఉన్నాయి. ఇంటి వెనక వెట్టిక్కి దాని మీదుగా ఇంట్లోకి చొరబడినా.. పోలీసులు పరిగణించలేదు. శ్రీహరి కుటుంబం ఆగంతకుడి ఆధారాలు ఇచ్చినా లెక్కలోకి తీసుకోలేదు. హత్య జరిగిన రోజు నిందితుడు ఇలాగే వెట్టిక్కి ఇంట్లోకి ప్రవేశించారు. రెండు ఘటనల్లో ఒకరే పాల్గొన్నట్లు ఉన్నా ఆ దిశగా దర్యాప్తు సాగలేదు.

వైకాపా నేతలతో వ్యాపార వివాదాలు

★ శ్రీహరికి వైకాపా నేతలతో వ్యాపార వివాదాలు ఉన్నాయి. వైకాపా నేతపై శ్రీహరి కుమారుడు అనుమానం వ్యక్తం చేసినా.. ఆ దిశగా దర్యాప్తు సాగలేదు. నేతలను పోలీసు పిలిచి విచారించిన పాపాన పోలేదు. ★ నిత్యం ఆసుపత్రిలో ఉండే నర్సు.. హత్య జరిగిన రోజు లేదు. ఆమెను పోలీసులు ప్రశ్నించలేదు. హత్య గురించి తొలుత ఆసుపత్రి సిబ్బంది.. వైద్యుడి కుటుంబం, పోలీసులకు కాక నాటి ప్రజాప్రతినిధికి తెలిపారు. ఆయన అనుచరులతో ఘటనాస్థలికి వచ్చాకే.. పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఇప్పుడు ఆధారాలు కష్టమేనా?.. ఘటన జరిగి.. నాలుగున్నరేళ్లు దర్యాప్తులో తప్పటడుగులు వేశారు.. కీలక ఆధారాలు గల్లంతయ్యాయని, ఇప్పుడు నిందితుల ఆనవాళ్లు దొరికేది కష్టమేనని ప్రాథమిక నివేదికలో పొందుపరిచారు. ఆసుపత్రిలో ఏళ్లుగా పనిచేసిన నర్సు, ఆమె కుటుంబంపై సీఐడీ అధికారులు నిఘా పెట్టారు. ప్రాథమిక నివేదిక మేరకు.. సీఐడీకి అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడే వీలుంది. తర్వాత కృష్ణా పోలీసుల నుంచి దస్త్రాలు స్వాధీనం చేసుకోనున్నారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నీతిఆయోగ్ కృషి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఆర్థిక వ్యవస్థలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్ కృషి చేస్తోందని.. నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ అరవింద్ విర్మానీ అన్నారు. శుక్రవారం గాంధీ నగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో అధ్యక్షుడు గడ్డం బాల వెంకట రవికుమార్ అధ్యక్షతన ఛాంబర్ సభ్యులు, వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో చదువుకున్న యువతలో వివిధ రంగాలకు అవసరమైన నైపుణ్యం కొరవడిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యం పెంచుకొని మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకుంటేనే పురోగతి ఉంటుందని చెప్పారు. అందరూ ఏఐ గురించి గొప్పగా చెబుతున్నారని, దానికంటే ముందు మౌలిక సౌకర్యాలను కల్పించుకోవడం అవసరమని అన్నారు. జీఎస్టీకి ముందు, తరువాత ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యులు ఆయన వద్ద ప్రస్తావించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన చెప్పారు. నీతి ఆయోగ్ ఏర్పాటు, విధి విధానాలు, లక్ష్యాలను వివరించారు. అనంతరం విర్మానీని ఛాంబర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఛాంబర్ ఉపాధ్యక్షులు వీవీకే నరసింహారావు, దర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, కోశాధికారి తమ్మన శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఈమని దామోదర్, బాలకిషన్ లోయ పాల్గొన్నారు.

ఎటుచూసినా ఇంతే..

ఔను నిజమే..
పీఎన్‌బీఎస్ ప్రాంగణమే!

ఎక్కడైనా రహదారులపై గుంతలు ఉంటే ఆర్టీసీ బస్సులు నడపడం కష్టమని డ్రైవర్లు చెబుతారు. అయితే రోజూ వందల సంఖ్యలో బస్సులు, వేల మంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో దారులన్నీ బీటలు వారి కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరుతోంది. ఆవరణలో నడవాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు ఎక్కే చోట, దిగే చోట అంతా బీటలు వారి దారి కుంగిపోయి ఉంది.

-ఈనాడు అమరావతి

రొయ్యూరు సొసైటీ భూముల్లో
బుసక దందా

తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని చూపుతున్న కోటేశ్వరరావు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణా తీరంలో దళారులు అక్రమ బుసక తవ్వకాలకు తెరలేపారు. మండలంలోని రొయ్యూరు పరిధిలోని ప్రభుత్వ సొసైటీ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండానే గత ఐదు రోజుల నుంచి రాత్రుళ్లు తవ్వకాలు జరుపుతున్నారని సొసైటీ రైతు బందెల కోటేశ్వరరావు శుక్రవారం విలేకరులను తీసుకెళ్లి చూపించారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే దళారులకు కొమ్ముకాయడంతో యథేచ్ఛగా బుసక తవ్వకాలు జరిపి లారీల్లో తరలించి అమ్ముకుని జేబులు నింపుకొంటున్నారని ఆరోపించారు. ఓ వీఆర్‌వో సహకారంతో గత ఐదు రోజుల నుంచి రాత్రి పూట రెండు పొక్లెయిన్లు పెట్టి లారీల్లోకి బుసక లోడింగ్ చేసుకుని తరలించుకు పోతున్నారు. పగలు మాత్రం మిషన్లు పొదల్లో దాచిపెడుతున్నారు. సుమారు 12 అడుగుల లోతు వరకు బుసక తవ్వకాలు చేశారన్నారు. దీనిపై తహసీల్దార్ ఎం.కుసుమకుమారిని వివరణ కోరగా తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భాజపా జిల్లా అధ్యక్షుడిగా శ్రీరామ్

నూతన అధ్యక్షుడు శ్రీరామ్‌తో సత్యనారాయణ, నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: భాజపా కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా పెనమలూరికి చెందిన తాతినేని శ్రీరామ్‌ను నియమిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు, పార్టీ క్రమశిక్షణా సంఘ రాష్ట్ర ఛైర్మన్ పాకా సత్యనారాయణ ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం మచిలీపట్నంలోని ఈశ్వర్ రెసిడెన్సీ వేడుక మందిరంలో పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన నాయకులకు వివరించారు. వివిధ అంశాల వారీగా సమీక్షించిన అనంతరం ఆయన పెనమలూరుకు చెందిన నాయకులు శ్రీరామ్‌ను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించారు. నాయకులు, కార్యకర్తలు అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన గుత్తికొండ రాజబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీవిశ్వనాథరావు, ముడ ఛైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర నాయకులు పంతం గజేంద్రరావు, చిగురుకోట కుమారస్వామి, శ్రీనివాస్, కపర్ది తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామ, మండల స్థాయి నూతన కమిటీ ఏర్పాటును కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించినట్లు నాయకులు తెలిపారు. పలువురు నాయకులు నూతన అధ్యక్షుడిని సత్కరించారు.

ఆస్తులు తీసుకొని.. బాగోగులు వదిలేసి..

వృద్ధుడి ఆవేదన.. మనవరాలికి బుద్ధిచెప్పిన అధికారులు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గన్నవరం: తాత ఆస్తిని మోసపూరితంగా తీసుకొని బాగోగులు పట్టించుకోని మనవరాలికి అధికారులు బుద్ధి చెప్పారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తాతినేని గోపాలకృష్ణయ్యకు 11 సెంట్లలో ఇల్లు, ఆయన భార్య రామతులసి పేరిట 3.37 ఎకరాల్లో మాగాణి ఉంది. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి పొలం విక్రయించగా రూ. 2.52కోట్లు బ్యాంకులో జమ చేశారు. కుమారుడి కుమార్తె ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తానని చెప్పడంతో పలు అనుమతుల ప్రకారం స్థిరాస్తులు చూపేందుకు తాత గోపాలకృష్ణను సంప్రదించారు. వారి పేరిట ఉన్న ఆస్తులను మనవరాలి పేరుపై రిజిస్టర్ చేశారు. విదేశాల నుంచి వచ్చాక తిరిగి తాత, నాన్నమ్మల పేరిట ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కొంతకాలం కిందట గోపాలకృష్ణ భార్య మృతి చెందారు. పలు ఖర్చుల నిమిత్తం బ్యాంకులోని నగదు విత్‌డ్రా చేసేందుకు మనవరాలు జాయింట్ అకౌంట్లు తెరిచి వృద్ధుడికి తెలియకుండా డబ్బులు విత్‌డ్రా చేసుకున్నారు. తనను పట్టించుకోవట్లేదని, విదేశాలకు వెళ్లకపోవడంతో ఆస్తులు తిరిగి ఇవ్వాలని కోరగా బెదిరింపులకు పాల్పడుతున్నారని గోపాలకృష్ణ అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారించిన గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యం మూడు నెలల్లో 9శాతం వడ్డీతో రూ. 1.80కోట్లు గోపాలకృష్ణకు చెల్లించాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేశారు.

నిధుల ప్రసాదం.. సేవల ప్రాభవం

ఈనాడు, అమరావతి

★ రూ.100 కోట్లు ఇస్తే అపురూపమే.. ★ ప్రసాద్ పథకం అమలుకు అడుగులు

'దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు.. "ప్రసాద్" పథకం కింద నిధులు రప్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్రాన్ని కోరుతున్నారు. ఆ నిధులతో ఏఏ సౌకర్యాలు కల్పించనున్నారనే రూట్‌మ్యాప్ సిద్ధం చేశారు. ప్రసాద్ నిధులు త్వరలో దుర్గగుడికి రానున్నట్లు సమాచారం. ఇటీవల దుర్గగుడి అభివృద్ధిపై సమీక్షలోనూ చర్చించారు. ఎంపీ కేశినేని చిన్ని కూడా ఇప్పటికే.. కేంద్రానికి పలుమార్లు 'ప్రసాద్' నిధుల కోసం నివేదించారు.'

ఏటా కోటిన్నరకు పైగా భక్తులు.. దుర్గగుడికి సాధారణ రోజుల్లో నిత్యం 30 వేలు, శుక్ర, శని, ఆదివారాల్లో 50 వేల మందిపైగా భక్తులు వస్తున్నారు. దసరా 10 రోజుల్లో కనీసం పది లక్షల మంది, భవానీ దీక్షలకు మరో 5 లక్షల మంది వస్తారు. ఏటా కోటిన్నర మందిపైగా భక్తులు దుర్గగుడిని సందర్శిస్తున్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో మాదిరిగా.. వైష్ణోదేవి, తిరుపతి, కేదార్‌నాథ్, శబరిమల సహా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ఉన్న ఉత్తమ విధానాలను దుర్గగుడిలో అమలు చేసేలా పీపీటీని సిద్ధం చేసి కేంద్రానికి ప్రాథమికంగా నివేదించారు. ఆధ్యాత్మిక, ఆర్థిక, పర్యావరణ, సాంకేతికత.. అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని.. ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు నివేదించారు.

అంతటా ఆధునిక విధానం..

మురుగన్ స్ఫూర్తితో: పళని మురుగన్ ఆలయ పరిసరాల్లో వృద్ధులు, దివ్యాంగుల కోసం ఉన్న ఎకోఫ్రెండ్లీ ట్రాన్స్‌పోర్ట్, వైష్ణోదేవి ఆలయంలోని రియల్ టైం మోనిటరింగ్ చేతి బాండ్‌లు, క్యూలైన్ల నిర్వహణ, నగదు రహిత లావాదేవీలు, దర్శనం స్లాట్ నోటిఫికేషన్లు, ఇంద్రకీలాద్రిపై నుంచి భక్తులు కృష్ణా నదిని వీక్షించేలా ప్రత్యేక హిల్ పాడ్స్, కేదార్‌నాథ్ ఆలయంలో మాదిరిగా.. పండగల వేళ తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నారు.

దుర్గమ్మ ప్రసాదం ఎక్కడికైనా: పళని ఆలయం మాదిరిగా.. దుర్గమ్మ ప్రసాదాన్ని ప్రపంచంలోని భక్తులకు ఎక్కడికి కావాలంటే అక్కడికి సరఫరా.. కృష్ణా నదిలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పరిచయం చేస్తూ.. ప్రత్యేకంగా ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటు.

తిరుమల తీరుగా: ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్)తో 1500 ఏళ్ల ఆలయ చరిత్రను వీక్షించేలా ఏర్పాటు, ప్రత్యేక డ్రోన్ ఫొటోగ్రఫీ జోన్‌లు, తిరుపతి మాదిరిగా.. దర్శనాల బుకింగ్, విరాళాల సేకరణ, ప్రత్యక్ష క్యూలైన్ అప్‌డేట్‌లు, గైడెడ్ టూర్లు, ఇతర సమాచారం లైవ్‌లో ఎప్పటికప్పుడు అందించేలా ప్రత్యేక యాప్ రూపకల్పన, ప్రసాదాల తయారీలో పారదర్శకత పెంచేందుకు బ్లాక్‌చైన్ సాంకేతికత అమలును అందుబాటులోకి తేనున్నారు.

కేదార్‌నాథ్, శబరిమల తరహాలో: కృత్రిమ మేధ (ఏఐ)తో అనుసంధానించి జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ, వ్యర్థాల వర్గీకరణ, పురాతన నీటి నిర్వహణ వ్యవస్థల పునరుద్ధరణ, కేదార్‌నాథ్, శబరిమలలో అమలు చేస్తున్నట్లు.. గ్రీన్ ఎనర్జీ ఇంటిగ్రేషన్ విధానం అమలు.

పూరీ ఆలయంలో రీతిన: భక్తుల ఆరోగ్య భద్రతకు పూరీ జగన్నాథ్ ఆలయంలో మాదిరిగా ప్రత్యేక ఏర్పాట్లు. టెలీమెడిసిన్, మొబైల్ మెడికల్ యూనిట్లు, వేసవిలో డీహైడ్రేషన్ నుంచి భక్తులు బయటపడేలా.. సౌర నీటి ఏటీఎంలు, ఆక్సిజన్ పార్లర్ల ఏర్పాటు.

పటమట, న్యూస్‌టుడే: స్వర్ణ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. విభిన్న వస్త్రాలను మోడల్స్ ధరించి క్యాట్ వాక్ చేశారు. జేడీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ, డిప్లొమా చేస్తున్న విద్యార్థులు ఈ షోలో పాల్గొన్నారు.

పాతవి ఏలండి... కొత్తవి ఏవండి..?!

చౌక దుకాణాల పునర్విభజనలో జాప్యం

ఈనాడు, అమరావతి

అంశం	ఎన్టీఆర్	కృష్ణా
రేషన్ కార్డులు	5,90,211	5,22,589
దుకాణాలు	957	1,059
కొత్తగా ఏర్పడేవి	78	24
తాత్కాలిక డీలర్లతో	82	237
ఈ ఏడాది 6ఏ కేసులు	66	63

చౌక దుకాణాల పునర్విభజన ప్రక్రియ కొలిక్కి రావడం లేదు. ఈప్రక్రియ పూర్తి చేస్తే కొత్త దుకాణాల ఏర్పాటుతో పాటు.. శాశ్వత డీలర్లు కూడా అందుబాటులోకి వస్తారు. త్వరలో కొత్త కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో ప్రక్రియ వేగంగా పూర్తి చేయాల్సి ఉన్నా కదలడం లేదు. దీంతో దూరాభారం, రేషన్ సరఫరాలో జాప్యంతో కార్డుదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు.

102 కొత్త దుకాణాలు...: ఉమ్మడి జిల్లాలో 11,12,800 రేషన్ కార్డులు ఉన్నాయి. వైకాపా పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అధికార బలంతో చౌక దుకాణాల్లో బియ్యం దందా చేశారు. కూటమి సర్కారు ప్రజా పంపిణీ వ్యవస్థను చక్కదిద్దేందుకు చౌక దుకాణాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభించింది. 800 కార్డులు ఉన్న చౌక దుకాణాలను పునర్విభజించి కొత్త దుకాణాలు పెట్టాలనేది ఆలోచన. ఈ లెక్కన 102 కొత్త దుకాణాలు రానున్నాయి.

422 మంది కొత్త డీలర్లు: వైకాపా హయాంలో డీలర్లు చేసిన అడ్డగోలు దందాలపై కూటమి సర్కారు చర్యలు తీసుకుంది. రెండు జిల్లాల్లో 129 మందిపై 6ఏ కేసులు పెట్టగా.. కొందరిని తొలగించారు. ఇంత జరిగినా ఇంకా వైకాపా నాయకుల అనుచరులు డీలర్లుగా ఉన్నారు. అక్రమాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల్లో 319 దుకాణాలకు డీలర్లు లేక వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేసి.. కొత్తగా మరో 103 మంది డీలర్లను నియమించాలి.

ఆలస్యం ఎందుకు?: ఉమ్మడి కృష్ణాలో 1200పైగా కార్డులున్న దుకాణాలు 80 ఉంటాయి. కొత్త కార్డులు ఇస్తే మరింత మంది పెరుగుతారు. కార్డులు పెరిగే కొద్దీ దుకాణాలు చాలా దూరంగా ఉంటున్నాయి. ఎక్కువ కార్డులతో డీలర్లపై ఒత్తిడి.. రేషన్ ఇవ్వడం ఆలస్యం అవుతోంది. ఫలితంగా లబ్ధిదారులకు అవస్థలు తప్పవు. పునర్విభజన ప్రక్రియకు మండల, డివిజన్ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించినా పురోగతి లేదు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి ప్రక్రియ నిర్వహిస్తామనీ డీఎస్వోలు పాపారావు, మోహన్‌బాబు తెలిపారు.

పేర్ని కిట్టును అరెస్టు చేయకపోవడంపై అనుమానాలు

పోలీసుల సమక్షంలోనే మిగిలిన నిందితులతో మాట్లాడుతున్న కిట్టు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: బందరులో హోంమంత్రి అనిత, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటన నేపథ్యంలో అల్లర్లకు పాల్పడడం.. సెక్షన్ 144 ఉల్లంఘించిన నేపథ్యంలో పేర్నికిట్టు సహా, 19 మంది వైకాపా నేతలపై 126(2), 353(1) రెడ్‌విత్ 3(5), బీఎన్ఎస్, 163 బీఎన్ఎస్ఎస్, 49 బీఎన్ఎస్, పోలీస్ చట్టం 30-1861 సెక్షన్ల కింద కేసు నమోదైంది. అరెస్టయిన ఏడుగురు నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు చేస్తున్న సమయంలో వీరితో పాటు 19వ నిందితుడిగా ఉన్న పేర్ని కిట్టు ఆసుపత్రికి వచ్చారు. మిగిలిన నిందితులతో మాట్లాడారు. పక్కనే ఉన్న పోలీసులు పేర్ని కిట్టును అరెస్టు చేయకుండా మినహాయింపు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.

అనుమతులు తీసుకోలేదు: బందరులో నిరసన తెలిపేందుకు వైకాపా నేతలు తమ వద్ద ఎలాంటి అనుమతి తీసుకోలేదని ఎస్పీ ఆర్.గంగాధరరావు శుక్రవారం స్పష్టం చేశారు. కూటమి నేతలు అనుమతి తీసుకున్నారని పేర్కొన్నారు.

కాలువలకు 13,051 క్యూసెక్కులు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రకాశం బ్యారేజీ నుంచి శుక్రవారం 13,051 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 9,039, కృష్ణా పశ్చిమ 4,012 క్యూసెక్కులు సరఫరా చేశారు. కేఈ కాలువ నుంచి రైవస్‌కు 4,401, ఏలూరుకు 1,302, బందరుకు 1,893, కేఈబీ కాలువకు 1,443 క్యూసెక్కులు వదులుతున్నారు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: చెరుకుమిల్లి ఉపవిద్యుత్ కేంద్రం పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జి.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. చెరుకుమిల్లి, మునిపెడ, నీలిపూడి, అడ్డపర్ర గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. లక్ష్మీపురం ఉపవిద్యుత్ కేంద్రం పరిధిలోని వినియోగదారులకు శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. దోమలగొంది, చందాల, గరిశపూడి గ్రామాల ప్రజలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

గూడూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్తు శాఖ ఈఈ జి.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. గూడూరు, రామరాజుపాలెం, కోకనారాయణపాలెం, ఆకుమర్రు గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

● నగరంలోని కోనేరు సెంటరు నుంచి నగర పాలక సంస్థ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. కొన్నిచోట్ల మురుగు ప్రధాన రహదారిపై చేరడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా కమిషనర్ బాపిరాజుకు వివరించడంతో కార్మికులను పంపి సిల్టు తొలగింపు పనులు చేపట్టారు. ● బందరు మండలం రుద్రవరం నగరంలో కాలనీకి వెళ్లే విద్యుత్తు లైన్‌తో పాటు పలుచోట్ల రహదారి వెంబడి ఉన్న చెట్ల కొమ్మలు తాకడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ● నగరంలోని ఇంగ్లీషుపాలెంలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించగా సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

డ్రెయిన్‌లో పూడిక తొలగిస్తున్న కార్మికులు

● గూడూరు మండల పరిధిలోని పోలవరం గ్రామంలో రక్షిత నీటి పథకం సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరచూ పాడవడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానికులు పిప్పళ్ల అండేశ్వరరావు మేమున్నాం మీకుతోడుగా ద్వారా విద్యుత్తు శాఖ ఏఈ రాజేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. - గూడూరు, న్యూస్‌టుడే

కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న కార్మికులు

● బంటుమిల్లిలో ఆర్యవైశ్య కల్యాణ మండపానికి వెళ్లే దారిలో డ్రెయినేజీ రంధ్రంపై ఉన్న సిమెంటు పలక అందులో పడిపోయింది. రోజూ పెద్ద సంఖ్యలో వాహన చోదకులు, విద్యార్థులు ఈ దారి వెంబడి రాకపోకలు సాగిస్తారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి సిమెంటు పలకను సరి చేయించారు.
- న్యూస్‌టుడే, బంటుమిల్లి

అన్ని సంఘాల్లో ఎరువుల నిల్వలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని సహకార సంఘాల్లో ఎరువుల నిల్వలు ఉండేలా చర్యలు తీసుకున్నామని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ఓ ప్రకటనలో తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా అవసరమైన లైసెన్సు పొందేలా ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరా వేగవంతం చేసినట్లు తెలిపారు. ఎరువుల విక్రయాలతో పాటు వివిధ అంశాలపై గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో సహకార సంఘాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. రైతులకు ఎరువులు సమయానికి అందించడంతో పాటు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా నిఘా పెట్టేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

ఆకట్టుకునే బోధన.. ఆటపాటలతో సాధన

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేయడం.. చిన్నారులకు ఆట పాటలతో కూడిన బోధన అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన అంగన్‌వాడీ కేంద్రాలు వైకాపా పాలనలో నిర్వీర్యం అయ్యాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్ఠం చేయడంతో పాటు పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంది. ప్లేస్కూళ్లకు ధీటుగా చిన్నారులకు విద్యాబోధన అందించే దిశగా ఏర్పాట్లు చేసింది.

● సులభంగా అర్థమయ్యేలా..

నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీప్రైమరీ-1, ప్రీప్రైమరీ-2 పుస్తకాలను చిన్నారులకు అందజేశారు. మూడేళ్లు దాటిన చిన్నారులకు ఆంగ్లం, గణితం, తెలుగు ఇలా అన్ని అంశాలూ సులభంగా చదువుకునేలా, వారికి త్వరితగతిన అర్థమయ్యేరీతిలో పుస్తకాలు రూపొందించారు. ఆసక్తికర అంశాలను ఇందులో పొందుపరిచారు. దీంతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈ ఏడాది తొలిసారిగా ఆధార్‌శిల, నవచేతన పేరిట రెండు పుస్తకాలు ఇచ్చారు. నవచేతన పుస్తకంలో 'పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల, వారి సంరక్షణకు కుటుంబ సభ్యులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. మూడేళ్ల వయసు వరకు వారికి ఎలాంటి ఆహారం అందించాలి. ఏయే మార్పులు గమనించాలి' తదితర అంశాలను వివరించారు. ఈ పుస్తకంలో పొందుపరిచిన అంశాలను అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు వివరించాల్సి ఉంటుంది. మూడేళ్లు దాటిన చిన్నారులకు ఏ రోజు ఏ అంశం వివరించాలి, బోధన ప్రక్రియ ఎలా సాగాలి.. వివిధ రకాల చిత్రాలతో ఆధార్‌శిల అనే పుస్తకాన్ని అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం బందరు, పెడన నియోజకవర్గాల్లోని అన్ని కేంద్రాల్లో ఈ తరహా బోధన అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. చిత్రాలు చూపిస్తూ.. ఆట, పాటలతో కూడిన విద్యాబోధన చిన్నారులను ఆకట్టుకుంటోంది.

గూడూరులో వినూత్నంగా బోధిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త



కొత్తగా పంపిణీ చేసిన పుస్తకాలు

మండలం	అంగన్‌వాడీ కేంద్రాలు	చిన్నారులు
బందరు	97	2,755
బందరు అర్బన్	79	4,543
పెడన	90	1,450
గూడూరు	69	1,567
బంటుమిల్లి	68	918
కృత్తివెన్ను	70	1,031

అన్ని కేంద్రాలకూ పంపిణీ

ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేసిన పుస్తకాలను అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అందించాం. నూతన బోధన విధానంపై అంగన్‌వాడీ కార్యకర్తలు అందరికీ శిక్షణ అందించాం. ప్రయివేటు ప్లేస్కూళ్లకు దీటుగా చిన్నారులకు విద్యాబోధన సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆధార్‌శిల, నవచేతన పుస్తకాల్లో అనేక విలువైన అంశాలు పొందుపరిచి ఉన్నాయి. కార్యకర్తలు అందరూ వాటిపై అవగాహన కల్పిస్తున్నందున వినియోగించుకోవాలని కోరుతున్నాం. **- గ్లోరి, మచిలీపట్నం సీడీపీవో**

జడ్పీ సీఈవోపై చర్యలు తీసుకోండి

కలెక్టరేట్ (మచిలీపట్నం): జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి ఘటన వ్యవహారంలో పట్టించుకోనట్టు వ్యవహరించిన జడ్పీ సీఈవో కన్నమనాయుడుపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని గన్నవరం మండల జడ్పీటీసీ సభ్యురాలు ఎలిజిబెత్‌రాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఆర్వో చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత శనివారం గుడివాడలో ఛైర్‌పర్సన్‌పై కొందరు దాడి చేసి ఆమె కారును ధ్వంసం చేశారన్నారు. జడ్పీకి చెందిన కారును ధ్వంసం చేసినందున నిబంధనల ప్రకారం సీఈవో పోలీసులకు ఫిర్యాదు ఇవ్వాల్సి ఉన్నా అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు పట్టించుకోలేదన్నారు. జడ్పీ అభివృద్ధికి సహకరించని సీఈవోను వెంటనే బదిలీ చేయాలని, లేనిపక్షంలో జడ్పీటీసీ సభ్యులు నిరసన కార్యక్రమం చేపడతారని హెచ్చరించారు.

బాధితులకు సాయం

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న కాసాని లక్ష్మీకాంతరావు, విజయకుమార్‌లకు మైత్రీ ఫౌండేషన్ శుక్రవారం రూ.10వేల చొప్పున మొత్తం రూ.20 వేల సాయం అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు కేసాని వేణుకుమార్, గౌరవాధ్యక్షుడు ఎ.ఆర్.కె.వరప్రసాద్, ఉపాధ్యక్షుడు కాసాని ప్రసాద్, ఫుడ్ కమిటీ ఛైర్మన్ అనిల్, బ్లడ్ కమిటీ ఛైర్మన్ వక్కంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోని సేవలు వినియోగించుకోవాలి

శిబిరాన్ని పరిశీలిస్తున్న డీవైఈవో, ఎంఈవో తదితరులు

గూడూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల చిన్నారులకు అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీవైఈవో శేఖర్ సింగ్ అన్నారు. శుక్రవారం గూడూరు భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడకు వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా శిబిరాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అనేక వసతులు, ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. చిన్నారులపై కొంత శ్రద్ధపెడితే ఊహించిన మార్పులు చూడొచ్చన్నారు. ఎంఈవో పి.సుబ్రహ్మణ్యం, ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడు మల్లయ్య మృతి

పెడన, న్యూస్‌టుడే: పెడనకు చెందిన రంగస్థల కళాకారుడు బళ్ల కోట మల్లయ్య(85) శుక్రవారం మృతి చెందారు. త్యాగరాజ నాట్యమండలి సంస్థను స్థాపించిన ఆయన వందల మందిని కళాకారులుగా తీర్చిదిద్దారు. దర్శకుడు, కథనాయకుడిగా ఆయన నటించిన పల్లెపడుచు, కులంలేనిపిల్ల తదితర నాటికలకు ప్రేక్షకులు నీరాజనాలు పలికారు. విఘ్నేశ్వర కోలాట భజన సంఘాన్ని ప్రారంభించిన కోట మల్లయ్య ఆ సంస్థ ద్వారా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టారు. బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, భాజపా నాయకుడు కట్టా జ్యోతీశ్వరరావు తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

నాణ్యమైన విద్య అందించేందుకు కృషి

ప్రసంగిస్తున్న పి.వి.రావు

మేకావానిపాలెం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: బి.టెక్, పాలిటెక్నిక్ కోర్సుల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామని సుజనా అకాడమీ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అధ్యక్షుడు పి.వి.రావు అన్నారు. స్థానిక యలమంచిలి జనార్ధనరావు, దైతా మధుసూదనశాస్త్రి ఇంజినీరింగ్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి.రావు మాట్లాడుతూ మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా కళాశాలలో కోర్సులను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. కళాశాలలో అన్ని కోర్సులు, ఆధునిక వసతులు కల్పించినట్లు వివరించారు. సాంకేతిక విద్యలో క్రమశిక్షణ అవసరమని, ఆవిష్కరణలు నూతన ప్రపంచానికి దారులు చూపుతాయన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారు జీవితంలో స్థిరపడడానికి అవసరమైన అవకాశాలు అందిస్తామన్నారు. క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న వివిధ సహాయ సేవలను వివరించారు. పాలిటెక్నిక్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జి డాక్టర్ టి.నాంచారయ్య, వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత

ఆకులమన్నాడు (గూడూరు), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య భద్రత సాధ్యమని సర్పంచి మహ్మదరఫీ అన్నారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మలేరియా విభాగ అధికారి పి.మురళీ మాట్లాడుతూ జ్వర లక్షణాలు కనిపిస్తే జాప్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చోరంపూడిలో వైద్యురాలు సువర్చలా పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ప్రజలకు జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు.

అమరజీవికి అరుదైన నివాళి ప్రశంసనీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనం ఏర్పాటుకు 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించి కూటమి ప్రభుత్వం అమరజీవికి అరుదైన నివాళి అర్పించడం ప్రశంసనీయమని ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. స్మృతివనం ఏర్పాటుకు స్థలం కేటాయించిన సందర్భంగా శుక్రవారం నగరంలోని ఐదురోడ్ల కూడలిలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహంతో స్మృతివనం ఏర్పాటు చేస్తున్నందున ఆర్యవైశ్యులు అందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, కార్పొరేటర్లు మరకాని సమతాకీర్తి, అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, తెదేపా నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు శ్రీరాములు సేవలు కొనియాడడంతో పాటు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు.

పని వేళలపై స్పష్టత ఇవ్వాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్రశిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘ నాయకులు శుక్రవారం డీఆర్వో కె.చంద్రశేఖరరావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర నాయకులు సీహెచ్ దేవేందరరావు మాట్లాడుతూ పార్ట్‌టైం ఉపాధ్యాయుల పనివేళలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. నిబంధనల ప్రకారం తాము ఒక పూటమాత్రమే విధులకు హాజరుకావాల్సి ఉంటే రోజు మొత్తం ఉండాలని కొందరు ఎంఈవోలు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.

బందరుకోటలోని కోదండరామాలయంలో లలితామ్మవారు

శాకంబరీ శరణు

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ ఆలయాల్లో ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవార్లను శాకంబరిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దైవదర్శనం చేసుకున్నారు.

సేవలు @ పురమిత్ర

న్యూస్‌టుడే, పెడన

పురపాలికల సేవలను మరింత సరళతరం చేయాలన్న లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పుర మిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఏఐ సాంకేతికతతో రూపొందించిన ఈ యాప్‌లో పురపాలికకు సంబంధించి 150 రకాల సేవలు ఉన్నాయి. యాప్ వినియోగంపై సచివాలయాల ఉద్యోగులు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పెడన పట్టణానికి సంబంధించి 7500 గృహ యజమానులను ఈ యాప్ పరిధిలోకి తీసుకురావాలని మున్సిపల్ పరిపాలనశాఖ ఆదేశించింది.

యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సచివాలయ ఉద్యోగులు

●● 150 రకాల సేవలు..

గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉన్న పురమిత్ర యాప్‌లో 150 రకాల పుర సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, అకౌంట్స్, ఇంజినీరింగ్ తదితర విభాగాలకు సంబంధించిన సమస్యలను ఈ యాప్ ద్వారా నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుంది.

●● ఫొటో తీసి.. వాయిస్ రికార్డు చేసి..

సమస్య ఫొటో తీసి దానికి సంబంధించిన వివరాలను వాయిస్ రికార్డు ద్వారా యాప్‌లో నమోదు చేయాలి. ఈ సమస్య నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. అక్కడి నుంచి ముప్పై రోజుల లోపుగా సమస్య పరిష్కారం కాకుంటే పై అధికారికి పంపించాల్సి ఉంటుంది.

☛ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వినతుల కార్యక్రమానికి వెళ్లే అవసరం లేకుండా మున్సిపల్ పరిధిలోని సమస్యలను పురమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం

పట్టణంలోని 7500 భవన యజమానులతో సెల్ ఫోన్లలో ఈ యాప్‌ను డౌన్ లోడ్ చేయించాలని సచివాలయ ఉద్యోగుల్ని ఆదేశించాం. పౌర సేవలు వేగంగా అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం దీనిని అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు 754 మొబైళ్లలో డౌన్‌లోడ్ చేయించాం. ఈ నెలాఖరుకు లక్ష్యాన్ని చేరుకోవాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశాం.
- ఎల్.చంద్రశేఖరరెడ్డి, మున్సిపల్ కమిషనర్

హింసా ప్రవృత్తి.. వైకాపా సంస్కృతి

పెడన, న్యూస్‌టుడే: హింసా ప్రవృత్తి వైకాపా సంస్కృతి అని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక 20వ వార్డులో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నేత బూరగడ్డ వేదవ్యాస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ మంత్రి పేర్ని నాని పామర్రులో రప్పరప్ప అనడం కాదు నరికేయాలి అంటూ చేసిన ప్రసంగం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ హారిక దంపతులపై గుడివాడలో దాడి జరిగిందంటూ చేస్తున్న ప్రచారం బూటకమన్నారు. ఛైర్‌పర్సన్‌కు చెందిన ప్రభుత్వ వాహనం వెనుక అద్దం పగిలితే బీసీ మహిళపై దాడి జరిగిందంటూ ఆ పార్టీ ప్రచారం చేసుకుంటోందంటూ ఎద్దేవా చేశారు. బందోబస్తులో ఉన్న పోలీసు అధికారులు ఛైర్‌పర్సన్ దంపతులను వెనక్కి వెళ్లాలని సూచిస్తే, అందుకు విరుద్ధంగా రెచ్చగొట్టే రీతిలో వ్యవహరించారని, దీనికి సంబంధించిన వీడియోలు బహిర్గతమయ్యారన్నారు. 20వ వార్డులో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, కౌన్సిలర్ కొసనం కరుణకుమారి, పార్టీ నేతలు గుల్లంకి మాధవరావు, పరసా జితేంద్ర, యర్రా రాజా, రెహ్మాన్‌బేగ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, వేదవ్యాస్

ఒరిజినల్ సర్టిఫికేట్స్ పోయినవి

చక్కా రాధిక D/o వెంకటరత్నం D.No: 1/124 పోలవరం, గూడూరు మండలం, కృష్ణా జిల్లా A.P అను నాకు సంబంధించిన District Institute of Education and Training, Angaluru, A.P. కాలేజీలో చదివిన ఒరిజినల్ D.Ed. మార్క్స్ లిస్టులు మల్లవోలు నుండి పోలవరం వెళ్తుతుండగా దారిలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలుపగలరు.

✆ 90100 17577, 72870 50035

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు కృష్ణా జిల్లా, పెడన మండలం, పెడన గ్రామ కాపురస్తురాలు సోము వెంకటరత్నం గారి భార్య మాధవీ కళ్యాణి గారి సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా..

నా క్లయింటు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మొవ్వ మండలం నిడుమోలు గ్రామం, డోర్ నెం: 1-84 కాపురస్తులు ప్రస్తుతం కృష్ణా జిల్లా, మచిలీపట్నం టౌన్, బుట్టాయి పేట, డోర్ నెం: 26/370రు కాపురస్తురాలు తుళ్ళూరి వీరవెంకట నాగమురళీ శ్రీధర్ గారి కుమార్తెన్నూ వివాహరీత్యా తాటికొండ చక్రవర్తి గారి భార్య తుళ్ళూరి వీర వెంకట నాగలలిత గారి వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై ఎగ్రిమెంటు పొందియున్నారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన వారసత్వపు హక్కులు గానీ ఇతరత్రా ఏ విధమైన అభ్యంతరములు గానీ వున్న యెడల 7 రోజులలోపు లిఖితపూర్వక ఆధారములతో తెలుపగలరు. లేని యెడల సదరు ఆస్తి నిష్పేచిత ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషన్ పొందగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండు చేయజాలవు.

ఆస్తి షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం స॥రి॥ వారి యిలాకా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుట్టాయిపేట, సర్వే వార్డు నెం.5, మున్సిపల్ వార్డు నెం.24, డోర్ నెం.24/390రుకు చెందిన ఆస్తి వివరం.

1వ ప్రతి: చ॥గ॥ 61.34లు అందుగల మద్రాస్ టెర్రస్ కప్పుగల డాబా యింటికి **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు (కెనడీ రోడ్డు), **దక్షిణం:** పీర్ల పంజా తాలూకు స్థలము, **పడమర:** దిగువ 2వ ప్రతి కొంత, కొప్పర్తి నాంచారమ్మ గారి స్థలము కొంత, **ఉత్తరం:** కొప్పర్తి నాంచారమ్మ గారి యిల్లు, స్థలము.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 61.34లు అందుగల మద్రాస్ టెర్రస్ కప్పుగల డాబా ఇల్లు.

2వ ప్రతి: చ॥గ॥ 13.66లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** పై 1వ ప్రతి, **దక్షిణం:** పీర్ల పంజా తాలూకు స్థలము, **పడమర:** నాగరాజు గారి స్థలము, **ఉత్తరం:** కొప్పర్తి నాంచారమ్మ గారి యిల్లు, స్థలము.

యీ హద్దుల మధ్య చ॥గ॥ 13.66లు ఖాళీ నివేశన స్థలము.

పై 1, 2 ప్రతులు వెరశి మొత్తం చ॥గ॥ 75లు స్థలం అందుగల మద్రాస్ టెర్రస్ కప్పుగల డాబా ఇల్లు.

కంచర్లపల్లి దేవేంద్రప్రసాద్
న్యాయవాది, సెల్: 98497 97226
మచిలీపట్నం, ది. 18-07-2025



మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

చదువుతో పాటు చట్టాల గురించి తెలుసుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ చదువుతో పాటు చట్టాల గురించి తెలుసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని లేడియాంప్తిల్ నగరపాలక సంస్థ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రసంగించారు. బాలికలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బాలికలకు అనేక చట్టాలు అండగా ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవాలని సూచించారు. చట్టాల గురించి తెలుసుకుంటే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సులువుగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలతో పాటు పలు చట్టాలపై వివరించారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వ్యక్తులు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. పాఠశాలలోని లీగల్ ఎయిడ్ క్లబ్‌ను సందర్శించారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించి భోజనంపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులు చీలి మూసలయ్య, మణికంఠ, హెచ్‌ఎం పి.రమ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

హైకోర్టు ఉత్తర్వులను గౌరవించాలి

ఎజెండా కాపీతో నిరసన తెలుపుతున్న కోటేశ్వరరావు, ఫణికుమార్

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని అత్యవసరంగా నిర్వహించి, పట్టాభి స్మారక భవనానికి స్థల అనుమతులకు ఆమోదం తెలపాలని ఎల్ఐసీ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు వేము కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 11న కౌన్సిల్ సమావేశంలో ఐదో అంశంగా పట్టాభి స్మారక భవన విషయం ఎజెండాలో పెట్టారన్నారు. మాజీ కౌన్సిలర్ చనిపోవడంతో వాయిదా పడిన కౌన్సిల్ సమావేశాన్ని రెండు, మూడు రోజుల్లో నిర్వహించకపోవడం దుర్మార్గమన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అధికారులు, వైకాపా కార్పొరేటర్లు గౌరవించాలని సూచించారు. పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి పి.వి.ఫణికుమార్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం వాయిదా పడితే మరుసటి రోజో, రెండో రోజో మళ్లీ సమావేశం పెట్టాలని, ముఖ్యమైన అంశంపై కాలయాపన చేయడం దురదృష్టకరమన్నారు. నిరసన ప్రదర్శనలో ఆళ్ల మాధవ, కొనకళ్ల అరుణ్‌కుమార్, ఎస్.కోటేశ్వరరావు, జన్ను వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

పెడన, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డా.శర్మిష్ఠ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10గంటలకు ఆస్పత్రికి వచ్చిన డీఎంహెచ్‌వో ఓపీ, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఓపీని ఇంకా పెంచాలని వైద్యాధికారి డా.హైదర్‌ను ఆదేశించారు. రోగులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందులు, ఇన్‌పేషెంట్లకు అందుతున్న వైద్యం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రకృతి సేద్యం.. సమతుల ఆహారం

పెడన, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యం విధానంలో పండించిన పంటల్లో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు(ఏడీ) మల్లీశ్వరి అన్నారు. పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని వ్యవసాయ సహాయకులకు(వీఏఏ) ప్రకృతి సేద్యంపై స్థానిక మార్కెట్ యార్డులో గత రెండ్రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా శుక్రవారం ప్రకృతి సేద్యం అవలంబిస్తున్న రైతుల భూముల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. ఈ విధానంలో ఎరువులను సిద్ధం చేసుకునే ప్రక్రియలను వివరించారు. కార్యక్రమంలో పెడన ఏవో సజ్జా జెస్సీ, శిక్షకులు స్వామి, వినుకొండ తదితరులు పాల్గొన్నారు.

'గతంలో బీసీలపై దాడులు జరిగితే మాట్లాడలేదే'

విలేఖరుల సమావేశంలో వీరంకి గురుమూర్తి

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజల్లో అలజడులు సృష్టించేందుకు వైకాపా నాయకులు ఆడుతున్న నాటకాలను బయటపెడతామని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. శుక్రవారం మచిలీపట్నంలో ఆయన మాట్లాడారు. గతంలో బీసీలపై దాడులు జరిగితే ఈశ్వర్‌కుమార్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. సమావేశంలో బత్తిన దాస్, గోకుల శివ, లంకే నారాయణప్రసాద్, కట్టా అంజిబాబు, ఆళ్ళ మాధవ, పెంటా మురళీధర్ పాల్గొన్నారు.

విద్యతో సమాజంలో గుర్తింపు

పంపిణీ చేస్తున్న లంకిశెట్టి బాలాజీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: యానాదులు తమ పిల్లలను చదివించడం ద్వారా సమాజంలో గుర్తింపు పొందుతారని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నం జి.పి.ఆర్ ధర్మశాల ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాపట్నం ఎస్టీ కాలనీలో 300 పేద కుటుంబాలకు చెందిన పురుషులకు, స్త్రీలకు చీరలు, లుంగీలను పంపిణీ చేశారు. జనసేన పార్టీ నాయకుడు మాదివాడ రాము, గొరిపర్తి శ్రీధర్, నూరి(ఖాన్), దివంగత బాజీ కుటుంబ సభ్యులు నడకుదిటి అర్జున, కంభం రవికిరణ్ పాల్గొన్నారు.

సహచట్టంపై పూర్తి అవగాహనతో ఉండాలి

మచిలీపట్నం (గొడుగుపేట): సహచట్టంపై ఉద్యోగులు అందరూ పూర్తి స్థాయి అవగాహనతో ఉండాలని ఏపీ సూక్ష్మసేద్య ప్రాజెక్టు కృష్ణాజిల్లా పీడీ రత్నాచారి అన్నారు. నగరంలోని ఉద్యాన శాఖ కార్యాలయంలో ఆయనతో పాటు ఉద్యాన శాఖ డీడీ సుభానీలు పాల్గొని ఉద్యోగులకు సహచట్టంపై అవగాహన కల్పించారు. దరఖాస్తుదారులు అడిగిన సమాచారాన్ని అందించే క్రమంలో పాటించాల్సిన విధివిధానాలు వివరించారు. సహచట్టంలో జాతీయ భద్రత, నిఘా సమాచారం లాంటి కొన్నింటికి మినహాయింపు ఉంటుందని తెలిపారు. అభ్యర్థనను తిరస్కరించే పక్షంలో దానికి సంబంధించిన కారణాలు, అప్పీల్ చేసుకునేందుకు ఉన్న కాలపరిమితి ఇలా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యానశాఖాధికారి జ్యోతి తదితరులు ప్రసంగించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న అధ్యాపకులు

పాలిటెక్నిక్‌లో విద్యార్థిని ప్రతిభ

పెడన, న్యూస్‌టుడే: నందమూరు వాసవీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని అంకెం అఖిలాదేవి స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఫలితాల్లో 98.95 శాతం మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్వీకే ప్రసాద్ తెలిపారు. ప్రైవేటు కళాశాలల కేటగిరీలో ఈ విద్యార్థిని సీఎస్ఈ గ్రూపు నుంచి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. శుక్రవారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రిన్సిపల్, డైరక్టర్లు అభినందించారు.

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

రైతులతో కలసి జీవామృతం తయారు చేస్తున్న వ్యవసాయాధికారులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.పార్థసారథి అన్నారు. పెదపారుపూడిలోని సహకార పరపతి సంఘంలో ప్రకృతి వ్యవసాయంపై 3 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏడీఏ కవిత, ఏవో ఆంజనేయరావు, రైతులు పాల్గొన్నారు.

తాతినేని శ్రీరామ్‌తో భాజపా గుడివాడ నేతలు

జిల్లా భాజపా అధ్యక్షుడికి సత్కారం

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా భాజపా అధ్యక్షుడిగా నియమితులైన తాతినేని శ్రీరామ్‌ను గుడివాడ భాజపా నేతలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని నేతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, మాచర్ల రామకృష్ణ, తేజమాణిక్యం పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

పామర్రురూరల్, న్యూస్‌టుడే:

? పామర్రు మండలం రిమ్మనపూడి శివారు జేపీగూడెంలో గల ప్రాథమిక పాఠశాల పక్కనే మురుగునీరు నిలిచిపోయి అశుభ్ర వాతావరణం నెలకొంటుంది. డ్రెయిన్ పూడిక తీయించాలి. **- రవీంద్రబాబు, జేపీగూడెం**

✔ కార్మికులను పంపి డ్రెయిన్‌లో పూడిక తీయించి మురుగునీరు పారుదలయ్యేలా చర్యలు చేపడతాం. **- మనోజ్, పంచాయతీ కార్యదర్శి.**

? మండలంలోని జమీగొల్వేపల్లి నుంచి తటివర్రు వెళ్లే జెడ్పీ ప్రధాన రోడ్డు గోతులు పడి పాడైంది. రోడ్డు నిర్మాణం చేపట్టాలి. **- వెంకటేశ్వరరావు, జమీగొల్వేపల్లి**

✔ రహదారి నిర్మాణానికి రూ.కోటిపైగా అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించాం. నిధుల మంజూరు కాగానే రోడ్డు నిర్మాణం చేపడతాం. **- రామారావు, ఏఈ పీఆర్**

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

గుడివాడ, న్యూస్‌టుడే: స్థానిక వాసవీ చౌక్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూలమాలలు వేశారు. శ్రీరాములు స్మృతి చిహ్నం నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 6.8 ఎకరాల భూమిని కేటాయించినందుకు ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, నాయకులు కొత్త మురళీ కృష్ణ, పోకూరి మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

గుంతల దారులతో ఇక్కట్లు

రాజేంద్రనగర్‌లో ప్రతి వీధిలోనూ ఇంతే...

నాల్గవ లైనులో రహదారి బురదకయ్యగా మారిన దృశ్యం

రాజేంద్రనగర్‌లో ఓ రహదారి గుంతలు పడిన దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్ గుడివాడలోనే అత్యంత సంపన్న ప్రాంతం. ఉన్నత వర్గాలు అధిక శాతం నివాసం ఉండే ఈ ప్రాంతం గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైంది. ఇక్కడి చాలా రహదారులు పూర్తిగా ధ్వంసమై ప్రజలకు నరకం చూపుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 8 లైన్లు ఉన్నాయి. రెండు పురపాలక వార్డుల పరిధిలో 5 వేలకు పైగా ఓటర్లు, సుమారు 10 వేల నుంచి 20 వేల మంది జనాభా నివాసం ఉంటారు. ఈ ప్రాంతంలో గతంలో రహదారులకు నిధులు వచ్చినా వైకాపా కీలక నేత తన ఇంటి రోడ్డును తప్ప మిగిలిన వాటి గురించి పట్టించుకోలేదు. ఆనాటి నుంచి కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారులు నిర్మాణం చేస్తారని స్థానికులు ఎదురుచూస్తున్నారు. రాజేంద్రనగర్ 4వ లైనులో నుంచి కార్పొరేట్ పాఠశాలలకు వేలాది మంది విద్యార్థులు సైకిళ్లపై, వివిధ వాహనాలు, బస్సులలో వచ్చి పోతూ ఉంటారు. కానీ చిన్న వర్షం వచ్చినా ఆ రహదారులు పూర్తిగా మురుగు నీటితో నిండి తీవ్ర ఇబ్బందికరంగా మారుతోంది. రాజేంద్రనగర్‌లో ప్రముఖ నేతలు నివాసం ఉంటున్నా స్థానికుల ఇబ్బందులు మాత్రం తీరడం లేదు. తక్షణం అధికారులు ఈ ప్రాంత రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పట్టు పవిత్రాల సమర్పణ

పట్టు పవిత్రాలతో అలంకరిస్తున్న అర్చకులు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు రెండో రోజైన శుక్రవారం గోపూజ, నవకుంభారోహణం, ఏకాదశ ద్రవ్యాభిషేకం, అన్నాభిషేకం పట్టు పవిత్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షించారు.

రాత్రి పూట పారిశుద్ధ్య పనుల ప్రారంభం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో రాత్రి పూట పారిశుద్ధ్య పనులను శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. పట్టణంలో 51 ప్రాంతాలలో చెత్త వస్తున్నట్లు గుర్తించి ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్యం అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

పూడికతీత పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న దేవనబోయిన

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పందించడంతో మండల పరిధిలోని కృష్ణాపురం నుంచి నరసింహాపురం వెళ్లే మురుగు కాల్వ పూడికతీత పనులను ఎట్టకేలకు శుక్రవారం సాగునీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు ప్రారంభించారు. 'మురుగు కాల్వ బాగుపడేనా' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, చెరుకు గడ్డి తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దినేని శ్రీమన్నారాయణ, ఇంకొల్లు రాంబాబు, సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, నాగళ్ల సాంబశివరావు, పిల్లి గంగాధరరావు, తదితర రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

గుడివాడ: గుడివాడ పట్టణంలో విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా పట్టణంలోని పాటిమీద, టైలరింగ్ స్ట్రీట్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, రైల్వే స్టేషన్ రోడ్‌లలో ఈ నెల 19వ తేదీ ఉదయం విద్యుత్ సరఫరాను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ జి.బి.శ్రీనివాసరావు తెలిపారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

చల్లపల్లిలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ డీఎస్పీ వి.బంగార్రాజు, వ్యవసాయశాఖ ఏడీఏ పి.చంద్రశేఖర్ వ్యాపారులను హెచ్చరించారు. చల్లపల్లి మండలంలో చల్లపల్లి, పురిటిగడ్డ, లక్ష్మీపురం గ్రామాల్లో ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయ దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను, స్టాక్ నిల్వలను శుక్రవారం పరిశీలించారు. నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులకు విక్రయించి, రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన లైసెన్సుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి కె.మురళీకృష్ణ, సిబ్బంది ఎల్.శ్రీనివాస్, నాగబాబు, సత్యదేవ్ పాల్గొన్నారు.

21న తపాలా కార్యాలయంలో లావాదేవీలు జరగవు

పామర్రు, న్యూస్‌టుడే: అధునాతన డిజిటల్ ప్లాట్‌ఫాంను సజావుగా, సురక్షితంగా మార్చడానికి ఈనెల 21న లావాదేవీలు జరగవని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ సురేష్‌కుమార్ తెలిపారు. కొత్త సాంకేతికపై స్పష్టత కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. నందివాడ మండలం వెన్ననపూడి, పెదలింగాలలో శుక్రవారం నిర్వహించిన 'సుపరిపాలనతో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులకు కూటమి ప్రభుత్వం ఒనగూర్చిన ప్రయోజనాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వైవీఎస్ సీహెచ్.రవికుమార్, సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుడివాడకు కృషి

గుడివాడ, న్యూస్‌టుడే: స్వచ్ఛ గుడివాడ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక డంపింగ్ యార్డు వద్ద లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ.3.09 కోట్లతో ఈ యూనిట్‌ను తీసుకువచ్చామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుడివాడను సుందరంగా తీర్చి దిద్దడానికి పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, నేతలు జగన్ మోహన్‌రావు, డాక్టర్ గొర్ల సత్యనారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రావి

పీ-4 లక్ష్యాలపై సదస్సు

అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనకు పీ-4 లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేకాధికారి పెనుమాడి సాయిబాబు సూచించారు. మండల పరిషత్తు కార్యాలయం సభా ప్రాంగణంలో అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయం సిబ్బందికి పీ-4 కార్యక్రమంపై అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామసభలో పీ-4 సర్వే ప్రకారం రూపొందించిన జాబితాను చదివి వినిపించాలన్నారు. జాబితాలో తప్పులు దొర్లితే అర్హులైన కుటుంబాలను తిరిగి గుర్తించాలన్నారు.

సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది

అన్న క్యాంటీన్ మంజూరు చేయరూ..!

గతంలో క్యాంటీన్ నిర్వహించిన ఇక్కడే..

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక బస్ డిపో ఎదురుగా ప్రస్తుతం ఉన్న మత్స్యశాఖ కార్యాలయ భవనంలో గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్ నిర్వహించారు. నాడు పిల్లర్లపై షెడ్ వేసి క్యాంటీన్ నిర్వహించగా తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఆ భవనానికి నాలుగువైపులా గోడలు కట్టి, లోపల రెండు గదులు ఏర్పాటు చేసి మత్స్యశాఖ ఏడీ కార్యాలయంగా మార్చారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత అన్న క్యాంటీన్లు కొన్నింటిని ప్రభుత్వం వెంటనే ప్రారంభించింది. దీంతో అవనిగడ్డలో కూడా మంజూరు చేస్తారని, మత్స్యశాఖ కార్యాలయాన్ని వేరే చోటకు తరలించి క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని కూటమి నాయకులు చెప్పినట్లు తెలిసింది. కాని ఇప్పటి వరకు అవనిగడ్డకు మంజూరు చేయలేదు. ఇటీవల ప్రతి మండలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడంతో అవనిగడ్డలో తిరిగి ప్రారంభిస్తారని పలువురు పేద వర్గాలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

అనుసంధాన రహదారి అధ్వానం

పులిగడ్డ (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డలోని దివి ప్రధాన పంటకాల్వపై నిర్మించిన ఫెర్రీ వంతెన నుంచి టోల్ ప్లాజా వరకు అనుసంధాన రహదారి అధ్వానంగా ఉంది. ప్రమాదాలకు నిలయమైంది. కిలోమీటరు పొడవున్న ఈ రహదారి కొంత భాగం కొట్టుకుపోయింది. కంకర లేచి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. వైకాపా ప్రభుత్వం రహదారి అభివృద్ధిని విస్మరించడంతో మరింత అధ్వానంగా మారింది. రేపల్లెకు దగ్గర దారి అవ్వడంతో కార్లు, ద్విచక్ర వాహన చోదకులు ఎక్కువగా ప్రయాణిస్తుంటారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవ తీసుకుని అనుసంధాన రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పులిగడ్డలోని అనుసంధాన రహదారిపై లేచిన కంకర, ఏర్పడిన గుంతలు

లింగ వివక్షత లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

గుడివాడ, న్యూస్‌టుడే: సమాజంలోని లింగ వివక్షతను సమూలంగా రూపుమాపడం అందరి బాధ్యత అని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం లింగ వివక్ష నివారణకు డివిజన్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడబిడ్డ భవిష్యత్‌కు బంగారు పునాదులు వేయాలంటే లింగ వివక్షత రూపుమాపాలన్నారు. లింగ ఎంపిక నిషేధ చట్టం-1994, గర్భస్రావ నియంత్రణ నిబంధనలు-2003 అమలులో డివిజన్ స్థాయి కమిటీలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రోగ్రాం అధికారి అరుణ్ కుమార్, ప్రసూతి వైద్య నిపుణులు, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ ఆర్డీఓ జి.బాలసుబ్రమణ్యం

పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

గుడివాడ, న్యూస్‌టుడే: పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం శ్రమిస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక 16, 17 వార్డులలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా మరీదు వారి వీధిలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

గౌతు లచ్చన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

బాలుడి ఆచూకీ కోసం నాలుగు బృందాల ఏర్పాటు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : రొయ్యూరులో అదృశ్యమైన బాలుడు నిదీష్ ఆచూకీ త్వరగా తెలుసుకునేందుకు గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టాలని సూచించారని పమిడిముక్కల సీఐ వై. చిట్టిబాబు తెలిపారు. వివిధ కోణాల్లో విచారిస్తున్నామని, ఇంటిలో బాలుడు వాళ్ల తాతతో చిన్న గొడవ పడ్డాడని, ఆపై బయటకు వెళ్లిన తర్వాత బాలుడి ఆచూకీ లేదని విచారణలో కొంత సమాచారం తెలిసిందని పోలీసులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

శాకంబరీ నమోస్తుతే...

గుడివాడ, అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో అమ్మవార్లను శుక్రవారం శాకంబరీ దేవతలుగా అలంకరించారు. కూరగాయలు, పండ్లతో చూడచక్కగా తీర్చిదిద్దారు. ఆయా ప్రాంతాల మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

బంటుమిల్లి రోడ్డులోని శ్రీభీమేశ్వరస్వామి వారి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారు..★ గౌరీశంకరపురంలో శ్రీగౌరీశంకర స్వామి వారి ఆలయంలో పార్వతీదేవి అలంకరణ – గుడివాడ, న్యూస్‌టుడే

★ శాకంబరిగా గణపేశ్వరం దుర్గాదేవి
★ నంగేగడ్డలో బాలత్రిపుర సుందరి దేవి..
– నాగాయలంక, న్యూస్‌టుడే

గుడ్లవల్లేరు శ్రీవాసవీకన్యకా పరమేశ్వరీ ఆలయంలో..

వేమవరం శ్రీకొండలమ్మ తల్లికి ఆషాఢం సారె తెచ్చిన మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ మహిళలు
– న్యూస్‌టుడే, గుడ్లవల్లేరు

లక్ష్మీపురంలో శ్రీబాలాత్రిపురసుందరీ సహిత లక్ష్మీనాంచారమ్మ..
– చల్లపల్లి, న్యూస్‌టుడే

లక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో భువనేశ్వరీ అమ్మవారు
– అవనిగడ్డ, న్యూస్‌టుడే

చెట్టు కొమ్మలను తొలగించాలి

ఘంటసాలలో గాలులకు రోడ్డుపై పడిన భారీ చెట్టు కొమ్మలు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో పశు వైద్యశాలకు వెళ్లే రోడ్డులో గురవారం రాత్రి వీచిన గాలులకు చెట్టుకొమ్మలు విరిగి పడ్డాయి. వాహనదారులు, ప్రజలు, రైతులు ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పామర్రులో భారీ వర్షం

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రులో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పలు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొండిపర్రు రహదారి వర్షపు నీటితో నిండి ప్రయాణికుల, వాహణదారులు ఇబ్బందులు పడుతున్నారు. పామర్రు - విజయవాడ జాతీయ రహదారి పక్కన, కోడిరెడ్డిపేట, తదితర పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

కొండిపర్రు రహదారిలో నిలిచిన వర్షపునీరు

తెదేపాకు వెన్నెముక బీసీలు

పామర్రు, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి వెన్నెముక బీసీలు అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పామర్రు మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా నియమితులైన జన్ను శోభన్‌బాబును పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపాకి పామర్రు నియోజకవర్గంలో అంకిత భావంతో పని చేస్తున్న వ్యక్తి ఈ పదవిని అలంకరించడం అభినందనీయమన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, మోహనరావు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

శోభన్‌బాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా, తదితరులు

సమస్యల పరిష్కారానికి అందరి కృషి అవసరం

చోరగుడి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే వర్ల అన్నారు. చోరగుడిలో శుక్రవారం జరిగిన 'ప్రగతిపథంలో పామర్రు' కార్యక్రమంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష చేశారు. సర్పంచి కందిమళ్ల పూర్ణకుమారి, మండల తెదేపా అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, కత్తిక నాగేశ్వరరావు, ఎంపీడీవో సీతారామరాజు, తహసిల్దారు నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

వీఆర్ఏ భిక్షం ఆకస్మిక మృతి

పాతపాటి భిక్షం (62) (పాతచిత్రం)

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల అంబేడ్కర్ నగర్‌కు చెందిన వీఆర్ఏ పాతపాటి భిక్షం గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఘంటసాల తహసీల్దారు కార్యాలయంలో గత 3 దశాబ్దాలుగా వీఆర్ఏగా విధులను నిర్వర్తిస్తున్నారు. భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భిక్షం మృతదేహాన్ని పలువురు రెవెన్యూ అధికారులు, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని చెంచుపేట కాలనీలో శుక్రవారం 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది కాలంలో తెదేపా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సుబ్బయ్య, పొనుగోటి సత్యనారాయణ, గొరిపర్తి రవి కుమార్, జాజుల ప్రసాద్, నాగముని, మహిళలు పాల్గొన్నారు.

28న కూచిపూడిలో ప్రత్యేక పాస్‌పోర్టు శిబిరం

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలో ఈ నెల 28న ప్రత్యేక పాస్‌పోర్టు శిబిరం నిర్వహిస్తున్నట్టు ఉయ్యూరు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎస్.రాజేష్ తెలిపారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్దేంద్రయోగి కూచిపూడి నాట్య కళాక్షేత్రంలో 28న ప్రారంభించే నమోదు ప్రక్రియలో భాగంగా సాయంత్రం హైదరాబాదు కళాకారులతో నాట్య ప్రదర్శనలు ఉన్నాయని, పాస్‌పోర్టు దరఖాస్తుదారులు అధికంగా ఉంటే 29న కూడా నమోదు చేస్తామని రాజేష్ తెలిపారు. ఎంపీడీవో దయాల సుహాసిని, పీఠం ఉపప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొని శిబిర నిర్వహణపై చర్చించారు.

సచివాలయంలో శిబిర నిర్వహణపై చర్చిస్తున్న అధికారులు

నైపుణ్యాలు, సాఫ్ట్‌స్కిల్స్‌తో సాంకేతిక రంగంలో రాణింపు

కానూరు, న్యూస్‌టుడే: సాంకేతిక రంగంలో రాణించాలంటే నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ అవసరమని హెచ్‌సీఎల్‌టెక్ విజయవాడ అసోసియేటివ్ వైస్‌ప్రెసిడెంట్ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ టూబీ విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైందని, ఇక్కడే బలమైన పునాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, పాండు రంగారావు, డి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

జడ్పీ సీఈవోపై చర్యలు తీసుకోండి

కలెక్టరేట్ (మచిలీపట్నం): జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి ఘటన వ్యవహారంలో పట్టించుకోనట్టు వ్యవహరించిన జడ్పీ సీఈవో కన్నమనాయుడుపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని గన్నవరం మండల జడ్పీటీసీ సభ్యురాలు ఎలిజిబెత్‌రాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఆర్వో చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత శనివారం గుడివాడలో ఛైర్‌పర్సన్‌పై కొందరు దాడి చేసి ఆమె కారును ధ్వంసం చేశారన్నారు. జడ్పీకి చెందిన కారును ధ్వంసం చేసినందున నిబంధనల ప్రకారం సీఈవో పోలీసులకు ఫిర్యాదు ఇవ్వాల్సి ఉన్నా అధికార పార్టీ నాయకుల సూచనల మేరకు పట్టించుకోలేదన్నారు. జడ్పీ అభివృద్ధికి సహకరించని సీఈవోను వెంటనే బదిలీ చేయాలని, లేనిపక్షంలో జడ్పీటీసీ సభ్యులు నిరసన కార్యక్రమం చేపడతారని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

◆ కానూరు పంటకాలువ రోడ్డులో కొన్ని రోజులుగా మురుగుకాలువలో పూడికతీత పనులు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, కానూరు**

◆ వీరవల్లి శివాలయం సమీపంలో తాగునీటి పైపులైను దెబ్బతిని నీరు వృథాగా పోతున్న విషయాన్ని మేమున్నాం మీకు తోడుగా ద్వారా ఈవో హరికృష్ణకు తెలియజేయగా స్పందించిన ఆయన శుక్రవారం మరమ్మతులు చేయించారు.

◆ బిళ్లనపల్లిలో పలుచోట్ల బహిరంగ ప్రదేశాల్లో చెత్త సేకరించని విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుకు తెలియజేయగా, శుక్రవారం పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. - **న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్**

◆ నున్న బొడపాడు అంబేడ్కర్ విగ్రహం పక్క కాల్వలో పూడిక పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి కోట సురేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించారు.

◆ పి.నైనవరం-అంబాపురం రోడ్డు మార్గంలో గేదెలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కాపరులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోమారు గేదెలను రోడ్డుపై వదిలితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. - **నున్న, న్యూస్‌టుడే**

సిబ్బంది కొరత.. ఇబ్బందులతో కలత!

కానూరు, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే

గ్రేడ్-1 పురపాలక సంఘం తాడిగడప పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఇబ్బందిగా మారింది. మొత్తం 400 మంది అవసరం కాగా.. ప్రస్తుతం 300 మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో చెత్త సేకరణ, తొలగించడం, డ్రెయిన్లలో పూడిక తీత పనులు సకాలంలో చేయలేకపోతున్నారు.

డ్రెయిన్‌లో వ్యర్థాలు ఇలా..

కొరవడిన శుభ్రత

నిబంధనల మేరకు ప్రతి 500 మంది జనాభాకు ఓ పారిశుద్ధ్య కార్మికుడు ఉండాలి. కానీ ఇక్కడ కొన్నేళ్లుగా కేవలం 300 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా రోడ్లపై శుభ్రత కొరవడింది. ఇంటింటి చెత్త సేకరణ రెండు లేదా మూడు రోజులకోసారి చేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చెత్త నిల్వ ఉంటే విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన నెలకొంది. మరోవైపు డ్రెయిన్లలో సైతం ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేయడం లేదు. మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

కానూరులో రోడ్డు పక్కన చెత్త

కొత్తగా 60 మంది నియామకానికి అనుమతి

పారిశుద్ధ్య సిబ్బంది కొరత విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. మరో 60 మందిని నియమించుకోవడానికి అనుమతి ఇచ్చారు. వారిని ఒప్పంద పద్ధతిలో తీసుకుంటాం. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం.

- **షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం**

వివరాలిలా..

సర్కిల్స్:	కానూరు, పోరంకి, తాడిగడప, యనమలకుదురు
రోజు ఉత్పత్తి అయ్యే చెత్త:	150 టన్నులు
డ్రెయిన్ల పొడవు:	60 కిలోమీటర్లు, జనాభా: 2,00,000

'వ్యవసాయేతర భూమిగా మార్చలేం'

గన్నవరం (గ్రామీణం), న్యూస్‌టుడే: రాజధాని అభివృద్ధిలో భాగంగా అవుటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనలు అమలులో ఉన్నందున ఉంగుటూరు మండలంలోని కొన్ని గ్రామాల్లో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చడం కుదరదని తహసీల్దార్ విమలకుమారి శుక్రవారం తెలిపారు. పెద్దఅవుటపల్లి, పొట్టిపాడు, ఆత్కూరు, తేలప్రోలు, వేంపాడు, తరిగొప్పల, వెల్దిపాడు, వెన్నూతల, మానికొండ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిబంధన అమలులో ఉంటుందని వెల్లడించారు.

'పేదల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు'

ఉయ్యూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు తలొగ్గి, పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్ బాబూరావు అన్నారు. విద్యుత్తు ఛార్జీల వడ్డనలపై ప్రజలకు వివరించేందుకు శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరిట ఇప్పటికే ప్రజలపై రూ.కోట్ల భారం పడిందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపుపై మరింత భయపడుతున్నారన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కానూరు, న్యూస్‌టుడే: కానూరు పరిధిలోని భాగ్యనగర్, డీఎన్‌ఆర్‌కాలనీ, హరిజనవాడ, ఎస్బీఐకాలనీ, రాజ్‌కమల్ బిల్డింగ్ ఏరియా, మెయిన్ రోడ్డు, సెయింట్ థెరిసా స్కూల్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు సెక్షన్ పరిధిలోని నందమూరు ఉపకేంద్రం పరిసరాల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జీబీ శ్రీనివాసరావు తెలిపారు. మానికొండ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 12 వరకు కరెంటు నిలిపివేయనున్నట్లు చెప్పారు. మానికొండ పరిసరాల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రామవరప్పాడు, న్యూస్‌టుడే: తీగల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 మధ్య రామవరప్పాడు రింగ్, రామవరప్పాడులోని జాతీయ రహదారి ప్రాంతం, రాజుల బజారు, ప్రసాదంపాడులోని సాయిబాబా టెంపుల్ ఏరియా, బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ పి.హరిబాబు తెలిపారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సాధారణ నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా ఆరుగొలను ఉప కేంద్రం పరిధిలోని ఆరుగొలను, ఓగిరాల, కురిపిరాల, చిరివాడ, తిప్పనగుంట, కానుమోలు, ఆర్.ఎ.పేట, కాకులపాడు, రామన్నగూడెం, వైకుంఠలక్ష్మీపురం గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు గుడివాడ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

CHANGE OF SURNAME

I, UPPALA LAKSHMI SUJANA (Old name), W/o. Ventrapragada Naga Lakshmi Swamy Srinivas, residing of 3-349, Ravi Chettu daggara, Vuyyuru-521165, AP, Hence I have changed my Surname to VENTRAPRAGADA LAKSHMI SUJANA (New name), W/o. VENTRAPRAGADA NAGA LAKSHMI SWAMY SRINIVAS, here after my Surname is known as VENTRAPRAGADA LAKSHMI SUJANA (New Name) W/o. VENTRAPRAGADA NAGA LAKSHMI SWAMY SRINIVAS.

విద్యుత్తు వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తాం

విక్టర్ ఇమ్మానుయేల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నున్న గ్రామస్థులు

నున్న, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విద్యుత్తు అదాలత్ పట్ల అవగాహన కలిగి ఉంటే సమస్యలు పునరావృతం కావని ఏపీసీపీడీసీఎల్ విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (కన్జ్యూమర్స్ గ్రీవియన్స్ రిడ్రెసల్ ఫోరమ్-సీజీఆర్ఎఫ్) ఛైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు. నున్న స్వప్న ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం విద్యుత్తు అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు. 12 మంది విద్యుత్తు వినియోగదారులు వారి సమస్యలను ఛైర్మన్‌కు వినతిపత్రం రూపంలో అందజేశారు. తప్పక పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. సాయంత్రానికి ఎనిమిది సమస్యలు పరిష్కరించామని, మిగతావి చిన్నవేనని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సాంకేతిక సభ్యులు ఎన్.శ్రీనివాసరావు, ఆర్థిక సభ్యులు ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, జిల్లా పర్యవేక్షక అధికారి టి.శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యులు ఎ.సునీత, నున్న ఏఈ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి నమోస్తుతే!

యనమలకుదురులో..

యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురు లాకుల సెంటర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని శుక్రవారం కాయగూరలు, పండ్లు, పూలతో(శాకంబరిగా) ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

రామవరప్పాడు, న్యూస్‌టుడే: రామవరప్పాడులోని శ్రీవెంకమ్మ పేరంటాలమ్మ వార్లు శుక్రవారం శాకంబరిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం సందర్భంగా కూరగాయలతో అమ్మవార్లను అలంకరించారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సతీసమేతంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె

సారెతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా బాపులపాడు ఇందిరానగర్‌లోని శ్రీసత్యసాయి మందిరంలో కొలువై ఉన్న శ్రీగాయత్రీదేవి, శ్రీసరస్వతీ మాతకు శుక్రవారం ఆషాఢ సారె సమర్పించారు. సమీపంలోని వినాయకుడి ఆలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరిన మహిళలు, భక్తులు అమ్మవార్ల నామస్మరణతో మందిరానికి వచ్చి సారె అందజేశారు.

బడి దారి.. బురదగా మారి..

పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే: పునాదిపాడు-ఉప్పులూరు రహదారి అభివృద్ధిలో భాగంగా డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. గోతులు తీయడం ద్వారా వచ్చిన మట్టిని అంచుల్లోనే చదును చేసి వదిలేశారు. గురువారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి అవి బురదమయంగా మారాయి. పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట రొచ్చు మేటవేసింది. రహదారికి ఇరువైపులా పాఠశాల ముందు ఇదే దుస్థితి నెలకొంది. దీంతో దాదాపు 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలోకి వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు జారిపోతున్నాయి.

వెలగని దీపాలు.. చీకట్లో రాకపోకలు!

యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురు ఇందిరానగర్-1, 2లో పలు చోట్ల వీధి దీపాలు మరమ్మతులకు గురవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యను సిబ్బందికి చెప్పినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు వీధి దీపాల నిర్వహణ పురపాలక సంఘం వారిదని విద్యుత్తు శాఖ వారు తప్పించుకుంటున్నారు. ఈ కారణంతోనే కొన్ని ప్రాంతాల్లో అంధకారం నెలకొంటోంది. దీనిపై పురపాలిక ఈఈ భూషణం మాట్లాడుతూ సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించి, సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు చేపడతాం

కరపత్రం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

ముస్తాబాద (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గన్నవరం మండలం ముస్తాబాదలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాల పంపిణీ, నియోజకవర్గంలో ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానికుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచి వేము రాధాకృష్ణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పీ-4తో పేదల భవిష్యత్తుకు భరోసా

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4 కార్యక్రమం ద్వారా నిరుపేదల భవిష్యత్తుకు భరోసా ఏర్పడుతుందని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు పేర్కొన్నారు. లబ్ధిదారుల తుది జాబితాలను ఖరారు చేసేందుకు వీలుగా శుక్రవారం సాయంత్రం బాపులపాడులో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ త్వరితగతిన మార్గదర్శులను అనుసంధానం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణి, ఉపసర్పంచి దుట్టా శివన్నారాయణ, ఎంపీడీవో జోగేశ్వరరావు, ఈవో శేషపూర్ణేశ్వరి పాల్గొన్నారు.

మహిళకు కృత్రిమ కాలు అమరిక

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరానికి చెందిన కొనకళ్ల రామతులసికి స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయంతో కృత్రిమ కాలును శుక్రవారం అందజేసినట్లు సంఘ అధ్యక్షులు వీసం ప్రసాదరావు తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. హీల్ సంస్థ సీఈవో కూరపాటి అజయ్ కుమార్, మానవత సంస్థ ప్రతినిధులు బాలకృష్ణమూర్తి, కర్రా వరప్రసాద రావు, వడ్లమన్నాటి వెంకటకృష్ణమోహన్, వడ్లమూడి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

పటమట, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం పాలైంది. పటమట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అయప్పనగర్‌కు చెందిన పాటిబండ్ల బాబి(40) శుక్రవారం రాత్రి 9.30 గంటలకు తమ ఇంటి ముందు యువకుడి ద్విచక్రవాహనంపై ఏటీఎం సెంటర్‌కు వెళ్లారు. ఈక్రమంలో అయ్యప్పనగర్-యనమలకుదురు రోడ్డులోని బార్ వద్ద మద్యం తాగిన వ్యక్తి నడుచుకుంటూ వచ్చి వీరి ద్విచక్రవాహనానికి తగిలాడు. దీంతో ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో యువకుడు ఎడమ వైపునకు, బాబి కుడి వైపునకు పడిపోయారు. అదే సమయంలో ఆ రోడ్డులో వస్తున్న 7ఏ ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు మహిళ పైనుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట సీఐ వల్లభనేని పవన్‌కిషోర్ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా... నా క్లయింట్లు 1) ఉర్నణీ పరమేశ్వరరావు గారి భార్య శ్రీమతి ఉర్నణీ లక్ష్మీకుమారి మరియు 2) నెల్లి సత్యనారాయణ గారి కుమార్తె అయిన నెల్లి శ్వేత గారు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు, యస్.ఇ.ఆర్ సెంటర్, జి.ఎస్.ఆర్. టవర్స్, బి.యం.పి.యస్. స్ట్రీట్ కాపురస్తులైన రావి జయలక్ష్మీ నారాయణ గారి కుమార్తె అయిన రావి కళ్యాణి గార్ల తరపున ఏజెంట్ అయిన బండి సాంబశివరావు గారి కుమారుడైన బండి శ్రీనివాసరావు గారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనినారు. కనుక ఈ విషయమై ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు కానీ, క్లయిములు కానీ, చెల్లదగు బాకీలు గానీ ఉన్న యెడల ఈ దిగువ ఉదహరించిన అడ్రసుకు 10 రోజులలోగా లిఖితపూర్వకముగా తెలియపరచవలెను. లేని యెడల నా క్లయింటు ఎవరికీనీ ఏవిధమైన అభ్యంతరములు కానీ, ఆక్షేపణలు లేవని భావించి క్రయదస్తావేజును నా క్లయింటు పేరున కానీ, నా క్లయింటు కోరినవారి పేరున కానీ క్రయ దస్తావేజును ఒకటి కానీ, విడివిడిగా కానీ రిజిష్టరు చేయించుకొనెదరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును ఏవిధముగానూ బైండు చేయజాలవని యిందు మూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు:- కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, తాడిగడప మున్సిపాలిటీ ఏరియాలో చేరిన పోరంకి, రీ.సర్వే నెం. 37, ప్లాట్ నెం. 102ఎ, 102బి దాఖలా చ॥గ॥ 477.85లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు. **తూర్పు:** అ॥ 33.0లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ॥ 33.0లు వెడల్పు గల రోడ్డు, **పడమర:** నా తాలూకు మిగిలియున్న ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 103 దాఖలా ఆస్తి.

ఇట్లు: **ఉప్పులూరి ప్రకాశం,** B.Sc. B.L
అడ్వకేట్
డోర్ నెం. 27-20-45, మ్యూజియం రోడ్డు, గాంధీ విలాస్
Opp: PNB ATM, గవర్నర్‌పేట, విజయవాడ-2
విజయవాడ, ది. 18-07-2025.

కార్మికుల పిల్లల విద్యకు చేయూత అందిస్తాం

ఆటోనగర్: ఆర్థికంగా వెనుకబడిన ఆటోనగర్ మెకానిక్‌లు, డ్రైవర్ల పిల్లల విద్యకు ఆర్థిక చేయూత ఇవ్వడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వాల్వోలైన్ కమిన్స్ సంస్థ ఏపీ మేనేజర్ ఎస్.బాబూనాయుడు అన్నారు. శుక్రవారం ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హాల్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం రిజిస్ట్రేషన్ నిర్వహించగా 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతున్న 225 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు పరిశీలించి అర్హులైన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేలు అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. రెండేళ్ల నుంచి స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వాల్వోలైన్ కమిన్స్ ప్రతినిధి మేకా రామలక్ష్మణకుమార్, ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం వెంకటేశ్వరరావు(కొండ), ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి, కోశాధికారి ఎం.రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా హయాంలో కుంటుపడిన గ్రామాల అభివృద్ధి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. శుక్రవారం మండలంలోని చలివేంద్రపాలెంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అన్నే ధనయ్య, తుమ్మలపల్లి హరికృష్ణ, సర్పంచి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెనమలూరు, న్యూస్‌టుడే: చోడవరంలో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం విజయవంతమైన పాలన సాగిస్తోందని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) అన్నారు. ఉయ్యూరులోని 17వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో వారు పాల్గొని.. ఇంటింటి ప్రచారం చేశారు.

ఉయ్యూరులో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ, నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని నాని

ముదునూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ముదునూరులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

యనమలకుదురు(కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురులో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠిశివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేశారు.

తక్షణ వైద్యం ఎంతో అవసరం

ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కృష్ణచైతన్యకుమార్

ఉయ్యూరు, న్యూస్‌టుడే: అత్యవసర వైద్యం శాశ్వత అంగ వైకల్యాన్ని నివారించేందుకు ఎంతో దోహదపడుతుందని, తక్షణ చికిత్సతో ప్రాణం వ్యక్తి నిలపొచ్చని పిన్నమనేని వైద్యశాల(చినఅవుటపల్లి) అత్యవసర విభాగం ఇన్‌ఛార్జి డాక్టర్ తాతినేని కృష్ణచైతన్యకుమార్ అన్నారు. 'లైఫ్ సపోర్ట్, ప్రథమ చికిత్స' అనే అంశంపై ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు పలు అంశాలను వివరించారు. డాక్టర్ అనందసాయి, ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలుడి మృతికి కారణమైన డ్రైవర్‌కు శిక్ష

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మూడేళ్ల బాలుడు దుర్మరణం చెందడానికి కారణమైన ఓ బస్సు డ్రైవర్‌కు నూజివీడు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన జజ్జర్ అలీ కుటుంబంతో కలిసి 2021 సెప్టెంబరు 9న వచ్చన్ ట్రావెల్స్‌కు చెందిన బస్సులో కేరళ వెళుతుండగా, మార్గ మధ్యలో భోజనం కోసం బాపులపాడు మండలం అంపాపురం వద్ద ఆగారు. భోజనం తర్వాత బస్సు ఎక్కే క్రమంలో అలీ మూడేళ్ల కుమారుడు బస్సు కింద పడి దుర్మరణం చెందాడు. దీనిపై అప్పటి వీరవల్లి ఎస్సై సుబ్రమణ్యం కేసు నమోదు చేశారు. ఈ కేసు శుక్రవారం నూజివీడు న్యాయస్థానంలో తుది విచారణకు రాగా, బస్సు డ్రైవర్ స్నేహిల్ జోసెఫ్‌కు 15 రోజుల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

నైపుణ్యాలతో సాంకేతిక రంగంలో రాణింపు

శివప్రసాద్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఉపకులపతి వెంకటేశ్వరరావు, ఏవీ రత్నప్రసాద్ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: సాంకేతిక రంగంలో రాణించాలంటే నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ అవసరమని హెచ్‌సీఎల్‌టెక్ విజయవాడ అసోసియేటివ్ వైస్‌ప్రెసిడెంట్ శివప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డు టూబీ విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైందని, ఇక్కడే బలమైన పునాదులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, పాండు రంగారావు, డి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక పశ్చిమ ఉర్దూ పాఠశాలలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జేఈఈ మెయిన్స్‌లో జాతీయ స్థాయిలో 99.97 పర్సంటైల్ సాధించిన ఉయ్యూరుకు చెందిన తుమ్మలచర్ల హారికను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఉర్దూ పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవరచాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: పిల్లల్లో నాయకత్వ లక్షణాలను అలవరిచి, వారిలో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉయ్యూరు నగర పంచాయతీ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) అన్నారు. స్థానిక నారాయణ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన విద్యార్థి నాయకత్వ ఎంపిక ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పతకాలు అందించారు.

UPTO 50% OFF
లక్కీ ఆడీ సేల్
ఇదిదా సర్ ప్రైజ్!
LUCKY® shopping mall
WOMEN • MEN • KIDS
హోటల్ DV మేనర్ పక్కన, MG రోడ్,విజయవాడ

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్

GENERAL SAREES

ప్రింటెడ్ జార్జెట్ శారీస్ ₹ ~~199/-~~ ₹ 95/-	సిమ్ సిమ్ శారీస్ ₹ ~~399/-~~ ₹ 199/-	సాఫ్ట్ సిల్క్ శారీస్ ₹ ~~999/-~~ ₹ 499/-
మయూరి కాటన్ శారీస్ ₹ ~~299/-~~ ₹ 149/-	కలంకారీ సిల్క్ శారీ ₹ ~~599/-~~ ₹ 275/-	రుద్ర పట్టు శారీస్ ₹ ~~1399/-~~ ₹ 699/-
కుబేర పట్టు శారీస్ ₹ ~~499/-~~ ₹ 249/-	అక్షయ పట్టు శారీ ₹ ~~599/-~~ ₹ 299/-	నక్షత్ర పట్టు శారీస్ ₹ ~~1599/-~~ ₹ 799/-
శిల్పకళా శారీ ₹ ~~599/-~~ ₹ 279/-	శ్రీకళా కేటలాగ్ 5 @ 999/-	గంగోత్రి పట్టు శారీస్ ₹ ~~2199/-~~ ₹ 1099/-
బెంగాలీ కాటన్ శారీస్ 5 @ 499/-	వైశాలి పట్టు శారీస్ 4 @ 899/-	మస్రూమ్ బనారస్ శారీస్ ₹ ~~2499/-~~ ₹ 1299/-
ఇక్కత్ మసిలిన్ సారీస్ 4 @ 999/-	పూర్వి సిల్క్ శారీస్ 4 @ 899/-	దివ్య పట్టు శారీస్ ₹ ~~699/-~~ ₹ 349/-
ఇందర్ కేటలాగ్ 4 @ 999/-	గ్రీన్ మ్యాంగో శారీస్ 3 @ 799/-	కాంచీపురం పట్టు శారీస్ ₹ ~~799/-~~ ₹ 399/-
మంగళగిరి ప్రింటెడ్ శారీస్ ₹ ~~190/-~~ ₹ 90/-	మోతీ మహల్ బ్లౌజ్ శారీస్ ₹ ~~699/-~~ ₹ 379/-	ప్యూర్ పోచంపల్లి సిల్క్ శారీస్ ₹ ~~1099/-~~ ₹ 549/-
ఉప్పాడ సిల్క్ శారీస్ ₹ ~~1499/-~~ ₹ 749/-	వర్క్ శారీస్ ₹ ~~1999/-~~ ₹ 999/-	గాయత్రి పట్టుశారీస్ ₹ ~~2399/-~~ ₹ 1199/-

LADIES WEAR

షరార UPTO 30%	వెస్ట్రన్ టాప్స్ 4 @ 999/-
డ్రెస్ మెటీరియల్స్ 7 @ 999/-	టి షర్ట్స్ 7 @ 499/-
కుర్తీస్ 7 @ 499/-	వెస్ట్రన్ షార్ట్ ఫ్రాక్స్ 4 @ 999/-
లెగ్గింగ్స్ 6 @ 399/-	నైటీస్ 4 @ 499/-
ఫ్యాన్సీ కాటన్ టాప్స్ 4 @ 499/-	కుర్తీ సెట్ 3 @ 899/-
బోటమ్స్ 5 @ 499/-	కార్డ్ షర్ట్ 2 @ 799/-

PATTU SAREES

- శ్రీ వేదా పట్టు శారీస్ ₹ ~~2499/-~~ ₹ 1249/-
- కంచి పరదయా శారీస్ ₹ ~~3999/-~~ ₹ 1999/-
- సహస్ర పట్టు శారీస్ ₹ ~~4999/-~~ ₹ 1999/-
- యశోద బ్రోకెడ్ శారీస్ ₹ ~~5999/-~~ ₹ 2999/-
- క్యాటలాగ్ శారీస్ UP TO 30%
- గాగ్రాస్ UP TO 40%
- డిజైనర్ వర్క్ శారీస్ UP TO 50%

MENS WEAR



- OXEMBERG, COOL COLORS, TWILLS, BLUE JERSEY — Buy 3 @ 20% Off
- ROOKIES, Being Human, CRIMSOUNE CLUB, spykar — BUY 2 GET 50% OFF
- MUFTI — Flat 50% Off
- LINEN CLUB, parx, U.S. POLO ASSN. — Buy 2 Get 2 FREE
- KILLER, Levi's, JACK & JONES, ARROW — Buy 1 Get 1 FREE
- White Kurta Pajama 2pcs @ 786/-
- White Kurta Pajama 2pcs @ 999/-
- DJ Tillu Kurta Pajama 1 @ 999/-

HANDLOOM

1+1 పిల్లోస్ ₹ 99	4 టవల్స్ ₹ 199
4 బెడ్‌షీట్స్ ₹ 499 (4x6)	5 డోర్ కర్టెన్స్ ₹ 499
3 బెడ్‌షీట్స్ ₹ 699 (6x6)	7 పెట్టీ కోట్స్ ₹ 499

KIDS WEAR

1+1 & COMBO OFFERS

*T&C Apply

(c) eenadu

కొన్ని తీసుకోండి.. మిగతావి కొనుక్కోండి

విజయవాడ కొత్త ఆసుపత్రిలో సరిపడాలేని మందులు

జనరిక్ దుకాణం వద్ద కిటకిట

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి సోమవారం నుంచి శనివారం వరకు సుమారు 2800 ఓపీ ఉంటుంది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి రోగులు వస్తుంటారు. ముఖ్యంగా గ్యాస్ట్రో, ఆర్థో, జనరల్ మెడిసిన్, ఈఎన్‌టీ, కంటి విభాగాలకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ఆయా రోగులకు వైద్యులు రాసే మందుల్లో కొన్నే కౌంటర్లలో సిబ్బంది ఇస్తున్నారు. మిగతావి బయట కొనుక్కోవాలని సూచిస్తున్నారు. లేదంటే.. ఇచ్చినవి వాడాక మళ్లీ రావాలని చెబుతున్నారు. వైద్యులు రాసిన మందులు పూర్తిగా ఇవ్వడం లేదని రోగులు చాలాకాలంగా ఫిర్యాదులు చేస్తున్నా ఉన్నతాధికారులు సమస్య పరిష్కరించడానికి చొరవ చూపడం లేదనే విమర్శ ఉంది.

ముఖ్యంగా వృద్ధులు బీపీ, షుగర్ మందులు నిత్యం వేసుకోవాలి. లేదంటే అవి అదుపులో ఉండవు. వారికి నెలకు సరిపడా మందులు ఇవ్వాల్సిన సిబ్బంది.. వారానికి ఇచ్చి మళ్లీ రావాలని తిప్పుతున్నారు. దూరం నుంచి వస్తున్నామని, నెలకు సరిపడా మందులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా.. పట్టించుకోవడం లేదని, ఒకటే వారం తరువాత వచ్చినా వరుసలో నిల్చోలేక ఇబ్బంది పడుతున్నామని రోగులు వాపోతున్నారు.

☛ ఆసుపత్రి ఆవరణలోనే జనరిక్ మందుల దుకాణం ఉంది. ఆసుపత్రిలో లేని మందులు అక్కడ దొరుకుతున్నాయి. జనరిక్ అంటేనే తక్కువ ధరకు మందులు లభించాలి. కానీ అక్కడ రోగులను దోచేస్తున్నారని, ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.

వారానికోసారి వస్తున్నా..

నేను బీపీ, షుగర్ మందుల కోసం వారానికోసారి ఆసుపత్రికి వస్తున్నాను. నెలకు సరిపడా ఇవ్వాలని అడుగుతున్నా.. సిబ్బంది పట్టించుకోవడం లేదు. చేసేదేమీ లేక యూపీహెచ్‌సీకి వెళ్తున్నాను. అక్కడా కొన్ని ఉండడం లేదు. ప్రైవేటు మందుల దుకాణంలో కొనుక్కోవాల్సి వస్తోంది.

- అప్పారావు, విజయవాడ

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

మందులు నెలకు సరిపడా ఇవ్వాలని ఇప్పటికే ఆదేశించాం. అయినా ఇవ్వడం లేదనే విషయాన్ని పరిశీలిస్తాం. దాదాపు అన్ని మందులు లభ్యమవుతున్నాయి. ఏవి లేవో పరిశీలించి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. జనరిక్ మందుల దుకాణంపై ఓ సారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- ఏవీ రావు, సూపరింటెండెంట్, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులు

భారత సంస్కృతి, సంప్రదాయాలు అమోఘం

లాసాల్లే పాఠశాలలో ఫ్రాన్స్ విద్యార్థులు

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే: ఫ్రాన్స్ దేశానికి చెందిన రిమ్స్ పట్టణంలోని సెయింట్ లాసాల్లే అధ్యాపకులు, విద్యార్థులు కీసర సమీపంలోని బీజేటీ కళాశాల, సెయింట్ లాసాల్లే పాఠశాలను శుక్రవారం సందర్శించారు. కల్చరల్ ఎక్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా ఈ సందర్శన జరిగింది. భారత సంస్కృతి, సంప్రదాయాలను ఫ్రాన్స్ అధ్యాపకులు, విద్యార్థులు ముగ్ధులయ్యారని బ్రదర్ ఆంటోని తెలిపారు. దుగ్గిరాల ప్రకాష్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహార కల్తీ.. అపరాధ రుసుం విధింపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ కోర్టులో శుక్రవారం ఆహార కల్తీ కేసులపై జేసీ ఎస్.ఇలక్కియా విచారణ నిర్వహించారు. 8 కేసులకు సంబంధించి రూ.3.39 లక్షల అపరాధ రుసుం విధించారు. ఆహార తనిఖీ అధికారి ఎస్. యేసుబాబు, సహాయ ఆహార నియంత్రణ అధికారి బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (19, జులై 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. **ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఆషాఢ మాసం ప్రత్యేక ఆఫర్స్ ఈ నెల 24-07-2025 తో ముగుస్తాయి.** ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోటో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 80080 01686

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అర్జున అవార్డీ జ్యోతిసురేఖకు సన్మానం

జ్యోతిసురేఖను సత్కరిస్తున్న సీవీఎన్ భాస్కర్‌రావు, ఎంవీ తిలక్, చిత్రంలో ప్రియాంక, సురేంద్ర

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆర్చరీలో అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి గర్వంగా నిలిచిన అర్జున అవార్డీ వెన్నం జ్యోతి సురేఖను రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ విజయవాడ జోన్ జీఎం (ఫీల్డ్) సీవీఎన్ భాస్కర్‌రావు, విజయవాడ రీజియన్ హెడ్ ఎంవీ తిలక్ శుక్రవారం తాడేపల్లిలోని ఆమె నివాసంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-4లో మూడు విభాగాల్లో తలపడిన ఆమె రెండు రజత, ఒక కాంస్య పతకం సాధించడంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా సీవీఎన్ భాస్కర్‌రావు మాట్లాడుతూ జ్యోతి సురేఖ అద్భుత విజయాలు దేశ కీర్తిని అంతర్జాతీయంగా పెంచుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో సురేఖ తండ్రి సురేంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రియాంక పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నీతిఆయోగ్ కృషి

అరవింద్ విర్మానీని సత్కరిస్తున్న ఛాంబర్ సభ్యులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఆర్థిక వ్యవస్థలో ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్ కృషి చేస్తోందని.. నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ అరవింద్ విర్మానీ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్యాలయంలో అధ్యక్షుడు గద్దం బాల వెంకట రవికుమార్ అధ్యక్షతన ఛాంబర్ సభ్యులు, వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో చదువుకున్న యువతలో వివిధ రంగాలకు అవసరమైన నైపుణ్యం కొరవడిన విషయం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యం పెంచుకొని మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకుంటేనే పురోగతి ఉంటుందని చెప్పారు. అందరూ ఏఐ గురించి గొప్పగా చెబుతున్నారని, దానికంటే ముందు మౌలిక సౌకర్యాలు కల్పించుకోవడం, నైపుణ్యాలు పెంపు ఎంతో అవసరమని అన్నారు. జీఎస్టీకి ముందు, తరువాత ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యులు ఆయన వద్ద ప్రస్తావించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన చెప్పారు. నీతి ఆయోగ్ ఏర్పాటు, విధి విధానాలు, లక్ష్యాలను వివరించారు. అనంతరం విర్మానీని ఛాంబర్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఛాంబర్ ఉపాధ్యక్షులు వీవీకే నరసింహారావు, దర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్, కోశాధికారి తమ్మన శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఈమని దామోదర్, బాలకిషన్ లోయ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు చర్యలు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఆర్వో లక్ష్మీనరసింహం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,792 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 295 కేంద్రాల్లో 1200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. వాటిని మరో సారి పరిశీలించిన అనంతరం హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని కోరారు. నగరంలోని కలెక్టరేట్‌లో పూర్తి సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు. ఎడపాటి రామయ్య (తెదేపా), డి. వి.కృష్ణ (సీపీఎం), కాకాని తరుణ్ (భాజపా), పి.డేనియల్ (బీఎస్పీ), జి.సురేష్ (కాంగ్రెస్), వై.ఆంజనేయరెడ్డి (వైకాపా), కలెక్టరేట్ ఎన్నికల విభాగ డిప్యూటీ తహసీల్దార్ ఎ.ఎస్.ఆర్.గోపాలరెడ్డి పాల్గొన్నారు.

వైకాపా నాయకులను తరిమేందుకు ప్రజలు సిద్ధం

ఎంపీ కేశినేని శివనాథ్

భవానీపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ శివనాథ్

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమాన్ని వైకాపా ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. భవానీపురం 41వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని తెలిపారు. వైకాపా నాయకులు ఇంటింటికీ వస్తే తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్ కేవలం విలేకరుల సమావేశాలకు మాత్రమే పరిమితం అయ్యారని పేర్కొన్నారు. ఆ సమావేశాల్లో పోలీసులను రౌడీలుగా చిత్రీకరించి మాట్లాడటం జగన్ వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసరావు, నాయకులు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్, గన్నె ప్రసాద్, ఖాదర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 109, 117, 128 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ పావన్‌కుమార్, సీఐ నాగమురళి ఇతర అధికారులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: గవర్నర్‌పేటలో ఈ నెల 16న జరిగిన జంట హత్యల కేసులో నిందితుడు జమ్ము కిషోర్ (42)ను గవర్నర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఆ వివరాలను ఏసీపీ పావన్‌కుమార్, సీఐ నాగమురళి వెల్లడించారు. విజయనగరానికి చెందిన వెంకటరావు, విజయవాడకు చెందిన రాజు, వించిపేటకు చెందిన రౌడీషీటర్ జమ్ము కిషోర్ కేటరింగ్ మేస్త్రీ రాము వద్ద పనులు చేసేవారు. మేస్త్రీ తన వద్ద పనిచేసే వారి కోసం డీటీరావు లైనులో గది అద్దెకు తీసుకున్నారు. ఆ ఇద్దరితో పాటు కిషోర్ కూడా భార్యతో గొడవ పడి ఆ గదిలో ఉండేవాడు. ముగ్గురి మధ్య గదిలో చోటు, డబ్బుల విషయమై గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో కిషోర్‌ను గది నుంచి పంపేయాలని రాజు, వెంకటరావు నిర్ణయించుకున్నారు. ఆ విషయం తెలిసిన కిషోర్ వారితో గొడవ పడేవాడు. ఎలాగైనా వారిని అడ్డు తొలగించుకోవాలని కత్తి తీసుకొచ్చి గదిలో దాచి ఉంచాడు. 16వ తేదీ మధ్యాహ్నం అతను వచ్చే సరికి గదిలో రాజు, వెంకటరావులతో పాటు నాగరాజు, బాషా కూడా ఉండటంతో గొడవ పెరిగింది. తాను పడుకునేందుకు చోటులేదంటూ కత్తి తీసుకుని పొడవడంతో వారిదద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తరువాత రైలులో సికింద్రాబాద్ పారిపోగా.. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని అరెస్టు చేశారు.

మృతదేహాల అప్పగింత.. వెంకటరావు తల్లిదండ్రులు బుధవారం రాత్రే విజయవాడ రాగా... ఆ తరువాత రోజు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించారు. విజయవాడకు చెందిన రాజు వివరాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. గురువారం రాజు సోదరుడు అప్పలనాయుడు తన సోదరుడి మృతదేహాన్ని గుర్తించారు. రాజుకి పదేళ్ల కిందట వివాహం జరగ్గా... భార్య నుంచి విడిగా ఉంటున్నాడు. రాజుకు నలుగురు సోదరులు, నలుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. శుక్రవారం వారంతా మార్చురీ వద్దకు వచ్చి కన్నీరుమున్నీరుగా విలపించారు. రాము మేస్త్రీ రూ.20 వేలు ఇవ్వాలని తమ సోదరుడు చెప్పాడని, అది కూడా హత్యకు కారణం కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం అనంతరం శుక్రవారం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. నిందితుడిని సకాలంలో అరెస్టు చేసిన సౌత్ ఏసీపీ పావన్‌కుమార్, సీఐ నాగమురళి, సిబ్బందిని సీపీ రాజశేఖరబాబు అభినందించారు.

APS RTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

విజయవాడ జోన్ నందలి జోనల్ నాన్-ఆపరేషన్ యూనిట్లలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన **D.E.O./Typist** లను ఏర్పాటు చేయుటకు అనుభవం, ఆసక్తి గల సంస్థలు/కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు **తేది.21-07-2025 నుండి తేది.28-07-2025 వరకు** ఉదయం 10.30 గం.ల నుండి సా॥4.00 గం.ల వరకు **అన్ని ఆఫీసు పనిదినములలో** డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడలో పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు **తేది.29-07-2025 మ॥02.00 లోగా** డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు **మ.03.00 గం॥లకు** టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :**https://www.apsrtc.ap.gov.in** లో **Tenders** ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు **APSRTC** కి పూర్తి అధికారము కలదు.

నెం.E1/797(02)/2025/Dy.CPM/VJA, తేది :18-07-2025 Dy.CPM/VJA Zone

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens,Visakhapatnam- 530020

FORM No. 4

[[See Regulation-15(1)(b)]]

NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMEND FROM TIME TO TIME.

Case No. SA 638/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Smt. Kamineni Seemanthini

VS

HDFC Bank Limited & others

To,

1. (R3) Bavineni Sai Deepika, D/o Rama Mohana Rao, residing at D.No. 2-187, Vanthena Down, Penamaluru, Vijayawada-521139
2. (R5) Puri Prakash Swayam, S/o Chinana Balraj, D. No. 1-103, Veldanda Village, Kalwakurthi Nagar, Kurnool-509360

PAPER PUBLICATION

An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal. Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book from in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on 14.08.2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.

THE RESPONDENT SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON 14.08.2025.

Given under my hand and the seal of this Tribunal on this date: 14.07.2025

Sd/- **By order of Tribunal**

Signature of the Officer Authorized Person.

ప్రకటన

మా క్లయింటు AMAR NEST LLP తరుపున సంజాయిషీ పొంది, తెలియజేయునది ఏమనగా! యీ దిగువ తెలిపిన అయిటం నెం.1 & 2 దాఖలా ఆస్తులను మా క్లయింటు, THE ROMAN CATHOLIC DIOCESE OF HYDERABAD DECCAN SOCIETY, Vijayawada వారి నుండి క్రయము పొందుటకు ఖరారుపడి కొంత సొమ్ము బయానాగా చెల్లించి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు.

సదరు విక్రయదారుకు ఐటం నెం.1 & 2 ఆస్తులను THE CONGREGATION OF THE SISTERS OF ST.ANNA OF PROVIDENCE వారు ది. 14-07-2021వ తేదీ దస్తావేజు నెం. 4303/2021 & 4293/2021రుగా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు రిజిష్టరు కాబడిన రెండు వేరు వేరు దఖలు దస్తావేజుల ద్వారా దఖలుపర్చి షెడ్యూలు ఆస్తిని వారికి స్వాధీనపర్చియున్నారనియు మరియు దఖలు పొందిన వారు ఈ ఆస్తికి వారి పేరున పట్టాదారు పాసు పుస్తకము పొందియున్నారు. సదరు తేదీ నుండి ఐటం నెం. 1 & 2 దాఖలా షెడ్యూలు ఆస్తులు THE ROMAN CATHOLIC DIOCESE OF HYDERABAD DECCAN SOCIETY, Vijayawada వారి స్వాధీన హక్కుభుక్తములలో వుండియున్నవనియూ, మరియు సదరు విక్రయదారు సొసైటీ వారు ఐటం నెం.1 & 2 దాఖలా షెడ్యూల్ ఆస్తులను విక్రయించుటకు సొసైటీ వారి అవసరమైన యావత్తు తీర్మానములను పాస్ చేసి అనుమతి పొందియున్నారని, షెడ్యూలు ఆస్తులపై ఎటువంటి కోర్టు తగాదాలు గాని, జప్తులు గాని లేవని తెలిపి త్వరలో మా పేరున సక్రమమైన రిజిష్టరు విక్రయ దస్తావేజును వ్రాయించి, షెడ్యూలు ఆస్తులను మా క్లయింటుకు స్వాధీనం చేయబోవుచున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ హక్కులు, క్లయిములు, ఈజ్‌మెంట్ హక్కులుగాని వున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 14 దినములలోపు వ్రాతపూర్వకముగా రిజిష్టరు పోస్టు ద్వారా తెలియజేయగలరు. లేనిచో తదుపరి వచ్చు క్లయిములు గాని, అభ్యంతరములు గాని చట్టరీత్యా చెల్లనేరవు మరియు మా క్లయింటును బైండు చేయజాలవు.

Schedule: Item No:1: An extent of Ac. 1.79 cents, in R.S.No. 581/2D, Sub Divided as R.S.No. 581/2D4 of Gollapudi Village, Vijayawada Rural Mandal, within the sub registry of Ibrahimpatnam, NTR District being **bounded by: East:** Land of Item No.2, **South:** Land in R.S.No.581/4, **West:** Property of Others, **North:** Land of CONGREGATION OF THE SISTERS & Others

Item No:2: An extent of Ac. 2.18 cents, in R.S.No. 589/1 of Gollapudi Village, Vijayawada Rural Mandal, within the sub registry of Ibrahimpatnam, NTR District being **bounded by: East:** Road, **South:** Land in Maddineni Ramakrishnan & Others, **West:** Land of Item No.1, **North:** Road.

ఇట్లు **D.P. రామకృష్ణ, B.రామారావు, D.పృథ్వీ,** న్యాయవాదులు

డోరు నెం. 59-5-2, ఐటీఐ బస్‌స్టాప్ లైన్, అశోక్‌నగర్

విజయవాడ-10, సెల్: 98490 82858

విజయవాడ, తేది: 18-07-2025

బదిలీ అయినా రిలీవ్ చేయలేదని మనస్తాపం

ఆత్మహత్య లేఖ రాసి అదృశ్యమైన ఇరిగేషన్ ఏఈఈ

ఎమ్మెల్యే కొలికపూడి, ఉన్నతాధికారుల వల్లేనని ప్రస్తావన

కిషోర్ (పాత చిత్రం)

ఈనాడు - అమరావతి: 'నా చావుకు జలవనరుల శాఖ ఈఈ గంగయ్య, డీఈఈ ఉమాశంకర్, ఈఎన్‌సీ బి.శ్యామ్‌ప్రసాద్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావులే కారణమని' తిరువూరులో జలవనరుల శాఖ ఉద్యోగి కిశోర్ ఆత్మహత్య లేఖ రాసి అదృశ్యం కావటం శుక్రవారం కలకలం రేపింది. తాను బదిలీ అయినా రిలీవ్ చేయకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు లేఖలో పేర్కొనడం చర్చనీయాంశమైంది. ఇప్పటి వరకు ఏఈఈ ఆచూకీ దొరకలేదు.

'నాకు జలవనరుల శాఖ సాధారణ బదిలీల్లో ఎన్ఎస్‌సీ ఓ అండ్ ఎం గౌరవరం సెక్షన్‌కు బదిలీ అయింది. ఈఈ, డీఈఈ, ఈఎన్‌సీ... ఎమ్మెల్యే కొలికపూడితో కలిసి బదిలీ ఆపేలా రాజకీయం చేశారు. మా మామయ్య పార్టీ నాయకుడని జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాతయ్య.. ఈఎన్‌సీకి చెప్పినా ఫలితం లేకపోయింది. ఒక దళిత ఉద్యోగిగా నాకు జరిగిన అన్యాయం ఇంకెవరికీ జరగకుండా చర్యలు తీసుకోవాలి. సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, మంత్రి పీఏ బొట్టు శ్రీనివాసరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని' లేఖలో రాశారు.

☛ ఆత్మహత్య లేఖ రాసి జలవనరుల శాఖ ఉద్యోగుల ఇరిగేషన్ ఉద్యోగుల వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. లేఖపై రక్తపు మరకలను పోలిన ఎర్రటి మరకలు ఉండడంతో కిశోర్ అదృశ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. గత నెలలో బదిలీ కావడంతో స్థానికంగా అద్దెకు ఉండే ఇల్లు ఖాళీ చేశారు. శుక్రవారం ఉదయం ఏఈఈ కిశోర్‌ను ఆయన మామయ్య తన కారులో దించి వెళ్లారు. మధ్యాహ్నం 2.45 గంటలకు తన కార్యాలయం నుంచి నడుచుకుంటూ బయటకు వెళ్లారు. లేఖను చూసి అప్రమత్తమైన జలవనరుల శాఖ అధికారులు తిరువూరు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. కిశోర్ ఫోన్ నెంబరు లొకేషన్ చూడగా. . ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజార వద్ద మధ్యాహ్నం 3.15 గంటలకు చివరిసారిగా ట్రేస్ అయింది. ఆ తర్వాత ఫోన్ స్విచాఫ్ చేశారు. ఆత్మహత్య లేఖలో కిశోర్ పేర్కొన్న పేర్లను అతని మామయ్య ఆనందరావు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు.

ధర వరలు

వంకాయలు-22/25, టమాట-32, బెండ-20, పచ్చిమిర్చి-74, కాకర-32, బీర-24/20, క్యాబేజి-22, క్యారెట్-30/42, దొండ-26, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-25, గోరు చిక్కుళ్లు-28, దోస-15, సొర-8/10, పొట్ల-20/25, అరటి కాయ-8/7, చామదుంప-30, అల్లం-60, మునగ-7/6, బీట్‌రూట్-30, కీరదోస-48, బీన్స్-86, క్యాప్సికమ్-86, నిమ్మ (డజను)-18/24, (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **-ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

In as is where is condition, 2022 Model Maruti DZire VXI. Car, Reg.No: AP 39 RF 4678. Sundaram Finance Ltd, Vijayawada. ✆ 94409 09725 / 0866-2471171.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: ✆ 81422 92071.

FINANCIAL SERVICES

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలు లోపు ఫైనాన్స్ చేయబడును (సిబిల్ చూడబడదు). JK అసోసియేట్స్, ✆ 96665 47338.

PERSONAL CLASSIFIEDS

LOST

I, Kishore Paidi, have lost my Passport Bearing Number M4552389 on or around (24-09-2024) in the Vicinity of Vijayawada. If found, kindly Contact; 91183 45679 Reward will be given.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమెండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో 2& 3& 4BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

GANNAVARAM

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, NHకి దగ్గర్లో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, సూపర్ మార్కెట్, జిమ్, బేబీ డేకేర్, RO వాటర్ మొ॥ సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి రెడీగా కలవు. బ్యాంక్ లోన్ Upto 90%, No GST. ✆ 91000 83333.

41 లక్షలకే.. HCL, IT పార్క్‌కి అతి దగ్గర్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో 2 BHK ఫ్లాట్స్ RO వాటర్‌తో మరియు అన్ని సౌకర్యాలతో & బ్యాంక్‌లోన్ Upto 90%తో కలవు. No GST. ✆ 88856 81199.

GENERAL

Newly 3 B/R Flat 1786 S.Ft, North Face, Sree Chaitris Land Mark, UDS 79.6 Sq.yards, Full Furnished. Beside Siddhartha Engg. College Flyover, Kanuru. ✆ 99497 45000.

ప్రీమియం సరికొత్త లగ్జరీ 3BHK 1953 sft ఫార్ష్యూన్ హోమ్ ల్యాండ్, ట్రెండ్‌సెట్ మీడోస్, మధురానగర్. ✆ 9866623879

HOUSE FOR SALE

GANNAVARAM

పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్‌కి అతి దగ్గర్లో Elite బృందావన్, గేటెడ్ కమ్యూనిటీ నందు 165 చ.గ.లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ పూర్తి డెవలప్‌మెంట్స్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 91000 71111.

విజయవాడ ఎయిర్‌పోర్ట్, HCL, మేధా IT పార్క్, NHకి దగ్గర్లో Elite Vistas గేటెడ్ కమ్యూనిటీ నందు 444 చ॥గ॥లో 5 BHK Triplex Villa మరియు 267 చ॥గ॥ల్లో 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫ్రీ క్లబ్ మెంబర్‌షిప్‌తో, బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 85599.

SATYANARAYANAPURAM

HOUSE FOR SALE

విజయవాడ, సత్యనారాయణపురం, అబ్బూరి వారి స్ట్రీట్, బాంబే స్టూడియో ప్రక్కన 286 Sq.yds (35.10 రోడ్ ఫేసింగ్ X 73.4 లోతు) G+2 బిల్డింగ్ అమ్మకానికి కలదు. వెరి అర్జెంట్

7702404159

9390360679

GENERAL

నున్నలో SBI సెంటర్‌కి దగ్గర, న్యూ ఇండివిడ్యువల్ హౌసెస్ 143 చ॥గ॥, 124 చ॥గ॥, 72 చ॥గ॥, 84 చ॥గ॥లలో హౌసెస్ కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. బిల్డర్. ✆ 93474 47565.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా, కురిచేడు (మం)లో NSP మేజర్ కాల్వకు అనుకొని 45 ఎకరాల మంచి సాగుబడి కల్గిన వ్యవసాయ భూమి మొత్తం పైపు లైనులతో సహా అమ్మబడును. వివరాలకు Ph: 78425 99975.

మెగా అవకాడో ★ ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★ 5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

2 Acres South Face కమర్షియల్‌గా ఉపయోగపడు పొలము 95 వెడల్పు, 900 అడుగుల లోతు, 33 Feet డొంకరోడ్డు ఫేసింగ్‌తో, ఈడ్పుగల్లు ఊళ్లో అమ్మకం. ✆ 95334 30709.

PLOT FOR SALE

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

బందర్‌రోడ్‌కి అతి చేరువలో హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లిలో ప్లాట్స్ కలవు. ✆ 99633 28823.

రూ.5 లక్షలపై రూ.2 లక్షలు - 38 లక్షలపై రూ.12 లక్షలు సం॥పు ఆదాయం 5వ సం॥ నుంచి 50 ఏళ్ల వరకు ★ వినుకొండలో అవకాడో ఫాం ల్యాండ్ కొనుగోలు ద్వారా సంప్ర: 93900 60136.

TO LET

TOLET

కొణతనపాడు గ్రామంలో ఒక ఎకరం స్థలంలో బందరు రోడ్డు అతి దగ్గర పార్కింగ్ కోసం చుట్టూ ఫెన్సింగ్ తో ఫైనాన్స్ కంపెనీలకు, హెవీ వాహనాలకు మరియు వాహనాల కోసం అద్దెకు ఇవ్వబడును. టాయిలెట్ సౌకర్యం కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి.

8309327118

COMMERCIAL

ప్రసాదంపాడు (విజయవాడ) మెయిన్ రోడ్డు NH బస్ స్టాప్‌కి 15 మీటర్స్ అతి దగ్గరలో 2 అంతస్తుల బిల్డింగ్ Each ఫ్లోర్ 1000 S.Ft. ఆఫీసులకు, బ్యాంకులకు, షాప్/ బిజినెస్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 81425 66555.

పటమట దానయ్య గారి బజారులో 1000 S.Ft. Double Bedroom Flat అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 99891 89622.

JOBS

Wanted Experienced Godown Incharge & Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram. ✆ 9704071271

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 80881 48667.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

అనుభవం గల లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, జీతం: 15000/- వరకు, అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ (M/F) కావలెను. జీతం: 20,000/- వరకు. విజయవాడ. 99631 31354.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఆఫీస్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్ , టెలీకాలర్స్, సైట్ సూపర్ వైజర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆ 81214 84630.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో విజయవాడలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

ACCOUNTING

హాస్పిటాలిటీ రంగంలో Tally Accounts, MS Excel, GST లో కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉన్న అకౌంటెంట్ కావలి. తాడేపల్లి, విజయవాడ. ✆ 9704552999

Book your 5 lines Classified Colour Rs.1200/- 3Ads Package Rs.3250/-

5 lines Classified B/W Rs.1025/- 3Ads Package Rs.2575/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

PH: 98496 97616

ఎటుచూసినా ఇంతే..

ఔను నిజమే.. పీఎన్‌బీఎస్ ప్రాంగణమే!

ఎక్కడైనా రహదారులపై గుంతలు ఉంటే ఆర్టీసీ బస్సులు నడపడం కష్టమని డ్రైవర్లు చెబుతారు. అయితే రోజూ వందల సంఖ్యలో బస్సులు, వేల మంది ప్రయాణికుల రాకపోకలతో రద్దీగా ఉండే పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో దారులన్నీ బీటలు వారి కనిపిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరుతోంది. ఆవరణలో నడవాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు ఎక్కే చోట, దిగే చోట అంతా బీటలు వారి దారి కుంగిపోయి ఉంది.

-ఈనాడు అమరావతి

వర్షం.. హర్షం

చెరువులా మైలవరం బైపాస్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా అంతటా వర్షం కురిసింది. తిరువూరు, జగ్గయ్యపేట నియోజకవర్గాలు, విజయవాడలో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంది. గురువారం మధ్యాహ్నం నుంచి శుక్రవారం ఉదయం వరకు నమోదైన వివరాలు ఇలా.. గంపలగూడెం 44.2, విజయవాడ గ్రామీణ 39.4, విజయవాడ ఉత్తరం 34.6, విజయవాడ తూర్పు 34.4, విజయవాడ సెంట్రల్, పశ్చిమ 34.2, పెనుగంచిప్రోలు 32.2, విస్సన్నపేట 31, జగ్గయ్యపేట 29.8, ఎ.కొండూరు 26.4, తిరువూరు, చందర్లపాడు 26.2, వత్సవాయి 12.2, జి.కొండూరు 9.2, ఇబ్రహీంపట్నం 9, కంచికచర్ల 7.6, రెడ్డిగూడెం 5.8, నందిగామ 5.6, వీరులపాడు 4.2, మైలవరంలో 2.4 మిల్లీమీటర్ల మేర వర్షం పడింది. జిల్లాలో మొత్తం 448.8 మి.మీ. వర్షం పడగా.. సగటు వర్షపాతం 22.44 మి.మీ.గా ఉంది.

స్థాయి మరిచి.. సమస్యలు విడిచి

జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్, సభ్యుల డుమ్మా

వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న సీఈవో కన్నమనాయుడు.. వైకాపా సభ్యులు రాకపోవడంతో ఖాళీగా కుర్చీలు

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జడ్పీ ఛైర్‌పర్సన్ అనుమతి మేరకు శుక్రవారం జడ్పీలో నిర్వహించిన స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్‌తో పాటు ఆయా స్థాయీ సంఘాల సభ్యులు గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. ఉమ్మడి జిల్లా పరిధిలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొనేందుకు కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు చెందిన అధికారులు ఉదయాన్నే జడ్పీ సమావేశ మందిరానికి చేరుకున్నారు. ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన నిర్వహించాల్సిన ప్లానింగ్, ఆర్థికం(1వ స్థాయి), గ్రామీణాభివృద్ధి(2వ స్థాయి), విద్యా, వైద్య సదుపాయాలు (4వ స్థాయి), పనులు(7వ స్థాయి), వైస్‌ఛైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి అధ్యక్షతన చేపట్టాల్సిన వ్యవసాయం(3వ స్థాయి), ఉంగుటూరు జడ్పీటీసీ సభ్యురాలు దుట్టా సీతారామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించాల్సిన స్త్రీ సంక్షేమం, రక్షణ(5వ స్థాయి), వైస్ ఛైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు అధ్యక్షత నిర్వహించాల్సిన సాంఘిక సంక్షేమం(6వ స్థాయి) సమావేశాలకు అధ్యక్షులతో పాటు సభ్యులు హాజరవ్వకపోవడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు జడ్పీ సీఈవో కన్నమనాయుడు ప్రకటించారు. 6వ స్థాయీ సంఘ సభ్యుడిగా ఉన్న తెదేపాకు చెందిన జడ్పీటీసీ సభ్యులు అర్జా వెంకటనగేష్ ఒక్కరే సమావేశానికి హాజరుకావడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలు పణంగా పెట్టి రాజకీయాలా?

వైకాపా పాలకపక్షంగా ఉన్న జడ్పీలో కేవలం ఇద్దరే తెదేపా సభ్యులు ఉన్నారు. జిల్లాలోని ప్రజల సమస్యలు, ఇతర ఇబ్బందుల గురించి స్థాయీ సంఘ సమావేశాల్లో విస్తృతంగా చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉంది. ప్రస్తుతం రైతులు సాగునీరు, ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి. వీటన్నింటిని సమీక్షించే బాధ్యతతో ఛైర్‌పర్సన్ ఇష్టానుసారం స్థాయీ సంఘ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇటీవల గుడివాడలో నిర్వహించిన వైకాపా సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లే సందర్భంలో తనపై దాడి చేశారని ఆరోపిస్తూ స్థాయీ సంఘ సమావేశాలకు ఛైర్‌పర్సన్‌తో సభ్యులు మొహం చాటేశారు. కేవలం తమ రాజకీయాల కోసం స్థాయీ సంఘ సమావేశాలను వాడుకోవడంపై పలువురు అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యయప్రయాసలకోర్చి వచ్చిన తమ విలువైన సమయాన్ని వృథా చేయడం ఎందుకంటూ వారు చర్చించుకున్నారు. మొత్తం మీద ప్రజా సమస్యలను చర్చించాల్సిన విషయంలో ఛైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులు వ్యవహరించిన తీరు వేలెత్తి చూపించేలా చేసింది.

నిధుల ప్రసాదం.. సేవల ప్రాభవం

ఈనాడు, అమరావతి

★ రూ.100 కోట్లు ఇస్తే అపురూపమే.. ★ ప్రసాద్ పథకం అమలుకు అడుగులు

'దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు.. "ప్రసాద్" పథకం కింద నిధులు రప్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్రాన్ని కోరుతున్నారు. ఆ నిధులతో ఏఏ సౌకర్యాలు కల్పించనున్నారనే రూట్‌మ్యాప్ సిద్ధం చేశారు. ప్రసాద్ నిధులు త్వరలో దుర్గగుడికి రానున్నట్లు సమాచారం. ఇటీవల దుర్గగుడి అభివృద్ధిపై సమీక్షలోనూ చర్చించారు. ఎంపీ కేశినేని చిన్ని కూడా ఇప్పటికే.. కేంద్రానికి పలుమార్లు 'ప్రసాద్' నిధుల కోసం నివేదించారు.'



ఏటా కోటిన్నరకు పైగా భక్తులు.. దుర్గగుడికి సాధారణ రోజుల్లో నిత్యం 30 వేలు, శుక్ర, శని, ఆదివారాల్లో 50 వేల మందిపైగా భక్తులు వస్తున్నారు. దసరా 10 రోజుల్లో కనీసం పది లక్షల మంది, భవానీ దీక్షలకు మరో 5 లక్షల మంది వస్తారు. ఏటా కోటిన్నర మందిపైగా భక్తులు దుర్గగుడిని సందర్శిస్తున్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో మాదిరిగా.. వైష్ణోదేవి, తిరుపతి, కేదార్‌నాథ్, శబరిమల సహా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ఉన్న ఉత్తమ విధానాలను దుర్గగుడిలో అమలు చేసేలా పీపీటీని సిద్ధం చేసి కేంద్రానికి ప్రాథమికంగా నివేదించారు. ఆధ్యాత్మిక, ఆర్థిక, పర్యావరణ, సాంకేతికత.. అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని.. ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు నివేదించారు.

అంతటా ఆధునిక విధానం..

మురుగన్ స్ఫూర్తితో: పళని మురుగన్ ఆలయ పరిసరాల్లో వృద్ధులు, దివ్యాంగుల కోసం ఉన్న ఎకోఫ్రెండ్లీ ట్రాన్స్‌పోర్ట్, వైష్ణోదేవి ఆలయంలోని రియల్ టైం మోనిటరింగ్ చేతి బాండ్‌లు, క్యూలైన్ల నిర్వహణ, నగదు రహిత లావాదేవీలు, దర్శనం స్లాట్ నోటిఫికేషన్లు, ఇంద్రకీలాద్రిపై నుంచి భక్తులు కృష్ణా నదిని వీక్షించేలా ప్రత్యేక హిల్ పాడ్స్, కేదార్‌నాథ్ ఆలయంలో మాదిరిగా.. పండగల వేళ తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నారు.

దుర్గమ్మ ప్రసాదం ఎక్కడికైనా: పళని ఆలయం మాదిరిగా.. దుర్గమ్మ ప్రసాదాన్ని ప్రపంచంలోని భక్తులకు ఎక్కడికి కావాలంటే అక్కడికి సరఫరా.. కృష్ణా నదిలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పరిచయం చేస్తూ.. ప్రత్యేకంగా ఫ్లోటింగ్ రెస్టారెంట్ ఏర్పాటు.

తిరుమల తీరుగా: ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్)తో 1500 ఏళ్ల ఆలయ చరిత్రను వీక్షించేలా ఏర్పాటు, ప్రత్యేక డ్రోన్ ఫొటోగ్రఫీ జోన్‌లు, తిరుపతి మాదిరిగా.. దర్శనాల బుకింగ్, విరాళాల సేకరణ, ప్రత్యక్ష క్యూలైన్ అప్‌డేట్‌లు, గైడెడ్ టూర్లు, ఇతర సమాచారం లైవ్‌లో ఎప్పటికప్పుడు అందించేలా ప్రత్యేక యాప్ రూపకల్పన, ప్రసాదాల తయారీలో పారదర్శకత పెంచేందుకు బ్లాక్‌చైన్ సాంకేతికత అమలును అందుబాటులోకి తేనున్నారు.

కేదార్‌నాథ్, శబరిమల తరహాలో: కృత్రిమ మేధ (ఏఐ)తో అనుసంధానించి జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ, వ్యర్థాల వర్గీకరణ, పురాతన నీటి నిర్వహణ వ్యవస్థల పునరుద్ధరణ, కేదార్‌నాథ్, శబరిమలలో అమలు చేస్తున్నట్లు.. గ్రీన్ ఎనర్జీ ఇంటిగ్రేషన్ విధానం అమలు.

పూరీ ఆలయంలో రీతిన: భక్తుల ఆరోగ్య భద్రతకు పూరీ జగన్నాథ్ ఆలయంలో మాదిరిగా ప్రత్యేక ఏర్పాట్లు. టెలీమెడిసిన్, మొబైల్ మెడికల్ యూనిట్లు, వేసవిలో డీహైడ్రేషన్ నుంచి భక్తులు బయటపడేలా.. సౌర నీటి ఏటీఎంలు, ఆక్సిజన్ పార్లర్ల ఏర్పాటు.

పాతవి ఏలండి... కొత్తవి ఏవండి..?!

చౌక దుకాణాల పునర్విభజనలో జాప్యం

ఈనాడు - అమరావతి: చౌక దుకాణాల పునర్విభజన ప్రక్రియ కొలిక్కి రావడం లేదు. ఈప్రక్రియ పూర్తి చేస్తే కొత్త దుకాణాల ఏర్పాటుతో పాటు.. శాశ్వత డీలర్లు కూడా అందుబాటులోకి వస్తారు. త్వరలో కొత్త కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో ప్రక్రియ వేగంగా పూర్తి చేయాల్సి ఉన్నా కదలడం లేదు. దీంతో దూరాభారం, రేషన్ సరఫరాలో జాప్యంతో కార్డుదారులకు ఇబ్బందులు తప్పేలా లేవు.

* **102 కొత్త దుకాణాలు...:** ఉమ్మడి జిల్లాలో 11,12,800 రేషన్ కార్డులు ఉన్నాయి. వైకాపా పాలనలో ప్రజా పంపిణీ వ్యవస్థను భ్రష్టుపట్టించారు. అధికార బలంతో చౌక దుకాణాల్లో బియ్యం దందా చేశారు. కూటమి సర్కారు ప్రజాపంపిణీ వ్యవస్థను చక్కదిద్దేందుకు చౌక దుకాణాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభించింది. 800 కార్డులు ఉన్న చౌక దుకాణాలను పునర్విభజించి కొత్త దుకాణాలు పెట్టాలనేది ఆలోచన. ఈ లెక్కన 102 కొత్త దుకాణాలు రానున్నాయి.

422 మంది కొత్త డీలర్లు: వైకాపా హయాంలో డీలర్లు చేసిన అడ్డగోలు దందాలపై కూటమి సర్కారు చర్యలు తీసుకుంది. రెండు జిల్లాల్లో 129 మందిపై 6ఏ కేసులు పెట్టగా.. కొందరిని తొలగించారు. ఇంత జరిగినా ఇంకా వైకాపా నాయకుల అనుచరులు డీలర్లుగా ఉన్నారు. అక్రమాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల్లో 319 దుకాణాలకు డీలర్లు లేక వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేసి.. కొత్తగా మరో 103 మంది డీలర్లను నియమించాలి.

అంశం	ఎన్టీఆర్	కృష్ణా
రేషన్ కార్డులు	5,90,211	5,22,589
దుకాణాలు	957	1,059
కొత్తగా ఏర్పడేవి	78	24
తాత్కాలిక డీలర్లతో	82	237
ఈ ఏడాది 6ఎ కేసులు	66	63

ఆలస్యం ఎందుకు?: ఉమ్మడి కృష్ణాలో 1200పైగా కార్డులున్న దుకాణాలు 80 ఉంటాయి. కొత్త కార్డులు ఇస్తే మరింత మంది పెరుగుతారు. కార్డులు పెరిగే కొద్దీ దుకాణాలు చాలా దూరంగా ఉంటున్నాయి. ఎక్కువ కార్డులతో డీలర్లపై ఒత్తిడి.. రేషన్ ఇవ్వడం ఆలస్యం అవుతోంది. ఫలితంగా లబ్ధిదారులకు అవస్థలు తప్పవు. పునర్విభజన ప్రక్రియకు మండల, డివిజన్ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించినా పురోగతి లేదు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి ప్రక్రియ నిర్వహిస్తామనీ డీఎస్వోలు పాపారావు, మోహన్‌బాబు తెలిపారు.



అదరహో..

పటమట, న్యూస్‌టుడే: స్వర్ణ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ప్రముఖ డిజైనర్లు రూపొందించిన విభిన్న వస్త్రాలను మోడల్స్ ధరించి క్యాట్ వాక్ చేశారు. జేడీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీలో డిగ్రీ, డిప్లొమా చేస్తున్న విద్యార్థులు ఈ షోలో పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యాలకు అధిక ప్రాధాన్యం

ఇంద్రకీలాద్రి: భక్తుల రద్దీ దృష్ట్యా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధ్యాన్యం ఇవ్వాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ అధికారులకు సూచించారు. ఇంద్రకీలాద్రిపై శుక్రవారం అధికారుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ.. గత 15 రోజులుగా భక్తులు శుక్ర, శని, ఆదివారాల్లో 65 వేలకు పైగా అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారన్నారు. దసరాను దృష్టిలో ఉంచుకొని దుర్గాఘాట్, ఘాట్ రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, మంచినీటి సరఫరా మరుగుదొడ్లు, వికలాంగులు, వృద్ధులకు బ్యాట్రీ వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈఈ రంగారావు, ఏసీ రంగారావు, ఏఈవోలు చంద్రశేఖర్, రమేష్‌బాబు, వెంకటరెడ్డి, గంగాధర్, తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

క్వాంటం వ్యాలీతో మారనున్న రాష్ట్ర రూపురేఖలు

జాబ్‌మేళా ప్రారంబిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ తదితరులు.. హాజరైన అభ్యర్థులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటం వ్యాలీతో రాష్ట్రంతోపాటు దేశ ముఖచిత్రం మారబోతోందని, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. కేశినేని ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం మెగా ఉద్యోగమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు. విజయవాడ అంటేనే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌నకు మారుపేరని, ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. రూ.500లతో ఓ చిరుద్యోగిగా కెరీర్ ప్రారంభించి స్వయంకృషితో ఎంటర్‌ప్రెన్యూర్‌గా, రాజకీయనేతగా ఎదిగిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్‌గా ఎదిగిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ వైబ్రెంట్ విజయవాడలో ప్రతిభకు కొదవలేదని, అవకాశాలను అందిపుచ్చుకొని యువత కెరీర్ పరంగా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ వికాస ద్వారా ఉద్యోగమేళాలు నిర్వహిస్తున్నామని, నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో పెద్ద పెద్ద సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్ మాట్లాడారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి మధుభూషణ్‌రావు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి సలహా కమిటీ ఛైర్మన్ రఘురామరాజు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

197 మందికి కొలువులు..

ఈ జాబ్‌మేళాకు 1128 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 197 మంది ఎంపికయ్యారు. 466 మంది రెండో రౌండ్ ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు.

ఇరుకు దారి.. ఇక్కట్ల మారి!

ఈనాడు, అమరావతి

★ గడ్డర్లను పీకేసి మరీ విచ్చలవిడిగా రాకపోకలు
★ కేదారేశ్వరపేట మార్కెట్ తరలించాలని గగ్గోలు

'విజయవాడ నగరపాలిక ఆధ్వర్యంలో కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌ను నున్న తరలించేందుకు అధికారుల బృందం అధ్యయనం చేసింది. కానీ.. ఆ తర్వాత ఏ కదలికా లేదు. కలెక్టర్, నగరపాలికకు విద్యాసంస్థలు, కాలనీ సంఘాల నుంచి కొన్నాళ్లుగా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇరుకు సందుల్లోంచి భారీ లారీలు వచ్చేస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ.. రద్దీ వేళల్లో ట్రాఫిక్‌తో తల్లడిల్లుతున్నామని వాపోతున్నారు. ఇరుకైనచోట వందల మంది వ్యాపారులతో మార్కెట్ నిర్వహణ.. రహదారులనూ ఆక్రమించడంపై.. స్థానికులు ధ్వజమెత్తుతున్నారు.

పదేళ్లుగా కాలయాపనే... పదేళ్లుగా మార్కెట్‌ను తరలిస్తామని కాలయాపన చేస్తున్నారనీ, నున్నలో ప్రత్యామ్నాయ మార్కెట్‌ను 23 ఎకరాల్లో సిద్ధం చేసినా.. ఎందుకు తరలించడం లేదని ప్రశ్నిస్తున్నారు. జనావాసాల మధ్యలోని కేదారేశ్వరపేట మార్కెట్‌ను ఆనుకుని కేవలం 25 అడుగుల రహదారి ఉంది. ఈ దారిలోనే ఒకవైపు కళాశాలలు, విద్యాసంస్థలు, మరోవైపు ఆసుపత్రులు, ఆలయం, సచివాలయం ఉన్నాయి. దీంతో వేల వాహనాలు ఇటే తిరుగుతుంటాయి. ఇదేసమయంలో మార్కెట్ కోసం భారీ కంటైనర్లు, డీసీఎంలు వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

గతంలో రహదారిపై గడ్డర్లు వేసిన ప్రాంతం ఇదే..

నిత్యం వేల మంది విద్యార్థులు వచ్చి వెళ్లే ఈ ప్రాంతంలో ఇలా కంటైనర్లు, డీసీఎంలు, మినీ వ్యాన్లతో.. భయంగా ఉండాల్సి వస్తోందని ప్రభాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు విన్నవించారు.

గడ్డర్లను వేయడంతోనే అదుపు... జనవాసాల మధ్యలోని మార్కెట్‌కు వచ్చే భారీ వాహనాల నుంచి ప్రమాదాలను నివారించాలని స్థానికులు ఆందోళనలు చేపట్టారు. దీంతో ఆలయ సమీపంలో 25 అడుగుల రహదారిపై ఇనుప గడ్డర్లను నగరపాలిక ఆధ్వర్యంలో వేశారు. కానీ.. వైకాపా హయాంలో కొందరు గడ్డర్లను.. రాత్రికిరాత్రి కోసి పక్కన పడేశారు. అప్పటి వైకాపా ఎమ్మెల్యే.. గడ్డర్లను పీకేసిన వారికి వత్తాసు పలికారు. దీంతో అధికారులూ నిస్సహాయులయ్యారు. ప్రస్తుతం ప్రమాదాలు పెరిగిన వేళ.. మార్కెట్‌ను ఆనుకుని దేవాలయం ఎదురుగా, ప్రభాస్ కళాశాల పక్కనే ఉన్న దారులకు గడ్డర్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

అరాచకానికి కొమ్ము.. ఆధారాలన్నీ వమ్ము..!

డాక్టర్ శ్రీహరి హత్య కేసులో ముఖ్యాంశాల విస్మరణ ★ ప్రధానమైనవి చేజిక్కించుకోవడంలో పోలీసుల వైఫల్యం

ఈనాడు - అమరావతి,
ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం

వైకాపా హయాంలో సంచలనం సృష్టించిన డాక్టర్ కోట శ్రీహరి హత్య కేసులో అప్పట్లో పోలీసులు ఉద్దేశపూర్వకంగా విస్మరించిన అంశాలు ఇప్పుడు బయటకు వస్తున్నాయి. సీఐడీ ప్రాథమిక విచారణలో చాలా లోపాలు.. దర్యాప్తు సరిగా సాగలేదని తేలింది. అవనిగడ్డలో 2020 నవంబరు 27న అర్ధరాత్రి వైద్యుడు దారుణహత్యకు గురయ్యారు. ఇంట్లోని సీసీ కెమెరాల డీవీఆర్ కూడా గల్లంతైంది. ఈ ఘటనలో నాటి ప్రజాప్రతినిధి, అతని అనుచరులు ఉన్నారనే ఆరోపణలు గుప్పుమన్నాయి. దీంతో పోలీసులూ నేతలకు అనుకూలంగా దర్యాప్తు నీరుగార్చేలా వ్యవహరించారు. ఘటనాస్థలికి వచ్చిన నాటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు దొరకలేదనడం అనుమానాలకు తావిచ్చింది. ఫలితంగా దోషులు తప్పించుకోగా.. నాలుగేళ్లుగా కేసు మిస్టరీగానే మిగిలింది.

కావాలనే వదిలేశారా?: కూటమి ప్రభుత్వం కొలువుదీరాక అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.. ఈ కేసు పునర్విచారణకు తీవ్రంగా ప్రయత్నించారు. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసును సీఐడీకి అప్పగించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ బుద్ధప్రసాద్.. డాక్టర్ హత్యోదంతంపై మాట్లాడారు. రెండు నెలల కిందట సీఐడీ అధికారులతో కలసి ఆ విభాగాధిపతి రవిశంకర్ అయ్యన్నార్ అవనిగడ్డలో డాక్టర్ ఇంటికెళ్లి పరిశీలించారు. శ్రీహరి కుమారుడు డాక్టర్ ప్రవీణ్‌తో చర్చించారు. తర్వాత సీఐడీ అధికారులు పలుమార్లు అవనిగడ్డ వెళ్లి స్థానికులు, పోలీసులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఇటీవల ప్రాథమిక విచారణ పూర్తి చేసి నివేదిక రూపొందించారు. ✸ నాటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డీఎస్పీ మహబూబ్‌బాషా, సీఐ రవికుమార్‌లు దర్యాప్తు సరిగా చేయలేదనీ, పలు అంశాలను పరిగణించలేదని అభిప్రాయపడ్డారు. అవనిగడ్డ, సమీప ప్రాంతాల్లో నేరస్థుల కదలికలపై నిఘా పెట్టలేదు. వారి సీడీఆర్‌లను పూర్తిగా విశ్లేషించలేదని గుర్తించారు. ✸ హత్యకు ఆరు నెలల ముందే గుర్తుతెలియని వ్యక్తి వైద్యుడి ఇంట్లోకి ప్రవేశించి.. నగదు, బంగారం చోరీ చేశాడు. అతడి ఆనవాళ్లు సీసీ కెమెరాల్లో అస్పష్టంగా ఉన్నాయి. ఇంటి వెనక చెట్టెక్కి దాని మీదుగా ఇంట్లోకి చొరబడినా.. పోలీసులు పరిగణించలేదు. శ్రీహరి కుటుంబం ఆగంతకుడి ఆధారాలు ఇచ్చినా లెక్కలోకి తీసుకోలేదు. హత్య జరిగిన రోజూ నిందితుడు ఇలాగే చెట్టెక్కి ఇంట్లోకి ప్రవేశించాడు. రెండు ఘటనల్లో ఒకరే పాల్గొన్నట్లు ఉన్నా ఆ దిశగా దర్యాప్తు సాగలేదు.

డాక్టర్ శ్రీహరి

వైకాపా నేతలతో వ్యాపార వివాదాలు

✸ శ్రీహరికి వైకాపా నేతలతో వ్యాపార వివాదాలు ఉన్నాయి. వైకాపా నేతలపై శ్రీహరి కుమారుడు అనుమానాలు వ్యక్తం చేసినా.. ఆ దిశగా దర్యాప్తు సాగలేదు. నేతలనూ పోలీసులు పిలిచి విచారించిన పాపాన పోలేదు. ✸ నిత్యం ఆసుపత్రిలో ఉండే నర్సు.. హత్య జరిగిన రోజు లేదు. ఆమెను పోలీసులు ప్రశ్నించలేదు. హత్య గురించి తొలుత ఆసుపత్రి సిబ్బంది.. వైద్యుడి కుటుంబం, పోలీసులకు కాక నాటి ప్రజాప్రతినిధికి తెలిపారు. ఆయన అనుచరులతో ఘటనాస్థలికి వచ్చాకే.. పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఇప్పుడు ఆధారాలు కష్టమేనా?... ఘటన జరిగి.. నాలుగున్నరేళ్లు. దర్యాప్తులో తప్పటడుగులతో.. కీలక ఆధారాలు గల్లంతయ్యాయనీ, ఇప్పుడు నిందితుల ఆనవాళ్లు దొరికేది కష్టమేనని ప్రాథమిక నివేదికలో పొందుపరిచారు. ఆసుపత్రిలో ఏళ్లుగా పనిచేసిన నర్సు, ఆమె కుటుంబంపై సీఐడీ అధికారులు నిఘా పెట్టారు. ప్రాథమిక నివేదిక మేరకు.. సీఐడీకి అప్పగిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడే వీలుంది. తర్వాత కృష్ణా పోలీసుల నుంచి దస్త్రాలు స్వాధీనం చేసుకోనున్నారు.

భారీ వర్షాలు.. ఈదురుగాలుల హెచ్చరిక

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో 24 గంటల పాటు పని చేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రాణ, పశు నష్టం జరగకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడితే.. వెంటనే సాధారణ స్థితికి తెచ్చేందుకు అవసరమైన సామగ్రి ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. చెట్లు విరిగి రోడ్లపై పడితే తక్షణమే తొలగించాలని, నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బంది అందుబాటులో ఉండి, ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే తహసీల్దార్ కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

కాలువలకు 13,051 క్యూసెక్కులు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు శుక్రవారం 13,051 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 9,039, కృష్ణా పశ్చిమ 4,012 క్యూసెక్కులు సరఫరా చేశారు. కేఈ ప్రధాన కాలువ నుంచి రైవస్ కాలువకు 4,401, ఏలూరు కాలువకు 1,302, బందరు కాలువకు 1,893, కేఈబీ (దివిసీమ) కాలువకు 1,443 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఇబ్రహీంపట్నం గ్రామీణం 9773300487 గొల్లపూడి 8008574638

★దుగ్గిరాలపాడు గ్రామంలో నెలల తరబడి కాలువల్లో పూడిక తీయక పోవడంతో మురుగు పారక దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురించగా స్పందించిన కార్యదర్శి హరికృష్ణ సిబ్బందితో శరవేగంగా కాలువలు పూడిక తీయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.
-న్యూస్‌టుడే, జి.కొండూరు

★ స్థానిక పంచాయతీ పరిధిలోని గ్రంథాలయం వెనుక బీసీ కాలనీలోని డ్రెయినేజీలో పూడిక, తూడుకాడ పెరిగి మురుగు నీటి పారుదల సక్రమంగా జరగడంలేదని స్థానికులు తెలిపిన సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు స్పందించారు. శుక్రవారం సిబ్బందిని పంపి కాలువలో శుభ్రం చేయించారు.
-న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

స్పందనకు వందనం

రహదారికి మరమ్మతులు

వెల్లటూరు గ్రామంలో ఉన్నత పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారి చిన్నపాటి వాన పడినా బురదకయ్యగా మారి విద్యార్థుల రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడుతోందని తల్లిదండ్రులు ఆవేదన చెందిన న్యూస్‌టుడే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యపై 'చినుకు పడితే.. బురదే' అనే కథనం గత నెల 29వ తేదీన ప్రచురితమైంది. దీంతో స్పందించిన కార్యదర్శి మురళి విరిగిన ఇటుక ముక్కలతో రహదారి మెరక చేసి చదును చేయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే: విద్యుత్తు నూతన లైన్ల నిర్మాణం నేపథ్యంలో తోటమూల విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని తోటమూల రింగ్ సెంటరు నుంచి మధిర రోడ్డు వరకు శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, గోసవీడు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ కొమ్ము వాసు శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కళాకారుల సమస్యల పరిష్కారానికి వినతి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ప్రదర్శన బకాయిలు, పెన్షన్లు, గుర్తింపు కార్డులు సహా కళాకారుల సమస్యలు పరిష్కరించాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శ్రీరాంపురం గ్రామంలో మండల కళాకారుల సమావేశం సీనియర్ కళాకారుడు వి.వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం కళాకారులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో డి.ఏసుపాదం, ఎస్.వెంకటేశ్వర్లు, సిహెచ్.విక్టర్, ముత్తయ్య, భూషణం, సునీత డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈసీఈ విద్యార్థులకు కార్యశాల

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ 6వ సెమిస్టర్ విద్యార్థులకు శుక్రవారం హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ అండర్ ఏపీసీటీఈ సంకల్ప్ అంశంపై కార్యశాల నిర్వహించారు. హెచ్‌పీసీ విశిష్టత, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.అప్పారావు, విభాగాధిపతి మూర్తి, కోఆర్డినేటర్ అనిల్‌రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణలో చిత్తశుద్ధి అవసరం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించేందుకు చిత్తశుద్ధితో వ్యవహరిద్దామని మధ్యాహ్న భోజన పథక జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మలారాణి అన్నారు. కొండపల్లి పురపాలికలోని జిల్లా పరిషత్, ఎంపీపీ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని టీం సభ్యులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు రుచికరమైన, పోషక కరమైన భోజనం ఇవ్వాలన్న సంకల్పంతో సన్న బియ్యాన్ని అందిస్తుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల కూడా దృష్టి సారించి సక్రమంగా అన్ని అమలుచేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణ, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుసుకుని.. భారం దించుకుని

విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణతో రూ.2,06,18,200 రాబడి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, (గుంటుపల్లి), న్యూస్‌టుడే

విజయవాడ రూరల్ డివిజన్ పరిధిలో వినియోగదారులు విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణ పథకం ద్వారా రూ.2,06,18,200 చెల్లించి తాము వాడుకున్న అదనపు విద్యుత్తు లోడు భారాన్ని దించుకున్నారు. పరిమితికి మించి విద్యుత్తును వాడుతూ అపరాద రుసుములకు గురవుతున్న వారి కోసం ఆ శాఖ ఈ పథకాన్ని తీసుకొచ్చింది. మార్చి 1 నుంచి జూన్ 30 వరకు రాయితీ సౌకర్యం కల్పించింది. పట్టణ వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించగా గ్రామాల్లో అంతంత మాత్రం గానే ఉంది. మొత్తం మీద ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు వాడుతున్న విద్యుత్తుకు అనుగుణంగా అదనపు లోడుకు నగదు చెల్లించి క్రమబద్ధీకరించుకున్నారు. రూరల్ డివిజన్‌లోని చిల్లకల్లు, ఇబ్రహీంపట్నం, మైలవరం, నందిగామ సబ్ డివిజన్ పరిధిలో 10,138 మంది వినియోగదారులు 16696.2 కిలోవాట్ల అదనపు విద్యుత్తు వినియోగానికి రూ.2,06,18,200 చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

సబ్‌డివిజన్	కనెక్షన్లు	అదనపులోడు (కి.వా)	చెల్లించిన సొమ్ము(రూ.)
చిల్లకల్లు	2,364	4,291	52,86,600
ఇబ్రహీంపట్నం	3,686	5,767.74	71,32,500
మైలవరం	1,625	2,965.46	36,69,550
నందిగామ	2,463	3,672	45,29,550

పెరిగిన వినియోగానికి అనుగుణంగా

పదేళ్ల కిందట ఇళ్లల్లో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం అంతంత మాత్రంగానే ఉండేది. దానికి అనుగుణంగా అప్పట్లో విద్యుత్తు కనెక్షన్లు తీసుకునేవారికి 0.5 నుంచి 2.0 కిలో వాట్ సామర్థ్యం గల మీటర్లను మంజూరు చేసేవారు. కొన్నేళ్లుగా ఏసీలు, ఫ్రిజ్‌లు, టీవీ తదితర ఎలక్ట్రికల్ పరికరాల వినియోగం పెరుగుతూ వస్తోంది. ఎవరి ఇంట్లో ఎంత వినియోగం జరుగుతుందో విద్యుత్తుశాఖకు నిర్దిష్ట సమాచారం లేక సరైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయలేకపోతున్నారు. ఫలితంగా తరచూ లోవోల్టేజీ, హైవోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క అధికారుల తనిఖీ సమయాల్లో అదనపు లోడు వినియోగానికి అపరాద రుసుం చెల్లించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో దాన్ని క్రమబద్ధీకరించడంతో పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించాలన్న లక్ష్యంతో ఆ శాఖ 50 శాతం రాయితీ సౌకర్యం కల్పించింది. దీని ప్రకారం ఒక్క కిలోవాట్‌కు రూ.1250 చొప్పున వసూలు చేశారు. ప్రస్తుతం నగదు సమకూరడంతో అవసరమైన చోట్ల విద్యుత్తు నియంత్రికల ఏర్పాటు వేగవంతం కానుంది.

నాణ్యమైన విద్యుత్తుకు అవకాశం

అదనపులోడును క్రమబద్ధీకరించుకోవడం వల్ల వినియోగదారులకు అపరాధ రుసుముల భారం తప్పడంతోపాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు అవకాశం ఉంటుంది.
- వసంతరావు, డివిజనల్ ఇంజినీరు

క్షయ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: టీబీ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకే చికిత్స విధానంపై క్యాంపెయినింగ్‌ను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అన్నారు. టీబీ యూనిట్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో చికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో కన్నా టీబీపై ప్రజల్లో కొంత అవగాహన కలిగిందన్నారు. ప్రభుత్వం కూడా దాదాపు అన్ని పీహెచ్‌సీల పరిధిలో వ్యాధికి సంబంధించి మందులు అందుబాటులో ఉంచిందన్నారు. నిర్దేశిత కాలంలో కోర్స్‌ను వాడితే పూర్తిగా నయం అవుతుందని చెప్పారు. అనంతరం యూనిట్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

తెదేపా గ్రామ అధ్యక్షుడి ఎంపిక

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు జి.కొండూరు తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పజ్జూరు విజయ్‌ను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను తెదేపా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన విజయ్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పజ్జూరు రవికుమార్, ఉయ్యూరు వెంకటనరసింహారావు, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తడి.. పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో టి.కె.వి.రమణ, పక్కన అధికారులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సేకరణ విధానంపై ఎంపీడీవో టి.కె.వి.రమణ ఆరా తీశారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో గ్రామీణ సంపద స్థాపన ప్రణాళిక 2025-26 సంవత్సరానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో తడి, పొడిచెత్తను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ఉపాధిహామీ పథకం ఏపీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉద్యాన పంటలు మామిడి, జామ, దానిమ్మ, కొబ్బరి, మునగ, ఆయిల్ పామ్ తోటలు సాగుచేసే రైతులు లబ్ధిపొందాలని సూచించారు. వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ, ఎంఎస్ అధ్యక్షురాలు కె.శిరీష, సీసీలు మణి, సుందరమ్మ, రత్తాలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఎరువులను నల్లబజారులో విక్రయించి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆర్డీవో కావూరి చైతన్య దుకాణదారులను హెచ్చరించారు. శుక్రవారం జి.కొండూరులోని ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రోజు స్టాకు బోర్డు నిర్వహణ చేపట్టాలని, ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. రికార్డులు తనిఖీలు చేసి, నిల్వలు పర్యవేక్షించారు. అనంతరం స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి మెనూ అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఏవో సూరిబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఆర్డీవో చైతన్య

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: ప్రజలపై పెను భారం మోపేలా ఉన్న విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించొద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మరో విద్యుత్తు పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు, ప్రజలపై విద్యుత్తు భారాలు వేయొద్దంటూ రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. సమావేశంలో మండల కార్యదర్శి సుధాకర్, నాయకులు వెంకటరెడ్డి, సుబ్బారావు, రమేష్, ఇసాక్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రెడ్డిగూడెం పీహెచ్‌సీ డాక్టర్లు మణిబాబు, కె.కీర్తిలు సూచించారు. శుక్రవారం డ్రైడే -ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలో 12 గ్రామ సచివాలయ పరిధిలో పర్యటించారు. అన్నేరావుపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, డిప్యూటీ ఎంపీడీవో పి.ప్రభాకరరావు, కూనపరాజుపర్వ గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొని వర్కాలలో లీసు కోవర్లను జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

రామచంద్రాపురం (ఎ.కొండూరు), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా మండలంలోని గ్రామాల్లో శుక్రవారం సచివాలయం ఉద్యోగులు, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వలపై మందును పిచికారీ చేశారు. మలేరియా, డెంగీ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ఎ.కొండూరు: సచివాలయ ఉద్యోగుల ప్రదర్శన

వీవోలకు ఒకరోజు శిక్షణ

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల నెల వారీ ప్రణాళికలపై ఎస్‌హెచ్‌జీ వీవోలకు అవగాహన ఉండాలని జిల్లా డీపీఎం అమ్మిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఎస్‌హెచ్‌జీ వీవో, జీపీలకు మండల స్థాయి ప్రణాళికలపై అవగాహన కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోన్ క్రెడిట్ చేయడం పై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం శోభన్‌బాబు, 27 గ్రామ సంఘాల అధ్యక్షులు, వీవోలు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాలపై ఆరా

మైలవరం, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం రైతు సంఘం నాయకులు సందర్శించి, ఎరువుల విక్రయాలపై ఆరా తీశారు. యూరియా కావాలంటే కాంప్లెక్స్ ఎరువులు కొనాలంటూ వ్యాపారులు పెడుతుండడం సరికాదని నాయకులు వ్యాపారులను ప్రశ్నించారు...తాము అలా చేయడం లేదని వ్యాపారులు బదులిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పీవీ ఆంజనేయులు, రావుల సుబ్బారావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతల మార్గం..అవస్థలే నిత్యం

కట్లుబడిపాలెం కవులూరు గ్రామాల మధ్యలో ఆర్అండ్‌బీ రహదారి గుంతలతో చెరువును తలపిస్తోందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వానకే గుంతల నిండా నీరు చేరి ప్రయాణానికి నానా తంటాలు పడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. ఆయా గ్రామాల మధ్య ఉన్న ఓ కంపెనీలోకి నిత్యం తిరిగే భారీ వాహనాల కారణంగా రహదారి దుస్థితికి చేరిందని వాపోతున్నారు. రహదారి మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు కంపెనీ యాజమాన్యాన్ని కోరినా ప్రయోజనం లేకుండా పోయిందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రహదారి అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

పట్టించుకోండి.. పరిశుభ్రంగా ఉంచండి

ఎన్టీటీపీఎస్ ఎ కాలనీ క్రీడా మైదానం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అధ్వానంగా మారింది. కొన్ని సందర్భాల్లో ఇది బురదమయంగా మారి మరికొన్ని సార్లు ప్లాస్టిక్ వ్యర్థాలు, మరో సందర్భంలో పశువుల వ్యర్థాలతో నిండిపోతున్నాయి. దీని వల్ల క్రీడాకారులు, వాకింగ్ కోసం వచ్చే విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత నెల చివర్లో ఈ మైదానం పర్యవేక్షణ చేసే ఈడీ ఉద్యోగ విరమణ చేయడంతో మైదానం బాధ్యతలు మరొకరు చూస్తున్నారు. అప్పటినుంచి నిర్వహణ అగమ్యగోచరంగా తయారైంది. ఇకనైనా ఎన్టీటీపీఎస్ యాజమాన్యం దీనిని పట్టించుకుని శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. - ఇబ్రహీంపట్నం,న్యూస్‌టుడే

ముంచెత్తిన వాన..

ఎండలతో అల్లాడుతున్న జనాలకు ఉపశమనం కలిగేలా.. వర్షపు జల్లుల కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అన్నదాతల ఆశ తీరేలా శుక్రవారం మైలవరాన్ని వర్షం ముంచెత్తింది. దాదాపు గంటసేపు ఏకధాటిగా కుమ్మరిస్తూ పడిన వానతో రహదారులన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారి నుంచి అంతర్గత మార్గాల వరకు మోకాలి లోతున నీరు నిలిచిపోయాయి. ఈ ఏడాదికే భారీ వర్షమని భావిస్తుండగా, చెరువులకూ నీరు చేరుతుందని కర్షకులు ఆశపడుతున్నారు. -న్యూస్‌టుడే, మైలవరం

పడుతూ..లేస్తూ ప్రయాణాలు

కందులపాడు గ్రామ శివారు చేగిరెడ్డిపాడు సమీపంలో ఆర్అండ్‌బీ రహదారి మోకాలి లోతు గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఈ మార్గం నుంచే మైలవరం నియోజకవర్గ ప్రజలు నిత్యం విజయవాడ చేరుకుంటారు. మోకాలి లోతు గుంతలు ఉండడంతో ద్విచక్ర వాహనదారులు పడుతూ లేస్తూ తంటాలు పడుతున్నారు. మరోవైపు తరచు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి అభివృద్ధి పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, జి.కొండూరు

దాతల సేవలు ఆదర్శనీయం

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: గత ఐదేళ్ల విధ్వంస పాలనను కూటమి ప్రభుత్వం వికాసం దిశగా నడిపిస్తోందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. గుంటుపల్లిలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన చెరుకూరి సుబ్బారావు కుటుంబ సభ్యులు రూ.18లక్షలతో సమకూర్చిన మహాప్రస్థానం వ్యాను, నదీతీరంలో చెరుకూరి రాయుడు కుటుంబ సభ్యులు రూ.18 లక్షలతో నిర్మించిన మహాప్రస్థానం భవనాన్ని, మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ నిధులైన రూ.6.5 లక్షలతో గ్రామ పంచాయతీ కొనుగోలు చేసిన ట్రాక్టరును ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన ఇద్దరికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1.05 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతలు తమకున్న సంపదలో గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించే సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు ముందుకు రావాలని సూచించారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకూరి వెంకట తిరుమలరావు, సర్పంచి కవిత, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు పెదర్ల రవి, మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖర్, పార్టీ నాయకులు నర్రా వాసు, సూరి బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గుంటుపల్లి ఖాజీ పేటలో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

విస్సన్నపేట : చంద్రుపట్ల తండాలో కరపత్రాలు అందజేస్తున్న తెదేపా నాయకులు

తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని తిరువూరు, విస్సన్నపేట, గంపలగూడెం మండలాల్లో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి అందించిన సంక్షేమ, అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. గంపలగూడెం మండలం చింతలనర్వ, చెన్నవరంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. చింతలనర్వ బడిలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి..పిల్లలతో కలిసి అన్నం తిన్నారు. తిరువూరు పట్టణం 8వ వార్డులో, మండలంలోని పెద్దవరంలో తెదేపా నాయకులు ఇంటింటా పంపిణీ చేశారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వెతలు ప్రభుత్వం పట్టించుకోవాలని సీఐటీయూ వర్కర్స్ యూనియన్ మేస్త్రీ వాసు అన్నారు. కొండపల్లి చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద ఆరో రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో కార్మికులు జీవిస్తున్నారని..కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. మహేష్, శ్రీను, అప్పలరాజు, డి.రాజు, శివరామకృష్ణ, నోజు, తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'మాపై నిర్లక్ష్యం తగదు'

సీఐటీయూ నాయకులు, పుర ఇంజినీరింగ్ కార్మికుల నినాదాలు

వంటావార్పుతో ఆందోళన

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలో పురపాలిక ఇంజినీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. వీరితో పాటు పురపాలిక పారిశుద్ధ్య కార్మికులు కూడా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు, ఇంజినీరింగ్ కార్మికుల ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ ఆవేదనను వ్యక్తపరిచారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఎప్పటి నుంచో కోరుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వాపోయారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఎ.రవి, బి.శ్రీనివాసరావు, ఎస్.వీరభద్రం పాల్గొన్నారు.

వీధి కుక్క దాడిలో 12 మందికి గాయాలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పలు వీధుల్లో ఓ కుక్క 12 మందిని గాయపరిచింది. కుక్కకాటుకు గురైనవారంతా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి యాంటీ రేబీస్ టీకా వేయించుకున్నారు. కుక్క స్వైరవిహారంతో శుక్రవారం ఉదయం పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మూకుమ్మడిగా ఆ శునకాన్ని గ్రామ వెలుపలకు తరిమేసినట్లు తెలిసింది. విస్సన్నపేటలో కుక్కల బెడద తొలగించాలని ప్రజలు పంచాయతీ అధికారులను కోరారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గొల్లమందల(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని గొల్లమందల గ్రామ శివారులో సుమారు 40 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై కృష్ణ శుక్రవారం తెలిపారు. నాలుగు రోజులుగా సదరు వ్యక్తి గొల్లమందలలో మతిస్థిమితం లేకుండా తిరుగుతూ వేరే భాషలో మాట్లాడుతూ కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారన్నారు. మృతుడు ఒడిశా లేదా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు చెప్పారు. మృతుడి ఆచూకీ తెలిస్తే తమకు సమాచారమివ్వాలని కోరారు. మృతదేహాన్ని తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి పంచాయతీ సిబ్బందితో అంత్యక్రియలు చేసే ఏర్పాట్లు చేస్తామన్నారు.

డివిజనల్ పంచాయతీ కార్యాలయ ఉద్యోగిని అదృశ్యం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విజయవాడ బీసెంట్ రోడ్డులోని డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో పని చేసే గజ్జల లక్ష్మి (40) గురువారం నుంచి కనిపించడం లేదంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వెలగలేరు గ్రామానికి చెందిన లక్ష్మి గతంలో ముత్యాలంపాడులో సచివాలయ కార్యదర్శిగా చేశారు. 4 నెలల కిందట డిప్యూటేషన్‌పై బీసెంట్ రోడ్డులోని డివిజనల్ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. ఈ నెల 17న ఇంటి నుంచి కార్యాలయానికి వెళ్లారు. ఆమెను తీసుకువచ్చేందుకు సాయంత్రం 5 గంటల సమయంలో కుమారుడు కార్యాలయం వద్దకు వెళ్లగా కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త సుబ్బారావు ఫిర్యాదు చేశారు.

పొలానికి అడ్డం తిరిగారని ఇంటి నుంచి..

మైలవరం: దీర్ఘకాలంగా సాగుచేస్తున్న భూమి తమదంటూ బంధువులు అడ్డం తిరగడంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన ఉదంతంపై కేసు నమోదైనట్లు ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. తోలుకోడుకు చెందిన చల్లా ఆదియ్య, కోటేశ్వరరావు(65) అన్నదమ్ములు. కోటేశ్వరరావు ప్రస్తుతం కుటుంబంతో వెల్వడంలో నివసిస్తుండగా, గతంలో ఆదియ్యకు తోలుకోడులో ప్రభుత్వం ద్వారా వచ్చిన అసైన్డ్ భూమిని సోదరుని అనుమతితో చాలా కాలంగా సాగుచేస్తున్నాడు. తాజాగా తోలుకోడులో భూముల రీసర్వేలో భాగంగా బుధవారం నిర్వహించిన గ్రామసభకు వచ్చిన ఆదియ్య కుమారుడు కొండలరావు, ఇతర వారసులు రెవెన్యూ రికార్డుల్లో తమ తండ్రి ఆదియ్య పేరే ఉందని, అది తమ భూమేనని చెప్పారు. అధికారులు కూడా రికార్డుల్లో పేరు ఉన్నట్లు ధ్రువీకరించారు. దాంతో గతంలోనే అన్న వద్ద నుంచి కొన్న భూమికి అడ్డు పడుతున్నారన్న ఆవేదనతో తన తండ్రి శుక్రవారం మధ్యాహ్నం బైకుపై ఇళ్లు వదిలి వెళ్లాడని కోటేశ్వరరావు కుమారుడు పుల్లారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మల్లేల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని మల్లేలకు చెందిన గుంజి మారేశ్వరరావు (37) విద్యుత్తు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..గురువారం రాత్రి వర్షం కురుస్తున్న సమయంలో ఇంటి వద్ద ఉన్న మోటారు తీగ తగిలి విద్యుత్తు ప్రసరణ జరగడంతో మారేశ్వరరావు మృతి చెందాడు. అతడి భార్య సుగుణ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఉచిత వైద్య సేవలు మీ సొంతం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, గుంటుపల్లి, న్యూస్‌టుడే

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం)లో భాగంగా 14 అంకెల ప్రత్యేక సంఖ్యతో కూడిన ఆయుష్మాన్ హెల్త్ ఖాతా(ఏబీఏ) గుర్తింపు కార్డులను ప్రజలకు ప్రభుత్వం అందిస్తోంది. ఇందు కోసం వివరాలను అభా యాప్‌లో ఆరోగ్య సిబ్బంది నమోదు చేస్తున్నారు. తద్వారా ప్రజలు తమ ఆరోగ్య సంబంధిత సమాచారం డిజిటల్ రూపంలో నిల్వ ఉంటుంది. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామీణ మండలం పరిధిలోని గ్రామస్థుల వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు.

గ్రామాల్లో ఇంటింటి సర్వేలు

ఏబీఏ కార్డుల కోసం ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో తిరిగి ఇంటింటి సర్వే చేస్తున్నారు. వ్యక్తిగత వివరాలతోపాటు గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలున్నాయా, ఎక్కడైనా వైద్యం చేయించుకున్నారా, ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉంది, రక్తపోటు, మధుమేహం వ్యాధులు ఉన్నాయా తదితర వివరాలు సేకరించి యాప్‌లో పొందుపరుస్తున్నారు. ఆన్‌లైన్ చేసిన తర్వాత వచ్చే ప్రత్యేక సంఖ్యను వారికి అందిస్తున్నారు. ఈ సంఖ్యతో మీ సేవా కేంద్రాల ద్వారా కార్డులు పొందవచ్చునని, ఇకపై చికిత్సకు సదరు కార్డును తీసుకెళ్లాలని అవగాహన కల్పిస్తున్నారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 14,336 ఇళ్లలో 13,455 గృహాలకు సర్వే పూర్తి చేశారు. 33,059 జనాభాకు 25,431 మంది వివరాలు యాప్‌లో పొందుపరిచారు. మిగిలిన వారిలో 5,495 మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు సర్వే గణాంకాలు తెలుపుతున్నాయి.

యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న వైద్యసిబ్బంది

ఎక్కడైనా వినియోగించుకోవచ్చు

పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటికే ఏబీఏ యాప్ ద్వారా 97 శాతం మంది వివరాలు నమోదు చేశాం. కార్డులను మీ సేవా కేంద్రాలు, సచివాలయాల ద్వారా పొందుతున్నారు. కార్డు లేకున్నప్పటికీ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారు ఏదైనా వైద్య సేవలు పొందాలంటే ఆరోగ్యశ్రీ కౌంటరు వద్ద ఉండే ఆరోగ్య మిత్రకు తెలిపితే చాలు వైద్య సేవలు ఉచితంగా అందుతాయి. - నారాయణరావు, సీహెచ్‌వో, ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

సకాలంలో అందించేందుకు కార్యాచరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : రైతులకు అవసరమైన ఎరువులను గ్రామీణ స్థాయిలో ఉండే సహకార సంఘాల ద్వారా సకాలంలో అందించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సకాలంలో ఎరువుల సరఫరాయే లక్ష్యంగా కేడీసీసీబీ పని చేస్తుందన్నారు. రైతులకు ఎరువుల ధరలు, నాణ్యత విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సహకార సంఘాలను బాధ్యులను చేస్తూ వారికి, సిబ్బందికి ఇప్పటికే గరికపాటి కృష్ణ విజ్ఞాన కేంద్రంలో శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించామన్నారు. ప్రతి సంఘంలో ఎరువుల నిల్వ ఉండేలా తగిన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశించడంతో పాటు వాటిపై నిరంతర సమీక్ష జరుపుతున్నామన్నారు.

పెద్దవరంలో కలెక్టరు పర్యటన నేడు

నందిగామ గ్రామీణం: పెద్దవరంలో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ హాజరవుతున్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం విజయవాడ డీఎల్‌పీవో కేవీ రమణ గ్రామాన్ని సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడి, పొడి చెత్త నిర్వహణ పనులను తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శి జనార్దన్ కుమార్‌కు పలు సూచనలు చేశారు.

20న ఉచిత వైద్య శిబిరం

నందిగామ, న్యూస్‌టుడే : విజయవాడలోని భగవాన్ శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 20న చందర్లపాడు మండలం కోనాయపాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ యు.వాసుదేవరావు శుక్రవారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? జగ్గయ్యపేట యాదవ్ బజార్ డ్రెయిన్లలోని మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. - **స్థానికులు** ✔ సమస్య పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం. - **వెంకట కృష్ణారావు, కమిషనర్**

✦ జగ్గయ్యపేట మండలంలోని అన్నవరంలో డ్రెయిన్లలో పూడిక తీయడం లేదని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి శారదకు తెలిపారు. ఆమె స్పందించి పంచాయతీ కార్మికులతో పూడిక తీయించారు. ✦ బలుసుపాడులోని వీధి దీపాలు సరిగా వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌కు తెలిపారు. ఆయన స్పందించి సిబ్బందితో దీపాలను ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

✦ జుజ్జూరు పాత బీసీ కాలనీలోని కాలువల్లో మురుగు పారక దుర్వాసన వస్తుందని స్థానికుడు టి.వీరబాబు గ్రామ కార్యదర్శి మీర్జావలి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు. ✦ నరసింహారావుపాలెంలోని ముస్లిం బజారులో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కార్యదర్శి సునీల్ కుమార్‌కు తెలిపారు. ఆయన స్పందించి దీపాలకు మరమ్మతులు చేయించారు. ✦ వెల్లంకి మెయిన్ రోడ్డులోని దీపాలు వెలగడం లేదని స్థానికులు కార్యదర్శి కోటేశ్వరరావుకు తెలిపారు. స్పందించిన ఆయన సిబ్బందితో కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. ✦ జయంతి బీసీ కాలనీలో పంచాయతీ కుళాయి నుంచి నీరు రావడం లేదని స్థానికురాలు బాలకృష్ణ కార్యదర్శి ఐవీ రామారావుకు తెలిపారు. స్పందించిన ఆయన కుళాయికి మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, వీరులపాడు

దారంతా గుంతలు.. వాహనదారుల హడల్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

ఏళ్ల తరబడి కనీస మరమ్మతులు నోచుకోక భారీ గోతులతో అధ్వానంగా మారిన పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్డు పేరు చెబితేనే వాహనదారులు హడలిపోతున్నారు. చినుకు పడితే చాలు గుంతల్లోకి నీరు చేరి ఏ గొయ్యి ఎంత లోతు ఉందో అర్థం కాక వాహనాలు పల్టీలు కొడుతున్నాయి. గ్రామంలో సుమారు ఒకటిన్నర కి.మీ మేర విస్తరించి ఉన్న రహదారిలో సగం గుంతలతో నిండింది. బైపాస్ కావడంతో భారీ వాహనాలు ఈ మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు ఇలా మారడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షం కురిస్తే దారంతా నీటితో, లేకుంటే దుమ్ముతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలోనే రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇక్కడికి వచ్చే సుమారు 500 మంది విద్యార్థులు అసౌకర్యానికి లోనవుతున్నారు. సైకిళ్లపై వచ్చే వారు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

మరమ్మతులు చేయాలని కోరడంతో..

రహదారిపై తారు లేచిపోయి కంకర, మట్టి పైకి తేలడంతో వర్షం కురిస్తే రోడ్డంతా బురదగా మారుతోంది. ఇరువైపులా డ్రెయిన్లు లేకపోవడంతో మురుగంతా రహదారిపైనే పారుతోంది. దీన్ని విస్తరించాలని కొన్నేళ్ల క్రితమే ప్రతిపాదనలు చేసినా నిధులు మంజూరు కాకపోవడంతో సాకారం కాలేదు. ఈ నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీకి ఇదే రోడ్డుకు వచ్చిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దీని దుస్థితి చూసి స్పందించారు. కనీసం మరమ్మతులైన చేపట్టాలని ప్రజలు కోరడంతో వెంటనే స్థానిక నాయకుల సహకారంతో నాలుగు టిప్పర్ల వెట్‌మిక్స్‌ను తెప్పించి గుంతల్లో వేయించారు. పెనుగంచిప్రోలుకు కీలకమైన ఈ రహదారిని విస్తరించి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. దాన్ని త్వరగా నెరవేర్చాలని పలువురు కోరుతున్నారు.

అధ్వానంగా పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్డు

సామాజిక బాధ్యత.. పల్లెలకు సాంత్వన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామాల్లో కంపెనీల కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) నిధులతో పలు సౌకర్యాలు సమకూరుతున్నాయి. ప్రజలకు శుద్ధ జలం పంపిణీ, కల్యాణ మండపాల నిర్మాణం, ప్రభుత్వ బడులకు పరికరాలు అందజేసి తమ సామాజిక బాధ్యతను చాటుతున్నాయి. ఆయా నిధులను సద్వినియోగం చేసుకుంటే పల్లెసీమలకు మరిన్ని మౌలిక వసతులు వస్తాయి.

సౌకర్యాల కల్పన

పెద్దవరం గ్రామం వద్ద క్రిభ్‌కో బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రెండు యూనిట్లు ఏర్పాటు చేసింది. ఇందులో వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. ఈ కంపెనీ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా గ్రామాల్లో సౌకర్యాలను కల్పించారు. పెద్దవరంలో రూ.కోటి వ్యయంతో కల్యాణ మండపం నిర్మించారు. గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి రూ.5 లక్షలతో శుద్ధజల కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడ గ్రామస్థులంతా ఆ నీటినే పట్టుకొని తీసుకెళ్తున్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అయిదు బీరువాలు, ప్రధానోపాధ్యాయుని కుర్చీ, బల్ల తదితర పరికరాలను రూ.80 వేలతో అందజేశారు. శివారు గ్రామం చెన్నకేశవపాలెంలో కల్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. ఇది పూర్తి కావొస్తోంది. ఇక్కడ మంచినీటి కేంద్రం నెలకొల్పారు. కొత్త బెల్లంకొండ వారి పాలెం, కోనాయపాలెం, కంచ్రపాడు గ్రామాల్లోనూ ఆయా కేంద్రాలను నిర్మించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆ గ్రామాల్లో రూ.కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేయించారు.

సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన శుద్ధజల కేంద్రం

అభివృద్ధి పనులకు వినియోగిస్తాం

క్రిభ్‌కో కంపెనీ సీఎస్ఆర్ నిధులతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించింది. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు ఏర్పడతాయి. పల్లెల ఆ నిధులు దోహదపడుతున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా ఇచ్చే సొమ్ములను పంచాయతీలో అభివృద్ధి పనులకు వినియోగిస్తాం. - **టీబీఎన్ జనార్దన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, పెద్దవరం**

స్మృతి వనానికి భూమి కేటాయింపుపై హర్షం

నందిగామ, న్యూస్‌టుడే : రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి 6.8 ఎకరాల భూమి కేటాయించడంపై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు, సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు సౌమ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు క్షీరాభిషేకం చేశారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శ్రీరాములు, చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న విప్ సౌమ్య, నాయకులు

నందిగామ: స్థానిక వాసవీ మార్కెట్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు, మహంకాళి కోటేశ్వరరావు, సముద్రాల సురేష్‌బాబు, చల్లా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల : కంచికచర్ల వాసవీ యువసేన, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు, విప్ తంగిరాల సౌమ్యలకు ధన్యవాదాలు తెలిపారు. రామ్మోహనరావు, ప్రసాద్, జయ నరసింహారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో ఆర్డీవో కె. బాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. 'ఎరువుల దందా..ఆపే దమ్ముందా' శీర్షిక 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. దుకాణాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. ఆ మేరకు గోడౌన్లలో ఎరువుల నిల్వలు ఉన్నాయో లేదో చూశారు. ఎరువుల ధరలను దుకాణాల వద్ద బోర్డుల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. నల్లబజారులో ఎక్కువ ధరలకు యూరియా, ఇతర ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏడీఏ శ్రీనివాస్, తహసీల్దారు సూరిశెట్టి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గోడౌన్‌లో పరిశీలిస్తున్న ఆర్డీవో బాలకృష్ణ, పక్కన తహసీల్దారు సురేష్ బాబు

ఇరువర్గాల రాజీతో కేసుల పరిష్కారం

నందిగామ, న్యూస్‌టుడే : స్థానిక కోర్టులోని మధ్యవర్తిత్వ సెంటర్‌లో శుక్రవారం పలు కేసుల్లో ఇరువర్గాల కక్షిదారులకు మీడియేషన్ ట్రైనర్లు అద్దంకి మణిబాబు, షేక్ అబ్దుల్ కలాం ఆజాద్, కోయ దివ్య అవగాహన కల్పించారు. ఇరువర్గాలను పిలిపించి వారి సమస్యలను తెలుసుకుని కేసులను రాజీకి ప్రయత్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరువర్గాల రాజీతో కేసుల పరిష్కారం వల్ల సమయం, నగదు ఆదా అవుతాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు.

కక్షిదారులతో న్యాయవాదులు

వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకంలో జరుగుతున్న మరమ్మతు పనులను ఎన్ఎస్పీ డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, నీటి సంఘం అధ్యక్షులు శుక్రవారం పరిశీలించారు. వైకాపా ప్రభుత్వంలో నాలుగేళ్ల పాటు మూతపడ్డ ఎత్తిపోతలను 15 రోజులుగా నీటి సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఈ సందర్భంగా నందిగామ ఎన్ఎస్పీ డీసీ ఛైర్మన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నీటి సంఘాల ఆధ్వర్యంలో రూ.20 లక్షలతో ఒక విద్యుత్తు మోటారుకు మరమ్మతు పూర్తి చేశామన్నారు. విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తే దీని ద్వారా నందిగామ, చందర్లపాడు మండలాలకు కంచల, ఏటూరు మేజరు కాలువలకు సాగు నీరు విడుదల చేస్తామన్నారు. జగ్గయ్యపేట ఐడీసీ ఏఈ ప్రభాకర్ మాట్లాడుతూ ఎత్తిపోతలలో నాలుగు మోటార్ల మరమ్మతులకు తాజాగా రూ.15 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. చందర్లపాడు నీటి సంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీనివాసరావు, తెదేపా నాయకుడు ఉమ్మనేని విక్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రికకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా లక్ష్యంతో చదవాలని ఎస్సై అభిమన్యు నాయక్ సూచించారు. స్థానిక అక్షర కళాశాలలో శుక్రవారం సైబర్ మోసాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల సలహాలు, వారి అనుభవం జీవితానికి మార్గదర్శనం చేస్తాయని, విద్య ద్వారా మహిళలకు గుర్తింపు వస్తుందన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. కళాశాల ఛైర్మన్ శ్రీరామ్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎస్సై అభిమన్యు నాయక్

‘ఛైర్మన్ పదవి ఎస్సీ మహిళకే ఇవ్వాలి’

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి ఎస్సీ మహిళకే ఇవ్వాలని అంబేడ్కర్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు కరిసే మధు శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.శామ్యూల్ జవహర్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం గతంలో జగ్గయ్యపేట మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవిని ఎస్సీ మహిళకు కేటాయించిందని, కానీ శుక్రవారం రాత్రి కొఠారు సత్యనారాయణ ప్రసాద్‌కు కేటాయిస్తూ ప్రకటన విడుదల చేసిందన్నారు. దీనిపై జోక్యం చేసుకొని జగ్గయ్యపేట మార్కెట్ యార్డు పదవిని ఎస్సీ మహిళకు కేటాయించి, న్యాయం చేయాలని కోరారు.

విద్యుత్తు తీగలు..ప్రమాదాలకు నెలవులు

అంబారుపేట డీవీఆర్ కాలనీలోని విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. పేదలు నివసించే ఇళ్ల పైకప్పును కరెంటు తీగలు తాకుతున్నాయి. దీంతో భయంతో నివసిస్తున్నామని బాధితులు కీసర రవి, ఎన్.నాగేశ్వరరావు ఆవేదన చెందారు. గృహాలకు తాకిన తీగలతో భయాందోళనకు గురవుతున్నామని లైన్‌మెన్‌లకు చెప్పినా స్పందన లేదన్నారు. స్తంభాలను ఇంటికి కొంచెం దూరంగా మారిస్తే ప్రమాదం ఉండదన్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ దిబ్బయ్య మాట్లాడుతూ బాధితులు స్తంభాలను పక్కకు మార్చడానికి షిఫ్టింగ్ ఛార్జీలు మీ సేవలో చెల్లించాలని తెలిపారు. ఆ ప్రక్రియ పూర్తి అయితే స్తంభాలను మారుస్తామన్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

రూ.లక్షల వ్యయం..నిరుపయోగం

వైకాపా పాలనలో రూ.లక్షలు వెచ్చించి ఆర్‌ఎస్‌కేల్లో ఏర్పాటు చేసిన కియోస్కులు నిరుపయోగంగా మారాయి. రైతులే నేరుగా వినియోగించుకొని ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసుకునేలా వాటిని ఏర్పాటు చేశారు. కానీ వాటిని వినియోగించడానికి ఆర్‌ఎస్‌కే సిబ్బంది, రైతులు ఆసక్తి చూపక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఒక్కో కియోస్క్ యంత్రం సుమారు రూ.లక్ష విలువ ఉంటుందని అప్పట్లో అధికారులు తెలిపారు. ఈ యంత్రాలు రాష్ట్ర వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో ఉన్నాయి. ఉపయోగించని కియోస్క్ స్థానంలో అవసరమైన కంప్యూటర్లు, ట్యాబ్‌లు అందిస్తే రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు, సిబ్బంది చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు**

ఇంటింటా జలం..ఇంకెన్నాళ్లు?

మండల పరిధి మాగల్లులో ఇంటింటా నీటి కుళాయి ఏర్పాటు పనులు అసంపూర్తిగా మిగిలాయి. రూ.75 లక్షలు జల్‌జీవన్ మిషన్ నిధులతో తాగునీటి పైపులైన్లను విస్తరించారు. డీఎంఎఫ్ నిధులు రూ.25 లక్షలతో 60 వేల లీటర్ల మంచినీటి ట్యాంకు నిర్మించారు. మునేటి నుంచి ట్యాంకుకు పైపులైన్ కూడా వేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన పనులను పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మాగల్లు (నందిగామ గ్రామీణం)

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు

అల్లుకున్న ప్రమాదం..

మండల పరిధిలోని జగన్నాథపురం సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ విద్యుత్తు స్తంభానికి తీగ జాతి మొక్క ఎగబాకింది. వర్షాకాలం కావడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి దానిని తొలగించాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, జగన్నాథపురం(వీరులపాడు)

చిల్లకల్లులో పంచాయతీ కార్మికుల ఆందోళన

వేతనాలు ఇవ్వకపోవడంతో అవస్థలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : చిల్లకల్లులో పని చేస్తున్న తమకు ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో అవస్థలు పడుతున్నామని పంచాయతీ కార్మికులు వాపోయారు. ఈ మేరకు వారు చేస్తున్న సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. దీనికి అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకుడు యం.సోమేశ్వరరావు, నాయకులు గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

డ్రెయిన్లు శుభ్రం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : మండల పరిధి గుమ్మడిదుర్రులోని పలు ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉన్న డ్రెయిన్లను పంచాయతీ అధికారులు శుక్రవారం శుభ్రం చేయించారు. 'మురుగు పారేదెన్నడు?' శీర్షికన ఈ నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఉప ఎంపీడీవో సుబ్బారావు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో గ్రామంలో పలుచోట్ల పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

పట్టణ సమాఖ్యకు తాఖీదులు పంపిన ఈఎస్ఐ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) నిర్వహణ బాధ్యతలను చూసే అధీకృత పట్టణ సమాఖ్య(టీఎల్ఎఫ్)కు ఈఎస్ఐ తాజాగా రూ.37 లక్షలు చెల్లించాలంటూ లేఖ పంపింది. దీనిపై పదిహేను రోజులుగా మల్లగుల్లాలు పడుతున్న సమాఖ్య కమిటీ ప్రతినిధులకు అధికారుల ద్వారా అసలు విషయం తెలిసి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. 2018-2019 ఆర్థిక ఏడాదిలో పురపాలక సంఘాల్లోని దినసరి పారిశుద్ధ్య కార్మికుల నిర్వహణను రాష్ట్ర వ్యాప్తంగా అప్పుడు మెప్మాకు అప్పగించి వీరి ద్వారానే వారికి వేతనాలు ఇప్పించారు. సుమారు పది నెలల పాటు సాగిన ఈ ప్రక్రియ అనంతరం దాన్ని ప్రభుత్వం వేరే ఏజెన్సీలకు అప్పగించింది. ప్రతి నెలా సుమారు రూ.12 లక్షల వరకు జరిగిన ఈ బట్వాడా తాలూకా కార్మికుల వేతనాల్లో నుంచి పీఎఫ్, ఈఎస్ఐ కిస్తీలను మినహాయించుకొని వాటిని ఆయా సంస్థలకు చెల్లించాల్సి ఉంది. దానిలో చోటు చేసుకున్న సాంకేతిక లోపంతో ఈఎస్ఐకి జమ కావాల్సిన మొత్తంలో తేడా రావడంతో రికార్డుల్లో ఆ బకాయి కొనసాగుతూ దాంతో పాటు అపరాధ రుసుములను కూడా కలిపి ఈఎస్ఐ వారు ఈ లేఖను పంపినట్లు పట్టణ సమాఖ్య వారు గుర్తించారు. కార్యాలయంలోని కంప్యూటర్‌లో పరిశీలించి గతంలో ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుంటామని, ఉన్నతాధికారులకు తెలియజేస్తామని విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చిన టీఎల్ఎఫ్ ప్రతినిధులతో కమిషనర్ కృష్ణారావు తెలిపారు. దీనిపై పూర్తి సమాచారం వచ్చిన తర్వాత మెప్మా పీడీకి, ఈఎస్ఐ అధికారులకు లేఖ ద్వారా తెలియజేస్తామని టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు నజీమూన్ అన్నారు.

వీధి కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : మండలంలోని శివాపురంలో వీధి కుక్క దాడి చేయడంతో ఏడాదిన్నర బాలుడు చేతనసాయి తీవ్రంగా గాయపడ్డాడు. శుక్రవారం ఉదయం ఆడుకుంటూ రోడ్డు మీదకు వచ్చిన బాలుడిపై కుక్క ఒక్కసారిగా దాడి చేసింది. స్థానికులు గమనించి దాన్ని తరిమి చిన్నారిని కాపాడారు. వెంటనే పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా వైద్యులు చికిత్స అందించారు. చేతికి లోతైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం నందిగామ ఆసుపత్రికి పంపారు. వైద్యులు నాలుగు కుట్లు వేసి చికిత్స చేసినట్లు బాలుడి తండ్రి వేణు తెలిపారు. గ్రామంలో కొన్ని రోజులుగా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తు మరో ఇద్దరిని గాయపరినట్లు ఆయన చెప్పారు. వీటి నిర్మూలనకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆషాఢ సారె సమర్పణ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : నందిగామ ఏసీపీ తిలక్ శుక్రవారం కుటుంబ సమేతంగా పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని ఆషాఢ సారె సమర్పించారు. ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సారె అందించిన తర్వాత ఏసీపీ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఎస్సై అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే : స్థానిక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చన చేశారు. మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించారు.

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక తిరుపతమ్మ ఆలయానికి అదనపు విద్యుత్తు కాంతులతో నూతన శోభ సంతరించుకుంది. దేవాలయం చుట్టు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపాలు వెలుగులను విరజిమ్ముతున్నాయి. అమ్మవారి దేవాలయం, మునేటి ఒడ్డున ఉన్న గార్డెన్‌లో కలిసి మొత్తంగా రూ.37 లక్షల వ్యయంతో ఆయా పనులు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో 27, గార్డెన్‌లో 26 ఎత్తైన స్తంభాలతో అధికారులు దీపాలను ఏర్పాటు చేశారు.

ఆలయంలో సారె అందజేస్తున్న ఏసీపీ తిలక్ దంపతులు

కంచికచర్లలో మహాలక్ష్మీ అమ్మవారికి..

బంగారు కుటుంబాల్లో వెలుగులు

చందర్లపాడు: వెలదికొత్తపాలెం, పోపూరు గ్రామాల్లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. పీ- 4 పథకం ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. పేదరిక నిర్మూలనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఎన్ఎస్పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వీరబాబు, సుధాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికే పీ-4

నందిగామ : రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పీ-4 కార్యక్రమాన్ని చేపట్టారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తెలిపారు. స్థానిక నాలుగో వార్డు సచివాలయంలో శుక్రవారం పీ-4 పై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నందిగామ, న్యూస్‌టుడే : ఐతవరం వద్ద మునేరు రక్షిత మంచినీటి పథకం ప్రధాన పైపులైన్ మరమ్మతులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పరిశీలించారు. ఏఈ ఫణి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

ఎంపీ చిన్నిని సత్కరిస్తున్న సత్యనారాయణ ప్రసాద్

మర్యాద పూర్వక కలయిక

పటమట: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కొఠారు సత్యనారాయణప్రసాద్ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు జంపాల సీతారామయ్య, చెరుకూరి రాజేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, రావూరి విశ్వనాథం, ముత్తినేని అశోక్ బాబు, కిలారు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: నందిగామలో విప్ తంగిరాల సౌమ్యను స్థానిక మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్‌గా నియమితులైన భాజపా జిల్లా కార్యదర్శి పిట్టల శ్రీదేవి శుక్రవారం కలిశారు. ఛైర్‌పర్సన్‌గా తనకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకుడు కొత్త సాంబశివరావు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణానికి బల్లల వితరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక గెంటేల వెంకట జోగయ్య జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాకింగ్‌కు వెళ్లే బృందం అక్కడికి వచ్చే వారికి తమ వంతు చేయూతగా శుక్రవారం 11 సిమెంట్ బల్లలను బహుకరించారు. యర్రా శ్రీనివాసరావు, తుమ్మపల్లి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోండి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం తగదని, బాధ్యులను గుర్తించి వెంటనే శిక్షించాలని జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ సుందరరావు, న్యాయవాదులు ఆంజనేయులు, దాసరి నాగేశ్వరరావు, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

జగ్గయ్యపేటలో నిరసన తెలుపుతూ..

నందిగామ: నందిగామలో శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు మాట్లాడుతూ న్యాయమూర్తులపై అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయన్నారు. వీటిని నియంత్రించేందుకు న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాదులు స్టాలిన్‌బాబు, మన్నెం నారాయణరావు, ఏడుకొండలు, కొమ్మినేని మౌళేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
తిరుమలగిరి, జగ్గయ్యపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా

టెండరు/బహిరంగ వేలం ప్రకటన

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము యొక్క ఈ దిగువ తెలిపిన లైసెన్సు హక్కులకు బహిరంగ వేలం/ టెండరు ప్రక్రియను ది. 30-07-2025వ తేదీన నిర్వహించబడును. ఈ బహిరంగ వేలం / టెండరులో పాల్గొను వారు ఈ దిగువ తెలిపిన విధంగా ఇ.ఎమ్.డి. చెల్లించవలసియున్నది.

వ.నెం.	టెండరు వివరము	కాలపరిమితి	ఇ.ఎమ్.డి. విలువ
1.	అన్నదానమునకు కూరగాయలు, పెరుగు ప్రతి నిత్యం సరఫరా చేయుటకు టెండరు	ది. 01-08-2025 నుండి ది. 31-07-2026 వరకు	రూ. 20,000
2.	కొండ క్రింద వున్న షాపు నెం. 3నందు వ్యాపారములు చేసుకొను బహిరంగ వేలం	ది. 01-08-2025 నుండి ది. 31-07-2026 వరకు	రూ. 20,000
3.	దేవస్థానమునందు గల ఖాళీ నూనె, నెయ్యి డబ్బాలు ప్రోగుచేసుకొను లైసెన్సు	ఒక్కసారి మాత్రమే	రూ. 5,000

పూర్తి వివరముల కొరకు మరియు టెండరు ఫారముల కొరకు మరియు ఇతర వివరముల కొరకు దేవస్థాన కార్యాలయం పనిచేయు వేళలో సంప్రదించగలరు. కార్యాలయ సిబ్బంది ఫోన్ నెం. **98856 48671.** టెండర్లు ది. 30-07-2025వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పరిశీలన చేయబడును.

స్థలం: తిరుమలగిరి
ది: 18.07.2025

ఛైర్మన్ & ధర్మకర్తల మండలి

సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

(c) eenadu

విజయవాడ తూర్పు

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతం చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సంచులు, వస్తువుల వినియోగంతో కలిగే అనర్థాలపై నగర ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. అధికారులు, సిబ్బందితో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, విక్రయించే వారిపై జరిమానా విధించాలని ఆదేశించారు. నగరంలో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని స్థాయిలలోనూ కృషి చేయాలని కోరారు. మూడు సర్కిల్ కార్యాలయాలు, వార్డు సచివాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652
స్పందనకు వందనం

★ అశోక్‌నగర్ మెగా టౌన్‌షిప్ వెనక భారీ వృక్షం విద్యుత్తు తీగలపై కూలిందని స్థానికుడు పి.వి. శ్రీనివాసరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో చెట్టు కొమ్మలు కొట్టించారు.
★ నాలుగో డివిజన్ వెంకటేశ్వరనగర్ మూడో రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పొంగుతోందని స్థానికుడు వెంకటేశ్వరరావు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.
★ క్రీస్తురాజపురం ఫిలిం కాలనీ వద్ద 5-19/80 విద్యుత్తు స్తంభం దీపం గత కొంత కాలంగా వెలగడం లేదని స్థానికుడు సుమన్ కల్యాణ్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. -న్యూస్‌టుడే, కరెన్సీనగర్

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రింగు రోడ్డు సెక్షన్ పరిధిలోని సుబ్బారావు కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్బారావు కాలనీ, న్యూ కాలనీ, గురుద్వారా రోడ్డు, సీడీవో కాలనీ పరిసర ప్రాంతాల్లో కరెంటు ఉండదని వెల్లడించారు.

ఎంపీ శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొఠారు

పటమట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన కొఠారు సత్యనారాయణప్రసాద్ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ఎంపీ శివనాథ్‌కు సత్యనారాయణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు జంపాల సీతారామయ్య, చెరుకూరి రాజేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, రాపూరి విశ్వనాథం, ముత్తినేని అశోక్‌బాబు, కిలారు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కొలువు సాకారం.. యువత ఆనందం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

జాబ్‌మేళాలో వివరాలు నమోదు చేసుకుంటున్న అభ్యర్థులు

అర్హతలున్నా కొలువులు లేక వైకాపా పాలన ఐదేళ్లలో యువత, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాలు నిర్వహించారు. వివిధ ప్రైవేటు సంస్థలు ముందుకొచ్చాయి. పలువురు కొలువులు పొందుతున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రణాళిక రూపొందించింది. కేశినేని శివనాథ్ ఫౌండేషన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా వికాస ఆధ్వర్యంలో జిల్లాలో 20 మినీ జాబ్ మేళాలు, 6 కంపెనీ స్పెసిఫిక్ డ్రైవ్, 8 మెగా జాబ్‌మేళాలు నిర్వహించారు. 3752 మంది వివిధ సంస్థల ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 1601 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జాబ్‌మేళాల్లో పది, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తయి 18 నుంచి 35 సంవత్సరాల్లోపు ఉన్న యువతీయువకులు అర్హులుగా నిర్ణయించారు. దీంతో చాలా మంది యువత తమ ప్రాంతాల్లో జరుగుతున్న జాబ్‌మేళాలకు హాజరై కొలువులు సాధించారు.

అర్హతను బట్టి ఉద్యోగం: ఎస్.రవితేజ

మాది మధ్య తరగతి కుటుంబం. ఐటీఐ (వెల్డర్) చదువుకున్నా. పలు సంస్థల్లో ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాలేదు. దీంతో మార్కెటింగ్ రంగంలో పని చేస్తున్నా. కూటమి ప్రభుత్వం వచ్చాక మనకున్న అర్హతను బట్టి ఉద్యోగావకాశాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. పతంజలిలో వెల్డర్ పోస్టుకు అర్హత సాధించాను. నెలకు రూ.25 వేల వరకు వేతనం లభించనుంది. ఇలాంటి మరిన్ని నిర్వహిస్తే యువతకు ఉపయోగంగా ఉంటుంది.

కస్టమర్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికయ్యా: టి.రాజ్యలక్ష్మి

బీఎస్సీ వరకు చదువుకున్నా. ఏదైనా సంస్థలో ఉద్యోగం చేయాలని ఉంది. అవగాహన లేక ఎక్కడా దరఖాస్తు చేయలేదు. ప్రభుత్వమే జాబ్‌మేళాలు నిర్వహించడం శుభపరిణామం. వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. విద్యార్హత, నైపుణ్యాలు ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారు. అదే క్రమంలో కూరక్ అనే ఆర్థిక సంస్థలో కస్టమర్ ఎగ్జిక్యూటివ్‌గా ఎంపికయ్యాను.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

కృష్ణారావు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ రంగారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి నగరంలోని లబ్బీపేటకు చెందిన ఎం.కృష్ణారావు, రూ.1,01,116 విరాళం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పటమట, న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం బెంజిసర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలిలో హెచ్‌సీఎల్ ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు వ్యాపార మెళకువలపై నిర్వహించిన వర్క్‌షాపును కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను ఉపయోగించుకుని డిజిటల్ మార్కెటింగ్‌లో ఉత్పత్తులను విక్రయించి వ్యాపార రంగంలో రాణించాలన్నారు. వాసవ్య మహిళ మండలి అధ్యక్షురాలు బి.కీర్తి మాట్లాడుతూ సోషల్ మీడియాను ఉపయోగించుకుని మహిళలు తమ ఉత్పత్తులు ఎలా విక్రయించవచ్చో వివరించారు. డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, వాసవ్య మండలి కార్యదర్శి రష్మి తదితరులు పాల్గొన్నారు.

20న జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నీ

విజయవాడ క్రీడలు: గొల్లపూడిలోని జీజీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ చెస్ టోర్నీ నిర్వహిస్తామని ది విజయవాడ చెస్ సంఘం కార్యదర్శి ఎం.రాజీవ్ తెలిపారు. ఈ పోటీల్లో నాలుగేళ్ల చిన్నారుల నుంచి 60 సంవత్సరాల్లోపు గల వారికి ఓపెన్ కేటగిరీతో పాటు నాలుగు వయసు కేటగిరీల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 20న ప్రపంచ చెస్ దినోత్సవం సందర్భంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను శుక్రవారం స్కూల్‌లో ఆవిష్కరించామని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు అదే రోజు ఉదయం 9 గంటల్లోపు స్కూల్ ప్రాంగణంలో హాజరవ్వాలని ఆయన కోరారు.

శతకంతో విజృంభించిన హెన్రి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రకాశం జట్టుకు చెందిన డి.హెన్రి శతకంతో విజృంభించి స్కోర్ బోర్డును పరుగులు తీయించాడు. మంగళగిరి, పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానాల్లో జరుగుతున్న ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-16 అంతర్ జిల్లాల మల్టీ డే క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళగిరి మైదానంలో శుక్రవారం ప్రకాశం, పశ్చిమగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం జట్టు ఆట నిలిపే సమయానికి 73 ఓవర్లలో అయిదు వికెట్లను కోల్పోయి 353 పరుగులతో కొనసాగుతోంది. జట్టులో డి.హెన్రి(157), సీహెచ్ బావేష్(86)రాణించగా.. కె.రామచంద్ర (19), ఎం.పృధ్వి(15)క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ప్రత్యర్థి బౌలర్ కె.రాయుడు (2/50)మెరిశాడు. పేరేచర్ల మైదానంలో కృష్ణా, గుంటూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన గుంటూరు జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకోగా..బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 74 ఓవర్లలో 182 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ కేఎన్‌వీ కౌశిక్ (3/25)మెరిశాడు. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు ఆట నిలిపే సమయానికి మూడు ఓవర్లలో ఒక పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లను కోల్పోయింది. గురువారం రాత్రి కురిసిన వర్షం కారణంగా మ్యాచ్‌లు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి.

కార్మికుల పిల్లల విద్యకు చేయూత అందిస్తాం

ఆటోనగర్, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనుకబడిన ఆటోనగర్ మెకానిక్, డ్రైవర్ల పిల్లల విద్యకు ఆర్థిక చేయూత ఇవ్వడమే లక్ష్యమని ముందుకు సాగుతున్నట్లు వాల్వోలైన్ కమిన్స్ సంస్థ ఏపీ మేనేజర్ ఎస్.బాబూనాయుడు అన్నారు. శుక్రవారం ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ హాల్‌లో స్కాలర్‌షిప్‌ల కోసం రిజిస్ట్రేషన్ నిర్వహించారు. 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతున్న 225 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు పరిశీలించి అర్హులైన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేలు అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. రెండేళ్ల నుంచి స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ కమిన్స్ ప్రతినిధి మేనేజర్ రామలక్ష్మణకుమార్, ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గండం వెంకటేశ్వరరావు(కొండ), ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి, కోశాధికారి ఎం.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి
Pottapalli Ramachandra Rao S/o. Pottapalli Sriranga Rao, # 17/315/5, Bundar Road, Ganguru, Krishna District, [illegible] 1) 4358/2006, [illegible] 18-08-2006 2) 1247/2005 [illegible] 9-3-2005, 3) 1248/2005 [illegible] 9-3-2005, 4) 1975/2003, [illegible] 11-6-2003, 5) 3628/2005 [illegible] 30-6-2005, 6) 3629/2005 [illegible] 30-6-2005 [illegible]
Pottapalli Ramachandra Rao, 98490 86668

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : క్షేత్రస్థాయిలో నెలకొన్న ప్రజాసమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 19వ డివిజన్ లబ్బీపేట గ్రీన్‌ల్యాండ్ ఏరియాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయిప్రసాద్, కంచర్ల శ్రీను, గల్లా రవి, కలాం, ఏసురత్నం, ప్రభాకర్, జ్యోతి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి అలంకారంలో కాళీమాత

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని పీఎన్‌బీఎస్ సమీపంలోని త్రిశక్తిపీఠం కాళీమాతను శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. సుమారు మూడు టన్నుల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్ ఇందుకు వినియోగించినట్లు పాలక కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో యాత్ర

మొగల్రాజపురంలో బలరామ కృష్ణుల ప్రతిమ ఊరేగింపు

విజయవాడ సిటీ: ఇస్కాన్ సంపూర్ణ యావత్ భారతదేశ పాద యాత్ర శుక్రవారం మొగల్రాజపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిద్ధార్థ సర్కిల్ ప్రాంతంలో ఎడ్ల బండిపై ఉన్న బలరామకృష్ణుల ప్రతిమకు ప్రజలు భక్తిశ్రద్ధలతో హారతులిచ్చి స్వాగతం పలికారు. నగర సంకీర్తన నిర్వహించారు.

చెత్త తరలింపునకు సకల యత్నాలు

కాంపాక్టు వాహనంలోకి చెత్త ఎత్తుతున్న కార్మికులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను సేకరించి తరలించేందుకు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగం అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. 225 క్లాప్ వాహనాల్లో ప్రస్తుతం 86 పాడవగా, డ్రైవర్లు కూడా సమ్మెలోకి వెళ్లడంతో 23 క్లాప్ వాహనాలు, 140 ట్రాక్టర్లను ఉపయోగించి చెత్త సేకరిస్తున్నారు. వీటిల్లో 89 ట్రాక్టర్లను అద్దెకు తీసుకున్నారు. 480 ప్రాంతాల్లో చెత్తబిన్నులు ఉండగా, పోగైన చెత్తను 6 పెద్ద కాంపాక్టు, 15 చిన్న కాంపాక్టు వాహనాలు, 12 పెద్ద టిప్పర్లు, 14 బాబ్ కార్ట్సుతో ఎత్తి తరలిస్తున్నారు. 3 షిఫ్టుల్లో చెత్తను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఎనిమిది 10 టైర్ వాహనాలు ఉపయోగించి భారీగా చెత్తను సింగ్‌నగర్, ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలిస్తున్నారు. మరో నాలుగు 10 టైర్ వాహనాలను అద్దెకు తీసుకున్నారు. అద్దె వాహనదారులే అదనపు డ్రైవర్లను సమకూర్చారు. నిత్యం 550-610 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, 450-500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి తరలిస్తున్నారు. 700 మెట్రిక్ టన్నుల చెత్త తరలించగల వాహనాలను ప్రస్తుతం అందుబాటులో ఉంచారు.

కొంత ఆటంకం..కొందరు డ్రైవర్లు కూడా కార్మికుల సమ్మెకు మద్దతిస్తుండడంతో.. పూర్తిగా చెత్త తరలింపు సాధ్యపడడం లేదు. ప్రధాన రహదార్లతోపాటు షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చెత్త సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. 100 కిలోల వరకు చెత్తను ఉత్పత్తి చేసే హోటళ్లు, మాల్స్, పెద్ద వ్యాపార సంస్థల నుంచి చెత్త సేకరణ, తరలింపు ప్రస్తుతం సాధ్యపడడం లేదు.

పూడికలకు ఇబ్బంది..కార్మికుల సమ్మె కారణంగా ప్రధాన, అంతర్గత డ్రెయిన్ల పూడికలు తీయడం ఇబ్బందిగా ఉంది. ప్రధాన రహదార్లను ఉదయం 7 గంటలకల్లా ఊడ్చాల్సి ఉన్నా..కార్మికుల కొరతతో కావడం లేదు. విధుల్లోని కార్మికులను ఓ యూనియన్ నాయకులు, కార్మికులు అడ్డుకుంటున్నారన్న సమాచారంతో వారిపై కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. దీంతో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం ఆప్కాస్ కార్మికులు 1147 మంది విధులకు హాజరయ్యారు. శనివారం నుంచి అదనపు వాహనాలు, ఒప్పంద కార్మికులను పెంచుతున్నట్లు చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తెలిపారు.

సమ్మె విరమించి విధుల్లో చేరండి

కార్మికులకు కూటమి కార్పొరేటర్ల విజ్ఞప్తి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు కొందరు సమ్మెలో ఉండడంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని నగరపాలక సంస్థ తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి తెలిపారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కూటమి కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నందున వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. నీటిసరఫరా, యూజీడీ, పార్కులు, వీధి దీపాల విభాగాల్లోని కార్మికులకు వేతనాలు పెంచనున్నట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నా, కొందరి మద్దతుతో పారిశుద్ధ్య కార్మికులు సైతం సమ్మెలోకి వెళ్లడం సరికాదన్నారు. సీఐటీయూ అనుబంధ కార్మికసంఘం నాయకులు, కార్మికులు కొందరు విధుల్లోని వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కార్మికులను పావులుగా వాడుకుని సమ్మెలోకి వచ్చేలా చేస్తున్నాయని ఆరోపించారు. నోటీసు ఇవ్వకుండానే సమ్మెలోకి వెళ్లడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు కార్మికులకు సక్రమంగా వేతనాలు అందలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి నెలా సమయానికి వేతనాలు వస్తున్నాయన్నారు. సమావేశంలో కూటమి కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, దేవినేని అపర్ణ, వీరమాచినేని లలిత, మరుపిళ్ల రాజేష్, బుల్లా విజయకుమార్, అప్పాజీ, రత్నకుమారి పాల్గొన్నారు.

21 నుంచి అంతర్జాతీయ సదస్సు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): కంప్యూటర్ సైన్స్‌లో నూతన ఆవిష్కరణలపై ఈ నెల 21, 22 తేదీల్లో పీబీ సిద్ధార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను కళాశాలలో శుక్రవారం ఆవిష్కరించారు. వివిధ దేశాలకు చెందిన నిపుణులు, ఆచార్యులు, పరిశోధకులు హాజరై నూతన ఆవిష్కరణలు గురించి చర్చిస్తారని ప్రిన్సిపల్ వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, కాన్ఫరెన్స్ కన్వీనర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టీఎస్ రవి కిరణ్, కో కన్వీనర్ జి.సామ్రాట్ కృష్ణ, సుధీర్, ఉపాధి కల్పనాధికారి కావూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నిర్మూలనకు అందరూ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు సూచించారు. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, పాతబస్తీలోని వివిధ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణపై జిల్లా వైద్యఆరోగ్య శాఖ, మలేరియా విభాగం సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు చేపట్టారు. దోమల నివారణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మలేరియా సిబ్బంది వివిధ డ్రెయిన్లు, పల్లపు ప్రాంతాల్లో లార్వా నిర్మూలనకు మందులు చల్లారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

పటమట, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం పాలైంది. పటమట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. .అయప్పనగర్‌కు చెందిన పాటిబండ్ల బాబి(40) శుక్రవారం రాత్రి 9.30 గంటలకు తమ ఇంటి ముందు యువకుడి ద్విచక్రవాహనంపై ఏటీఎం సెంటర్‌కు వెళ్లారు. ఈక్రమంలో అయ్యప్పనగర్-యనమలకుదురు రోడ్డులోని బార్ వద్ద మద్యం తాగిన వ్యక్తి నడుచుకుంటూ వచ్చి వీరి ద్విచక్రవాహనానికి తగిలాడు. దీంతో ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో యువకుడు ఎడమ వైపునకు, బాబి కుడి వైపునకు పడిపోయారు. అదే సమయంలో ఆ రోడ్డులో వస్తున్న 7ఏ ఆర్టీసీ బస్సు వెనుక చక్రాలు మహిళ పైనుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పటమట సీఐ వల్లభనేని పవన్‌కిషోర్ తెలిపారు.

లోపాలు సరిదిద్దుకోకుంటే చర్యలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి, పాఠశాల విద్యాశాఖ, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంరక్షణ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం నగరం, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆట స్థలాలు లేకపోవడం, గదుల్లో విద్యార్థులు అధికంగా ఉండడం, గాలి వెలుతురు సక్రమంగా రాకపోవడం, నోటీస్ బోర్డులపై సమాచారం లేకపోవడం, ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయకపోవడం తదితర లోపాలను గుర్తించారు. వీటిని సరిచేయకపోతే కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. విజయవాడ నగర పరిధిలోని ఎంఈవోలు ఎ.సూరిబాబు, బి.సోమశేఖర్ నాయక్, బి.వెంకటేశ్వర్లు, ఆర్.విజయరామారావు, ఎం.విజయలక్ష్మి, ఏడీ ఎస్.నిర్మల రాణి, సీడీపీవోలు జి.లక్ష్మీభార్గవి, డి.జ్యోస్న తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లు పెడితే అడ్డుకోండి'

విజయవాడ సిటీ: మీ ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వస్తే అడ్డుకోవాలని సీపీఎం తూర్పు సిటీ కార్యదర్శి పుప్పాల కృష్ణ సూచించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మొగల్రాజపురం బందులదొడ్డి కూడలి వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సీపీఎం నాయకులు మురహరి, స్టాలిన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకురాలి పేరుతో మోసం

కృష్ణలంక, న్యూస్‌టుడే: వైకాపా నాయకురాలిగా పరిచయం చేసుకున్న మహిళ ఇళ్లు, ఉద్యోగాల పేరుతో పలువురిని మోసగించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. కృష్ణలంక పోలీసుల కథనం మేరకు ప్రభుత్వాసుపత్రి అత్యవసర విభాగంలో గతంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే తాళ్లూరి నాగరాణి కృష్ణలంక 21వ డివిజన్ పచ్చమేడ బజారులో నివాసం ఉండేవారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక తనకు ఆపార్టీ ఉన్నత స్థాయి వ్యక్తులతో పరిచయాలు ఉన్నందున ఇళ్లు, ఉద్యోగాలు, రుణాలు, పింఛన్లు ఇప్పిస్తానంటూ కృష్ణలంక ప్రాంతానికి చెందిన పలువురి మహిళలను నమ్మించింది. ఆ మాటలు నమ్మిన అమాయక మహిళలు వివిధ పథకాలు లభిస్తాయన్న ఆశతో ఆమెను ఆశ్రయించారు. ఈక్రమంలో 2022లో కృష్ణలంక ఆనందభవన్‌రోడ్డుకు చెందిన కె.వెంకటశ్రీలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిమిత్తం పలు దఫాలుగా నాగరాణికి రూ.4 లక్షలు ఇచ్చింది. రోజులు గడుస్తున్నా ఇల్లు రాకపోవడంతో ఆమెను నిలదీసి డబ్బులు తిరిగివ్వమని అడగ్గా ఇవాళ, రేపు అంటూ తిప్పసాగింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు గత నెల 12న కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మోసం కేసు నమోదు చేశారు. మరో వైపు తనకు రైల్వే పార్సిల్ విభాగంలో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తామంటూ విడతల వారీగా నాగరాణి రూ.7 లక్షలు తీసుకున్నట్లు కృష్ణలంక కోతమిషన్ రోడ్డుకు చెందిన సన్నిధి రజని ఇటీవల సీపీ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును సీపీ కార్యాలయం కృష్ణలంక పోలీసులకు రిఫర్ చేయడంతో శుక్రవారం దీనిపైనా కేసు నమోదు చేశారు. ఇలా పలువురి వద్ద ఇళ్లు, రుణాలు, ఉద్యోగాలు, పింఛన్ల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు పేర్కొన్న పోలీసులు విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

బీమాతో కుటుంబానికి భరోసా

రూ.10లక్షల చెక్కు అందిస్తున్న బ్యాంక్ అధికారులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : ఖాతాదారులు బ్యాంకులో తమ సొమ్ము పొదుపు చేసుకోవడంతో పాటు బీమా చేసుకుంటే కుటుంబానికి భరోసాగా నిలుస్తోందని ఎస్‌బీఐ పటమట బ్రాంచి మేనేజర్ సుసన్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మరియమ్మ కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును శుక్రవారం బ్రాంచిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.500 చెల్లించి మరియమ్మ బీమా తీసుకుందని, గతేడాది అక్టోబరు నెలలో ఆమె బస్సు ప్రమాదంలో మృతి చెందితే వచ్చిన పరిహారాన్ని ఆమె కుమార్తెకు అందజేశామని తెలిపారు. బ్యాంక్ రీజనల్ మేనేజర్ కె.సూర్యప్రకాశ్, ఎన్.ఎన్.మల్లేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సెమీ ఫైనల్స్‌కు షట్లర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర, జిల్లా బ్యాడ్మింటన్ సంఘాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న యోనెక్స్ సన్‌రైజ్ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ రెండో రోజైన శుక్రవారం పలువురు షట్లర్లు హోరా.. హోరీగా తలపడ్డారు. బాలబాలిక వివిధ విభాగాల్లో సింగిల్స్, డబుల్స్‌లో శుక్రవారం పోటీలు ముగిసే సరికి పలువురు షట్లర్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులు అగ్ని ప్రమాదాల నివారణపై కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు తెలిపారు. బందరురోడ్డులోని పలు వస్త్రదుకాణాలు, షాపింగ్‌మాల్స్‌ను శుక్రవారం తనిఖీ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పరికరాల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME పటమటలంక బ్రాంచ్ (63641), బెంజ సర్కిల్ దగ్గర, పటమటలంక, విజయవాడ - 520010, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

స్వాధీనతా ప్రకటన

APPENDIX-IV (Rule 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME పటమటలంక బ్రాంచ్, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ యయాతి ఇన్‌ఫ్రా, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ మోటూరు మహేష్ దత్తా,** తండ్రి : శ్రీనివాసరావు, డోర్ నెం.48-12-22, గుణదల రోడ్డు, ఇఎస్‌ఐ బస్ స్టాప్ ప్రక్కన, విజయవాడ - 520004. **1. శ్రీ మోటూరు మహేష్ దత్తా,** తండ్రి : శ్రీనివాసరావు, **2. శ్రీమతి మోటూరు శ్రీరంగ పద్మజ,** భర్త: శ్రీనివాసరావు, **మెస్సర్స్ యయాతి ఇన్‌ఫ్రా యొక్క పార్ట్‌నర్స్,** డోర్ నెం.8-1-293/ఏ/1, ఫ్లాట్ నెం.503-సి, జెవిఆర్ అపార్ట్‌మెంట్స్, హెచ్‌ఎస్ దర్గా దగ్గర, హెరిటేజ్ సూపర్ మార్కెట్ ప్రక్కన, షేక్‌పేట, గోల్కొండ, హైదరాబాద్ - 8. **హామీదారులు: శ్రీమతి మోటూరు శ్రీరంగ పద్మజ,** భర్త: శ్రీనివాసరావు & **శ్రీ మోటూరు మహేష్ దత్తా,** తండ్రి : శ్రీనివాసరావు వారు **తేది.02-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.5,05,59,197/-** (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభై తొమ్మిది వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.02.05.2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్, ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.02-05-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడిన మరియు **తేది.10.05.2025**న స్థానిక దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.14-07-2025 స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.02-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.5,05,59,197/-** (అక్షరాల ఐదు కోట్ల ఐదు లక్షల యాభై తొమ్మిది వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.02.05.2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్, ఇతరఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME పటమటలంక బ్రాంచ్, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల షెడ్యూలు :

పార్ట్-1: కంపెనీ డాక్యుమెంట్స్‌లో పొందుపరచిన (షెడ్యూలు-బి) లోని హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తులు అనగా స్టాక్స్‌తో గల ప్రస్తుత ఆస్తులు, బుక్ డెట్స్, ట్రేడ్‌లోని స్టాక్స్, రావలసిన బకాయిలు, కంజుమబుల్ స్టోర్స్ మరియు స్పేర్స్ మరియు మొత్తం ప్రస్తుత ఆస్తులు మరియు హైపోథికేటెడ్ చర ప్లాంట్ & మెషినరీ మొ॥నవి.

పార్ట్-2: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ **నెం.327/2002, తేది.14.02.2002** ప్రకారం **శ్రీమతి మోటూరు శ్రీరంగ పద్మజ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి :** కృష్ణాజిల్లా, గుణదల ఎస్‌ఆర్‌ఓ, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గుణదల వద్ద రెవెన్యూ వార్డు నెం.2 (పాత), మున్సిపల్ వార్డు నెం.33/2, ఆర్.ఎస్.నెం.294/4 లోని 306 చ॥గ॥లు లేదా 255.85 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు అసెస్మెంట్ నెం.38393 (పాత), కొత్త అసెస్మెంట్ నెం.1073144301, డోర్ నెం.48-12-22తో గల ఎసిసి షీట్ రూఫ్‌డ్ షెడ్‌తో కూడిన కమర్షియల్ భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు:** పోరంబోకు కొంతమేర మరియు రోడ్డు కొంతమేర, **దక్షిణం :** వేమూరి దామోదర రావు గారి ఆస్తి, **పడమర :** మోటూరు కమలాదేవి గారి ఆస్తి, **ఉత్తరం :** ఏలూరు రోడ్డు.

తేది : 14-07-2025
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ పశ్చిమ

తెలుగు రాష్ట్రాలు పాడి పంటలతో విరాజిల్లాలి

దుర్గగుడి తరఫున పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఈవో శీనానాయక్, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, ఏఈవోలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాలు పాడి పంటలతో విరాజిల్లాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ పేర్కొన్నారు. భాగ్యనగర్ మహంకాళి బోనాల జాతర ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాలకు దుర్గగుడి తరఫున పట్టు వస్త్రాలను శుక్రవారం సమర్పించారు. ఉమ్మడి దేవాలయాల కమిటీ అధ్యక్షుడు రాఘవేందర్ వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, ఏఈవోలు రమేష్‌బాబు, గంగాధర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన వందనం

☛ కేఎల్‌రావు నగర్ బస్టాప్ వద్ద చెత్త పేరుకు పోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. సమస్య ప్రచురితమైంది. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తరలించారు. ☛ చిట్టినగర్ ఎర్రకట్ట ప్రైవేటు పెరల్ అపార్టుమెంట్ వద్ద పూడిక పేరుకు పోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ☛ కొత్తపేట కొండ ప్రాంతంలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన మంచినీటి విభాగం అధికారులు పైపులైన్లకు మరమ్మతులు నిర్వహించారు. ☛ లంబాడీపేట బస్ స్టాఫ్ వద్ద పూడిక పేరుకుపోయి మురుగు రోడ్డుపై పొంగి పొర్లుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, వన్‌టౌన్**

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు తెలిపారు. బందరురోడ్డులోని పలు వస్త్రదుకాణాలు, షాపింగ్ మాల్స్‌ను శుక్రవారం తనిఖీ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో మార్కండేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నిర్మూలనకు అందరూ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు సూచించారు. డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, పాతబస్తీలోని వివిధ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణపై జిల్లా వైద్యఆరోగ్య శాఖ, మలేరియా విభాగం సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా రామరాజ్యనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రెండు గంటల పాటు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఊర్మిళానగర్, ఏకలవ్యనగర్, సులభనగర్, రెడ్డికాలనీ, బొమ్మసానినగర్, పోలేరమ్మ ఆలయం రోడ్డు, సీతారెడ్డికాలనీ, వెటర్నరీకాలనీ, వీఎంసీ కళ్యాణ మండపం ప్రాంతం, హెచ్‌బీకాలనీ, కొళ్లపారం రోడ్డు, మానవమందిరం రోడ్డు, అమృత అపార్టుమెంట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో 8.30 నుంచి 10.30 వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

విద్యార్థులు.. క్రీడల్లో మెరికలు

చిట్టినగర్, న్యూస్‌టుడే

ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతో పాటుగా ఇతర అంశాల్లో ఆసక్తి చూపుతున్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే మల్టీ టాలెంట్ అవసరమని గుర్తించి కొందరు విద్యార్థులు క్రీడల్లో ముందడుగు వేస్తున్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హ్యాండ్‌బాల్, స్కేటింగ్ క్రీడల్లో ముందుకు సాగుతుండగా, చిట్టినగర్‌లోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చదరంగంలో ప్రతిభ చాటుతున్నారు.

ఛాంపియన్‌గా నిలవాలి

నేను మా అమ్మతో కలిసి చిట్టినగర్‌లో ఉంటున్నాను. నాన్న చనిపోయారు. నాకు చదరంగం అంటే ఆసక్తి. 6వ తరగతి నుంచి నేర్చుకుంటున్నాను. 2024లో విజయవాడ ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీల్లో ద్వితీయ స్థానం, ఎన్టీఆర్ జిల్లా సీనియర్ ఓపెన్ చెస్ ఛాంపియన్ అండర్-13లో ద్వితీయ స్థానంలో.. 2024లో ఏపీ స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ 8వ స్థానం, అండర్-15 బాలుర, బాలికల ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో తృతీయ స్థానంలో నిలిచాను. వస్ట్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఎఫ్.ఐ.డి.ఈ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానం సాధించాను. 2025లో ఏపీ స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ద్వితీయ, 2025లో అఖిల భారత రాపిడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానం సాధించాను. భవిష్యత్తులో వరల్డ్ ఛాంపియన్‌గా నిలవాలనేది లక్ష్యం. **- పక్కారి యశ్వంత్, 9వ తరగతి**

పోలీస్ కావాలని..

తల్లిదండ్రులు అప్పలనాయుడు, భవానీలతో కలిసి సనత్‌నగర్‌లో ఉంటున్నాను. 4 ఏళ్లుగా హ్యాండ్‌బాల్ క్రీడలో శిక్షణ పొందుతున్నా. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అండర్-17 కేటగిరి పోటీల్లో 5 సార్లు పాల్గొని పతకాలు సాధించాను. పోలీసు ఉద్యోగం సాధించాలని కృషి చేస్తున్నాను. **- పోరాని ప్రణతి, ఇంటర్**

ఐదుసార్లు విన్నర్స్

మాది యనమలకుదురు. హ్యాండ్‌బాల్ ఆటంటే ఆసక్తి. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటి మా జట్టును పలుసార్లు గెలిపించడంలో కీలకపాత్ర పోషించాను. రాష్ట్ర స్థాయిలో ఆరుసార్లు పాల్గొని 5 సార్లు విన్నర్స్‌గా ఒకసారి రన్నర్‌గా నిలిచాం. **- వాటపల్లి శ్రీచాందిని, ఇంటర్**

భవిష్యత్తులో రాణించాలి

నేను అమ్మనాన్నలు మరియదాస్, దుర్గలతో కలిసి విద్యాధరపురంలో ఉంటున్నాను. స్కేటింగ్ అంటే ఇష్టం. ఐదేళ్లుగా శిక్షణ పొందుతున్నా. జిల్లా, రాష్ట్ర స్థాయిలో బంగారు-12, రజతం-5, కాంస్యం-4 పతకాలు సొంతం చేసుకున్నాను. 2025లో పంజాబ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్యం కైవసం చేసుకున్నాను. కేరళలో జరిగిన 9వ ర్యాంకింగ్ ఛాంపియన్‌షిప్, కోల్‌కతాలో నిర్వహించిన 9వ ర్యాంకింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పలు పతకాలు అందుకున్నా. భవిష్యత్తులో ఏషియన్ మెడల్ సాధించాలనేది లక్ష్యం. **- చిలకా రత్నరాజ్, బీకాం, తృతీయ సంవత్సరం**

కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం

కరపత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీలు బుద్ధా వెంకన్న, సత్యనారాయణరాజు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. రావిచెట్టు సెంటరులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజుతో కలిసి బుద్ధా వెంకన్న శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సురభి బాలు, అల్లాడ మురళి, శివరామ్ ప్రసాద్, అశోక్, సత్తార్ పాల్గొన్నారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌తో విప్లవాత్మకమైన మార్పులు

మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: క్వాంటం కంప్యూటింగ్‌తో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో అధ్యాపకులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోధకులు జె. సుబ్రహ్మణ్యం సూచించారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఐక్యూ ఏసీ విభాగం ఆధ్వర్యంలో క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపై అధ్యాపకులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ స్థాయిలో కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, గణితశాస్త్రం, అధ్యయనం చేసే వారికి క్వాంటమ్ కంప్యూటింగ్ పరిశోధన అంశంగా ఉంటుందన్నారు. దీనిపై అధ్యాపకులు పూర్తిస్థాయి అవగాహన పెంచుకుని, నైపుణ్యాలను పెంచుకుని విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో నారాయణరావు, ఐక్యూ ఏసీ సమన్వయకర్త సమీమ్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 40వ డివిజన్‌లో మైనంపాటి వారి వీధి, ఎంపీ దాస్ రోడ్డులో తాగునీటి పైపులైను నిర్మాణానికి కార్పొరేటర్ ఆంజనేయరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.4 లక్షలతో పైపులైను నిర్మాణాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇర్ఫాన్, ఏఈ జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

యువకుడికి ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీధర్, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 41వ డివిజన్‌కు చెందిన మహ్మద్ ఖాదర్ షఫీ(26) బోన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మాజీ కార్పొరేటర్ ఖాదర్ యువకుడి అనారోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో చికిత్స చేయించేందుకు రూ.50 వేలు అందించాలని కార్యాలయ కార్యదర్శి శ్రీధర్‌ను ఆదేశించడంతో శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నగదు అందజేశారు. ☛ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న యండూరి సాయికి రూ.5 లక్షలు, ☛ నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గోపికి రూ.6 లక్షలు, ☛ సాయిరాం సెంటర్‌కు చెందిన బి.గౌతమికి జన్మించిన శిశువుకు వైద్యం అందించేందుకు రూ.19.53 లక్షలు ☛ రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిట్టినగర్‌కు చెందిన సీతాపతిరావుకు చికిత్స నిమిత్తం రూ.7.74 లక్షల ఎల్‌వోసీలను తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, శ్రీధర్ అందించారు.

గురుకుల పాఠశాలలో నేరుగా ప్రవేశం

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలోని ఏపీ గురుకుల పాఠశాల(మైనార్టీ బాలికలు)లో చదువుకునేందుకు వీలుగా నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.శివకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు నుంచి 8వ తరగతి వరకు మైనార్టీ విద్యార్థినులు వసతి పొందవచ్చని పేర్కొన్నారు. బీసీ-ఈ(ముస్లిం మైనార్టీ), బీసీ-బీ(దూదేకుల), బీసీ-సీ(క్రిస్టియన్ మైనార్టీ)లకు మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నాయని, మరిన్ని వివరాలకు 8712625036లో సంప్రదించాలని కోరారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

దాతలకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి భక్తులు రూ.2,01,116 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. విజయవాడ లబ్బీపేటకు చెందిన ఎం.కృష్ణారావు, రూ.1,01,116, తూర్పు గోదావరి జిల్లా సామర్ల కోటకు చెందిన వై.వి.ఎన్.ఎల్.ఎన్. శాస్త్రి రూ.లక్ష విరాళాలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబాలకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దాతలకు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఈవో శీనానాయక్ విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

జగన్మాత సేవలో ప్రముఖులు

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శివనాథ్‌లకు అమ్మవారి చిత్రపటాలు ఇస్తున్న ఏఈవో రమేష్‌బాబు తదితరులు

జస్టిస్ వి.శ్రీనివాస్ దంపతులకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఏసీ రంగారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ☛ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ దంపతులు వేర్వేరుగా దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన సంగీత దర్శకుడు తమన్ కేంద్రమంత్రి, ఎంపీలను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి దేవాదాయ శాఖ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఏఈవో రమేష్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ★ జగన్మాత దుర్గమ్మను కలెక్టర్ లక్ష్మీశ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు.

చెత్త తరలింపునకు సకల యత్నాలు

కాంపాక్టు వాహనంలోకి చెత్త ఎత్తుతున్న కార్మికులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను సేకరించి తరలించేందుకు ప్రజారోగ్య, ఇంజినీరింగ్ విభాగం అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. 225 క్లాప్ వాహనాల్లో ప్రస్తుతం 86 పాడవగా, డ్రైవర్లు కూడా సమ్మెలోకి వెళ్లడంతో 23 క్లాప్ వాహనాలు, 140 ట్రాక్టర్లను ఉపయోగించి చెత్త సేకరిస్తున్నారు. వీటిల్లో 89 ట్రాక్టర్లను అద్దెకు తీసుకున్నారు. 480 ప్రాంతాల్లో చెత్తబిన్నులు ఉండగా, పోగైన చెత్తను 6 పెద్ద కాంపాక్టు, 15 చిన్న కాంపాక్టు వాహనాలు, 12 పెద్ద టిప్పర్లు, 14 బాబ్ కాట్లతో ఎత్తి తరలిస్తున్నారు. 3 షిఫ్టుల్లో చెత్తను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఎనిమిది 10 టైర్ వాహనాలు ఉపయోగించి భారీగా చెత్తను సింగ్‌నగర్, ఆటోనగర్ ట్రాన్సుఫర్ స్టేషన్లకు తరలిస్తున్నారు. మరో నాలుగు 10 టైర్ వాహనాలను అద్దెకు తీసుకున్నారు. అద్దె వాహనదారులే అదనపు డ్రైవర్లను సమకూర్చారు. నిత్యం 550-610 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా, 450-500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి తరలిస్తున్నారు. 700 మెట్రిక్ టన్నుల చెత్త తరలించగల వాహనాలను ప్రస్తుతం అందుబాటులో ఉంచారు.

ఆటంకం.. కొందరు డ్రైవర్లు కూడా కార్మికుల సమ్మెకు మద్దతిస్తుండడంతో.. పూర్తిగా చెత్త తరలింపు సాధ్యపడడం లేదు. ప్రధాన రహదార్లతో పాటు షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చెత్త సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. 100 కిలోల వరకు చెత్తను ఉత్పత్తి చేసే హోటళ్లు, మాల్స్, పెద్ద వ్యాపార సంస్థల నుంచి చెత్త సేకరణ, తరలింపు ప్రస్తుతం సాధ్యపడడం లేదు.

పూడికలకు ఇబ్బంది.. కార్మికుల సమ్మె కారణంగా ప్రధాన, అంతర్గత డ్రెయిన్ల పూడికలు తీయడం ఇబ్బందిగా ఉంది. ప్రధాన రహదార్లను ఉదయం 7 గంటలకల్లా ఊడ్చాల్సి ఉన్నా.. కార్మికుల కొరతతో కావడం లేదు. విధుల్లోని కార్మికులను ఓ యూనియన్ నాయకులు, కార్మికులు అడ్డుకుంటున్నారన్న సమాచారంతో వారిపై కేసులు నమోదు చేయాలని కమిషనర్ ఆదేశించారు. దీంతో ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. శుక్రవారం ఆప్కాస్ కార్మికులు 1147 మంది విధులకు హాజరయ్యారు. శనివారం నుంచి అదనపు వాహనాలు, ఒప్పంద కార్మికులను పెంచుతున్నట్లు చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు తెలిపారు.

సమ్మె విరమించి విధుల్లో చేరండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు కొందరు సమ్మెలో ఉండడంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని నగరపాలక సంస్థ తెదేపా ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి తెలిపారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కూటమి కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నందున వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. నీటిసరఫరా, యూజీడీ, పార్కులు, వీధి దీపాల విభాగాల్లోని కార్మికులకు వేతనాలు పెంచనున్నట్లు వెల్లడించారు. సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు కొందరు విధుల్లోని వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కార్మికులను పావులుగా వాడుకుని సమ్మెలోకి వచ్చేలా చేస్తున్నాయని ఆరోపించారు. నోటీసు ఇవ్వకుండానే సమ్మెలోకి వెళ్లడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు కార్మికులకు సక్రమంగా వేతనాలు అందలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి నెలా సమయానికి వేతనాలు వస్తున్నాయన్నారు. సమావేశంలో కూటమి కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, దేవినేని అపర్ణ, వీరమాచినేని లలిత, మరుపిళ్ల రాజేష్, బుల్లా విజయకుమార్, అప్పాజీ, రత్నకుమారి పాల్గొన్నారు.

డ్రైడే-ఫ్రైడేతో సత్ఫలితాలు

నీటి తొట్టె పరిశీలిస్తున్న డా. సుహాసిని, మోతీబాబు తదితరులు

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: ఫ్రైడే-డ్రైడేతో సత్ఫలితాలున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని సూచించారు. నగరంలోని పలు యూపీహెచ్‌సీలతో పాటు, జిల్లాలోని పలు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. నీటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఫ్రైడే-డ్రైడేపై అవగాహన కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మలేరియా అధికారి డా.మోతీబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో ప్రజలకు ప్రబలే వ్యాధులు సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని సూచించారు. విజయవాడ పాతాసుపత్రిలోని ఆమె కార్యాలయంలో జిల్లాలోని వైద్యఆరోగ్యశాఖ అధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో వేర్వేరుగా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీడీఎం డా.నవీన్, డా.శ్రావణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా.స్నేహ సమీరా, డా.పద్మావతి, డా.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మరుపిళ్ల చిట్టి సేవలు చిరస్మరణీయం

పాతబస్తీ బ్రాహ్మణవీధి వద్ద నివాళులర్పించిన కార్పొరేటర్లు

చిట్టినగర్ కూడలిలో..

వన్‌టౌన్, చిట్టినగర్, న్యూస్‌టుడే: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు మరుపిళ్ల చిట్టి నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, ఆయన లేని చోటు పూడ్చలేనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. చిట్టి వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాతబస్తీ బ్రాహ్మణవీధి పాతపోస్టాఫీసు వద్ద ఉన్న మరుపిళ్ల చిట్టి విగ్రహానికి కార్పొరేటర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్టినగర్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి పోతిన వెంకట మహేష్, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ★ శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చిట్టినగర్ కూడలిలో, చిట్టి పార్కులో ఉన్న చిట్టి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నల్లాని సూర్యారావు, సంఘం గౌరవ అధ్యక్షుడు ఎన్.వి.రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు బాయన శేఖర్ బాబు, సంయుక్త కార్యదర్శి పొట్నూరి శివ, పోతిన బేసుకంఠేశ్వరుడు, న్యాయవాది పిళ్లా శ్రీనివాసరావు, కొరగంజి భాను తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు

మొక్కలు నాటే కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్తు సభ్యులు

భవానీపురం, న్యూస్‌టుడే: వీధుల్లో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా భారత్ వికాస్ పరిషత్ విజయవాడ శాఖ అధ్యక్షుడు చందోలు ఆంజనేయులు పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్తు విజయవాడ శాఖ ఆధ్వర్యంలో భవానీపురం కోళ్లఫారం రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పరిషత్ కార్యదర్శి కృష్ణమూర్తి, సభ్యులు బ్రహ్మానందం, పి.ఎ.వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలికల అదృశ్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఇద్దరు బాలికలు అదృశ్యమైనట్లు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు అందింది. వైఎస్ఆర్ కాలనీకి చెందిన 8వ తరగతి చదువుతున్న బాలిక, 17 ఏళ్ల మరొక బాలిక ఇద్దరు కలిసిమెలసి ఉంటారు. ఈనెల 16న రాత్రి ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లారు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఇంట్లో వస్తువులు చూడగా 17 ఏళ్ల బాలిక తన తల్లికి చెందిన బంగారు నానుతాడు, ఇంట్లో రూ.5 వేలు నగదు తీసుకుని వెళ్లినట్లుగా తెలిసింది. రాకీ అనే యువకుడితో వారిలో ఒక బాలిక తరచూ మాట్లాడుతూ ఉండేది. ఆ యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

చిత్రసీమలో ఎస్వీ రంగారావు నటనకు ప్రత్యేక స్థానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తెలుగు చలనచిత్రసీమలో ఎస్.వి.రంగారావు నటనకు ప్రత్యేక స్థానం ఉన్నదని ఏపీ భవన నిర్మాణ సలహా కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు పేర్కొన్నారు. ఎస్.వి.రంగారావు వర్ధంతి పురస్కరించుకొని తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రాంగణంలోని ఎస్వీఆర్ విగ్రహం వద్ద సాంస్కృతిక కళా సంస్థల ప్రతినిధులతో కలిసి శుక్రవారం నివాళులర్పించిన అనంతరం రఘురామరాజు మాట్లాడారు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లతో సమానమైన నటనను ప్రదర్శించిన ఎస్వీఆర్‌ను తెలుగు ప్రజలు మరచిపోలేరన్నారు. రాష్ట్ర నటీ, నట, నాట్యవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ చిత్రాల్లో సైతం నాడు ఆయన నటనకు ప్రేక్షకులు నీరాజనాలు పలికారన్నారు. అనంతరం రఘురామరాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు నరసింహారావు, రామ్మోహనరావు, బడేటి ధర్మారావు, మార్కండేయ రాజు పాల్గొన్నారు.

రంగారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రఘురామరాజు, హజరత్తయ్య గుప్తా తదితరులు

అన్న క్యాంటీన్ వద్ద ఆక్రమణల నివారణ

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం ఆర్టీసీ వర్క్ షాపురోడ్డులోని అన్న క్యాంటీన్ వద్ద ఆక్రమణలను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. అన్న క్యాంటీన్ వద్ద ఇష్టం వచ్చినట్లుగా వాహనాలను నిలుపుతున్నారు. ఈ నేపథ్యంలో రహదారిపై బొల్లార్డ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఏఈ బాషా తెలిపారు.

The touch of Silk The Grace of Handlooms!
You are Invited to
INDIAN SILK GALLERY EXPO
Exclusively Designed Silk Expo for Weddings & Varamahalakshmi Festival

ENTRY FREE !! ENTRY FREE !!
Dates: 16th to 20th July 2025 (Last 2 Days Only)
Venue: A CONVENTION CENTRE Benz Circle, Vijayawada
Most Trusted Exhibition cum Sale of 100% Handloom Products
Exclusive Collection of Banarasi | West Bengal Boutique Items | Tassar Kantha & Printed | Chanderi / Maheshwari | Kota | Rajkot Patola, Bandhini of Kutch | Bengaluru Pure Crape Silks | Bihar & Jharkhand Tassar Dress Materials | Gadwal | Kalamkari | Kanchipuram | Paithani Sarees | Venkatagiri /Uppada Jamdhani Sarees and Cotton Dress Materials | Bed linens | Jewellery
Contact: 95735 53337 or 9000346337 info@indiansilkgallery.com

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME పటమటలంక బ్రాంచ్ (63641), బెంజ సర్కిల్ దగ్గర, పటమటలంక, విజయవాడ - 520010, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్, మేనేజింగ్ పార్ట్‌నర్: శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, తండ్రి : హనుమంతరావు, టి.ఎస్.నెం.108, డి.నెం. 11-24-43, జనరల్ పోస్ట్ ఆఫీస్ దగ్గర, భవ్యనారాయణ వీధి, విజయవాడ - 520001. 1. శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, తండ్రి : హనుమంతరావు, ఇ.నెం.5-65, రాముల వారి గుడి దగ్గర, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503. 2. కుమారి నన్నపనేని ప్రవల్లిక, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.4-169/1, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503 (మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్ యొక్క పార్ట్‌నర్స్ మరియు హామీదారులు). 3. శ్రీమతి ముప్పాళ్ళ సుధారాణి, భర్త : శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు, రాముల వారి గుడి దగ్గర, నీరుకొండ, మంగళగిరి, గుంటూరు - 522503 (మెస్సర్స్ శ్రీ వల్లి సిల్క్స్ & శారీస్ యొక్క హామీదారు).
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: సి.సి. ఖాతా నెం.42479685703.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము: తేది.04-07-2025 నాటికి రూ.4,17,89,054/- (అక్షరాల నాలుగు కోట్ల పదిహేడు లక్షల ఎనభై తొమ్మిది వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 05-07-2025, ఎన్‌పిఏ తేది: 18-06-2025.
V) ఆస్తి వివరములు: హైపోథికేషన్‌లో ఉన్న ఆస్తులు అనగా ప్రోగ్రెస్‌లో ఉన్న స్టాక్ / రా మెటీరియల్స్ స్టాక్స్, ఫినిష్డ్ గూడ్స్, స్పేర్స్, కంజుమబుల్స్, ప్లాంట్ & మెషినరీ మరియు డాక్యుమెంట్స్‌లో కంపెనీ తెలిపిన (షెడ్యూలు-బి) బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన ప్రసుత మరియు ప్రతిపాదిత ఇతర చర/ కరెంట్ అస్సెట్స్.
పైన చెప్పబడిన ఋణ గ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME పటమటలంక బ్రాంచ్ (63641), విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత/హామీదారు సంతకములు సరిగా లేనందున/నోటీసులు తిరిగి వచ్చినందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత / సహ ఋణగ్రహీత / హామీదార్లు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 05-07-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

వీధి దీపం ఏర్పాటు

స్పందనకు వందనం

☛ రాజీవ్‌నగర్ ఉడా కాలనీ ఎల్ ఐజీ-2లోని 63/278/21 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదు. ఎన్ని సార్లు చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు సమాచారం అందించారు. దానిపై ఈ నెల 18వ తేదీన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన వీఎంసీ ఏఈ ఎం.బాలసుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో దీపాన్ని ఏర్పాటు చేయించారు.

? సీతారాంపురం కూడలి నుంచి పుష్పా హోటల్ వైపు వెళ్లే వేముల శ్యామలాదేవి రోడ్డులో డాక్టర్ బ్రహ్మానందం ఆర్థోపెడిక్ వైద్యశాల వద్ద యూజీడీ పొంగి రోడ్డుపై పారుతోంది. అటుగా వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. - **స్థానికులు**

? మాచవరం ఎస్సారార్ కళాశాల పక్కనే గల వీఎస్ఎన్ వీధిలో చెత్త బాగా పేరుకుపోయింది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.. - **రామకృష్ణ, స్థానికుడు**

? దావు బుచ్చయ్య కాలనీ లచ్చన్ ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ ఎదురుగా రోడ్డు పక్కనే దారిన పోయేవాళ్లు చెత్త పడేసి వెళ్తున్నారు. దుర్వాసనతో పాటు దోమల వల్ల అపార్ట్‌మెంట్ వాసులతో పాటు చుట్టుపక్కల వారు ఇబ్బంది పడుతున్నారు. - **షరీఫ్, స్థానికుడు**

✔ సమస్య పరిష్కరిస్తాం. - **సీహెచ్ బాబూ శ్రీనివాస్, ఏఎంహెచ్‌వో, వీఎంసీ** - సీతారాంపురం, న్యూస్‌టుడే

సమ్మె విరమించి విధుల్లో చేరండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులు కొందరు సమ్మెలో ఉండడంతో సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని నగరపాలక సంస్థ తెదేపా ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి తెలిపారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కూటమి కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరపాలక సంస్థ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నందున వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. నీటిసరఫరా, యూజీడీ, పార్కులు, వీధి దీపాల విభాగాల్లోని కార్మికులకు వేతనాలు పెంచనున్నట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నా, కొందరి మద్దతుతో పారిశుద్ధ్య కార్మికులు సైతం సమ్మెలోకి వెళ్లడం సరికాదన్నారు. సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు కొందరు విధుల్లోని వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కార్మికులను పావులుగా వాడుకుని సమ్మెలోకి వచ్చేలా చేస్తున్నాయని ఆరోపించారు. కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, దేవినేని అపర్ణ, వీర మాచినేని లలిత, మరుపిళ్ల రాజేష్, బుల్లా విజయకుమార్, అప్పాజీ, రత్నకుమారి పాల్గొన్నారు.

ప్రమాదాల కూడలి!

- వేగంగా టిప్పర్ల రాకపోకలు
- కనిపించని నివారణ చర్యలు

☛ ఇటీవల రాజీవ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు తన భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. పైపుల రోడ్డు కూడలి వద్ద ఓ టిప్పర్ అతి వేగంతో వచ్చి వారిని ఓవర్‌టేక్ చేసింది. ఆ వేగానికి వాహనం అదుపు తప్పి భార్యాభర్తలిద్దరూ కింద పడిపోయారు. చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

☛ పాయకాపురం ప్రాంతానికి చెందిన లలిత తన ఆరేళ్ల కుమారుడితో కలిసి పైపుల రోడ్డు కూడలి మీదుగా నడిచి వస్తున్న సమయంలో ఓ లారీ వేగంగా వచ్చి ఆ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టబోయింది. సడన్ బ్రేక్ వేయడంతో తల్లీకుమారులిద్దరూ కింద పడిపోయారు. ఇద్దరికీ ఏం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పాయకాపురం, న్యూస్‌టుడే

పాయకాపురం పైపుల రోడ్డు కూడలిలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోజుకు కనీసం రెండు ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నపాటి గాయాలతో బయటపడుతున్నారు. టిప్పర్ల అతి వేగం, వేగ నిరోధకాలు లేకపోవడం, ట్రాఫిక్ పోలీసుల గస్తీ కొరవడడం, అనుమతి లేకున్నా భారీ వాహనాలు యథేచ్ఛగా రాకపోకలు సాగించడం అందుకు కారణాలు.

పాయకాపురం పైపుల రోడ్డు కూడలి

వాస్తవానికి ఉదయం ఆరున్నర గంటల తర్వాత నుంచి రాత్రి 10.30 గంటల వరకు నగరంలోకి లారీలకు అనుమతి లేదు. ఇన్నర్ రింగ్ మార్గమైన రామవరప్పాడు, పాయకాపురం, కండ్రిక కూడలి నుంచి పైపుల రోడ్డు కూడలి మీదుగా జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి లారీలు వచ్చిపోతున్నాయి. జక్కంపూడి కాలనీ, పైపుల రోడ్డు కూడలిలో ట్రాఫిక్ పోలీసుల గస్తీ నిలిచింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఫలితంగా పైపుల రోడ్డు కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది.

పని చేయని సిగ్నల్స్..

★ పైపుల రోడ్డు కూడలి ఎంతో కీలకం. లక్షల సంఖ్యలో వాహనాలు ప్రతి రోజు ఈ మార్గం నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. అటువంటి ప్రధాన రహదారి కూడలిలోనే సుమారు పదుల కొద్దీ గుంతలు దర్శనమిస్తున్నాయి. లారీల వేగానికి క్షణం వేసే బారికేడ్లు అసలు కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. కండ్రిక మార్గం, జక్కంపూడి వైఎస్సార్ కాలనీ మార్గంలో గుంతలతో సతమతమవుతున్నామని ద్విచక్రవాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ పైపుల రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నా పని చేయడం లేదు. ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాల్సిన పోలీసులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పలితంగా కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలంతా కోరుతున్నారు.

‘సుపరిపాలనలో తొలి అడుగు’కు ఆదరణ బాగు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమానికి ప్రజల ఆదరణ బాగుందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంతా కృష్ణమోహన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహణ పరంగా సెంట్రల్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆరో స్థానం, ఉమ్మడి కృష్ణాలో మొదటి స్థానంలో నిలిచిన సందర్భంగా శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో నాయకులు కేక్ కోశారు. ఉమా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమా నిత్యం ప్రజల సమస్యలు వింటూ పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సిబ్బందిని కొనసాగించాలని విజ్ఞప్తి

విజయవాడ(గాంధీనగర్): రాష్ట్రంలోని ప్రముఖ స్థానిక కట్టడాలైన అమరావతి, నాగార్జునకొండ, భట్టిప్రోలు, గుంటుపల్లి, లేపాక్షి తదితర ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ క్యాజువల్ లేబర్‌ను కొనసాగించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం హనుమంతరాయ గ్రంథాలయంలో కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ పరిధిలో పని చేస్తున్న క్యాజువల్ వర్కర్స్ రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 20 ఏళ్లుగా 150 మందికిపైగా పని చేస్తున్నారని, లిఖిత పూర్వక ఉత్తర్వులు ఇవ్వకుండా, మౌఖిక ఆదేశాలతో మూడు నెలలుగా విధులు చేయనివ్వడం లేదని అన్నారు. ఆయనా కార్మికుల విధులకు హాజరై పనులు చేస్తున్నారని తెలిపారు. వారిని అధికారులు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు వెంకటరత్నం, చూడామణి, బాబు, ధర్మారావు, వీరేంద్ర, వెంకటేష్, అమృతకుమార్, గజ్జలయ్య గోపి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో దోమల నిర్మూలనకు అందరూ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అధికారి అర్జునరావు సూచించారు. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, పాతబస్తీలోని వివిధ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణపై జిల్లా వైద్యఆరోగ్య శాఖ, మలేరియా విభాగం సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలు చేపట్టారు. దోమల నివారణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మలేరియా సిబ్బంది వివిధ డ్రెయిన్లు, పల్లపు ప్రాంతాల్లో లార్వా నిర్మూలనకు మందులు చల్లారు. ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు.

విద్యుత్తు ఉండని ప్రాంతాలు నేడు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: పైపుల రోడ్డు ఫీడర్‌లోని తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు షాదీఖానా రోడ్, నూజివీడు రోడ్డు, కృష్ణ హోటల్ సెంటర్, దుర్గాబార్ రోడ్, తిలక్ రోడ్, యార్డ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల తనిఖీలు, మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు హనుమాన్‌పేట వీధి, జెండా వీధి, గోగా వారి వీధి, రామమందిరం వీధి, చింతా వారి వీధి, దాసూరి వీధి, మసీదు వీధి, జలీల్ వీధి, దుర్గయ్య వీధి, మోహిద్దీన్ వీధి తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు.

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు ముత్యాలంపాడు సెక్షన్ పరిధిలోని జీఎస్ రాజు రోడ్, ఒగురు వారి వీధి, దాట్ల బ్రహ్మరాజు వీధి, దేవాలయం వీధి, సుబ్బరాజు వీధి, బెజ్జం వారి వీధి, శివాలయం, గొట్టుముక్కల ప్రభుత్వ పాఠశాల, పశుసంవర్ధక శాఖ కార్యాలయం, గవర్నమెంట్ ప్రెస్, అంబేడ్కర్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు.

☛ గాంధీనగర్ సెక్షన్ పరిధిలోని లక్ష్మణరావు వీధి, సుబ్బారావు వీధి, బేగ్ వీధి, మంచాల వారి వీధి, బత్తుల వారి వీధి, ఖాదర్ వీధి, డేవిడ్ వీధి, గంటివారి వీధి, గుర్రాల వారి వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న ధర్నా చౌక్‌లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ఎండీ రఫీ, ఎస్. కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీ నగర్‌లోని పీడీఎస్‌యూ కార్యాలయంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, విలీన ప్రక్రియ వల్ల పాఠశాలలు మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అన్ని విభాగాల్లో పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు భాను, రూపశంకర్, నాగరాజు, శ్రీను, షాహిద్, నవీన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి ఆణిముత్యం ఎస్వీఆర్

నివాళులర్పిస్తున్న సాంబశివరావు, తెదేపా నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తెలుగు జాతి ఆణిముత్యం స్వర్గీయ ఎస్.వి.రంగారావు అని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా శుక్రవారం దుర్గాపురంలోని వంగవీటి మోహనరంగా ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎస్వీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రంగారావు అని సాంబశివరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి జయరాజు, కార్యదర్శి మల్లంపల్లి సురేష్‌బాబు, ఇజ్జాడ దుర్గారావు, బత్తుల శివ, యర్రంశెట్టి శ్రీను, నారాయణ, కొండయ్య, గుంట రాము తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విజయవాడ(గాంధీనగర్): స్థానిక వెహికల్ డిపో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వైకాపా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వెహికల్ డిపో వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవో 36 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, సమస్యల పరిష్కారం కోసం గత నెల 25వ తేదీ నుంచి హెల్పర్లు, మెకానిక్‌లు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. హెల్పర్లకు రూ.21 వేలు, మెకానిక్‌లకు రూ.24 వేలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు కార్మికుడు మరణిస్తే.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర విజయవంతం చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సంచులు, వస్తువుల వినియోగంలో కలిగే అనర్థాలపై నగర ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. అధికారులు, సిబ్బందితో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, విక్రయించే వారిపై జరిమానా విధించాలని ఆదేశించారు. నగరంలో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని స్థాయిల్లోనూ కృషి చేయాలని కోరారు. మూడు సర్కిల్ కార్యాలయాలు, వార్డు సచివాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

‘ప్రజల సొమ్మును ధారాదత్తం చేయడం తగదు’

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: ప్రజల సంపదను స్వాములు, బాబాలకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నించడం తగదని ప్రజా సంఘాల ప్రతినిధులు అన్నారు. పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతిని రాష్ట్ర పండగగా ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దానిపై ఎంబీ విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చర్చా వేదిక నిర్వహించారు. కమిటీ కార్యదర్శి వెలగా శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు. హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. బాబాలు, స్వాములు నేరారోపణలను ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. మోతుకూరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ పేర్లతో ఉన్న ఆశ్రమాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని ఆరోపించారు. మురళీధర్, వెనిగళ్ల మురళి, దివి కుమార్, ఆర్.పిచ్చయ్య, జి.సత్యనారాయణ, కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతో సైబర్ మోసాలకు అడ్డుకట్ట

పాయకాపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే అందరూ సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డాన్‌బాస్కో నవజీవన్ బాల భవన్ కో-ఆర్డినేటర్ దుర్గాదేవి అన్నారు. అవగాహనతో సైబర్ మోసాలకు అడ్డుకట్ట పడుతుందని వివరించారు. రాజీవ్‌నగర్‌లోని మహిళలకు, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. ఎవరైనా అటువంటి ఘటనలకు పాల్పడితే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.

రూ.19.75 లక్షలతో భూగర్భ డ్రెయినేజీ పైపులైన్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూర్యారావుపేట వెంకటరత్నం వీధిలో భూగర్భ డ్రెయినేజీ పైపులైన్ పనులు వేగంగా సాగుతున్నాయి. వీధిలో తరచూ భూగర్భ డ్రెయినేజీ నిలిచిపోతుండడంతో ప్రత్యామ్నాయ లైను వేయాలని నిర్ణయించారు. దాంతో రూ.19.75 లక్షలతో కొత్త పైపులైను వేయాలని నిర్ణయించారు. దానికి సంబంధించి వారం రోజులుగా పనులు వేగంగా సాగుతున్నాయి. మరో వారం రోజుల్లో ప్రత్యామ్నాయ పైపులైను పనులు పూర్తి చేస్తారని అధికారులు వెల్లడించారు.

పైపులైను వేసేందుకు సీసీ రోడ్డు తవ్వుతున్న సిబ్బంది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఎప్పటికప్పుడు చెత్త తొలగించండి

అజిత్‌సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటర్‌లో రహదారి వెంబడి చెత్త పేరుకుపోతోంది. వాటికి సమీపంలోనే పాఠశాల కూడా ఉంది. తీవ్ర దుర్వాసన వెలువడుతున్న నేపథ్యంలో పిల్లలు, అటుగా రాకపోకలు సాగించే స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దోమలు వ్యాప్తి కూడా అధికంగా ఉందని, అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే**

కుంగుతున్న రహదారి.. ఎర్రజెండా రక్షణ

కేదారేశ్వరపేట రైతుబజారు సమీపంలో రహదారి కుంగి గొయ్యి పడింది. ప్రమాద సూచికగా స్థానికులు ఎర్రజెండా పాతారు. రైతుబజార్‌కు వచ్చే వందలాది మంది ఈ మార్గం నుంచే వెళ్తారు. అయోధ్య నగర్, సింగ్‌నగర్, దేవీనగర్ వాసులు రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గం ఇదే. అధికారులు స్పందించి వేలాది లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలు తిరిగే ఆ మార్గంలో గొయ్యిని సరి చేయాలని, అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. **- మధురానగర్, న్యూస్‌టుడే**

అజిత్‌సింగ్‌నగర్ జలమయం

రహదారిపై వర్షం నీటిని తొలగిస్తున్న వీఎంసీ సిబ్బంది

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ పరిధిలో శుక్రవారం ఉదయం కురిసిన వర్షం కారణంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. నీటి నిల్వలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని గమనించిన నగరపాలక సంస్థ ఏఈ సతీష్ వెంటనే స్పందించారు. తమ సిబ్బందిని పంపి లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షం నీటిని ట్యాంకర్ల సహాయంతో తొలగింపజేశారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాచవరం, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విజయవాడ ఫిక్కీ ఫ్లో సీనియర్ వైస్ ఛైర్‌పర్సన్ మల్లినేని సుప్రియ అన్నారు. మాచవరంలోని సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల (మహిళలు)లో ఫిక్కీ ఫ్లో సౌజన్యంతో ‘సాంకేతిక ప్రపంచంలో మహిళా సాధికారత’పై అయిదు రోజుల పాటు జరిగిన కార్యశాల శుక్రవారం ముగిసింది. సుప్రియ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. సంఘ సేవకురాలు ప్రభ మాట్లాడుతూ విద్యార్థినులు సమకాలీన అవసరాలకు అనుగుణంగా విద్యార్జనలో రాణించాలని కోరారు. కార్యశాలలో జీవితానికి, ఉద్యోగ జీవితానికి సంబంధించిన ఎన్నో మెలకువలు నేర్చుకున్నామని విద్యార్థినులు తెలిపారు. ప్రిన్సిపల్ వల్లూరు నీరజ అధ్యక్షత వహించగా.. ఫిక్కీ ఫ్లో కార్యదర్శి సుమ, సంయుక్త కార్యదర్శి దీప్తి, సభ్యులు తులసి, సౌజన్య హాజరయ్యారు. కార్యశాలలో పాల్గొన్న 81 మందికి ధ్రువపత్రాలు అందజేశారు. నిర్వాహకులు సుధారాణి, లావణ్య, నాగలక్ష్మి, సత్యవాణి, బాలకృష్ణ, అరుణ, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న సుప్రియ

డివిజనల్ పంచాయతీ కార్యాలయ ఉద్యోగిని అదృశ్యం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విజయవాడ బీసెంట్ రోడ్డులోని డివిజనల్ పంచాయతీ కార్యాలయంలో పని చేసే గజ్జల లక్ష్మి (40) గురువారం నుంచి కనిపించడం లేదంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వెలగలేరు గ్రామానికి చెందిన లక్ష్మి గతంలో సాధనిక ముత్యాలంపాడులో సచివాలయ కార్యదర్శిగా కొన్నాళ్లు చేశారు. నాలుగు నెలల కిందట డిప్యూటేషన్‌పై విజయవాడ బీసెంట్ రోడ్డులోని డివిజనల్ పంచాయతీ కార్యాలయానికి వచ్చారు. ఈ నెల 17వ తేదీన విధుల కోసం ఇంటి నుంచి కార్యాలయానికి వెళ్లారు. ఆమెను తీసుకువచ్చేందుకు సాయంత్రం 5 గంటల సమయంలో కుమారుడు కార్యాలయం వద్దకు వెళ్లగా కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త సుబ్బారావు గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాత పుస్తకాల పంపిణీ

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఫర్నిచర్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నగరపాలకసంస్థ పాఠశాలల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గ్రంధి శ్రీనివాస్, కార్యదర్శి గార్లపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పేద విద్యార్థులకు చేయూత, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభ్యులు పలగాని ఆంజనేయులు, గార్లపాటి రాంబాబు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకురాలి పేరుతో మోసం

కృష్ణలంక, న్యూస్‌టుడే: వైకాపా నాయకురాలిగా పరిచయం చేసుకున్న మహిళ ఇళ్లు, ఉద్యోగాల పేరుతో పలువురిని మోసగించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. కృష్ణలంక పోలీసుల కథనం మేరకు ప్రభుత్వాసుపత్రి అత్యవసర విభాగంలో గతంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే తాళ్లూరి నాగరాణి కృష్ణలంక 21వ డివిజన్ పచ్చమేడ బజారులో నివాసం ఉండేవారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక తనకు ఆపార్టీ ఉన్నత స్థాయి వ్యక్తులతో పరిచయాలు ఉన్నందున ఇళ్లు, ఉద్యోగాలు, రుణాలు, పింఛన్లు ఇప్పిస్తానంటూ కృష్ణలంక ప్రాంతానికి చెందిన పలువురి మహిళలను నమ్మించింది. ఆ మాటలు నమ్మిన అమాయక మహిళలు వివిధ పథకాలు లభిస్తాయన్న ఆశతో ఆమెను ఆశ్రయించారు. ఈక్రమంలో 2022లో కృష్ణలంక ఆనందభవన్‌రోడ్డుకు చెందిన కె.వెంకటశ్రీలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిమిత్తం పలు దఫాలుగా నాగరాణికి రూ.4 లక్షలు ఇచ్చింది. రోజలు గడుస్తున్నా ఇల్లు రాకపోవడంతో ఆమెను నిలదీసి డబ్బులు తిరిగివ్వమని అడగ్గా ఇవాళ, రేపు అంటూ తిప్పసాగింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు గత నెల 12న కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మోసం కేసు నమోదు చేశారు. మరోవైపు తనకు రైల్వే పార్సిల్ విభాగంలో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తామంటూ విడతల వారీగా నాగరాణి రూ.7 లక్షలు తీసుకున్నట్లు కృష్ణలంక కోతమిషన్ రోడ్డుకు చెందిన సన్నిధి రజని ఇటీవల సీపీ స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును సీపీ కార్యాలయం కృష్ణలంక పోలీసులకు రిఫర్ చేయడంతో శుక్రవారం దీనిపైనా కేసు నమోదు చేశారు. ఇలా పలువురి వద్ద ఇళ్లు, రుణాలు, ఉద్యోగాలు, పింఛన్ల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు పేర్కొన్న పోలీసులు విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అత్త మాట్లాడ లేదని.. అల్లుడి ఆత్మహత్యాయత్నం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: న్యూరాజరాజేశ్వరిపేటలో అత్త మాట్లాడ లేదన్న కారణంతో అల్లుడు గ్యాస్ లీక్ చేసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు... బేతంచర్ల వెంకట జానకిరామ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. భార్య వెంకటదేవి, అత్త రమాదేవితో కలిసి వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. గురువారం రాత్రి అత్తకు, అల్లుడికి గొడవ జరిగింది. దాంతో న్యూరాజరాజేశ్వరిపేటలోని తండ్రి వెంకటస్వామి వద్దకు వచ్చాడు. శుక్రవారం ఉదయం అత్తకి ఫోన్ చేశాడు. ఆమె మాట్లాడలేదు. మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాడు. ఆవేశంతో వంట గదికి వెళ్లి గ్యాస్ లీక్ చేశాడు. అత్త వచ్చి మాట్లాడితే తప్ప తాను బయటకు రానని తెగేసి చెప్పాడు. వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు, స్థానికులు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని అతడిని సముదాయించేందుకు యత్నించారు. అందుకు ఆయన స్పందించకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది సహాయం కోరారు. ఇంతలో అతడిని పోలీసులు మాటల్లో పెట్టి కాలయాపన చేశారు. ఈలోగా బండలో గ్యాస్ అయిపోయింది. తరువాత వంట నూనె తనపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. చివరికి పోలీసులు అతడి భార్య, అత్తను పిలిపించారు. వారిని చూసి జానకిరామ్ బయటకు వచ్చాడు. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పోలీసులు అతన్ని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మళ్లీ ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపారు.

నూనె పడిన దుస్తులను జానకిరామ్ నుంచి తొలగిస్తున్న పోలీసులు

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రాఘవయ్యపార్క్ కూడలి (కృష్ణలంక), న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ అధ్యక్షుడు కె.కామయ్య డిమాండ్ చేశారు. బాలోత్సవ భవన్‌లో శుక్రవారం సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు తక్షణం బకాయిల చెల్లింపు చేపట్టి, 2019 నుంచి నిధుల వినియోగంపై ప్రత్యేక ఆడిట్, సమగ్ర సమీక్ష చేయాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
అనకాపల్లి
శనివారం 19 జులై 2025

UPTO 50 % OFF

లక్కీ ఆడి సేల్
ఇదిగా సర్ ప్రైజ్!

LUCKY
shopping mall
WOMEN • MEN • KIDS

జగదాంబ సెంటర్
దాబా గార్డెన్స్ - గోపాలపట్నం
గాజువాక - అనకాపల్లి

GENERAL SAREES

ప్రింటెడ్ జార్జెట్ శారీస్ 95/- ~~195/-~~	మంగళగిరి ప్రింటెడ్ శారీస్ 99/- ~~199/-~~	వారాహి పట్టు శారీస్ 149/- ~~299/-~~
కేరళ కాటన్ శారీస్ 199/- ~~399/-~~	కుబేరా పట్టు శారీస్ 249/- ~~499/-~~	దివ్య పట్టు శారీస్ 299/- ~~599/-~~
బెంగాలీ కాటన్ శారీస్ 5pcs @ 499	శ్రీకళా శారీస్ 5pcs @ 999	సూపర్ ఫాస్ట్ కాటన్ శారీస్ 4pcs @ 899
ఇక్కత్ మస్లిన్ శారీస్ 4pcs @ 999	పూర్వి సిల్క్ శారీస్ 3pcs @ 799	గ్రీన్ మ్యాంగో శారీస్ 3pcs @ 899
ధరణి పట్టు శారీస్ 349/- ~~699/-~~	మోతి మహల్ బ్లౌజ్ శారీస్ 379/- ~~699/-~~	కాంచీపురం పట్టు శారీస్ 399/- ~~799/-~~
సాఫ్ట్ శిల్క్ శారీస్ 499/- ~~999/-~~	మందాకిని పట్టు శారీస్ 549/- ~~1099/-~~	శిల్క్ ఎంబోజ శారీస్ 599/- ~~1199/-~~
రుద్ర పట్టు శారీస్ 699/- ~~1399/-~~	భాగ్యశ్రీ వర్క్ శారీస్ 749/- ~~1599/-~~	నక్షత్ర పట్టు శారీస్ 899/- ~~1499/-~~
డ్రీమ్ వర్క్ శారీస్ 999/- ~~1999/-~~	గంగోత్రి పట్టు శారీస్ 1099/- ~~2199/-~~	గాయత్రి పట్టు శారీస్ 1199/- ~~2399/-~~

LADIES WEAR

6 లెగ్గింగ్స్	399/-
7 డ్రెస్ మెటీరియల్స్	499/-
7 కుర్తిస్	499/-
4 ఫ్యాన్సీ కాటన్ టాప్స్	499/-
3 కుర్తి సెట్	899/-
5 బొటమ్స్	499/-
2 కార్డ్ షర్ట్	799/-
4 వెస్టర్న్ టాప్స్	999/-
7 టీ- షర్ట్స్	499/-
4 వెస్టన్ షార్ట్ ఫ్రాక్స్	999/-
4 నైటీస్	499/-
షరార	UPTO 30% OFF

PATTU SAREES

శ్రీ వేదా పట్టు శారీస్ ₹ ~~2499/-~~ ₹ 1249/-	కంచి పడయా శారీస్ ₹ ~~3999/-~~ ₹ 1999/-	సహస్ర పట్టు శారీస్ ₹ ~~4999/-~~ ₹ 1999/-	యశోద బ్రోకేడ్ శారీస్ ₹ ~~2999/-~~ ₹ 5999/-
క్యాటలాగ్ శారీస్ UP TO 30%	గద్వాల్ UP TO 40%	డిజైనర్ వర్క్ శారీస్ UP TO 50%	కలంకారి గద్వాల్ ₹ ~~499/-~~ ₹ 899/-

డిజిటల్ ప్రింటెడ్ హాఫ్ శారీస్ ~~599/-~~ 1199/-

MENS WEAR



OXEMBERG COOLCOLORS TWILLS BLUE JERSEY
Buy 2 @ 1599/-

CANOE ROOKIES CRIMSOUNE CLUB spykar
BUY 2 GET 50% OFF

MUFTI
Flat 50% Off

LINEN CLUB parx U.S. POLO ASSN.
Buy 2 Get 2 FREE

Branded Tracks 2@499/-

KILLER Levi's FLYING MACHINE
Buy 1 Get 1 FREE

Jeans 2@899/- to 1499/-

Shirts 2@899/- to 1499/-

Cottons 2@899/- to 1499/-

HANDLOOM

4 డోర్ కర్టెన్స్ ₹ 299	4 బెడ్‌షీట్స్ ₹ 499 (4x6)
5 బెడ్‌షీట్స్ ₹ 999 (6x6)	పిల్లోస్ 1+1 ₹ 99
4 టవల్స్ ₹ 199	7 పెట్టీ కోట్స్ ₹ 499

KIDS WEAR

1+1 & COMBO OFFERS

*T&C Apply

(c) eenadu

ఈనాడు అనకాపల్లి

శనివారం 19 జులై 2025

డిపో దూరమై.. మోత భారమై..

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండలం జెడ్.జోగింపేట, నేరేడుబంద, అజేయపురం, బంగారుబంద తదితర పది గ్రామాల్లో 300 వరకు రేషన్‌కార్డులు ఉన్నాయి. కార్డుదారులంతా కల్యాణపులోవలోని జీసీసీ సేల్స్ డిపోకు వచ్చి బియ్యం సహా నిత్యావసర సరకులు విడిపించుకుని వెళ్తుంటారు. నేరేడుబంద తదితర ఆదివాసీ గ్రామాల్లోని వారు 13 కి.మీ. దూరంలోని కల్యాణపులోవ జీసీసీ డిపోకు వచ్చి బియ్యం, ఇతర నిత్యావసర సరకులు విడిపించుకోవాల్సిందే. బియ్యం మూటలను కావిళ్లపై కట్టుకొని మగవారు భుజాలపైనా, మహిళలు నెత్తిపైన పెట్టుకుని కొండల మధ్యలోంచి మోసుకు వెళ్లాల్సి వస్తోంది. ఈ బాధలు తీర్చేలా జెడ్.జోగింపేటలో రేషన్ డిపోను ఏర్పాటు చేయాలని గిరిజనులు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు, పీవీటీజీ గిరిజన సంఘం నాయకులు గమ్మిలి వాసు, పి.చంద్రయ్య తదితరులు కోరుతున్నారు.

బియ్యం మూటలు కావిళ్లకు కట్టి మోసుకెళ్తున్న ఆదివాసీలు

ఇంటి పన్నుల స్వాహాపై విచారణకు ఆదేశం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పంచాయతీలో ఇంటి పన్నుల స్వాహా వ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారి సందీప్ స్పందించారు. ఆర్థికపరమైన తప్పిదాలపై విచారణకు ముగ్గురు అధికారులతో కూడిన బృందం ఏర్పాటు చేశారు. ఈ బృందంలో నర్సీపట్నం డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.ఎస్. ఎస్.ఎన్.మూర్తి, దేవరాపల్లి ఉప ఎంపీడీఓ ఎస్.కె.వి.ప్రసాద్, భోగాపురం పంచాయతీ కార్యదర్శి బి.సత్యనారాయణ సభ్యులుగా ఉన్నారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి వారం రోజుల్లో విచారణ నివేదిక ఇవ్వాలని డీపీఓ ఆదేశించారు.

యర్రవరంలో...

తలుపు తీస్తే తడాఖా చూపిస్తాం!

ఎలమంచిలిలో మర్కటాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. యర్రవరం, రామ్‌నగర్, తులసీనగర్, ఒరుగుంటివారి వీధుల్లో వందల సంఖ్యలో గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నాయి. తలుపు తీస్తే చాలు.. ఇంట్లో చొరబడి వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. ఇంట్లో ఆహారపదార్థాలను ఎత్తుకెళ్లిపోతున్నాయి. మేడపై దుస్తులను చించివేసి, పైపులైన్లు ధ్వంసం చేస్తున్నాయి. పాఠశాలకు వెళ్లే చిన్నారులపై దాడిచేస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిని జనావాసాలకు దూరంగా తరలించాలని పట్టణవాసులు కోరుతున్నారు. – ఎలమంచిలి, న్యూస్‌టుడే

పాపం.. పసికందు

కాలువలో నవజాత శిశువు మృతదేహం

చోడవరం, న్యూస్‌టుడే: ఏ తల్లి కన్నబిడ్డో.. బొడ్డుపేగు కోసిన తడి ఇంకా ఆరలేదు. తల్లి పొత్తిళ్లలో వెచ్చగా ఉండాల్సిన నవజాత శిశువు.. విగతజీవిగా కాలువలో కనిపించింది. కళ్లు తెరిచి లోకాన్ని చూడకుండానే కన్నుమూయడం చూసిన అందరినీ కలచివేసింది. చోడవరం మండలం అంబేరుపురంలో శుక్రవారం తెల్లవారుజామునే ఓ నవజాత శిశువు బొడ్డుపేగుతో విగతజీవిగా మురుగు కాలువలో పడి ఉండటాన్ని గుర్తించారు. ఈ విషయం ఆనోటా ఈనోటా పాకి జంట గ్రామాలైన అంబేరుపురం-గోవాడ ప్రజలంతా సంఘటనా స్థలానికి వచ్చారు. విషయం తెలుసుకున్న సమగ్ర శిశు అభివృద్ధి, పోలీసులు అధికారులు అంబేరుపురం చేరుకుని విచారణ చేపట్టారు. డీఎన్ఏ పరీక్ష నిమిత్తం శిశువు మృతదేహాన్ని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. దీనిపై రావికమతం ఐసీడీఎస్ సీడీపీఓ వి.మంగతాయారు మాట్లాడుతూ.. అంబేరుపురం, గోవాడ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులందరినీ పరిశీలించాం. అందరూ సురక్షితంగా ఉన్నారు. గ్రామంలో ఎవరికైనా గర్భవిచ్ఛిత్తి జరిగిందా అనే అంశంతోపాటు యువతుల విషయం ఆరా తీయనున్నట్లు ఆమె తెలిపారు.

వివరాలు చెబితే పారితోషికం... అంబేరుపురంలో మురుగు కాలువలో పడేసిన పసికందు వివరాలు చెప్పిన వారికి పారితోషికం ఇవ్వనున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శుక్రవారం పరిశీలించారు. వివరాలు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. 94407 96090, 94929 52555, 80934-245033 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

సంఘటనా స్థలంలో స్థానికులు, పోలీసులు

దారి.. మహాదారుణం!

బీఎన్ రోడ్డు గోతులు పూడ్చడంలోనూ జాప్యమే

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

భీమిలి-నర్సీపట్నం (బీఎన్) రోడ్డు.. జిల్లాలోని రహదారుల్లో ప్రధానమైనది. 81 కి.మీ. పొడవుండే ఈ రోడ్డు చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలను కలుపుతుంది. రోజూ కొన్ని వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయి. 20 ఏళ్లలో దీనికి కనీసం ఒక్కసారి కూడా మరమ్మతులు చేయలేదు. దీంతో చాలా చోట్ల రూపురేఖలు లేకుండా పోయింది. గత ప్రభుత్వ హయాంలో మహాదారుణంగా తయారైంది. గత ఐదేళ్లలో 8 మందికిపైగా గోతుల్లో పడి మృతి చెందారు. 50 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. వందల సంఖ్యలో వాహనాలు మరమ్మతుకు గురయ్యాయి.

గ్రానైట్, క్వారీ వాహనాలు భారీగా తిరగడంతో బీఎన్ రోడ్డు పలుచోట్ల ఛిద్రమైంది. పాలకులు, అధికారులు దీని మరమ్మతులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ రోడ్డులో ప్రయాణమంటే నరకంలా తయారైందంటూ చోడవరానికి చెందిన కొంతమంది న్యాయవాదులు కోర్టులో పిటీషన్ వేశారు. దీంతో న్యాయాధికారి జిల్లా కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 26న కలెక్టర్‌తో సహా మరికొంతమంది అధికారులు న్యాయస్థానంలో హాజరు కావాల్సి ఉంది. దీంతో జిల్లా అధికారిక యంత్రాంగం ఆగమేఘాలపై తాత్కాలికంగా గోతులు పూడ్చే కార్యక్రమం చేపట్టింది. కనీసం ఈ పనులైనా సక్రమంగా చేస్తున్నారా.. అంటే అదీ లేదు. మొత్తం గోతులు పూడ్చడం మానేసి కేవలం పెద్దగుంతలను మాత్రమే కప్పుతున్నారు. వాటిలోనూ కంకర, మట్టి వేసి రోలర్ తిప్పి.. మమ అనిపించేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పనులు ఇప్పటికీ ప్రారంభించలేదు. అధికారులు న్యాయస్థానంలో సమాధానం చెప్పేందుకు తూతూమంత్రంగా పనులు చేస్తున్నారని వాహనదారులు మండిపడుతున్నారు. నాలుగు రోజులు వానలు పడితే ఇప్పుడు కప్పిన మట్టి కొట్టుకుపోయి మళ్లీ గోతులు తేలుతాయి. పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గోవాడ కర్మాగారం సమీపంలో చెరువును తలపించే గుంత

నిధులిచ్చినా పనులు శూన్యం: చోడవరం మండలం గంధవరం నుంచి నర్సీపట్నం వరకు, బుచ్చెయ్యపేట మండలం వడ్డాది నుంచి మాడుగుల మండలం తాటిపర్తి వరకూ రహదారి అభివృద్ధికి గత ప్రభుత్వంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) రూ. 110 కోట్లు మంజూరు చేసింది. కానీ.. వైకాపా ప్రభుత్వం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో గుత్తేదారు పనులు గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పనుల్లో పురోగతి లేదు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు: బీఎన్ రోడ్డు అధ్వానంపై న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది వాస్తవమే. రోడ్డు పరిస్థితిని మేమూ గుర్తించాం. గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. తొలుత ప్రజలకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేస్తున్నాం. తర్వాత పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపడతాం.
– సాంబశివరావు, ఆర్అండ్‌బీ ఈఈ, అనకాపల్లి

శాకంబరి.. శక్తిస్వరూపిణి

అనకాపల్లి సతకంపట్టు వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారు శుక్రవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రకరకాల పండ్లు, కూరగాయలతోపాటు పండుమిర్చి, మొక్కజొన్నలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. – అనకాపల్లి, న్యూస్‌టుడే

20 మంది ఉపాధ్యాయులకు షోకాజ్

అనకాపల్లి పట్టణం, నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో పనిచేస్తున్న 20 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు శుక్రవారం వెల్లడించారు. ఐదు రోజులుగా ఐరిస్ హాజరు వేయని కారణంగా వీరికి నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. వీరిలో ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో తప్పనిసరిగా రెండుపూటల నిర్దేశించిన సమయంలో ఐరిస్ హాజరు వేయాలన్నారు. తొలి చర్యగా ఐదు రోజులు హాజరు వేయనివారిపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి నోటీసు: గొలుగొండ మండలం సీహెచ్.నాగాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ ఏప్రిల్ 30న పదవీ విరమణ చేశారు. జులై 7 నుంచి 18 వరకు యాప్‌లో హాజరు నమోదులో సమయం పాటించలేదని ఈయనకు నోటీసు జారీ చేశారు. దీనిపై డీఈఓ అప్పారావు నాయుడును వివరణ కోరగా ఉపాధ్యాయుడు జి.సత్యనారాయణ పదవీ విరమణ చేసిన సమాచారం గొలుగొండ మండల విద్యాశాఖాధికారి జిల్లా కార్యాలయానికి పంపలేదన్నారు. దీనిపై విచారణ చేస్తామన్నారు.

ఈ బుడుగు.. చిచ్చరపిడుగు

- అద్భుతం చిన్నారి జ్ఞాపకశక్తి
- విద్యార్థినికి, ఉపాధ్యాయుడికి మంత్రి లోకేశ్ అభినందన

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బాపడుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఆరాధ్య 'మైండ్ మ్యాపింగ్' ప్రతిభకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ముగ్ధుడయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా స్పందించి 'మైండ్ మ్యాపింగ్.. మైండ్ బ్లోయింగ్. చిన్నారి ఆరాధ్యకు నా ఆశీస్సులు' అంటూ పోస్ట్ చేశారు. చిన్నారిని చిచ్చర పిడుగులా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయుడు కె.గంగాధర్‌కు అభినందనలు తెలిపారు. పిల్లల ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ఉపాధ్యాయులు కృషి తోడైతే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకెన్నో అద్భుతాలు సాధించవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

✦ ఒడిశాలోని జయపురానికి చెందిన చిన్నారి ఆరాధ్య తండ్రి అజయ్‌కుమార్ ఉపాధి కోసం ఏడాది క్రితం పరవాడ మండలానికి వచ్చారు. స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్నారు. పరవాడ మండలం భరణికం శివారున నివాసం ఉంటున్నారు. చిన్నారిని ఈ ఏడాది జూన్‌లో బాపడుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారు. చిన్నారి చురుగ్గా ఉండటంతోపాటు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉందని ఉపాధ్యాయుడు కోరుపోలు గంగాధర్ గ్రహించారు. ఈ మేరకు చిన్నారికి 'మైండ్‌మ్యాపింగ్'లో శిక్షణ ఇచ్చారు. ఆంగ్ల అక్షరాలతో కూడిన కార్డులను కనిపించకుండా వెనక్కి తిప్పి బెంచీపై వరుసక్రమంలో కాకుండా వాటిని ఉంచారు. తరువాత ఆమె ఏ అక్షరం ఏ కార్డులో ఉందో గుర్తుపెట్టుకొని వరుస క్రమంలో వాటిని తీసింది. అలాగే.. ఒకటి నుంచి 20 వరకు అంకెలనూ ఇదే విధంగా గుర్తించింది. దీనిని ఉపాధ్యాయుడు గంగాధర్ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా.. మంత్రి దృష్టికి వెళ్లడంతో ఆయన ప్రశంసల వర్షం కురిపించారు.

ఎ నుంచి జడ్ వరకు మైండ్ మ్యాపింగ్ ప్రదర్శన చేసిన చిన్నారి ఆరాధ్య

గంగాధర్

అమాత్యా.. రైవాడపై దయ చూపరూ!

దేవరాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలోని జలాశయాల్లో ముఖ్యమైన రైవాడ నిర్వహణ లోపాలతో కొట్టుమిట్టాడుతోంది. దేవరాపల్లి, కె.కోటపాడు, చోడవరం తదితర మండలాలకు చెందిన 15,344 ఎకరాలతోపాటు విజయనగరం జిల్లా వేపాడ మండలానికి చెందిన అదనపు ఆయకట్టు 6 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు దీనిని 40 ఏళ్ల కింద నిర్మించారు. విశాఖ నగరానికి ప్రతిరోజూ 50 క్యూసెక్కుల తాగునీరు ఈ జలాశయం ద్వారానే అందిస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రైవాడ నిర్వహణపై పాలకులు దశాబ్దాలుగా నిర్లక్ష్యం చేస్తూనే ఉన్నారు.

మధ్యతరహా నీటిపారుదలకు చెందిన ఈ జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 3.6 టీఎంసీలు. దీని అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు. 1990లో వచ్చిన భారీ వరదకు జలాశయ నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాద స్థాయిని దాటింది. 65 వేల క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన గేట్లపై నుంచి సుమారు లక్ష క్యూసెక్కులు ప్రవహించింది. ఈ ఉద్ధృతికి స్పిల్‌వే బాడీవాల్‌పై నుంచి కింద వరకు బీటలు వారింది. కుడి, ఎడమ కాలువల ప్రధాన తూములు సైతం బీటలువారాయి. అంతేకాకుండా వాటికి అమర్చిన రెగ్యులేటింగ్ గేట్లు సైతం వంగిపోయి పూర్తిగా దెబ్బతిన్నాయి. మట్టిగట్టు సైతం చాలాచోట్ల జారింది.

హెచ్చరించిన నిపుణుల బృందం

ఈ జలాశయాన్ని జాతీయ జలాశయాల భద్రతా మండలికి చెందిన నిపుణుల బృందం 2018-2019లో పరిశీలించింది. గతంలోలాగే వరద వస్తే జలాశయానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిర్ధారించింది. అత్యవసరంగా ఈ జలాశయం వద్ద అత్యవసరంగా చెయ్యాల్సిన పనులపై పలు కీలక సూచనలు చేసింది. తమ నివేదికని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీడబ్ల్యూసీకి (సెంట్రల్ వాటర్ కమిషన్) పంపించింది. ఈ నిపుణుల బృందం అనేక సూచనలు చేసింది. రేడియల్ గేట్లను అమర్చాలని, బీటలు వారిన పియర్స్‌తోపాటు పొర్లుకట్ట పునర్నిర్మాణం చెయ్యాలని, మట్టిగట్టు జారిన దగ్గర పటిష్ఠం చెయ్యాలని, సుమారు 6 మీటర్లు పొడవైన మట్టికట్టకు అనుసంధానంగా సర్వీసు రోడ్డు నిర్మించాలని కుడి, ఎడమ కాలువల ప్రధాన తూములను పునర్నిర్మించాలని సూచించింది.

336 కోట్లతో ప్రతిపాదన ... నిపుణులు చేసిన హెచ్చరిక నేపథ్యంలో ప్రమాదస్థితిలో ఉన్న ఈ జలాశయం వద్ద అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను డ్రిప్ (డ్యాం రీహేబిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రాం) కింద చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనుల కోసం రూ. 336 కోట్లు మంజూరు చెయ్యాల్సిందిగా ప్రపంచ బ్యాంకును కోరింది. గత వైకాపా ప్రభుత్వం దీని గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోనైనా దీనికి మోక్షం కలుగుతుందనే ఆశాభావాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ జలాశయం నుంచి సాగునీరందించే కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణకు తెదేపా ప్రభుత్వం రూ. 30 కోట్లతో జైకా నిధులు మంజూరు చేసింది. ఈ పనులు సైతం అసంపూర్తిగా ఉండిపోయాయి.

✦ రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన ఈ జలాశయాన్ని కాపాడుకోవడానికి ప్రస్తుత ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శతవిధాలా కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం చోడవరంలో పర్యటించనున్నారు. ఆయన ఈ జలాశయం పరిరక్షణపై దృష్టిసారించి పెండింగ్ పనులు పునః ప్రారంభించడంపై దృష్టి సారించాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

వెంకటాపురం-రాంబిల్లి రహదారిలో వృక్షం నేలమట్టం

కొమ్మలు కొట్టడమంటే ఇదా?

రాంబిల్లి-వెంకటాపురం రహదారికి ఇరువైపులా ఏడు కిలోమీటర్ల మేర 2015లో అటవీశాఖ అధ్వర్యంలో మొక్కలు నాటారు. దశాబ్ద కాలంలో అవి ఏపుగా ఎదిగాయి. ఈ మార్గాల్లో విద్యుత్తు తీగలు ఉండడంతో చెట్టు కొమ్మలు వీటిని తాకుతున్నాయి. విద్యుత్తు అధికారులు ఇటీవల తీగలను తాకుతున్న కొమ్మలు నరికిస్తున్నట్లు ప్రకటించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొమ్మలకు తొలగించకుండా చెట్లను మొదలంటూ నరికేశారు. ఏపుగా ఎదిగి ఆహ్లాదాన్ని అందిస్తున్న వృక్షాలను నరికేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయాన్ని ఏఈ ఎస్.నాగరాజు వద్ద ప్రస్తావించగా చెట్టు కొమ్మలను మాత్రమే తొలగించామని చెప్పారు. కొన్నిచోట్ల పొరబాటుగా కూల్చేసి ఉండవచ్చుని.. ఇకపై అలా జరగకుండా చూస్తామన్నారు. – రాంబిల్లి, న్యూస్‌టుడే

కార్యాలయాల్లో ప్లాస్టిక్ సీసాలపై నిషేధం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక సమావేశాల్లో ప్లాస్టిక్ సీసాల్లో తాగునీటి వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి శుక్రవారం ఎంపీడీఓలు, లైన్ విభాగాల క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా, గన్యా వంటి వ్యాధులు అధికంగా ప్రబలే ప్రమాదం ఉండడంతో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అవసరమైన అదనపు సిబ్బందితో బ్లీచింగ్ సామగ్రిని వినియోగించి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం దోమల నివారణకు నిరంతరం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే చేపట్టాలన్నారు. మెడికల్ కిట్లు సమయానికి అందుబాటులో ఉంచాలన్నారు. పురపాలక సంఘాల్లో యాంటీ లార్వా, ఫాగింగ్ ఆపరేషన్లు విస్తృతంగా చేపట్టాలన్నారు. పల్లె, పట్టణాల్లో ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ, వసతిగృహాల ప్రాంగణాల్లో గడ్డి, చెత్తను ఉపాధిహామీ పనుల్లో తొలగించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటిస్తూ చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు నివారించేందుకు పైపుల లీకేజీలను సరి చేయాలన్నారు. స్వచ్ఛత కోసం అవసరమైన క్లాప్‌మిత్రులను నియమించాలని, వారికి జీతాలను సకాలంలో చెల్లించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి అధికారి తప్పకుండా పాల్గొనాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

(c) eenadu

ప్రభుత్వ స్థలాల్లో చెట్ల అక్రమ నరికివేత

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్‌లో ఓ పరిశ్రమ ఏర్పాటుతో జిల్లా వ్యాప్తంగా కలపకు డిమాండు పెరిగింది. కేవలం వంట చెరకుకు వినియోగించే కంచె చెట్లుకూ గిరాకీ ఏర్పడింది. ఈ కలప టన్ను ధర రూ.1500 నుంచి రూ.2 వేల వరకు పలుకుతోంది. దీంతో ప్రభుత్వ స్థలాల్లో ఏపుగా ఎదిగిన చెట్లను అక్రమంగా నరికేస్తున్నారు. చెట్ల దుంగలను ట్రాక్టర్లపై లోడు చేసి దర్జాగా తరలించుకుపోతున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఉండే ప్రభుత్వ స్థలాల్లో ఇలాంటి చెట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించే అధికారం పంచాయతీలకు ఉన్నా పట్టించుకోవడం లేదు. రాంబిల్లి రహదారిలో ఉప్పరిగెడ్డ స్థలంలో ఏపుగా ఎదిగిన కంచె చెట్లను రెండు రోజులుగా నరికేస్తున్నారు. వెల్చూరు గ్రామానికి చెందిన ఓ నాయకుడు ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ కారె శివాజీ వద్ద ప్రస్తావించగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉప్పరిగెడ్డ వద్ద ట్రాక్టర్‌కు లోడుచేస్తున్న దుంగలు

పాడిరైతులకు అండ.. మినీ గోకులం

కలెక్టరేట్, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం మినీ గోకులాలకు శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో గత ఏడాది జిల్లాకు 813 మినీ గోకులం షెడ్లు మంజూరుకాగా వీటిలో 742 పూర్తి చేశారు. ప్రస్తుతం వాటికి చెల్లింపులు చేస్తున్నారు. రెండో విడతలో పంచాయతీకి రెండు చొప్పున మినీ గోకులాల ఏర్పాటుకు పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో 646 పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 1292 గోకులాల యూనిట్లు నిర్మించాలనేది ప్రతిపాదన.

మినీ గోకులం షెడ్డు

★ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. రైతులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థకు (డ్వామా) దరఖాస్తు చేసుకోవాలి.

యూనిట్ల వివరాలు: రెండు పశువుల యూనిట్ విలువ రూ. 1.15 లక్షలు, నాలుగింటికి రూ. 2.3 లక్షలు, ఆరింటికి రూ. 2.3 లక్షలుగా నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం కింద 90 శాతం రాయితీ రాగా, మిగిలిన 10 శాతం వాటా లబ్ధిదారులు చెల్లించాలి.

మేకలు, గొర్రెలకు: 20 గొర్రెలు, మేకల యూనిట్ విలువ రూ.1.30 లక్షలు, 50 జీవాలకు రూ.2.30 లక్షలు, 100 కోళ్ల షెడ్డుకు రూ. 87 వేలు, 200లు పైన ఉన్న వాటి యూనిట్ విలువ రూ. 1.32 లక్షలుగా నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం కింద 70 శాతం రాయితీ రాగా, మిగిలిన 30 శాతం లబ్ధిదారులు వాటా కింద చెల్లించాలి.

అనుమతులు రాగానే దరఖాస్తుల స్వీకరణ: జిల్లాలో 1292 మినీ గోకులాల యూనిట్లు ఏర్పాటుకు అడుగులు వేస్తున్నాం. ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మిస్తాం. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అనుమతులు రాగానే అర్హులైన రైతుల నుంచి గోకులాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తాం.

– బి.రామమోహనరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి

పరిహారం ఇచ్చాకే పనులు చేయండి

పొక్లెయిన్‌ను అడ్డుకుని పనులు ఆపుతున్న ఆక్రమణదారులు, రైతులు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కోడూరులో రహదారి విస్తరణ పనులను శుక్రవారం మరోసారి ఆక్రమణదారులు, రైతులు అడ్డుకున్నారు. పనులు చేయకుండా పొక్లెయిన్‌ను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. ఈ రహదారి విస్తరణలో నాలుగు ఎకరాల్లో 23 మంది ఆక్రమణదారులు భూములు కోల్పోతున్నారు. వీరంతా పరిహారం ఇవ్వకుండా పనులు ఎలా చేస్తారని వీఆర్వో రాజును ప్రశ్నించారు. పనులు చేస్తే ఉపేక్షించేది లేదని పొక్లెయిన్ తొట్టెలో కూర్చున్నారు. అనంతరం తహసీల్దార్ ఎం.భాస్కర అప్పారావు, ఆర్డీఓ షేక్ ఆయాషాకు వినతిపత్రాలు అందజేశారు.

భూ సర్వే అడ్డగింత

మునగపాక, న్యూస్‌టుడే: పారిశ్రామిక అవసరాల కోసం పాటిపల్లి రెవెన్యూ పరిధిలో తమ జిరాయితీ భూములను ఇచ్చేదిలేదని నారాయుడుపాలెం గ్రామస్థులు శుక్రవారం రెవెన్యూ ఉద్యోగులు చేపట్టిన రీ సర్వేను అడ్డుకొన్నారు. భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని పరిశ్రమల పేరు చెప్పి తమ జిరాయితీ భూములను తీసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ బంజరు భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు సేకరించాలన్నారు. తమ భూములను ఇచ్చేదిలేదని స్పష్టం చేయడంతో సిబ్బంది వెనుదిరిగారు.

జాబ్‌మేళాలో 265 మంది ఎంపిక

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పెదబొడ్డేపల్లి డాన్‌బాస్కో కళాశాలలో శుక్రవారం జాబ్‌మేళా ఏర్పాటైంది. 25 కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి 265 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వంద మందికి అక్కడికక్కడే నియామక పత్రాలు అందజేశారు. మిగతా వారికి కొద్ది రోజుల్లో పంపుతామని చెప్పారు. మేళాకు 450 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం ఏర్పాట్లను పర్యవేక్షించింది.

అభ్యర్థి అర్హతలు పరిశీలిస్తున్న కంపెనీ ప్రతినిధులు

చేప పిల్లల విడుదలపై వివాదం

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: రావణాపల్లి జలాశయంలో చేప పిల్లలు విడుదల వేసే క్రమంలో మత్స్యకార సంఘాల మధ్య వివాదం తలెత్తింది. జలాశయంలో స్వదేశీ మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు నక్కా రమణ శుక్రవారం చేప పిల్లలు విడుదల చేయగా వ్యతిరేక వర్గం నిరసన చేసింది. సంఘ పాలక వర్గానికి తెలియజేయకుండా చేప పిల్లలు విడుదల చేయడంపై పోకనాటి శ్రీను అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘ సభ్యులతో జలాశయంలో చేప పిల్లలు విడిచిపెడతామని వాదించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న గొలుగొండ ఎస్సై రామారావు అక్కడకు చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మత్స్యకారులకు చెప్పారు.

మత్స్యకార సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎస్సై రామారావు

నేడు టిడ్కో గృహాల పరిశీలన

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్తూరు నరసింగరావుపేట, సిరసపల్లి సత్యనారాయణపురం గ్రామాల్లోని టిడ్కో గృహాలను రాష్ట్ర టిడ్కో హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వేములపాటి అజయకుమార్ శనివారం పరిశీలించనున్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గృహాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకురానున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో గంజాయి ప్యాకెట్లు అమ్ముతున్న ఇద్దరు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి పట్టణ సీఐ విజయకుమార్ కథనం ప్రకారం.. పట్టణంలోని పూల్‌బాగ్ రోడ్డు రిజర్వాయర్ వద్ద అనకాపల్లికి చెందిన మాదాసు వందన్ సాయి ఫణిశ్రీ, మంగళగిరి దుర్గా వరప్రసాద్ గంజాయి ప్యాకెట్లు అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ సిబ్బందితో దాడిచేశారు. ఈ సమయంలో నిందితులు పరారవ్వడానికి ప్రయత్నించారు. వీరిని వెంబడించి అరెస్ట్ చేశారు. రెండు కేజీల గంజాయి కొనుగోలుచేసి ప్యాకెట్ల రూపంలో అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించి ఈ ఇద్దరు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామని సీఐ తెలిపారు. నిందితులు ఎవరి వద్ద గంజాయి కొనుగోలు చేశారనే దానిపై ఆరా తీస్తున్నామన్నారు. పట్టణ ఎస్సై ఈశ్వరరావు పాల్గొన్నారు.

నిందితులతో పట్టణ సీఐ విజయకుమార్, ఎస్సైలు

ఉద్యోగుల సమస్యలపై ఎనిమిది వినతులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలపై గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో సుబ్బలక్ష్మి, పరిపాలన అధికారి టి.విజయకుమార్ సమస్యలపై ఉద్యోగుల నుంచి ఎనిమిది వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

వాడపల్లికి ప్రత్యేక బస్సు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అనకాపల్లి నుంచి ప్రతి శనివారం ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి వి.ప్రవీణ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడారు. ప్రతి శనివారం అనకాపల్లిలో తెల్లవారుజామున 4.30 గంటలకు బస్సు బయల్దేరి రాజమహేంద్రవరం, రావులపాలెం మీదుగా వాడపల్లి వెళ్లడానికి సుమారు ఐదు గంటల పడుతుందన్నారు. 203 కి.మీ. దూరం ఒక వైపు ప్రయాణానికి ఒక్కొక్కరికి రూ. 280 టికెట్‌గా నిర్ణయించామన్నారు. తిరిగి వాడపల్లిలో అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు బయల్దేరి రాత్రి 7 గంటలకు అనకాపల్లి చేరుతుందన్నారు. ఇప్పటికే నర్సీపట్నం డిపో నుంచి మూడు బస్సులు ప్రతి శనివారం నడుస్తున్నాయన్నారు. ప్రయాణికుల ఆదరణకు అనుగుణంగా మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. సహాయ మేనేజర్ గౌరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీపీటీఓ వి.ప్రవీణ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అధికారులు, పార్శిల్ రవాణా, బుకింగ్ ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సరుకు రవాణాలో ఈ ఏడాది ఇచ్చిన లక్ష్యాలను సాధించే దిశగా అందరూ కృషి చేయాలన్నారు. సహాయ మేనేజర్ గౌరి, కార్యాలయ ప్రతినిధి కుమార్, నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి ఆర్టీసీ బస్‌స్టేషన్ ఇన్‌గేట్ మార్గంలో ప్రమాదకరంగా ఉన్న రహదారి, గోతులను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. 'ఈనాడు'లో ఈ నెల 6న ప్రచురితమైన 'బస్సులే కుప్పకూలిపోయాం.. నీరే పోవడం లేదు' కథనానికి స్పందించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి మృతి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: అవురువాడలో విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందారు. కుటుంబ సభ్యులు, ఎస్సై నారాయణ రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఒమ్మలికి చెందిన బొద్దపు రాజుబాబు (50)కు అవురువాడలో పొలాలు ఉన్నాయి. వారం రోజులుగా మహిళా కూలీలతో పామాయిల్ తోటలో పని చేయిస్తున్నారు. భార్య, ముగ్గురు కుమార్తెలు, కూలీలతో శుక్రవారం పొలానికి వచ్చారు. పామాయిల్ గెలలు కోసే కత్తిని ఇనుప పైపునకు కట్టి పైకి ఎత్తగా పైనున్న విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే పడిపోయారు. వెంటనే కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా పరీక్షించిన వైద్యుడు అప్పటికే రాజబాబు మృతి చెందినట్లు నిర్ధారించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

రాజుబాబు (పాత చిత్రం)

ప్రమాదవశాత్తూ భవన నిర్మాణ కార్మికుడు..

మునగపాక, న్యూస్‌టుడే: తోటాడలో శుక్రవారం భవననిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మూడో అంతస్తు నుంచి పడి మృతి చెందాడు. బుచ్చెయ్యపేట మండలం తైపురానికి చెందిన తాపీమేస్త్రి నక్కా భూలోక నాయుడు (35) ఇక్కడ ప్రైవేటు పాఠశాల భవన నిర్మాణ పనులు చేసేందుకు శుక్రవారం వచ్చాడు. మూడో అంతస్తులో పరంజా కడుతుండగా ప్రమాదవశాత్తు కర్రలు జారిపోయి కింద సిమెంటు గచ్చుపై పడిపోయారు. తలకు బలమైన గాయాలవడంతో అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, పిల్లలు ఉన్నారు. కొన్నాళ్ల క్రితమే ఇతని సోదరుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. కుటుంబానికి ఆసరాగా నిలిచిన భూలోక నాయుడు మృతిచెందడంతో తమకు దిక్కెవరంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తండ్రి ఎరుకునాయుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ..

నక్కపల్లి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఎస్సై కె. సన్నిబాబు కథనం ప్రకారం.. న్యాయంపూడి ఎస్సీ కాలనీకి చెందిన చెవ్వేటి నాగేశ్వరరావు (45) ఈనెల 13వ తేదీ రాత్రి వెదుళ్లపాలెం కూడలిలో రోడ్డు దాటుతుండగా, అడ్డురోడ్డు నుంచి తుని వైపు వెళుతున్న బైకు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. బంధువులు ఇతన్ని తొలుత నక్కపల్లి, అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడే చికిత్స పొందుతున్న నాగేశ్వరరావు శుక్రవారం మరణించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నాగేశ్వరరావు (పాతచిత్రం)

బొడ్డేరు గెడ్డలో జోడెడ్లు..

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం లింగంపేటలో గురువారం అర్ధరాత్రి బొడ్డేరు గెడ్డలో ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికంగా పలువురు రైతులు బొడ్డేరు గెడ్డలో ఇసుక సేకరణకు వెళ్లారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండ ప్రాంతం నుంచి బొడ్డేరు వరద వస్తోంది. లింగంపేటకు చెందిన ఓ రైతు జోడెళ్ల బండితో గెడ్డ ప్రవాహంలో కొట్టుకుపోయాడు. రైతు ప్రాణాలతో ఒడ్డుకు చేరగా, రెండు ఎడ్లు చనిపోయాయి.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	87	76
లైవ్	109	96
డ్రెస్‌డ్	158	162
స్కిన్‌లెస్	180	172

APSRTC
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Providing Cement Concrete Pavement at Mandal Bus Station Makavaripalem, Anakapalli District. 2. Construction of new Toilet Block at Bus Station Tuni, Kakinada District. 3. Providing Cement Concrete Pavement to the Out Gate drive way at Bus Station Prathipadu, Kakinada. 4. Construction of Toilet Block at Staff Rest Room in Bus Station, Rajamahendravaramu, East Godavari District. 5. Removing of damaged Roof Slab and Providing Galvalume Sheet Roofing in Bus Station at Rayadurg, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 04.08.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 11.08.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 09/CCE/APSRTC/2025-26, DT. 17-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

RESTAURANT FOR SALE
Excellent Running Hyderabadi Non Veg RESTAURANT (40 seating) for sale. Near Rama talkies, VISAKHAPATNAM
✆ 9573337307

BUILDING CONSTRUCTION

ఇళ్లు, ఫ్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100-500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. *మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

JOB TRAINING

ఉచిత శిక్షణ, కోర్సు: BPO వాయిస్ ఎగ్జిక్యూటివ్, మల్టీమీడియా డెవలప్‌మెంట్, సర్టిఫైడ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (AI) అర్హులు: SC, ST, OC, డేటాప్రో వైజాగ్, ✆ 7036593053.

FINANCIAL SERVICES

We are doing all Loans Personal, Business, Home, Mortgage, Vehicle & Education Loans for all profiles with good service. 9393932337.

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలు లోపు ఫైనాన్స్ చేయబడును (సిబిల్ చూడబడదు). JK అసోసియేట్స్, ✆ 96665 47338.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
✆ 84532 89999 / 90527 51666

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వే స్టేషన్ రోడ్డు, చావుల మదుం జంక్షన్ వద్ద, ప్రతీనెల 5, 19 తేదీల్లో మందులు.

PAYING GUEST ACCOMMODATION

ఉద్యోగ మహిళలకు, చదువుచున్న బాలికలకు భోజనం మరియు హాస్టల్ సౌకర్యము కల్పించబడును. ఆసక్తి గల వారు సం॥ ప్ర ఫోన్: 9441225296, 7569534430

PEOPLE CARE

OLD AGE HOME

Elders Home Medical & 24 Hrs. Nurse Care, Bedside Attenders, Home Care Services @ Akkayyapalem & Gajuwaka. ✆ 8790449799.

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C రూమ్స్, నర్సింహా రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్. ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

మేము 50 మంది 4th క్లాస్ ప్రభుత్వ ఉద్యోగులము. 3 నెలలలోపు గృహప్రవేశం చేసే విధంగా 25 లక్షలలోపు 750 నుండి 900 Sft. గల 2B/R ఫ్లాట్స్ పెందుర్తి, P.M. పాలెం, కొమ్మాది, మధురవాడ సమీప ఏరియాల్లో కావలెను. వాట్సాప్‌లో మీ డీటెయిల్స్ పంపండి. ✆ 9963585556.

ఆర్థిక ఇబ్బందుల వలన కన్‌స్ట్రక్షన్ మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్స్, గ్రూప్‌హౌస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్, కమర్షియల్ కాంప్లెక్స్, శ్లాబ్ లెవెల్/ బ్రిక్‌వర్క్స్/ ప్లాన్ వచ్చి కన్‌స్ట్రక్షన్ వర్క్ మొదలుపెట్టనివారు సంప్రదించండి. మీకు పెట్టుబడి ఏర్పాటు చేయగలం/ Out Rates కి తీసుకొనబడును. ✆ 7981279922.

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షల కే అమ్మకం. ✆ 9866321992

BEACH ROAD

Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel, Consultant No: 9052410253.

DWARAKANAGAR

1100 Sft Flat No.303 (2BHK) at SGK Estate, Shree Complex, side of Srichaitanya College, Bhudil park hotel, Dwaraka Nagar, VSP. C:9440878893.

KURMANNAPALEM

3 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S.W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

MADHURAWADA

2 BHK Flat in 8th Floor, in Mithilapuri Vuda Colony for sale. Ready to move with woodwork, false ceiling and grills in an excellent condition. Genuine Buyers only. Contact: 9632542429. Brokers Excuse.

2 BHK Flat 800 Sft E/F Located in peaceful residential area @ Madhurawada is for sale. 8897204908.

2BHK Flat Sale. 1000 SFt, East Face, 80 SFt. Car Park, Lift. Sai Priya Gardens, Opp. MVV Grand, Madhurawada ✆ 8790900624.

MARRIPALEM

3BHK 1540 Sft UDS 69 Sqy S/F KSR Green Valley Apartments Marripalem Next to Mariot Hotel NSTL 1Cr. ✆ 9849352323.

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

RUSHIKONDA

2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126804

SIRIPURAM

3BHK 1375 Sft 48 Sqy UDS E/F Siri Avenue Apartment near Sampath Vinayaka Swamy Temple Siripuram 1.15 Cr. ✆ 9849352323.

SEETHAMMADHARA

2450 Sft New Smart 3BHK N/F Luxory Flat. One Flat Each Floor. Seethammadhara, HB Colony. Ph: 7893126804

GENERAL

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

HOUSE FOR SALE

MVP COLONY

Individual House East Facing 180 Sq.Yds, 10 Years old, Small Road, Peddagadili Bus Stop Backside Health City ✆ 7989959416.

LAND FOR SALE

GENERAL

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజనీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

ANAKAPALLI

90 yards VUDA approved west plot very near Anakapalli Collector office, Rebaka. ✆ 9030840631

BHEEMILI

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

BHOGAPURAM

VMRDA AP RERA ప్లాట్స్ (విల్లా ప్రాజెక్ట్) బీచ్‌కి 800 మీ॥లతో కోస్టల్ కారిడార్‌కి 200 మీ॥లలో టూరిజం జోన్‌కి 2 కి॥మీ॥ ఎయిర్ పోర్ట్‌కి 9 కి.మీ. బ్యాంక్ లోన్స్‌తో. ✆ 9985543479.

శ్రావణమాసం ఆఫర్ 189 చ॥గ॥ సవరవిల్లి - భోగాపురం ఉడా ప్లాట్ కొన్నవారికి రెడ్డిపల్లి, తగరపువలసలలో 169 గ॥ VMRDA ప్లాటు ఉచితం! ఒక్క ప్లాట్‌కి రిజి॥ ఫ్రీ! ✆ 9246643836.

హైవే Facing (NH-16) తగరపువలస, పోలిపల్లి, సవరవిల్లి జం॥, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 167 చ॥గ॥ నుండి 90% లోనుతో ప్లాట్స్ కలవు. ✆ 8309646918.

KOTHAVALASA

VUDA అప్రూవ్డ్ ప్లాట్లు కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 1 KM & నేషనల్ హైవేకి 500 మీ॥లో ఊరుని ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునేలా చ॥గ॥ 13,500/- మాత్రమే. 9652635807.

KAPULUPPADA

Kapuluppada Nr. 6 Lines Beach, Close to IT SEZ VUDA 534, 200 SYd's Private 534, 700, 1100 SYd's Nr. Blue Marino Villas ✆ 8822909999.

PENDURTHI

పెందుర్తి జుత్తాడ మరియు రాజయ్యపేటలలో వుడా LRS కలిగిన స్థలములు మరియు నూతన గృహములు అమ్మకానికి కలవు. ✆ 9032038026, 8309303120.

GENERAL

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ల శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్టాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శొంఠ్యాం హైవేని ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

అగర్‌వుడ్ మొక్కలతో 100 చ॥గ॥ 3 లక్షలకే మొదటి లక్ష కట్టగానే రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. 2L వాయిదాల్లో కట్టవచ్చు 8 సం॥లో 20 లక్షల ఆదాయం. ✆ 9951139229.

అనకాపల్లి జిల్లా తాళ్ళపాలెం నేషనల్ హైవేకి 50 మీటర్లలో VMRDA approved ప్రాజెక్టులో స్థలాలు అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9848840122.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

6500 Sft Comml Space for Sale 60ft Approach Road PN Colony 10th Lane Nr. Medicover & Kims Hospitals Srikakulam. ✆ 7032522199, 9502815909.

SHOP FOR SALE

GENERAL

పెందుర్తి, పులగాలనిపాలెం రోడ్డులో 2 Shops ఈచ్ 1467 Sft. Total Sft. 2934. విడిగా లేదా ఏకమొత్తంగా అమ్మకము కలవు. For Sft. 5,500/- . ✆ 707 555 3377.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

TO LET

SIRIPURAM

Single Room in Cellar at VIP Road for Rent AC Furnished, Cot Bed Table Chair Geyser Wifi Washing M/C CC Cover. ✆ 9290876448, 9848194242.

COMMERCIAL

MADHURAWADA

1740 Sft commercial space for Rent at 3rd floor, MJR Residency, HIG-18, HB Colony, 500 Mtrs. from Highway, PM Palem Main Road, VSP. Ph:9177401993.

GENERAL

1500 Sft 1st, 2nd Floor E/F each opp APEPDCL NRI Hospital Road for Office, Bank, Hospital Rent 40K & 45K. ✆ 9849352323.

JOBS

Wanted for Vizag 1) B.Tech Civil with 1Yr. Exp. 2) DCE with 2Yrs Exp. Firm: Sir MVITS IND Pvt Ltd. ✆ 9849957401, 9177598545.

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458111.

Wanted Teachers for Primary and High School National English Medium School, Sabbavaram. ✆ 7013795589, 9441058736.

Wanted - Hostel warden - male out Sourcing, Govt. Unit. Vizag local wage PF, ESI, Food & Accombination. ✆ 9573335319, 7842827593.

Wanted Marketing Staff for Generators Sales and Ass. Any Degree Two Wheeler must good Salary+ Incentives. Ph: 9248033337.

Wanted Treatment Plant Operators at Ramnagar, Vizag. 10th Pass/ ITI/ Diploma Person, Knowledge in Operating Pumps required. ✆ 8106534678.

Walk-In-Interview: A Multi Crore org required the below caders for AP & Telangana. (1) Managers - 5 Nos. Age 30+. Retd./ would be Retd. in any Dept. Monthly Package: 1,60,000/- (Salary + incentives). (2) Asst., General Managers - 4 Nos. M/F. Qlf: Previous Working in any Dept. Yearly Package: 19,20,000/- (Salary+ Incentives). Persons who attend Interview on 19, 20 July Physically are given priority. ✆ 9110762087/ 9652834999.

JOB OPPORTUNITY
Our Esteem Org. The following jobs to work for our upcoming new branches at Visakhapatnam.
❖ CHIEF ADMINISTRATIVE OFFICERS: Posts-6
Qlf: Retd. Managers in any Dept. & Sector.
Monthly package: 1,25,000/- PM
❖ TEAM LEADERS: Posts-12
Qlf: Min. 1 year Exp. in any Organisation.
Age: 30 yrs & above
Monthly Package: 80,000/-
❖ CUSTOMER SUPPORTING MANAGERS: Posts-15
Qlf: 1 Year exp. in any Business sector.
Age: 30 years & above
Monthly Package: 60,000/-
Note: 1. Appoint immediately
2. Interviews at Board Room
On: 19th & 20th- JULY
Con: M.B.N. SATYANARAYANA
A.S.R. NAGAR-VIZAG
Ph: 9848197936

స్టేట్/ సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్ పర్సన్స్‌కు మంచి అవకాశం. సీతమ్మదార ఆఫీసులో వర్క్ చేయుటకు మేనేజర్స్ కావలెను. M/F వయస్సు: 30+ నో టార్గెట్ 15 లక్షల ప్యాకేజ్. Con : 7330811149.

కళ్యాణి స్పైసెస్‌లో పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ Female & Male కావలెను. అనుభవం: 0-2 సం॥లు జీతం: 15K- 20K, విశాఖపట్నం. ✆ 8179141616, 8977772269.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్స్. ✆ 9985209038.

పరవాడలో ఉన్న ప్లాస్టిక్ కంపెనీలో లోడింగ్ చేయుటకు లేబర్ & డ్రైవర్స్ కావలెను. (హెవీ & లైట్) జీః 15 to 20K, లేబర్ 11 to 13K. ✆ 8555800994, 9848899279.

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పార్ట్ / ఫుల్ టైం పనిచేయుటకు జనరల్ మేనేజర్స్ - 5, Reg. జనరల్ మేనేజర్స్ - 10, 30 సం॥పైబడిన M/F కావలెను. జీతం + కమీషన్. సంప్ర॥ 9948333456.

ప్రముఖ స్వీట్స్ & బేకరీ గాజువాక మల్కాపురంలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. పురుషులు మాత్రమే. భోజనం మరియు వసతి సదుపాయం కలదు. ✆ 9866073366.

ప్రైవేటు బ్యాంకులలోకి 10th, Inter, all (Degree, B.Tech., Dip. & ITI) కావలెను. Sal: 18-25K, Age 35లోపు స్పాట్ జాయిన్. ✆ 7995439539.

విశాఖపట్నంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలో నెలకు 1 లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. ఫుల్/ పార్ట్‌టైంగా RGM, GM, VP పోస్టులుగా చేసుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. 25 to 60 Yrs. ✆ 63042 25518.

ప్రముఖ స్వీట్స్ & బేకరీ సంస్థ వైజాగ్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్‌కీపింగ్ కావలెను. భోజనం సదుపాయం కలదు. ✆ 9948557714.

కళాసీలు కావలెను. జీ॥ 11,500/- భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, వైజాగ్. Ph.: 8886571718.

పెందుర్తిలో మహిళా శక్తి సదన్‌లో ఉండిపోయి పనిచేయుటకు సూపరిండెంట్ (F) కావలెను అర్హత Any P.G. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 7331124498.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Wonworld School, 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ అన్ని ప్రాంతాల్లో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్. రూమ్, భోజనం. జీతం 20,000/-, 38,000/- ✆ 6300071128.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: మెబెలీ, రామచంద్ర: 3బీహెచ్‌కే, శ్రీ స్వామి: ఏమాయ చేశావే, సత్యనారాయణ స్క్రీన్-1: జూనియర్, స్క్రీన్-2: కన్నప్ప, వెంకటేశ్వర: మిస్టర్ రెడ్డి, విస్తారుత: ఓబుల, ...

కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కె.తంగేడు, సన్యాసిరాజుపాలెంలో కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ తిరుమలబాబు అన్నారు. కె.తంగేడు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. 854 ఓటర్లున్న ఈ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కె.తంగేడు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు తహసీల్దార్ ముందు వాపోయారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

వసతులు మృగ్యం.. అవస్థల్లో జనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పేట జనాభా: సుమారు 35 వేలు, **వార్డులు:** 20, **విస్తీర్ణం:** 4.72 చ.కి.మీ., **ఆదాయం:** సుమారు రూ.4 కోట్లు, **రోడ్లు:** 200, **డ్రైనేజీల పొడవు:** 2.5 కి.మీ.

పేట అందం.. మేడిపండు చందాన్ని తలపిస్తోంది. పేరు గొప్ప.. ఊరు దిబ్బ సామెతలా నియోజకవర్గ కేంద్రంలో మౌలిక వసతులు కనిపించడం లేదు. డ్రైనేజీల్లో ఎక్కడ చూసినా మురుగు తాండవమాడుతోంది. నిర్దిష్టమైన ప్రణాళిక లోపించడంతో అస్తవ్యస్తంగా మారింది. పేటలో అభివృద్ధి ఒక అడుగు ముందుకు నాలుగు అడుగుల వెనక్కిలా మారింది.

దక్కన్, హెటిరో పరిశ్రమల రాకతో పాయకరావుపేట పట్టణ రూపురేఖలు పూర్తిగా మారాయి. పట్టణం భారీగా విస్తరిస్తున్నా మౌలిక వసతుల కల్పనలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించడం లేదు. ఇప్పటికే 20 వార్డుల పరిధిలో 200 వీధి రోడ్లున్నాయి. సిమెంట్ రోడ్లు దీనిలో సుమారు 60 మాత్రమే. డ్రైనేజీలు 2.5 కి.మీ. నిర్మించారు. ఇంకా 4.65 కి.మీ కొత్తగా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇంటి పన్నులు, కేంద్ర, రాష్ట్రాల నుంచి సుమారు రూ.4 కోట్ల ఆదాయం సమకూరుతోంది. అయినప్పటికి ఆ స్థాయిలో ఎక్కడా సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. ఎక్కడ చూసినా డ్రైనేజీలు మురుగుతో దర్శనమిస్తున్నాయి. ముస్లిం వీధి, కంటోన్మెంట్, రాజుగారిబీడు, లింగాలతోట కాలనీ, ఇందిరా కాలనీ, పీహెచ్ వాడ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీలు శిథిలావస్థకు చేరాయి. కొత్తగా ఏర్పడిన చక్కానగర్, షీలానగర్, ధనిశెట్టినగర్, దేవీనగర్, రాజుగారిబీడులోని కొన్ని ప్రాంతాల్లో ఎక్కడ చూసిన మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. దీంతో పట్టణవాసులకు వెతలు తప్పడం లేదు. ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాల్సి ఉంది. దీనిపై ఈవో లవరాజు మాట్లాడుతూ వసతుల కల్పనపై ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నిధుల లభ్యతను బట్టి దశల వారీగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.

ముస్లింవీధిలో మురుగు కాలువ

శిథిలావస్థలో తరగతి గదులు

మునగపాక, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పథకంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పుకొంది. విద్యార్థులు పూర్తిస్థాయిలో లేని పాఠశాలలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులున్న కొన్నింటిని విస్మరించింది. పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయి. శిథిల భవనాల్లోనే ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. కొత్తనాగవరం, మునగపాక అంబేడ్కర్ కాలనీ-2 ప్రాథమిక పాఠశాల, తిమ్మరాజుపేట ఎస్సీకాలనీ-2 పాఠశాలలో తరగతి గదులు కూలిపోయే స్థితిలో ఉన్నాయి. కొత్త నాగవరం ప్రాథమిక పాఠశాలకు చెందిన తరగతి గది పైకప్పులోని పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. మునగపాక అంబేడ్కర్ కాలనీ పాఠశాల మరమ్మతులకు దాతలు ముందుకు వచ్చినా పనుల నిర్వహణలో లోపాలు నెలకొన్నాయి. మునగపాక-3 ప్రాథమిక పాఠశాలలో గదులన్నీ శిథిలావస్థకు చేరాయి. అక్కడి విద్యార్థులను ఒకటో నంబరు ప్రాథమిక పాఠశాలకు మార్చారు. ఇప్పుడైనా నూతన భవనాలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ అంశాలను ఎంఈవో బుద్ధ శివాజీ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా మునగపాక, తిమ్మరాజుపేట ఎస్సీకాలనీ, కొత్తనాగవరం ప్రాథమిక పాఠశాలల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రతిపాదనలు తయారు చేసి పంపించామని ఆది కింరారని వెల్లడించారు.

కొత్తనాగవరం పాఠశాలలో పెచ్చులూడిన చోటే విద్యార్థులు

పశువైద్యశాల శిథిలం..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని బృందావనంలో ఉన్న పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పాయకరావుపేట, నాతవరం మండలాలకు సంబంధించిన ఏడీఏ కార్యాలయం దీనిలోనే నిర్వహిస్తున్నారు. కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనంలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల వీచిన గాలులకు ఆవరణలో చెట్టు భవనంపై పడిపోయింది.

రూ.25 లక్షలు వెనక్కి.. ఎనిమిది నెలల క్రితం మంగవరం రోడ్డులోని పంచాయతీ స్థలంలో భవనం నిర్మాణానికి అయిదు సెంట్ల స్థలాన్ని ఎంపిక చేశారు. రూ.25 లక్షల నిధులు కేటాయించారు. శంకుస్థాపనకు ఏర్పాట్లు చేసినా వాయిదేశారు. నెలలు గడవడంతో నిధులు వెనక్కి మళ్లాయి. భవన నిర్మాణం ముందుకు సాగలేదు. ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పాయకరావుపేటలో పశువైద్యశాల

అవీ ఇవీ

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఆర్డీఎస్ఎస్ పనుల్లో భాగంగా మండలంలోని పెదరామభద్రపురం, వినరాన్నపురం, పాల్తేరు, అరంఖాల పేట గ్రామాల్లో శనివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రేపు ఎక్కడంటే.. ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం మండలంలోని కోనవాని పాలెం, సారిపల్లిపాలెం, కొరుప్రోలు, పెదగుమ్ములూరు, పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం, సీలాద్రిపురం, పెదఉప్పలం, రాజుకొట్టపట్నం, పెదపల్లి, సీతారాంపురం, పెదరామనుమండలం, గోకులపాడు, భీమవరం గ్రామాల్లో ఆదివారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

మూడు వేల టీకాలు సిద్ధం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఆవుల్లో లంపీస్కిన్ నివారణకు టీకాలు వేస్తున్నామని పేట పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వడ్డి శ్రీధర్ తెలిపారు. ఆయన శుక్రవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ సంకరజాతి ఆవులకు మాత్రమే వ్యాధి సోకుతుందన్నారు. పాయకరావుపేట, నాతవరం మండలాల్లో మూడు వేల టీకాలు వేసేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. దీంతోపాటు లంపీస్కిన్ నివారణ టీకాలు వేస్తున్నామని పేర్కొన్నారు. అన్ని జాతుల ఆవులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. రెండు మండలాల పరిధిలో 30 వేల గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశామన్నారు. ప్రస్తుతం జీవాలకు మరోసారి సామూహికంగా టీకాలు వేస్తున్నామన్నారు. వీటిలో 95 శాతం జీవుల్లో పరాన్న జీవులు తగ్గినట్లు గుర్తించామని వివరించారు. పశువుల్లో వచ్చే వ్యాధుల నివారణకు సకాలంలో వైద్యులను సంప్రదించాలని శ్రీధర్ సూచించారు.

ఏఐసీటీఈ ఇండస్ట్రీ ఫెలోషిప్‌నకు ఎంపిక

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఇండస్ట్రీ ఫెలోషిప్‌నకు అచ్యుతాపురం ప్రశాంతి విద్యాసంస్థల ఛైర్మన్ దబ్బిరెడ్డి ప్రసాద్ ఎంపికయ్యారు. సీడ్యాక్ పుణె ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సూపర్ కంప్యూటింగ్, క్వాంటం కంప్యూటింగ్)లో ఏడాది పాటు శిక్షణ ఉంటుంది. శిక్షణ సమయంలో నెలకు రూ. లక్ష ఫెలోషిప్ అందిస్తారు. దేశవ్యాప్తంగా 81 రంగాల్లో 140 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సరకుల పంపిణీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ డి.సీతా రామరాజు సూచించారు. చందనాడ కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డులు, పిల్లల హాజరు పట్టిక పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు టీహెచ్‌ఆర్ కింద సరకులు అందించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించారు.

అధిక విద్యుత్తు బిల్లుపై విచారణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విశ్రాంతి ఉద్యోగికి అధిక విద్యుత్తు బిల్లుపై ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం విచారణ చేపట్టారు. రాజానపాలేనికి చెందిన బాధితుడు రాజాన అప్పలనాయుడు ఇంటికి వెళ్లిన మీటర్‌ను పరిశీలించారు. సమస్యను పరిష్కరిస్తామన్నారు. సర్పంచి రాజాన ఉమాదేవి, విశ్రాంతి ఉద్యోగి రాజాన నానాజీ పాల్గొన్నారు.

పాడిరైతులకే డెయిరీ లాభాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హెరిటేజ్ డెయిరీ లాభాల్లో సింహభాగం బోనస్‌గా పాడిరైతులకు అందిస్తున్నామని ఆ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు తెలిపారు. యర్రవరంలో 43 మంది పాడిరైతులకు రూ. 2.15 లక్షల బోనస్‌ను శుక్రవారం ఆయన పాడిరైతులకు అందించారు.

పేదలకు వస్త్రాల వితరణ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలో వంద మంది పేద మహిళలకు చీరలు, దుప్పట్లను కోరుకొండ రాఘవ, రమేష్ శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

విద్యుత్తు తీగలకు అల్లుకున్న నిర్లక్ష్యం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం ధర్మవరం-అగ్రహారం వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్తు స్తంభాలతోపాటు, విద్యుత్తు తీగలకు తీగజాతి మొక్కలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడం, స్తంభాలపై మొక్కలు అల్లుకుపోవడంతో అటుగా వెళ్లేందుకు గ్రామస్థులు భయపడుతున్నారు. నెలల తరబడి తీగజాతి మొక్కలు అల్లుకున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోలేదు. అధికారులు ఇప్పటికైనా స్తంభాలకు అల్లుకున్న మొక్కలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారులు జలమయం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లిలో శుక్రవారం కురిసిన వర్షానికి పలు ప్రాంతాల్లో రహదారులు నీట మునిగాయి. కొత్తూరు శారదానగర్ ప్రధాన మార్గం నీటితో నిండిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అనకాపల్లి ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణం, డిపో ప్రధాన మార్గం వద్ద నీరు చేరి చెరువులా మారింది. డిపో ఆవరణలో నుంచి నీరు బయటకు వెళ్లే మార్గాలు మూసుకోవడంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాలు ఎత్తు కావడంతో ప్రాంగణంలో నిలిచి పోయింది. సత్యనారాయణపురం ప్రధాన మార్గంలోని దొంగగెడ్డ రహదారి మీదుగా ప్రవహించింది. దీంతో ఆ మార్గంలో కొన్ని గంటల పాటు రహదారిపై రాకపోకలు స్తంభించిపోయాయి.

ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఇదీ పరిస్థితి

నాలుగు గంటలు నిలిచిన వాహనాలు

అచ్యుతాపురం: సెజ్ కేంద్రమైన అచ్యుతాపురంలో ట్రాఫిక్ రోజురోజుకూ అస్తవ్యస్తంగా మారుతోంది. శుక్రవారం వారపు సంతకావడం, పైవంతెన పనుల ప్రభావం, మార్గంలో ట్రాఫిక్ సమస్యతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విద్యాసంస్థల, కళాశాలల బస్సులు, పరిశ్రమల బస్సులు ఈ వలయంలో చిక్కుకుపోయాయి. అచ్యుతాపురం కూడలిలో పైవంతెన నిర్మాణ పనులు జరగడంతో వాహనాలు సెజ్‌కాలనీ మీదుగా పంపించినా ఫలితం లేకపోయింది.

అచ్యుతాపురం ప్రధాన రహదారిలో..

మెరుగైన పరిహారానికి డిమాండ్

రాంబిల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మెరుగైన వసతి, ఉపాధి కల్పించాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు. మామిడివాడలో శుక్రవారం నిర్వాసితుల విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకుని మెరుగైన పరిహారం అందివ్వాలన్నారు. భూ సేకరణ జరిగే గ్రామాల్లో ముందుగా గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల మనోభావాలను తెలుసుకోవాలన్నారు.

ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు

ఎస్.రాయవరం: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సూచించారు. అడ్డురోడ్డులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించాలని కోరారు. ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, జడ్పీటీసీ సభ్యురాలు కాకర దేవి, ఉప ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మకు సారె

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో నూకాలమ్మకు శ్రీవారిసేవ సేనాసమితి మహిళా సభ్యులు శుక్రవారం సారె సమర్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు అమ్మవారికి అరటిగెలలు, వివిధ రకాల పిండి వంటలతో ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి సారె సమర్పించారు. సమితి అధ్యక్షురాలు దాడి రాజేశ్వరి, సునీత, వేణు, సీత, నాగలక్ష్మి, సత్యవతి పాల్గొన్నారు.

గవరపాలెంలో..

సారె ఊరేగిస్తున్న మహిళలు

గౌరీపరమేశ్వరులకు ఊంజల్‌సేవ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో గవరపాలెం శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో శుక్రవారం రాత్రి గౌరీ పరమేశ్వరులకు ఊంజల్‌సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మద్దాల నాగశివ, ఉమామహేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గౌరీ సంఘం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామసత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, బుద్ధ రమణాజీ, ఆళ్ల మహాలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్లను అందరూ వ్యతిరేకించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం కోరారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ఈ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు రాజాన దొరబాబు, గంటా శ్రీరామ్, మాకిరెడ్డి రాము నాయుడు, జి.కోటేశ్వరరావు, శంకరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లోకనాథం

వ్యసనాలకు దూరమైతే మేలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వ్యసనాలకు దూరంగా ఉండాలని ఏఎంఏఎల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు అన్నారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్ఐ పి.రాములమ్మ, న్యాయవాది సునీత, సమన్వయకర్త సామ్రాజ్యం, హైమావతి, లీల, తులసీ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు

కశింకోట, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు పెరుగుతాయని ఏడీ సుబ్రహ్మణ్యం అన్నారు. లాలం కొత్తూరులో రైతులకు అవగాహన కల్పించారు. ఏఓ స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కూటమి బాట

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం బాటని సీనియర్ తెదేపా నాయకుడు మలిపెద్ది రమణ తెలిపారు. పట్టణంలో శుక్రవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతున్నాయా, లేదా అని ఆరా తీశారు. పథకాలపై అవగాహన కల్పించారు. ఉచిత సిలెండర్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. నాయకులు యల్లపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి, న్యూస్‌టుడే: కార్యకర్తలకు తెదేపా అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబీ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు ఇస్తామన్నారు.

LOST PASSPORT

I, TIRRI SRINU SAI S/o T. NOOKUNAIDU, residing at D.No. 1-18, Butchayyapeta (Vill), Kasimkota (Md.), Anakapalli Dist. have lost my passport (**PASSPORT NO. W0531135**) while travelling my house to kasimkota Main Road. If found kindly return it to the above address or contact me at **7093480867.**

బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన కొంతమంది కలిసి ఈ దిగువ షెడ్యూలు దఖలాస్థిని శ్రీ షేక్ బాబా గారి భార్య శ్రీమతి షేక్ పీర్‌బీబీ వగైరాల నుండి కొనదలచి తేది:22.06.2025న అడ్వాన్సుగా కొంత సైకము ఇచ్చియున్నారు. కావున షెడ్యూల్ దఖలాస్థిపై లోకులు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములున్ననూ ఈ దిగువ లగాయితు 15 (పదిహేను) దినములలోగా తెలపవలెను.

షెడ్యూల్ ఆస్తి వివరములు

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం, పంచాయతీ గ్రామంలో చేరినటువంటి సబ్బవరం గ్రామం తాలూకు పట్టా నెం.754రు సర్వే నెంబరు, 342రులో చేరిన సుమారు 222.56 చదరపు గజములు విస్తీర్ణముగా గల ఖాళీ నివేశ స్థలములో నిర్మించబడిన డోరు నెం13-103గా గల స్లాబ్ ఇల్లునకు హద్దులు:

తూర్పు: షేక్ మీరా హేబీ గారి స్థలము

దక్షిణం: గొంపా ముత్యాలనాయుడు గారి స్లాబ్ ఇల్లు

పడమర: రోడ్డు

ఉత్తరం: షేక్ మీరా హేబీ గారి స్థలము

ఎం.ఆర్.కె.అప్పారావు, పల్ల అనూష, అడ్వకేట్స్, విశాఖపట్నం, సెల్: 9440330468, 9966740259

శాకంబరిగా దుర్గాలమ్మ

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పేటబయ్యవరంలోని దుర్గాలమ్మ అమ్మవారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి నర్సింగరావు పేట చవితిన వీధి దుర్గాదేవి ఆలయంలోని మూలమూర్తిని శుక్రవారం శాకంబరీగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని, పూజలు చేశారు.

సమాచారం లేకుండా ఆధార్ శిబిరమా?

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: షేకాళిపాలెం సచివాలయ పరిధిలో శుక్రవారం సమాచారం లేకుండా ఆధార్ శిబిరం నిర్వహణపై స్థానికులు గ్రామ కార్యదర్శి ఉమాదేవిని నిలదీశారు. మార్పులు, చేర్పులు చేసుకోవాల్సిన వారంతా నష్టపోయామని సచివాలయం ముందు అపికొండ శ్రీను, చందక అప్పలనాయుడు, అతికారి రాము తదితరులు నిరసన తెలిపారు. దీనిపై కార్యదర్శి ఉమాదేవిని వివరణ కోరగా సచివాలయ పరిధిలో గ్రామాల ప్రజలకు ముందుగానే సమాచారం ఇచ్చామని తెలిపారు.

సచివాలయం ముందు నిరసన

సీఆర్పీల సమస్యలు పరిష్కరించరూ!

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యాశాఖలో సుమారు 14 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల (సీఆర్పీ) సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు సబ్బవరపు శంకరరావు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమగ్ర శిక్షా సహాయ పథక సమన్వయకర్త జయప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. తమ సేవలకు తగిన గుర్తింపు లేదన్నారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామన్నారు. ఉపాధ్యాయులతో సమాన అర్హతలు ఉన్నప్పటికీ రూ. 23,500 జీతంతోనే పనిచేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగుల్లా తమకు కూడా వేతన సవరణ చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. బయో మెట్రిక్ నుంచి మినహాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగుల్లా అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంతి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీసీ జయప్రకాష్‌కు వినతిపత్రం ఇచ్చిన సీఆర్పీలు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ నకిలీ ధ్రువపత్రాలు జారీ చేస్తున్న బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హిందూ షెడ్యూలు కులాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బోని గణేష్ ఆరోపించారు. అనకాపల్లి వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రకు వినతిపత్రం అందజేసినట్లు శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన తెలిపారు. ప్రతినిధులు మైలపల్లి పోతురాజు, మర్రా అనిల్ కుమార్, కారు కుమార్, దిమ్మల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే ?: పలుచోట్ల మాంసం విక్రయాలు చేస్తున్నారు. వీటిపై పంచాయతీ అధికారులు తనిఖీలు చేసి స్టాంపు వేయాలి. కాని ఇవి కనిపించడం లేదు. అధికారులు అమ్మకందారులపై చర్యలు తీసుకోవాలి. – అప్పారావు, ✓: సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తనిఖీ చేయాలని సూచిస్తాం. – జయప్రకాశరావు, ఎంపీడీవో

ఎలమంచిలి, న్యూస్‌టుడే ?: పట్టణంలోని మురుగు పంట కాలువలోకి మళ్లిస్తున్నారు. దీన్ని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగ పోవడానికి ప్రత్యేక కాలువ ఏర్పాటు చేయాలి. – రమణ ఎలమంచిలి, ✓: మురుగు పంటకాలువలోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక కాలువ నిర్మాణానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపుతాం. – ప్రసాదరాజు, కమిషనర్,

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే ?: పట్టణంలోని పూడిమడక రోడ్డులో మురుగు కాలువ పనులు చేపట్టడం లేదు. – శాంతికుమారి, ✓: కాలువ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. – శేఖర్, ఈఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: పీహెచ్ వాడ నుంచి చిత్రమందిర్ కూడలికి వచ్చే రోడ్డు ఎత్తు పెంచాలి. ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రధాన రహదారికి వీధి రోడ్డుకు మధ్య లోతు ఎక్కువగా ఉంది. దీనివల్ల వాహనచోదకులు బోల్తా పడుతున్నారు. – మహేష్, స్థానికుడు, ✓: ప్రధాన రహదారికి వీధి రోడ్డు మధ్య ఉన్న పల్లపు ప్రాంతంలో గ్రావెల్ వేయిస్తాం. ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. – లవరాజు, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: సమస్య: శ్రీరాంపురం గ్రామం నుంచి శ్మశాన వాటికకు వెళ్లే దారిలో అదనంగా విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలి. పంటభూములకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. – జి. కృష్ణప్రసాద్, సర్పంచి, ✓: అవసరమైన చోట విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేస్తాం. – పరదేశి, ఏఈ, ఏపీఈపీడీసీఎల్

అనకాపల్లి, న్యూస్‌టుడే ?: అనకాపల్లిలో రైల్వేగేటు నుంచి లక్ష్మీదేవిపేట వెళ్లే రహదారిలో కాలువను పూర్తిగా కప్పేశారు. రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. – కె.ఎస్. రామకృష్ణ, ✓: కాలువను బాగు చేయిస్తాం. – శేఖర్, ఈఈ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే ?: పూడిమడకలోని కడపాలెం పరిధిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. – మసేనురావు, కడపాలెం, ✓: కొత్త దీపాలను ఏర్పాటు చేయిస్తాం. – సరస్వతీ, పంచాయతీ కార్యదర్శి

కోడి మాంసం వ్యర్థాలు అమ్మితే చర్యలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోడి మాంసం వ్యర్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ హెచ్చరించారు. చేపల పెంపకదారులకు వ్యర్థాలను అమ్మినా, రహదారుల పక్కన పడేసినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

రహదారి నిర్మాణం

స్పందనకు వందనం

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఎట్టకేలకు అనకాపల్లి-చోడవరం రహదారి పనులు చేపట్టారు. ఈనెల 2న 'ఈనాడు'లో 'గోతుల దారితో గాయాలపాలు' కథనానికి స్పందించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఉన్నతాధికారులతో మాట్లాడి రూ.1.30 కోట్లు మంజూరు చేయించారు. అధ్వానంగా మారిన గుండాల కూడలి నుంచి ఏలేరు కాలువ వరకు పనులు సాగుతున్నాయి.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడీ: కొత్తపల్లిలో ఒకప్పుడు, ఐ నో వాట్ యు డిడ్ లాస్ట్ సమ్మర్, ఆడీ2: ఏ మాయ చేసావో, సూర్య సన్ ఆఫ్ కృష్ణ, ఆడీ3: జూనియర్, సూపర్ మ్యాన్, ఆడీ4: SMURFS, జురాసిక్ వరల్డ్, సూపర్‌మ్యాన్, బంగారాజు, మై బేబీ, రాజా: జూనియర్, చోడవరం: శ్రీసాయిలక్ష్మి: జూనియర్, సాయిలక్ష్మి: మై బేబీ, పూర్ణ: 3బీహెచ్‌కే

బోసి గేమ్ శిక్షకుడిగా మహాలక్ష్మినాయుడు

రావికమతం, న్యూస్‌టుడే: దివ్యాంగుల బోసి గేమ్ శిక్షకుడిగా మేడివాడ జడ్పీ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు నియమితులయ్యారు. జాతీయ స్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ బోసి గేమ్ క్రీడా పోటీలు ఈ నెల 24 నుంచి 28 వరకు బిలాస్‌పూర్‌లో జరుగనున్నాయి. మన రాష్ట్రం నుంచి బాలుర విభాగంలో ఆరుగురు, బాలికల విభాగంలో ఆరుగురు ఎంపికయ్యారు.

తీరనున్న మరుగు వెతలు

వసతిగృహాలకు శౌచాలయాలు మంజూరు

వసతిగృహ మరుగుదొడ్లు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: వసతిగృహ విద్యార్థులకు మరుగు వెతలు తొలగనున్నాయి. ఇన్నాళ్లు సరిపడా మరుగుదొడ్లు లేక ముఖ్యంగా విద్యార్థినులు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారంపై దృష్టి సారించి స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్‌బీఎం)లో నిధులు మంజూరు చేసింది. నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు పర్యవేక్షించనున్నారు.

★ బీసీ, ఎస్సీ వసతి గృహాల్లో సమస్యలు దశాబ్దాలుగా తిష్ఠ వేశాయి. ఏళ్ల తరబడి పాలకులు పట్టించుకోలేదు. గదులు శిథిలం కావడంతోపాటు కొన్నింటికి తలుపులు లేవు. విద్యార్థినులు దుప్పట్లు అడ్డుపెట్టుకోవాల్సి వచ్చేది. కొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండగా, అందుకు అనుగుణంగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు.

రూ.3.39 కోట్ల మంజూరు

24 వసతి గృహాల్లో 119 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.3.39 కోట్లు మంజూరయ్యాయి. ఒక్కో దానికి రూ.3 లక్షల చొప్పున ఖర్చు చేయనున్నారు. నర్సీపట్నం సబ్ డివిజన్‌లో నాతవరం, గొలుగొండ మండలాల్లోని 18 వసతిగృహాలకు రూ.48 లక్షలు కేటాయించారు. అంతకు ముందు హైకోర్టు ఆదేశాలతో స్థానిక న్యాయమూర్తి ఈ ప్రాంతంలోని వసతిగృహాల పరిస్థితిని స్వయంగా పరిశీలించి నివేదిక పంపారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల ప్రతిపాదనల మేరకు నెల రోజుల కిందట నిధులు మంజూరయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామస్వామి పేర్కొన్నారు.

వారధికి దారొచ్చింది!

ఏడేళ్ల సమస్యకు పరిష్కారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

పురపాలక సంఘం 21వ వార్డు పరిధిలోని గిరిజన ప్రాంతం లింగాపురం. ఈ గ్రామం చేరుకునేందుకు 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసింది. 2018 నాటికి వంతెన పూర్తయినా ఒకవైపు అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టలేదు. అవసరమైన భూమిని సేకరించే ప్రక్రియలో జాప్యమే ఇందుకు కారణం. ఏడాదిన్నర కిందట రూ.10 లక్షలు పరిహారం అందజేసి భూ యజమాని నుంచి పది మీటర్ల పొడవు, ఆరు అడుగుల వెడల్పున భూమి తీసుకోవడంతో రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం అయింది.

★ కూటమి ప్రభుత్వం వచ్చాక సభాపతి అయ్యన్నపాత్రుడు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.26 లక్షలు మంజూరు చేయించారు. ఈ పనులు పూర్తయితే 767 మంది గిరిజనుల రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయి. పరిసరాల్లోని రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఇళ్లకు తరలించేందుకు వీలవుతుంది. అప్రోచ్ రోడ్డు కార్యరూపం దాల్చక ముందు వర్షాకాలంలో రైతులు నదిలో దిగి రాకపోకలు సాగించాల్సి వచ్చేది. గిరిజనులు అనేక సార్లు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కౌన్సిల్ సమావేశంలో ఆందోళనలు చేశారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.

నిర్మాణంలోనున్న అప్రోచ్ రోడ్డు

★ అప్రోచ్ రోడ్డు లేక వర్షాకాలంలో నదిలో నుంచి ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కులోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవి. రోజుల తరబడి చెత్త వాహనాలను ఊళ్లోనే ఉంచేసే వారు. ఇప్పుడా ఇబ్బందులు తొలగనున్నాయి. ప్రస్తుతం ఇక్కడ 6300 మెట్రిక్ టన్నుల చెత్త పోగుపడింది. దీన్ని బయటకు తరలించేందుకు టెండర్లు పిలిచారు. ఈ పనులు మరో నెల రోజుల్లో మొదలు కానున్నాయి.

★ మల-వ్యర్థాల నిర్వహణ పార్కు పక్కనే రూ.70 లక్షల అంచనాతో జీవ వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటుకు ఎకరా భూమి కేటాయించారు. ఊళ్లోని సెప్టిక్ ట్యాంకుల నుంచి ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు సేకరించిన వ్యర్థాలను అధిక శాతం వరాహ నదిలో వదిలేసే వారు. ఈ కేంద్రం ఏర్పాటైతే శుద్ధీకరణ ఇక్కడ చేపడతారు. తద్వారా స్వచ్ఛత సాకారమవుతుంది.

★ లింగాపురం నుంచి వంతెనకు కిలోమీటరు ముందు వరకు రోడ్డు గతుకులమయంగా మారింది. దీన్ని సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు రూ.30 లక్షలు అవసరమని ప్రతిపాదించారు. విడతల వారీగా నిధులు ఇచ్చేందుకు సభాపతి అయ్యన్న సుముఖత వ్యక్తం చేశారు. వంతెనను ఆనుకుని పురపాలక సంఘం ఘన-వ్యర్థాల నిర్వహణ పార్కు ఉంది. ఇక్కడకు వాహనాలు రాకపోకలకు వీలుగా రూ.26 లక్షలతో కల్వర్టు, సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది.

లింగాపురం సమీపంలో వరాహ నదిపై వంతెన

మళ్లీ ప్రత్యేక గుర్తింపు రావాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలో నర్సీపట్నం 30వ ర్యాంకుతోపాటు ఓడీఎఫ్-ప్లస్ సాధించడంపై సభాపతి అయ్యన్నపాత్రుడు మున్సిపల్ కమిషనర్ సురేంద్రను అభినందించారు. వచ్చే ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నర్సీపట్నం తొలి పది ర్యాంకుల్లో ఉండాలని, ఇందుకు సంబంధించి ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

శాకంబరిగా అమ్మవారి దర్శనం

కొత్తకోటలో..

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బలిఘట్టం దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువజామున పంచామృత అభిషేకాలు పూర్తయ్యాక చిన్నారులు తీసుకువచ్చిన కాయకూరలు, ఆకుకూరల దండలతో అమ్మవారిని అలంకరించారు. ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

రావికమతం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం శుక్రవారం పర్వదినం సందర్భంగా కొత్తకోటలోని **కనకదుర్గా దేవి** ఆలయంలో రోజంతా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. అమ్మవారు శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పలు రకాల కూరగాయలు, పండ్లు, పూలతో అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడులో **వాసవీమాత అమ్మవారు** శుక్రవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు.

నేడు కంచుగుమ్మలలో నేత్ర వైద్యశిబిరం

రోలుగుంట: కంచుగుమ్మల రామాలయం వద్ద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నేత్ర వైద్య శిబిరం జరగనుంది. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేస్తామని ప్రతినిధులు తెలిపారు.

అ వీ ఇ వీ

భోజనశాల ప్రారంభం నేడు

చోడవరం, న్యూస్‌టుడే: గాంధీ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం నిర్మించిన భోజనశాలను మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే రాజు శనివారం ప్రారంభించనున్నారు. రాజ్యసభ సభ్యులు, సినీ కథా రచయిత వి.విజయేంద్రప్రసాద్ రూ.20 లక్షలు భోజనశాల ఏర్పాటుకు మంజూరు చేశారు. 200 మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేసేలా దీన్ని నిర్మించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పిన్నమనేని చైతన్య, వెంకటపతి రాజు, రమణ తదితరుల చొరవతో భోజనశాల అందుబాటులోకి వచ్చింది.

ఆలయ అభివృద్ధికి కృషి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్థానిక భాజపా నాయకులకు హామీ ఇచ్చారు. ఆ పార్టీ యువమోర్చా నాయకుడు అడిగర్ల సతీష్ తదితరులు శుక్రవారం విశాఖలో మాధవ్‌ను కలిసి స్వామివారి చిత్రపటం బహూకరించారు. సుబ్బారావు, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి..

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లాలని మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు సూచించారు. మాడుగులలో వైకాపా నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఎంపీపీ రాజారామ్, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచి కళావతి, శ్రీనివాస్, రామధర్మజ, శ్రీనివాస పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎంవీవీకి ఘన నివాళి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం సీహెచ్ నాగాపురంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీవీ సత్యనారాయణ 18వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. తెదేపా నాయకులు కొలగాని రామారావు, ప్రసాద్ తదితరులు ఎంవీవీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గొలుసు దుకాణాలు తొలగించాలని ధర్నా

నర్సీపట్నం, న్యూస్‌టుడే: మద్యం గొలుసు దుకాణాలను తక్షణమే తొలగించాలని డిమాండు చేస్తూ గీత కార్మికులు సబ్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. సంఘ జిల్లా కార్యదర్శి దేముడు మాట్లాడుతూ.. గొలుసు దుకాణాల వల్ల గీత కార్మికుల ఉపాధి దెబ్బతింటోందన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పిద్దాం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బెస్ట్ ఫ్రం ప్లాస్టిక్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కళాశాల క్రీడా స్థలంలో వ్యర్థాలను సేకరించి పంచాయతీకి అప్పగించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిద్దామని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, ఐక్యూ సమన్వయకర్త నారాయణమూర్తి, రాధాకృష్ణ, మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆటో యూనియన్‌కు స్థల కేటాయింపు

చోడవరం, న్యూస్‌టుడే: ఆటో యూనియన్‌కు కేటాయించిన స్థలంలో షెడ్డు నిర్మాణం చేయనున్నట్లు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. అంకుపాలెం దారిలో ఆటో యూనియన్‌కు శుక్రవారం స్థలం కేటాయించడంతోపాటు చదును చేసే పనులకు శ్రీకారం చుట్టారు. నాయకులు గూనూరు మల్లునాయుడు, బొడ్డేడ గంగాధర్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శంకరరావుకు అభినందనలు: రావికమతం మండల తెదేపా అధ్యక్షుడిగా ఎన్నికైన కోమటి శంకరరావును ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అభినందించారు. చోడవరంలో ఎమ్మెల్యే కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలతో వచ్చిన శంకరరావుకు శాలువా కప్పి సత్కరించారు. రాజాన కొండ నాయుడు, కోన పరదేశి నాయుడు పాల్గొన్నారు.

శంకరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు, పక్కన కొండనాయుడు

సిరిజాం అభివృద్ధికి సహకారం: ఎమ్మెల్యే

సిరిజాంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

చీడికాడ, న్యూస్‌టుడే: సిరిజాం పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం అందిస్తానని బండారు సత్యనారాయణమూర్తి హామీ ఇచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిరిజాంలో పర్యటించారు. స్థానికంగా పలువురి ఇళ్లకు వెళ్లి ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. కూటమి నాయకులు చిన్నంనాయుడు, శ్రీనివాసరావు, దాలినాయుడు, శ్రీరామ్మూర్తి, లచ్చన్న, ముసలినాయుడు, సన్యాసినాయుడు, తాతారావు పాల్గొన్నారు.

❖ మహిళలు పొదుపుతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. చీడికాడ స్వాతి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం మహాజన సభ ఎల్.ఎన్.పురంలోని చిన్నతరహా పరిశ్రమ వద్ద శుక్రవారం ఏర్పాటు చేశారు. సంఘ ఛైర్‌పర్సన్ పాత్రిని రాముడమ్మ, మాజీ ఎంపీపీ సింహాచలంనాయుడు, సీఈఓ సేవా శ్రీనివాస్ పాల్గొన్నారు.

కె.కోటపాడు: కష్టపడిన కార్యకర్తలకు తెదేపాలో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. కె.కోటపాడు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన చీపురుపల్లి రామారావు, సభ్యులు దొగ్గ వెంకటరావు, రుద్ర ఈశ్వరరావులను సన్మానించారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. కింతాడలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నూరు సూర్యనారాయణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కశిరెడ్డి అప్పలనాయుడు, మాజీ సర్పంచి బత్తి వెంకటరమణ ఇంటింటికి కరపత్రాలు పంచారు.

చోడవరం, బుచ్చెయ్యపేట: కూటమి ప్రభుత్వం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు అన్నారు. చోడవరం పట్టణం లక్ష్మీదేవిపేటలో నాయకులతో కలిసి పర్యటించారు. పట్టణ శాఖ అధ్యక్షుడు ఎర్రంశెట్టి చిన్న, కార్యకర్తలు పాల్గొన్నారు. వడ్డాదిలో పార్టీలోని రెండు వర్గాల నాయకులు పోటాపోటీగా పర్యటించారు.

భూసేకరణకు మిశ్రమ స్పందన

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పరిశ్రమలకు భూసేకరణపై స్థానికుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఆర్.భీమవరం, ఆర్.శివరాంపురం, మల్లాం గ్రామాల్లో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ చేపట్టడానికి శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి అభిప్రాయసేకరణ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.లక్ష్మి మాట్లాడుతూ రెండు బ్లాకుల పరిధిలోని అయిదు రెవెన్యూ గ్రామాల్లో సుమారు 1700 ఎకరాల్లో ప్రత్యేక ఆర్థిక మండలిని నెలకొల్పడానికి ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తే భూసేకరణ చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎకరానికి రూ. 50 లక్షల పరిహారం, ఇతరత్రా ప్రయోజనాలు కల్పించాలని కొందరు నాయకులు కోరారు. మరికొంతమంది భూములిచ్చేది లేదని చెప్పారు. ఎటువంటి పరిశ్రమలను ఏర్పాటు చేస్తారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం ఎంత ఇస్తారు వంటి విషయాలపై స్పష్టత లేకుండా భూముల్ని ఇవ్వడానికి సిద్ధంగా లేమని పేర్కొన్నారు. పరిశ్రమలు వస్తే కాలుష్యం పెరిగిపోతుందని, ప్రజల ఆరోగ్యం గుల్లవుతుందని మరికొందరు అభిప్రాయపడ్డారు. చిన్నతరహా పరిశ్రమలను స్థాపించి స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని పేదప్రజల హక్కుల పోరాట సమితి కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు తహసీల్దారు లక్ష్మికి వినతిపత్రం అందించారు. బల్లిన అమ్మునాయుడు, మలిరెడ్డి బుజ్జి, కంచిపాటి శ్రీను, నమ్మి అప్పలరాజు, వెలంకాయల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దారు లక్ష్మి

రహదారి వివాదంపై సంయుక్త సర్వే

మాకవరపాలెం, న్యూస్‌టుడే: రాచపల్లి శివారు యరకన్నపాలెం నుంచి ఎలమంచిలి వెళ్లేందుకు ఇటీవల రైతులు శ్రమదానంతో రహదారి పనులు చేపట్టారు. రహదారి నిర్మించిన భూములు ఏ శాఖ పరిధిలోకి వస్తాయో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ గురువారం అధికారులను కోరారు. రెవెన్యూ శాఖ ఏడీ గోపాలరావు, అటవీశాఖ రేంజర్ రాజేష్ శుక్రవారం భూముల సరిహద్దులు పరిశీలించారు. రెండుచోట్ల పాయింట్లు గుర్తించామని, సిబ్బందిని పంపి పూర్తిస్థాయిలో సర్వే చేయించి భూముల సరిహద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. ఈ రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సభాపతి అయ్యన్నపాత్రుడు 1999లో అటవీశాఖ మంత్రిగా ఉన్న సమయంలో వెలుగు, అటవీశాఖల అధికారులతో సంయుక్తంగా సర్వే నిర్వహించి భూముల సరిహద్దులు నిర్ణయించడంతోపాటు శంకుస్థాపన చేశారు. అయ్యన్న చొరవతో 26 ఏళ్ల తర్వాత రోడ్డు నిర్మాణం జరుగుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సరిహద్దులు పరిశీలిస్తున్న రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు

గ్రంథాలయానికి దాతల వితరణ

కుర్చీలు ఇస్తున్న ఈశ్వర్, ముత్యాలనాయుడు తదితరులు

చీడికాడ, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయానికి చీడికాడకు చెందిన ముర్రు ఈశ్వర్ సహకారంతో దాతలు 20 కుర్చీలు, విశ్రాంత వీసీ ముత్యాలనాయుడు విద్యార్థులకు రాత పుస్తకాలు సమకూర్చారు. వీటిని గ్రంథాలయ అధికారిణి జోగేశ్వరికి శుక్రవారం అందజేశారు. ఎస్సై సతీష్, ముత్యాలనాయుడు, అప్పారావు, మహేష్, ఈశ్వర్, మూర్తి, హరి, బాల, రాజు, అనిల్, రాజేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలంలోనే షెడ్డు నిర్మించాలి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: నాగాపురంలో శ్మశానం స్థలంలో కాకుండా పాఠశాలకు ఆనుకుని షెడ్డు పనులు చేపట్టడంపై సర్పంచి యలమంచిలి రఘురామచంద్రరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పోలిశెట్టి సత్తిబాబు శ్మశాన స్థలం రెండు ఎకరాలు ఆక్రమించి సాగు చేస్తున్నారని గతంలో గ్రామస్థులు అధికారుల దృష్టి దృష్టికి తీసుకువెళ్లారన్నారు. సర్వే చేసి శ్మశాన స్థలం గుర్తించిన అధికారులు ఆ స్థలంలో ప్రభుత్వం మంజూరు చేసిన షెడ్ నిర్మించకుండా ప్రభుత్వ పాఠశాలను ఆనుకుని ఉన్న చెరువు గర్భంలో పనులు చేపట్టడమేంటని ప్రశ్నించారు. ఈ విషయమై ఈఏడాది మే 19న గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా.. ఇప్పటి వరకు చర్యల్లేవన్నారు. అధికారులు స్పందించి శ్మశాన స్థలంలో హెడ్డు నిర్మాణం చేపట్టకుంటే ఆందోళనకు దిగుతామన్నారు. ఎంపీటీసీ సభ్యులు బుల్లిప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పారిశుద్ధ్యం మెరుగు

యర్రవరంలో పనులను పరిశీలిస్తున్న డీపీవో సందీప్

నాతవరం, న్యూస్‌టుడే: వైద్యారోగ్య, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో నాతవరంలో పారిశుద్ధ్యం మెరుగవుతోంది. డీఎంహెచ్‌వో హైమావతి, డీపీవో సందీప్ సరుగుడు సంతలో శుక్రవారం ఏర్పాటైన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఇంటింటి సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. యర్రవరంలో డీపీవో సందీప్ పారిశుద్ధ్య సమస్య ఉత్పన్నం కాకుండా పనులు చేయిస్తున్నారు. నాతవరం, గునుపూడి ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత రాకుండా చూస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలను తెప్పించి మందు పిచికారీ చేపట్టారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులకు దూరం

గొలుగొండ, కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని వైద్యాధికారి శ్యామ్‌కుమార్ సూచించారు. కంఠారం శివారు సుద్దలపాలెంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటైంది. వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, తాగునీరు కలుషితం కావడం వల్ల జ్వరాల కేసులు పెరుగుతున్నాయని చెప్పారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. శిబిరంలో జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఏఎల్‌పురం పంచాయతీ గొల్లవీధిలో కృష్ణదేవిపేట పీహెచ్‌సీ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలో జ్వరాలు అధికంగా ఉన్న నేపథ్యంలో వైద్యాధికారిణి గాయత్రి సిబ్బందితో 200 మందికి వైద్య సేవలందించారు.

'హెచ్‌ఎంపై చర్యల్లేకుంటే పిల్లల్ని పంపం'

పాఠశాల ఎదుట గిరిజనుల నినాదాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: పాఠశాలకు సంబంధించి నిధుల వ్యయంపై ప్రశ్నించినందుకు అక్రమంగా కేసు బనాయించిన ప్రధానోపాధ్యాయుడు బోనెల రాముపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పిల్లలను బడికి పంపేది లేదని అర్ల గ్రామానికి చెందిన తల్లిదండ్రులు స్పష్టం చేశారు. పాఠశాల వద్ద శుక్రవారం హెచ్ఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ పాఠశాలలో అర్ల, పిత్రిగెడ్డ గ్రామాలకు చెందిన 28 మంది పిల్లలు చదువుతున్నారు. ఇటీవల కాలంలో పాఠశాలకు మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను విద్యా కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ప్రశ్నించినప్పటికీ సమాధానం చెప్పకపోవడంతోపాటు పోలీసుకేసు బనాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హెచ్ఎంను మరో పాఠశాలకు బదిలీ చేయడంతో సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. పాఠశాల ఉపాధ్యాయిని కనకమహాలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలకు పిల్లలెవరూ హాజరుకాలేదన్నారు. ఈ విషయాన్ని ఎంఈవో దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. విద్యా కమిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి, ఉపాధ్యక్షుడు శ్రీను, తల్లిదండ్రులు నూకరాజు, లలిత, గంగరాజు, శ్రీదేవి, అప్పారావు, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది దగ్గర పెద్దేరులో నీరు కలుషితమవుతోంది. కోళ్లు, చేపల దుకాణాల నుంచి వ్యర్థాలు తీసుకువచ్చి నదిలో పడేస్తున్నారు. **– దూది రాజేష్, భాజపా నాయకుడు, వడ్డాది**

★ చాలాసార్లు చెప్పినప్పటికీ దుకాణదారులు పట్టించుకోలేదు. ఈసారి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటా. **– కోరుకొండ కామలక్ష్మి, సర్పంచి, వడ్డాది**

నాతవరం, న్యూస్‌టుడే: మల్లుభూపాలపట్నం పంచాయతీ మన్యపురట్ల కూడలిలో బస్ షెల్టరు నిరుపయోగంగా ఉంది. పొలాల్లోని నీటి ఊట షెల్టరులోకి రావడంతో ప్రయాణికులు వేచి ఉండేందుకు ఇక్కడకు రావడం లేదు. **– పల్లి బాపన్నాయుడు, ఎంబీ పట్నం**

★ వెంటనే పరిష్కారంపై దృష్టిసారిస్తాం. **– పార్థసారథి, ఎంపీడీవో కార్యాలయ ఏవో**

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండలం కొత్తమల్లంపేటలో కిల్లాడ వీధిలో ఇళ్ల ముందు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. మురుగు ప్రవాహం నిలిచి దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. **– కిల్లాడ వెంకటరమణమూర్తి,**

★ సమస్య మా దృష్టికి వచ్చింది. రెండు రోజుల్లో పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయిస్తాం. **– శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, కొత్తమల్లంపేట**

రోలుగుంట, న్యూస్‌టుడే: కొంతలం నుంచి శరభవరం వెళ్లేదారిలోని బోరు కొద్దిరోజులుగా పనిచేయడంలేదు. ఈ ప్రాంత ప్రజలు నీటికోసం అవస్థలు పడుతున్నారు. **– శంకర్రావు, కొంతలం,**

★ ఈ సమస్య ఇటీవలే మాదృష్టికి వచ్చింది. సిబ్బందిని పంపించి పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **– వై.శ్రీనివాసరావు, ఎంపీపీ, రోలుగుంట.**

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో రాత్రుళ్లు ప్రధాన రహదారిపై యువకులు కొందరు మద్యం మత్తులో బైకులను వేగంగా, అడ్డదిడ్డంగా నడుపుతూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. **– సీహెచ్ నర్సింహరావు, నర్సీపట్నం,**

★ ప్రత్యేక నిఘా పెట్టి ఆగడాలను అరికడతాం. **– గోవిందరావు, సీఐ**

ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

చీడికాడ, న్యూస్‌టుడే: ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం రాయితీలు అందించి ప్రోత్సహిస్తోందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి రహీం సూచించారు. బైలపూడిలో శుక్రవారం జాజి మొగ్గల ఈశ్వరరావు పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. జిల్లాలో ఈ ఏడాది 1,900 హెక్టార్లలో సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మండల ఉద్యాన శాఖాధికారి కిరణ్మయి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుతో కలిసి మొక్క నాటుతున్న జిల్లా ఉద్యానాధికారి రహీం

సాగునీటి కాలువల్లో పూడిక తొలగింపు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: రైవాడ జలాశయ పరిధిలోని రొంగలినాయుడుపాలెం నారాయణపాత్రుని, శంభునాయుడు చెరువులకు నీరందించే రెండు సాగునీటి కాలువల పూడికతీత పనులను శుక్రవారం రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు ప్రారంభించారు. ఈ పనులకు రూ. ఎనిమిది లక్షలు మంజూరైనట్లు ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టరు రొంగలి మహేశ్, జల వనరుల శాఖ డీఈ సత్యంనాయుడు, తెదేపా నేత జూరెడ్డి రాము, రొంగలినాయుడుపాలెం బ్రాంచి కాలువ సాగునీటి సంఘం ఛైర్మన్ కొల్లి స్వామినాథం, పైడమ్మపేట సర్పంచి రొంగలి రాఘవనాయుడు, జల వనరుల శాఖ ఏఈ నందకిశోర్ పాల్గొన్నారు.

(c) eenadu

తెరపై ఈనాడు
పెందుర్తి, న్యూస్‌టుడే
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - జూనియర్
స్క్రీన్-2 - మై బేబీ

బకాయి వేతనాలు చెల్లించాలని నిరసన

పరవాడ, న్యూస్‌టుడే: బకాయి పడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కూలీలు శుక్రవారం మడకపాలెంలో నిరసన చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి

22 నుంచి 25 వరకు ఆధార్ క్యాంపులు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆధార్‌లో సమస్యలు ఉన్న వారి కోసం ఆయా సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మజ శుక్రవారం తెలిపారు. పుట్టిన తేదీల్లో మార్పు, అక్షర దోషాలు, తదితర సమస్యలను సరి చేయించుకునేందుకు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ నెల 22న-గొట్టివాడ, తవ్వవానిపాలెంలో, 23న-గొట్టివాడ (ఆరిపాక), వంగలిలో, 24న-సబ్బవరం-4, నారపాడు-1లోను, 25న -సబ్బవరం-4, (సబ్బవరం-1), గొర్లెవానిపాలెంలోను ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయా తేదీల్లో ఆధార్ కార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రం పరవాడ నుంచి తానాం వెళ్లే రహదారిలోని ఊర చెరువు ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో చీకటిగా ఉంటుంది. – **సతీష్, ఫార్మాసిటీ.**
✓: వీధి దీపాలను ఏర్పాటుచేయడానికి కృషి చేస్తాం – **ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ**

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం పంచాయతీ పరిధిలోని అక్కిరెడ్డిపాలెం గ్రామంలో ఏళ్లుగా కాలువల్లో పూడికలు తీయడం లేదు. మురుగు నిలిచిపోయి దోమలు, దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నాం. – **అక్కిరెడ్డి రాజు, అక్కిరెడ్డిపాలెం.**
✓: కాలువలు శుభ్రం చేయించి పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం. – **కామేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో, పెందుర్తి.**

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 93వ వార్డు ఈస్ట్‌పాయింట్‌కాలనీలో ఇంటిగోడలమీద వ్యాపార ప్రకటన దారులు అనుమతి లేకుండా స్టిక్కర్లు అంటించి ఇళ్లను పాడుచేస్తున్నారు. – **బీఆర్.మూర్తి, శ్రీనివాసనగర్.** ✓: ఇళ్ల యజమాని అనుమతులు లేకుండా వ్యాపార ప్రకటనలు గోడలకు అంటిస్తే చర్యలు తీసుకుంటాం – **అప్పలనాయుడు, ఏఎంహెచ్‌వో. జోన్–8**

?: సాయినగర్ కాలనీ అంబేద్కర్ విగ్రహం సమీపంలో వ్యర్థాలు పేరుకోవడంతో దుర్వాసన వస్తుంది. – **బి.లక్ష్మణరావు, సబ్బవరం.**
✓: వ్యర్థాలు తొలగించేలా చర్యలు చేపడతాం. – **చైతన్య ఈవోపీఆర్డీ సబ్బవరం**

?: సబ్బవరం ఎన్టీఆర్ కూడలినుంచి పాత సినిమాహాలుకు వెళ్లే మార్గంలో మురుగు పారేందుకు కాలువ లేకపోడంతో రోడ్డు మీదకు వచ్చేస్తుంది. – **పి.వెంకటరావు, సబ్బవరం.**
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. కాలువ నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. – **డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం.**

గోకాడ చెరువు పనుల్లో జాప్యం

తుప్పలు పెరిగిపోవడంతో పాముల బెడద

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తిలోని గోకాడ చెరువు అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. రూ.కోటి నిధులతో ఈ చెరువును అభివృద్ధి చేసే పనులు ప్రారంభించి ఏడు నెలలు గడుస్తోంది. చెరువు గట్టు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించి విద్యుత్తు దీపాలు ఏర్పాటుకు, పిల్లలు ఆడుకునే ఆట సామగ్రిని ఉంచేందుకు ప్రతిపాదనలు చేశారు. ఇప్పటికి ఒక వైపు మాత్రమే ట్రాక్ నిర్మాణం పూర్తి చేశారు. మరో వైపు నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. చెరువు గట్టుపై వాకర్స్, సందర్శకులు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.

వాకింగ్ ట్రాక్‌ను ఆనుకుని పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, చెట్లు

సిమెంటు బెంచీల వద్ద ఇలా..

భారీగా పెరిగిపోయిన పిచ్చిమొక్కలు

అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ వెంబడి పెద్దఎత్తున పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో గుబురుగా ఉన్న వీటిలో నుంచి తరచుగా పాములు, విషకీటకాలు ట్రాక్‌పైకి వస్తున్నాయని ఉదయం, సాయంత్రం నడకకు వచ్చే పలువురు ఆవేదన చెందుతున్నారు. ట్రాక్ ప్రారంభ స్థానం నుంచి బహిరంగ వ్యాయామశాల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడే రోజూ సాయంత్రం ఎక్కువ మంది చిన్నపిల్లలు వచ్చి సైకిల్ తొక్కడంతో పాటు ఇతర ఆటలు ఆడుతున్నారు. ట్రాక్ పనులు పూర్తయ్యేలోగా పక్కనున్న పిచ్చిమొక్కలు తొలగించకపోతే పాముల బెడదతో పిల్లల్ని పార్క్‌కు పంపించాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

త్వరలోనే పనులు పూర్తి

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రెండోవైపు ట్రాక్ నిర్మాణంలో కాస్త జాప్యం జరిగింది. చెరువు అభివృద్ధిలో భాగంగా ఇందులోకి వస్తున్న మురుగు నీటిని మళ్లించేందుకు కాలువ నిర్మాణం కూడా చేస్తున్నాం. పూర్తిగా వర్షం నీటితోనే చెరువు నిండేలా చర్యలు తీసుకోబోతున్నాం. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం.
– శివ రాంప్రసాద్, ఏఈ, 96వ వార్డు.

‘త్వరితగతిన టిడ్కో ఇళ్లు అందజేత’

పరవాడ, న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాలు కల్పించి రాష్ట్రంలో ఉన్న 70 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77వ వార్డు పరిధి నడుపూరు, అప్పికొండలోని టిడ్కో ఇళ్లను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడ్కో ఇళ్లకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నడుపూరు, అప్పికొండ రెవెన్యూ పరిధి ఉన్న టిడ్కో ఇళ్లకు తాగునీరు సరఫరా, డ్రైనేజీల పనులు పూర్తికావాల్సి ఉందని తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట బ్యాంకు రుణాలను తీసుకుని ఇళ్లను నిర్మించకుండా దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందేవరకు బ్యాంకు రుణాలకు చెందిన అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటోందని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. డిసెంబర్ నాటికి 70 వేలు ఇళ్లను పూర్తిచేయడానికి దాదాను రూ.1500 కోట్లు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి, వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు, వార్డు జనసేన అధ్యక్షుడు కాకిబాబు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్

అప్పన్న ఆలయంలో అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు.

వేంకటాద్రిపై సౌర విద్యుత్తుకు రూ.1.40 లక్షల విరాళం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి ఆలయానికి సౌర విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఎన్ఆర్ఐ ముక్కు గౌతం రూ.1.40 లక్షలు విరాళం ఇచ్చారు. ఆయన తల్లిదండ్రులు శుక్రవారం ఆలయ అర్చకులు స్వామికి చెక్కును అందించారు. 3 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేసే పనులను సౌర విద్యుత్తు ఫలకాలు నెలకొల్పే సంస్థకు అప్పగించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు.


అర్చక స్వామికి విరాళం చెక్కు అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

మూడో నేత్రంతో పహారా

200 గ్రాముల గంజాయితో ఇద్దరు నిందితుల అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులకు మూడో నేత్రాన్ని బ్రహ్మాస్త్రంలా వాడుతున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుగా గంజాయి దాచుకున్న ఇద్దరు నిందితులను డ్రోన్ సాయంతో గుర్తించి గురువారం అరెస్టు చేశారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ దరి ఆంజనేయులనగర్‌కు చెందిన రాందాస్ వినయ్ (25), కార్మికనగర్‌కు చెందిన తప్పెట్ల లోకేశ్ (22) ఉద్యోగం లేక ఖాళీగా ఉంటున్న వీరికి గంజాయి పీల్చడం అలవాటుగా మారింది. మన్యం నుంచి గంజాయి తీసుకువచ్చి గుట్టుగా దాచుకుని అవసరమైనప్పుడు వినియోగిస్తుంటారు. పెందుర్తి పోలీసుల డ్రోన్ నిఘాలో భాగంగా సుజాతనగర్ దరి నాగమల్లి లేఅవుట్ పరిసర కొండవాలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఒక యువకుడు అనుమానాస్పదంగా తుప్పల్లో నుంచి ఒక పాలిథీన్ కవర్‌ను తీయడం డ్రోన్ కెమెరా ఆధారంగా పోలీసులు గుర్తించారు. వారి కదలికలను చిత్రిస్తున్న విషయాన్ని గమనించిన నిందితులు తుప్పల్లో పాలిథీన్ సంచి విసిరేసి ద్విచక్ర వాహనంపై పారిపోయారు. పట్టుకునేందుకు అప్పటికే సిద్ధంగా ఉన్న పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనంపై వెంబడించి అడ్డుకున్నారు. సంఘటన ప్రాంతానికి వెళ్లి పాలిథీన్ సంచిని పరిశీలించగా అందులో 200 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆ మేరకు నిందితులను వద్ద ఉన్న ద్విచక్ర వాహనం, చరవాణిలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డ్రోన్‌కు చిక్కిన నిందితుడు

సబ్బవరంలో భారీ వర్షం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో ఇరువాడ కొండ, సాయినగర్ రహదారి మీదుగా ప్రవహించిన నీరు సబ్బవరం పోలీస్ స్టేషన్‌లోకి చేరింది. దండు కోనేరువద్ద వర్షపు నీరు తిష్ఠ వేయడంతో రాకపోకలకు సాగించేందుకు వాహన దారులు ఇబ్బంది పడ్డారు. వరి నారు మళ్ల తయారుచేసుకునేందుకు, నారు పోయడానికి, దుక్కి చేసుకోవడానికి ఈ వర్షం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని సబ్బవరం మండల వ్యవసాయాధికారి పి.సత్యనారాయణ తెలిపారు.

దండుకోనేరు వద్ద రహదారిపై నిలిచిన వర్షపు నీరు

3 నెలల పశువులకు టీకాలు తప్పనిసరి

సబ్బవరం, న్యూస్‌టుడే: మూడు నెలలు దాటిన సంకరజాతి పశువులన్నింటికీ థైలేరియా టీకాలు తప్పని సరిగా వేయించాలని ఇన్‌ఛార్జి సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు సూచించారు. సబ్బవరం ఏరియా పశువైద్యశాల పరిధిలో అమృతపురం, బొండావానిపాలెం గ్రామాల్లో నిర్వహించిన థైలేరియా టీకా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. పశువులకు వచ్చే వ్యాధుల మీద రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరిపాక, అంతకాపల్లి పశువైద్యాధికారులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ అరుణ, గొట్టివాడ జేవీవో వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగానికి 16 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావు హాజరై వినతులు స్వీకరించి, వారి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. జోన్-2కు 3, జోన్-3కు 5, జోన్-5కు 2, జోన్-8కు 6 వినతులు వచ్చాయి.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు ప్రజారోగ్య సిబ్బంది

పురుషోత్తపురం(వేపగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురంలో కమిషనర్ ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రతపై శుక్రవారం ‘ఫ్రైడే డ్రైడే’ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు స్వచ్ఛత పాటించకపోతే కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో శానిటీ ఇన్‌స్పెక్టర్ ప్రసాదు, ఆశావర్కర్లు సూపర్‌వైజర్లు, స్థానికులు పాల్గొన్నారు.

13 మంది ఉపాధ్యాయులకు సత్కారం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం వాడచీపురుపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన 13 మంది ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో సత్కరించారు. పూర్వ హెచ్ఎం కనకేశ్వరరావు, ఉపాధ్యాయులు విక్టోరియా ఫ్రాన్సిస్, రమేశ్‌బాబు, సంపతిరావు, కూర్మారావు, సంజీవరావు, అప్పలనాయుడు, రెడ్డి, ఇందిరా, వరలక్ష్మి, ఉమాదేవి, సుజాతారాణి, అన్నాజీరావులను పీఎంసీ ఛైర్మన్ లెక్కల సన్యాసి, హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థుల అభ్యున్నతితో పాటు పాఠశాల అభివృద్ధికి వారు అందించిన సేవలను వీరు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరించిన పీఎంసీ సభ్యులు, హెచ్ఎం తదితరులు

పీఏసీఎస్ ఛైర్మన్‌కు అభినందనలు

సింహాచలం నాయుడుకి జ్ఞాపిక అందిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా ఎంపికైన సింహాచలం నాయుడుని పెందుర్తి మండలానికి చెందిన యాదవ సంక్షేమ సంఘం సభ్యులు చినముషిడివాడలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చందక చలపతిరావు, ఉప్పిలి కనకరాజు, కాయితి ఎర్రిబాబు, అయితి ఎర్రిబాబు, పీతల విష్ణుమూర్తి, మామిడి దుర్గాప్రసాద్, గొలగాని సంతోష్, సారిపల్లి భీమేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి : సీపీఐ

వేపగుంట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు వేపగుంట కూడలి వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

అసంపూర్తి నిర్మాణంతో అవస్థలు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డుపరిధి దేశపాత్రునిపాలెంలోని సచివాలయానికి వెళ్లే మార్గంలో గాజువాక- ఎలమంచిలి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న కాలువ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇళ్లలో వాడుక నీరంతా రహదారిని ఆనుకుని ఉన్న గుంతలో నిలిచి పోవడంతో మురుగు మారి దుర్గంధం వస్తోంది. రాకపోకలు సాగించాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి. మురుగు వలన దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఏళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి మురుగుసమస్యకు మోక్షం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిని ఆనుకుని మురుగుకూపం

ప్రమాదకరంగా మలుపులు

పరవాడ, న్యూస్‌టుడే: మండలకేంద్రం పరవాడ సినిమాహాల్ కూడలి నుంచి కలపాక వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారిలోని మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఈ రహదారిలోని ఎనిమిదికి పైగా మలుపులున్నాయి. వేగంతో మలుపులు వద్ద వాహనదారులు అదుపుతప్పుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేవరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఫోకస్


మలుపువద్ద హెచ్చరికబోర్డు లేని దృశ్యం

రహదారి అంతా.. అడుగుకో గుంత

సబ్బవరం, న్యూస్‌టుడే: రోజూ రద్దీగా ఉండే మొగలిపురం, మల్లునాయుడుపాలెం, గుల్లేపల్లి, అయ్యన్నపాలెం మీదుగా వెళ్లే పినాడి-కె.కోటపాడు రహదారి ప్రమాదకరంగా మారింది. ఇటీవల పడిన వర్షాల కారణంగా అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ గుంతల కారణంగా అయ్యన్నపాలెం వద్ద ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి గుంతలు పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

మల్లునాయుడుపాలెం పాల కేంద్రం వద్ద ఏర్పడిన గుంత

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

సబ్బవరం, న్యూస్‌టుడే: కోడూరులో ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్ (ఎంఎస్ఎంఈ)పార్కుకు వేస్తున్న రహదారి నిర్మాణ పనులను సబ్బవరం మండలం పీతపాలెం గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. ఉసకపల్లి- లంకెలపాలెం రహదారి నుంచి అగ్రహారం శివారు పీతపాలెం మీదుగా అనకాపల్లి-ఆనందపురం రహదారికి కోడూరు వద్ద కలిసేందుకు వంద అడుగుల రహదారికి టీడీఆర్ పూర్తయ్యి పనులు ప్రారంభిస్తున్నారు. రైతులకు మొత్తం పరిహారం చెల్లించకుండా పీతపాలెం పొలాల్లో పనులు ప్రారంభించినట్లు అగ్రహారం మాజీ సర్పంచి బొబ్బరి కాన్నారావు తెలిపారు. గ్రామ సభలో చెప్పిన విధంగా టీడీపీఆర్ బాండ్లను ఇవ్వలేదన్నారు. నష్టపరిహారం, టీడీపీఆర్ బాండ్లు ఇచ్చేవరకు తమ రహదారి నిర్మాణాన్ని అడ్డుకుంటామని తెలిపారు. వెంటనే పరిహారం చెల్లించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరులోని ఆటోనగర్ (ఎంఎస్ఎంఈ) పార్కు రహదారి పనులను అడ్డగిస్తున్న పీతపాలెం గ్రామస్థులు

స్టీల్‌క్లబ్‌లో వేడుకలు ప్రారంభం

ఉక్కునగరం(స్టీల్‌ప్లాంట్-3), న్యూస్‌టుడే: ఉక్కునగరంలోని స్టీల్‌క్లబ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులు ఎం.ఎం.రావు, కార్యదర్శి పి.రామకృష్ణ, ఇతర సభ్యులంతా కుటుంబ సమేతంగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం మెగా హౌసీ కార్యక్రమం నిర్వహించారు. సభ్యుల మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

విద్యార్థులకు రాతసామగ్రి వితరణ

పాపయ్యారాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్య రాజుపాలెం ఎన్ఏడీ కాలనీకి చెందిన శ్రీలలిత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గొల్లవిల్లి వానిపాలెంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాతసామగ్రిని పంపిణీ చేశారు. పుస్తకాలు, పెన్నులు, తదితర సామగ్రిని సంఘం ప్రతినిధులు ఎస్వీఆర్ మూర్తి, ఆకెళ్ల మల్లికార్జునశర్మ, బులుసు శ్రీదేవి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాతసామగ్రి అందిస్తున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

పేరు ధృవీకరణ

నేను అనగా కరకవలస తులసిలక్ష్మి, అలియాస్ కరకవలస సరిత, భర్త: కరకవలస రమేష్, వయస్సు: 46 సం॥లు, నివాసం: ఫ్లాటు నెం: 306, 4వ అంతస్తు, SVLN ప్యారడైజ్ 3, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం వారు ఇందుమూలంగా నిర్ధారించడమేమనగా, నా పేరు ఆధార్ కార్డు: 8676 4912 5233 లో కరకవలస తులసిలక్ష్మిగా, నా SSC సర్టిఫికేట్‌లో తులసిలక్ష్మి సిహెచ్ గా, ఇంకొక పేరు కరకవలస సరిత అనగా నా కుమారుడగు కరకవలస అభిరాం SSC సర్టిఫికేట్‌లో కరకవలస సరితగా నమోదు కాబడినవి. నేను ఇందుమూలంగా ధృవీకరించడమేమనగా ఈ మూడు పేర్లు అనగా కరకవలస తులసిలక్ష్మి, తులసిలక్ష్మి సిహెచ్, కరకవలస సరిత గా ఉన్న పేర్లు అన్నీ నాకు చెందినవే.
ప్రకటనదారుడు
తులసి లక్ష్మి @ సరిత

యథేచ్ఛగా పారిశ్రామిక వ్యర్థాల పారబోత

పరవాడ, న్యూస్‌టుడే: పారిశ్రామిక వ్యర్థాలను యథేచ్ఛగా గుట్టు చప్పుడు కాకుండా పారబోస్తున్నారు. అచ్యుతాపురం, పరవాడ ఫార్మాసంస్థలకు చెందిన ఘన వ్యర్థాలు, రసాయన ప్లాస్టిక్ కవర్లు, లిక్విడ్ సీసాలు, ఈ. భోనంగి ఇండస్ట్రీయల్ పార్కుకు చెందిన పారిశ్రామిక వ్యర్థాలను భారీ వాహనాలపై తీసుకొచ్చి దేశపాత్రునిపాలెం, ఈ. భోనంగి, పరవాడ రెవెన్యూ పరిధికి చెందిన కొండప్రాంతాల వద్ద రాత్రి వేళల్లో డంప్ చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఒక్కోసారి వ్యర్థాలకు నిప్పుపెట్టి వెళ్లిపోతుండటంతో చుట్టూ పొగ అలుముకుని శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వ్యర్థాలను పారబోస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని పరసర గ్రామస్థులు కోరుతున్నారు.

పరవాడ కొండప్రాంతంలో డంప్ చేసిన పారిశ్రామిక వ్యర్థాలు

అక్రమ క్వారీ తవ్వకాలకు అడ్డుకట్టపడేదెప్పుడు?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం జీవీఎంసీ పరిధిలోని గంగవరం, నంగినారపాడు గ్రామాల్లో కొడవాలు ప్రదేశాలు, జగన్నన్న కాలనీల వద్ద అక్రమంగా క్వారీల తవ్వకాలు జరుపుతున్నారు. ఇక్కడ మట్టిని, గ్రావెల్‌ను అధికంగా తవ్వి విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. విషయాన్ని ఒక వారం రోజులు క్రితం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లిగా అడ్డుకునేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఎక్కడా తవ్వకాలు ఆగకపోవడంతో సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా క్వారీలు తవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గంగవరం కొండ వద్ద ఇష్టారాజ్యంగా తవ్వకాలు

అభిప్రాయం తెలిపిన వేపగుంట రైతులు

వేపగుంట, న్యూస్‌టుడే : వివాదాస్పదంగా ఉన్న 144 ఎకరాల స్థలానికి బదులుగా ఎకరాకు 1500 గజాలు అభివృద్ధి స్థలాన్ని కేటాయిస్తేనే వీఎంఆర్డీయేకు తమ భూములను ఇస్తామని లేకుంటే మా భూములు ఇచ్చేదిలేదని వేపగుంట రైతులు స్పష్టం చేశారు. భూ వివాద పరిష్కారం విషయమై వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. వీఎంఆర్డీయే అధికారులు రైతుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు న్యాయం చేస్తామని కార్పొరేటర్ బల్ల శ్రీనువాసరావు తెలిపారు.

రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వీఎంఆర్డీయే ఎస్టేట్ అధికారి దయానంద్

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకుల దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలతో డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు పని చేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశ కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి జిల్లా ప్రగతికి తోడ్పడాలన్నారు. అనంతరం వారి నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం.సత్యవతి, మణికుమారి పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మాకు బంగారు భవిష్యత్తును ఇచ్చిన మీరు మా నుండి దూరమై నేటికి ఒక సంవత్సరం గడిచినా మీ మధురస్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ...
శోకతప్త హృదయాలతో...
కీ॥శే॥ ముమ్మన సింహాద్రమ్మ గారు
మరణం: 19-07-2024
W/o కీ॥శే॥ ముమ్మన అప్పలనాయుడు గారు
మాజీ మునసబు, చినముషిడివాడ
కుమారులు: - కోడళ్లు
ముమ్మన సత్యనారాయణ - శ్రీమతి శ్యామల
ముమ్మన దేముడు, 95వ వార్డు కార్పొరేటర్, GVMC - శ్రీమతి రమణమ్మ
ముమ్మన దాలినాయుడు - శ్రీమతి శ్యామలరాణి
ముమ్మన శ్రీరామమూర్తి - శ్రీమతి నటరాజేశ్వరి
కుమార్తె - అల్లుడు
శ్రీమతి రాపర్తి మంగలక్ష్మి - పెంటయ్య
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు మరియు కుటుంబ సభ్యులు

కానరాని చినుకు.. కర్షకులకు లేదు కునుకు

ఏడు ఎకరాల్లో పత్తి పంటను తొలగించిన రైతు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : జిల్లాలో ఈఏడాది వరుణుడు కరుణించకపోవడంతో ఖరీఫ్ పంటలసాగుపై మొదట్లోనే రైతన్నలు ఆశలు వదులుకోవాల్సి వస్తోంది. పెద్దవడుగూరు మండలం ఆవులాంపల్లి, విరుపాపురం గ్రామాల్లో రైతులు నెలరోజుల కిందట సాగు చేసిన పత్తిపంటకు వర్షం లేక తేమశాతం భూమిలో లేకపోవడంతో మొక్కల ఎదుగుదల ఆగిపోయింది. ఆవులాంపల్లికి చెందిన శంకర్‌రెడ్డి ఏడు ఎకరాల్లో వేసిన పత్తి పంటను శుక్రవారం ట్రాక్టర్ సాయంతో తొలగించారు. ఈఏడాది జులై మాసం పూర్తి కావస్తున్నా చినుకు జాడకరవైందని, ఇక లాభం లేదనుకొని ప్రత్యామ్నాయ పంటలే దిక్కని వాపోయారు. సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇదే బాట మరికొంత మంది రైతు ఉండటం గమనార్హం. జిల్లాలో సాధారణ వర్షపాతం 120 మి.మీ ఉండగా కనీసం ఇరవై మి.మీ.లు కూడా నమోదు కాకపోవడాన్ని బట్టి ఇక్కడి కరవు పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆవులాంపల్లి సమీపంలో పత్తిపంటను తొలగిస్తున్న రైతు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ. చిత్రంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టరు వినోద్‌కుమార్

రూ.736 కోట్లతో తాగునీటి వసతి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అమృత్ పథకం ద్వారా అనంతపురం జిల్లాలోని నగరపాలక, మరో ఐదు పురపాలికల్లో రూ.736 కోట్లు వెచ్చించి పలు రకాల తాగునీటి సౌకర్యాలు కల్పించబోతున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం శివారులోని డంపింగ్ యార్డులో చెత్తను తొలగించే బయోమైనింగ్ ప్రక్రియను మంత్రి ప్రారంభించారు. పలు అభివృద్ధి పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. గుత్తి పురపాలికలోనే ఎక్కువగా తాగునీటి సమస్య ఉందని కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారని అక్కడ కూడా రూ.250 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. అనంతపురంలోని డంపింగ్ యార్డులో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తకుండలు వైకాపా హయాంలో వదిలేశారని దాన్ని రూ.12.21 కోట్లు వెచ్చించి బయోమైనింగ్ ద్వారా తొలగిస్తున్నామన్నారు. అక్టోబరు 2 నాటికి పూర్తి చేస్తామన్నారు. 12 ఎకరాల్లో ఉన్న డంపింగ్ యార్డులో పార్కు ఏర్పాటుకు అనుమతులు ఇస్తామన్నారు. ఎవరైతే భవన నిర్మాణాలు చేపట్టబోతున్నారో వారు నేరుగా లైసెన్సు సర్వేయరు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే వెంటనే అనుమతులు వచ్చే విధంగా ఉత్తర్వులు ఇచ్చామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. విదేశీ తరహాలో అనంతకు చెత్త నుంచి ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నామన్నారు. గత వైకాపా హయాంలో చెత్తను తరలిస్తామని బిల్లులు చేసుకుని అవినీతికి పాల్పడ్డారన్నారు. నగరంలోని 50 డివిజన్లలో రూ.1.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టబోతున్నామన్నారు. కలెక్టరు వినోద్‌కుమార్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా ఛైర్మన్ వరుణ్, కమిషనరు బాలస్వామి, ప్రజారోగ్య విభాగం ఎస్ఈ రామమోహన్‌రెడ్డి, పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

మామూళ్ల మత్తు.. అక్రమార్కులకు మద్దతు!

- అనుమతిలేని లేఅవుట్ల ఏర్పాటు
- పట్టించుకోని యంత్రాంగం

ఈనాడు, అనంతపురం: అక్రమార్కుల చర్యలు.. అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రభుత్వ ఖజానాకు రూ.వందల కోట్లు నష్టం వాటిల్లుతోంది. గత వైకాపా పాలనలో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాట్లు వేసి విక్రయించారు. ఫలితంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. భూబదిలీ చేయకుండానే ప్లాట్లు వేయడం ద్వారా రెవెన్యూ శాఖకు నష్టం వాటిల్లుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమ లేఅవుట్లపై ప్రజాప్రతినిధులు, స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అహుడా అధికారులు నివేదికలు అందిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. దీంతో అమాయకులు అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాటు కొనుగోలు చేసి నష్టపోతున్నారు.

నిబంధనల ఉల్లంఘన

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక శాతం పంచాయతీలు అహుడా (అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలోకి వస్తాయి. లేఅవుట్‌లో 10 శాతం భవిష్యత్తు అవసరాలకు కేటాయించాలి. ప్రాంతాన్ని బట్టి 33, 60 అడుగుల రోడ్లు ఏర్పాటు చేయాలి. దీంతో 30 నుంచి 40 శాతం భూమి వదులుకోవాల్సి వస్తుందని యజమానులు అహుడా నుంచి అనుమతులు తీసుకోవడం లేదు.

రాప్తాడు పరిధిలో అనధికార లేఅవుట్

★ అహుడా నివేదిక మేరకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. లేఅవుట్ యజమానులకు నోటీసులు అందించి ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలి. స్పందించకపోతే తొలగించాలి. అలా చేయకపోతే పంచాయతీ కార్యదర్శులపై చట్టపరంగా చర్యలు తీసుకునే అధికారం జిల్లా అధికారికి ఉంటుంది. అహుడా నివేదికలను అటు పంచాయతీ అధికారి, ఇటు కార్యదర్శులు బుట్టదాఖలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని వాటికి రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు నివేదికలు పంపుతున్నా వారు పట్టించుకోవడం లేదు.

రూ.వందల కోట్ల నష్టం

అహుడా అనుమతి పొందాలంటే భూమి విలువను బట్టి ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలి. రెండు జిల్లాల్లో అనుమతులు లేని లేఅవుట్ల విస్తీర్ణం సుమారు 6 వేల ఎకరాలు ఉంటుంది. ఈ లెక్కన ప్రభుత్వానికి కనీసం రూ.50 కోట్ల నష్టం చేకూరుతోంది. లేఅవుట్‌లో 10 శాతం భూమి చొప్పున ఇరు జిల్లాల్లో సుమారు 600 ఎకరాలు పంచాయతీలకు స్వాధీనం చేయాల్సి ఉంటుంది. ఆ భూమి విలువ కనీసం రూ.300 కోట్లు ఉంటుందని అంచనా.

తగిన చర్యలు తీసుకుంటాం

- నాగరాజు, డీపీవో, అనంతపురం

అనధికార లేఅవుట్లకు సంబంధించి బాధ్యులకు ఇప్పటికే నోటీసులు అందించాం. త్వరలోనే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. విధిగా నిబంధనలు పాటించాల్సిందే.

అహుడా పరిధిలో ఇలా..	మొత్తం పంచాయతీలు	లేఅవుట్లు	అనుమతులు ఉన్నవి	అనుమతులు లేనివి
	993	1500	380	1120

శాకంబరిగా జగన్మాత

ఆషాఢ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లను శాకంబరిగా అలంకరించారు. అశోక్‌నగర్ హరిహర దేవాలయం ఆలయ కమిటీ, మహిళామండలి సంయుక్త నిర్వహణలో 250 కిలోల కూరగాయలు, పండ్లతో, పలు రకాల పుష్పాలతో లలితాదేవి అలంకరణ ఆకట్టుకుంది.

- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

ఎస్ఆర్ఎన్ క్యాంపు వద్ద కొనసాగుతున్న పనులు

డిస్ట్రిబ్యూటరీలలో పూడిక తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

కణేకల్లు, న్యూస్‌టుడే: హెచ్చెల్సీ కణేకల్లు సబ్‌డివిజన్ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీలలో కంప, పూడిక తొలగింపునకు అధికారులు ఎట్టకేలకు చర్యలు చేపట్టారు. ఈనెల 7న 'ఈనాడు' జిల్లా సంచికలో 'హెచ్చెల్సీ డిస్ట్రిబ్యూటరీలకు మహర్దశ పట్టేనా?' శీర్షికతో ప్రచురించిన కథనానికి హెచ్చెల్సీ డీఈ దివాకర్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం సాగునీటి సంఘం ఆధ్వర్యంలో 6బీ డిస్ట్రిబ్యూటరీ ఎస్ఆర్ఎన్ క్యాంపు వద్ద కంప, పూడికను జేసీబీ సాయంతో తొలగించారు. హెచ్చెల్సీకి విడుదలైన నీరు వచ్చేలోపు మిగిలిన డిస్ట్రిబ్యూటరీలలోనూ పనులు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు.

సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం

ఉమ్మడి జిల్లాలో భూముల కేటాయింపు

అనంతపురం (లక్ష్మీనగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఉమ్మడి జిల్లాలో ప్లాంట్ల ఏర్పాటుకు గాను 2,958 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సదరు కంపెనీ ప్రతినిధులు, నెట్‌క్యాప్ అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అనంతపురం జిల్లా యల్లనూరు, కూడేరు, గుంతకల్లు, పుట్లూరు, కుందుర్పి మండలాల్లో 1,405 ఎకరాలు.. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలో 1,193 ఎకరాల్లో ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. పూర్తయితే రోజుకు సగటున 22 మెట్రిక్ టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి కానుంది. ఇందుకు అవసరమయ్యే నేపియర్ గడ్డిని సదరు కంపెనీనే సాగు చేయనుంది. పైప్‌లైన్లు అందుబాటులో లేకపోతే ఉత్పత్తి చేసే గ్యాస్‌ను సిలిండర్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనుంది.

పలు ప్రాంతాల్లో అప్పగించాం..

- శివశంకర్‌నాయుడు, నెట్‌క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్, అనంతపురం

బయోగ్యాస్ ఉత్పత్తి చేసేందుకుగాను రిలయన్స్ కంపెనీకి ప్రభుత్వం భూమి కేటాయించింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భూములు అప్పగించాం. త్వరలోనే గ్యాస్ ఉత్పత్తికి అవసరమయ్యే చర్యలు కంపెనీ చేపట్టనుంది. ఐదు మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తికి సంబంధించి ప్లాంట్ నెలకొల్పేందుకు సుమారు రూ.30 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

హెచ్చెల్సీకి 500 క్యూసెక్కుల నీరు విడుదల

బొమ్మనహాల్, న్యూస్‌టుడే: తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువకు ఎట్టకేలకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో గేట్లను ఎత్తి హెచ్చెల్సీకి నీటిని విడుదల చేశారు. హెచ్చెల్సీ ప్రధాన కాలువకు మరమ్మతులు పూర్తిచేసి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేయడంతో అధికారులు ఈమేరకు చర్యలు తీసుకున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి ఈనెల 10న నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. కాలువల మరమ్మతు పనులు పూర్తికాకపోవడంతో 12న ఆంధ్ర సరిహద్దులోనే గేట్లు వేసి నీటిని నిలిపారు. రూ.28.5 కోట్లతో హెచ్ఎల్ఎంసీ పరిధిలో అత్యవసర మరమ్మతుల్లో భాగంగా లైనింగ్, యూటీ, రెగ్యులేటర్లు, వంతెనల నిర్మాణ పనులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు శుక్రవారం మధ్యాహ్నం వరకు గుత్తేదారులు, అధికారులు పనులు పూర్తిచేసి నీటి సరఫరాకు అవాంతరాలు లేకుండా చేశారు. అనంతపురం హెచ్ఎల్సీ ఇన్‌ఛార్జి ఎస్ఈ విశ్వనాథ్‌రెడ్డి, ఈఈ పార్థసారథి హెచ్చెల్సీకి సరిహద్దు నుంచి 500 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలని తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ ఇవ్వడంతో సరిహద్దులో గేట్లను ఎత్తారు. ప్రస్తుతం విడుదలైన నీరు 122 కిలోమీటరు మైలపురం దాటినట్లు డీఈఈ దివాకర్‌రెడ్డి, ఏఈఈ అల్తాఫ్ పేర్కొన్నారు. హెచ్చెల్సీకి నీరు రావడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

సరిహద్దులో విడుదల చేసిన నీరు

బస్టాపులున్నా నిరుపయోగం

అనంతపురం నుంచి ఎస్కే విశ్వవిద్యాలయం మీదుగా బత్తలపల్లికి వెళ్లే జాతీయ రహదారి పక్కన ఉన్న బస్టాపులన్నీ నిరుపయోగంగా మారాయి. రేకులు, కుర్చీలు పాడై అధ్వాన స్థితికి చేరాయి. వాటిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు

- ఈనాడు అనంతపురం

ఆధ్యాత్మికతే స్వీయ పరివర్తనకు మార్గం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: యువత ఆధ్యాత్మిక మార్గంలోకి అడుగుపెట్టాలని సత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి స్వీయ పరివర్తన కోసం 'యువకుల నాయకత్వం' అనే అంశంపై శుక్రవారం ప్రశాంతి నిలయంలో శిక్షణ కార్యక్రమాన్ని రత్నాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 18 దేశాల నుంచి తొమ్మిది జోన్లలో 223 మంది గ్రాడ్యుయేట్లు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

విశ్రాంత ఇంజినీరు.. పారిశుద్ధ్య కార్మికుడై..

స్వయంగా చెత్త సేకరించి నిరసన

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అతనొక పంచాయతీరాజ్ విశ్రాంత ఇంజినీరు. అతని పేరు వి.రఘు. రెవెన్యూ కాలనీ సమీపంలోని పంచముఖ ఆంజనేయస్వామి రోడ్డులో చెత్త సేకరణకు నగరపాలక సంస్థ కార్మికులు రాలేదు. ఇంటింటా చెత్త పేరుకుపోయింది. ఎక్కడ వేయాలో అర్థం కాలేదు. దీంతో విసిగెత్తిపోయిన విశ్రాంత ఇంజినీరు పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తారు. చెత్త సేకరణ బండి తీసుకెళ్లారు. ఇంటింటా చెత్తను సేకరించడం అందరినీ ఆశ్చర్యపరిచారు. సేకరించిన చెత్తను సమీపంలో ఉన్న సచివాలయం వద్దకు తీసుకెళ్లారు. అక్కడే ఉన్న శానిటరి ఇన్‌స్పెక్టరు సాయికుమార్ ఇక్కడ కాదు నగరపాలక సంస్థ కార్యాలయానికి తీసుకెళ్లండని సలహా ఇచ్చారు. దీంతో చిర్రెత్తిన విశ్రాంత ఇంజినీరు చెత్తను మొత్తం సచివాలయం ముందు పారబోశారు. అతనితో పాటు కాలనీవాసులు మంజునాథ్, ప్రసన్నకుమారిలు కూడా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం అదే కాలనీ సమీపంలో మంత్రి నారాయణ కూడా పర్యటించారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే పంచముఖ ఆంజనేయస్వామి పరిసర ప్రాంతాలకు ట్రాక్టరు పంపించి చెత్తను సేకరించారు. విశ్రాంత ఇంజినీరు పారిశుద్ధ్య కార్మికుడిగా అవతారమెత్తడంతో అందరూ ఆశ్చర్యపోవడంతో పాటు అధికారులు కూడా స్పందించారు. వి.రఘు మాట్లాడుతూ పదిరోజుల నుంచి చెత్త సేకరణ చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ తరహాలో నిరసన చేశానని తెలిపారు.

చెత్త సేకరిస్తున్న పీఆర్ విశ్రాంత ఉద్యోగి రఘు

'జేసీ నుంచి రక్షణ కల్పించండి!'

ఈనాడు, అనంతపురం -న్యూస్‌టుడే అనంత నేరవార్తలు: తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, అతని అనుచరుల నుంచి తమ సంస్థ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరుతూ పవర్‌గ్రిడ్ అనంతపురం, కర్నూలు ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ హెచ్‌కే మౌనస్.. ఈనెల 17న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ జగదీశ్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు ప్రకారం.. ఈనెల 16న యాడికి మండలం రాయలచెరువు సమీపంలోని తూట్రాళ్లపల్లి వద్ద బాల మాధవి అనే రైతుకు చెందిన భూమిలో ట్రాన్స్‌మిషన్ల టవర్ పనులు చేస్తుండగా జేసీ ప్రభాకర్‌రెడ్డి అతని అనుచరులు సుమారు 40 మందితో వచ్చి దౌర్జన్యంగా పనులు నిలిపివేశారన్నారు. సంస్థ ఉద్యోగి అమిత్‌యాదవ్‌ను బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని.. దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించారన్నారు. గుత్తి సమీపంలో సదరు ఉద్యోగిని వదిలిపెట్టి.. హెచ్చరికలు జారీ చేశారన్నారు. ఈ వ్యవహారంతో ట్రాన్స్‌మిషన్ పనులకు ఆటంకం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు దఫాలుగా బెదిరింపులకు పాల్పడుతున్న అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. పోలీసుల రక్షణ లేకపోతే తాడిపత్రిలో పనులు చేయలేమన్నారు.

సీఎస్ఆర్ నిధుల కోసమే..!

అనంతపురం, కర్నూలు ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ కంపెనీ తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో గ్రిడ్ నిర్మాణ పనులు చేపడుతోంది. సీఎస్ఆర్ కింద తాడిపత్రిలో పైపులైన్ల ఏర్పాటుకు రూ.6 కోట్లు ఇవ్వాలని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సంస్థ సిబ్బంది దిల్లీలోని ప్రధాన కార్యాలయానికి నివేదిక అందించారు. ఇంతలోనే పనులు జరుగుతున్న ప్రాంతానికి వచ్చి దాడికి పాల్పడ్డారని సిబ్బంది వాపోయారు. ఈ అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు.

(c) eenadu

గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ హుండీల ఆదాయం రూ.31.4 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శాశ్వత హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.31.4 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి దేవాదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ హుండీలను లెక్కించారు. నగదును స్వామి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసింహులు, జాఫర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల పర్యవేక్షణాధికారిగా శ్రీరాములునాయక్

శ్రీరాములునాయక్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) అధికారిగా డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీరాములు నాయక్ నియమితులయ్యారు. ఇన్‌ఛార్జి వీసీ అనిత ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ రమేష్ బాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాలు ఇన్‌ఛార్జి వీసీ అందజేశారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా ఉన్న లోకేశ్‌ను ఫైనాన్స్ అధికారిగా నియమించారు. బోధనేతర ఉద్యోగులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నవోదయం స్ఫూర్తి.. నాటు సారా విముక్తి!

ఫలితాన్నిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నాటుసారా వ్యసనం వ్యక్తి ఆరోగ్యంతోపాటు కుటుంబాన్ని కబళిస్తోంది. ఆర్థికంగా కుంగదీసి కుటుంబాలను వీధిన పడేస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలించడానికి 'నవోదయం 2.0' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

జిల్లాలో 51 నాటుసారా రహిత గ్రామాలు

అనంతపురం జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన నివారణ చర్యల కారణంగా నాటుసారా తయారీ తగ్గుముఖం పట్టింది. జిల్లాలో ఏడాది క్రితం 104 నాటుసారా ప్రభావిత గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం వాటిలో 51 ఊళ్లు ఆ మహమ్మారి రహిత గ్రామాలుగా రూపాంతరం చెందాయి.

● ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సారా ప్రభావిత గ్రామాలను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించి నవోదయం 2.0 కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టింది. దానివల్ల కలిగే దుష్ప్రభావాల్ని గ్రామ బల ద్వారా అవగాహన కల్పించారు. సారా తయారు చేసే వారికి పడే శిక్షల గురించి ప్లకార్డులు, టీవీలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించారు. సారా తయారీ, విక్రయాల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి బైండోవర్ చేశారు.

గ్రామంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు

సంపూర్ణంగా నిర్మూలిస్తాం..

నవోదయంతో ప్రజల్లో గణనీయంగా మార్పు వస్తోంది. ఈ ఏడాది చివరికల్లా జిల్లాలో నాటుసారా సంపూర్ణంగా నిర్మూలిస్తాం. నక్కనదొడ్డి తండా ఓ స్ఫూర్తి. జిల్లాలో మొదటి నాటుసారా రహిత గ్రామంగా ప్రకటించాం. సారా తయారీ ఆధారంగా బతికే వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపిస్తాం. - నాగమద్దయ్య, డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్

నక్కనదొడ్డి తండా ఆదర్శం..

ప్రభుత్వం చేపట్టిన నవోదయం కార్యక్రమం ఓ గ్రామంలో నాటుసారా పేరు వినిపించకుండా చేసింది. గుంతకల్లు మండలం నక్కనదొడ్డి పంచాయతీలోని నక్కనదొడ్డి తండాలో నాటుసారా గుప్పుమనేది. తండాలో 170 కుటుంబాలు ఉండగా, 30 కుటుంబాలకు సారా తయారీనే జీవనోపాధిగా ఉండేది. దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆబ్కారీ అధికారులు ఆ ఊరిని పూర్తిగా మార్చారు. సారా తయారీకి బెల్లం సరఫరా చేసే వ్యాపారులపైనా కేసులు నమోదు చేశారు. కొందరు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. 12 మందికి ప్రభుత్వ రుణాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపారు. 40 మంది మహిళలకు ఐవోసీ సంస్థ సహకారంతో ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించారు. త్వరలో వీరందరికీ కుట్టుమిషన్లు అందజేయనున్నారు. తమ గ్రామం నాటుసారా రహితంగా గుర్తించడంపై నక్కనదొడ్డి తండా సర్పంచి డుంగావత్ వరలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ జయకేతనం

ఎల్లప్ప

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకవర్గానికి రైల్వే పర్సనల్ విభాగం అధికారులు శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో అన్ని స్థానాల్లో రైల్వే మజ్దూర్ యూనియన్‌కు చెందిన నాయకులు జయకేతనం ఎగరవేశారు. ఎన్నికల ఫలితాలను అధికారులు రాత్రి ప్రకటించారు. ఇన్‌స్టిట్యూట్ కమిటీ కార్యదర్శిగా బరిలో ఉన్న ఎల్లప్ప [illegible] మల్లికార్జునపై 50 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎల్లప్పకు 451 ఓట్లు, మల్లికార్జునకు 401 ఓట్లు వచ్చాయి. సహాయ కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా నెతానియేల్, సభ్యులుగా రామాంజనేయులు, దస్‌రాజ్, చంద్రమౌళి, షఫీఉల్లా, శ్రీనివాసులు, నెట్టికల్లు గెలుపొందారు. వీరందరూ యూనియన్‌కు చెందినవారే. ఫలితాలను ప్రకటించిన తరువాత యూనియన్ సభ్యులు, విజేతలు మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్‌ను సత్కరించారు.

అమ్మా.. నేను చనిపోతున్నా!

మల్లికార్జున

బుక్కరాయసముద్రం న్యూస్‌టుడే : 'అమ్మా... ఐయామ్ వెరీ సారీ. ఇక నీ కొడుకు లేడు. మీరు జాగ్రత్తగా ఉండాలి మా. మళ్లీ వస్తాను బై.. లవ్‌యూ. మళ్లీ మానస (చెల్లి) కడుపున పుడతాను అమ్మా. నా కోసం మీరు ఉండాలి.. ఈ విషయం నాన్నకు చెప్పుమా.. ప్లీజ్ అమ్మా. ఐమిస్‌యూ మా. నేను చనిపోతున్నా' అంటూ ఓ యువకుడు ఫేస్‌బుక్‌లో పెట్టిన వీడియో వైరల్ అయింది. వీడియో తీసుకున్న తర్వాత మల్లికార్జున(23) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్పల మండలం పులసలనూతల గ్రామానికి చెందిన ఆదినారాయణ, మునేశ్వరి దంపతుల కుమారుడు మల్లికార్జున అనంతపురంలో డ్రైవింగ్ నేర్చుకుంటున్నాడు. వారానికి ఒకసారి స్వగ్రామం పులసలనూతల గ్రామానికి వచ్చి వెళ్లేవాడు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్న సమయంలో తన ఫేస్‌బుక్ ఖాతాలో తాను చనిపోతున్నా అంటూ ఏడుస్తున్న వీడియో పెట్టాడు. ఆ పోస్టు చూసిన వెంటనే యువకుడి బంధువులు, స్నేహితులు మల్లికార్జున ఎక్కడ ఉన్నాడో గాలించే లోపే బొమ్మలాటపల్లి గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా కనిపించాడు. ఈవిషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. ఏ కష్టం వచ్చింది నాయనా ఇంత పనిచేశావంటూ.. తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని అనంతపురం వైద్యశాలకు తరలించిన బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పీఆర్‌ఓ నియామకం

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: సర్వజన వైద్యశాలలో వినూత్న పద్ధతిని అమలులోకి తీసుకొచ్చారు. రోగులకు ఎక్కడెక్కడ ఏఏ సేవలు అందుతాయన్న వివరాలతోపాటు, ఏ వార్డులోనైనా సౌకర్యాలు లేకపోయినా, సకాలంలో వైద్యసేవలు అందించటంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించినా, సేవలు అందించేందుకు డబ్బులు ఎవరైనా డిమాండ్ చేసినా రోగులు, వారి సహాయకులు ఫిర్యాదు చేసేందుకు పేషెంట్ రిలేషన్స్ ఆఫీసర్(పీఆర్‌ఓ)ను నియమించారు. ఇందుకు సంబంధించిన సమస్యలను ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక సెల్ నంబరును సదరు అధికారికి కేటాయించారు. సంబంధిత సెల్ నంబరును తెలియజేస్తూ ముద్రించిన నలభై ఫ్లెక్సీ బోర్డులను సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం అధికారులతో కలిసి ఆవిష్కరించారు. బోర్డులను ఆసుపత్రి ఆవరణతోపాటు వార్డుల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రోగులు, వారి సహాయకులు ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని సంబంధిత రిలేషన్స్ అధికారి సెల్ నంబరుకు ఫోన్‌చేసి తెలియజేయాలని సూచించారు. రొటేషన్ పద్ధతిలో విధుల్లో ఉండే మెడికల్ అడ్మినిస్ట్రేటర్ వద్ద సదరు సెల్ నంబరు ఉంటుందని తెలిపారు.

అహుడాకు భూ బ్యాంకు అవసరం

మాట్లాడుతున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రసాద్, అహుడా ఛైర్మన్ వరుణ్, కలెక్టర్ వినోద్‌కుమార్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అహుడా పరిధిలో భూ బ్యాంకును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఎన్‌ఐసీ భవనంలో నగరపాలక, అహుడా, ప్రజారోగ్య అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. భూ బ్యాంకు ఏర్పాటు చేస్తే పలు రకాల ఆలోచనాలతో అభివృద్ధి చేయొచ్చన్నారు. ఎంఐజీ లేఅవుట్లను అభివృద్ధి చేయాలి. నగరానికి, పట్టణాలకు సమీపంలో ఉండే భూములనే గుర్తించాలని మంత్రి చెప్పారు. చిన్న చిన్న మున్సిపాలిటీల పురోగతిపై తగిన శ్రద్ధ చూపాలన్నారు. కళ్యాణదుర్గం ఎస్సీ కాలనీ అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు చేస్తామన్నారు. సచివాలయ ఉద్యోగులకు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా పదోన్నతి కల్పిస్తారన్నారు. వారిని డిప్యుటేషన్‌పై నగర పాలక సంస్థలో నియమించుకుంటామన్నారు. ఆ తర్వాత అనంత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అహుడా ఛైర్మన్ వరుణ్, కలెక్టర్ వినోద్‌కుమార్, ఉప కలెక్టర్ రామకృష్ణారెడ్డి, నగర కమిషనర్ బాలస్వామి, ప్రజారోగ్య ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి, ఈఈలు ఆదినారాయణ, షాకీర్, సుధారాణి పాల్గొన్నారు.

ఉద్రిక్తత నడుమ వైకాపా సమావేశం

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలో వైకాపా చేపట్టిన విస్తృతస్థాయి సమావేశం, రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం శుక్రవారం ఉద్రిక్తత నడుమ సాగింది. ఈ నెల 15న తాడిపత్రిలో జరగాల్సిన సమావేశాన్ని శాంతిభద్రతల దృష్ట్యా 18వ తేదీకి వాయిదా వేశారు. అందులో భాగంగా శుక్రవారం మార్కెట్ యార్డు సమీపంలో ఓ పత్తి మిల్లులో సమావేశం జరిగింది. ఈసందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌ను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చారని, సీఎంగా ఏడాది పూర్తి అయినా హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. పెద్దారెడ్డిని ఊళ్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని, త్వరలోనే ఆయన కూడా వస్తారన్నారు. శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శైలజానాథ్, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు రమేశ్‌రెడ్డి, ఫయాజ్‌బాషా, బొంబాయి రమేశ్ నాయుడు, పేరం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డి కోడలు రాకతో..

పెద్దారెడ్డి పెద్దకోడలు హర్షితరెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈవిషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలతో సమావేశ స్థలానికి బయలుదేరి వచ్చేందుకు ప్రయత్నించారు. పోలీసులు హర్షితరెడ్డిని తిరిగి పంపడంతో సమస్య సద్దుమణిగింది. ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మద్యం సీసాలు

తాడిపత్రిని నాశనం చేసేందుకే వచ్చారా?

'పురపాలిక కార్మికులు సమ్మెలో ఉన్నారు. వైకాపా నాయకులు ఏర్పాటు చేసిన స్థలం వద్ద చెత్తాచెదారం, మద్యం సీసాలు పడేశారు. సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు వచ్చారా లేక తాడిపత్రిని నాశనం చేసేందుకు వచ్చారా' అని జేసీ ప్రభాకర్‌రెడ్డి వైకాపా నాయకులను ప్రశ్నించారు. శుక్రవారం వైకాపా నిర్వహించిన సమావేశ స్థలంలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండటాన్ని స్థానికులు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలర్లు శుభ్రం చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ సమావేశాలు ఎవరైనా పెట్టుకోవచ్చని, తరువాత అక్కడ చెత్తను శుభ్రం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. ఐదేళ్లలో పెద్దారెడ్డి ఇలాంటివి విస్మరించడం వల్లే ఆయన్ను ఇంటికి సాగనంపారన్నారు. అనంతవెంకటరామిరెడ్డి.. తాడిపత్రి జేసీ జాగీరా అని మాట్లాడుతున్నారని, అలాంటి కాలం పోయిందన్నారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సభా ప్రాంగణం వద్ద చెత్తను తొలగిస్తున్న కౌన్సిలర్లు

అదుపు తప్పిన కారు.. విరిగిపడిన చెట్టు

గుంతకల్లు ప్రధాన దారిలో వజ్రకరూరు మండలం ప్యాపిలి వద్ద శుక్రవారం వేకువజామున దారి అంచున ఉన్న వేపచెట్టును కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న యాడికి మండలం రాయలచెరువుకు చెందిన సతీశ్ కారులో వెళ్తుండగా జింకలు అడ్డు వచ్చాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో సతీశ్ తీవ్రంగా గాయపడగా.. స్థానికులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురానికి తరలించారు. కారు నుజ్జునుజ్జైంది. బెలూన్లు తెరచుకోవడంతో ప్రమాద తీవ్రత తగ్గిందని వజ్రకరూరు పోలీసులు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఉరవకొండ, వజ్రకరూరు

యూరియా కలిపిన నీరు తాగి

గొర్రెలు మృతి

రైతుకు రూ.3.24 లక్షల నష్టం

రామగిరి, న్యూస్‌టుడే: యూరియా కలిపిన నీరు తాగి 27 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన శుక్రవారం పెద్దకొండాపురంలో చోటుచేసుకుంది. పశువైద్యుడు మౌలాలీ తెలిపిన వివరాలు మేరకు.. రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామానికి చెందిన గంగన్న, పెద్దన్నలకు చెందిన 32 గొర్రెలు గ్రామ సమీపంలోని ఒక పొలంలో పంటకు వదలడానికి కలిపిన నీరు తాగి 32 గొర్రెలు అస్వస్థతకు గురై 27 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో 5 గొర్రెలకు చికిత్స చేయడంతో అవి ప్రాణాలతో బయటపడినట్లు పశు వైద్యుడు తెలిపారు. బాధిత రైతులకు రూ.3 లక్షల 24 వేలు నష్టం చేకూరినట్లు తెలిపారు. రైతు విద్యుత్తు మోటారు మరమ్మతుకు గురికావడంతో యూరియా కలిపిన నీరు అలానే వదిలేయడంతో సంఘటన చోటుచేసుకున్నట్లు వైద్యుడు తెలిపారు.

ప్రాణం తీసిన నిర్లక్ష్యం!

చరవాణిలో మాట్లాడుతూ విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఇస్మాయిల్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా చరవాణిలో మాట్లాడుతుండగా విద్యుదాఘాతం తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటన రాయదుర్గం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక కార్మికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కోట ఏరియాలో కొత్త ఇల్లు నిర్మించేందుకు మేస్త్రి ఇస్మాయిల్(35) ఒప్పందం చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఏడుగురు కూలీలతో పనులు చేస్తుండగా ఇస్మాయిల్ మిద్దె పైకిఎక్కి సెల్ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. పక్కనే ఉన్న విద్యుత్తు తీగలను గమనించకపోగా.. అవి చేతికి తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే ఆయన మిద్దె మీద నుంచి కిందకు పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కూలీలు ఆయనను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇస్మాయిల్‌కు భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురిపై వేధింపుల కేసు

ఉరవకొండ, న్యూస్‌టుడే: గుంతకల్లుకు చెందిన ఐదుగురిపై శుక్రవారం వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలిలా.. ఉరవకొండ మండలం ఆమిద్యాలకు చెందిన మహిళకు గుంతకల్లుకు చెందిన సురేశ్‌తో ఆరేళ్ల కిందట వివాహమైంది. అదనపు కట్నం కోసం భర్తతోపాటు కుటుంబ సభ్యులు కొన్నాళ్లుగా వేధిస్తున్నారు. పెద్దలు నచ్చజెప్పినా వారిలో మార్పు రాకపోవడంతో శుక్రవారం ఆమె స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భర్తతోపాటు మరో నలుగురిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

20న అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా అండర్-14 బాలుర క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఈ నెల 20న ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి వి.భీమలింగారెడ్డి తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఆర్డీటీ)లో ఎంపిక పోటీలు నిర్వహించి అందులో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. సెప్టెంబరు 1, 2011 తర్వాత జన్మించిన వారు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అశోక్

గుంతకల్లు గ్రామీణం: మండలంలోని పాతకొత్తచెరువు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంతకల్లుకు చెందిన అశోక్(20) మృతిచెందాడు. ఈఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పట్టణంలోని తిలక్‌నగర్‌లో నివాసముంటున్న సుబ్బరాయుడు కుమారుడు అశోక్ తన స్నేహితుడు లోకేశ్‌తో కలిసి గుత్తి వైపు నుంచి గుంతకల్లుకు వస్తుండగా పాతకొత్తచెరువు సమీపంలోని ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన అశోక్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. గాయపడిన లోకేశ్‌ను చికిత్స నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బంగారు ఆభరణాల చోరీపై కేసు

గుత్తి: గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన చోరీ ఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. నంద్యాల జిల్లా ఏనుగుమర్రికి చెందిన షాహినాబీ గుంతకల్లులో తమ బంధువుల శుభకార్యానికి మే 11న వెళ్తుండగా గుత్తి బస్టాండ్‌లో బంగారు నగలు ఉన్న పర్సు చోరీకి గురైంది. గుర్తుతెలియని దుండగులు పర్సులోని మూడు తులాల బంగారు ఆభరణాలను చోరీ చేశారు. ఈఘటనపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు రాలేదు. ప్రస్తుతం ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

EDUCATION

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M. (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. అనంతపురం నందు గల గర్ల్స్ కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. G.మురళి Cell: 9030661651, ATP.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీ ఫ్యాక్టరీలపై ఫైనాన్స్/ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. 9491314477.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

PLOT FOR SALE

Urgent sale of 25 cent plot in Sharada nagar, near Kasturi Physiotherapy College, Anantapur. Prime location. For further details contact: 9632469698

ఇంటి స్థలం అమ్మబడును: ATP హౌసింగ్ బోర్డ్ కాలనీపార్క్ వెనుక హమాలీకాలనీలో సర్వే నెం.322, ప్లాట్ నెం.326, కార్నర్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9885763347.

TO LET

APARTMENTS

2 BHK Flat for Rent. Confort Opal Apartment, Near Crescent School, Ramnagar, ATP. Cell: 9848745923.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 81976 59369.

వాంటెడ్ డ్రైవర్స్ హెవీ ట్రక్ నడుపుటకు తాడిపత్రి ఆంధ్రప్రదేశ్, 12 వీల్, 16 వీల్, 22 వీల్ (బల్కర్) 1 ఇయర్ ఎక్స్‌పీరియన్స్. మంచి జీతం, బత్తా. Ph: 7994761626.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

APSRTC

SHORT TENDER NOTICE

పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Providing Cement Concrete Pavement at Mandal Bus Station Makavaripalem, Anakapalli District, 2. Construction of new Toilet Block at Bus Station Tuni, Kakinada District. 3. Providing Cement Concrete Pavement to the Out Gate drive way at Bus Station Prathipadu, Kakinada. 4. Construction of Toilet Block at Staff Rest Room in Bus Station, Rajamahendravaramu, East Godavari District. 5. Removing of damaged Roof Slab and Providing Galvalume Sheet Roofing in Bus Station at Rayadurg, Ananthapuramu District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 04.08.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 11.08.2025, 4.00 PM. Further details: Ph. No: 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 09/CCE/APSRTC/2025-26, DT. 17-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

RAYADURG MUNICIPALITY QUOTATION NOTICE

Notice No. 800/2024/E1, Dt: 18-07-2025

EXPRESSION OF INTEREST (EOI) FOR CONSULTANCY SERVICES INVESTIGATION, SURVEY, DESIGN AND ESTIMATION FOR SPECIAL GRANT FOR PREPARATION ROADS & DRAINS PROPOSALS OF RAYADURG MUNICIPALITY

QUOTATIONS ARE INVITED FROM THE INTERESTED PRIVATE CONSULTANCIES FOR PREPARATION OF DPRs FOR THE FOLLOWING WORK.

Preparation of detailed project report for Investigation, survey, design and estimation for Special grant for Preparation of Roads & Drains.

Condition: The Consultancy charges of the said Special Grant DPR will be paid after releasing of the Special Grant / General Funds. Last date receipt of the quotations Dt: 04.08.2025.

The consultant must be submitted the document pertaining to relevant experience and enclosing DD In favour of Municipal Commissioner, Rayadurg Municipality for Rs.25,000/- towards Security deposit (Non refundable).

Name & Address of the Concerned Officer
Municipal Commissioner, Rayadurg Municipality, Cell: 9849905858

Sd/- Commissioner, Rayadurg Municipality,

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

దుర్గంలో వైద్య శిబిరం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సీఐలు యువరాజు, వంశీకృష్ణలు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు సౌజన్యంతో శుక్రవారం ముదిగల్లు రోడ్డులోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకుంటున్న పోలీసులు

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధపెట్టండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వసతి గృహంలోని విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి రాజేష్‌కుమార్ వార్డెన్లకు సూచించారు. శుక్రవారం ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయంలో వసతి గృహాల వార్డెన్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డెన్లు పాల్గొన్నారు.

వార్డెన్లతో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజేష్‌కుమార్

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: ఉరవకొండ పాతపేట అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లోని నీటి ట్యాంకు వద్ద పాచి పేరుకుపోయింది. దానిని తొలగించండి. **- జనార్దన్**
సమాధానం: ట్యాంకులోని పాచిని వెంటనే తొలగింపజేస్తాం. **-గౌస్‌సాహెబ్, కార్యదర్శి, ఉరవకొండ.** – న్యూస్‌టుడే, ఉరవకొండ

సమస్య: కళ్యాణదుర్గం మండలం దాసంపల్లి ఓసీ కాలనీలో మురుగు సీసీ రోడ్డుపై పారుతుంది. దీంతో ఆ ప్రాంతవాసులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. **- హేమంత్‌రెడ్డి, దాసంపల్లి, కళ్యాణదుర్గం మండలం.**
పరిష్కారం: పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. **-ప్రకాష్, కార్యదర్శి, బోయలపల్లి.**
సమస్య: కళ్యాణదుర్గం మండలం దాసంపల్లి వీధుల్లో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. చేతిఎత్తినచో తాగేలా ఉన్నాయి. అధికారులు చొరవ తీసుకోవాలి. **- శ్రీధర్, దాసంపల్లి, కళ్యాణదుర్గం మండలం.**
పరిష్కారం: గ్రామానికి వెళ్లి పరిశీలించి తీగలను సరిచేయిస్తాం. **-రఘు, ఏఈ, కళ్యాణదుర్గం.**
– న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

సమస్య: మండలంలోని చెర్లోపల్లిలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలలో మురుగు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. నిత్యం అటుగా వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణం పరిష్కరించండి. **- మల్లికార్జున, గ్రామస్థుడు.**
సమాధానం: మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- కిష్టప్ప, పంచాయతీ కార్యదర్శి, చెర్లోపల్లి**
సమస్య: మండలంలోని మడెనహళ్లిలో వాల్మీకి విగ్రహానికి వెనుక ప్రాంతంలో సీసీ రోడ్లు లేక దారిలో మురుగు చేరి అపరిశుభ్రత నెలకొంటోంది. **- హనుమంతు, గ్రామస్థుడు**
సమాధానం: సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు పంపాము. మంజూరవ్వగానే రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం. **- తౌసిఫ్‌ఖాన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, మడెనహళ్లి**
- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

సమస్య: ఎళ్లచింతలో తాగునీరు అందక ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. **-రామన్న, గ్రామస్థుడు, ఎళ్లచింత గ్రామం.**
సమాధానం: రెండు రోజుల్లో పరిష్కరిస్తాం. **-అశోక్, ఇన్‌ఛార్జి కార్యదర్శి, బసాపురం.**
సమస్య: కెంచంపల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆరు నెలలుగా మూతపడింది. **-గ్రామస్థులు.**
సమాధానం: ఈ కేంద్రం కార్యకర్త, ఆయాల్లు ఆరోపణలున్నాయి. త్వరలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం. **- రాధమ్మ, సీడీపీవో, కంబదూరు ప్రాజెక్టు.**
సమస్య: వెంకటంపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. **- కాలనీ యువకులు, వెంకటంపల్లి.**
సమాధానం: వెంటనే మురుగు తొలగించేలా కృషి చేస్తాం. **-రామాంజినేయులు, కార్యదర్శి, నిజవళ్ళి.** -న్యూస్‌టుడే, కుందుర్పి.

కూల్చి మూడేళ్లు.. నిర్మాణానికి ఎన్నేళ్లో?

ఇళ్ల మధ్యే నిలుస్తున్న మురుగు..

అధికారులు మురుగు కాలువలు నిర్మిస్తామని కూల్చివేతల సమయంలో కాలువ వెంట ఉన్న చిన్నపాటి తాగునీటి కుళాయిలు, ప్రహరీలు, నల్లా కనెక్షన్లు తొలగించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడలేదు. ఈ పరిసర ప్రాంతాల్లో మురుగు నిలవడంతో దోమల ఉద్ధృతి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: రాయదుర్గం పట్టణం శాంతినగర్‌లో జమ్మిచెట్టు పైభాగాన మూడేళ్ల కిందట ప్రధాన మురుగు కాలువ నిర్మిస్తామని పేదల ఇళ్లు, షెడ్లు, ఇళ్లు, ప్రహరీలు, గుడిసెలు తొలగించి.. ఆనక మరవడంతో వ్యర్థాలు అస్తవ్యస్తంగా మిగిలిపోయాయి. ఈ ప్రాంతంలో అపరిశుభ్రతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యర్థాల్లోని విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాంతినగర్ నుంచి సిద్ధేశ్వర నగర్, బైలాంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

నేటికీ కొలతలు కరవు

ప్రధాన డ్రైనేజీ కాలువ నిర్మాణానికి నేటికీ స్పష్టమైన కొలతలు ఇవ్వలేదు. కాలువ నిర్మించే వైశాల్యాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తే తమ స్థలంలో నిర్మాణాలు చేసుకుంటామని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ దిశగా పనులు ప్రారంభించి కాలువ నిర్మాణం పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇల్లు కూల్చి వదిలేశారిలా...

నిధులు రాగానే పనులు

గతంలో పనులు ప్రారంభం కాకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. ప్రస్తుతం మురుగు కాలువ నిర్మాణానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు, నిధులు రాగానే వెంటనే పనులు ప్రారంభిస్తాం.
- దివాకర్‌రెడ్డి, కమిషనర్

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువతుల అదృశ్యం

రాయదుర్గం గ్రామీణం, డి.హీరేహాళ్: 74ఉడేగోళం టెక్స్‌టైల్ పార్కులోని గార్మెంట్స్‌లో కుట్టు శిక్షణ పొందుతున్న ఓ యువతి(19) మూడు రోజులుగా కనిపించడం లేదని కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ● రెండు రోజులుగా యువతి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

వ్యక్తిపై దాడి.. ముగ్గురిపై కేసు

కణేకల్లు, న్యూస్‌టుడే: యువతి అదృశ్యం ఘటన హులికెరలో ఎర్రిస్వామిపై దాడికి పాల్పడిన ముగ్గురిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శంకరరెడ్డి తెలిపారు.

నీటి పథకం కార్మికుడి మృతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం కోటవీధిలో నివాసం ఉంటున్న కంబాలపల్లి సత్యసాయి నీటి పథకంలో కార్మికుడిగా పనిచేస్తున్న గిరిధర్(56) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మృతుని కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం: అమిలినేని

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక వద్ద నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. 20కి పైగా మల్టీ నేషనల్ కంపెనీల ఆధ్వర్యంలో సుమారు 600 మంది నిరుద్యోగులకు ముఖాముఖి నిర్వహించగా తుదకు 280 మందికి ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, నాయకులు, కంపెనీ ప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థల వారు పాల్గొన్నారు.

ఉద్యోగమేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

నమ్మకం కలిగింది

ఏడాది కిందటే డిగ్రీ పూర్తిచేశాం. ఎలాంటి ఉద్యోగావకాశాలు లేక ఇంటి వద్దే ఉంటున్నాం. ఎమ్మెల్యే జాబ్‌మేళా ద్వారా బెంగళూరులో ఉద్యోగాలు రావడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ఉద్యోగంతో మేము మా కాళ్లపై నిలబడగలమనే నమ్మకం కలిగింది.
- మౌనిక, నరసాపురం, అర్చన, సంతేకాండాపురం

ఎందరికో ఉపయోగం

కళ్యాణదుర్గం ఎస్‌వీజీఎం డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నా. జాబ్‌మేళాలో అపోలో కంపెనీలో ఉద్యోగం వచ్చింది. చదువు తరువాత కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా ఈ ఉద్యోగం ఉపయోగపడుతుంది. మాలాంటి వాళ్లకు ఇలాంటి జాబ్‌మేళాలు నిర్వహించడం సంతోషకరం.
- బాబు, మల్లికార్జునపల్లి, కళ్యాణదుర్గం

ఎఫ్‌సీఆర్ఏ కోరుతూ పోస్టుకార్డుల ఉద్యమం

డి.హీరేహాళ్: గొడశలపల్లి పాఠశాల విద్యార్థులు, సీబీటీ నాయకులు ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఉత్తరాలు రాసి పోస్టు బాక్సుల్లో వేశారు. ఆర్డీటీ ఉపాధ్యాయులు మల్లికార్జున, సీడీసీ నాయకులు రామాంజినేయులు, ఆంజినేయులు, జిళతేంద్రప్ప, కిష్టప్ప, యంకప్ప పాల్గొన్నారు. **కంబదూరు:** అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు రాశారు. **కుందుర్పి:** ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు పోస్టుకార్డుల ఉద్యమం నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

గొడశలపల్లిలో విద్యార్థుల ర్యాలీ

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కళ్యాణదుర్గం, రాయదుర్గం: సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘం నాయకులు శుక్రవారం సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. నాయకులు కుమార్, కె.శివకుమార్, వెంకటేశులు, నటరాజుకోమలా పాల్గొన్నారు. ● మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె శుక్రవారం కొనసాగింది. కార్మికుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

రాయదుర్గంలో ర్యాలీ నిర్వహిస్తూ..

ప్రభుత్వ ఖాజీగా నజీర్‌బాషా

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరుకు చెందిన షేక్ నజీర్ బాషా ప్రభుత్వ ఖాజీగా నియమితులైనట్లు మైనార్టీ సంక్షేమ సహాయక డైరెక్టర్ రామసుబ్బారెడ్డి నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. షేక్ నజీర్ ఖాజీగా పదేళ్లు కొనసాగనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఖాజీగా మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్ నుంచి నియామక ఉత్తర్వులు తీసుకుంటున్న షేక్ నజీర్‌బాషా

ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలి

శెట్టూరు, న్యూస్‌టుడే: వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూమిలో ఇంకేలా చేయాలని ఆర్డీటీ ఎకాలజీ ఎఫ్ డైరెక్టర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ముచ్చర్లపల్లిలో ఏర్పాటు చేసిన శుద్ధజల ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వాతావరణ అనుకూల వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ హనుమంతరాయుడు, టెక్నికల్ కోఆర్డినేటర్ ఆనంద్, క్షేత్రస్థాయి కోఆర్డినేటర్ వేమనారాయణ, ఎంటీఎల్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లారెడ్డి

పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెదేపా యువనేత కాలవ భరత్ పేర్కొన్నారు. కాశీపురంలో శుక్రవారం రాయదుర్గం మండల తెదేపా కన్వీనర్ ఎంబీఆర్ఎస్ హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ తదితరాలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు కాటా వెంకటేశులు, వీరేష్, తిమ్మారెడ్డి, సోమశేఖర్, సీతారాములు, ఆంజనేయులు, మోహన్‌రాజు, యువరాజు పాల్గొన్నారు.

కణేకల్లు: బెణికల్లు, కణేకల్లు, బ్రహ్మసముద్రం, 43ఉడేగోళం, గంగలాపురం, మాల్యం తదితర గ్రామాల్లో తెదేపా నాయకులు సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మారుతి, రమేష్, ఎర్రిస్వామి, ప్రభాకర్, శరబనగౌడ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కాలవ భరత్, కన్వీనర్ హనుమంతు, నాయకులు

మంత్రులను కలిసిన నాయకులు

ఉరవకొండ: రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడును ఉరవకొండ ఏఎంసీ మాజీ ఛైర్మన్ రేగటి నాగరాజు, మాజీ ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు శుక్రవారం అమరావతిలో వేర్వేరుగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లాయరు శీనప్ప, చాబాల మాజీ సర్పంచి ఎర్రిస్వామి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు సన్మానం

రాయదుర్గం పట్టణం: కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎన్‌సీసీ క్యాడెట్లు వంశీ, అసియా బాను అంతర్గత గ్రూప్(ఇంటర్ గ్రూప్) పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని అభినందించారు. ఇటీవల బ్రాహ్మణపల్లిలో జరిగిన ఆంధ్ర బెటాలియన్‌లో పోటీల్లో ఐదుగురు క్యాడెట్లు పాల్గొనగా.. వంశీ, అసియాబాను అర్హత సాధించారు. అధ్యాపకులు గురుమూర్తి, బాబు, ప్రసాద్, దొడ్డనాగప్ప, దేవదాస్, విజయ్, వినోద్ పాల్గొన్నారు.

మనసున్న పంతులమ్మ!

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పిల్లలకు అక్షరాలు నేర్పడమే కాదు.. మానవతా సేవతో మనస్సున్న ఉపాధ్యాయురాలు అనిపించుకున్నారు శశికళ. పంపనూరు పాఠశాలలో పనిచేస్తున్న ఆమె కళ్యాణదుర్గం పట్టణంలో మతిస్థిమితం లేని మహిళ(33) కొన్నాళ్లుగా తిరుగుతున్నట్లు తెలుసుకున్నారు. శుక్రవారం అనంతపురం మార్గంలో సదరు మహిళను గుర్తించిపోలీసులు, వసతి గృహ వార్డెన్ నాగరాజు సహకారంతో ఆమెను ఆటోలో అనంతపురం శ్రీకృష్ణారెడ్డి అనాథ ఆశ్రమానికి తీసుకెళ్లి చేర్పించారు. ఆ ఉపాధ్యాయిని సేవాతత్వాన్ని పలువురు అభినందించారు.

గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఉరవకొండ, వజ్రకరూరు: అనంతపురం జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్, కొనకొండ్ల ఎంజేపీ గురుకులం ప్రిన్సిపల్ అగ్రిస్టీవెల్ శుక్రవారం పేర్కొన్నారు. బాలికలకు నార్పల, డి.హీరేహాల్, గోనబావి, బాలురకు కుందుర్పి, కొనకొండ్ల గురుకులాల్లో 5, 6, 7, 8, 9 తరగతుల్లో వివిధ కేటగిరిలలో ఖాళీగా ఉన్న సీట్లకు ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 19 నుంచి 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను దగ్గరలోని గురుకులాల్లో లేదా కన్వీనరు కేంద్రమైన కొనకొండ్ల బాలుర గురుకులంలో అందించవచ్చని వివరించారు. మిగిలిన తరగతుల్లో సీట్లకు దరఖాస్తు చేసిన వారికి ఈనెల 23న కొనకొండ్ల ఎంజేపీ గురుకులంలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

నీరు పట్టుకోవాలా.. జారిపడాలా?

ఉరవకొండలోని సీవీవీ నగర్‌లో గోశాల సమీపంలోని నీటి ట్యాంకు చుట్టూ దుర్గంధ వాతావరణం నెలకొంది. ఆ పరిసరాలు మురుగు నిల్వతో పాచి పట్టింది. నీటిని పట్టుకోలేనంతగా దుస్థితి ఏర్పడింది. ఆ పాచికి జారి కింద పడే అవకాశాలూ లేక పోలేదు. సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి, పరిసరాలను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఉరవకొండ

ప్రజా సేవతోనే సమాజంలో గుర్తింపు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగులకు ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని రాయదుర్గం తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన 10 మంది సర్వేయర్లకు శుక్రవారం ఘనంగా సభ ఏర్పాటు చేయగా.. ఆయన హాజరై మాట్లాడారు. రాయదుర్గం డిప్యూటీ తహసిల్దార్ శ్యాంరాయ్, మండల సర్వేయర్ మణికాంత్, సర్వేయర్లు, వీఆర్‌ఓలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెళుగుప్ప: పుట్టపర్తికి, ఉరవకొండకు బదిలీ అయిన హెడ్ కానిస్టేబుల్ బాలనరసింహులు, జనార్దన్‌లను తోటి సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివ, ఏఎస్సై రామదాసు, సిబ్బంది నాగరాజు, జయమ్మ, మల్లికార్జున, శివశంకర్ నాయక్, నాగభూషణ పాల్గొన్నారు.

సర్వేయర్లకు వీడ్కోలు పలుకుతున్న తహసీల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ మణికాంత్ తదితరులు

ఓటర్ జాబితా సరళీకరణకు చర్యలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరణ చేసి ఓటర్ జాబితాలు సరళీకరణ చేయాల్సి ఉందని ఆర్డీవో వసంతబాబు తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడారు. పార్టీ నాయకుల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవ, ఐదు మండలాల తహసీల్దార్లు, తెదేపా, వైకాపా, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, భాజపా నాయకులు పాల్గొన్నారు.

ఆషాఢ మాస ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి శుక్రవారం శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయం విశ్వనాథ్ తెలిపారు.

ఉరవకొండ: నాలుగో శుక్రవారం సందర్భంగా అమ్మవారి మూల విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు చేశారు. పట్టణంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కళ్యాణదుర్గం: శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మండల పూజను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాట్లు చేశారు.

ఉరవకొండ: పట్టణంలోని ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో ఈనెల 24న అమ్మవారి జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ కొత్త శరత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, రఘు, ఎర్రిస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా వాసవీమాత

దుర్గాభవాని...

క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ఉరవకొండ, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వ్యాప్తిని అరికట్ట వచ్చని ప్రభుత్వ ఆసుపత్రి వ్యాధి నివారణ విభాగం సూపర్‌వైజర్ కుళ్లాయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన 'టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో డిపో మేనేజరు హంపన్న, మలేరియా సబ్ యూనిట్టు అధికారి కోదండరామిరెడ్డి, పట్టణ ఆరోగ్య కార్యకర్తలు వెంకటేశ్, ప్రసాదరావు, సుమలత, అర్చన పాల్గొన్నారు.

సూర్యఘర్ యోజనపై ప్రచారం

ఉరవకొండ: ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ఇంటి పైకప్పుపై సోలార్ రూఫ్‌టాప్‌ను నిర్మించుకోవడం వల్ల విద్యుత్తు బిల్లులను తగ్గించుకోవచ్చని విద్యుత్తు ఏఈఈ గురుమూర్తి పేర్కొన్నారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచారాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. శుక్రవారం ఉరవకొండలో విద్యుత్తు ఉద్యోగులు ప్రధాన వీధుల్లో ప్రదర్శనగా వెళ్తూ ప్రచారం కల్పించారు.

ఉద్యోగులతో మరుగుదొడ్లు శుభ్రం!

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్లను శుక్రవారం గ్యారేజీలో పనిచేస్తున్న ఉద్యోగులతో శుభ్రం చేయించారన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి దేవాంజనేయులు మాట్లాడుతూ యాజమాన్యంపై చర్య తీసుకోవాలని కోరారు. దీనిపై డీఎం హంపన్న మాట్లాడుతూ ఉద్యోగులతో గోడలకు రంగులు మాత్రమే వేయించామన్నారు.

వివాహిత బలవన్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం: గరుడాపురానికి చెందిన వివాహిత నందిని(26) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పట్టణ సీఐ యువరాజు తెలిపారు. రెండేళ్లుగా ఆమె కడుపు నొప్పితో బాధపడుతున్న ఆమెకు పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా తగ్గలేదు. రెండు రోజుల కిందట ఆమె పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చికిత్సకు అనంతపురం తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు.

సమస్య గుర్తించు.. క్యూఆర్‌కు పెట్టు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

ఆర్టీసీ సేవలు అందించడంతోపాటు సమస్యలు తెలుసుకొనేందుకు అధికారులు కళ్యాణదుర్గం బస్టాండ్‌లోని పలు ప్రాంతాల్లో 'క్యూఆర్ కోడ్'ను ఏర్పాటు చేశారు. ప్రయాణికులు చరవాణి ద్వారా ఈ కోడ్‌ను స్కాన్‌చేసి సేవల మెరుగుకు సూచనలతోపాటు సమస్యలపై ఫిర్యాదు చేసే అవకాశాన్ని కల్పించారు. ఈ సమస్యలు పరిష్కరించేలా అధికారులు తగు ఏర్పాట్లు చేస్తుండటం శుభ పరిణామం.

సమస్యలు పరిష్కరించేలా..

సమస్య ఏదైనా 'క్యూఆర్ కోడ్' ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తుంది. వెంటనే ఫిర్యాదు నమోదవడంతోపాటు వీటి పరిష్కారంపై సమీక్షలు కూడా ఉంటాయి.

✦ ప్రయాణికుల నుంచి నేరుగా ఫిర్యాదులు

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తున్న ప్రయాణికుడు

ప్రయాణికులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఏపీజీవోవీ సర్వే లింక్ వస్తుంది. ఆర్టీసీ బస్టాండ్‌పై సర్వే అంటూ ఐదు అంశాలకు సంబంధించి ప్రశ్నలు కనిపిస్తాయి. వాటిని చదివి అవును, కాదు, బాగుంది, బాగా లేదు అనే సమాధానాలు చెప్పాలి. ఇవి నేరుగా ఏపీ సర్వేసైట్‌కు వెళ్తాయి. ఇప్పటివరకు బస్టాండ్‌లో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందింది మాత్రం అంతంతమాత్రమే. ఎక్కువగా వచ్చే ఫిర్యాదులను అధికారులు గుర్తించి తక్షణం పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా బస్టాండ్‌లో తాగునీరు, శుభ్రత, సర్వీసులు, శౌచాలయాలు ఇతరత్రా సమస్యలు పరిష్కారం అవుతున్నాయి.

పరిష్కారానికి చర్యలు

ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ద్వారా సమస్యలను నేరుగా ఫిర్యాదు చేస్తున్నారు. వాటిని ప్రాంతీయ అధికారులకు తెలియజేస్తున్నాం. అనంతరం డీఎంల సమావేశంలో చర్చించి తగు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే చాలావరకు చిన్నచిన్న సమస్యలు పరిష్కరించాం. పెద్దవి ఉన్నతాధికారులకు ఆదేశాల మేరకు చేయిస్తాం.
- రామచంద్ర మేనేజరు: కళ్యాణదుర్గం డిపో

పాఠశాలల్లో వసతుల కల్పనకు కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం: పాలవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిలిచిన భవనాన్ని పూర్తిచేయిస్తామని ఎస్సార్సీ ట్రస్టు ఛైర్మన్, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజావేదిక వద్ద నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణ పనులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 'ఎస్సార్సీ ట్రస్టు' సాయంతో చేయిస్తామన్నారు. కరణం చిక్కప్ప పాఠశాలలో బాస్కెట్‌బాల్ మైదానం, దురదకుంట వంటగది, మరుగుదొడ్ల పనులు సైతం ట్రస్టు ఆధ్వర్యంలో చేయిస్తామన్నారు. మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, డి.కె. రామాంజనేయులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయం వద్ద..

పాత పాలశీతలీకరణ కేంద్రంలో...

ఎండకు ఎండుతూ.. వర్షానికి తడుస్తూ..

కళ్యాణదుర్గం తహసీల్దారు కార్యాలయం, పాత పాలశీతలీకరణ కేంద్రాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడినప్పుడు సేవలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేసిన జనరేటర్లను మూలన పడ్డాయి. 12 ఏళ్ల కిందట రూ.లక్షలు వెచ్చించి వీటిని తెప్పించాక.. మరమ్మతులు, ఇంధన భారం ఎక్కువ కాడంతో వృథాగా వదిలేశారు. దీంతో ఇవి ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ తుప్పు పడుతున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ జనరేటర్ల విషయం తమకు తెలియదని చెప్పడం కొసమెరుపు.
- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

సదస్సులో మాట్లాడుతున్న డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్లు: డబ్బును వినియోగించడంపై అవగాహన చాలా అవసరమని డీఆర్‌ఎం చంద్రశేఖర్‌గుప్తా అన్నారు. రైల్వే, భారతీయ స్టేట్‌బ్యాంకు అధికారులు శుక్రవారం రైల్వే అధికారుల రిక్రియేషన్ కేంద్రంలో పర్సనల్, అకౌంట్స్ విభాగాల్లో పని చేస్తున్న రైల్వే సిబ్బంది అవగాహన సదస్సు జరిగింది. డీఆర్‌ఎం జ్యోతిని వెలిగించి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబ్బును పెట్టుబడిగా పెట్టే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, లేకుంటే ఆర్థిక ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు అధికారులు, రైల్వే శాఖాధికారులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయం.. లాభదాయకం

ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : రైతులు ఆధునిక వ్యవసాయం చేస్తేనే వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని ఏఆర్ఎస్ తిరుపతి శాస్త్రవేత్త మురళీకృష్ణ తెలిపారు. రెడ్డిపల్లి కేవీకేలో శుక్రవారం శాస్త్రవేత్తలు, అధికారులకు నిర్వహించిన శిక్షణ ముగిసింది. కేవీకేలో వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాలు, వ్యవసాయ యంత్రాలు, సామగ్రి వినియోగంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏడీఆర్ జాన్సన్, శాస్త్రవేత్తలు మల్లీశ్వరి, విజయ్ శంకర్‌బాబు, ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పందుల స్వైరవిహారం

తాడిపత్రిలోని వైద్యవిధాన ఆసుపత్రిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వైద్యం కోసం నిత్యం వందల సంఖ్యలో రోగులు ఆసుపత్రికి వస్తుంటారు. పందుల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బాలింతల వార్డు వద్దకు ఎక్కువగా రావడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్‌ను వివరణ కోరగా మున్సిపల్ అధికారులకు సమస్యను తెలియజేస్తామని, పందులు లేకుండా చేసి రోగులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని తెలిపారు.

\- న్యూస్‌టుడే, తాడిపత్రి

వరుస చోరీలతో బెంబేలు

➡ ప్రజల సొమ్ముకు భద్రత కరవు
➡ లబోదిబోమంటున్న బాధితులు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో పోలీసులు చోరీలను నిలువరించలేకపోతున్నారు. రెండు రోజులకోసారి చోరీలు జరుగుతున్నా నిద్రావస్థ వీడటంలేదని జనం ఆరోపిస్తున్నారు. జనం సొమ్ముతోపాటు ఆలయాల్లో దేవుళ్ల హుండీలను దుండగులు వదలడం లేదు.

● పట్టపగలే యథేచ్ఛగా ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్తున్నా పట్టించుకొనే దిక్కులేకుండా పోయింది. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిళ్లు చొరబడుతూ బంగారు ఆభరణాలు, నగదును ఎత్తుకెళ్తున్నారు. రాత్రిళ్లు ప్రజలకు కునుకులేకుండా పోతోంది. చోరీలను నమోదు చేస్తే రికవరీలను చూపాల్సి వస్తుందని పోలీసులు ఆదిశగా ఆలోచించడం లేదని జనం ఆరోపిస్తున్నారు. ప్రధానంగా రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ లోపిస్తోంది.

క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత

గుత్తి పోలీసు స్టేషన్ అప్‌గ్రేడ్ అయింది. ఒక సీఐతోపాటు ఇద్దరు ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్‌సీలు ఉన్నారు. పురపాలిక విస్తీర్ణం పెద్దది. రాత్రి సమయాల్లో వార్డుకు ఒకరు చొప్పున గస్తీ ఉండాలన్నా 24 మంది పోలీసులు కావాల్సి ఉంది. ప్రస్తుతం స్టేషన్‌లో 42 మంది కానిస్టేబుళ్లకు గాను కేవలం 28 మంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది తక్కువ ఉందన్న సాకు చూపుతూ అధికారులు చోరీల విషయంలో చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి.

తాజా ఘటనలతోనైనా మేల్కొనేరా?

గత మంగళవారం రాత్రి గుత్తిఆర్.ఎస్. లోని ఓ ఫంక్షన్ హాల్‌లో పనిచేసే ఓ వ్యక్తి ఇంట్లోని ఆరు తులాల బంగారు ఆభరణాలు, రూ.15వేలు నగదు చోరీ చేశారు.

● ఆదివారం తెల్లవారుజామున ఓ వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనంతోపాటు వ్యవసాయ మోటారు, ఐచర్ వాహనానికి చెందిన రెండు బ్యాటరీలను దుండగులు ఎత్తుకెళ్లారు. 20 రోజుల కిందట గుత్తిఆర్.ఎస్.లోని ఓ దేవాలయంలో హుండీని దుండగులు తస్కరించారు.

● మామిడూరులోని రామదొడ్డయ్య ఆలయంలో చోరీ జరిగింది. అంతకు ముందు లచ్చానిపల్లిలో ఓ ఇంట్లో దొంగతనం.. ఇలా చెప్పుకొంటూ పోతే జాబితా పెద్దగానే ఉంటుంది.

కాసుల విషయంలో బిజీ

గుత్తికి చెందిన ఓ యువకుడు పాలవ్యాపారం చేస్తూ నష్టపోయాడు. అతడు ఇతరులకు రూ.లక్షల్లో అప్పులు బాకీ ఉండగా ఆయన్ను పోలీసులు స్టేషన్‌కు పిలిపించి అప్పులు ఎలా తీరుస్తావని గట్టిగా దబాయించారు. బాకీదారులకు ప్రామిసరీ పత్రం రాసి ఇచ్చినా పోలీసులు అతన్ని వేధిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రెండు నెలల కిందట గుత్తికి చెందిన ఓ వ్యక్తికి భూసమస్యపై పంచాయితీ చేసి రూ.10వేలు లంచం తీసుకున్నారని సమాచారం. ఓ విలేకరి తనపై ఓ యువకుడు దాడి చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తే రూ.2 వేలు వసూలు చేశారు. ఇలా ప్రతి పంచాయితీకి కాసులు దండుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు.

ప్రత్యేక నిఘా ఉంచాం

\-వెంకటేశ్వర్లు, సీఐ, గుత్తి

గుత్తిలో చోరీలపై ప్రత్యేక నిఘా ఉంచాం. సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఉన్న సిబ్బందితోనే చోరీల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. బాధితుల సొమ్మును రికవరీ చేసేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

తాడిపత్రి, న్యూస్‌టుడే: ? తాడిపత్రిలోని యల్లనూరు రోడ్డు శివారు వీధిలో ప్రధాన రహదారి పక్కనే చెత్తను భారీగా పడేస్తున్నారు.
\- రామాంజనేయులు, వాహనదారుడు

✔ సమస్యను పరిష్కరిస్తాం.
\- నాగేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ

? తాడిపత్రిలోని జయనగర్ కాలనీ మొదటి రోడ్డులో విద్యుత్తు స్తంభం వద్ద తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. - రాజశేఖర్, స్థానికుడు

✔ వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.
\- వీరాంజనేయరెడ్డి, విద్యుత్తు ఏఈ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ? గుంతకల్లులో సాయి నగర్‌లో 6వ రోడ్డు క్రాస్‌లో గతంలో కాలువ నిర్మాణాన్ని సగంలోనే వదిలేశారు. - పవన్‌కుమార్.

✔ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.
\- రామకృష్ణారెడ్డి, శానిటేషన్ కార్యదర్శి, 8వ సచివాలయం

తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో తెదేపా ప్రభుత్వం తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయిస్తోందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు శేషారెడ్డి, ఎంపీడీవో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బొందలవాడలో కలెక్టర్ పర్యటన

నార్పల, న్యూస్‌టుడే: బొందలవాడ గ్రామంలో శనివారం కలెక్టర్ వినోద్‌కుమార్ పర్యటిస్తారని ఎంపీడీవో మమత తెలిపారు. నెలలో మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదర్శ గ్రామమైన బొందలవాడలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శిస్తారన్నారు. ప్రజలు, ప్రభుత్వ అధికారులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

వైటీ చెరువుకు తారు రోడ్డు వేయిస్తాం

గుంతకల్లు గ్రామీణం : వైటీ చెరువు గ్రామానికి రెండు కోట్లతో తారు రోడ్డు వేయిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హామీ ఇచ్చారు. మండలంలోని వైటీ చెరువు గ్రామంలో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవం నాటికి ఆగిపోయిన పాఠశాల పనులు, రూ.22 లక్షలతో గ్రామంలో కాలువ, సీసీ రోడ్డు పనులు చేయిస్తామన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల ఇన్‌ఛార్జి నారాయణస్వామి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి మండలంలోని తొండపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీలు గురువారం ఉరవకొండలో నిర్వహించగా శ్రీలేఖ, అయేషాబీ, సుకన్య, ఇందు, నందు, గౌస్‌బీ ఎంపికైనట్లు హెచ్.ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 26న జరుగుతాయన్నారు.

కష్టపడిన వారందరికీ గుర్తింపు

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న గుత్తి మార్కెట్‌యార్డు అధ్యక్షుడు ప్రతాప్ తదితరులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ తప్పక గుర్తిస్తుందని ఎమ్మెల్యే జయరాం అన్నారు. గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షుడిగా నియమితుడైన ప్రతాప్‌తో పాటు తెదేపా కార్యకర్తలు శుక్రవారం పెద్దఎత్తున స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలి వచ్చి ఎమ్మెల్యేను, కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పదవులు పొందినవారు పార్టీని విస్మరించకుండా మరింత పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు ఘనవిజయం సాధించడానికి అందరూ పాటుపడాలని చెప్పారు. పార్టీలో పదవులు కులమతాలకు అతీతంగా లభిస్తాయని వివరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు ఈశ్వర్, నారాయణస్వామితో పాటు కూటమికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన ప్రతాప్‌ను శుక్రవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు అభినందించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన్ను పూలమాలలతో సత్కరించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు ఎంకే చౌదరి, మండల కన్వీనర్ బర్దీవలి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: క్రిష్టిపాడుకు చెందిన సీపీఎం నాయకుడు ఈరన్న ఎనిమిదో వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల సీపీఎం నాయకుడు దస్తగిరి, రైతుసంఘం మండల అధ్యక్షుడు మద్దిలేటి, చేనేత సంఘం నాయకుడు సత్యనారాయణ, ఆవాస్ కమిటీ మహమ్మద్‌రఫీ, హరిగోపాల్, రాయుడు, ఈరన్న భార్య అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వీరన్న స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

మహిళకు గాయాలు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని గొల్లల దొడ్డి గ్రామంలో సుంకురత్న అనే మహిళ వేరుసెనగ నూర్పిడి యంత్రంలోకి ప్రమాదవశాత్తు చేయి పెట్టి గాయపడ్డారు. పెద్దవడుగూరు మండలం మామిళ్లపల్లి గ్రామానికి చెందిన సుంకురత్న గొల్లల దొడ్డి గ్రామానికి నూర్పిడి యంత్రానికి కూలీగా వెళ్లారు. నూర్పిడి యంత్రంలోకి పొరపాటున చేయి పెట్టారు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆడపిల్లలను కాపాడుకుందాం: ఆర్డీవో

సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

గుంతకల్లు, న్యూస్‌టుడే : ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. కార్యాలయంలో శుక్రవారం ఆడపిల్లల పరిరక్షణపై వైద్యులు, వైద్య సిబ్బందితో డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల్లో లింగనిర్ధారణ పరీక్షలు చేయకుండానే చూడాలన్నారు. భ్రూణ హత్యలను ప్రభుత్వం నిషేధించిందని, ఈవిషయాన్ని ప్రజల్లో జోరుగా ప్రచారం చేయాలన్నారు. వైద్యాధికారులు నిరంతరం ఆసుపత్రులను పరిశీలించాలని సూచించారు. ప్రైవేట్ నర్సింగ్‌హోంలు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు హరిత, గంగాధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు పరిష్కరించండి

సమస్యలు విన్నవిస్తున్న వినియోగదారులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని విద్యుత్తు ఏడీఈ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్తు అదాలత్‌లో సమస్యలు వెల్లువెత్తాయి. కార్యక్రమాన్ని సీజీఆర్‌ఎఫ్ ఛైర్మన్ శ్రీనివాస ఆంజనేయ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. తాడిపత్రి పట్టణం, గ్రామీణ ఏడీఈ పరిధిలో 10 విద్యుత్తు సమస్యలు వచ్చాయని అధికారులు తెలిపారు. వినియోగదారులు అందించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో విద్యుత్తు అధికారులు మధుకుమార్, విజయలక్ష్మి, తాడిపత్రి ఏడీఈలు ప్రభాకర్‌రావు, వసంతయ్య పాల్గొన్నారు.

ఏడు గంటల్లోపు హాజరు తప్పనిసరి

పామిడి, న్యూస్‌టుడే: మండల పంచాయతీ కార్యదర్శులు ఉదయం ఏడు గంటల్లోపు ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో 'ఇంటింటి చెత్త సేకరణ' కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ఆదేశించారు. శుక్రవారం వంకరాజుకాలువ గ్రామంలో ఆయన పర్యటించారు. ఇంటింటి చెత్తసేకరణ, ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు నిర్వహణ, మంచినీటి ట్యాంకులను పరిశీలించారు. అనంతరం గ్రామస్థులను ఆరా తీసి అవగాహన కల్పించారు.

★ వంకరాజుకాలువ గ్రామ పంచాయతీ కార్యదర్శి రేఖ గైర్హాజరు కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యదర్శి పనితీరుపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి అశ్వర్థ నాయుడు, క్లాప్‌మిత్రలు పాల్గొన్నారు.

వంకరాజుకాలువ గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణపై ఆరా తీస్తున్న డీపీవో నాగరాజు నాయుడు

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తికి చెందిన ఓ మహిళ తన నాలుగేళ్ల చిన్నారితో కలిసి కనిపించకుండా పోయారు. ఎంగిలిబండకు చెందిన ఆమెను గుత్తికి చెందిన ఓ యువకుడికిచ్చి వివాహం చేశారు. భర్త పనులకు వెళ్లకుండా జులాయిగా తిరుగుతుండటంతో ఆమె పదిరోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు శుక్రవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో సత్యనారాయణ పేట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్ తనిఖీ చేశారు. స్థానిక వైద్యులు సాజీవ్, వైద్య సిబ్బందితో సమావేశమై టీకాలు, గర్భిణులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. గర్భిణుల వైద్యపరీక్షలు, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు సమీపంలోని చిప్పగిరి వద్ద గుంతకల్లుకు చెందిన కూలీలతో వెళ్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ఈఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పాత గుంతకల్లు వాల్మీకి సర్కిల్‌కు చెందిన ఓబుళేసు, శేషప్ప, శ్రీరాములు, విజయ్, సుధాకర్, మధు, రంగస్వామి, భాస్కర్ చిప్పగిరి మండలంలోని బెల్డోన్ గ్రామంలో పనులు ముగించుకొని ఆటోలో వస్తున్నారు. ఈక్రమంలో ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొనడంతో ఆటో బోల్తాపడింది. శేషప్ప, ఆటో డ్రైవర్ వంశీ, ద్విచక్ర వాహన చోదకుడి గుణశేఖర్‌కు తీవ్రగాయాలయ్యాయి. మిగతా వారికి స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఆటో డ్రైవర్ వంశీకృష్ణది వజ్రకరూరు మండలం గూళ్లపాళ్యం గ్రామం అని కూలీలు తెలిపారు.

తారుపోయి.. కంకర తేలి!

గుంతకల్లులో దోనిముక్కల రోడ్డు ఏరియాలో టిడ్కో అపార్ట్‌మెంట్ వద్ద వేసిన తారురోడ్లు కంకర తేలాయి. గత తెదేపా ప్రభుత్వంలో ప్రారంభమైన టిడ్కో ఇళ్లను తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. మూడేళ్ల కిందట అపార్ట్‌మెంట్ వద్ద తారురోడ్లు వేశారు. నాణ్యత లోపించడంతో తారు పోయి కంకర తేలిందని ప్రజలు వాపోతున్నారు.

\- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

శిథిలావస్థలో సొసైటీ భవనం

పెద్దవడుగూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ భవనం శిథిలావస్థకు చేరింది. పెద్దవడుగూరుతోపాటు ఆవులాంపల్లి, లక్షుంపల్లి, క్రిష్టిపాడు, రావులుడికి గ్రామాల్లో సొసైటీలు ఉండగా వీటిలో ఆవులాంపల్లి, లక్షుంపల్లి సొసైటీలను పెద్దవడుగూరులోకి విలీనం చేశారు. రావులుడికి సొసైటీని క్రిష్టిపాడులోకి విలీనం చేసి రెండింటినీ కొనసాగిస్తున్నారు. కనీసం పాలకవర్గం భవనంలో కూర్చోవడానికి కూడా సరైన వసతులతోపాటు భవనాలు సరిగలేక పోవడంతో అందులో విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. త్వరలో పాలకవర్గం ఎన్నిక జరగనున్న తరుణంలో ప్రస్తుతం సొసైటీ భవనాల రూపురేఖలు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

పెద్దారెడ్డి గృహనిర్బంధం

తాడిపత్రి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల దృష్ట్యా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. శుక్రవారం తాడిపత్రిలో వైకాపా జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో, ఆపార్టీ విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరి వస్తున్న పెద్దారెడ్డి పోలీసులు అడ్డుకున్నారు. సుమారు రెండుగంటల సేపు పోలీసులకు, పెద్దారెడ్డికి వాగ్వాదం జరిగింది. చివరకు నోటీసులు ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

అశాస్త్రీయ విధానాలు వద్దు

యాడికి, న్యూస్‌టుడే: ఉన్నత పాఠశాలల పని వేళలను గంటపాటు పెంచుతూ ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచేలా ఉన్నా అశాస్త్రీయ విధానాలను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసయాదవ్ పేర్కొన్నారు. యాడికిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు పాఠశాలలు జరుగుతుండగా, ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా విద్యాశక్తి పథకం ద్వారా కేవలం మౌఖిక ఆదేశాలనుసారం అదనంగా గంట తరగతులను నిర్వహించాలనడం భావ్యం కాదన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు

శింగనమల : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తగిన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆర్వో మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 1200 ఓట్ల పై చిలుకు ఉన్న పోలింగ్ కేంద్రాలను మార్పులు చేస్తున్నట్లు వివరించారు. దాదాపు 25 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదన చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా 25 పోలింగ్ కేంద్రాలు పెరగనున్నాయన్నారు.

వేరుసెనగకు గడ్డుకాలం

● పడిపోయిన సాగు విస్తీర్ణం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గత 15 ఏళ్ల క్రితం మండల పరిధిలోని వ్యవసాయ భూముల్లో వేరుసెనగ పంట అధిక విస్తీర్ణంలో సాగు చేసేవారు. వర్షాధారం కింద పంటను సాగు చేసి అధిక దిగుబడులు సాధించేవారు. రాను రాను వర్షాభావ పరిస్థితులు పంటకు వివిధ రకాల తెగుళ్ల కారణంగా దిగుబడులు తగ్గడమే కాకుండా గిట్టుబాటు ధర రాకపోవడంతో పంట సాగుపై రైతుల ఆశలు తగ్గాయి. గత 2023-24 ఖరీఫ్ సీజన్‌లో 5వేల ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు చేయగా ప్రస్తుత 2025 ఖరీఫ్‌లో 600 ఎకరాల్లో మాత్రమే సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపారు. గతేడాది ఖరీఫ్‌లో రైతులకు రాయితీ ధరలపై 2 వేల క్వింటాళ్ల విత్తన వేరుసెనగ కాయలు సరఫరా చేస్తే 1100 క్వింటాళ్లు మాత్రమే రైతులు కొనుగోలు చేశారు. రైతులు కంది, ఆముదం వంటి రకాల పంటలపై ఆసక్తి చూపుతున్నారు.

బీడుగా ఉన్న వ్యవసాయ భూమి

రైతుల్లో ఆసక్తి తగ్గింది

\-సోమశేఖర్, మండల వ్యవసాయాధికారి

ప్రస్తుత ఖరీఫ్‌లో వేరుసెనగ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. పంట దిగుబడులు రాకపోవడం వల్ల కంది, ఆముదం వంటి పంటల సాగుపై ఎక్కువ మంది రైతులు ఆధారపడుతున్నారు. 5వేల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా కేవలం 600 ఎకరాలు మాత్రమే సాగు చేయడానికి రైతులు ఆసక్తి చూపారు.

ఈసారి కష్టాలే



20 ఏళ్లుగా 4 ఎకరాల్లో వేరుసెనగ పంట సాగు చేస్తున్నాం. రాను రాను పంట దిగుబడులు తగ్గడమే కాకుండా పంటకు పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి అందక నష్టాలు రావడంతో 4 ఏళ్ల నుంచి వేరుసెనగ సాగు మానేశాం. దీంతో వ్యవసాయ భూమి బీడుగా మారింది.

\- వెంకటేశ్, మర్తాడు గ్రామం

కౌలు చెల్లించలేని పరిస్థితి

నాకున్న 3ఎకరాలతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని వేరుసెనగ పంట పండించేవాళ్లం. ప్రస్తుతం పంట సాగు చేసినా ఫలితం దక్కకపోవడం, భూమి యాజమానికి కౌలు చెల్లించలేక నష్టాలు చవిచూడటంతో వ్యవసాయం మానేశాం. ఉన్న సొంత పొలంలో కంది, ఆముదం సాగు చేస్తున్నాం.

\-ఎల్లప్ప, కౌలు రైతు, మర్తాడు గ్రామం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గుంతకల్లు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నాయకుడు, నారా లోకేశ్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనందర్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని సిద్ధార్థనగర్, హనుమాన్‌నగర్ తదితర కాలనీల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా నాయకులు బ్రహ్మయ్య, నారాయణ, పురుషోత్తం, భగవంతప్ప, నాగవేణి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో అధికారుల బృందం తనిఖీ

యాడికి, న్యూస్‌టుడే : యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాయం-4లోని దస్త్రాలను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు శుక్రవారం పరిశీలించారు. సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్‌కుమార్, జరీనాలు కలిసి రెండేళ్ల నుంచి గర్భిణులు, చిన్న పిల్లలకు అందిన వైద్య సేవల ఆన్‌లైన్ నమోదును దస్త్రాల్లో నమోదు చేశారా? లేదా అనే ప్రక్రియపై పరిశీలించారు. అదేవిధంగా చాలా మంది ఏఎన్ఎంలు ఆన్‌లైన్ నమోదుపై నిర్లక్ష్యం వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు పరమేశ్వర్, సాయిసుమంత్‌రెడ్డి, సీహెచ్‌వో జుబేదా, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న బృందం సభ్యులు

పెద్దకర్మ



కీ॥శే॥ డా॥ శ్రీ తిమ్మినేని రంగయ్య నాయుడు గారు
Assistant Director
Animal Husbendery Dept., తాడిపత్రి

వేసే ప్రతి అడుగులో నడిచే ప్రతి ఘడియలో.. మీరులేని లోటు.. తీర్చలేనిది.. భౌతికంగా మీరు మా మధ్యలేకపోయిననూ మీ ఆధునిక భావాలు మీ ప్రేమ మరియు ఆశీస్సులు సదా మమ్మల్ని ముందుకు నడిపిస్తాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. ఇట్లు
మీ భార్య
తిమ్మినేని పద్మావతమ్మ

మనుమరాళ్లు - మనుమళ్లు
యామిని - మోహన్
రమ్యశ్రీ - కిషోర్ కుమార్
సాయి స్నేహ - రాకేష్
శంతన్, కౌశిక్

కుమారులు - కోడళ్లు
Dr. T. రమేష్ చంద్రబాబు - లక్ష్మి రంగమ్మ
T. సురేష్ కుమార్ - నాగమణి
T. సుధాకర్ బాబు - ఉమారాణి

ముని మనవళ్లు:
చాణక్య చౌదరి, జయాంశ్ చౌదరి

పెద్దకర్మ: 19-7-2025వ తేది శనివారము ఉదయం మా స్వగృహము నందు
D.No: 15/1336-5, విజయనగర్ కాలనీ, DSP ఆఫీసు దగ్గర, తాడిపత్రి

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

మంత్రికి వినతుల వెల్లువ

అనంత నగరపాలక: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణకు వివిధ వర్గాల వారు విన్నవించారు. నగరంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆయన తెదేపా కార్యకర్తలతో సుపరిపాలనలో తొలి అడుగుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పలువురు నుంచి వినతులు స్వీకరించారు. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, పదోన్నతులు కల్పించాలని జేఏసీ నేతలు లక్ష్మీనారాయణ, సుధాకర్, మహేష్‌లు విజ్ఞప్తి చేశారు. సమ్మె చేస్తున్న నగర పాలక ఇంజినీరింగ్ కార్మికులు తమ డిమాండ్లు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు కోరారు. మున్సిపల్ రంగంలో పని చేస్తున్న కార్మికులు అందరికీ సమాన వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేష్‌గౌడ్ కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాప్తాడు: 6304766286
తపోవనం: 8008573010
ఆత్మకూరు: 9701452321,

సమస్య: మండలంలోని తోపుదుర్తిలో ప్రధాన రహదారి పక్కన మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. కల్వర్టు నిర్మాణం చేపట్టాలి.
- మురళి, తోపుదుర్తి

సమాధానం: నిధులు వచ్చిన వెంటనే కల్వర్టు నిర్మాణం చేపడతాం. రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. - పోతులయ్య, పంచాయతీ కార్యదర్శి, తోపుదుర్తి

సమస్య: సనప ప్రాథమిక పాఠశాలకు గేట్ ఏర్పాటు చేయలేదు. గేటుకున్న ఇనుప చువ్వలు ప్రమాదకరంగా ఉన్నాయి.
- రామకృష్ణ, సనప

సమాధానం: పాఠశాల ప్రహరీ నిర్మాణం పనులు ఆగిపోవడంతో గేట్ ఏర్పాటు చేయలేదు. త్వరలోనే పనులు పూర్తి చేయిస్తాం.
- నరసింహారెడ్డి, ఎంఈవో, ఆత్మకూరు
- న్యూస్‌టుడే, ఆత్మకూరు

పాచి నీరు.. తాగలేరు!

కుళాయిల్లో రంగుమారిన తీరు..

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగర పాలకకు సరఫరా చేసే తాగునీరు తాగలేని పరిస్థితి దాపురించింది. ప్రత్యేక ఇంజినీర్లు, సిబ్బంది ఉన్నా తాగునీటి నిర్వహణను పట్టించుకోవడం లేదు. కొద్ది రోజులుగా పాచితో కూడిన మలినాలు సరఫరా అవుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో రంగు మారిన నీరు సరఫరా అవుతున్నాయి. చిన్నపాటి బకెట్‌లో నేరుగా కుళాయి నుంచి నీరు పట్టుకొని చూసినా అందులో మలినాలు కన్పిస్తున్నాయి. గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో పాచితో కూడిన నీరు సరఫరా అయింది. తాగునీటి శుద్ధి కేంద్రంలో లోపమా, పైపుల్లో ఉన్న మలినాల వల్ల ఇలా అవుతోందా అన్నది పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తాగునీటిలో పాచి అవశేషాలు

నేరుగా సరఫరా

అనంతపురం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్యాంకుల నుంచి కాకుండా నేరుగా ప్రధాన పైపులైను ద్వారా కుళాయిలకు సరఫరా అవుతోంది. ఆ ప్రాంతాల్లోనే అధికంగా పాచి పట్టిన, మలినాలు ఉన్న నీరు వస్తోంది. నగరంలోని శ్రీకృష్ణదేవరాయ నగర్, భవానీ నగర్, భాగ్యనగర్, నారాయణరెడ్డి కాలనీ, ఆరవేటి నగర్, యల్లమ్మ కాలనీ, వినాయక నగర్, జనశక్తి నగర్, సత్యదేవనగర్‌తో పాటు మరికొన్ని శివారు ప్రాంతాలకు ప్రధాన పైపులైన్ ద్వారా నీటి సరఫరా అవుతోంది. ట్యాంకులను బ్లీచింగ్ పౌడరుతో శుభ్రం చేసి, తగిన మోతాదులో క్లోరిన్ కలిపిన తర్వాతే సరఫరా చేస్తారు. జలాశయంలో నీరు తగ్గడంతో పాటు కొత్త నీరు చేరడంతో ముద్దలాపురం వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రం ప్రక్రియలో మార్పులు చేయాల్సి ఉంటుంది. ఒక్కోసారి సక్రమంగా శుద్ధి చేయక నీరు రంగు మారుతోంది. హౌసింగ్ బోర్డులోని ఎల్ఐజీ చివరి బస్టాప్ ప్రాంతాల్లో రంగుమారిన నీరు వస్తోందని గోవిందబాబుతో పాటు పలువురు పేర్కొన్నారు.

ప్రధాన తాగునీరు వనరు:	పీఏబీఆర్
నగర జనాభా:	3,46,262
రోజుకు తాగునీటి సరఫరా:	45.10 ఎంఎల్‌డీ
కుళాయి కనెక్షన్లు:	40 వేలు

హౌసింగ్ బోర్డుకు సరఫరా అయిన నీరు రంగు మారి ఇలా..

సుపరిపాలనతో నగరాభివృద్ధి

సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ప్రజలకు మంచి పాలన అందించి అనంతపురం నగరం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని 1వ డివిజన్ పరిధి మహాత్మాగాంధీ కాలనీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. తెలుగు మహిళలు హారతి పట్టి స్వాగతం పలికారు. ఆయన ఇంటింటా తిరిగి నేరుగా ప్రజలతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందుతున్న వివరాలను వారి ద్వారానే తెలుసుకున్నారు. ఒకే కుటుంబంలో నలుగురికి తల్లికి వందనం సొమ్ము పడిందని కొందరు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలో మొదట మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అనంతరం భూగర్భ మురుగు కాలువ నిర్మాణంపై దృష్టి సారిస్తామన్నారు. డంపింగ్ యార్డును తరలించడం వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండదని ఏ రోజు చెత్త ఆ రోజు ప్రాసెసింగ్ చేపట్టి చెత్త నిల్వ లేకుండా చేస్తామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, యువతకు ఉద్యోగాలు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ చేశామని ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. సంవత్సర కాలంలోనే అభివృద్ధి అంటే ఏమిటో చూపించామన్నారు. నగర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతామన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, నేతలు ఆదినారాయణ, బుగ్గయ్యచౌదరి, గంగారాం, సరిపూటి రమణ, రాజారాం, నెట్టెం బాలకృష్ణ, క్రిష్ణం రాము, లక్ష్మీ నరసింహ పాల్గొన్నారు.

ఉత్తర్వు 57ను సత్వరమే అమలు చేయాలి

జిల్లా సచివాలయం: కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు 57ను సత్వరమే డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అనంత కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరమ్ సారథ్యంలో ఈ ఆందోళన జరిగింది. ఈ ఫోరమ్ నాయకులు మారుతీప్రసాద్, నాగభూషణ, కట్టయ్య, మధుకుమార్, ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ 2004 సెప్టెంబరు ఒకటి తర్వాత నియామకాలు పొందిన వారికి సీపీఎస్ విధానాన్ని వర్తింపజేశారు. కానీ.. తమకు 2003లోనే డీఎస్సీ ప్రకటన వెలువడిందని గుర్తు చేశారు. కొన్ని సాంకేతిక కారణాల మూలంగా నియామకాల ప్రక్రియ 2004లో జరిగిందని చెప్పారు. తమలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వం మెమో 57ను తీసుకొచ్చింది. ఈ ఉత్తర్వును అమలు చేయాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆ మెమోను చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఆశ్చర్యకరంగా ముందున్న ఏపీలో మాత్రం తాత్సారం సాగుతోందన్నారు. ఈ నిరసనకు పలు ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతుగా పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకృష్ణదేవరాయల జయంతి అధికారికంగా నిర్వహించాలి

రుద్రంపేట: శ్రీకృష్ణదేవరాయల జయంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ మేరకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి నారాయణకు రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు శంకరయ్య మాట్లాడుతూ.. బలిజ కార్పొరేషన్ ద్వారా బలిజ కళ్యాణ మండపం నిర్మించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. మాజీ అధ్యక్షుడు బళ్లారి వెంకట్రాముడు, పాము రాయి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబాలకు ఆర్థికసాయం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నెలలో అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు ఎస్పీ జగదీష్ ఆర్థిక సాయం చేశారు. ఆ మొత్తాన్ని చెక్కులరూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్లో శుక్రవారం అందజేశారు. సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు తిరుపాలునాయక్ కుటుంబానికి జిల్లా హోంగార్డుల ఒక్కరోజు వేతనం నుంచి రూ.4,33,200లు, ఫ్లాగ్ ఫండ్ కింద రూ. 10 వేలు అందజేశారు. అనంతపురం జిల్లాకు చెందిన లక్ష్మీరెడ్డి కుటుంబానికి ఫ్లాగ్ ఫండ్ కింద రూ.10వేలు, సత్యసాయి జిల్లాకు చెందిన నరసింహులు కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు.

పరిహారం చెక్కులు అందజేస్తున్న ఎస్పీ పి.జగదీష్

ఎనిమిది మంది జూదరుల అరెస్ట్

రాప్తాడు: అనంతపురం రూరల్ పరిధిలో జూద స్థావరంపై శుక్రవారం ఇటుకలపల్లి పోలీసులు దాడి చేసినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.71,600 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

న్యాయవాది ఇంట్లో చోరీ

అనంత నేరవార్తలు: నగరంలోని మారుతీ నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివాసముంటున్న న్యాయవాది శశికళ ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. ఆమె కోర్టుకు వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చే లోపు దొంగలు తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాగా చోరీని గుర్తించిన ఆమె నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఘటనాస్థలికి సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు.

అనారోగ్యంతో డ్రైవర్ ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నయం కాని వ్యాధితో బాధపడుతూ ఓ వ్యక్తి మనస్తాపంతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాచానపల్లికి చెందిన రామప్ప (47) ప్రైవేటు వాహనాలకు డ్రైవర్‌గా పనిచేసేవాడు. కొంతకాలంగా కాళ్లకు సెల్యులైటిస్ (నయంకాని పుండు)తో బాధపడేవాడు. మద్యానికి బానిసై వ్యాధి గురించి పట్టించుకోకపోవడంతో పుండు ప్రమాదకరంగా మారింది. ఇటీవల కాళ్లకు ఆపరేషన్ చేశారు. వ్యాధి తగ్గుముఖం పట్టకపోవడంతో మనస్తాపానికి గురై గురువారం రాత్రి మద్యంలో ఫినాయిల్ కలుపుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుజామున గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య రామాంజనమ్మ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదుతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

డ్రైనేజీ పొడవునా గుంతలు

రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఉన్న జాతీయ రహదారి-44 సర్వీస్ రోడ్డు డ్రైనేజీ పొడవునా గుంతలు ఏర్పడ్డాయి. రహదారి దీంతో వాహన రాకపోకలు సాగిస్తున్నప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, రుద్రంపేట**



ఏమరుపాటుగా ఉంటే.. షాక్ తప్పదు

గుత్తి రోడ్డులో చెత్త డంపింగ్ యార్డు వద్ద పాదచారుల దారిలో విద్యుత్తు స్తంభం కింద తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ఓ వ్యక్తి తన చరవాణిలో మాట్లాడుతూ.. గమనించకుండా ముందుకు వెళ్లిపోయాడు. రాత్రివేళ అయితే విద్యుత్తు తీగలు ఏమాత్రం కనబడవు. మాటల మాటున వెళ్తూ పొరపాటున శరీరానికి తగిలితే ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. - **ఈనాడు అనంతపురం**

సాగునీటి ఉద్యమకర్త వీకే చిరస్మరణీయుడు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి 54ఏళ్ల పాటు ఉద్యమాలకు నాయకత్వం వహించిన వీకే ఆదినారాయణరెడ్డి ఆదర్శప్రాయుడని సీపీఐ నాయకులు కొనియాడారు. ఆయన 28వ వర్ధంతిని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్కు వద్దనున్న స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగునీటి కోసం అనేక ఉద్యమాలు స్ఫూర్తిగా నిలిచాయని చెప్పారు. రాయలసీమలో మానవ హక్కుల కోసం చేసిన పోరాటాలు ఆయన జీవితంలో కీలక మైలురాళ్లుగా నిలిచిపోయాయన్నారు. వృద్ధ సాయి కార్మిక ఉద్యమాలను వీకే తీర్చిదిద్దారని, బీడు వాగుపల్లె, తరిమెల వంటి గ్రామాల్లో జరిగిన పోరాటాలకు పృథ్వీకర్త అని గుర్తు చేశారు. తాడిపత్రి ప్రాంతంలో ఫ్యాక్షన్ శక్తులకు అడ్డుగోడగా నిలిచారన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, రమణారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, పద్మావతి, రమణ, చిరంజీవి, రాజేష్, అల్లీపీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఆకట్టుకున్న 'శకుని' నాటకం

అనంత సాంస్కృతికం: పౌరాణిక నాటకాలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు. నగరంలోని లలిత కళాపరిషత్తులో శుక్రవారం రాత్రి జరిగిన 'శకుని' నాటక ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుందన్నారు. ఆయన మాట్లాడుతూ.. 2016లో జరిగిన నాటకోత్సవాల్లో నంది అవార్డు సాధించినట్లు ఈ సారి సైతం పురస్కారం అందుకోవాలని సూచించారు. డీఆర్వో మాలోల, ఆచార్య సుధాకర్, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గురుప్రసాద్, గాజుల పద్మజ, ఉరవకొండ సీడీపీవో డా. శ్రీదేవి, సంస్థ ఉపాధ్యక్షుడు రాంగోవిందులు పాల్గొన్నారు.

నాటకంలో సన్నివేశం

సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నేతలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

అనంతపురం (అశోక్‌నగర్): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ధర్మవరం నియోజకవర్గం బాధ్యులు పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలో.. రాప్తాడు నియోజకవర్గ నేతలతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై సమీక్షించారు. పోలింగ్ బూత్‌ల వారీగా వివరాలు ఆరా తీశారు. కొన్ని ప్రాంతాల్లో ఇంకా వేగం పుంజుకోవాలన్నారు. నిర్ణీత గడువు లోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం తొలి సంవత్సరంలోనే చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేసే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE: ANANTAPUR
EP No. 75/2024 in OS No. 595/2023

Between:
N.Nagaveni ... D.Hr
Vs
P.David Onesimos ... J.Dr

NOTICE TO J.Dr

To
P.David Onesimos S/o P.Jayanandanu, Tech. Supervisor, S.C.Rly, R/o D.No. 11/1/188, 3rd Cross, Aravinda Nagar, Ananthapuramu City.

పై EP J.Dr అయిన మీ పైన దాఖలు చేయబడిన పై పిటీషను 08-08-2025వ తేదీకి వాయిదా వేయబడినది. ఆ దినమున ఉ॥ 10-30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరై మీ జీతం జప్తు కొరకు వేయబడిన పై E.P పై మీ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచో పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.GOPI, Advocate for D.Hr
Anantapur. 9440989424

వైద్యఖర్చులకు రూ.2.50 లక్షల సాయం

అవీ.. ఇవీ.. అన్నీ..

కమలానగర్: ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న రాము కుటుంబానికి శ్రీవెంకటరమణ బోర్‌వెల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద మారెప్ప, ఉపాధ్యక్షుడు వెంకటరమణ రూ. 2.50 లక్షలు ఆర్థికసాయం అందించారు. నగరానికి చెందిన రాము బోర్‌వెల్స్‌లో పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల రాము ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్సకు రూ. 50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రూ. 2.50 లక్షలు సాయం అందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లగా సీఎం ఆర్ఎఫ్ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ప్రతి కుటుంబాన్ని కలవాలి

అశోక్‌నగర్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా అనంతపురం నియోజకవర్గంలో ఉన్న 91 వేల కుటుంబాలను కలవాలని మంత్రి నారాయణ తెదేపా శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం నగరంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో తెదేపా ముఖ్య నేతలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా కమిటీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. అర్బన్‌లో 292 బూత్‌ల్లో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో రక్త పరీక్షలు

అనంతపురం విద్య: ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులు, ఉద్యోగులకు ఉచితంగా రక్తపరీక్షలు శుక్రవారం నిర్వహించారు. రక్తంలో గ్లూకోజ్, క్రియాటినైన్ శాతాన్ని పరీక్షించారు. 150 మంది ఉద్యోగులు రక్తనమూనాలు ఇచ్చారు.

ఉపాధ్యాయులకూ పాఠ్యపుస్తకాలు

అనంతపురం విద్య: విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసింది. ఉపాధ్యాయులకు హ్యాండ్‌బుక్ పేరిట పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. ఉపాధ్యాయులకు అందించే పాఠ్యపుస్తకాలు శుక్రవారం జిల్లాకు చేరాయి. వాటిని పరీక్షల విభాగం కార్యదర్శి శ్రీనివాసులు మండలాలకు సరఫరా చేశారు. అన్ని సబ్జెక్టులకు ఒక్కో ఫౌండేషన్ పాఠశాలకు 6, ప్రాథమిక పాఠశాలలకు 18, ప్రాథమికోన్నత పాఠశాలలకు 33, ఉన్నత పాఠశాలలకు 51 చొప్పున సరఫరా చేశారు. 1729 పాఠశాలలకు 39,569 చేతిపుస్తకాలు పంపిణీ చేయాలని మండల విద్యాశాఖాధికారులకు పంపించారు.

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
E.P.No:127/2019 in O.S.No:310/2012

Between:
B.Devaputra S/o B.Thomas, 61 years, H.No. 12/68, Vidyaranya Nagar, Kalyanadurgam Road, Ananthapuramu.
.... Petitioner/D.Hr
and
S.Abdul Gani S/o Mahaboob sab, Proprietor of Noble Watch Works, Municipal Complex, Opp. Syndicate Bank, Anantapuramu. ... Respondent/ J.Dr

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Drకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు 12-08-2025వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

Property situate in Ananthapuramu Municipal Corporation Limits within SRD and RD of Ananthapuramu.
Ward: Old-, New-1, T.S.No: 121/1, AC: 0.05, HS. 0.020, D.No: 1/338-A/1, 1-490
Bounded by: East: DK Rajagopal Garden, West: Canal, North: Site of Ashabi, South: Site of Nese Lakshmamma. Measuring: East to West: 88 feet or 20.12 meters, North to South: 33 feet or 10.06 meters.
D.Hr. Value Rs. 40,33,250/-
అమీన వాల్యు రూ. 45,00,000/-
Sub- Registrar Value Rs. 76,36,000/-
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

Idukallu Ravindranath,
R.Ravichandra, Advocates,
Ananthapuramu. Cell: 9440016686

'అనంతకు ఆర్డీటీ అవసరం'

నిరసన తెలియజేస్తున్న పాత్రికేయులు

శ్రీనివాస్‌నగర్: ఐదు దశాబ్దాలుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీ సంస్థ సేవలు ఉమ్మడి అనంత జిల్లాకు ఎంతో అవసరం. సత్వరమే ఎఫ్‌సీఆర్ఏ లైసెన్సును పునరుద్ధరించి సేవలు కొనసాగేలా చొరవ తీసుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం అనంత, శ్రీసత్యసాయి జిల్లాల ఏపీయూడబ్ల్యూజే సారథ్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత అనంత క్లాక్‌టవర్ సమీపంలో ఉన్న ప్రెస్‌క్లబ్ నుంచి ర్యాలీగా బయలుదేరారు. అక్కడి నుంచి సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, సంఘమేశ్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇక్కడి ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు. ఆ తర్వాత కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. ఆ సంఘం నాయకులు పయ్యావుల ప్రవీణ్, పుల్లయ్య, భోగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆయుబ్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలకు సమాంతరంగా అనేక విభాగాల్లో అభివృద్ధికి ఆర్డీటీ తోడ్పాటు అందించిందన్నారు.

జేఎన్‌టీయూ: ఎన్నో విద్యాసంస్థలు, ఎందరో విద్యార్థులను ఆదుకుంటున్న ఆర్డీటీ పరిరక్షణకు అండగా నిలుద్దామని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు ఇవ్వాలని ఆర్డీటీ అభిమానులు, విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టు కార్డు ఉద్యమం శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు.

ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించండి

కమలానగర్: అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో ఉన్న ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షుడు ఆజాద్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కోరారు. శుక్రవారం ఎంపీ నివాసంలో కమిటీ సభ్యులు కలిసి విన్నవించారు. నగరంలో ప్రెస్‌క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ఎలాంటి సమస్యలు, అభివృద్ధి, డిమాండ్లు ఇలా అనేక అంశాలపై సమావేశాలు ఏర్పాటు చేసుకోవటానికి అనుకూలంగా ఉందన్నారు. గతంలో ఆర్డీటీ సహాయంతో ప్రెస్‌క్లబ్‌ను కొంత అభివృద్ధి చేశామని, ప్రస్తుతం వసతుల దృష్ట్యా కొంత అభివృద్ధి జరగాల్సి ఉందని, సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఎంపీ సానుకూలంగా స్పందించి అభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు.

నేడు నగరపాలక స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరపాలక స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. మేయర్ వసీం ఛాంబర్లో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సమావేశంలో పలు అభివృద్ధి పనులకు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించనున్నారు. ఇందుకు సంబంధించిన అజెండా సిద్ధం చేశామని నగర కమిషనరు బాలస్వామి తెలిపారు.

భక్తిమయం.. జగన్మాత స్మరణం

అనంత సాంస్కృతికం: నగరంలోని పాతూరు ఉమానగర్‌లో కొలువైన రేణుక యల్లమ్మ ఆలయం వార్షికోత్సవం శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. తెల్లవారుజామున గంగపూజతో ఉత్సవం ప్రారంభమై 11 రకాల ద్రవ్యాలతో ఏకాదశ ద్రవ్య అభిషేకం, పుష్పయాగం, లలితాసహస్రనామ పారాయణం, కుంకుమార్చన జరిగింది. నగర మాజీ మేయర్ రాగే పరశురాం దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వెండి రథంలో కొలువుదీరిన యల్లమ్మ గ్రామోత్సవం సందడిగా జరిగింది. పలు జీవ నదులనుంచి తెప్పించిన జలాలలో 108 కలశాలు ఏర్పాటు చేసి నవజ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. కోలాట నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పుష్పయాగంలో ఆకట్టుకున్న మూలమూర్తి

అనఘాష్టమి వ్రతం..

నగరంలో శుక్రవారం పలు ఆలయాల్లో దత్తాత్రేయుడి అనఘాష్టమి వ్రతం వైభవంగా జరిగింది. పాతూరు శ్రీశృంగేరి శారదాపీఠం, జీసస్ నగర్‌లోని రేణుకా యల్లమ్మ ఆలయం జడ్పీ ఎదురు దత్తమందిరంలో భక్తులతో వ్రతం చేయించారు. ప్రధాన అర్చకుడు మురళీధర్, మేనేజర్ సత్యప్రసాద్, సుధీర్‌ల ఆధ్వర్యంలో దత్తాత్రేయస్వామికి క్షీరాభిషేకం, మూలమూర్తికి రుద్రాభిషేకం చేశారు. జీసస్ నగర్‌లోని రేణుకా యల్లమ్మ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు పార్థసారథిశర్మ ఆధ్వర్యంలో వ్రతం నిర్వహించారు.

దత్తమందిరంలో వ్రతం చేస్తున్న భక్తులు

ఆకట్టుకున్న కోలాటం

రేపు గాయత్రి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శారదానగర్: నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని గాయత్రి ఆలయంలో ఈనెల 20న పలు ధార్మిక కార్యక్రమాలు చేయనున్నారు. ఈ మేరకు రాయలసీమ బ్రాహ్మణ ఐక్యవేదిక అనంత జిల్లా ప్రచార కార్యదర్శి సంకేపల్లి సత్యనారాయణశర్మ తెలిపారు. ఆషాఢ మాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకుని నగరంలోని బ్రాహ్మణులందరూ అమ్మవారికి చీర, సారె సమర్పిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని బ్రాహ్మణులందరూ ఈ ఉత్సవంలో పాల్గొనాలని, మరింత సమాచారానికి 94904 46409 చరవాణికి సంప్రదించాలని సూచించారు.

గవర్నర్ గారూ.. స్నాతకోత్సవానికి రండి

గవర్నర్‌కు మొక్క అందిస్తున్న వీసీ అల్లం శ్రీనివాసరావు

మారుతీనగర్, న్యూస్‌టుడే: యోగి వేమన విశ్వవిద్యాలయం 11, 12, 13, 14వ స్నాతకోత్సవాల నిర్వహణకు అనుమతివ్వాలని, కులపతి హోదాలో హాజరు కావాలని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల కులపతి అబ్దుల్ నజీర్‌ను విజయవాడలోని రాజభవన్‌లో కలిసి ఆహ్వానించినట్లు వైవీయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. సానుకూలంగా స్పందించిన గవర్నర్ ఆగస్టు చివరి వారంలో స్నాతకోత్సవం నిర్వహించుకోవాలని ఆయా తేదీల వివరాలు తమ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. మరోవైపు యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెండో సెమిస్టర్ పరీక్షలను ఉప కులపతి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో తీసుకుంటున్న జాగ్రత్తలను చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య కాత్యాయని వివరించారు.

శాకంబరీ.. నమోస్తుతే

రాజంపేట పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అద్దాల మండపం, గర్భాలయంలోని అమ్మవారిని కూరగాయలు, పండ్లతో అందంగా అలంకరించారు. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులుతీరారు.

- న్యూస్‌టుడే, రాజంపేట

కరవు నేలను తడిపిన వరుణుడు

సుండుపల్లిలో 86.4 మి.మీ.లుగా నమోదు

సుండుపల్లి-రాయవరం ప్రధాన రహదారిపై నీటి మడుగు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. అన్ని మండలాల్లో వర్షపాతం నమోదైనప్పటికీ 19 మండలాల్లోనే పదును వర్షం కురిసింది. మిగిలిన 11 మండలాల్లో 10 మిల్లీమీటర్ల లోపు నమోదైంది. సుండుపల్లిలో అత్యధికంగా 86.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా కంబం వారిపల్లెలో 85.2, నందలూరులో 67.0, పీలేరులో 66.0, వీరబల్లిలో 59.2, పెనగలూరులో 33.8, మదనపల్లెలో 32.6, ఓబులవారిపల్లెలో 30.6, చిట్వేలిలో 20.4, రాజంపేటలో 19.0, రామసముద్రంలో 17.2 చొప్పున నమోదైంది. పదును వర్షం కురిసిన ప్రాంతాల్లో ఖరీఫ్ కింద వేరుసెనగ సాగుకు ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు రైతులకు సూచిస్తున్నారు. వరి నాట్లకు అదును కావడంతో స్వల్ప కాలిక విత్తనాలతో వరి నార్లు వేసుకొంటే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

దందానతాన

- గుత్తేదారుకు బిల్లు... అధికారులకు కమీషన్లు
- ఇంకా వెంటాడుతున్న వైకాపా పాపాలు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- పీలేరు గ్రామీణ: విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్‌డీఎస్‌ఎస్) కింద ఎస్పీడీసీఎల్ దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా వెచ్చించి పనులు చేయడానికి 2022లో వైకాపా హయాంలో చెందిన గుత్తేదారు సంస్థతో ఒప్పందం చేసుకుంది. ఈ పథకం కింద వ్యవసాయ సర్వీసులు, ఇతర వినియోగ అవసరాల లైన్లను వేర్వేరు చేయడంతో పాటు పల్లెలకు సైతం త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలనే లక్ష్యంతో పనులు చేపట్టారు. ఒప్పంద గడువు మాత్రం గత మార్చి నాటికి పూర్తి కాగా 30 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. గుత్తేదారు పంట మాత్రం పండింది. విద్యుత్ నియంత్రికలు, ఇతరత్రా పరికరాలు, స్తంభాలు సరఫరా చేశామంటూ బిల్లులు చేసుకున్నారు. కూలీలు చేయాల్సిన పనులు మాత్రం ఆగిపోయాయి. బిల్లులు కోసం సరఫరా చేసిన నియంత్రికలు, ఇతరత్రా సామగ్రి ఎక్కడ పడితే అక్కడ వదిలేశారు. ఈ పథకం కింద కేంద్రం కొంత గ్రాంటుగా ఇస్తుండగా మరికొంత పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణంగా తీసుకున్నారు. పథకం కింద గుత్తేదారుకు ఆదాయం పండింది... సంబంధిత అధికారులకు కమీషన్లొచ్చాయని.. నిర్దేశించిన లక్ష్యం మాత్రం నెరవేరలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వంలో సాగిన దందాల వ్యవహారంతో పథకం నీరుగారిపోయింది.

ఏడాది గడువు పొడిగింపు

ఆర్‌డీఎస్‌ఎస్ పథకం అమలు గడువు గత మార్చితోనే ముగిసింది. కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడంతో వచ్చే ఏడాది మార్చి లోపు పనులు పూర్తి చేయాలనే షరతుతో గడువు పొడిగించింది. ఇప్పటి వరకు 30 శాతం పనులు పూర్తి అయ్యాయి. లేబర్ పనులే చాలా వరకు ఆగిపోయాయి.

- శ్రీనివాసరెడ్డి, ఈఈ (కన్‌స్ట్రక్షన్స్), ఎస్పీడీసీఎల్

ములకలచెరువు మండల రెడ్డివారిపల్లె సమీపంలో ఆర్‌డీఎస్‌ఎస్ కింద వందలాదిగా నియంత్రికలు, విద్యుత్ తీగలు చుట్టలు, ఇతరత్రా పరికరాలు నిల్వ చేశారు. ఏళ్ల తరబడి అక్కడే ఉండటంతో పిచ్చి మొక్కలు, ముళ్లకంపలు పెరిగిపోయాయి. ఓ వైపు రైతులు నియంత్రికలు, పరికరాలు కోసం ఇబ్బంది పడుతుండగా తంబళ్లపల్లె తెదేపా ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి వీటి కోసం అధికారులను ఆరా తీశారు. అప్పటికి గానీ ఆర్‌డీఎస్‌ఎస్ పథకానికి చెందినవని బయటికి రాలేదు. వీటిని ఇతరత్రా వాటికి వినియోగించరాదనే అధికారుల సమాధానంతో వెనక్కి తగ్గారు. ఆ తర్వాత ముళ్లకంపలు, పిచ్చిమొక్కలు తొలగించారు.

పీలేరులోనూ ఆయిల్‌సీడ్స్ గోదాము వద్ద భారీగా నిల్వలు ఉండగా.. అక్కడ సైతం నియంత్రికలు కనిపించనంతగా పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుపోయాయి. చూసే వారికంతా వైకాపా పాపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజాధనంతో కొనుగోలు చేసి.. తమ దందాలు పూర్తి కాగానే పథకానికి మట్టికొట్టేశారు. ఈ విధంగా విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ అప్పులతో కూరుకుపోతోంది. సకాలంలో లక్ష్యాలు నెరవేరే పక్షంలో అటు వినియోగదారులకు ఇటు సంస్థకు ఉపయుక్తంగా ఉండేది. జిల్లా స్థాయిలోనే వైఎస్ఆర్ కడప జిల్లాలోనూ పథకం పడకేసింది.

అన్నదాతకు అండ

- సాగుకు కూటమి ప్రభుత్వం దన్ను
- డ్రోన్ నిబంధనల సడలింపుతో ఊరట

వరి పంటలో చీడల నివారణకు పురుగు మందు పిచికారీ చేస్తున్న డ్రోన్

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: అన్నదాతలకు ఆర్థికంగా అండగా నిలబడాలని కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. సాగుకు దన్నుగా నిలిచేలా పాలకులు కీలక నిర్ణయం తీసుకొన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలను ఆశిస్తున్న చీడల నివారణకు డ్రోన్ సాయంతో సమగ్ర సస్యరక్షణకు పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు. లబ్ధి పొందే రైతులు ఊరట చెందేలా ముందస్తు చెల్లింపుల్లో ఉన్న నిబంధనల్లో కొంతమేర సడలించారు.

20 శాతం చెల్లిస్తే చాలు : సాంకేతికతను జోడించి డ్రోన్ వినియోగించే కర్షకులకు ప్రభుత్వం బాసటగా నిలిచింది. యూనిట్ విలువ రూ.9.80 లక్షలున్న డ్రోన్‌ను రైతులు ఉమ్మడిగా బృందాలుగా ఏర్పాటు చేసుకునే వారికి మంజూరు చేయాలని అనుమతిచ్చారు. అందులో 80 శాతం రాయితీ (రూ.7.84 లక్షలు), రైతు వాటా 20 శాతం చెల్లించాలని ధరలను ఖరారు చేశారు. ఇదివరకు బ్యాంకు రుణం రూ.4.90 లక్షలు తీసుకోవాలి. లబ్ధిదారులుగా ఎంపికైన సాగుదారులు వాటా తొలుత రూ.4.90 లక్షలు చెల్లించాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులందాయి. ఆ తర్వాత రైతుల ఖాతాల్లో రాయితీ సొమ్ము జమ చేస్తున్నారు. ఔత్సాహిక హాలికులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు ఉన్నతాధికారులకు నివేదించారు. ప్రభుత్వం అనుమతి తీసుకొని నిబంధనలను కాస్త సడలించారు. డ్రోన్ కావాలని ఆసక్తి చూపే బృంద సభ్యులు సంయుక్తంగా రూ.రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగతా రూ.7.80 లక్షలు బ్యాంకులో పరపతి పొందేలా వెసులుబాటు కల్పించారు. జిల్లాకు 41 యూనిట్లు కేటాయించారు. ఇప్పటికే 25 డ్రోన్లకు రైతులు డబ్బులు చెల్లించారు. అందులో 16 మందికి పంపిణీ చేశారు. ఎనిమిది యూనిట్లకు రాయితీ సొమ్ములు ఎంపికైన రైతుల ఖాతాల్లో జమ చేశారు.

నిబంధనల్లో మార్పు

ఇదివరకు డ్రోన్ యూనిట్ కావాలంటే బ్యాంకులో రూ.4.90 లక్షలు, ఎంపికైన లబ్ధిదారులు రూ.4.90 లక్షలు చెల్లించాలని నిబంధనలు ఉండేవి. ప్రభుత్వ రాయితీ 80 శాతం, రైతు వాటా 20 శాతం చెల్లించాలి. బ్యాంకులో తీసుకునే రుణ పరిమితిని రూ.4.90 లక్షల నుంచి రూ.7.80 లక్షలకు పెంచారు. కర్షకులు యూనిట్‌పై ముందస్తుగా రూ.2 లక్షలు చెల్లిస్తే సరిపోతోంది. నిబంధనల మార్పు చేయడంతో చాలామంది డ్రోన్లు కావాలని అడుగుతున్నారు. అదనపు యూనిట్లు మంజూరు చేయించడానికి సిద్ధంగా ఉన్నాం. - చంద్రానాయక్, డీఏవో

నీళ్ల దారి పూడింది... బస్సు మార్గం వాగైంది

పీలేరు బస్టాండులో మడుగులా మారిన దారిపై బస్సుల రాకపోకలు

వర్షం కురిస్తే పీలేరు ఆర్టీసీ బస్టాండులోకి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నీళ్లు చొరబడి చెరువును తలపిస్తోంది. గురువారం రాత్రి పీలేరులో 66 మి.మిల వర్షం కురవడంతో బస్టాండులో బస్సులు నిలిచే ప్లాట్‌ఫారాలు మునిగి వర్షపునీరు బస్టాండులోని దుకాణాలు, క్యాంటీనులోకి చొరబడడంతో ప్రయాణికులను, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి ఎనిమిదిన్నర గంటలకు వర్షం ప్రారంభం కాగా 10.30 గంటలకు బస్టాండు జలసంద్రం అయింది. రాత్రంతా వ్యాపారులు జాగారం చేసి దుకాణాల్లోకి చొరబడిన నీటిని బయటకు పంపి శుభ్రం చేసుకున్నారు. తిరుపతి ప్లాట్‌ఫారం నుంచి నీరు వెలుపలకు వెళ్లే కాలువ సన్నగా ఉండడంతో పాటు పూడిక తొలగించక పోవడంతో నీరు వెళ్లకుండా నిలిచిపోయాయి. శుక్రవారం కూడా బస్టాండుకు వచ్చే బస్సులు ప్రయాణికులు నిలిచిన నీటితో ఇబ్బందులు పడ్డారు. - న్యూస్‌టుడే, పీలేరు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా భత్యం

గుర్రంకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ వివిధ వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం శుక్రవారం తీపి కబురు అందించింది. ప్రభుత్వ పాఠశాల్లో చదువుతూ కిలో మీటరుకు పైగా దూరం నుంచి పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు నెలకు రూ.600 రవాణా భత్యం చెల్లించడానికి సంబంధిత పత్రాలను సేకరించి వెంటనే ఆన్‌లైన్ చేయాల్సిందిగా జిల్లాలోని ఎంఈవోలకు ఆదేశాలందాయి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులైతే కిలో మీటరు, హైస్కూల్ విద్యార్థులకైతే మూడు కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న వారు రవాణా భత్యం పొందడానికి అర్హులు. ఏటా రూ.6,600లు అందించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు వివరాలపై కసరత్తు చేస్తున్నారు.

ఆలస్యంగా నడిచిన రైళ్లు

ములకలచెరువు, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి, గుంతకల్లుకు నడిచే ప్యాసింజర్ రైళ్లు శుక్రవారం ఆలస్యంగా నడిచాయి. దీంతో రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే రైలు ములకలచెరువుకు ఉదయం 2.24 గంటలకు రావాల్సి ఉండగా 6 గంటలకు వచ్చింది. 3 గంటలకు పైగా ఆలస్యంగా నడిచింది. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే ప్యాసింజర్ ములకలచెరువుకు ఉదయం 9.34 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 1.31 గంటలకు సుమారు 4 గంటలు ఆలస్యంగా వచ్చి చేరింది.

నంబర్లు మార్చి.. పోలీసులను ఏమార్చి!

- ఏడుగురు స్మగ్లర్ల అరెస్టు
- 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

అరెస్టు చేసిన ఎర్రచందనం స్మగ్లర్లు, స్వాధీనం చేసుకున్న దుంగలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేయడానికి స్మగ్లర్లు వేయని ఎత్తు, చేయని ప్రయోగం లేదు... తాజాగా నంబరు ప్లేట్లు అవసరాన్ని బట్టి మార్చుకుంటూ ఎర్ర దుంగలను రవాణా చేయడానికి ప్రయత్నించిన దొంగలను రక్షకులు పట్టుకుని సత్తా చాటారు. పట్టుబడిన వాహనానికి నాలుగు నంబరు ప్లేట్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇందులో ఏడుగురు స్మగ్లర్లను అరెస్టు చేసి 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎఫ్‌వో గురు ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు... తిరుపతి శేషాచలం అడవుల నుంచి తమిళనాడుకు ఎర్రచందనం దుంగల అక్రమ రవాణా జరుగుతోందని అందిన రహస్య సమాచారం మేరకు పీలేరు అటవీశాఖ పరిధిలోని పులిచెర్ల మండలం కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో నిఘా ఏర్పాటు చేశారు. చిత్తూరు వైపు వెళుతున్న ఒక కారు ఆపకుండా దూసుకెళ్లింది. సిబ్బందితో కారును వెంబడించగా కొమ్మిరెడ్డిగారిపల్లె బస్టాప్‌ను ఢీకొని ఆగిపోయింది. డ్రైవరు పారిపోగా ఏడుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని పరిశీలించి 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన స్మగ్లర్లు తమిళనాడు కడవకుచ్చి జిల్లా కళువరాయిమలై గ్రామానికి చెందిన మణి, ఏలుమలై, సెంథిల్, అన్బులిగన్, రామన్, అన్నాదొరై, కప్పుస్వామిని రిమాండుకు పంపామని డీఎఫ్‌వో తెలిపారు. ఎఫ్ఆర్వో చంద్రశేఖర్, సెక్షన్ అధికారి ప్రకాశ్‌కుమార్, ఎఫ్‌బీవోలు ప్రతాప్, రెడ్డిప్రసాద్, నందీశ్వరయ్య, ప్రొటక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్నాయ్... గుండె లదురుతున్నాయ్!

బి.కొత్తకోట గురుకులంలో పైకప్పు దుస్థితి

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో శిథిల గృహాలు అటు విద్యార్థులను, ఇటు వసతి గృహ అధికారులను బెంబేలెత్తిస్తున్నాయి. పలుచోట్ల భవనాల పైకప్పులు పెచ్చులూడి పడుతుండడంతో భయాందోళన వ్యక్తం అవుతోంది. బి.కొత్తకోట గురుకులం, వాల్మీకిపురం బీసీ బాలికల వసతి గృహాల్లోని గదుల్లో తలపై గండం పెట్టుకుని నిత్యం రాకపోకలు సాగించాల్సి వస్తోందని విద్యార్థినులు వాపోతున్నారు. పైకప్పు కూలేందుకు సిద్ధంగా ఉందని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, బి.కొత్తకోట

గంతలు తీయండి.. గుంతలు పూడ్చండి

- అక్రమ తవ్వకాలు... భారీ నిల్వలు
- చెరువుల్లో అడుగంటుతున్న భూగర్భ జలాలు

అమ్ముకునేందుకు పొలాల్లో నిల్వచేసిన ఇసుక

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: భూగర్భ జలాలను పెంపొందించే జల వనరులకు ముప్పు ముంచుకొస్తోంది... వాగులు, వంకలు బాగుంటేనే చెరువులకు నీరందేది. ఆ చెరువుల్లో నీరుంటేనే కల్పతరువులుగా ఆదుకుంటాయి. ఈసారి వర్షాభావం వెంటాడుతుండడంతో చుక్కనీరు లేక చెరువులు వెలవెలబోతున్నాయి. చెరువుల్లో పేరుకున్న ఇసుకతో భూగర్భ జలాలు ఎక్కువ కాలం నిల్వ ఉండే అవకాశం ఉంటుంది. అయితే అక్రమార్కులు యంత్రాలతో చొరబడి ఇసుకను తోడేసి దందా సాగిస్తున్నారు. ఎవరి అనుమతులు తీసుకోకుండా తమ వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వారికి వరంగా మారింది. ప్రభుత్వం ఉచితం చేయడంతో అక్రమార్కులకు ధన యోగంగా మారింది.

ఎక్కడెక్కడంటే... : మదనపల్లె మండలంలోని వేంపల్లె పంచాయతీ కేంద్రానికి వెళ్లే మార్గం రెడ్ల చెరువు దాదాపు 80 ఎకరాల వరకు విస్తరించింది. వర్షాలు కురవకపోవడంతో చెరువులో నీరు లేవు. దీంతో ఇసుక అక్రమ రవాణాకు అనుకూలంగా మారింది. రాత్రివేళల్లో యంత్రాలతో ఇసుకను తోడేసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. చెరువులోనే ఇసుకను గుట్టలుగా నిల్వ చేశారు. సమీపంలోని మామిడి తోటలు, పొలాల్లో అక్కడక్కడ నిల్వలు కనిపిస్తున్నాయి. ఇసుకను వినియోగదారుల అవసరాలను బట్టి ట్రాక్టర్ లోడ్ రూ.2 వేల నుంచి రూ.3,500కు విక్రయిస్తున్నారు. చెరువుల్లో తవ్వకాలకు జలవనరులశాఖ అనుమతి తప్పనిసరి. అనుమతి లేకుండానే ఇష్టారాజ్యంగా మట్టి, ఇసుక ఇష్టానుసారంగా తవ్వేసి గుంతలుగా మార్చేశారు. ఇసుక ఉంటేనే వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకి చుట్టు పక్కల బోరుబావులకు నీరు అందుతోంది. ఇలా ఇసుకను తోడేస్తే వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అందక ప్రజలకు తాగునీటితో పాటు, వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు దీనిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ తవ్వకాలను అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.

ఇసుక తవ్వకాలను అనుమతులు లేవు : రెడ్ల చెరువులో ఇసుక, మట్టి తవ్వకాలకు ఎవరూ అనుమతి తీసుకోలేదు. క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తాం. అక్రమ ఇసుక తవ్వకాలు, మట్టిని తరలించకుండా చర్యలు తీసుకుంటాం.

- రాజేంద్రప్రసాద్, ఏఈ, జలవనరులశాఖ, మదనపల్లె

ఇసుక, మట్టి తవ్వకాలతో చెరువులో ఏర్పడిన గుంతలు

జిల్లాభివృద్ధికి రూ.10 వేల కోట్లు ఇవ్వాలి

రాజంపేట, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాజంపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలు విస్తారంగా ఉన్నప్పటికీ వాటికి అనుసంధానంగా ఎలాంటి పరిశ్రమల్లేవన్నారు. ఖనిజ నిక్షేపాలను కూటమి ప్రభుత్వం ఒకే వ్యక్తికి తక్కువ ధరకే కట్టబెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతోందని ఆరోపించారు. ఉపాధి అవకాశాల్లేక యువత గల్ఫ్ దేశాలకు వెళుతున్నారని, వలసలను ఆపడానికి పరిశ్రమలను స్థాపించాలని డిమాండ్ చేశారు.

కల్వర్టు... మింగేట్టు

పీలేరు- తలపుల మార్గంలో గూడరేవుపల్లె వంక గురువారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షానికి నిండు కుండలా మారి పారుతోంది. దానిపై ఉన్న మట్టిదారి, కల్వర్టు ప్రమాదకరంగా మారాయి. 2019, 2021లో కురిసిన వర్షాలతో వరద ఉద్ధృతికి కల్వర్టు దెబ్బతిని ఆటోలు ప్రమాదానికి గురై ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. అయినా కల్వర్టుపై ఎలాంటి రక్షణ దిమ్మెలు లేకుండా వదిలేశారు. గురువారం కురిసిన వర్షాలకు దారిపై మట్టి కొట్టుకొనిపోయింది. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని వాహన చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

Wanted Teacher
Physical Science Teacher to teach up to 10th Class and IIT up to 9th.
Qualification : M.Sc. or B.Sc., B.Ed.
Exp. : Minimum 3 Years
Salary : Negotiable
Candidates may send their resumes to 9441011084 whatsapp.
Ushakiran High School
Vempalli, YSR Kadapa Dist.

(c) eenadu

నేడు విరూపాక్షమ్మ జాతర

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బోడిరెడ్డిగారి పల్లెలో వెలసిన విరూపాక్షమ్మ జాతర శని, ఆదివారాల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఏటా ఆషాడ మాసంలో జరిగే ఈ జాతరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగనుంది. శనివారం అమ్మవారికి పట్టువస్త్రాలు మంత్రి దంపతులు అందిస్తున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరగనున్నాయి. రాత్రి పది గంటలకు గ్రామ పొలిమేర నుంచి సామూహికంగా అమ్మవారికి బోనాలు సంప్రదాయబద్ధంగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. వర్షాలు బాగా కురవాలని పాలేటమ్మకు బోనాలు సమర్పించనున్నారు. భారీగా అన్నదానం చేయనున్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ఎరువుల దుకాణాలపై నిఘా

ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీ

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం మదనపల్లెలో ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కల్యాణదుర్గం ఏడీఏ ఎల్లప్ప, తిరుపతి విజిలెన్స్ విభాగం సీఐ చంద్రశేఖర్ పట్టణంలోని ఎరువులు, విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. పట్టణంలోని కిసాన్ అగ్రిమార్ట్‌లో అనుమతులు లేని రూ.1.14 లక్షలు విలువైన క్రిమి సంహారక మందులను ప్రత్యేక బృందం జప్తు చేసింది. అనంతరం వారు మాట్లాడుతూ... భూసార ఆధారిత పత్రాల ప్రకారం నిర్ణయించిన ధరకు ఎరువులు రైతుకు విక్రయించాలని సూచించారు. ఆధార్‌కార్డు కలిగిన రైతులకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, అలాగే బిల్లులో అన్ని వివరాలు పొందుపర్చాలన్నారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సులేని దుకాణాల్లో ఎరువులు, క్రిమి సంహారక మందులు అమ్మితే చట్టప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో జేడీఏ కార్యాలయం ఏవో పవన్‌కుమార్, మదనపల్లె మండలం వ్యవసాయాధికారి నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లెలో ఎరువులు, మందుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీ బృందం

వీరభద్రుడికి కిలో వెండి వితరణ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి కర్ణాటక రాష్ట్రంలోని కలబురిగికి చెందిన దాతలు గురుమూర్తయ్య చాంతాచారిమట్ కుటుంబ సభ్యులు కిలో వెండి కానుకగా ఆలయ అధికారులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు దాతలకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి, అర్చకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

ఆశలన్నీ వెలిగల్లు పైనే!

వెలిగల్లు కాలువ కింద సాగులో వేరుసెనగ సాగు

- న్యూస్‌టుడే, గాలివీడు

తీవ్ర వర్షాభావంతో ఆయకట్టు రైతుల ఆందోళన

ప్రాజెక్టు నుంచి కుడి కాలువకు నీరివ్వాలని వేడుకోలు

గాలివీడు మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో అయిదు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ.. దాహం తీరుస్తున్నారు. సాగునీటి వనరులైన చెరువుల్లో నీరు ఇంకిపోయింది. పంపుసెట్లు సక్రమంగా పని చేయకపోవడంతో సాగుచేసిన పంటలకు నీటి తడులు అందించలేని పరిస్థితి ఏర్పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సమస్య పరిష్కరించేందుకు వెలిగల్లు జలాశయం నీరు కాలువకు విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

★ జలాశయం కుడి కాలువ లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలం వరకు విస్తరించి ఉంది. నీటిని విడుదల చేస్తే మండలంలోని గుండ్లచెరువు, గురుగుపల్లె, పందికుంట, కొర్లకుంట గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు సమృద్ధిగా వృద్ధి చెంది నీటి సమస్య తీరుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. పందికుంట గ్రామం వరకు కాలువ నీరు ప్రవహిస్తే దిగువ ప్రాంతాల్లోని చెరువులు, కుంటల్లో నీరు చేరుతుంది. భూగర్భ జలాలు పెరిగి తాగు, సాగు నీటి సమస్య పరిష్కారం లభిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

★ వెలిగల్లు జలాశయం గరిష్ఠ నీటి సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.73 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. రాయచోటి, గాలివీడు పట్టణాల్లోని మంచినీటి పథకాలకు 15 క్యూసెక్కుల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. కుడి కాలువకు మూడు వారాలు నీటిని విడుదల చేస్తే కొన్ని ప్రాంతాలకైనా నీటి సమస్య తీరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కాలువలో పూడిక తీత పనులు చేపట్టి నీటిని విడుదల చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రభుత్వం చొరవ చూపాలి

వ్యవసాయ పంపుసెట్టును నమ్ముకుని పంటలు సాగు చేస్తున్నాం. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. బోర్లల్లో సక్రమంగా నీరు రావడం లేదు. పంటలకు నీటి తడుల సమస్య ఎదురైంది. పాలకులు, అధికారులకు సమస్యను విన్నవించుకున్నాం. కుడి కాలువకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలి.

- మోపూరి రమణయ్య, రైతు, గుండ్లచెరువు

నీరిచ్చి ఆదుకోండి

కుడి కాలువకు నీటిని విడుదల చేస్తే చెరువులు, కుంటలకు నీరొచ్చి చేరుతుంది. వ్యవసాయ పంపుసెట్ల కింద పంటలు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చు. చెరువుల్లో నీరు ఇంకిపోయింది. బోర్లల్లో నీరు రావడం లేదు. వెలిగల్లు నీటిని కాలువకు విడుదల చేయాలి. 4 ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయి.

- మిట్టపల్లె మహేశ్వరరెడ్డి, రైతు, పందికుంట

ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది

కుడి కాలువలో పూడిక, జమ్ము, పిచ్చిమొక్కలు పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయి. వాటిని తొలగిస్తున్నాం. పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అనుమతి రాగానే నీటిని విడుదల చేస్తాం.

- శిరీష్‌కుమార్, డీఈఈ, వెలిగల్లు జలాశయం

ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై ఆరా

ములకలచెరువు, న్యూస్‌టుడే: ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలందించి వారితో స్నేహపూర్వకంగా మెలగాలని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ సూచించారు. తంబళ్లపల్లె సీహెచ్‌సీని శుక్రవారం సబ్‌కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు, నిర్వహణ, సిబ్బంది కొరత, ఓపీ వివరాలను మెడికల్ ఆఫీసర్ తేజస్వినిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఎక్స్‌రే విభాగం, ఆపరేషన్ థియేటర్, కాన్పుల వార్డు, మందుల పంపిణీ విభాగాలను పరిశీలించారు. అనంతరం సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి కార్యాలయంలో చెత్తసేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని ఎంపీడీవో థామస్‌కు సూచించారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి అమరనాథ్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సిబ్బంది ఉన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డీఎల్‌డీవో అమర్‌నాథ్‌రెడ్డి సూచించారు. తంబళ్లపల్లె మండలంలో డీఎల్‌డీవో శుక్రవారం అధికారులతో కలిసి పలు పాఠశాలలను సందర్శించారు. అంగళ్లు చేనేత నగర్‌లోని బీసీ వసతిగృహం, తంబళ్లపల్లె కేజీబీవీ, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, వసతిగృహాన్ని తనిఖీ చేశారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్యం, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం తిన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

వంద శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

రాయచోటి, న్యూస్‌టుడే: వంద శాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ అన్నారు. తన ఛాంబర్‌లో శుక్రవారం సాయంత్రం అక్షర ఆంధ్ర, ఉల్లాస్ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరక్షరాస్యులకు వయోజన విద్యను అందించాలన్నారు. నిరక్షరాస్యులు వారి కనీస అవసరాలు సొంతంగా చేసుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. 2029 నాటికి వంద శాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అందరూ పని చేయాలన్నారు. సమాజంలోని వివిధ వృత్తుల్లో ఉన్న 15 ఏళ్లు పైబడిన వయోజనులను దృష్టిలో ఉంచుకుని వయోజన విద్య కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. 2024-25లో 13,767 మంది వయోజన విద్యను అభ్యసించగా 91 శాతం మంది పరీక్షలు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 85,605 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే లక్ష్యంతో కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. గ్రామాల్లో విద్యను అభ్యసించబోయే వారిని గుర్తించడానికి గ్రామ సహాయకులను ఎంపిక చేయాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణను ఆదేశించారు. ఎంపిక చేసిన గ్రామ సహాయకులకు తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో పని చేస్తున్న ఆయాలు, వంట మనుషులను విద్యార్థులుగా పంపాలని డీఈవో సుబ్రహ్మణ్యంకు సూచించారు. శిక్షణకు అవసరమైన కమ్యూనిటీ హాల్స్‌ను అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్, పక్కన జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రోగులకు మెరుగైన వైద్య సేవలందించండి

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు. మదనపల్లె మండలం సీటీఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో దస్త్రాలను పరిశీలించారు. పీఎంజేఏవైపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యసేవలందించడంతో పాటు వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలన్నారు. పీహెచ్‌సీల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని కోరారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. మందులు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు రూన్సీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మందుల విభాగాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య

ఎర్రచందనం దుంగల స్వాధీనం

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని సానిపాయి అటవీ పరిధిలోని వీరబల్లి బీట్‌లో అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్‌ను అరెస్టు చేసినట్లు తిరుపతి టాస్క్‌ఫోర్స్ సీఐ సురేష్‌కుమార్, అటవీ అధికారులు తెలిపారు. డీఎస్పీ బాలిరెడ్డి, ఆర్ఎస్సై నరేష్ టీం సభ్యులు స్థానిక అటవీ అధికారి ఎఫ్‌బీవో అనిల్‌కుమార్‌తో కలిసి వీరబల్లి అటవీ పరిధిలో శుక్రవారం కూంబింగ్ నిర్వహించారు. అయ్యలవారిపల్లి వద్ద ఒక వ్యక్తి ద్విచక్ర వాహనం ఆపి అనుమానాస్పదంగా కనిపించడంతో వెంబడించగా పారిపోయేందుకు యత్నించారు. కొద్ది దూరం వెళ్లాక అతన్ని పట్టుకుని విచారించగా దాచి ఉంచిన ఎర్రచందనం దుంగలను చూపడంతో స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితుడిది తిరుపతి జిల్లా వాసిగా గుర్తించామన్నారు.

అదుపు తప్పిన లారీ.. డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

కమాల్ సాహెబ్ ఫక్రుద్దీన్ (పాత చిత్రాలు)

ముద్దనూరు, న్యూస్‌టుడే: తాడిపత్రి-కడప ప్రధాన రహదారిలో శుక్రవారం ఉదయం లారీ అదుపుతప్పి కిందపడటంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన లారీ డ్రైవర్ కమాల్ సాహెబ్ (64), క్లీనర్ ఫక్రుద్దీన్ (45) దుర్మరణం చెందారు. ఎస్సై మైనుద్దీన్ వివరాల మేరకు.. బళ్లారి నుంచి చెన్నైకు పైపుల లోడుతో వెళుతున్న సమయంలో ముద్దనూరు మండలంలోని గంగాదేవిపల్లె గ్రామ సమీపంలోకి రాగానే లారీ అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్ మృతిచెందారు. వీరి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించిన పోలీసులు చిరునామా గుర్తించి సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. లారీ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించండి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పీలేరులో వారు మాట్లాడారు. సీపీఐ జిల్లా మహాసభలు ఆగస్టు 10 నుంచి 12 వరకు మదనపల్లెలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నరసింహులు, వీవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

సమస్యల పరిష్కారానికే చలో విజయవాడ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : విద్యుత్తు శాఖలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం కడప ప్రెస్‌క్లబ్‌లో చలో విజయవాడకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పోస్టుల ఖాళీగా ఉన్నాయని, వాటన్నింటినీ కాంట్రాక్టు ఉద్యోగులతో భర్తీ చేయాలని డిమాండు చేశారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండు చేశారు. విశ్రాంత పొందిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విద్యుత్తు ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న విద్యుత్తు ఏపీ విద్యుత్తు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగారెడ్డి, నాయకులు

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు..

వెంకట రమణ నాయుడు (పాత చిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మదనపల్లె పట్టణంలో గురువారం రాత్రి జరిగింది. పట్టణంలోని కనకదాస్ నగర్‌కు చెందిన వెంకటరమణ నాయుడు (50) మదనపల్లె టమాట మార్కెట్‌లో కూలీగా పనిచేస్తాడు. ఇతను రాత్రి పని ముగించుకుని ఇంటికి నడుచుకుని వెళ్తుండగా బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో వెంకట రమణ నాయుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలుసుకున్న రెండో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం మదనపల్లె ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, ఆ సమయంలో వెళ్లిన వాహనాలను పరిశీలిస్తున్నట్లు ఎస్సై రహీముల్లా తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ మరొకరు..



వెంకటరమణారెడ్డి (పాత చిత్రం)

మదనపల్లె నేరవార్తలు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. బి.కొత్తకోట మండలం దిగువ శీతోళ్లపల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి (52) గత నెల 27న ములకలచెరువు టమాటా మార్కెట్‌కు కాయలు తీసుకెళ్లాడు. రాత్రి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన్ను రెండు రోజుల క్రితం తిరిగి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ములకలచెరువు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

పాత పింఛన్ అమలుకు ఉపాధ్యాయుల డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : వివిధ కారణాలతో ఆలస్యంగా నియామకాలు పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆ ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం జిల్లా కన్వీనర్ తిరుపాల్ మాట్లాడుతూ సీపీఎస్ అమలు తేదీ కంటే ముందే నోటిఫికేషన్ వెలువడిన నోటిపై చేసిన ఖాళీలకు ఎంపికైన తాము కొన్ని కారణాల నేపథ్యంలో ఆలస్యంగా విధుల్లో చేరామన్నారు. ఈ నేపథ్యంలో తమకు పాత పింఛను విధానాన్ని అమలు చేసి న్యాయం చేయాలని కోరారు. దేశంలోని 16 రాష్ట్రాలతోపాటు రైల్వే, తపాలా, సెంట్రల్ బెటాలియన్ పోలీసు తదితర శాఖలకు పాత పింఛను విధానం అమలు చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 57 మెమో ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి ఆందోళనకు పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్‌భాస్కర్, సుధాకర్, ప్రవీణ్‌కిరణ్, వీరప్రతాప్, నాగేశ్వర్‌రెడ్డి, సునీత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పెద్దతిప్పసముద్రం మండలంలోని తుమ్మరకుంట, టి.సదుం గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే బృందం సభ్యులు పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మురుగునీటి కాలువలు, చెత్తసేకరణపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని వసతులపై ఆరా తీశారు. కార్యక్రమంలో సభ్యులు రాజేష్, హేమంత్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో మోహన్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, ప్రమీల పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్ సుందరీకరణ పనుల పరిశీలన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో కొనసాగుతున్న సుందరీకరణ పనులను శుక్రవారం మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పరిశీలించారు. పీకేఎం అర్బన్ డెవలప్‌మెంట్‌తో పాటు టౌన్‌షిప్ కమిటీ నిధులతో కొండపై ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ నిర్ణయించారు. పర్యాటకశాఖ అతిథిగృహం, జిడ్డు కృష్ణమూర్తి కూడళ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. పనులను పరిశీలించిన సబ్ కలెక్టర్ అధికారులకు వివిధ సూచనలు చేశారు.

13 ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

వీరబల్లి, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లను తహసీల్దారు ఖాజాబీ స్వాధీనం చేసుకున్నారు. మండల పరిధిలోని రాగిమానుదిన్నెపల్లె పరిసర పంట పొలాల వారు ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.300 చొప్పున తీసుకుని వారే స్వయంగా తరలిస్తున్నట్లు సమీప గ్రామస్థులు రెవెన్యూ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తహసీల్దారు ఖాజాబీ సిబ్బందితో వెళ్లి దాడులు చేశారు. వీరబల్లి సమీప మాండవ్య నదిలో నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు.

పర్యవేక్షణ లేక దారి తప్పిన యువత

- రెండు వేర్వేరు కేసుల్లో 11 మంది విక్రేతల అరెస్ట్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన రెండు వేర్వేరు దాడుల్లో 11 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు కిలోల గంజాయి, ఆరు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, పది సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అరెస్టైన వారిని శుక్రవారం కడప చిన్నచౌకులోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మీడియా ఎదుట హాజరుపరిచి.. అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి వివరాల వెల్లడించారు. సీకేదిన్నె మండలంలోని చెరువు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది దాడులు చేసి రెండు కిలోల గంజాయిని స్వాధీనపరుచుకున్నారన్నారు. గంజాయి సరఫరాదారులైన సీకేదిన్నెకు చెందిన కవ్వాజి పవన్‌కుమార్, మద్దెల వెంకటరమణ, విక్రేతలు ఖాజీపేట మండలం కొమ్మలూరు గ్రామానికి చెందిన రాజోలు చంద్రశేఖర్‌రెడ్డి, కడప అక్కాయపల్లె వాసి షేక్ ఇంతియాజ్, సీకేదిన్నె మండలం కృష్ణాపురం వాసి వెంకటసాయి, చప్పిడి దేవేంద్రలను అరెస్టు చేశామన్నారు. అలాగే మరో కేసులో ఇందిరానగర్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్న సీకేదిన్నెకు చెందిన బాబీ, కడపకు చెందిన అజీజ్, అక్కాయపల్లెకు చెందిన దేరంగుల పవన్‌కల్యాణ్, కడపకు చెందిన ఒర్సు నరసింహ, గౌస్‌మొహిద్దీన్‌లను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి మొత్తం నాలుగు కిలోల గంజాయి స్వాధీనపరుచుకున్నామన్నారు.

తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడంతో..

అరెస్టైన వారిలో చాలా మందికి తల్లిదండ్రులు లేకపోవడం.. తండ్రి చనిపోయి తల్లి కువైట్‌కు వెళ్లారు. వారిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ లేదు. ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నామని అదనపు కమిషనర్ వివరించారు. గంజాయి విక్రేతలు సరఫరాదారు నుంచి కిలో రూ.50 వేలు చొప్పున కొనుగోలు చేసి విద్యార్థులకు, ఇతరులకు వంద గ్రాముల ప్యాకెట్ రూ.5 వేలు చొప్పున విక్రయిస్తున్నారని చెప్పారు. అరెస్టైన వారందరూ 25 ఏళ్లలోపు వారు కావడం విశేషం. వీరందరూ డిగ్రీ మధ్యలో మానేశారు. వీరందరికీ కౌన్సెలింగ్ ఇచ్చామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కడప ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్, అధికారులు వినోద్‌కుమార్, కృష్ణకుమార్, విశ్వనాథ్‌రెడ్డి, మహేంద్ర, నరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కడప ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్, అధికారులు వినోద్‌కుమార్, కృష్ణకుమార్, విశ్వనాథ్‌రెడ్డి, సిబ్బంది

కడప ఉక్కు సాధనకు దిల్లీలో ధర్నా

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలంటూ శుక్రవారం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కారదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా విభజన హామీలో స్పష్టంగా చట్టబద్ధంగా రాసుకున్న కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అర్థమవుతోందని మండిపడ్డారు. ఉక్కు పరిశ్రమను ఎన్నికల మానిఫెస్టోలో చేర్చడం తర్వాత శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారే తప్ప పనులు ముందుకుసాగడంలేదన్నారు. కడప ఉక్కు సాధనకు జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నినాదాలు చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

EENADU e Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

3వ జన్మదిన శుభాకాంక్షలు

చి॥ ధన్విక్

మా ముద్దుల కుమారుడు చి॥ ధన్విక్‌కి 3వ జన్మదిన శుభాకాంక్షలు.

అమ్మ : గ్రీష్మ
నాన్న : S.సుధీర్ కుమార్
నాన్నమ్మ : S.నాగరత్నమ్మ
అబ్బ : S.వెంకటసుబ్బయ్య
ప్రతిమ జ్యువెలర్స్, BKM వీధి, కడప.

CHANGE OF NAME

I, Shaik Noorjahan Begum (Old Name), W/o, S.Jafarvalli R/o D.No: 4-6-235, New Colony, Yerraguntla-516309, Kadapa, Andhra Pradhesh. I Changed my name to Shaik Noorjahan. Henceforth, I will be known as Shaik Noorjahan.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీ ప్యాక్టరీలపై ఫైనాన్స్/ టేకోవర్ చెంబనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9491314477.

MARRIAGE SERVICES

శ్రీ పరిణయ మ్యాట్రిమోనీలో పెళ్ళి సంబంధాల రిజిస్ట్రేషన్ అమ్మాయిలకు ఫ్రీ. అబ్బాయిలకు 50% రాయితీ. జులై 31 వరకు మాత్రమే. మా వద్ద న్యూమరాలజీ, పామిస్ట్రీ జ్యోతిష్యం, వాస్తుసేవలు కలవు, తిరుపతి ✆ 94918 40669.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

TO LET

సాయిరెసిడెన్సీ ఫ్లాట్ నెం. 107, 2 BHK డామినోస్ పిజ్జా వెనుక, నాగార్జున ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రక్కన, RTC బస్టాండ్ ఎదురుగా, కడప. ✆ 94400 46190, 93984 39598.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి వీటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మదనపల్లె
• మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

విద్యాహక్కు చట్టం అమలుకు డిమాండ్

డీఈవో నిర్మలాదేవికి వినతిపత్రం అందజేస్తున్న బహుజన యువసేన నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సబ్‌కలెక్టరేట్‌లో డీఈవో నిర్మలాదేవికి అర్జీ సమర్పించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న విద్యాహక్కు చట్టం ద్వారా 2024-25 విద్యాసంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల్లో చేరిన పిల్లలకు నిధులు మంజూరు చేయకపోవడంతో కొన్ని పాఠశాలల్లో పిల్లల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు శశికుమార్, జిలానిబాషా, శ్రీనివాసులు, బాలకృష్ణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు

కార్మికులతో మాట్లాడుతున్న కమిషనరు జీవీ పల్లవి

బి.కొత్తకోట: ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి కార్మికులను కోరారు. ఏపీ పురపాలక ఉద్యోగులు, కార్మిక సంఘాల పిలుపు మేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. పట్టణంలో 41 మంది కార్మికులు విధులకు హాజరుకాకపోవడంతో చెత్త తొలగింపు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. తాగునీటి సరఫరాకు అంతరాయం కల్గింది. సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని కమిషనరు కోరారు.

గంగమ్మ తల్లికి పూజలు

ప్రత్యేక అలంకరణలో గంగమ్మ

వాల్మీకిపురం: పట్టణంలో నూతనంగా వెలసిన లాభాల గంగమ్మ ఆలయంలో శుక్రవారం మండల పూజ ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. 108 కుండల్లో గంగా జలాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మదనపల్లె-బెంగళూరు రహదారి సర్వే

స్పందనకు వందనం

మదనపల్లె గ్రామీణ: మదనపల్లె - బెంగళూరు రహదారిలోని పాలడెయిరీ వంక వద్ద రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే చేశారు. మండలంలో రహదారులు, వంకలు ఆక్రమించుకుంటున్నారనే ఆరోపణలపై ఈ నెల 5న ఈనాడులో 'ఖాళీ జాగా.. వేసేయ్‌పాగా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో తహసీల్దారు కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో మదనపల్లె నుంచి తిరుపతి మార్గంలో సర్వే చేసి ఆక్రమణదారులు స్వచ్ఛందంగా రేకుల షెడ్లను తొలగించాలని గడువు ఇచ్చారు. తహసీల్దారు ఆదేశాలతో మండల రెవెన్యూ, సర్వే అధికారులు బాలసుబ్రహ్మణ్యం, సుబ్రహ్మణ్యంలు శుక్రవారం బెంగళూరు రహదారిలోని వంక సమీపంలో సర్వే చేపట్టారు.

సైబర్ వలలో చిక్కితే చిత్తే..!

- ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్‌ఐ లోకేశ్

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: అత్యాశకు పోయి సైబర్ దొంగల వలకు చిక్కితే జీవితం నాశనమవుతుందని ఎస్‌ఐ లోకేశ్ అన్నారు. పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. ఉద్యోగాలిప్పిస్తామని, లక్కీడిప్ తగిలిందని, బ్యాంకు ఖాతాకు నగదు జమ చేస్తామని.. మీ సెల్‌ఫోన్‌కు వచ్చే ఓటీపీ చెప్పమని దుండగులు ఆశ చూపిస్తారని, వీటిని నమ్మితే నష్టపోతామని స్పష్టం చేశారు. ఉద్యోగులు, విద్యావంతులు, విద్యార్థులే ఎక్కువగా సైబర్ నేరాల బాధితులవుతున్నారని చెప్పారు. ఈ తరహా నేరాలన్నీ ఇతర దేశాల కేంద్రంగా జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు రుణ యాప్‌ల వలలో చిక్కుతున్నారని, అప్రమత్తంగా ఉండి ఇతరులకు అవగాహన కల్పించాలని కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి వెంకటరమణయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు వారి అనుభవాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

సదస్సుకు హాజరైన విద్యార్థులు

జాగ్రత్తగా ఉంటాం

మాకు చదువులు చెప్పిన గురువు ఒకరు సైబర్ వలలో చిక్కి వేధింపులకు గురయ్యారు. వేధింపులు తట్టుకోలేక ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. తన సెల్‌ఫోన్ హ్యాక్ అయి డబ్బులు నష్టపోయి ఇలా జరిగిందని తెలిసింది. చదువుకున్న వారు ఇతరులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిద్దాం. - తానియా సుల్తానా

రూ.1.30 లక్షలు నష్టపోయాను

ఆన్‌లైన్‌లో నగదు చెల్లించి వస్తువులు కొనుగోలు చేశాను. ఈ వ్యవహారంలో రూ.1.30 లక్షలు చెల్లించాను. తీరా మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాను. ఈ తరహా మోసాలపై అప్రమత్తంగా ఉంటాను. - మనోజ్

దుండగులకు ఓటీపీలు చెప్పొద్దు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులను అప్రమత్తం చేయడానికి ఈ తరహా అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషం. సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలియచేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పొద్దు. - మధుప్రియ

పర్యావరణ పరిరక్షణకు కృషి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీదేవి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ప్లాస్టిక్‌ను వదిలేద్దాం.. స్వచ్ఛాంధ్రాని సాకారం చేద్దామని మదనపల్లె బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలు, మానవ ఆరోగ్యంపై చూపే ప్రభావంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. రిసోర్స్ పర్సన్ డి.శ్రీనివాసులు, అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మలిగి రాఘవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతో ఉద్యోగ అవకాశాలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఉద్యోగ అవకాశాలు పొందాలంటే విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాలు పెంచుకోవాలని బెంగళూరుకు చెందిన హెచ్‌పీఈ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ జగదీష్ అన్నారు. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కెరీర్ ప్రిపరేషన్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, కళాశాల డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ వీవీఎన్ భాస్కర్, ప్లేస్‌మెంట్ అధికారి కేదార్ గౌరవ్ పాల్గొన్నారు.

శాంతియుత పాదయాత్రకు మద్దతు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : దేశం కోసం జరిగిన యుద్ధంలో అమరులైన బీసీ యాదవుల పేరును మిలటరీ బెటాలియన్‌కు పెట్టాలని డిమాండ్ చేస్తూ కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేస్తున్న శాంతియుత పాదయాత్రకు మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్ర ఈ నెల 21న మదనపల్లె పట్టణంలోని అమ్మచెరువు మిట్టకు చేరుకుంటుందన్నారు.

విద్యార్థులకు వసతులు కల్పించండి

వాల్మీకిపురంలో పెచ్చులూడిన పైకప్పును పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల వ్యాప్తంగా ఉన్న గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వసతిగృహాలు, ఆదర్శపాఠశాలలను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న వసతులపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతుల కల్పనకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె క్లస్టర్ బృందం

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

గుట్టపాళెంలో ప్రభుత్వ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న జయచంద్రారెడ్డి

బి.కొత్తకోట, ములకలచెరువు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని తెదేపా తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బి.కొత్తకోట మండలం గుట్టపాళెం, నల్లగుట్టపల్లె, తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సమాఖ్య దస్త్రాల తనిఖీ

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండల సమాఖ్యకు సంబంధించిన దస్త్రాలను శుక్రవారం ఆడిటింగ్ అధికారులు రాజశేఖర్, విజయ్‌కాంత్, గిరికుమార్‌లు తనిఖీ చేశారు. మదనపల్లె వెలుగు కార్యాలయంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలోని 76 గ్రామ సమఖ్య, మండల సమాఖ్యలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల దస్త్రాలను పరిశీలించారు. సంఘాల పొదుపు, రుణాలు, అప్పులు, వడ్డీ చెల్లింపులు, నూతన రుణాలకు సంబంధించిన తీర్మానాల దస్త్రాలు తదితర లెక్కలపై ఆరా తీశారు. పోతబోలు వీవో శ్వేతకుమారిపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో విచారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా బయోమెట్రిక్ తీసుకోకుండా రూ.75 లక్షల సీఐఎఫ్ నిధులను మహిళా సమాఖ్యకు విడుదల చేశారని, దీనిపై ఏపీఎం సుబ్రహ్మణ్యం నిర్లక్ష్యం వహించారనే ఆరోపణపై అతన్ని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో అధికారులు ఆడిట్ చేపట్టారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MADANAPALLE
O.S.No. 550/2020

Plaintiff :- The Bank of Baroda represented by its Senior Branch Manager, Madanapalle Branch, Madanapalle.

- Versus -

Defendants :- Buchigala Venkata Swamy and another

NOTICE TO DEFENDANT Nos. 1 AND 2

D-1 : Buchigala Venkata Swamy, S/o B.Ramanaiah, aged about 50 years,
D-2 : B.Ramanaiah, S/o B. Venkataramanaiah, aged about 59 years,
The Defendants 1 and 2 are residing at D.No.2-250-70-5-3, Bandameedakammapalle Village, Madanapalle Town, Chittoor District.

Sirs,
Please take notice that the Plaintiff-Bank has filed the above suit seeking to recovery of the suit amount against the defendants 1 and 2. The above suit is posted to **30-07-2025** for your appearance at 10.30 A.M. Hence you can appear either personally or through your counsel and file your objections if any, before the court failing which the matter will be decided ex-parte against you.

// By order of the Court //
S.Rajendra, B.A., LL.B.,
Advocate for Plaintiffs, Madanapalle.

మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా ఎంపికైన జంగాల శివరామ్‌ను అభినందిస్తున్న శ్రీరామ్‌చినబాబు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : మదనపల్లె మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన జంగాల శివరామ్‌ను తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు అభినందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి శాలువ కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్‌ఖాన్, అడప సురేంద్ర, జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తా..

● అందరి సహకారంతో మార్కెట్‌యార్డును అభివృద్ధి చేస్తానని ఛైర్మన్ జంగాల శివరామ్ అన్నారు. కమ్మవీధిలోని జనసేనపార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి ఆధ్వర్యంలో జంగాల శివరామ్‌ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, కూటమి నాయకుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో చీకలబైలు సర్పంచి ప్రభాకర్, హజ్‌కమిటీ రాష్ట్ర డైరెక్టర్ పఠాన్ ఖాదర్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

రామసముద్రం, న్యూస్‌టుడే: దోమల నివారణతో వ్యాధులను దూరం చేయవచ్చని వైద్యాధికారి జాహ్నవి, చరిత అన్నారు. చెంబకూరు ఉన్నతపాఠశాలలో డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమేష్‌బాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని రెండో డిపోకు చెందిన సిబ్బందిని డీఎం బి.అమరనాథ్ ఆదేశించారు. వివిధ అంశాల్లో జూన్ నెలలో ప్రతిభ చాటిన ఉద్యోగులకు డిపో ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డులను అందజేసి ప్రశంసించారు. ఇందులో భాగంగా డిపోకు చెందిన పీఏ ఖాన్ ప్రథమ స్థానంలో, రెండో స్థానంలో సీఎం ముస్తఫా, మూడో స్థానంలో ఎన్.రెడ్డెప్ప, ఆదాయ సాధనలో మలి విడతలో పీఏ ఖాన్, వి.పీరయ్య (కండక్టర్), వై.ఎస్.వాసులు (డ్రైవరు) నగదు బహుమతిని అందుకున్నారు. ఎంఎఫ్ ఝాన్సీ లక్ష్మి, ఏడీసీ వెంగన్న, యూనియన్ నాయకులు సీఏబాబు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికీ తెలియజేయడం ఏమనగా, మా క్లయింట్ పి.భాస్కర్‌రెడ్డి, తండ్రి పేరు పి.అగస్త్యరెడ్డి, దాసనంపల్లి, పెద్ద పంజాణి మండలం వాస్తవ్యుడు అయిన ఈ వ్యక్తి ఇదివరలో టి.రెడ్డెప్ప, తండ్రి పేరు టి.నరసింహులు, 16-226/13, జయశ్రీ కాలనీ, బి.కొత్తకోట స్థిర నివాసి అయిన వ్యక్తిపైన మా క్లయింట్‌కి ఇవ్వవలసిన బాకీ నిమిత్తం మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పుంగనూరు వారి కోర్టు యందు O.S.No 64/2023 అను దావా వేసియున్నారు. సదరు దావాలో I.A.No: 30/2023 ఒక అప్లికేషను/ పిటీషను వేసి ఇదివరలో తలారి నరసింహులు వారి నుంచి దాన దస్తావేజ్ Dt: 24/01/2018న డాక్యుమెంటు నెంబరు 202/2018 ద్వారా సంక్రమించిన క్రింద పేర్కొన్న షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు యందు, పైన పేర్కొన్న దావాలో అటాచ్‌మెంట్ చేసియున్నారు.

కావున సదరు షెడ్యూలు ఆస్తిని ఎవ్వరయినా కొన్ననూ, అమ్మిననూ, తనఖా పెట్టిననూ మరియు ఏవిధమైన ఆస్తి సంబంధిత లావాదేవీలను జరిపిననూ మా క్లయింట్ తీసుకోబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుదురని ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది / జారీ చేయడమైనది.

షెడ్యూలు

Landed Property Situated within the registration District of Annamayya and Sub-registration District of B.Kothakota Situated at S.No. 704, Jayasri Colony, Ward No.16 and Door No. 16-410 R.C.C. Building.
Boundaries : East: Land of Talari Narasimhulu,
South: House of Chinnakka, Door No. 16-390,
West: House of T. Ramakrishna, Door No.6- 411,
North: 12 feet width road.
In between 389.5 Sq.F, R.C.C. Building.

BHASKARA. DEGA, M.C.J., LL.B.,
ADVOCATE, Madanapalli.

పింఛను ఇప్పించండి సారూ...

భార్య జ్యోతితో వంశీకుమార్

ప్రమాదవశాత్తు కుడికాలు మోకాలు వరకు దెబ్బతిన్నందున ఏపనీ చేయలేని పీలేరు మోడల్ కాలనీలో నివాసం ఉన్న వంశీకుమార్ ప్రభుత్వం ఇచ్చే దివ్యాంగుల పింఛను పొందలేకున్నారు. వంశీకుమార్ ఉపాధి కోసం భార్య జ్యోతితో కలిసి తమిళనాడుకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు కుడికాలు మోకాలు వరకు దెబ్బతింది. వైద్యం చేసిన తర్వాత కాలు లేనందున ఇక ఏ పనులకు వెళ్లలేక పీలేరు ఆదర్శ కాలనీలో భార్య జ్యోతితో కలిసి నివాసం ఉన్నారు. భార్య జ్యోతి కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా దివ్యాంగుల పింఛను మంజూరు చేస్తే కుటుంబానికి కొంత ఆసరాగా ఉంటుందని కోరుతున్నారు వంశీకుమార్. రోజూ పీలేరు పంచాయతీ కోటపల్లె మార్గంలోని సచివాలయానికి తిరుగుతున్నా కొత్త పింఛన్ల నమోదుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని వచ్చిన తర్వాత నమోదు చేస్తామని తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై సచివాలయ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... కొత్త పింఛను నమోదుకు అనుమతిచ్చిన తర్వాత నమోదు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, పీలేరు

వేర్వేరు ప్రమాదాల్లో 8 మందికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లె మండలం సీటీఎం పంచాయతీ వంకవడ్డిపల్లెకు చెందిన ఈశ్వరయ్య ఇతని భార్య సుందరమ్మ గురువారం రాత్రి మదనపల్లె నుంచి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కొత్తవారిపల్లె సమీపంలో ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొంది. గాయపడిన దంపతులను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ● పీలేరుకు చెందిన తరుణ్, అష్రఫ్, నికిల్, బాలాజీ, ప్రేమ్‌కుమార్‌లు గురువారం రాత్రి సొంత పనిపై మదనపల్లెకు వచ్చారు. తిరిగి కారులో పీలేరుకు వెళ్తుండగా కొత్తవారిపల్లె సమీపంలోని బైపాస్‌రోడ్డులో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. గాయపడిన వారిని మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ● బి.కొత్తకోటకు చెందిన హేమకుమార్ గురువారం రాత్రి బెంగళూరుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కర్ణాటక రాష్ట్రం గౌనిపల్లె వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. గాయపడిన ఆయన్ను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు.

సంపద సృష్టి కేంద్రం పరిశీలన

గుర్రంకొండ, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం సంపద కేంద్రాన్ని రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సంపద కేంద్రం తన పట్టా భూమిలో అక్రమంగా నిర్మించారని రామాపురానికి చెందిన ఒక వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అలాగే సంపద కేంద్రం ధ్వంసం ఘటనపై ఆర్డీవో విచారించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీప్రసన్న, ఎంపీడీవో పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

వెలిగల్లులో తగ్గుతున్న నీటి మట్టం

గాలివీడు, న్యూస్‌టుడే: వెలిగల్లు జలాశయం గరిష్ఠ నీటి నిల్వల సామర్థ్యం 4.64 టీఎంసీలు కాగా శుక్రవారం 2.71 టీఎంసీ నిల్వలకు చేరింది. గురువారం రాత్రి 1.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. పాపఘ్ని నది ఎగువ ప్రాంతంలో పెడబల్లి, సీజీ ప్రాజెక్టు, గోపిదిన్నె వద్ద ఉన్న జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటి పోయాయి. కొద్దిపాటి వర్షం పడుతున్నా ఎగువ నుంచి వెలిగల్లుకు చుక్క నీరు చేరడం లేదు. రాయచోటి, గాలివీడుకు రక్షిత మంచినీటి పథకాలకు ప్రతిరోజూ 15 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

రుచికర భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మల్లూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో రామచంద్ర, ఎంఈవో-2 ఆంజనేయులునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు.

ప్రాజెక్టులు పూర్తి చేయడమే పరమావధి

రాయచోటి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చెప్పింది చేసి చూపిస్తారని మాజీ సీఎం జగన్‌లా మాటలతో సరిపెట్టే వ్యక్తి కాదన్నారు. రాయలసీమ రైతులకు నీళ్లు ఇవ్వాలనే ధృఢ సంకల్పంతో సీఎం ముందుకెళ్తున్నారన్నారు. గతంలో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులకు ఒక స్థాయిని తీసుకొచ్చిన నేత చంద్రబాబు అని కొనియాడారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నెలల తరబడి నిలిచిపోయాయని.. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటికి జీవం వచ్చిందన్నారు.

పండ్ల తోటల పెంపకానికి ఉపాధి ఊతం

★ ఉచితంగా మొక్కలు, ఎరువుల పంపిణీ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు ఆదాయ మార్గాలను సమకూర్చడం ద్వారా జీవనోపాధుల భద్రత కల్పించడం, ఉత్పాదక ఆస్తులు పెంపొందించడం, కరవు పీడిత ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన భూమి అభివృద్ధి చేయడం, పర్యావరణ పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందుకోసం పండ్ల తోటలు, ఇతర వాణిజ్య పంటల పెంపకానికి ప్రోత్సాహకాలు అందిస్తోంది. అందులో భాగంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో మొత్తం 694 ఎకరాలను నిర్దేశించగా అందులో ఇప్పటి వరకు 541 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకాన్ని చేపడుతున్నట్లు అధికారులు వివరిస్తున్నారు.

బంగ్లామిట్ట కాలనీ వద్ద సాగవుతున్న మునగ

మూడేళ్లలో లభించే ప్రోత్సాహకం	
పంట రకం	(రూ.లలో)
మామిడి	99,911
జీడి మామిడి	89,081
నిమ్మ	1,33,911
బత్తాయి/చీనీ	1,26,702
జామ	1,35,288
తైవాన్ జామ	2,25,560
కొబ్బరి	88,193
సపోట	86,504
చింత	60,999
సీతాఫలం	1,66,997

నర్సరీల నుంచి తీసుకునే అవకాశం

ఈ పథకం ద్వారా మామిడి, జీడి మామిడి, నిమ్మ, బత్తాయి లేదా చీనీ, జామ, తైవాన్ జామ, కొబ్బరి, సపోట, చింత, సీతాఫలం, దానిమ్మ, నేరేడు, అంజీరా, అవకాడో, ఆపిల్‌బేర్, గులాబీ, మల్లెతోటలు, మునగ, పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్ రకాలు రైతులకు అందజేస్తున్నారు. వీటి నిర్వహణకు మూడేళ్ల పాటు నగదును కూడా ఇస్తారు. ఎరువులు, పురుగు మందులు, కూలీలవంటి వాటి నిర్వహణకు ఈ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవచ్చు. రైతులు తమకు నచ్చిన మేలైన రకాలను నర్సరీల నుంచి తీసుకునే వీలుంటుంది.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సాధారణంగా మామిడి, జామ, సపోటా వంటి రకాలతో పాటు ప్రస్తుతం గులాబీ, మునగ, అవకాడో, అంజీరా వంటి ఖరీదైన రకాలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. మూడేళ్ల పాటు పంటల నిర్వహణకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే సన్న, చిన్నకారు రైతులకు శాశ్వత ఆదాయ మార్గాలు ఏర్పడతాయి. భూములు సాగులోకి వస్తాయి. నెలాఖరులోపు ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకుంటే మంచిది. తొలకరి వర్షాల వేళ మొక్కలు బాగా ఎదుగుతాయి. రైతులు వారికి నచ్చిన నర్సరీల నుంచి మొక్కలను ఎంపిక చేసుకోవచ్చు. - ఎస్.మృత్యుంజయరావు, ఏపీవో, రైల్వేకోడూరు

మండల సర్వసభ్య సమావేశం 23న

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఈ నెల 23న ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో మల్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

20న సీపీఐ ఎర్రదండు మహాసభ

మాట్లాడుతున్న మణి, పక్కన వ్యకాస నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఈ నెల 20వ తేదీన రైల్వేకోడూరులో జరిగే నియోజకవర్గ సీపీఐ ఎర్రదండు మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగోల మణి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని జలవనరుల పునరుద్ధరణ, నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు, రైతులకు మద్దతు ధరలు, పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై ఈ మహాసభలో పోరాట కార్యాచరణ ఉంటుందన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, యువకులంతా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సహాయ కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు ఎం. వెంకటరమణ పాల్గొన్నారు.

ఇంటింటా సుపరిపాలనలో తొలి అడుగు

ఇంటింటి ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామం రామాపురంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కన్వీనర్ రామలక్ష్మణ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం అమలు చేసిన.. చేయబోతున్న పథకాలపై వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో రెడ్డెప్ప, పెంచలయ్య, కృష్ణారెడ్డి, మల్లేశ్వర పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోండి

వీరబల్లి, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాలు తీసుకునే బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఖాదర్‌వలీ అన్నారు. వంగిమళ్ల గ్రామ సమాఖ్య సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. సంఘాల సభ్యులు ఒక్కొక్కరు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల మేర రుణం తీసుకుంటున్నారని.. ఆ రుణాలతో మంచి జీవనోపాధులు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు.

అంతర్ పంటల సాగుతో అన్నదాతకు మేలు

వేరుసెనగ పంటను పరిశీలిస్తున్న వెంకటమోహన్ తదితరులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో ప్రధాన పంటగా వేరుసెనగతో పాటు కంది, ఆముదం, అలసంద వంటి అనుసంధాన పంటల సాగు మేలని జిల్లా ప్రకృతి సేద్యం డీపీఎం వెంకటమోహన్ అన్నారు. రాయవరం జంగంపల్లి సమీపంలో సాగైన పంటలను గురువారం ఆయన పరిశీలించారు. రెడ్డివారిపల్లి రైతు సేవా కేంద్రంలో ప్రకృతి సేద్య పురోగతిపై ప్రణాళికలపై మండల స్థాయి సిబ్బందితో సమీక్షించారు. అనంతరం రాయవరం జంగంపల్లి సమీపంలో వేరుసెనగ పొలాన్ని పరిశీలించారు.

విద్యార్థులకు స్వచ్ఛంద సేవ

రైల్వేకోడూరు: విద్యార్థులకు వారి తరగతులు పూర్తయ్యాక సాయంత్రం వేళల్లో ఉచితంగా ట్యూషన్లు నిర్వహించి విద్యా వికాసాన్ని కల్పించడానికి కృషి చేస్తున్నామని గోబెల్ సర్వీసు ట్రస్టు అధ్యక్షుడు పార్థసారథి శుక్రవారం తెలిపారు. పట్టణంలోని అంబేడ్కర్‌నగర్, ధర్మపురం, బిట్రగుంట రోడ్డు ప్రాంతాల్లో పర్యటించి ఇప్పటికే విద్యార్థులను గుర్తించినట్లు చెప్పారు. అక్షర జ్యోతి అనే కార్యక్రమం ద్వారా పిల్లలకు నైతిక విలువలు, బాల్య వివాహాల వల్ల తలెత్తే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మాట్లాడుతున్న ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి

పుల్లంపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి అన్నారు. పుల్లంపేటలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారుల పనితీరు మారాలని.. చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. మండల అభివృద్ధికి అధికారులంతా సహకారం అందించాలన్నారు. కేకే చౌదరి మాట్లాడుతూ.. ఏడాది ఎన్డీయే పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పుల్లారెడ్డి, ఏవో శ్రీధర్‌రెడ్డి, సుబ్బరత్నమ్మ, నాయుడు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలు విశ్వాసంతోనే మెలగాలి: తెదేపా కార్యకర్తలందరూ విశ్వాసంతో మెలగుతూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విశ్వనాథనాయుడు అన్నారు. పుల్లంపేటలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కష్టపడి పని చేసేవారిని గుర్తించి ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పస్సీస్ కుమార్, మురళి, రమణ, పద్మాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఈశ్వరయ్య, నరసింహులు, మురళీరెడ్డి, నాయక్ పాల్గొన్నారు.

విద్యుత్తు స్మార్ట్ మీటర్ల బిగింపు తగదు

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

రాయచోటి (గ్రామీణ), న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించే విధానాన్ని వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రామాంజులు డిమాండ్ చేశారు. స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట శుక్రవారం సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. పట్టణంలోని బోస్‌నగర్, సంఘీనగర్, దుదేకులపల్లి తదితర వీధుల్లో తిరుగుతూ స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై పడే అదనపు భారాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాధవయ్య, ఈశ్వరయ్య, రమణయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై బాలుడి మృతి

సుండుపల్లి, న్యూస్‌టుడే: తండ్రికి చేదోడుగా సాయం చేసేందుకు వచ్చిన కుమారుడు అకస్మాత్తుగా విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడిన సంఘటన సుండుపల్లిలో జరిగింది. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయచోటికి చెందిన భాషా భవన నిర్మాణ కూలీగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీడీవో వీధిలో నిర్మిస్తున్న ఓ ఇంటికి సంబంధించి కాంక్రీటు వేసేందుకు శుక్రవారం తన కుమారుడుడు చందు (16)ను వెంట తీసుకెళ్లారు. ఈ క్రమంలో నీళ్లలో తడిచిన ఓ తాడును తండ్రికి అందించే క్రమంలో విసిరేయగా పొరపాటున స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగపై పడింది. వెంటనే షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

స్థలం విషయమై వాగ్వాదం

గాలివీడు, న్యూస్‌టుడే: ఇంటి స్థలం విషయమై దాడి చేసి గాయపరిచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. నూలివీడు పంచాయతీ కొత్తబండివాండ్లపల్లె ఎస్సీ కాలనీ అశోక్ అనే వ్యక్తికి మరో వర్గానికి చెందిన విశ్వనాథ్, రమణలకు ఇంటి స్థలం విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ప్రత్యర్థి దాడి చేశారని బాధితుడు విశ్వనాథ్ ఫిర్యాదు చేశారని ఎస్సై వివరించారు.

విశ్రాంత అధికారి వాహనంపై దాడి

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం దిగువపేటకు చెందిన విశ్రాంత పీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం వాహనంపై శుక్రవారం ప్రభుత్వ గ్రామ సచివాలయ ఉద్యోగి దాడి చేశారు. వాహనం వెనుక అద్దాలు పగిలి దెబ్బతిన్నాయి. ఒంటిమిట్టలో పీఆర్ ఏఈగా తాను పనిచేస్తున్న సమయంలో ఓ సచివాలయ ఉద్యోగి బిల్లులు తప్పుగా రాయడంతో కచ్చితమైన బిల్లులు రాసి తేవాలని ఆదేశించడంతో తనపై కక్ష పెంచుకుని తన వాహనం అద్దాలు పగులగొట్టారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారిస్తున్నామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు.

ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని నిరసన

రాజంపేట, న్యూస్‌టుడే: పురపాలకలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ డిమాండ్ చేశారు. పురపాలక కార్మికుల సమ్మెలో భాగంగా శుక్రవారం పుర కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలుగా ఇవ్వాలని.. గత ప్రభుత్వం 17 రోజుల పాటు చేపట్టిన సమ్మె కాలానికి వేతనాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రసాద్, రమణ, లక్ష్మీదేవి, కార్తిక్, సుధీర్‌బాబు, తిరుపాలు, రెడ్డయ్య, గంగయ్య, శ్రీను పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని ఆందోళన చేస్తున్న పురకార్మికులు, సీఐటీయూ నాయకులు

వసతి గృహాల్లో వసతులపై ఆరా

రామాపురం, న్యూస్‌టుడే: మండలంలోని నీలకంఠరావుపేట ఎస్సీ బాలికల వసతి గృహం, కస్తూర్బా బాలికల వసతి గృహం, ఆదర్శపాఠశాల వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్ శుక్రవారం ఎంపీడీవో జాషువాతో కలిసి తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. అనంతరం పలు సమస్యలను తెలుసుకున్నారు. నిత్యావసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో జయచంద్రుడు, పుష్పలత, శ్యామలాదేవి పాల్గొన్నారు.

వంట గదిని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి విశ్వనాథ్

శాకంబరిగా జగన్మాత దర్శనం

కూరగాయలతో అమ్మవారి అలంకరణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాఢమాస శుక్రవారం సందర్భంగా జగన్మాత శాకంబరి అలంకారంలో దర్శమిచ్చారు. తొలుత అమ్మవారిని పట్టు వస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలు, కూరగాయలతో సుందరంగా అలంకరించారు. ఇంటి ఇలవేల్పు జగదీశ్వరికి అతివలు భక్తిశ్రద్ధలతో వడి బియ్యం సమర్పించారు. రాత్రి దశ హారతులతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు పాల్గొన్నారు.

ఫ్రై డే డ్రై డే తప్పనిసరి

సిద్దవటం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని పి.కొత్తపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సిద్దవటం మండలం జ్యోతి, వంతాటిపల్లె, సంటిగారిపల్లె గ్రామాల్లో శుక్రవారం పి.కొత్తపల్లె వైద్య సిబ్బంది డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఫైగ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉన్న మురుగును పరిశీలించి దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ పనులు చేపట్టారు. వైద్య సిబ్బంది మౌలాలి, వెంకటసుబ్బయ్య, ఆదిలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వంతాటిపల్లెలో ప్రధాన రహదారిపై నిల్వ ఉన్న మురుగును పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

చూస్తూ ఉంటాం.. తవ్వుతూ పోండి

● పెన్నా నదిలో ఇసుక తోడేళ్లు
● హద్దు మీరుతున్న అక్రమార్కులు

సిద్దవటం, న్యూస్‌టుడే: ఇసుక క్వారీ నిర్వాహకులు బరితెగిస్తున్నారు. పెన్నా నదిలో ఇష్టారీతిన తవ్వకాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే అధిక బరువు వాహనాలతో అనుమతి లేని దారిలో రాకపోకలు సాగిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. తాజాగా తనకు నిర్ణయించిన హద్దులు దాటి ఇతర ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. అయినా అధికారులు కిమ్మనకుండా చోద్యం చూస్తున్నారు.

పెన్నానదిలో కమ్మపాలెం వద్ద ఇసుకను టిప్పర్ లారీకి ఎత్తుతున్న పొక్లెయిన్

■ బెంబేలెత్తిస్తున్న వాహనాలు: ఒంటిమిట్ట మండలం గొల్లపల్లె పెన్నానదిలో కొందరు ఇసుక క్వారీ నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం సిద్దవటం సరిహద్దులో ఉంటుంది. నిబంధనల ప్రకారం తనకు నిర్ణయించిన పరిధిలో తవ్వకాలు సాగించాల్సి ఉంటుంది. కొద్దిరోజులుగా అందుకు విరుద్ధంగా సాగుతోంది. గొల్లపల్లెకు సరిహద్దులో ఉన్న సిద్దవటం మండలం కమ్మపాలెం పెన్నానదిలో యంత్రాలతో తవ్వి తరలిస్తున్నారు. గొల్లపల్లె మీదుగా దారి సక్రమంగా లేదంటూ సిద్దవటం మండలంలోని జంగాలపల్లె మీదుగా వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నారు. సామర్థ్యానికి మించిన బరువుతో వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్లు దెబ్బతిని అధ్వానంగా మారుతున్నాయి. సదరు వాహనాలతో ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటుండడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

■ పునరావృతమవుతున్న గత పాపాలు: గత వైకాపా పాలనలో కమ్మపాలెంలో భారీగా ఇసుక తవ్వకాలు చేపట్టారు. ఫలితంగా పెన్నా అంతా గుంతలమయంగా మారింది. ఈ ప్రభావం కమ్మపాలెం పరిధిలోని వ్యవసాయ బోర్లు, గ్రామ పంచాయతీ తాగునీటి బోర్లపై పడింది. అవన్నీ ఒట్టిపోయి నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం అనుమతులు లేకున్నా మళ్లీ అదే ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయమై సిద్దవటం తహసీల్దార్ తిరుమలబాబు మాట్లాడుతూ.. ఇసుక తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తామన్నారు. హద్దులు దాటి తవ్వకాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డీఎల్‌డీవో సచివాలయం తనిఖీ

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎల్‌డీవో మైథిలి

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటంలోని గ్రామ సచివాలయాన్ని శుక్రవారం డివిజన్ లెవెల్ డెవలప్‌మెంటు అధికారి మైథిలి తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. హరితరాయబారులు ప్రతిరోజూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారుల పరిసరాలు తప్పకుండా పరిశుభ్రం చేయాలన్నారు. సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది పాత బకాయిలపై ప్రత్యేకంగా దృష్టి సారించి సకాలంలో ఇంటి పన్నులు చెల్లించుకోవాలని ఆమె తెలిపారు. ఈవోపీఆర్డీ యాస్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగానే బోధన

కరదీపికలు విడుదల చేస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ కరదీపికల ఆధారంగానే బోధన సాగాలని ఎంఈవో-2 నాగతిరుమలరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీలో శుక్రవారం జిల్లా నుంచి వచ్చిన ఉపాధ్యాయ కరదీపికలను విడుదల చేశారు. శనివారం నిర్వహించనున్న క్లస్టర్ కాంప్లెక్ సమావేశంలో ఉపాధ్యాయులకు వాటిని చేరవేయాలన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన సాగాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరదారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది శివ, ఉమా, కాశిం తదితరులు పాల్గొన్నారు.

ఆనకట్ట శిథిలం.. సాగు ప్రశ్నార్థకం

గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు మండలం కుషావతి ప్రాజెక్టు కింద 50 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ప్రధాన కాలువను కంపచెట్లు కప్పేశాయి. కాలువ నిర్వహణ కష్టంగా ఉందని రైతులు వాపోతున్నారు. కాలువలో పూడిక తీత పనులు చేపట్టడానికి వీలుగా కంపచెట్లు తొలగించాలని కోరుతున్నారు. మరో వారంతో జలాశయం తూము గేట్ వాల్ ఎత్తి నీటిని విడుదల చేయాలంటున్నారు. ఈ లోపు కాలువపై అడ్డంకులు తీసివేయకపోతే నీరెలా పారుదల అవుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

కుషావతి జలాశయం కాలువను కప్పేసిన కంపచెట్లు

వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా జాఫర్‌అలీఖాన్

రాయచోటి, న్యూస్‌టుడే: వైకాపా రాష్ట్ర మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రాయచోటికి చెందిన జాఫర్‌అలీఖాన్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. రాష్ట్ర వైకాపా టీయూసీ జనరల్ సెక్రటరీగా రాజంపేటకు చెందిన జి.శంకరయ్య, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పీలేరుకు చెందిన మల్లేశ్వరి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శిగా తంబళ్లపల్లెకు చెందిన ఎస్.ఎస్.ఫయాజ్‌లను నియమించారు.

రేపు వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రెడ్డిపల్లెచెరువు కట్టపై వెలసిన సింహగిరి క్షేత్రంతో పాటు పుల్లంపేట పర్వతవర్ధినీదేవి సమేత శాంతి లింగేశ్వరాలయంలో ఈ నెల 20న ఆదికృత్తికను పరస్కరించుకుని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయాల అర్చకులు శుక్రవారం తెలిపారు. కల్యాణ అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

పాసుపోర్టు పోయినది

పాసుపోర్టు నెం. G0557954 మల్లేపల్లి నరసయ్య, తండ్రి మల్లేపల్లి వెంకటయ్య, 1/136, వొడ్డిపాలెం, తాళ్ళపాక, రాజంపేట (మం), అన్నమయ్య జిల్లాకి చెందిన వీరి పాసుపోర్టు ఇంటి నుండి రాజంపేటకు వస్తుండగా దారిలో పోయినది. దొరికినవారు క్రింది వారికి తెలపగలరు.
Cell : 9603490048

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

పల్లెల్లో మోస్తరు వర్షం

తిమ్మసముద్రంలో మల్చింగ్ షీట్‌పై కూలిపడిన వేపచెట్టు

వీరబల్లి, సుండుపల్లి, న్యూస్‌టుడే: వీరబల్లి, సుండుపల్లి మండలాల్లో గురువారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కొంత నష్టం చేకూరిందని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. సుండుపల్లి మండలం తిమ్మసముద్రంలో టమాట సాగు నిమిత్తం మల్చింగ్ షీట్‌పై భారీ వేపచెట్టు కూలింది. దీంతో కొంత నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయారు. వీరబల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం మొత్తం వాననీరు చేరడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు.



వీరబల్లి జడ్పీ పాఠశాల ఆవరణలో కుంటను తలపిస్తున్న వర్షపు నీరు

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
118వ వ్యవస్థాపక దినోత్సవం
బ్యాంక్ ఆఫ్ బరోడా స్థాపించి 118 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మమ్మల్ని ఆదరిస్తున్న మా విలువైన ఖాతాదారులకు ప్రత్యేక ధన్యవాదములు.
బ్రాంచి మేనేజర్ & సిబ్బంది
బ్యాంక్ ఆఫ్ బరోడా
రాజంపేట శాఖ

(c) eenadu

ఈనాడు
బాపట్ల
శనివారం జులై 19, 2025 7

ఇంటి పన్ను ఎందుకు తగ్గింది?

అద్దంకి, చీరాల, న్యూస్‌టుడే

విద్యానగర్‌లో ఇంటి కొలతలు తీసుకున్న పురపాలక సిబ్బంది

పునఃపరిశీలన చేస్తున్న అధికారులు

పురపాలక సంఘాల్లోని కొన్ని గృహాల ఇంటి పన్నులు గణనీయంగా తగ్గాయి. 2022తో పోలిస్తే 50 శాతానికి పైగా తగ్గిన వాటిని మరోమారు అధికారుల సమక్షంలో సిబ్బంది నిశిత విచారణ జరుపుతున్నారు. జిల్లాలోని అద్దంకి, బాపట్ల, చీరాల, రేపల్లె పురపాలక సంఘాల్లో శుక్రవారం నుంచి ఎంపిక చేసిన గృహాల కొలతలు తిరిగి సేకరిస్తున్నారు. ఆయా పురపాలక సంఘాల్లో పనిచేసే అధికారుల్ని మరో పట్టణానికి పంపించి పునఃపరిశీలన చేయిస్తున్నారు. దీంతో గృహ యజమానుల్లో కొంత అయోమయం నెలకొంది.

● అద్దంకి పట్టణం అభ్యుదయనగర్‌లోని ఒక ఇంటికి 2022-23 సంవత్సరంలో రూ. 3,272 పన్ను విధించారు. 2023-24 సంవత్సరం ఆ ఇంటిని రెండు భాగాలుగా చేసి సగం మరో వ్యక్తికి విక్రయించడంతో పన్ను 50 శాతం తగ్గింది. ● ఉత్తర అద్దంకిలోని ఓ భవనం నిరుపయోగంగా మారడంతో దాన్ని తొలగించారు. తొలగించక పూర్వం ఇంటి పన్నుగా రూ. 3,950 చెల్లించేవారు. భవనం తొలగించాక ఖాళీ స్థలానికి పన్ను రూపంలో రూ. 1,786 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇలాంటి అసెస్‌మెంట్లను దృష్టిలో ఉంచుకుని పురపాలక సంఘం రాష్ట్ర కమిషనరేట్ కార్యాలయ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా తగ్గించారా, మరేమైనా కారణం ఉందా అనే అంశంపై నిశిత పరిశీలన చేస్తున్నారు. అద్దంకి పురపాలక సంఘానికి పిడుగురాళ్ల పురపాలక సంఘం మేనేజరు ఖాన్ విచారణ అధికారిగా నియమితులవగా.. అద్దంకి మేనేజరు బి.శ్రీదేవిని చిలకలూరిపేట పురపాలక సంఘానికి విచారణ అధికారిగా నియమించారు.

పురపాలక సంఘం	మొత్తం అసెస్‌మెంట్లు	పునఃపరిశీలన చేయాల్సినవి
అద్దంకి	10455	141
చీరాల	23389	94
బాపట్ల	17007	157
రేపల్లె	9856	50

పన్నుల విధింపులో తేడాలొస్తే చర్యలు.. 'ఇంటి పన్నుల విషయంలో ఏదేని తేడాలు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవు. 2022 నుంచి జరిగిన ఈ వ్యవహారంపై మూడో వ్యక్తితో విచారణ జరిపిస్తున్నారు. ఎక్కువ శాతం భాగ పంపిణీ, భవనాల తొలగింపు వంటి అంశాలు వెలుగుచూస్తున్నాయి. దీనికి భిన్నంగా జరిగితే చర్యలు తప్పవు' అని అద్దంకి పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.

తూటికాడ తొలగదు.. నీరు కదలదు

మండలంలోని ఇసుకదర్తి వాగులో కమ్ముకుపోయిన తూటికాడ, గడ్డితో నీరు ముందుకు కదలని దుస్థితి నెలకొంది. వాగులు, వరదలు ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహం పూడికను ... డిన గ్రాసంతో చెక్‌డ్యాం వద్ద నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వాగులోని చెక్‌డ్యాం ప్రాంతంలో పూడిక, తూటికాడ తొలగించాలని కర్షకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్టూరు

అనుమతులు లేకున్నా.. అడ్డగోలుగా నిర్మాణాలు

ఉదాసీనంగా వ్యవహరిస్తున్న బావుడా అధికారులు

బాపట్ల, న్యూస్‌టుడే

తీర ప్రాంతంలో అక్రమ కట్టడాల నిర్మాణం జోరుగా సాగుతోంది. పూర్తి స్థాయిలో అనుమతులు తీసుకోకుండా ఇష్టారీతిన నిర్మిస్తున్నారు. ఆరంభంలోనే అడ్డుకోవాల్సిన బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ (బావుడా) అధికారులు చోద్యం చూస్తున్నారు. కొందరు నిర్మాణదారులు ప్రభుత్వ పోరంబోకు, జల వనరుల శాఖ భూముల్ని ఆక్రమిస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారులు అసైన్డ్ భూములను కలిపేసుకుని లేఅవుట్లు వేసి ప్లాట్లుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

బాపట్ల, చీరాల నియోజకవర్గాలు పర్యాటక పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. తీర ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. హైదరాబాద్, ఇతర దూర ప్రాంతాల నుంచి వారాంతంలో సేద తీరడానికి ఉద్యోగులు, యువత బంధువులతో కలిసి తరలి వస్తున్నారు. రిసార్టులు, హోటళ్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున రిసార్టుల నిర్మాణం చేపడుతున్నారు.

ముత్తాయపాలెంలో ఇలా..

మరుప్రోలువారిపాలెం పరిధిలో..

చర్యలు తీసుకుంటాం

తీర గ్రామాల్లో భవనాల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బావుడా అధికారులను ఆదేశించా. క్షేత్ర స్థాయిలో తిరిగి అనుమతి లేని భవనాలు గుర్తించి నిర్మాణదారులకు నోటీసులు జారీ చేయాలని చెప్పా. ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తే బావుడా అధికారులపైనా చర్యలు తీసుకుంటా. - వెంకటమురళి, కలెక్టర్

ప్లాన్‌కు విరుద్ధంగా.. ప్రైవేటు రిసార్టులు, హోటళ్ల పేరుతో మూడు, నాలుగు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు ప్లాన్లు సమర్పించి, బావుడాకు పంపించి నిర్ణీత రుసుం చెల్లించి అనుమతులు తీసుకున్న తర్వాతే కట్టడాల నిర్మాణం చేపట్టాలి. అయితే కొందరు పంచాయతీకి సమర్పిస్తున్న ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారు. మరికొందరు కనీస అనుమతులు లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు.
● బాపట్ల మండలం ముత్తాయపాలెం, మరుప్రోలువారిపాలెం, కొత్త ఓడరేవు, ఆదవిపల్లెపాలెం, కృపానగర్, చీరాల మండలం ఓడరేవు, వేటపాలెం మండలం రామాపురం, కఠారిపాలెంలో సర్దేశ అనుమతులు లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులకు ముడుపులు ముట్టజెప్పి నిర్మాణాలకు అడ్డు లేకుండా చూసుకుంటున్నారు. వాహనాల పార్కింగ్‌కు సెల్లార్లు నిర్మించడంలేదు. బావుడా వైస్ ఛైర్మన్‌గా జేసీ ఉన్నారు. ఆ పోస్టు నాలుగు నెలలుగా ఖాళీగా ఉండటంతో పర్యవేక్షణ తగ్గింది. ఇటీవల బదిలీలు జరగడం.. కొత్తగా వచ్చిన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించకపోవడంతో అక్రమాలను కట్టడి చేయలేకపోతున్నారు.

22ఏ నుంచి ముత్తుపల్లి భూములకు విముక్తి

బాపట్ల, న్యూస్‌టుడే: నిజాంపట్నం మండలం ముత్తుపల్లిలో దశాబ్దాలుగా 22ఏ జాబితాలో ఉన్న 102 ఎకరాలకు విముక్తి కల్పిస్తున్నట్లు కలెక్టర్ జె.వెంకటమురళి ప్రకటించారు. కలెక్టరేట్లో శుక్రవారం ఆయన ముత్తుపల్లి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగులో ఉన్న 87 మంది రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నామన్నారు. గతంలో పని చేసిన రెవెన్యూ అధికారులు పొరపాటుగా భూమిని నమోదు చేయడంతో దశాబ్దాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు 20 రోజుల క్రితం సమస్యను తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి విచారణ చేయించి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, నిజాంపట్నం తహసీల్దారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

2,529 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ కొనుగోలు

బాపట్ల, న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలోని రైతుల నుంచి ఇప్పటివరకు 2,529.65 మెట్రిక్ టన్నుల నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసిన పొగాకును గోదాముల్లో నిల్వ చేస్తున్నామన్నారు. ... కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న పీఏసీఎస్‌ల పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా సహకార అధికారి శ్యామ్‌సన్‌ను ఆదేశించారు. గ్రేడింగ్‌పై పొగాకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్‌బాబుకు సూచించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీఏవో రామకృష్ణ, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వాన పడితే.. వాగే!

సంతమాగులూరు, న్యూస్‌టుడే: వాన పడితే.. అండర్‌పాస్ వాగులా మారుతోంది. ఇది సంతమాగులూరు మండలం వెల్లలచెరువు ప్రవేశ మార్గంలోని రైల్వే అండర్‌పాస్ దుస్థితి. గ్రామంలో ఐదు వేల మందికి పైగా నివసిస్తున్నారు. ఊరి ప్రజల రాకపోకలకు వీలుగా గ్రామ ప్రవేశ మార్గంలో దీన్ని నిర్మించారు. వర్షపు నీరు వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేయలేదు. ఈ కారణంగా ఓ మోస్తరు వాన కురిస్తే చాలు గ్రామంలోని మురుగు కాలువలు, గృహాల్లోని వాడుక నీటితో కలిసి అండర్‌పాస్‌లోకి నడుము లోతున చేరుతోంది. రెండు, మూడు, నాలుగు చక్రాల వాహనాలు రాకపోకలకు వీలుకాక స్థానికులు అవస్థలు పడుతున్నారు. కాలి నడకన వెళ్లేవారు రైలు పట్టాలు దాటి రాకపోకలు సాగించాల్సిందే. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వర్షం కురిసిన సందర్భాల్లో అండర్‌పాస్‌లోకి నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

కురిసింది వర్షం.. మునిగింది ప్రాంగణం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ శుక్రవారం కురిసిన చిన్నపాటి వర్షానికే మోకాల్లోతున నీరు నిలిచి బడిలోకి వెళ్లడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు. నీటిలో నుంచి తరగతి గదుల్లోకి వెళ్లడంతో అవి అపరిశుభ్రంగా మారాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యాలయం ఆవరణలోకి నీరు చేరకుండా సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్వచ్ఛ రథం.. వినియోగించుకోండి

గుంటూరు: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అన్నారు. గుంటూరు రూరల్ మండలంలో రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్వచ్ఛ రథం వద్దనున్న మహిళలతో మాట్లాడారు. 'స్వచ్ఛ రథం ఏవిధంగా ఉపయోగపడుతుంది. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే.. ఎటువంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. గ్రామంలోకి ఎన్ని రోజులకోసారి వస్తే బాగుంటుంది. కొద్ది రోజుల్లోనే మళ్లీ ఇంత మొత్తంలో ప్లాస్టిక్ సీసాలు వెంటనే రావు కదా.. ఎలా'.. అని ప్రశ్నించారు. మహిళలు మాట్లాడుతూ.. గతంలో ఇంటి పక్కనో.. ఎక్కడో ఒకచోట ప్లాస్టిక్ డబ్బాలు పడేసేవాళ్లం. పంచాయతీ అధికారులు వచ్చి స్వచ్ఛ రథం వాహనం గురించి అవగాహన కల్పించారు. అందువల్ల ఇంటిలోని పొడిచెత్తతో పాటు వాడిన ప్లాస్టిక్ సీసాలు, సంచులను ప్రత్యేకంగా ఒక గోతంలో ఉంచి స్వచ్ఛ రథం వచ్చిన సమయంలో వారికి అందిస్తున్నాం'.. అని తెలిపారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందులు స్వాధీనం

గుంటూరు, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ శాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల్లో అధికారులు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, గోదాముల్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో రూ. 1.29 లక్షల విలువైన 78.57 లీటర్ల పురుగు మందులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా రూ. 23.60 లక్షల విలువైన 82.3 మెట్రిక్ టన్నుల విత్తనాలు, రూ. 4.92 లక్షల విలువైన 1.13 టన్నుల ఎరువులను, రూ. 44 వేల విలువైన 27.5 లీటర్ల పురుగు మందులను సరైన పత్రాలు లేని కారణంగా అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. తనిఖీల్లో ఏడీఏలు పి.మురళీకృష్ణ, తిరుమలాదేవి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు కె.వెంకటేశ్వర్లు, సీహెచ్.రవిబాబు, వ్యవసాయ శాఖ ఏవోలు సునీల్‌కుమార్, బి.కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో అంతర్ రహదారులకు రూ.22 కోట్లు

పీఎంఏజీవై కింద ఒక్కో పంచాయతీకి రూ. 60 లక్షలు

'న్యూస్‌టుడే'తో జడ్పీ సీఈవో జ్యోతిబసు

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్ రహదారులతోపాటు గ్రామాలను అనుసంధానించే మార్గాల నిర్మాణానికి రూ. 22 కోట్లు కేటాయించినట్లు జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు తెలిపారు. గ్రావెల్ రోడ్లతో పాటు బీటీ, సీసీ రోడ్లు నిర్మించి గ్రామాల మధ్య రహదారుల సౌకర్యం కల్పించనున్నారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన తెలిపిన వివరాలు ఇలా..

✦ 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 424 పనులను జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా సమ్మతితో ఈ నెల 4న జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టగా.. సభ్యులు ఆమోదించారు. గ్రావెల్, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు జడ్పీ సాధారణ నిధుల నుంచి రూ. 22 కోట్లు మంజూరు చేశాం. త్వరలోనే గుత్తేదారులకు పనులు కేటాయించి ప్రారంభింపచేస్తాం.

✦ ఉమ్మడి జిల్లాలోని 70 సీపీడబ్ల్యూఎస్ పథకాల ఓఅండ్ఎం (ఆపరేషన్, నిర్వహణ) కింద రూ. 31 కోట్లు విడుదల చేశాం. ఈ పథకాల పరిధిలోని ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాన్ని ఆదేశించాం. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే ప్రక్రియ మొదలైంది. సీపీడబ్ల్యూఎస్ ట్యాంకులకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం.

✦ ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ్ యోజన (పీఎంఏజీవై) పథకం కింద గుంటూరు జిల్లాలో 39, పల్నాడు జిల్లాలో 21, బాపట్ల జిల్లాలో 58 వెరసి 118 గ్రామ పంచాయతీలను కేంద్రం ఎంపిక చేసింది. ఈ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతీ గ్రామానికి కేంద్రం రూ. 20 లక్షలు ఇస్తుంది. కన్వర్జెన్సీ కింద అనుబంధ శాఖల నుంచి మరో రూ. 60 లక్షల చొప్పున సేకరించి మొత్తం రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తారు. ఈ నిధులతో ఆయా గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

✦ ఉమ్మడి జిల్లాలో ఏడుచోట్ల డివిజన్ కేంద్రాల్లో డీఎల్‌డీవో కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ భవనాలను గుర్తించి, వాటికి మరమ్మతులు చేయిస్తున్నాం. వీటిని ఆగస్టు 15న ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది కేటాయింపుతో పాటు మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ/వార్డు సచివాలయాలపై పర్యవేక్షణ చేయనుండడంతో పంచాయతీరాజ్‌శాఖ బలోపేతం కానుంది.

చరిత్ర ఘనం.. ప్రగతి కనం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే

పర్యాటక ప్రాంతంపై నిర్లక్ష్యం

ఇక్ష్వాకుల కట్టడాలు.. బౌద్ధుల నాటి ఆనవాళ్లు.. చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన అనుపు ప్రాంతంపై నిర్లక్ష్యం నెలకొంది. ఒకప్పుడు పర్యాటకంగా కళకళలాడిన ప్రదేశం నేడు వెలవెలబోతోంది. నాగార్జునసాగర్ జలాశయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో అనుపు ఉంది. 1976కు ముందు సమీప జలాశయ తీరం నుంచే నాగార్జునకొండ మ్యూజియానికి లాంచీలు వస్తుండేవి. కొండకు వెళ్లే ముందు లేదా తిరిగి వచ్చిన తర్వాత ఈ చారిత్రక ప్రదేశాన్ని అందరూ దర్శించేవారు. లాంచీలను దక్షిణ విజయపురికి మరల్చడంతో ప్రస్తుతం పర్యాటకుల రాక తగ్గి నిరాదరణకు గురవుతోంది.

క్రీడా ప్రాంగణం విశిష్టత.. అనుపులో ఇక్ష్వాకుల కాలం నాటి క్రీడా ప్రాంగణం నేటికీ ఉంది. దీని నిర్మాణ తీరు విశిష్టమైంది. రాజు, మంత్రి, సేనాధిపతి, పరివార జనం, అంతఃపుర స్త్రీలు, పౌరులు కూర్చోవడానికి స్థాయిలను బట్టి బండ పరుపులు, ఆసనాలు ఏర్పాటు చేశారు. సైనికులు నిరంతరం చైతన్యవంతంగా ఉండటానికి కత్తిసాము, ఇతర యుద్ధవిద్యలు ప్రదర్శించేవారు. మల్లయుద్ధ పోటీలు జరిగేవి. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉపయోగపడింది.

అనుపు వద్ద ఇక్ష్వాకుల కాలం నాటి క్రీడా ప్రాంగణం

ప్రయాణ సౌకర్యం కల్పిస్తే.. నాగార్జునసాగర్, ఎత్తిపోతల జలాశయం తదితర ప్రాంతాలకు నిత్యం పర్యాటకులు తరలివస్తున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లోనూ పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఆ రోజుల్లో అనుపు ప్రాంతానికి ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఇక్ష్వాకుల కాలం నాటి భవన వాస్తు నిర్మాణాన్ని దర్శించే అవకాశం కలుగుతుంది.

బాపట్లకు 28.. రేపల్లె 76

బాపట్ల, అద్దంకి, న్యూస్‌టుడే

గత ఏడాదికన్నా మెరుగైన అద్దంకి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 సర్వేలో రాష్ట్ర స్థాయిలో బాపట్ల పురపాలక సంఘం 28వ ర్యాంకు సాధించింది. రేపల్లె పురపాలక సంఘం 76వ ర్యాంకుతో సరిపెట్టుకుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను కేంద్రం తాజాగా వెల్లడించింది. ఇంటింటా చెత్త సేకరణ, డంపింగ్ యార్డులు, ఘనవ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రతలో వినూత్న పద్ధతులు అవలంబించే విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. గతేడాది సర్వేతో పోల్చుకుంటే పురపాలక సంఘాల ర్యాంకులు మెరుగయ్యాయి. అద్దంకి నగర పంచాయతీ 36వ స్థానంలో నిలిచింది.

❖ ఇంటింటా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణలో చీరాల, రేపల్లె పురపాలక సంఘాలు వెనుకబడ్డాయి. ఫలితంగా ర్యాంకులు తగ్గాయి. ఇవి ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. ఐటీసీ సహకారంతో నాలుగు పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలు ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి ఇచ్చేలా పారిశుద్ధ్య కార్మికుల ద్వారా చైతన్యపరుస్తున్నారు.

❖ బాపట్లలో 57 శాతం, అద్దంకిలో 40, చీరాలలో 26, రేపల్లెలో 19 శాతం మాత్రమే తడి, పొడి వ్యర్థాలు వేరు చేస్తున్నారు. జిల్లా కేంద్రం బాపట్లలో రోజుకు 40 టన్నుల వ్యర్థాలు వెలువడుతుండగా.. జిందాల్ పవర్ ప్లాంట్‌కు ఐదు టన్నులు మాత్రమే తరలిస్తున్నారు. ఫలితంగా డంపింగ్ యార్డులో వ్యర్థాల గుట్టలు పేరుకుపోతున్నాయి.

❖ జాతీయస్థాయిలో బాపట్లకు 549, చీరాలకు 707, రేపల్లెకు 729, అద్దంకికి 1073 ర్యాంకు వచ్చింది. ఇంటింటి చెత్త సేకరణ, తడి, పొడి చెత్తను వేరు చేయడం, బహిరంగ మల, మూత్రవిసర్జన వంటి అంశాలపై జరిపిన సర్వే ఆధారంగా ఈ ర్యాంకులు కేటాయించినట్లు పురపాలక కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు.

పురపాలక సంఘం	సంతృప్తి (శాతాల్లో) ఇంటింటా చెత్త సేకరణ	సంతృప్తి (శాతాల్లో) ఘనవ్యర్థాల నిర్వహణ	రాష్ట్ర ర్యాంకు
బాపట్ల	100	60	28
అద్దంకి	100	53	36
చీరాల	35	26	69
రేపల్లె	34	19	76

ఉపాధి హామీ వేతనాలకు ఎదురుచూపులు

మే 15 నుంచి కూలీలకు అందని సొమ్ము

ఈనాడు, అమరావతి

జిల్లా	బకాయిలు (రూ.కోట్లలో)
పల్నాడు	90
బాపట్ల	53.24
గుంటూరు	9

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు నెలలుగా వేతనాలు అందడం లేదు. మే 15 వరకు చెల్లించిన ప్రభుత్వం అప్పట్నుంచి బకాయిలు పెడుతూ వస్తోంది. కేంద్రం నుంచి నిధుల విడుదల జాప్యం కావడమే కారణం. కూలీలకు ప్రతి రోజూ పని కల్పిస్తూ 15 రోజులకు చెల్లింపులు చేయాలనేది నిబంధన. ఇందుకు భిన్నంగా బకాయిలు పేరుకుపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ కూలీ డబ్బులతో జీవనం సాగించే కుటుంబాలు ఎక్కువ. వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోకపోవడంతో ఉపాధి హామీనే నమ్ముకుని వెళ్తున్నారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభం కావడంతో పిల్లలకు పుస్తకాలు, దుస్తులు, ఇతరత్రా అవసరాలకు సొమ్ము అవసరమై ఇబ్బందులు పడ్డారు. సామగ్రి విభాగం కింద ఇటీవల విడుదల చేసిన నిధులను లబ్ధిదారుల ఖాతాలకు రెండురోజులుగా జమ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం అధికారి ఒకరు కేంద్రం నుంచి నిధులు విడుదల కాలేదని, వారం రోజుల్లో వచ్చే అవకాశం ఉందన్నారు. నిధులు రాగానే కూలీల ఖాతాలకు జమ చేస్తామన్నారు.

ఎరువు.. గోవులే ఆదరువు

పర్చూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పర్చూరు పరిసర ప్రాంతాల రైతులు తమ పొలాల్ని పశువుల ఎరువులతో నింపుతున్నారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గంగుపల్లి, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ప్రాంతాలకు చెందిన పశువుల కాపరులు సుమారు 800 ఆవులను రమణాయపాలెం, చెరుకూరు, బోడవాడ మందగుంట ప్రాంతాలకు తీసుకొచ్చి.. వాటి పోషణ చూసుకుంటూనే రాత్రివేళ పొలాల్లో ఉంచుతున్నారు. ఇలా నిలిపినందుకు రోజుకు ఎకరాకు రూ. 1000 నుంచి రూ. 1500 వరకు తీసుకుంటున్నట్లు పశు పోషకులు తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసుకుని తరలించుకునే శ్రమ లేకుండా నేరుగా పొలాల్లోనే గోవుల్ని నిలపడం ద్వారా వాటి పేడతో భూములు సారవంతంగా తయారవుతాయని పలువురు రైతులు చెబుతున్నారు.

సమృద్ధిగా ఇసుక

చౌడవరం, పెదకాకాని ప్రాంతాల్లో నిల్వ

వర్షాకాలంలో ఇసుక కొరత రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కృష్ణా నదిలో వరద ప్రవాహం పెరిగితే తవ్వకాలకు వీలుండదు. ఈ నేపథ్యంలో లింగాయపాలెం, గుండిమెడ ఇసుక రీచ్‌ల నుంచి గుంటూరు సమీపంలోని చౌడవరం, పెదకాకాని ప్రాంతాల్లో నిల్వ చేస్తోంది. అక్కడి నుంచి సరఫరా అయ్యేలా ప్రణాళిక రూపొందించింది. లింగాయపాలెం నుంచి చౌడవరం 49 కిలోమీటర్లు, పెదకాకాని 32 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించింది. గుండిమెడ నుంచి చౌడవరం 50 కిలోమీటర్లు, పెదకాని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఇసుక రీచ్‌ల నుంచి నిల్వయార్డులకు రవాణా ఛార్జీలు కూడా నిర్ణయించింది.

ఈనాడు, అమరావతి

లింగాయపాలెం నుంచి చౌడవరంలోని నిల్వయార్డుకు 4.5 టన్నుల ట్రాక్టరుకు రూ. 2,619. 10 టన్నుల ట్రక్కుకు రూ. 4,760. 10 టైర్ల వాహనానికి రూ. 7,632. 12 టైర్ల వాహనానికి రూ. 8,480, 14 టైర్ల వాహనానికి రూ. 10,600. ❖ పెదకాకాని నిల్వయార్డుకు కూడా ఇదే విధంగా ఛార్జీలు నిర్ణయించారు. ❖ ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో రవాణా ఛార్జీలను జిల్లా యంత్రాంగం నిర్ణయించి అమలయ్యేలా చూస్తోంది.

ప్రకాశం బ్యారేజీ ఎగువన 1.14 కోట్ల క్యూబిక్ మీటర్లు.. ప్రకాశం బ్యారేజీ ఎగువన హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా ఎంత పూడిక ఉందో అధికారులు గుర్తించారు. మొత్తం 1,14,26,836 క్యూబిక్ మీటర్ల మేర పూడిక ఉన్నట్లు తేలింది. ఇందులో గుంటూరు జిల్లా పరిధిలో 74,78,627 క్యూబిక్ మీటర్లు, ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 39,48,208 క్యూబిక్ మీటర్ల పూడిక ఉంది. దీన్ని తీయడానికి కృష్ణా నది పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో టెండర్లు పిలిచి గుత్తేదారులను ఎంపిక చేస్తారు. పూడిక తీత ద్వారా వచ్చే ఇసుక, మట్టిని రాజధాని నిర్మాణ అవసరాలకు వాడుకునేలా ప్రణాళిక రూపొందించారు.

పెరిగిన సాగర్ నీటి మట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటి మట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 563.10 అడుగులకు పెరిగింది. ఇది 239.6552 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి 67,133 క్యూసెక్కుల నీరు వస్తోంది.

(c) eenadu

పెన్సిళ్లపై మహాభారతంలో శ్లోకాలు

పెన్సిళ్లపై చెక్కిన నెల్సన్ మండేలా జీవిత చరిత్రను కలెక్టర్ వెంకటమురళికి అందజేస్తున్న మహిత, చిత్రంలో చీరాల ఎమ్మెల్యే కొండయ్య

బాపట్ల, న్యూస్‌టుడే: చీరాలకు చెందిన మైక్రో ఆర్టిస్ట్ అన్నం మహిత అద్భుతమైన కళా ప్రతిభ చూపుతోంది. 93 పెన్సిళ్లపై నెల్సన్ మండేలా జీవిత చరిత్ర, 810 పెన్సిళ్లపై మహాభారతంలోని 700 శ్లోకాలు అత్యంత సూక్ష్మంగా చెక్కి అందరి ప్రశంసలు అందుకున్నారు. కలెక్టరేట్‌కు శుక్రవారం వచ్చిన మహిత కలెక్టర్ వెంకటమురళిని కలిసి నెల్సన్ మండేలా జీవితచరిత్ర చెక్కిన పెన్సిళ్లను అందజేసింది. యువతి ప్రతిభకు కలెక్టర్ ఆనందం వ్యక్తం చేసి తన వంతు సాయంగా రూ.15 వేల ప్రోత్సాహక నగదు బహుమతి చెక్కు అందజేశారు. భవిష్యత్తులో సూక్ష్మ కళలో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఎం.కొండయ్య పాల్గొన్నారు.

మహిళ సమైక్య సంఘాలతో స్వయం ఉపాధి

బల్లికురవ, న్యూస్‌టుడే: మహిళ సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎల్‌హెచ్ డీపీఎం రవీంద్ర అన్నారు. మండలంలోని సమైక్య వెలుగు కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘాల వీఏవోలు, అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రవీంద్ర మాట్లాడుతూ మహిళ సంఘాలు ప్రతి నెలా విధిగా సమావేశాలు నిర్వహించాలన్నారు. గ్రూపులోని సభ్యులు ఏదైనా ఒక స్వయం ఉపాధి యూనిట్‌ను ఏర్పాటు చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఎపీవో ఏపీఎం రవి, ఏపీఎం రాజారావు, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, సీసీ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిలబడి ఇంజినీరింగ్ సిబ్బంది దీక్ష

అద్దంకి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం ఆరో రోజుకు చేరింది. కార్మికులంతా కలిసి పురపాలక కార్యాలయం ఎదుట ఒంటికాలితో నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఐటీయూ నేత తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా, సిబ్బంది తలరాత మారడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను ఈ సర్కారులోనైనా నెరవేర్చాలన్నారు. సిబ్బంది శామ్యూల్, వి.జాన్, మారుతి, మార్కు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

21లోపు దరఖాస్తులు అందజేయాలి

చీరాల, న్యూస్‌టుడే: జిల్లాలోని బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె, జిల్లెళ్లమూడి డిగ్రీ కళాశాలల్లో 2024-25 సంవత్సరంలో పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు తమ పునరుద్ధరణ దరఖాస్తులను ఈనెల 21లోపు అందజేయాలని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మురళి తెలిపారు. వారు పనిచేసిన కళాశాలల్లో ఒప్పంద అధ్యాపకులు అందజేసిన దరఖాస్తులను ప్రిన్సిపాళ్లు 23లోపు ఆర్జేడీ కళాశాలలో అందజేయాలన్నారు. ఒప్పంద అధ్యాపకులకు 24న కౌన్సెలింగ్ ఉంటుందని చెప్పారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఇష్టపడి చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని విశ్రాంత ఐపీఎస్ కృష్ణవేణి సంధ్యారాణి అన్నారు. నరసాయపాలెం అంబేడ్కర్ గురుకులంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు అట్లూరి, కిలారు ప్రతిభా పురస్కారాలను ఆమె శుక్రవారం ప్రదానం చేశారు. పదో తరగతిలో 587 మార్కులు సాధించిన విద్యార్థిని అద్దంకి హారికకు పసిడి పతకం, రూ.20 వేల నగదు, ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాల్లో నిలిచిన విద్యార్థినులు మండే హనికి రూ.20 వేలు, దాసి ప్రత్యూషకు రూ.15 వేలు, దాసి వర్షిణికి రూ.పది వేలు చొప్పున అందజేశారు. దాత అట్లూరి తారాదత్, ప్రిన్సిపల్ వినీత తదితరులు పాల్గొన్నారు.

నేతన్నకు భరోసా

ఈ ఏడాది 994 మందికి ముద్ర రుణాల లక్ష్యం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

నాలుగేళ్లలో 666 మందికి..

నేతన్నలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ముద్ర రుణాలు అందిస్తోంది. వీటికి రాయితీ కల్పిస్తోంది.. పెరుగుతున్న ముడి సరకుల ధరలు, పరిశ్రమపై తగ్గుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ఈ రంగానికి మరింత చేయూత కల్పించే దిశగా కృషి చేస్తోంది... ఈ ఏడాది 994 మందికి రూ. 4.97 కోట్ల మేరకు రుణాలు అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించుకుని ఆ మేరకు అధికారులు ముందుకెళుతున్నా బ్యాంకర్ల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది.

జిల్లా వ్యాప్తంగా భట్టిప్రోలు, కనగాల, అద్దేపల్లి, చెరుకుపల్లి, ఈపూరుపాలెం, పేరాల, చీరాల, వేటపాలెం, పందిళ్లపల్లి, జాండ్రపేట, రామన్నపేట, పందిళ్లపల్లి ప్రాంతాల్లో చేనేత కార్మికులున్నారు. జిల్లా చేనేత జౌళి శాఖాధికారుల లెక్కల ప్రకారం సుమారు 7800పైగానే మగ్గాలున్నాయి. వీటిల్లో ఒక్క చీరాల ప్రాంతంలోనే ఆరు వేలకుపైగా ఉన్నాయి. చీరాల కుప్పడం చీరకు జాతీయ స్థాయిలో 'ఒకే జిల్లా-ఒకే ఉత్పత్తి' కింద అవార్డు దక్కింది.

మంజూరు ఇలా (రూ.లక్షల్లో)..

సంవత్సరం	పొందిన వారు	తీసుకున్న రుణం
2022-23	253	126.5
2023-24	146	7.3
2024-25	202	101.39
2025-26 (ఇప్పటి వరకు)	65	41.5

జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా 666 మందికి ముద్ర రుణాలను రూ.3.42 కోట్లు అందించారు. మగ్గం ఉండి నేత కార్మికుడిగా గుర్తింపు ఉంటే చాలు రుణం పొందడానికి అర్హులు. రుణం పొందిన ప్రతి ఒక్కరికి 20శాతం రాయితీ అందజేస్తారు. కానీ బ్యాంకులు చేనేత కార్మికులకు రుణాలు ఉదారంగా అందజేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. కారణం ఈ వర్గంలో ఎక్కువ మంది నిరర్థక ఆస్తిగా ఉండటమే అనే అభిప్రాయాన్ని వారు చేస్తున్నారు. రుణం తీసుకున్న వారు చెల్లించకపోతే అదే వర్గంలో మరొకరికి అందజేయడానికి బ్యాంకులు వెనుకాడటం ఒకింత ఆందోళన కలిగించే అంశం. ఇప్పటికైనా బ్యాంకర్లు స్పందించి రుణాలు సత్వరమే మంజూరు చేస్తే ఈ పరిశ్రమ నిలదొక్కుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. దీనిపై ప్రత్యేకంగా కలెక్టరు చొరవ తీసుకుని బ్యాంకర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేయడంతో రుణాల మంజూరులో కదలిక ఏర్పడిందని చేనేత జౌళి శాఖాధికారులు పేర్కొంటున్నారు. ఒక్కొక్క కార్మికుడికి ఈ పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు రుణం తీసుకునే వెసులుబాటు ఉంది. బ్యాంకర్లు అతికష్టం మీద కేవలం రూ.లక్ష వరకు మాత్రమే ఇస్తున్నారు. అదీ చాలా తక్కువ మంది వీటిని అందించారు.

నల్లబర్లీ కొనుగోలు వేగవంతం చేయాలి

నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పొగాకు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. తహసీల్దారు కార్యాలయం ముందు శుక్రవారం నిరసన తెలిపారు. తహసీల్దారు పోపూరి శింగారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తహసీల్దారు వారితో సమస్యల గురించి చర్చించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీతో రైతు సంఘం నేతలు సమస్యలు వివరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లపనేని రామారావు మాట్లాడుతూ గత నెల 30న పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించగా ఇప్పటి వరకు 2400 బేళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. ఇలాగైతే మండలంలో రైతుల వద్ద ఉన్న 50 వేల క్వింటాళ్ల పొగాకు కొనేందుకు 14 నెలలు పడుతుందన్నారు. కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నాగబోయిన రంగారావు, రాయిని వినోద్, రైతులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలి

హెచ్‌ఎం రవికి సభ్యత్వ నమోదు పత్రాన్ని అందజేస్తున్న పాపారావు

పెదగంజాం (చినగంజాం), న్యూస్‌టుడే: 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటుచేసి, ఐఆర్‌ను ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా గౌరవా ధ్యక్షుడు సిద్ధం పాపారావు అన్నారు. యూటీఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా శుక్రవారం పెదగంజాం, గొల్లపాలెం తదితర పాఠశాలలను వారు సందర్శించారు. మండలంలోని కొన్ని పాఠశాలల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, షేక్ నయబ్ రసూల్ పాల్గొన్నారు.

పట్టణంలోని భీమావారిపాలెం కోదండ రామాలయంలో కనకదుర్గమ్మను శుక్రవారం కూరగాయలతో శాకంబరీదేవిగా అలంకరించారు. మహిళలు సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. -న్యూస్‌టుడే, బాపట్ల

పథకాలు వేగంగా అమలుచేసేందుకు చర్యలు: కలెక్టర్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాల ఆధార్ పరిశీలన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ వెంకటమురళి ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాయింట్ ఎల్పీఎం సమస్యలు, వెబ్‌ల్యాండ్‌లో మార్పులు, చేర్పులను ఈ నెల 23లోగా పూర్తి చేయాలన్నారు. రైతుల నుంచి నీటి తీరువా శిస్తు వసూలు వేగవంతం చేయాలని సూచించారు. పీ-4 కార్యక్రమంలో ఏడు వేల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా ... రూ.50 లక్షల వార్షికాదాయం ఉన్నవారిని మార్గదర్శులుగా ఎంపిక చేయాలన్నారు. ఒక్కో మార్గదర్శికి పది బంగారు కుటుంబాలు మాత్రమే కేటాయించాలన్నారు. ప్రజాప్రతినిధులను మార్గదర్శకులుగా చేర్చాలని సూచించారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల మార్పులు చేర్పులను ఈ నెల 21 లోగా గ్రామసభలు నిర్వహించి పూర్తి చేయాలన్నారు. ఇళ్ల స్థలాల కోసం వచ్చిన ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అనధికార కట్టడాలు క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. రహదారి ప్రమాద మృతులకు పరిహారం అందజేయాలని సూచించారు. యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు స్థలాలు కేటాయింపు వేగవంతం చేయాలన్నారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, సర్వే ఏడీ కనకరాజు, సీపీవో షాలెంరాజు, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

పెట్రోల్‌లో నీళ్లొచ్చాయ్

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరంలోని పెట్రోలు బంకులో శుక్రవారం గందరగోళం నెలకొంది. పెట్రోలులో నీరు కలిసిందంటూ ద్విచక్ర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాల్లో పెట్రోలు పోయించుకొని వెళుతుండగా మధ్యలో నిలిచిపోయాయి. దాంతో ఒకరి తరువాత మరొకరు, పదుల సంఖ్యలో బంకుకు క్యూకట్టారు. పెట్రోలులో నీరు ఎలా కలిసిందంటూ మండిపడ్డారు. అందరూ తమ వాహనాల్లోని ఆయిల్‌ను బయటకు తీయగా, అందులో తొంభై శాతం నీరు ఉండటం కనిపించింది. దీంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులను పిలవాలని పట్టుబట్టారు. గతంలోనూ ఇలాగే కల్తీ వ్యవహారం పలుమార్లు వెలుగుచూసినా మార్పు రాలేదని ఆరోపించారు. దీనిపై తహసీల్దారు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక బృంద సభ్యులతో బంకును పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

దంతాలు లేవా?
అన్ని రకాల ఆహార పదార్థాలు తినలేకపోతున్నారా?
ఇంప్లాంట్స్‌తో దృఢమైన పళ్ళు మీ సొంతం చేసుకోండి
ఉచిత దంత చికిత్సలు
EHS (ఎంప్లాయిస్ హెల్త్) కార్డు, CGHS & ఆరోగ్య భద్రత ద్వారా
EMI సౌకర్యం కలదు
డా. మానసారెడ్డి గారు
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt. Ltd.
Andhra Pradesh | Telangana | Karnataka | Kuwait
KALYANI ADS
అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
కాల్: 95502 31862

వ్యతిరేక దిశలో వచ్చి.. బైక్‌ను ఢీకొట్టి

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై వ్యతిరేక దిశలో వస్తూ.. మరో బైకును ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం గుళ్లపల్లి వద్ద ఆరేపల్లి అడ్డ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాజోలుకు చెందిన మల్లేశ్వరరావు తన బైక్‌పై చెరుకుపల్లి నుంచి రాజోలు వెళ్తూ అడ్డరోడ్డు వద్దకు రాగానే మళ్లీ చెరుకుపల్లి వెళ్లేందుకు యూటర్న్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావు భార్య, కుమారుడితో బైక్‌పై గుళ్లపల్లిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడు. త్వరగా ఇంటికి చేరుకోవాలనే ఉద్దేశంతో అడ్డ రోడ్డు వద్ద డివైడర్‌ను దాటి భట్టిప్రోలు మార్గంలోకి ప్రవేశించాలని రాంగ్ రూట్‌లో వెళ్తూ యూటర్న్ తీసుకుంటున్న మల్లేశ్వరరావు బైక్‌ను వేగంగా ఢీకొట్టాడు. దీంతో మల్లేశ్వరరావు రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతన్ని 108 వాహనంలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. చెరుకుపల్లి పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

ఆరుబయటే నిల్వలు...ఆందోళనలో రైతులు

యద్దనపూడి సమీపంలో పొలంలో ఇలా..

మార్టూరు, పర్చూరు, న్యూస్‌టుడే: ఎడతెరపిలేని జల్లులు బర్లీ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వేల ఎకరాల విస్తీర్ణంలో పండించిన బర్లీ పొగాకు పంటను నిల్వ చేసుకునేందుకు అనువైన జాగా లేక ఆరుబయట, పొలాల్లో పట్టలు కప్పి నిల్వ ఉంచారు. ఈ పరిస్థితుల్లో నిత్యం వానజల్లులు కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పెద్దగా కురిస్తే నిల్వ చేసిన లక్షలాది రూపాయల విలువైన పొగాకు తడుస్తుందనే బెంగ వారిని వెంటాడుతోంది. వరుసగా మూడురోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపటంతో కర్షకులు పొలాల్లోని పంట ఉత్పత్తులపై పట్టాలు కప్పుకొనే పనిలో నిమగ్నమయ్యారు. ఒక వైపు కొనుగోలు కేంద్రాల వద్ద పొగాకు చెక్కులను విక్రయిస్తున్నా మరోవైపు భారీగా రైతుల వద్ద నిల్వలు పేరుకుపోవటంతో చినుకుల బెంగ రైతులను వీడటం లేదు.

రోడ్డు ప్రమాదంలో మహిళా రైతు మృతి

బాపట్ల: పట్టణంలోని పోలేరమ్మ ఆలయం వద్ద 216 ఏ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళా రైతు మృతి చెందారు. పోతురాజు కొత్తపాలేనికి చెందిన రైతు దంపతులు బుల్‌రెడ్డి, చెన్నమ్మ దంపతులు తెల్లవారుజామున కూరగాయలు విక్రయించటానికి ద్విచక్ర వాహనంపై బాపట్ల మార్కెట్‌కు వస్తున్నారు. ఆలయం సమీపంలో రోడ్డుపై కుక్కలు అడ్డుగా రావటంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడ్డారు. ఘటనలో చెన్నమ్మ(49) తలకు తీవ్రగాయాలయ్యాయి. చీరాలలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రాంబాబు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ౹కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 211.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్లు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరుకు చెందిన హనుమంతు(41) ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి భార్య కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవితేజ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు అంగలకుదురు సబ్బుల ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవాడు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

మందులు వేయలేదని... భర్త మందలించడంతో..

తూబాడు (చిలకలూరిపేట గ్రామీణ): కుమారుడికి జ్వరంగా ఉండటంతో సమయానికి మందులు వేయలేదని భార్యను భర్త మందలించగా క్షణికావేశంలో పురుగు మందు తాగి ఆమె ఆత్మహత్య చేసుకుంది. నాదెండ్ల మండలం తూబాడులో ఈ ఘటన విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన కొల్లి పార్వతి (24), భర్త పోలురాజు దంపతులు. వీరి చిన్నారి కుమారుడికి జ్వరం వచ్చింది. జాగ్రత్తగా చూసుకుంటూ మందులు ఎందుకు వేయలేదని భార్యను భర్త మందలించాడు. దీంతో క్షణికావేశంలో పార్వతి పురుగు మందు తాగింది. కొద్దిసేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు నరసరావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.

మృతదేహం లభ్యం

అమృతలూరు: తురుమెళ్ల గ్రామం వద్ద తూర్పు కాలువలో శుక్రవారం గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. వీఆర్వో నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రవితేజ తెలిపారు. మృతుడికి సుమారు 50ఏళ్ల వయస్సు ఉంటుందని, ఒంటిపై దుస్తులు లేవని నాలుగు రోజుల క్రితమే కాలువలో పడి ఉంటాడని ఆయన తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

చీరాల అర్బన్ : పట్టణంలోని పాపరాజు తోటలో నివసించే కొత్త శ్రీలక్ష్మి భర్తకు అనారోగ్య సమస్య ఉంది. అయినా అతడు నిత్యం మద్యం తాగుతున్నాడు. దీంతో విసిగిపోయిన ఆమె శుక్రవారం మధ్యాహ్నం మనస్తాపంతో ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని, ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులు క్షేమం

బొల్లాపల్లి, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు రోడ్డు దాటి పక్కకు దూసుకెళ్లింది. ప్రయాణికుల వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్సు వినుకొండ నుంచి ప్రకాశం జిల్లా మర్రివేముల వెళ్తోంది. బొల్లాపల్లి మండలం వెల్లటూరు సమీపంలో ఎదురుగా ఆటో రాగా దాన్ని తప్పించబోగా బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో బస్సులోని ప్రయాణికులు కేకలు వేశారు. డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులందరూ కిందకు దిగారు. కొద్దిసేపటి తర్వాత బస్సును రోడ్డుపైకి చేర్చి యథావిధిగా గమ్యస్థానానికి చేర్చారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

BUSINESS OFFER

గుంటూరు సంగడిగుంట కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర బాపూజీ హైస్కూల్ ఎదురు రన్నింగ్‌లో ఉన్న కళ్యాణ మండపం అద్దెకు గాని, మేనేజ్మెంట్ గాని, గోడౌన్‌కి గాని, అద్దెకి ఇవ్వబడును. ✆ 92467 77627.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీదిలో కళ్యాం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

MR Constructions
గుంటూరులో 2 & 3 BHK Flats For Sale
₹ 5,250 (Per Sq.Ft.)
2 BHK 1258, 1280, 1305, 1330
3 BHK 1690, 1783, 1965, 2010, 2055
(FULL FINISHED)
సంప్ర: ఎస్.వి.కోటేశ్వరరావు ✆ 93949 99945

LAND FOR SALE

GENERAL

★ మెగా అవకాశం ★పామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ సమీపమున ఎకరం మూడు సెంట్లు (1.03 AC), డొంక హద్దు గల వ్యవసాయ పట్టా భూమి అమ్మకమునకు కలదు. దయచేసి మధ్యవర్తులు సంప్రదించవద్దు. ✆: 89199 32066.

PLOT FOR SALE

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూడ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

TO LET

గుంటూరు, బ్రాడీపేట, 6/12 వ లైన్, శాంతి నిలయం అపార్ట్మెంట్, 2 BHK 1300 S.Ft., కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. ఉద్యోగులకు ప్రాధాన్యత. 94236 32159.

COMMERCIAL

గుంటూరు, లక్ష్మీపురం 4వ లైనులో డా॥ లక్ష్మణస్వామి హాస్పిటల్ ఎదురుగా వాణిజ్య అవసరాల కొరకు (కమర్షియల్) 5 రూములు పోర్షన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98492 85744.

చీరాల భాష్యం స్కూల్ ఎదురు 60x30 సైజ్ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించగలరు. ✆: 94412 69908.

JOBS

Wanted DTP Operators with Telugu and English Typing. Contact: Don Bosco Printing Press. Guntur. Ph: 98661 13331, 83309 60969.

Wanted English Speaking lady professional for data entry and drafting emails in Piduguralla. Contact: 9133492038.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration Mandatory. Contact: 63009 75241.

Wanted Maths, English, Hindi B.Ed experienced lady Teaches to teach high School. Call: 94918 98905. Between: 9:00 am to 5:00 pm.

కొత్తపేటలో 50 పడకల హాస్పిటల్‌కి సీనియర్ పి ఆర్ ఓ లు, నర్సులు (లేడీస్/జెంట్స్ కావలెను). సంప్రదించాల్సిన నెంబర్ 62815 06491.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. ఆహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు ACDEMIC INCHARGE గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి. వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 95739 26611.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టెన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

పూర్ణ ఎంటర్ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం: 15,000/- Ph: 78931 36195.

గుంటూరు, ఒంగోలులో గల కాలేజీ హాస్టల్ నందు పనిచేయుటకు లేడి వార్డెన్స్ మరియు వంట చేయుటకు లేడి హెల్పర్స్ కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 81224 61164. 70327 10958.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్ (Female) కావలెను. జీతం: 10,000/- రూ. ఇతర అలవెన్స్ ఇవ్వబడును. Samaad. 94930 22639.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో తెనాలిలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

కోలాటం బృందానికి నగదు ప్రోత్సాహం

నగరం, న్యూస్‌టుడే: సంప్రదాయ కళలను ప్రోత్సహించడం అభినందనీయమని యేటిపాలెం తెదేపా నాయకులు జయరావు, శ్రీనివాసరావు అన్నారు. నీలంపాటి అమ్మవారి కోలాట బృంద సభ్యులకు యేటిపాలెంనికి చెందిన డాక్టర్ వ్రావ రాహుల్ అందించిన రూ. 15,000 నగదును తెదేపా నాయకులు శుక్రవారం అందజేశారు. బృంద సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జననీ సురక్షతో పేదలకు మేలు

బాపట్ల, న్యూస్‌టుడే: జన సురక్ష పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా పథకాలు పేదలకు మేలు చేస్తాయని ఎల్‌డీఎం శివకృష్ణ అన్నారు. అప్పికట్లలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన శుక్రవారం మాట్లాడారు.

మాదకద్రవ్యాల నివారణే లక్ష్యం

యువకులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని చందోలు ఎస్సై శివకుమార్ యాదవ్ కోరారు. మండలంలోని రెడ్డిపాలెం కూడలిలో మాదకద్రవ్యాల నివారణపై యువకులకు సూచనలు చేశారు. ఎక్కడైనా విద్యార్థులు, చిన్నారులు మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు ద్వారా సమాచారం అందించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? మండలంలోని అలకాపురం ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి రెండు నెలలైనా పూర్తి చేయలేదు. -నరసింహమూర్తి, అలకాపురం ✔ గుత్తేదారుడితో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేయిస్తాం. -ఎలీషాబాబు, ఎంపీడీవో, పీవీపాలెం -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

మురుగు పారుదలకు చర్యలు

రేపల్లె అర్బన్: రేపల్లె 11వ వార్డు కాలువలో మురుగు కదలడం లేదు. సమస్యను మేమున్నాం...మీకు తోడుగా ఈనెల 18న ఈనాడు అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు శుక్రవారం కార్మికులతో మురుగు కాలువను శుభ్రం చేయించారు.

స్పందన వందనం

తీగల తొలగింపు

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): మండలంలోని నడింపల్లి యాదవులపాలెంలో విద్యుత్తు స్తంభానికి పిచ్చి తీగలు అల్లుకుని రాత్రిళ్లు వీధి దీపం వెలుగు కనపడక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఈనెల 16న ఈనాడులో 'మేమున్నాం. .మీతోడుగా' శీర్షికన ప్రచురితమైన సమస్యపై విద్యుత్తు శాఖ డీఈ సురేష్‌బాబు స్పందించారు. శుక్రవారం సిబ్బందితో పిచ్చి తీగలు తొలగించి స్తంభం చుట్టూ శుభ్రం చేయించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాసంలో శుక్రవారం తెదేపా నేత శివప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న సాయి ప్రియాంక వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3,06,259 చెక్కు అందజేశారు.

చుండూరు, కొల్లూరు, భట్టిప్రోలు: చుండూరు మండలం యడ్లపల్లికి చెందిన మహ్మద్ ఇర్ఫాన్, కొల్లూరు మండలం దోనేపూడికి చెందిన కట్టగిరి రాజ్యలక్ష్మి, భట్టిప్రోలు మండలం ఐలవరానికి చెందిన కె.శివ శంకర సాంబశివరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల వైద్యశాలలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మహ్మద్ ఇర్ఫాన్‌కు రూ. 35వేలు, రాజ్యలక్ష్మికి రూ. 43వేలు, శివ శంకర సాంబశివరావుకు రూ. 69వేలు చొప్పున సాయం మంజూరైంది. ఆ చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు గుంటూరులోని తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందజేశారు.

వాణిజ్య పంటలకు వరుణుడి దెబ్బ

ఎండుముఖం పడుతున్న పైర్లు

భట్టిప్రోలు, కొల్లూరు, న్యూస్‌టుడే

కృష్ణానది పరివాహక లంక గ్రామాల్లో సాగుచేసిన వాణిజ్య పంటలు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ఎండుముఖం పడుతున్నాయి. జులై నెల ముగుస్తున్నా సరిగా వర్షాలు కురవకపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. మోటార్ల ద్వారా పెట్టిన నీరు తెల్లవారే సరికి ఆవిరవుతోంది. మే నుంచి లంక గ్రామాల్లో పంటలు సాగు చేస్తుంటారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల పరిధిలో అయిదు వేల ఎకరాల్లో వాణిజ్య పంటలు సాగవుతాయి. ముఖ్యంగా పసుపు, అరటి, కంద, కూరగాయలు, బొప్పాయి, జామ కాయ వంటి పంటలు పండిస్తారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక

ఎండుతున్న కంద పంట

నీరు లేక పగుళ్లిచ్చిన పసుపు చేను

పోవడంతో నేటికీ కొంతమంది రైతులు పంటలను సాగు చేయలేదు. కాలువలు ద్వారా నీరు రాకపోవడంతో మోటార్ల పైనే ఆధారపడ్డారు. ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్తు అరకొరగా వస్తుండటంతో పైర్లకు నీరందడం లేదు. పొలాలు నెర్రలిచ్చి సాగునీటి కోసం ఎదురు చూస్తున్నాయి. పైర్లు ఆరంభంలోనే ఎదగకపోతే పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళనలో ఉన్నారు. రూ.లక్షల్లో ఖర్చు చేసే పంటలు కావడంతో అన్నదాతలు వాన దేవుడి కోసం ఎదురు చూస్తున్నారు.

వరుసగా నష్టాలే..

కృష్ణానదికి కొన్నేళ్లుగా వరదలు వస్తుండటంతో వరుసగా రైతులు నష్టాలను చూస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు సరిగా కురవడం లేదు. ఏటా వాతావరణ పరిస్థితులు అనుకూలించక రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు సైతం రూ.లక్షల్లో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఎండుతున్న పైర్లకు నీరందించలేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ ఏడాది అయినా పంటలను పండించి అప్పులు తీర్చుదామనుకున్న వారి ఆశలు ఆవిరవుతున్నాయి. జులై నెల గడుస్తున్నా చాలామంది రైతులు పంటలను సాగు చేయలేదు. రబీలో మొక్కజొన్న పంటను సాగు చేద్దామన్న ఆలోచనలో ఉన్నారు. పసుపు, కంద వంటి పంటలకు రూ. లక్షల్లో పెట్టుబడి కావాల్సి ఉంది. సాగు చేసిన పంటలైనా చేతికి రావాలంటే వర్షాలు కురిస్తేనే సాధ్యమతుందని రైతులు వాపోతున్నారు.

అయిదో రోజుకు చేరిన నిరసన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ విమర్శించారు. రేపల్లె పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం అయిదో రోజుకు చేరింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని పొర్లుదండాలు పెట్టి, అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం విరమించేది లేదని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ బ్యాంకుల్లోనే నగదు భద్రపరుచుకోండి

అమృతలూరు, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి తాను సంపాదించిన నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోనే భద్రపరచుకోవాలని రిజర్వు బ్యాంకు ఉద్దేశమని, దీన్ని అందరూ పాటించాలని ఎల్‌డీఎం మారుతి శేషమాంబ అన్నారు. అమృతలూరులో శుక్రవారం రిజర్వు బ్యాంకు, ల్యాంప్ సంస్థ సంయుక్త సహకారంతో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ సాల్మన్‌రాజ్, యూనియన్ బ్యాంకు బీవో పావని, ఐఓబీ పర్సన్ వెంకటేశ్వరావు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

15 మంది వీఓఏల నియామకం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలంలో 15 మంది గ్రామ సమాఖ్య సహాయకులుగా నియమితులయ్యారు. శుక్రవారం తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్‌ను కలిసి గౌతమ బుద్ధుని ప్రతిమ బహూకరించి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. తమకు వీవోఏ విధుల నిర్వహణకు అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు ప్రకటించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కర్లపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బోలాయపాలెంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు

ఈనాడు కథనాలకు స్పందన

కర్లపాలెం: తీర ప్రాంత గ్రామాల్లో ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. జేసీబీలు, పొక్లెయిన్లతో వ్యవసాయ భూముల్లో అడ్డగోలుగా తవ్వకాలు సాగిస్తున్నారు. మండలంలోని పేరలి, తుమ్మలపల్లి, బుద్దాం, యాజలి గ్రామాల్లోని పంట పొలాల్లో బుసక, మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని 'ఈనాడు'లో ఈనెల 18న 'తీరంలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి తహసీల్దారు షాకీర్ పాషా స్పందించారు. ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతున్న పొలాలను పరిశీలించి రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 వేల చొప్పున అపరాధ రుసుం విధించినట్లు తహసీల్దారు తెలిపారు.

శుభ్రం సరే.. పనులు పునఃప్రారంభం ఎప్పుడో?

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ): నడింపల్లి ఎంపీపీ (ఎల్‌ఈ) పాఠశాల నూతన భవనం పనులు మధ్యలో నిలిచిపోయి ఏళ్లు గడుస్తున్నాయి. దీనిపై ఈనెల 12న ఈనాడులో 'పర్యవేక్షణ లోపం..పనులకు శాపం' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంఈవో నవీన్‌కుమార్ స్పందించారు. అసంపూర్తి భవనం వద్ద పెరిగిన ముళ్ల చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించే పనులను గత రెండు రోజులుగా చేపట్టారు. నిర్మాణం చుట్టూ శుభ్రం చేశారు కానీ పనులు పునఃప్రారంభం కాకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పెదవి విరుస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో గత రెండేళ్లుగా భవన నిర్మాణం ఆగిపోయిందని, ఎప్పటికి పూర్తివుతుందో..? అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బంగారు భవితకు భరోసా

పీ-4తో పేదరికం నుంచి విముక్తికి చేయూత

న్యూస్‌టుడే, పేటేరు (రేపల్లె అర్బన్)

పేదరికం లేని సమాజమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీ-4 కార్యక్రమం అమలు చేసే దిశగా యంత్రాగం ముందుకు సాగుతోంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజలు భాగస్వామ్యం అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆయా కుటుంబాలకు మార్గదర్శకత్వం, ఆర్థికసాయం, ఉద్యోగ అవకాశాలు కల్పించే మార్గాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం సమన్వయ కర్తగా వ్యవహరించి సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సాయం చేసుకునే విధంగా ఓ వ్యవస్థను నిర్మించనున్నారు. బంగారు కుటుంబాలు- మార్గదర్శులు పేరుతో అధికారులు కార్యక్రమాలు మొదలు పెట్టారు. బంగారు కుటుంబాలను (పేదలు) గుర్తించేందుకు రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సర్వే నిర్వహించింది. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో రేపల్లె పట్టణం, తొమ్మిది మండలాల పరిధిలో 160 సచివాలయాలు ఉన్నాయి. వాటి పరిధిలో 20464 కుటుంబాలు అర్హత కలిగినట్లు అధికారులు గుర్తించారు. వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోంది.

పేటేరులో బంగారు కుటుంబంపై అవగాహన కల్పిస్తున్న సచివాలయ సిబ్బంది

రేపల్లె మండలంలో అత్యధికం

రేపల్లె మండలంలో అత్యధికంగా 2995, వేమూరులో అత్యల్పంగా 1599 పేదకుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. నిజాపట్నం 2655, నగరం 2523, కొల్లూరు 2359, భట్టిప్రోలు2337, చుండూరు 2284, అమర్తలూరు 2178, రేపల్లె టౌన్ 2102. చెరుకుపల్లి 2043 చొప్పున పేద కుటుంబాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఉన్నత ఆశయంతో చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాలు సాధించాల్సి ఉంది.

పథకాల అమలులో అవకతవకలకు పాల్పడితే చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: పొదుపు సంఘాలకు ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన మహిళలకు అందించటంలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ హెచ్చరించారు. పురపాలక కార్యాలయంలో మెప్మా, ఈటీసీ సమావేశ మందిరంలో వెలుగు అధికారులు, యానిమేటర్లతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల నుంచి రుణాల మంజూరులో గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పొదుపు సంఘాల మహిళలను మోసం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీఎం స్వానిధి ద్వారా వీధి వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు అందజేసి జీనవోపాధి మెరుగుదలకు సాయం చేస్తామని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, ఎల్‌డీఎం శివకృష్ణ, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళకు ఎలక్ట్రిక్ ఆటో అందజేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

ఫొటోగ్రాఫర్‌కు అభినందనలు.. భావనారాయణ స్వామి రథోత్సవ చిత్రాన్ని తీసి ఇటీవల జాతీయ పురస్కారాన్ని అందుకున్న నాగరాజును తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే శుక్రవారం అభినందించారు. వేగేశనకు రథోత్సవ చిత్రాన్ని ఫొటోగ్రాఫర్ అందజేశారు. అనంతరం ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేందుకు పట్టణంలో జాతీయ జెండా రంగులో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. కొందరు కాషాయ రంగును పసుపు రంగు అని ప్రచారం చేయటం సరికాదన్నారు.

సజావుగా సాగేనా!

మండలానికి సాగునీరు అందించే ప్రధాన పంట కాలువ నీరు పారేందుకు అనువుగా లేదు. కర్షకులు సాగుకు సన్నద్ధమవుతున్నా నీరు పారేందుకు కాలువలు సిద్ధంగా లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.నీరు సజావుగా చివరి భూములకు అందేందుకు సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ కన్నా విజయ్ మాట్లాడుతూ ప్రధాన కాలువలో ఉన్న గుర్రపు డెక్క ఇతర పిచ్చి మొక్కలు తొలగించి సజావుగా నీరు చివరి భూములకు చేరేలా చర్యలు చేపడతామన్నారు. -న్యూస్‌టుడే, నిజాంపట్నం

నిలయాలా.. చిట్టడవులా

నగరం గ్రామంలోని ఖాళీ స్థలాల్లో ముళ్ల పొదలు చిట్టడవులను తలపిస్తున్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, మరి కొందరు ఏళ్ల క్రితం స్థలాలు కొని ఖాళీగా వదిలేయడంతో, ఏళ్ల తరబడి నిర్వహణ లేక పోవడంతో ముళ్ల పొదలు ఏపుగా పెరిగి విషకీటకాలకు నిలయంగా తయారయ్యాయి. దీంతో ఇరుగు పొరుగు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకుని పొదలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నగరం

అధ్వానంగా దారి.. అవస్థలే మరి

నగరం- ముత్తుపల్లి రోడ్డు కుంగి ప్రమాదాలకు దారితీస్తోంది. పాతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నుంచి ఈదుపల్లి వంతెన వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడవున రహదారి అడుగుకు పైగా కుంగింది. రహదారికి ఇరువైపుల కాలువలు ఉండటంతో రహదారి సగానికి విరిగి కాలువలోకి జారింది. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నగరం

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన అవసరం

వేమూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన పెంచాలని ఎంపీపీ మోహన్ రావు తెలిపారు. వేమూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని కోరారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం రక్షిత నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూచించారు. ప్రతి మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తీర్మానించారు.

మాట్లాడుతున్న ఎంపీపీ మోహన్‌రావు

కూటమి ప్రభుత్వంలో కాలువలకు మహర్దశ

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

ఖరీఫ్‌లో సాగుకు సమాయత్తం సమయానికి కాలువలకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా హయాంలో వీటికి మరమ్మతులు చేయకపోవడంతో శివారు పొలాలకు నీరు అందక అన్నదాతలు ఇబ్బంది పడ్డారు. ఆయిల్ ఇంజిన్‌లతో పొలాలకు నీరు పెట్టుకోవాల్సి పరిస్థితి ఏర్పడింది. గతేడాది మండలంలోని ప్రధాన డ్రెయిన్లకు కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో సెప్టెంబరులో వచ్చిన వరదలకు పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది పంట సాగు చేయటానికి ముందే పంట, మురుగు కాలువలకు మరమ్మతుల చేయటంతో రైతులు సంతోషంగా ఖరీఫ్ సాగుకు సిద్ధం అవుతున్నారు.

★ పిట్టలవానిపాలెం, కర్లపాలెం, పొన్నూరు మండలాల్లోని 12 వేల ఎకరాలకు సాగు నీరు అందించే అరమండ్ల ఛానల్‌కు ఈ ఏడాది పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టారు. సుమారు 18 కిలోమీటర్ల పొడవు ఉన్న దీనికి రూ.6 లక్షలతో మరమ్మతులు చేశారు. నిడుబ్రోలు, సంగుపాలెం, కోడూరు, కోమలి పొలాలకు సాగు నీరు అందించే కోమలి బ్రాంచి కాలువ తవ్వడంతో రైతులు నారుమడులు పోసేందుకు సమాయత్తం అవుతున్నారు.

జలకళతో అరమండ్ల ఛానల్

తవ్విన యాజలి డ్రెయిన్

యాజలి డ్రెయిన్‌కు మరమ్మతులు

మండలంలోని సంగుపాలెం, కోడూరు, చందోలు, భవనంవారిపాలెం, కర్లపాలెం మండలంలోని బోళాయపాలెం, దుండిపాలెం పొలాల్లో మురుగుపోయే యాజలి డ్రెయిన్‌కు ఈ ఏడాది రూ.9 లక్షలతో మరమ్మతులు చేశారు. గత ఖరీఫ్‌లో వచ్చిన వరదలకు పొలాల్లో మురుగు పోక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు రైతులు చేసిన వినతికి ఎట్టకేలకు మరమ్మతులు చేయటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అమ్మవార్లకు సారె సమర్పణ

పిట్టలవానిపాలెం : మండలంలోని అల్లూరు గ్రామదేవత అల్లూరమ్మకు ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం యాదవ పాలెం గ్రామస్థులు సారె సమర్పించారు. గ్రామస్థులు పెద్దసంఖ్యలో ఊరేగింపుగా గ్రామంలోని అన్ని ఆలయాలు తిరిగి పూజలు నిర్వహించారు. మ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయగా భక్తులకు భక్తానుగ్రహదాయినిగా దర్శనమిచ్చారు.

పిట్టలవానిపాలెం: సంగుపాలెంలో పాణెం వారి ఇలవేల్పు శ్రీరేణకా అంకమ్మ దేవస్థానంలో ఆషాఢమాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అభిషేకం, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు సారెతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు. పిట్టలవానిపాలెం బొలగాని వారి ఇలవేల్పు శ్రీగుడారు అంకమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులు చందోలు శ్రీబండ్లమ్మ అమ్మవారికి సారె సమర్పించారు.

బాపట్లలో సారె తీసుకెళ్తున్న మహిళలు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని భీమావారిపాలెం మహిళలు ఆషాఢమాస వేడుకల సందర్భంగా శుక్రవారం ప్రదర్శనగా వెళ్లి గ్రామ దేవత పోలేరమ్మకు సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

శాకంబరీదేవిగా అమ్మవారు

చుండూరు, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా చుండూరు మండలం చినపరిమిలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవిని భక్తులు శాకంబరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

మద్యం మత్తులో విద్యుత్తు నియంత్రికను తాకిన యువకుడు

కొల్లూరు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో విద్యుత్తు నియంత్రికను తాకిన యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలైన, ఘటన శుక్రవారం స్థానిక దళితవాడలో చోటు చేసుకుంది. కొల్లూరుకు చెందిన గొరిగపూడి కిరణ్ మద్యం తాగి కాలినడకన వెళ్తూ రహదారి పక్కన ఎలాంటి రక్షణ నిర్మాణం లేని విద్యుత్తు నియంత్రికను తాకడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడే కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితికి చేరుకున్న అతడిని అక్కడ ఉన్నవారు వెంటనే స్థానిక ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో చేర్చారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

కర్లపాలెం, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారత సాధించవచ్చని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ సందీప్‌బాబు తెలిపారు. శ్రీరామకృష్ణ సేవా సమితిలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యూబీఐ కర్లపాలెం శాఖ మేనేజర్ మానస పాల్గొన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక ఉన్నత పాఠశాలలో తరగతి గదుల భవనాన్ని రూ.1.49 కోట్లతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పూర్తి చేయించటం అభినందనీయమని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నేత, సీనియర్ న్యాయవాది విన్నకోట సత్యప్రసాద్ అన్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యార్థులు క్రీడలు సాధన చేసే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ మంత్రి లోకేశ్‌కు లేఖ రాశారు.

శ్రద్ధాంజలి



జననం: 1-7-1946
మరణం: 5-7-2025

కీ॥శే॥ బొబ్బా జగన్మోహనరావు గారు
ఐతానగర్, తెనాలి. (యలవర్రు)

సౌమ్యులు, మితభాషి, క్రమబద్ధత కలిగి ఉన్నతమైన జీవితాన్ని గడిపి, మాకోసం నిరంతరం శ్రమించి మమ్ములను తీర్చిదిద్దిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: బొబ్బా కాశీ విశాలాక్షి
కుమార్తెలు - అల్లుళ్ళు:
డా॥ జెట్టి మాధురి - డా॥ అమర్‌చంద్
పావులూరి మహిత - శ్రీనివాస్
డా॥ సుంకర మనీల - డా॥ శ్రీనివాస్

మనుమలు: పావులూరి మహేష్, జెట్టి అభిరామ్, సుంకర సంజయ్
మనుమరాండ్రు: జెట్టి మహిమ, సుంకర శ్రావ్య
జెట్టి బ్రదర్స్ మరియు బొబ్బావారి, గుత్తికొండ వారి, సుంకరవారి కుటుంబసభ్యులు

పెద్దకర్మ: ది: 19-07-2025 శనివారం తెనాలి ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య సరస్వతమ్మ గార్ల కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

శ్రీమంతుల నిలయం.. మురుగుమయం

ఇదీ కొత్తపేట పంచాయతీ దుస్థితి

కొత్తపేట(వేటపాలెం), న్యూస్‌టుడే

పంచాయతీరాజ్ అతిథి గృహం పక్క వీధిలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

పేరుకే వేటపాలెం మండలంలో కొత్తపేట ఉంది. చీరాలకు కూత వేటు దూరంలో ఉండటంతో స్థితి మంతులు, వ్యాపారులు, ఉద్యోగులు, గుత్తేదారులు ఎక్కువ మంది ఇక్కడ నివసిస్తుండటంతో దినదినా భివృద్ధి చెందుతోంది. అందుకే పక్కనే ఉన్న చీరాల పురపాలక సంఘం కన్నా ఇక్కడ బహుళ అంత స్తుల నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇక్కడ ఖాళీస్థలాలకు గిరాకీ ఉంది. చాలా మంది బిల్డర్లు వ్యక్తిగతంగా గృహాలు నిర్మించి, విక్రయిస్తున్నారు. ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు ఇంత అభివృద్ధి జరుగుతున్నా మురుగునీరు వెళ్లేందుకు సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా గృహాల్లో వినియో గించిన నీరు వెళ్లేందుకు మార్గం లేక రోడ్లపైనే పారుతోంది. ఇది రోజుల తరబడి నిల్వ ఉండి, దుర్వాసన వెదజల్లడంతో పాటు చీకటిపడితే దోమలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ వివరాలు	గ్రామ జనాభా: 19,275, వార్డులు: 16
ప్రస్తుతం ఉన్న మురుగుకాలువలు:	4 చదరపు కిలోమీటర్లు
ఇంకా కావాల్సిన కాలువలు :	50 చదరపు కిలోమీటర్లు

వెనక్కి వెళ్లిన నిధులు

పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్, ఐఎల్ టీడీ కాలనీ, ప్రసాదుపేట, సంపత్‌నగర్, విలేకరుల కాలనీ, డీఎస్పీ కార్యాలయం, దీనమ్మ దిబ్బ రోడ్డు తదితర ప్రాంతాల్లో భూగర్భ కాలువల నిర్మాణానికి 2019లో రూ.8 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటితో పనులకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. పనులు ప్రారంభానికి ఆలస్యం కావడంతో ఆ నిధులు కాస్తా వెనక్కి వెళ్లాయి. దీని వల్ల కాలువ నిర్మాణం ఆగిపోయింది. గత ప్రభుత్వం పంచాయతీకి వచ్చే నిధులన్నీ ఇతర పనులకు మళ్లించే సింది. ఎన్నికలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాని పరిస్థితి. ఇళ్ల పన్నులు, రిజిస్ట్రేషన్ల మీద స్టాంప్ డ్యూటీ, సర్‌ఛార్జీలు కలుపు కొని ఏడాదికి సుమారు రూ.2 కోట్లు పైనే ఆదాయం వస్తోంది. వీటితో కొన్ని ప్రాంతాల్లో రహదారులు నిర్మించారు. మురుగుకాలువల ఊసే పట్టించుకో లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ పంచాయతీలో మురుగు కాలువల నిర్మాణానికి కృషిచేయాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

సచివాలయం తనిఖీ

చీరాల, న్యూస్‌టుడే: పట్టణంలోని 27వ వార్డు సచివాలయాన్ని శుక్రవారం ఛైర్మన్ మించాల సాంబశి వరావు, కమిషనర్ రషీద్‌లు తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ఈసంద ర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సిబ్బంది పనితీరుపై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తనిఖీ చేపట్టా మన్నారు. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవ న్నారు. విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పత్తికి బీమాతో రైతుకు లాభం

బల్లికురవ, న్యూస్‌టుడే: పత్తి పంట సాగు చేసే రైతులు పంటల బీమా పథకం ప్రీమియం చెల్లించడా నికి ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు తెలి పారు. ఈ ప్రీమియం ఎకరాకు రూ.1900 చెల్లిస్తే పంట నష్టం వాటిల్లితే రూ.38 వేల వరకు బీమా వర్తి స్తుందని చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.

గడియార స్తంభం.. కలేనా?

చీరాల, న్యూస్‌టుడే

పాత గడియార స్తంభం



రెండోసారి నిర్మించినది

పాలకుల స్వార్థ ప్రయోజనా లకు తన ఉనికిని కోల్పోయి కేవలంగా పేరుగా మాత్రమే మిగిలిన గడియార స్తంభాన్ని కొత్త పురపాలక లైనా నిర్మించి, ప్రజల ఆకాం క్షలు నెరవేర్చాలని కోరుతు న్నారు. చీరాల పట్టణానికి ముఖ్యమైన ప్రాంతం గడి యార స్తంభం కూడలి. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి నేటి వరకు ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో గుర్తింపు పొందింది. ప్రస్తుతం నియోజకవ ర్గంలో ఏ ముఖ్య సమావేశం నిర్వహించాలన్నా ఇక్కడే ఏర్పాటు చేస్తారు. అంతటి గుర్తింపు పొందిన ఈప్రాంతం నేడు తన ఉనికినే కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. పేరులోనే గడియార స్తంభం కూడలి మిగిలింది. ఒకపుడు చీరాలకే బ్రాండ్‌గా నిలిచిన ఈప్రాంతం నేడు చుట్టుపక్కల నుంచి వచ్చిన వారు గడియారస్తంభం ఎక్కడ అని అడ గటం దౌర్భాగ్యం.. కారణం అక్కడ చరిత్రాత్మక స్తూపం స్థానంలో రాజశేఖరరెడ్డి విగ్రహం ఉండటమే.

గడియార స్తంభం ప్రజల గుండెల్లో ఒక కొండ గుర్తుగా మిగిలిపోయింది. దీన్ని రహదారి విస్తరణ పేరుతో తొలగించారు. రోడ్డు విస్తరించి కూడలి ఏర్పాటుచేసి మధ్యలో గడి యార స్తంభాన్ని నిర్మిస్తా మని ప్రకటించారు అప్పటి పాలకులు. తొలగించారు, కానీ నిర్మాణం జరగ లేదు. తరువాత అప్పటి సీఎం రాజశేఖరరెడ్డి ఆక స్మిక మరణంతో ఈప్రాంతంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలు గడియార స్తంభం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయటంతో 2013లో నిర్మించారు. తిరిగి కొన్నేళ్లకే పక్కనే ఉన్న దుకాణాలు శిథిలమయ్యాయని వాటితోపాటు స్తూపాన్ని పునర్నిర్మిస్తామని చెప్పి కొత్త స్తంభాన్ని తొలగించారు. అంతే నేటికి ఆ ఊసే లేదు.

హామీగానే మిగిలింది.. గడియార స్తంభం ఏర్పాటు చేయాలని ప్రజలు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన అప్పటి ఎమ్మెల్యే కరణం బలరాం ప్రజల ఆకాంక్షల మేరకు నెలరోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కానీ నెరవేరలేదు. ప్రస్తుతం పురపాలక సంఘానికి నూతన సారథ్యం ఏర్పడింది. పాలకులు ఈ చిహ్నాన్ని ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి.

ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలి.. గడి యార స్తంభం అనేది చీరాల ప్రజల సెంటిమెంటు. ఇక్కడ ఇది లేకపోవటం తీరని లోటు అని న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎ.పుల్లయ్య నాయుడు అన్నారు. పాలకులు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి.

చరిత్రాత్మక గుర్తు చెరిపేస్తారా.. చీరాల అంటే టక్కున గుర్తొచ్చేది గడియార స్తంభం కూడలి అని పట్టణ వాసి వి.ఆది నారాయణ అన్నారు. అంతటి ప్రాము ఖ్యత కలిగిన ఈ చరిత్రాత్మక గుర్తును చెరిపేస్తారా? నాయకుల స్వార్థం కోసం ప్రజల మనోభావాలు దెబ్బతీస్తారా.

నేటి నుంచి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం

సంచులు చూపుతున్న కమిషనర్ రవీంద్ర

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో శని వారం నుంచి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ సంచుల వాడకం నిషే ధిస్తున్నట్లు కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. పట్టణంలో ప్రతిరోజూ 19 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతోందని, ఇందులో 10 కిలోల ప్లాస్టిక్ సంచులు విక్రయాలు జరుగుతున్నట్లు చెప్పారు. శనివారం నుంచి రోజూ రెండు దుకాణాల యజమానులకు అవగా హన కల్పిస్తామని, డిసెంబరు నుంచి అపరాధ రుసుం విధిస్తామని వివరించారు.

✦ ఇందిరానగర్‌కు చెందిన వృద్ధురాలు షేక్ మీరాబి తన పింఛన్ పునరుద్ధరణ కోసం కమిష నర్ డి.రవీంద్రను కలిసింది. ఆమె దరఖాస్తును మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకట మురళి దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచన మేరకు అర్హతలన్నీ పరిశీలించి ఆగస్టు తరువాత పింఛన్ పునరుద్ధరిస్తారని కమిషనర్ చెప్పారు.

అంతా మా ఇష్టం అడిగేదెవరు?

ప్రధాన ద్వారం ముందు నిలిపిన కార్లు

చీరాల, న్యూస్‌టుడే: పట్టణంలో నిబంధ నలు అమలు చేయాల్సిన అధికారులే నిబంధ నలు పట్టించుకోవడంలేదు. అంతా మా ఇష్టం మమ్మల్ని అడిగేదెవరన్నట్లు తమ కార్లను అడ్డ దిడ్డంగా నిలుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చీరాల పురపాలక సంఘానికి నిత్యం వివిధ అవసరాల కోసం ప్రజలు, నాయ కులు వస్తుంటారు. కార్యాలయం లోపలికి వెళ్ల టానికి ఒక్కటే ద్వారం. ఇక్కడ అధికార పార్టీ నాయకులు, అధికారులు తమ వాహనాలు అడ్డంగా నిలపటంతో లోనికి వెళ్లేవారు ఇబ్బంది పడుతు న్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సందర్శకులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

చీరాల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నా మని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. శుక్ర వారం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అర్జీలు స్వయంగా తీసుకున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కొండయ్య మాట్లాడుతూ సుపరిపాలనలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమ స్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నా మన్నారు. ఎప్పుడు సమస్య వచ్చినా నేరుగా తనను కలవొచ్చని తెలిపారు. ప్రజాదర్బా ర్‌కు 220 అర్జీలు వచ్చాయని నేతలు తెలి పారు. వాటిలో పింఛన్ల కోసం 45, ఇళ్ల స్థలాలకు 165, ఇతర సమస్యలు 10 వచ్చా యన్నారు. గంజి పురుషోత్తం, మంగపతి, కారంపూడి పద్మిని పాల్గొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం

అద్దంకి, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని 15వ వార్డులో శుక్ర వారం సాయంత్రం ఇంటింటి నిర్వహిం చారు. ఆ వార్డు తెదేపా సమన్వయకర్త మందారి మురళీను దాకర్, నియోజకవర్గ పార్టీ నాయకులు అంకం నాగరాజు నేతృ త్వంలో కొత్తపేట, పోలీస్‌స్టేషన్ బజారు తదితర ప్రాంతాల్లోని ఇళ్ల వద్దకు నేతలు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏఎంసీ సంచాలకులు కరిచేటి వెంకట సుబ్బారావు(రీను), బాజాల రవికుమార్, విద్యాసాగర్, బొప్పూడి లక్ష్మి నారాయణ, సామా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందిస్తున్న తెదేపా నేతలు

ఎస్టీయూ కమిటీ ఎన్నిక

ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

చీరాల, న్యూస్‌టుడే: ఎస్టీయూ చీరాల మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా బత్తుల వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కట్టా సుబ్బారావు, ఆర్థిక కార్యద ర్శిగా ప్రకాశరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా వరవార్డి, ఉపా ధ్యాయినీ కన్వీనర్‌గా టి.ప్రభాకరరావు, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.ఏసురత్నం, వెంకటేశ్వర్లు, సుబ్బారావుతో పాటు ఉపాధ్య క్షులు, కార్యదర్శులను ఎన్నుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? సినిమాహాళ్ల కూడలిలో రహదారులపైనే మాంసం విక్రయిస్తున్నారు. కోళ్లు, ఇతర జంతువుల వ్యర్థాలను పక్కనే కాలువల్లో వేయడంతో దుర్గంధం వెలువడుతోంది. శ్రీనివాసరావు, వ్యాపారి, ఇంకొల్లు

✔ మాంసం దుకాణాల నిర్వహణకు ప్రత్యేక స్థలం కోసం అన్వేషిస్తున్నాం. త్వరలో వాటిని ఆ ప్రాంతానికి తరలిస్తాం. - రామసుబ్బారెడ్డి కార్యదర్శి, ఇంకొల్లు -న్యూస్‌టుడే, ఇంకొల్లు.

? మండలంలోని వివిధ గ్రామాలను కలిపే లింకు రోడ్లన్నీ గుంతలమయమై అధ్వానంగా మారాయి. ప్రజలు రాకపోక లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - సురేష్, మార్టూరు

✔ నిధులు ప్రతిపాదించి లింకురోడ్ల అభివృద్ధికి కృషి చేస్తాం. ప్రస్తుతం వీటి నిర్మాణాలకు నిధులు మంజూరు కావాల్సి ఉంది. - శ్రీనివాసరావు, ఎంపీడీవో, మార్టూరు. - న్యూస్‌టుడే, మార్టూరు.

తొలగిన చెత్త

వేటపాలెం: వాసవీ కాన్వెంట్ ఎదురుగా చెత్తను నాలుగు రోజుల కొకసారి సేకరిస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి శుక్రవారం తీసుకొచ్చారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి బాలిగ సురేంద్ర పారిశుద్ధ్య సిబ్బందిని పంపి, అక్కడ చెత్తను తీయించి సమస్యను పరిష్కరించారు.

కారంచేడు: కొమ్మమూరు కాలువ ఎడ మగట్టుపై చెత్తాచెదారం పడేయటంతో నీరు కలుషితమయ్యే అవకాశం ఉండ టంపై శుక్రవారం 'మేమున్నాం...మీకు తోడుగా'లో ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో వి.రామ్మోహనరావు పంచాయతీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి చెత్తా చెదారం తొలగించేలా చేశారు. సమస్యకు పరి ష్కారంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

వెలిగిన వీధి దీపం

అద్దంకి, న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై భవానీ కూడలి వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ వీధి దీపాలు శుక్రవారం సాయంత్రానికి వెలిగాయి. 'మేమున్నాం-మీకు తోడుగా' వార్త ప్రచురితమైన నేప థ్యంలో గుత్తేదారు వీధి దీపాలకు మరమ్మతులు జరిపిం చారు. దీంతో సాయంత్రానికి వీధి దీపాలు వెలిగాయి.

చెత్త తొలగింపు

ఈనాడు స్పందన

బల్లికురవ, న్యూస్‌టుడే: బల్లికురవ చెరువు వద్ద రహ దారి పక్కన చెత్త(వ్యర్థాలు) ఇటీవల తొలగించగా మళ్లీ అక్కడే వేశారు. దీనిపై ఈనాడులో 'చెత్త తొలగించారు.. అక్కడే వేస్తున్నారు!' అనే శీర్షికన కథనం గురువారం ప్రచురితమవ్వగా అధి కారులు స్పందించారు. ఈవోఆర్డీ సుమతి, పంచాయితీ ఇన్‌ఛార్జ్ సుబ్రా హ్మణ్యం శుక్రవారం మధ్యాహ్నం జేసీబీ సాయంతో తొలగించారు. అలాగే నిర్దేశించిన స్థలంలోనే చెత్తను వేయాలని సిబ్బందిని ఆదేశించారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక ఉన్నత పాఠశా లలో తరగతి గదుల భవనాన్ని రూ.1.49 కోట్లతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పూర్తి చేయించటం అభినందనీయమని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నేత, సీనియర్ న్యాయ వాది విన్నకోట సత్యప్రసాద్ అన్నారు. ఆయన శుక్ర వారం బాపట్లలో మాట్లాడారు.

వాన పడింది.. రైతు మోము మురిసింది

అద్దంకి, సంతమాగులూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఎట్టకేలకు శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. జూన్ నెలారంభంలో కురవాల్సిన వర్షం 45 రోజుల తరవాత పడటంతో దీని కోసం ఎదురు చూస్తున్న రైతుల సంతో షానికి అవధుల్లేకుండా పోయాయి. ఉదయం 3.45 గంటల నుంచి అద్దంకి, జె.పంగు లూరు, కొరిశపాడు మండలాల్లో ఆరు సెం.మీ. పైగా వర్షం కురి సింది. అద్దంకి ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రాంగణం నీళ్లతో నిండింది. ఆర్టీసీ బస్టాండ్, మాధవస్వామి గుడి ప్రాంగణాల్లో సిమెంటు రోడ్లపై నీరు నిలిచింది. ఎడ తెరపి లేకుండా నాలుగు గంటల పాటు కురవడంతో పొలాలన్నీ పదునెక్కాయి. ఇప్పటికే బోర్ల కింద సాగు చేసిన మొక్కజొన్న, పసుపు తదితర పంటల రైతులు పొలాలకు వెళ్లి వర్షం కురిసిన ప్రాంతాల్లో పరిశీలన చేసుకుంటున్నారు. అద్దంకి. జె.పంగులూరు వ్యవసాయాధికా రులు వెంకటకృష్ణ, సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ అన్ని రకాల పంటల సాగుకు అను కూలంగా వర్షం కురిసిందన్నారు. ఈ ఏడాది మిరప ధరలు ఆశాజనకంగా లేకపో యినప్పటికీ సంతమాగులూరు మండలంలో సంప్రదాయ రీతిలో సాగు చేసే రైతులు మిరప నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు. అత్యధికంగా షేడ్ నెట్‌లు ఉన్న కొమ్మాల పాడు, మక్కెనవారిపాలెం గ్రామాల్లో మిరప నారుమళ్ల సాగుకు సిద్ధపడుతున్నారు. ఇంకొల్లు మండలంలో భారీ వర్షం కురిసింది. గాలులతో కూడిన వర్షానికి ఇంకొల్లు ఆటోనగర్ సమీపలో విద్యుత్తు తీగ తెగిపడింది. వేకువన కావటంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తమై మరమ్మతులు చేశారు.

మాధవస్వామి గుడి వద్ద రోడ్డుపై నిలిచిన నీరు

పరామర్శించారు.. బెదిరించలేదు

నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే: పంట ఉత్పత్తులను పాడుచేసుకోవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫోన్‌లో పరామర్శిస్తే... అంతటి మంచి విషయాన్ని తప్పుగా ఎవరో బెదిరించారంటూ సాక్షి దినపత్రిక కథనాలు ప్రచురించటాన్ని ఇకనైనా మానుకోవాలని కారంచేడు మండలం యర్రంవారిపాలెం నివాసి, నూతలపాడు రైతు గుదిబండ సుబ్బారెడ్డి హితవు పలికారు. నూతలపాడు గ్రామంలో తాను నిల్వచేసుకున్న పొగాకు గోదాం వద్ద శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, సాక్షిలో వచ్చిన కథనాన్ని ఖండించారు.

చినుకు పడితే ఇళ్లలోకే నీరు

తిమ్మనపాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: పక్కనే జాతీయ రహ దారి, ఎదురుగా ఇండస్ట్రి యల్ గ్రోత్ సెంటర్.. దేశంలోని ఎంతో మంది ఈ ప్రాంతానికి వచ్చి పని చేసుకుంటారు. ఇవేమి కొరిశపాడు మండలం తిమ్మనపాలెం ఎస్సీకాలనీ వాసుల పరిస్థితులను మార్చలేదు. సుమారు 120 కుటుం బాలు, 600 మందికి పైగా జనాభా ఉండే ఈ కాలనీలో చినుకు పడితే నీరు ఇళ్లలోకి చేరుతుంది. కారణం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమే. కాలనీలో కొన్ని వీధుల్లో మురుగు కాలువలు ఉన్నా నిరుపయోగం. దీంతో వర్షం పడిన ప్రతిసారి నీరు ఇళ్లలోకి చేరుతుంది. ఆ నీటిలో నుంచి పాములు, విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. వర్షపు నీటికి తోడు మురుగు నీరు ఇళ్లలోకి చేరడంతో భరించలేని వాసన వస్తోందని తెలిపారు. 30 ఏళ్ల నుంచి వర్షం పడితే మా కాలనీ పరిస్థితి దారుణంగా మారుతోంది. సమస్యను మంత్రి గొట్టి పాటి రవికుమార్ దృష్టికి ఇటీవల తీసుకెళ్లాం, ప్రజాప్రతినిధులు, అధికా రులు స్పందించి మాకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బురదలోనే మంచాలు, గృహోపకరణాలు

తోడుకోవాల్సిందే

చిన్న వర్షం పడితే ఇంటి లోపలకి నీరు చేరుతుంది. చుట్టూ నీరు నిలుస్తోంది. భర్త, ఇద్దరు పిల్లలు చనిపోయారు. 65 ఏళ్ల వయసులో ఒంటరిగా జీవిస్తున్నాను. సమ స్యను పరిష్కరించాలని వచ్చిన ప్రతి అధికా రిని వేడుకున్నాను. ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. ఇంటి నుంచి బయటకు రావాలన్నా నీటిలోనే నడిచి రావాల్సి వస్తుంది. కాలనీలో కాలువలు నిర్మించి మా సమస్యను పరిష్కరించాలి.

-అన్నంగి చెంచమ్మ, ఎస్సీ కాలనీ

ఇంటి చుట్టూ నిలిచిన నీటిలోనే నడుస్తున్న అన్నంగి చెంచమ్మ

రేషన్ డీలర్ రాజీనామా

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు చెంచు కాలనీలోని 49వ నంబర్ చౌకడిపో దుకాణదారు స్వచ్ఛందంగా రాజీనామా చేసి నట్లు తహసీల్దారు పి.బ్రహ్మయ్య శుక్రవారం తెలిపారు. వ్యక్తి గత కారణాలతో తాను రాజీనామా చేస్తున్నానని దుకాణం నడుపుతున్న సయ్యద్‌రేష్మా తెలుపుతూ సివిల్‌సప్లయ్ అధికారు లకు లేఖ అందించారని చెప్పారు. ఈ మేరకు ఉన్నతాధికారు లకు సమాచారం పంపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సమాజంపై అవగాహన అవసరం

పర్చూరు, న్యూస్‌టుడే: సమాజంలోని మంచి, చెడుపై బాలికలు అవగాహన పెంపొందించుకోవాలని సీడీపీవో జి.సుభద్ర చెప్పారు. శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని బాలికలకు విద్య, ఆరోగ్యం, పరిశు భ్రత, బాల్యవివాహాల నివారణపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలు ఆపద సమయంలో 1098 టోల్ ఫ్రీ నంబర్‌ను వినియోగించు కుని భద్రత పొందవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.నాగిరెడ్డి, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌గా సౌమ్య బాధ్యతల స్వీకరణ

డాక్టర్ సౌమ్య

పర్చూరు, న్యూస్‌టుడే పర్చూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిం టెండెంట్‌గా డాక్టర్ జె.సౌమ్య నియ మితులయ్యారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆమెకు పలు వురు వైద్యశాల సిబ్బంది అభినందనలు తెలిపారు

సహకార సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పావులూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: పావులూరు సహకార సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా నారిశెట్టి రాంబాబు, డైరెక్టర్లుగా కె.తాతారావు, గుంజి నాగేశ్వ రరావు ప్రమాణం చేశారు. పర్చూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, సహకార సంఘ అధికా రులు సుభాని, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, సర్పంచి లూథియమ్మ, నీటి సంఘం అధ్యక్షుడు వెంకట్రావు, తెదేపా నాయకులు హనుమంతరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చిన్న, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధ్యక్షుడు రాంబాబు

అటవీ భూములకు ధ్రువపత్రం ఇవ్వలేం

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండల పరిషత్ సమావేశపు భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వ హించారు. విద్య, వైద్యం, విద్యుత్తు, గృహ నిర్మాణం, ఆర్డ బ్ల్యూఎస్, అంగన్‌వాడీ శాఖలపై ఎంపీపీ, మండల ఉపాధ్య క్షుడు కె.బాబూరావు, సర్పంచులు ఎ.బ్రహ్మానందరెడ్డి, ఎన్. కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్‌షా అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు బి.అజయ్‌బాబు, కోటేశ్వర రావు, డాక్టర్ సాయిశ్రీచరణ్, సింగయ్య, రాజశేఖర్, బసవ రాణి, సులోచనరాణి సమాధానాలు ఇచ్చారు. అడవీధిపాలెం లోని అటవీశాఖ పరిధిలో గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లను నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్న 52 మందికి పొజి షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని మోటుపల్లి సర్పంచి వడ్లమూడి సాంబశివరావు కోరగా వాటిని రెవెన్యూ సిబ్బంది పరిశీలిం చారని, అటవీ శాఖ పరిధిలోని వారికి, సొన పోరంబోకు భూముల్లోని వారికి నిబంధనల ప్రకారం ఇవ్వలేమని తహ సీల్దార్ జె.ప్రభాకరరావు సమాధానం ఇచ్చారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు వివరణ కోసం సంజాయిషీ నోటీ సులు పంపుతున్నట్లు ఎంపీడీవో ఎన్.విజయ తెలిపారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

చీరాల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్‌బాబు డిమాండ్ చేశారు. పేరాలలోని గోలి సదాశివరావు కల్యాణ మండపంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. బీరక సురేంద్ర, జైసన్‌బాబు, గవిని శ్రీను, మేరిబాబు, చిరంజీవి, అనీల్, ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాల పంపిణీ

చినగంజాం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉచితంగా అందజేసిన వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవోలు-1,2 అజయ్ బాబు, కోటేశ్వరరావు అన్నారు. బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష సమకూర్చిన రూ.57 వేల విలువైన మూడు వీల్‌ఛైర్లు, నాలుగు వినికిడి యంత్రాలను కొత్తగొల్లపాలెం, సంతరా వూరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రత్యేకావసరాల విద్యార్థులకు ఉచితంగా శుక్రవారం అందజేశారు. సహిత ఉపాధ్యాయులు బాలకృష్ణ, నాగార్జున, సుబ్బరాజు, ఎంఆర్‌సీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంగులూరు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20న ఒంగోలు ఉపాస్ వైద్యశాల సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించను న్నట్లు తాళ్లూరి రామాంజనేయులు తెలిపారు.

బైకు చోరీపై కేసు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని భగవాన్‌రా జుపాలేనికి చెందిన చింతలచెరువు పోతురాజు ఈ నెల 2న ముప్పవరంలోని కిరాణా దుకాణంలో సరకులు తీసుకునేం దుకు వచ్చాడు. వాహనం దుకాణం ముందు నిలిపి సరకులు తీసుకొని వచ్చేసరికి బైకు అపహరణకు గురైంది. దీనిపై రేణింగవరం పోలీసు స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదకరంగా నియంత్రిక

యద్దనపూడి, న్యూస్‌టుడే: యద్దనపూడి పంచాయతీ పరిధిలోని చిలుకూరివారిపా లెంలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదభరితంగా మారింది. దీన్ని పట్టించుకునే వారు లేక స్తంభాలు మెలికలు తిరిగి ఎప్పుడు నేలవాలు తుందో తెలియని దుస్థితి నెలకొంది. రోడ్డు వెంబడే ఉన్న ఈ నియంత్రిక చట్రం తీగల ఆధారంతోనే ఉందని, చెట్లు, తీగలు అల్లుకుని ప్రమాదానికి సూచికగా మారిందని గ్రామ స్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధి కారు స్పందించి వెంటనే నియంత్రికకు మర మ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఔషధ మొక్కలతో సంపూర్ణ ఆరోగ్యం

తిమ్మాయపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే: ఔషధ మొక్కలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుం దని ఎంఈవో-2 శ్రీనివాస రావు అన్నారు. తిమ్మాయ పాలెం జడ్పీ ఉన్నత పాఠ శాల ఆవరణలో శుక్రవారం ఐఈఈఆర్‌డీ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు పెంట్యాల గంగాధర్ అధ్యక్షత వహించారు. బడి ఆవరణలో 30 వేర్వేరు రకాల మొక్కలు నాటారు. బత్తుల కిరణ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎంఈవో-2 శ్రీనివాసరావు

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఈపూ రుపాలెం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ జిల్లా గవర్నర్ గాయత్రి, ఇతర ప్రతినిధులు రాఘ వేంద్రరావు, రవి కుమార్ పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన పెంచుకోండి

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన పెంచడం ద్వారా తమను తాము రక్షించుకు నేలా చేయవచ్చని గ్రామీణ సీఐ శేష గిరిరావు పేర్కొన్నారు. చీరాల మండలం వాడరేవు ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు సబ్ డివిజన్ శక్తి టీం, రూరల్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మంచి, చెడు స్పర్శలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం చేప ట్టారు. బాల్య వివాహాల గురించి సమాచారం ఇస్తే వెంటనే స్పందించి బాలికలకు న్యాయం చేస్తామన్నారు. గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్, శక్తి టీం ఎస్సై హరిబాబు, ఇతర పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు

(c) eenadu

చొరవ చూపితే.. చకచకా ప్రగతి

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు.. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పట్టాలెక్కిస్తున్నారు. ఏడాదిలోనే హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) లైనింగ్, విస్తరణ చేసి.. కుప్పానికి కృష్ణా జలాలు తెప్పిస్తున్నారు.

ప్రతిపాదనలకు సీఎం ఆమోదిస్తే అభివృద్ధి పరుగులు



కబ్జాదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తేనే దారిలోకి

కష్టాల్లో ఉన్న మామిడి రైతులకు ప్రభుత్వమే కిలోకు రూ.4 చొప్పున అదనంగా చెల్లించి ఆదుకుంది. కృష్ణపట్నం పారిశ్రామిక నగరం (క్రిస్ సిటీ)లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేసింది. ఇదేవిధంగా ఎంఎస్‌ఎంఈలకు రాయితీలు, తిరుపతి స్మార్ట్ సిటీ పనుల పూర్తి, నింద్రలోని చెరకు రైతులకు చేయూతనివ్వాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జగన్ పాలనలో రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీలో 30 ఎకరాల ప్రభుత్వ, చెరువు భూములను నాటి ప్రజాప్రతినిధి, అనుచరులు కొట్టేశారు. రేణిగుంట తహసీల్దారు కార్యాలయం వెనుక పది ఎకరాల భూమినీ అన్యాక్రాంతం చేశారు. శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లోనూ వైకాపా నేతలు ప్లాట్లు అమ్ముకున్నారు. ఏర్పేడు, తొట్టంబేడులోనూ విలువైన భూములు ఆరగించారు. గుడిపాల మండలం నారగల్లులో దాదాపు 200 ఎకరాల పశువుల మేత భూమి కబ్జాకు గురైంది. వీటన్నింటినీ స్వాధీనం చేసుకోవాలి.

విలువైన భూములు కొట్టేసినా

పర్యాటకానికి ఊపిరిలూదితే..

తిరుపతి జిల్లాలో పారిశ్రామిక రంగం తర్వాత పర్యాటకం నుంచే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఇప్పటికే ప్రతిపాదించిన తూపిలిపాలెం, మల్లెమడుగు, తలకోన, మామండూరు ప్రాంతాల్లో భూములు గుర్తించడంతోనే సరిపెట్టారు. వీటికి ప్రభుత్వపరంగా సహకారం అందించి ప్రైవేటు వ్యక్తులు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహం అందించాలి. చిత్తూరు జిల్లాలో పులిగుండు, మల్లప్పకొండ, ననియాల, కైగల్‌ను అభివృద్ధి చేయాలి.

స్మార్ట్‌సిటీకి చేయూతనందిస్తే..

2016లో తెదేపా హయాంలో తిరుపతి స్మార్ట్ సిటీ పనులు మొదలయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.500 కోట్లు, స్థానిక సంస్థ నుంచి రూ.1,093 కోట్లు విడుదల చేయాలి. వైకాపా పాలనలో రాష్ట్ర వాటా జమ చేయలేదు. ఈ ఏడాది జూన్‌తో స్మార్ట్ సిటీ పథకం నిలిచిపోయింది. అసంపూర్తి పనులకు కూటమి సర్కార్ చేయూతనందించాలి. డబ్బులొస్తే సమీకృత భవన నిర్మాణం, మల్టీ లెవల్ కారు పార్కింగ్ వంటి ప్రాజెక్టు పనులు కదులుతాయి.

చెరకు బకాయిలు విడుదలయ్యేలా..

నింద్రలోని నేటమ్స్ షుగర్స్ చెరకు రైతులకు రూ.36 కోట్ల బకాయిలు విడుదల చేయాలి. రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) యాక్టు ప్రయోగించి అన్నదాతలకు ఈ మొత్తం చెల్లిస్తామని ప్రకటించినా ఆచరణలోకి రాలేదు. న్యాయపరమైన ఇబ్బందులు తొలగించాలి.

ఎంఎస్‌ఎంఈలకు రాయితీలెప్పుడు?

ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వం నుంచి త్వరగా రాయితీలు ఇస్తే ఔత్సాహికులు ముందుకొస్తారు. తిరుపతి జిల్లాలో రూ.1.15 కోట్లు, చిత్తూరు జిల్లాలో రూ.కోటి సబ్సిడీ రావాలి. పీపీపీ విధానంలో విజయపురం మండలం కోసలనగరం పారిశ్రామిక పార్కు అభివృద్ధిపై శ్రద్ధ తీసుకుంటే అనతికాలంలోనే పెట్టుబడులొస్తాయి.

అలిపిరిలో బేస్ క్యాంప్‌నకు ఆటంకాలు

తిరుమలలో రద్దీ తగ్గించేందుకు అలిపిరిలో బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భూములు కూడా గుర్తించినా వాటిని ముంతాజ్, దేవలోక్ ప్రాజెక్టులకు కేటాయించారు. దీంతో ఈ ప్రాజెక్టుకు ఆటంకాలు ఎదురయ్యాయి. రద్దు చేసిన భూములనే అలిపిరి బేస్ క్యాంప్‌కు ఇస్తే కొండపై వసతికి ఇబ్బంది ఉండదు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

తిరుపతి (తితిదే, కపిలతీర్థం): తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామి ఆలయానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను తితిదే ఈవో శ్యామలరావు, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం వేర్వేరుగా అధికారులతో కలిసి పరిశీలించారు.

అలసత్వం ప్రదర్శించొద్దు: సీఎం పర్యటనలో అలసత్వం ప్రదర్శించవద్దని తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. శుక్రవారం పోలీసు కవాతు మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటనకు నలుగురు అదనపు ఎస్పీల పర్యవేక్షణలో పది మంది డీఎస్పీలు, 41 మంది సీఐలు, 288 హెచ్‌సీలు, 729 మంది కానిస్టేబుళ్లు హోంగార్డులు విధులు నిర్వహిస్తారన్నారు.

తిరుచ్చిపై
శ్రీపద్మావతీదేవి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.

WANTED SAFETY OFFICERS FOR A SEAFOOD PROCESSING PLANT
COMPANY NAME - ROYALE MARINE IMPEX PVT LTD
Kavurivaripalem, Chirala Mandal, Bapatla District - 523166
Qualification:
Degree or Diploma in Engineering
(Preferably Industrial Safety)
1 Year regular diploma in industrial safety
2+ Years relevant experience
SALARY AS PER INDUSTRY STANDARDS
Contact: 7680903360, 7680903366
email: humanresources@royalemarineimpex.com

ఏనుగుల దారి మళ్లించేలా..!

అడవుల్లో సోలార్ లైట్ రిఫ్లెక్టర్ల ఏర్పాటు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: ఏనుగులు, ఇతర జంతువులు పల్లెల వైపు రాకుండా అడవుల్లో సోలార్ లైట్ రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు అటవీశాఖ తూర్పు విభాగం ఎఫ్‌ఆర్వో థామస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రూ.12,500 విలువ చేసే పది లైట్లను రాష్ట్ర అటవీశాఖ అందజేసిందన్నారు. వీటిని పొలాల సమీపంలో ఏనుగులు, అటవీ జంతువులు ఎక్కువగా తిరిగే కల్లూరు, దేవళంపేట, కోటపల్లె, ఫైపల్లె, సైజలగుంట, కమ్మపల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పోల్ ఏర్పాటు చేసి అందులో లైట్లు పెడతామని, వాటిలో నుంచి తేనెటీగల శబ్దంతో పాటు, తెల్లటి రంగులో వెలుతురు వస్తుందన్నారు. వెలుతురు జంతువుల కళ్లలో పడితే అటువైపు రావని, వీటిని అప్ అండ్ డౌన్ రొటేషన్ పద్ధతిలో వాడుకోవచ్చని వివరించారు.

ప్రభుత్వం పెంచితే.. వ్యాపారులు తగ్గిస్తున్నారు..!

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మామిడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ధర ప్రకటించి కిలోకు రూ.4 ప్రోత్సాహక నగదు ఇచ్చేలా నిర్ణయించింది. అయితే పలమనేరులో మామిడి వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ర్యాంపుల వద్ద వారు నిర్ణయించిన ధరకే కాయలను అమ్మేలా చేస్తున్నారు. పట్టణ సమీపంలో నాగమంగళం వద్ద నాలుగు ర్యాంపులు ఉండగా.. పెంచిన ధరల ప్రకారం తోతాపురి టన్ను రూ.8 వేలకు వ్యాపారులు కొనుగోలు చేయాలి. కానీ వ్యాపారులంతా సిండికేటై.. టన్నుకు రూ.వెయ్యి తగ్గించారు. రైతులు ప్రశ్నిస్తే 'మేమిచ్చేది ఇంతే' అంటున్నారు. రైతులు చేసేది లేక వారు చెప్పిన ధరకే కాయలు విక్రయిస్తున్నారు. ఈ విషయమై పలమనేరు హార్టికల్చర్ అధికారిణి మౌనిక మాట్లాడుతూ.. ధర తగ్గిస్తున్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.



మామిడి కాయలు లోడు చేస్తున్న దృశ్యం

రెస్కో.. రైతుల కష్టాలు తెలుసుకో..!

డిపాజిట్లు కట్టి నెలలు గడిచినా అందని నియంత్రికలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కుప్పంలో రెస్కో ఏర్పాటైంది. అలాంటి రెస్కోలో అధికారుల అలసత్వమో ఏమో తెలియదు గానీ డిపాజిట్లు కట్టి నెలలు గడుస్తున్నా... వ్యవసాయ సర్వీసులకు విద్యుత్తు నియంత్రికలను సకాలంలో అందించలేకపోతున్నారు. అప్పులు చేసి బోర్లు వేసుకున్న రైతన్నలు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి కుప్పంలో కొనసాగుతోంది.

కుప్పం రెస్కో కార్యాలయం

డబ్బు కట్టి.. ప్రదక్షిణ చేస్తూ..

- కుప్పం మండలం కృష్ణదాసనపల్లి పంచాయతీ వరమనూరులో రైతు తిమ్మరాయప్ప అప్పులు చేసి మార్చిలో బోరుబావి తవ్వించి.. మోటారు అమర్చారు. విద్యుత్తు కోసం ఏప్రిల్ 17న రూ.59 వేలు రెస్కో కార్యాలయంలో డిపాజిట్ చేశారు. మూడు నెలలు గడుస్తున్నా 25 కేవీ పరివర్తకం అందించలేదని రైతు వాపోతున్నారు. విధిలేక కొంత దూరంలో ఉన్న లైను నుంచి సర్వీసు వైరుతో కరెంటు తీసుకొని మోటారు వినియోగిస్తున్నారు.
- కుప్పం మండలం ఉర్లఓబనపల్లికి చెందిన మునెప్ప 25 కేవీ విద్యుత్తు నియంత్రిక కోసం మే 16న రూ.40 వేలు చెల్లించారు. రెస్కో యంత్రాంగం స్పందించకపోవడంతో పక్క రైతు పరివర్తకం నుంచి కనెక్షన్ తీసుకున్నారు.
- గుడుపల్లె మండలం దాసమానిపల్లెకు చెందిన ఓ మహిళా రైతు తన పొలంలో తవ్వుకున్న బోరుబావికి వ్యవసాయ విద్యుత్తు సర్వీసు కోసం మే 23న రూ.76 వేలు డిపాజిట్ చెల్లించినా.. ప్రదక్షిణ తప్పడం లేదు.

ప్రతి రైతుకు అందిస్తాం

రెస్కో పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. ఏప్రిల్ 15 వరకు డిపాజిట్లు కట్టిన ప్రతి రైతుకు ట్రాన్స్‌ఫార్మర్లు అందించాం. ఆ తర్వాత డిపాజిట్లు చెల్లించిన వారికి ఈ నెల 21న అందిస్తాం.

- సోమశేఖర్, రెస్కో ఎండీ, కుప్పం

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
లీడ్ బ్యాంక్, చిత్తూరు
WANTED/ కావలెను
చిత్తూరు నందు గల ఇండియన్ బ్యాంక్ వారి ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుటకు కౌన్సిలర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది.
అర్హత
1. వయస్సు 25-65 సం॥లు
2. ఏదేని కమర్షియల్ బ్యాంక్, RBI,NABARD,SIDBI మరియు ఇతర ఆర్థిక సంస్థల నందు పదవీ విరమణచేసినవారు.
3.కనీసం 5 సం॥ ఆఫీసరుగా పనిచేసిన అనుభవం, రూరల్ బ్యాంకింగ్/ నూతన ప్రభుత్వ పథకాల మీద అవగాహన ఉండవలెను.
4.కంప్యూటర్ పరిజ్ఞానం మరియు తెలుగు మాట్లాడగలిగిన వారు.
5.ఇతర వివరాలకు లీడ్ డిస్ట్రిక్టు మేనేజర్‌ను సంప్రదించగలరు.
వేతనం
రూ.18000/-(CONSOLIDATED) + TA + ఇతర భత్యములు
ఆసక్తి కలిగిన అర్హులు ఈ క్రింది చిరునామలో సంబంధిత సర్టిఫికెట్లను 25-07-2025 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించవలెను.
*ఏదేని దరఖాస్తు తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలవు. *అప్లికేషన్ కొరకు ఈ క్రింది వెబ్‌సైటును సంప్రదించగలరు.
Scan QR code for more information
Indian Bank Lead Bank Cell
10.03.74,Ground floor,PVN Complex,Beside MAX Showroom, Sesha peeran street,CHITTOOR. Ph 9490690274.
https://www.indianbank.in/career/

శ్రద్ధాంజలి

మాటలకందని మంచితనంతో ...
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం,
ప్రేమానురాగాలతో మా హృదయాలలో
సుస్థిర స్థానాన్ని పొంది విశ్రమించిన
మా ఇంటి దీపం
శ్రీమతి పులివర్తి లక్ష్మీభారతి గారు
18-07-2025వ తేది శుక్రవారం స్వర్గస్తులైనారు.

తదుపరి వీరి దహనక్రియలు
19-07-2025వ తేది శనివారం మ॥ 2.30 ని॥లకు
పాకాల (మం), ఆదేనపల్లి పంచాయతీలోని మా స్వగ్రామం
పులివర్తివారిపల్లెలో అంత్యక్రియలు జరుగును.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ...

శోకతప్త హృదయాలతో ...
కుమారుడు
పులివర్తి నాని, ఎమ్మెల్యే, చంద్రగిరి
మరియు కుటుంబ సభ్యులు

కీ॥శే॥ శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి గారు
(భర్త లేట్ పులివర్తి నాగరాజు నాయుడు గారు)

(c) eenadu

పలమనేరు సూపర్‌బజార్ అధ్యక్షుడి ఇంట్లో చోరీ

పలమనేరు: పట్టణంలోని బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. కిట్టన్నమిషన్ వీధిలో ఉంటున్న బాలాజీ కుటుంబంతో సహా పది రోజుల కిందట హైదరాబాద్ వెళ్లారు. గురువారం అర్ధరాత్రి తిరిగొచ్చి కింది గదిలో నిద్రపోయారు. ఉదయం పనిమనిషి మిద్దెపైన పడక గదిలోని కిటికీ విరి చేసి ఉండటాన్ని గుర్తించి యజమానికి చెప్పింది. దుండగులు బీరువా తాళాలు పగులగొటి రూ.4 లక్షల నగదు, కిలో బంగారం, సీసీ కెమెరాలు చోరీ చేసినట్లు సమాచారం. శుక్రవారం ప్రత్యేక పోలీసు బృందం వివరాలు సేకరించింది.

మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో
ఆషాఢం డిస్కౌంట్ సేల్
916 KDM BIS హాల్‌మార్క్
అన్నీ బంగారు ఆభరణములపై తరుగు కేవలం
4.99%
916 KDM BIS హాల్‌మార్క్
రాళ్ల ఆభరణాలపై తరుగులు, కూలీలు,
రాళ్ల ఛార్జీలు లేకుండా పొందే సువర్ణ అవకాశం.
వెండి వస్తువులపై తరుగు కూలీలు లేవు.
ప్రతి ఆదివారం షాపు తెరచి ఉండును.
కాకర్లవారివీధి, చిన్నబజార్, నెల్లూరు.
Cell: 9393 770 990, Ph: 0861-2327549

సూత్రధారులు ఎవరు..?

- ❖ కింది స్థాయి ఉద్యోగులే బలయ్యారా
- ❖ పూర్వ అధికారిణి పాత్రపై ఆరోపణలు

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు మహిళా మార్ట్ నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో అసలు సూత్రధారులు ఎవరనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకప్పుడు రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన పెనుమూరు మహిళా మార్ట్ ఇప్పుడు అవినీతిమయంగా మారడంతో ఇటు స్వయం సహాయక సంఘాల సభ్యులు, కింది స్థాయి సిబ్బందిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిధుల గోల్‌మాల్ విషయంలో పెద్దలను వదిలిపెట్టి కిందిస్థాయి సిబ్బందిని బలి చేశారనే విమర్శలు వస్తున్నాయి.

పెద్దల పాత్రపై విచారణ.. పెనుమూరు మహిళా మార్ట్ నిధుల దుర్వినియోగం విషయంలో పూర్తిస్థాయి విచారణ చేపట్టలేదనే మాటలు సంబంధిత సిబ్బంది అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిన మహిళా మార్ట్ నిధులు రూ.

పెనుమూరులోని మహిళా మార్ట్

60 లక్షల వరకు పక్కదారి పట్టినట్లు ఇటీవల అధికారులు చేపట్టిన విచారణలో వెలుగులోకి వచ్చింది. ఇందుకు బాధ్యులను చేస్తూ ఏపీఎం, సీసీలను సస్పెండ్ చేశారు. కొందరు సిబ్బందిని తొలగించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. నిధుల గోల్‌మాల్ విషయం నాటి పై అధికారులకు తెలియకుండా జరిగి ఉండదనేది వాస్తవం. గతంలో ఇక్కడ జిల్లా అధికారిణిగా పనిచేసి గతేడాది బదిలీపై జిల్లా నుంచి వెళ్లిపోయిన ఆమె పాత్ర ఎక్కువగా ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి.

వైకాపా నేతలతో అంటకాగి.. వైకాపా నేతలతో అంటకాగిన ఆ అధికారిణి గతంలో డీఆర్‌డీఏలో కీలకంగా వ్యవహరించారు. గతేడాది ఎన్నికల సమయంలో నాటి సీఎం జిల్లా పర్యటనకు వచ్చినపుడు.. ఓ నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధికి ప్రచార ఖర్చుల నిమిత్తం రూ.పది లక్షలు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయనే ప్రశ్న వ్యక్తమవుతోంది. నిధుల గోల్‌మాల్ విషయంలో పూర్తిస్థాయి విచారణ చేపడితే మరింత సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రస్తుత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జులై 19న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆఫర్ జులై 24వ తేదీ వరకు వర్తిస్తుంది.

మరిన్ని వివరాలకు
91547 72006
80080 02165
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

జిల్లా అగ్రి ల్యాబ్ స్వాధీనానికి చర్యలు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: చిత్తూరులోని జిల్లా వ్యవసాయ శాఖ ప్రయోగశాల(అగ్రి ల్యాబ్) భవనం స్వాధీనానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించారు. 'ఈనాడు'లో ఈ నెల 17న 'భవనం స్వాధీనంలో తాత్సారం' శీర్షికన కథనం ప్రచురితమైంది. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ ఆదేశాలతో శుక్రవారం అగ్రి ల్యాబ్ భవనాన్ని వ్యవసాయశాఖ సాంకేతిక అధికారి శ్రీకాంత్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ తేజేశ్వరరెడ్డి, గుత్తేదారు పరిశీలించి భవన నిర్మాణ స్థితిగతులను నమోదు చేసుకున్నారు. భవనం వద్ద కాపలా ఉండేందుకు ఇద్దరు వాచ్‌మెన్‌ల నియామకానికి వ్యవసాయశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని జేడీఏ తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్, ఇతర నిర్మాణానికి అవసరమైన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

ఎమ్మెల్యే పులివర్తి నానికి మాతృవియోగం

పాకాల: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి లక్ష్మీభారతి(84) చిత్తూరులోని వారి స్వగృహంలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కన్నుమూశారు. స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు, బంధుమిత్రుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని మధ్యాహ్నం స్వగ్రామమైన పాకాల మండలం పులివర్తివారిపల్లికి తీసుకొచ్చారు. తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు, పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, వీఎం థామస్, ఆరణి శ్రీనివాసులు, తుడా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆమెకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాని, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివర్తివారిపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.

లక్ష్మీభారతి (పాతచిత్రం)

నివాళి అర్పిస్తున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు

డీఈఈ సెట్ కౌన్సెలింగ్‌కు 13 మంది హాజరు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: డీఈఈ సెట్ కౌన్సెలింగ్‌కు 13 మంది హాజరయ్యారని డీఈవో వరలక్ష్మి తెలిపారు. స్థానిక డైట్‌లో డీఈఈ కోర్సులో ప్రవేశానికి సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల అసలు ధ్రువపత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఎంపికైన వారు ఆయా కళాశాలల్లో చేరడానికి అలాట్‌మెంట్ పత్రాలు అందజేశామని, కార్వేటినగరం ప్రభుత్వ డైట్‌లో తెలుగు మాధ్యమంలో ఐదుగురికి, ఆంగ్ల మాధ్యమంలో నలుగురికి, ప్రైవేటు డీఈడీ కళాశాలలో ఇద్దరికి అనుమతి ధ్రువపత్రాలు ఇచ్చామన్నారు. వైస్ ప్రిన్సిపల్ దామోదర్‌రావు, అధ్యాపకులు నాగరాజునాయక్, దశరథుడు, మునికృష్ణ, సూపరింటెండెంట్ కృపావతి పాల్గొన్నారు.

అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న డీఈవో వరలక్ష్మి

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	103
రిటైల్	125
లేయర్	112
బ్రాయిలర్	181
బ్రాయిలర్ స్కిన్ లెస్	206
లేయర్ మాంసం	190

'రోజా అవినీతి దందా అందరికీ ఎరుకే'

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరిలో గత వైకాపా పాలనలో మాజీ మంత్రి రోజా చేసిన అవినీతి దందా అందరికీ ఎరుకేనని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన తడుకు, పరమేశ్వర మంగళం పీఏసీఎస్‌ల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే విచ్చేసి మాట్లాడారు. కనీసం ఇంటి అద్దె రూ.12 వేలు చెల్లించలేని ఆమెకు నేడు చెన్నై, హైదరాబాద్, తిరుపతి, నగరిలో ఇళ్లు ఎలా వచ్చాయన్నారు. రాజంపేట నుంచి ఇసుక అక్రమ రవాణా గత ఐదేళ్లుగా కొనసాగుతోందన్నారు. అందులో నగరి వైకాపా కౌన్సిలర్ల ప్రమేయం ఉందని, ఇసుక అక్రమ రవాణా ద్వారా రోజుకు రూ.15 లక్షలు ఆర్జిస్తున్నారన్నారు. బియ్యం అక్రమ రవాణాలోనూ వీరు సిద్ధహస్తులన్నారు. అందరి లెక్కలు తేలుస్తామన్నారు. ఇసుక, మట్టి, బియ్యం, గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించానని, అందులో తెదేపా నాయకులకు ప్రమేయం ఉన్నా ఉపేక్షించవద్దని గట్టిగా చెప్పానన్నారు.

తోతాపురి రైతులు వివరాలు సరిచూసుకోండి

చిత్తూరు (వ్యవసాయం): తోతాపురి మామిడి రైతులు వారి వివరాలు రైతు సేవా కేంద్రాల్లో సరిచూసుకోవాలని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతా, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం వివరాలు సక్రమంగా ఉంటేనే ప్రోత్సాహక నగదు జమ అవుతుందని చెప్పారు. గుజ్జు పరిశ్రమలకు తరలించిన రైతుల వివరాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, వారు ఆర్ఎస్‌కేల సహాయకులను సంప్రదించాలని కోరారు.

ఎరువుల దుకాణాలపై విజి'లెన్స్'

రూ.6.13 కోట్ల సరకు విక్రయాల నిలిపివేత

తిరుపతి (నేరవిభాగం), జీడీనెల్లూరు, న్యూస్‌టుడే: ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విజిలెన్స్ దృష్టి సారించింది. తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్ నిఘా అధికారి కరీముల్లా షరీఫ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఐదు రోజుల్లో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని సుమారు 50 ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. విక్రయించకూడని ఎరువులు, పురుగు మందులు, రికార్డుల్లో పొందుపరచని ఎరువులు, తక్కువగా విక్రయ నమోదులను గుర్తించారు. బిల్లులు సరిలేని రూ.6.13 కోట్ల సరకు విక్రయాలు నిలిపివేశారు. దానికి సంబంధించిన రికార్డులు సమర్పించి అనుమతులు పొందాలన్నారు. విజిలెన్స్ అధికారులు వెంకటరవి, నరసింహారావు, వ్యవసాయ శాఖ అధికారులు ధనంజయరెడ్డి, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

విక్రయాలను పరిశీలిస్తున్న అధికారులు

పీఎఫ్ తుది మొత్తాల చెల్లింపు జాప్యాన్ని నివారించాలి

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: భవిష్యనిధి తుది మొత్తాల్లో జరుగుతున్న జాప్యం నివారించాలని ఎస్టీయూ నాయకులు విజ్ఞప్తి చేశారు. జడ్పీ కార్యాలయంలో సీఈవో రవికుమార్ నాయుడికి శుక్రవారం ఎస్టీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. జీపీఎఫ్ తరహాలో జడ్పీ పీఎఫ్ ఖాతాదారులకు ప్రతి నెలా చందాలు, జమకు సంబంధించి సంక్షిప్త సందేశాల సౌకర్యం కల్పించాలని, మిస్సింగ్ క్రెడిట్స్ నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని నియమించాలని, కారుణ్య నియామకాలు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో మిగిలిన జిల్లాల కంటే మన జిల్లా పీఎఫ్ ఖాతాల నిర్వహణ మెరుగ్గా ఉందని, తుది మొత్తాల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు సీఈవో చెప్పారు. ❖ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో అటెండర్లు, వాచ్‌మెన్ పోస్టులు భర్తీ చేయాలని సీఈవో రవికుమార్‌నాయుడికి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం విజ్ఞప్తి చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మురళీ, రామమూర్తి, సుబ్రహ్మణ్యం, మహేష్, షణ్ముగం, అరుణ్‌కుమార్, కార్యదర్శులు దేవరాజులు, కుమార్, చలపతి పాల్గొన్నారు.

సీఈవో రవికుమార్‌నాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం

కాణిపాకం గ్రామం- ఐరాల మండలం-చిత్తూరు జిల్లా

ఆర్.సి.నెం.ఎ1/2417/2025, తేది: 18-07-2025

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానమునకు సంబంధించిన ఈ క్రింద తెలిపిన ఐటములకు ఇ-టెండర్, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము తేది: 28-07-2025వ తేదీ ఉదయము 11.00 గంటలకు కార్యనిర్వహణాధికారి స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము కార్యాలయము నందు నిర్వహించబడును.

ఇ-టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము ప్రకటన

క్రమ సంఖ్య	ఐటమ్ వివరములు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1	2	3	4
1	భక్తుల వాహనములు శుభ్రపరచుకొను లైసెన్స్ హక్కు. (2వ పిలుపు)	01-08-2025 నుండి 31-07-2026 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
2	బస్టాండ్ ప్రాంతము నందు క్యాంటీన్ నిర్వహించుకొను లైసెన్స్ హక్కు (2వ పిలుపు)	01-08-2025 నుండి 31-07-2026 వరకు (1 సంవత్సరము)	రూ.3,00,000/-
3	వాహన పూజా స్థలము వద్ద క్యాంటీన్ నిర్వహించుకొను లైసెన్స్ హక్కు. (2వ పిలుపు)	02-08-2025 నుండి 01-08-2026 వరకు (1 సంవత్సరము)	రూ.3,00,000/-

1.ఆసక్తి గలవారు. 2వ కాలము నందు తెలిపిన ఐటమ్‌లకు 4 వ కాలములో సూచించిన ధరావత్తు మొత్తమునకు ఆన్‌లైన్ ద్వారా ధరావత్తులు చెల్లించి ఇ-టెండరు నందు పాల్గొనవలెను. మరియు డి.డిల ద్వారా ధరావత్తులు చెల్లించి సీల్డు టెండరు మరియు బహిరంగ వేలములో పాల్గొనవలెను. 2) వ. నెం.01 నుండి 03 వరకు గల ఐటమ్‌లకు ఇ-టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలములు నిర్వహించబడును 3)ఎ) సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు రూ.2000/-లు అదనముగా జి.యస్.టి 12% మొత్తము రూ.2000+రూ.240 = 2240/-, బి) సీల్డు టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు స్వీకరణ తేది 19-07-2025 నుండి 25-07-2025 వరకు ఉ॥ 10 గంటల నుండి సా॥ 5.00 గంటల వరకు సి) సీల్డు టెండరు షెడ్యూలు పొందు తేదీ మరియు సమయము: 26-07-2025 ఉ॥ 10 గంటల నుండి సా॥ 5.00 గంటల వరకు డి) సీల్డు టెండరు షెడ్యూలు బాక్సు నందు దాఖలు చేయు చివరి తేదీ మరియు సమయము ది: 28-07-2025 ఉ॥ 10.30 నుండి 11.00 గంటల వరకు. దరఖాస్తు వెంట టెండరు షెడ్యూల్‌కు సంబంధించిన ఒరిజినల్ డిమాండు డ్రాఫ్టు, ఆధార్ కార్డ్, జి.యస్.టి రిజిస్ట్రేషన్ మరియు పాన్‌కార్డ్ నకలు పత్రములు సమర్పించవలెను. అట్లు సమర్పించని యెడల సదరు దరఖాస్తు తిరస్కరించబడును 4)బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొను ప్రారంభ తేది: 19-07-2025 నుండి 25-07-2025 మధ్యాహ్నం 2.00 గం॥ వరకు. బిడ్ డాక్యుమెంట్ సమర్పించుటకు చివరి తేది: 25-07-2025 సాయంత్రం 3.00 గం॥ వరకు మాత్రమే. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 25-07-2025 సా॥4 గం॥లకు. ప్రైస్ బిడ్ తెరచు తేది: 28-07-2025 ఉ॥11.00 గం॥లకు, బహిరంగ వేలము తదుపరి ఇ-టెండర్లు మరియు సీల్డు టెండర్లు తెరువబడును. బహిరంగ వేలము తేది: 28-07-2025 ఉ॥11.00 గంటలకు. ఇ-టెండరు సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము ద్వారా వచ్చిన టెండర్లను పరిశీలించి మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును. హెచ్చుపాటు టెండరుదారుడు హెచ్చుపాట మొత్తమును జి.యస్.టి 18%తో పాటు టెండరు జరిగిన రోజు సాయంత్రం 5.00 గంటల లోపు దేవస్థానమునకు చెల్లించవలెను. ఇతర వివరములకు **www.tender.apeprocurement.gov.in** లో **apendowments marketing** నందు చూడవలెను మరియు కార్యాలయ ఫోన్ నెం.7989650069, 7382446489, 9963663518ల నందు సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

సం/ - కె.పెంచల కిషోర్, కార్యనిర్వహణాధికారి
మరియు ప్రత్యేక ఉప కలెక్టర్

దేవరకొండలో చిరుత సంచారం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని దేవరకొండ అటవీ ప్రాంతంలో శుక్రవారం కొండపై జలకంఠేశ్వరస్వామి దర్శనానికి కారులో వెళ్తున్న తమిళనాడు భక్తులకు చిరుత కనిపించింది. కారు రాకను గుర్తించిన చిరుత చెట్ల చాటుకు వెళ్లింది. వారం రోజులుగా ఈ అటవీ ప్రాంత సరిహద్దులోని మొగిలివారిపల్లె, మొగిలి, గౌరీశంకరపురం, పార్వతీపురం గ్రామాల రైతులు చిరుత సంచారంతో పొలాల వద్ద భయాందోళనకు గురవుతున్నారు. వారం క్రితం మొగిలివారిపల్లె రైతు గుణశేఖర్‌నాయుడు పొలం వద్ద కాపలా ఉండగా చిరుత రావడంతో కుక్కలు మొరిగాయి. బాణసంచా కాల్చడంతో పారిపోయింది. మేతకు వెళ్లిన రైతు స్వామిరంగయ్య పొట్టేలును ఎత్తుకెళ్లింది. ప్రతి సోమవారం జలకంఠేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన, వాహనాల్లో వెళ్లే తమిళనాడు, జిల్లాలోని పలు ప్రాంతాల భక్తులు భయాందోళన చెందుతున్నారు.

అడవిలో మాటు వేసిన చిరుత

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మెమో 57ను రాష్ట్రంలో అమలుచేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డీఎస్సీ 2003 ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యాయుల ఫోరం డిమాండ్ చేసింది. తమ డిమాండ్ల పరిష్కారం నిమిత్తం కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ అమలు కన్నా ముందు వెలువడిన ప్రకటనతో ఉద్యోగాలు సాధించిన తమను.. సీపీఎస్ విధానంలోకి బలవంతంగా నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో మెమో 57ను అమలు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించారని, ఏపీలో మాత్రం అమలు కాక పోవడం బాధాకరమన్నారు. పాలకులు స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలన్నారు. అనంతరం డీఆర్వో మోహన్‌కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు మోహన్, మణిగండన్, ఢిల్లీప్రకాష్, వెంకటేశ్వర్లు, కోదండరెడ్డి, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఎర్ర దుంగల స్వాధీనం

కల్లూరు, న్యూస్‌టుడే: వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు, ఏడుగురు కూలీలను అరెస్టు చేసిన ఘటన పులిచెర్ల మండలం కల్లూరు ఘాట్ రోడ్డు కొమ్మిరెడ్డిగారిపల్లె మలుపు వద్ద జరిగింది. పీలేరు డివిజన్ అటవీశాఖ అధికారి గురు ప్రభాకర్, ఆ శాఖ రేంజ్ అధికారి ఎస్.చంద్రశేఖర్ వివరాల మేరకు... ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం వేకువజామున కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా... ఓ వాహనం వేగంగా వచ్చింది. అటవీ అధికారులను గమనించి కల్లూరు ఘాట్ రోడ్డు వైపు వెళ్లింది. వాహనాన్ని వెంబడించి కొమ్మిరెడ్డిగారిపల్లె వద్ద అడ్డుకుని అందులో 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని.. తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లా కుళవరామ్మలైకు చెందిన ఏడుగురు కూలీలను అరెస్టు చేశారు. దుంగల విలువ రూ.20 లక్షలు ఉంటుందని తెలిపారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

పూతలపట్టు: తమిళనాడుకు గంజాయి తరలిస్తున్న నలుగురు స్మగ్లర్లను బండపల్లె వద్ద అరెస్టు చేశామని సీఐ కృష్ణమోహన్ తెలిపారు. తమిళనాడు రాష్ట్రం వెల్లూరు జిల్లాకు చెందిన రమేష్, హరికృష్ణమూర్తి, ఆంబూరుకు చెందిన ఆకాష్, హరిహరన్.. మండలంలోని బండపల్లెకి చెందిన స్మగ్లర్ మోహన్‌బాబు అతడి కుటుంబ సభ్యుల వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చారు. బండపల్లె ఫ్లైఓవర్ కింద వారు అనుమానాస్పదంగా ఉండటంతో అదుపులోకి తీసుకుని విచారించాం. వారి నుంచి రూ.3.9 లక్షల విలువచేసే 1.2 కిలోల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నాం. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, బండపల్లెకు చెందిన మోహన్‌బాబు పరారీలో ఉన్నాడని సీఐ పేర్కొన్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10TH, INTER, DIRECT DEGREE (DISC) BA, B.Com, B.SC, BBA, BCA, B.TECH, DIPLOMA, MA, M.Com, MBA, MCA REGULAR / LATERAL ENTRY. ✆ 93812 87629.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీ ఫ్యాక్టరీలపై ఫైనాన్స్/ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9491314477.

MARRIAGE SERVICES

శ్రీ పరిణయ మ్యాట్రిమోనీలో పెళ్ళి సంబంధాల రిజిస్ట్రేషన్ అమ్మాయిలకు ఫ్రీ అబ్బాయిలకు 50% రాయితీ. జులై 31 వరకు మాత్రమే. మా వద్ద న్యూమరాలజీ, పామిస్ట్రీ, జ్యోతిష్యం, వాస్తు సేవలు కలవు, తిరుపతి ✆ 94918 40669.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

HOUSE FOR SALE

GENERAL

Building for sale: 33 ankanams G+1, Near Hero Honda showroom, Renigunta Road, Tirupathi. Ph.no.95388 63401, 89195 18253.

LEASE/ RENT

GENERAL

RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ✆ 90523 98044.

TO LET

తిరుపతి, L.S.నగర్ హైవేకు ఆనుకొని 200 అంకణముల 5 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్‌ను హోమ్‌స్టే, ఆఫీసులకు, ATM, బ్యాంకులకు, PG హాస్టల్‌కు బాడుగకు ఇవ్వబడును. ✆ 98667 68215.

JOBS

తిరుపతి నగరంలో, లీలామహల్ సర్కిల్, MR పల్లి సర్కిల్ నందు గల శ్రీహరి మెడికల్ స్టోర్స్ నందు పనిచేయుటకు మెడికల్ ఫీల్డ్ నందు అనుభవం గల సీనియర్లు, మేనేజర్లు కావలెను. జీతం- 40,000 వరకు ఇవ్వబడును. Ph: 83285 88799.

WANTED: Front Office Executive to Work at Partha Dental Tirupati, Qual: Any Degree with Computer Knowledge. ✆ 95501 39755, 0877 - 2250105

AP Transco 400 KVSS Chittoor B.tech(EEE) / Diploma(EEE) OC-1, B.tech Electronics / Diploma Electronics OC-1, 400 KVSS, Chittoor S.Chandra Sekhar Cont: 9849018929.

అనురాగ్ మానవ సేవా సంస్థ, వృద్ధుల ఆశ్రమం, టోలిచౌకి, హైదరాబాద్-500008, Ph: 9391008292, లో చేరుటకు వృద్ధులు & పనిచేయుటకు నర్సులు, ఆయాలు, స్త్రీలు కావలెను.

ప్రైవేట్ స్కూల్ హెల్త్ కేర్ ప్రాజెక్టులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), నర్సింగ్ స్టాఫ్ (F), రిసెప్షనిస్టు (F) గా పనిచేయడానికి ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. TPT ✆ 85559 11711.

తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ కావలెను. Salary Negotiable. ✆ 97015 10490.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెట్రోల్ క్యాన్‌తో వాటర్‌ట్యాంక్ ఎక్కిన మహిళ

అత్తారింటి వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

తిరుపతి(గ్రామీణ): అత్తారింటి వేధింపుల నుంచి కాపాడాలని త్రిష అనే మహిళ శుక్రవారం తిరుపతి గ్రామీణ మండలం దుర్గసముద్రంలో పెట్రోల్ క్యాన్‌తో వాటర్‌ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు సర్దిచెప్పడంతో కిందికి దిగింది. ఆమె మాట్లాడుతూ.. 'దుర్గసముద్రానికి చెందిన వెంకటేష్‌తో ఐదేళ్ల కిందట నాకు వివాహమైంది. మాకు పాప, బాబు ఉన్నారు. ఆరు నెలల నుంచి భర్త వెంకటేష్ అదనపు కట్నం తేవాలని, లేకుంటే రెండోపెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. అత్తమామ, మరదల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. భరించలేక పుట్టిల్లు పెనుమూరుకు వెళ్లి ముత్యాలరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశా. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదు. అత్తమామ, మరదలు నుంచి నాకు ప్రాణహాని ఉంది. వారి నుంచి నన్నూ, నా పిల్లలను కాపాడాలి. నాకు నా భర్త కావాలి. న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు' అంటూ పోలీసు వాహనం ముందు బైఠాయించింది. పోలీసులు సర్దిచెప్పి ఇద్దరినీ స్టేషన్ రావాలని చెప్పి వెళ్లారు. త్రిష ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

వాటర్ ట్యాంక్ ఎక్కుతున్న త్రిష

మరణంలోనూ తోడుగా..

ఒకరి వెంట మరొకరు మృత్యుఒడిలోకి దంపతులు

తవణంపల్లె, న్యూస్‌టుడే: నాతిచరామి అంటూ ఏడడుగులు నడిచిన ఆ బంధం చివరకు మృత్యువు ఒడిలోకి వెళ్లే సమయానా కలిసే వెళ్లింది.. భార్యాభర్తలు ఇరువురూ మరణంలోనూ ఒకరినొకరు వీడక వెంటవెంటనే దివికేగారు. కొండ్రాజుకాలువ గ్రామానికి చెందిన శివాజి నాయుడు, గిరిజమ్మ దంపతులు కొంతగాలంగా అనారోగ్యంతో, బోదకాలుతో బాధపడుతున్నారు. అరగొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గిరిజమ్మ (72) గురువారం రాత్రి మరణించారు. గిరిజమ్మ మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చిన గంటల వ్యవధిలోనే శివాజి నాయుడు(80) మృత్యుఒడిలోకి చేరుకున్నారు. దంపతులిద్దరూ మరణంలోనూ ఒకరి వెంట ఒకరు వీడని బంధంలో వెళ్లిపోవడంతో అందరూ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. దంపతులిద్దరికీ కుటుంబ సభ్యులు శుక్రవారం కొండ్రాజుకాలువ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

శివాజినాయుడు, గిరిజమ్మ దంపతులు (పాత చిత్రం)

అనుమానంతో తల్లి గొంతు నులిమి చంపాడు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: వివాహేతర సంబంధ అనుమానంతో తల్లి గొంతు నులిమి చంపేసిన ఉదంతమిది. అలిపిరి ఎస్ఐ నాగార్జున రెడ్డి వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం మోటమల్లెల పంచాయతీకి చెందిన శారద(38)ను ఇరవై ఏళ్ల క్రితం చిన్నగొట్టిగల్లు మండలం నల్లఓబులవారిపల్లెకు చెందిన సురేష్‌కిచ్చి వివాహం చేశారు. సురేష్ ఏడాది క్రితం కువైట్ వెళ్లాడు. ఇద్దరు పిల్లలతో కలిసి శారద తిరుపతి గొల్లవానిగుంటలో అద్దెకు ఉంటూ ఓ షోరూమ్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తోంది. పెద్ద కుమారుడు ధనుష్‌కుమార్ ఇంటర్ మధ్యలో ఆపేసి జులాయిగా తిరుగుతున్నాడు. తల్లిపై అనుమానం ఉన్న అతను గురువారం రాత్రి మద్యం మత్తులో గొడవపడ్డాడు. ఏదైనా పని చేసి బతకమని తల్లి చెప్పడంతో ఆగ్రహించిన కుమారుడు తల్లి ముఖంపై కొట్టడంతో కిందపడిపోగా ఆమె గొంతు నులిమి చంపాడు. శుక్రవారం ఉదయం అమ్మమ్మ పార్వతికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. సమాచారంతో అలిపిరి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

శారద (పాతచిత్రం)

బస్సు ఫుట్‌బోర్డు నుంచి పడి వృద్ధుడి మృతి

శెట్టిపల్లె (గుడుపల్లె): బస్సు ఫుట్‌బోర్డు వద్ద కూర్చున్న వృద్ధుడు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై డి.శ్రీనివాసులు వివరాల మేరకు... కుప్పం మండలం బండశెట్టిపల్లెకు చెందిన సి.మునెప్ప(74) కుప్పం నుంచి స్వగ్రామానికి వెళ్లేందుకు కుప్పం-కేజీఎఫ్ బస్సు ఎక్కారు. కుప్పం-పలమనేరు మార్గ మధ్యలో చప్పిడిగరుగుల బస్టాప్ వద్ద దిగాల్సి ఉండగా.. ఆటో అడ్డంగా ఉండటంతో డ్రైవర్ కొంత ముందుకు వెళ్లారు. బస్టాప్ దాటి పోతుండటంతో ఫుట్‌బోర్డు వద్ద కూర్చున్న వృద్ధుడు బస్సు ఆపాలని గట్టిగా అరిచారు. దీంతో డ్రైవరు బస్సును అకస్మాత్తుగా నిలపడంతో ప్రమాదవశాత్తు వృద్ధుడు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యలో మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నా కన్నా.. నీ భార్యే ముఖ్యమా..?

- ❖ మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య
- ❖ పోలీసుల విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి..

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలంలో గురువారం ఓ వివాహిత ఆత్మహత్య ఘటనలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈమె మృతికి వివాహేతర సంబంధమే కారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది. కుప్పం అర్బన్ సీఐ కథనం మేరకు. . మండలానికి చెందిన ఓ వివాహిత(25)కు సత్యవేలు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. ఆమె తన చరవాణితో 'ఈ మధ్య నన్ను ఎందుకు పట్టించుకోవడం లేదు' అని సత్యవేలుకు వాట్సప్ సందేశం పంపింది. దీనికి సత్యవేలు 'ఎప్పుడూ నీతోనే ఉండాలా..? నేను నా భార్యను ఆస్పత్రికి తీసుకెళ్లాలి' అంటూ సమాధానం ఇవ్వగా.. 'అయితే.. నీకు.. నా కన్నా.. నీ భార్యే ముఖ్యమా...? నేను చనిపోతున్నా' అంటూ సమాధానం ఇచ్చినట్లు మృతురాలి చరవాణిలో గుర్తించినట్లు సీఐ వివరించారు. వివాహిత మృతికి కారకుడైన సత్యవేలుపై కేసు నమోదు చేస్తామన్నారు. వివాహిత మృతికి కారణమైన సత్యవేలుపై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు కుప్పం పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కుప్పం ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా స్థానిక నీవా నది వంతెన సమీపంలో చేపడుతున్న ఇసుక తవ్వకాలపై పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నామని సీఐ శ్రీనివాసంతి తెలిపారు. ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేశామని, ఆయా ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద ఇసుక ట్రాక్టర్లు

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మ్యూజిక్స్	ఉ॥ 7 - ఉ॥ 8
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్ట్రీట్	సా॥ 5 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - రా॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

మాతాశిశు మరణాలు లేని సమాజానికి కృషి.. చిత్తూరు(వైద్యవిభాగం): జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసూతి సేవలు మెరుగుపరచి.. మాతా, శిశు మరణాలు లేని సమాజానికి కృషి చేద్దామని జిల్లా టీకాల అధికారి హనుమంతరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆశా నోడల్ అధికారులతో సమావేశం జరిగింది.

విజిలెన్స్ విభాగం ఈఈగా హరి

చిత్తూరు (మిట్టూరు): జిల్లా విద్యుత్తు శాఖ విజిలెన్స్ విభాగం (డీపీఈ) ఈఈగా బి.హరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా ఆదోని డివిజన్(ఆపరేషన్) ఈఈగా పని చేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. డీఈఈ శ్రీనివాస్, ఏఈలు చంద్రప్ప, చలపతి, అధికారులు, సిబ్బంది నూతన ఈఈకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

ఆడినెల తొలి శుక్రవారం పూజలు

కలెక్టరేట్: తమిళ ఆడినెల తొలి శుక్రవారం పూజల్ని చిత్తూరు గ్రామదేవత పొన్నియమ్మన్ ఆలయంలో వేడుకగా నిర్వహించారు. భక్తులు మంగళగౌరి వ్రతాన్ని ఆచరించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ధర్మకర్త సీకేలావణ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అంకాళ పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, యాదమరి.. సమస్య: పత్రపల్లి గ్రామంలో సీసీరోడ్లు గుంతలు పడ్డాయి. డ్రైనేజీ కాలువలు లేక ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు తవ్వడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **-రాజేంద్ర, స్థానికుడు**

సమాధానం : సీసీరోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ నిర్మాణాలకు సరిపడా నిధులు పంచాయతీ పరిధిలో లేవు. సమస్యను పంచాయతీ సిబ్బంది, సర్పంచి ద్వారా అధికారులకు నివేదిస్తాం. **-సుధాకర్‌రావు, డీపీవో**

గణనాథుడి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

జస్టిస్ రామచంద్ర డి హుద్దార్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఏఈవో రవీంద్రబాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామచంద్ర డి హుద్దార్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు వారికి స్వాగతం పలికారు. వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమష్టి కృషితోనే ఉత్తమ ర్యాంకు: మేయర్

కార్మికురాలిని సత్కరిస్తున్న అధికారులు

చిత్తూరు నగరం: సమష్టి కృషితోనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి ఉత్తమ ర్యాంకు వచ్చిందని మేయర్ అముద పేర్కొన్నారు. నగరపాలక కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కమిషనర్ నరసింహప్రసాద్, ఉప మేయర్ చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ప్రసాద్, ఎంహెచ్‌వో లోకేష్, ట్రాఫిక్ సీఐ నిత్యబాబు, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకట్రామిరెడ్డి, పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత.. నగరి: శ్రీసరస్వతీ మాత సాంఘిక సేవా సంఘం ఆధ్వర్యంలో కృష్ణాపురం, ఓ.జి.కుప్పం, వెంగన్న కండ్రిగ పాఠశాలల్లో, విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, ప్లేట్లు, నోటు పుస్తకాలు, విద్యా సామగ్రి అందజేశారు. ఎంఈవో నమశ్శివాయం, సేవా సంస్థ ప్రతినిధి అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు తెలియజేయండి.. పెనుమూరు: గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఎస్టీ కాలనీల ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డితో కలిసి చిప్పారపల్లె పంచాయతీ పాళ్యం యానాదికాలనీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.

గుట్టలు తొలగనున్నాయ్..

కంపోస్టుయార్డులో వ్యర్థాల గుట్టలు

● కంపోస్టు యార్డులో బయోమైనింగ్ ● అక్టోబర్ 2 నాటికి రీసైక్లింగ్ పూర్తి
● 30 ఏళ్ల వ్యర్థాలకు స్వస్తి

✪ డివిజన్లు: 50 ✪ జనాభా: 2.02లక్షలు
✪ కుటుంబాలు: 54 వేలు
✪ రోజువారీ చెత్త సేకరణ: 65 టన్నులు

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

చిత్తూరు నగరంలో ఇళ్ల నుంచి సేకరించిన చెత్త, వ్యర్థాలు ఎన్నో ఏళ్లుగా కంపోస్టు యార్డులో పేరుకుపోయాయి.. ఈ చెత్తను బయోమైనింగ్ చేయడంపై గత ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వ దృష్టి సారించలేదు.. చెత్తపై పన్ను విధించి ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేసిన గత ప్రభుత్వం వ్యర్థాలను కంపోస్టుయార్డులో పారబోసి చేతులు దులుపుకొంది.. కూటమి ప్రభుత్వం వచ్చాక కంపోస్టుయార్డుల రహిత ప్రాంతంగా నగరాలు, పట్టణాలను తీర్చిదిద్దాలని సంకల్పించింది.. ఇందులో భాగంగా లెనిన్‌నగర్‌లోని కంపోస్టుయార్డులో బయోమైనింగ్‌ను ఈరోడ్‌కు చెందిన జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతలు అప్పగించి పనులు ఇటీవల ప్రారంభించింది. అక్టోబర్ రెండో తేదీ నాటికి చెత్తను పూర్తిగా రీసైకిల్ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

నగరంలోని ఇళ్ల నుంచి ప్రతి రోజూ సేకరించే చెత్త, వ్యర్థాలను లెనిన్‌నగర్‌లోని కంపోస్టుయార్డుకు తరలిస్తారు. గత 30 ఏళ్లలో యార్డులో వ్యర్థాలను శుద్ధి చేసే ప్రక్రియ చేపట్టలేదు. దీంతో యార్డులో గుట్టలు గుట్టలుగా చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. వ్యర్థాలను శుద్ధి చేసి ఉపయోగకరంగా మార్చుకోవడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కార్యక్రమం అమల్లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కంపోస్టు యార్డుల్లో బయోమైనింగ్ ప్రక్రియ చేపట్టారు. రీసైకిల్ చేసిన తరవాత వచ్చే ఫెర్రస్, నాన్ ఫెర్రస్ లోహాలు, ప్లాస్టిక్, గాజు, కంకర, సేంద్రియం తదితర విలువైన వనరుల్ని తిరిగి పొందే వీలుంది. వీటిని వివిధ రకాల కర్మాగారాలకు సరఫరా చేయనున్నారు. ఈ ప్రక్రియలో బయో కల్చర్.. నియంత్రిత వాయువుతో సహా బయో రెమిడియేషన్ పద్ధతులు ఉపయోగిస్తారు.

ఇవీ ఉపయోగాలు..

బయోమైనింగ్ ద్వారా విలువైన వనరుల్ని తిరిగి పొందడానికి ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం ముందుకెళ్లింది. తద్వారా దుర్వాసన, వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధుల్ని నివారించే వీలుంది. విశాలమైన యార్డులో మైనింగ్ ద్వారా స్థలం ఖాళీ అవుతుంది. ఉద్యానాలు ఇతర నిర్మాణాలు చేపట్టవచ్చు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే అవకాశాలు ఉన్నాయి. చిత్తూరు కంపోస్టుయార్డులో 30 ఏళ్లుగా పేరుకున్న వ్యర్థాలు తవ్వనున్నారు. 1.46 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త, వ్యర్థాలను బయోమైనింగ్ చేయడానికి జిగ్మా సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రజారోగ్య విభాగం పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల నగరానికి వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కంపోస్టు యార్డులో ప్రారంభమైన బయోమైనింగ్ పనుల్ని పరిశీలించారు. అక్టోబర్ రెండో తేదీ లోగా పూర్తి చేయాలని జిగ్మా సంస్థ ప్రతినిధులకు సూచించారు.

కొనసాగుతున్న బయోమైనింగ్ పనులు

త్వరగా పూర్తిచేస్తాం..

నగరపాలక కంపోస్టుయార్డులో చేపట్టిన బయోమైనింగ్ పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయనున్నాం. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యర్థాలను రీసైకిల్ చేయడానికి అవకాశం కలిగింది. తద్వారా కంపోస్టు యార్డు సమీప ప్రాంతాల్లో కాలుష్యాన్ని నివారించే వీలు కలిగింది.

- నరసింహ ప్రసాద్, నగరపాలక కమిషనర్

కల్పవృక్ష వాహనంపై శ్రీరాముడి విహారం

టి.పుత్తూరులోని శ్రీకోదండ రామాలయ ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీరాముడు కల్పవృక్ష వాహనంపై పుర వీధుల్లో విహరించారు. అయోధ్య రామాలయ ఆకారంలో శ్రీరాముడు దర్శనమిచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, తవణంపల్లె**

మహాభారత ఉత్సవాల ఆదాయం రూ.10 లక్షలు

కార్వేటినగరం: ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలకు సంబంధించి రూ.10,03,883 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్ తెలిపారు. శుక్రవారం ఆలయంలో పరకామణి లెక్కింపు నిర్వహించారు.

ఆవు, దూడ వితరణ

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: గిరింపేట శ్రీ దుర్గాంబ దేవస్థానానికి ఐరాల మండలం పొలకల సంతగేటుకు చెందిన నిర్మలమ్మ, తారకరామిరెడ్డి దంపతులు.. ఒంగోలు జాతికి చెందిన ఆవు, దూడను శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ గోపూజ జరుగుతుందని ఈవో తిమ్మారెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, CHITTOOR, O.S.NO. 374 OF 2024

Between:
R.Chandra Rekha ....Plaintiff
And:
B.N.Lokesh and others ...Defendants

NOTICE TO DEFENDANT NOS.1 TO 5

To
1. B.N. Lokesh, S/o B.Narayanaswamy,
2. L.Chitra, W/o B.N. Lokesh,
3. Prasad, S/o Chinadorai Modaliar,
4. N. Magesh, S/o Nandha Kumar Modaliar,
5. D. Shiva Kumar, S/o Dheena Modaliar,
All are Hindus, residing at Thugundram Village & Post, G.D. Nellore Mandal, Chittoor Dist.

Sir, Please take notice that the above suit filed by the plaintiff against the defendants and along with I.A. No.64/2024 and the same stands posted to 13.08.2025 for your appearance. If you do not appear on 13.08.2025 at 10.30 AM. before this Hon'ble court either in person or through an Advocate the matter will be decided exparte.

Sd/- M. CHANDRASEKHAR
Advocate for Plaintiff
Place:Chittoor, Date: 17-07-2025

ఈ నీళ్లలోనే వెళ్లాలి మరి..!

బంగారుపాళ్యంలో కురిసిన వర్షానికి తహసీల్దారు కార్యాలయం ముఖద్వారం ముందు నీరు నిలిచింది. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలు ఈ వర్షపు నీటిలోనే వెళ్లాల్సిన దుస్థితి. ఐటీఐ కార్యాలయానికి వెళ్లే దారిలో సీసీరోడ్డు వేసే క్రమంలో కార్యాలయ గేటు ముందు పల్లంగా ఉంచారు. దీంతో వర్షపు నీరు ప్రవహించేందుకు సరైన మార్గం లేక నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు ఈ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బంగారుపాళ్యం**

డిమాండ్లు మొక్కలవి కాదు సుమా..!

కలెక్టరేట్ వద్ద శుక్రవారం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. తమకు పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. వీరితోపాటు తెచ్చిన తమ డిమాండ్ల ప్లకార్డులను కలెక్టరేట్ ప్రవేశ మార్గంలో ఆర్కిడ్ ఇరువైపులా ఉన్న మొక్కల కుండీల్లో ఉంచారు. దీంతో వచ్చి వెళ్లే ప్రజలు దీన్ని ఆసక్తిగా తిలకించారు. మొక్కల వద్ద వీటిని ఉంచిన డిమాండ్లు మాత్రం ఉపాధ్యాయులవే సుమా. **- ఈనాడు, చిత్తూరు**

బోర్డులు పెట్టారు

ఈనాడు కథనానికి స్పందన

చిత్తూరు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో 'వాట్సప్ గవర్నెన్స్' బోర్డులను మూలన పెట్టడంతో శుక్రవారం 'ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకం.. అధికారుల నిర్లక్ష్యం' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ప్రభుత్వం 'వాట్సప్ గవర్నెన్స్' బోర్డులను తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఇది ఇటు ప్రజలకు.. అటు అధికారులకు ఎంతో ఉపయుక్తం. **- ఈనాడు, చిత్తూరు**

శ్రీవిద్యాలక్ష్మి అలంకరణ

పుత్తూరు: పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో వాసవీ మహిళా మండలి సభ్యులు ఏడు వారాల పూజల్లో భాగంగా అమ్మవారు శ్రీవిద్యాలక్ష్మి అలంకరణలో దర్శనభాగ్యం కల్పించారు. మండలి అమ్మవారికి ఉభయం నిర్వహించారు.

శిక్షణ.. బంగారుపాళ్యం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓపెన్ స్కూల్ అధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలకు శిక్షణ తరగతులను ఎంఈవో నాగేశ్వరరావు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వందన త్రిపాఠి పాల్గొన్నారు.

ప్రాజెక్టు డాల్ఫిన్‌పై అవగాహన

చిత్తూరు(వైద్యవిభాగం): జీవరాశుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్స్ సహాయ అధ్యాపకులు కబిలన్ అన్నాదొరై తెలిపారు. మురకంబట్టు అపోలో విశ్వ విద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రాజెక్టు డాల్ఫిన్‌పై అవగాహన సదస్సు జరిగింది. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ రామయ్య ఇతుమల్ల, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హేమాద్రిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.E.P.NO. 174 OF 2023
O.S.NO.678 OF 2020

Between:- B.Jayamma ... Decree Holder
And:- N.Rani ... Judgment Debtor

AUCTION NOTICE

The below mentioned property of the judgment debtor will be sold in public auction on 18-08-2025 from 10-30 a.m. to 5-00 p.m. in the said court for realization of the decree amount. Those who intend to participate in the public auction may attend the court and participate in the auction.

SCHEDULE: Chittoor District - Chittoor Sub District G.D.Nellore Mandal - Vepanjeri Revenue Village Accounts - lands situated at Govindareddy palli village as follows;
1.Land in Sy.No.406/10 -Wet-Extent Ac.0.19 cents,DHr Values Rs.25,000/
2.Land in Sy.No.406/11-Wet-Extent Ac.0.05 cents, DHr Values Rs.5,000/
3.Land in Sy.No.406/12-Wet-Extent Ac.0.05 cents, DHr Values Rs.5,000/-
4.Land in Sy.No.406/7B-Wet-Extent Ac.0.20 cents, DHr Values Rs.30,000/
5.Land in Sy.No.406/8- Wet-Extent Ac.0.15 cents, DHr Values Rs.20,000/-
6.Land in Sy.No.406/9-Wet-Extent Ac.0.15 cents, DHr Values Rs.20,000/-
Situated within the following boundaries:
East: Lands of N.Narayana Reddy, West: Lands of B.Srinivasulu Chetty North: Lands of N.Narayana Reddy South: Vanka
Field Asst. Value : Rs.3,00,000/- Market value : Rs. 1,81,700/-

Place: Chittoor
Date: 17-07-2025
V. RAMANARAYANA REDDY,
Advocate for Decree-Holder

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చిత్తూరు(మిట్టూరు): విద్యుత్తు శాఖ చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలో 220కేవీ ఉప-కేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ మునిచంద్ర తెలిపారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు చిత్తూరు నగర పరిధి గిరింపేట, మిట్టూరు, రామనగర్‌కాలనీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాలు, తుమ్మిందపాళ్యం, యాదమరినగర్‌లలో సరఫరా ఉండదన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంతపేట, వైఎస్సార్ పెలెప్, చెర్లోపల్లె, వెంగనపల్లె, ఎన్‌జీవో కాలనీ, సీతమ్మ, ఐఎస్‌ఎస్, ఏపోలో కాలనీలు, పరిసర ప్రాంతాలు, అరగొండ, కొంగారెడ్డిపల్లె, మొర్దానపల్లె, ముత్తిరేవుల, బీఎస్‌ఎన్‌ఎల్, రెడ్డిగుంట పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శికారీల సమస్యలు పరిష్కరిస్తాం

యాదమరి, న్యూస్‌టుడే: శికారీల సమస్యలు పరిష్కరిస్తామని జేసీ విద్యాధరి హామీనిచ్చారు. శుక్రవారం కీనాటంపల్లి పంచాయతీలోని శికారీల కాలనీలో హౌస్‌హోల్డ్ సర్వేను ఆమె పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తమ ఇళ్లన్నీ పాతబడి శిథిలావస్థలో ఉన్నాయని, కొత్త ఇళ్లతో పాటు ఇంటి పట్టాలు ఇవ్వాలని స్థానిక శికారీలు కోరారు. శ్మశానానికి దారి ఏర్పాటు చేయించి, మౌలిక వసతులు కల్పించాలని జేసీకి విన్నవించారు.

పులివర్తి లక్ష్మీభారతికి నేతల నివాళి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), పెనుమూరు: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతి శుక్రవారం ఉదయం స్థానిక బీవీరెడ్డి కాలనీలోని స్వగృహంలో మరణించారు. ఆమె భౌతిక కాయానికి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మేయర్ అముద, నాయకులు బాలాజీ, వసంత్‌కుమార్, మోహన్ రాజ్, వెంకటేష్‌యాదవ్ నివాళులర్పించారు. ● ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్ లక్ష్మీభారతి మరణంపై వేర్వేరు ప్రకటనల్లో తమ సంతాపాన్ని తెలియజేశారు.

యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

పుత్తూరు: ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు సత్కారం

నగరి, న్యూస్‌టుడే: యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పిలుపునిచ్చారు. స్థానిక సూర్య కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన కేంద్రం ప్రైవేటు కంపెనీలు సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ మేళాలో 400 మంది దరఖాస్తు చేసుకోగా, 159 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు ప్రకటించారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి చైతన్య, కళాశాల కరస్పాండెంట్ ప్రతాప్‌రాజు, కార్యదర్శి జయరామరాజు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. **పుత్తూరు:** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. తడుకు, వేమాపురం పీఏసీఎస్ అధ్యక్షులు కరుణ, మోహన్‌రాజు, సభ్యులు పి.భాస్కర్, విజయభాస్కర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, జానకిరామ్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై వారిని సత్కరించారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, సర్పంచి వెంకటేష్, మండల,పట్టణ తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలాజీ, జీవరత్నం, వెంకటేష్, నాయకులు ఆదిమూలం, బాబునాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి రూప్ని, సొసైటీ ఏవో వేణు, టీసీపీ మేనేజర్ సందీప్, రాజేష్ పాల్గొన్నారు.

'కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు కొత్త సొబగులు'

ఐరాల, న్యూస్‌టుడే: ఏడాది కూటమి పాలనలో కనివిని ఎరుగనిరీతిలో అభివృద్ధి పనులతో గ్రామాలకు కొత్త సొబగులు సంతరించుకుంటున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలిపారు. కామినాయనిపల్లె, కస్తూరినాయనిపల్లె, కుల్లంపల్లె, చిన్నవెంకటంపల్లె, మట్టపల్లె, చింతగుంపలపల్లెలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించి పలు ప్రారంభోత్సవాలు చేపట్టి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. తెదేపా మండల అధ్యక్షుడు గంగాధర్ హరిబాబునాయుడు, నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ వి.గిరిధర్‌బాబు, ఎంపీడీవో ధనలక్ష్మి, సింగిల్‌విండో ఛైర్మన్ శేషాద్రినాయుడు, నాయకులు మోహన్‌నాయుడు, నాగేశ్వరరావు, పుల్లంపల్లె గిరి, కేసీ మధుసూదన్‌రావు, లత, దేవాజీ, రామచంద్రనాయుడు, రాజశేఖర్‌నాయుడు పాల్గొన్నారు. **పెనుమూరు:** ఎమ్మెల్యే థామస్.. బండమీదఊరులో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. పులికల్లు అంగన్‌వాడీ పిల్లలకు బ్యాగులు అందించారు. పార్టీ అధ్యక్షులు రుద్రయ్యనాయుడు, జయశంకర్‌నాయుడు, చంగల్రాయయాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. **జీడీనెల్లూరు:** జిల్లా తెదేపా నేతలు స్వామిదాస్, దేవసుందరం, నియాజ్‌అలీ, ధనుంజయనాయుడు, హరీష్‌యాదవ్, జీవా.. తూగుంద్రం, బంగారెడ్డిపల్లె పంచాయతీల్లో కరపత్రాలు అందజేశారు. కోదండరెడ్డి, సుబ్రహ్మణ్యం, నరసింహులనాయుడు, చిదంబరం పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి సహకరించండి.. నగరి: పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం నిషేధమని కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. పురపాలక కార్యాలయంలో శుక్రవారం వ్యాపార సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, ప్రజారోగ్యశాఖ మేస్త్రీలు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా సభలు విజయవంతం చేయండి.. నగరి,న్యూస్‌టుడే: పట్టణంలో ఆగస్టు 9, 10, 11 తేదీల్లో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మామిడి తోటను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు.. తవణంపల్లె: మాధవరం గ్రామ సమీప మనోహర్‌రెడ్డి మామిడి తోటను గురువారం రాత్రి ఒంటరి ఏనుగు ధ్వంసం చేసింది. పంట కోత దశలో ఉన్న సమయంలో ఒంటరి ఏనుగు చెట్లకు తీవ్ర నష్టం చేసింది.

రాధమ్మ

ఆలయ ధర్మకర్త కన్నుమూత .. బంగారుపాళ్యం: వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయ ధర్మకర్త రాధమ్మ (81) శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారని కుటుంబసభ్యులు తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఆమె.. భర్త కృష్ణప్పతో కలిసి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. ఆమె మృతిపై తెదేపా మండల గౌరవాధ్యక్షులు జయప్రకాష్, అధ్యక్షులు ధరణీప్రసాద్, కార్యదర్శి జనార్దన్, జిల్లా బీసీ సాధికారిక సమితి అధ్యక్షులు నాగరాజు, ఆలయ మేనేజర్ మొగిలప్ప సంతాపం వ్యక్తం చేశారు.

ఘన నివాళి.. వెదురుకుప్పం: పచ్చికాపల్లం లోని శ్రీకృష్ణ ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ ధర్మకర్త మునిరత్నంరెడ్డి(82) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ప్రజలు శుక్రవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి

జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, డోర్ నెం: 20-152, మొదటి అంతస్తు, జైల్‌ఖానా వీధి, మిట్టూరు, చిత్తూరు.
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

పీ4 జాబితా పునఃపరిశీలన

ఇష్టారీతిన సర్వే చేసిన సచివాలయ సిబ్బంది

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) పథకాన్ని అమలుచేస్తోంది. అట్టడుగున ఉన్న కుటుంబాలను సర్వే ద్వారా గుర్తించి, వారిని ఉన్నత స్థాయి వ్యక్తులు ఆదుకునేలా ప్రణాళికలు రూపొందించింది. గతేడాది ఫిబ్రవరిలో పీ4 సర్వే ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది సర్వే చేసి చిత్తూరు, జీడీనెల్లూరు, నగరి, పూతలపట్టు నియోజకవర్గాల్లో మొత్తం 35,397 బంగారు కుటుంబాలను గుర్తించారు. అయితే సర్వే సక్రమంగా సాగలేదనే విమర్శలు వచ్చాయి. సాయం అందుకునే బంగారు కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదు. సెల్‌ఫోన్, కరెంటు, నీళ్ల కనెక్షన్ తదితరాలు ఉండకూడదు. దీంతో ఈ జాబితాను పునఃపరిశీలనకు అధికారులు చర్యలు చేపట్టారు. పీ4 జాబితా పునఃపరిశీలనకు చర్యలు చేపట్టింది.

గుర్తించిన బంగారు కుటుంబాల సంఖ్య	
నియోజకవర్గం	బంగారు కుటుంబాలు
చిత్తూరు	7,953
జీడీనెల్లూరు	11,573
నగరి	5,135
పూతలపట్టు	10,736

ఈసారి పకడ్బందీగా..

బంగారు కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారికి సాయం చేసే పారిశ్రామికవేత్తలను, ఎన్ఆర్ఐలను గుర్తించి ఒప్పించడం కష్టతరమవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో జాబితాను పునఃపరిశీలన చేస్తున్నారు. దీనిపై సిబ్బందికి శిక్షణనివ్వనున్నారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు పునఃపరిశీలన ప్రక్రియ జరగనుంది. ఈ సారి అసలైన పేద కుటుంబాల్నే గుర్తించేలా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, తుది జాబితా ఆధారంగా మార్గదర్శుల్ని సంప్రదించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. బంగారు కుటుంబాల్ని దత్తత తీసుకునే మార్గదర్శులు.. ఆయా కుటుంబాలకు అవసరమైన విద్య, వైద్యం, మౌలిక వసతుల్ని సమకూర్చనున్నారు.

ఓంశక్తి ఆడి ఉత్సవాలు ప్రారంభం.. నగరి: ఓంశక్తి ఆలయంలో ఆడి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేతుల మీదుగా పేదలకు వస్త్ర, అన్నదానం, మూడు చక్రాల సైకిళ్లు, మహిళలకు ఉపాధి ఉపకరణాలు, రైతులకు స్ప్రేయర్లు, మహిళలకు కుట్టుమిషన్లు, గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. చిత్తూరు జిల్లా ఆదిపరాశక్తి ప్రచార కమిటీ అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షుడు ఉమాపతి, తితిదే ఆలయాధికారులు వెంకటరమణ, గుణశేఖర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు.. యాదమరి: చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి, చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి కలిసే ఇరువారం కూడలిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటి నివారణకు చర్యలు చేపట్టాలని, పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో శుక్రవారం ట్రాఫిక్ సీఐ నిత్యబాబుతో పాటు రవాణా శాఖ అధికారులు ఇరువారం కూడలిని పరిశీలించారు.

భూమి ఆక్రమించుకోవడం దారుణం.. చిత్తూరు గ్రామీణ: తమ భూమిలోని రాతి కూసాలు దౌర్జన్యంగా తొలగించి, ఆ భూమి నగరపాలక సంస్థకు చెందినదని అధికారులు చెప్పడం దారుణమని మంగసముద్రానికి చెందిన ప్రభావతి, మోహన్‌కుమార్, లక్ష్మీనారాయణ ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

యువతి అదృశ్యం.. న్యూస్‌టుడే, పాలసముద్రం: మండలంలోని ఓ దళితవాడ గ్రామానికి చెందిన యువతి(20) ఈ నెల 17న ఇంటి నుంచి వెళ్లి మళ్లీరాలేదని, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై రవి తెలిపారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

భూ పట్టా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

శాంతిపురం, న్యూస్‌టుడే: భూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండల పరిధి బీఎం గొల్లపల్లెలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానికంగా రైతులు సాగు చేసుకుంటున్న 72 ఎకరాల డీకేటీ భూములకు సంబంధించి 82 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. రీ సర్వేలో భాగంగా.. డీకేటీ పట్టాలను కోరుతూ రైతుల అభ్యర్థనపై స్పందించిన అధికార యంత్రాంగం అర్హులందరికీ పట్టాలు అందజేయడం అభినందనీయమని తెలిపారు. తితిదే బోర్డు సభ్యుడు శాంతారామ్, తహసీల్దార్ శివయ్య, మండల తెదేపా అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, మాజీ సర్పంచి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు చర్యలు

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్టీ కాలనీల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. శివరామపురం పంచాయతీ ఒడ్డు వంక ఎస్టీ కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించారు. ప్రజల వ్యక్తిగత, సామాజిక అవసరాల గుర్తింపు సర్వే చేపడుతున్నట్లు వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక మాజీ సర్పంచి భాస్కర్, నాయకులు ఆనందరెడ్డి, సూరి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీవో కుమార్

వీసీ ఆచార్య దొరస్వామికి సత్కారం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జి వీసీగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా వీసీ ఆచార్య దొరస్వామిని ఉద్యోగులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఏడాది కాలంలో పొరుగు సేవల ఉద్యోగుల పెండింగ్ జీతాలకు నిధులను తెప్పించుకోవడం, ఇంజినీరింగ్ కళాశాలను ద్రవిడ విశ్వవిద్యాలయానికి మంజూరు చేసుకోవడంతో ప్రత్యేక చొరవ చూపారని ఉద్యోగులు కొనియాడారు.

వీసీ ఆచార్య దొరస్వామిని సత్కరిస్తున్న ఉద్యోగులు

చెరువులు నిండనున్నాయ్..!

✦ **సిద్ధమైన ప్రతిపాదనలు**

పలమనేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం హంద్రీనీవా నీటిని పటమటి మండలాలకు తరలించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి కుప్పం బ్రాంచి కెనాల్ వరకు నీటిని అందివ్వడానికి కాలువ లైనింగ్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు మరికొద్ది రోజుల్లో పూర్తి చేసి నీటిని జీడిపల్లె రిజర్వాయర్ నుంచి చెర్లోపల్లె రిజర్వాయర్‌కు తెప్పిస్తారు. అక్కడి నుంచి 670 కి.మీ దూరం కాలువ గుండా నీటిని కుప్పానికి తరలించే ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఇందుకోసం అధికారులు కొన్ని ముఖ్యమైన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు. కాలువ ద్వారా నీరు కుప్పానికి పంపే క్రమంలో మధ్యలో పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని చెరువులకు నీటిని నింపే ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. ఇందుకోసం రెండు రోజుల నుంచి కాలువకు అనుబంధంగా ఉండే చెరువుల వివరాలను సర్వే చేస్తున్నారు.

మరమ్మతులు అవసరం

అప్పినపల్లె నుంచి కౌండిన్య నది వరకు ఉన్న కాలువకు మరమ్మతులు చేపట్టాలని అధికారులు ఆలోచిస్తున్నారు. కాలువకు మరమ్మతులు చేపడితే హంద్రీనీవా నీరు కౌండిన్య నదికి నేరుగా చేరుతుంది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. చెరువుల వివరాలు సర్వే చేసి ప్రభుత్వానికి పంపుతున్నామని పలమనేరు ఇరిగేషన్ డీఈఈ చోట్లా నాయక్ స్పష్టం చేశారు.

చెరువుల వివరాలిలా..

పుంగనూరు బ్రాంచి కెనాల్ నుంచి అమ్మళ్ల చెరువు, హనుమాన్ చెరువు, ముత్తుకూరు పెద్ద చెరువు, బొమ్మాయపల్లె, చెల్లమంగళం, కొత్త చెరువు, ఓటి చెరువు, కోటివానికుంట, ఉలవల కుంట, బెరపల్లె చెరువులకు నీటిని మళ్లించే ప్రతిపాదనలు తయారు చేశారు. కుప్పం బ్రాంచి కెనాల్ నుంచి శంకర్రాయలపేట చెరువు, దండపల్లె పెద్దచెరువు, అటు నుంచి కౌండిన్య నదికి నీటిని అందిస్తారు. బైరెడ్డిపల్లె మండలం దండికుంట, కల్లుకుంట, శెట్టికుంట, సుబ్బరాయ, తొరడి, బైరెడ్డిపల్లె పెద్దచెరువు, వడ్డివానికుంట, కడపనత్తం. గంగవరం మండలం వనపగుంట చెరువు, చిన్నకృష్ణయ్య, కోతిగుట్ట, జంగమదేవరకుంట, కానుగలకుంట చెరువులకు నీటిని మళ్లించనున్నారు.

రాచపల్లె దగ్గర కాలువ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణ సమీపంలోని ఎన్టీఆర్ కాలనీ ప్రాంతంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. కాలువలు పూడిపోవడంతో మురుగు రోడ్లమీదికి వచ్చేస్తోంది. **- హనీఫ్, పలమనేరు**

సమాధానం: పారిశుద్ధ్య పనులు చేపడతాం.
- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని పట్టు పురుగుల శాఖ కార్యాలయ సమీపంలో మురుగునీరు ప్రవహించేందుకు వీలులేక రోడ్డు పక్కన నిల్వ ఉంటోంది.
- రాఘవేంద్ర, కుప్పం

సమాధానం: మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

శికారీ కాలనీ శుభ్రం

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శికారీ కాలనీలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వీధుల్లోని కాలువల్లో పూడిక తీశారు. సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త రావడంతో సమస్యకు అధికారులు స్పందించారు.

తెదేపాతో అందరికీ సమన్యాయం

ఏఎంసీ ఛైర్‌పర్సన్ సుజాతను సత్కరిస్తున్న నాయకులు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు, పార్టీలకు సమన్యాయం జరుగుతోందని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా బాబు పేర్కొన్నారు. రొంపిచెర్ల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలైన భాజపా కార్యకర్త సుజాత శుక్రవారం చల్లా బాబును తన స్వగృహంలో గౌరవపూర్వకంగా కలిశారు. నూతన పదవులు పొందిన సుజాత, ధనంజయనాయుడులను చల్లా ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.

అర్హులందరికీ పథకాలు..

సోమల, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు కృషి చేద్దామని మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు. స్థానిక సహకార సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన తెదేపా నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

సూరయ్యగారిపల్లె విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని శిరీషా

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయిని శిరీషా పేర్కొన్నారు. నరసరావుపేట కోడెల శివప్రసాద్ క్రీడా ప్రాంగణంలో 1200 మీటర్ల పరుగు పందెం పోటీలు ఈ నెల 11, 12న జరిగాయి. సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మధుప్రియ బాలికల విభాగంలో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం, బాలువ విభాగంలో విద్యార్థి దినేష్ మూడో స్థానంలో నిలిచారు. శుక్రవారం పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు జ్ఞాపికలు అందించి అభినందించారు.

మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరయ్య

సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

సోమల, న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఎంపీపీ ఈశ్వరయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు కోరారు. శుక్రవారం సోమల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఎంపీడీవో నారాయణ మండల పరిషత్‌కు వచ్చిన నిధులు, వినియోగం తదితర అంశాల గురించి వివరించారు. వైస్ ఎంపీపీ ప్రభాకర్ మాట్లాడుతూ.. కొన్ని దుకాణాల్లో నాణ్యత లేని క్రిమిసంహారక మందులు అమ్ముడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. నంజంపేట-తుగడంవారిపల్లె మార్గంలో దెబ్బయిచెరువు ఏడాది క్రితం తెగిపోయిందని చెరువుకట్ట నిర్మాణానికి చొరవ తీసుకోవాలని నంజంపేట ఎంపీటీసీ సభ్యుడు మహమ్మద్ జిన్నా కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు శివశంకర్, సీడీపీవో రాజేశ్వరి, ఏవో మహేంద్రరెడ్డి, వైద్యాధికారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు భరోసా ఇవ్వాలి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, డ్వామా పీడీ రవికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నియోజకవర్గ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో లీలా మాధవి, తహసీల్దారు రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

క్షయరహిత సమాజానికి లక్ష్యం

పలమనేరు, న్యూస్‌టుడే: క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ కేంద్రం అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం కొలమాసనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి

సోమల: ఉపాధి పనులు వేగవంతం చేయాలని డ్వామా పీడీ రవికుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి దస్త్రాలు పరిశీలించారు.

లోన్ యాప్ మోసాలపై అవగాహన అవసరం

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రజల్లో లోన్ యాప్ మోసాలకు సంబంధించిన అవగాహన కల్పించే బాధ్యత పోలీసుల మీద ఉందని జిల్లా ఎస్పీ మణికంఠ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పోలీసు సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. **పెద్దపంజాణి:** స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ మణికంఠ శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు.

రెండో రోజు జయంతి ఉత్సవాలు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక తూర్పుమొగశాలలోని చాముండేశ్వరి దేవి జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. ఈ నెల 17న ప్రారంభమైన ఉత్సవాలు 25 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

సోమల, న్యూస్‌టుడే: మండలంలోని కందూరు కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ శుక్రవారం కావడంతో అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళలు వివిధ కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు.

పంటలపై ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని జూపల్లెవారిపల్లె పొలాల్లో 16 ఏనుగుల గుంపు దాడి చేశాయి. జూపల్లెవారిపల్లెకు చెందిన రాజేంద్ర పొలంలో అర ఎకరా వరిపంట తొక్కి నాశనం చేశాయి. ఇదే గ్రామానికి చెందిన రామనాథం పొలంలోని ప్రధాన గేటు, రాతి కూసాలను ధ్వంసం చేశాయి.

రేపు నేత్ర శిబిరం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సాయిమాత సేవా ట్రస్టు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు వ్యవస్థాపకులు జగదీష్ బాబు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం తహసీల్దారుగా రేఖ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు కలెక్టరు కార్యాలయంలో పని చేస్తున్న రేఖను గంగవరం తహసీల్దారుగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న మాధవరాజును కలెక్టరు కార్యాలయానికి బదిలీ చేశారు.

ప్రహరీ లేక.. ఆగడాలు ఆపలేక..!

మండలంలోని నేలపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక ఆకతాయిల ఆగడాలు, వికృత చేష్టలు పెరిగిపోయాయి. పాఠశాల పరిసరాల్లో విచ్చలవిడిగా మద్యం బాటిళ్లు వదిలేయడం, బాటిళ్లు తరగతి గదుల్లోకి విసిరేయడం, పగలగొట్టడం చేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలకు పూర్తిస్థాయిలో ప్రహరీ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ముళ్లపొదలు పెరిగి.. అధ్వానంగా మారి..!

మండలంలోని రాయలపేట-పుంగనూరు మార్గం రాయలచెరువు కట్ట కింద రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఒక వాహనం వెళ్లేందుకు వీలుకాని పరిస్థితి ఉంది. కట్ట కింద రోడ్డు పూర్తిగా గుంతలు పడింది. కొళత్తూరు నుంచి నగిరేపల్లె వరకు కొత్త రోడ్డు నిర్మిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

పేరు మార్పులో అలసత్వం

ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా మార్పు చేసింది. పేరు మార్చి ఏడాది గడుస్తున్నా అధికారులు మాత్రం అలసత్వాన్ని వీడటం లేదు. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె రైతు సేవా కేంద్రం నేటికీ రైతు భరోసా కేంద్రం గానే దర్శనమిస్తోంది. ఎన్నికల సమయంలో తాత్కాలికంగా అతికించిన కాగితాలు ఎప్పుడో ఊడిపోయాయి. సచివాలయ ఉద్యోగులు నిత్యం ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నా పట్టించుకోకపోవడం గమనార్హం. **- న్యూస్‌టుడే, బైరెడ్డిపల్లె**

కర్ర.. రక్షణగా నిలిచేనా..?

కుప్పం-గుడుపల్లె ప్రధాన రహదారి పట్టణం పైబాట వద్ద రోడ్డు పక్కన ఉన్న మురుగునీటి కాలువపై ఉన్న బండలను ఇటీవల తొలగించారు. నెలలు గడుస్తున్నా గుంతపై బండలు వేయక పోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో స్థానికులే స్పందించి కర్ర సాయంతో ప్లాస్టిక్ గోనె పట్టను కట్టి ప్రమాద నివారణకు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా గుంతను పూడ్చేలా సిబ్బందిని ఆదేశిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

గంగవరం: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేలుమాయి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగింది. వివరాల మేరకు.. మేలుమాయి కొత్తూరుకు చెందిన వెంకటప్ప అలియాస్ ఎర్రన్న(65) కుటుంబ కలహాలతో గత సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికారు. శుక్రవారం మేలుమాయి అటవీ ప్రాంతంలో చెట్టుకు ఓ వ్యక్తి ఉరేసుకుని ఉండడాన్ని పశువుల కాపరులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా వెంకటప్ప అని తెలియడంతో పోలీసులకు చెప్పారు. వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిప్పర్ డ్రైవర్ల దాడి

పుంగనూరు గ్రామీణ: బరినేపల్లెకు చెందిన జగన్నాథం శుక్రవారం ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తుండగా అటుగా టిప్పర్ డ్రైవరు వేగంగా వెళ్తూ భయభ్రాంతులకు గురి చేశాడు. టిప్పరును నిలిపి ప్రశ్నించినందుకు మరికొంత మందితో కలిసి జగన్నాథంపై దాడి చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పోక్సో కేసు నమోదు

పుంగనూరు గ్రామీణ: స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఓ వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాయుడు తెలిపారు. బోడినాయనపల్లెకు చెందిన సాయి ఓ బాలికపై అత్యాచారం చేయడంతో అతనిపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణ తెలిపారు.

శోకసంద్రంలో గ్రామస్థులు

కల్లూరు: పాకాల మండలం పెద్దూరులో గురువారం భార్యా ఇద్దరు బిడ్డలను కట్టుకున్న వాడే బావిలో తోసి హత్య చేసిన ఘటన విదితమే. ఈ ఘటనలో తల్లి హేమంతకుమారి, ఇద్దరు కుమార్తెలు మృతి చెందారు. హేమంత్‌కు మారి స్వగ్రామం కల్లూరు తలారివారిపల్లె కావడంతో శుక్రవారం రాత్రి ముగ్గురి మృతదేహాలను స్వగ్రామానికి తీసుకొచ్చారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి.

ఆర్థిక లావాదేవీలతో వ్యక్తిపై దాడి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆర్థిక లావాదేవీలతో వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలోని పెద్ద బర్నేపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శంకర్ అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఇద్దరు ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో 5 ఏళ్ల క్రితం రుణం తీసుకుని చెరో ట్రాక్టర్ కొన్నారు. ఒకరికి మరొకరు ష్యూరిటీలు వేసుకున్నారు. శంకర్ రుణం పూర్తిగా చెల్లించారు. చంద్రశేఖర్ రుణం చెల్లించకపోవడంతోపాటు ట్రాక్టర్‌ను ఇతరులకు విక్రయించాడు. ప్రైవేటు కంపెనీ వారు చంద్రశేఖర్ బకాయిలను ష్యూరిటీ ఉన్న శంకర్ కట్టాలని లేకపోతే శంకర్ ట్రాక్టర్‌కు క్లియరెన్స్ ఇవ్వమని చెప్పారు ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. శుక్రవారం శంకర్ రోడ్డుపై వెళ్తుండగా.. చంద్ర కర్రతో దాడి చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి

పలమనేరు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి వ్యాపారి సహకరించాలని కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పట్టణంలో మెప్మా సహకారంతో జ్యూట్ సంచుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితిలో ప్లాస్టిక్ కారణంగా పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రజలు కూడా సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, మురళికృష్ణ, మున్సిపల్ మేనేజర్ ఖాదర్‌మొహిద్దీన్ పాల్గొన్నారు.

జ్యూట్ సంచులను ప్రదర్శిస్తున్న ఎన్వీ రమణారెడ్డి

అర్జున తపస్సు మాను అధిరోహణ

సదుం, న్యూస్‌టుడే: భట్టువారిపల్లెలో శుక్రవారం మధ్యాహ్నం అర్జున తపస్సు అధిరోహణ కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. అర్జున వేషధారి పద్యాలు పాడుతూ తపస్సు మాను ఎక్కారు. ఉభయదారులుగా వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచి బాబు రెడ్డి పాల్గొన్నారు.

అర్జున వేషధారితో ఉభయదారులు వేణుగోపాల్‌రెడ్డి

ఉపాధ్యాయులకు సత్కారం

సదుం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఇన్‌ఛార్జి ఎంఈవో సిద్ధరామయ్య, ఎంఈవో-2 దామోదర్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

కుప్పం పట్టణం: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్టుకు 6.8 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించినందుకు కుప్పంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్ పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు డ్రైడే పాటించాలి

శాంతిపురం: దోమల నిర్మూలనకు ప్రతి శుక్రవారం విధిగా డ్రైడేని పాటించాలని ఈవోపీఆర్డీ రవినాయక్, స్థానిక పీహెచ్‌సీ సీహెచ్‌వో వెంకటేశ్వర్‌రాజు పేర్కొన్నారు. ఆరిముత్తనపల్లెలో శుక్రవారం దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచి ఏవీ జయరామ్, కార్యదర్శి స్వాతి, రాజారెడ్డి పాల్గొన్నారు.

తప్పుడు సమాచారంతో గందరగోళం

పలమనేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పుడు తెలంగాణలోని ఓ పథకాన్ని ఇక్కడ ప్రభుత్వం ఇవ్వనుందని ప్రచారం మొదలు పెట్టారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఆ ప్రచారాన్ని నమ్మి ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఓ పథకంలో భాగంగా 18 నుంచి 55 సంవత్సరాల వయసు మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వనుందని ప్రచారం చేస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం మెప్మా నుంచి మహిళల వివరాలు తీసుకుంటున్నట్లు అందులో పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలు అర్హులని చెప్పడంతో మీ సేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. శుక్రవారం పట్టణంలోని జిరాక్సు కేంద్రాల్లో ఇదే చర్చ జరిగింది. ఈ విషయమై పలమనేరు మెప్మా అధికారి బాబాను వివరణ కోరగా. . ఆ పథకం మన రాష్ట్రానికి చెందినది కాదని వివరించారు.

కాలువల్లో నాళాలు.. తాగేదెలా నీళ్లు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలం కల్లూరు మేజర్ పంచాయతీలో తాగునీటి పైపులైన్లు పలుచోట్ల మురుగు కాలువల్లో ఏర్పాటు చేయడంతో నీరు కలుషితమవుతోంది. అదే నీటిని తాగిన జనం రోగాలబారిన పడుతున్నారు. కొన్ని సమయాల్లో పాత గొట్టాలు దెబ్బతిని నీరు లీకేజీ అవుతోంది. సుమారు 30 ఏళ్ల కిందట వేసిన పైపులైన్లే నేటికి ఉండటం గమనార్హం.

కల్లూరు పోస్టాఫీసు వీధిలో పైపులైను దుస్థితి
✦ బీసీ కాలనీలో కాలువలోనే తాగునీటి కుళాయి

✦ బీసీ కాలనీలోని ప్రధాన వీధిలో తాగునీటి పైపులైను పూర్తిగా మురుగులో ఉండటంతో స్థానికులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

✦ స్థానిక శ్రీవిరూపాక్షమ్మ ఆలయ సమీపంలోని వాటర్ ప్లాంటు సమీపంలోని కాలువలో పైపులైను, గేటు వాల్వు ఉంది.

✦ కొత్తబావి వీధిలో పైపులైను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

వివరాలిలా..

✦ కల్లూరు ఎగువ వీధి ప్రధాన మార్గంలో ఉన్న మురుగు కాలువలో పైపులైను ఉండటంతో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంది.

✦ కల్లూరు పోస్టాఫీసు వీధిలో పైపుల చుట్టూ మురుగునీరు పేరుకుపోయింది.

త్వరితగతిన పరిష్కరిస్తాం

కల్లూరు పంచాయతీలో ఏళ్ల కిందట తాగునీటి పైపులైన్లు, కుళాయిలు వేసిన మాట వాస్తవమే. వీటిలో చాలా వరకు సమస్య లేకుండా పరిష్కరిస్తూ వస్తున్నాం. పాడైన తాగునీటి పైపులైన్లు, కుళాయిలను త్వరితగతిన బాగు చేస్తాం. **- నాగరాజ, కార్యదర్శి, కల్లూరు**

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, డోర్ నెం: 20-152, మొదటి అంతస్తు, జైల్‌ఖానా వీధి, మిట్టూరు, చిత్తూరు.
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

(c) eenadu

శాకంబరిగా శ్రీదేవి అమ్మవారు

ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా అమలాపురం శ్రీదేవి అమ్మవారు శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 300 కేజీల కూరగాయలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ప్రయోగాలపై ఆసక్తి పెంచేలా చర్యలు

అమలాపురం కలెక్టరేట్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాలపై ఆసక్తిని పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని డీఈవో సలీంబాషా తెలిపారు. దీనిలో భాగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లకు ప్రతి అయిదింటికి ఒక రిసోర్స్‌పర్సన్‌ను నియమించామన్నారు. వీరికి శుక్రవారం నుంచి విజయవాడలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా సైన్సు అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. రోబోటిక్స్, ఆర్డినో ఆధారిత పరికరాల వినియోగం, సోలార్ రిమోట్ కంట్రోల్ కార్ల తయారీపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అనంతరం వీరు జిల్లాలో ఉన్న మిగిలిన సైన్సు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తారన్నారు.

మీ వీధులు శుభ్రంగా ఉన్నాయా!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అల్లవరంలో ఇంటింటి చెత్త సేకరణ

'మీ గ్రామంలో వీధులు శుభ్రంగా ఉన్నాయా.. ప్రతిరోజూ మీ ఇంటికి చెత్తబండి వస్తుందా.. పారిశుద్ధ్య కార్మికులు వస్తున్నారా.. ఘనవ్యర్థాల కేంద్రం నిర్వహణలో ఉందా.. మురుగు కాలువల పరిస్థితి ఏమిటి' అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రజలకు ఫోన్లు వస్తున్నాయి. పారిశుద్ధ్యంతో పాటు తాగునీటి సరఫరా తీరుపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ఆరా తీస్తున్నారు. ప్రజల అభిప్రాయాలను విశ్లేషించి ఆయా ప్రాంతాలకు వెళ్లాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. దీంతోవారు క్షేత్రస్థాయిలో స్వచ్ఛతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

జిల్లాలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజల నుంచి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఇందులో 75 శాతం మంది తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా ఉండటం లేదని, 69 శాతం కొళాయిల ద్వారా కలుషిత నీరు వస్తుందని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అధిక శాతం క్షేత్రస్థాయిలో పరిస్థితులు మెరుగుపడాలని సూచించారు. దీంతో ఆయా డివిజన్ల వారీగా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం మండలం పరిధిలో 92 శాతం పైబడి ఇంటింటి చెత్తసేకరణ జరుగుతుందని, వారంలో కనీసం రెండుసార్లు పంచాయతీ సిబ్బంది వచ్చి తీసుకువెళుతున్నారని సమాధానం ఇచ్చారు.

మెరుగైన ఫలితాలు సాధించేలా

పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణం పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బందికి సూచనలు ఇస్తున్నాం.

- శాంతలక్ష్మి, డీపీవో

ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా వివరాల సేకరణ

ఇదీ లక్ష్యం

ఈ సర్వేలో 75 శాతం మంది పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా మెరుగ్గా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం. దీనికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. ఎప్పటికప్పుడు ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లో పర్యటించి సేవలు మెరుగుపడేలా కృషి చేస్తున్నారు.

జిల్లా వివరాలు:

మండలాలు	22
గ్రామ పంచాయతీలు	385
మొదటి విడత సర్వేకు ఎంపికైనవి	251
ప్రస్తుతం ఐవీఆర్ఎస్ జరుగుతున్నవి	175

డ్రెడ్జింగ్ హార్బర్.. ఇంకెంత దూరం

న్యూస్‌టుడే, అంతర్వేది

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

ఇటీవల భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో మాధవి

అంతర్వేది సముద్ర తీరంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన డ్రెడ్జింగ్ హార్బర్ అందని ద్రాక్షలా మిగిలింది. దేశంలో ముంబయి, విశాఖపట్నంలో డ్రెడ్జింగ్ ఓడలను నిలిపి అక్కడి నుంచి ఎక్కడైనా సముద్రంలో, పెద్దపెద్ద ఓడరేవుల్లో ఇసుక మేటలను తొలగించడానికి తీసుకెళ్తారు. దూరప్రాంతాలకు తీసుకెళ్లడానికి అధిక వ్యయం అవుతుందనే ఉద్దేశంతో 2016లో విశాఖ-చెన్నై మధ్య ఉన్న అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్, శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయదలిచి రూ.1,850 కోట్లు మంజూరు చేసింది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం(తెదేపా) 200 ఎకరాలు సేకరించాలని ఆదేశాలు జారీచేసింది. కలెక్టర్లుగా ఉన్న కర్మ అధికారులు, అప్పటి ఎమ్మెల్యే సూర్యారావు కలిసి అంతర్వేదికర నుంచి కేశవదాసుపాలెం వరకు భూమిని సేకరించారు. అనేక పర్యాయాలు ప్రత్యేక బృందాలు వచ్చి పరిశీలించి వెళ్లాయే తప్ప ఎటువంటి పనులు ప్రారంభించలేదు.

మళ్లీ తెరపైకి నిర్మాణం

డ్రెడ్జింగ్ హార్బర్ నిర్మాణంపై 2019-24 వరకు ఉన్న వైకాపా ప్రభుత్వం ఏవిధమైన శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఈ నిర్మాణం తెరపైకి వచ్చింది. మూడు నెలల కిందట విశాఖపట్నం ఓడరేవు(డ్రెడ్జింగ్) అధికారులు అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్, శిక్షణ కేంద్రాన్ని చేపడతామని ప్రకటించారు. దీంతో ఆర్డీవో మాధవి హార్బర్‌కి సేకరించిన భూమిని, రూట్ మ్యాప్‌లను మార్చి నెలలో పరిశీలించారు. ఇప్పటివరకు ఏవిధమైన అడుగులు లేవు.

ఆక్వా చెరువులుగా తవ్వేశారు

కేంద్ర ప్రభుత్వం అంతర్వేదిలో డ్రెడ్జింగ్ హార్బర్ నిర్మాణం ప్రకటించడంతో పరిసర ప్రాంతాల్లోని భూముల ధరలు ఆకాశాన్నంటాయి. గతంలో ఎకరా రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు పలికితే 2016 తరువాత రూ.కోటిపైగా పలికింది. కొందరైతే ఎంతైనా లెక్క చేయకుండా కొనుగోలు చేశారు. డ్రెడ్జింగ్ హార్బర్ నిర్మాణం మరుగున పడటంతో ఈ భూములను ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందారు. కొందరు [illegible] అమ్ముకోగా మరికొందరు ఆక్వా చెరువులుగా తవ్వేసి లీజుకు ఇచ్చుకున్నారు. ఈ చెరువులు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయి.

వివరాలు పంపించాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కలెక్టర్ ఆదేశాలతో మార్చి 28న డ్రెడ్జింగ్ హార్బర్‌కు సేకరించిన 200 ఎకరాల భూములను పరిశీలించాం. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపించాం. తదుపరి ఆదేశాల ప్రకారం నిర్ణయం తీసుకుంటాం. - **మాధవి, ఆర్డీవో**

ఏపీపీఎస్సీ పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించే పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 386 మంది ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. వీరికి కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాస, బట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ ఆధారిత కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. కేంద్రాల వద్ద విద్యుత్తు, తాగునీరు, ఇతర సదుపాయాలను కల్పించాలని సూచించారు. సెక్షన్ 144 అమల్లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాజకుమారి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి దుర్గారావుదొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అదుపు తప్పితే పంటకాలువలోకే..

పల్లంకుర్రు-బలుసుతిప్ప ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డు కోతకు గురవ్వడంతో ప్రయాణికులు, వాహనదారుల పాలిట శాపంగా మారింది. ఇక్కడ బూలవారి మొండి వద్ద ఇటీవల హెడ్ రెగ్యులేటర్ పనులు చేపట్టారు. పక్కన రక్షణగోడ ఏర్పాటు చేయకపోవడంతో సుమారు పది మీటర్ల మేర ప్రమాదకరంగా మారింది. దీంతో ఆటోలు, ద్విచక్రవాహనాలు మాత్రమే రాకపోకలు సాగిస్తున్నాయి. మిగిలినవి వెళ్లే అవకాశం లేదు. అదుపు తప్పితే నేరుగా పంటకాలువలోకి వెళ్లాల్సిందే. జలవనరులశాఖ ఏఈ పవన్‌ను వివరణ కోరగా రక్షణగోడ నిర్మించి ప్రమాదాలు నివారిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

తిరుమల తరహాలో వాడపల్లిలో కంపార్ట్‌మెంట్‌లు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కంపార్ట్‌మెంట్ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు చెప్పారు. శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ ఈవోలో భీమవరం నుంచి భక్తుడు మురళి ప్రస్తావించిన ఈ అంశంపై బదులిచ్చారు. సుప్రభాత సేవకు సంబంధించి టిక్కెట్లు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఆన్‌లైన్లో ఉంచుతామన్నారు. గతవారం రూ. 200 టిక్కెట్లు తీసుకున్న భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని మరిన్ని క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 20 మంది భక్తులు

'డయల్ యువర్ ఈవో'లో చక్రధరరావు

ఏర్పాట్లపై చర్చిస్తున్న అదనపు డీఎంహెచ్‌వో సుమలత, ఈవో చక్రధరరావు తదితరులు

పలు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ప్రతి శనివారం ఉదయం 4.15కి ప్రారంభమయ్యే దర్శనాలు రాత్రి చివరి భక్తుడు దర్శనం చేసుకునే వరకు కొనసాగిస్తున్నామన్నారు. మధ్యలో మధ్యాహ్నం నివేదన కోసం కేవలం 15 నిమిషాలు మాత్రమే దర్శనం నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆరుబయట మరో వైద్య శిబిరం..

భక్తుల కోసం ప్రతి శనివారం ఆలయం లోపల ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తుండగా.. ఆరుబయట మరొకటి ఏర్పాటు చేయనున్నట్లు ఈవో చక్రధరరావు తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, జిల్లా అదనపు డీఎంహెచ్‌వో సుమలత, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్‌తో కలిసి ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు, మందుల నిల్వలను పరిశీలించారు. భక్తులకు వైద్య, దర్శన సేవల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వచ్చే శ్రావణ, కార్తికమాసం, ఇతర పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అదనపు లడ్డూ కౌంటర్ల ఏర్పాటుతోపాటు క్యూలైన్ల వ్యవస్థ మెరుగుకు చర్యలు తీసుకొన్నట్లు ఈవో చెప్పారు.

నెయ్యి పక్కదారి..

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానానికి చెందిన నెయ్యి పక్కదారి పట్టించిన వ్యవహారంలో ఉప ప్రధాన అర్చకుడు, సంభావన పరిచారకుడులను సస్పెండ్ చేస్తూ ఈవో వి.సుబ్బారావు శుక్రవారం ఆదేశాలిచ్చారు. గురువారం సొంత కారులో నెయ్యి తరలిస్తున్నట్లు సీసీ కెమెరాలో గుర్తించి హరగోపాల్‌తో పాటు ఆయనకు సహకరించిన కృష్ణకుమార్‌ను సస్పెండ్ చేశారు.

అన్నదాత గుండె కోత

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

గోదావరిలో కలిసిపోతున్న వందలాది ఎకరాలు

గోదావరికి వరద వచ్చిందంటే చాలు లంక రైతుల్లో ఆందోళన మొదలవుతోంది. భూమి కోతకు గురై నదిలో కలిసిపోతుండటంతో ఏం చేయలేని పరిస్థితుల్లో కూలీలుగా మారాల్సి వస్తోంది. ఆయా ప్రాంతాల్లో గ్రోయిన్‌లు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

కొమరాజులంక వద్ద గోదావరిలో కలుస్తున్న లంక భూములు

ఎక్కడెక్కడంటే..

- కొత్తపేట నియోజకవర్గంలో గౌతమి, వశిష్ట గోదావరి పాయలకు ఇరువైపులా ఉన్న లంక భూములు గల్లంతవుతున్నాయి. ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, మండలాలు ఈ పాయల మధ్యలో ఉంటాయి. ఆలమూరు మండలం గౌతమి గోదావరిని ఆనుకుని ఉంటుంది. బొబ్బర్లంక మొదలుకొని రావులపాలెం, కొమరాజులంక మీదుగా కొత్తపేట వరకు.. అటు అంకంపాలెం, ర్యాలీ, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, గోపాలపురం వరకూ ఉన్న లంక భూములు నదిలో కలిసిపోతున్నాయి. రూ.లక్షలు విలువచేసే భూములను తమ పాస్ పుస్తకాల్లో మాత్రమే చూసుకుంటున్నామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ప్రతిపాదనలు పంపించినా..

గోపాలపురంలో 450, ర్యాలి-లక్ష్మీపోలవరం ప్రాంతాల్లో 160, పులిదిండి పరిసర ప్రాంతాల్లో 90, బడుగువానిలంక సమీపంలో 100, కొమరాజులంకలో 95 ఎకరాల చొప్పున కోతకు గురైనట్లు గతంలో అధికారులు గుర్తించారు. రెండేళ్ల క్రితమే బొబ్బర్లంక, కొమరాజులంక, గోపాలపురం, పులిదిండి ప్రాంతాల్లో గ్రోయిన్స్ నిర్మించాలని హెడ్‌వర్క్స్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కొత్తగా మళ్లీ నియోజకవర్గంలో గ్రోయిన్, రివిట్‌మెంట్ నిర్మాణాలకు రూ.160 కోట్లు అవసరమని ప్రణాళిక వేశారు. 'గోదావరి వరద నేపథ్యంలో లంక భూములు కోతకు గురవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఏయే చర్యలు తీసుకోవాలో, ఎక్కడెక్కడ నిర్మాణాలు చేపట్టాలో పరిశీలించి ఉన్నతాధికారులకు పంపిస్తాము'.. అని హెడ్‌వర్క్స్ ఏఈ ప్రసాద్ తెలిపారు.

ఉపాధ్యాయులకూ పుస్తకాలొచ్చాయ్..!

మారుతున్న పాఠ్యాంశాలతో వస్తున్న కొత్త పుస్తకాల్లోని పాఠాలను చక్కగా బోధించేందుకు ఉపాధ్యాయులకు గతంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించేవారు. వాటిని వారు పుస్తకాల్లో రాసుకుని తరగతి గదుల్లో చెప్పాల్సి వచ్చేది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకే కాదు బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా సబ్జెక్టుల వారీగా ఒక్కో కరదీపిక తరహాలో ముద్రితమైన పుస్తకాలొచ్చాయి. పాఠ్యాంశాలను ఏవిధంగా బోధించాలో అందులో విశదం చేశారు. అనుమానాల నివృత్తికి, అదనపు సమాచారానికి క్యూఆర్ కోడ్ ఇచ్చారు. దీనివల్ల పాఠ్యాంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా అంతా ఒకే విధానంలో విద్యాబోధన చేసేందుకు ఈ కరదీపికలు ఉపయోగడనున్నాయి. విద్యా విధానంలో వచ్చిన సరికొత్త మార్పులను ఇలా అందిపుచ్చుకోవడం వల్ల విద్యా ప్రమాణాలు ఉన్నతంగా పెరిగే అవకాశాలున్నాయని విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

పాఠాలు బోధించేందుకు వచ్చిన పుస్తకాలు

-న్యూస్‌టుడే, మామిడికుదురు

నిరసన తెలియజేస్తున్న డీసీసీబీ ఉద్యోగులు

మొండి బకాయిదారుల ఇళ్ల ఎదుట నిరసన

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట, ముక్కామల డీసీసీబీ శాఖ పరిధిలోని ఇరుసుమండ, పుల్లేటికుర్రు గ్రామాల్లో మొండిబకాయిదారుల ఇళ్ల ముందు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించే వరకు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. నిరర్థక ఆస్తులు తగ్గించుకోవటంలో భాగంగా ఈ ఆందోళన చేపట్టారు. డీసీసీబీ ఏజీఎంలు పి.కార్తీక్‌రెడ్డి, పి.కృష్ణమోహన్, శాఖల మేనేజర్లు బి.నాగేశ్వరరావు, సీహెచ్.కిషోర్, అంబాజీపేట సహకార సంఘం సీఈవో కుంపట్ల అయ్యప్పనాయుడు, ఆయాశాఖల పరిధిలోని సహకార ఉద్యోగులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

గడువుతీరిన మాత్రల పంపిణీపై కలకలం

అంబాజీపేట, న్యూస్‌టుడే: వాకలగరువులో గడువుతీరిన మందులను ప్రజలకు ఇవ్వడంతో కలకలం రేగింది. 104 వైద్య సేవల సిబ్బంది గురువారం స్థానిక గ్రామ పంచాయతీ వద్ద బీపీ మెట్‌ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ టాబ్లెట్స్ ఐపి మాత్రలను అందజేశారు. ఇవి ఏప్రిల్‌తో గడువుతీరాయని గమనించిన కొందరు చరవాణీల్లో బహిర్గతం చేయడంతో.. శుక్రవారం ఉదయం పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఆ మందులను తీసేసుకున్నారు. ప్రస్తుతానికి ఎవరి వద్ద గడువుతీరిన మాత్రలు లేవని అంబాజీపేట వైద్య సిబ్బంది, 104 అంబులెన్స్ ఉద్యోగులు చెబుతున్నారు. గురువారం వైద్య సేవలను తనిఖీ చేసేందుకు వచ్చిన కేంద్ర బృందం ప్రతినిధులు ఈ విషయం తెలిసి.. దీనికి సంబంధించిన ఓ ఉద్యోగిని సస్పెండ్ చేశారని అంబాజీపేట పీహెచ్‌సీ వైద్యుడు కె.ఎన్.శ్రీనివాస్ తెలిపారు.

వాకలగరువులో ప్రజలకు పంచిన బీపీ మాత్రలు

(c) eenadu

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (19 జులై 2025, శనివారం), రేపు (20 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్‌లో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు (24 జులై 2025, గురువారం వరకు) అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు **8008621414 & 8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటో పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

గాలం.. తీస్తోంది మనుషుల ప్రాణం

● అటవీ ప్రాంతాలు.. పొలాల పరిసరాల్లో ఉచ్చులు

జగ్గంపేట గ్రామీణం, గోకవరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అడవుల్లో వసించే వన్యప్రాణుల సంరక్షణ కూడా కీలకం. అయితే పలువురు వేటగాళ్లు చట్టాలను ఎంత కఠినం చేసినా మారడం లేదు. వన్యప్రాణులను వేటాడుతూ గుట్టుచప్పుడు కాకుండా వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు. వీటిని పట్టుకోవడానికి అటవీ ప్రాంతాలతో పాటు పంటపొలాల పరిసరాల్లో వినియోగించే ఉచ్చులు పశువులు, అమాయక రైతుల ప్రాణాలు బలిగొంటున్నాయి. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, రంపయర్రంపాలెం, కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం బావారం, నరేంద్రపట్నం, గోవిందపురం, మల్లిశాల, గండేపల్లి మండలం కె.గోపాలపురం సమీపంలోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట యథేచ్ఛగా కొనసాగుతోంది. జింకలు, దుప్పులు, కుందేళ్లు, అడవి పందులను పట్టుకోవడానికి వేటగాళ్లు విద్యుత్తు తీగలతో కూడిన ఉచ్చులు బిగిస్తున్నారు. రాత్రివేళల్లో కొందరు వేటగాళ్లు నాటు తుపాకులతో అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ వన్యప్రాణులను వేటాడుతున్నారు.

అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉచ్చు

వేట తుపాకులు, ఐరన్‌బాల్స్‌తో..

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామంలో వన్యప్రాణులను వేటాడుతున్న నలుగురిని జిల్లీవేట పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరు పరారుకాగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి వేటకు ఉపయోగించే నాటుతుపాకితో పాటు ఐరన్‌బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో రాత్రివేళల్లో వేటకు వెళుతున్న ఓ వ్యక్తిని గతంలో పోలీసులు అదుపులోకి తీసుకుని అతని నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

ఇవిగో ఉదాహరణలు..

వన్యప్రాణులను వేటాడేందుకు అటవీ ప్రాంతాల్లో సన్నని ఇనుపతీగలకు విద్యుత్తు సరఫరా వచ్చేలా ఏర్పాటు చేస్తారు. కంటికి కనిపించని విధంగా బిగించే ఉచ్చులను గమనించక మూగజీవాలతో పాటు తరచుగా స్థానిక రైతులు బలవుతున్నారు. ● 2025 జూన్ 23న జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యు.వి.శివనాగబాబు సిబ్బందితో కె.గోపాలపురం శివారులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి నాటు తుపాకీ, రెండు మోటారు సైకిళ్లు, ఐరన్‌బాల్స్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల వేటకు వీరు వెళుతున్నట్లు సమాచారం రావడంతో జి.నాగార్జున, ఎం.రాంబాబు, జె.సత్తిబాబులను పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యారు. ● గత ఏడాది డిసెంబర్‌లో జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామానికి చెందిన పోతురాజు తలుపులయ్య అనే వృద్ధుడు విద్యుత్తు ఉచ్చులో పడి మృతిచెందాడు. ● 2024 జనవరి 12న జగ్గంపేట మండలం కాండ్రేగుల సమీపంలో అడవి పందుల కోసం అమర్చిన ఉచ్చులోపడి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మేకల కార్తీక్ (24) ప్రాణాలు కోల్పోయాడు.

కఠిన చర్యలు తప్పవు..

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు. గతంలో వేటగాళ్లను పట్టుకుని కేసులు నమోదుచేశాం. ఉచ్చులను ఏర్పాటుచేసేవారిని పట్టుకోవడానికి నిఘా కొనసాగిస్తోంది. అడవి జంతువులను వేటాడినట్లు రుజువైతే మూడేళ్లకు పైగా జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

- శ్రీనివాసరావు, పోక్సుపేట రేంజర్

రోడ్లు, భవనాల మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఆర్డీవో, అధికారులు

పల్లిపాలెం హార్బర్‌లో మౌలిక వసతులు: కలెక్టర్

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి అంతర్వేది పల్లిపాలెంలో నిర్మించిన మినీ ఫిషింగ్ హార్బర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. హార్బర్ పనులపై త్వరలో సమావేశం నిర్వహించనున్న సందర్భంలో ఆర్డీవో మాధవితో కలిసి పరిశీలించారు. కల్పించవలసిన సౌకర్యాలపై మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్మ, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. జెట్టీకి ఎన్ని బోట్లు వస్తాయి? భవనాలు ఎన్ని? ఆదాయం ఎంత వస్తుందని వివరాలపై ఆరా తీశారు. తక్షణం చేయవలసిన పనులలో విద్యుత్తు, తాగునీరు, అప్రోచ్ రోడ్డుకు ఎంత ఖర్చు అవుతుందని నివేదిక తయారుచేయాలని సూచించారు. ఎన్టీఆర్ ఈజీఎస్‌లో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించాలని ఎంపీడీవో సూర్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భాగంలో ఇళ్ల స్థలాల వారికి గ్రామ లక్ష్మమ్మవారి ఆలయం వద్ద ఉన్న స్థలంలో ఇవ్వాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు సూచించారు. హెచ్‌పీసీఎల్ ఏఈ జి.వి.ఎల్.ఎన్.మూర్తి, సర్పంచి శ్రీను, ఉపతహసీల్దార్ రాజు, ఆర్ఐ రాంబాబు, స్థానికులు పాల్గొన్నారు.

టెంపుల్ టూరిజంగా అభివృద్ధి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని కలెక్టర్ మహేష్‌కుమార్ చెప్పారు. జిల్లాలోని అంతర్వేది, డిండి, లొల్ల లాకులు తదితర ఆరు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ఎంపికచేయగా.. శుక్రవారం ఆర్డీవో మాధవి, పర్యాటకశాఖ అధికారి పవన్‌కుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ బోటుపై వెళ్లి వశిష్ఠ రేవు, హార్బర్, సాగర సంగమం తదితర ప్రాంతాలను పరిశీలించి బోటింగ్ పాయింట్లను గుర్తించారు. పర్యాటకులను వశిష్ఠ గోదావరిలో దిండి నుంచి అంతర్వేదికి బోటులో తీసుకొచ్చి, స్వామివారి దర్శనం అనంతరం తీసుకెళ్లేలా, బీచ్‌లో స్పీడ్ బోటింగ్ చేసేలా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

డైట్‌లో మొదటి విడత కౌన్సెలింగ్

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్)లో మొదటి విడత కౌన్సెలింగ్‌లో 15 మంది పాల్గొన్నారని ప్రిన్సిపల్ జయశ్రీ శుక్రవారం తెలిపారు. అభ్యర్థుల ప్రవేశ పత్రాలు పరిశీలించిన తర్వాత ప్రవేశపత్రాలు అందజేస్తున్నారు. కౌన్సెలింగ్ ఈనెల 22 వరకు జరుగుతుందని సీనియర్ అధ్యాపకుడు కె.వి.సత్యనారాయణ తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

APS RTC
టెండరు ప్రకటన

https://www.apsrtc.ap.gov.in లో Tenders

Rc.E1/797(02)/2025/Dy.CPM/VJA, Dt: 18-07-2025 Dy.CPM/VJA Zone

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL LIC HOUSING FINANCE LTD
బ్యాక్ ఆఫీస్: 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, ... విశాఖపట్నం-530004. ఫోన్: 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

లోన్ ఖాతా నెం: 711200004506 ఏరియా ఆఫీస్: రాజమండ్రి

Account Number: LHFVK9711200004506, IFSC Code: HDFC0004011
Bank: HDFC Bank, Seethammadhara, Vsp Beneficiary Name: LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam

రిజర్వు ధర రూ.47,90,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.4,79,000/-
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్ సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయము	02.08.2025, ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 03.00 గంటల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	19.08.2025 సా॥ 04.00 గంటల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయము	20.08.2025 ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 3.00 గంటల వరకు

... ఫోన్: 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్: andhra@c1india.com సంప్రదించగలరు.

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్డు రూ.10,000/- పొడిగించబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం: 93482 22077 & 90000 56563.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" at https://www.bankeauctions.com వారి వెబ్సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 18.07.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శివలింగాకారంలో పనసకాయ

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం జి.పల్లిపాలెంలో వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపాన కొల్లు ఏసుబాబు ఇంటి పెరట్లో పనస చెట్టుకు కాసిన కాయ శివలింగాకారంలో ఉండటం ఆశ్చర్యపరిచింది. దీన్ని కోసి వెంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఉంచారు. వ్యవసాయాధికారి సీహెచ్. రమ్యశ్రీరామ్‌ను మాట్లాడితే జన్యుపరంగా జరిగే వివిధ మార్పుల కారణంగా ఇటువంటి ఆకారాల్లో కాయలు కాస్తుంటాయని తెలిపారు.

- న్యూస్‌టుడే, మలికిపురం

జి.పల్లిపాలెంలో శివలింగాకారంలో పనస

రైల్వేలైన్ పనుల వేగవంతానికి కార్యాచరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైన్ పనులకు అడ్డంకులు తొలగిపోవడంతో జాప్యం లేకుండా వేగవంతం చేస్తామని అమలాపురం ఎంపీ హరీశ్‌మాథుర్ అన్నారు. భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేందుకు అధికారులు కార్యాచరణకు సిద్ధమయ్యారని చెప్పారు. మామిడికుదురు మండలం పాశర్లపూడిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటుచేసిన ఖాతాదారుల సేవా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. తన తండ్రి, దివంగత లోక్‌సభ మాజీ స్పీకర్ బాలయోగి ఆశయాన్ని నెరవేర్చి కోనసీమ ప్రజలకు రైలు కూత వినిపించేలా చేస్తున్నామన్నారు. తీర గ్రామాల్లో నదీకోత నివారణకు అవసరమైన రక్షణ పనులు చేపట్టేందుకు నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాజోలు ప్రాంతంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుపై దృష్టి పెట్టానన్నారు. బ్యాంకు మేనేజర్ జె.రాజా తదితరులు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ హరీశ్‌మాథుర్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి లోకేశ్ హామీ

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, బకాయిల విడుదలకు దశలవారీగా చర్యలు చేపట్టేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. మామిడికుదురులో పీఆర్‌టీయూ ఉపాధ్యాయులతో కలిసి స్థానిక తెలుగు రైతు నియోజకవర్గం అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్ ఇంటి వద్ద శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మంత్రి లోకేశ్‌ను కలిసినప్పుడు విద్యాశాఖలో కొందరి ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లానన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ మండలంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు, ఎంటీఎస్ ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. తెలుగు రైతు అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కంకటాల చంద్రశేఖర్, యాళ్ల పల్లంరాజు, చప్పిడి వెంకటేశ్వరరావు, దీపాటి సురేష్‌బాబు, చింతా రమేష్, అడబాల సుబ్బారావు, గుబ్బల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు

ప్రభుత్వ మోసాలను ఎత్తి చూపడమే మా బాధ్యత: బొత్స

మండపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ఎత్తి చూపడమే తమ సమావేశాల ఉద్దేశమని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. మండపేటలోని సూర్యకన్వెన్షన్ హాలులో శుక్రవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత గ్యాస్ అని చెప్పి ఒకటే సిలిండర్ ఇచ్చారన్నారు. అన్నదాత సుఖీభవ అమలు చేసే విషయంపై మంత్రి లోకేష్ శాసనసభలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఏప్రిల్, మే నెలల్లో అమలు చేస్తామని చెప్పిన మాటలు తన సెల్ ఫోనులో వినిపించారు. ఈ సందర్భంగా పలు పథకాల గురించి తెరపై స్లైడ్లు ప్రదర్శించారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ చెప్పిన వాగ్దానాలు అమలుచేయకపోతే రాజకీయ పార్టీలపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా వైకాపా పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎమ్మెల్యే బిక్కిన కృష్ణార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్యే పాము రాజేశ్వరి, పతివాడ నూక దుర్గారాణి, రెడ్డిరాధాకృష్ణ, ఎంపీపీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

అనుమానాస్పద స్థితిలో కార్పొరేషన్ ఏఈ మృతి

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కారం కల్యాణి(37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కాకినాడ గ్రామీణం సూర్యారావుపేట సముద్రతీరంలో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని మహిళ మృతదేహం కొట్టుకువచ్చిందని ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వీటిని అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గుడిలంకలో గ్రామ సర్వేయర్‌గా పనిచేస్తున్న ఆమె కుమారుడు హేమంత్ గుర్తుపట్టి.. సాయంత్రానికి తిమ్మాపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అమలాపురం ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన కారం కల్యాణి చాలా కాలం కిందట పి.ఉదయ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుని కాకినాడలో ఉంటున్నారు. కొంత కాలం కిందట భర్త మృతి చెందడంతో కుంగుబాటుకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం కాకినాడ సుబ్బయ్య హోటల్ కూడలిలోని చర్చి వద్ద ఇంట్లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి కుమారుడితో మాట్లాడినట్లు సమాచారం. కల్యాణికి భక్తి ఎక్కువని, ఉదయం సముద్రస్నానానికి వచ్చి మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. సూర్యారావుపేట వీఆర్వో ఫిర్యాదుపై తిమ్మాపురం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారం కల్యాణి (పాత చిత్రం)

వంతులవారీ విధానంలోనే సాగునీరు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వర్షాలు కురిసే వరకు వంతులవారీ విధానంలో ఖరీఫ్ సాగుకు నీరు సరఫరా చేస్తామని జలవనరుల శాఖ ఎస్ఈ కె.గోపీనాథ్ తెలిపారు. సాగునీరందని ప్రాంతాల్లో మాత్రమే లాకులను పరిగణనలోకి తీసుకుని ఈ విధానాన్ని అనుసరించేందుకు సంఘాల ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సాగుకు నీరు అందని పరిస్థితిపై చర్చించేందుకు సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అధ్యక్షత శుక్రవారం సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద కోనసీమ ప్రాంతానికి చెందిన 56 సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత ఏడేళ్లలో ప్రధాన పంట కాలువల్లో పూడిక తీయకపోవటంతో నీటి మట్టాలు సరైనరీతిలో ఉండక శివారు ఆయకట్టుకు అందడం లేదని ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, సంఘాల ప్రతినిధులు సిహెచ్.సత్యనారాయణ, కె.సత్యనారాయణరాజు, ఎం.రవిశంకరకుమార్, ఐ.వెంకటరమణ, ఆర్.స్వామినాయుడు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. గృహాలు, ఇతర కట్టడాల నుంచి పంట కాలువల్లోకి పెట్టిన మురుగునీటి తూరలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల తొలగింపునకు వాచ్‌డాగ్ కమిటీ ఏర్పాటైందని, నెలకోసారి చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటుందని ఎస్ఈ గోపీనాథ్ చెప్పారు. ఈఈలు కె.వెంకటేశ్వరరావు, ఎం.వి.వి.కిషోర్, డీఈఈ ఆర్.నాగార్జున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జలవనరులశాఖ ఎస్ఈ గోపీనాథ్

దారి మూసివేతపై ఆగ్రహం..

అమలాపురంలో జలవనరుల శాఖకు సంబంధించి ఈఈ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని రెవెన్యూ శాఖ మూసివేడంపై సాగునీటి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మార్గంపై రెవెన్యూ శాఖ పెత్తనం ఏంటని ప్రశ్నించగా ఈఈ కె.వెంకటేశ్వరరావు వివరణను ఖండించారు. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్లి వివరిస్తామని ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. అమలాపురంలో దారి మూసేయడంతో గత్యంతరంలేక డివిజన్‌స్థాయిలో సమావేశాన్ని పి.గన్నవరంలో పెట్టుకోవలసి వచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

వివాహిత హత్య కేసులో నిందితుడి అరెస్ట్

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం బి.సావరంలో కలకలం రేపిన వివాహిత హత్య కేసులో నిందితుడైన ప్రియుడు షేక్షమ్మాను రాజోలు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నిందితుడిని స్థానిక కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు ఆదేశించారని కేసు దర్యాప్తు చేస్తున్న సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం, రాజోలుకు చెందిన ఓలేటి పుష్ప మనస్పర్థల కారణంగా భర్తతో విడిపోయి బి.సావరంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. కొంతకాలం నుంచి రాజోలుకు చెందిన షేక్షమ్మాతో సహజీవనం చేస్తోంది. డబ్బు కోసం వ్యభిచారం చేయాలని ఆమెను హింసిస్తున్న క్రమంలో.. బుధవారం రాత్రి ఇంటికి వచ్చిన నిందితుడు పుష్పను కత్తితో ఛాతీపై పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అడ్డు వచ్చిన ఆమె తల్లి గంగ, సోదరుడు వినాయక్‌కు గాయాలయ్యాయి. గంగ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు రెండు బృందాలుగా దర్యాప్తు చేపట్టారు. రాజోలు కోళ్లవారి వీధిలో అతడి ఇంటి వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై బి.రాజేష్‌కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ నరేష్‌కుమార్

నెల రోజులు డ్రైవర్ లైసెన్స్ రద్దు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం ములికిపల్లిలో గురువారం ఓ పాఠశాలకు చెందిన బస్సును నిర్లక్ష్యంగా నడిపి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన సంఘటనలో డ్రైవర్ లైసెన్స్‌ను 30 రోజులు సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. రహదారి నిబంధనలు పాటించని వాహన చోదకులు, డ్రైవర్లపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చర్యలు తప్పవన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE
GENERAL
TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No. 88617 38550. Genuine Buyer's Only.

FLAT FOR SALE
JAGGAMPETA
FLAT FOR SALE

2 BHK, 950 Sft, East & West Facing with Car Parking, Generator, CC Cameras, AP RERA Approved, Nr. Nehru Colony, Main Road Facing, JAGGAMPETA
PRICE: 35 LAKHS INCLUDING ALL
DVR GRAND ✆9989066678

HOUSE FOR SALE
GENERAL
రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE
GENERAL
అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

PLOT FOR SALE
RAZOLE
సోంపల్లి గ్రామం, రాజోలు మండలం, తూ.గో.జిల్లా. విస్తీర్ణం: 330.55 చ.గ. కొబ్బరి చెట్లు-6, East Facing, Contact: A Swaroopa Rani. 9848132195.

GENERAL
★★★ బంపర్ ఆఫర్! 60% పేమెంట్ చేస్తే రిజిస్ట్రేషన్, మిగతా 40% కంపెనీకి Instalmentలో కట్టవచ్చు. సాయిశంకర్ నగర్, సామర్లకోట, పిఠాపురం రోడ్. ★ ఓపెన్ ప్లాట్స్ ★ ఇండివిడ్యువల్ హౌస్. ✆ 94922 22424.

అమలాపురం, ఈదరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి నగర్ ఏరియాలో ఈస్ట్ ఫేసింగ్ గల 4 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 98664 97645.

TO LET
సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీస్‌లకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

JOBS
Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయుటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 9666242777.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు రాజమండ్రిలో పనిచేయుటకు కలెక్షన్ టెలికాలర్స్ (మేల్ & ఫీమేల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు కాకినాడలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA కంపెనీలో వర్క్ చేయడానికి టీం లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/ పార్ట్ టైమ్. సెల్: 96188 44614.

పెద్దాపురం ప్రముఖుల ఇంట్లో వంట చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి కావలెను. సంప్రదించండి సెల్: 94941 54551.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-00 పైసలు
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఐఐటీకి ఎంపికైన విద్యార్థికి సత్కారం

వెంకటరాజును సత్కరిస్తున్న కాపు అభ్యుదయ సంఘం నాయకులు

అలమూరు: సందిపూడికి చెందిన తోట మోహననాగవీరవెంకటరాజు జేఈఈ అడ్వాన్స్‌లో ఎంపికై ఐఐటీ ముంబయిలో సీటు సాధించడం గర్వకారణమని మండపేట కాపు సంఘం నాయకులు అన్నారు. మండపేటలో సంఘం అధ్యక్షుడు జున్నూరి సాయిబాబు, వర్రే సత్యనారాయణ, యాళ్ల శ్రీను, మెండ బాబీ రాజు, తలి తాతాజీ, దూలం నాని తదితరుల ఆధ్వర్యంలో వెంకటరాజును సత్కరించి, నగదు బహుమతి అందించారు. సామాన్య కుటుంబానికి చెందిన రాజు పట్టుదలతో చదివి ఐఐటీకి ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేశారు.

అంతర్వేదిలో ఎమ్మెల్సీ పూజలు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారిని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం సభ్యుడు గాదె శ్రీనివాసులునాయుడు శుక్రవారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు స్వాగతం పలకగా, వేదాశీర్వచనం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో ప్రసాద్ స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఎమ్మెల్సీకి అందజేశారు. పీఆర్టీయూ నాయకులు, స్టేట్ కౌన్సిలర్ బ్రహ్మాజీరావు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడికి స్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఈవో

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

డ్రెయినేజీ శుభ్రం

స్పందనకు సలాం

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం కొమరాజులంకలో డ్రెయిన్ పూడిక పోవడంతో మురుగునీరు ముందుకు పారక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

ఇసుకబాట ధ్వంసం

ఆత్రేయపురం: గోదావరి తగ్గుముఖం పట్టడంతో కొంత మంది ఆత్రేయపురం చిన్నపేట వద్ద గౌతమి కుడి గట్టును ఆనుకొని ఉన్న ప్రాంతంలో ఇసుక, బొండుమట్టి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాలు రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దుతున్నారంటూ 'ఇసుకాసురుల రంగప్రవేశం' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై రెవెన్యూ అధికారులు స్పందించారు. తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు, సిబ్బంది అనధికారిక ర్యాంపు వద్దకు వెళ్లి బాటలు ధ్వంసం చేసి కట్టుదిట్ట చర్యలు చేపట్టారు. తహసీల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి, ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గుంతలు పడినా పట్టించుకోరా..?

ముక్తేశ్వరం-కె.జగన్నాథపురం రహదారి దుస్థితి

ముక్తేశ్వరం నుంచి కె.జగన్నాథపురం వరకు ర.భ ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి పి.గన్నవరం ముమ్మిడివరం నియోజకవర్గాలకు అనుసంధానంగా ఉండడంతో నిత్యం ప్రయాణికులు, వాహనదారులతో రద్దీగా ఉంటుంది. గత పదేళ్లుగా కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో తొత్తరమూడి, జగన్నాథపురం గ్రామాల్లో రహదారి రూపు కోల్పోయింది. సుమారు ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు గుంతలు పడి అందులో దిగబడి నడిచివెళ్లేందుకు కూడా వీల్లేని విధంగా ప్రమాదకరంగా మారింది. వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి చెరువులుగా మారడంతో రాత్రి సమయంలో వాహన చోదకులు గంతలను తప్పించే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతంలో పండే కొబ్బరి, కూరగాయలు వంటి ఉత్పత్తులు ఇతర ప్రాంతాలకు తరలించేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాకినాడ వైపు నుంచి అయినవిల్లి సిద్ధివినాయక ఆలయానికి, రావులపాలెం వైపు రాకపోకలకు ఈ రహదారి ఎంతో అనుకూలం. తక్షణమే అధికారులు స్పందించి రహదారి నిర్మించాలని సమీపగ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారి నిర్మాణానికి రూ. 6.90 కోట్లతో ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని జేఈ రమేష్ తెలిపారు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి**

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

అయినవిల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతులు, చెట్టుకొమ్మల తొలగింపు కారణంగా శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. ముక్తేశ్వరం, అయినవిల్లి, తొత్తరమూడిలో సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

150 మందికి నేత్ర పరీక్షలు

పేరవరం (ఆత్రేయపురం): పేరవరం నాంచారమ్మ ఆలయం వద్ద ముళ్లపూడి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో రాజమహేంద్రవరం ఆకార్ కంటి ఆసుపత్రి వైద్యులు పాల్గొని 150 మందికి పరీక్షలు చేసి, అవసరమైనవారికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. 10 మందికి శస్త్రచికిత్సలు అవసరమవుతాయని గుర్తించారు. నిర్వాహకులు ముళ్లపూడి మోహనరావు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో వర్షం

అంబాజీపేట: వివిధ గ్రామాల్లో శుక్రవారం కురిసిన వర్షానికి వాతావరణం కాస్త చల్లబడింది. నిన్నటి వరకు రోహిణీకార్తెను తలపించే విధంగా ఆషాఢమాసంలో ఎండలు విపరీతంగా కాశాయి. ఈ వానలు కొబ్బరి, అరటి తోటలు, వరిచేలకు మేలు చేస్తాయని రైతులు ఆనందపడుతున్నారు.

శారీరక దృఢత్వంతో మానసిక ప్రశాంతత

రాజోలు: శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిమ్ కోచ్ షేక్ కాసిమ్ అన్నారు. పొదలాడలో రాయల్ జిమ్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. జిమ్ నిర్వాహకులు ఆయన్ను సత్కరించారు. న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరంపూడి ప్రభుదాసు, సహాయ కార్యదర్శి కట్టా శ్రీను, వల్లూరి విజయ్‌కుమార్, జిమ్ అధినేత సూర్యవంశీ రామకృష్ణ, తెన్నేటి కిషోర్, కాండ్రేగుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు కృషి

సఖినేటిపల్లి: వినియోగదారుల సంక్షేమానికి, హక్కుల రక్షణకు ఫోరం కృషి చేస్తోందని ఎస్పీ దుర్గాశ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు మాతే శ్రీనివాస నగేష్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ మట్టపర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, అధిక ఫీజులు వసూలు చేయరాదని, వాహనాలు కండిషన్‌లో ఉండాలని యాజమాన్యానికి సూచించారు. పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను నియమించాలని చెప్పారు. దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకన్నా ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి ఆషాఢం సారె

మామిడికుదురు: ఆషాఢమాసం సందర్భంగా అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారికి సారె సమర్పించిన రమణీయ ఘట్టం శుక్రవారం వేడుకగా జరిగింది. స్వామివారి ఆలయ ప్రాంగణం నుంచి పలు రకాల తినుబండారాలు, పండ్లు, చలిమిడి, పానకాలు మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూలమాలలతో పాటు గాజుల దండలతో విశేషాలంకరణలు చేసి ప్రసాదాలు సమర్పించారు. అర్చకులు, వేద పండితులు, మహిళలు సామూహికంగా లలితాసహస్రనామ పారాయణం చేశారు. ఆలయ ఏసీ వి.సత్యనారాయణ, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాస్, కమిటీ ఛైర్మన్ తులా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం: రావులపాలెం కొత్తకాలనీలో పెద్దింట్లమ్మకు మహిళలు సారె సమర్పించారు. ధర్మకర్త కోట చంద్రశేఖర్, రమణీదుర్గ దంపతులు హోమం నిర్వహించారు. అమ్మవారు శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

గ్రంథాలయాలతో విజ్ఞానాభివృద్ధి

అలమూరు, న్యూస్‌టుడే: గ్రంథాలయాలతో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.6 లక్షలు, పంచాయతీ అభివృద్ధి నిధులు రూ.4 లక్షలు మొత్తం రూ.10 లక్షలతో నిర్మించిన ఆలమూరు శాఖా గ్రంథాలయం పైఅంతస్తును ఆయన శుక్రవారం ప్రారంభించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తక బాండాగారాన్ని పరిశీలించారు. ఆలమూరు ఎందరో కవులకు, రచయితలకు పుట్టినిల్లని అభిప్రాయపడ్డారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలను యువత వినియోగించుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. గ్రంథాలయాధికారి టి.నమశ్శివాయ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పుస్తకపఠనంలో ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఉపాధి హామీ నిధులు రూ.17 లక్షలతో ఆలమూరు రెవెన్యూ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మూడు విభాగాలుగా సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఎంపీడీవో రాజు, ఎమ్మార్వో కేజే ప్రకాష్‌బాబు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం..

కూటమి ఏడాది పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి, సంతోషం కనపడుతున్నాయని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలన పట్ల ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాల గురించి ఆరా తీశారు. సంక్షేమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు సైతం వేగవంతం అయ్యాయని తెలిపారు. ప్రజల సమస్యలను అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రైవేటు బ్యాంకుల అన్యాయాల నుంచి రక్షించండి'

మలికిపురం: ప్రైవేటు బ్యాంకు అన్యాయాల నుంచి తమను రక్షించాలని పలువురు బాధితులు శుక్రవారం ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు, రాజోలు సీఐ నరేశ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. విశ్వేశ్వరాయపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నారై యెనుముల వెంకటపతిరాజా ఆధ్వర్యంలో బాధితులతో సమావేశం నిర్వహించారు. సూరిమేను దేవి మాట్లాడుతూ ఇంటి స్థలం పత్రాలపై బ్యాంకు నుంచి రూ.10 లక్షలు తీసుకుంటే రెట్టింపు వడ్డీలు వేశారని, బ్యాంకు వారి ఒత్తిడి తట్టుకోలేక తన భర్త దుర్గారావు గుండెపోటుకు గురై మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది తమకు జరిగిన అన్యాయాలను ఏకరువు పెట్టారు. సీఐ నరేశ్‌కుమార్ మాట్లాడుతూ బలవంతపు వసూళ్లు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి వేధింపులకు గురిచేసే వారిపై ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్నారై వెంకటపతిరాజా సమకూర్చిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితురాలు దేవికి అందజేశారు. గుండుబోగుల పెద్దకాపు, సూరిశెట్టి శ్రీనివాస్, సుందర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్నారై వెంకటపతిరాజా, ఎమ్మెల్యే దేవ

పీతల హేచరీ, కోకో పార్కులకు స్థలం సమకూర్చండి

గొల్లపాలెం తీరంలో పీతల హేచరీ ఏర్పాటుకు 5 ఎకరాలు, కోకో పార్కుకు 20 ఎకరాల భూములను సమకూర్చాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గొల్లపాలెంలో సర్పంచి మందపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్లపాలెంలో స్థలం సమకూరిస్తే పీతల హేచరీ కేంద్రం మంజూరవుతుందని, రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. తీరంలో కోకో పార్కుతో పలు పరిశ్రమలు ఏర్పడతాయన్నారు. స్థానిక రైతులు కనీసం 20 ఎకరాల భూసేరణకు సహకరించాలని కోరారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ బి.రాజేశ్వరి, ఏఈ బి.ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పాల్గొన్నారు.

నడక మార్గం తీర్చిదిద్దరూ..

ఆత్రేయపురం మండల పరిషత్తు కార్యాలయం ఎదుట చెరువు చుట్టూ రుడా నిధులతో ఇటీవల ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ అక్కడక్కడా దెబ్బతింది. బురద, చెత్త పేరుకుపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు వచ్చినవారు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీరాజ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో బీఎస్ఎస్ వెంకటరామన్ వద్ద ప్రస్తావించగా, పరిసరాలను శుభ్రం చేయించేందుకు తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

అధ్వానంగా ఏటిగట్టు రహదారి

మొండెపులంక లాకుల నుంచి సుమారు కిలోమీటరున్నర మేర ఏటిగట్టు రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రహదారిని అభివృద్ధి చేయాలని ప్రజలు దీర్ఘకాలంగా మొరపెట్టుకుంటున్నారు. ఏటిగట్టు రోడ్డు అభివృద్ధికి రూ.30 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైతే పనులు చేస్తామని హెడ్‌వర్క్స్ ఏఈఈ టీవీఎల్ఎన్ మూర్తి తెలిపారు. **- న్యూస్‌టుడే, పి.గన్నవరం**

వంటశాలపై ఒరిగిన చెట్టు

కె.పెదపూడి ప్రాథమిక పాఠశాల ఆవరణలోని వంటశాలపై పక్కనున్న చెట్టు ఒరిగిపోయింది. పది రోజులు అవుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. విద్యార్థులు, ఉపాధ్యాయులతోపాటు మధ్యాహ్న భోజనం తయారీ నిర్వాహకులకు కూడా ఇబ్బందికరంగానే ఉంది. ఈ చెట్టును తొలగించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై కార్యదర్శి సుందర్ లాల్‌ను వివరణ కోరగా, సర్పంచి బీర శాంతికి సమస్యను వివరించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, అంబాజీపేట

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడిలంకలో రూ.1.20 కోట్ల వ్యయంతో సిమెంటు రహదారుల నిర్మాణానికి పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం భూమిపూజ చేశారు. గ్రామంలో తాగునీరు, లోవోల్టేజీ సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సర్పంచి తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, నాయకులు పాల్గొన్నారు.

రుణాల వసూళ్లలో అక్రమాలపై పోలీసులకు ఫిర్యాదు

కొత్తపేట, న్యూస్‌టుడే: తీసుకున్న రుణం మొత్తం చెల్లించినా, పుస్తకాల్లో జమ కాకపోవడంపై మోడేకుర్రు గ్రామం మహాలక్ష్మినగర్‌కు చెందిన అంబేడ్కర్ గ్రూపు మహిళలు కొందరు శుక్రవారం పోలీసులను ఆశ్రయించారు. ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళా సంఘాలకు రుణాలుగా ఇచ్చే సబ్‌ప్లాన్ నిధులు, వివిధ స్త్రీ విభాగ నిధులు గోల్‌మాల్ అయినట్లు వారు ఆరోపించారు. 2021లో రూ.1.80 లక్షలు రుణం పొందగా, యానిమేటర్ యలమంచిలి పద్మకు నెలనెలా చెల్లించామని వారు తెలిపారు. ఇప్పుడు రుణం చెల్లించాలంటూ అధికారులు ఇంటికి వచ్చి అడుగుతున్నారన్నారు. యానిమేటర్ పద్మను అడిగితే తాను ఇప్పుడు పనిచేయడం లేదని చెప్పారన్నారు. ఏపీఎం విశ్వనాథంను అడిగితే రుణాలు కట్టినట్టు పుస్తకాలలో జమ కాలేదని తెలిపారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు చెప్పారు.

వైకాపాలో అసంతృప్తి సెగలు

అంబాజీపేట: అంబాజీపేట మండల వైకాపా సమావేశం అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్యక్షతన ఆయ ఇంటి వద్ద శుక్రవారం జరిగింది. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి గన్నవరపు శ్రీనివాసరావు, పరిశీలకుడు పెన్మత్స చిట్టిరాజు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, పి.కె.రావు, ఎం.ఎం.శెట్టి, మందపాటి కిరణ్‌కుమార్ తదితర నాయకులు విచ్చేశారు. సమావేశం అనంతరం చిట్టిరాజుకు పార్టీలోని కొందరు తమ గోడు మొరపెట్టుకున్నారు. వైకాపా గ్రామకమిటీల ఎంపికలో సింహభాగం ఒకే సామాజికవర్గానికి కేటాయించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాపు సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు

ఉపాధి పనుల్లో అక్రమాల గుర్తింపు

అయినవిల్లి: ఉపాధిహామీ పనుల నిర్వహణలో అధికారుల అలసత్వం కారణంగా అడుగడుగునా లోపాలు, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. శుక్రవారం అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరంలో రూ 12.45 కోట్లు వెచ్చించి 929 పనులు చేసినట్లు అధికారులు తెలిపారు. శంకరాయగూడెంలో కాలువ పనులకు సంబధించి నీరు ఉండగానే రూ.20 లక్షలతో పనులు చేసినట్లు, మడుపల్లిలో రూ.40 వేలు వెచ్చించి నాటిన బత్తాయి మొక్కలు అక్కడ లేనట్లు, కొబ్బరిచెట్లకు పళ్లేలు తవ్వకుండానే రూ.23,645 వేతనాలు చెల్లించినట్లు, కాలువలో పనులు చేయకుండా చేసినట్లు నమోదు చేయడాన్ని గుర్తించారు. అయినవిల్లిలో జరిగిన పనుల్లో వేతనదారులకు మస్తర్లు వేయకపోవడం, కొలతల్లో తేడాలు, ఎంబుక్‌లో నమోదు చేయకుండా వేతనాలు చెల్లించారు. నేదునూరులో అనారోగ్యంతో మంచం పట్టిన కూలీకి మస్తర్లు వేశారు. పలుగ్రామాల్లోను ఇటువంటి అక్రమాలను తనిఖీ సిబ్బంది గుర్తించారు. ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి కలెక్టర్‌కు నివేదిక పంపుతామని డ్వామా పీడీ మధుసూదనరావు తెలిపారు. ఏపీడీ డి.రాంబాబు, అంబుడ్స్‌మెన్ ఏవీ శ్రీనివాసరావు, ఎంపీడీవో సరోవర్‌రావు, ఎంపీపీ ఎం.నాగవిజయలక్ష్మి, ఏపీవో అనంతలక్ష్మి, ఎస్ఆర్పీ వెంకటేశ్వరరావు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను ప్రొటోకాల్ ప్రకారం ఆహ్వానించలేదంటూ ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, మద్దాల సుబ్రహ్మణేశ్వరరావు సమావేశం నుంచి వెళ్లిపోయారు.

నివేదికలను పరిశీలిస్తున్న అధికారులు

పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దు

రావులపాలెం పట్టణం: ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లరాదని రావులపాలెం సీఐ శేఖర్‌బాబు, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఓలేటి శ్రీనివాస్ అన్నారు. రావులపాలెంలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మితిమీరిన వేగంతో వెళ్లరాదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టొద్దన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కచ్చితంగా లైసెన్స్, అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. వాడపల్లి వెళ్లే భక్తులు శనివారం అధికంగా ఉంటారని, ఆటోల్లో తీసుకువెళ్లే సమయంలో వేగంగా వెళ్లరాదని సూచించారు.

కోడి పందేలు ఆడుతున్న ముగ్గురి అరెస్టు

ఆలమూరు: గుమ్మిలేరు శివారు పల్లూరు వెళ్లే దారిలో ఖాళీ ప్రదేశంలో కోడి పందేలు ఆడుతున్న ముగ్గురిని శుక్రవారం దాడి చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఆలమూరు ఎస్సై నరేష్ తెలిపారు. వారి నుంచి రూ.3090 నగదు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

సేవే లక్ష్యంగా పనిచేయాలి

అంతర్వేది: ఆర్య వైశ్య సంఘాలు సేవే లక్ష్యంగా పనిచేయాలని రీజనల్ ఛైర్‌పర్సన్ వంకాయల శ్యామల (ఆంధ్ర), క్లబ్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి (హైదరాబాద్) అన్నారు. అంతర్వేది ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్ర-తెలంగాణ ఆర్యవైశ్యులకు చెందిన 9 సంఘాలు జత కలిసే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత వాసవీమాతకు పూజలు చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఆటపాటలతో సందడి చేశారు. స్థానిక క్లబ్ అధ్యక్షుడు పొట్టా నాగేశ్వరరావును, సంఘాల సభ్యులను సన్మానించారు. పేదలకు దుస్తులు, దుప్పట్లు, స్టీల్ సామగ్రి అందించారు. కార్యదర్శి రవికుమార్, జోన్ ఛైర్మన్ అప్పన బదిరీ, సతీష్, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు అందజేస్తున్న ప్రతినిధులు

పొంగిపొర్లుతున్న ఉప్పునీటితో నష్టం

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తంలోని వంతెన సమీపంలో మేజరు డ్రెయినులో నీరు గట్టు పైనుంచి పొంగి పొర్లుతోంది. పోటు, పాటు సమయంలో ఈ పరిస్థితి ఉంటోందని, దీని వల్ల సమీప కొబ్బరి తోటలు, పంట పొలాల్లోకి ఉప్పునీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జలవనరుల శాఖ డీఈఈ (డ్రెయిన్స్ విభాగం) ఆర్.నాగార్జున మాట్లాడుతూ సమస్యాత్మకంగా ఉన్న చోట గట్టును ఎత్తు పెంచి పటిష్ఠం చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శంకరగుప్తం మురుగు కాలువ నీరు

పచ్చదనంతో ఆరోగ్యం

మామిడికుదురు: మొక్కలు నాటి పెంచడం ద్వారా పచ్చదనాన్ని విస్తరింపజేసి పరిపూర్ణ ఆరోగ్యంతో పురోగతి సాధించాలని ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ 'మై భారత్' కాకినాడ ఆధ్వర్యంలో మామిడికుదురులోని పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని గెయిల్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిక్షణ కేంద్రం మేనేజర్ ఎ.సురేష్ పాల్గొన్నారు.

పలివెల డ్రెయిన్‌లో పూడిక తొలగింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: చెత్త పేరుకుపోయి కుంచించుకుపోయిన పలివెల డ్రెయిన్‌లో పూడికతీత పనులు చేపట్టారు. ముంపునీరు సజావుగా ముందుకు వెళ్లేందుకు వీలుగా చేస్తున్న పనులను ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఏఈ వి.జయలక్ష్మి, అంకంపాలెం నీటి సంఘం అధ్యక్షుడు బందెల శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ముంపునీరు పోయేందుకు మెర్లపాలెం సైఫన్‌ను తెరిచినట్లు చెప్పారు. లొల్ల సైఫన్ పనుల్ని కూడా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

'ఎస్టీ రిజర్వేషన్‌లో ఎరుకలకు అన్యాయం'

రావులపాలెం పట్టణం: ఎస్టీ రిజర్వేషన్‌లో ఎరుకలకు అన్యాయం జరిగిందని ఆ సంఘ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మానుపాటి గోవిందు అన్నారు. రావులపాలెం ఇందిరాకాలనీలోని సామాజిక భవనంలో నిర్వహించిన సంఘ సమావేశంలో గోవిందు, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు అమలదాసు శ్రీను పాల్గొని ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు మాట్లాడుతూ పలు కులాల వారు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించుకుని ప్రభుత్వ రిజర్వేషన్లు పొందుతుండటం ఎస్టీ కులాలకు తీరని నష్టం కలిగిస్తోందన్నారు. అటువంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఏజన్సీ ప్రాంతాల వారికి లబ్ధి చేకూరుతోందని, మైదాన ప్రాంతవాసులమైన ఎరుకుల జాతి తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానం చేశారు. సంఘడాల వెంకటరమణ, మానుపాటి రామృష్ణ, నాగమునియ్యా, భారతజాజి పాల్గొన్నారు

ప్రకటన

శ్రీ॥శే॥ గుబ్బల వెంకట నరసయ్య, S/o వెంకన్న, డా॥ B.R. అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, రామేశ్వరం గ్రామం, గుబ్బలవారిపాలెం కాపురస్థులు గుబ్బల శ్రీరామచంద్రమూర్తి ఇచ్చిన ప్రకటన. నా తండ్రిగారైన గుబ్బల వెంకట నరసయ్య గారు ది.12-06-1992 తేదీన సఖినేటిపల్లి మండలం, రామేశ్వరం గ్రామం, గుబ్బలవారిపాలెంలో అనారోగ్య కారణంగా మృతి చెందారు. మా తండ్రిగారి మరణం గ్రామ పంచాయతీ నందు నమోదు కాలేదు. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈ తేదీ నుండి 15 రోజులలోపు తెలియజేయగలరు.

గుబ్బల శ్రీరామచంద్రమూర్తి
S/o వెంకట నరసయ్య, D.No.2-34,
గుబ్బలవారిపాలెం, రామేశ్వరం
సఖినేటిపల్లి మండలం, డా॥ B.R.A.కోనసీమ జిల్లా.

రెయిలింగ్ ఊడి.. ఊచలు తేలి..

ప్రమాదకరంగా వంతెనలు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం, కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో పలుచోట్ల వంతెనలు రక్షణ గోడలు కూలి.. స్లాబ్ శిథిలమై ఇనుప చువ్వలు తుప్పు పట్టి, రెయిలింగ్ ఊడి ప్రమాదకరంగా ఉన్నాయి. కొత్తపేట మండలంలో బోడిపాలెం, పలివెల వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద బ్యాంక్ కెనాల్‌పై ఆంగ్లేయుల కాలంలో 1883లో నిర్మించిన వంతెన రక్షణ గోడ దెబ్బతిని , కింది భాగం స్లాబు ఊచలుతేలి ఉన్నాయి. కట్టుంగ, లొల్ల పంట కాలువలపై వంతెనలు అధ్వాన స్థితికి చేరాయి. ర్యాలి వద్ద అమలాపురం కాలువపై నిర్మించిన ఇరుకు వంతెన కూడా దుస్థితికి చేరింది. ఆత్రేయపురం రామరాజు పుంత రోడ్డు సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఉన్న కల్వర్టుకు రక్షణ గోడలు లేవు. ఇటీవల వాహనం ఒకటి అదుపు తప్పి కల్వర్టుపై నుంచి కాలువలోకి దూసుకెళ్లింది.

బ్యాంక్ కెనాల్ వంతెన దిగువన స్లాబ్ ఊచలు

ఆత్రేయపురంలో రక్షణ గోడ లేని కల్వర్టు

ప్రతిపాదనలు పంపాం..

నియోజకవర్గంలో పలు కీలక వంతెనల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాం. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవ తీసుకుని నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్నారు.
– మణికుమార్, ఏఈ, ర.భ శాఖ

(c) eenadu

ప్రసంగిస్తున్న డీఎస్పీ ప్రసాద్

మాదకద్రవ్యాలకు దూరంగా ఉందాం

అమలాపురం గ్రామీణం: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ సూచించారు. భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు సర్వనాశనం అవుతాయని, వాటి జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం రూరల్ సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్సై వై.శేఖర్‌బాబు, ప్రిన్సిపల్ జె.వి.జి.రామారావు, ఏవో జక్కం కృష్ణారావు, పీడీ కరాటం రవిసుధీర్, ఎన్ఎస్ఎస్ అధికారి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

మత్తు వీడదాం.. బతుకు దిద్దుకుందాం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కార్టూన్ వాచ్ మాసపత్రిక జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లో తాను గీసిన కార్టూన్‌కు ప్రత్యేక బహుమతి వచ్చిందని దొంతికుర్రుకు చెందిన గుత్తుల శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. మద్యం అలవాటుతో కుటుంబం ఆర్థికంగా బలహీనపడి ఎలా నలిగిపోతుందో ఆలోచింపచేసేలా చూపించానన్నారు. ఈయనను పలువురు అభినందించారు.

శాకంబరిగా అమ్మవార్లు

అమలాపురం నల్లవీధి, బైపాస్‌రోడ్డులో..

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా అమలాపురం నల్లవీధి, సావరం బైపాస్ రోడ్డు, గాంధీనగర్ కనక దుర్గ అమ్మవార్లను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం పలు రకాల కూరగాయలతో శాకంబరీదేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. పలువురు చీరలు, గాజులు, చలిమిడి, పానకం, పళ్లు సమర్పించారు.

సుబ్బాలమ్మ ఊరేగింపు: నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అమలాపురంలోని సుబ్బాలమ్మను ఘనంగా ఊరేగించారు. గరగల నృత్యం, శక్తి వేషధారణలు ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి గ్రామదేవత పసుపులమ్మ వారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. సారె, చీర సమర్పించారు.

సీహెచ్ గున్నేపల్లిలో..

ఇందుపల్లిలో మావుళ్లమ్మ

అమలాపురం కలశం కూడలిలో శక్తి వేషాలు

పోలేరమ్మకు ఆషాఢం సారె

అమలాపురం గ్రామీణం, అల్లవరం: సమనస గ్రామదేవత పోలేరమ్మకు ఆషాఢం సారెను శుక్రవారం భక్తులు సమర్పించారు. తొలుత విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ మిఠాయిలతో పాటు చీరలను పంపిణీ చేశారు. ★ ఇందుపల్లి గ్రామదేవత మావుళ్లమ్మ శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయాలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకరించారు. ★ అల్లవరం మండలం ఎంట్రుకోన గ్రామదేవత కనకమహాలక్ష్మీ వేములమ్మకు గ్రామస్థులు సామూహికంగా ఆషాఢం సారె సమర్పించారు. మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు.

ఎంట్రుకోనలో సారె తీసుకొస్తున్న మహిళలు

వ్యాధుల పంజా.. అప్రమత్తంకండి

ఆసుపత్రుల్లో పెరుగుతున్న బాధితులు

న్యూస్‌టుడే, అల్లవరం

గత కొన్ని రోజులుగా వాతావరణ మార్పులతో వ్యాధులు విజృంభిస్తున్నాయి. జ్వరాలు, వాంతులు, విరేచనాలతో ఆసుపత్రులకు వస్తున్న బాధితుల సంఖ్య పెరుగుతోంది. దీంతో పూర్తిస్థాయి పారిశుద్ధ్య నిర్వహణ, సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి అధికారులకు సూచిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదు.

అమలాపురం డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ రక్షిత పథకాల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిస్థాయిలో శుద్ధి కాకపోవడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కొళాయిల నుంచి మురుగు, రంగుమారి వస్తుండటంతో ప్రైవేట్ నీటిశుద్ధి కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. గ్రామాల్లో ఓహెచ్ఆర్ ట్యాంకులను సమయానుగుణంగా శుభ్రం చేయకపోవడం, కొన్ని గ్రామాల్లో పైపులైన్లు కలుషితం కావడం సమస్యకు కారణం అవుతోంది.

డివిజన్ వివరాలిలా..

ప్రాంతీయ ఆసుపత్రి	1
సీహెచ్‌సీలు	4
పీహెచ్‌సీలు	11

(జనవరి నుంచి ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు)

మలేరియా	1
డెంగీ	3
జ్వరపీడితులు	52
గన్యా	19

అంతంత మాత్రంగానే పారిశుద్ధ్యం

పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంటుంది. వీధుల్లో ఎక్కడ చూసినా వ్యర్థాల గుట్టలు దర్శనమిస్తున్నాయి. వీటితో దోమలు పెరిగి జ్వరాలకు కారణభూతం అవుతున్నాయి. ప్రతి ఇంటిలో అతిసారంతో బాధపడే వారు కనీసం ఒకరు ఉంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో వైద్యఆరోగ్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

పెరుగుతున్న ఓపీ..

అమలాపురం డివిజన్‌లోని ఆసుపత్రులకు నిత్యం 200 పైగా ఓపీ ఉంటుంది. వీటిలో సుమారు 80 మంది వరకు జ్వరపీడితులు, 20 మంది డయేరియా బాధితులు ఉంటున్నారని అధికారులు తెలిపారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో జ్వరపీడితులు

పూర్తిస్థాయి రక్షణ చర్యలు

వైద్యఆరోగ్య సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. జ్వరాలు, ఇతర కేసులు నమోదవుతున్న ప్రాంతాల్లో సిబ్బందిని ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామంలో పరిస్థితిని తెలుసుకుంటున్నారు. తదనుగుణంగా రక్షణ చర్యలు తీసుకుంటున్నాం.

– భరతలక్ష్మి, ఏడీఎంహెచ్‌వో

ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

అమలాపురం పట్టణం: ఈ నెల 9న 'ప్లాస్టిక్ నిషేధానికి నీళ్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆదేశాలతో సచివాలయ కార్యదర్శులు శుక్రవారం పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. 120 మైక్రాన్స్ కంటే తక్కువ మందం కలిగిన పాలిథిన్ సంచులు, ఇతర వస్తువులు ఉన్నవారికి జరిమానా విధించారు. నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిరుధాన్యాలతో ఎన్నో ప్రయోజనాలు

ముమ్మిడివరం: చిరుధాన్యాల సాగుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముమ్మిడివరంలోని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం.నందకిశోర్ అన్నారు. కొత్తలంక గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాగులు, సజ్జలు, జొన్నలు, సోమలు, వరిగలు తదితర వాటిల్లో పోషకాలు ఉంటాయన్నారు. ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వాటికి దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ గౌతమ్, ఏవో ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం, యానాం సరిహద్దులో డ్రెయినేజీ నుంచి రహదారిపై పొర్లుతున్న మురుగునీటిని శుక్రవారం వారు పరిశీలించారు. తెదేపా నేత వేగేశ్న భాస్కర రాజు అతిథిగృహంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ సాయిశ్రీనివాస్, యానాం మున్సిపల్ కమిషనర్ బుద్ధ అఖిల్, నేషనల్ హైవే ఏఈ వెంకటరమణతో చర్చించారు. సుంకరపాలెంలో కొత్త డ్రెయినేజీ నిర్మించేందుకు అధికారులతో మాట్లాడామన్నారు. స్థానిక తెదేపా క్లస్టర్ సమన్వయకర్త మోపూరి వెంకటేశ్వరరావు, సర్పంచి టిళ్లపూడి నాగేశ్వరరావు, వర్తక సంఘం ప్రతినిధులు, కళాశాల విద్యార్థులు సమస్యపై వినతిపత్రాలు అందించారు.

గొల్లవిల్లి సొసైటీ అధ్యక్షుడిగా బాలకృష్ణ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడిగా మంచెం బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన్ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు, అల్లాడ సోంబాబు, అరిగెల నానాజీ, చీకట్ల ఏసుబాబు, చిక్కం సూర్యమోహన్ తదితరులు అభినందించారు.

ముమ్మిడివరం ఏఎంసీ అధ్యక్షురాలికి సత్కారం

భాగ్యశ్రీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ముమ్మిడివరం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన జనసేన వీరమహిళ ఓగూరి భాగ్యశ్రీని కాట్రేనికోనలోని ఆమె స్వగృహంలో కూటమి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సహకారంతో రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ★ ముమ్మిడివరం మార్కెటింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఎంపికైన కాట్రేనికోనకు చెందిన ఓగూరి భాగ్యశ్రీ శుక్రవారం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూకల దుర్గబాబు, మూర్తి, ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

తుమ్మలపల్లిలో కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం పట్టణం, అమలాపురం గ్రామీణం, అల్లవరం, ఉప్పలగుప్తం, తాళ్లరేవు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అమాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం పట్టణం 19, 20వ వార్డులలో కౌన్సిలర్ చిక్కాల రాంబాబు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి బాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, బొర్రా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ జనుపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్‌కుమార్, కర్రి దుర్గారావు, వాకపల్లి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచి వడ్డి సుభాషిణి, మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, గోపీరాజు, వెకట్రాజు, ఎలీషారాజు తదితరులు పాల్గొన్నారు. ★ ఉప్పలగుప్తం మండలం చినగాడవిల్లి, పెదగాడవిల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ★ తాళ్లరేవు మండలం నీలపల్లిలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు వస్కా రెడ్డి, బూత్‌కమిటీ సమన్వయకర్త కోలాటి వీరబాబు, యూనిట్ సమన్వయకర్త గంటా గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పాల్గొన్నారు.

నీలపల్లిలో ఎమ్మెలే దాట్ల బుచ్చిబాబుకు బొట్టు పెడుతున్న మహిళ

తుప్పలు పెరిగి భయంగొల్పుతూ..

భీమనపల్లి పీహెచ్‌సీ చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి భయం గొల్పుతున్నాయి. ఏపుగా పెరిగిపోవడంతో విషపురుగుల సంచారం పెరిగిందని స్థానికులు, రోగులు చెబుతున్నారు. ఈ ప్రాంగణం చెంతనే బాలుర వసతిగృహం, పాఠశాల ఉండటంతో తరచూ విద్యార్థులు సంచరిస్తుంటారు. దీనిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

శివారులో సాగునీటి ఎద్దడి

పల్లంకుర్రు శివారు ప్రాంతాల్లో సాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వడ్డివారిపేట, ఐ.చెరువు, గొల్లగరువు సహా పలుచోట్ల వేలాది రూపాయలు ఖర్చుచేసి డీజిల్ ఇంజన్లతో నీటిని తోడుకుంటున్నారు. నాట్లు వేసేందుకు ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ పవన్‌ను అడుగగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని, అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే..

ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న కమిషనర్ నిర్మల్‌కుమార్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలో ఆటో చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆదేశించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, కోర్టు ఎదురుగా ఆటోలను ఉంచరాదన్నారు. మున్సిపల్, పోలీస్, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. డీఈ సత్యనారాయణ, టీపీవో రాణీసంయుక్త పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. యువతీ యువకులకు వేర్వేరుగా పలు ఈ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటి ద్వారా ఒత్తిడి, ఆందోళన దూరమై చదువుపై దృష్టిసారించేందుకు దోహదపడతాయని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు .– న్యూస్‌టుడే, అల్లవరం

చదువులో రాణించాలంటే ఆరోగ్యం అవసరం

యానాం, న్యూస్‌టుడే: చదువులో రాణించాలంటే ఆరోగ్యం చక్కగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ఆరోగ్యశాఖ వైద్యాధికారిణి ఉషాభాను సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రవేశ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 'ఆరోగ్య సంరక్షణ' అంశంపై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడం, ఏకాగ్రతతో చదవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషక విలువల గల ఆహారం వంటి అంశాలు వివరించారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ టీపీ బాలరాజుస్వామి అధ్యక్షత వహించారు. విభాగాధిపతి వీవీఎల్‌పీ రాజు, కోఆర్డినేటర్ కనకాల తాతారావు, పి.రాంబాబు, కృష్ణవేణి ప్రసంగించారు.

ఆలయ నిర్మాణ కమిటీకి నిధుల అందజేత

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని భూదేవి సమేత వేంకటేశ్వరుని ఆలయ నిర్మాణానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి మంజూరు చేసిన రూ.2.75 కోట్ల చెక్కులను ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధి కాపగంటి ఉమాశంకర్‌కు అందజేశారు. ఈ మొత్తానికి మరో రూ.84 లక్షలు జతచేసి తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సలాది గుప్తా రు.లక్ష, బొండాడ సూరిబాబు, ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు సూర్యసత్యనారాయణ రూ.60 వేలు, మల్లాడి ధనలక్ష్మి రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.జ్యోతి వెంకటేశ్వరరావు, టీఎస్ రాజేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం మల్లాడి స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలోని ఈతకొలనును ప్రజాపనులశాఖ ఏఈ నాగరాజు, కొమ్మిరెడ్డి వాసు, శాయ్ సెంటర్ ఇన్‌ఛార్జి ఉదయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘ ఉపాధ్యక్షుడిగా గోపీసురేష్

యానాం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత పద్మశాలి సంఘ సమావేశంలో తనను యువజన సంఘ ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు యానాం ప్రాంతానికి చెందిన గోపీసురేష్ శుక్రవారం తెలిపారు. అఖిల భారత అధ్యక్షుడు కందగట్ల స్వామి, ఏపీ అధ్యక్షుడు జీవీ నాగేశ్వరరావు, యువజన సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్ సత్కరించారన్నారు. పద్మశాలీల బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారన్నారు.

సభ్యులకు ముగిసిన శిక్షణ

యానాం, న్యూస్‌టుడే: మిషన్ వాత్సల్య పథకం ద్వారా యానాం స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న బాలల సంరక్షణ విభాగం సభ్యులకు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కోఆపరేషన్, చైల్డ్ డెవలప్‌మెంట్ సంస్థ నిర్వహించిన మూడు రోజుల శిక్షణ శుక్రవారం ముగిసింది. రీజనల్ డైరెక్టర్ డాక్టర్ సంఘమిత్ర బరిక్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం శిక్షణ ఇచ్చారు. సంసాని రవికుమార్ నేతృత్వం వహించారు.

వర్షంతో ఇక్కట్లు

అమలాపురం పట్టణం, కాట్రేనికోన, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారుల ప్రణాళిక, పర్యవేక్షణ లోపంతో సమస్య పట్టిపీడిస్తోంది. గురువారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి వీధులు జలమయం అయ్యాయి. సావరంరోడ్డు, మున్సిపల్ సర్క్యులర్ బజార్, వడ్డిగూడెం, గొల్లగూడెం బైపాస్, భోగరాజువీధి, హైస్కూల్ సెంటర్, కార్మికనగర్, కాలేజీ రోడ్డుల్లో నీరు నిలిచిపోయింది. కాలువలు ఎత్తుగా ఉండటంతో సమస్య ఉత్పన్నమవుతోంది. స్థానికులు, వ్యాపారులు కాలువల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడంతో మరింత జటిలమవుతోంది. అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పరిస్థితి విషమిస్తోంది. రోజుల తరబడి నీరు నిలిచిపోతోంది. దీనిపై మున్సిపల్ డీఈ సత్యనారాయణ చర్యలు చేపడతామన్నారు. ★ కాట్రేనికోన-రామస్వామితోటలో రోడ్ల గుంతల్లో నీరు నిలిచి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మొండిపోర, సత్తెమ్మచెట్టు, వెంకమ్మచెరువు, బలుసుతిప్ప తదితర ప్రాంతాల్లో అవస్థలు ఎదురవుతున్నాయి.

కాట్రేనికోనలో వర్షం నీటిలోనే రాకపోకలు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.30 లక్షలను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల పరిధిలోని 43 మందికి చెక్కులను అందించారు. వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ఒకింత ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి ఆశోక్, గొలకోటి దొరబాబు, వనచర్ల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గొల్లవిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సిబ్బంది, విద్యార్థులు, సహోపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు గోకరకొండ కనకదుర్గ ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు.

రాయితీపై వలలు పొందడానికి 25న సమావేశం

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతానికి చెందిన మత్స్యకార సొసైటీలకు చేపల వలలు 50 శాతం రాయితీ ధరలకు అందజేసే నిమిత్తం ఆయా సంఘాల అధ్యక్షులతో చర్చించేందుకు ఈ నెల 25న సమావేశం నిర్వహించనున్నట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గొంతెయ్య తెలిపారు. రాయితీ నిమిత్తం రూ.20 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

నకిలీ విత్తనాలపై ఆందోళన

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాట్రేనికోనలో నారుమడిలో విత్తనాలు చల్లి పది రోజులు కావస్తున్నా మొలకలు రాకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఎరువుల దుకాణం నుంచి తిమ్మాపురం, వెంకమ్మ చెరువు, కంచువారిపేట, కొప్పిశెట్టివారి వీధి సహా వివిధ గ్రామాలకు చెందిన సుమారు 30 మందిపైనే కౌలు రైతులు ఓ కంపెనీకి చెందిన విత్తనాలను ఒక్కో బస్తా రూ.1,300 చెల్లించి కొనుగోలు చేశారు. నారుమడిలో చల్లినా మొలకలు సరిగా రాలేదు. దీనిపై సదరు డీలర్‌ను ప్రశ్నించగా మూడు నాలుగు రోజుల పాటు తిప్పుకున్నాడని వాపోయారు. నకిలీ విత్తనాల విషయం అందరికీ తెలియడంతో సరఫరాదారులు బాధిత రైతుల వద్దకు వచ్చి వేరేరకం ఇస్తామని చెబుతున్నారని అంటున్నారు. ఇప్పటికే నారుమడులు వేయడం ఆలస్యమైందని, మళ్లీ చల్లిన తర్వాత మొలకలు వస్తాయో రావోనని ఆందోళన చెందుతున్నారు. నల్లా లక్ష్మీనారాయణ, దార్ల సూర్యారావు, జక్కంశెట్టి విష్ణుమూర్తి, దొమ్మేటి విష్ణు తదితరులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే వేలాది రూపాయలు ఖర్చయిందని, దీనిపై తమకు న్యాయం జరగకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని చెబుతున్నారు.

తిమ్మాపురంలో మొలకలు రాని నారుమడి

రశీదులు ఇవ్వడం లేదు

ఎరువుల దుకాణం నుంచి రైతులు విత్తనాలు సహా ఇతర ఎరువులను కొనేటప్పుడు సంబంధిత దుకాణదారులు కచ్చితంగా వారికి రశీదులు ఇవ్వాలి. కాట్రేనికోనలో చాలామందికి ఇవ్వడం లేదని చెబుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

వివరాలు తెలుసుకుంటాం

రైతులెవరూ ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకురాలేదు. సిబ్బందితో క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకుంటామన్నారు. మొలకరాని వారందరికీ నగదు తిరిగి చెల్లించానని దుకాణాదారుడు తెలిపారు. ఇటీవల తనిఖీల్లో ఈ విత్తనాలను పరీక్షా కేంద్రాలకు పంపించాం. ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.

– మృదుల, ఏవో, కాట్రేనికోన

తహసిల్దార్ వారి కార్యాలయము,
రిఫ్.ఎ/152/2017, తేది: 15-07-2025. ముమ్మిడివరం మండలం.

బహిరంగ ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజను ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామ పంచాయతీ ఏరియాలోని అయినాపురం గ్రామం తాలూకు వక్ఫ్‌బోర్డుకు చెందిన భూములను ది 30.5.2017న స్వాధీనముచేసుకొని అయినాపురం గ్రామ రెవెన్యూ అధికారి వారి కస్టడీలో వున్న రి.స.నెంబరు 575, 579-3, 597-7లో 12.33 సెంట్లు భూమిని 2014 లీజు రూల్సు ప్రకారము 3 సంవత్సరముల కాలము పంట సాగు చేయుటకు ది.01.07.2025 నుండి 30.06.2028 వరకు లీజుకు సాగు చేయుటకు సీలు వేసిన కవరులో దరఖాస్తులను స్వీకరించుట ద్వారా లీజును ఖరారు చేయుటకు గాను శ్రీ జిల్లా కలెక్టరు వారు రిఫరెన్సు నెంబరు REV-HSECOMIS/1/2017, తేది. 09-07-2025లో సూచనలు జారీ చేసియున్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరు వారి ఆదేశములను అనుసరించి ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామం తాలూకు ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములకు లీజు ఖరారు చేయుటకు గాను ముమ్మిడివరం తహసిల్దారు వారి కార్యాలయములో ది.23.07.2025వ ఉదయము గం 11.00 నుండి మధ్యాహ్నము గం 1.00 వరకు సీలు వేసిన కవరులో దరఖాస్తులను ఇందు కొరకు ఏర్పాటు చేయబడిన సీలు బాక్సు నందు ఉంచుట ద్వారా స్వీకరించుటకు నిర్ణయించడమైనది.

ఆస్తి షెడ్యూలు

మండలము: ముమ్మిడివరం. గ్రామము: అయినాపురం జిల్లా: డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

వ.నెం	రి.స.నెంబరు	విస్తీర్ణము	పంట వివరము
1	575	య 12.30 ట్లు	వరి మరియు కొబ్బరి తోట
2	579-3	య 0.00 ట్లు	
3	597-7	య 0.03 ట్లు	
	వెరసి	య 12.33 ట్లు	

షరతులు, నిబంధనల కొరకు ముమ్మిడివరం తహసిల్దారు కార్యాలయమును సంప్రదించగలరు.
ఆసక్తిగల ఆసామీలు ఈ షరతులకు లోబడి సీలు వేసిన కవర్లను పై తేదీన తహసిల్దార్ ముమ్మిడివరం వారి కార్యాలయములో దాఖలు చేయవలెను.

జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం: 99595 62302

మండపేట

•మండపేట •రామచంద్రపురం

ఆర్డీవో కార్యాలయంలో కమిటీ సమావేశం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ పీవోఏ, పీవోఏ చట్టం-1989 ప్రకారం నిర్వహించాల్సిన డివిజనల్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాటి పరిష్కారం, జాప్యం తదితర అంశాలపై చర్చించారు. డివిజన్ పరిధిలో వసతి గృహాల స్థితిగతులు చర్చించి తహసీల్దార్లు, ఎంపీడీవోలు వసతి గృహాలను ఒక్కసారి సందర్శించాలని ఈ సందర్భంగా ఆర్డీవో సూచించారు. డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులు ఎస్సీ, ఎస్టీ నాయకులు, డీవీఎంసీ సభ్యులు, సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారి అబ్బిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

ద్వారపూడి: మండపేట మండలం తాపేశ్వరం చైతన్య పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అవగాహన కల్పించారు. ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో అరుణ్, రాజు, మల్లిఖార్జున్, చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కాజులూరు: వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో జే.రాంబాబు కోరారు. శుక్రవారం మండలంలోని జగన్నాథగిరి గ్రామంలో పారిశుద్ధ్య పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరు చేయడం ద్వారా కొంతవరకు వ్యాధుల నిర్మూలనకు అవకాశం ఉంటుందన్నారు. పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి మల్లెల శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

రాయవరం: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ రాయవరం మండలం చెల్లూరులో తెదేపా నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. శుక్రవారం గ్రామ మాజీ సర్పంచి మోరంపూడి రాజ్ కుమార్, ముత్యాల శబరీష్ ఆధ్వర్యంలో సూర్యారావుపేటలో ఇంటింటా సంక్షేమ పథకాలను వివరిస్తూ, స్థానిక సమస్యలపై ఆరా తీశారు.

కల్వర్టులు నిర్మించారు.. రహదారి మరిచారు

ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలంలో జలవనరుల శాఖ పరిధిలోని కల్వర్టులు అధ్వానంగా ఉండటంతో గత నెలలో కల్వర్టులు నిర్మాణం చేపట్టారు. వాటిపై రహదారి నిర్మించకపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలతో రద్దీగా ఉండే ఈ కల్వర్టుల రహదారి అధ్వానంగా ఉన్నప్పటికి పట్టించుకొనే నాథుడు కరవయ్యారు. దీనికి తోడు రహదారి ఎత్తుపల్లాలుగా మారడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి.

మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించినా..

మండపేట నుంచి ద్వారపూడి వరకు 6 కిలోమీటర్ల రహదారిలో చినద్వారపూడి సెంటర్‌లో రెండు, ఇప్పనపాడులో రెండు, తాపేశ్వరంలో రెండు కల్వర్టులు ఉన్నాయి. ఈ రహదారిని మూడు సంవత్సరాల క్రితం నిర్మించినా జూన్ వరకు వీటి నిర్మాణం పూర్తి చేయలేదు. ప్రస్తుతం కల్వర్టులు నిర్మించినా వాటిపై రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో రహదారి అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వాటిపై రహదారి నిర్మాణం చేపట్టాలని వారంతా కోరుతున్నారు.

ఇప్పనపాడు వద్ద అధ్వానంగా కల్వర్టు రహదారి

ఇవి సమస్యలు..

✦ చినద్వారపూడి సత్తెమ్మతల్లి గుడి వద్ద పంట కాలువపై నిర్మించిన కల్వర్టుపై రహదారి అధ్వానంగా ఉండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి మీదుగా అటు రాజమహేంద్రవరం ఇటు మండపేట రాకపోకలు సాగిస్తుంటాయి.

✦ తాపేశ్వరం వద్ద నుంచి అర్తమూరు వెళ్లే తూము దగ్గర కల్వర్టు గుంతలుగా మారడంతో చోదకులకు అవస్థలు తప్పడంలేదు. ప్రతిరోజు వందలాది ద్విచక్ర వాహనాలు, రాకపోకలు సాగిస్తుంటాయి. 10 సంవత్సరాల నుంచి ఈ కల్వర్టుపై రహదారి ఇలానే ఉంది. గుంతలు ఏర్పడటంతో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నారు. నాలుగు చక్రాల వాహనాలు అడుగు భాగానికి రహదారి తగిలి ఆయిల్ లీకై మరమ్మతులకు గురవుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు.

నాలుగు రోజుల్లో మొదలు పెడతాం..

మండపేట-ద్వారపూడి మార్గంలో కల్వర్టులపై రహదారుల నిర్మాణ పనులు నాలుగు రోజుల్లో మొదలు పెడతాం. మండపేట-ద్వారపూడి రహదారిలో ఉన్న 6 కల్వర్టులపై బీటీ రహదారి నిర్మిస్తాం. సత్తెమ్మ తల్లి గుడి దగ్గర కల్వర్టు, ఇప్పనపాడు దగ్గర కల్వర్టు ఇటీవల నిర్మాణం చేపట్టినా గుత్తేదారుడు ముందుకు రాకపోవడంతో ఆలస్యమైంది. ప్రస్తుతం పనులు మొదలుపెట్టడానికి గుత్తేదారుడు సిద్ధంగా ఉన్నారు.

- టి.వి.ఎస్.సూర్యనారాయణ, డీఈ, రహదారులు భవనాల శాఖ, రామచంద్రపురం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ద్వారపూడి: మండపేట మండలంలోని ఏడిద ఉపకేంద్రం పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని రామచంద్రపురం ఈఈ కె.రత్నాలరావు తెలిపారు. సాధారణ మరమ్మతులు, చెట్టు కొమ్మల తొలగింపులో భాగంగా ఏడిద గ్రామంతో పాటు ఏడిద సావరం, ఏడిదకొత్తూరు, ఏడిదసీతావారిపాలెం గ్రామాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం

రాయవరం: మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎం.ముత్యాలరావు అధ్యక్షతన ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ పి.వీరబ్రహ్మం, కో ఆప్షన్ సభ్యులు సత్తి భామిరెడ్డి, మేడపాటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్మానసభలో సర్పంచి కత్తుల సీతామహాలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఛైర్‌పర్సన్ మేడపాటి రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శాకంబరిగా అమ్మవార్లు

రాయవరం పోలమ్మతల్లి

రాయవరం: రాయవరం గ్రామదేవత పోలమ్మతల్లి ఆషాఢమాసం శుక్రవారాన్ని పురస్కరించుకుని శాకంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పోలమ్మతల్లిని 300 కేజీల వివిధ రకాల పూలమాలలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో స్థానిక వెలమసంక్షేమ సంఘం యూత్ సభ్యులు సుందరంగా అలంకరించారు. వర్షాలను అందించాలన్న ఆకాంక్షతో అమ్మవారిని అలకరించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్, రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ తెలిపారు.

పెద్దమ్మతల్లి

ద్వారపూడి, మండపేట: మండపేట ఏడిద రోడ్డులో పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ వాలిన వీరబాబు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన చేపట్టారు. మండిపూడి చంద్రశేఖర్, కేతిన శ్రీనివాస్, అడ్డాల సత్తిబాబు, చల్లా శివరామ్ పాల్గొన్నారు.

మండపేట: మండపేట రైతుబజారు సమీపంలో కొలువైన దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. సుమారు 300 కిలోల వివిధ రకాల, పండ్లు, కాయగూరలతో అలంకరించినట్లు గురుస్వామి బండారు కామరాజు తెలిపారు.

విజయదుర్గాదేవి

వైభవంగా రాముడి కల్యాణరథం ఊరేగింపు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీరాముడి కల్యాణమహోత్సవం సందర్భంగా భద్రాద్రి నుంచి వచ్చిన రాముడివారి కల్యాణ రథాన్ని శుక్రవారం ద్రాక్షారామ, వెలంపాలెం పురవీధుల్లో ఊరేగించారు. మేళతాళాలతో ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం రథంలో కొలువైన శ్రీసీతారామచంద్రుడిని గ్రామప్రజలు దర్శించుకున్నారు. శనివారం ఉదయం 8గంటలకు ప్రసన్నాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల దివ్యకల్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుక కోసం ఆలయ ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు చేశారు.

ద్రాక్షారామ పురవీధుల్లో సీతారామచంద్రస్వామి కల్యాణరథం

నిర్వహణలోపం.. కష్టాల్లో ఉన్నవారికి శాపం

రామచంద్రపురం పట్టణ కాకినాడ రోడ్డులో ఉన్న హిందూ స్మశాన వాటిక నిర్వహణ లోపం కారణంగా అయినవారిని కోల్పోయి శ్మశానానికి వచ్చేవారికి శాపంగా మారింది. శ్మశాన వాటిక నిండా చెత్త మొక్కలు పెరిగాయి. అంతేకాకుండా చాలా మంది ఆ ప్రాంతంలో మద్యం సేవిస్తూ సీసాలను విడిచి పెడుతున్నారు. దీనితో వచ్చిన వారికి పెంకులు గుచ్చుకుని బాధ పడుతున్నారు. అసలే కష్టాల్లో ఉన్న వారికి ఈ శ్మశాన వాటికకు వస్తే మరిన్ని కష్టాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. సంబంధిత పురపాలక అధికారులు స్పందించి స్మశాణ వాటికలో మొక్కలు తొలగించి శుభ్రంచేయించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే. మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్ రాజును వివరణ కోరగా పరిశీలించి పరిశుభ్రత చేయిస్తామని సమాధానమిచ్చారు. - న్యూస్‌టుడే, రామచంద్రపురం

సగం వేసి వదిలేశారు సారూ..!

ద్రాక్షారామ నున్నవారి వీధికి వెళ్లే రహదారి పూర్తిగా వేయకుండా సగం మేర నిర్మించి వదిలేశారని ఆ వీధిలో ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వీధిలో రహదారి గతంలో పూర్తిగా అధ్వానంగా ఉండి డ్రెయినేజీ కూడా మూసుకుపోయి ఉండేది. అయితే ఇటీవల నున్నవారి వీధి మొదలుకొని కొంతమేర సీసీ రహదారి నిర్మించారు. ప్రస్తుతం రహదారి నిర్మించని ప్రదేశంలో చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోయి మడుగులా మారుతోంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణను వివరణ కోరగా డంపింగు యార్డు వద్ద రహదారికి మంజూరైన నిధులు మిగలడంతో కొంత మేర నిర్మించామని, మిగతా రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే దానిని కూడా పూర్తి చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, ద్రాక్షారామ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోనసీమ జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు మద్దాల బాపూజి డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో ఎంవీఎన్ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈనెల 25, 26 తేదీల్లో విజయవాడలో నిర్వహించే సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల రామసూరి నారాయణ అధ్యక్షతన కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆలమూరు, రాయవరం, మండలాల నాయకులు బలుసు రామకృష్ణ, కె.జ్యోతి కుమార్, ప్రభురాజు, వెంకటేశ్వరరావు, జేజిబాబు, రవి, వెంకాయమ్మ పాల్గొన్నారు.

మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపిన కాపు సంఘం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన అక్కల రిష్వంత్ రాయ్(రిషి)ని నియమించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం కాపు సంఘ సమావేశం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీ రావు అధ్యక్షతన అరిగెల వీరరాఘవులు, కృష్ణవేణి కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు. కాపు సంఘం మంత్రి సుభాష్‌కు, వాసంశెట్టి సత్యానికి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపింది. నారపరెడ్డి బలరాం, పోలిశెట్టి శ్రీనివాసరావు, నాయుడు మాస్టారు తదితరులు మాట్లాడారు.

GENARAL NOTICE
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: RAMACHANDRAPURAM:
IP. No. 16/2025

Between:
Veluru Ananthaiah, S/o. Audeiah, Hindu, 44 Years, occupation nil, D.No: 24-5-20, Dharmagundam 4th street, Ananda Nagar Colony, Mandapeta, Mandapeta Mandalam, Alamuru DMC., Dr. B.R. Ambedkar District. ...Petitioner

And

1. Busala Swamy, S/o Venkateswara Rao, Hindu, 40 Years, D.No: 24-4-29, Ananda Nagar Colony, Mandapeta, Alamuru DMC.
2. Senapathi Lakshmanudu, S/o Ramu, Hindu, 45 Years, D.No: 24-4-21/3, Ananda Nagar Colony, Mandapeta, Alamuru DMC.
3. Ungarala Santhosh, S/o Lakshmanarao C/o Karthikeya Residency, Hindu, 48 Years. D.No: 70-1-28/1, Kakinada, Kakinada DMC.
4. Thummala Saibabu, S/o Shankar, Shed Number: 20, Shop No: 12. Phase-3, Gunturu. Hindu, Business, 38 years, Gunturu DMC, Gunturu District.
5. Pallapu Pavankumar, C/o Sri Surya Family Garden Restaurant, Hindu, Business, Addhanki, Addhanki Mandalam, Addhanki DMC, Prakasam District.

పై నెంబరు IP దావా గ్రంథమునకు సంబంధించి పిటీషనర్ తనను దివాలాకోరునిగా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసినారు. దీనికి సంబంధించి ది.04-08-2025 వాయిదాగా అయివున్నది కాబట్టి దీనికి సంబంధించి ఎవ్వరికైనా ఏవిధమైన అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గాని ఉన్నయెడల మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని ది.04-08-2025న ఉదయం 10.30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని దాఖలు చేసుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)

T.V.నారాయణరెడ్డి
B.మహేశ్వరరావు
R.లక్ష్మీదేవి
రామచంద్రపురం, అడ్వకేట్స్, రామచంద్రపురం
Dt: 14-07-2025.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228

స్పందనకు వందనం

సిల్ట్ ఎత్తివేశారు..

రాయవరం: రాయవరం మండలం వి.సావరం రజకుల చెరువు వద్ద డ్రెయినేజీలో మురుగునీరు నిలిచింది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి రమణ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై కార్యదర్శి స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయిన్‌లోని వ్యర్థాలు తొలగింపజేశారు.

వ్యర్థాలు తొలగించారు

సమస్య: ద్వారపూడి గ్రామ పంచాయతీ పరిధి వేములపల్లిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతోంది. - పి.ధనుంజయ్, స్థానికుడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణకు తెలియజేయగా సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, ద్వారపూడి

సమస్య: రామచంద్రపురం పట్టణ ప్రధాన రోడ్డులో షాపుల ముందు చెత్త వేస్తున్నారు. సంబంధిత పురపాలక సిబ్బంది చర్యలు తీసుకోవాలి.- చిరంజీవి, స్థానికుడు

సమాధానం: పట్టణంలో షాపుల ముందు చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - డేవిడ్‌రాజు, శానిటరీ తనిఖీదారు - న్యూస్‌టుడే, రామచంద్రపురం

ప్లాస్టిక్ రహిత మండపేటగా తీర్చిదిద్దాలి

మండపేట, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు తెలిపారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లు, టీ దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, క్రీ పాయింట్లు వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగించిన వారికి జరిమానా విధించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటళ్ల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బందిని ఆదేశించారు. ఆర్వో జెవిఎస్ శాస్త్రి, టిపిఓ కె.రమ్య, ఏఈ అనూష లక్ష్మి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

మానవ అక్రమ రవాణా వ్యతిరేక పక్షోత్సవాలు

ద్వారపూడి, న్యూస్‌టుడే: వ్యవస్థీకృత నేరాల కారణంగా మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్త ముప్పుగా కొనసాగుతుందని రాజమహేంద్రవరం డివిజన్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్సై ఎల్.విశ్వనాథ్ అన్నారు. మండపేట మండలం ద్వారపూడి రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పక్షోత్సవాలు నిర్వహించారు. తొలుత బాలలు ఏ విధంగా విదేశాలకు అక్రమ రవాణా చేస్తున్నారనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ నీరజ్, అలెర్ట్ ఎన్‌జీవో స్టేట్ కోఆర్డినేటర్ శీలా శ్రీనువాస్, జిల్లా కోఆర్డినేటర్ బి.నాగార్జున, ద్వారపూడి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, మహిళా పోలీసులు, అంగన్‌వాడీలు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే సిబ్బంది

118వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా రామచంద్రపురం బ్రాంచ్
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తున్న రామచంద్రపురం బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ K.వెంకటరాజు గార్కి మరియు బ్రాంచ్ బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు

శ్రీ K.వెంకటరాజు గారు చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా రామచంద్రపురం బ్రాంచ్
సిద్దార్థ చంద్రుడు రామచంద్రపురం

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాయవరం: రాయవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్.కీర్తిస్పందన తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో మాట్లాడుతూ సమావేశ మందిరంలో ఉదయం పది గంటలకు మండలాధ్యక్షుడు నౌడు వెంకటరమణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామన్నారు. అజెండాలోని అంశాలు, శాఖల ప్రగతిపై సమీక్షా జరుగుతుందన్నారు. అధికారులు తమ శాఖల పూర్తిసమాచారంతో సమావేశానికి హాజరుకావాలన్నారు.

రక్షిత నీటిలో తోకపురుగులు

ద్రాక్షారామ శివరంజని థియేటరు సమీపంలో ఓ కుళాయి నుంచి తోకపురుగులు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం శివరంజని థియేటరు ఎదురుగా రోడ్డు మలుపులో ఉన్న కుళాయి నుంచి బకెట్‌లో నీరు పట్టుకున్నారు. దానిలో రెండు తోకపురుగులు కనిపించడంతో చెత్త అనుకొని తీసి మళ్లీ పట్టుకున్నారు. మళ్లీ అదేవిధంగా నాలుగు పురుగులు రావడంతో వాటిని వీడియో తీసి సోషల్ మీడియా ద్వారా వాట్సాప్‌గ్రూపులో పెట్టారు. దీనిపై పంచాయతీ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా కుళాయి గొట్టం డ్రెయినేజీకి సమాంతరంగా గతంలో ఏర్పాటు చేశారని, ఇది లీకేజి అవ్వడంతో కలుషితమవుతోందన్నారు. సరఫరా గొట్టాన్ని పూర్తిగా మరమ్మతులు చేయించి నీటిని ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు పరీక్ష కోసం పంపించినట్టు తెలిపారు. నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, ద్రాక్షారామ

చెల్లని చెక్కు కేసులో జైలు

మండపేట, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు న్యాయవాది షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండపేటలోని పరుపుల కంపెనీ యజమాని షేక్ మౌలానాకు గుంటూరు జిల్లా లేమల్లె గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ ఇజ్మాయిల్ వ్యాపార లావాదేవీల నేపథ్యంలో రూ.6లక్షలకు చెక్కు ఇచ్చారు. దానిని బ్యాంకులో డిపాజిట్ చేయగా బౌన్స్ అవ్వడంతో ఆలమూరులోని కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ అనంతరం కేసు పూర్వాపరాలు పరిశీలించి రుజువుకావడంతో ఆలమూరు స్పెషల్ కోర్టు జడ్జి మోరంపూడి పాదసన్నిధిరావు షేక్ మహమ్మద్ ఇస్మాయిల్‌కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధించినట్లు తెలిపారు. చెక్కు నగదు రూ.6లక్షలతోపాటు మరో రూ.3లక్షలు చెల్లించాలని తీర్పు చెప్పారన్నారు.

తండ్రిపై దాడి చేసిన కుమారుడిపై కేసు

రాయవరం, న్యూస్‌టుడే: రోజూ తిడుతున్నాడని ఆగ్రహంతో తండ్రిపై తనయుడే విచక్షణారహితంగా దాడికి పాల్పడిన ఘటన రాయవరంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్సై డి.సురేష్‌బాబు తెల్పిన వివరాల ప్రకారం గ్రామంలోని రాజరాజేశ్వరికాలనీలో నివాసముంటున్న గంటా శ్రీను గురువారం రాత్రి భోజనం చేస్తున్న సమయంలో కుమారుడి ప్రవర్తనపై మందలించాడు. రోజూ తిడుతున్నావంటూ కుమారుడు గంటా పవన్‌కల్యాణ్ సుత్తితో తండ్రి శ్రీనుతలపై పలుమార్లు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. హఠాత్తుగా జరిగిన దాడి ఘటనలో తీవ్ర రక్తగాయాలపాలైన శ్రీనును స్థానికులు మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం శ్రీనుని మెరుగైన వైద్యసేవలకై కాకినాడ జీజీహెచ్‌కి తరలించారు. శుక్రవారం ఆసుపత్రి సిబ్బంది, బాధితుని ఫిర్యాదుతో దాడికి పాల్పడ్డ పవన్‌కల్యాణ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాడు అవునన్నారు.. నేడు కాదన్నారు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిధులున్నా ప్రహరీ నిర్మాణానికి మాత్రం ఇంకా సమయం రావటంలేదు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన నాడు-నేడు పథకంలో నిధులు మంజూరు చేయగా తీరా పనులు ప్రారంభించే నాటికి ప్రహరీ నిర్మాణం చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అన్ని గ్రూపులు కలిపి సుమారు 300 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఇవీ సమస్యలు..

✦ ఈ కళాశాలకు దశాబ్దాలుగా ప్రహరీ లేక అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఏడిద రోడ్డులో గల ఈ కళాశాల పంటపొలాలను ఆనుకుని ఉంటుంది. దీని వల్ల తరచూ విష సర్పాలు గదుల వద్ద సంచరిస్తూ ఉంటాయి. ✦ రైతులు పొలాల్లో క్రిమిసంహారక మందు పిచికారీ చేసినపుడు దాని ఘాటు తరగతి గదుల్లో వ్యాపిస్తుంది. ✦ రాత్రి సమయాల్లో సమీపంలో ఖాళీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ స్థలం పక్క నుంచి కళాశాలలోకి ఆకతాయిలు ప్రవేశించి ఇష్టానుసారంగా మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకుంటున్నారు. వారు తాగి వదిలేసిన ఖాళీ సీసాలు పగలగొట్టి మైదానంలో విసిరేస్తున్నారు. గాజు పెంకులు గుచ్చుకుని పలువురు విద్యార్థులు గాయపడుతున్నారు. ✦ కళాశాలకు నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో వీరిని నిలువరించే పరిస్థితి లేదు.

గతంలో మంజూరు..

2022 సంవత్సరంలో ప్రహరీతో పాటు మరుగుదొడ్లు, విద్యుదీకరణ, కొత్త బల్లలు, ఇతర మరమ్మతులు తదితర 9 రకాల పనులు చేపట్టేందుకు రూ.1.30 కోట్లు నాడు-నేడు పథకంలో నిధులు మంజూరు చేశారు. దశాబ్దాలుగా సరిహద్దులు గుర్తించకపోవడంతో గోడ నిర్మాణానికి ముందు తహసీల్దారుకు ఫిర్యాదు చేసి సర్వే చేయించారు. సామగ్రి తీసుకువచ్చారు. పనులు ప్రారంభించే సమయానికి నిర్మాణాన్ని రద్దు చేసినట్లు ఉత్తర్వులు అందాయి. దీంతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఈ పనులకు సుమారు రూ.15లక్షలు బ్యాంకు అకౌంటులో ఉన్నట్లు సమాచారం.

ప్రహరీ లేకుండా మండపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

పక్క నియోజకవర్గంలో ఇలా..

రామచంద్రపురం నియోజకవర్గంలో గల రామచంద్రపురం, కాజులూరు, కె గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రహరీ గోడ గతంలో నిర్మించిన కారణంగా సురక్షితంగా ఉన్నాయి.

ఉత్తర్వులు రాలేదు..

గత ప్రభుత్వం హయాంలో గోడ నిర్మాణం మంజూరు చేసి తరువాత రద్దు చేశారు. దీనికి సంబంధించి పథకం పేరులో మార్పులు జరిగాయి. అయితే నిర్మాణానికి సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు అందలేదు. శాఖాపరమైన ఉత్తర్వులు వస్తే ప్రహరీగోడ నిర్మిస్తాం.

- కె.అప్పలరాజు, ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండపేట

Bank of Baroda 118వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ బరోడా రామచంద్రపురం బ్రాంచ్



ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, రామచంద్రపురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ K.వెంకటరాజు గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ K.వెంకటరాజు గారు చీఫ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా రామచంద్రపురం బ్రాంచ్
ANU EYE HOSPITAL అను కంటి ఆసుపత్రి డా॥ అనుపమ ఉన్నగిరి, M.B.B.S., M.S., F.I.C.S. పాత బస్టాండ్ ఎదురుగా, బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్ మొదటి అంతస్తు, రామచంద్రపురం, సెల్: 80198 05883
గన్నమని చక్రవర్తి జనరల్ సెక్రటరీ: బాస్కెట్ బాల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు: లారీ ఓనర్స్ అసోసియేషన్, రామచంద్రపురం
R.V.G.సుబ్బారావు (మణిబాబు), B.Sc., B.L. బ్యాంక్ ఆఫ్ బరోడా ప్యానల్ అడ్వకేట్, రామచంద్రపురం, సెల్: 99480 19388
Ln. గుణ్ణం రామకృష్ణచౌదరి, M.Com. రామచంద్రపురం, సెల్: 94406 84070
సాయిలక్ష్మి ఏజెన్సీస్, రామచంద్రపురం
A.P. ఫామ్ సీడ్స్, ప్రగతి ఆగ్రో సర్వీస్ M.సూరిబాబు, రామచంద్రపురం
శ్రీ లక్ష్మీగణపతి ఏజెన్సీస్, ఎరువులు, పురుగుమందుల వ్యాపారం మేకా సువర్ణ పుష్పసురేష్, దఫేదార్ సెంటర్, రామచంద్రపురం

(c) eenadu

"The Memory of the Righteous is Blessed"
Proverbs 10:7

3rd Death Anniversary

Late Sri JANNAVARAPU RAJARAO Garu
(Deputy Educational Officer Rtd.)
DOB: 1-11-1929 DOD: 19-7-2022

Though you are not in our midst, we always remember the Care and Love you provided us with. You are always in our Hearts.

Children, Grand Children and Great Grand Children

శాకంబరిగా శ్రీదేవి

కడియంలో కొలువైన శ్రీదేవి అమ్మవారు శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. టన్ను కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాన్ని సైతం వివిధ రకాల కాయగూరలు, పండ్లతో రమణీయంగా తీర్చిదిద్దారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, కడియం**

ఈనాడు తూర్పుగోదావరి

శనివారం జులై 19, 2025

నగరం.. జలమయం..!

జలదిగ్బంధంలో శ్యామల సెంటర్

నగరంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగాయి. మురుగు కాలువల్లో నీరు రహదారులపై ప్రవహించింది. ప్రజలు ఇళ్లను చేరుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లన్నీ జలమయమై చెరువులను తలపించాయి. పట్టణంలోని కోటిపల్లి బస్టాండ్, శ్యామల సెంటర్, స్టేడియం రోడ్డు, డీలక్స్ సెంటర్, టి.నగర్, రోడ్ కం రైలు బ్రిడ్జి రోడ్, ఆల్కట్‌తోట ప్రాంతం, నాగుల చెరువు మార్కెట్, ఇన్నీసుపేట, మోరంపపూడి జంక్షన్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. **- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు**

ఫ్రీడం పార్కు వద్ద..

ప్లాస్టిక్ నిషేధానికి పటిష్ఠ చర్యలు

'ఈనాడు'తో కలెక్టర్ ప్రశాంతి

ముఖాముఖి

ఈనాడు, రాజమహేంద్రవరం: నగరంలోని కాలువల్లో భారీగా పేరుకుపోయి ప్రజారోగ్య సమస్యగా పరిణమిస్తున్న ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించడంపై యంత్రాంగం దృష్టి సారించింది. చారిత్రక నగరం రాజమహేంద్రవరం, గ్రామీణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్డ్ ప్లాసిక్ నిషేధానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) ప్రశాంతి స్పష్టం చేశారు.

అతిక్రమిస్తే కఠిన చర్యలు..

నిబంధనలు అతిక్రమించిన దుకాణాలను సీజ్ చేయడంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేస్తాం. టీ దుకాణాల్లో కాగితపు కప్పులు వినియోగించాలి. నిర్వాహకులతో సమావేశం నిర్వహించి మట్టి కప్పుల్లో విక్రయించే విధానంపై చర్చించి, ఆ దిశగా ప్రోత్సహిస్తాం.

ప్రత్యేక శిబిరాలు

నగరంలోని రైతు బజార్లు, కాయగూరల మార్కెట్, ప్రధాన ఆలయాలు, తదితర గుర్తించిన 10 ప్రాంతాల్లో మెప్మా సహకారంతో ప్రత్యేక శిబిరాలు (కియోస్క్) ఏర్పాటు చేస్తాం. వస్త్ర, గన్నీ సంచులు విక్రయంతోపాటు, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తాం. ☛ నగరంలోని ఆసక్తి ఉన్న మహిళా సంఘాలతో వస్త్ర, గన్నీ సంచుల తయారీని కుటీర పరిశ్రమగా ఏర్పాటు చేయించి ప్రోత్సహిస్తున్నాం.

సగటున 2.5 మెట్రిక్ టన్నులు..

నగరంలో రోజుకు సగటున 2.5 మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతోంది. ఇదంతా కాలువల్లో, రోడ్లపై చేరి గోదావరిలో కలుస్తోంది. కాలువల్లో పూడిపోవడం వల్ల మురుగు పారడం లేదు. దీంతో వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురవుతుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేతి సంచులు వినియోగించడాన్ని అలవాటు చేసుకోవాలి.

రూ.45 లక్షల అపరాధ రుసుము

నగరం పరిధిలో మూడు నెలలుగా ప్రత్యేక బృందాలు తనిఖీలు నిర్వహిస్తూ ఉల్లంఘించినవారికి అపరాధరుసుము విధిస్తున్నారు. ఇప్పటికి దాదాపు రూ.45 లక్షల మేర వసూలు చేశాం. రోజూ కిలోల కొద్దీ ప్లాస్టిక్ కవర్లు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకుంటున్నాం.

జిల్లాలో నేడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లావ్యాప్తంగా శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం' అనే థీమ్‌తో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, మార్కెట్‌లు, పంచాయతీ, ఎన్జీవోలు కలిసి పనిచేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై చైతన్య ర్యాలీలు నిర్వహించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

కాలుష్య కోరల్లో కాలువ గట్లు

కడియం, ధవళేశ్వరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయంగా పేరొందిన ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ సమీపంలోని తూర్పు డెల్టా కాలువ గట్టు మీద పంచాయతీ సిబ్బంది యథేచ్ఛగా వ్యర్థాలు వేస్తున్నారు. అవన్నీ గోదావరిలో కలిసి కలుషితం అవుతోంది. మేజర్ పంచాయతీగా పేరొందిన ధవళేశ్వరంలో వ్యర్థాల తరలింపు ఓ ప్రహసనంగా మారింది. ఇక్కడ డంపింగ్ యార్డు సమస్య ఉండటంతో బొమ్మూరు జాతీయ రహదారి చెంతనున్న డంపింగ్ యార్డుకు తరలించేవారు. గత కలెక్టరు ఆదేశాలతో ఇక్కడకు తరలించడం ఆపేశారు. అప్పటి నుంచి సేకరించిన వ్యర్థాలన్నీ గోదావరి కాలువ గట్లపై డంపింగ్ చేస్తున్నారు. ఆపై వాటిని జేసీబీలతో నదిలోకి తోసేయడం పరిపాటిగా మారింది.

వేమగిరి వద్ద గోదావరిలో వ్యర్థాలు

ఫిర్యాదులు చేసినా..

● కొన్ని సందర్భాల్లో కాటన్ బ్యారేజీ దిగువన వ్యర్థాలను కుప్పలుగా పోసి నిప్పు పెడుతున్నారు. దీంతో అటుగా ప్రయాణించే వాహన చోదకులు, సమీపంలోని పాఠశాల విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవట్లేదనే విమర్శలు ఉన్నాయి. ● బ్యారేజీ నుంచి అదనపు జలాలను విడుదల చేసే సమయంలోనూ ఈ వ్యర్థాలు పెద్ద ఎత్తున నదిలో కలుస్తున్నాయి. అవి మత్స్యసంపదపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులస లభ్యత తగ్గుతోందని వాపోతున్నారు. ● నదుల పర్యవేక్షణకు నదీ కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఇంత జరుగుతున్నా ఎలాంటి చర్యలు ఉండట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం అప్రమత్తమై పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ధవళేశ్వరం తూర్పు డెల్టా కాలువగట్టుపై ఇలా..

నివేదికలు సిద్ధం చేస్తున్నాం..

కాలువ గట్లపైకి చెత్త తరలించొద్దని ధవళేశ్వరం పంచాయతీ అధికారులకు పలుసార్లు నోటీసులు ఇచ్చాం. నగరపాలక సంస్థతో ముడిపడిన అంశం కావడంతో జాప్యమవుతోంది. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నదీ కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తాం. ధవళేశ్వరం నుంచి వేమగిరి, కడియం వరకు కాలువ గట్ల నిర్వహణ, సుందరీకరణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. వాటికి అవసరమైన ప్రణాళికలు తయారు చేస్తున్నాం. ఈ ప్రాంత పర్యాటక అభివృద్ధి అంశం పరిశీలనలో ఉంది.

- జి.శ్రీనివాస్, డీఈ గోదావరి హెడ్‌వర్క్స్, ధవళేశ్వరం

దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో..
పునఃవిచారణ పిటిషన్‌పై తీర్పు వాయిదా

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కాకినాడలో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కేసులో పునఃవిచారణ చేసి, సప్లిమెంట్ ఛార్జిషీటు దాఖలు చేయడానికి 'సిట్' వేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. వాదోపవాదనలు విన్న రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు తదుపరి విచారణను ఈనెల 22కు వాయిదా వేసిందని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, టవర్ లొకేషన్, గూగుల్ టేకవుట్‌లను గత ప్రభుత్వ హయాంలో పరిగణనలోకి తీసుకోలేదన్నారు. కొందరు సాక్షులను విచారించకుండా లోపభూయిష్టంగా విచారణ చేశారని సుబ్రహ్మణ్యం తల్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. మృతదేహంపై 31 గాయాలు, మూడు అంతర్గత గాయాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఒక్కరే ఈ హత్య చేసే పరిస్థితి లేదని.. ఈ కేసులో ఇంకా ఎంతమంది నిందితులు ఉన్నారో గుర్తించాలని మృతుడి తల్లి కోరారన్నారు. శుక్రవారం వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణ వాయిదా వేసినట్లు వివరించారు. అనంతబాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేయడం.. నాడు పోలీసులు సమగ్ర విచారణ చేయకపోవడంపై ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడం తెలిసిందే.

జలవనరుల శాఖ ఈఈ సస్పెన్షన్

నిడదవోలు, న్యూస్‌టుడే: బాధ్యతల నిర్వహణలో వైఫల్యం కారణంగా గోదావరి పశ్చిమ డెల్టా నిడదవోలు డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరు (ఈఈ) పి.సుబ్రహ్మణ్యేశ్వరరావును సస్పెండ్ చేస్తూ జలవనరులశాఖ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రబీ పంట అనంతరం నిడదవోలు ఆర్వోబీ నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో పనులు చేపట్టేందుకు వీలుగా పశ్చిమ డెల్టా కాలువలో అడ్డుకట్ట (క్రాస్ బండ్) ఏర్పాటు చేశారు. కాల పరిమితి దాటినా దానిని తొలగించలేదు. కాకరపర్రు రెగ్యులేటర్ వద్ద గేట్లకు పట్టిన తూటికాడ, గుర్రపు డెక్క తొలగించలేదు. సకాలంలో నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ పరిధిలోని బ్యాంకు కెనాల్, నిడదవోలు-నరసాపురం కాలువ పరిధిలో సాగునీటి కొరత ఏర్పడింది. దీనిని తీవ్రంగా పరిగణించి ఈఈని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు.

'ఈనాడు' కథనాలతో కదిలిన యంత్రాంగం

నిడదవోలు ఆర్వోబీ పనుల కారణంగా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలో వేసిన అడ్డుకట్టలను సకాలంలో తొలగించకపోవడంతో చాగల్లు మండలం దారవరం, మార్కొండపాడు, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గరువులో పంటచేలు నీట మునిగి రైతులు ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై ఈనెల 15న 'ఈనాడు'లో 'వారలా.. వీరిలా' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. అదే రోజు కలెక్టర్ నిడదవోలు ఆర్వోబీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి వచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా పరిష్కారం చూపాలని పలు శాఖల అధికారులను ఆదేశించారు.

BANK OFFICERS CLERKS
RRB / SSC
For All Competitive Exams
This Coaching is also useful for TCS-NQT (AN ONLINE EXAM FOR CORPORATE COMPANIES IN INDIA)
♦ Daily Mock Tests ♦ Topic Wise Tests
♦ Complete Explanation ♦ Doubts Clarification
Long term batch : 21.07.2025
ADITYA College of Competitive Exams
KAKINADA 99639 76661 95428 76662

నాడు అధ్వానం.. నేడు ఆనందం

గతంలో గుంతలు పడి

బాగు చేసిన తర్వాత ఇలా..

రంగంపేట-జి.దొంతమూరు, రంగంపేట-సింగంపల్లి రహదారులు గుంతలు పడి అధ్వానంగా ఉండేవి. వీటికి వైకాపా ప్రభుత్వ హయాంలోనే రూ.5 కోట్లు మంజూరైనా గుత్తేదారులు ముందుకు రాలేదు. దీంతో నిధులు వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి విజయం సాధించిన వెంటనే నిధులు వెనక్కు వెళ్లకుండా రాష్ట్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఆపై పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పనులు ముగింపు దశకు వచ్చాయి. ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం లభించడంతో రంగంపేట, అనపర్తి, బిక్కవోలు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, రంగంపేట**

కడలి కోతకు చికిత్స!

ఉప్పాడ తీరంలో రక్షణ గోడకు కేంద్రం సానుకూలం

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లాలో ఉప్పాడ తీరం కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ తీర రక్షణపై చేస్తున్న ప్రకటనలు స్థానికుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. రూ.323 కోట్ల వ్యయంతో రక్షణగోడ నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉందని ఇటీవల ఎంపీ వెల్లడించారు. ఈనెల 30న దిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శితో జరిగే సమావేశంలో కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఇతర ఉన్నతాధికారులతో కూడిన సబ్ కమిటీ పాల్గొననుంది. తద్వారా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

సముద్రం కోతకు గురైన ఉప్పాడ గ్రామం

సాగరంలో కలిసిపోతూ..

కాకినాడ సాగర తీరంలో కెరటాల ధాటికి సుబ్బంపేట నుంచి ఉప్పాడ మీదుగా కోనపాపపేట వరకు మత్స్యకార గ్రామాలు మాయమవుతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో ఇళ్లు, ఆలయాలు, ఆస్తులు కడలిలో కలిసిపోయాయి. ఉప్పాడ కొత్తపల్లి రోడ్డు కోతకు గురవుతోంది. వీటి రక్షణకు గతంలో నిర్మించిన జియోట్యూబ్ చెల్లాచెదురైపోయింది. కొన్నేళ్లుగా సమస్య మరింత తీవ్రం కావడంతో స్థానికులంతా నేతలకు విన్నవిస్తూ వస్తున్నారు. వైకాపా హయాంలో కేంద్ర బృందం వచ్చి పరిశీలించినా పరిష్కారానికి అప్పటి నేతలు చొరవ చూపలేకపోయారు. పిఠాపురం నుంచి ఎన్నికైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉప్పాడ తీర రక్షణపై ప్రత్యేక దృష్టిసారించారు. శాశ్వత పరిష్కారం కోసం నిపుణులతో మాట్లాడి రక్షణ గోడ నిర్మాణానికి రూ.323 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. కేంద్రం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్తూ ఈ భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కృషిచేస్తున్నారు.

ప్రతిపాదనలు పరిశీలించి..

దేశవ్యాప్తంగా తీర ప్రాంతాల్లో కోత నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. పరిశీలించిన కేంద్రం విశాఖపట్నం, కాకినాడ జిల్లాల డీపీఆర్‌లను తుది దశ సమీక్షకు తీసుకున్నట్లు సమాచారం. ఉప్పాడ తీర ప్రాంతం ఎక్కువ కోతకు గురవడం, ఇళ్లు నేలమట్టమవ్వడంతో కాకినాడ జిల్లా అధికారులు ప్రతిపాదించిన డీపీఆర్ ఆమోదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మాధవ్ కూడా ఈ ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. సుబ్బంపేట నుంచి కోనపాపపేట వరకు సుమారు 15 కి.మీ మేర రక్షణ గోడ నిర్మించి మత్స్యకార గ్రామాలకు ముంపు ముప్పు నుంచి పరిష్కారం చూపనున్నారు.

ప్రజా చైతన్యానికి వారధిగా సామాజిక మాధ్యమాలు ఉండాలి : కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): పారిశుద్ధ్య, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం నిషేధం, మిద్దె పంటలు, తడి, పొడి చెత్త సక్రమ వినియోగం, ఇంటి వద్దే కంపోస్టు ఎరువు తయారీ తదితర అంశాలపై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రభుత్వ సోషల్ మీడియా బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు సమాజంలో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించే క్రమంలో రైతుబజార్లకు చేతి సంచులతో వచ్చే వ్యక్తుల అనుభవాలు, అభిప్రాయాలు తీసుకుని వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలన్నారు. వ్యర్థాల నుంచి ఇంటి వద్దే కంపోస్టు ఎరువు తయారు చేసే వారి అనుభవాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఉత్తమ పనితీరు, విజయగాథలు వంటి అంశాలను పోస్టు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో పౌరసంబంధాల అధికారి లక్ష్మీనారాయణ, డీపీఆర్వో బాలకృష్ణ, ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు లక్ష్మణాచార్యులు, సోషల్ మీడియా అధికారి మనోహర్, ఆర్ఎంసీ పీఆర్వో పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పీహెచ్‌సీలో 162 రకాల మందులు

బిక్కవోలు: పీహెచ్‌సీలో ప్రసూతి లక్ష్యాలు చేరాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు వైద్యులకు సూచించారు. బిక్కవోలు, కొంకుదురు పీహెచ్‌సీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. సేవలు సక్రమంగా అందుతున్నాయో లేదో ఆరా తీశారు. పీహెచ్‌సీలకు 162 రకాల మందులు రావాలని, అవి సక్రమంగా వస్తున్నాయా లేదా, వాటి వినియోగంపై ఆరా తీశారు. కాలానుగుణ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు రాసిన రోగ నిర్ధారణ పరీక్షలు ల్యాబ్‌లో ఎలా జరుగుతున్నాయో పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, ఇబ్బందులు ఉంటే రాజమహేంద్రవరం రిఫర్ చేయాలన్నారు. వైద్యులు డా.దుర్గాదేవి, డా.విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

HUID హాల్‌మార్క్‌డ్ BIS బంగారు ఆభరణములు | సర్టిఫైడ్ డైమండ్ ఆభరణాలు | 100 BUY BACK 925 స్టెర్లింగ్ వెండి వస్తువులు | లక్షలకు పైగా ఆలరించిన డిజైన్‌లు | ఆన్‌లైన్ షాపింగ్ | LIVE వీడియో షాపింగ్ | జీవితకాలపు ఆభరణాల మార్పిడి సదుపాయం

విశాఖపట్నం, 0891 666 7777 | గాజువాక, 83677 34777 | గోపాలపట్నం, 91009 82377 అనకాపల్లి, 90320 77277 | యలమంచిలి, 79977 11991 | కాకినాడ, 0884 666 6640 | తుని, 99887 51777 అమలాపురం, 77299 66997 | రాజమహేంద్రవరం, 0883 660 1777 | విజయనగరం, 83741 27711 బొబ్బిలి, 08944 254 777 | పార్వతీపురం, 08963 222 100 | శ్రీకాకుళం, 99897 63007 | రాజాం, 96622 88334 | పలాస, 80961 88777 | సాలూరు, 80961 22777 | నర్సీపట్నం, 80961 16777

MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED
Shop online @ www.vaibhavjewellers.com
SCAN QR Code to shop online

VAIBHAV JEWELLERS
Relationships, By Design

(c) eenadu

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (19 జులై 2025, శనివారం), రేపు (20 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు (24 జులై 2025, గురువారం వరకు) అందుబాటులో ఉన్నాయి.

● మరిన్ని వివరాలకు **8008621414** & **8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పాత పింఛను విధానం అమలుకు ఆందోళన

బిక్కవోలు: ఉమ్మడి రాష్ట్రంలో సీపీఎస్ అమలులోకి రాక ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియామితులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పింఛను విధానం అమలు చేయాలని ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి డీఈవోకు వినతిపత్రం ఇచ్చారు. సంఘం జిల్లా కన్వీనర్ జయరామ్ మాట్లాడుతూ 16 రాష్ట్రాలు పాత పింఛను విధానం అమలు చేశాయని, ఇక్కడ కూడా అమలు చేయాలని నినాదాలు చేశారు. జేఏసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పల్లిపాలెం హార్బర్‌లో మౌలిక వసతులు: కలెక్టర్

నఖిలేటివల్లి, న్యూస్‌టుడే: మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి అంతర్వేది పల్లిపాలెంలో నిర్మించిన మినీ ఫిషింగ్ హార్బర్‌లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. హార్బర్ పనులపై త్వరలో సమావేశం నిర్వహించనున్న సందర్భంలో శుక్రవారం ఆయన హార్బర్‌ను పరిశీలించారు. కల్పించవలసిన సౌకర్యాలపై మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్మన్, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. జెట్టీ ఎన్ని బోట్లు వస్తాయి? భవనాలు ఎన్ని? ఆదాయం ఎంత వస్తుందనే వివరాలపై ఆరా తీశారు. తక్షణం చేయవలసిన పనులు, విద్యుత్తు, తాగునీరు, అప్రోచ్ రోడ్లకు ఎంత ఖర్చు అవుతుందో నివేదిక తయారుచేయాలని సూచించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన పంపించాలని ఎంపీడీవో సూర్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భాగంలో ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి ఆలయం వద్ద ఉన్న స్థలంలో ఇవ్వాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు సూచించారు. హార్బర్ ఈఈ టి.ఎల్.ఎన్.మూర్తి, నర్సింహ శ్రీను, ఉపతహసీల్దార్ రాజు, ఆర్ఐ రామరాజు, స్థానికులు పాల్గొన్నారు.

గాలం.. తీస్తోంది మనుషుల ప్రాణం

● అటవీ ప్రాంతాలు.. పొలాల పరిసరాల్లో ఉచ్చులు

జగ్గంపేట గ్రామీణం, గోకవరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అడవులతో పాటు వన్యప్రాణుల సంరక్షణ కూడా కీలకం. అయితే పలువురు వేటగాళ్లు చట్టాలను ఎంత కఠినం చేసినా మారడం లేదు. వన్యప్రాణులను వేటాడుతూ గుట్టుచప్పుడు కాకుండా వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు. వీటిని పట్టుకోవడానికి అటవీ ప్రాంతాలతో పాటు పంటపొలాల పరిసరాల్లో బిగిస్తున్న ఉచ్చులు పశువులు, అమాయక రైతుల ప్రాణాలు బలిగొంటున్నాయి. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, రంపయర్రంపాలెం, కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం బావారం, నరేంద్రపట్నం, గోవిందపురం, మల్లిశాల, గండేపల్లి మండలం కె.గోపాలపురం సమీపంలోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట యథేచ్ఛగా కొనసాగుతోంది. జింకలు, దుప్పులు, కణుజులు, అడవి పందులను పట్టుకోవడానికి వేటగాళ్లు విద్యుత్తు తీగలతో కూడిన ఉచ్చులు బిగిస్తున్నారు. రాత్రివేళల్లో కొందరు వేటగాళ్లు నాటు తుపాకులతో అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ వన్యప్రాణులను వేటాడుతున్నారు.

అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉచ్చు

వేట తుపాకులు, ఐరన్‌బాల్స్‌తో..

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామంలో వన్యప్రాణులను వేటాడుతున్న నలుగురిని ఇటీవలే పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరు పరారుకాగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి వేటకు ఉపయోగించే నాటుతుపాకీతో పాటు ఇనుపగుళ్లను స్వాధీనం చేసుకున్నారు. గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో రాత్రివేళల్లో వేటకు వెళుతున్న ఓ వ్యక్తిని గతంలో పోలీసులు అదుపులోకి తీసుకొని అతని నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

ఇవిగో ఉదాహరణలు..

వన్యప్రాణులను వేటాడేందుకు అటవీ ప్రాంతాల్లో సన్నని ఇనుపతీగలకు విద్యుత్తు సరఫరా వచ్చేలా ఏర్పాట్లు చేస్తారు. కంటికి కనిపించని విధంగా బిగించే ఉచ్చులను గమనించక మూగజీవాలతో పాటు తరుచుగా స్థానిక రైతులు బలవుతున్నారు. ● 2025 జూన్ 23న జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యు.వి.శివనాగబాబు సిబ్బందితో కె.గోపాలపురం శివారులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి నాటు తుపాకీ, రెండు మోటారు సైకిళ్లు, ఐరన్‌బాల్స్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల వేటకు వీరు వెళుతున్నట్లు సమాచారం రావడంతో జి.నాగార్జున, ఎం.రాంబాబు, జి.సత్తిబాబులను పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యాడు. ● గత ఏడాది డిసెంబర్‌లో జగ్గంపేట మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన పోతురాజు తలుపులయ్య అనే వ్యక్తి విద్యుత్తు ఉచ్చులో పడి మృతిచెందాడు. ● 2024 జనవరి 12న జగ్గంపేట మండలం కాండ్రేగుల సమీపంలో అడవి పందుల కోసం అమర్చిన ఉచ్చులోపడి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మేకల కార్తీక్ (24) ప్రాణాలు కోల్పోయాడు.

కఠిన చర్యలు తప్పవు..

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు. గతంలో వేటగాళ్లను పట్టుకుని కేసులు నమోదుచేశాం. ఉచ్చులను ఏర్పాటుచేసే వారిని పట్టుకోవడానికి నిఘా కొనసాగుతోంది. అడవి జంతువులను వేటాడినట్లు రుజువైతే మూడేళ్లకు పైగా జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

\- శ్రీనివాసరావు, ఫోక్సుపేట రేంజర్

నంగాలమ్మకు ఆషాఢం సారె

అమ్మవారికి సమర్పించిన సారె

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం శెట్టిపేట గ్రామ దేవత నంగాలమ్మకు శుక్రవారం ఆషాఢం సారె సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. బంధువుల రాకతో ఇళ్లన్నీ కళకళలాడాయి. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేగులమ్మ జాతర

గోకవరం: గుమ్మళ్లదొడ్డి గ్రామ దేవత వేగులమ్మ జాతర శుక్రవారం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భాజపా నాయకుడు కంబాల శ్రీనివాసరావు దంపతులు ఈ జాతరలో పాల్గొన్నారు. 300 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా పట్టుచీరలను అందించడంతో పాటు జాతర నిమిత్తం కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళంగా అందించారు. ● గోకవరంలోని దేవీచౌక్ దుర్గాదేవి అమ్మవారు శుక్రవారం భక్తులకు శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు.

వారం ముందుగానే సాగునీరు విడుదల

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

సీతానగరం, న్యూస్‌టుడే: చాగల్నాడు, వెంకటనగరం ఎత్తిపోతల పథకాల నుంచి ఈనెల 23న సాగునీరు విడుదల చేస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. గతేడాది 29న నీరు వదిలితే వారం ముందుగానే ఈ ఏడాది మెట్ట ప్రాంతాలకు విడుదల చేస్తామన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో ఆయకట్టు పరిధిలో సాగునీటి అవసరాలపై జలవనరుల శాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో ఎత్తిపోతల పథకాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. వాటిని గాడిలో పెడుతున్నామన్నారు. చాగల్నాడు, వెంకటనగరం ఎత్తిపోతల నుంచి 174 క్యూసెక్కుల నీటిని 10,640 ఎకరాలకు అందించే ఏర్పాట్లు చేశామన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణం, కోరుకొండ, రాజానగరం, అనపర్తి తదితర మండలాల్లో ఇబ్బందులు తీరుతాయన్నారు. సీతానగరం మండలంలోని బొబ్బిల్లంక వద్ద బలహీన పడిన ఏటిగట్టును రూ.2.68 కోట్లతో పటిష్ఠం చేస్తున్నామన్నారు. తొర్రిగెడ్డ అవుట్‌ఫాల్ స్లూయిజ్ వద్ద దెబ్బతిన్న గేట్లు రూ.15 లక్షలతో పూర్తిచేశామని మరో రూ.35 లక్షలతో మిగతా గేట్లు పనులు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. సత్యసాయి గోదావరి జలాల సరఫరా నిలిచిపోవడం, కార్మికుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలోనే 18 నెలల జీతాలు బకాయిలు పెట్టారన్నారు. దీనికోసం రూ.5 కోట్లు బడ్జెట్‌లో పెట్టామన్నారు. రాజమహేంద్రవరం, సీతానగరం ర.భ.శాఖ పనులు అక్టోబరు నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. ఈఈలు రాజశ్వేరరావు, రంగారావు, డీఈలు కోటేశ్వరరావు, ఆనందబాబు, ఏఈలు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్ పెంచండి

మాట్లాడుతున్న చౌక ధరల దుకాణదారుల సంఘం అధ్యక్షుడు రామారావు

దేవీచౌక్, న్యూస్‌టుడే: పెరిగిన ధరలకనుగుణంగా రేషన్ డీలర్ల కమీషన్ పెంచాలని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్‌వీ రామారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి, పౌరసరఫరా శాఖామంత్రి, కమిషనర్‌ను కలిసి కేజీకి రూపాయి నుంచి మూడు రూపాయలు పెంచాల్సిందిగా కోరుతూ వినతిపత్రం ఇచ్చామన్నారు. సరకుల పంపిణీ నిరంతరం జరిగేందుకు సర్వర్ ఫ్రీక్వెన్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని కోరారు. రేషన్ డీలర్ల శ్రమను గుర్తించి అదనపు పనిదినాలకు అదనపు ఆదాయాన్ని కల్పించాలని కోరారు. డీలర్లకు ప్రజా పంపిణీ బాధ్యతను తిరిగి అప్పగించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ జిల్లా అధ్యక్షుడు బీవీఎస్ సాయిరెడ్డి, నగర అధ్యక్షుడు నమ్మి వెంకటేశ్వరరావు, పలువురు డీలర్లు పాల్గొన్నారు.

22న పారా అథ్లెటిక్స్ జిల్లా జట్టు ఎంపికలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఈ నెల 22న రాజమహేంద్రవరం ధవళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్, సబ్‌జూనియర్ పారా అథ్లెటిక్స్ జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రవీణ్, రామస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ఆగస్టు 9న విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 99514 38224ను సంప్రదించవచ్చన్నారు.

డైట్‌లో మొదటి విడత కౌన్సెలింగ్

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్)లో మొదటి విడత కౌన్సెలింగ్‌లో 15 మంది పాల్గొన్నారని ప్రిన్సిపల్ జయశ్రీ శుక్రవారం తెలిపారు. అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించిన తర్వాత ప్రవేశపత్రాలు అందజేస్తామన్నారు. కౌన్సెలింగ్ ఈనెల 22 వరకు జరుగుతుందని సీనియర్ అధ్యాపకుడు కె.వి.సత్యనారాయణ తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

APSRTC SHORT TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Providing Cement Concrete Pavement at Mandal Bus Station Makkuvapalem, Anakapalli District. 2. Construction of new Toilet Block at Bus Station Tuni, Kakinada District. 3. Providing Cement Concrete Pavement to the Out Gate drive way at Bus Station Prathipadu, Kakinada. 4. Construction of Toilet Block at Staff Rest Room in Bus Station, Rajamahendravaram, East Godavari District. 5. Removing of damaged Roof Slab and Providing Galvalume Sheet Roofing in Bus Station ... Please visit "www.apsrtc.ap.gov.in" ... Last date 11.08.2025, 4.00 PM ... APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders ...

NIT NO. 09/CCE/APSRTC/2025-26, DT. 17-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

APSRTC టెండరు ప్రకటన

విజయవాడ జోన్ నందలి జోనల్ నాన్-ఆపరేషన్ యూనిట్లలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన D.E.O./Typist లను ఏర్పాటు చేయుటకు అనుభవం, ఆసక్తి గల సంస్థల/కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు తేది.21-07-2025 నుండి తేది.28-07-2025 వరకు ఉదయం 10.30 గం.ల నుండి సా॥4.00 గం.ల వరకు అన్ని ఆఫీసు పనిదినములలో డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడలో పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.29-07-2025 మ॥02.00 లోగా డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.03.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.E1/797(02)/2025/Dy.CPM/VJA, తేది :18-07-2025 Dy.CPM/VJA Zone

అభివృద్ధి, సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట

● ఎంపీ పురందేశ్వరి

తాళ్లపూడిలో సీసీ రహదారి ప్రారంభోత్సవంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్డీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. తాళ్లపూడి, పెద్దేవం, వేగేశ్వరపురం అన్నదేవరపేటలో జలజీవన్ మిషన్ నిధులు రూ.1.59 కోట్లు, ఉపాధి హామీ పథకం కింద రూ. 1.68 కోటత్లో సీసీ రహదారుల నిర్మాణానికి భూమిపూజ, నిర్మాణం పూర్తయిన వాటికి ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, పశ్చిమ గోదావరి జడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారు వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం ఉంటుందని ఎన్నికలకు ముందే చెప్పామన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. ఉపాధి హామీ నిధులతో మురుగు కాలువలు, సీసీ రహదారులు, జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి ట్యాంకులు, ఇంటింటికి తాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ద్విసభ్య కమిటీ సభ్యులు సుబ్బారాయ చౌదరి, రామకృష్ణ, భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, తెదేపా మండల అధ్యక్షుడు పరమేశ్వరరావు, కూటమి నాయకులు, కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత, అధికారులు పాల్గొన్నారు.

భాజపాలో చేరిక..

దేవీచౌక్: ప్రధాని మోదీ పాలన ఫలితాలు భారతదేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టాయని ఎంపీ పురందేశ్వరి అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో సుమారు 100 మంది భాజపాలో చేరారు. వారికి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారు భాజపా సిద్ధాంతాలకనుగుణంగా పనిచేయాలని సూచించారు. సోము వీర్రాజు మాట్లాడుతూ మోదీ దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, అడబాల రామకృష్ణారావు, పొట్లూరి రామ్మోహనరావు, రొంగ గోపి శ్రీనివాస్, కురగంటి సతీష్, లక్ష్మిసంతోషి, ఏసు, మద్దిపాటి రజని, కాలెపు సత్యసాయిరామ్, ఎర్ర నాగదేవి, ఏరువ మీనాక్షి పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుట్‌బాల్ జిల్లాస్థాయి సీనియర్ బాలుర ఎంపికల పోటీలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు వి.రాజశేఖర్, అనిల్ కుమార్ తెలిపారు. 16 సంవత్సరాలు పూర్తి అయిన క్రీడాకారులు ఆధార్‌కార్డు కలర్ జిరాక్స్, జనన ధ్రువపత్రం, పదో తరగతి మార్కుల వివరాలు కలర్ జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, మరిన్ని వివరాలకు తమను సంప్రదించాలన్నారు.

టాస్క్‌ఫోర్సు కానిస్టేబుళ్లపై దౌర్జన్యం

● ఎక్సైజ్ ఉత్తర స్టేషన్ వద్ద ఘటన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఎక్సైజ్ ఉత్తర స్టేషన్ వద్ద మంగళగిరికి చెందిన ఇద్దరు టాస్క్‌ఫోర్సు కానిస్టేబుళ్లపై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలోని మల్లయ్యపేటలో శుక్రవారం ఇద్దరు టాస్క్‌ఫోర్సు కానిస్టేబుళ్లు బొల్లెపు రాజ్‌కుమార్, రాయి పూర్ణచంద్రరావు నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. దీనికి సంబంధించి మండి విమల (మల్లయ్యపేట), గుమ్మాడి సురేష్ (వెంకటనగరం)లను అరెస్టు చేశారు. నిందితుడు సురేష్‌కు సోదరుడైన గుమ్మాడి లవకయ్య కొందరితో కలిసి నగరంలోని ఉత్తర ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి, 'నా తమ్ముడినే అరెస్టు చేసి తీసుకొస్తారా' అంటూ కానిస్టేబుళ్లపై వాగ్వాదానికి దిగి, వారిపై దాడిచేసి పరారయ్యాడు. ఇద్దరు కానిస్టేబుళ్లు జీజీహెచ్‌లో చికిత్స పొంది, మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై సుబానీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No. 88617 38550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

JAGGAMPETA

FLAT FOR SALE

2 BHK, 950 Sft, East & West Facing with Car Parking, Generator, CC Cameras, AP RERA Approved, Nr. Nehru Colony, Main Road Facing, JAGGAMPETA PRICE: 35 LAKHS INCLUDING ALL DVR GRAND ✆9989066678

HOUSE FOR SALE

GENERAL

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥లు E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE

GENERAL

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

PLOT FOR SALE

RAZOLE

సోంపల్లి గ్రామం, రాజోలు మండలం, తూ.గో.జిల్లా. విస్తీర్ణం: 330.55 చ.గ. కొబ్బరి చెట్లు-6, East Facing, Contact: A Swaroopa Rani. 9848132195.

GENERAL

★★★ బంపర్ ఆఫర్! 60% పేమెంట్ చేస్తే కంప్లీట్ రిజిస్ట్రేషన్, మిగతా 40% కంపెనీకి Instalmentలో కట్టవచ్చు. సాయిశంకర్ నగర్, సామర్లకోట, పిఠాపురం రోడ్. ★ ఓపెన్ ప్లాట్స్ ★ ఇండివిడ్యువల్ హౌస్. ✆ 94922 22424.

అమలాపురం, ఈదరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి నగర్ ఏరియాలో ఈస్ట్ ఫేసింగ్ గల 4 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 98664 97645.

TO LET

సామర్లకోట, అయోధ్యరామపురం పాత కరెంట్ ఆఫీస్ బిల్డింగ్ అద్దెకు. ఆఫీసులకు, స్కూల్స్ కు, రెసిడెన్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 83415 16208, 92961 07984.

JOBS

Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.

Required Managers, Agents. Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.

ప్రముఖ సోలార్ కంపెనీలో పని చేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 9666242777.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు రాజమండ్రిలో పనిచేయుటకు కలెక్షన్ టెలికాలర్స్ (మేల్ & ఫిమేల్) కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ నందు కాకినాడలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ✆ 85006 44978 / 77997 76685.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపైన చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA కంపెనీలో వర్క్ చేయడానికి టీం లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/ పార్ట్ టైమ్. సెల్: 96188 44614.

పెద్దాపురం ప్రముఖుల ఇంట్లో వంట చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి కావలెను. సంప్రదించండి సెల్: 94941 54551.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-00 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	102-00
రిటైల్ లైవ్	124-00
డ్రెస్డ్	180-00
స్కిన్‌లెస్	205-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

రచయిత సాధు సుబ్రహ్మణ్యశర్మ కన్నుమూత



గాంధీనగర్(కాకినాడ): ప్రముఖ రచయిత సాధు సుబ్రహ్మణ్యశర్మ(95) శుక్రవారం కాకినాడలో కన్నుమూశారు. ఆయన రాసిన బంకోలా నవల ఎంతో ప్రసిద్ధి చెందింది. పరిశ్రమలశాఖ విశ్రాంతి ఉద్యోగి అయిన సుబ్రహ్మణ్యశర్మకు అయిదుగురు పిల్లలు ఉన్నారు. ఆయన భార్య గతంలో చనిపోయారు. తెలుగు, ఆంగ్లంలో 10 పుస్తకాలు రాశారు. కోరంగి ఓడరేవు నేపథ్యంగా, 18వ శతాబ్దంలో మత్స్యకారుల జీవితాల ఆధారంగా రాసిన బంకోలా(సాగర తీరంలో దీప స్తంభం) నవల సుబ్రహ్మణ్యశర్మకు ఎంతో పేరు తెచ్చింది. ఈయన మూడు గదుల ఇల్లు అద్దెకు తీసుకుని, సాధు మెమోరియల్ పేరుతో ప్రైవేటు గ్రంథాలయం నిర్వహించి సాహితీలోకానికి సేవలు అందించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి లోకేశ్ హామీ

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, బకాయిల విడుదలకు దశలవారీగా చర్యలు చేపట్టేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. మామిడికుదురులో పీఆర్‌టీయూ ఉపాధ్యాయులతో కలిసి స్థానిక తెలుగు రైతు నియోజకవర్గం అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్ ఇంటి వద్ద శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మంత్రి లోకేశ్‌ను కలిసినప్పుడు విద్యాశాఖలో కొందరి ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లానన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ మండలంలో సమగ్రశిక్షా ఉద్యోగులు, ఎంటీఎస్ ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. తెలుగు రైతు అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్, పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కంకటాల చంద్రశేఖర్, యాళ్ల పల్లంరాజు, చప్పిడి వెంకటేశ్వరరావు, దీపాటి సురేష్‌బాబు, చింతా రమేష్, అడబాల సుబ్బారావు, గుబ్బల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్పొరేషన్ ఏఈ మృతి

కారం కల్యాణి (పాత చిత్రం)

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కారం కల్యాణి(37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కాకినాడ గ్రామీణం సూర్యారావుపేట సముద్రతీరంలో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని మహిళ మృతదేహం కొట్టుకువచ్చిందని ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వీటిని అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గుడిలంకలో గ్రామ సర్వేయర్‌గా పనిచేస్తున్న ఆమె కుమారుడు హేమంత్ గుర్తుపట్టి.. సాయంత్రానికి తిమ్మాపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అమలాపురం ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన కారం కల్యాణి చాలా కాలం కిందట పి.ఉదయ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుని కాకినాడలో ఉంటున్నారు. కొంత కాలం కిందట భర్త మృతి చెందడంతో కుంగుబాటుకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం కాకినాడ సుబ్బయ్య హోటల్ కూడలిలోని చర్చి వద్ద ఇంట్లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి కుమారుడితో మాట్లాడినట్లు సమాచారం. కల్యాణికి భక్తి ఎక్కువని, ఉదయం సముద్రస్నానానికి వచ్చి మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. సూర్యారావుపేట వీఆర్వో ఫిర్యాదుపై తిమ్మాపురం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రాజమహేంద్రవరం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతుల నిమిత్తం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు రంభ, ఊర్వశి ప్రాంతం, కంచుమర్తివారి వీధి, ముత్తంగివారి వీధి, గొల్లవీధి, కృష్ణుడిగుడి వీధి, మంగళవారపుపేట, ట్రైనింగ్ కళాశాల వెనుక వీధి, కుమ్మరివీధి, శ్యామలాంబరోడ్డు, భావనరుషి గుడివీధి ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-24, వంకాయలు నలుపు-24/గులాబీ-30/తెలుపు-32/దొమ్మేరు-38, బెండ-18, బీర పందిరి-24, దొండ-24, క్యారెట్-30, బీట్‌రూట్-32, గోరుచిక్కుళ్లు-36, దోస-16, ఆనబకాయ-14/16, చిక్కుళ్లు-50, పచ్చిమిర్చి-74, బంగాళదుంపలు-22, ఉల్లిపాయలు-22

ఆర్టీసీ సేవలపై సంతృప్తికరంగా ఉన్నారా..?

ఈనాడు ఆధ్వర్యంలో డీఎంతో నేడు 'ఫోన్ ఇన్'

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: మీ ప్రాంతానికి ఆర్టీసీ బస్సులు సమయానికి వస్తున్నాయా? సర్వీసులపరంగా ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? ప్రయాణాల్లో ఏదైనా అసౌకర్యానికి గురవుతున్నారా? డిపో పరిధిలోని ఆయా బస్టాండ్లలో మౌలిక సదుపాయాలపరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా? ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపో పరిధిలో ఏ సమస్యలున్నా సరే నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నేడు (శనివారం) 'డయల్ యువర్ ఆర్టీసీ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలపై ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు సూచనలు, సలహాలు అందించవచ్చు.

సమయం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నంబరు : 99592 25535

విద్యారంగంలో సమస్యలపై ధర్నా 25న

గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

శ్యామలాసెంటర్: రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో ఈనెల 25న విజయవాడలో ధర్నా చేపడుతున్నట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి జిల్లా నుంచి విద్యార్థులు, విద్యార్థి సంఘాలు తరలిరావాలని కోరారు. ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం పీడీఎస్‌యూ కార్యాలయంలో సంఘ సభ్యులు ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను, కోశాధికారి రూపాకర్, జిల్లా నాయకులు శ్రీను, షహిద్, నవీన్, చంద్రశేఖర్, రోహిత్ పాల్గొన్నారు.

వీధుల్లో వ్యాపారం.. ట్రాఫిక్‌కు అంతరాయం..!

వాహన చోదకులకు తప్పని వెతలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: 'వీధి వ్యాపారుల రోడ్డు ఆక్రమణల విషయంలో పురపాలికలు తగిన చర్యలు తీసుకోవాలి. వారి కోసం ప్రత్యేక జోన్‌లు కేటాయించాలి. అక్కడే వ్యాపారాలు చేసే విధంగా చూడాలి. రద్దీ రోడ్లపై వ్యాపారాల కారణంగా ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి.' అంటూ గతంలో అత్యున్నత న్యాయ స్థానం అభిప్రాయపడింది. వీధి వ్యాపారులు రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. నగరాల్లో ఈ పరిస్థితి ఇటీవల కాలంలో ఎక్కువైపోయింది. రాజమహేంద్రవరంలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అసలే ఇరుకు సందులు, ఆ పై రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్ తరచూ నిలుస్తోంది. అయినా యంత్రాంగంలో స్పందన లేకుండా పోయింది. ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న రాజమహేంద్రవరంలో క్రయ విక్రయాల నిమిత్తం లక్ష మంది బయట వ్యక్తులు వస్తుంటారు. వారి కోసం ఇక్కడ హోటళ్లు, తినుబండారాల దుకాణాలు, కాయగూరలు, పండ్లు, ఇతర దుకాణాలు ఉన్నాయి. ఇవన్నీ రోడ్డుకు మధ్యలో గాని అటు ఇటు ఇష్టానుసారం నిర్వహిస్తున్నారు. దీని వల్ల ఉన్న రోడ్డు కూడా సగం ఆక్రమణకు గురవుతుంది. అసలే ఇరుకు రోడ్లు, ఆపైన తోపుడు బళ్లు ఇవన్నీ కలిసి ట్రాఫిక్ రద్దీకి కారణంగా మారుతున్నాయి. పగలు , రాత్రి తేడా లేకుండా ఏ సందర్భంలోనైనా రోడ్డుపై వెళితే చాలు ట్రాఫిక్‌లో చిక్కుక్కుపోవాల్సిందే. కంబాలచెరువు, దేవీచౌక్, జాంపేట, ఆజాద్ చౌక్, మెయిన్ రోడ్డు, కందకం రోడ్డు, జండాపంజా రోడ్డు, కోటిపల్లి బస్టాండ్, డీలక్స్ సెంటర్, తాడితోట ఇలా ప్రధాన రోడ్లలో ఎక్కడ చూసినా వ్యాపారులు తమ దైన శైలిలో ఆక్రమించేస్తున్నారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్‌కనుగుణంగా రోడ్ల వెడల్పు సాధ్యం కావడం లేదు. 40 అడుగులు ఉన్న రోడ్లను 60 లేదా 80 అడుగుల రోడ్లుగా విస్తరించడానికి తీర్మాణం చేసినా.. పలు కారణాలతో కార్యరూపం దాల్చడం లేదు.

పట్టింపులేని నిబంధనలు

పుష్కరాల తర్వాత నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని జోన్‌లుగా విభజించారు. ప్రధానంగా వీధి వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపుకార్డులు మంజూరు చేశారు. వారు చేసే వ్యాపారాలను బట్టి ఆయా ప్రాంతాలను ఎంపిక చేసి జోన్‌లుగా విభజించారు. అక్కడ మాత్రమే వ్యాపారాలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేశారు. అప్పటి కమిషనర్ విజయ్‌రామరాజు హయాంలో కొంత మేర ఈ ప్రయత్నం ఫలించింది. కొన్నాళ్ల తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. అనుమతులు లేకుండా ఎక్కడికక్కడ దుకాణాలు ఏర్పాటు చేయడంతోపాటు, రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ 2027లో పుష్కరాలకు రానున్నాయి. ప్రభుత్వం పుష్కర ఏర్పాట్లకు వడివడిగా అడుగులేస్తోంది. గత పుష్కరాల నుంచి జోన్‌ల వ్యవస్థ అమల్లో ఉన్నా..పాటించిన దాఖలాలు లేవు. ఈ సారైనా నగర అభివృద్ధి, ట్రాఫిక్ కష్టాల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి

నగర అభివృద్ధికి కృషి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కూటమి అధికారం చేపట్టాక నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 25వ డివిజన్‌లో పర్యటించారు. శిథిలమైన కాలువలు, రోడ్లను పరిశీలన చేశారు. తక్షణం మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా ఏ విధంగా ఉందో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లోఓల్టేజీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. పుష్కరాల నేపథ్యంలో ఎక్కడికక్కడ సమస్యలను గుర్తించి సకాలంలో పూర్తి చేస్తున్నామన్నారు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

పరిహారం అందజేతలో సుప్రీంకోర్టు ఆదేశాలు అనుసరించాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల కేసుల్లో బాధితులకు పరిహారం అందజేతలో సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మితో కలిసి ఆమె జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు. కాకినాడ జిల్లా ఏఎస్పీ ఎంజీవీ భాస్కర్‌రావు, చింతూరు ఏఎస్పీ ఎం.పంకజ్‌కుమార్, అమలాపురం ఆర్డీవో మాధవి, కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, రామచంద్రపురం ఆర్డీవో అఖిల, పెద్దాపురం ఆర్డీవో రమణి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే : చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ పీడీ లక్ష్మి సూచించారు. నగరంలోని మంగళవారపుపేట మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. జిల్లాలో గ్రామస్థాయిలో 299, వార్డు స్థాయిలో 101 చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలో బాల పంచాయతీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 11 మంది కమిటీ సభ్యులతో ప్రతి నెలా తప్పకుండా సమావేశం నిర్వహించాలని సూచించారు. చిన్నారులపై లైంగిక దాడి, బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జి సీడీపీవో నాగలక్ష్మి, సూపర్‌వైజర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

ఉద్యోగ మేళాకు హాజరైన విద్యార్థులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం తెలిపారు. దివిస్ కంపెనీ ప్రతినిధులు రాతపరీక్ష నిర్వహించారు. వివిధ ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలలకు చెందిన 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన విజేతలకు త్వరలో కంపెనీ ద్వారా నియామక పత్రాలు అందుతాయని ప్రతినిధులు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ స్వర్ణశ్రీ, పి.వి.బి.సంజీవరావు, శరత్‌బాబు, మధులత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'వారధి'

దేవీచౌక్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు భాజపా రాష్ట్ర వ్యాప్తంగా వారధి కార్యక్రమం చేపట్టిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా భాజపా కార్యాలయంలో తొలిసారిగా జరిగిన వారధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్లపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయన్నారు. గత అయిదేళ్లుగా గుత్తేదారులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గుత్తేదారులతో మాట్లాడి పనులు జరిగేలా చేస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులను భాజపా కార్యాలయానికి వచ్చి ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తనకు అందజేయాలని తెలిపారు. తాము ఒక్కోరోజు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఎవరు ఎప్పుడు అందుబాటులో ఉంటారో ముందుగానే తెలియజేస్తామన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. భాజపా నాయకులు హారిక, మద్దిపాటి రజని, వీరా వీరాంజనేయులు, ఆకుల శ్రీధర్, రత్నారెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

ఫిర్యాదు స్వీకరిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ఓటీపీలు చెప్పొద్దు..

కంబాలచెరువు: సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని రెండో పట్టణ పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివగణేశ్ అన్నారు. నగరంలోని ఇన్నీసుపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సాంకేతికతను వాడుకుని నేరగాళ్లు దోచుకుంటున్నారన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో ఛాటింగ్ చేయొద్దని సూచించారు. పలు యాప్‌లు, లింకులు, ఈ-మెయిల్స్ ద్వారా హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఓటీపీలు ఎవరికీ చెప్పొద్దన్నారు.

NOTICE

ABOUT THE LOSS MISSING ORIGINAL LINK DOCUMENT

Under the Instructions of my client Sri **Neelapu Appa Rao,** S/o. Suryanarayana, Resident of Door No. 71-9-36A, Sivaparvathi Nilayam, Tarakarama Nagar, Rajamahendravaram. I hereby issue the following notice to the Public. My Client on **15-07-2025** at 11 AM went to Morampudi center for taking Xerox copies to his original document, returned to the house, verified and found that he lost the original Link document Dated **03-12-1988,** Registered as document No. **8839/1988** in the office of SRO., Rajahmundry, relating to the site consisting of **266 2/3** Sq.yards, Plot No.**49, R S No.49/1, 2A, 3A, 50/1, 2** and **51/1** and **2** and **4A,** of Hukumpeta, Rajahmundry. My client searched for the said document In and around the places but could not trace It. If anybody find the document, hand over the same either to me or to my client.

D.V. Krishna Rao, Advocate, Rajahmundry, Ph : 2462713

ప్రయోగ పాఠాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ల్యాబ్ టు స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రసాయనశాస్త్ర అధ్యాపకులు, పీజీ విద్యార్థులు సీతానగరం మండలంలోని వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రయోగ పాఠాలు వివరించారు. 8, 9, 10 తరగతి విద్యార్థులకు రసాయన శాస్త్రంలోని ద్రావణాలలో రకాలు, ఆమ్లాలు, క్షారాలు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు గుర్తించే పరీక్షలు, రసాయన చర్యలను ప్రయోగపూర్వకంగా చేసి చూపించారు.

ఆర్టీసీ బస్సుల్లో అమ్మవార్ల ఆలయాలకు పయనం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అమ్మవార్ల ఆలయాలను దర్శించుకునేందుకు రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో నుంచి శుక్రవారం ఉదయం రెండు ప్రత్యేక యాత్ర బస్సుల్లో వంద మంది భక్తులు బయలుదేరి వెళ్లారు. 'ఆషాఢం.. దేవి దర్శనం' పేరిట ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక బస్సులను డిపో మేనేజర్ కె.మాధవ్ ప్రారంభించారు. ఒకరోజు యాత్రలో భాగంగా చింతలూరు, మట్లపాలెం, కాకినాడ, పిఠాపురం, తాటిపర్తి, పెద్దాపురం, కాండ్రకోట, కడియపులంక క్షేత్రాల్లోని అష్టదేవతల దర్శనం అనంతరం తిరిగి భక్తులతో రాత్రి 8 గంటలకు బస్సులు డిపో వద్దకు చేరుకుంటాయని డీఎం తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) అజయ్‌బాబు, అసిస్టెంట్ ఇంజినీర్(మెకానిక్) నాగలక్ష్మి, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల్లో బయలుదేరుతున్న భక్తులతో ఆర్టీసీ అధికారులు

శ్రద్ధాంజలి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నతవ్యక్తి, మా ఇంటి దీపం శ్రీమతి అల్లు రాజేశ్వరి గారు ది. 09-07-2025 బుధవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో

కీ॥శే॥ శ్రీమతి అల్లు రాజేశ్వరి గారు W/o లేటు అల్లు వీర అప్పారావు

కుమారులు: అల్లు బాబి, అల్లు ప్రసాదరావు — కోడళ్లు: హేమలత, వెంకటరమ

కుమార్తెలు: మండల పూర్ణ చంద్రకళ, తెర్లి నీరజ — అల్లుళ్లు: మండల శ్రీనివాసరావు, తెర్లి అచ్యుత రామారావు

నాగిరెడ్డి బాల త్రిపుర సుందరి (అమ్ములు) - నాగిరెడ్డి శంకరరావు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు

పెద్దకార్యం : ది. 19-07-2025 స్థిరవారం మధ్యాహ్నం 12 గం॥ల నుండి ఐశ్వర్యా గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, స్టీల్ యూనియన్ వెనుక, జె.ఎన్.రోడ్ రాజమండ్రిలోని మా స్వగృహమునందు జరుగును.

హెచ్చరిక ప్రకటన

మా క్లయింటు ప్రస్తుతం హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ రెబ్బాప్రగడ వీర వెంకట సుబ్బారావు గారి భార్యయున్నూ మరియు లేటు వడ్డాది విశ్వనాథం @ కాశీవిశ్వనాథం కుమార్తె అయిన శ్రీమతి రెబ్బాప్రగడ రమణి గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన నివాస [illegible]

షెడ్యూల్

[illegible]

మద్దూరి శివప్రసాద్‌రావు, మద్దూరి శివ రామ శశి భూషణ్, కె.వెంకటరత్నం, టి.శ్రీనివాసరావు, పి.ఆర్.పి.యాదవ్, అడ్వకేట్స్, రాజమహేంద్రవరం, 18-07-2025. D.No.46-11-34, దానవాయిపేట, రాజమహేంద్రవరం

'వర్గపోరుతో మిల్లు కార్మికులు నష్టపోయారు'

టి.నగర్: వైసీపీ అయిదేళ్ల పాలనలో పేపరుమిల్లును నాశనం చేసి వెంటిలేటరు మీదకు చేర్చారని, వర్గవిభేదాల కారణంగా కార్మికులు నష్టపోయారని టీఎన్టీటీయూసీ నాయకులు అన్నారు. మిల్లు ఎదురుగా ఉన్న టీఎన్టీటీయూసీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఎన్టీటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు మాట్లాడారు. కార్మికుల సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గత ప్రభుత్వ నాయకులు మళ్లీ తెరమీదకు వచ్చి హడావిడి చేస్తున్నారన్నారు. టీఎన్టీటీయూసీ మాజీ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, రాంబాబు, కాశీ నవీన్‌కుమార్, శ్రీను, ప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన

రాజమహేంద్రవరం నగరంలో శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. రహదారులపై నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ద్విచక్రవాహనాల సైలెన్సర్లలోకి నీరు చేరి మొరాయించడంతో వాహనదారులు వాటిని తోసుకుంటూ నీటిలోనే వెళ్లారు. ముఖ్యంగా టి.నగర్ నుంచి స్టేడియం రోడ్డు, సాయికృష్ణా థియేటర్‌కు వెళ్లే రోడ్లపై అష్టకష్టాలు పడ్డారు.

కోటిపల్లిబస్టాండు సమీపంలో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

నగరంలో శుక్రవారం సాయంత్రం కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి ప్రజలు నానాఅవస్థలు పడ్డారు. రహదారులన్నీ నీట మునిగాయి. **-న్యూస్‌టుడే. ఏవీఏ రోడ్డు, కంబాలచెరువు**

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం : రాజా

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: స్థానిక పేపరుమిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం తప్పదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైకాపా యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా స్పష్టం చేశారు. మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి శ్రీనివాస్, పార్టీ నగర మాజీ అధ్యక్షుడు నందెపు శ్రీనివాస్ ఇతర నాయకులతో కలిసి శుక్రవారం పేపరుమిల్లు ప్రధాన గేటు ఎదురుగా ఉన్న కృష్ణసాయి కల్యాణమండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజా మాట్లాడారు. పేపరుమిల్లు లాభాల్లో ఉన్నా.. కార్మికులకు వేతనాల పెంపు విషయంలో యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మికులకు న్యాయం జరగకుంటే 22న తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని, ఎటువంటి రాజీ పడకుండా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని పేర్కొన్నారు.

వెదుళ్లపల్లిలో సంకల్ప్ కార్యక్రమం

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సీతానగరం మండలం వెదుళ్లపల్లిలో సంకల్ప్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా సంకల్ప్ కమిటీ సభ్యులు, శిక్షణ పొందిన విద్యార్థినులు జిల్లా పరిషత్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులకు మంచి, చెడు స్పర్శ, ఉమెన్ ట్రాఫికింగ్, బాల్యవివాహాలు, విద్య, కెరీర్ గైడెన్స్, చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ నెంబరు 1098పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సంకల్ప్ సమన్వయకర్త సురేఖ, రాజేశ్వరి, పద్మజ, రజని, శాంతకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింక్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు చవ్వాకుల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, S/o. రామకృష్ణారావు, డో.నెం. 8-23-5/4, పుచ్చవారి సందు, ఉల్లితోట వీధి, మెయిన్‌రోడ్డు, తూ॥గో॥జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీపై తెలియజేయునది.

నా క్లయింటు యొక్క ఒరిజినల్ రిజిష్టర్డ్ గిఫ్ట్ డీడ్ లింక్ దస్తావేజులు 1) **1396/2019, Dt. 15-02-2019, SRO, రాజమండ్రి,** 2) **7676/2003, Dt. 29-12-2003, SRO, రాజమండ్రి,** 3) **7677/2003, Dt. 29-12-2003, SRO, రాజమండ్రి,** 4) **2901/2002, Dt. 22-06-2002, SRO, రాజమండ్రి,** 5) **6375/1993, Dt. 4-10-1993, SRO, రాజమండ్రి,** 6) **1970/1952, Dt. 13-06-1952, SRO, రాజమండ్రి,** 7) **511/1945, Dt. 06-03-1945, SRO, రాజమండ్రి,** నెంబర్లు గల ఒరిజినల్ రిజిష్టర్డ్ లింక్ దస్తావేజులు ది. 10-7-2025వ తేదీన నా క్లయింటు చేతి సంచిలో పెట్టుకొని తన ఇంటి నుండి బ్యాంక్ పని నిమిత్తం ఉదయం 6.00 గం॥లకు ఆటోలో బయలుదేరి రాజమండ్రి ఆర్టీసి కాంప్లెక్స్‌లో ఆటో దిగి విజయవాడ బస్సు ఎక్కే సమయంలో నా క్లయింటు సంచిలో ఉన్న దస్తావేజులు పడిపోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

పి.మదన మోహనరావు, అడ్వకేట్, డో.నెం. 47-4-5, ప్లాట్ నెం.304, శివాని హోమ్స్, గాంధీపురం-1, రాజమండ్రి, సెల్: 9390272171

ప్రతి నెలా మూడో శనివారం క్లస్టర్ సమావేశం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: స్కూలు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని దానవాయిపేట మున్సిపల్ హైస్కూలు కాంప్లెక్స్ ఛైర్మన్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్కూలు ప్రాంగణంలో శుక్రవారం కాంప్లెక్స్ నిర్వహణపై ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతినెలా మూడో శనివారం మధ్యాహ్నం సమావేశాలు నిర్వహించాలన్నారు. ఉదయం పాఠశాల యాథావిధిగా నిర్వహించి అనంతరం మధ్యాహ్నం మాత్రమే సమావేశం నిర్వహించాలన్నారు. ఆ సమయంలో ఉపాధ్యాయులు సెలవు పెట్టరాదని స్పష్టం చేశారు. క్లస్టర్ కాంప్లెక్స్ కార్యదర్శి పరస జగన్నాథరావు, సీఆర్ఎంటీ జయంతిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో చర్చిస్తున్న కాంప్లెక్స్ ఛైర్మన్ రవికుమార్

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ఫోర్ట్ గేట్ బ్రాంచ్, రాజమండ్రి -533104. ఫోన్ నెం. : 0883-2475682

స్వాధీనతా ప్రకటన

(అనుబంధం -IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

(స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారుడు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఫోర్ట్ గేట్ బ్రాంచ్, రాజమండ్రి అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 [illegible]

[illegible]

1)	[illegible] ... MORTLN ... ది.01-05-2025 ... డిమాండ్ నోటీసు తేది : 02.05.2025 ... స్వాధీనం తీసుకున్న తేది : 14.07.2025 ... [illegible]
2)	[illegible] ... MORTLN ... డిమాండ్ నోటీసు తేది : 05.05.2025 ... స్వాధీనం తీసుకున్న తేది : 14.07.2025 ... [illegible]

తేది : 14.07.2025 ప్రదేశం : రాజమండ్రి — సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

రంగంపేట: రంగంపేట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో లైన్లకు మరమ్మతులు చేయనుండటంతో శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తోట శిరీష తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

కోరుకొండ: సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కె.నాగరాజు పేర్కొన్నారు. పశ్చిమగోనగూడెంలోని సృజన జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వాహన, పోక్సో చట్టం, గంజాయి రవాణ నియంత్రణ, విక్రయాలు, మత్తు పదార్థాల నియంత్రణపై చైతన్యం కల్పించారు.

సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ

రాజానగరం, న్యూస్‌టుడే: సమగ్ర పోషక యాజమాన్యంతో పంటల్లో చీడపీడలను నియంత్రించుకోవచ్చని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ చల్లా వెంకటనరసింహారావు సూచించారు. కలవచర్లలోని కేవీకేలో వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల డీలర్ల సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ఇస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నేల స్వభావం, ఎరువులు, వాతావరణం, చీడపురుగుల ఉద్ధృతి, యాజమాన్యం తదితర అంశాలపై పీపీటీ ద్వారా శిక్షణ ఇచ్చారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోపాల్‌నాయుడు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కేవీకే శాస్త్రవేత్తలు రఘునందన్ పాల్గొన్నారు.

మెరుగైన ప్రజా రవాణాకు ప్రగతి చక్రం

ఆర్టీసీ బస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని చక్రద్వారబంధం గ్రామంలో కళాశాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం రాజానగరం వయా చక్రద్వారబంధం మీదుగా రాజమహేంద్రవరానికి శుక్రవారం ఆర్టీసీ బస్సు ప్రారంభించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతులమీదుగా దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు, రాజమహేంద్రవరం ఆసుపత్రికి వెళ్లే రోగులకు తదితరులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్థానిక భాజపా నాయకులు నిమ్మల ప్రభుజీ, సుంకర అశోక్‌కుమార్, సత్యనారాయణ, గోవిందు, ఆళ్ల శివనాగరాజు తదితరుల వినతిమేరకు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాజపా అసెంబ్లీ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి, కోకన్వీనర్ అడబాల గణపతిరావు, సోడసాని త్రిమూర్తులు, కె.మహేష్, మోది సత్తిబాబు, బిందు శేఖర్, పేపకాయల కాశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోషకాహారం పంపిణీ

రాజానగరం: తూర్పుగోనగూడెం, కలవచర్ల గ్రామాల్లో షెడ్యూల్డ్ ఉప కుల ప్రణాళిక కింద పోషకాహారంపై శుక్రవారం అవగాహన కల్పించారు. పోషకాహార నిపుణుడు సంజయ్ హెగ్డే సమతుల ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. తూర్పుగోనగూడెంలో 65 కిట్లు, కలవచర్లలో 30 కిట్లు పంపిణీ చేశారు.

విద్యాలయం.. రక్షణ శూన్యం

పరిశీలన

గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. పర్యవేక్షణ లేకపోవడం, నిధుల లేమితో పలుచోట్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. భవనాల నిర్మాణాలు సగంలోనే వదిలేశారు. పలుచోట్ల బడులకు ప్రహరీలు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. పశువులు వంటివి బడి ఆవరణలోకి వస్తున్నాయి.

అసాంఘిక కార్యకలాపాలు..

పాఠశాల భవనంలో మద్యం సీసాలు

రాజానగరం: దివాన్‌చెరువులోని నంబర్-2 పాఠశాల విశాలమైన ప్రాంగణంతో ఉంది. దీనికి రెండు వైపుల మాత్రమే గోడ ఉంది. దీంతో పశువులు, పందులు వంటివి మైదానంలోకి యథేచ్ఛగా వస్తున్నాయి. ఇక్కడ అసంపూర్తి భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయి. ఆ భవనాల్లో మద్యం తాగి సీసాలు పడేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారు.

చోరీలకు అవకాశం..

నరసాపురంలో జడ్పీ ఉన్నత పాఠశాల

కోరుకొండ: మండలంలో 55 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 20 బడులకు ప్రహరీలు లేవు. 15 పాఠశాలలకు పాక్షికంగా మాత్రమే ఉన్నాయి. నాడు- నేడు పథకం ద్వారా కొన్నింటికి నిర్మాణం ప్రారంభించారు. నిధులు పూర్తిస్థాయిలో రాకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. గోడలు లేకపోవడంతో చోరీలకు అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. గతంలో పలుచోట్ల కంప్యూటర్లు, ఎల్ఈడీ తెరలు చోరీకి గురైన ఘటనలు ఉన్నాయి. కొన్నిచోట్ల ఆకతాయిలు చేరి, పరిసరాలు పాడుచేస్తున్నారు.

పాఠశాల పక్కనే కాలువ..

బిక్కవోలు: మండలంలో 39 ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. అందులో 16 బడులకు రక్షణ గోడలు లేవు. కొన్నింటికి స్థలాలు లేకపోవడంతో నిర్మాణం సాధ్యం కావట్లేదు. మిగిలిన వాటికి నిధుల కొరత వేధిస్తుంది. కొంకుదురు జడ్పీ హైస్కూలుకు ప్రహరీ లేదు. పక్కనే కాలువ ఉండటంతో ప్రమాదాలకు అవకాశం ఉంది.

ఇక్కడా సమస్యలు..

అనపర్తి గ్రామీణం, కడియం, గోకవరం: అనపర్తి మండలంలో 11 గ్రామాల్లో 44 పాఠశాలలు ఉన్నాయి. అందులో ఎనిమిది ఉన్నత పాఠశాలల్లో ఏడింటికి ప్రహరీలు ఉండగా పొలమూరులోని బడికి లేదు. స్థలం లేకపోవడమే ఇక్కడ సమస్యగా ఉంది. 31 ప్రాథమిక పాఠశాలల్లో నాలుగింటికి లేవు. ● కడియం మండలంలో ఎనిమిది విద్యాలయాలు ఉండగా జేగురుపాడు బడికి, బొమ్మూరు పరిధిలో మరోచోట లేవు. ● గోకవరం మండలం అచ్యుతాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా స్థాయి పెంచారు. దానికి తగ్గట్లుగా వసతులు మాత్రం సమకూర్చలేదు. అచ్యుతాపురం, ఇటుకాయలపల్లి విద్యాలయాల్లోనూ ఇదే సమస్య వేధిస్తుంది.

కృత్రిమ మేధ కీలకం

రాజానగరం: పర్యావరణ సవాళ్లు ఎదుర్కోవడంలో కృత్రిమమేధ కీలక పాత్ర పోషిస్తుందని ఆస్ట్రేలియాలో జియోసైన్స్‌కు చెందిన పర్యావరణ శాస్త్రవేత్త నడింపల్లి కృష్ణ పేర్కొన్నారు. జీజీయూలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అనుబంధ శాఖల విభాగాల విద్యార్థులకు పర్యావరణం-కృత్రిమ మేధ పాత్ర అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. వీసీ కె.వి.బి. రాజు అధ్యక్షతన శుక్రవారం కార్యక్రమం జరిగింది.

CHANGE OF NAME

I, KOLLI VENKATA LAKSHMI W/o. Appa Rao, D.No. 115-7-182, Katheru Road, Konthamuru, Rajahmundry Rural-533102. E.G.Dt. I have changed my name from KOLLI VEERA VENKATA LAXMI (Old name) to KOLLI VENKATA LAKSHMI (New name) hence forth I am being called KOLLI VENKATA LAKSHMI W/o. Appa Rao, for all purposes.

NOTICE

ABOUT THE LOSS MISSING ORIGINAL LINK DOCUMENT

Under the Instructions of my client Sri Neelapu Appa Rao, S/o. Suryanarayana, Resident of Door No. 71-9-36A, Sivaparvathi Nilayam, Tarakarama Nagar, Rajamahendravaram. I hereby issue the following notice to the Public. My Client on 15-07-2025 at 11 AM went to Morampudi center for taking Xerox copies to his original document, returned to the house, verified and found that he lost the original Link document Dated 03-12-1988, Registered as document No. 8839/1988 in the office of SRO., Rajahmundry, relating to the site consisting of 266 2/3 Sq.yards, Plot No.49, R S No.49/1, 2A, 3A, 50/1, 2 and 51/1 and 2 and 4A, of Hukumpeta, Rajahmundry. My client searched for the said document in and around the places but could not trace it. If anybody find the document, hand over the same either to me or to my client.

D.V. Krishna Rao, Advocate, Rajahmundry, Ph: 2462713

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సంబంధిత సమస్యలపై ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 79939 35706

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

సమస్య: కోటపాడులోని ఓ కొబ్బరి తోట సమీపంలోని పొలాల్లో 11 కేవీ విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. తీగలు చేతికందేంత ఎత్తులో ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరమ్మతులు చేయాలని అధికారులను కోరినా ప్రయోజనం చేకూరలేదు. విద్యుత్తు శాఖ కాల్‌సెంటరుకు సమాచారం అందించినా స్పందించ లేదు. - **ఎస్.శ్రీనివాస్, రైతు, కోటపాడు**

సమాధానం: సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-తోట శిరీష, విద్యుత్తు ఏఈ**

– న్యూస్‌టుడే, రంగంపేట

రైతులు అధిక ఆదాయం పొందాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం: ఆయిల్ పామ్ తోటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. ఉద్యానశాఖ, పతంజలి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గోకవరంలో నిర్వహించిన పామాయిల్ మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భూపతిపాలెం, సూరంపాలెం ప్రాజెక్టుల అనుసంధానం చేయడం ద్వారా సాగు నీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్‌బాబు, దాసరి తమ్మన్నదొర, పతంజలి సంస్థ ఫ్యాక్టరీ విభాగం శ్రీ.వి.పట్నాయక్, ఉద్యాన అధికారిణి దివి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భారీవర్షం.. ట్రాఫిక్‌కు అంతరాయం

రాజమహేంద్రవరం గ్రామీణంలో శుక్రవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. పెద్దఎత్తున వాహనదారులు మోరంపూడి పైవంతెన కిందకు చేరారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

రామవరం ఆసుపత్రి సేవలపై ఆరా

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

అనపర్తి గ్రామీణం: అనపర్తి మండలం రామవరం పీహెచ్‌సీని డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వార్డులను, గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరుపై ఆరా తీశారు. దస్త్రాలు పరిశీలించారు. పరిశుభ్రత విషయమై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. గర్భిణులకు అందే సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వైద్యులు డా.మీనాక్షి, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి బాటలో రాష్ట్రం

రంగంపేట: సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం శుక్రవారం రంగంపేట మండలం వీరంపాలెంలో జరిగింది. తెదేపా యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను అందించారు. ఎలుబండి సత్తిబాబు, గిరిజాల సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బిక్కవోలు: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి బాట పట్టిందని, తెదేపా యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. మండలంలో రెండోరోజు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

'కోటి'లో నూరు శాతం సుపరిపాలన

కోరుకొండ: మండలంలోని కోటి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారంతో నూరు శాతం పూర్తయ్యిందని క్లస్టర్ ఇన్‌ఛార్జి అడపా వీరబాబు తెలిపారు. గ్రామంలోని 898 గృహాలకు తిరిగి కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించామన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో బూత్ ఇన్‌ఛార్జులు అడపా శివ నాగేశ్వరరావు, రావిపాటి వెంకట రాజు, డి.అభిలాష్, చదువు సత్తిబాబు, అంబటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి అల్లు రాజేశ్వరి గారు
W/o లేటు అల్లు వీర అప్పారావు

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నతవ్యక్తి, మా ఇంటి దీపం శ్రీమతి అల్లు రాజేశ్వరి గారు ది. 09-07-2025 బుధవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో

కుమారులు: అల్లు బాబి, అల్లు ప్రసాదరావు — కోడళ్లు: హేమలత, వెంకటరమ

కుమార్తెలు: మండల పూర్ణ చంద్రకళ, తెర్లి నీరజ — అల్లుళ్లు: మండల శ్రీనివాసరావు, తెర్లి అచ్యుత రామారావు

నాగిరెడ్డి బాల త్రిపుర సుందరి (అమ్ములు) - నాగిరెడ్డి శంకరరావు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు

పెద్దకార్యం : ది. 19-07-2025 శనివారం మధ్యాహ్నం 12 గం॥ల నుండి ఐశ్వర్యా గ్రాండ్యూర్ అపార్ట్‌మెంట్, స్టీల్ యూనియన్ వెనుక, జె.ఎన్.రోడ్ రాజమండ్రిలోని మా స్వగృహమునందు జరుగును.

చిత్రీకరణలో నటీనటులు

రాముడు అందరి వాడు..

మా రాముడు అందరి వాడు అనే టైటిల్‌తో తెరకెక్కనున్న సినిమా చిత్రీకరణ శుక్రవారం గోకవరం పరిసరాలలో జరిగింది. వీర్లంకపల్లి గ్రామంలోని రామకృష్ణ గార్డెన్స్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో నటీనటులపై పలు సన్నివేశాలను చిత్రీకరించారు. రాజమహేంద్రవరం, విజయవాడలలో ఇప్పటికే పలు షెడ్యూల్స్ పూర్తిచేశామని, చివర షెడ్యూల్ ఇక్కడ తీస్తున్నట్లు డైరెక్టర్ మైఖల్ తెలిపారు. నటుడు నాగమహేష్‌తో పాటు కథానాయకుడు శ్రీరామ్‌పైన పలు సన్నివేశాలను చిత్రీకరించారు.

– న్యూస్‌టుడే, గోకవరం

ఏఎంసీ చైర్‌పర్సన్ నియామకంపై హర్షం

కోరుకొండ: రాజానగరం ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన తనకాల వెంకటరమణమ్మ ఎంపికవ్వడంపై తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కంటే కేశవరావు, అడపా వీరబాబు, కామరాజు, మహేష్, శివరామకృష్ణ, కొండబ్బాయి, వెంకటరమణ, అప్పల నరసారావు, శ్రీను, గోవిందు తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు హర్షం తెలిపిన వారిలో ఉన్నారు.

వివాహిత అదృశ్యం

సీతానగరం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితకు భర్తతో మనస్పర్థలు రావడంతో తొమ్మిదేళ్ల కుమార్తెతో సహా అదృశ్యమైనట్లు సీతానగరం ఎస్సై డి.రామ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ఆమె ఓ పంచాయతీ వార్డు సభ్యురాలిగా ఉన్నట్లు చెప్పారు.

దారికాచి.. నగదు చోరీ

బిక్కవోలు: దారికాచి ఓ ఉద్యోగి నుంచి నగదు దోపిడీ చేసిన ఘటన గురువారం అర్ధరాత్రి బలభద్రపురం రైల్వేవంతెనపై జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం డిపోలో పనిచేస్తున్న ఓ ఆర్టీసీ కండక్టర్.. విధులు ముగించుకుని సొంతూరు అయిన ఊలపల్లికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. బలభద్రపురం వద్ద నలుగురు దారి కాచి, ఆయనను వెంబడించారు. ఆయన ప్రతిఘటించగా దాడి చేసి, సొమ్ము, చరవాణి లాక్కున్నారు. రాజమహేంద్రవరం క్రైం డీఎస్పీ, అనపర్తి సీఐ సుమంత్, బిక్కవోలు ఎస్సై రవిచంద్రకుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దొంగల కోసం దర్యాప్తు చేస్తున్నారు.

శాకంబరి.. శుభంకరి

కడియం, ధవళేశ్వరం: వేమగిరి గ్రామ దేవత శ్రీకొండాలమ్మతల్లికి ప్రముఖ దాతలు, ఆలయ నిర్వాహకులు రంకిరెడ్డి సుబ్బరాజు, మహాలక్ష్మి దంపతులు శుక్రవారం ఆషాఢం సారె సమర్పించారు. ● కడియంలో శ్రీదేవి అమ్మవారు, ధవళేశ్వరం రామపాదాల రేవు వద్ద కొలువైన శ్రీచక్ర సహిత వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు.

శాంతిపురంలో

పందలపాకలో..

ధవళేశ్వరంలో

రాజానగరం, బిక్కవోలు, అనపర్తి: దివాన్‌చెరువులోని జ్యోతిర్లింగాలు, లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలోని కాశీ అన్నపూర్ణాదేవికి సారె, నైవేద్యాలు సమర్పించారు. లలితాసహస్ర పారాయణం చేశారు. ● పందలపాకలోని గౌరీదేవి, శాంతిపురంలోని శ్రీసరస్వతి, మహాగణపతి సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న రుడా ఛైర్మన్

నిడదవోలు: మండలంలోని తిమ్మరాజుపాలెంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మ వారిని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనఘా అష్టమి పూజలు

అనపర్తి గ్రామీణం: అనపర్తిలోని ఔదుంబర దత్తపీఠంలో అనఘా అష్టమి పూజలు శుక్రవారం నిర్వహించారు. హోమియో వైద్యనిపుణుడు డా.మల్లిడి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు బాలాజీ శర్మ, నరసింహమూర్తి నేతృత్వంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనఘా దత్త రక్ష మంత్రహోమాన్ని నిర్వహించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలు అనుసరించాలి

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రోడ్డు ప్రమాదాల కేసుల్లో బాధితులకు పరిహారం అందజేతలో సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మితో కలిసి ఆమె జిల్లా స్థాయి పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించారు.

మట్టి తవ్వకాలపై ఆందోళన

బిక్కవోలు: బిక్కవోలు లింగాల చెరువులో మట్టి తవ్వకాలపై మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. లింగాల చెరువు వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ మట్టి తవ్వుతున్నారని, కాకినాడ జిల్లాలో ప్రైవేటు భూముల లేఔట్ల మెరక కోసం ఇక్కడ తవ్వి, తరలిస్తున్నారని ఆరోపించారు. పర్యావరణానికి నష్టం కలిగిస్తుందన్నారు.

వరాహాల స్వైరవిహారం

ధవళేశ్వరంలో పందుల స్వైరవిహారంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు రహదారులపైకి చేరడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని, దీనికి తోడు పందుల సంచారం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. జాలరిపేటలో పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అంటున్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, మురుగు రహదారులపైకి చేరకుండా కాలువల్లో పూడిక తొలగించాలన్నారు. ముంపు ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని కోరారు. దీనిపై పంచాయతీ అధికారులను వివరణ కోరగా సమస్యను పరిష్కరించేందుకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కడియం

అమ్మ పేరుతో మొక్క

గైట్ ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, మై భారత్ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, తూర్పుగోదావరి జిల్లా సంయుక్తంగా తల్లి పేరుతో మొక్కలు నాటండి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్.రామచంద్రన్ మాట్లాడుతూ అమ్మ పేరుతో మొక్క నాటి, దాన్ని సంరక్షించాలని సూచించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతగా సి.గోపి వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షేక్‌మీరా, అధ్యాపకులు కె.మనోహర్, మై భారత్ ప్రతినిధులు సత్తిబాబు, సింధు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రాజానగరం

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

ఇంటి ముంగిట మురుగు

హుకుంపేటలోని కాపుల వీధిలో రోడ్డుపై మురుగు చేరడంతో రాకపోకలు కష్టంగా మారాయని పాదచారులు, ద్విచక్రవాహనదారులు వాపోతున్నారు. 15 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు కాలువ కంటే దిగువన ఉండటంతో మురుగు రోడ్డుపైకి చేరుతోంది. చిన్నపాటి వర్షానికే సమస్య తీవ్రంగా ఉంటోందని, దుర్వాసన భరించలేక పోతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పక్క వీధిలో నుంచి వెళ్తున్నారు. ఏళ్ల తరబడి సమస్య నెలకొందని, అధికారులు చర్యలు తీసుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కార్యదర్శి కాశీని సంప్రదించగా సమస్యను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసి, రోడ్డు వేయమని ఆదేశించారని తెలిపారు. త్వరలో కొత్త రోడ్డు వేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, బొమ్మూరు

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి కర్రి శేషయ్యమ్మ గారు
W/o కీ॥శే॥ కర్రి రామకృష్ణారెడ్డి గారు, Retd. E.E. Irrigation Dept.
అనపర్తి

జననం 08-08-1924 — మరణం 09-07-2025

మాకు మమతానురాగాలను, అనురాగ ఆప్యాయతలను పంచి, మంచితనానికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మహోన్నతవ్యక్తి, మా అందరికీ ఆదర్శమూర్తి శ్రీమతి కర్రి శేషయ్యమ్మ గారి మరణం మా కుటుంబానికి తీరనిలోటు. దైవసన్నిధికి చేరిన మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, బాధాతప్త హృదయాలతో అంజలి ఘటిస్తూ...

కుమారులు:		కోడళ్లు:
కర్రి మురళీకృష్ణ ప్రసాద్	-	అనూరాధ
కర్రి విజయ సుధాకర్	-	హైమావతి
కీ॥శే॥ కర్రి వేణుగోపాల్	-	పుష్పావతి
అల్లుడు:		కుమార్తె:
తేతల ఉపేంద్రరెడ్డి	-	పద్మావతి
మనుమలు:		
ఆదవాని ఆనంద స్వరూప్	-	మణిశ్వేత
పులగం రామకృష్ణారెడ్డి	-	శిరీష
పావులూరి నాగవెంకట మునీంద్ర	-	హిమబిందు
కర్రి రామకృష్ణారెడ్డి	-	సౌజన్య
నల్లమిల్లి ఆనంద్‌రెడ్డి	-	శిల్పప్రియాంక
లక్కిరెడ్డి శివకుమార్‌రెడ్డి	-	రమ్యక్రిష్ణ

మునిమనుమలు: పవన్ చిన్నారెడ్డి, ప్రణవి, ఉపేంద్రరెడ్డి, వైష్ణవి ఉపాసన, చైత్ర, గౌతమ్, జాహ్నవి, జహాన్, శ్రీయాన్ష్, సాహితీ మరియు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.19-07-2025 అనపర్తి గ్రామంలో మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

నేడు మధ్యాహ్నం వరకే అమ్మవారి దర్శనం

నిడదవోలు: తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ వారి దర్శనానికి శనివారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకే భక్తులను అనుమతిస్తామని ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి శాకంబరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారన్నారు.

నేటి నుంచి దారవరం రైల్వేగేటు మూసివేత

నిడదవోలు, న్యూస్‌టుడే: చాగల్లు మండలం దారవరం-బ్రాహ్మణగూడెం గ్రామాలను కలిపే దారవరం గేటును శనివారం ఉదయం 7 గంటల నుంచి 26వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. అత్యవసర ట్రాక్ మరమ్మతు పనుల నిమిత్తం గేటు మూసివేస్తున్నామని, వాహనదారులు గమనించాలని వారు కోరారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు అవగాహన

తాళ్లపూడి, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయంలో భారతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు, సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా మహిళా పారిశ్రామికవేత్తలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాపార అభివృద్ధికి సంబంధించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈపీ ఏడీ శ్రీనివాసు, డీఆర్‌డీఏ డీపీఎం జనార్దనరావు, ఏపీఎం మంగాయమ్మ, బ్యాంకు మేనేజర్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

నిడదవోలు: మండలంలోని తిమ్మరాజుపాలెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు బండి అరుణకుమారి, కార్యదర్శి ఎన్.రామచంద్రరావు, కోశాధికారి సుంకవల్లి శ్రీధర్, బండి వెంకటేశ్వరరావు, సుంకవల్లి ఉషారాణి, ఎన్.భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మను దర్శించుకున్న రుడా ఛైర్మన్

నిడదవోలు : మండలంలోని తిమ్మరాజుపాలెంలో వేంచేసి ఉన్న కోటసత్తెమ్మ వారిని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, ఆలయ ఏసీ వి.హరిసూర్యప్రకాష్, వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్ పాల్గొన్నారు.

జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి

నిడదవోలు: తమకు నాలుగు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులకు గురవుతున్నామని మెప్మా సిబ్బంది శుక్రవారం నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వివరించడంతో ఆయన స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దారు కార్యాలయాన్ని నిడదవోలులోనే ఉంచాలని ఆర్డీవో రాణి సుస్మితకు సూచించారు. మొక్కలు నాటారు

‘ఉపాధ్యాయులకు బోధనేతర పనులు వద్దు’

నల్లజర్ల: బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని లేని పక్షంలో వాటిని బహిష్కరిస్తామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ పేర్కొన్నారు. నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ నెలలో జరిగిన యోగా దినోత్సవం, మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం కారణంగా సుమారు 10 రోజులు బోధనా సమయం వృథా అయ్యిందని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శి మనోహర్‌కుమార్, భవానీ, ఆలీ అహ్మద్, కిశోర్, నాగేశ్వరరావు తదితరులు పేర్కొన్నారు.

నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

కొవ్వూరు పట్టణం: క్రమశిక్షణతో విద్యాబోధనతోపాటు నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రామ్మోహన్ అన్నారు. ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధించిన కొవ్వూరు ఏబీఎన్ పీఆర్ఆర్ కళాశాల విద్యార్థులు 33 మందిని శుక్రవారం అభినందించారు. ప్రాంగణ ఎంపికల అధికారి కె.సూరిబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కోరుపల్లిలో అసంక్రమిత వ్యాధుల సర్వే

నిడదవోలు: మండలం కోరుపల్లిలో శుక్రవారం అసంక్రమిత వ్యాధుల సర్వే నిర్వహించారు. గతంలో పీహెచ్‌సీ స్థాయిలో చేసిన ఎన్‌సీడీ 3.0 సర్వే నాణ్యత అంచనా వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా కొన్ని అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, కౌన్సెలింగ్ చేశారు. జిల్లాలో ఎంపిక చేసిన ఆయిదు గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించనున్నట్లు రాజమహేంద్రవరం వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాస నాయక్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీవీ దుర్గాప్రసాద్, డాక్టర్ కేవీ పవిత్రాదేవి, డాక్టర్ వి.సూర్యారావు, డాక్టర్ ఆర్.సురేంద్రబాబు, డాక్టర్ దీప్తి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వై.సుజాత తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

న్యూస్‌టుడే బృందం: బాల్య వివాహాలతో పలు అనర్థాలు సంభవిస్తాయని బాల్య వివాహాల నిర్మూలన కమిటీ డైరెక్టర్ అక్కిన రేణుకాజయవాణి అన్నారు. ఉండ్రాజవరం మండలంలోని తాడిపర్రు, వెలగదుర్రు, ఉండ్రాజవరం, వడ్లూరు, కాల్దరి తదితర గ్రామాల్లో కిశోరి బాలికలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు శుక్రవారం నిర్వహించారు. నిడదవోలు మండలం కోరుమామిడి సచివాలయం, నల్లజర్ల మండలం సింగరాజుపాలెం, కొవ్వూరు మండలం వేములూరు పరిధి దొరయ్యచెరువు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నళిని, హారతి, ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

సీఐ నాగేశ్వర నాయక్ ● ‘ఈనాడు’ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

దేవరపల్లి, న్యూస్‌టుడే: కంప్యూటర్, అంతర్జాలం ఉపయోగించి చేసే మోసాలను సైబర్ నేరాలు అంటారని, వీటి విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ బి.నాగేశ్వర్ నాయక్ సూచించారు. స్థానిక బీహెచ్ఎస్ఆర్-వీఎల్ఎమ్ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, కెరియర్, సెల్‌ఫోన్ వల్ల కలిగే నష్టాలు గురించి ‘ఈనాడు’ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ పూర్వం సైకిళ్లు, గిన్నెలు, దుస్తుల దొంగతనాలు జరిగేవని, ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతర్జాలం, బ్యాంకింగ్‌ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఏ షాపింగ్‌కి వెళ్లినా ఫోన్ నంబరు ఇవ్వకూడదని సూచించారు. మీరు ఇచ్చిన నంబర్లు సైబర్ నేరాలకు సంబంధించిన వాళ్లు కొనుగోలు చేసుకుని ఖాతాలో నగదు మాయం చేస్తారన్నారు. ● గ్రామాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వాళ్ల ఫోన్ నంబర్లతో ప్రైవేటు బ్యాంక్‌లో అకౌంట్ ప్రారంభించి ఆ ఖాతాలోకి నగదు మళ్లించి అసలు నేరస్థులు పరారవుతారన్నారు. లక్కీ డ్రా తగిలిందని ఓటీపీ చెప్పమని సంక్షిప్త సందేశాలు వచ్చిన, ప్రభుత్వ పథకాలు వస్తాయని ఓటీపీ అడిగిన సందర్భాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాల్లో డబ్బులు పోతే రావని, ఒకవేళ డబ్బులు పోతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. ఇన్‌స్టాగ్రామ్ ఇతర యాప్‌ల ద్వారా లింకులు తెరిచి క్లిక్ చేసి మోసపోవద్దన్నారు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వల్ల 17 నుంచి 25 సంవత్సరాల యువత చెడు మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు.

మాట్లాడుతున్న సీఐ బి.నాగేశ్వర్ నాయక్. వేదికపై ఎస్సై వి.సుబ్రహ్మణ్యం

హాజరైన విద్యార్థులు

రహదారి భద్రతపై..

మద్యం తాగి, చరవాణి మాట్లాడుతూ, శిరస్త్రాణం ధరించకుండా, లైసెన్సు లేకుండా, అతివేగంగా వాహనం నడపడం వల్ల జరిగే అనర్థాలను తెలియజేశారు. దేశ వ్యాప్తంగా 100 మందిలో 85 మంది యువకులే రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాతపడుతున్నారన్నారు. విద్యార్థి దశలో ఏ నిర్ణయం తీసుకున్న, తప్పుడు పనిచేసిన, చెడు వ్యసనాలకు లోనైనా తల్లిదండ్రులను గుర్తుచేసుకోవాలన్నారు. ఎస్సై వి.సుబ్రహ్మణ్యం, కళాశాల యాజమాన్యం ఆనంద్ కుమార్, బీడీఎస్.కుమార్, పి.రాము, ఎస్.వెంకటేష్, కె.మహిధర్, ప్రియాంక, తదితరులు, పాల్గొన్నారు.

చాలా విషయాలు తెలిసాయి..

‘ఈనాడు’ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చాలా విషయాలు తెలిసాయి. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉంటాం. ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలియజేస్తాము. తెలియని విషయాలపై పోలీసు అధికారులు ఎంతో అవగాహన కల్పించారు.

– జి.లక్ష్మి, బీకాం తృతీయ సంవత్సరం

తల్లిదండ్రులు, బంధువులకు తెలియజేస్తా..

సైబర్ నేరాలు వల్లే జరిగే అనర్థాలను తల్లిదండ్రులు, బంధువులకు తెలియజేస్తాం. చరవాణిలో వచ్చే లింక్‌లు తెరిస్తే జరిగే నష్టాన్ని వివరిస్తా. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ అడిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఒకవేళ బ్యాంక్ ఖాతాలో డబ్బులు పోతే 1930కి ఫిర్యాదు చెయ్యాలని అవగాహన కల్పిస్తా.

– ఆర్.శిరీష, బీకాం తృతీయ సంవత్సరం

నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి : మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పట్టణంలో రూ.1.47 కోట్ల అంచనా వ్యయంతో 9, 10వ వార్డుల పరిధిలో సీసీ రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ మరో రూ.40 లక్షలతో ఇంకొన్ని అభివృద్ధి పనులు చేస్తామని, మరో రూ.కోటితో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ నిడదవోలుకు రూ.కోటి మంజూరు చేశారని, అవి చాలవని రూ.3 కోట్లు కేటాయించాలని కోరానన్నారు. త్వరలో మరో రూ.2 కోట్లు నిధులు వస్తాయన్నారు. గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో పట్టణాభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. తమ ప్రభుత్వంలో వంద పడకల స్థాయి ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. పట్టణంలో క్రీడా స్టేడియం, వాకింగ్ ట్రాక్, ఆర్టీసీ డిపో అభివృద్ధి చేపడతామన్నారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ నిడదవోలు పట్టణ బృహత్తర ప్రణాళిక అమలుకు ప్రకటన ఇచ్చామని, ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రుడా వైస్‌ఛైర్మన్ చినరాముడు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి, వైస్‌ఛైర్మన్ ఎస్.కె.వజీరుద్దీన్, కౌన్సిలర్లు ఉసురుమర్తి జాన్‌బాబు, ఆరుగోల్లు వెంకటేశ్వర్లు, తెదేపా, జనసేన పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల శంకుస్థాపనలో మంత్రి దుర్గేష్, రుడా ఛైర్మన్ వెంకటరమణ చౌదరి

సమన్వయంతో సమస్యల పరిష్కారం

కొవ్వూరు పట్టణం: ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యం కానుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరులోని తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కాగా భూముల రీసర్వే, కుల ధ్రువీకరణ పత్రాల్లో తప్పులు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలకు అర్హత వంటి అంశాలపై 12 మంది అర్జీలను ఇచ్చారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, పెనుమాక జయరాజు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమే ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అచ్చన్నపాలెం, ఆవపాడు, సింగరాజుపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీరాసాహెబ్, మండలశాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, అచ్యుత వెంకటేశ్వరరావు, జోగినీడి వెంకట్రావు, అచ్యుత మధుసూదనరావు, తూముల శ్రీను, చామన వెంకటసుబ్బారావు, దొండపాటి శరత్, ఎర్ర పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

ఆవపాడులో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

మహారాజశ్రీ కొవ్వూరు
9వ అదనపు జిల్లా కోర్టులో, కొవ్వూరు
ఇ.పి.నెం.22/2021
ఇన్
ఎ.సి.నెం.903/2020

బిట్వీన్
మెస్సర్స్: శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం బ్రాంచ్ డి.హెచ్.ఆర్

మరియు

1. అలూరి శాంతకుమార్ S/o.చిన వెంకటేశ్వరరావు డోర్‌నెం. 6-43, అరుంధతి పేట,చిన్నాయిగూడెం, దేవరపల్లి మండలం,
2. అలూరి సవీన్ కుమార్ S/o.చిన వెంకటేశ్వరరావు డోర్‌నెం. 6-43, అరుంధతి పేట,చిన్నాయిగూడెం, దేవరపల్లి మండలం,

మరియు – జె.డిఆర్స్

ఈ నెంబరు E.P. బాకీ వసూలు కు గాను 1వ జె.డి.ఆర్. కు గల E.P షెడ్యూలు ఆస్తిన్ని పై కోర్టు వారి ఎదుట ది. 04.08.2025 ఉదయం 10.30 ని॥లకు లాగాయిదు వేలం జరుగును. వేలం పరతులు కోర్టు నజారత్ నందు గాని డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది ఆఫీసు నందు గాని తెలుసుకోవలెను.

షెడ్యూలు

East Godavari District, Erst while W.G.Dist Anathpalli SRO, Chinnayagudem Panchayat in the village of Chinnayagudem, House bearing No.6-43 in R.S No.178 an extent of 145.S.Q yards Site and house Therein"**Bounded by : East** :Panchayat Road **South** : Panchayat Road **West**:House of chaparla Kadiliyya **North**:House of Maddipati Durga rao
Within the above boundaries in an extent of 145 sq. yards of site and house therin bonded by 6-43 in R.S No. 178.

DHR Value : Rs.1,50,000/-
Amin value : Rs.10,00,000/-
JDR Value : Nill

MEDURI VSK SRINIVAS
ABDUL REHMAN
Advocate's
Kovvur-9705197335, 9030756114
Kovvur
17.07.2025

హామీలను నెరవేరిస్తే సమ్మె విరమణ

పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల నిరసన ప్రదర్శన

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో కొవ్వూరు పురపాలక కార్మికులు మూడో రోజు శుక్రవారం నిరవధిక దీక్ష కొనసాగించారు. శిబిరం నుంచి రైల్వేస్టేషను వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కమిషనర్ జి.సందీప్ శిబిరాన్ని సందర్శించి సమ్మెను విరమించాలని, ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెబుతూ నాయకులు నోటీసులు అందించారు. జేఏసీ నాయకుడు రాజాన అప్పారావు, సుందరబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా తమకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, హామీలను నెరవేర్చి సమ్మెను విరమింపజేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యూనియన్ అధ్యక్షుడు భూపతి రవీంద్ర, పూజారి వాసు, పి.వాసు, కల్యాణ రాజేష్, వడ్డాది శ్యామ్, శివశంకర జ్యోతి, అల్లం వెంకటలక్ష్మి, మీసాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE: W.G.Dt., AT KOVVUR.
GWOP No. 35/2025

Between:
1. కుమారి కొఠారు ధ్రుతిశ్రీ
2. కొఠారు జతిన్, (మైనర్లు అయినందున తండ్రి: కొఠారు ధ్రువకాంత్ S/o, పట్టి రాజు) ...పిటీషనర్లు

మరియు

NIL .. రెస్పాండెంట్లు.

పై నెంబరు గార్డియన్ O.P. పిటీషనర్లు అయిన కొఠారు ధ్రుతిశ్రీ, కొఠారు జతిన్‌లకు వారి తండ్రి కొఠారు ధ్రువకాంత్ గారికి వారసత్వ రీత్యా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిలో వాటాలు సంక్రమించినవి. ఈ పిటీషనర్లు మైనర్లు అయినందున ఆస్తిలోని వారి వాటాలు కూడా కుటుంబ అవసరం నిమిత్తము, మైనర్లు యొక్క విద్యాభివృద్ధి, చిల్లర బాకీలు తీర్చుకొనే నిమిత్తము వారి వాటాలు కూడా విక్రయించి క్రియ దస్తావేజు వ్రాయుటకు వారి తండ్రిగారైన కొఠారు ధ్రువకాంత్ గారిని గార్డియన్‌గా అనుమతించమని ఈ పిటీషను దాఖలు చేసియున్నారు.

కావున పైన తెలిపిన మైనర్లు వాటాను విక్రయించుటలో ఎవరికైనా అభ్యంతరం ఉన్న ఎడల ది.25-7-2025వ ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా హాజరు అయి వారి ఆక్షేపణలు తెలియచేసుకొనవచ్చును. లేనియెడల శ్రీ కోర్టు వారు తదుపరి ఉత్తర్వులను జారీ చేసెదరని ఇందు మూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది.

షెడ్యూల్

తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, కొవ్వూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయములో చేరిన దుద్దుకూరు గ్రామం తాలూకా R.S.No.323, జిరాయతీ మెరక Ac. 2.00 cent (కొలతలు ప్రకారం Ac.2.006 cent భూమికి హద్దులు: తూర్పు: జాయింటు దారి. దక్షిణం: మద్దిపాటి సుబ్రహ్మణ్యం గారి భూమి. పడమర: కొండెపాటి వారి భూమి. ఉత్తరం: జాయింటు దారి.

వాయిదా తేది: 25-7-2025
పరస ఉదయ భానుజీ, M.Com., LL.B.,
పరస మల్లిఖార్జునరావు, B.Com., LL.B.,
అడ్వకేట్స్, కొవ్వూరు, Cell No: 94405 36819

సౌభాగ్య దుర్గాంబిక దేవికి సారె

దేవరపల్లిలో లలిత పారాయణం చేస్తున్న మహిళలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి మూడు బొమ్మల సెంటర్‌లో కొలువైన శ్రీ సౌభాగ్య దుర్గాంబిక అమ్మవారికి మహిళా భక్తులు ఆషాడం సారె, చీర, గాజులు, పిండి వంటలు సమర్పించారు. శుక్రవారం అమ్మవారిని పలు రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. లలిత పారాయణం చేశారు. అమ్మవారికి పలు రకాల పిండి వంటలు, పండ్లు, మిఠాయిలతో నైవేద్యం సమర్పించారు.

శాకంబరిగా..

ఉండ్రాజవరం: ఆషాఢ మాసం పురస్కరించుకుని ఉండ్రాజవరంలో కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా శుక్రవారం అలంకరించి కుంకుమ పూజలు, అభిషేకాలు, లలిత సహస్ర నామ పారాయణం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

నిడదవోలులో భారీ వర్షం

నిడదవోలు: నిడదవోలు పట్టణంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గణపతి కూడలి నుంచి యర్నగూడెం వెళ్లే రహదారి, సంతమార్కెట్ తదితర ప్రాంతాల్లో రోడ్లు వర్షపు నీరు నిలిచిపోయి కాలువలను తలపించాయి. వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రహదారిపై నిలిచిన వర్షపు నీరు

21న తపాలా ఆన్‌లైన్ సేవలకు అంతరాయం

నల్లజర్ల: అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ (ఏపీటీ) అమలులో భాగంగా ఐటీ 2.0 అప్లికేషన్ ఆధునికీకరణ పనులు జరగుతున్నందున ఈ నెల 21న తపాలా ఆన్‌లైన్ సేవలకు అంతరాయం ఏర్పడుతుందని తాడేపల్లిగూడెం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె.కృష్ణ తెలిపారు.

తెదేపా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

నిడదవోలు: కష్టపడిన కార్యకర్తలకు తెదేపాలో గుర్తింపు లేదంటూ సమిశ్రగూడేనికి చెందిన బుగ్గే శివరామకృష్ణశాస్త్రి తన రాజమహేంద్రవరం పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి పదవికి, తెదేపా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. గుర్తింపు లేనిచోట ఉండాలనుకోవడం సమంజసం కాదని అందుకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ఉండ్రాజవరం: బౌద్ధధమ్మ పీఠం ఆధ్వర్యంలో మోర్త శ్మశానవాటిక తదితర ప్రాంతాల్లో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఠాధిపతి అనాలయొ, కూటమి నాయకులు కొప్పినీడి సత్యనారాయణ, అనపర్తి జలమయ్య, కంటిపూడి నరేంద్ర, యువకులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ జేఏసీ జాతీయ కన్వీనరుగా బొంతా

కొవ్వూరు పట్టణం: ఆలిండియా క్రిస్టియన్ జేఏసీ జాతీయ కన్వీనరుగా తనను నియమించినట్లు పట్టణానికి చెందిన బొంతా శ్యామ్‌రవిప్రకాష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు క్రిస్టియన్‌సేవా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల రాజు నియామక పత్రం అందించారన్నారు. మత స్వేచ్ఛ హక్కులను కాపాడేందుకు కృషి చేస్తానన్నారు.

పరిసరాలు శుభ్రం చేశారు

పెరవలి, దేవరపల్లి: పరిసరాల శుభ్రతలో భాగంగా పెరవలి మండలం ఖండవల్లి, కానూరులోని ఎస్సీ బాలుర, కానూరులోని బీసీ బాలికలు, దేవరపల్లి మండలంలోని బాలుర, బాలికల వసతి గృహాల్లో శుక్రవారం పిచ్చిమొక్కలు తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పరిసరాల పరిశుభ్రతను పాటించారు.

ఎంపీ, ఎమ్మెల్యేల పరామర్శ

తాళ్లపూడి: మలకపల్లికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు మద్దిపాటి ప్రకాశం, ఉపసర్పంచి మద్దిపాటి రామారావు తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, పశ్చిమ గోదావరి జడ్పీ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ తదితరులు శుక్రవారం పరామర్శించారు.

సీహెచ్‌సీ పరిశీలన

నిడదవోలు: నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆసుపత్రి సేవల జిల్లా సమన్వయకర్త డాక్టర్ పద్మ శుక్రవారం పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్లు, ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. ఆమె వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫయాజ్, వైద్యులు రవికాంత్ ఆస్మత్ తదితరులు ఉన్నారు.

గుంతలు తవ్వి వదిలేశారు..!

పెద్దేవం: ఎంపీ, ఎమ్మెల్యేకు సమస్యను వివరిస్తున్న యువకులు

తాళ్లపూడి: మండలంలోని పెద్దేవం ర.భ.శాఖ రహదారి పక్కన మురుగు కాలువల నిర్మాణానికి గుంతలు తవ్వి వదిలేశారని పలువురు యువకులు శుక్రవారం గ్రామానికి విచ్చేసిన ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చి, వినతి పత్రం అందజేశారు. సుమారు 40 రోజుల కిందట 200 మీటర్ల లోతున రహదారి పక్కన గుంతలు తవ్వడంతో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వీటిని తవ్వారన్నారు. వీటి వల్ల వ్యాపారులకు కూడా నష్టం వాటిల్లుతోందన్నారు. నిధులు మంజూరైన తర్వాతే పనులు చేపట్టాలని, అందుకు భిన్నంగా ఇలా ముందుగానే గుంతలు ఎందుకు తవ్వారో విచారణ చేయిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

గుంతలమయం.. ప్రమాదాల భయం

నిడదవోలు నుంచి రావిమెట్ల, కంసాలిపాలెం, తాడేపల్లిగూడెం మండలం మాధవరం వెళ్లే రహదారి గుంతలమయం కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక్కడ రెండేళ్ల కిందట చిన్న గుంతలు పడినప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తర్వాత కాలంలో గుంతలు పెద్దవి కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలులో ఆర్వోబీ నిర్మాణ పనులు జరుగుతుండడంతో రెల్వేగేటు మీదుగా తాడేపల్లిగూడేనికి భారీ వాహనాల రాకపోకలు నిలువరించారు. ప్రస్తుతం చాలామంది ప్రయాణికులు ఈ రహదారిలోనే నిడదవోలు-తాడేపల్లిగూడెం మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

పొగ.. రాకపోకలకు సెగ

నిడదవోలు మండలం డి.ముప్పవరం నుంచి గోపవరం వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారి పక్కన పలు చోట్ల గ్రామాల్లో సేకరించిన చెత్త కుప్పలుగా వేసి నిప్పుపెడుతున్నారు. దీనివల్ల ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో స్థానికులతోపాటు రాజమహేంద్రవరం నుంచి తణుకు, పాలకొల్లు, నరసాపురం, భీమవరం తదితర ప్రాంతాలకు నిత్యం వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. చెత్త నుంచి దుర్వాసనతోపాటు, నిప్పు పెట్టినప్పుడు వెలువడుతున్న పొగ కారణంగా వారంతా ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల పక్కన చెత్తకు నిప్పు పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

వ్యర్థాలు తొలగక.. సాగునీరందక

పెరవలి మండలం ఉసులుమర్రులో పంట కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దుర్వాసన వెల్లువెత్తుతోంది. పంట పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని ద్వారా వెయ్యి ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందని, వ్యర్థాలు తొలగించి కాలువను బాగుజేయించాలని వారు కోరుతున్నారు. దీనిపై ఇంజినీరింగు అధికారి పెద్దిరాజును వివరణ కోరగా కాలువను బాగుజేయించేందుకు చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, పెరవలి

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి బండి వెంకటలక్ష్మి గారు, మాజీ ఎంపీటీసీ
మరణం : 06-07-2025, చంద్రవరం
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరిస్తూ, మా కుటుంబ ఉన్నతికి దీపమై మా జీవితాలలో వెలుగులు నింపిన మా జీవనజ్యోతి శ్రీమతి బండి వెంకటలక్ష్మి గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త : బండి సత్యనారాయణ
కుమారులు : బండి కాశీ పూర్ణయ్య - కోడళ్లు : నాగచందన
బండి చిన్న పూర్ణయ్య - శ్రీదేవి
బండి పూర్ణ సుబ్బారావు - ప్రశాంతి
అన్నయ్యలు : నందిన నాగేశ్వరరావు వదినలు : సీతామహాలక్ష్మి
నందిన సూర్యారావు - వెంకటలక్ష్మి
మనుమలు, మనుమరాండ్రు & బంధుమిత్రులు
పెద్దకార్యం : ది. 19-07-2025 శనివారం, చాగల్లు మండలం, చంద్రవరం గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. ఫోన్ : 8860751544

ఈనాడు ఏలూరు

శనివారం జులై 19, 2025

బందీఖానాలో బాల్యం!

యథేచ్ఛగా మానవ అక్రమ రవాణా | **అడ్డుకట్టకు ప్రత్యేక డ్రైవ్**

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిరోధం.. బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కఠిన చట్టాలు అమలవుతున్నా.. మానవ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో పేదరికంలో మగ్గుతున్న కుటుంబాలను లక్ష్యంగా పెట్టుకొని.. వారి పిల్లలకు ఉపాధి చూపుతామంటూ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రైళ్లను అక్రమ రవాణాకు వేదికగా మార్చుకుంటున్నారు. దీన్ని అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి 30 వరకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

2 నెలల క్రితం.. ఛత్తీస్‌గఢ్ నుంచి పనుల నిమిత్తం ఓ గుత్తేదారు 14-17 ఏళ్ల వయసున్న బాలలను రైల్లో చెన్నై తీసుకెళ్తుండగా.. తాడేపల్లిగూడెం సమీపాన రైల్వే పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆ బాలలను సీడబ్ల్యూసీకి అప్పగించారు.

20 రోజుల కిందట.. ఒడిశాకు చెందిన అయిదుగురు బాలలను పని నిమిత్తం రైల్లో ముంబయి తరలిస్తుండగా.. రాజమహేంద్రవరం- ఏలూరు మధ్య రైల్వే పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేసి పట్టుకున్నారు. బాలలను అధికారులకు అప్పగించారు.

ఏటా 500 మంది.. ఉమ్మడి జిల్లా మీదుగా ఏటా సుమారు 500 మంది బాలలను అక్రమంగా తరలిస్తున్నారని అంచనా. దీనికి అడ్డుకట్ట వేసేందుకు రైల్వే, జీఆర్పీ పోలీసులు సమష్టిగా తనిఖీలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా మీదుగా రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వైపు వెళ్లే రైళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్రమం రవాణా చేస్తున్న బాలలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగిస్తున్నారు. వారికి ఏలూరు శివారు శనివారపుపేట బాలుర వసతి గృహంలో ఆశ్రయం కల్పిస్తున్నారు.

అప్పగింత.. ఆపై నిఘా.. బాలల తల్లిదండ్రులకు సీడబ్ల్యూసీ అధికారులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. పిల్లలను తీసుకెళ్లి చదివించాలని సూచిస్తున్నారు. ఆపై వారు చదివిస్తున్నారా.. మళ్లీ పనికి పంపుతున్నారా అన్న విషయాన్ని పర్యవేక్షిస్తున్నారు. 'పనుల నిమిత్తం బాలలను తరలించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. బాలలను గుర్తించి వారికి ఆశ్రయం కల్పిస్తున్నాం' అని ఉమ్మడి జిల్లా సీడబ్ల్యూసీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ పుచ్చల వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు పాఠశాలల సముదాయ సమావేశాలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో బోధన సామర్థ్యాలు పెంపొందించడానికి జిల్లా వ్యాప్తంగా 111 పాఠశాలల్లో శనివారం సముదాయ సమావేశాలు నిర్వహించనున్నారు. గతంలో 160 సముదాయాలుండగా.. ఒక్కో సముదాయం పరిధిలో పది చొప్పున బడులుండేవి. కూటమి ప్రభుత్వం నవీకరించిన ప్రకారం పంచాయతీల్లోని విద్యార్థుల సంఖ్య, జనాభా ప్రకారం వీటిని కుదించారు. 2025-26 విద్యా సంవత్సరంలో నెలకోసారి క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు సమావేశాలు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతాయని సమగ్ర శిక్షా ఏఎంవో రామారావు తెలిపారు.

భూసేకరణ వేగవంతం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం, ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో శుక్రవారం జేసీ ధాత్రిరెడ్డితో కలిసి సమీక్షించారు. జాతీయ రహదారులను త్వరితంగా నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. కైకలూరు బైపాస్ ఎనిమిది కి.మీ.కు నాలుగు కి.మీ. పూర్తయిందన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి రైతులకు నష్టపరిహారం సత్వరం అందజేయాలన్నారు. నెలాఖరుకు ఎంఎస్‌ఎంఈ పార్కులకు అవసరమైన భూమి సేకరించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు తదితరాలపై కలెక్టర్ సమీక్షించారు.

కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశంలో నీడ కోసం ఏర్పాటు చేసిన పందిరి

భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: 'మీ పాట్లు మీవే' శీర్షికన ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆలయ అధికారులు స్పందించారు. భక్తులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించారు. స్వామికి కొబ్బరి కాయలు కొట్టే ప్రదేశంలో భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా, కాళ్లు కాలకుండా ఉండేందుకు నీడ కోసం పందిరి ఏర్పాటు చేశారు. అనివేటి మండపం ప్రారంభంలో తాగు నీటి కుళాయి వద్ద వెదురు చాపలతో పందిరి వేసి నీడ కల్పించారు. శ్రీవారి ఆలయంలో భక్తులకు కాళ్లు కాలకుండా పలు చోట్ల ఏర్పాటు చేసిన కొబ్బరి నార చాపలను ఎప్పటికప్పుడు నీటితో తడుపుతున్నారు.

రొయ్యకు మందుల గండం

- జోరుగా నిషేధిత రసాయనాల అమ్మకాలు
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

కైకలూరు సంత మార్కెట్ వద్ద ఉన్న ఓ ఆక్వా దుకాణంలో ఈ ఏడాది మే 26న నాసిరకం మందుల అంటగట్టడంతో కొర మీను చేప పిల్లలు చనిపోయాయని ఓ రైతు ఆందోళన చేశారు. ఇదే దుకాణంలో అప్పటి ఏడీఏ గంగాధర్ తనిఖీలు నిర్వహించి 32 కేసుల ప్రమాదకరమైన అల్యూమినియం ఫాస్ఫేట్‌ను కనుగొని కేసులు నమోదు చేశారు. ఇక్కడే ఉన్న రెండు దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు ఈ నెల 15న దాడులు నిర్వహించి రూ.8.5 లక్షల నిషేధిత రసాయనిక మందుల అమ్మకాలు నిలుపుదల చేయాలని సీజ్ చేశారు.

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: ఆక్వా దుకాణదారులు రైతులకు కాలం చెల్లిన నాసి రకం మందులను రైతులకు అంటగడుతున్నారు. వ్యవసాయ, మత్స్యశాఖ, ఎంపెడా నిషేధించిన హానికర రసాయనాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక దుకాణాల్లో ఈ తంతు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది. సాధారణ తనిఖీలు ఉసే లేని తరుణంలో విజిలెన్స్ తనిఖీలలో నిషేధిత మందులు బయట పడుతుండడం విశేషం.

ఆక్వా మందుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ప్రోబయోటిక్స్, పురుగు మందులు ఒకే చోట

సాధారణంగా ప్రోబయోటిక్స్ అనేవి బతికి ఉండే జీవులు. దీన్ని చెరువుల్లో వినియోగించినప్పుడు కోట్లాది మంచి బాక్టీరియా వృద్ధి చెంది హానికారకాలపై దాడి చేసి రైతులకు లాభాన్ని చేకూర్చుతాయి. కానీ ఆక్వా దుకాణదారులు రొయ్యల మందులతోపాటు వ్యవసాయంలో వాడే పురుగు మందులు అమ్ముకోవడానికి లైసెన్సులు పొందుతున్నారు. ప్రోబయోటిక్స్, పురుగు మందులు ఒకేచోట ఉంచినప్పుడు ప్రోబయోటిక్స్ జీవులు మరణిస్తాయి.

యాంటీ బయోటిక్స్‌తో తీవ్రనష్టం

మందు లేని వ్యాధుల నుంచి రొయ్యలను కాపాడుకోవడానికి పౌల్ట్రీ, పశువులకు వాడే యాంటీబయోటిక్స్‌తో పాటు నిషేధిత జాబితాలలో ఉన్న యాంటీ బయోటిక్స్‌ను యథేచ్ఛగా అంటగడుతున్నారు. మన ప్రాంత రొయ్యల సాగులో పెద్దఎత్తున యాంటీబయోటిక్స్ వాడుతున్నట్లు ఎంపెడా అధికారులు వాపోతున్నారు. దీంతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది.

దాడులు చేస్తున్నాం.. నిషేధిత రసాయనాలు, యాంటీబయోటిక్స్ విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు దుకాణాలపై దాడులు చేసి అపరాధ రుసుములు విధిస్తున్నాం. పద్ధతి మార్చుకోకపోతే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తాం.

- రాజ్‌కుమార్, మత్స్యశాఖ ఏడీ కైకలూరు

ఆవరించిన కష్టాలు!

- పొలాలకందని సాగునీరు

కొత్తూరులో ఎండుతున్న నారుమడి

పెదపాడు, పెదవేగి, న్యూస్‌టుడే: మేలో వర్షాలు కురిశాయి. జులైలో ఎండలు మండుతున్నాయి. మూడో వారం ముగుస్తున్నా.. చినుకు జాడలేదు. మేఘం వర్షిస్తుందన్న ఆశతో ముందస్తుగా పోసిన నారుమళ్లు ఎండిపోతున్నాయి. దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. పెదపాడు, దెందులూరు, ఏలూరు గ్రామీణ మండలాలకు ఏలూరు- కృష్ణా కాలువ ప్రధాన సాగునీటి వనరు. ప్రస్తుతం కాలువ ప్రవహించక.. పొలాలకు సాగునీరు అందడం లేదు.

పచ్చిక బయళ్లుగా.. ఫలితంగా వరి సాగుతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు.. పచ్చిక బయళ్లుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే ఖరీఫ్‌నకు పొలాలు దున్ని.. దుక్కులు సిద్ధం చేసిన రైతులు ఏమి చేయాలో తోచక ఆందోళన చెందుతున్నారు. అదను దాటాక నాట్లు వేస్తే.. తుపానుల సమయంలో పంట నష్టపోయే ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఏలూరు- కృష్ణా కాలువకు సాగునీరు విడుదల చేసి, శివారు గ్రామాలకు నీరందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు. ఏలూరు- కృష్ణా కాలువకు 1500 క్యూసెక్కుల కృష్ణా జలాలు విడుదల చేస్తున్నా.. శివారు ఆయకట్టుకు నీరందడం లేదని జలవనరుల శాఖ పెరికీడు సెక్షన్ ఏఈ సూర్యతేజ తెలిపారు.

గోదావరిలో 15.01 మీటర్లకు నీటిమట్టం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం వద్ద గోదావరిలో నీటి మట్టం 15.01 మీటర్లకు చేరింది. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటి మట్టం శుక్రవారం సాయంత్రానికి 27.10 మీటర్లకు తగ్గింది. 48 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కులు తిరిగి గోదావరిలోకి వెళుతుంది. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా యథావిధిగా కుడికాలువలోకి 7,700 క్యూసెక్కుల విడుదల కొనసాగుతోంది.

చిన్నబోతున్న ఖాతాలు

- అపరిష్కృత ఈకేవైసీలతో అవస్థలు
- అవగాహన పెంపునకు శిబిరాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అవగాహన లేకపోవడం.. ఆర్థిక లావాదేవీలు కొనసాగించకపోవడం.. ఖాతాలున్న విషయం మరిచిపోవడం.. వెరసి ఖాతాదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంకు ఖాతాలకు ఈకేవైసీ చేయించుకోవడంతో.. గ్రామీణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు. సమస్య పరిష్కారానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, లీడ్ బ్యాంకుల సమన్వయంతో.. ఈ నెల 1 నుంచి గ్రామ స్థాయిలో ప్రత్యేకంగా జన సురక్ష సంతృప్త(సాచ్యురేషన్) శిబిరాలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు నెలాఖరు వరకు కొనసాగించనున్నారు. ఒక్కో గ్రామాన్ని ఒక్కో బ్యాంకు దత్తత తీసుకుని.. అక్కడి ప్రజలకు బ్యాంకు ఖాతా ఉండేలా చర్యలు తీసుకోనుంది. పేదలకు సున్నా నిల్వ జన్‌ధన్ ఖాతాలు ప్రారంభించనుంది.

● పెదపాడు మండలం కొత్తముప్పర్రుకు చెందిన సత్యనారాయణ ఉపాధి శ్రామికుడు. చేసిన పనికి వేతనాలు జమయ్యాయని తెలిసి సంబరపడ్డారు. రోజులు గడుస్తున్నా.. నగదు జమకాలేదు. బ్యాంకుకు వెళ్లి వాకబు చేయగా.. ఈకేవైసీ పెండింగ్‌లో ఉందని తెలిసింది.

పెదపాడు మండలం కొత్తముప్పర్రులో అవగాహన కల్పిస్తున్న లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి

● దెందులూరు మండలం పాలగూడేనికి చెందిన సునీత 2021లో సున్నా నిల్వతో జన్‌ధన్ బ్యాంకు ఖాతా తెరిచారు. నాలుగేళ్లలో ఒకటిరెండు లావాదేవీలు మాత్రమే చేసుకున్నారు. ఇటీవల సునీతకు 'తల్లికి వందనం' నిధులు మంజూరైనట్లు జాబితాలో పేరొచ్చింది. రోజులు గడుస్తున్నా ఖాతాలో నగదు జమ కాలేదు. బ్యాంకుకెళ్లి ఆరాతీయగా.. ఈకేవైసీ అపరిష్కృతంగా ఉందని తెలిసింది. ఇది సునీత సమస్య కాదు.. జిల్లాలో 2.50 లక్షల మంది తమ ఖాతాలకు ఈకేవైసీ చేయించక ఇబ్బంది పడుతున్నారు.

2 లక్షలకు పైనే.. జిల్లాలో ఈకేవైసీ పూర్తికాకుండా 2.50 లక్షల బ్యాంకు ఖాతాలున్నట్లు 2024 డిసెంబరులో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది. అప్పట్లో అప్రమత్తమైన అధికారులు.. కొన్ని ఖాతాలు మనుగడలోకి తీసుకొచ్చారు. ఇంకా 2 లక్షలకు పైగా ఖాతాలను నవీకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ చేపట్టడం ద్వారా పేదలకు వివిధ రకాల ప్రమాద బీమాలు వర్తింపనున్నాయి. ఉదాహరణకు పీఎం సురక్ష బీమా యోజనలో ఏడాదికి రూ.20 చెల్లిస్తే 18-70 ఏళ్ల వయసున్న వారు ప్రమాదవశాత్తూ మృతి చెందితే రూ.2 లక్షల బీమా ఇస్తారు. 'బ్యాంకులు, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సెప్టెంబరు నెలాఖరు వరకు శిబిరాలు కొనసాగిస్తాం. ఈకేవైసీ చేయించి, ఖాతాలు పునరుద్ధరిస్తాం' అని లీడ్ బ్యాంకు మేనేజర్ డి. నీలాద్రి తెలిపారు.

స్వచ్ఛత మెరిసి.. పల్లె మురిసి!

- జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ బృందం పర్యటన
- అక్టోబర్ 2న పురస్కారాల ప్రదానం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పల్లెల స్వచ్ఛతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. మరుగుదొడ్ల నిర్మాణం, ఇంటింటి చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్రాల నిర్వహణను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకున్నాయి. ఉత్తమ గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ పేరిట కేంద్ర బృందాలు ప్రత్యేక సర్వే చేస్తున్నాయి. బహిరంగ మల విసర్జన నియంత్రణకు 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం ప్రతి పల్లెలో స్వచ్ఛభారత్ మిషన్ అమలు చేసింది. ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా.. వాటిని విస్మరించింది. తాజాగా ఈ ప్రక్రియను కూటమి సర్కారు పునరుద్ధరించింది.

రావులపర్రులో చెత్త సేకరణ రిక్షాను ఫొటో తీస్తున్న సమన్వయకర్త

11 అంశాల పరిశీలన.. ప్రస్తుతం రోజుకో రెండు గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలను పరిశీలిస్తోంది. సంపద కేంద్రాల నిర్వహణ, బహిరంగ మలవిసర్జన, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని పరిశీలిస్తోంది. 16 మంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మాట్లాడుతోంది. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా? చెత్త సేకరణ రిక్షాలు, ఫాగింగ్ యంత్రాల నిర్వహణ తదితర 11 అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ.. ఎప్పటికప్పుడు ఫొటోలు తీస్తున్నారు.

జిల్లా సమాచారమిది..

మండలాలు	27
పంచాయతీలు	547
సంపద కేంద్రాలు	535
నిర్వహణలో ఉన్నవి	511
నిర్మించాల్సినవి	12
కేంద్ర బృందం పర్యటించే గ్రామాలు	36

లక్ష్యమిది.. ఘన వ్యర్థాల నిర్వహణ, బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల గుర్తింపే స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ ప్రధాన లక్ష్యం. అలాంటి పంచాయతీలకు ర్యాంకులు ప్రకటించి.. ఉత్తమంగా నిలిచిన వాటికి అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు అందజేస్తారు. 'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కింద ఏలూరు డివిజన్‌లో కైకలూరు, భుజబలపట్నం, కొప్పాక, విజయరాయి, ముదినేపల్లి, రావులపర్రు, చినరం గ్రామాలను కేంద్ర బృందం పర్యటించింది. వారు గుర్తించిన అంశాల ఆధారంగా ఉత్తమ పంచాయతీలకు పురస్కారాలు అందజేస్తారు' అని ఇన్‌ఛార్జి డీఎల్‌పీవో చంద్రశేఖర్ తెలిపారు.

దీవెనలివ్వమ్మా.. దీనబంధు!

ఆషాఢ బహుళ అష్టమి సందర్భంగా ఏలూరు సత్రంపాడులోని అంబికా దేవి ఆలయంలో శుక్రవారం విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అమ్మవారిని వివిధ ఫలాలు, ఆకుకూరలు, పూలతో శాకంబరిగా అలంకరించారు. పెద్దఎత్తున మహిళలు ఊరేగింపుగా సారె తీసుకొచ్చి, అమ్మవారికి సమర్పించారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

అవగాహన ఇలా.. ఆచరిస్తే భళా!

ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయ సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్కు బాలబాలికలను విశేషంగా ఆకట్టుకుంటోంది. రోడ్డు నిబంధనలు తెలియజేసే రంగురంగుల సూచికలు.. ఆకట్టుకునేందుకు రకరకాల వస్తువులు పిల్లలకు కొంగొత్త అనుభూతి పంచుతోంది. రోజూ వివిధ పాఠశాలల విద్యార్థులు ఉద్యానానికి వచ్చి.. రకరకాల ఆటలాడుతున్నారు. వారికి ట్రాఫిక్ పోలీసులు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు ఆచరించాలని వారు సూచిస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు, టూటౌన్**

రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ లక్ష్మణరావు

రింగుల పైనుంచి ఎలా దిగాలో చూపుతున్న పోలీసులు

రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు

చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో

ఈనాడు-ఏలూరు: తీవ్రంగా దెబ్బతిని మరమ్మతులకు కూడా వీల్లేనంతగా ఉన్న చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల రహదారులను ప్రత్యేక నిధులతో నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. గత వైకాపా ప్రభుత్వం కనీసం మరమ్మతులకు కూడా నిధులు విదల్చలేదు. దీంతో చాలా చోట్ల మోకాళ్లలోతు గుంతలు పడి రాకపోకలకు వీల్లేకుండా తయారయ్యాయి. జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాల్లోనే చాలా అధ్వానంగా ఉన్నాయని నియోజకవర్గ ప్రజాప్రతినిధులే కాదు బాధ్యులైన శాఖల అధికారులు తొలి దశలో వీటికి ప్రాధాన్యం ఇచ్చి నూతనంగా నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు.

ఇటీవల జిల్లా విజన్-2047పై కలెక్టరేట్‌లో జరిగిన సమావేశానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరు కాగా చింతలపూడి నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిని గురించి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రస్తావించారు. స్పందించిన మంత్రి మనోహర్ మాట్లాడుతూ గతంలోనే నా దృష్టికి వచ్చిందని, వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆ శాఖమంత్రితో మాట్లాడి నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఈ నియోజకవర్గంలో రూ.28.30 కోట్లతో పలు రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించారు. వీటిల్లో రాష్ట్ర రహదారులకు రూ. 16.40 కోట్లు, జిల్లా మేజర్ రహదారులకు రూ.11.90 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

రూ.48.10 కోట్లతో ఆరు పనులు

పోలవరం నియోజకవర్గంలో గిరిజన ఉప ప్రణాళిక నిధులతో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రత్యేకాధికారి రాములునాయక్ జిల్లా ఆర్ అండ్ బీ అధికారులకు లేఖ రాశారు. అందులో భాగంగా రూ.48.10 కోట్లకు ప్రతిపాదనలు పంపారు. బర్రింకలపాడు సెంటర్ నుంచి పులిరామన్నగూడెం, వీరన్నపాలెం-పందిరిమామిళ్లగూడెం, బయ్యన్నగూడెం నుంచి రేగులకుంట రోడ్, కుక్కునూరు-అశ్వారావుపేట రోడ్ నుంచి రెడ్డిగూడెం క్రాస్, రెడ్డిగూడెం నుంచి కొయిదా క్రాస్ వరకు నిర్మాణాలు చేపట్టాలని ప్రతిపాదనలు పంపారు.

బస్టాండు ఆధునికీకరణకు చర్యలు: డీపీటీవో

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. బస్టాండ్‌లో సౌకర్యాలపై ప్రయాణికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం మరుగుదొడ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వాడుకపు నీరు బయటకు వెళ్లకుండా బస్సులు నిలిచే చోట పేరుకుపోతోందని, సమస్య తక్షణం పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బస్టాండ్‌లో పార్కింగ్ సదుపాయానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలన్నారు. బస్టాండ్ ప్రాంగణాన్ని సీసీ రోడ్లతో అభివృద్ధి చేసి, మరుగుదొడ్లు ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ గిరిధర్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

పరిసరాలను పరిశీలిస్తున్న వరప్రసాద్ తదితరులు

21న తపాలా సేవలకు అంతరాయం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: తపాలా శాఖలో డిజిటల్ సేవల నవీకరణలో భాగంగా ఈ నెల 21న సేవలకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ సూపరింటెండెంట్ ఎస్. శ్రీధర్‌బాబు తెలిపారు. తాత్కాలిక అంతరాయాన్ని ప్రజలు గమనించి, సహకరించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వెదురు ఆధారిత వస్తువుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. మార్కెట్‌లో వెదురుకు పెరుగుతున్న గిరాకీని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ తోటల పెంపకంపై డ్వాక్రా మహిళలను ప్రోత్సహించి, జీవనోపాధి మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. సెర్ప్ ద్వారా బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. వెలుగు ద్వారా రైతులను గుర్తించేందుకు గ్రామ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.

వెదురు.. పెంచుతూ ఎదుగు..!

పొలాల్లో సాగుకు ప్రోత్సాహం

తక్కువ పెట్టుబడి.. దీర్ఘకాల ఆదాయం.. ఇండస్ ట్రీ అనే సంస్థ టైఅప్‌తో అతి తక్కువ ధరకు మొక్కలను సరఫరా చేయనున్నారు. ఇందుకు మండలానికి ఒకటి చొప్పున వెదురు నర్సరీలను నిర్వహించనున్నారు. ఒక్కో రైతు 38 సెంట్ల భూమిలో 400 మొక్కలు నాటాలి. నాలుగో సంవత్సరం నుంచి ఆదాయం వస్తుంది. ఏటా రూ.4 లక్షలకు పైగా రాబడి ఉంటుంది. ఇరవై ఏళ్ల పాటు ఏటా ఎటువంటి పెట్టుబడి లేకుండా పిలకలు వస్తూ తోట పెరుగుతుంది. గణనీయంగా వెదురు ఉత్పత్తి వస్తూ దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుంది. 'ఇంతవరకు బుట్టాయగూడెం మండలంలో 60, జీలుగుమిల్లి మండలంలో 50 మంది రైతులను గుర్తించాం. మరింత ఎక్కువ మందిని గుర్తించి, చురుగ్గా తోటలు వేయించే ప్రక్రియ చేపడతాం' అని వెలుగు వ్యవసాయ జీవనోపాధి విభాగ ఏపీఎం వేణుగోపాల్ తెలిపారు.

ఉపయోగాలు ఇలా..

గృహోపకరణాలు, అలంకరణ సామగ్రి, పర్నిచర్ తయారీ, నిర్మాణాలు, వెదురు నుంచి తీసిన గుజ్జుతో కాగితం, సౌందర్య సాధనాలు, వస్త్రం తదితరాల తయారీలో వినియోగిస్తారు.

అధికలోడు.. అడిగితే చూడు!

- కొవ్వూరు టూ సత్తుపల్లి..వయా చింతలపూడి
- తెలంగాణ మండలాలకు ఇసుక అక్రమ రవాణా

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆంధ్ర ఇసుక తెలంగాణ జిల్లాలకు తరలిపోతున్నా.. పోలీసు, రవాణా శాఖల అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కొవ్వూరు ఇసుక ర్యాంప్ నుంచి చింతలపూడి మండలం మీదుగా పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రానికి రవాణా సాగుతోంది.

అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీ

14 చక్రాల లారీకి 30 టన్నుల ఇసుక లోడ్ చేసేందుకు మాత్రమే అనుమతి ఉన్నా, ర్యాంప్ సిబ్బందితో కుమ్మక్కై 60 టన్నుల వరకు తరలిస్తున్నారు. 12చక్రాల లారీకి 25 టన్నుల వరకే అనుమతి ఉన్నా 50 టన్నుల వరకు లోడ్ చేస్తున్నారు. ర్యాంపులో సిబ్బందితో కుమ్మక్కై ప్రభుత్వానికి టన్నుకు రూ.230 మాత్రమే బిల్లు కట్టి ఒక్కో లారీకి 20నుంచి 30 టన్నుల వరకు ఎటువంటి బిల్లులు లేకుండా అదనంగా లోడ్ చేసుకుని తరలిస్తుండటం గమనార్హం.

వంద మార్గాలు.. కుక్కునూరు ఇసుక ర్యాంప్ మూసి వేయడంతో కొవ్వూరు ర్యాంప్ నుంచి ఇసుక ఎక్కువగా మెట్ట ప్రాంతాలకు వస్తోంది. కొవ్వూరు నుంచి గోపాలపురం, తాళ్లపూడి, జంగారెడ్డిగూడెం, లక్ష్మీపురం, మక్కినవారిగూడెం, యర్రగుంటపల్లి, సీతానగరం మీదుగా తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లితోపాటు వేంసూరు మండలానికి తరలిస్తున్నారు. చింతలపూడి మండలం చింతంపల్లి నుంచి అటవీ మార్గం ద్వారా తెలంగాణ రాష్ట్రం గంగారం, రేచర్ల సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే మీదుగా వేంసూరు, ఎండపల్లి, మల్లేశ్వరం, దుద్దేపూడి తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. చాట్రాయి మండలం మీదుగా కూడా అక్రమ రవాణా సాగుతోంది.

అక్కడ రూ.1100.. ఇక్కడ రూ.750...

తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెంలో ఇసుక ర్యాంప్ ఉన్నా.. అక్కడ తక్కువ మొత్తంలో మాత్రమే తరలించేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. దీంతో చాలా ప్రాంతాల్లో అవసరాలకు అనుగుణంగా లభ్యత లేదు. ఈ పరిస్థితిని మన ప్రాంత ఇసుక మాఫియా తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. కొవ్వూరు నుంచి చింతలపూడి ఇసుక వస్తే టన్నుకు రూ. 750, రూ. 800 మాత్రమే అమ్ముతున్నారు. అదే తెలంగాణ ప్రాంతంలో అయితే రూ. 1100 వరకు ధర పలుకుతోంది.

కఠిన చర్యలు.. ఇసుకను అక్రమంగా తెలంగాణతోపాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఏ సమాచారం ఉన్నా మా దృష్టికి తీసుకురావాలి.

-కర్రి సతీశ్, ఎస్సై, చింతలపూడి.

(c) eenadu

కార్పొరేట్‌కు దీటుగా.. ఫలితాల్లో మేటిగా!

బాలికల జీవితాల్లో వెలుగులు
కేజీబీవీల్లో ఏటా పెరుగుతున్న ప్రవేశాలు

మంత్రి మనోహర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జాహ్నవి

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మీణ నేపథ్యం.. పేదరికంతో గ్రామీణ చదువు మధ్యలో మానేసిన బాలికలను అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాయి జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలు. ప్రభుత్వం కల్పిస్తున్న సకల సౌకర్యాలతో విద్యార్థినులు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఇక్కడ చదువు పూర్తి చేసిన వారిలో అనేక మంది ఉద్యోగ వేటలో ఉండగా, పలువురు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు.

మూడు విద్యాలయాల్లో పదో తరగతి ఉత్తీర్ణతా శాతం

విద్యా సంవత్సరం	భూదేవిపేట	కుక్కునూరు	వేలేరు
2020-21	నూరు	97	98
2021-22	96	నూరు	నూరు
2022-23	99	98	99
2023-24	నూరు	96	96
2024-25	96	98	నూరు

తరగతి గదిలో విద్యార్థినులు

మూడు విద్యాలయాల్లో.. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వేలేరు, భూదేవిపేట, కుక్కునూరులోని కస్తూర్బాగాంధీ విద్యాలయాలను 2012లో ఏర్పాటు చేశారు. తొలినాళ్లలో పక్కా భవనాలు లేక అద్దె ఇళ్లలో కొనసాగించారు. అనంతరం మూడు చోట్ల పక్కా భవనాలు నిర్మించడంతో పాటు సౌకర్యాలు మెరుగుపర్చడంతో ఏటా విద్యార్థినుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉండగా ఒక్కో విద్యాలయంలో 250 నుంచి 270 మంది వరకు చదువుతున్నారు. విద్యాబుద్ధులు నేర్పించేందుకు ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో పాటు అలసట రాకుండా ఆట వస్తువులతో కంప్యూటర్ విద్య, కుట్లు, అల్లికలు, బొమ్మల తయారీ నేర్పిస్తున్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో బహుమతులు పొందారు. మూడు విద్యాలయాల్లో గత కొన్నేళ్లుగా పదో తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తూ అధికారుల మన్నన పొందుతున్నారు.

తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా..

మాది కుక్కునూరు మండలం కివ్వాక గ్రామం. అమ్మానాన్న స్వరూప, రమేశ్. నేను ఇక్కడ ఆరో తరగతి నుంచి చదువుతున్నా. విద్యాలయంలోని ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చదువులో రాణించి ఉన్నత స్థితికి చేరుకుంటా.
- ఎం.అనుసంజన, పదో తరగతి

జీవనోపాధికి ఉపయోగపడేలా..

విద్యాలయంలో చదువుతోపాటు మిగిలిన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కంప్యూటర్ అంటే ఏమిటో తెలియని మాకు ప్రతినిత్యం కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. అంతేకాక చదువు పూర్తయిన అనంతరం జీవనోపాధికి ఉపయోగపడేలా కుట్లు, అల్లికలతోపాటు, యోగాసనాలు నేర్పిస్తున్నారు.
- బి.శ్రీవర్షిణి, తొమ్మిదో తరగతి

అనగనగా ఓ రాణి!

కలిదిండి, న్యూస్‌టుడే: ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి ఒడిలో దర్జాగా కూర్చుని చూస్తోన్న ఆ కొండముచ్చు పేరు 'రాణి'. ఆమె గుండెల్లో బలంగా హత్తుకుని ఉన్న బుడత పేరేమో బిట్టూ. వీళ్లిద్దరి గురించి మీరూ తెలుసుకోవాల్సిందే. కలిదిండి మండలంలోని కోరుకొల్లు, ఆవకూరు, కొచ్చెర్ల, ముదినేపల్లి మండలంలోని దేవపూడి, ప్రొద్దువాక, వైవాక తదితర గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. వీటి నియంత్రణకు అటు అధికారులు.. ఇటు పంచాయతీ పాలకవర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇళ్లు పీకి పందిరేయడం.. చెట్లపై పండ్లు తొలిచేయడం.. మనుషులపై దాడి చేయడం వీటికి నిత్యకృత్యంగా మారాయి. ఆక్వా రైతులకూ కోతుల ముప్పు తప్పడం లేదు. దీంతో వీటి బారి నుంచి తాత్కాలిక ఉపశమనం పొందడానికి ఈ 'రాణి' దిక్కవుతోంది. కొల్లేరులోని చెందిన ఓ వ్యక్తి ఈ కొండముచ్చును పెంచుకుంటున్నారు. ఆయనకో ఫోన్ కొడితే.. రాణితో ఇట్టే వాలిపోతారు. నాలుగైదు పంటల కోతుల్ని ఒక్క దూకుతో పరిగెత్తించేస్తుంది రాణి. దీని బాటలో శిక్షణ పొందుతుంది బిట్టూ. దీంతో ఆయనకు గిరాకీ బాగా పెరిగిపోయింది. అపాయింట్‌మెంట్ దొరకాలంటే చాలా కష్టమండోయ్..!

పాత పింఛను విధానం వర్తింపజేయండి: ఎమ్మెల్సీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: డీఎస్సీ-2003లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం వర్తింపజేయాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు శుక్రవారం చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్సీ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానం అమలు కంటే ముందే డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయిందన్నారు. ఓపీఎస్ విధానం అమలుకు సుమారు ఇరవై ఏళ్లుగా పోరాడుతున్నా, ఏ ప్రభుత్వమూ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఏపీ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోని 16 రాష్ట్రాల్లో భారతీయ రైల్వే, తపాలా తదితర శాఖల్లో ఉద్యోగులకు ఇప్పటికే ఈ మెమో అమలు చేశాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ ముగ్గురు ఐఏఎస్ అధికారులకు ఈ మెమో ఆధారంగా పాత పింఛను విధానాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులిచ్చారని గుర్తుచేశారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ జి.మోహన్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయి శ్రీనివాస్, రవికుమార్, టి.రామరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న గోపీమూర్తి, నాయకులు

వైద్య బిల్లులు మంజూరు చేయండి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి కోరారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సీఈవో శ్రీహరిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 700 బిల్లులు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట యూటీఎఫ్ నాయకులు ఆర్.రవికుమార్, ఎన్.రాంబాబు తదితరులున్నారు.

క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలోని దిట్టాకి సుబ్బారావు గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షురాలు దిట్టాకి ఉషారాణి మాట్లాడుతూ ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. అండర్ 11, 13, 15, 17, 19 బాలబాలికలు, పురుషులు, మహిళలు అలాగే వెటరన్స్ 35+, 40+, 45+, 50+, 55+, 60+, 65+, 70+ 75 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామని వివరించారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన దిట్టాకి సుబ్బారావు గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు హేమంత్ శ్రీ, ఆకుల త్రిలోక్, మాన్ మనోజ్, చల్లా విజయచరణ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మెంటే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సత్కారం పొందిన క్రీడాకారులతో రాధాకృష్ణ తదితరులు

పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి 'స్వచ్ఛ ఆంధ్ర దివస్' నిర్వహణపై జిల్లా అధికారులతో దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం- పునర్వినియోగ వస్తువులను ప్రోత్సాహం'పై శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యక్రమం నిర్వహించాలని ఆమె ఆదేశించారు. జేసీ ధాత్రిరెడ్డి, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సరికొత్త రూపం!

ఏలూరులోని మహిళా పోలీస్‌స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. ఇందులో మహిళలు, చిన్నారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. గతంలో దిశ పేరుతో మహిళా పోలీస్‌స్టేషన్ మొదలుకొని వాహనాలకు సైతం వైకాపా జెండాను పోలిన రంగుల స్టిక్కర్లను అతికించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి స్టిక్కర్లను తొలగించి అందమైన గులాబీ రంగును వినియోగిస్తున్నారు. త్వరలోనే దీనిని ప్రారంభించనున్నారు. ఇప్పటికే శక్తి పేరుతో మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పిస్తున్నారు.
-ఈనాడు, ఏలూరు

ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి సాధించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి గృహ నిర్మాణ సంస్థ అధికారులతో శుక్రవారం దూర దృశ్య సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లకు ప్రభుత్వం సొమ్ము విడుదల చేసిందన్నారు. తదుపరి పనులు పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. మండవల్లి, కైకలూరు తదితర మండలాల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా చేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సంధ్యారాణి పర్యటన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శనివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు కొయ్యలగూడెం చేరుకుని 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం విజయవాడ బయల్దేరి వెళ్తారు.

మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని టీఎన్‌యూఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు నెరుసు రాంబాబు, ప్రధాన కార్యదర్శి పి.సురేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు డీఈవో వెంకట లక్ష్మమ్మకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మిగులు జాబితాలోని ఉపాధ్యాయులను సీనియార్టీ ప్రకారం సర్దుబాటు చేయాలన్నారు. పాఠశాల సహాయకులను నిబంధనలకు విరుద్ధంగా ప్రాథమిక బడులకు సర్దుబాటు చేయడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు.

హామీల అమలుకు ఉద్యమం: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ తెలిపారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఆగస్టు 23న ఒంగోలులో పార్టీ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమ విజయవంతానికి విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. నాయకులు డేగా ప్రభాకర్, వెంకటేశ్వరరావు, మునీర్, హేమశంకర్, ధారయ్య, రమణరాజు, శ్రీనివాస్ డాంగే, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వనజ, పాల్గొన్న నాయకులు

బుట్టాయగూడెంలో కుండపోత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం ఉదయం 8.30 నుంచి శుక్రవారం ఉదయం 8.30 గంటల మధ్య 18.1 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందని సీపీవో వాసుదేవరావు తెలిపారు. బుట్టాయగూడెంలో అత్యధికంగా 73.0, ఏలూరు గ్రామీణంలో అత్యల్పంగా 0.4 మి.మీ. వర్షం కురిసిందని చెప్పారు. కలిదిండి 65.4, జీలుగుమిల్లి 60.4, జంగారెడ్డిగూడెం 59.4, కొయ్యలగూడెం 36.4, చింతలపూడి 35.4, మండవల్లి 26.4, చాట్రాయి 20.4, టి.నరసాపురం 19.0, పెదపాడు 17.4, నూజివీడు 9.6, కుక్కునూరు 5.4, ముదినేపల్లి 4.6, ద్వారకాతిరుమల 4.0, ఉంగుటూరు 3.0, పోలవరం 2.6, ఏలూరు నగరం 2.0, ఆగిరిపల్లి 1.2, వేలేరుపాడు 1.0, కామవరపుకోట 0.8 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చెత్త తరలిస్తున్నారా.. పడేస్తున్నారా!

నిడమర్రు, న్యూస్‌టుడే: పత్తేపురంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ కేంద్ర బృందం శుక్రవారం పర్యటించింది. గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించింది. పారిశుద్ధ్యం, పచ్చదనం తదితరాలను నిశితంగా పరిశీలించింది. ఇంటింటికీ తిరిగి సొంత ఇళ్లు నిర్మించుకున్నారా.. మరుగుదొడ్లు వాడుతున్నారా.. మొక్కలు పెంచుతున్నారా.. ఇతరత్రా వివరాలు తెలుసుకుంది. సంపద కేంద్రాన్ని సందర్శించి, తడి, పొడి చెత్త వేర్వేరు చేస్తున్నారా. . ప్లాస్టిక్ వినియోగం ఎలా ఉంది తదితరాలను ఆరా తీసింది. గ్రామంలో రహదారులను పరిశీలించి, ఎవరైనా చెత్త పడేస్తున్నారా అని పరిశీలించింది. గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలు సంతృప్తినిచ్చాయని బృందం సభ్యులు శివకుమారి, పి.ప్రేమ్‌జిత్, ఎం.సురేశ్‌కుమార్ తెలిపారు. వారి వెంట ఎంపీడీవో విజయకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఈవోపీఆర్డీ స్వామి తదితరులున్నారు.

ఒకటి జిల్లా కేంద్రం.. మరొకటి వాణిజ్య కేంద్రం.. ఈ రెండింటినీ కలిపేది భీమవరం-పిప్పర మార్గం. పశ్చిమలో ఎంతో కీలకమైన రాష్ట్రీయ రహదారి. దీనికి పక్కనే పంట కాలువ ఉండటంతో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదమే. రోడ్డు అంచులు- కాలువ గట్లు కలిసి ఉన్న ప్రాంతాలు బలహీనంగా మారడంతో చోదకులు గుండెలు అదురుతున్నాయి. ఇక పెద్ద పెద్ద గుంతలతో ప్రాణాలు తీస్తోంది.

పిప్పర దారికి మహద్భాగ్యం

రెండు చోట్ల విస్తరణకు రూ.50 కోట్లు మంజూరు

ఉండి, న్యూస్‌టుడే

ఉనుదుర్రు వద్ద రహదారి అంచుల్లో సరివి బాదులు, తడికెలతో రక్షణ చర్యలు

ఎట్టకేలకు రహదారి అభివృద్ధికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అందులో భీమవరంలో అండర్ పాస్ మీదుగా బైపాస్‌లోని బీవీరాజు విగ్రహం నుంచి బస్టాండ్‌కు, బీవీరాజు కళాశాల నుంచి గొల్లలకోడేరు శివారు ప్రాంతాల వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ, అభివృద్ధికి రూ.25 కోట్లు కేటాయించారు.

● యండగండి నుంచి సాగపాడు పరిధి దాటిన తర్వాత మరో కిలోమీటరు వరకు ఉన్న అయిదున్నర నుంచి పది మీటర్ల మేర రహదారి విస్తరణ, బలహీన ప్రాంతాల్లో రక్షణ గోడల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.25 కోట్లు మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఉనుదుర్రు, సాగపాడు ప్రాంతాల్లో బలహీనపడిన గట్ల వెంబడి రాష్ట్ర ఉన్నతాధికారుల అనుమతితో తాత్కాలిక పనులు చేస్తున్నారు. సరివి బాదులు, తడికెలు కట్టి కంకర బస్తాలతో రక్షణ చర్యలు చేపట్టారు.

రెండు దశాబ్దాల తర్వాత..

రెండు దశాబ్దాలుగా రహదారి విస్తరణకు ప్రతిపాదనలున్నాయి. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, ఉండి, భీమవరం నియోజకవర్గాల్లోని ఆరు మండలాలను కలిపే ఈ దారిలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పిప్పర - భీమవరం మధ్య 20 కిలోమీటర్ల పరిధిలో వివిధ చోట్ల విస్తరణ పనులు చేయాలని గుర్తించారు. యండగండి - గరగపర్రు శివారుల్లో ఇటీవల విస్తరించారు. కొత్తగా రూ.50 కోట్లు రావడంతో మిగిలిన చోట్ల పనులు మొదలు కానున్నాయి. దీనిపై కేంద్రం జీవో ఇచ్చిందని ఆర్‌అండ్‌బీ శాఖ భీమవరం డీఈ రామరాజు, ఏఈ కనుమూరు శ్రీహరిరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే టెండర్లు ఆహ్వానిస్తామని వివరించారు.

తొలి 30 రోజులే కీలకం!

★ 'వెదజల్లు'లో కలుపు సమస్య
★ సకాలంలో స్పందిస్తే.. పంట సురక్షితం

కలిదిండి, న్యూస్‌టుడే : గతంతో పోల్చితే జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో వెదజల్లు పద్ధతిలో వరి సాగు విస్తీర్ణం బాగా పెరిగింది. దీనిలో ప్రధానంగా కలుపు సమస్య సాగుదారులను వెంటాడుతోంది. దీని నివారణకు తొలి 30 రోజులే కీలకమని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

40 వేల ఎకరాల్లో.. ఏలూరు జిల్లాలో 40 వేల ఎకరాల్లో వెదజల్లు సాగు జరుగుతోంది. అత్యధికంగా కలిదిండి, చింతలపూడి, ముదినేపల్లి, మండవల్లి, పెదపాడు తదితర మండలాల్లో ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు.

తొలి 30 రోజులు.. వెదజల్లు పద్ధతిలో విత్తనాలు పొలం చల్లిన తరవాత మొలకలతో పాటు కలుపు మొక్కలు మొలుస్తాయి. వెదజల్లిన నాటి నుంచి 30 రోజుల్లో కలుపు నివారణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. ఈ సమయంలో కలుపును అదుపు చేయగలిగితే పంట చేతికొచ్చే వరకు ఈ సమస్య తలెత్తదు.

నివారణ ఇలా.. ● వెదజల్లిన 24-48 గంటల్లోపు ఎకరానికి 1.2లీటర్ల పెండిమెథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయవచ్చు. ● 15 రోజులకు సాథీ మందును ఎకరాకు 80 గ్రా. లేదా కౌన్సిల్ యాక్ట్ 90 గ్రా. యూరియాలో కలిపి పొలంలో చల్లాలి. ● 15-20 రోజుల మధ్య క్లించర్ ఎకరానికి 400 మి.లీ లేదా రైస్ స్టార్ ఎకరాకు 330 మి.లీ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ● 20 రోజులకు నవాలెక్ట్ 500 మి.లీ., 20-30 రోజుల మధ్య నామినీ గోల్డ్ ఎకరాకు 70-100 మి.లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి చల్లాలి. ● ప్రతి మందులోనూ విధిగా ఎకరాకు ఆల్‌మిక్స్ 8గ్రా. కలుపుకోవచ్చని ఏవో కాపుదాసి విద్యాసాగర్ వివరించారు.

కలిదిండిలో సాగవుతున్న వరి

ఏలూరు జిల్లాలో వరి సాగు ఇలా..(ఎకరాల్లో..) మొత్తం సాగు: 2,22,348 వెదజల్లు: 41,957

బాలికపై అత్యాచార యత్నం

52 ఏళ్ల వ్యక్తిపై పోక్సో కేసు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపురంలో 11 సంవత్సరాల బాలికపై ఒక వ్యక్తి అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన గుజ్జుల నాగేశ్వరరావు(52) జూన్ 26న ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అప్పటి నుంచి బాలిక ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పలేదు. కొద్ది రోజుల నుంచి బత్తులవారిగూడెంలోని ఒక హోంలో ఉంటోంది. బాలిక మౌనంగా ఉండటం, వాంతులు అవడంతో అనుమానం వచ్చిన హోమ్ నిర్వాహకులు పదే పదే ప్రశ్నించడంతో గతంలో జరిగిన విషయాన్ని పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే హోం నిర్వాహకులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీసుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడంతో రూరల్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తికి భార్యతో పాటు పెళ్లి అయిన ముగ్గురు కుమార్తెలు ఉండటం గమనార్హం. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ బాలిక ఉంటున్న ప్రదేశాన్ని, మీర్జాపురంలో సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆయన వెంట సీఐ, ఎస్‌ఐలు ఉన్నారు. సదరు వ్యక్తి పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాలికను చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు.

సైబర్ బాధితుడికి సొమ్ము అప్పగింత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ.89 వేలను బాధితుడికి సైబర్ సెల్ పోలీసులు శుక్రవారం అందజేశారు. వారి కథనం మేరకు. . స్థానిక విద్యానగర్‌కు చెందిన పాల్ దివాకర్ ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే.. ఎక్కువ లాభాలు వస్తాయన్న ఆశతో రూ.89 వేలు పోగొట్టుకున్నారు. బాధితుడు ఏలూరు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో.. వారు కేసు నమోదు చేశారు. సాంకేతిక నైపుణ్యంతో సత్వరమే స్పందించి.. బ్యాంకు అధికారుల సహకారంతో ఆ సొమ్మును బాధితుడికి తిరిగి శుక్రవారం అందజేశారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ.. అనుమానాస్పద లింకులు, సమాచారం క్లిక్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే టోల్‌ఫ్రీ నంబరు 1930లో సంప్రదించాలని వారు కోరారు.

నగదు అందిస్తున్న పోలీసు అధికారులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: డీఏవో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా అన్నారు. స్థానిక జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్‌లోని ఏవోలు, ఏఈవోలతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా, అన్నదాత సుఖీభవ, కౌలు రైతులకు సీసీఆర్‌సీ పత్రాలు, పంట రుణాలు మంజూరు తదితరాలపై మండలాలవారీగా సమీక్షించారు. హబీబ్ బాషా మాట్లాడుతూ.. రైతులకు ఈకేవైసీ, పంట వివరాల నమోదు తదితర అంశాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు. ఏడీఏ అనిల్‌కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నిద్ర మాత్రలు మింగి పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మిక దంపతులు దలాయి కొండలరావు, పైడమ్మ ఆత్మహత్యాయత్నానికి ఒడి గట్టారు. శుక్రవారం ఈ సంఘటన నూజివీడులో జరిగింది. బాధితులు కథనం ప్రకారం మున్సిపల్ కమిషనర్ తమను 'యూజ్‌లెస్ ఫెలోస్' అన్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పట్టణ తెదేపా అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీశ్, మాజీ కౌన్సిలర్, న్యాయవాది ఇందుపల్లి సత్యప్రకాశ్ తదితరులు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఎటువంటి ప్రమాదం లేదని పేర్కొన్నారు. ● ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డిని వివరణ కోరగా.. దంపతులు విధులకు నిత్యం గైర్హాజరవుతుండటంతో తాను ప్రశ్నించానన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను తాను నిత్యం పట్టణంలో పర్యవేక్షిస్తుండటంవల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైందని చెప్పారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 109, 117, 128 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

కోలమూరు (ఉండి), న్యూస్‌టుడే: మండలంలోని కోలమూరులో గట్టుపై ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలు గురువారం అర్ధరాత్రి కాలిపోయాయి. శుక్రవారం వెలుగు చూసిన ఈ సంఘటనపై స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టుపై కొన్ని ద్విచక్ర వాహనాలు ఉంచారు. వాటిలో వ్యాన్ డ్రైవర్ మారిశెట్టి మహేష్‌తో పాటు మరో యువతికి చెందిన ద్విచక్ర వాహనాలు సుమారు ఒంటి గంట ప్రాంతంలో మంటల్లో కాలిపోతున్నట్లు గుర్తించి స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వాటికి సమీపంలోని వాహనాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని ఉండి పోలీసులు పరిశీలించారు.


వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

చదరంగం పోటీలు రేపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా. . స్థానిక పడమర వీధిలోని విజ్ఞాన విహార పాఠశాలలో ఆదివారం చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు సంచాలకుడు అనిల్ ఆచార్య తెలిపారు. అండర్-13 విభాగంలో బాలికలు, సీనియర్ మహిళలకు పోటీలుంటాయన్నారు. మరిన్ని వివరాలకు 95539 87398 నంబరును సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు నూజివీడులో మామిడి రైతుల సదస్సు

నూజివీడు రూరల్ , న్యూస్‌టుడే: భారతీయ కిసాన్ సంఘ్ సేంద్రియ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మామిడి రైతుల సదస్సు శనివారం ఉదయం 9.30 గంటలకు నూజివీడు తితిదే కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు నూజివీడు ఆర్గానిక్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేశ్ తెలిపారు. ముఖ్య అతిథులుగా అగ్రి కమిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి, ఏపీ ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి, కిసాన్ సంఘ్ కార్యదర్శి జలగం కుమారస్వామి, ఉద్యానశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు తదితర ప్రముఖులు హాజరవుతారన్నారు.

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
విజయవాడ జోన్ నందలి జోనల్ నాన్-ఆపరేషన్ యూనిట్లలో డేటా సార్టింగ్ ప్రాతిపదికన D.E.O./Typist లను ఏర్పాటు చేయుటకు అనుభవం గల సంస్థలు/ఏజెన్సీల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు తేదీ.21-07-2025 నుండి తేదీ.28-07-2025 వరకు ఉదయం 10.30 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు అన్ని ఆఫీసు పనిదినములలో డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడలో పొందవచ్చును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేదీ.29-07-2025 మ.02.00 లోగా డిప్యూటీ సి.పి.యమ్.వారి కార్యాలయము, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ.03.00 గం.లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారం కలదు.
నెం.E1/797(02)/2025/Dy.CPM/VJA, తేదీ :18-07-2025 Dy.CPM/VJA Zone

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE
OLD AGE HOME
స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.
రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE
TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

LAND FOR SALE
★మెగా అవకాడో ★ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

JOBS
Required Female office Staff well Experience in Computer, Communication & Accounts. Salary- 15 to 20K- Depend on Experience. Contact: 94918 48888, 94418 48888. WhatsApp.
KFC Hiring Part Time/ Full Time Jobs in Tadepalligudem. SSC Pass, Age: 18 to 30 Yrs. Male/Female, Salary CTC 15740/- ✆ 8309225385, 9642101030.
ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 9666242777
రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.
రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.
భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పని చేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ॥ 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.00 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

ప్రజల అభ్యున్నతికి తోడ్పాటు: బడేటి

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా 39వ డివిజన్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచిపెట్టారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. నాయకులు పార్థసారథి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో యువతులకు రక్ష

సూచనలిస్తున్న సీఐ సుబ్బారావు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవిద్యాలయ జూనియర్ కళాశాలలో శక్తి యాప్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా పోలీసుస్టేషన్ సీఐ ఎం.సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ ఫోన్లలో శక్తి యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని, తద్వారా ఆపద వేళ రక్షణ పొందవచ్చని వివరించారు. ఈ విషయమై కుటుంబ సభ్యుల్లోనూ చైతన్యం తేవాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	దెందులూరు:	80085 74535
భీమడోలు:	80085 74527	గణపవరం:	70939 81613

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? వంగాయగూడెం సమీప మహాలక్ష్మమ్మ చెరువు వద్ద ప్రధాన రోడ్డు పక్కనున్న మురుగు కాలువలో పూడిక పేరుకుపోయింది. చిన్నపాటి వర్షానికే కాలువ పొంగి పొర్లుతోంది. ఇళ్ల ప్రాంగణాల్లోకి నీరు చేరి దుర్వాసన వస్తోంది. దోమలు మోత మోగిస్తున్నాయి. **- నాగరాజు**

✔ సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం. ఇళ్ల పరిసరాల్లో బ్లీచింగ్ చల్లిస్తాం. **- చంద్రయ్య, అదనపు కమిషనర్**

? తంగెళ్లమూడి లక్ష్మీనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లోనే రాకపోకలు సాగిస్తున్నాం. **- రాజు, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. **- సాంబశివరావు, విద్యుత్తు ఏఈ**

పెదవేగి, న్యూస్‌టుడే: ? స్థానిక రామాలయం వెనుక వీధిలో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. ఈ మార్గంలో నడవాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోంది. సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. **- నరేశ్, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **- షరీఫ్, ఈవోపీఆర్డీ**

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? స్థానిక సంత మార్కెట్ సమీపంలో చెత్త పేరుకుపోయింది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. **- సుభాష్, స్థానికుడు**

✔ శుభ్రం చేయిస్తాం. **- సంజీవరావు, పంచాయతీ కార్యదర్శి**

ఆక్రమణలు తొలగక.. పూడిక తీయక!

సాగునీరందక రైతుల అవస్థలు

గొల్లాయిగూడెంలో వ్యర్థాలతో నిండిపోయిన కాలువ

చాటపర్రు(ఏలూరు వన్‌టౌన్), న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతాల్లోని పొలాలకు సకాలంలో సాగునీరందక బీడుగా మారుతున్నాయి. ఏడాదికి రెండు పంటలు పండించిన రైతులు.. ప్రస్తుతం సకాలంలో పొలాలకు నీరందక ఒక పంటతోనే సరి పెట్టుకుంటున్నారు. ఏటా సాగుకు రూ.వేలు వెచ్చిస్తుండగా.. కనీసం పెట్టుబడులు సైతం రావడం లేదని రైతులు వాపోతున్నారు.

నెర్రలు వారిన భూమి

మూడు భాగాలుగా విడిపోయి.. నగరంలోని కృష్ణా కాలువ నుంచి గొల్లాయిగూడెం కాలువ ద్వారా నీటి సరఫరా ప్రారంభమై.. వంగాయగూడెం నుంచి మూడు భాగాలుగా విడిపోతోంది. దీనిపై ఆధారపడి గొల్లాయిగూడెం, పోణంగి, వంగాయిగూడెం, ఆముదాల అప్పలస్వామి కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 200 మంది రైతులు 500 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఏటా పంట చేతికొచ్చే సమయానికి పొలాలకు నీరందక అవస్థలు పడుతున్నారు.

విధి లేని పరిస్థితుల్లో.. కాలువ ఆక్రమణలు ఓవైపు, పూడిక, వ్యర్థాలు పేరుకుపోవడం మరోవైపు.. వెరసి పంటలకు సాగునీరు సక్రమంగా అందడం లేదు. ఏటా పూడిక తొలగించాల్సి ఉండగా.. ఆ దిశగా అధికారులు చొరవ చూపడం లేదు. విధిలేని పరిస్థితుల్లో రైతులే పూడిక తీయించుకుంటున్నారు. కాలువ ఆక్రమణల తొలగింపుపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలువ ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని కర్షకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్రమణలు, కాలువలోని వ్యర్థాలు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ ఏఈ దుర్గారావు తెలిపారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న రైల్వే ఆర్పీఎఫ్ పోస్ట్ ప్రతినిధులు

మానవ అక్రమ రవాణా నిరోధానికి చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా నిరోధానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్పీఎఫ్ పోస్ట్ కమాండర్ కె.బెనయ తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ మాసోత్సవాల సందర్భంగా.. స్థానిక పెద్ద రైల్వేస్టేషన్‌లో శుక్రవారం గోడపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 30 వరకు రైల్వేస్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు తాడేపల్లిగూడెం నుంచి ఏలూరు వరకు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో ప్రత్యేక రెస్క్యూ నిర్వహించారు. ఆర్పీఎఫ్ ఏఎస్సై బి.రాజు, జిల్లా బాలల సంరక్షణ సంస్థ సమన్వయకర్త వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులతో అప్పలనాయుడు

జనసేన బలోపేతానికి కృషి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. స్థానిక 17 డివిజన్ జనసేన నూతన కమిటీని అప్పలనాయుడు సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇన్‌ఛార్జిగా లక్కింశెట్టి కిరణ్‌కుమార్, అధ్యక్షుడిగా సుంకర శ్రీధర్, ఉపాధ్యక్షులుగా చాగంటి దుర్గాపవన్, సుంకర లక్ష్మణరావు, కార్యదర్శిగా గోవాడ ద్వారక, కోశాధికారిగా బడే రాజారావు, సమన్వయకర్తగా సముద్రాల కృష్ణ మోహన్, అధికార ప్రతినిధులను ఎన్నుకున్నారు. వారిని పలువురు పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించారు.

నేడు కరెంట్ సరఫరా నిలిపివేత

భీమడోలు, న్యూస్‌టుడే: సూరప్పగూడెం విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేద్కర్ తెలిపారు. గుండుగొలను, భీమడోలు పారిశ్రామికవాడ, సూరప్పగూడెం, పోలసానిపల్లి, భీమడోలు, అర్జావారిగూడెం, సూరప్పగూడెం, పాతూరు, దిగుడుపాటిదిబ్బ గ్రామాలకు సరఫరా ఉండదని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అస్తవ్యస్త వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: పత్సమట్ల

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తమైన వ్యవస్థలను చక్కదిద్దుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. 'పల్లెపలికె పత్సమట్ల'లో భాగంగా గుండుగొలను, రత్నాపురం, పాతూరు, సూరప్పగూడెం, పోలసానిపల్లి, భీమడోలులో శుక్రవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుసుకొని.. వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. భీమడోలులో వారపు సంతమార్కెట్ ప్రాంతంలో నాబార్డు నిధులతో నిర్మించిన షెడ్లను ప్రారంభించి మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యురాలు భవానిరంగా, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

5న విద్యుత్తు కార్యాలయాల ముట్టడి: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. ఆగస్టు 5న కార్యాలయాలను ముట్టడిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ తెలిపారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పునరాలోచించాలన్నారు. లేనిపక్షంలో ఐక్యపోరాట తరహా ఉద్యమ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ.. మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, ఎండీ మున్నీర్, జేవీ రమణరాజు, హేమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు కాపాడాలని డిమాండ్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కృష్ణా డెల్టా శివారు ప్రాంత భూములకు సాగునీరు అందించి పంటలు కాపాడాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మాదేపల్లి, లింగారావుగూడెం, కాట్లంపూడి గ్రామాల్లో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నీరందని పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం, జలవనరులశాఖ అధికారుల ప్రణాళిక లోపంతో అన్నదాతలు నష్టపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వం, అధికారుల వైఫల్యమేనన్నారు. వేసవిలో నిలవడ నీరు ప్రధాన కాలువల్లో గుర్రపుడెక్క తొలగించాల్సి ఉండగా.. కలుపు నివారణ మందులు చల్లి మమ అనిపించారని ధ్వజమెత్తారు.

ఏలూరు సినిమా

అంబిక డీలక్స్	లోపలికి రా చెప్తా
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	జూనియర్
బాలాజీ	ఓ భామ అయ్యో రామ
సత్యనారాయణ స్క్రీన్ 1	కొత్తపల్లిలో ఒకప్పుడు
సత్యనారాయణ స్క్రీన్ 2	[illegible] పోలీస్‌స్టేషన్
సత్యనారాయణ స్క్రీన్ 3	తమ్ముడు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	పోలీస్ వారి హెచ్చరిక
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	మై బేబి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	3 బీహెచ్‌కే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	జూనియర్
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తమ్ముడు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	3 బీహెచ్‌కే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

'రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం'

పెదవేగి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిస్తే.. కూటమి సర్కారు గాడిన పెడుతోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా కొండలరావుపాలెం, రాయన్నపాలెం, రాట్నాలకుంట గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ.. తల్లికి వందనం పథకం అమలుతో ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోందన్నారు. సాంకేతిక సమస్యలతో కొందరికి నగదు జమ కాలేదని, అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు అనిల్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అభినందన.. దెందులూరు: వివిధ సమస్యల పరిష్కారానికి ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకొచ్చే ప్రజలకు రూ.10కే వెజ్ బిర్యానీ అందజేస్తున్న రైతు వీరమాచనేని శివాజీని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో శుక్రవారం వెజ్ బిర్యానీ ఆరగించి రుచి చూశారు.

ఉపాధి పని దినాలు పెంచండి

సమావేశంలో మాట్లాడుతున్న చింతమనేని ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో శ్రామికుల పని దినాలు పెంచడం ద్వారా నీటి నిలువ పెరుగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ అధ్యక్షత వహించారు. చింతమనేని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. మూడేళ్ల కాలంలో ఉపాధి శ్రామికులకు అధిక పని దినాలు కల్పించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందని ఇన్‌ఛార్జి ఏపీవో ఫాతిమా ప్రసన్న తెలిపారు. 14 గ్రామాల్లో 76 చెరువుల్లో పూడిక తీయించామని వివరించారు. నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి? అవి ఏయే దశల్లో ఉన్నాయో సమగ్ర సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే గృహనిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన సూచించారు. ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొమ్మలు అడ్డొస్తే.. మోడుగా మారుస్తారా!

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు తీగలకు కొమ్మలు అడ్డొస్తున్నాయనే సాకుతో.. పచ్చని చెట్లను మోళ్లుగా మార్చేశారు. కైకరంలో తీగలకు అడ్డుగా మారిన చెట్ల కొమ్మలు తొలగింపు పనులు శుక్రవారం చేపట్టారు. స్థానిక మంచినీటి చెరువు గట్టుపై ఏళ్లుగా ఉన్న రావి వృక్షం, మరి కొన్ని చెట్లను మోళ్లుగా మార్చేశారు. విద్యుత్తు సిబ్బంది తీరుపై కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

నిబంధనలు పాటించండి

చింతలపూడి, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించకుండా బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ క్రాంతి కుమార్ అన్నారు. పట్టణంలో పాఠశాల బస్సులను ఎస్సై సతీశ్‌తో కలిసి సీఐ శుక్రవారం ఉదయం తనిఖీలు చేశారు. పిల్లలను నిబంధనలకు అనుగుణంగా బస్సులో ఎక్కించాలని సూచించారు.

పారదర్శకంగా.. పకడ్బందీగా!

ముఖ ఆధారిత గుర్తింపుతో పోషకాహారం పంపిణీ

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య నేర్పడం.. పోషకాహారం అందించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయి. లబ్ధిదారులకు అందజేసే పౌష్టికాహారం పక్కదారి పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో.. పారదర్శకంగా ప్రక్రియ సాగేలా కూటమి సర్కారు చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల ముఖ గుర్తింపు విధానానికి శ్రీకారం చుట్టింది. జులై 1 నుంచి అన్ని కేంద్రాల్లో పకడ్బందీగా అమలు చేస్తున్నారు.

అర్హులకే ప్రయోజనం.. అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే పిల్లలకు రోజూ వంద మిల్లీలీటర్ల పాలు, ఉడికించిన కోడి గుడ్డు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం(టీహెచ్‌ఆర్) పంపిణీ చేస్తున్నారు. ఇందుకు గతంలో నిర్వహించిన యాప్‌ల్లో సాంకేతిక లోపాలుండటంతో.. కొన్నిచోట్ల సరకులు దుర్వినియోగమయ్యేవి. నూతన విధానంలో అక్రమాలకు తావులేకుండా సరకులు పంపిణీ చేస్తున్నారు. 'అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో ఎందరికి సరకులు అందజేస్తున్నారన్న విషయాలు ముఖ గుర్తింపు ఆధారంగా తెలుస్తుంది. ఈ విధానంలో అవకతవకలకు అవకాశం ఉండదు' అని ఐసీడీఎస్ భీమడోలు ప్రాజెక్టు సీడీపీవో ఎం.రాజశేఖర్ తెలిపారు.

నియోజకవర్గ వివరాలిలా..

అంగన్‌వాడీ కేంద్రాలు:	260
6 నెలల నుంచి 3 ఏళ్లలోపు పిల్లలు	5,367
3-6 ఏళ్లలోపు చిన్నారులు	2,227
గర్భిణులు 986	బాలింతలు 845

సముదాయం.. ప్రమాణాల నిలయం!

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: పాఠశాల సముదాయాల (స్కూల్ కాంప్లెక్స్) సమావేశాలు విద్యార్థుల అభ్యున్నతికి దిక్సూచిగా మారనున్నాయి. ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలు పెంపునకు నిర్వహించే సమావేశాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా శనివారం సమావేశాలు నిర్వహించనున్నారు.

33 క్లస్టర్లు.. రూ.9.47 లక్షలు.. ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో 511 పాఠశాలలకు 33 సముదాయాలున్నాయి. వీటికి ప్రభుత్వం రూ.9,47,100 విడుదల చేసింది. ఈ నిధులతో క్లస్టర్ల నిర్వహణ, అవసరమైన సామగ్రి కొనుగోలు చేస్తారు. ఒక్కో సముదాయం పరిధిలో ఆయా పాఠ్యాంశాల నిపుణులు, విషయ నిపుణులు(ఆర్పీలు) బోధనపై అవగాహన కల్పిస్తారు. బోధనాభ్యసన సామగ్రి(టీఎల్‌ఎం) తయారీపై శిక్షణనిస్తారు. ఈ ఏడాది నుంచి పాఠ్యాంశాల వారీగా ఉపాధ్యాయ కరదీపిక పేరిట హ్యాండ్ బుక్స్ ఇవ్వనున్నారు. సముదాయ సమావేశాలు పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని సమగ్ర శిక్షా ఏఎంవో రెడ్డి రామారావు తెలిపారు.

నేడు పాఠశాలల్లో సమావేశాలు

మండలం	పాఠశాలలు	సముదాయాలు	నిధులు(రూ.లలో)
ఏలూరు	123	9	2,58,300
ఉంగుటూరు	66	4	1,14,800
భీమడోలు	42	3	86,100
నిడమర్రు	40	3	86,100
గణపవరం	55	3	86,100
దెందులూరు	53	4	1,14,800
పెదవేగి	76	4	1,14,800
పెదపాడు	56	3	86,100

కోటదిబ్బ గణపతి త్రిదేవి పీఠంలో..

బాలాత్రిపుర సుందరి దేవి

శాకంబరి.. భక్త కల్పవల్లి!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక కోటదిబ్బ గణపతి త్రిదేవి పీఠంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లను శాకంబరిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. దక్షిణపు వీధిలోని మార్కండేయ ఓంకార విశ్వేశ్వరస్వామి ఆలయంలో బాలాత్రిపుర సుందరిదేవిని శాకంబరిగా తీర్చిదిద్దారు. బావిశెట్టివారిపేటలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సత్రంపాడు సౌభాగ్యలక్ష్మీదేవి ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు.

అమ్మవార్లకు ఆషాఢ సారె.. ఉంగుటూరు: ఆషాఢ మాసం సందర్భంగా నారాయణపురం గ్రామ దేవత కోట్లమ్మ, జాతీయ రహదారి పక్కనున్న కనకదుర్గమ్మకు మహిళలు శుక్రవారం సారె సమర్పించారు. మాజీ సర్పంచి అక్కిన నాగమణి ఆధ్వర్యాన పిండి వంటలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. అక్కుపల్లిగోకవరం గ్రామ దేవత సోమాలమ్మను శాకంబరి అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

తాత్కాలిక రహదారి పనులు ప్రారంభం

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు-జంగారెడ్డిగూడెం మార్గంలో ఆడమిల్లి వద్ద వంతెన కుంగిన నేపథ్యంలో భారీ వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో ద్వారకాతిరుమల మీదుగా దారి మళ్లించారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవతో తాత్కాలిక వంతెన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కావడంతో శుక్రవారం పనులు ప్రారంభించారు. మళ్లింపు దారి ఏర్పాటుకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించారు. డైవర్షన్ రోడ్డు నిర్మాణం అనంతరం 2 ఖానాలతో వంతెన నిర్మాణం చేపడతారని ర.భ.శాఖ ఏఈ సుందరరావు తెలిపారు.

విద్యార్థుల భద్రతకు సహకరించండి

గణపవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల భద్రతకు పాఠశాలల యాజమాన్యాలు, వాహన చోదకులు సహకరించాలని నిడమర్రు సీఐ ఎన్.రజినీకుమార్ సూచించారు. గణపవరంలో పాఠశాల బస్సులు, ఆటో డ్రైవర్లకు శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ర్యాష్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. మద్యం తాగి ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎస్సై ఎం.మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కట్టా శారదా సతీశ్ తెలిపారు. కలపర్రు జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు.

నిడమర్రు గ్రామీణం: నాగనమిల్లి వద్ద ఎస్సై వీర ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రోడ్డు నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. బైక్ స్టంట్స్, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెదపాడు: వాహనదారుకు శ్వాస నిర్ధారణ పరీక్ష చేస్తున్న ఎస్సై శారదాసతీశ్

దాడులు అరికట్టాలని ఆందోళన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలో మొబైల్ విడిభాగాల దుకాణాలు నిర్వహిస్తున్న టోకు వ్యాపారులపై దాడులు అరికట్టాలని ఏలూరు మొబైల్ టెక్నీషియన్స్, మొబైల్ షాప్ ఓనర్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. 15 ఏళ్ల క్రితం రాజస్థాన్ నుంచి ఏలూరొచ్చి మొబైల్ విడిభాగాల దుకాణాలు నిర్వహిస్తున్నామన్నారు. కొందరు వ్యాపారులు రౌడీషీటర్లతో కలిసి తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. దాడుల నేపథ్యంలో ఇటీవల ఓ దుకాణ యజమాని ఆత్మహత్య చేసుకున్నారని వాపోయారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం అందజేశారు.

ధర్నా చేస్తున్న దుకాణ యజమానులు, సిబ్బంది

నేడు స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక నగర పాలక సంస్థలోని 16, 18 డివిజన్లలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు. స్థానిక చేపల చెట్టు కూడలిలో ప్రజలకు ప్లాస్టిక్ కాలుష్యం- నివారణపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ పాల్గొంటారని.. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన.. నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: బువ్వనపల్లిలో ఎంపీడీవో విజయకుమారి శుక్రవారం పర్యటించారు. గ్రామస్థులకు సరఫరా చేస్తున్న మంచినీటి నమూనా పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ తీరు, పారిశుద్ధ్యం తీరుతెన్నులను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పించారు. ఆమె వెంట ఈవోపీఆర్డీ స్వామి, కార్యదర్శి సంజీవరావు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్లాస్టిక్ నిషేధంతో ఆరోగ్యం.. గణపవరం, న్యూస్‌టుడే: విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో కాలుష్యం పెరిగిపోతోందని వైద్యుడు ఓంకార్‌నాథ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రధానాచార్యులు పి.నిర్మలాకుమారి అధ్యక్షత వహించారు. ప్లాస్టిక్‌తో దుష్పరిణామాలపై ఓంకార్‌నాథ్ అవగాహన కల్పించారు. యువత ప్లాస్టిక్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పెద్ద రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. ఒకటో ప్లాట్‌ఫాంపై సుమారు 55-60 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి మృతి చెంది కనిపించడంతో.. ప్రయాణికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వద్ద ఆధారాలు లేకపోవడంతో మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు రైల్వే ఎస్సై పి.సైమన్ తెలిపారు.

దోపిడీ కేసులో యువకుల అరెస్టు.. ఏలూరు గ్రామీణ: లిఫ్ట్ ఇస్తామని ఓ ప్రయాణికుడిని ద్విచక్ర వాహనం ఎక్కించుకుని.. నిర్జీవ ప్రాంతానికి తీసుకెళ్లి నగదు, ఫోన్ లాక్కున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. కైకలూరు మండలం చింతలమూడుకు చెందిన సాధార్ల బ్రహ్మం ఈ నెల 12 రాత్రి హైదరాబాద్‌లో రైలెక్కి బుధవారం తెల్లవారుజామున ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో దిగారు. అక్కణ్నుంచి అజంతా కూడలి వరకు నడిచివెళ్లారు. అక్కడ ఇద్దరు యువకులు మాట కలిపి, తాము కైకలూరు వెళ్తున్నామని ద్విచక్ర వాహనం ఎక్కించుకుని.. నగర శివారు పోణంగి రోడ్డులో అతడిని చితకబాది రూ.5,500, ఫోన్, బ్యాగ్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరానికి పాల్పడిన ఏలూరు తూర్పువీధికి చెందిన ఆనంద్ నగేశ్, జంపా పవన్‌కుమార్‌ను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.

యువతి అదృశ్యం.. ఉంగుటూరు: మండలానికి చెందిన పంతొమ్మిదేళ్ల యువతి చదువు పూర్తి చేసి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నెల 17న తల్లిదండ్రులు పనికి వెళ్లొచ్చేసరికి ఆమె కనిపించలేదు. ఎంత గాలించినా ఆచూకీ లేకపోవడంతో యువతి తల్లి శుక్రవారం చేబ్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో కూలీకి గాయాలు.. ఏలూరు గ్రామీణ: ఘంటావారిగూడేనికి చెందిన ఆర్.రాంబాబు స్థానిక కోకో తోటలో శుక్రవారం కాయలు కోసే పనికెళ్లారు. అక్కడ ఇనుప కత్తి విద్యుత్తు తీగకు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన రాంబాబును సహచర కూలీలు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

కొండ చిలువ హతం.. ఉంగుటూరు: స్థానిక కాలువ గట్టు పక్కనున్న పశువుల పాక వద్ద సుమారు పదడుగుల పొడవున్న కొండ చిలువ రోడ్డు దాటుతోంది. స్థానికులు గమనించి కర్రలతో కొట్టి హతమార్చారు.

సుందరీకరణ.. లోపించిన నిర్వహణ!

తంగెళ్లమూడి కూడలిలో..

జూట్ మిల్లు వద్ద కళ తప్పిన తెలుగుతల్లి విగ్రహం

ఏలూరులోని ప్రధాన కూడళ్లు కళావిహీనంగా తయారయ్యాయి. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జూట్ మిల్లు, అశోక్‌నగర్, తంగెళ్లమూడి కూడళ్లలో ఇటీవల నగరపాలక సంస్థ అధికారులు తెలుగుతల్లి విగ్రహం, నాలుగు సింహాలు, పూర్ణకుంభం చిహ్నాలు ఏర్పాటు చేశారు. అక్కడ ఫౌంటేన్ నిర్మించారు. తొలినాళ్లలో విద్యుద్దీప కాంతులు, నీటి సోయగాలతో కూడళ్లు కళకళలాడాయి. ప్రస్తుతం అవేమీ లేకపోవడంతో కళ తప్పాయి. అధికారులు స్పందించి ప్రధాన కూడళ్లలో పూర్వ వైభవం తేవాలని నగరవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

మురుగు కదలక.. దుర్గంధం వీడక

పెదపాడు మండలం వట్లూరు సమీప ఏడుతూముల కూడలిలోని వంతెన వద్ద గుర్రపు డెక్క పేరుకుపోయింది. వట్లూరు పరీవాహకంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రవహించే మురుగునీరంతా డ్రెయిన్‌కు చేరుతోంది. ఏడుతూము కూడలిలోని వంతెన వద్ద గుర్రపుడెక్క భారీగా పెరిగిపోవడంతో.. ప్రవాహానికి అడ్డంకిగా మారుతోంది. మురుగు ముందుకెళ్లక రోజుల తరబడి నిలిచిపోవడంతో తీవ్ర దుర్గంధం వస్తోంది. ఈ ప్రయాణించే వాహనదారులు, పొలాలకెళ్లే రైతులు, కూలీలు ముక్కులు మూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి గుర్రపుడెక్క తొలగించాలని వారు కోరుతున్నారు. డ్రెయినేజీశాఖ ఏఈ అచ్యుతరామయ్య వివరణ కోరగా.. వంతెన వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, పెదపాడు**

నష్టపరిహారం అందజేతకు ఆదేశం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరుకు చెందిన పల్లి శిరీషదేవి, ఆమె కుమార్తె అలేఖ్యతో కలిసి మే 17న ముంబయి వెళ్లేందుకు విమాన టికెట్లు బుక్ చేసుకున్నారు. గన్నవరం నుంచి హైదరాబాద్, అక్కణ్నుంచి ముంబయికి వేర్వేరు విమానాల్లో వెళ్లాల్సి ఉంది. గన్నవరంలో బయల్దేరాల్సిన ఎయిరిండియా విమానం ఆలస్యం కావడంతో.. ముంబయి వెళ్లే విమానం మిస్సయింది. దీనిపై బాధితురాలు జిల్లా వినియోగదారుల వివాదాల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన కమిషన్ బాధితురాలికి నష్ట పరిహారం రూ.50 వేలు, ఖర్చులకు మరో రూ.10 వేలు చెల్లించాలని ఎయిరిండియా యాజమాన్యాన్ని ఆదేశించింది. నాలుగు వారాల్లోపు నగదు చెల్లించని పక్షంలో మరో రూ.10 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని కమిషన్ అధ్యక్షుడు ద్రోణంరాజు కోదండ రామమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు.

పాస్‌పోర్టు పోయినది

పోలుమాటి దేవి, W/o. చిల్లి నాని, వయస్సు 40, D.No. 1-205, కాశిపాడు గ్రామం, గణపవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, A.P., Pin: 534196 చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. X9997889 (issued by passport office: Visakhapatnam). కాశిపాడు నుండి పిప్పర సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. తరువాత ఎంతవెదికినా దొరకలేదు. దొరికినవారు పై అడ్రసుకు లేదా క్రింది సెల్ నెంబరుకు ఫోన్‌చేసి అందజేయగలరు.

సెల్: 95156 78455

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

ప్రారంభమైన తాత్కాలిక రహదారి పనులు

విద్యుత్తు స్తంభం తొలగింపు పనులు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు-జంగారెడ్డిగూడెం మార్గంలో ఆడమిల్లి వద్ద వంతెన కుంగిన నేపథ్యంలో భారీ వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో ద్వారకాతిరుమల మీదుగా దారి మళ్లించారు. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చొరవతో తాత్కాలిక వంతెన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు కావడంతో శుక్రవారం పనులు ప్రారంభించారు. మళ్లింపు దారి ఏర్పాటుకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించారు. డైవర్షన్ రోడ్డు నిర్మాణం అనంతరం 2 ఖానాలతో వంతెన నిర్మాణం చేపడతారని ర.భ.శాఖ ఏఈ సుందరరావు తెలిపారు.

104 వైద్య సేవలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలో ఆడమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం 104 సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఎక్కువగా గర్భిణులు వచ్చారని వైద్యాధికారిణి శ్రీసుమ తెలిపారు.

ఉత్సాహంగా విద్యార్థి నాయకుల ఎన్నికలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పరింపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్నికలు శుక్రవారం సందడిగా సాగాయి. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మి, పవన విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన నమూనా ఎన్నికల్లో బాలికలు ఓటర్లుగా పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహం కనబర్చారు. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యంలో జరిగే సాధారణ ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే నమూనా ఎన్నికల ఉద్దేశమని ప్రధానోపాధ్యాయిని ఉమాదేవి వెల్లడించారు.

శాకంబరిగా అమ్మవారు

కొయ్యలగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో..

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. బయ్యనగూడెం శ్రీచక్ర సహిత కనక దుర్గమ్మ ఆలయంలో శాకంబరి అలంకరణలో అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. కొయ్యలగూడెం వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కూరగాయలు, ఆకుకూరలు, వివిధ రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించారు. రాజవరంలో అమ్మవారికి గ్రామస్థులు 21 రకాల మిఠాయిలు, చలివిడి, చీర, పసుపు కుంకుమలతో ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించే సారెను గ్రామంలో మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు.

లలితాపరమేశ్వరికి సారె సమర్పణ

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట శ్రీలలితా పీఠంలో లలితాపరమేశ్వరి అమ్మవారికి భక్తులు ఆషాఢ సారె సమర్పించారు.

నూకాలమ్మ ఆలయానికి విరాళం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన కర్పూరం త్రివిక్రమరావు కుటుంబ సభ్యులు రూ.25,116 విరాళం అందించారని ఆలయ శాశ్వత కమిటీ ఛైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. గంగానమ్మ ఆలయంలో అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించారు. రామచంద్రపురంలోని రామాలయం నుంచి ఆరోగ్యనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చిన మహిళలు సారె సమర్పించారు. అమ్మవారికి క్షీరాభిషేకం జరిగింది. తెదేపా సీనియర్ నేత పరిమి సత్యనారాయణ, క్షత్రియ సేవాసమితి ప్రతినిధి దండు ధనరాజు పాల్గొన్నారు.

ఏడాది కాలంలో రూ.3 కోట్లు సాయం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ.3 కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. ఈ సందర్భంగా నాలుగు మండలాలకు చెందిన 54 మందికి రూ.45లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు.

నల్లరిబ్బన్లతో విధులకు హాజరు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: వివిధ శాఖల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చింతలపూడిలో వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం నల్ల రిబ్బన్లతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే తాము సమ్మెబాట పడతామని చెప్పారు.

దృష్టి పెడితే.. ప్రగతి పరుగే..!
మంత్రి పర్యటనపై గిరిజనం ఆశలు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన్యం గ్రామాల్లో ప్రగతికి బాటలు పరచుకున్నాయి. శనివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తొలిసారి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలు మరిన్ని పరిష్కారం అవుతాయని మన్యం ప్రజలు ఆశిస్తున్నారు. ఆమె దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై విన్నవించేందుకు సిద్ధం అవుతున్నారు.

ఖాళీలు భర్తీ చేస్తేనే.. గత ప్రభుత్వం మన్యం ప్రాంతాన్ని, ఐటీడీఏను తీవ్ర నిర్లక్ష్యం చేసింది. ప్రతి మూడు నెలలకు జరగాల్సిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని మొక్కుబడి తంతుగా మార్చేసింది. 2023 ఆగస్టులో చివరి సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుని ఉద్యోగం 2022 జులై నుంచి భర్తీకి నోచుకోక ఇన్‌ఛార్జితో నడిపిస్తున్నారు. దీంతోపాటు ప్రాజెక్టు వ్యవసాయాధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఉద్యోగాలూ ఇన్‌ఛార్జిలతో నడుస్తున్నాయి.

ముంజులూరు రహదారి ఇలా..

దోమ తెరల కోసం.. మన్యంలో రోజు రోజుకు మలేరియా కేసులు పెరుగుతున్నాయి. ఈ ఏడాది ఇంతవరకు జిల్లా మొత్తం మీద 454 మలేరియా కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. వీటిలో మన్యంలోనే 448 కేసులు ఉన్నాయి. దోమల బారిన పడకుండా దోమతెరలు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

అటవీ శాఖ అభ్యంతరాలతో వేలేరుపాడు, బుట్టాయగూడెం మండలాల సరిహద్దున మారుమూల ప్రాంతంలోని మోదెల కొండరెడ్డి తెగ ఆదివాసీ గిరిజనులకు పీఎం జన్‌మన్ పథకం కింద గృహాలు మంజూరయ్యాయి. అటవీ శాఖ అధికారుల అభ్యంతరాలతో పునాదుల స్థాయిలో నిలిచిపోయాయి. ఆ గ్రామానికి విద్యుత్తు, సరైన దారి సదుపాయాలు కొరవడ్డాయి. 28 కుటుంబాలు గ్రామంలో జీవనం సాగిస్తున్నాయి.

దారులు కోతకు గురై.. బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లోని పలు మారుమూల గ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి. అత్యవసర సమయాల్లో వైద్యానికి ఆసుపత్రికి వెళ్లేందుకు ప్రాణాంతక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ముంజులూరు, గోగుమిల్లి, ఉర్రింక, గిన్నెపల్లి, గెడ్డపల్లి తదితర గ్రామాల రహదారులు వర్షాలకు కోతకు గురయ్యాయి. 'పులిరాముడుగూడెం నుంచి ముంజులూరు మీదుగా గోగుమిల్లికి తారురోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే పనులు చేపడతాం' అని పంచాయతీరాజ్ పీఐయూ విభాగ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? పోలవరం పెద్ద రామాలయం పరిసరాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. **-ఎంటీవీ సుబ్బారావు**
✔ కోతుల సమస్యపై సర్పంచితో మాట్లాడి పరిష్కరిస్తాం. **- టి.విజయకుమారి, ఇన్‌ఛార్జి కార్యదర్శి, పోలవరం.**
చింతలపూడి, న్యూస్‌టుడే: ? సమస్య: పాతిమాపురంలో వీధిదీపాలు వెలగక రెండు నెలలు అవుతోంది. **-శ్రీకాంత్**
✔ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, పాతిమాపురం.**
చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి నుంచి తీగలవంచ వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్తు స్తంభాలు, తీగలకు చెట్లపాదులు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. **- శేఖర్ చౌదరి, తీగలవంచ.**
✔ విద్యుత్తు లైన్లు, స్తంభాలు, తీగలకు అల్లుకున్న పాదులు వెంటనే తొలగిస్తాం **-రాంబాబు నాయక్, ఏడీఈ.**

నిలిచిన ఆర్టీసీ బస్సు

రహదారిపై ప్రయాణికుల పడిగాపులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆర్టీసీ బస్సు మార్గమధ్యంలో మొరాయించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని శుక్రవారం ఏలూరు బయలుదేరింది. మండలంలోని గురవాయిగూడెం గ్రామం వద్దకు వెళ్లే సరికి బ్రేకులు సరిగా పనిచేయడం లేదని చోదకుడు బస్సును నిలిపివేసి డిపో అధికారులకు సమాచారం అందించడంతో వేరొకటి పంపించి ప్రయాణికులను తరలించారు. 'బస్సును మెకానిక్‌లు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే బయటకు పంపాం. బ్రేకులు బాగానే పనిచేస్తున్నాయి. వెంటనే మరొక రూటుకు బస్సు పంపాం. ఒప్పంద చోదకుడు కావడంతో కొంత కంగారు పడి నిలిపి వేశాడు.'. అని జంగారెడ్డిగూడెం డీఎం గంగాధరరావు తెలిపారు.

సిరి ధాన్యాల సాగుకు ప్రోత్సాహం

మినుము విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

పోలవరం, న్యూస్‌టుడే: సిరి ధాన్యాల సాగుపై మక్కువ చూపించే రైతులకు ప్రభుత్వం నుంచి విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు ఉచితంగా అందిస్తామని మండల వ్యవసాయాధికారి కె.రాంబాబు చెప్పారు. వింజరం గ్రామ సచివాలయంలో శుక్రవారం ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తలు కె.ఫణికుమార్, ఎన్.నాగేంద్రబాబులు సిరి ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ విబిఎన్-8, పీయు-31, టిబిజి-104 మినుము రకాల లక్షణాలు, వాటి దిగుబడులు, యాజమాన్య పద్ధతులు, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. 50 శాతం రాయితీపై వచ్చిన మినుము విత్తనాలను సర్పంచి వెంకటలక్ష్మి రైతులకు అందజేశారు.

వార్డు కమిటీలు ఏకగ్రీవం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : జంగారెడ్డిగూడెం పట్టణంలో ఒకటి నుంచి 11 వార్డులకు తెదేపా కమిటీల ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవమైనట్లు పట్టణ పరిశీలకుడు పెన్మెత్స త్రినాథరాజు పేర్కొన్నారు. పట్టణ తెదేపా కార్యాలయంలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న త్రినాథరాజు మాట్లాడుతూ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. వార్డు కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యటన ఏర్పాట్లపై పరిశీలన

పనులు పరిశీలిస్తున్న బొరగం శ్రీనివాసులు

కొయ్యలగూడెం గ్రామీణ,బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మంత్రి గుమ్మడి సంధ్యారాణి పర్యటనను పురస్కరించుకుని కొయ్యలగూడెం తారకరామనగర్‌కు చెందిన గిరిజన ఆవాస ప్రాంతాలను ఏపీ ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. శనివారం మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట తెదేపా నాయకులు పారేపల్లి రామారావు, జ్యేష్ఠ రామకృష్ణ, ఆకుల అరుణ, బొబ్బర చినరాజు తదితరులు ఉన్నారు. అంతకుముందు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ మంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి కె.సురేష్‌కు పలు సూచనలు చేశారు. ✦ పోలవరం ఏఎంసీ ఛైర్మన్‌గా కొత్తగా నియమితులైన పొట్టా రామారావు బూసరాజుపల్లిలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో బొరగం శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసులు ఆయన్ను అభినందించారు.

సచివాలయాల ఉద్యోగుల బదిలీలు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని 14 సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 129 మంది ఉద్యోగులకు గాను ఇప్పటి వరకు జరిగిన బదిలీల్లో 62 మందిని రిలీవ్ చేసినట్లు ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాసబాబు చెప్పారు. ఇందులో వెల్‌ఫేర్, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్‌లు, వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధకశాఖ సిబ్బంది, మహిళా పోలీసులు ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 52 మంది సచివాలయాల ఉద్యోగులు ఇతర మండలాల నుంచి వచ్చి బాధ్యతలు తీసుకున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బీమా పథకాలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు, ఎస్‌బీఐ మేనేజర్ భీమశంకరరావు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రాత పుస్తకాల పంపిణీ

లింగపాలెం, న్యూస్‌టుడే: శింగగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత దిడ్ల యాంజిలో రాత పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఎంఈవోలు రామారావు, రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథా పట్టదా?

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: తాట్కూరుగొమ్ము పంచాయతీ వసంతవాడలో తాగు నీటి ట్యాంకు వద్ద నిత్యం వృథాగా తాగునీరు పోవడంతో గ్రామస్థులకు మంచినీటి కొరత ఏర్పడుతుంది. రెండు చోట్ల పైపులు పగిలి మంచినీరు పట్టుకోకముందే ట్యాంకు ఖాళీ అవుతోంది. పరిసరాల్లో నీరు నిలవడంతో ముురుగు పారక దుర్వాసన, దోమలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శి అంజలి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

దారి.. ప్రమాదకరంగా మారి!

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కొర్రాజులగూడెం-కొత్తూరు గ్రామాల మధ్యనున్న పంచాయతీరాజ్ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. సుమారు 3 కి.మీ. దూరం గల ఈ రహదారిని గత 20 ఏళ్ల కిందట నిర్మించగా భారీ వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతింది. కల్వర్టులు కోతకు గురవడంతోపాటు రాళ్లు లేచిపోయి కనీసం నడవడానికి వీలు లేకుండా తయారైంది. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు దగ్గరగా ఉండే ఈ రహదారిలో ప్రమాదాలు సంభవించి పలువురు వాహనచోదకులు గాయాల పాలయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో ఎం.శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలో బాగు చేయిస్తామన్నారు.

పాఠశాల ముందు ఇలా.. ఆడుకునేదెలా?

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వేలేరుపాడు మండలంలోని కోయమాధారం పాఠశాల మైదానంలో గడ్డి, రాళ్లు ఉండటంతో విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే బురద ఏర్పడి నడవడానికి సైతం వీలు లేని పరిస్థితి నెలకొంటుంది. ఉపాధ్యాయులకు అనేక సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గడ్డిని తొలగించి మైదానాన్ని శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు.

గ్రామీణుల్లో చైతన్యం తీసుకొద్దాం

బుట్టాయగూడెంలో చెత్త సేకరణను పరిశీలిస్తున్న శ్రీహరి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను విభజించి పంచాయతీ సిబ్బందికి అందించడంపై ప్రజలకు మరింత అవగాహన పెంపొందించాలని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి ఆదేశించారు. బుట్టాయగూడెం, కంసాలికుంట గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించి, పంచాయతీ సిబ్బంది గృహాలు, వీధుల్లో చెత్త సేకరించడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి, పొడి చెత్తను బాధ్యతగా వేరు చేసి ఇవ్వడంపై గ్రామాల్లో చైతన్యవంతులను చేయాలన్నారు. వేరు చేసి ఇవ్వకపోవడం వల్ల దుర్వాసన రావడంతో పాటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. తడి చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రాల్లో వానపాముల ఎరువును తయారు చేసి రైతులకు విక్రయించడం వల్ల పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని సూచించారు. ఎంపీడీవో కుంజా జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఉప్పే దేవప్రియుడు, సర్పంచి తెల్లం వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఈవో శ్రీహరి జీలుగుమిల్లి మండలం పి.రాజవరం గ్రామాన్ని సందర్శించారు. చెత్త సేకరణ ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉండి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. ఎంపీడీవో నిఖిల్ మధు శరణ్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారుల బిల్లుల నమోదుకు ప్రాధాన్యం

సిబ్బందితో మాట్లాడుతున్న ఈఈ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : హౌసింగ్ లబ్ధిదారులు తమ ఇంటి బిల్లులు సకాలంలో నమోదు చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని జంగారెడ్డిగూడెం ఈఈ కేవీవీ సత్యప్రసాద్ కోరారు. స్థానిక డీఈ కార్యాలయంలో శుక్రవారం డివిజన్ పరిధిలోని హౌసింగ్ డీఈవోలతో ఈఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో లబ్ధిదారులు కట్టుకున్న ఇళ్లకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. సమావేశంలో మేనేజర్ పెంటయ్య, డివిజనల్ అధికారి సుభాని తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి

చింతలపూడి, న్యూస్‌టుడే: బదిలీల తర్వాత కేటాయించిన రైతుసేవా కేంద్రాల్లో చేరి విధులు నిర్వర్తిస్తున్న వీఏఏలు ఆయా గ్రామాలపై త్వరగా పట్టు సాధించాలని వ్యవసాయశాఖ జేడీ హబీబ్ బాషా అన్నారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో వీఏఏలతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలు కార్డులు, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, అన్నదాత సుఖీభవ పథకాలపై చర్చించారు. అనంతరం స్థానిక బ్యాంకులకు వెళ్లి రైతులకు రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో ఏడీ సుబ్బారావు, ఏవో మురళీకృష్ణ పాల్గొన్నారు.

విరిగిపడిన విద్యుత్తు స్తంభం

టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండలం మక్కినవారిగూడెంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్తు స్తంభం విరిగిపడింది. ఈ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు శుక్రవారం ఉదయం విరిగిన స్తంభం తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు.

కొన్ని పూర్తి.. మరికొన్ని అసంపూర్తి..
సా..గుతున్న వంటశాలల నిర్మాణాలు

ఎల్ఎన్డీపేట ఉన్నత పాఠశాలలో ఇలా..

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలంలోని ఎయిడెడ్ పాఠశాలలో 2017-18 సంవత్సరంలో సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా రూ.6 లక్షలతో వంటశాలల నిర్మాణం చేపట్టారు. ఒక్కోదానికి రూ.1.50 లక్షలు మంజూరు చేశారు. వింజరం, గార్లగొయ్యి గ్రామాల్లోని పాఠశాలల్లో వాటి నిర్మాణం పూర్తిచేయగా రేపల్లెవాడ, ఎల్ఎన్డీపేట గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాలు గడిచినా అసంపూర్తి పనులు పట్టించుకోకపోవడంతో అప్పటి వరకు చేసిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరులా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎల్ఎన్డీపేటలో వర్షం కురిస్తే గ్రామస్థులు తరగతి గదుల కోసం వేసిన రేకుల షెడ్డులోను, లేకపోతే ఆరుబయట వంట చేసి మధ్యాహ్న భోజనం వండి పిల్లలకు వడ్డిస్తున్నారు. వందలాది మంది విద్యార్థులున్న పాఠశాలలో ఆరుబయట వంట చేసి పెట్టడం మంచిది కాదని, అసంపూర్తి పనులను తక్షణం పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. రేపల్లెవాడ ఎయిడెడ్ పాఠశాల శిథిలస్థితికి చేరడంతో సామాజిక భవనంలోకి పాఠశాల తరలించారు. దీంతో అక్కడ వంటశాల కట్టి ఉపయోగం లేకుండా ఉంది. వీటి నిర్మాణాలపై సర్వశిక్ష అభియాన్ పనుల పర్యవేక్షణ ఏఈ వీరాస్వామిని మాట్లాడుతూ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాళ్లు తేలి.. రాకపోకలకు కన్నీళ్లు

ఖండ్రికగూడెం రహదారి..

చింతలపూడి, న్యూస్‌టుడే: ఊటసముద్రం పంచాయతీలో మద్దిమత్తినవారి గూడెం, ఖండ్రికగూడెం గ్రామాల రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. దాదాపు 15 ఏళ్లుగా ఈ గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో స్థానికులు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ గ్రామాల్లో ఆయిల్ పాం సాగు ఎక్కువ కావడంతో ట్రాక్టర్లలో గెలలు తరలించేటప్పుడు ట్రక్కులు తిరగబడి గెలలు పడిపోయిన సందర్భాలు చాలానే ఉన్నాయి. యర్రగుంటపల్లి నుంచి ఊటసముద్రం వెళ్లే రహదారి కూడా అధ్వానంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. ఊటసముద్రం ప్రజలు ఏ పని కావాలన్నా యర్రగుంటపల్లి, చింతలపూడి వెళ్లాల్సిందే. ఈ రహదారులు తీవ్రంగా దెబ్బతినడంతో వాహనదారులతోపాటు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు.

యువతిపై దాడి.. ఐదుగురిపై కేసు

బాధితులను విచారిస్తున్న సీఐ

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం సీతానగరం గ్రామంలో 18 ఏళ్ల యువతిపై దాడి చేసిన ఘటన నేపథ్యంలో శుక్రవారం ఐదుగురిపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... గురువారం సాయంత్రం సీతానగరం గ్రామంలో షేక్ షమీరా, షేక్ అజ్మీర్ కుటుంబసభ్యులు పరస్పరం ఇళ్లపై రాళ్లు విసురుకోవడంతో వాగ్వాదం మొదలైంది. ఈ గొడవలో షేక్ షమీరాను అజ్మీర్ జుట్టు పట్టుకుని లాగి దాడి చేశాడు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం షేక్ సమీరా చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో చేరి ప్రాథమిక చికిత్స చేయించుకోంది. సమీరా శుక్రవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు షేక్ అజ్మీర్‌తో పాటు షేక్ హలీషా బేగం, షేక్ సిద్దియ్య, షేక్ వల్లీ, షేక్ సైదులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కర్రి సతీష్ తెలిపారు.

ప్లాస్టిక్ సంచులు అమ్మితే చర్యలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి పట్టణంలో ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేసినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నకుమార్ శుక్రవారం తెలిపారు. పలు దుకాణాల్లో తనిఖీలు చేసి 150 కిలోల ప్లాస్టిక్ సంచుల నిల్వలను గుర్తించి వారికి రూ.14వేల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ సంచుల నిషేధం అమల్లో ఉందని దుకాణదారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

జరిమానా సొమ్ము ఖజానాలో జమ

టి.నరసాపురం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండలంలో సారా కేసుల్లో బైండోవర్ ఉల్లంఘించిన వారికి ఇటీవల తహసీల్దార్ విధించిన జరిమానా సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శుక్రవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మధ్యాహ్నపువారిగూడెంకు చెందిన చిన్న సత్యనారాయణ, తెడ్లం గ్రామానికి చెందిన నక్కా ఏసు అనే ఇద్దరు వ్యక్తులు చెల్లించిన రూ.15వేలను చలానా రూపంలో ప్రభుత్వ ఖజానాలో జమచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పచ్చ తోరణంలా....

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి నుంచి రేచర్ల వెళ్లే మార్గం ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. చింతలపూడి దాటిన వెంటనే పచ్చని చెట్లు వరుసగా ఉండటంతో ప్రయాణికులు ఈ మార్గంలో సత్తుపల్లి వెళ్లడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దాదాపు రెండు కి.మీ దూరం వరకు ఈ చెట్లు వాహనదారులకు సాంత్వన చేకూరుస్తున్నాయి. ఉదయం, సాయంత్రం సమయాల్లో యువకులు చెట్ల వద్దకు వచ్చి సెల్ఫీలు దిగుతూ సరదాగా గడుపుతున్నారు. ఈ మార్గంలో ప్రధాన రహదారి అధ్వానంగా ఉన్నా... పచ్చని చెట్లు చల్లని వాతావరణాన్ని ప్రయాణికులకు అందిస్తున్నాయి.

పాఠశాల బస్సు దగ్ధం

కుక్కునూరు, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలకు చెందిన ఓ బస్సు అగ్నికి ఆహుతయింది. స్థానికుల కథనం ప్రకారం.. కుక్కునూరులోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు చోదకుడు ప్రతిరోజులానే గురువారం సాయంత్రం ఇబ్రహీంపేట పరిసర గ్రామాల విద్యార్థులను వారి ఇళ్ల వద్ద దింపేసిన తర్వాత బస్సును అడ్డరోడ్డులో పార్కుచేసి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత అకస్మాత్తుగా బస్సులో మంటలు చెలరేగాయి. గ్రామస్థులు లేచి చూసేసరికి బస్సు దగ్ధమవుతోంది. కుక్కునూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం తెలిపినా, ఆ వాహనం అక్కడకు చేరుకొనే సరికి బస్సు పూర్తిగా కాలిపోయింది.

నాటుసారా స్థావరంపై..

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం నామవరంలో నాటు సారా స్థావరంపై దాడిచేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శుక్రవారం తెలిపారు. ఈ దాడుల్లో భూక్య భాస్కరరావును అరెస్టు చేసి రెండు లీటర్ల సారా, 50లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. అతడికి బెల్లం సరఫరా చేసిన మహిళ భారతిని అరెస్టు చేసి ఆమె నుంచి రెండు లీటర్ల సారా, మూడు కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

డెంగీ నివారణపై ప్రదర్శన

లింగపాలెం, న్యూస్‌టుడే: జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా ధర్మాజీగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రియాంక ఆధ్వర్యంలో గ్రామంలో శుక్రవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు.

నిబంధనలు పాటించండి

చింతలపూడి, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించకుండా పాఠశాలల బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ క్రాంతి కుమార్ అన్నారు. పట్టణంలో పాఠశాల బస్సులను ఎస్సై సతీశ్‌తో కలిసి సీఐ శుక్రవారం ఉదయం తనిఖీలు చేశారు. పిల్లలను నిబంధనలకు అనుగుణంగా బస్సులో ఎక్కించాలని సూచించారు. అనంతరం డ్రైవర్లకు శ్వాస పరీక్షలు నిర్వహించారు.

గ్రామ సచివాలయం బోర్డు ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకా తిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామ సచివాలయానికి గత ప్రభుత్వంలో వేసిన రంగులను మార్చారు. ఆ భవనంపై గ్రామ సచివాలయం అని పేరు మాత్రం రాయలేదు. ఈ పరిస్థితిపై "ఇది సచివాలయమేనా?" శీర్షికన ఈ నెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. ఆ భవనంపై గ్రామ సచివాలయమని పేరు రాశారు.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

దాతల వితరణ అభినందనీయం

కృత్రిమ కాలు అందజేస్తున్న 'మానవత' ప్రతినిధులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రమాదాల్లో కాళ్లు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాల అమరికకు దాతల వితరణ అభినందనీయమని హీల్ సీఈవో కె. అజయ్ కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ పాఠశాలలోని కృత్రిమ అవయవ కేంద్రంలో గన్నవరానికి చెందిన మానవత స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారంతో శుక్రవారం ఓ మహిళకు కృత్రిమ కాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, మడుపల్లి బాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీమాతకు ఆషాఢ సారె సమర్పణ

పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు శ్యామలాంబ ఆలయ క్షేత్రంలోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారికి వెలమపేట వనితలు శుక్రవారం ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్యామలాంబ, పార్వతీ మాతలకు కుంకుమ పూజలు, సహస్ర శతనామావళి, నీరాజన మంత్రపుష్పం, విశేష పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో స్వయంగా తయారు చేసిన తీపి వంటకాలు, పట్టువస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమలను ఆలయానికి వచ్చారు. వారికి ఈవో వీఎన్‌కే శేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	కైకలూరు	:73060 88555
ముసునూరు	:93983 81268	కలిదిండి	:90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు స్టేట్ బ్యాంకు ఎదురుగా పంచాయతీ వీధి దీపం కొన్ని రోజులుగా వెలగడం లేదు. రైల్వేస్టేషన్‌కు ఇదే మార్గం కావడంతో ఇబ్బంది పడుతున్నాం. **- రాధ**

✔ కొత్త వీధి దీపంఏర్పాటు చేస్తాం. **- వై.ప్రసాద్, పంచాయతీ ఈవో**

రహదారి నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న శుభశేఖర్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యపడుతుందని ఎస్సై కె. శుభశేఖర్ తెలిపారు. నూజివీడు-విజయవాడ ప్రధాన రహదారిలో ఆగిరిపల్లి సమీపంలో పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని సూచించారు. మద్యం తాగి మితిమీరిన వేగంతో వాహనాలు నడపటం ద్వారా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వ్యాపారులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా దుకాణాలు నిర్వహించాలని, వాహనదారులు అవసరం దిశలో వాహనాలు నడపరాదని సూచించారు. మైనరు వాహనాలు నడపటం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనల్లో వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

గ్రామీణ వైద్యం.. గాలిలో దీపం

పూర్తికాని విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు

నూజివీడు, చాట్రాయి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలు చాలాచోట్ల పూర్తి కాలేదు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థ విధానాలతో అవి అక్కరకు రాకుండా పోయాయి. కొన్ని చోట్ల అద్దె భవనాల్లో ఏర్పాటు చేసిన క్లినిక్‌లకు అద్దె భారం తప్ప సేవలు లేవు. పూర్తయిన భవనాలు సక్రమంగా తెరుచుకోవడం లేదు. ఆయా క్లినిక్‌లలో పని చేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు నామమాత్రంగా హాజరవుతుండటంతో సమయానికి వైద్యం అందడం లేదు. ప్రస్తుతం గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. అందుబాటులో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడి ప్రజలు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 66 ఆయుష్మాన్ భారత్ కేంద్రాల నిర్మాణానికి అప్పటి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఒక్కో కేంద్రానికి రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణాలు ప్రారంభించారు.

నియోజకవర్గంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఇలా..

మండలం	మొత్తం ఆరోగ్య కేంద్రాలు	అంచనా వ్యయం (రూ.లక్షల్లో)	పూర్తి
నూజివీడు	21	436.80	06
ఆగిరిపల్లి	17	353.60	02
ముసునూరు	13	270.40	02
చాట్రాయి	15	312.00	03

చిన్నఆగిరిపల్లిలో చివరి దశలో ఆగిపోయిన పనులు

బిల్లులు మంజూరు కాక..

ఆరోగ్య కేంద్రాల నిర్మాణాన్ని గుత్తేదారులు మొదలు పెట్టారు. వైకాపా ప్రభుత్వం సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిపేశారు. నిర్మాణం పూర్తయిన కేంద్రాల్లో కొన్నే వినియోగంలో ఉన్నాయి. మరికొన్ని చోట్ల చిన్న చిన్న పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ కేంద్రాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ డీఈ కమల్ కిశోర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

లక్ష్మమ్మ, అంకమ్మలకు కుంకుమ పూజలు

చాట్రాయి, న్యూస్‌టుడే: ఆరుగొలనుపేటలోని లక్ష్మమ్మ, అంకమ్మ అమ్మవార్లకు శుక్రవారం మహిళలు మూకుమ్మడిగా సారె తీసుకువచ్చి ఆలయంలో సమర్పించారు. అనంతరం కుంకుమ పూజ నిర్వహించారు. ఆషాఢం పురస్కరించుకుని అమ్మవార్లు శాకంబరి అవతారంలో దర్శనమిచ్చారు.

కనకదుర్గాదేవికి.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెయ్యేరు బంటుమిల్లి రహదారిలోని కనకదుర్గ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ఆషాఢ మాస పూజలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పూలతో అలంకరించి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పిండి వంటలతో అమ్మవారికి సారె సమర్పించారు.

ప్రత్యేక అభిషేకాలు.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాస బహుళ అష్టమి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి లలిత సహస్ర కుంకుమార్చనలు, ప్రత్యేక అభిషేకాలు అర్చకుడు దేవులపల్లి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

వాన పలకరింత.. జనం పులకరింత

కైకలూరు, న్యూస్‌టుడే: గడిచిన వారం రోజులుగా భానుడి భగభగలకు ప్రజలు బెంబేలెత్తిపోయారు. శుక్రవారం తెల్లవారు జామున మండల వ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో జనం పులకరించారు. వర్షం ధాటికి పలు కాలనీల్లో అంతర్గత రోడ్లపై నీరు నిలిచి పలు కాలనీల వాసులు ఇబ్బందులు పడ్డారు. ఇక కైకలూరు తాలూకా కూడలిలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి చేరుకునే ప్రధాన మార్గంలో అడుగు లోతు నీరు నిలిచింది. దీంతో ప్రభుత్వ ఉప ఖజానా, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లేందుకు ఉద్యోగులు అవస్థలు పడ్డారు. ఆటపాక, గోనెపాడు, సింగాపురం, సీతనపల్లి, వరహాపట్నం తదితర గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసి రహదారిపై నీరు నిలిచింది.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

కోరుకొల్లులో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

కోరుకొల్లు(కలిదిండి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం తెలిపారు. కోరుకొల్లులో శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. 212వ బూత్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. నల్లిబోయిన భోగేశ్వరరావు, గమిడి వేణుగోపాల కృష్ణ, మీగడ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఆగిరిపల్లి మండలం తోటపల్లిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

పామాయిల్ సాగుకు అధిక ప్రోత్సాహకాలు

మాట్లాడుతున్న ఉద్యాన అధికారిణి హేమ

చాట్రాయి, న్యూస్‌టుడే: పామాయిల్ సాగుకు అధిక ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని, సస్య రక్షణలో సరైన రీతిలో పాటిస్తే మంచి దిగుబడులను సాధించవచ్చని నూజివీడు ఉద్యాన అధికారిణి ఎ.హేమ తెలిపారు. బూరుగుగూడెం గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పామాయిల్ సాగు విస్తీర్ణ పథకంలో మొక్కలను ఉచితంగా ఇస్తామని, అంతర పంటల సాగుకు నాలుగేళ్లకు 50 శాతం రాయితీ, ఎరువులు నిర్వహణ రాయితీ ఉందని తెలిపారు. చాట్రాయి మండలంలో 800 హెక్టార్లలో లక్ష్యం ఉండగా 550 హెక్టార్లకు రైతులు ముందుకు వచ్చారని తెలిపారు.

బాలికలకు బాసటగా శక్తి బృందం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు సక్రమమైన మార్గంలో నడుచుకోవాలని, చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై వీరభద్రరావు సూచించారు. ముదినేపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా ఆపదలో వచ్చే శక్తి బృందానికి తెలియజేయాలని సూచించారు. అనంతరం శక్తియాప్, సైబర్ క్రైమ్, యాంటీ ర్యాగింగ్ యాక్టు, మాదకద్రవ్యాల వినియోగంతో వచ్చే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్.ఎం. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ తీరుపై అసంతృప్తి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై ఎస్ఎంసీ కమిటీ ఛైర్‌పర్సన్ నెర్సు నాగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు అందించే గుడ్డును నూనెలో వేయించి ఉప్పు, కారం వేసి అందించాల్సి ఉండగా కేవలం ఉడకబెట్టి ఉప్పుకారం వేయడాన్ని ఆమె తప్పు పట్టారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.అనూరాధను ప్రశ్నించగా.. ఇప్పటికే ఏజెన్సీ నిర్వాహకులకు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించామన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపుదల చేయాలని ఎంఈవో-2 కె.నరేశ్‌కుమార్ సూచించారు. పెనుమల్లి, సంకర్షణపురం పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. భోజనం ఎలా ఉంటుంది, మెనూ అమలు చేస్తున్నారా..? విద్యార్థుల హాజరు, విద్యా కిట్ల సరఫరా వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

ఖాళీగా సర్వసభ్య సమావేశ వేదిక

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా పడిన ఘటన ఆగిరిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశానికి కేవలం ఆరుగురు ఎంపీటీసీ సభ్యులే హాజరయ్యారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు వేచి చూసిన ఎంపీడీవో బి.భార్గవి సమావేశాన్ని వాయిదా వేసినట్లు ప్రకటించారు. మొత్తం 18 మంది సభ్యుల్లో 14 మంది వైకాపా, నలుగురు తెదేపా వారు ఉన్నారు. అయితే 14 మంది వైకాపా సభ్యుల్లో ఆరుగురు సమావేశానికి వచ్చారు. తెదేపా సభ్యులెవరూ పాల్గొనకపోవడం గమనార్హం. దాంతో సమావేశానికి వచ్చిన ఉద్యోగులు సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూసి వెనుదిరిగి వెళ్లారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7.30 నుంచి 9.30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎ. సత్యనారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేట, అమ్మవారి తోట, ఎంప్లాయీస్ కాలనీ, జంక్షన్ రోడ్డు, చిన్నగాంధీ బొమ్మ సెంటర్, కోనేరు పేట, పాతపేట, కొప్పుల వెలమపేట, బాపునగర్, రైతు బజారు, తిరువూరు రోడ్డు, ఆటోనగర్, భువనగిరి పేట, సబ్‌కలెక్టరు ఆఫీస్ రోడ్డు, యానాదుల కాలనీ, ఉషాబాలనగర్, కుమ్మరి పేట, ఢం ఢం గార్డెన్స్, అజరయ్యపేట, విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం

బాధ్యతలు చేపట్టిన ఛైర్మన్ వెంకటప్పయ్య

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వైవాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ఛైర్మన్‌గా వీరంకి వెంకట అప్పయ్య, సభ్యులుగా ఎన్.వీరరాఘవులు, టి.ప్రభాకర్‌లు బాధ్యతలు స్వీకరించారు. వారిని కూటమి నాయకులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. సంఘ కార్యదర్శి దొడ్డాకుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

త్రినాథరాజుకు సత్కారం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండల తెదేపా అధ్యక్షుడు పెన్మత్స త్రినాథరాజును వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ సామాజిక మాధ్యమాలు, ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలుపగా.. ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పీజేఎస్ మాల్యాద్రి, మండల తెదేపా నాయకులు, నియోజక వర్గ ఐలమ్మ రజక సేవా సంఘం నాయకులు, జనసేన నేతలు శుక్రవారం స్థానిక ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు.

తెదేపా నాయకుల అభినందనలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు ఏఎంసీ ఛైర్మన్‌గా ఎంపికైన కుంపటి అరుణ శుక్రవారం సాయంత్రం ఆగిరిపల్లిలో మండల తెదేపా నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు వారు శుభాకాంక్షలు తెలిపి ఆమెను అభినందించారు. మండల తెదేపా అధ్యక్షుడు నక్కన బోయిన వేణు, చిట్నేని శివరామకృష్ణ, మడుపల్లి గోపాల్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని సుంకొల్లులో రూ. 25 లక్షలతో నిర్మించనున్న రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి తెదేపా మండల అధ్యక్షుడు యనమదల వాసు గ్రామ పెద్దలు గురువారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐదేళ్ల వైకాపా పాలనలో తట్ట మట్టిని కూడా రహదారిపై పోయలేని పరిస్థితి అని విమర్శించారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	....
సత్యనారాయణ మినీ	ఓ భామ అయ్యో రామ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	సూపర్ మ్యాన్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	ది 100
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	జురాసిక్ వరల్డ్ రీబర్త్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తమ్ముడు
కైకలూరు: విజయలక్ష్మి జీ3	సూపర్‌మ్యాన్
మాగంటి సినిమాస్	మార్గన్
శ్రీవెంకటరమణ సినిమాస్	ఓ భామ అయ్యో రామ
ముదినేపల్లి: పూర్ణిమ	ఓ భామ అయ్యో రామ

కాస్త పట్టించుకోండి సారూ..!

వర్షపు నీటిలో రాకపోకలకు అవస్థలు పడుతున్న విద్యార్థులు

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: గత వైకాపా పాలన నాటి నుంచి కైకలూరు మండలం ఆటపాక ప్రభుత్వ జడ్పీ పాఠశాల సమీపంలో జాతీయ రహదారి దుస్థితి అధ్వానంగా ఉన్నా పట్టించుకునే నాథుడు కరవయ్యాడు. రోడ్డంతా గుంతలు పడి దారుణ స్థితికి చేరినా తూతూ మంత్రం పనులు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. రహదారి చెంతనే బాలికల జడ్పీ, ప్రభుత్వ జడ్పీ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు గుంతలమయమైన మార్గంలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఆటపాక, కైకలూరులోని పలు కాలనీలు, ఆచవరం గ్రామాల నుంచి సైకిళ్లపై పాఠశాలలకు వస్తున్నారు. పలువురు విద్యార్థినులు వర్షపు నీటిలో గుంతలు కనిపించక అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. మా బాధలు కాస్త పట్టించుకోండి మహాప్రభో అని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వాహనదారులు సైతం వాపోతున్నారు. దీనిపై ఎన్‌హెచ్ డీఈఈ సత్యనారాయణను సంప్రదించగా.. తారు వేసి రోడ్డు మరమ్మతులు చేసేలా చర్యలు చేపడతామన్నారు.

వినియోగంలోకి వచ్చేదెప్పుడో?

ముసునూరు, న్యూస్‌టుడే: ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో గుత్తేదారులకు సకాలంలో బిల్లులకు చెల్లించకపోవడంతో ఈ ఏడాది వేసవిలో తాగునీరు అందక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముసునూరు మండలంలోని గ్రామాలకు ఇంటింటికీ తాగునీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్ పథకం కింద తొలి విడత రూ.9 కోట్లతో 24 పనులు మంజూరయ్యాయి. పలుచోట్ల ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తయినా వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రధాన పైపులైన్ల విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్య వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. దాదాపు పనులు పూర్తయ్యాయని, వినియోగంలోకి తెస్తామని చెప్పారు. ఇటీవల రెండో విడత కింద రూ.3.7 కోట్లతో 8 పనులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

'పేదల సాగు భూములను జేసీ పరిశీలించాలి'

ముసునూరు, న్యూస్‌టుడే: రమణక్కపేట పేదల సాగు భూములను జాయింట్ కలెక్టర్ పరిశీలించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి వేముల బక్కయ్య డిమాండ్ చేశారు. రమణక్కపేటలోని వందలాది ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, దళిత పేదలు మూడు తరాలుగా మామిడి, మొక్కజొన్న, పెసర, కంది, నిమ్మ, అరటి తదితర పంటలను సాగు చేస్తూ చేస్తున్నారని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ పథకాల సాగు రికార్డుల్లో నమోదు కాక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నెల 21న ముసునూరు తహసీల్దారు కార్యాలయం వద్ద భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

5న విద్యుత్తు కార్యాలయాల ముట్టడి: సీపీఐ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ.. ఆగస్టు 5న కార్యాలయాలను ముట్టడిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి అక్కినేని వనజ తెలిపారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పునరాలోచించాలన్నారు. లేనిపక్షంలో బషీర్‌బాగ్ తరహా ఉద్యమ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ నివారణే ప్రభుత్వ ధ్యేయం

ముసునూరు, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా ఫ్లోరోసిస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బద్రీనాథ్ తెలిపారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్లోరోసిస్ వ్యాధిపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ సర్వేలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. భూగర్భ జలాలను వినియోగించకూడదని కేవలం శుద్ధి చేసిన రక్షిత నీటిని మాత్రమే తాగడానికి, వంటకు వినియోగించాలని సూచించారు.

నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఏడు సంవత్సరాలుగా జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. పలు సమస్యలను ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. సీఐటీయూ నాయకుడు రాజు పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత తరగతులు పునరుద్ధరించాలంటూ వినతి

విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఏపీసీ పంకజ్‌కుమార్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: దాకరం పాఠశాలలో ప్రాథమికోన్నత తరగతులు నిర్వహించాలని, లేకపోతే చాలామంది చదువుకు దూరమవుతారని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్‌కుమార్‌ను కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలల రద్దుపై గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'దూరాభారం.. మేమెళ్లలేం..' శీర్షికతో ప్రచురితమైన కథనంపై శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. అధికారుల అత్యుత్సాహంతో ప్రాథమికోన్నత తరగతుల విద్యార్థులు సుమారు 42 మంది ఉన్నా ముదినేపల్లి హైస్కూల్‌లో విలీనం చేశారని గ్రామస్థులు తెలిపారు. సర్పంచి జాస్తి రాజా మాట్లాడుతూ దాకరం, పేరూరు, పెయ్యేరుకు చెందిన విద్యార్థులు అందునా ఆడపిల్లలు కనీసం బస్సు సౌకర్యం సైతం లేకపోవడంతో పాటు అయిదు కిలోమీటర్ల మేర హైవేపై వెళ్లాల్సి వస్తుందన్నారు. నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమికోన్నత పాఠశాల తరగతులను పునరుద్ధరిస్తే విద్యార్థులను ఇక్కడ చేరుస్తామని చెప్పారు. అనంతరం వారంతా ప్రాథమికోన్నత తరగతులు నిర్వహించాలంటూ వినతిపత్రాన్ని అందించారు. దీనిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రాథమికోన్నత తరగతులు నిర్వహించేలా కృషి చేస్తానని ఏపీసీ తెలిపారు. ఎంఈవో-1, 2లు రామారావు, నరేశ్‌కుమార్, సీఆర్‌ఎంటీ జడ్డు నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి ఎంఈవోగా రామారావు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మండల ఎంఈవో-1గా కె.రామారావును నియమిస్తూ ఆర్జేడీ జి.నాగమణి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎంఈవో ఉద్యోగ విరమణతో ఈ పోస్టు ఖాళీ ఏర్పడింది. దాంతో లింగపాలెం మండల ఎంఈవో రామారావుకు ఆగిరిపల్లి ఎంఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఏం కొనలేం.. ఏం తినలేం

కూరగాయల ధరలు పైపైకి..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వాతావరణంలో వచ్చిన మార్పులతో కూరగాయల దిగుబడి తగ్గి గత కొన్ని రోజులుగా వాటి ధరలు పెరుగుతున్నాయి. ఒకటి రెండు కూరగాయల ధరలు గతంతో పోల్చుకుంటే కొంత తగ్గినా ఎక్కువ శాతం గణనీయంగా పెరిగాయి.

కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరల తోటలు సాగు చేస్తుంటారు. అయితే కొన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో నీటి ఎద్దడితో అవి ఎండిపోతున్నాయి. వీరంతా గుడివాడ, కైకలూరులోని రైతు బజార్లకు తీసుకువెళ్లి విక్రయిస్తున్నారు. దీంతో వీరికి రవాణా ఛార్జీలు భారమవుతున్నాయి. మరో పక్క కైకలూరు మినహా మిగిలిన మూడు మండలాల్లో రైతు బజార్లు లేక ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక ధరలు చెల్లించి వినియోగదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో ధరల పెరుగుదల వల్ల అటు సాగు చేసే రైతులు, ఇటు వినియోగదారులు ఇరువురు ఇబ్బందులు పడుతున్నారు.

నెలరోజుల వ్యవధిలో రెట్టింపు.. నెలరోజుల వ్యవధిలో కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో ప్రజలు కొనడానికి బెంబేలెత్తిపోతున్నారు. బహిరంగ మార్కెట్లులో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆకుకూరల ధరలు పెరిగినా నాణ్యమైన గోంగూర, తోటకూర, పాలకూర, చుక్కకూర లభించడం లేదు. వినియోగదారులు రూ.500 ఖర్చు చేసి కూరగాయలు కొనుగోలు చేసినా సంచి నిండటం లేదు.

నియోజకవర్గంలో ధరలు వివరాలు ఇలా..

కూరగాయలు	జూన్‌లో	ప్రస్తుతం (కిలో రూ.)
టమాటా	20	50
వంకాయ	30	60
బీరకాయ	40	60
పచ్చిమిర్చి	40	90
క్యారెట్	45	90
బంగాళాదుంప	30	60
బెండకాయ	30	50
దొండ	30	60

లార్వా కాలువలో పూడిక తీత

కలిదిండి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రధాన మురుగు కాలువలు బాగు చేయించడానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని డీసీ ఛైర్మన్లు పేటేటి సత్యనారాయణ, ముద్దం భోగేశ్వర రావు తెలిపారు. లార్వా కాలువ పూడిక తీత పనులు శుక్రవారం ప్రారంభించారు. రూ.22 లక్షల అంచనాతో ఉప్పుటేరు నుంచి వేమవరప్పాడు వరకు 11.6 కిలోమీటర్ల పూడిక తొలగిస్తామని డ్రెయినేజీ ఏఈ రామిరెడ్డి తెలిపారు. నీటి సంఘం అధ్యక్షుడు ఇమ్మానేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై మండవల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మండవల్లికి చెందిన గుడివాడ తాయారమ్మ(60) ఈ నెల 10న గురు పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని సాయిబాబా ఆలయానికి వెళ్లారు. పూజలు నిర్వహిస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకుని మంటలు వ్యాపించగా గమనించిన భక్తులు ఆర్పారు. ఈ ప్రమాదంలో తాయారమ్మ శరీరం కాలి తీవ్ర గాయాలవగా కుటుంబ సభ్యులు ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గురువారం రాత్రి ఆమె చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో హెడ్‌కానిస్టేబుల్ భద్రం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పాత గొడవలతో అల్లుడి కుటుంబంపై దాడి.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: పాత గొడవలను మనసులో పెట్టుకుని అల్లుడు, అతని తల్లిపై దాడి చేసిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకరవాడకు చెందిన ఈడే బాలాజీ కిరాణా దుకాణం నిర్వహించుకుంటూ జీవిస్తున్నారు. ఆయనకు భార్యతో మనస్పర్థలు ఉండటంతో వేర్వేరుగా ఉంటున్నారు. డ్వాక్రా రుణం చెరిసగం కట్టుకునేలా మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15న బాలాజీ మామ కె.నాగబాబు, ఆయన కుమారులు వరప్రసాద్, మహేశ్‌లు వచ్చి పాత గొడవలను పురస్కరించుకుని ఇనుప రాడ్డుతో దాడి చేశారు. బాలాజీ తల్లిని కర్రతో కొట్టి గాయపరిచారు. స్థానికులు వారిని 108లో గుడివాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. శుక్రవారం బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దోపిడీ కేసులో యువకుల అరెస్టు.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: లిఫ్ట్ ఇస్తామని ఓ ప్రయాణికుడిని ద్విచక్ర వాహనం ఎక్కించుకుని.. నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి నగదు, ఫోన్ లాక్కున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. కైకలూరు మండలం చింతలమాడుకు చెందిన సాధార్ల బ్రహ్మం ఈ నెల 12 రాత్రి హైదరాబాద్‌లో రైలెక్కి బుధవారం తెల్లవారుజామున ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో దిగారు. అక్కణ్నుంచి అజంతా కూడలి వరకు నడిచివెళ్లారు. అక్కడ ఇద్దరు యువకులు మాట కలిపి, తాము కైకలూరు వెళ్తున్నామని ద్విచక్ర వాహనం ఎక్కించుకుని.. నగర శివారు పోణంగి రోడ్డులో అతడిని చితకబాది రూ.5,500, ఫోన్, బ్యాగ్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరానికి పాల్పడిన ఏలూరు తూర్పువీధికి చెందిన ఆనంద్ నగేశ్, జంపా పవన్‌కుమార్‌ను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు.

(c) eenadu

శాకంబరి.. నమోస్తుతే!

బాలాత్రిపుర సుందరి అమ్మవారికి పండ్లు, కూరగాయలతో అలంకరణ

ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా కాకినాడ నగరం దేవాలయం వీధి లోని పురాతన బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. పది టన్నుల కూర గాయలు, ఆకుకూరలు, పండ్లతో అల యాన్ని, అమ్మవారిని అలంకరిం చారు. సంతచెరువులో కనకదుర్గ ఆలయం కూడా ఆకట్టుకుంది.
– న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

సంతచెరువు కనకదుర్గ ఆలయంలో

పోర్టులో ప్రతి కదలికపై ప్రత్యేక నిఘా: ఎస్పీ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ పోర్టు పరిసరాలు మొత్తం పర్యవేక్షించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రతి కదలికపై నిఘా ఉంచాలని ఎస్పీ బిందుమాధవ్ అన్నారు. కాకినాడ పోర్టు రక్షణపై ఎస్పీ ఆధ్వర్యంలో పోర్టు అధికారులు, కోస్ట్ గార్డ్, మెరైన్, కస్టమ్స్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, కేఎస్పీఎల్ అధికారులు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ తీర ప్రాంత గస్తీకి డ్రోన్లను వినియోగించనున్నట్లు తెలిపారు. పోర్టు పరిధిలో చమురు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తీర ప్రాంతంలో అనుమానాస్పద పడవలను గుర్తించి, వాటిని పూర్తిగా పరిశీలించాలని, నేరస్థులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కోస్ట్ గార్డ్, మెరైన్, కస్టమ్స్, లోకల్ పోలీసు విభాగాలు కలిసి ప్రతిరోజూ గస్తీ నిర్వహించాలని, ఎగుమతి, దిగుమతులపై నిఘా ఉంచాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి కాకినాడ పోర్టును పూర్తి భద్రత, రక్షణ కలిగిన ప్రాంతంగా మార్చాలన్నారు. కాకినాడ ఎస్డీపీవో పాటిల్ దేవరాజ్ మనీష్, పోర్టు అధికారి ధర్మశాస్త్ర, కేఎస్పీఎల్ ఎన్ఎల్ శ్రీనివాస్, కోస్ట్ గార్డ్ పోలీసు స్టేషన్ అధికారి దివాకరం, వాకలపూడి మెరైన్ పీఎస్ సీఐ కె. రామ్మోహన్‌రెడ్డి, పోర్టు సీఐ పి.సునీల్‌కుమార్, కస్టమ్స్ ఆఫీసర్స్ సచిన్ కుమార్, మాన్ మీనా, ఎస్పీఎఫ్ సీఐ శ్రీధర్, ఆర్ఐ ఎంఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ బిందుమాధవ్

21న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 21న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు కంపెనీల్లో టెక్నీషియన్, టెలీ సేల్స్ రిప్రెజెంటేటివ్, స్టోర్ మేనేజరు, అసిస్టెంట్ మేనేజరు, స్టోర్ ఎగ్జిక్యూటివ్, పర్సనల్ సెక్రటరీ, రిసెప్షనిస్టు, ఆడిట్ అసిస్టెంట్, కంటెంట్ రైటర్, ఆఫీసు బాయ్స్ పోస్టులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, సీఏ, బీటెక్, ఎంకాం ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆసక్తిగలవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

సాగు తరుణం.. కానరాని జలం

మెట్టలో ఖరీఫ్ గట్టెక్కేదెలా!

పరిశీలన

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం

ఓవైపు జలాశయాలన్నీ అరకొర నీటితో ఉన్నాయి. వర్షాలు తగినంతగా కురవడం లేదు. ఏలేరు నుంచి తాండవ వరకు వరుణుడి వైపే చూస్తున్నాయి. ఈ దఫా ఖరీఫ్ పరిస్థితి ఏమిటో తెలియక మెట్ట రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లు, ఇతర నీటి వనరులున్న చోట నారు, ఊడ్పులు అక్కడక్కడ జరుగుతున్నా అధికశాతం విస్తీర్ణం ప్రాజెక్టులపైనే ఆధారపడ్డాయి. ప్రత్తిపాడు మండలంలో 10వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సిన ఇ.గోకవరం సమీప మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు సుబ్బారెడ్డి సాగర్‌లో నీటిమట్టం 79 మీటర్లుగా ఉంది. పూర్తిస్థాయి మట్టం 87 మీటర్లు కాగా ఏజెన్సీ ఉపప్రణాళిక మన్యంలోని 40 చదరపు మైళ్ల విస్తీర్ణంలో కురిసిన వర్షం ఈ ప్రాజెక్టుకు చేరాలి. జులైలో గట్టిగా సెం.మీ. కూడా కురవలేదు. ఆగస్టు మొదటి వారంలో ఊడ్పులకు సుబ్బారెడ్డిసాగర్ జలాలు విడుదల చేయాల్సి ఉన్నా ఆ పరిస్థితి కనిపించడం లేదు.

సుబ్బారెడ్డిసాగర్‌లో పరిమితంగా నీరు

వాన రాకడ ఇంతే..!

కాకినాడ జిల్లాలో జులై 1 నుంచి 16వ తేదీ వరకు 92.54 మి.మీ. వర్షం కురవాలి. కేవలం 40.46 మి.మీ. కురిసింది. జూన్ 1 నుంచి జులై 16 వరకు వర్షం కురిసిన రోజులు 14 మాత్రమే..! మేలో 109.77కు 115.48 మి.మీ వాన పడగా వేసవి ఉపశమనానికే ఉపయోగపడింది.

పంపా దిగువన ఖాళీగా..

అన్నవరంలోని పంపా రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయి. తొండంగి మండలంలోని 12,005 ఎకరాలకు పంపా నుంచే సాగునీరు అందుతుంది. గరిష్ఠ నీటి మట్టం 105 అడుగులు కాగా ఈ ఏడాది కేవలం 91.5 అడుగులే ఉంది. ఇది ఎటూచాలని పరిస్థితి. కనీసం 101 అడుగులకు చేరి నీటిని విడుదల చేస్తే రైతులకు ప్రయోజనం. దీంతో ఆయకట్టు పరిధిలో కేవలం బోర్ల కింద మాత్రమే తక్కువగా వరినాట్లు వేశారు.

సాగుకు నోచుకోని పంపా దిగువున భూములు



జలాశయంలో తగ్గిన నీటి నిల్వలు

ఏలేరులోనూ అంతంతమాత్రమే..!

రుతుపవనాలు కరుణించక ఏలేశ్వరంలోని ఏలేరు ప్రాజెక్టుకు ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. ప్రాజెక్ట్‌పై ఆధారపడి మెట్టలో 53 వేల ఎకరాల సాగు జరగాలి. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 86.56 మీటర్లు (24.11 టీఎంసీలు). ప్రాజెక్టులో కేవలం 10.60 టీఎంసీల జలాలు మాత్రమే ఉన్నాయి. ఈ నిల్వల్లో 6 టీఎంసీలను కనిష్ఠ స్థాయిగా ఉంచాలి. నాలుగు టీఎంసీలనే సాగుకు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు, తాగునీటికి వినియోగించుకోవాలి. ఏలేరు నుంచి సాగుకు 1400 క్యూసెక్కులు, విశాఖకు 150 క్యూసెక్కుల వంతున సరఫరా చేస్తున్నారు. ప్రస్తుత నిల్వలను సాగుకే కేటాయించాలని మెట్ట రైతులు కోరుతున్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై తొలి అడుగు

నేటి నుంచి కలెక్టరేట్‌లో అమలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

జిల్లా పరిపాలనా కేంద్రం కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లేట్లు, సంచులు వంటివి శనివారం నుంచి వినియోగించవద్దని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ వారం 'అంతం-ప్లాస్టిక్ కాలుష్యం' అనే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం సూచించింది. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ నిషేధాన్ని శనివారం నుంచి అమల్లోకి తేనున్నారు. దీనిపై డీఆర్వో జె.వెంకటరావు శుక్రవారం విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ బాటిల్‌తో తాగునీరు వెంట తెచ్చుకుంటే ఆ ఉద్యోగికి ఆ రోజు సీఎల్‌గా పరిగణిస్తామని పేర్కొన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని మూడు క్యాంటీన్లలోనూ నిషేధం అమలు చేయనున్నారు. రీ-యూజ్ ప్లాస్టిక్ వస్తువులు మినహా, మిగతా ఏ ఇతర ప్లాస్టిక్ సామగ్రిని కలెక్టరేట్‌లో వినియోగించకూడదని ఆదేశాలు జారీ చేశారు.

కలెక్టరేట్‌లో వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, సామగ్రిని డంపర్ బిన్నులో వేసిన దృశ్యం

రూ.లక్షతో ఆర్వో ప్లాంటు

కలెక్టరేట్‌లో 100 మంది ఉద్యోగులున్నారు. సెలవు రోజు మినహా మిగతా అన్ని రోజుల్లో కలెక్టర్, జేసీ, డీఆర్వో జిల్లాస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ నెలకు సుమారు 7,500 వరకు ప్లాస్టిక్ నీటి సీసాలు వినియోగిస్తున్నారు. కార్యాలయ సిబ్బంది తాగునీటి అవసరాలకు నెలకు 200 ప్లాస్టిక్ బబుల్స్(20 లీటర్లవి) కొనుగోలు చేస్తున్నారు. వీటన్నింటికీ నెలకు రూ.25 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా వీటికి స్వస్తి పలకనున్నారు. రూ.లక్ష వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యంతో ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు నిర్ణయించారు. స్టీల్ సీసాలను కొనుగోలు చేయనున్నారు. సమీక్షల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు వీటినే వినియోగిస్తారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోనూ దీనిని అమలు చేస్తారు.

ఆదర్శంగా నిలవాలని..

ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని ఎప్పటి నుంచో ప్రభుత్వాలు సూచిస్తున్నా .. కార్యాచరణలోకి రావడం లేదు. ఈసారి కచ్చితంగా కలెక్టరేట్‌లో ప్రారంభించి, మిగతా శాఖలకు ఆదర్శంగా నిలవాలని భావిస్తున్నారు. కాకినాడ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో దశలవారీగా దీనిని అమలు చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ భావిస్తున్నారు.

అన్నవరంలో నెయ్యి పక్కదారి..

ఉప ప్రధాన అర్చకుడు, పరిచారకుడి సస్పెన్షన్

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానానికి చెందిన నెయ్యి పక్కదారి పట్టించిన వ్యవహారంలో ఉప ప్రధాన అర్చకుడు, సంభావన పరిచారకుడిని సస్పెండ్ చేస్తూ ఈవో వి.సుబ్బారావు శుక్రవారం ఆదేశాలిచ్చారు. వివరాలిలా ఉన్నాయి.. కొండ దిగువన తొలిపావంచాల వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఉప ప్రధాన అర్చకుడిగా చిట్టిం వి.ఎస్.ఎస్ హరగోపాల్ పనిచేస్తున్నారు. పూజకు వినియోగించే నెయ్యి దేవస్థానం స్టోర్స్ నుంచి ఈ ఆలయానికి రాగా.. అందులో మూడు డబ్బాలను (ఒక్కో డబ్బా 15 కేజీలు) గురువారం సొంత కారులో హరగోపాల్ తరలిస్తున్నారంటూ ఈవోకు ఫిర్యాదు అందింది. ఆయన ఆదేశాలతో అధికారులు చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించి వాస్తవమేనని నిర్ధారించారు. ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న సంభావన పరిచారకుడు ఎన్.ఎస్.సుబ్రహ్మణ్యం కృష్ణకుమార్ ఈ నెయ్యి డబ్బాలను హరగోపాల్ కారులో పెట్టారు. దీంతో హరగోపాల్‌తో పాటు ఆయనకు సహకరించిన కృష్ణకుమార్‌ను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఈవో ఆదేశాలిచ్చారు.

కడలి కోతకు చికిత్స!

ఉప్పాడ తీరంలో రక్షణ గోడకు కేంద్రం సానుకూలం

ఈనాడు, కాకినాడ: కాకినాడ జిల్లాలో ఉప్పాడ తీరం కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ తీర రక్షణపై చేస్తున్న ప్రకటనలు స్థానికుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. రూ.323 కోట్ల వ్యయంతో రక్షణగోడ నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉందని ఇటీవల ఎంపీ వెల్లడించారు. ఈనెల 30న దిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శితో జరిగే సమావేశంలో కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్, ఇతర ఉన్నతాధికారులతో కూడిన సబ్ కమిటీ పాల్గొననుంది. తద్వారా మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

సముద్రం కోతకు గురైన ఉప్పాడ గ్రామం

సాగరంలో కలిసిపోతూ..

కాకినాడ సాగర తీరంలో కెరటాల ధాటికి సుబ్బంపేట నుంచి ఉప్పాడ మీదుగా కోనపాపపేట వరకు మత్స్యకార గ్రామాలు మాయమవుతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో ఇళ్లు, ఆలయాలు, ఆస్తులు కడలిలో కలిసిపోయాయి. ఉప్పాడ కొత్తపల్లి రోడ్డు కోతకు గురవుతోంది. వీటి రక్షణకు గతంలో నిర్మించిన జియోట్యూబ్ చెల్లాచెదురైపోయింది. కొన్నేళ్లుగా సమస్య మరింత తీవ్రం కావడంతో స్థానికులంతా నేతలకు విన్నవిస్తూ వస్తున్నారు. వైకాపా హయాంలో కేంద్ర బృందం వచ్చి పరిశీలించినా పరిష్కారానికి అప్పటి నేతలు చొరవ చూపలేకపోయారు. పిఠాపురం నుంచి ఎన్నికైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉప్పాడ తీర రక్షణపై ప్రత్యేక దృష్టిసారించారు. శాశ్వత పరిష్కారం కోసం నిపుణులతో మాట్లాడి రక్షణ గోడ నిర్మాణానికి రూ.323 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. కేంద్రం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్తూ ఈ భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కృషిచేస్తున్నారు.

ప్రతిపాదనలు పరిశీలించి..

దేశవ్యాప్తంగా తీర ప్రాంతాల్లో కోత నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. పరిశీలించిన కేంద్రం విశాఖపట్నం, కాకినాడ జిల్లాల డీపీఆర్‌లను తుది దశ సమీక్షకు తీసుకున్నట్లు సమాచారం. ఉప్పాడ తీర ప్రాంతం ఎక్కువ కోతకు గురవడం, ఇళ్లు నేలమట్టమవ్వడంతో కాకినాడ జిల్లా అధికారులు ప్రతిపాదించిన డీపీఆర్ ఆమోదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మాధవ్ కూడా ఈ ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. సుబ్బంపేట నుంచి కోనపాపపేట వరకు సుమారు 15 కి.మీ మేర రక్షణ గోడ నిర్మించి మత్స్యకార గ్రామాలకు ముంపు ముప్పు నుంచి పరిష్కారం చూపనున్నారు.

రహదారిలో రక్షణ కరవాయే..

కాకినాడ నుంచి రాజమహేంద్రవరం రహదారిలో నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. గండేపల్లి మండలం రామేశ్వరంపేటలో ఏడీబీ రోడ్డు విస్తరణలో భాగంగా గత కొన్ని నెలలుగా పనులు జరుగుతున్నాయి. ఆ ప్రదేశంలో దుమ్ము, ధూళీ పైకి లేవకుండా గుత్తేదారులు రోజూ నీటితో తడపాల్సి ఉండగా కనీస రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కాకినాడ పోర్టుకు, రాజమహేంద్రవరం వెళ్లే వాహనదారుల కంటిలో ధూళి పడి వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గండేపల్లి

దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో..

పునఃవిచారణ పిటిషన్‌పై తీర్పు వాయిదా

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కాకినాడలో వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కేసులో పునఃవిచారణ చేసి, సప్లిమెంట్ ఛార్జిషీటు దాఖలు చేయడానికి 'సిట్' వేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. వాదోపవాదనలు విన్న రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు తదుపరి విచారణను ఈనెల 22కు వాయిదా వేసిందని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాంకేతిక ఆధారాలు, కాల్‌డేటా, టవర్ లొకేషన్, గూగుల్ టేకవుట్‌లను గత ప్రభుత్వ హయాంలో పరిగణనలోకి తీసుకోలేదన్నారు. కొందరు సాక్షులను విచారించకుండా లోపభూయిష్టంగా విచారణ చేశారని సుబ్రహ్మణ్యం తల్లి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. మృతదేహంపై 31 గాయాలు, మూడు అంతర్గత గాయాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఒక్కరే ఈ హత్య చేసే పరిస్థితి లేదని.. ఈ కేసులో ఇంకా ఎంతమంది నిందితులు ఉన్నారో గుర్తించాలని మృతుడి తల్లి కోరారన్నారు. శుక్రవారం వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణ వాయిదా వేసినట్లు వివరించారు. అనంతబాబు తన మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేయడం.. నాడు పోలీసులు సమగ్ర విచారణ చేయకపోవడంపై ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టడం తెలిసిందే.

పరిశ్రమల్లో భద్రతపై అప్రమత్తం : కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, తరుచూ మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీ నారాయణ అధ్యక్షతన జిల్లా సంక్షోభ నివారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ షాన్‌మోహన్ తన విడిది కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో చోటుచేసుకుంటున్న ప్రమాదాల దృష్ట్యా జిల్లాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా పరిశ్రమల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇక్కడ జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని, జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని చెప్పారు. జిల్లాలో 15 ప్రమాదకర పరిశ్రమలు గుర్తించామని చెప్పారు. అలారం, సెన్సార్లు, ఇతర భద్రత వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశించారు. అనంతరం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

(c) eenadu

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలంగాణ వివాహ పరిచయాలు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (19 జులై 2025, శనివారం), రేపు (20 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్‌లో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు (24 జులై 2025, గురువారం వరకు) అందుబాటులో ఉన్నాయి.

- మరిన్ని వివరాలకు 8008621414 & 8008001686 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సెలవులో జేసీ రాహుల్‌మీనా

కాకినాడ కలెక్టరేట్: జిల్లా సంయుక్త కలెక్టర్ రాహుల్‌మీనా సెలవులో వెళ్లారు. ఈ నెల 18 నుంచి 27 వరకు ఆయన వ్యక్తిగత పనుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి జింబాబ్వేలో పర్యటించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు అనుమతిస్తూ జీవో జారీ చేసింది. ఈనెల 28న ఆయన తిరిగి ఇక్కడ విధుల్లో చేరనున్నారు. ప్రస్తుతం ఆయన స్థానంలో ఇన్‌ఛార్జిగా ఎవరినీ నియమించలేదు.

APSRTC
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE (www.tender.apeprocurement.gov.in) for 1. Providing Cement Concrete Pavement at Mandal Bus Station Makavarapalem, Anakapalli District, 2. Construction of new Toilet Block at Bus Station, Tuni, Kakinada District, 3. Providing Cement Concrete Pavement to the Cut Outs drive way at Bus Station Pithapuram, Kakinada District, 4. Construction of Toilet Block at Staff Rest Room in Bus Station, Rajamahendravaram, East Godavari District, 5. Removing of damaged Roof Slab and Providing Galvalume Sheet Roofing in Bus Station at Ravulapalem, Konaseema District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NIT: Bid Document download Start Date & Time: 14.08.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time: 11.08.2025, 4.00 PM. Further details Ph. No. 9959224686 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 09/CCE/APSRTC/2025-26, DT. 17-07-2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

APSRTC
టెండరు ప్రకటన
[illegible]
Ro. E1/797(02)/2025/Dy.CPM/VJA, తేది:18-07-2025 Dy.CPM/VJA Zone

ఇండియన్ బ్యాంక్ Indian Bank
అన్నవరం బ్రాంచ్
రైల్వేస్టేషన్ రోడ్, అన్నవరం, కాకినాడ జిల్లా-533406
అనుబంధం – IV స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేది : 14-07-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అన్నవరం ఇండియన్ బ్యాంక్

గాలం.. తీస్తోంది మనుషుల ప్రాణం

● అటవీ ప్రాంతాలు.. పొలాల పరిసరాల్లో ఉచ్చులు

జగ్గంపేట గ్రామీణం, గోకవరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అడవులతో పాటు వన్యప్రాణుల సంరక్షణ కూడా కీలకం. అయితే పలువురు వేటగాళ్లు చట్టాలను ఎంత కఠినం చేసినా మారడం లేదు. వన్యప్రాణులను వేటాడుతూ గుట్టుచప్పుడు కాకుండా వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు. వీటిని పట్టుకోవడానికి అటవీ ప్రాంతాలతో పాటు పంటపొలాల పరిసరాల్లో బిగిస్తున్న ఉచ్చులు పశువులు, అమాయక రైతుల ప్రాణాలు బలిగొంటున్నాయి. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, రంపయర్రంపాలెం, కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం బావారం, నరేంద్రపట్నం, గోవిందపురం, మల్లిశాల, గండేపల్లి మండలం కె.గోపాలపురం సమీపంలోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట యథేచ్ఛగా కొనసాగుతోంది. జింకలు, దుప్పులు, కణుజులు, అడవి పందులను పట్టుకోవడానికి వేటగాళ్లు విద్యుత్తు తీగలతో కూడిన ఉచ్చులు బిగిస్తున్నారు. రాత్రివేళల్లో కొందరు వేటగాళ్లు నాటు తుపాకులతో అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ వన్యప్రాణులను వేటాడుతున్నారు.

అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ఉచ్చు

వేట తుపాకులు, ఐరన్‌బాల్స్‌తో..

గండేపల్లి మండలం కె.గోపాలపురం గ్రామంలో వన్యప్రాణులను వేటాడుతున్న నలుగురిని ఇటీవలే పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకరు పరారుకాగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి వేటకు ఉపయోగించే నాటుతుపాకీతో పాటు ఇనుపగుళ్లను స్వాధీనం చేసుకున్నారు. గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో రాత్రివేళల్లో వేటకు వెళుతున్న ఓ వ్యక్తిని గతంలో పోలీసులు అదుపులోకి తీసుకొని అతని నుంచి తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

ఇవిగో ఉదాహరణలు..

వన్యప్రాణులను వేటాడేందుకు అటవీ ప్రాంతాల్లో సన్నని ఇనుపతీగలకు విద్యుత్తు సరఫరా వచ్చేలా ఏర్పాట్లు చేస్తారు. కంటికి కనిపించని విధంగా బిగించే ఉచ్చులను గమనించక మూగజీవాలతో పాటు తరుచుగా స్థానిక రైతులు బలవుతున్నారు. ● 2025 జూన్ 23న జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యు.వి.శివనాగబాబు సిబ్బందితో కె.గోపాలపురం శివారులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి నాటు తుపాకీ, రెండు మోటారు సైకిళ్లు, ఐరన్‌బాల్స్, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల వేటకు వీరు వెళుతున్నట్లు సమాచారం రావడంతో జి.నాగార్జున, ఎం.రాంబాబు, జి.సత్తిబాబులను పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యాడు. ● గత ఏడాది డిసెంబర్‌లో జగ్గంపేట మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన పోతురాజు తలుపులయ్య అనే వ్యక్తి విద్యుత్తు ఉచ్చులో పడి మృతిచెందాడు. ● 2024 జనవరి 12న జగ్గంపేట మండలం కాండ్రేగుల సమీపంలో అడవి పందుల కోసం అమర్చిన ఉచ్చులోపడి ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మేకల కార్తీక్ (24) ప్రాణాలు కోల్పోయాడు.

కఠిన చర్యలు తప్పవు..

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు. గతంలో వేటగాళ్లను పట్టుకుని కేసులు నమోదుచేశాం. ఉచ్చులను ఏర్పాటుచేసే వారిని పట్టుకోవడానికి నిఘా కొనసాగుతోంది. అడవి జంతువులను వేటాడినట్లు రుజువైతే మూడేళ్లకు పైగా జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

- శ్రీనివాసరావు, ఫోక్సుపేట రేంజర్

రచయిత సాధు సుబ్రహ్మణ్యశర్మ కన్నుమూత



గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రముఖ రచయిత సాధు సుబ్రహ్మణ్యశర్మ(95) శుక్రవారం కాకినాడలో కన్నుమూశారు. ఆయన రాసిన బంకోలా నవల ఎంతో ప్రసిద్ధి చెందింది. పరిశ్రమలశాఖ విశ్రాంతి ఉద్యోగి అయిన సుబ్రహ్మణ్యశర్మకు అయిదుగురు పిల్లలు ఉన్నారు. ఆయన భార్య గతంలో చనిపోయారు. తెలుగు, ఆంగ్లంలో 10 పుస్తకాలు రాశారు. కోరంగి ఓడరేవు నేపథ్యంగా, 18వ శతాబ్దంలో మత్స్యకారుల జీవితాలను ఆధారంగా రాసిన బంకోలా(సాగర తీరంలో దీపస్తంభం) నవల సుబ్రహ్మణ్యశర్మకు ఎంతో పేరు తెచ్చింది. ఈయన మూడు గదుల ఇల్లు అద్దెకు తీసుకుని, సాధు మెమోరియల్ పేరుతో ప్రైవేటు గ్రంథాలయం నిర్వహించి సాహితీలోకానికి సేవలు అందించారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

కొనసాగుతున్న శ్రీసంస్థాన్ భూముల కౌలు వేలం

తొండంగి, న్యూస్‌టుడే: పిఠాపురం శ్రీసంస్థాన్ ఈవో శ్రీరాములు ఆధ్వర్యంలో తొండంగి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కౌలు వేలం నిర్వహించారు. ఈవోలు ఎస్.రామచంద్రరావు, వి.శ్రీనివాసరావు, ఫణేంద్రకుమార్, వీరభద్రరావు, సూర్యరమణి ప్రక్రియ పరిశీలకులుగా హాజరయ్యారు. మొత్తం 168.16 ఎకరాలకు వేలం నిర్వహించగా 30 మంది రైతులు దక్కించుకున్నారు. గతంలో రూ.12,73,800 ఆదాయం లభించగా ప్రస్తుతం రూ.13,56,998 ఆదాయం సమకూరింది. వైకాపాకు చెందిన ముగ్గురు రైతుల వేలం పాట రద్దుచేసి వారి స్థానంలో తెదేపాకు చెందిన రైతులకు అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో ఆలయం బయట నిరసన వ్యక్తం చేశారు.

ఇద్దరు విద్యుత్తు శాఖ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

సామర్లకోట, న్యూస్‌టుడే: ఒక ఆధార్‌కు 40 విద్యుత్తు మీటర్లు అనుసంధానం చేసిన వ్యవహారంలో ఇద్దరు విద్యుత్తుశాఖ సిబ్బందిని అధికారులు సస్పెండ్ చేశారు. సామర్లకోటలో అద్దె ఇంటిలో ఉంటున్న కటకం నాగసత్య గంగాభవాని ఆధార్‌కు 2023లో 40 విద్యుత్తు మీటర్లు అనుసంధానమయ్యాయి. దీంతో ఆమె ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం లబ్ధి రాలేదు. వాటిని తొలగించాలని ఆమె దరఖాస్తు చేయడంతో విచారణ చేపట్టి సంబంధిత లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, లైన్‌మెన్‌లను సస్పెండ్ చేసినట్లు ఎస్ఈ ప్రసాద్ తెలిపారు. ఇదే విషయమై సామర్లకోట ఏఈ రమేష్‌ను కూడా రెండు రోజుల కిందట అమలాపురం బదిలీ చేశారు.

అన్నవరం పారిశుద్ధ్య గుత్తేదారుపై కేసు?

● ఈపీఎఫ్ నకిలీ చలానాల వ్యవహారంపై నివేదిక

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు భవిష్యనిధి (ఈపీఎఫ్) చెల్లింపుల్లో నకిలీ రసీదుల వ్యవహారం పలు మలుపులు తిరుగుతోంది. తాజాగా గుత్తేదారు కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్‌పై క్రిమినల్ కేసు పెట్టాలని అధికారులు న్యాయసలహా తీసుకుంటున్నారు. నోటీసు ఇచ్చి వివరణ కోరనున్నారు. కార్మికుల పేర్ల మీద ప్రతినెలా భవిష్యనిధికి చెల్లింపులు చేస్తున్నట్లు నకిలీ చలానాలు సమర్పించి దేవస్థానం నుంచి సుమారు రూ.1.72 కోట్లు (జీఎస్టీ, ఐటీతో సహా) పైగా బిల్లు మొత్తాన్ని గుత్తేదారు పొందారు. సిబ్బంది ఖాతాల్లో ఈపీఎఫ్ జమకాకపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై దేవాదాయశాఖ కమిషనర్‌కు నివేదిక పంపించారు.

నెలకు రూ.52 లక్షల చొప్పున..

కేంద్రీకృత టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేవరకు మార్చి 1 నుంచి పారిశుద్ధ్య సేవలను గుంటూరుకు చెందిన కనకదుర్గ మ్యాన్‌పవర్ సర్వీసెస్‌కు గతంలో అప్పగించారు. 349 మంది సిబ్బందిని తీసుకునేందుకు దేవస్థానం నెలకు రూ.52 లక్షలు గుత్తేదారుకు చెల్లిస్తోంది. గుత్తేదారు మార్చి నుంచి మే వరకు సుమారు రూ.30 లక్షల ఈపీఎఫ్ చెల్లించినట్లు చలానాలను దేవస్థానానికి అందించి బిల్లు రాబట్టుకున్నారు. గత చలానాలు చెల్లుబాటు కావని తేలడంతో ఈ నెలలో ఈపీఎఫ్ చెల్లించి చలానాలు అందించారు. గతంలో అందించినవాటికి, ఇప్పుడిచ్చిన చలానాలకు తేడాలు ఉన్నాయని అధికారులు గమనించారు. పాతవి నకిలీవని గుర్తించారు. ఈ వ్యవహారంలో ఆ విభాగానికి చెందిన ఓ అధికారి పాత్రపైనా విమర్శలు వస్తున్నాయి. గుత్తేదారు గతంలో కార్మికులకు జీతాలు ఇవ్వడంలోనూ జాప్యం చేశారు. జూన్‌కు సంబంధించిన వేతనాలు ఇంకా ఇవ్వనేలేదు. ఈపీఎఫ్, కార్మిక శాఖ అధికారులు ఒకట్రెండు రోజుల్లో ఆలయానికి వచ్చి ఆయా అంశాలపై పరిశీలించనున్నారు.

నూతన విద్యా విధానంతో ప్రపంచీకరణపై అవగాహన

ఓక్ ఉత్సవాల లోగోను ఆవిష్కరిస్తున్న వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్, అతిథులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నూతన విద్యా విధానంతో ప్రపంచీకరణపై అవగాహన కలుగుతుందని, అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడతాయని న్యూదిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ అన్నారు. జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఓక్ ఉత్సవాల సందర్భంగా రోల్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ - 2020 ఇన్ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్-2047 అంశంపై రెండు రోజుల సదస్సు శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యవక్తగా హాజరైన శాంతిశ్రీ మాట్లాడుతూ పరిశ్రమలు, విద్యావ్యవస్థ మధ్య అంతరాన్ని తగ్గించి విద్యార్థులకు సాంకేతిక విద్యా నైపుణ్యాలు నేర్పించాలన్నారు. హైదరాబాద్‌లోని ఇఫ్లూ ఉపకులపతి ఎన్.నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించాలని సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్ మాజీ ఉప కులపతి జే.బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్‌గా అభివృద్ధి చెందాలంటే ఉన్నత విద్యలో పలు మార్పులు రావాలన్నారు. పూర్వ విద్యార్థి ప్రొ.ఎన్ఎంకే భట్టా మాట్లాడుతూ ఎక్కువ ఐక్యూ ఉన్న యువత ఆంధ్రప్రదేశ్ వారేనని, రాష్ట్రాభివృద్ధికి వారి నైపుణ్యాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. జేఎన్‌టీయూకే పూర్వ విద్యార్థి, ఓక్ ఉత్సవ కమిటీ ఛైర్మన్ పి.ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ వీసీ జి.పి.రాజశేఖర్, కృష్ణా యూనివర్శిటీ వీసీ కె.రాంజీ, పూర్వ విద్యార్థులు జి.కొండలరావు, కె.నాగిరెడ్డి, ఇడెల్కో సీఈవో ఎం.శ్రీనివాస ప్రసాద్(ఆస్ట్రేలియా), బీటీహెచ్ స్వీడన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వి.గురుదత్ పాల్గొన్నారు. వీరి సమక్షంలో జేఎన్‌టీయూకే వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ ఓక్ ఉత్సవాల లోగోను ఆవిష్కరించి, ప్యానల్ నిపుణులను సన్మానించారు. రెక్టార్ వి.వి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్‌డీ కోటేశ్వరరావు, ఓక్ ఉత్సవ కమిటీ వైస్ ఛైర్మన్ ఎస్.శ్రీనివాసకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.పద్మరాజు, డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు.

అదృశ్యమైన నలుగురి ఆచూకీ లభ్యం

కిర్లంపూడి: కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు, ఒక బాలుడు, ఒక బాలిక ఆత్మహత్య చేసుకుంటామని లేఖరాసి గత సంవత్సరం నవంబరు 11వ తేదీన ఇంటినుంచి కనిపించకుండా పోయారు. దీనిపై అప్పట్లో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ సూచనలతో జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి.సతీష్ వీరి అదృశ్యంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వారి వద్ద నున్న సెల్‌ఫోన్ సిగ్నల్‌ను సాంకేతిక సహకారంతో అన్వేషించగా మహారాష్ట్రలోని సోలాపూర్ ప్రాంతంలో ఒకరు, హైదరాబాద్‌లో ముగ్గురు ఉన్నట్లు గుర్తించారు. ఎస్సై జి.సతీష్ ప్రత్యేక బృందంతో అక్కడికి వెళ్లి వారిని కిర్లంపూడి పోలీసు స్టేషన్‌కు తరలించారు. తహసీల్దారు కోర్టులో శుక్రవారం హాజరుపరచి అనంతరం వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారిని తీసుకురావడానికి కృషిచేసిన ఎస్సై సతీష్, మహిళా హెడ్‌కానిస్టేబుల్ గురుశ్రీ, కానిస్టేబుల్ శివప్రసాద్‌లను జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ప్రత్యేకంగా అభినందిచారు.

ఆకట్టుకున్న నాటికల ప్రదర్శనలు



దేవరాగం నాటికలోని సన్నివేశం

గాంధీనగర్, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ రజతోత్సవాల్లో భాగంగా సూర్యకళా మందిరంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం సౌజన్య కళాస్రవంతి, విశాఖ ఆధ్వర్యంలో దేవరాగం, చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి క్రియేషన్స్ వారి మా ఇంట్లో మహాభారతం, అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పేరూరు చినసత్యనారాయణ.. తాండ్ర పాపారాయుడు ఏకపాత్రాభినయంతో ఆకట్టుకున్నారు. సంస్థ అధ్యక్షుడు అచ్యుత రామారెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానందబాబు పాల్గొన్నారు.

స్టార్ హోటళ్లకు ఆస్తి పన్ను, విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలి

సమావేశంలో పాల్గొన్న ఏపీ స్టార్ హోటళ్ల సంఘ అధ్యక్షుడు ఆర్.వి.స్వామి, ప్రధాన కార్యదర్శి ఎస్.మూర్తి చిట్టూరి, ప్రతినిధులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్టార్ హోటల్ రంగానికి స్థిరమైన, సమ్మిళితమైన పెట్టుబడికి అనుకూలమైన వాతావరణాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ (ఆశా) పేర్కొంది. ఏపీలో కీలక పర్యాటక సర్క్యూట్లలో పర్యాటక, ఆతిథ్య రంగ నిర్మాణానికి మద్దతు ఇస్తామని ప్రకటించింది. ఆశా, గోదావరి జోన్ సమావేశాన్ని కాకినాడ సరోవర్ పోర్టికోలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఆర్.స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్వాహకులతో చర్చించి సంఘ బలోపేతంపై దృష్టిసారించినట్లు చెప్పారు. ఆశా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, లా హాస్పిన్(రాజమహేంద్రవరం) మేనేజింగ్ డైరెక్టర్ పాండు మాట్లాడుతూ పరిశ్రమ ప్రయోజనాలు, విద్యుత్తు, నీటి, కాలుష్య పన్ను, ఆస్తిపన్ను రాయితీలను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానంలో కొత్త హోటళ్లకు మాత్రమే పరిమితం చేశారని, పాత వాటికీ వర్తింప జేయాలన్నారు. విద్యుత్తుఛార్జీలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. విద్యుత్తు, ఆస్తిపన్ను, నీరు, కాలుష్య నియంత్రణ రుసుములకు సంబంధించి స్టార్ రేటెడ్ హోటళ్లను అత్యవసర పరిశ్రమ టారిఫ్ స్లాబ్‌లోకి తీసుకొచ్చి, తగ్గింపునకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆశా ప్రధాన కార్యదర్శి, కాకినాడ వెంకీ రెసిడెన్సీ డైరెక్టర్ ఎస్.మూర్తి చిట్టూరి మాట్లాడుతూ స్టార్ హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజులను రూ.65-70 లక్షల నుంచి రూ.25 లక్షలకు తగ్గించడంపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అధిక విద్యుత్తు ఖర్చును తగ్గించుకోవడానికి గ్రూప్ క్యాప్టివ్ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. సరోవర్ పోర్టికో జనరల్ మేనేజర్ రాజేష్(కాకినాడ), మంజీర ప్రీమియర్ డైరెక్టర్ మూర్తి (రాజమహేంద్రవరం), షెల్టన్ సీఈవో అనిల్ (రాజమహేంద్రవరం), ఆనంద్ రీజెన్సీ జనరల్ మేనేజర్ రషీద్ (రాజమహేంద్రవరం) రివర్ బే జనరల్ మేనేజర్ సురేష్ (రాజమహేంద్రవరం), జీఆర్‌టీ గ్రాండ్ జనరల్ మేనేజర్ శివకిరణ్ (కాకినాడ), జయ హోటల్ డైరెక్టర్ నరేంద్ర (కాకినాడ) తదితరులు పాల్గొన్నారు.

మనవరాలిని గురుకులంలో చేర్చేందుకు వెళ్తూ..

ద్విచక్రవాహనం ఢీకొని అమ్మమ్మ దుర్మరణం

మరియమ్మ (పాతచిత్రం)

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగి వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చొల్లంగి గ్రామానికి చెందిన పులపకూర మరియమ్మ(48) స్థానికంగా 216వ జాతీయ రహదారి దాటుతుండగా యానాం నుంచి వస్తున్న ద్విచక్రవాహనం బలంగా ఢీకొంది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందింది. ఈమెకు భర్త భాస్కరరావు, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మనవరాలిని ఆరోతరగతిలో చేర్పించడానికి చొల్లంగిపేటలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు బయలుదేరగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంరక్షించాల్సినవాడే కాటేశాడు

బాలికపై బాబాయ్ అత్యాచారం

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: వావివరుసలు మరిచి బాలికపై సొంత బాబాయే అత్యాచారానికి పాల్పడిన అమానుష సంఘటన కాకినాడలో చోటుచేసుకుంది. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో రెండో పట్టణ పోలీసులు పోక్సో కింద కేసు నమోదు చేశారు. కాకినాడకు చెందిన భార్యభర్తలు కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి(10) అయిదో తరగతి చదువుతోంది. చిన్నఅమ్మాయికి ఏడేళ్లు. గత రెండేళ్ల నుంచి ఇద్దరు పిల్లలను సెలవులు, ఇతర సమయాల్లో తల్లి.. పని నుంచి వచ్చేవరకూ సమీపంలో నివాసముంటున్న తన ఆఖరి చెల్లెలు ఇంట వద్ద వదిలేసి వెళుతుండేది. దీనిని ఆసరాగా తీసుకుని ఆ చెల్లెలు భర్త, కారు డ్రైవర్ గాది వెంకన్న.. కుమార్తె వరుసైన బాలికపై తరచూ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాబాయి ఇంటికి వెళ్లాక, అక్కను గదిలోకి తీసుకెళ్లి తలుపు వేస్తున్నాడని.. ఇటీవల చిన్నకుమార్తె తన తల్లికి చెప్పింది. దీంతో ఆమె పెద్దకుమార్తెను అడిగితే విషయం తెలిపింది. ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడని వాపోయింది. మరిదిని ప్రశ్నించేందుకు బాలిక తల్లి వారి ఇంటికి వెళ్లగా, నిందితుడు ఆమెపై దాడిచేశాడు. బాధితులు పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అనుమానాస్పద స్థితిలో కార్పొరేషన్ ఏఈ మృతి

కారం కల్యాణి (పాత చిత్రం)

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్‌లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కారం కల్యాణి(37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కాకినాడ గ్రామీణం సూర్యారావుపేట సముద్రతీరంలో శుక్రవారం ఉదయం గుర్తుతెలియని మహిళ మృతదేహం కొట్టుకు వచ్చిందని ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. వీటిని అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గుడిలంకలో గ్రామ సర్వేయర్‌గా పనిచేస్తున్న ఆమె కుమారుడు హేమంత్ గుర్తుపట్టి.. సాయంత్రానికి తిమ్మాపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అమలాపురం ఏపీహెచ్‌బీ కాలనీకి చెందిన కారం కల్యాణి చాలా కాలం కిందట పి.ఉదయ్‌కుమార్‌ను ప్రేమ వివాహం చేసుకుని కాకినాడలో ఉంటున్నారు. కొంత కాలం కిందట భర్త మృతి చెందడంతో కుంగుబాటుకు గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం కాకినాడ సుబ్బయ్య హోటల్ కూడలిలోని చర్చి వద్ద ఇంట్లో నివసిస్తున్నారు. గురువారం రాత్రి కుమారుడితో మాట్లాడినట్లు సమాచారం. కల్యాణికి భక్తి ఎక్కువని, ఉదయం సముద్రస్నానానికి వచ్చి మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నారు. సూర్యారావుపేట వీఆర్వో ఫిర్యాదుపై తిమ్మాపురం పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

బేతాళు (పాతచిత్రం)

సామర్లకోట: రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్తు లైన్లు మార్చుతుండగా విద్యుదాఘాతంతో కార్మికుడు మృతిచెందాడు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. సామర్లకోట-పిఠాపురం రోడ్డు మధ్యలోని విద్యుత్తు స్తంభాలను మార్చే పనుల్లో సామర్లకోట గణేష్‌కాలనీకి చెందిన నులక బేతాళు (32) స్తంభం ఎక్కి పనులు నిర్వహిస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యారు. తోటి కార్మికులు సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందారు. బేతాళుకు భార్య నూకరత్నం, 9 ఏళ్ల కుమారుడు, 7 ఏళ్ల కుమార్తె ఉన్నారు. మా నాన్న కావాలంటూ పిల్లలు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది.

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ఏలేశ్వరం: ఎరువులు, క్రిమి సంహారక డీలర్లు నిబంధనలు పాటించాలని విజిలెన్స్ సీఐ శివరామకృష్ణ అన్నారు. లింగంపర్తిలోని ఓ ఎరువుల దుకాణాన్ని వ్యవసాయ శాఖ ఏడీ సాంసీతో కలిసి శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. దుకాణంలో నిల్వలకు, దస్త్రాలకు పొంతనలేని విషయాన్ని గుర్తించి రూ.15 లక్షల విలువైన 66 టన్నుల ఎరువులను తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు విక్రయించరాదని సూచించారు. డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. అలాగే రూ.2 లక్షల విలువైన పురుగుమందుల అమ్మకాలను నిలిపివేశామన్నారు. వ్యవసాయ విస్తరణాధికారులు సత్యదుర్గ, మణికంఠ, రాజకుమార్ పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాలు)	ధర (రూపాయల్లో)
కొత్తకొబ్బరి	23,000
[illegible]	29,000
[illegible]	27,000
[illegible]	28,000
[illegible]	26,000
[illegible]	20,000-21,000
[illegible]	19,000-20,000
[illegible]	6,000
[illegible]	400

ఏజెన్సీ చికెన్ ధర (కిలో)

[illegible]	102-00
[illegible]	124-00
[illegible]	180-00
[illegible]	205-00

92.7 FM Rajamahendravaram
ఈటీవీ 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మిస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds
BUSINESS SERVICES
PEOPLE CARE
OLD AGE HOME
REAL ESTATE
GENERAL
TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No. 88617 38550. Genuine Buyer's Only.
FLAT FOR SALE
JAGGAMPETA
FLAT FOR SALE
2 BHK, 950 Sft, East & West Facing with Car Parking, Generator, CC Cameras, AP RERA Approved, Nr. Nehru Colony, Main Road Facing
JAGGAMPETA
PRICE: 35 LAKHS INCLUDING ALL
DVR GRAND
9989066678
HOUSE FOR SALE
GENERAL
TO LET
JOBS
Wanted BPDSS Security: 1) Branch Manager, Kakinada - 5 Years Experience 2) Area Field Officer, Kakinada, Samalkota, Rajahmundry Area, 3 Years experience in Security services. Contact No: 76749 25999, 98481 27458.
Required Managers, Agents, Salary and Incentives, Marketing Job, Guarantee Income, Age 50 above. Cont: 90108 09384.
LAND FOR SALE
GENERAL
PLOT FOR SALE
RAZOLE
GENERAL
రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.
రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు, [illegible]
EENADU for Advertisement Contact: 8008597607
గమనిక
[illegible]

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 18, 22, వంకాయలు- 44, 46, బెండకాయలు- 24, పచ్చిమిర్చి- 60, 78, 82, కాకరకాయ- 40, బీర- 25, 30, క్యాబేజీ- 30, క్యారెట్- 36, దొండకాయలు- 28, బంగాళాదుంపలు- 20, 23, ఉల్లి- 23, 29, గోరుచిక్కుళ్లు- 38, దోసకాయలు- 14, చిక్కుళ్లు- 46, చేమదుంపలు- 40, బీట్‌రూట్- 36, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 100, అల్లం- 48, క్యాప్సికం- 96, బొబ్బర్లు- 26, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున ఆనపకాయ- 20, 25, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 7, 8, 9, మునగకాడ- 6, 7, మామిడికాయ- 6, 8, నిమ్మకాయలు(డజన్) - 24, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- జూనియర్, కొత్తపల్లిలో ఒకప్పుడు, మైబేబీ, కుబేర, ఓ భామా అయ్యో రామ, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- జూనియర్, కొత్తపల్లిలో ఒకప్పుడు, ఓ భామా అయ్యోరామ, మార్గన్, లక్ష్మీ- జూనియర్, సత్యగౌరి - పోలీస్ వారి హెచ్చరిక, తిరుమల - కొత్తపల్లిలో ఒకప్పుడు, సీఅండ్‌సీ 1- మైబేబీ, సీఅండ్‌సీ 2- కుబేర(ఉ,రా), ఏంమాయ చేసావే(మ,సా), శ్రీప్రియ - 3బీహెచ్‌కే, పద్మప్రియ- ఏంమాయ చేసావే (ఉ,రా), సూర్య సన్ ఆఫ్ కృష్ణన్(మ,సా), సూర్య1 (వాకలపూడి) - మైబేబీ, సూర్య 2 - సూపర్‌మ్యాన్.

ముట్టుకుంటే షాక్..

కాకినాడ రేచర్లపేటలోని చిన్నవీధి దుర్గమ్మ గుడి వద్ద ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. దీని కింద భాగాన దెబ్బతిని ఇనుప ఊచలు బయటకు కనబడుతున్నాయి. గుడికి వచ్చేవారు స్తంభాన్ని ముట్టుకుంటే షాక్ కొడుతోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

బయటకొస్తే భౌబోయ్!

పెరుగుతున్న కుక్కకాటు బాధితులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

నగరంలోని ఓ వీధిలో శునకాల గుంపు

నగరంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. పలువురు గాయపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. వీటి నియంత్రణపై మాత్రం అధికారులు దృష్టి సారించడం లేదు. నగరంలోని 50 డివిజన్లలో వేల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి. ద్విచక్రవాహనాలపై వెళ్తున్న సమయంలో వెంట పడుతుండడంతో వాహనదారులు కిందపడి గాయపడుతున్నారు. ప్రజలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.

పట్టించుకునేదెవరు..?

పెరిగిపోతున్న కుక్కల సంతతిని నియంత్రించేందుకు వాటిని పట్టుకుని కు.ని.శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. అలా చేసిన వాటికి గుర్తులు వేయాలి. ఈ ప్రక్రియ నగరంలో జరుగుతుందని అధికారులు చెబుతున్నా ఫలితం కనిపించడం లేదు. దాంతో కుక్కల సంతతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఒక ప్రాంతంలో పట్టుకున్న కుక్కలను వేరే ప్రాంతంలో వదిలిపెడుతున్నారనే ఆరోపణలూ తలెత్తుతున్నాయి. నగరంలో నిత్యం అనేక ప్రాంతాల్లో కుక్కకాటుకు గురైన బాధితులు జీజీహెచ్, ఇతర ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం తరలి వస్తున్నారు. కొందరు చిన్నచిన్న గాట్లు అని నిర్లక్ష్యం చేసి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.

ఇవీ ఘటనలు..

● ఇటీవల కాకినాడ జగన్నాథపురానికి చెందిన ఓ మహిళ వీధిలో నడిచి వెళుతుండగా కుక్కదాడి చేసింది. ఆమె కాలిపై తీవ్రంగా గాయమవడంతో చికిత్సనిమిత్తం జీజీహెచ్‌కు వచ్చారు.

● గత నెలలో డెయిరీఫాంసెంటర్‌కు చెందిన ఓ చిన్నారిపై దాడిచేయడంతో తీవ్రంగా గాయపడింది.

● పాతబస్టాండ్‌కి చెందిన ఓ వృద్ధుడు నడిచి వెళ్తుండగా శునకం ఒక్కసారిగా దాడిచేసి కాళ్లు, చేతులపై కరిచింది.

జీజీహెచ్‌లో నమోదైన కేసులు

ఏడాది	బాధితులు
2023	6523
2024	8372
2025	4183

(ఇప్పటివరకు)

చర్యలు తీసుకుంటున్నాం..

కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్సలు చేస్తున్నాం. ఈ ప్రక్రియ చురుగ్గా సాగుతుంది. సమస్య ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడతాం. - డా.పృథ్వీచరణ్, ఎంహెచ్‌వో

ఏపీపీగా ధనుంజయ

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ ఆరో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది బొండా ధనుంజయను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనకు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కా వీరభద్రరావు(చంటి), సీనియర్ న్యాయవాదులు మోహన్‌మురళి, పేపకాయల రామకృష్ణ, దూడల లక్ష్మణరావు, కోటికలపూడి సత్యశ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఉద్యోగులకు గ్రీవెన్స్‌సెల్

కాకినాడ కలెక్టరేట్: డీఆర్వో జె.వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ, సీపీవో పి.త్రినాథలతో కలిసి వినతులు స్వీకరించారు. మొత్తం 26 అర్జీలు అందాయి. ఏపీఎన్‌జీజీవో సంఘ జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

చిన్నపాటి చినుకులకే ఇలా..!

కాకినాడ పోస్టల్‌కాలనీ నాలుగో వీధిలోని మూడు రోడ్ల కూడలి వద్ద కల్వర్టు దిగువన దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. దీంతో చిన్నపాటి చినుకులకే ఆ ప్రాంతం నీట మునిగింది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, పాదచారులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు నిలబడకుండా మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అధ్వాన రహదారితో అవస్థలు

కాకినాడ, లక్ష్మీనారాయణనగర్ నుంచి రేచర్లపేటకి వెళ్లే కూడలి వద్ద రహదారి అధ్వానంగా ఉంది. రహదారి వేసే సమయంలో కంకర, సిమెంట్ వదిలేయడంతో అక్కడ గుట్టలా, ఎగుడుదిగుడులా మారింది. దాంతో మలుపు కావడంతో ద్విచక్రవాహనదారుల టైర్లు స్కిడ్ అయి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఆలయాల్లో భక్తుల కిటకిట

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం పలు ఆలయాల్లో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని పూజలు చేశారు. దేవాలయం వీధిలోని శ్రీబాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ఈవో రాపర్తి రాజేశ్వరరావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ పిల్లా సురేష్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బచ్చు శేఖర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. భానుగుడిసెంటర్‌లోని శ్రీఉషా రాజరాజేశ్వరి సమేత భానులింగేశ్వరస్వామి ఆలయంలో పండ్లు, పూలతో ఆలయంలో చేసిన దేవతా ప్రతిమలు ఆకట్టుకున్నాయి. సంతచెరువు కనకదుర్గ ఆలయంలో వారాహిమాతగా కూరగాయలతో అలంకరించారు.

కాకినాడ నగరం: అన్నమ్మ ఘాటీ సెంటర్ ఇందిరా కాలనీలో వేంచేసిన శ్రీకనకదుర్గ, సత్తెమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించారు. కాకినాడ నగరంతో పాటు గ్రామీణ, ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు.

సంతచెరువులో వారాహి మాతగా..

శాకంబరిగా ఉషా రాజరాజేశ్వరి..

కనకదుర్గ ఆలయంలో కూరగాయలతో అలంకరణ

పెద్ద శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వనమాడితో కూటమి, ఉత్సవ కమిటీ సభ్యులు

తల్లికి వందనం సొమ్ములు జమ

ఈనాడు కథనానికి స్పందన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తనకు భూమి లేకపోయినా, ఆన్‌లైన్‌లో ఉన్నట్లు నమోదు చేయడంతో తన ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం పథకం సొమ్ము రాలేదని కరప మండలం, యండమూరు గ్రామానికి చెందిన రాయుడు గిరిజ ఈ నెల 7న కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఈనాడులో ఈనెల 8న 'భూమి లేకపోయినా.. రికార్డుల్లో ఉందటున్నారు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ అధికారులు ఆమె పేరుతో ఉన్న భూమిని రికార్డుల నుంచి తొలగించారు. ఆమె ఇద్దరి పిల్లలకు తల్లికి వందనం సొమ్ములు జమ చేశారు.

గ్రంథాలయాలకు వితరణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లాలోని 24 శాఖా గ్రంథాలయాలకు బెంగళూరుకు చెందిన శివశ్రీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్కోదానికి రెండు కంప్యూటర్లు, ఒక టీవీ, స్మార్ట్‌మొబైల్ చొప్పున ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఆర్.సి.హెచ్.వెంకటరావు, డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్ ఎ.తేజ దీవెన చేతుల మీదుగా శుక్రవారం అందించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర ఉప గ్రంథాలయ అధికారి ఇన్‌ఛార్జి కె.కిషోర్, గ్రంథాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత.. స్వచ్ఛాంధ్రపై అవగాహన నేడు

కాకినాడ నగరం: నగరంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించేందుకు శనివారం స్వచ్ఛత.. స్వచ్ఛాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు రాజా ట్యాంకు పార్కు నుంచి ఆనందభారతి ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం అక్కడ వివిధ అంశాలపై మహిళలకు పోటీలు నిర్వహిస్తారు. ప్లాస్టిక్ వినియోగంపై అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పించనున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రత్యేకాధికారి, ఐఏఎస్ అధికారి వీరపాండియన్ హాజరు కానున్నారు. ఏర్పాట్లను ఇన్‌ఛార్జి అధికారి పృథ్వీచరణ్ శుక్రవారం పర్యవేక్షించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

వసతిగృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా స్థానిక రామారావుపేటలోని నైట్ షెల్టర్ హోమ్‌ని మూడో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.శ్రీదేవి శుక్రవారం రాత్రి సందర్శించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎంఎల్ ఎస్సీ ఇన్‌ఛార్జి డి.సంధ్య, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న 'బుద్ధునితో నా ప్రయాణం' నాటక ప్రదర్శన

కాకినాడ నగరం: 'బుద్ధునితో నా ప్రయాణం' పేరుతో అంబేడ్కర్‌పై రచించిన నాటకాన్ని ఈ నెల 26న నగరంలో ప్రదర్శిస్తున్నట్లు కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక కార్యాలయం వద్ద శుక్రవారం నాటక ప్రదర్శనకు సంబంధించిన ప్రచార పత్రాలను ఆయన ఆవిష్కరించారు. న్యాయవాదులు పి.ప్రసన్నకుమార్, పితాని శ్రీనివాస్, ఇజ్రాయిల్, తెప్పెల పృథ్వీరాజ్, వి.రాజబాబు, వడ్డి శ్రీనివాస్, రోహిణి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గత ఏడు రోజులుగా క్రీడాపోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. వైద్య విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ పోటీల్లో పాల్గొంటున్నారు. శుక్రవారం షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ తదితర పోటీలు జరిగాయని కళాశాల ప్రతినిధులు తెలిపారు. స్టూడెంట్ కమిటీ ప్రతినిధి తోట హరికృష్ణప్రసాద్, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

సిబ్బందితో సమీక్షిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు

గ్రామ సమృద్ధి ప్రణాళిక సిద్ధం చేయండి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గ్రామ సమృద్ధి స్థాపన ప్రణాళికలు(వీపీఆర్‌పీ) సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన సెర్ప్ ఏపీవోలు, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ ప్రణాళికను తొమ్మిది అంశాలతో రూపొందిస్తున్నారని, అందులో డ్వాక్రా మహిళలకు సంబంధించిన అంశంలో సెర్ప్ సిబ్బంది ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలన్నారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజరు జిలానీ, డీపీఎంలు అశోక్‌భరత్, బాబూరావు, వెంకటేశ్వరరావు, రాయ్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు విరాళం

కాకినాడ కలెక్టరేట్: వచ్చే నెలలో కాకినాడలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ మహిళా హాకీ టోర్నీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ), కాకినాడ జిల్లా శాఖ రూ. 1.05 లక్షల విరాళం ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం డీఆర్వో జె.వెంకటరావుకు ఏపీజీఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.జగన్నాథం, జ్యోతుల రాంబాబు ఆధ్వర్యంలో చెక్కు అందించారు. ఏపీజీఈఏ ప్రతినిధులు ఎ.రత్నరాజు, మోకా భానుప్రకాష్, స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును డీఆర్వో వెంకటరావుకు అందజేస్తున్న ఏపీజీఈఏ ప్రతినిధులు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరసింహనాయక్, చిత్రంలో వైద్యాధికారులు

ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేయండి

మసీదు సెంటర్ (కాకినాడ): డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ అధ్యక్షతన జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంపై నెలవారీ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన పరీక్షల వివరాలను, అనుబంధ సమగ్ర కౌన్సెలింగ్, పరీక్షా కేంద్రాల కౌన్సిలర్స్ ప్రతినెలా సేకరించి రిపోర్టు చేయాలన్నారు. డీసీహెచ్‌ఎస్ డా.ఎస్.స్వప్న మాట్లాడుతూ జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరూ హెచ్ఐవీ టెస్టింగ్ ఇంప్రూవ్ చేయాలని, ఏఆర్‌టీ మందులు రోగులు సక్రమంగా వాడే విధంగా చూడాలన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జాతీయ నమూనా సర్వే గణాంకాలు, కార్యక్రమ అమలు క్విజ్ పోటీల్లో అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ నెల 18వ తేదీన విజయవాడలో మూడు స్థాయిల్లో ఆన్‌లైన్ పోటీలు నిర్వహించారు. బీఏ ఎకనామిక్స్ చదువుతున్న విద్యార్థినులు ఎన్.మౌనిక, కె.కవితలు ప్రథమస్థానంలో నిలిచి రూ. 10 వేల నగదు బహుమతి గెలుచుకున్నారు. ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి, అర్థశాస్త్ర విభాగాధిపతి జి.పావనిదేవి, అధ్యాపకురాలు యమున తదితరులు విద్యార్థినులను అభినందించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారులు

నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

పాత పింఛను విధానం అమలుకు డిమాండ్

కాకినాడ కలెక్టరేట్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) అమలుకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ద్వారా కొలువుల్లో చేరిన ఉద్యోగులకు పాత పింఛను విధానం(ఓపీఎస్) అమలు చేయాలని డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. దీనిపై శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసన తెలిపారు. 2003లో వెలువడిన నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలకు ఎంపికై, ఆలస్యంగా విధుల్లో చేరిన వారికి సీపీఎస్ అమలు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుసరించి వీరందరికీ పాత పింఛను విధానం వర్తింప చేయాలని కోరారు. అనంతరం డీఆర్వో జె.వెంకటరావుకు సంఘ ప్రతినిధులు కేఎస్ఎస్ జయరాం, టి.జయకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

మసీదు సెంటర్ (కాకినాడ): గంజాయి కలిగి ఉన్న నలుగురు నిందితులను కాకినాడ రెండో పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కొత్త కాకినాడ శివారు ఖాళీ ప్రదేశంలో కొందరు గంజాయి కలిగి ఉన్నట్లు టుటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడుకు సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బందిని తీసుకుని ఎస్సై బుజ్జిబాబు, పోలీసులు వెళ్లారు. అక్కడ గంజాయి పంచుకునేందుకు వాటాలు వేసుకుంటున్న కాకినాడ కచేరిపేట వాసి దడాల అజయ్, చీడిగపారకు చెందిన మురముళ్ల సూర్య ఆదిత్య, సంజయ్‌నగర్‌కు చెందిన పెమ్మాడి సతీష్, సూర్యారావుపేటకు చెందిన మెండు వీరవెంకట ఆదిత్యలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గతంలోనూ కేసులున్నాయి. అనంతరం నిందితులను... న్యాయమూర్తి ఎదుట హాజరపరచగా రిమాండ్ విధించారు.

కూటమి పాలనతో అందరికీ మేలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కూటమి పాలనతో అన్ని వర్గాలకు మేలు చేకూరుతోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 31, 38 డివిజన్లలో కొండబాబు పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమన్నారు. ప్రజలు తమ సమస్యలు, ఇతర అవసరాలపై నేరుగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏవీడీ మెంటారావు, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సూర్యావతి, నాగవరపు సుబ్రహ్మణ్యం, అనకాపల్లి గణేష్, పందిరి చంద్రశేఖర్, మజ్జి రాంబాబు, ముత్యాల హేమలత, మజ్జి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ గవర్నర్‌కు ఆత్మీయ సత్కారం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇటీవల రోటరీ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.వై.కల్యాణ్ చక్రవర్తిని కాకినాడ రాంకోస హాల్‌లో శుక్రవారం వైద్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐఎంఏ కార్యదర్శి డా.చిట్లకిరణ్, ఐడీఏ కార్యదర్శి డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ కల్యాణ్ చక్రవర్తి అటు ట్రస్ట్ ఆసుపత్రి ద్వారా, ఇటు రోటరీ గవర్నర్‌గా సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్యులు వెంకటాచలం, ఆదిత్య, కాశి, నర్సింగ్, దొరబాబు, ఫణి, మాతా శ్రీనివాస్, చల్లారావు, పుల్లా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ చక్రవర్తిని సత్కరిస్తున్న వైద్యులు

కనీస వేతనాలు అమలుచేయాలి

మసీదుసెంటర్: రోజురోజుకూ పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు కేవీ రామయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి బి.స్వామిబాబు పేర్కొన్నారు. కాకినాడ జీజీహెచ్‌లోని క్యాంటీన్ వద్ద శుక్రవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జీవో ప్రకారం జీతాలు మంజూరు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలన్నారు. యూనియన్ కార్యదర్శి అనిల్, మధు, జాన్‌బాబు, రమణమ్మ, ధర్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించాలని వినతి

సాంబమూర్తినగర్(కాకినాడ): తమ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి, పరిష్కారానికి కృషి చేయాలని కాకినాడ జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షురాలు డి.పద్మావతి కోరారు. ఈమేరకు శుక్రవారం ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా నాయకులు ఎంకే జ్యోతి, వీరమణి, సెక్టార్ నాయకులు వరలక్ష్మి, కనకలక్ష్మి ఉన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ప్రతినిధులు

ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటుకు చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్), మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరిపాక వాసుదేవరావు సూచించారు. శుక్రవారం స్థానిక సాంబమూర్తినగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు వల్లూరి సత్తిబాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. వాసుదేవరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దండోరా జెండా దిమ్మలు ఏర్పాటు చేయాలన్నారు. కమిటీల నియామకానికి కాకాడ నూకరాజు, వల్లూరి సత్తిబాబు, పలివెల నవీన్, ఎ.రాజు, డి.సురేశ్‌లను జిల్లా కో- ఇన్‌ఛార్జిలుగా నిమించారు. సమావేశంలో ముప్పిడి శ్యామ్‌కుమార్, డోకుబుర్ర భద్రం, డి.రమణ, హరిబాబు, ఎం.వరలక్ష్మి, మిరియాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీలకు వైద్య పరీక్షలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రత్యేక సబ్‌జైల్‌లో 100 రోజుల పాటు క్షయ, హెచ్ఐవీ, హెపటైటిస్ తదితర వ్యాధులకు స్క్రీనింగ్ పరీక్షలతో పాటు అవగాహన సదస్సులు నిర్వహించామని జిల్లా టీబీ, లెప్రసీ నివారణాధికారి డా.ఐ.ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం కాకినాడ ప్రత్యేక సబ్‌జైలులో సూపరింటెండెంట్ ఎం.వీరబాబు ఆధ్వర్యంలో టీబీముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. జైలు డిప్యూటీ జైలర్ జోసెఫ్, సీపీఎం బాలాజీ, డిస్ట్రిక్ట్ సూపర్‌వైజర్ బుజ్జిబాబు, లెప్రసీ సొసైటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డి.రాజు, టీబీ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో భాగస్వాములు కండి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: కాకినాడ అశోక్‌నగర్ నారాయణ ఇ టెక్నో అండ్ ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బెజవాడ మెహర్ జయరామ్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ రవికిషోర్, కోఆర్డినేటర్ సుంకర మూర్తి, రాధాకృష్ణ, ప్రవీణ్‌కుమార్, పద్మలత, డీన్ సునీల్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో జయరామ్ ప్రసాద్, ఏజీఎం రాఘవేంద్రరావు తదితరులు



(c) eenadu

కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

మరిడమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవాలయం ప్రాంగణంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వీరికి దేవాలయం ఏసీ విజయలక్ష్మి తీర్థప్రసాదాలు అందించారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

పిఠాపురం: స్మార్ట్ పేరుతో ప్రజలపై అదనపు భారం పడుతుందని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఐ నియోజకవర్గ నాయకుడు సాకా రామకృష్ణ అన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ పిఠాపురం ఉప్పాడ బస్టాండు కూడలి వద్ద నిరసన తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ భయపెట్టి దుకాణాలకు వీటిని అమర్చుతున్నారని, వినియోగదారులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నాయకులు డాక్టర్‌బాబు, అరుణ, పేపకాయల ప్రసాద్, శ్రీను, సుబ్రహ్మణ్యం, పెదపాటి సత్తిబాబు తదితరులున్నారు.

శాకంబరిగా అమ్మవార్లు

విజయసత్తెమ్మతల్లి

సంపర విజయదుర్గాదేవి

సర్పవరం జంక్షన్, తాళ్లరేవు, పెదపూడి, న్యూస్‌టుడే: ఈశ్వరనగర్‌లోని గ్రామదేవత విజయసత్తెమ్మతల్లిని కూరగాయలు, పండ్లతో శాకంబరిగా అలంకరించారు. భక్తులు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. కమిటీ ప్రతినిధులు సూర్యనారాయణ, సూరిబాబు, శ్రీనివాస్, రామలక్ష్మి, వెంకటేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ✦ తాళ్లరేవు మండలం జార్జిపేట, తాళ్లరేవు బైపాస్ కాలనీ, చినబొడ్డువెంకటాయపాలెం లోని ఆలయాల్లో అమ్మవార్లను శాకంబరిగా అలంకరించారు. ✦ పెదపూడి మండలం సంపర విజయదుర్గాదేవిని ఆషాఢమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా శాకంబరిదేవిగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసినట్లు అర్చకులు కె.హనుమంతరావు తెలిపారు. పంచామృతాభిషేకాలు, సామూహిక కుంకుమ పూజలు చేశామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అపర్ణాదేవికి ఆషాఢం సారె

గొల్లప్రోలు: తాటిపర్తిలోని అపర్ణాదేవి అమ్మవారికి ఆషాఢమాసం సారెను శుక్రవారం భక్తులు సమర్పించారు. వేదపండితులు ఆకొండి వెంకటేశ్వరశర్మ, ఆలయ ఛైర్మన్ కుంపట్ల సత్యనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ● గొల్లప్రోలు రైల్వేస్టేషన్ రోడ్డులో గల శ్రీగౌరీ సమేత మార్కండేయస్వామివారి ఆలయంలో మంగళ గౌరీదేవిని శాకంబరిగా అలంకరించారు.

వసతులు మెరుగు.. సమస్యలు తొలగు

● ఉప ముఖ్యమంత్రి చొరవతో రూ.కోటితో అభివృద్ధి పనులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని జగ్గయ్యచెరువులో 17ఏళ్ల క్రితం నిర్మించిన రాజీవ్‌గృహకల్పలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, వార్షిక మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్లాట్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో నివాసం ఉండే వారు పలు అవస్థలు పడుతున్నారు. అలాగే జగ్గయ్యచెరువులో రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా మారాయి. సమస్యలపై గత వైకాపా ప్రభుత్వం కనీసం దృష్టి కూడా సారించలేదు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించి ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.కోటి ప్రకటించారు.

శిథిలావస్థకు చేరి..

రాజీవ్‌గృహకల్పలో 12 బ్లాక్‌ల్లో 24 ప్లాట్లు నిర్మించి 288మంది పేదలకు అందించారు. ఆ భవనాలు 20ఏళ్లు కూడా గడవకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. వర్షానికి పలు ప్లాట్ల నుంచి నీరుకారడంతో చాలా మంది ఖాళీ చేసి వేరే చోటుకు వెళ్లిపోయారు. మంచినీటి పైపులు పగిలిపోయాయి. భవనాలు రంగు వెలిసిపోయాయి. డ్రెయినేజీ వ్యవస్థ దుర్భరంగా మారింది. అవుట్‌లెట్ లేక ఇళ్ల మధ్యే మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. ఈ నేపథ్యంలో గత ఏప్రిల్‌లో మాజీ ఎమ్మెల్యే వర్మ తెదేపా శ్రేణులతోనూ.. ఎమ్మెల్సీలు నాగబాబు, హరిప్రసాద్‌లు జనసేన నేతలతో కలిసి వేర్వేరు రోజుల్లో ఈ ప్రాంతంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వాటిని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా మేలో గృహ నిర్మాణశాఖ నుంచి అపార్టుమెంట్ల మరమ్మతు పనులకు రూ.50 లక్షలు కేటాయించారు.

రాజీవ్‌గృహకల్ప సముదాయంలో స్లాబ్‌లకు మరమ్మతులు

ఎంపీ ల్యాడ్స్‌తో రోడ్లు, మురుగు కాలువలు..

జగ్గయ్యచెరువు ప్రాంతం అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఎంపీ ల్యాడ్స్ రూ.50 లక్షలు ఆ ప్రాంతంలో రోడ్లు, డ్రెయినేజీల అభివృద్ధికి వెచ్చించారు. ఈ పనులకు కౌన్సిల్ ఆమోదం లభించగా, టెండర్లు కూడా ఖరారయ్యాయి. ఈ ప్రాంతం పట్టణంలోని 21, 22, 23 వార్డుల పరిధిలో ఉంటుంది. రూ.33 లక్షలతో డ్రెయిన్లు, రూ.17లక్షలతో రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలో ప్రత్యేక నిధులు కేటాయించి మిగిలిన ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

పనులు మొదలయ్యాయి..

రాజీవ్ గృహకల్ప భవనాలకు మరమ్మతు పనులు పదిరోజులుగా జరుగుతున్నాయి. మరో నెలరోజుల్లో పూర్తవుతాయి. స్లాబ్ లీకేజీలు, మంచినీటి ట్యాంకులు, కొళాయి వ్యవస్థ మెరుగు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఎంపీ ల్యాడ్స్‌తో రోడ్లు, డ్రెయినేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తాం.

- పి.రాజు, డీఈ, పురపాలక సంఘం, పిఠాపురం

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

సామర్లకోట: పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం సామర్లకోట తెదేపా కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత అభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఈ సందర్భంగా అడ్డాల పద్మావతి, ముమ్మిడి రాఘవులు, సానిపిని సుజాతలకు సహాయనిధి చెక్కులు అందజేశారు. నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్‌మోహన్, యార్లగడ్డ రవి చంద్రప్రసాద్, బలుసు శ్రీనివాసు, నూనె రామారావు, రామలక్ష్మి తదితరుల పాల్గొన్నారు.

బీసీ బాలికల వసతిగృహం తనిఖీ

పెద్దాపురం: పట్టణంలోని రామారావుపేటలో బీసీ బాలికల వసతిగృహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్ప తనిఖీ చేశారు. మేట్రిన్ ప్రవర్తనతో భయం భయంగా ఉంటున్నామని, సౌకర్యాలు బాగుండడంలేదని విద్యార్థులు ఆయనకు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. మేట్రిన్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీవో శ్రీరమణి, ఎంపీడీవో శ్రీలలిత ఆయన వెంట ఉన్నారు.

ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు

కరప: గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కరపమండలం గొర్రిపూడిలో నూతనంగా నిర్మించిన మంచినీటి ట్యాంక్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మహిళలకు తాగునీరు అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి తాగునీటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తున్నాయన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు పుణ్యమంతుల సింహాద్రమ్మ, వై.వెంకటలక్ష్మి, సాగునీటి సంఘం అధ్యక్షుడు జె.అప్పలరాజు, మండల జనసేన అధ్యక్షుడు బండారు మురళీ, భోగిరెడ్డి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు తాగునీరు అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ

ఎంపీ ప్రజాదర్బార్‌కు 25 వినతులు

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలో ఎంపీ సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం 14వ ప్రజాదర్బార్ నిర్వహించారు. పింఛన్లు, విద్య, ఇళ్ల స్థలాలు తదితర వాటికి చెంది 25 అర్జీలు వచ్చాయని కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. వాటిలో వ్యక్తిగత, వైద్య సంబంధిత అయిదు అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

పెద్దాపురం, న్యూస్‌టుడే: స్థానిక గోరీకోనేరు కాలనీలోని భారతీ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలకు కంభంపాటి నవ్య పుట్టినరోజు సందర్భంగా పట్టణానికి చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ న్యూజెన్ క్వీన్స్ ఆధ్వర్యంలో సామగ్రిని శిక్షణ డీఎస్పీ సీహెచ్ జీవన చేతులు మీదుగా శుక్రవారం అందజేశారు. శిక్షణ డీఎస్పీను సంస్థ సభ్యులు సత్కరించారు. ఆ సంస్థ అధ్యక్షురాలు సూరే శ్రీకరి, కార్యదర్శి తాళ్లూరి మేఘన, సాదే జయశ్రీ, శ్రీకాకోళపు అఖిల, డా.సింధూర, ప్రధానోపాధ్యాయుడు సన్యాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి సామర్లకోటకు చెందిన వై.వి.ఎన్.ఎల్.ఎన్. శాస్త్రి రూ.లక్ష విరాళం అందజేశారు. దాత కుటుంబానికి దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ ఈవో శీనానాయక్ విరాళం రశీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నీలపల్లిలో ఎమ్మెల్యే బుచ్చిబాబుకు బొట్టు పెడుతున్న మహిళ

వేళంగిలో కరపత్రాలను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప, పెద్దాపురం, తాళ్లరేవు: సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. కరపమండలం వేళంగిలో శుక్రవారం తెదేపా కాకినాడ గ్రామీణ నియోజకవర్గ సమన్వయకర్త సత్యనారాయణమూర్తితో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందించారు. ✦ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిపైనే దృష్టి సారిస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. కాండ్రకోటలో ఆయన పాల్గొని స్థానికులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ✦ కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. తాళ్లరేవు మండలం నీలపల్లిలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు వస్కా రెడ్డి, బూత్‌కమిటీ సమన్వయకర్త కోలాటి వీరబాబు, యూనిట్ సమన్వయకర్త గంటా గోపి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంచారు. మహిళలు హారతి ఇచ్చి నుదుట కుంకుమ బొట్టు పెట్టి స్వాగతం పలికారు. సర్పంచి చిట్టూరి నాగమణి, ఎంపీటీసీ సభ్యుడు దంగేటి సూరిబాబు, చిట్టూరి కలికిమూర్తి పాల్గొన్నారు.

వాసవి ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయం

సామర్లకోట: వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. శుక్రవారం సామర్లకోట పూర్ణ కల్యాణ మండపంలో ఆ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి పద్మశ్రీ మెగా షో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి క్లబ్‌ద్వారా సేవా కార్యక్రమాలు అందించాలన్నారు. అనంతరం మహిళలకు వాసవి పద్మశ్రీ మెగా షో నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి క్లబ్ మహిళలు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు, వాసవి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుళ్ల రామకృష్ణ, గవర్నర్ బంగారాజు, పాస్ట్ గవర్నర్ నాళ్లం అండాళ్లు, వైస్ గవర్నర్ కటకం రత్నకుమారి, వనితా క్లబ్ అధ్యక్షురాలు కంచర్ల సుష్మామోహిని, కార్యదర్శి కంచర్ల కుమారి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి

రాజుపాలెంలో రూ.4 కోట్లతో పనులు

పెదపూడి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో రాజుపాలెంలో పథకాలు, అభివృద్ధి పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేశామని అనపర్తి నియోజకవర్గ తెదేపా నేత నల్లమిల్లి మనోజ్ పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు జత్తుక సూర్యకుమార్, వరప్రసాద్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ. 10 - మ. 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: పెదపూడి శివారు వై.పాపరం ప్రాథమిక పాఠశాల వద్ద వీధిదీపాలు వెలగడం లేదు. - శంకర్
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయించారు.
– న్యూస్‌టుడే, కరప

సమస్య: పిఠాపురం అంబేడ్కర్ సెంటర్‌లో కాలువల చెంతనే వ్యర్థాలు ఉండిపోతున్నాయి. - రమేష్
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రకాశ్‌రావు చెప్పగా కార్మికులతో తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: స్థానిక శంకరయ్యపేటలో రహదారిపై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. - రాజు
పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: ఉప్పాడ ప్రధాన రహదారి వెంబడి మురుగు కాలువ పూడికతో నిండిపోయింది. - స్థానికులు
పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బందిని పంపి పూడిక తీయించారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గొల్లప్రోలు దేవీనగర్‌లో కాలువ పూడికతో నిండి దుర్వాసన వస్తోంది. - స్థానికులు
పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో పూడికను తొలగింపజేశారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: తూరంగి గొల్లపేట కాలనీలో మురుగు కాలువలు పూడిక తీయడం లేదు. - ఎం.దొరబాబు
పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు,
– న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్

ప్రమాదకరంగా ఫ్యూజ్‌బాక్స్

పిఠాపురంలోని చిట్టోడి తోటలోని రామాలయం ఎదుట కాలువ చెంతన ఉన్న విద్యుత్తు ఫ్యూజ్‌బాక్స్ ప్రమాదకరంగా ఉంది. అక్కడే నియంత్రిక, మీటర్లు ఉన్నాయి. ఇవి చేతికందే ఎత్తులో ఉండటంతో పిల్లలు తెలియక ముట్టుకునే ప్రమాదం ఉంది. స్థానికులు వీటి చుట్టూ వ్యర్థాలు వేస్తున్నారు. అవి గాలికి ఎగిరి వచ్చి వీటిపై పడుతున్నాయి. అధికారులు స్పందించి వీటివద్ద రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

గుంతలతో చింత

పెద్దాపురం నుంచి వాలుతిమ్మాపురం వెళ్లే ప్రధాన రహదారి ఛిద్రమై గుంతలు పడి చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని ఈ రహదారిలో భారీ వర్షాలు ఉండటంతో వాహనాల రద్దీతో గుంతలు పడ్డాయి. వీటిని పూడ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వాలుతిమ్మాపురం, ఆనూరు, కొండపల్లి గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఈఈ రామచంద్రరావు మాట్లాడుతూ గుంతలు పూడ్చి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

ఈనాడు కథనానికి స్పందన

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు దేవీనగర్ 18వ వార్డులో పుంత రోడ్డును సిమెంటు రోడ్డుగా అభివృద్ధి చేసే పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. 5 వార్డుల ప్రజలకు ఉపయోగపడే ఈ రోడ్డుపై మురుగు నిలిచి దుర్భరంగా మారింది. ఈ తీరుపై ఈనాడులో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించి సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.14 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వారం రోజుల్లో పూర్తవుతాయని ఏఈ ప్రభాకరరావు తెలిపారు.

ఎస్వీ రంగారావుకు నివాళులు

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: సామర్ల వెంకటరంగారావు (ఎస్వీ రంగారావు) జయంతిని పురస్కరించుకుని కాకినాడ నాగమల్లితోట కూడలిలో ఆయన విగ్రహానికి తెదేపా రాష్ట్ర కార్యదర్శి, కాపు సద్భావన సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్వీ రంగారావుకు భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని కోరారు. సంఘం కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు బసవా ప్రభాకరరావు, ఉపాధ్యక్షుడు వినాయకమాధవరావు, గొల్లపల్లి లక్ష్మణరావు, అడపా ప్రకాష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ రంగారావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు సద్భావన సంఘం నాయకులు

ఎస్సీ వర్గీకరణాన్ని రద్దుచేయాలి

మాట్లాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణాన్ని తక్షణమే రద్దుచేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. శుక్రవారం పెద్దాపురం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేరే ఏ ఇతర సమస్య లేనట్టు ఎస్సీ వర్గీకరణాన్ని రాజకీయ పార్టీలు తెరపైకి తీసుకొచ్చారన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ జాబితాలో ఉన్న 1,108 ఎస్సీ కులాలు నిరంతరం కొట్టుకుచచ్చే విధంగా ప్రధాని మోదీ, సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కుట్రపన్నారన్నారు. శాంతియుత పోరాటం తప్పదన్నారు. కొప్పుల ప్రేమ్‌బాబు, దుర్గాప్రసాద్, కాకర రవితేజ, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలి

పెదపూడి, గొల్లప్రోలు, కాజులూరు: గ్రామాల్లో చేపట్టే పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని పెదపూడి ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. రామేశ్వరం చెత్త సంపద కేంద్రం వద్ద రామేశ్వరం, అచ్యుతాపురత్రయం, కరకుదురు, దోమాడ సచివాలయ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, పారిశుద్ధ్య సిబ్బందికి గురువారం కార్యశాల నిర్వహించారు. ✦ ఇంటింటా చెత్త సేకరణతో సంపూర్ణ పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలని గొల్లప్రోలు డిప్యూటీ ఎంపీడీవో కుమార్ అన్నారు. చెందుర్తిలో చెత్త సేకరణ తీరును పరిశీలించారు. ✦ కాజులూరు మండలంలోని జగ్గంపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో జె.రాంబాబు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి మల్లెల శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ హరీష్‌మాథుర్, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం, యానాం సరిహద్దులో డ్రెయినేజీ నుంచి రహదారిపై పొర్లుతున్న మురుగునీటిని శుక్రవారం వారు పరిశీలించారు. తెదేపా నేత వేగేశ్న భాస్కరరాజు అతిథి గృహంలో నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ సాయిశ్రీనివాస్, యానాం మున్సిపల్ కమిషనర్ బుద్ధ అఖిల్, నేషనల్ హైవే ఏఈ వెంకటరమణతో చర్చించారు.

ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీపై ప్రజావేదిక

కరప: ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి వాటి ఫలితాల నివేదికపై కరపమండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం బహిరంగ చర్చా వేదిక నిర్వహించారు. 18వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి అధ్యక్షతన గ్రామాల వారీగా నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి హాజరై విచారణ నిర్వహించారు. మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,222 ఉపాధి పనులు చేపట్టి రూ.13.28కోట్లు నిధులు ఖర్చు చేశారు. వీటిపై క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ సిహెచ్ నాగసత్యనారాయణ పర్యవేక్షణలో డీఆర్పీలు తనిఖీ చేసి నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించి వాటిపై టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో నుంచి రూ.13,386 రికవరీ చేయాలన్నారు. మరో రూ.26 వేల జరిమానా విధించారు. సర్వశిక్ష అభియాన్ పనులకు సంబంధించి రూ.675 రికవరీ చేయాలని ఆదేశించారు. ఏపీడీ వసంతమాధవి, జిల్లా విజిలెన్స్ అధికారి పి.విజయ్‌భాస్కర్, ఏపీవోలు జీవీ రమణకుమార్, వై.హేమ, పీఆర్ డీఈ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో ఎస్వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నెల్సన్‌మండేలా యువతకు ఆదర్శం

సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: నెల్సన్‌మండేలా నుంచి యువత స్ఫూర్తి పొందాలని తిమ్మాపురంలోని అక్నూ కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ అన్నారు. శుక్రవారం విశ్వ మానవహక్కులు దినోత్సవం, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్‌మండేలా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పోచయ్య, రాధామాధవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

తాళ్లరేవు, న్యూస్‌టుడే: మహిళలు, బాలలు హింసకు గురైతే చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకోవాలని కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ సూచించారు. తాళ్లరేవు మాధవరాయునిపేటలో శుక్రవారం భీమాభాయి మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన అధ్యక్షతన గ్రామ సమాఖ్య సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పాల్గొని మహిళలు, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.కనకరత్నం, సీహెచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

శంఖవరం: ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. పిఠాపురానికి చెందిన ముగ్గురు వ్యక్తులు శనివారం అనుమానాస్పదంగా తిరగడంతో వారిని మండపం రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. సుమారు రూ.2లక్షలు విలువ చేసే నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారున ఈ నెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. తాటిపర్తికి చెందిన అమరాది శ్రీనివాస్(39) మోటారు సైకిల్‌పై గొల్లప్రోలు వస్తుండగా రోడ్డుపక్కన ఉన్న ఖాళీ కొబ్బరి బొండాల సంచిని ఢీకొట్టి కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. అతని సోదరుడు వీరాస్వామి ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

చేపపిల్లల లోడుతో వ్యాను బోల్తా

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు వద్ద 216వ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున వ్యాను బోల్తాపడింది. కాకినాడ వైపు నుంచి కొమరగిరిపట్టణానికి చెందిన చేపపిల్లల లోడుతో వెళ్తున్న వ్యాను అదుపు తప్పడంతో ముందుభాగం నుజ్జునుజ్జయింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. చేపపిల్లలను మరో వాహనంలో తరలించారు.

పర్యవేక్షణ లేదు.. అభివృద్ధి కానరాదు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గంలో పూర్తిస్థాయి అధికారులు లేక ఇన్‌ఛార్జిల పర్వం కొనసాగుతుంది. దీంతో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమలుకు పర్యవేక్షణ కొరవడి ఇబ్బందులు నెలకొంటున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్‌గా పనిచేసిన రవికుమార్ గత ఏడాది డిసెంబరు 31న ఉద్యోగ విరమణ చేశారు. ఆ స్థానంలో ఎవరినీ నియమించకుండా పిఠాపురం పురపాలకసంఘం కమిషనర్‌ను ఇన్‌ఛార్జిగా నియమించి 7 నెలలుగా కొనసాగిస్తున్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ మేనేజరు డిప్యూటేషన్‌పై వెళ్లిపోగా ఆర్ఐ నవీన్ చంద్ర ఇన్‌ఛార్జి మేనేజరుగా వ్యవహరిస్తున్నారు. నగర పంచాయతీలో ఎన్విరాన్‌మెంటు ఏఈ స్థానం దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్నా భర్తీచేయలేదు. గొల్లప్రోలు తహసీల్దార్ సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేయగా, పిఠాపురం తహసీల్దార్ గోపాలకృష్ణను ఇన్‌ఛార్జిగా నియమించారు. పిఠాపురం ఎంపీడీవో బదిలీకాగా ఆ స్థానంలో గొల్లప్రోలు ఎంపీడీవో స్వప్నను ఇన్‌ఛార్జిగా నియమించారు. యు.కొత్తపల్లి ఎంపీడీవో బదిలీకాగా అదే కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఉన్న సత్యకృష్ణారెడ్డిని ఇన్‌ఛార్జిగా నియమించారు. గొల్లప్రోలు ఎంఈవో వెంకటేశ్వరరావును కాకినాడ ఇన్‌ఛార్జి డీవైఈవోగా నియమించడంతో గత నాలుగు నెలలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రం ఎస్వో మోసయ్య ఉద్యోగ విరమణ చేయగా ఏఎస్వో సత్యనారాయణను చేబ్రోలుకు బదిలీచేసి ఇన్‌ఛార్జి ఎస్వోగా కొనసాగిస్తున్నారు. ఇన్‌ఛార్జి అధికారులు ఒకపూట, రెండు మూడు రోజులకొకసారి అదనపు మండలం, పట్టణంలో సేవలందిస్తున్నారు. పూర్తిస్థాయి అధికారులను నియమించి ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేలా, అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొత్తపల్లి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి వైకాపా కార్యకర్తపై ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగా గీత అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలో వైకాపా మండల సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు వేయడం జరిగిందన్నారు. నాయకులు రావు చిన్నారావు, మాదిరెడ్డి దొరబాబు, ఆనాల సుదర్శన్, చక్రబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

WANTED
మా పెద్దాపురం బ్రాంచిలో పనిచేయుటకు
క్యాషియర్ (MALE)
జీతం: Rs:15,000/-, విద్యార్హత: డిగ్రీ
ఇంటర్వ్యూ తేది: 22.07.2025
ఉ:11 గం.ల నుండి సా:5:30 గం.వరకు
దర్గా సెంటర్ దగ్గర, ఆక్సిస్ షో రూమ్ ప్రక్కన, మెయిన్ రోడ్, పెద్దాపురం
శ్రీ పద్మ ప్రియ ఫైనాన్స్ కార్పొరేషన్ 77990 28444, 92810 22773

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఆకట్టుకున్న కళాజాత

తుని పట్టణం: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించిన కళాజాత ప్రదర్శన ఆకట్టుకుంది. మత్తు పదార్థాలు, వయోవృద్ధుల సంక్షేమ, ప్రభుత్వ పథకాలపై వీర్నాల కృష్ణ వీధి నాటక బృందం సభ్యులు అవగాహన కల్పించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, గొల్లప్పారావు కేంద్రాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కన్నబిడ్డలు తల్లిదండ్రులను పట్టించుకోకపోతే, ట్రైబ్యునల్ ద్వారా ప్రతి నెలా రూ.10 వేలు చెల్లించేలా అమల్లో ఉన్న చట్టంపై ప్రజలకు వివరించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు చేయూత

ప్రత్తిపాడు: మండలంలోని ఏలూరు గ్రామంలో బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న యువతికి టీం మణికర్ణిక ఆర్థిక సాయం రూ.20వేలు శుక్రవారం అందజేసింది. చెన్నైలో చికిత్స పొందుతున్న ఆమె వైద్య ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. టీం మణికర్ణిక సభ్యులు శ్రీను, వీరబాబు, మణికంఠ, రమేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

తుని గ్రామీణం: మండలంలోని హంసవరం ఆదర్శ పాఠశాలలో ఎన్‌సీసీ శిక్షణకు విద్యార్థులను శుక్రవారం ఎంపికచేశారు. కాకినాడకు చెందిన 18 బెటాలియన్ సుబేదార్, మహేంద్రకుమార్, హవల్దార్ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో 20 మంది ప్రతిభచాటారని పాఠశాల ఎన్‌సీసీ అధికారి వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కోటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తే.. రక్షణ

సైబర్ నేరాలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన

ఈనాడు మీ తోడు

జగ్గంపేట,గండేపల్లి, న్యూస్‌టుడే: సైబర్‌నేరాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండి, వారి కుటుంబ సభ్యులకు మరింత చైతన్యం కల్పించాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. జగ్గంపేటలోని ఆ పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన వెంటనే హెల్ప్‌లైన్ నంబరు 1930కు ఫోన్‌చేసి తెలియజేయాలన్నారు. ఒక్కోసారి మీకు లాటరీ తగిలిందని ఆశ చూపేందుకు అనేక మెసెజ్‌లు వస్తుంటాయని వాటి లింక్‌లను ఓపెన్ చేస్తే బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు పోతుందన్నారు. తన ఫోన్‌కు వచ్చిన ఒక చిన్న లింక్‌ను తన కుమారుడు ఓపెన్ చేయడంతో బ్యాంకు ఖాతాలో నగదు వెయ్యి, రెండు వేలు ఇలా పోతుండడం గమనించి వెంటనే నగదును వేరొకరికి పంపించేయడంతో సైబర్ మోసం నుంచి తప్పించుకున్నానని తెలిపారు. పాఠశాల డీన్ నాగేంద్ర, ఏవో సత్యనారాయణ, ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

రౌతులపూడిలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తదితరులు

రౌతులపూడి: ములగపూడి ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో శుక్రవారం సైబర్ నేరాలపై ప్రిన్సిపల్ పనతల శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఏపీకే ఫైల్స్‌ను తెరిచి వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల సైబర్ నేరగాళ్లు మన చరవాణులను హ్యాక్ చేస్తారన్నారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆధార్, ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా, డెబిట్, క్రెడిట్ కార్డు, ఓటీపీ వంటి వివరాలను అపరిచిత వ్యక్తులకు తెలియచేయకూడదని తెలిపారు. సంబంధిత పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చుకోవాలని, సులభంగా ఆన్‌లైన్‌లో లోన్ పొందవచ్చనే ప్రకటనలు నమ్మి మోసపోవద్దన్నారు. స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్, ఇంటి నుంచి ఉద్యోగం, డిజిటల్ మార్కెటింగ్ పేరిట జరిగే మోసాలపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని తెలిపారు. అధ్యాపకులు అచ్చిరాజు, రమణ, పద్మావతి, చిట్టెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

సేద్యానికి ఉపాధి సాయం

రౌతులపూడి, శంఖవరం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అండగా ఉంటోంది. పంట సాగుకు సేద్యపు నీటి కుంట, ఎరువులు అందించేందుకు కంపోస్టు కుంట ఉపయోగపడతాయి. కుంటల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం తోడవ్వడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కుంటల నిర్మాణం వేగంగా సాగుతోంది.

బలరాంపురంలో పూర్తయిన కంపోస్టు కుంట

మండలం	సేద్యపు కుంటలు	పూర్తయినవి	కంపోస్టు	నిర్మించినవి
ప్రత్తిపాడు	254	27	3182	1240
రౌతులపూడి	269	101	1358	750
శంఖవరం	214	38	1217	450
ఏలేశ్వరం(గ్రామీణం)	150	81	1253	1074

సాగుతున్న నిర్మాణాలు..

ప్రత్తిపాడు నియోజకవర్గంలో 887 సేద్యపు నీటి కుంటల నిర్మాణానికి అనుమతులు రాగా 247 పనులు పూర్తయ్యాయి. 7,010 కంపోస్టు కుంటలకు 3,514 పూర్తవ్వగా 3,496 ఇంకా నిర్మించాల్సి ఉంది. సేద్యపు నీటి కుంటలను నిర్మించుకుని వర్షపు నీటిని సంరక్షించుకుందాం అనే నినాదంతో ఉపాధి సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిని పంట సాగుకు, పశువులకు తాగునీరుగా ఉపయోగించుకునే వీలుంది. ఈకుంటల నిర్మాణంతో భూగర్భ జలాలు వృద్ధి అవుతాయి. కంపోస్టు కుంటల్లో సేంద్రీయ వ్యర్థాలను కుళ్లబెట్టి ఎరువును తయారు చేసుకోవచ్చు.

రైతాంగానికి ఎరువుల ఖర్చు తగ్గుతుంది

పొలాలు, తోటలు, మొక్కల వ్యర్థాలతో తయారయ్యే ఎరువు నేలకి, పంటకి మంచిది. అవసరమైన రైతులు తమ పొలాల్లో నిర్మాణాలు చేసుకునేందుకు అవకాశం ఉంది. నీటి కుంటకు రూ.50 వేలు, కంపోస్టు కుంటకు రూ.వెయ్యి వరకూ ప్రభుత్వం సహాయం అందిస్తోంది. సేంద్రీయ సాగు చేసే రైతాంగానికి ఎరువుల ఖర్చు తగ్గుతుంది.

-సురేష్, ఏపీవో, రౌతులపూడి

రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం

తొండంగి: నియోజకవర్గంలోని అన్ని రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తుని ఎమ్మెల్యే యనమల దివ్య చెప్పారు. తొండంగి మండలం కృష్ణాపురం నుంచి యల్లయ్యపేట వరకు రహదారిని అభివృద్ధి చేసేందుకు పంచాయతీ రాజ్ శాఖ నుంచి రూ.3 కోట్లు విడుదలయ్యాయని వివరించారు. పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని శుక్రవారం ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌తో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఎన్నికల హామీలు అమలుచేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ఆచరణలో చూపుతోందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా 80 శాతం రాయితీపై మండలానికి వచ్చిన డ్రోన్‌ను ఏవో పద్మశ్రీతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. యల్లయ్యపేటలో ఎంపీ నిధులు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న మత్స్యకార సామాజిక భవనానికి శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ ఈ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు యనమల రాజేష్, కోడ వెంకటరమణ, బైరవర్జుల చందు, కందా శ్రీధర్, వెన్నా మురళి, చొక్కా జగన్నాథం, నాయుడు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే దివ్య తదితరులు

రైతుల పరపతి పెంచేందుకు కృషిచేయాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే : సహకార సొసైటీలు రైతుల పరపతిని పెంచేలా నూతనంగా నియమితులైన పాలకవర్గాలు కృషిచేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే సభ్యుడు జ్యోతుల నెహ్రూ కోరారు. కిర్లంపూడి మండలం వీరవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఛైర్మన్‌గా తోట గాంధీ, సభ్యులుగా నామసాని త్రాసు, మడుగుల సూర్యనారాయణలు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వారితో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, సెంట్రల్‌బ్యాంకు ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్‌ల సమక్షంలో సొసైటీ సీఈవో శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు, జగ్గంపేట మార్కెట్‌కమిటీ ఛైర్మన్ అడపా భారత్, మండలపార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు ఉలిసి ఐరాజు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఇంటింటా కూటమి విజయాల ప్రచారం

కిర్లంపూడి: గడచిన ఐదేళ్లలో కనీసం అభివృద్ధి కూడా కనిపించని పరిస్థితి వైకాపా ప్రభుత్వంలో కొనసాగిందని జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే సభ్యుడు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కిర్లంపూడిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని శుక్రవారం మండల తెదేపా నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొన్నారు. సర్పంచి ఎం.శ్రీలత, తెదేపా అధ్యక్షుడు చదరం చంటిబాబు, కిర్లంపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్ల చిన్నబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండంగి: మండలంలోని పైడికొండలో శుక్రవారం ఎమ్మెల్యే యనమల దివ్య సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించారు. పార్టీ నాయకులు యనమల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాయకులు కోడ వెంకటరమణ, బంటుపల్లి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎన్ పట్నంలో సుపరిపాలన..

రౌతులపూడి: అర్హులకు కూటమి ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని ఎన్.ఎన్.పట్నంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లాలం అప్పలనాయుడు, అల్లం బాబు, పైల సాంబశివరావు, గంటిమల్ల రాజ్యలక్ష్మి, భాస్కరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు విద్యార్థినికి దక్కిన సీటు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే : గంగవరం మండలం పిడతమామిడికి చెందిన వాకడ వెంకటలక్ష్మి కుమార్తె కుసుమ అర్చన ఏడో తరగతి సీటు కోసం గురుకుల పాఠశాలకు దరఖాస్తు చేసుకుంది. దీనిపై విద్యార్థిని తల్లి మాట్లాడుతూ.. కౌన్సెలింగ్‌కి కాకినాడ వెళ్లామని అయితే చల్లంగి కాకినాడలో ఉన్న పాఠశాలలో మాత్రమే సీటు ఖాళీగా ఉందని వారు చెప్పడంతో దూరం అవుతుందనే ఉద్దేశంతో వద్దన్నామని తెలిపారు. తమ కుమార్తె యథావిధిగా మల్లవరం ప్రభుత్వ పాఠశాలకి వెళ్లిందని అన్నారు. అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సీటు వచ్చిందని ఆ పాఠశాల ఇన్‌ఛార్జి చెప్పడంతో తిరిగి వెళ్లామని తెలిపారు. అయితే సీటు విషయంలో కొంత పొరపాటు జరగడంతో గురువారం ఆందోళన నెలకొందన్నారు. అధికారులు స్పందించి శుక్రవారం విద్యార్థినికి 7వ తరగతిలో చదువుకునేందుకు అవకాశం కల్పించారని ఆమె తెలిపారు.

బస్సు సౌకర్యం కల్పించాలంటూ ఎంపీకి వినతి

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని వేళంగి, పెదమల్లాపురం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌కు ఆయా ప్రాంత వాసులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గతంలో రహదారి బాగోకపోవడంతో బస్సును నిలిపివేశారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం రహదారి నిర్మించడంతో సౌకర్యవంతంగా ఉందన్నారు. బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్య, వైద్యం, ఉత్పత్తుల క్రయవిక్రయాలకు వ్యయ ప్రయాసలు తగ్గుతాయన్నారు. జనసేన నాయకుడు గొర్లి నాగేశ్వరరావు, గిరిజనులు మాడెం లక్ష్మణరావు, జర్తా సరస్వతి, సీత, కన్నారావు, బుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే దివ్య

తుని పట్టణం: ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. పట్టణంలోని బెల్లపువీధి ఆర్యవైశ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పించారు. ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డి.రాకేష్ మాట్లాడుతూ చిరు వ్యాపారులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి, నేతలు రత్నాజీ పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జె.కొత్తూరు, రామవరం, రాజపూడి గ్రామాల్లో బాలికల సంరక్షణ, బాల్యవివాహాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీడీపీవో పూర్ణిమ పాల్గొని బాలల స్నేహపూర్వక కమిటీలను, సమావేశాలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్థాయిలో 11 మంది సభ్యులతో కలిగిన వీసీపీసీ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సర్పంచి భూసాల విష్ణుమూర్తి, సూపర్‌వైజర్ అమ్మాజీ, సునీత, పంచాయతీ కార్యదర్శి మహిళా పోలీసు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం: మండలంలోని కాట్రావులపల్లిలో శుక్రవారం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి రికార్డులులేని 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జగ్గంపేట పోలీసులు, క్యూఆర్‌టీ భద్రత సిబ్బంది గ్రామంలో పలు వీధుల్లో తనిఖీలు చేపట్టారు. డ్రోన్ సహకారంతో అన్ని ప్రదేశాలను జల్లెడపట్టారు. ఎటువంటి పత్రాలు లేకుండా ఇళ్ల వద్ద ఉంచిన వాహనాలను ఆరాతీయగా సరైన సమాధానం లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించామన్నారు. అలాగే గ్రామ శివారున నాటుసారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన 400లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, తయారీకి ఉపయోగించే సామగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గండేపల్లి ఎస్సై శివనాగబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ● జగ్గంపేటలో మల్లిమొక్క వీధి, మంచినీటి చెరువుగట్టు వీధిలో స్థానిక సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండేపల్లి ఎస్సై శివనాగబాబు, కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. వీధుల్లో ఉన్న ద్విచక్రవాహనాలను పరిశీలించి సరైన పత్రాలు లేని 15 వాహనాలను సీజ్ చేశారు.

కాట్రావులపల్లిలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: తొండంగి మండలానికి చెందిన పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో శుక్రవారం తెదేపాలోకి చేరారు. మండల తెదేపా నాయకులు సూర్యప్రకాశ్, వడ్డి రాంబాబు, రామకృష్ణ ఆధ్వర్యంలో వైకాపా నుంచి తెదేపాలో చేరగా మాజీ మంత్రి యనమల వారికి పార్టీ కండువాలు వేసి స్వాగతం పలికారు. పార్టీ నాయకులు యనమల రాజేష్, చింతంనీడ అబ్బాయి పాల్గొన్నారు.

మాజీ మంత్రి యనమల సమక్షంలో చేరిన నాయకులు

తలుపులమ్మకు అన్నవరం దేవస్థానం సారె

తుని(గ్రామీణం, అన్నవరం, న్యూస్‌టుడే: తుని మండలం తలుపులమ్మ లోవ అమ్మవారికి అన్నవరం దేవస్థానం నుంచి ఆషాఢమాసం సారెను శుక్రవారం సమర్పించారు. ఈవో సుబ్బారావు దంపతులు, అధికారులు, సిబ్బంది వెళ్లి అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆదేవిధంగా గ్రామంలోని మరిడమ్మ, వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవార్లకు కూడా ఈవో దంపతులు సారెను సమర్పించారు. క్షేత్ర రక్షకులు వన దుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం శాస్త్రోక్తంగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సారె తీసుకువెళ్తున్న ఈవో దంపతులు

పీఏసీఎస్ చైర్మన్‌కు అభినందనలు

శంఖవరం, న్యూస్‌టుడే: కత్తిపూడి పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన గాబు కృష్ణమూర్తి, సభ్యుడు శరణం జయబాబును శుక్రవారం జనసేన నేతలు అభినందించారు. ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ వ్యవహారాల కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, బుజ్జి, కీర్తికుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చండి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ముద్రగడ గిరిబాబు డిమాండ్ చేశారు. మండల వైకాపా సమావేశం శుక్రవారం ఏలేశ్వరంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, మాజీ వైస్ ఎంపీపీ గొల్లపల్లి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాండ్రేగుల పాఠశాలలో వసతుల పరిశీలన

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాండ్రేగుల హైస్కూల్‌లో విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో అక్కడ పరిస్థితిని, వసతులను ఎంఈవో ఆర్.స్వామి, ఎంపీడీవో ఏవీయస్ చంద్రశేఖర్ పరిశీలించారు. శుక్రవారం పాఠశాలలో అందుబాటులో ఉన్న గదులు, విద్యార్థుల సంఖ్యపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడం, విద్యార్థులకు సరిపడ గదులు లేకపోవడంతోనే ఏడుగురు విద్యార్థులు డీహైడ్రేషన్‌తో అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. గదుల కొరత ఉందని ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని తెలిపారు. కేవలం పునాది నిర్మాణానికి రూ.22 లక్షలు ఖర్చుచేసినట్లుగా రికార్డుల్లో చూపుతున్నారని అందుకు సంబంధించిన బిల్లులు, కొనుగోలు చేసిన మెటీరియల్ వివరాలను చూపాలని ఎంపీడీవో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావును కోరారు. విద్యాకమిటీ చైర్మన్ రామిశెట్టి పాపారావు, పంచాయతీ కార్యదర్శి నూకరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ● విద్యార్థులు మూఢ నమ్మకాలను నమ్మవద్దని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల కృష్ణవర్మ అన్నారు. కాండ్రేగుల ఉన్నత పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరిస్థితిని తెలుసుకుని మాట్లాడారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో ఆర్.స్వామి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించాలని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ పొందుతున్న మహిళలతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. పలువురు మహిళలు మాట్లాడుతూ తమ శిక్షణ పూర్తి కావస్తోందని అనువైన కుట్టు మిషన్లను అందించేందుకు సహకరించాలని ఎంపీపీని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వారికి సూచించారు. ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని మూసేసిన చిన్న రైల్వేగేటు వద్ద రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి (50) శుక్రవారం మృతిచెందినట్లు ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టాలు దాటుతుండగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్న రైలు ఢీకొట్టినట్లు భావిస్తున్నామన్నారు. ఆ వ్యక్తి పూర్తి వివరాలు తెలియలేదని, మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. మరిన్ని వివరాలకు జీఆర్పీ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

భార్యని మోసగించిన కేసులో మూడేళ్ల జైలు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: భార్యను మోసగించిన కేసులో భర్తకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టులో న్యాయమూర్తి తీర్పు చెప్పారని రూరల్ ఎస్సై కృష్ణమాచారి తెలిపారు. మండలంలోని డి.పోలవరం గ్రామానికి చెందిన పసగడుల గంగాభవాని.. తన భర్త అప్పలకొండ మరో మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని 2019లో ఇచ్చిన ఫిర్యాదుమేరకు అప్పటి ఎస్సై శివప్రసాద్ కేసు నమోదుచేశారు. అనంతరం వచ్చిన ఎస్సై గణేష్ ఛార్జిషీట్ దాఖలు చేయడంతో తుని జేఎఫ్‌సీఎం కోర్టు జడ్జి వి.గోపాలకృష్ణ నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించినట్లు వివరించారు.

ముగ్గురిపై కేసు నమోదు

శంఖవరం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు తెలిపారు. పిఠాపురానికి చెందిన ముగ్గురు వ్యక్తులు శనివారం అనుమానాస్పదంగా తిరగడంతో వారిని మండపం రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. సుమారు రూ.2లక్షలు విలువ చేసే నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆయిల్ ట్యాంకర్ల స్వాధీనం

శంఖవరం, న్యూస్‌టుడే: మండలంలోని కత్తిపూడి శివారు అక్రమంగా ట్యాంకర్లలో తరలిస్తున్న ఆయిల్‌ను గురువారం రాత్రి పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు శుక్రవారం వెల్లడించిన వివరాలివీ..అక్రమంగా ఆయిల్ రవాణా చేస్తున్నారన్న ముందస్తు సమాచారంతో తనిఖీలు చేశామన్నారు. కత్తిపూడి నుంచి దుర్గాడ వెళ్లే పోలవరం కాలువ గట్టు వద్ద రెండు ట్యాంకర్లలో పరిశ్రమలకు సంబంధించి తరలిస్తున్న ఆయిల్‌ను గుర్తించి విచారించామన్నారు. విచారణలో ఎటువంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న 9800 లీటర్ల ఆయిల్, రెండు ట్యాంకర్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నలుగురు వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ

తుని, న్యూస్‌టుడే: 'దేశం కోసం మధ్యవర్తిత్వం' (మీడియేషన్ ఫర్ ద నేషన్) అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని దివాణంవీధి కోర్టు ఆవరణలో శుక్రవారం కరపత్రాలు, గోడపత్రికలు పంపిణీచేశారు. ఏదైనా కేసును ప్రారంభ దశలోనే మధ్యవర్తికి పంపుతామని, శిక్షణపొంది నియమితులైన మధ్యవర్తి ఇరు వర్గాలతో సామరస్య పూర్వకంగా మాట్లాడి, ఉచితంగానే పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. సెప్టెంబరు 30 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో రాజీకి వచ్చే ఆస్తి పంపకాలు, భూ వివాదాలు, చెక్ బౌన్స్ ఇతర కేసులు పరిష్కరిస్తామన్నారు. కోర్టులోని మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు, శిక్షణ పొందిన మధ్యవర్తులు పాల్గొన్నారు.

న్యాయవాదులు, సిబ్బందికి కరపత్రాలు అందిస్తున్న న్యాయమూర్తి

పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు ప్రత్యేక డ్రైవ్‌లు

కిర్లంపూడి, న్యూస్‌టుడే : గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పరచేందుకు చెత్త సేకరణ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని ముక్కొల్లు, వేలంక గ్రామాల్లో జరుగుతున్న పనులను శుక్రవారం డీపీవో రవికుమార్ తనిఖీ నిర్వహించారు. ముక్కొల్లు గ్రామంలో పలువురి ఇళ్లకు వెళ్లి రోజూ ఇళ్లనుంచి చెత్తను పంచాయతీ సిబ్బంది సేకరిస్తున్నారా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఉప ఎంపీడీవో శివప్రసాద్, ముక్కొల్లు, వేలంక సర్పంచులు జ్యోతుల రాంబాబు, రాయుడు స్వామి, ముక్కొల్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణస్వామి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్

టిప్పర్ల రాకపోకలు ఆపాలి

శంఖవరం, న్యూస్‌టుడే: ప్రమాదకరంగా మారిన టిప్పర్ల రాకపోకలను ఆపకపోతే నిరాహార దీక్ష చేపడతానని సామాజికవేత్త జనసేన నాయకుడు, మేకల కృష్ణ అన్నారు. శంఖవరంలోని మధ్యవీధి రామాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండరాళ్లు, మట్టి, ఇసుక, పిక్క పరిమితికి మించి భారీ వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నాయి. ప్రజాప్రయోజనాల నిమిత్తం ఈనెల 21న దీక్ష ప్రారంభిస్తానన్నారు. రహదారిలో రాకపోకలు సాగించే వారికి మాస్కులు పంచారు.

విద్యుత్తు హెచ్చుతగ్గులతో ఆసుపత్రిలో ఇబ్బందులు

ప్రత్తిపాడు: స్థానిక సీహెచ్‌సీలో విద్యుత్తు సరఫరా హెచ్చుతగ్గులతో గురువారం అర్ధరాత్రి పలు ఫ్యాను, లైట్లు దెబ్బతిన్నాయి. పురుషులు, మహిళల వార్డుల్లో ఉన్న 5 ఫ్యాన్లు, 4 లైట్లు కాలిపోవడంతో రోగులు ఇబ్బంది పడ్డారు. సిబ్బంది కూలర్లు తదితర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. సరఫరా లోపంపై విద్యుత్తు అధికారులకు సమాచారం ఇచ్చామని దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించామని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య తెలిపారు.

చంద్రబాబు సాగర్ కాలువలు తవ్వించాలి

ప్రత్తిపాడు: చంద్రబాబు సాగర్ కాలువలు తవ్వించి ఆయకట్టుకు మేలు చేయాలని శుక్రవారం పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను అన్నారు. ప్రాజెక్టుకు ప్రభుత్వం స్పందించేలా కాంగ్రెస్ బృందం పర్యటించాలన్నారు.

పీఎం సూర్యఘర్ పథకంతో ప్రయోజనం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంపై సచివాలయ కార్యదర్శులకు ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ ఎం.సత్యనారాయణ అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సోలార్ రూఫ్ ఏర్పాటుచేసుకోవడానికి ముందుకొచ్చే లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.78 వేల వరకు సబ్సిడీగా ఇస్తాయన్నారు. తక్కువ వడ్డీకే వాణిజ్య బ్యాంకులు రుణాలు అందిస్తాయన్నారు. పథకంపై ఆయా సచివాలయాల్లో విస్తృత ప్రచారం చేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు.

సూచనలిస్తున్న కమిషనర్ సత్యనారాయణ

'భూములను అప్పగించాలి'

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తి గ్రామంలో శుక్రవారం సీపీఐ (ఎంఎల్) వినోద్‌మిశ్రా పార్టీ సమావేశం జరిగింది. పార్టీ రాష్ట్ర నాయకుడు కొసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్ట్ మిగులు భూమిని 260 మందికి ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇచ్చినా నేటికి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అప్పగించలేదన్నారు. తిరుమాలి, జె.అన్నవరం గ్రామాల్లో ఉన్న భూదాన భూమికి సంబంధించిన పట్టాలను దళితులకు అప్పగించారన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పాదాలమ్మ, కె.వరలక్ష్మి, కొండలరావు, కృపాప్రసాద్, లక్ష్మి, సంకురు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

హెచ్ఏఎల్ పరిశోధన సంచాలకుడిగా శ్రీవాత్సవ

అజయ్ కుమార్ శ్రీవాత్సవ

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : హిందూస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్‌లో ఇంజినీరింగ్, పరిశోధన- అభివృద్ధి (ఆర్ అండ్ డీ) విభాగానికి సంచాలకుడి (డైరెక్టర్)గా అజయ్ కుమార్ శ్రీవాత్సవ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సంస్థలో ఆయన ఎయిర్ క్రాఫ్ట్ రీసర్చ్, డిజైన్ సెంటర్‌లో కార్యనిర్వాహక సంచాలకుడిగా సేవలు అందించారు. సంస్థలో 1988లో చేరిన ఆయన వివిధ స్థాయిల్లో, హోదాల్లో సేవలు అందించారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

దారిచూపిన దేవనహళ్లి

పరిశ్రమల అవసరాలకు ప్రభుత్వం చేపట్టిన భూస్వాధీన ప్రక్రియపై దేవనహళ్లి ప్రాంత రైతులు నడిపిన ఉద్యమం ఇతర ప్రాంతాల వారికి ఆదర్శంగా నిలుస్తోంది. అన్నదాతల అనుమతిలేకుండా భూస్వాధీన ప్రక్రియ వద్దన్న సర్కారు నిర్ణయంతో బెంగళూరు తూర్పు ప్రాంత ఆనేకల్లు రైతులు శుక్రవారం నుంచి ఉద్యమ స్వరాన్ని సవరించుకున్నారు. విలువైన భూములను ఇచ్చేది లేదంటూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో నిర్వహించిన మహాధర్నా

- న్యూస్‌టుడే, బెంగళూరు

రాజ్యాంగమే ఆలంబనగా పాలన

మైసూరు, న్యూస్‌టుడే : ప్రతి అధికారీ రాజ్యాంగాన్ని చక్కగా అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. ప్రజల బాధను అర్థం చేసుకునేందుకు మానవత్వం, సహనం ఉంటే సరిపోతుందన్నారు. ఆత్మవంచన లేకుండా ఆత్మవిమర్శ చేసుకుంటూ, ఆధునిక భావాలను పెంచుకోవాలని కేఏఎస్ తాలూకా నోడల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ ఐఏఎస్ సంస్థ, మైసూరు పాలన శిక్షణ సంస్థ, ఐపీఐతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం, సమానత, సౌభ్రాతృత్వం రాజ్యాంగ ప్రధాన ఆశయమని విశ్లేషించారు. రాజ్యాంగం వచ్చి 75 ఏళ్లు, స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లయినా, ఇప్పటికే రాజ్యాంగ లక్ష్యాలు పూర్తిగా అమలు కాకపోవడం దురదృష్టకరమని వాపోయారు. ప్రతి అధికారీ రాజ్యాంగాన్ని రక్షించేందుకు అప్రమత్తత ఉండాలని హితవు పలికారు. బుద్ధుడు, బసవేశ్వరుడు, అంబేడ్కర్ అందరూ అంతరాలు లేని, కులరహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు శ్రమించినా ఇప్పటికీ అంతరాలు తొలగలేదని చెప్పారు. పేదల్లో కొనుగోలు శక్తిని పెంచేందుకే తాము గ్యారంటీ పథకాలను జారీ చేస్తున్నామని చెప్పారు. మతఘర్షణలు, తప్పుడు సమాచారం వ్యాప్తి, కులం పేరిట దాడులు చేసిన వారిని ఎక్కడికక్కడ అణచివేస్తేనే సమాజంలో శాంతిభద్రతలు నెలకొంటాయని వివరించారు. ప్రతి నేత, అధికారి సమాజానికి రుణపడి ఉంటారని, ఆ రుణాన్ని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. మంత్రి మహదేవప్ప, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, కేఏఎస్ సంఘం అధ్యక్షుడు శివస్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేదికపై ముఖ్యమంత్రికి పత్రాన్ని అందిస్తున్న శాలిని రజనీశ్

సామాజిక శాస్త్ర పాఠాల్లో సవరణ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఎన్‌సీఈఆర్‌టీ కొత్తగా విడుదల చేసిన 8వ తరగతి సామాజిక శాస్త్రం పాఠ్య పుస్తకంలో మొఘల్ సామ్రాజ్య విస్తరణలో ఆ రాజులు క్రూరంగా వ్యవహరించిన పాఠాన్ని కొత్తగా చేర్చారు. టిప్పుసుల్తాన్, హైదర్ అలి, నాలుగు ఆంగ్లో -మైసూరు యుద్ధాలకు సంబంధించిన పాఠాలను పుస్తకం నుంచి తొలగించారు. 'ఇండియా అండ్ బియాండ్' అనే పాఠ్యాంశంలో వాస్కోడిగామా నుంచి ప్రారంభించి ప్లాసీ యుద్ధం వరకు అధ్యాయాలు ఉన్నాయి. సిపాయిల తిరుగుబాటు (1857) పాఠం ఉన్నప్పటికీ.. తెల్లదొరలకు వ్యతిరేకంగా మైసూరు రాజులు, టిప్పు పోరాటానికి సంబంధించిన అంశాలను తొలగించారు. టిప్పు సుల్తాన్ బదులుగా ఆంగ్లో మరాఠా యుద్ధాలు, ఫకీర్లు, కోల్, సంతాల్ తిరుగుబాట్లకు సంబంధించిన పాఠ్యాంశాలను చేర్చారు. ఈ పాఠాలు అన్నీ చరిత్రను సమగ్రంగా బోధించడం లేదని పాఠ్య పుస్తకాల అభివృద్ధి సమితి అధ్యక్షుడు మైఖేల్ డ్యానినో పేర్కొన్నారు. ఎక్కువ యుద్ధాలను, తేదీలను చేర్చితే విద్యార్థుల్లో గందరగోళం నెలకొంటుందని కొన్ని అంశాలను తొలగించామని ఆయన ఇప్పటికే వివరణ ఇచ్చారు.

నేరసామ్రాజ్యంపై ఉక్కుపాదం

- గుమ్మం వద్దకే పోలీసు సేవ
- కన్నడనాట వినూత్న విధానం

ఈనాడు, బెంగళూరు : డిజిటల్, సైబర్ నేరాలను ఆధునిక సాంకేతికతతో ఛేదిస్తూ ఆధునికతకు ప్రతిరూపంగా పేరొందిన కర్ణాటక పోలీస్ వ్యవస్థ శుక్రవారం మరో వినూత్న సేవలకు శ్రీకారం చుట్టింది. ఈ సేవలు పోలీసులన్నా, ఠాణాలన్నా జంకే వారికి భరోసానే కాదు.. రక్షక భటులంటే మన ఇంటి మనుషులే అన్న భావన కల్గించేలా చేయనున్నాయి. రాష్ట్ర హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్, డీజీపీ ఎంఏ సలీమ్, నగర కమిషనర్ సీమాంత్ కుమార్ సింగ్ తదితరులు ప్రారంభించిన ఈ సేవలపై ఇప్పటికే అన్ని జిల్లాల పోలీసులు శిక్షణ పొందారు. వీరంతా నేటి నుంచి ఇంటింటా సేవలకు సిద్ధం కానున్నారు.

భద్రత కల్పిస్తూ

గృహ హింస, మాదక ద్రవ్యానికి బానిసలైన పిల్లలు, రక్షణ లేని వీధులు, ఇంటి యజమానులు, బాడుగదారులతో విసిగిపోతున్నవారు.. ఎలా కేసులు పెట్టాలో తెలియనివారు, స్టేషన్‌కు వెళ్లగానే అదేదో నేరం చేశామని భావించేవారు.. ఇలా పలు రకాల సమస్యలతో తల్లడిల్లేవారికి పోలీసులు మేమున్నామని ఇంటి తలుపు తడతారు. తమ ఇంట్లో ఎవరు బాడుగ ఉంటున్నారో తెలియని స్థితిలో ఉన్న ఇంటి యజమానులను అప్రమత్తం చేయటం, నకిలీ గుర్తింపు కార్డులతో దేశంలో చొరబడి అంతర్జాతీయ నేర సామ్రాజ్యంతో సంబంధం ఉన్నవారి సమాచారాన్ని సేకరించటం ఈ పోలీసుల విధి. మొత్తంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛతో, సురక్షితంగా నివసించే వెసులుబాటు కల్పించటం, వీలైతే బాధితుల నుంచి ఇంటి నుంచే ఫిర్యాదులు స్వీకరించటం వంటివి ఈ పోలీసులు గుమ్మం నుంచే చేపడతారు. పోలీసులంటే భయం పోగొడుతూనే భద్రత కల్పించటం ఈ సరికొత్త సేవల లక్ష్యం.

ప్రస్థానం ఇలా..

ప్రతి పోలీసు స్టేషన్ సరిహద్దును బీట్‌గా, ఆ బీట్లను ఉపబీట్లుగా విభజిస్తారు. ఈ సబ్ బీట్‌లో 40-50ఇళ్లను ఓ క్లస్టరుగా విభజించి వీటికి ఒక పోలీసును, మొత్తం బీట్ల పర్యవేక్షణకు ఏఎస్ఐ, పీఎస్ఐలను నియమిస్తారు. క్లస్టర్ పోలీసులు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించి వాటిని పోలీసుల రికార్డుల్లో నమోదు చేస్తారు. సమస్య తీవ్రంగా ఉంటే ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసుకుని వారం రోజుల్లో పరిష్కరించే ఏర్పాటు చేస్తారు. మహిళలకు ప్రత్యేకంగా మహిళా పోలీసులనే నియమించి వారి సమస్యలను ప్రత్యేకంగా ఆలకించి పరిష్కార మార్గాలు చూపుతారు. పిల్లలు, వృద్ధుల కోసం ఇదే తరహా ఫిర్యాదుల స్వీకరణ చేపడతారు. ఇదే సందర్భంగా ఫిర్యాదులకు సంబంధించిన శాఖలు, పరిష్కార వ్యవస్థలు, సహాయవాణి గురించి బాధితులకు అవగాహన కల్పిస్తారు. ఫిర్యాదులు ఇతర శాఖలకు సంబంధించినవి అయితే ఆయా శాఖలకు వాటిని బదిలీ చేస్తారు. ఈ సందర్శన సందర్భంగా అవినీతి, అసాంఘిక కార్యక్రమాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, వృద్ధుల రక్షణ, రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అవసరమైన సలహాలను కూడా స్వీకరించి వాటిని అమలయ్యేలా చేస్తారు.

ఈ-వ్యవస్థలపై జాగృతి

కేఎస్‌పీ 'సేఫ్ కనెక్ట్' యాప్‌ను ఇటీవల ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ యాప్ ద్వారా రెండు వైపులా ఆడియో, వీడియో చేసుకునే వెసులుబాటు, ఎలాంటి సంఘటననైనా రియల్‌టైమ్ ద్వారా రికార్డు చేసి ఆ లోకేషన్‌ను సేఫ్ సిటీ కమాండ్ సెంటర్‌కు చేరవేయటం, ఒక క్లిక్ ద్వారా ఫొటో తీసి తక్షణమే ఈ యాప్ ద్వారా పంపితే పోలీసులు క్షణాల వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకుంటారు. ఈ యాప్‌ను కేఎస్‌పీ అప్లికేషన్ క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసే విధానాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తారు. వీటితో పాటు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112, సైబర్ నేరాలపై 1930, పిల్లల సమస్యలపై 1098, లోక స్పందన స్క్యానర్, మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం రూపొందించిన డ్రగ్స్ ఫ్రీ యాప్‌పైనా ఈ కొత్త సేవల్లో భాగంగా మరింత జాగృతి కల్పిస్తారు.

ప్రజా రక్షణకు కంకణం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : పోలీసులు ఇంటింటికీ వెళ్లి సమస్యలను ఆలకించి, పరిష్కార మార్గం చూపిస్తారని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వెల్లడించారు. ఆయన శుక్రవారం గోవిందరాజనగర పరిధి ఎంసీ లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'ఇంటింటికీ పోలీసు' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించేలా చేయడమే పథక లక్ష్యమని వివరించారు. కష్టాల్లో ఉన్న వారి తలుపుతట్టి, వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ పథకమెంతో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రతి పోలీసు ఠాణా పరిధిలో అమలులోకి తేవాలని, గస్తీ విధానాన్ని బలోపేతం చేయాలని సూచించారు. 'ఏ ఇంట్లో ఎవరు ఉన్నారు? కొత్తగా వచ్చారా? అద్దెఇంట్లో ఉన్నారా? వారు చేస్తున్న ఉద్యోగ, వ్యాపార వివరాలేంటి?' అనే వివరాలను సమీకరించాలన్నారు. సమస్యల్లో ఉన్నవారికి చేయూతనందించి, అనుమానాస్పదంగా సంచరించే వారిని కట్టడి చేయడమూ ఇందులో భాగమేనన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు వేసిన మరో ముందడుగు కార్యక్రమంగా విశ్లేషించారు. అందరి వివరాలూ సేకరించాక కంప్యూటర్ సాయంతో డిజిటలీకరణ చేస్తామన్నారు. దేశంలో తొలిసారిగా ఈ విధానం బెంగళూరు నగరంలో అమలులోకి తెస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. రెండు వ్యవస్థల మధ్య విశ్వాసం, నమ్మకం ప్రోది చేయడం లక్ష్యంగా వెల్లడించారు. నేరాల నియంత్రణకు ఇంటింటి పోలీసు విధానాన్ని కట్టుదిట్టంగా అమలులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రియాకృష్ణ, డీజీపీ డాక్టర్ ఎం.ఎ.సలీం, పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు, పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



'ఇంటింటికీ పోలీసు' చిరుపుస్తకాన్ని విడుదల చేస్తున్న మంత్రి డాక్టర్ పరమేశ్వర్, డీజీపీ డాక్టర్ ఎం.ఎ.సలీం, నగర కొత్వాలు సీమంత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్యే ప్రియాకృష్ణ, పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు

ధర్మం గాడితప్పితేనే సిట్

తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి సిద్ధు

మైసూరు, న్యూస్‌టుడే : ధర్మస్థలలో వరుస హత్యలు, హత్యాచారాలు జరిగాయని ఒక వ్యక్తి చేసిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక దర్యాప్తు దళాన్ని (సిట్) ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ధర్మస్థలలో విద్యార్థిని సౌజన్య హత్యాచారం కేసులో ప్రభుత్వం ఎవరి ఒత్తిళ్లకూ లొంగలేదని తెలిపారు. సిట్ ఏర్పాటు చేయాలని విశ్రాంత న్యాయమూర్తి, న్యాయవాదులు తనకు సూచనలు చేశారని చెప్పారు. మైసూరు మండకళ్లి విమానాశ్రయంలో ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. న్యాయస్థానం ఆదేశించినా, హత్యలు జరిగాయని పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసినా, తక్షణమే సిట్ ఏర్పాటు చేస్తామన్నారు. బెంగళూరులో 40కు పైగా పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చిన ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించానని చెప్పారు. చిన్నస్వామి మైదానం వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించి జస్టిస్ జాన్ మైఖేల్ కున్హా ఇచ్చిన నివేదికను తదుపరి మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చిస్తామన్నారు. కృష్ణా జలాలను పంచుకునేందుకు తాము ఎన్నడూ అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని స్పష్టం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఉన్న నదీ జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి నోటిఫికేషన్‌ను విడుదల చేయలేదన్నారు. కృష్ణా జల వివాద పరిష్కరణ ట్రైబ్యునల్ అవధిని విస్తరించడంపై ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఆలమట్టి జలాశయాన్ని 524.26 మీటర్ల ఎత్తుకు పెంచుకునేందుకు ఇప్పటికే కేంద్రం అనుమతి ఇచ్చిందని చెప్పారు. ప్రభుత్వ సాధనలను ప్రజలకు తెలిపేందుకు నేడు (శని) రాచనగరిలో సాధనా సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశాల్లో భాగంగా రూ.2600 కోట్ల విలువైన పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. నగర ప్రదేశాల్లో ఓటర్లు కాంగ్రెస్ వైపే ఎక్కువ మగ్గు చూపుతున్నారని చెప్పారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ప్రధానమంత్రిని చేయాలని విజయేంద్ర చేస్తున్న డిమాండ్ హాస్యాస్పదమన్నారు. భాజపా రాష్ట్రాధ్యక్షుడిగా గోవింద కారజోళకు అనుమతి ఇస్తారా అని మరోమారు విజయేంద్రను ప్రశ్నించారు.

మంత్రులు, ప్రముఖులతో కలిసి వస్తున్న సిద్ధరామయ్య

బడి ముంగిట బెదిరింపు గంటలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 40కి పైగా పాఠశాలలకు గుర్తు తెలియని వ్యక్తులు ఈ.మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులకు దిగారు. ఆయా ప్రాంతాల్లో భయానక వాతావరణం కల్పించారు. బాంబు పెట్టినట్లు సమాచారం బయటకు పొక్కడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల వద్దకు పరుగులు తీశారు. తమ పిల్లలను ఆగమేఘాలపై ఇళ్లకు తీసుకువెళ్లారు. అనేక యాజమాన్యాలు ఒక్కసారిగా సెలవు ప్రకటించి విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చే ప్రక్రియ గందరగోళానికి దారితీసింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, బాంబు నియంత్రణ దళం నిపుణులు రాజరాజేశ్వరి నగర, కెంగేరి తదితర ప్రాంతాల్లో పాఠశాలల ప్రాంగణాలను శోధించారు. ఎక్కడా బాంబుల ఆనవాళ్లు కనపడలేదు. చివరికది ఉత్తుత్తి బాంబు బెదిరింపుగా గుర్తించారు. ఒకేసారి 40 పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణకు ఆదేశించింది. బెదిరింపుదారులను కనిపెట్టి శిక్షిస్తామని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదా వేసినట్లు సెయింట్ జర్మన్ అకాడమీ స్కూల్ ప్రిన్సిపల్ మోనికా ఆంటోని తెలిపారు.

- శుక్రవారం ఉదయం 7.45 గంటలకు ఆర్‌ఆర్ నగరలో ఉన్న ఎం.ఎస్.ధోని గ్లోబల్ పాఠశాల ఈ.మెయిల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. ఆర్‌ఆర్‌నగర, కెంగేరి ప్రాంతాల్లో ఉన్న మొత్తం 40 పాఠశాలల్లో ఇలాంటి సమస్యనే గుర్తించారు. ఏక్షణంలోనైనా బాంబులు పేలుతాయని దుండగులు హెచ్చరించారు. నల్లరంగు ప్లాస్టిక్ సంచుల్లో పేలుడు పదార్థాలను ఉంచి తరగతి గదుల్లో నిక్షిప్తం చేశామంటూ వెల్లడించారు. నాకు జీవితంపై విరక్తి కలిగిందని, బడిలో బాంబులు పెట్టాక నేనూ ఆత్మహత్య చేసుకుంటానని 'రోడ్ కిల్' అనే పేరుతో వచ్చిన సమాచారాన్ని అధికారులు విశ్లేషిస్తున్నారు.

బాంబులంటూ హెచ్చరిక

'డొమైన్ బ్రిటిష్ ఇండియన్ ఓషన్ టెరిటోరియస్' అనే అకౌంట్ నుంచి బెదిరింపు సందేశాలు చేరవేశారని ప్రాథమికంగా గుర్తించారు. 2023 డిసెంబరులో నగరంలోని 15 పాఠశాలలకు ఇలానే బెదిరింపులు రావడం ప్రస్తావనార్హం.

బెంగళూరు ఫేజర్‌టౌన్‌లోని ఓ పాఠశాలలో బాంబు భయంతో పోలీస్ బందోబస్తు

కళాశాలల్లోనూ సీసీ కెమెరాలు

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : అన్ని కళాశాలల్లో సీసీ కెమెరాలను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిగ్రీ, విశ్వవిద్యాలయం హోదా ఉన్న విద్యాసంస్థలు అన్నింటిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రాథమిక, ఉన్నత విద్యాశాఖ అధికారులు నోటీసులు పంపించారు. ర్యాగింగ్, విద్యార్థినిల వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం, లైంగిక దౌర్జన్యాలు, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలు ఆయా విద్యాసంస్థల్లో జరగకుండా నియంత్రించేందుకు సీసీ కెమెరాలతో నిఘా మరింత పటిష్ఠం చేసుకోవాలని నిపుణులు ఇప్పటికే సిఫార్సు చేశారు. జులై 21 లోగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని వాటి వివరాలను స్థానిక విద్యాశాఖ అధికారులకు అందజేయాలని ప్రభుత్వం తన ఆదేశాల్లో జారీ చేసింది.

చాముండీ కొండ కిటకిట

మైసూరు, న్యూస్‌టుడే : ఆషాఢమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని చాముండి బెట్టకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య పార్వతి, కోడలు స్మిత, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె, కుటుంబ సభ్యులతో కలిసి భాజపా రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర, మాజీ అధ్యక్షుడు కేఎస్ ఈశ్వరప్ప, రాష్ట్ర మంత్రి మునియప్ప తదితరులు అమ్మవారిని వివిధ సమయాల్లో దర్శించుకున్నారు. ఉదయం 3.30 గంటల నుంచే అమ్మవారిని సింహరూపిణిగా అలంకరించామని ప్రధాన అర్చకుడు శశిశేఖర్ దీక్షిత్ తెలిపారు. మహామంగళహారతి అనంతరం 5.30 నుంచే భక్తుల దర్శనానికి అవకాశం కల్పించారు. రాత్రి 10.30 వరకు దర్శనానికి అవకాశం కల్పించారు.

సింహవాసిని అలంకరణలో చాముండేశ్వరి అమ్మవారు

వైరముడి.. చెలువరాయ సందడి

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటె చెలువనారాయణ స్వామి ఆలయంలో వైరముడి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్వామివారిని ఆదిశేషుడు, గరుడ వాహనాలపై పురవీధులు, ఆలయ వీధుల్లో శుక్రవారం ఊరేగించారు. తమిళనాడు, కర్ణాటక నుంచి వేర్వేరు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు దేవేరులతో పాటు స్వామివారిని దర్శించుకున్నారు. మూడో తిరునాళ్ ఉత్సవాల్లో నాగవల్లి మహోత్సవాలను నిర్వహించారు. వెండి పల్లకి ఉత్సవంలో కల్యాణ నాయకి అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చెలువనారాయణ స్వామి ఆలయంతో పాటు యోగ నరసింహ స్వామి ఆలయానికి కూడా విద్యుత్తు దీపాలతో అలంకరణలు చేశారు. సోమవారం అర్ధరాత్రి వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

కల్యాణ నాయకి అమ్మవారు

తొక్కిసలాట కేసు విచారణ వాయిదా

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : చిన్నస్వామి క్రికెట్ మైదానం వెలుపల తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసు విచారణను ఉన్నత న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. ఐపీఎస్ అధికారి వికాష్ కుమార్ వికాస్ సస్పెన్షన్‌ను సీఏటీ రద్దు చేయడాన్ని ప్రశ్నిస్తూ ప్రభుత్వం వేసుకున్న అర్జీ జస్టిస్ ఎస్‌జీ పండిత్, జస్టిస్ టీఎం నదాఫ్‌ల పీఠం ముందు విచారణకు వచ్చింది. వికాష్ కుమార్ తరపున సీనియరు న్యాయవాది ధ్యాన్ చిన్నప్ప వాదనలు వినిపించారు. ఆర్‌సీబీకి పోలీసులు సేవకుల్లా వ్యవహరించారని జస్టిస్ కున్హా తన నివేదికలో పేర్కొనడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మైదానం లోపల, వెలుపల పోలీసులే భద్రత కల్పించారని గుర్తు చేశారు. ఆర్సీబీ జట్టును స్వాగతించేందుకు విమానాశ్రయానికి వెళ్లిన నాయకులు, విధానసౌధ మెట్లపై వేడుకలను నిర్వహించిన నేతలు తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారని వాదించారు. వాదనలను ఆలకించిన ధర్మాసనం తదుపరి విచారణను వాయిదా వేసింది.

నివేదికను చూడలేదు: చిన్నస్వామి క్రికెట్ మైదానం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి జస్టిస్ జాన్ మైఖేల్ కున్హా ఇచ్చిన నివేదికను తాను ఇంకా చూడలేదని హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ స్పష్టం చేశారు. తదుపరి మంత్రివర్గ సమావేశంలో ఆ నివేదికపై సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. ముగ్గురు ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్ అంశంలో ప్రభుత్వం నిబంధనలను అనుసరించిందన్నారు. మొదటి మరణం జూన్ 4న మధ్యాహ్నం 3.30కు జరిగితే 5.30 వరకు ముఖ్యమంత్రికి కానీ, తనకు కానీ పోలీసులు సమాచారం అందించలేదన్నారు. ప్రభుత్వం మాట కాకుండా రాయల్ ఛాలెంజర్స్ మాటను ప్రభుత్వం ఆలకించినట్లు ఉందని గుర్తించే వారిని సస్పెండ్ చేశామన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పునకు అనుగుణంగా ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

శాసనసభ్యులకు నజరానా!

ఇంటర్నెట్‌డెస్క్ : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు అంగీకరించారు. నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కాంగ్రెస్‌పార్టీ కర్ణాటక ఇంఛార్జి రణదీప్ సుర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యేతో ఆయన మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు ఆగిపోతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

శ్రీవారికి సేవ

శ్రీ వేంకటేశ్వర నిలయం.. తిరుమల గిరులపై శ్రీవారిని శుక్రవారం తెల్లవారుజామున అభిషేక సేవలో కర్ణాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.కామేశ్వరరావు దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. **(న్యూస్‌టుడే, తిరుమల)**

రూ.200 కోట్ల వంచన

మంగళూరు: రుణాలు ఇప్పిస్తానని వందలాది మంది శ్రీమంతులను వంచించిన రోహన్ సల్దానా (45) అనే ప్రముఖుడిని మంగళూరు సీసీబీ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. తన విలాసవంతమైన బంగ్లాలో మలేషియాకు చెందిన యువతులతో పార్టీ చేసుకుంటున్నట్లు గుర్తించి పోలీసులు దాడి చేసి బంధించారు. సుమారు రూ.200 కోట్ల వరకు వంచనలకు పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. తాను పారిశ్రామికవేత్తనని, పలువురు నేతలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని నమ్మించేవాడు. వ్యాపారంలో పెట్టుబడుల పేరిట పెద్ద మొత్తాల్లో నగదు తీసుకుని, పని కాలేదని, డబ్బు పోయిందని చెబుతూ, ఆ మొత్తాన్ని తన ఖర్చులు, విలాసాలకు వాడుకునేవాడని పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణ తీవ్రం చేశారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

గనినాడు జీన్స్‌కు కొత్త రెక్కలు

- 154 ఎకరాల భూమి స్వాధీనం
- 500 యూనిట్లు ఏర్పాటు
- రాహుల్‌గాంధీ చేతులమీదుగా ప్రారంభించే యోచన

గనినాడు జీన్స్ పార్కు ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. భారత్ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు బళ్లారిని జీన్స్ హబ్‌గా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఈనేపథ్యంలో తాజా విశేషాలపై ప్రత్యేక కథనం.

బళ్లారి, న్యూస్‌టుడే: 200 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన బళ్లారి జీన్స్‌కు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రభుత్వ సహకారం లేకపోవడం.. సరైన నీటి వ్యవస్థ, ఈటీపీ, సీఈటీపీ వంటి కారణాలతో జీన్స్ వాషింగ్ యూనిట్లు వేర్వేరు ప్రాంతాలకు తరలివెళ్లిపోగా మరికొన్నింటిని మూసివేశారు.. ఇలాంటి సందర్భంలో బళ్లారి జీన్స్‌కు పూర్వవైభవం తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. బళ్లారి నగరం శివారు ప్రాంతమైన సంజీవరాయన కోటె 'జీన్స్ పార్క్'కు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు టీఓఆర్ అనుమతి కూడా లభించింది. జీన్స్ పార్క్‌కు స్వాధీనం చేసుకున్న భూమిని అభివృద్ధికి టెండర్ కూడా పూర్తి చేసింది.

భూసేకరణ పూర్తి: కర్ణాటక పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి బోర్డు (కె.ఐ.డి.బి.) ఇప్పటికే 154 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. ఎకరా భూమిని రూ.40 లక్షలతో కొనుగోలు చేసింది. అభివృద్ధి చేయనున్న జీన్స్ పార్క్‌లో 500కుపైగా జీన్స్ యూనిట్లకు స్థలం అందించడానికి కేఐడీబీ ప్రణాళికను సిద్ధం చేసింది. బళ్లారి నగరంలో ఇప్పటికే 500కుపైగా జీన్స్ ఉత్పత్తిదారులు ఉన్నారు. యూనిట్లన్నీ పారిశ్రామిక ప్రాంతం ముండరగిలో ఉన్నాయి. కొత్తగా అభివృద్ధి అవుతున్న జీన్స్‌పార్క్‌లో స్థలం అవసరమైతే వారికి నిబంధనల ప్రకారం అందజేయడానికి కేఐడీబీ సిద్ధమైంది.

అభివృద్ధి చేసిన తర్వాత ఇస్తాం

కేఐడీబీ స్వాధీనం చేసుకున్న స్థలంలో మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి చేయడానికి సిద్ధమయ్యారు. జీన్స్ పార్క్‌లో అభివృద్ధి చేసిన స్థలాలను తక్కువ ధరలకే ఇవ్వాలని రాహుల్‌గాంధీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినట్లు అధికారుల ద్వారా తెలిసింది. దీనికి అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికను కూడా సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు.

ఈటీపీ, సీఈటీపీని అభివృద్ధి

బళ్లారి నగర శివారు ప్రాంతమైన ముండరగి వద్ద ఉన్న జీన్స్ వాషింగ్ యూనిట్ల నుంచి మురుగునీటిని వాగుల్లో విడుదల చేయడం వల్ల భూగర్భజలాలు, వాతావరణం కలుషితం అవుతోంది. పరిశీలించిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశీలించి జీన్స్ వాషింగ్ యూనిట్లు మూసివేయడానికి తాఖీదులు జారీ చేయడంతో కొన్ని ఇప్పటికే మూతపడ్డాయి.

ఇలా మురుగు రాకుండా ఈటీపీ ఏర్పాటు

తయారు చేసిన జీన్స్ దుస్తులు

జీన్స్ యూనిట్‌ను పరిశీలిస్తున్న రాహుల్‌గాంధీ (పాత చిత్రం)

భవిష్యతులో ఇలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తగా కొత్తగా ఏర్పాటవుతున్న జీన్స్ పార్క్‌లో వాషింగ్ యూనిట్ల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేయడానికి మురుగునీటి శుద్ధి ప్లాంటు (ఈటీపీ), సాధారణ శుద్ధి ప్లాంటు (సీఈటీపీ) ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు రాకుండా ఉంటుందని అధికారులు తెలిపారు.

ఎన్నికల ముందు హామీ: భారత ఐక్యతా యాత్ర, అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సందర్భంలో బళ్లారిలో జీన్స్‌పై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికిపైగా జీవనం సాగిస్తున్నారు. బళ్లారిని జీన్స్ రాజధాని చేస్తాం. జీన్స్ పార్క్ అభివృద్ధికి రూ.5 వేల కోట్లు విడుదల చేస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. జీన్స్ వాషింగ్ యూనిట్లు, ఉత్పత్తి కేంద్రాలను కూడా రాహుల్‌గాంధీ పరిశీలించి కార్మికులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండేళ్లుగా మూలనపడిన జీన్స్ పార్క్ అభివృద్ధి పనులకు అడుగు పడడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాహుల్ రానున్నారా?

జీన్స్ పరిశ్రమలో కుట్టుమిషన్లు, వాషింగ్ యూనిట్, విక్రయాలు వంటి వాటిని మొత్తం యూనిట్ ఒకే ప్రదేశంలో ఉండే విధంగా సిద్ధం చేస్తున్నారు. త్వరలో పనులు ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీన్స్ పార్క్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడానికి రాహుల్‌గాంధీని ఆహ్వానించడానికి సిద్ధమవుతున్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించిన తర్వాత 18 నెలల్లో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక రచిస్తున్నారు.

భూమిని స్వాధీనం చేసుకున్నాం

బళ్లారి నగర శివారు ప్రాంతమైన సంజీవరాయనకోటె వద్ద 154 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం. పర్యావరణ అనుమతి కోసం ప్రాథమిక ఆమోదం లభించింది. టెండర్ కూడా పూర్తయింది. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. - **గోవిందనాయక్, ఏఈఈ, కేఐడీబీ బళ్లారి**

నేడు చిగురు కార్యక్రమం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని యల్లమ్మ దేవి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కన్నడ సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో 'చిగురు' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కన్నడ సాంస్కృతిక శాఖ సహాయ నిర్దేశకుడు బి.నాగరాజ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం అందించిన వివరాల మేరకు శనివారం ఉదయం 9 గంటలకు ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. విద్యార్థులకు వివిధ విషయాలపై నాటకాలు, ఏకపాత్రాభినయం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

హిరియూరు నగరసభ అధ్యక్షుడిగా బాలకృష్ణ

బాలకృష్ణను అభినందిస్తున్న ఎన్నికల అధికారి మహబూబ్ జిలాని ఖురేషి, కమిషనర్ వాసీం

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: హిరియూరు నగరసభ నూతన అధ్యక్షుడిగా 10వ వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ఎన్నికల అధికారిగా విధులను నిర్వహించిన సహాయక కమిషనర్ మహబూబ్ జిలాని ఖురేషి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఉన్న అనిల్‌కుమార్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఈ పదవికి శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. జిల్లా బాధ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే డి.సుధాకర్ మద్దతు పొందిన బాలకృష్ణ ఒక్కరే నామపత్రాలు సమర్పించారు. అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి మహబూబ్ జిలాని ఖురేషి, కమిషనర్ వాసీం, డీవైఎస్పీ శివకుమార్, ఉపాధ్యక్షురాలు మంజుళ, తదితరులు అభినందించారు. మరో నాలుగు నెలల పాటు మాత్రమే ఆయన అధికారంలో కొనసాగుతారు.

బసవరాజ్‌కు తాత్కాలిక ఊరట

బెంగళూరు (కృష్ణరాజపురం): కేఆర్ పురం ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌ను జులై 21 వరకు అరెస్టు చేయకుండా ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. రౌడీషీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ హత్య కేసులో ఐదో నిందితునిగా తనను చేర్చడం వెనుక కుట్ర ఉందని బసవరాజ్ ఆక్షేపించారు. సీనియర్ న్యాయవాది సందేశ్ జె.చౌటా వాదనలను జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ ఆలకించారు. ఆ వాదనలకు ప్రభుత్వ న్యాయవాది బీఏ బెళ్లియప్ప ఆక్షేపణలు వ్యక్తం చేశారు. అర్జీ వేసుకునే ముందు తమకు నోటీసులు ఇవ్వకుండానే ఉన్నత న్యాయస్థానానికి వచ్చారని తెలిపారు. తమ అర్జీలో ఉన్న అంశాలు, వాదనలను పరిగణనలోకి తీసుకోకుండానే బెళ్లియప్ప ఆక్షేపణలు తెలియజేయడం సరికాదని చౌటా పేర్కొన్నారు. భైరతి బసవరాజ్‌కు- ఈ హత్యకు ఎటువంటి సంబంధం లేదని హతుని తల్లి ఇప్పటికే స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని సోమవారం వరకు ఎమ్మెల్యేను అరెస్టు చేయవద్దని సూచించి విచారణను వాయిదా వేశారు.

ప్రజ్వల్ కేసు 21కి వాయిదా

బెంగళూరు (సదాశివనగర) : అత్యాచారం చేసిన ఆరోపణలపై 13 నెలల కిందట అరెస్టయిన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ బెయిలు కోసం చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. దీనిపై ఆక్షేపణలు తెలిపేందుకు ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్)కు అవకాశం కల్పిస్తూ న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే శుక్రవారం తాఖీదులు జారీ చేశారు. తదుపరి విచారణ 21వ తేదీకి వాయిదా పడింది.

గనుల ప్రభావిత ప్రాంతాల్లో కానరాని పురోగతి

హొసపేటె, న్యూస్‌టుడే: గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు సద్వినియోగం కావడంలేదు. గనుల కంపెనీలు సైతం పునర్నిర్మాణ, పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్) పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని గనుల ప్రభావిత ప్రాంతాల పర్యావరణ, జనాందోళన సమితి రాష్ట్ర సంచాలకుడు సి.ఎస్.దీపక్ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, విజయనగర జిల్లాల్లో పలు గనుల ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయి. చిత్రదుర్గ జిల్లా హొసదుర్గలో హొసపేటకు చెందిన గనుల యజమానులు, కాంగ్రెస్ నాయకులు రాణి సంయుక్త గనుల కొండలు లీజుకు తీసుకున్నారు, ఆర్ అండ్ ఆర్ నియమాలను ఉల్లంఘించిన తప్పులను చేస్తున్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. బళ్లారి, విజయనగర జిల్లాల్లోనూ శాస్త్రీయంగా గనుల తవ్వకాలు జరగడంలేదని వాపోయారు. ఈ సమస్యలన్నిటిపై చర్చలు జరిపి, భవిష్యత్తు ఉద్యమం రూపొందించడానికి వచ్చే నెల 16న బళ్లారి గనుల ప్రభావిత ప్రాంతాల ప్రజల సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. మాజీ లోకాయుక్త సంతోష్‌హెగ్డే ముఖ్య అతిథిగా పాల్గొంటారని వివరించారు. సమావేశంలో సమాజ పరివర్తన సముదాయ ముఖ్యుడు ఎస్.ఆర్.హిరేమఠ్, కర్ణాటక రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్రాధ్యక్షుడు రవికృష్ణా రెడ్డి ప్రముఖులు శివకుమార్, ఎం.ఎల్.కె.నాయుడు, గంటె సోమశేఖర్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యమకారుడు సి.ఎస్.దీపక్

నిధుల వినియోగంలో పారదర్శకత అవసరం

బళ్లారి: దళిత, గిరిజనులు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, టీఎస్పీ పథకాల కింద వివిధ శాఖలకు కేటాయించిన నిధులను సక్రమంగా, వంద శాతం ఖర్చు చేయాలని జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా అధికారులకు సూచించారు. శుక్రవారం డీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా శాఖాధికారుల నుంచి వివరాలు సేకరించి మాట్లాడారు. జిల్లాలో దళిత, గిరిజన ఉప తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వారి ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించాలన్నారు. మొదటి త్రైమాసికంలో ఇప్పటికే విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, టీఎస్పీ పథకాల కింద వివిధ శాఖలు, కార్పొరేషన్లకు ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలను అందజేయాలన్నారు. గతంలో విడుదల చేసిన నిధులను ఎందుకు ఖర్చు చేయలేదో వివరాలను అందజేయాలన్నారు. నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘించి ఖర్చు చేసిన వారికి తాఖీదులు జారీ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏడీసీకి ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, టీఎస్పీ కింద లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి. చేనేత, జౌళిశాఖకు విడుదల చేసిన నిధులు ఎందుకు ఖర్చు చేయలేదో వివరాలు అందజేయాలన్నారు. అధికారులు చిదానందప్ప, రాజు, సకీనా, డీహెచ్‌వో డా.యల్లా రమేష్‌బాబు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, సమావేశంలో పాల్గొన్న వివిధశాఖాధికారులు

సత్యనారాయణ పేట రాఘవేంద్రమఠంలో ముద్రధారణ చేస్తున్న సుబుధేంద్రతీర్థులు

ముద్రధారణతో మానవకల్యాణం

బళ్లారి (గ్రామీణ), న్యూస్‌టుడే: మానవజన్మ పునీతానికి ముద్రధారణ మార్గమని మంత్రాలయం గురుసార్వభౌమస్వామిమఠ పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఉపదేశించారు. శుక్రవారం సత్యనారాయణ పేట రాఘవేంద్రస్వామి మఠంలో ప్రత్యేక పూజలు, హోమాలు చేపట్టారు. అనంతరం స్వామీజీ భక్తులకు ముద్రధారణ చేశారు. మానవ జన్మ సార్థకానికి ఆధ్యాత్మిక మార్గం సోపానమన్నారు. నిత్యం దైవచింతనతో ఉత్తమ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. రాఘవేంద్ర బృందావనానికి పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులందరికీ స్వామీజీ ఫలమంత్రాక్షితలు అందజేశారు. మఠం ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో మఠం వ్యవస్థాపకుడు ప్రసన్నాచార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పరిశ్రమల సాధనకు యూపీ సంకల్పం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉత్తరప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నైపుణ్యం కలిగిన కష్టపడే మానవ వనరులు ఉన్న కార్మికులకు కొదవలేదని ఆ రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమలు, గ్రామోద్యోగ, పట్టు, చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి రాకేశ్ సచన్ వివరించారు. బెంగళూరులోని విజయనగర కాంచీపురం సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక రోడ్ షో'ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. సెప్టెంబరు 25 నుంచి 29వ వరకు యూపీలో అంతర్జాతీయ వ్యాపార ప్రదర్శన నిర్వహిస్తున్నామని వివరించారు. అన్ని రాష్ట్రాల నుంచి చిన్న, భారీ తరహా పరిశ్రమలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యూపీలో 12 విమానాశ్రయాలు ఉన్నాయని, పరిశ్రమలు ఏర్పాటుకు భూమి, నీరు వంటి సౌకర్యాలకు కొదవలేదన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌కేసీసీఐ అధ్యక్షుడు ఎం.జి.బాలకృష్ణ, పీణ్యా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు దాసప్ప, ఉత్తర ప్రదేశ్ పరిశ్రమల శాఖ అదనపు కమిషనర్ రాజ్ కమల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై ఉత్తరప్రదేశ్ మంత్రి రాకేశ్ సచన్, అధికారి రాజ్‌కమల్ యాదవ్ తదితరులు

సమస్యల పరిష్కారానికి వినతి

కంప్లి, న్యూస్‌టుడే: వివిధ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ దళిత సంఘర్ష సమితి (అంబేడ్కర్ వాద) నాయకులు డిమాండు చేశారు. ఈ విషయమై కంప్లిలో గ్రేడ్ -2 తహసీల్దార్ ఎం.ఆర్.షణ్ముఖకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి కలబురగి విభాగ సంఘటనా సంచాలకుడు కె.మహబూబ్ మాట్లాడుతూ బగర్ హుకుం దరఖాస్తులను పునః పరిశీలించాలి. కంప్లి 23వ వార్డు ఎల్లమ్మ క్యాంపులో నివాసం ఉంటున్న దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. సమితి జిల్లా సంఘటనా సంచాలకుడు ఫ్రాన్సిస్, తాలూకా సంచాలకుడు కె.కృష్ణ, నాయకులు రాజేశ్, ఎన్.రుద్రప్ప, వెంకటేశ్ బెళగోడు, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కంప్లిలో గ్రేడ్ -2 తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దళిత సంఘర్ష సమితి నాయకులు

కంప్లిలో కనీస సదుపాయాల కల్పనకు కృషి

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి పట్టణంలోని 23 వార్డుల్లో సీసీ రోడ్డు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు కనీస సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గణేశ్ స్పష్టం చేశారు. కంప్లిలోని 3, 5, 9, 12 వార్డుల్లో తలా రూ.50 లక్షల కేకేఆర్‌డీబీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. వార్డుల్లో చిన్ని, చిన్న సమస్యలు ఉంటే పురసభ అధ్యక్షుడు భట్ట ప్రసాద్ నేతృత్వంలో సభ్యులు సమావేశమై వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రూ.7.5 కోట్లతో పురసభ భవనం నిర్మిస్తామన్నారు. అగ్నిమాపక కేంద్రం, సోమప్ప చెరువు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఆయా వార్డుల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పురసభ అధ్యక్షుడు భట్ట ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస రావు, నాయకులు సత్యప్ప, డెకరేటర్ నాగరాజ్, జి.సుధాకర్, ఆటో రాఘవేంద్ర, గుర్రం గోపాల్, సి.ఆర్.హనుమంత, హబీబ్ రహమాన్, సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

TOURS AND TRAVELS

వేదవిద్య పరిషత్ వారిచే కార్తీక పౌర్ణమి & ప్రతినెల కాశీయాత్ర. V.P దర్శన్ టికెట్ ఉచితం. (టెంపుల్ - సింధునలు లోపలి) వసతి, భోజనం, నగర దర్శనం + ప్రయాగ యాత్ర. అభిషేకం, గ్రహశాంతులు, పిండదానం..దాలేసివారి తరపున చెప్పబడిన చేయించబడును. 9384142616.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఘనంగా అంబాభవాని ఆషాఢోత్సవం

సిరివార (మాన్వి) : స్థానిక మహాత్మాగాంధీ కాలనీలోని అంబాభవాని అమ్మవారి ఆలయంలో ఆషాఢోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాఢమాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తులు ఈ ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భావసార క్షత్రియ సమాజ మండలి, ఆలయ సద్భక్త మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంబాభవాని విగ్రహానికి అలంకరణ

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జార్జ్‌పింటో

సామాజిక స్పృహ అవసరం

మాన్వి,న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక స్థితిగతులపై దృష్టి సారించాలని, ఇది వ్యక్తిత్వ వికాసం చెందేందుకు సహాయపడుతుందని లయోలా సంస్థ సహాయక డైరెక్టర్ జార్జ్‌పింటో సూచించారు. శుక్రవారం కళాశాల బీఏ, బీకాం, బీసీఏ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఒక రోజు కార్యాగారాన్ని ప్రారంభించి మాట్లాడారు. లయోలా సంస్థ విద్యార్థులకు శిక్షణేకాకుండా పాఠ్యేతర అంశాలపైనా అవగాహన కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రవేశించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతినిధులు అవిశాశ్ లోబొచ జోయెల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

సిరివార (మాన్వి): ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రవి ఎస్ అంగడి కొప్పళకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అశోక్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో నూతన తహసీల్దార్‌కు శుక్రవారం స్థానిక అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి గోకుల్‌సాబ్, అధికారులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్ అశోక్‌ను సన్మానిస్తున్న అధికారులు

ఇనుప ఖనిజం లోడింగ్ రద్దుకు డిమాండ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: చెళ్లకెర రైల్వే స్టేషన్‌లో కొత్తగా ప్రారంభించిన ముడి ఇనుప ఖనిజం లోడింగ్, అన్ లోడింగ్‌ను అధికారులు వెంటనే రద్దు చేయాలని లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ పౌరహితరక్షణ సమితి కార్యకర్తలు రైల్వే స్టేషన్ వద్ద చేపట్టిన ఆందోళనకు మద్దతుగా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. పట్టణానికి సమీపాన, నివాసిత ప్రాంతాల మధ్య ఉన్న చెళ్లకెర రైల్వేస్టేషన్ వద్ద వందల లారీల లోడుల ముడి ఇనుప ఖనిజం అన్‌లోడ్ చేయడం, దాన్ని రైల్వే రేక్‌లకు లోడింగ్ చేయడంతో పెద్ద ఎత్తున ధూళి పట్టణంలో ప్రవేశించి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల పరిణామాలను కలుగ జేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నాలో భాజపా జిల్లా అధ్యక్షుడు కె.టి. కుమారస్వామి, రైతు సంఘం నేత రెడ్డిహళ్లి వీరణ్ణ, సణ్ణ పాలయ్య, బిఎం సురేశ్, సోమశేఖర మండిమఠ పాల్గొన్నారు.

చెళ్లకెర రైల్వేస్టేషన్ వద్ద చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న ఎంపీ గోవిందకారజోళ, తదితరులు

బలమైంది మా స్నేహబంధం

- గాలి జనార్దన్‌రెడ్డి వెల్లడి
- కుటుంబంతో కలిసి 'జూనియర్' సినిమా వీక్షణ

బళ్లారి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి శ్రీరాములుకు, నాకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు. మా ఇద్దరి మధ్య స్నేహ బంధం 15 ఏళ్ల వయస్సులో ప్రారంభమైంది. మేం 40 ఏళ్లుగా కలిసి ఉన్నామని మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బళ్లారిలో విడుదలై ప్రదర్శిస్తున్న 'జూనియర్' సినిమా చూసిన తర్వాత గాలి జనార్దన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. శ్రీరాములు, తాను కలిసి 'జూనియర్' సినిమా చూస్తామన్నారు. ఏ విషయంలోనైనా మా మధ్య ప్రేమ, అనుబంధం తగ్గదన్నారు. చిన్నప్పటి నుంచి తన కుమారుడు కిరీటి కళ, నటన, నృత్యం, సాహిత్యంపై ఇష్టపడేవాడన్నారు. నటుడు కావాలని కల ఉండేది. పునీత్‌రాజ్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్ వంటి నటులను చూసి పెరిగాడన్నారు. వారి ప్రేమ, కోరికతోనే చిత్రరంగంలోకి అడుగు పెట్టాడని, ఇంట్లో ఎంత రాజకీయాలు ఉన్నా..నా కుమారుడు సినిమా తప్ప మరేమీ ఆలోచన చేయలేదన్నారు. కిరీటి నటించిన జూనియర్ సినిమా చాలా బాగుంది. ఈ సినిమా విజయం సాధిస్తుందని జనార్దన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కిరీటిని చూసేందుకు చుట్టుముట్టిన అభిమానులు

తల్లిదండ్రులతో కలిసి సినిమా చూస్తున్న నటుడు కిరీటి

చిత్రమందిరంలో నటుడి సందడి

బళ్లారి నగరంలో కన్నడ, తెలుగు భాషల్లో 'జూనియర్' సినిమా శుక్రవారం విడుదలైంది. గాలి జనార్దన్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మి అరుణతో పాటు నటుడు కిరీటి కన్నడంలో విడుదలైన సినిమా తిలకించారు. చిత్రమందిరానికి వచ్చిన కిరీటి వద్ద స్వీయ చిత్రాలు తీసుకోవడానికి అభిమానులు పోటీపడ్డారు. వ్యక్తిగత భద్రత మధ్య చిత్రమందిరంలోకి వెళ్లారు.

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం

ప్రశాంతి (పాతచిత్రం)

శ్రీరామనగర, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా గంగావతి తాలూకా ఢణాపుర గ్రామ పంచాయతీ పరిధి 'హెబ్బాళ' గ్రామంలో బుధవారం అర్ధరాత్రి ఇల్లు కూలి 18 నెలల పసికందు ప్రశాంతి మృతి చెందిన విషయం విదితమే. ప్రకృతి వైపరీత్య పరిహారం కింద బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం అందించింది. ప్రశాంతి కుటుంబ బ్యాంకు ఖాతాకు నేరుగా డబ్బు జమ చేసినట్లు ప్రభుత్వ పంచ గ్యారంటీ పథకాల అనుష్ఠాన సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

స్నాతకోత్తర కేంద్రంలో సౌకర్యాలు కల్పించరూ

గంగావతి స్నాతకోత్తర కేంద్రం ప్రధాన ఆచార్యురాలికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ విశ్వవిద్యాలయం పరిధిలోని స్నాతకోత్తర కేంద్రంలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలంటూ ఎస్ఎఫ్ఐ కోరింది. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వారు శుక్రవారం ప్రధాన ఆచార్యురాలు ముంతాజ్ బేగంకు వినతిపత్రం సమర్పించారు. ఈ కేంద్రంలో మరుగుదొడ్లు,తాగునీరు లేవన్నారు. గ్రంథాలయం లేకపోవడంతో విద్యార్థుల అధ్యయనానికి ఆటంకం ఏర్పడుతోందన్నారు. ఈ కొరతలను వెంటనే తీర్చాలని కోరారు. తాలూకా అధ్యక్షుడు యు.నాగరాజ్, కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షుడు షరీఫ్, బసయ్య, దొడ్డబసవ పాల్గొన్నారు.

చిరుత చిక్కింది

కడ్లేగుద్ద గ్రామం వద్ద బోనులో పడిన చిరుత

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: రెండు వారాలుగా కడ్లేగుద్ద పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టిన చిరుత గురువారం రాత్రి బోనులో పడిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాల ప్రకారం కడ్లేగుద్ద గ్రామానికి సమీపంలోని గుట్టలు, పొలాల్లో చిరుత సంచరిస్తూ రైతులు, పశువుల కాపర్లకు కనిపించింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు అటవీ శాఖ అధికారుల దృష్టికి తేగా చిరుతను బంధించడానికి బోను ఏర్పాటు చేశారు. బోనులో చిక్కిన చిరుతను ఆడుమల్లేశ్వరలోని జూకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి గ్రామీణ ఉపవిభాగం జెస్కాం 110 కె.వి. ఆల్లీపురం - బళ్లారి ఉత్తర మార్గంలో మరమ్మతులు జరుగుతుండటంతో శనివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీధరగడ్డ, గుడదూరు, చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

● **బళ్లారి నగరం:** బళ్లారి నగర ఉప విభాగం-2 జెస్కాం వ్యాప్తిలోని 110/11కె.వి. సోమసముద్రం విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 19న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధిలోని తాళూరు రహదారి, స్నేహకాలనీ, రేణుకనగర, భగత్ సింగ్ నగర, కన్నడ నగర, మహానంది కొట్టం, పార్వతినగర, వాల్మీకి కాలనీ, బసవనకుంట, సిరుగుప్ప రహదారి, రామనగర, హవంబావి, తదితర చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

● **కురుగోడులో:** కురుగోడు ఉప కేంద్రం జెస్కాం వ్యాప్తిలో మరమ్మతులు చేస్తుండటంతో ఈ నెల 19న ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. కేంద్రం పరిధిలోకి వచ్చే కురుగోడు చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

సహాయధనం కోసం దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: మత్స్యశాఖ 2025 - 26 ఏడాదికి వివిధ పథకాలకు సహాయధనం కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారి శివణ్ణ తెలిపారు. దళిత, గిరిజన వర్గాల మత్స్యకారులకు ఉచితంగా కిట్లు, ద్విచక్రవాహనానికి రూ.25వేలు సహాయధనం అందజేస్తామన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఆగస్టు 18లోపు సమర్పించాలన్నారు.

శివలింగప్పకు సన్మానం

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక కార్యనిరత పత్రికర్త సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయ 10.30 గంటలకు డీసీ కార్యాలయంలోని పత్రికాభవనంలో కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డా. శివలింగప్ప హందిహాళ్‌ను సన్మానిస్తామని రాష్ట్ర సమితి సభ్యులు వీరభద్రగౌడ ఒక ప్రకటనలో తెలిపారు.

నీలమ్మ దేవికి విశేష పూజలు

నీలమ్మ దేవి విగ్రహం

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లిలో నీలమ్మ దేవికి ఆషాఢ శుక్రవారం పూజలు జరిగాయి. ఉదయం అభిషేకం అనంతరం అమ్మవారి విగ్రహాన్ని పూలతో అలంకరించి పూజలు జరిపారు. ప్రసాద వితరణ జరిగింది. మైసూరు చాముండేశ్వరి దేవి జయంతి సందర్భంగా నీలమ్మకు పూజలు నిర్వహించామని అర్చకులు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షర జ్ఞానం అవసరం

పిల్లలతో అక్షరాలు రాయిస్తున్న తల్లిదండ్రులు

కారటగి, న్యూస్‌టుడే: నేటి రోజుల్లో అక్షరమే ఆయుధం. ప్రతి ఒక్కరికీ అక్షర జ్ఞానం అవసరమని శరణయ్య స్వామి బేవినాళ పేర్కొన్నారు. కారటగి శరణ బసవేశ్వర విద్యా సంస్థ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నర్సరీ విద్యార్థులకు శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలకు ఇల్లే తొలి పాఠశాల. ఎందుకంటే ఇళ్ల వద్దే పిల్లలు అక్షరాలు నేర్చుకుంటున్నారన్నారు. విద్యా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.బి.శెట్టర్, కార్యదర్శి చంద్రశేఖర సోమలాపుర, మల్లికార్జున కొటగి, శరణప్ప అంగడి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అర్హులకు అందని ఇళ్ల హక్కు పత్రాలు

హొసపేటె, న్యూస్‌టుడే: పదమూడేళ్ల క్రితం నగరసభ వితరణ చేసిన ఇళ్లహక్కు పత్రాలు అర్హులకు అందలేదు. దీనిపై ఎన్నిసార్లు జిల్లాస్థాయి అధికారులకు వినతిపత్రం సమర్పించినా ఫలితంలేదని కార్మిక హక్కుల వేదిక జిల్లాధ్యక్షుడు ఎం.షరీఫ్ ఆరోపించారు. శుక్రవారం బాధిత ప్రజలతో కలిసి ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2012లో సుమారు 600 మందికి ఇళ్లస్థలాల హక్కు పత్రాలను పంపిణీ చేశారు. అందులో 210 మంది సంచార సముదాయం ప్రజలు ఉన్నారు. చాలా మంది అనర్హులకే హక్కుపత్రాలు వితరణ చేసి చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. అర్హుల పేరుమీద అనర్హులు ఇప్పటికే ఇళ్లు కూడా నిర్మించుకున్నారని వాపోయారు. తమకు జరిగిన అన్యాయంపై ఎమ్మెల్యే, డీసీ, మంత్రి దృష్టికి తీసుకొచ్చినా ఫలితంలేదన్నారు. త్వరలో బాధిత కుటుంబాలతో కలిసి నగరసభ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. బాధితులు శబ్బీర్ అహ్మద్, హనుమంతప్ప, తాయమ్మ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

18-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1614.31
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	33,844	82,491
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	33,486	300
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	46.802

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పరిశ్రమల ఊసేది .. కొలువుల జాడేదీ?

● 12 వేల ఎకరాల వ్యవసాయ భూమి స్వాధీనం ● 942 రోజులుగా రైతుల ఆందోళన

బళ్లారి, న్యూస్‌టుడే: ఇక్కడ రైతులకు అన్యాయం జరిగింది. రైతులను సంప్రదించకుండా వ్యవసాయ భూమిని సేకరించారని ఆరోపణ ఉంది. వీలైనంత త్వరగా రైతులకు న్యాయం చేస్తాను. ఈ సారి ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వండని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సందూరు ఉప ఎన్నిక సందర్భంగా కుడతిని భూపోరాట సమితి కుడతిని పట్టణంలో 692వ రోజు నిరసన శిబిరాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీపై ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని వారు వాపోతున్నారు.

ఉత్తమ్ గాల్వా స్వాధీనం చేసుకున్న భూమి

నిరవధికంగా సత్యాగ్రహం

కుడతిని భూపోరాట సమితి చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం 942వ రోజుకు చేరుకుంది. వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకుని 14 ఏళ్లు గడిచినా ఒక్క పరిశ్రమా రాలేదు. వేల కోట్ల రూపాయల పెట్టుబడి లక్ష్యం నెరవేరలేదు. లక్షల ఉద్యోగాలు సృష్టించలేదు. రైతులు సాగు చేయకపోవడంతో సుమారు 12 వేల ఎకరాల వ్యవసాయ భూమి ఖాళీగా ఉంది. పరిశ్రమలు వస్తాయో లేదో అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు.

కేంద్ర మంత్రి ఉన్నా ఏం లాభం?

కేంద్ర ప్రభుత్వం ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎన్ఎండీసీ బళ్లారి నగర శివారు ప్రాంతమైన వేణివీరాపురం సమీపంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని 2,843 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. సందూరు తాలూకాలో ముడి ఇనుప ఖనిజ గనులు కలిగి ఉన్నా... ఈ కంపెనీ లక్షల టన్నుల ఖనిజాన్ని తవ్వి వేర్వేరు కంపెనీలకు విక్రయిస్తోంది. సొంత పరిశ్రమ మాత్రమే ప్రారంభించలేదని ఆరోపణలు ఉన్నాయి. కర్ణాటకకు చెందిన హెచ్.డి.కుమారస్వామి ఉక్కు మంత్రిగా ఉన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్ని అవకాశాలు ఉన్నాయి. ఇక్కడ ఇనుప పరిశ్రమ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అర్సెలర్ మిట్టల్ ఇండియా లిమిటెడ్ స్వాధీనం చేసుకున్న వ్యవసాయ భూమి

942 రోజులుగా ఆందోళన చేస్తున్న రైతులు

రైతులకు న్యాయం చేయాలి

వ్యవసాయ భూమిని రైతుల నుంచి తక్కువ ధరకు స్వాధీనం చేసుకున్నారు. భూమికి కనీస మద్దతు ధర ఇవ్వలేదు. భూమి కోల్పోయిన వారి పిల్లలకు ఉద్యోగాలు రాలేదు. రైతుల డిమాండ్లు పరిష్కరించాలని ఆగస్టు 20 బళ్లారి బంద్‌కు పిలుపునిచ్చాం.

- సత్యబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి

తట్ట మట్టి ఎత్తలేదు

2010లో రాష్ట్ర ప్రభుత్వం కుడతిని చుట్టుపక్కల ఏడు గ్రామాల రైతుల నుంచి వివిధ పరిశ్రమలకు కర్ణాటక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి బోర్డు (కె.ఐ.డి.బి.) మొత్తం 12 వేల ఎకరాలకుపైగా వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకుంది. ఇందులో అర్సెలర్ మిట్టల్ ఇండియా లిమిటెడ్ 2,643 ఎకరాలు, ఉత్తమ్ గాల్వా కంపెనీ 4,877 ఎకరాలు, ఎన్ఎండీసీ (జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ)కి 2,843 ఎకరాల భూమిని కట్టబెట్టింది. కేఐడీబీ ఆధీనం, వేర్వేరు కంపెనీలకు 2,400 ఎకరాలు కేటాయించింది. 4,877ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉత్తమ్ గాల్వా మాత్రమే ఇనుప ఖనిజ పరిశ్రమను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిందని తెలిసింది. దానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంది. నీటి అనుమతులూ పొందింది. పర్యావరణ అనుమతి (ఈసీ) అనుమతి కోసం దరఖాస్తులు చేసుకుంది. పరిశ్రమలు స్థాపించకపోతే స్వాధీనం చేసుకున్న భూమిని వెనిక్కి ఇవ్వాలని రైతులు ఆందోళన చేస్తున్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఏడీసీ మహమ్మద్ ఝుబేరకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా హొసబండి సమీపంలోని హర్లపుర గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక అరుణను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరితీయాలని కర్ణాటక ఎస్సీ, ఎస్టీ సంచార తెగల మహాసభ సభ్యులు శుక్రవారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏడీసీ మహమ్మద్ ఝుబేరకు అందజేశారు. తొలుత మహాసభ జిల్లా అధ్యక్షుడు శివకుమార ఆధ్వర్యంలో సభ్యులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలి నుంచి డీసీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. కొప్పళ జిల్లాకు చెందిన నాగప్ప, రేణుకమ్మ జీవనోపాధి కోసం బెంగళూరు మాగడికి వెళ్లారు. తల్లిదండ్రులు ఉపాధి పనులకు వెళ్లిన సందర్భంలో కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారు. నిందితుడిని అరెస్టు చేసి ఉరితీయాలని కోరారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోతోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యులు రంగయ్య, సుబ్బన్న, రామయ్య, రామాంజిని, చన్నబసప్ప, వెంకటేశ్, సతీరామ్ మునిస్వామి పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థినులకు భద్రత కరవు

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

హొసపేటె, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థినులకు రానురాను భద్రత లేకుండా పోతోంది. వారిపై లైంగిక వేధింపులు పెరిగాయి. వారికి భద్రత కల్పించడంలో కళాశాల యజమాన్యం, ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ భారతీయ విద్యార్థి పరిషత్తు నేతృత్వంలో కళాశాల విద్యార్థులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కార్యదర్శి కె.ఎ.పవన్ మాట్లాడుతూ..కళాశాల క్యాంపస్‌లో విద్యార్థినులపై తోటి విద్యార్థులు, ఉపన్యాసకులు కూడా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఇటీవలే దక్షిణ కన్నడ జిల్లా మూడబిదిరెలో ఓ విద్యార్థినిపై ఇద్దరు ఉపన్యాసకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన యావత్ విద్యార్థి లోకాన్ని భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. లైంగిక వేధింపులు, దాడులను అరికట్టటానికి ప్రతి కళాశాలలో లైంగిక వేధింపుల నిర్మూలన సమితి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని న్యాయశాస్త్ర కళాశాలలోనూ ఇలాంటి ఘటన చోటుచేసుకుందని గుర్తు చేశారు. అలాంటి మృగాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉప తహసీల్దార్ వెంకటేశ్ ఆశ్రిత్‌కి వినతిపత్రం సమర్పించారు.

సింధనూరు ప్రగతికి మేమూ చేయూతనిస్తాం

బాబూగౌడను సత్కరిస్తున్న తాలూకా కాపు సమాజం పెద్దలు

సింధనూరు, న్యూస్‌టుడే: ఎంతోకాలంగా యోజనా కార్యాలయంగా ఉన్న సింధనూరు 'సుడా' ఇప్పుడు నగరాభివృద్ధి ప్రాధికారగా విస్తరించడం సింధనూరు ప్రజల అదృష్టమని సింధనూరు తాలూకా కాపు సమాజం అధ్యక్షుడు బొబ్బిలి రాము అన్నారు. సమాజం పెద్దలతో కలసి శుక్రవారం ఆయన ప్రాధికారకు నూతన అధ్యక్షుడిగా నియిమితుడైన బాబూగౌడ బాదర్లిని సత్కరించారు. ఇంతవరకూ సింధనూరు ఓ ఎత్తు..ఇకపై మరో ఎత్తు అంటూ.. నగర పౌరులకు అనుకూలంగా మారే సరికొత్త విన్యాసాలతో ప్రాధికార ఆధ్వర్యంలో లేఅవుట్లు సిద్ధమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సింధనూరు పట్టణ అందమైన ప్రగతికి కాపు సమాజం ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. సమాజం ప్రముఖులు చిట్టిబాబు, శివ, తిలక్, కాశీ విశ్వనాథ్, ఆనంద్ నాయుడు, లక్ష్మీనారాయణ, మహేశ్, వంశీ, లలిత పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్, గైడ్స్

మాన్వి,న్యూస్‌టుడే: విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు, క్రమశిక్షణకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సహకరిస్తుందని స్కౌట్స్, గైడ్స్ సంస్థ కార్యదర్శి రామలింగప్ప పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నేతాజీ శిక్షణ సంస్థలో స్కౌట్స్, గైడ్స్ బుల్ బుల్ శాఖను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రపతి, గవర్నర్ ఈ సంస్థకు ముఖ్యస్తులుగా ఉంటారని, విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనకు ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె.నరసింహ, కార్యదర్శి కె.విజయలక్ష్మీ, సహకార్యదర్శి రవివర్మ, స్కౌట్స్, గైడ్స్ శాఖ నరసింహదేసాయి, జిల్లా సంచాలకుడు అంబణ్ణనాయక్, పాఠశాల శాఖ సంచాలకుడు బసవరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కౌట్స్, గైడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రామలింగప్ప

నీటిపారుదల కార్యాలయం ముట్టడి

నీటిపారుదల అధికారికి పరిస్థితిని వివరిస్తున్న రైతులు

సింధనూరు, న్యూస్‌టుడే: కాలువలు పారుతున్నాయే తప్ప తమ చేలకు చుక్కనీరు అందడం లేదు. నీరంతా పైప్రాంతంలో ఉన్న కొంత మేరకే సరిపోతున్నాయని ఆరోపిస్తూ సింధనూరు 54వ కాలువ రైతులు శుక్రవారం స్థానిక పీడబ్ల్యూడీ క్యాంపులోని నీటిపారుదల కార్యాలయాన్ని ముట్టడించారు. ఆగ్రహంతో కార్యాలయానికి తాళాలు వేయాలని ప్రయత్నించారు. లోపల ఉన్నతాధికారులు లేరని తెలుసుకుని ఆగారు. విషయం తెలుసుకుని రైతుసంఘం నాయకులు కాలువ రైతులకు బాసటగా నిలిచారు. 10 రోజులుగా ఎడమకాలువకు వదలాల్సిన కోటా నీటి గణాంకాలను చూపాలని రైతుసంఘం నాయకులు అక్కడున్న నీటిపారుదల సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు. రైతుసంఘం నాయకులు శరణప్ప, రామయ్య జవళగేరి మాట్లాడుతూ..దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్లు ఈ ఏడాది వరుణుడి కృపతో జలాశయంలో సమృద్ధిగా నీటి నిల్వలు ఉన్నా..ఇక్కడి అధికారులు కాలువలకు పూర్తిస్థాయి గేజ్ ఇవ్వడానికి సతమతమవుతున్నారని దుయ్యబట్టారు. ఏకకాలంలో రైతులంతా పనులు ఆరంభిస్తే..కూలీల కొరత తలెత్తుతుంది, నూర్పిళ్ల సమయంలో కోత యంత్రాల సమస్య ఎదురవుతుందని అన్నారు. ఇన్ని సమస్యల్లో అప్పులపాలయ్యే రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణం గేజ్ పెంచి కాలువల్లో సజావుగా నీరు పారేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతులు బాలయ్యక్యాంపు టి.రామకృష్ణ, ఎన్.సత్యనారాయణ, పరయ్య, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

20న రక్తదాన శిబిరం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీరామ రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న కె.ఆర్.ఎస్. భవన్‌లో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీరామరాజు తెలిపారు. శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్లుగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. గతేడాది 276 మంది రక్తదానం చేశారన్నారు. ఈ ఏడాది రక్తదాతలకు ఉచితంగా శిరస్త్రాణాలు పంపిణీ చేస్తామన్నారు. నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాల్య వివాహాలతో మహిళలకు అనారోగ్య సమస్యలు

పత్రికా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు లక్ష్మి, రాజమ్మ, ఇతర అతిథులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేస్తే మహిళల్లో అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని సిరిగేరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు నాగరాజు పేర్కొన్నారు. సిరిగేరి ప్రభుత్వ పీయూ కళాశాలలో శుక్రవారం కర్ణాటక కార్యనిర్వాహక విలేకరుల సంఘం ఆధ్వర్యంలో పత్రికా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత బాల్య వివాహాలు అడ్డుకుంటే స్త్రీల ఆరోగ్యం కాపాడవచ్చన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు, పోషకులుగాని బాల్య వివాహాలు చేసే విషయాలు ముందుగా మీ దృష్టికి వస్తాయి, అలాంటి విషయాలను సంబంధిత అధికారులకు చేరవేస్తే పేర్లను రహస్యంగా ఉంచుతారు. బాల్య వివాహాలను అడ్డుకునేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కర్ణాటక గ్రామీణ బ్యాంకు అధికారి సురేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకు ఖాతాల నిర్వహణ, అంతర్జాలంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉన్నత చదువులకు బ్యాంకుల నుంచి అందిస్తున్న రుణ సౌకర్యాలను వివరించారు. కళాశాల ప్రధాన ఆచార్యుడు విశ్వనాథ్ గౌడ, అధ్యాపకులు, విలేకరుల సంఘం అధ్యక్షుడు ఆర్.బసవరెడ్డి, ప్రతినిధులు శివరాం, పునీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బోసురాజు మాన్విలో పర్యటన

మాన్వి,న్యూస్‌టుడే: రాష్ట్ర చిన్ననీటి, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్. బోసురాజు శనివారం మాన్వి సిరివార తాలూకాల్లో పర్యటించనున్నారు. సిరివార తాలూకాలోని మల్లట, బల్లటిగి తదితర గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సాయంత్రం మాన్వి ఐబీలో అధికారులు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశమవుతారు. ఈ మేరకు మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రకటన జారీ చేశారు.

లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

ముద్దనూరు, న్యూస్‌టుడే: తాడిపత్రి - కడప ప్రధాన రహదారిలో శుక్రవారం ఉదయం లారీ అదుపుతప్పి కింద పడటంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన డ్రైవర్ కమల్ సాహెబ్ (64), క్లీనర్ ఫక్రుద్దీన్ (45) దుర్మరణం చెందారు. ఎస్ఐ మైనుద్దీన్ వివరాల మేరకు.. బళ్లారి నుంచి చెన్నైకు పైపుల లోడుతో వెళ్తున్న సమయంలో వైఎస్సార్ కడప జిల్లా ముద్దనూరు మండలంలోని గంగాదేవిపల్లె గ్రామ సమీపంలోకి రాగానే లారీ అదుపు తప్పి పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్ మృతిచెందారు. వీరి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించిన పోలీసులు చిరునామా గుర్తించి సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. లారీ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాముకాటా.. తస్మాత్ జాగ్రత్త

పాము కాటుపై శివపుర వాసులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: పాముకాటుకు గురైనప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. కాటుకు గురైన వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ మరియంబీ తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బళ్లారి తాలూకా శివపుర గ్రామంలో పాముకాటుపై శుక్రవారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మరియంబీ మాట్లాడుతూ పాటు కాటుకు గురైనప్పుడు అందరూ భయపడటం సాధారణం. ఇది ప్రాణాంతకం కావచ్చు, విషపూరిత పాము కాటుకు గురైనప్పుడు మొదట ఏదైనా వాహనం లేకుంటే 108 అంబులెన్స్ ద్వారా వ్యక్తిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. పాము కాటుకు గురైన వ్యక్తి రక్త ప్రసరణకు ఆటంకం కలిగించే చేతి గడియారాలు, ఉంగరాలు, గాజులు తదితర వాటిని తొలగించాలి. వాహనంలో వెళ్లేటప్పుడు కదలకుండా ఉండాలి. వ్యక్తి కళ్లు మూసుకోవడం, శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది, నాలుక బయటకు రావడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాటు వేసిన ప్రదేశంలో తీవ్రమైన మంట, వాపు, గాయం చుట్టూ రంగు మారడం, నడుము కింద భాగంలో నొప్పి, తదితర లక్షణాలను గుర్తించి ఈ విషయాలు ఆసుపత్రికి వెళ్లిన వెంటనే వైద్యులకు తెలియజేయాలన్నారు. మోకా సముదాయ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.భారతి మాట్లాడుతూ పాము కాటుకు గురైనప్పుడు కాటు వేసిన ప్రదేశంలో గుడ్డ, తాడు, దారం వంటివి కట్టకూడదు. బ్లేడు, కత్తితో కోయకూడదు, గాయం కాల్చడం, స్థానికంగా మూఢనమ్మకాలతో నాటువైద్యం చేయకూడదన్నారు. ఇంటింటి ప్రచారంలో వైద్యులు జబీన్, విశాలక్ష్మి, అధికారులు శాంతమ్మ, సిబ్బంది ఖుర్షీద్‌బేగం, అజయ్, త్రిపురకుమార్, మల్లిగౌడ పాల్గొన్నారు.

బళ్ళారి కమ్మ మహాజన సంఘం (ర) 5/1945
పాత కోర్టు రోడ్డు, బళ్ళారి, కర్ణాటక.
2024 - 2025 వార్షిక సర్వసభ్య సమావేశం
తేదీ: 20-07-2025 ఆదివారం ఉదయం 10.30 గం॥లకు
సంఘ కార్యాలయ ఆవరణమున జరుపబడును. సదరు నోటీసును ఫోను మరియు వాట్సాప్ ద్వారా సభ్యులందరికీ పంపడమైనది. సభ్యులందరూ తప్పక హాజరు కాగోర మనవి.
నోటీసు అందనివారు దీనినే తమ వ్యక్తిగత ఆహ్వానంగా భావించి పాల్గొనవలెనని కోరడమైనది.
సమావేశానంతరం కమ్మని విందు భోజనం
బళ్ళారి: 20-07-2025
అధ్యక్షులు, కార్యదర్శి మరియు కార్యనిర్వాహక వర్గ సభ్యులు

ప్రజ్వల్ కేసు 21కి వాయిదా

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అత్యాచారం చేసిన ఆరోపణలపై 13 నెలల కిందట అరెస్టయిన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ బెయిలు కోసం చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. దీనిపై ఆక్షేపణలు తెలిపేందుకు ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్)కు అవకాశం కల్పిస్తూ న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డే శుక్రవారం తాఖీదులు జారీ చేశారు. తదుపరి విచారణ 21వ తేదీకి వాయిదా పడింది. హొళెనరసీపురలో ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులో కొత్తగా బెయిలు కోసం అర్జీ వేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం ఇటీవలే ప్రజ్వల్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

బసవరాజ్‌కు తాత్కాలిక ఊరట

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కేఆర్ పురం ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌ను జులై 21 వరకు అరెస్టు చేయకుండా ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. రౌడీషీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ హత్య కేసులో ఐదో నిందితునిగా తనను చేర్చడం వెనుక కుట్ర ఉందని బసవరాజ్ ఆక్రోశించారు. సీనియరు న్యాయవాది సందేశ్ జె.చౌటా వాదనలను జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ ఆలకించారు. ఆ వాదనలకు ప్రభుత్వ న్యాయవాది బీఏ బెళ్లియప్ప ఆక్షేపణలు వ్యక్తం చేశారు. అర్జీ వేసుకునే ముందు తమకు నోటీసులు ఇవ్వకుండానే ఉన్నత న్యాయస్థానానికి వచ్చారని తెలిపారు. తమ అర్జీలో ఉన్న అంశాలు, వాదనలను పరిగణనలోకి తీసుకోకుండానే బెళ్లియప్ప ఆక్షేపణలు తెలియజేయడం సరికాదని చౌటా పేర్కొన్నారు. భైరతి బసవరాజ్‌కు ఈ హత్యకు ఎటువంటి సంబంధం లేదని హతుని తల్లి ఇప్పటికే స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని సోమవారం వరకు ఎమ్మెల్యేను అరెస్టు చేయవద్దని సూచించి విచారణను వాయిదా వేశారు.

గిరినిలయం.. సాహస వలయం

రామనగరకు 'విహార' శోభ



అద్భుతమనిపించే ప్రకృతివిలాస సాహస కేంద్రం.. రామనగర గిరివలయం

సాహస పర్యాటకానికి ఇపుడు పడమటి కొండలదాకా పరుగులు తీస్తూ వెళ్లాల్సిన పనిలేదు. షోలే సినిమాలో ప్రతినాయకుడి స్థావరమైన కొండలు గుర్తున్నాయి కదూ.. ఆ గిరిధామమే రామనగర! బెంగళూరు నగరానికి కేవలం 60 కిలోమీటర్ల దూరంలో విహరించిన ఈ కొండకోనల్లో విహారం.. మధురానుభూతికి నిదర్శనం.



తాడు సాయంతో కొండ ఎక్కుతున్న యువతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉద్యాననగరి నుంచి రాచనగరికి సాగే 95 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ హైవేలో అత్యంత రమణీయంగా ఆకట్టుకునే ప్రకృతి కేంద్రం.. రామనగర! బెంగళూరు దక్షిణ జిల్లా కేంద్రమైన ఈ పట్టణ శివార్లలో విస్తరించిన అనేకానేక కొండల సమాహారం అబ్బురమనిపిస్తుంది. ఈ కొండలను ఆలంబనగా చేసుకుని సాహస పర్యాటకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. సంబంధిత ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమైనట్లు జిల్లాధికారులు వివరించారు. జులై ఆఖరు వారమంతా పర్వతారోహణ వేడుకలు కొనసాగనున్నాయి. సాహస వేడుకల్లో పాల్గొనేందుకు ఇప్పటికే అనేక మంది పర్వతారోహకులు తమ పేర్లను నమోదు చేసుకుని ముందస్తు పర్వతారోహణకు అనుమతించారు. సెలవు రోజుల్లో కొందరు అక్కడికి చేరుకుని సాహస ప్రక్రియల శిక్షణ పొందుతున్నారు. ఇలా వస్తున్న వారిలో విదేశీయులూ ఉండటం ప్రస్తావనార్హం. అందులో ప్రధానమైనవి.. ఎస్ఆర్ఎస్, షోలే, రామగడ్డ కొండలు. పైభాగం నుంచి బలమైన తాళ్లు కట్టి.. దిగువ నుంచి ఎగబాకడానికి అనువైన వాతావరణం ఇక్కడుంది. పరిసరాల్లో లెక్కలేనన్ని విశ్రాంతి గుడారాలు అమర్చి, ఔత్సాహికులకు వాటిని బాడుగకు సమకూరుస్తున్నారు. విశాల మైదానాలు..మధ్యలో తటాకాలు విస్తరించిన గిరిసీమ చూడముచ్చటగా ప్రకృతి ప్రేమికులు ఆస్వాదిస్తారు. యువజన, క్రీడల శాఖ అందిస్తున్న సహకారంతో ఇక్కడొక శాశ్వత పర్వతారోహణ వేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సురక్షిత చర్యల్లో భాగంగా సంచార వైద్య బృందం, అంబులెన్స్, అగ్నిమాపక సిబ్బందిని రానున్న రోజుల్లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.



కొండ కిందనే విస్తరించిన విశ్రాంతి కేంద్రాలు

భాజపా కాదంటే కొత్త పార్టీ!



బసనగౌడ యత్నాళ్

విజయపుర, న్యూస్‌టుడే : భాజపా తనపై నిషేధాన్ని ఎత్తివేయకపోతే కొత్త పార్టీ ఏర్పాటు తథ్యమని ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ స్పష్టం చేశారు. మళ్లీ భాజపాలోకి తీసుకోవాలని ఏ నాయకుడినీ వేడుకోవలసిన అవసరం లేదన్నారు. పార్టీని కాపాడేందుకు తాను ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకోకుండా వేటు వేయడానికి కారణమెవరో తెలుసంటూ పరోక్షంగా భాజపా ప్రముఖులు విజయేంద్ర, యడియూరప్పలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఆయన గురువారం విజయపురలో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందూ సముదాయాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చే దిశలో పార్టీని నెలకొల్పి, మంచి వ్యక్తులను తీసుకువచ్చి ఎన్నికలను ఎదుర్కొంటామని ప్రకటించారు. గతంలో కన్నా ఇప్పుడు నేను దృఢంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నానని పేర్కొన్నారు. సిగందూరు వంతెన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రావలసిన అవసరం లేదని యడియూరప్ప వ్యాఖ్యానించారని, ప్రొటోకాల్‌ను ఉల్లంఘించి, ఇప్పుడు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం వారికే చెల్లిందన్నారు. ఈ విషయంలో సిద్ధరామయ్య కూడా యడియూరప్పతో లోపాయకారి ఒప్పందాలను కుదుర్చుకున్నారని కొత్త బాంబు పేల్చారు.

ప్రభుచౌహాన్ కుమారుడిపై కేసు

బీదర్, న్యూస్‌టుడే : మాజీ మంత్రి ప్రభు చౌహాన్ కుమారుడు ప్రతీక్ చౌహాన్ తనను వివాహం చేసుకుంటానని నమ్మించి వంచించాడని ఒక యువతి హొక్రాణ ఠాణాలో ఫిర్యాదు చేసింది. తనతో రెండేళ్ల కిందటే నిశ్చితార్థం చేసుకుని, శారీరక సంబంధం పెట్టుకున్న ప్రతీక్ ఇప్పుడు వివాహానికి వెనుకంజ వేస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంలో పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితురాలు ఆక్రోశించింది. తన వద్ద ఉన్న ఆధారాలతో మహిళా కమిషన్‌కు ఆమె ఫిర్యాదు చేశారు. వివాహానికి నిశ్చితార్థం చేసుకున్న విషయం వాస్తవమేనని ప్రభు చౌహాన్ తెలిపారు. పెళ్లిపొంతనకు సంబంధించి యువతి తల్లిదండ్రుల డిమాండ్లను తట్టుకోలేక తామే వివాహం చేసుకోమని ఇప్పటికే వారికి చెప్పామన్నారు. తన కుమారుడి రాజకీయ జీవితాన్ని పాడు చేసేందుకు అత్యాచారానికి పాల్పడ్డాడని వారు ఆరోపిస్తున్నారని ప్రభు చౌహాన్ ఆక్రోశించారు.

దౌర్జన్యాల నివారణ ఎన్నడు?

బెంగళూరు (న్యూతిప్పసంద్ర), న్యూస్‌టుడే : రాష్ట్రంలో దళితులపై కొనసాగుతున్న దౌర్జన్యాలతో పాటు భూసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో కర్ణాటక దళిత సంఘర్ష సమితి నేతృత్వంలో వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో బాధితులు ధర్నాకు దిగారు. ఈసందర్భంగా ఉద్యమనాయకుడు మావళ్లి శంకర్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా దళితుల జీవితాల్లో మార్పు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడిన సాగు చేసుకుంటున్న భూములను క్రమబద్ధీకరించకపోవడంతో రైతులు కష్టాలు పడుతున్నారని తెలిపారు. తక్షణం దళితుల పేరిట భూములను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. దౌర్జన్యాల నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ఒత్తిడి తెచ్చారు.

స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నాకు దిగిన డీఎస్ఎస్ కార్యకర్తలు

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	90
బీరకాయలు-	45
క్యాబేజీ-	30
క్యాలీఫ్లవర్(ఒక్కొటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
పచ్చి మిరపకాయలు-	130
కాకర కాయలు-	65
టమాటా(నాటు)-	25
టమాటా-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి (సాధారణ)-	25
వెల్లుల్లి-	170
సాంబారు ఉల్లి-	180
బీట్‌రూట్-	45
వంకాయలు-	55
బెండకాయలు-	45
ముల్లంగి-	45
నిమ్మకాయ-	270

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	215
బత్తాయి-	85

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

పరిశ్రమల సాధనకు యూపీ సంకల్పం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉత్తరప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నైపుణ్యం కలిగిన కష్టపడే మనస్తత్వం ఉన్న కార్మికులకు కొదవలేదని ఆ రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమలు, గ్రామోద్యోగ, పట్టు, చేనేత పరిశ్రమల శాఖ మంత్రి రాకేశ్ సచన్ వివరించారు. బెంగళూరులోని విజయనగర కాసియా సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక రోడ్ షో'ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. సెప్టెంబరు 25 నుంచి 29వ వరకు యూపీలో అంతర్జాతీయ వ్యాపార ప్రదర్శన నిర్వహిస్తున్నామని వివరించారు. అన్ని రాష్ట్రాల నుంచి చిన్న, భారీ తరహా పరిశ్రమలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యూపీలో 12 విమానాశ్రయాలు ఉన్నాయని, పరిశ్రమలు ఏర్పాటుకు భూమి, నీరు వంటి సౌకర్యాలకు కొదవలేదన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌కేసీసీఐ అధ్యక్షుడు ఎం.జి.బాలకృష్ణ, పీణ్యా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు దాసప్ప, ఉత్తరప్రదేశ్ పరిశ్రమల శాఖ అదనపు కమిషనర్ రాజ్‌కమల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై ఉత్తరప్రదేశ్ మంత్రి రాకేశ్ సచన్, అధికారి రాజ్‌కమల్ యాదవ్ తదితరులు

ఉయ్యాలే ఉరితాడాయెనే..

కార్వార, న్యూస్‌టుడే : భట్కళ తాలూకా తెర్నమక్కిలో ఉయ్యాల ఊగుతున్న ప్రతీక్ష జగన్నాథ నాయక (12) అనే బాలిక అదుపు తప్పి కింద పడింది. మెడలో ఉన్న వేల్ ఉయ్యాల తాడుకు చిక్కుపోవడంతో ప్రతీక్ష గొంతుకు ఉరి బిగుసుకుంది. ఆమెను కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించారు. వేల్‌ను తొలగించి ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికే ఆమె మరణించింది. భట్కళ గ్రామీణ ఠాణా పోలీసులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు.

హోంమంత్రితో బౌద్ధ సన్యాసుల చర్చలు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : బెంగళూరు మహాబోధి సంఘం నిర్వాహకుడు ఆనంద్ బంతేజా తదితర బౌద్ధ సన్యాసులు శుక్రవారం బెంగళూరు సదాశివనగరలో హోంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్‌తో పలు అంశాలపై చర్చించారు. మహాబోధి సంఘం చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు వివరించారు. సంఘం కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు అందించే విధంగా చర్య తీసుకోవాలని విన్నవించారు. వారికి తగిన సహకారం అందిస్తామని పరమేశ్వర్ హామీనిచ్చారు.

మంత్రి డాక్టర్ పరమేశ్వర్‌ను కలిసిన బౌద్ధసన్యాసులు

భార్య మరణించిందని.. భయంతో భర్త ఆత్మహత్య

ఉడుపి, న్యూస్‌టుడే : తాను కొట్టడంతోనే భార్య మరణించిందని భావించి గోపాలకృష్ణ (60) అనే వ్యక్తి తోటలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త దాడిలో గాయపడిన సురేఖ (44) కార్కళ ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతోంది. హిర్గాన గ్రామం చిక్కల్ బెట్టు సమీపంలో ఈ దంపతులు ఉండేవారు. భార్యకు మరొకరితో వివాహేతర సంబంధం ఉందని అనుమానిస్తూ ఆమెపై శారీరక, మానసిక దాడి చేస్తూ వచ్చాడు. గురువారం సాయంత్రం ఆమెతో గొడవ పెట్టుకుని కత్తితో దాడి చేశాడు. రక్తం మడుగులో పడి స్పృహ కోల్పోయిన భార్యను చూసి ఆమె మరణించిందని ఆందోళన చెందాడు. వెంటనే తన తోటకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడని కార్కళ ఠాణా పోలీసులు తెలిపారు.

శ్రామికురాలిపై హత్యాచారం

మంగళూరు, న్యూస్‌టుడే : సకలేశపురకు చెందిన ఒక మహిళ (38)పై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఆరోపణలపై ఫైరోజ్ అనే వ్యక్తిని కోణాజె ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. బిహారుకు చెందిన నిందితుడు స్థానిక కట్టెల పరిశ్రమలో పని చేసేవాడు. ఒక తోటలో బావిని తోడే విషయంలో ఆ మహిళతో గొడవ పడి దాడి చేశాడు. స్పృహ కోల్పోయిన ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను కొట్టి నడుముకు బండరాయి కట్టి బావిలో పడేశాడు. మహిళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో గాలింపు చేపట్టిన పోలీసులకు మే 29న మృతదేహం లభించింది. దర్యాప్తు పూర్తి చేసి నిందితుడ్ని అరెస్టు చేశారు. న్యాయస్థానం ముందు అతన్ని హాజరుపరచగా, న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థులను రక్షించిన అటవీ సిబ్బంది

కార్వార, న్యూస్‌టుడే : యల్లాపుర తాలూకా అరబైల్‌ఘట్ట సమీపంలోని జలపాతం వద్దకు వచ్చిన ఐదుగురు వైద్య విద్యార్థులను అటవీశాఖ సిబ్బంది రక్షించారు. జలపాతం నుంచి వచ్చే చిన్న వాగు మధ్యలోని పెద్ద బండపైకి హుబ్బళ్లిలోని వైద్య కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎగబాకారు. చూస్తుండగానే వాగులో ప్రవాహం ఎక్కువ కావడంతో వారు మధ్యలో చిక్కుకుపోయారు. స్థానికుల ఫిర్యాదుతో అక్కడకు వచ్చిన అటవీశాఖ సిబ్బంది వారిని రక్షించారు. ఈ వీడియో ఇప్పుడు స్థానికంగా వైరల్‌గా మారింది.

హంతకుడికి జీవిత ఖైదు

మండ్య, న్యూస్‌టుడే : నగల కోసం ఒక మహిళను హత్య చేసిన తమిళనాడులోని కోయంబత్తూరు సమీపంలోని పెరియనాయకనపాళ్యకు చెందిన ఆనంద, అతని భార్య ఆనందిలకు మండ్య జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. కూలి పనుల కోసం వచ్చి, మళవళ్లిలో ఉంటున్న సమయంలో వారికి స్థానికురాలు ఆరోగ్యమేరితో పరిచయమైంది. కబ్బాళమ్మ దేవాలయానికి వెళ్లివద్దామని ఆమెను 2012 మే 26న తీసుకువెళ్లిన వారు, దారి మధ్యలో మద్యం తాగించారు. ఆమె మత్తులో ఉన్నప్పుడు గొంతు నులిమి హత్య చేసి, బాధితురాలి ఒంటిపై ఆభరణాలతో పరారయ్యారు. హలగూరు ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి హంతకులను అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జేఎస్ సుబ్రహ్మణ్య శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని సంబంధిత అధికారులు శుక్రవారం ప్రకటించారు. నిందితులకు వ్యతిరేకంగా ప్రభుత్వ న్యాయవాది జి.వెంకట లక్ష్మమ్మ వాదనలు వినిపించారు.

సకల శుభంకరి.. బనశంకరి

అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

బనశంకరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ఆషాఢ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని రాజధాని నగరంలోని బనశంకరి అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మెట్రో, బీఎంటీసీ బస్సులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు సొంత వాహనాలు, బాడుగ వాహనాలు చేసుకుని వచ్చారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు రాహుకాల పూజలు చేసుకున్నారు. నిమ్మ డొప్పల్లో దీపాలు వెలిగించి అమ్మవారికి హారతి ఇచ్చి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. శాకంబరీ దేవి, పర్వత మల్లికార్జున స్వామి ఉపాలయాల్లోనూ భక్తులు పూజలు చేసుకున్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అన్న సంతర్పణ కొనసాగింది. పలువురు భక్తులు తులాభార సేవలో అన్నసంతర్పణకు కావలసిన పప్పు దినుసులు, బియ్యం, బెల్లం, నూనె తదితరాలను అందజేశారు.

శాకంబరీ దేవి విశ్వరూపం

నిమ్మడొప్పల్లో వెలిగించిన దీపాలు

ఆలయం ఆవరణలో భక్తుల రద్దీ

గాజుల అలంకరణలో ప్రసన్న పార్వతి

త్రిశూల ధారి.. మహాకాళి

శక్తిదేవతలకు శుక్రవార పూజలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : ఆషాఢమాస చివరి శుక్రవారం పూజలు వివిధ దేవతామూర్తుల ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. బెంగళూరు నగర పరిధి గవిపురం పుట్టహళ్లిలో పార్వతి, గౌరి, బండేమహాకాళి, వరాహ వేంకటేశ్వర ఆలయంలో పద్మావతమ్మ, మంజునాథ ఆలయ పార్వతి, శేషమహాగణపతి కోవెలలో శ్రీప్రసన్న పార్వతి, మంగళూరు మహానగరంలో మంగళాదేవికి ఘనంగా పూజలు, అన్నసంతర్పణలు చేపట్టారు. భక్తులకు కనువిందుచేసే అలంకారాలు మరో ప్రత్యేకాంశం. రాబోయే శుక్రవారం నుంచి శ్రావణ మాసారంభ వేడుకలు మొదలవుతాయి.

ప్రసన్న వదన మంగళాదేవి

EENADU Classifieds

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

TOURS AND TRAVELS

వేదవిద్య పరిషత్ వారిచే కార్తీక పౌర్ణమి & ప్రతినెల కాశీయాత్ర. V.P దర్శన్ టిక్కెట్ ఉచితం. (టెంపుల్ - సింహాసనం లోపలి) వసతి, భోజనం, నగర దర్శనం + ప్రయాగ యాత్ర, అభిషేకం, గ్రహశాంతులు, పిండదానం..దాలివారి తరఫున ఏర్పాటైన చేయబడును. 9384142616.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

త్వరలో కావేరి హారతి

మండ్య, న్యూస్‌టుడే : వారణాసిలో గంగాహారతి తరహాలో మండ్య జిల్లా శ్రీరంగపట్టణలో కావేరి హారతి నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయ స్వామి తెలిపారు. గంగా హారతి వద్దంటూ రైతులు, ప్రజా సంఘాలు వేసిన వ్యాజ్యం త్వరలో పరిష్కారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కేంద్రంలోని నాయకులు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇక్కడి పథకాలను అనుసరిస్తున్న కేంద్ర నాయకులు దీనిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దిల్లీ, బిహారులో గ్యారంటీ పథకాలను ఏ ధైర్యంతో ప్రకటించారో చెప్పాలన్నారు.

'గనుల నిధులు దుర్వినియోగం'

హొసపేటె, న్యూస్‌టుడే: గనుల ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు సద్వినియోగం కావడం లేదు. గనుల కంపెనీలు సైతం పునర్నిర్మాణ, పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్) పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని గనుల ప్రభావిత ప్రాంతాల పర్యావరణ, జనాందోళన సమితి రాష్ట్ర సంచాలకుడు సి.ఎన్.దీపక్ ఆరోపించారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, విజయనగర జిల్లాల్లో పలు గనుల ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయన్నారు.

బలమైంది మా స్నేహబంధం

గాలి జనార్దన్‌రెడ్డి వెల్లడి

బళ్లారి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి శ్రీరాములుకు, నాకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు. మా ఇద్దరి మధ్య స్నేహ బంధం 15 ఏళ్ల వయస్సులో ప్రారంభమైంది. మేం 40 ఏళ్లుగా కలిసి ఉన్నామని మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బళ్లారిలో విడుదలైన ప్రదర్శిస్తున్న 'జూనియర్' సినిమా చూసిన తర్వాత గాలి జనార్దన్‌రెడ్డి కలిసిన విలేకరులతో మాట్లాడారు. శ్రీరాములు, తాను కలిసి 'జూనియర్' సినిమా చూస్తామన్నారు. ఏ విషయంలోనైనా మా మధ్య ప్రేమ, అనుబంధం తగ్గదన్నారు. చిన్నప్పటి నుంచి తన కుమారుడు కిరీటి కళ, నటన, నృత్యం, సాహిత్యంపై ఇష్టపడేవాడన్నారు. నటుడు కావాలని కల ఉండేది. పునీత్‌రాజ్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్ వంటి నటులను చూసి పెరిగాడన్నారు. వారి ప్రేమ, కోరికతోనే చిత్రరంగంలోకి అడుగు పెట్టాడని, ఇంట్లో ఎంత రాజకీయాలు ఉన్నా..నా కుమారుడు సినిమా తప్ప మరేమీ ఆలోచన చేయలేదన్నారు. కిరీటి నటించిన జూనియర్ సినిమా చాలా బాగుంది. ఈ సినిమా విజయం సాధిస్తుందని గాలి ధీమా వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులతో కలిసి సినిమా చూస్తున్న నటుడు కిరీటి

కుటుంబంతో కలిసి సినిమా చూసిన కిరీటి

బళ్లారి నగరంలో కన్నడ, తెలుగు భాషల్లో 'జూనియర్' సినిమా శుక్రవారం విడుదలైంది. గాలి జనార్దన్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మి అరుణతో పాటు నటుడు కిరీటి కన్నడంలో విడుదలైన సినిమా తిలకించారు. చిత్రమందిరానికి వచ్చిన కిరీటి వద్ద స్వీయ చిత్రాలు తీసుకోవడానికి అభిమానులు పోటీ పడ్డారు. వ్యక్తిగత భద్రత మధ్య చిత్రమందిరంలోకి వెళ్లారు.

అనారోగ్యం తాళలేక రక్షకభటుడి ఆత్మహత్య

హాసన, న్యూస్‌టుడే : ఎముకల క్యాన్సర్‌కు గురైన నటేశ్ (38) అనే కానిస్టేబుల్ అడవిలో చెట్టుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. అరకలగూడు తాలూకా చిక్కబొమ్మనహళ్లి గ్రామానికి చెందిన ఆయనకు మూడు నెలల కిందట క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించారు. బెంగళూరు, హాసనలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వస్తున్నారు. అరకలగూడు ఠాణాలో కానిస్టేబుల్‌గా ఉన్న ఆయనకు నెల కిందటే హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతిపై హొళెనరసీపుర ఠాణాకు బదిలీచేశారు. మళ్లీ చికిత్స కోసం హాసనకు వచ్చి, అక్కడి నుంచి గండెకట్టె అడవికి చేరుకున్నారని సమాచారం. అడవిలో ఆయన మృతదేహాన్ని శుక్రవారం గుర్తించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విష్ణువర్ధన్‌కు 'కర్ణాటక రత్న' ఇవ్వండి

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : సాహససింహ, వెండితెరవేల్పు విష్ణువర్ధన్‌కు మరణోత్తర 'కర్ణాటక రత్న' పురస్కారాన్ని ప్రదానం చేయాలని కోరుతూ ఆయన అల్లుడు అనిరుద్ధ జాట్కర్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. కన్నడ చిత్రపరిశ్రమకు, కర్ణాటక సాంస్కృతిక పరంపరకు విష్ణువర్ధన్ చేసిన సేవలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కథానాయకునిగా 225 సినిమాల్లో నటించిన ఆయన కన్నుమూసి ఒకటిన్నర దశాబ్దం అయినా అభిమానుల హృదయంలో ఇప్పటికీ చిరంజీవిగా ఉన్నారని గుర్తు చేశారు.

(c) eenadu

బెంగళూరు
• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

నగర వీధుల్లోకి కొత్త ఈ-బైక్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: ఈ-బైక్ గో సంస్థ నగరంలో ఏసర్ పేటెంట్ కొత్త విద్యుత్తు బైకును విడుదల చేసింది. బెంగళూరు అనంతరం దేశంలోని 15 నగరాల్లో దశల వారీగా తమ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఈబైక్ గో సహ వ్యవస్థాపకుడు హరికిరణ్ తెలిపారు. దేశంలో విద్యుత్తు వాహనాల వినియోగం గణనీయంగా, అధిక వృద్ధితో పెరుగుతోందని గుర్తు చేశారు. ఆదుగోడిలోని షోరూమ్‌లో తమ వాహనాలను ఉచితంగా టెస్ట్ రైడ్‌కు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ-బైక్, ఈ-స్కూటర్‌లతో పాటు ఈ-సైకిళ్లను కూడా తామే ఉత్పత్తి చేస్తున్నామని ఆయన వివరించారు.

విద్యార్థులకు రాతపుస్తకాల పంపిణీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: హలసూరు- మర్ఫిటౌన్ ప్రభుత్వ తెలుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఇక్కడ కొందరు తెలుగు ఉపాధ్యాయులు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. తెలుగు పాఠశాలలో ఒకటి నుంచి ఏడోతరగతి వరకు ఆంగ్ల మాధ్యమం ప్రభుత్వం ప్రారంభించిందని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు కవిత విజ్ఞప్తి చేశారు. తెలుగు భాషతో పాటు ఆంగ్లం, కన్నడ భాషలను నేర్చుకునే అవకాశం ఉందన్నారు.

విద్యార్థులకు రాతపుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

హో సూ రు క బు ర్లు

అందుబాటులోకి ఆరోగ్య కేంద్రం

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరు తళి రోడ్డు టీవీఎస్ మార్గంలో రూ. 3 కోట్లతో నిర్మించిన ప్రజోపయోగ భవనాన్ని శుక్రవారం అందుబాటులోకి తెచ్చారు. ఇందులో ప్రాథమిక ఆరోగ్య చికిత్స కేంద్రాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ చెన్నై నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. హోసూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ ఎస్.ఏ.సత్య, ఎమ్మెల్యే వై. ప్రకాష్, ఉప మేయర్ సి.ఆనందయ్య, కమిషనర్ మహమ్మద్ షబ్బీర్ ఆలం, కార్పొరేటర్ దక్షిణ ఆజాజ్ తదితరులు పాల్గొని దీపం వెలిగించారు. కార్యక్రమంలో డీఎంకే మండల అధ్యక్షుడు ఆనసలిటి రవి, కాంగ్రెస్ నేతలు మునిరాజ్, అంబివిటి సరీజ్, డీఎంకే ప్రముఖులు అంబివిటి ఆంజప్ప, కరుణానిధి, సుబ్బయ్య, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమ జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్, మేయర్ సత్య, కమిషనర్ మహమ్మద్ షబ్బీర్ ఆలం తదితరులు

ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్

✦ ఇదే సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి స్టాలిన్‌తో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ పలు అంశాలపై చర్చించారు. హోసూరు, వేపనహళ్లి, తళి శాసనసభ నియోజకవర్గాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని స్టాలిన్ అభినందించారు. పార్టీ సభ్యత్వ చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. హోసూరు పరిధిలో 2.50 లక్షల మందికి పార్టీ సభ్యత్వం సమర్పించిన ప్రకాష్ సేవలను కొనియాడారు.

హోసూరు సబ్‌కలెక్టర్‌గా ఆకృతి

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరు సబ్‌కలెక్టర్‌గా ఆకృతి సేథి ప్రభుత్వం శుక్రవారం నియమించింది. ఇప్పటి వరకు ఈ బాధ్యతలు నిర్వహించిన ప్రియాంకను బదిలీ చేసింది. నెల రోజులుగా ఖాళీగా ఉన్న ఈ కీలక పదవిని ఎట్టకేలకు భర్తీ చేసింది. హరియాణా రాష్ట్రం అంబాల ప్రాంతానికి చెందిన ఆకృతి.. దిల్లీ విశ్వవిద్యాలయంలో 2015 బీకాం పూర్తి, 2017లో ఎంకాం పట్టాలు అందుకున్నారు. సివిల్స్‌కు సిద్ధమయ్యారు. 2022లో చక్కని ర్యాంకుతో ఐఏఎస్‌కు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్నాక 2023న తమిళనాడు కేడర్‌లో విధుల్లో చేరారు. ఆమె త్రోబాల్ ఆటల్లో జాతీయ స్థాయి క్రీడాకారిణి. తొలిసారిగా హోసూరులో సబ్‌కలెక్టర్‌గా విధుల్లో చేరనున్నారు.

ఆకృతి సేథి

నేడే తిరుమలకు ధర్మయాత్ర

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరు ప్రాంతం నుంచి 300 మంది భక్తులు తిరుమల- తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనానికి శనివారం పాదయాత్రగా బయలుదేరనున్నారు. హోసూరు సమీప కామనదొడ్డి శివారు దక్షిణ పినాకిని నదీతీరంలో వెలసిన దక్షిణ తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర యాత్ర ప్రారంభించనుండగా వారి ఏర్పాట్లు చేస్తున్నారు. హోసూరు నుంచి తిరుమలకు 250 కిలోమీటర్ల దూరం. వారం రోజులపాటు యాత్ర కొనసాగుతుంది.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించిన ఏఎస్పీ పురుషోత్తమ్

గ్రామీణ విద్యార్థులకు సాయం

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు గ్రామీణ క్రెడిట్ ఆక్సీస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అదనపు ఎస్పీ ఎం.ఎల్.పురుషోత్తమ్ లోకేష్, ఎం.కె.ప్రహ్లాద్ తదితరులు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ను అందించారు. గ్రామీణ కూటం డివిజనల్ మేనేజర్ శివలింగేగౌడ, విభాగపు మేనేజర్ రవికుమార్, ప్రకాష్ బోస్లే, శశికుమార్, దయానంద్, హరీశ్‌కుమార్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు శుక్రవారం పాల్గొన్నారు.

వీరభద్రుడికి కిలో వెండి వితరణ

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గికి చెందిన దాతలు గురుమూర్తయ్య చాంతాచారిమట్ కుటుంబ సభ్యులు కిలో వెండి కానుకగా ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు దాతలకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి, అర్చకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెండిని కానుకగా ఇచ్చిన దాతలను సత్కరిస్తున్న ఆలయ అర్చకులు, అధికారులు

'స్వచ్ఛ తుమకూరు'కు ప్రణాళిక

తుమకూరు, న్యూస్‌టుడే: దేశంలోనే ప్రథమంగా తుమకూరు మహానగర పాలికె పరిధిలో చెత్త సంగ్రహణను సరికొత్త పథకాన్ని రూపొందించనున్నారు. రాష్ట్ర రాజధాని బెంగళూరుకు చేరువలోని తుమకూరు నగరం చెత్తరహిత స్వచ్ఛ పరిసరాల కోసం సరికొత్త రీతిలో స్మార్ట్ సిటీ యాప్ మూలంగా చెత్తసంగ్రహణకు ముందడుగు వేస్తున్నట్లు కమిషనర్ బి.వి.అశ్విజ పేర్కొన్నారు. తుమకూరు నగరంలోని 35 వార్డుల్లో ఓ వార్డును ఎంపిక చేసుకుని పైలట్ ప్రాజెక్టుగా వచ్చే వారంనుంచి యాప్ ద్వారా చెత్త సంగ్రహణను ప్రారంభించడం జరుగుతుందన్నారు. వీటికోసం 10 ద్విచక్రవాహనాలను సైతం పాలికె కొనుగోలు చేసినట్లు తెలిపారు. నగరంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, పాలికె వాహనాలు ఇంట్ల వద్దకు వచ్చి సమయం లేకపోవడంతో మహిళలు ఉద్యోగాల నిమిత్తం వెళ్లడంతో చెత్త సంగ్రహణలో అసౌకర్య స్థాయిలో సాధించడానికి సాధ్యం కాకపోవడంతో ఇక్కడ యాప్ సాయంతో చెత్తను సంగ్రహించే పనిని పాలికె చేపట్టగలదని తెలిపారు. కూరగాయలు, ఆహారపదార్థాలు, అల్పాహారాలు, భోజనాలు ఏవిధంగా మెరుగ్గ మూలంగా బుక్ చేసుకుంటారో అదేవిధంగా ఇకపై చెత్త సంగ్రహణ కోసం బుక్ చేసుకుంటే మీ ఇంటి దగ్గరకు ద్విచక్ర వాహనంలో వచ్చి చెత్తను సంగ్రహించడంతో తుమకూరును క్లీన్ సిటీగా మార్చడానికి పాలికె పెద్ద పథకం రూపొందించినట్లు తెలిపారు.

★ ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా ఓ ప్రాంతంలో ప్రారంభించి దీని ప్రయోజనం అనుకూలిస్తే మహానగర పాలికె లోని 35 వార్డులకు విస్తరించడం జరుగుతుంది అన్నారు. అన్ని వేళలా చెత్త తరలిస్తారు. వచ్చే వారం నుంచి ప్రారంభించే ఈ పైలట్ ప్రాజెక్టు ప్రస్తుతానికి ఎటువంటి పన్నులు విధించకుండా ఉచితంగా చెత్తసేకరణ కొనసాగుతుందని ఇది విజయవంతం కాగలిగితే 35 వార్డులకు విస్తరించడంతో పాటు ప్రైవేటు వారికి అప్పగించడానికి టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. ఈ ప్రయోగంతో నగరం క్లీన్ సిటీగా చేయడానికి పథకం రూపొందించినట్టు బి.వి.అశ్విజ మీడియాకు వివరించారు.

తుమకూరు మహానగర పాలికె కమిషనర్ బి.వి.అశ్విజ

శతక్కొట్టిన రోహన్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కర్ణాటక క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సాగుతున్న జి.కస్తూరి రంగన్ స్మారక ట్రోఫీ కోసం ప్రారంభమైన కేఎస్‌సీఏ టీ-20 క్రికెట్ పోటీల్లో రోహన్‌పాటిల్ (100) సాధించిన శతకంతో స్వస్తిక్ యూనియన్ క్రికెట్ ఏ జట్టు 117 పరుగుల ఆధిక్యంతో భారత్ క్రికెట్ జట్టుపై గెలుపొందింది. నగరంలోని వేర్వేరు మైదానాల్లో జరిగిన ఈ టోర్నమెంట్ తొలి పోటీలో మొదట బ్యాటింగ్ చేసిన స్వస్తిక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5-240 పరుగులు సాధించింది. ఛేదనలో భారత్ జట్టు 20 ఓవర్లలో 6-123 పరుగులు మాత్రం సాధించింది. మరొక పోటీలో తుషార్ సింగ్ (142) సాధించిన శతకంతో విజయా క్రికెట్ జట్టు 194 పరుగుల తేడాతో నెప్ట్యూన్ క్రికెట్ జట్టుపై గెలుపొందింది. స్కోర్- విజయా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6-256 పరుగులు; నెప్ట్యూన్ జట్టు 11 ఓవర్లలో 62 పరుగులకు ఆలౌట్, మూడో మ్యాచ్‌లో ఎల్.ఆర్.చేతన్ (106) సాధించిన సెంచరీతో కోల్ట్స్ క్రికెట్ జట్టు 92 పరుగుల తేడాతో సోషియల్ స్పోర్ట్స్ జట్టుపై గెలుపొందింది. స్కోర్- కోల్ట్స్ జట్టు 20 ఓవర్లలో 5-258 పరుగులు; సోషియల్ జట్టు 20 ఓవర్లలో 5-166 పరుగులు; చివరి మ్యాచ్‌లో సోషియల్ క్రికెటర్స్ జట్టు 120 పరుగుల ఆధిక్యంతో జుపిటర్స్‌పై గెలిచింది. స్కోర్- సోషియల్ జట్టు 20 ఓవర్లలో 6-222 పరుగులు; జుపిటర్స్ జట్టు 20 ఓవర్లలో 7-102 పరుగులే చేసింది.

వైభవంగా చాముండీ ఉత్సవాలు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: కెంగేరి కోట మారమ్మ ఆలయంలో చాముండేశ్వరీదేవి అమ్మవారి జయంతోత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా ఆచరించారు. కెంగేరి కోట యువక మండలి, జాగవిఖాన మహిళా సంఘాలు తదితర అనేక ప్రముఖుల నేతృత్వంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కెంగేరి ఉపనగరం కాళికాంబ ఆలయం నుంచి నాడదేవత చాముండేశ్వరి విగ్రహాన్ని కెంగేరి మారమ్మగుడికి ఊరేగింపుతో తీసుకొచ్చి ప్రతిష్ఠాపన చేసారు. ఈ సందర్భంలో అమ్మవారికి అభిషేకాన్ని నిర్వహించారు. వందల మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పక్ష భేదం లేక అందరు కలిసికట్టుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు హరీష్, చాముండి శివకుమార్, గురుదేవ్, కె.వై.కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి జయంతోత్సవంలో పాల్గొన్న వేల మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంలో మైసూరు చాముండేశ్వరి ఆలయం నుంచి లడ్డూను ప్రసాదంగా తెప్పించి భక్తులకు పంచిపెట్టారు.

ఆలయంలో అమ్మవారి విగ్రహంతో హరీష్ తదితరులు

ప్రవచనాలతో ప్రశాంతత

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: పురాణం, ప్రవచనాలను వింటుంటే ప్రతి ఇంట్లోను సుఖ శాంతి, నెమ్మది కలుగుతుందని విశ్రాంత ఉపన్యాసకుడు డా.శాంతారామప్రభునిట్టూరు తెలిపారు. దర్మస్థలలోని ప్రవచన మండపంలో ఏర్పాటు చేసిన 54వ వార్షిక పురాణ ప్రవచన కార్యక్రమాన్ని శాంతరామ ప్రభు నిట్టూరు, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డి.హర్షేంద్రకుమార్ తదితర ప్రముఖులు ప్రారంభించారు. ప్రాచీనకాల సంతరించుకున్న పురాణ ప్రవచనాలను శ్రద్ధ భక్తితో వినాలని అన్నారు. ఈ సందర్భంలో హర్షేంద్రకుమార్ మాట్లాడుతూ చదివే అలవాటును అలవరుచుకుంటే జ్ఞానం పెరుగుతుందన్నారు. స్థానికులు, దర్మస్థలకు వచ్చే భక్తులు పురాణ ప్రవచనాల్లో పాల్గొని ఆధ్యాత్మికమైన వ్యక్తిత్వాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యులు లక్ష్మీనారాయణరావు, ధర్మాధికారి హెగ్డే ఆప్త కార్యదర్శి ఎ.వి.శెట్టి, లెక్క పత్రా విభాగం ముఖ్యుడు పురందరరావు తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబరు 16 వరకు ప్రతి రోజు సాయంత్రం వేళల్లో ఈ పురాణ కార్యక్రమాలు జరుగనున్నాయి.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హర్షేంద్రకుమార్, శాంతారామప్రభు నిట్టూరు తదితరులు

శరవేగంగా 'ఈజిపుర' వంతెన పనులు

బెంగళూరు(అడుగోడి),న్యూస్‌టుడే: నగరంలోని ఈజిపురలో సాగుతున్న ఉపరితల వంతెన నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేయాలని పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు అధికారులను సూచించారు. శుక్రవారం ఇక్కడ బన్నేరుఘట్ట రహదారిలోని సకలవార గ్రామంలో ఉన్న సెగ్మెంట్ కాస్టింగ్ యార్డును ఆయన పరిశీలించారు. ఉపరితల వంతెన కోసం తయారవుతున్న సెగ్మెంట్ కాస్టింగ్లను ఆయన పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. ఈజిపుర ప్రధాన రహదారి 2.38 కిలోమీటర్ల పొడవు కలిగిన ఉపరితల వంతెన నిర్మాణ పనులు శరవేగంతో సాగుతున్నాయని తెలిపారు. ఉపరితల వంతెన నిర్మాణానికి 762 సెగ్మెంట్ క్యాస్టింగ్‌లను ఉపయోగిస్తారని, ఇప్పటి వరకు 417 సెగ్మెంట్ కాస్టింగ్‌లను అమర్చినట్లు చెప్పారు. ఇలా ప్రతినెల 45 సెగ్మెంట్ కాస్టింగ్‌లను అమర్చుతూ మార్చి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గడువు విధించినట్లు తెలిపారు. వంతెన నిర్మాణానికి సంబంధించి సెయింట్ జాన్స్ ఆసుపత్రి, సెయింట్‌జాన్స్ హాస్టల్ వద్ద భూస్వాధీనం చేసుకునేందుకు సంబంధించిన వారితో చర్చించి నెలకొన్న సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. అక్కడ పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీరు రాఘవేంద్ర ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

వంతెన పనులు పరిశీలిస్తున్న పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

ఉన్నత చదువులతోనే గుర్తింపు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: దళిత, వెనుకబడిన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలను పొందినప్పుడు మాత్రమే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కన్నడ సంస్కృతి, వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ తంగడగి పేర్కొన్నారు. శుక్రవారం ఇక్కడ బోవి గురుపీఠం ఆవరణలో ప్రతిభావంతులైన విద్యార్థుల అభినందన, గురుపీఠాధిపతి ఇమ్మడి సిద్ధరామస్వామి 16వ సంవత్సరం గురుదీక్ష కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. శోషిత వర్గాల ప్రజలు తమ పిల్లలను చదువుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. ఇదే సందర్భంలో పలువురు సాధకులను సత్కరించారు. బోవి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కందవాడి తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బోవి గురుపీఠం సీఈఓ గోవిందప్ప, మోహన్, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభించిన కన్నడ సంస్కృతి శాఖ మంత్రి

ఇమ్మడి సిద్ధరామస్వామి సత్కరించిన శివరాజ్‌తంగడగి తదితరులు

తారురోడ్డు పనులు ప్రారంభం

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే: గత కొంతకాలంగా రహదారి కంకరలేచి ఉండటంతో ఆసుపత్రి, స్కూల్‌కు, ఫ్యాక్టరీలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డుతున్నారని ఇక మీదట ఆ సమస్య ఉండదని దాసరహళ్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్.మునిరాజు పేర్కొన్నారు. అబ్బిగిరి ప్రధాన రహదారి కూడల్లో తారురోడ్డు నిర్మాణ పనులను ఆయన పూజచేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పనులను పూర్తి చేసి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు ఈ కార్యక్రమములో స్థానిక భాజపా మండలధ్యక్షుడు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి శబరిమంజు తదితరులు పాల్గొన్నారు

అబ్బిగిరి ప్రధాన రహదారికి తారు పనులు ప్రారంభిస్తున్న మునిరాజు

సంగీత కులకర్ణి స్వరార్చన

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : ప్రసిద్ధ హిందూస్థాని గాయకి సంగీత కులకర్ణి ప్రముఖ కవి దివంగత హెచ్ ఎస్ వెంకటేశమూర్తి రచించిన పాటలను మధురంగా పాడి ప్రేక్షకులను రంజిప చేశారు. శుక్రవారం ఇక్కడ బసవేశ్వర సభా భవనంలో కన్నడ సంస్కృతి శాఖ ఏర్పాటు చేసిన హెచ్ ఎస్ వెంకటేశమూర్తి నుడి నమన కార్యక్రమంలో సంగీత కచేరి నిర్వహించారు. వెంకటేశమూర్తి రచించిన డజనుకు పైగా పాటలను సుమధురంగా పాడి సంగీత సమారాధన చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ రంగస్థల దర్శకులు శ్రీనివాస కప్పణ్ణ మాట్లాడుతూ వెంకటేశమూర్తి సాహిత్యం పండితుని నుండి పామరుని వరకు ఆకట్టుకొన్నదన్నారు. ఆయన సేవలను మరువజాలమన్నారు.

గాయకి సంగీత కులకర్ణి కచేరి

స్వచ్ఛ అంకురాలు

బాలల్లో స్వచ్ఛ సంకల్పం అంకురించింది. విల్సన్‌గార్డెన్‌లోని ప్రభుత్వ కన్నడ మాధ్యమ పాఠశాల, మారుతి ప్రాథమికోన్నత పాఠశాల గోడలకు సెయింట్ జోసెఫ్ యూనివర్సిటీ కళాశాల విద్యార్థినులు వెల్ల వేశారు. వాటిపై వివిధ రకాల బొమ్మలను గీసి శ్రమదానం, తమ దాతృత్వ సేవలను చాటుకున్నారు. **-న్యూస్‌టుడే, మారతహళ్లి**

ఇటు కాస్తా చూస్తారా?

వర్షానికి దెబ్బతిన్న విల్సన్‌గార్డెన్ రహదారిపై పనులు ప్రారంభించి సగంలోనే వదిలి వేశారు. వర్షాకాలంలో ఇదే ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆక్రోశిస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. **-న్యూస్‌టుడే, మారతహళ్లి**

ఉద్యోగాల భర్తీ కోసం 11న చలో విధానసౌధ

ముళబాగిలు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడాన్ని ఖండిస్తూ ఆగస్టు 11న చలో విధానసౌధ పేరిట ఆందోళన చేపడుతున్నట్లు కర్ణాటక దళిత సమాజసేన రాష్ట్ర అధ్యక్షుడు సూలికుంటె ఆనంద్ తెలిపారు. బంగారుపేట పట్టణంలోని అంబేడ్కర్ భవనంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక శాఖల్లో నాలుగు వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ సర్కారు నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులు పడుతున్న ఇబ్బందిని ఎవరూ గుర్తించడం లేదన్నారు. సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో ఈసారి భారీ నిరసన చేపట్టదలిచామన్నారు. సమావేశంలో కర్ణాటక దళిత సమాజసేన సభ్యులు అయ్యప్ప, హిరెకరప్పనహళ్లి అశోక్, ఆటో కర్ణ, ప్రదీప్, రవి, అర్జున్, రాజేశ్, మిట్లగానహళ్లి మంజు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. 06/2023 / IP No. 75/2015
N.నాగలక్ష్మి, W/o N.నాగేశ్వరరావు (Late), వయస్సు 60 సం॥రాలు, R/at D.No. 24/691, మున్సిపల్ క్వార్టర్స్, వసంతపేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా. - అప్పిలెంట్
Vs
N.కవిత, W/o G.V.శ్రీధర్, వయస్సు 40 సం॥రాలు, R/at ప్లాట్ నెం. 19, మునేశ్వరస్వామి layout, 4th బ్లాక్, CRL బ్యాక్‌సైడ్, దొడ్డ బొమ్మసంద్ర ఏరియా, బెంగళూరు. - రెస్పాండెంట్
నోటీసు
పై నెంబరు అప్పీల్ యందు 2వ రెస్పాండెంట్ అయిన నీపైన ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు యందు పాలించిన తీర్పుపై అప్పీలు కోరి పై అప్పీలును దాఖలు చేసి ఉన్నది. అట్టి అప్పీల్ యందు నీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు యందు 30.07.2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు హాజరు కావలయును. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా : 30.07.2025
Sd/- R.M.PRASAD, B.Com., B.L., Advocate, Proddatur, Kadapa Dt.

దూసుకొచ్చిన బస్సు.. యువతి దుర్మరణం

బెంగళూరు (యలహంక),న్యూస్‌టుడే: వేగంగా సంచరించిన బీఎంటీసీ ఎలక్ట్రిక్ బస్సు నియంత్రణ తప్పి పాదచారి మార్గంపైకి దూసుకుపోవడంతో సుంకదకట్ట నివాసి సుమా(25) మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం పీణ్యా రెండోస్టేజీ బస్టాండు వద్ద జరిగింది. ఉదయం 8.45 గంటలకు మెజెస్టిక్ నుంచి బస్సు పీణ్యా రెండో స్టేజి బస్టాండుకు వచ్చింది. బస్సును రహదారి మధ్యలో డ్రైవర్ దిలీప్ నిలిపి అల్పాహారం తినేందుకు పాదచారి మార్గంలో ఉన్న తోపుడు బండి వద్దకు వెళ్లారు. ప్రయాణికులతో బస్సు నిండిపోవడంతో డ్రైవర్ కమ్ కండక్టర్ రమేష్ టిక్కెట్‌లు ఇవ్వడం ప్రారంభించారు. రహదారి మధ్యలో ఉన్న బస్సును ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసేందుకు బస్సును నడిపేందుకు ప్రయత్నించారు. బస్సు అదుపు తప్పి వేగంగా పాదచారి మార్గంపై ఉన్న తోపుడు బండ్లపైకి దూసుకుపోవడంతో అక్కడ నిలబడి ఉన్న ప్రయాణికులు ఐదుగురు గాయపడ్డారు. వారిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి అక్కడ ప్రజలు తరలించారు. తీవ్రంగా గాయపడిన సుమా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం రెండు గంటలకు మృతి చెందారు. మిగతా నలుగురు చికిత్స పొందుతున్నారు. బస్సు తోపుడు బండి మీదకు దూసుకుపోవడంతో అక్కడ గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకున్నాయి. స్థానిక ప్రజలు మంటలను ఆర్పారు. ఆ సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. పెద్ద ముప్పు తప్పిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పీణ్యా పోలీసులు విచారణ చేపట్టారు.

విచారణకు హాజరై వృద్ధుడి మృతి

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: ఇక్కడ నృపతుంగ రహదారిలో ఉన్న మ్యాజిస్ట్రేట్ 31వ న్యాయస్థానం హాల్ వద్ద చామరాజపేట నివాసి శమివుల్లా(73) మృతి చెందారు. ఓ కేసు విచారణకు ఆయన శుక్రవారం ఉదయం న్యాయస్థానం ముందు హాజరయ్యారు. అస్వస్థతకు గురికావడంతో బౌరింగ్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. హలసూరు గేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

శెట్టిహళ్లిలో జాతర సంబరాలు

బెంగళూరు (జాలహళ్లి): నేటి యువతరం సనాతన ధర్మం గొప్పతనాన్ని తప్పక పాటించాలని దాసరహళ్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కె.నాగభూషణం పేర్కొన్నారు. శెట్టిహళ్లి గ్రామంలో జరిగిన అన్నమ్మదేవి, శ్రీమారెమ్మదేవి, శ్రీబండేమహాకాళి జాతర మహోత్సవములో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక అలంకరించి పురవీధుల్లో వెండి రథంపై ఊరేగించారు. పూజలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి ఆశీస్సులు పొందారు.

శెట్టిహళ్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పంచాయతీ అధ్యక్షుడిగా శ్రీనివాసనాయక

పావగడ, న్యూస్‌టుడే: నిడిగల్లు హోబళి కె.టి.హళ్ళి గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా శ్రీనివాసనాయక విజయం సాధించాడు. గతంలో వున్న అధ్యక్షుడు నరసింహమూర్తి తన పదవీ కాలం ముగియడంతో ఎన్నికలు జరిగాయి. మొత్తం 16 మంది సభ్యులున్న గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుండి 5 మంది, జేడీఎస్ నుండి 11 మంది సభ్యులు గెలుపొందారు. గురువారం జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ నుండి మంజునాథ, జేడీఎస్ నుండి శ్రీనివాసనాయక మధ్య పోటీ నెలకొంది. ఎన్నికలో ఒకరు గైర్హాజరు కాగా ఒక ఓటు చెల్లనిదిగా నమోదు అయింది. మంజునాథకు 5 మంది శ్రీనివాసనాయకకు 8 మంది మద్దతు తెలుపడంతో శ్రీనివాస నాయక గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ఈఓ జానకిరామ్ తెలియచేశారు. గెలుపొందిన శ్రీనివాసనాయకను మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, పాలేగాల్ లోకేశ్, భాస్కర్‌నాయక, తదితర వాల్మీకి నాయకులు, జేడీఎస్ నేతలు, తోటి సభ్యులు పూలహారాలు వేసి ఘనంగా సత్కరించారు.

బళ్లారి

• బళ్లారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

నూతన తహసీల్దార్ అశోక్‌ను సన్మానిస్తున్న అధికారులు

సిరివార(మాన్వి): ఇక్కడి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రవి ఎస్ అంగడి కొప్పళకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అశోక్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో నూతన తహసీల్దార్‌కు శుక్రవారం స్థానిక అధికారులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి గోపాల్‌సాబ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు స్కౌట్స్, గైడ్స్

మాన్వి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు, క్రమశిక్షణకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సహకారి స్ఫూర్తిని అందిస్తుందని స్కౌట్స్, గైడ్స్ సంస్థ కార్యదర్శి రామలింగప్ప పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నేతాజీ శిక్షణ సంస్థలో స్కౌట్స్, గైడ్స్ బుల్ బుల్ శాఖను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రపతి, గవర్నర్ ఈ సంస్థకు ముఖ్యస్తులుగా ఉంటారని, విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనకు ఇది ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. శిక్షణ సంస్థ అధ్యక్షుడు కె. నరసింహ, కార్యదర్శి కె.విజయలక్ష్మీ, సహకార్యదర్శి రవివర్మ, స్కౌట్స్, గైడ్స్ శాఖ నరసింహదేసాయి, జిల్లా సంచాలకుడు అంబణ్ణనాయక్, పాఠశాల శాఖ సంచాలకుడు బసవరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కౌట్స్, గైడ్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రామలింగప్ప

వాడీ వేడిగా ముగిసిన కేడీపీ సమావేశం

వేదిక మీద మంత్రి, అధికారులు

మాట్లాడుతున్న మస్కి ఎమ్మెల్యే

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా బాధ్య మంత్రి శరణ ప్రకాష్ పాటిల్ అధ్యక్షతన శుక్రవారం జెడ్పీ సభా భవనంలో కేడీపీ(కర్ణాటక డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) సమావేశం గరం గరంగా జరిగింది. మంత్రి పనితీరుపై మస్కి ఎమ్మెల్యే బసనగౌడ తుర్విహాళ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బసనగౌడ మాట్లాడుతూ కేడీపీ గురించి ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వలేదని, మంత్రి సూచనలు అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్య మంత్రి అభివృద్ధి పట్ల స్పందించడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. ఇద్దరు మంత్రులు (బోసురాజుతో కలిపి) ఉన్నా సమస్యలను తీర్చడం లేదని ఆవేదన చెందారు. జలధార పనుల్లో వేగం పెంచాలని ఏడాది క్రితం జరిగిన కేడీపీ సమావేశంలో సూచనలు చేసినా పనులు మందగతిన జరుగుతున్నాయని బాధపడ్డారు. మస్కిలో జాతీయ రహదారి నిర్మాణంకు భూములను స్వాధీనం చేసిన రైతులు అందరికీ పరిహారం అందడం లేదని ఆరోపించారు. ఒక దశలో తుర్విహాళ్ ఎమ్మెల్యేలు బసనగౌడ దద్దల్, హంపనగౌడ మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రి మాట్లాడుతూ జలధార పనుల ప్రగతిని పరిశీలించి నివేదిక ఇవ్వాలని, లోపాలు కన్పిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈవో ఈశ్వర్ కుమార్‌కు సూచించారు. ఈ పథకంపై సరైన వివరణ ఇవ్వని ఇంజినీర్లపై మంత్రి మండి పడ్డారు. దేవదుర్గ డీ(ఎస్) ఎమ్మెల్యే కరెమ్మ నాయక్ మాట్లాడుతూ జలధార పనులు సక్రమంగా జరగడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దేవదుర్గ తాలూకాలో 40 కిలోమీటర్ల మధ్య నెలకొల్పిన రెండు టోల్‌గేట్లలో ఒక దాన్ని తొలగించాలని కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందంటూ నేలపైన కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తాను ప్రజాపనుల శాఖ మంత్రితో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆమె ధర్నా విరమించారు. చరవాణిలో నిమగ్నం అయిన అటవీ శాఖ సంరక్షణాధికారి ప్రవీణ్‌ను సమావేశం నుంచి వెళ్లాలని మంత్రి ఆదేశించారు. క్రమశిక్షణ ఉల్లంఘించినందున చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని జిల్లా పాలనాధికారి నితీష్‌కు సూచించారు.

ఎరువుల పంపిణీ సక్రమంగా జరగాలి

ప్రతి రైతుకు ఎరువును పంపిణీ చేయాలని, కొరత ఏర్పడకుండా ముందుగా నిల్వ చేసుకోవాలని శరణ ప్రకాష్ వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు ప్రకాష్ చవ్హాణ్‌కు నిర్దేశించారు. సహకార సంఘాలు, డీలర్లు నిల్వలను ప్రతి రోజూ నామ ఫలకంలో ఉంచేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉల్లంఘించే వారి దుకాణాలను బ్లాక్ లిస్టులో చేర్చాలన్నారు. ఎరువుల సరఫరా సక్రమంగా జరగడం లేదన్న ఎమ్మెల్యేల ఫిర్యాదు మేరకు మంత్రి స్పందించారు. మంత్రి మాట్లాడుతూ 2026 ఏడాది పది, పీయూసీల పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు యోజనను రూపొందించాలని జిల్లా ముఖ్య అధికారులకు సలహా ఇచ్చారు. ఎమ్మెల్సీలు వసంతకుమార్, శరణగౌడ బయ్యాపుర, బాదర్లి బసనగౌడ, ఎస్పీ పుట్ట మాదయ్య, జిల్లా గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు పామయ్య మురారీ, అధికారులు పాల్గొన్నారు.

హోంమంత్రితో బౌద్ధ సన్యాసుల చర్చలు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : బెంగళూరు మహాబోధి సంఘం నిర్వాహకుడు ఆనంద్ బంతేజా తదితర బౌద్ధ సన్యాసులు శుక్రవారం బెంగళూరు సదాశివనగరలో హోంశాఖ మంత్రి డాక్టర్ పరమేశ్వర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. మహాబోధి సంఘం చేపట్టిన కార్యక్రమాలను ఆయనకు వివరించారు. సంఘం కార్యక్రమాల విస్తరణకు ప్రభుత్వం నుంచి సహాయ, సహకారాలు అందించే విధంగా చర్య తీసుకోవాలని విన్నవించారు. వారికి తగిన సహకారం అందిస్తామని పరమేశ్వర్ హామీనిచ్చారు.

మంత్రి డాక్టర్ పరమేశ్వర్‌ను కలిసిన బౌద్ధసన్యాసులు

ఉయ్యాలే ఉరితాడాయెనే..

కార్వార, న్యూస్‌టుడే : భట్కళ తాలూకా తెర్నమక్కిలో ఉయ్యాల ఊగుతున్న ప్రణీతా జగన్నాథ నాయక (12) అనే బాలిక అదుపు తప్పి కింద పడింది. మెడలో ఉన్న వేల్ ఉయ్యాల తాడుకు చిక్కుకుపోవడంతో ప్రణీత గొంతుకు ఉరి బిగుసుకుంది. ఆమెను కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించారు. వేల్‌ను తొలగించి ఆసుపత్రికి తీసుకువెళ్లే సరికే ఆమె మరణించింది. భట్కళ గ్రామీణ ఠాణా పోలీసులు శుక్రవారం దర్యాప్తు చేపట్టారు.

నేడు మంత్రి బోసురాజు మాన్విలో పర్యటన

మాన్వి: రాష్ట్ర చిన్ననీటి, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి ఎన్.ఎస్.బోసురాజు శనివారం మాన్వి సిరివార తాలూకాల్లో పర్యటించనున్నారు. సిరివార తాలూకాలోని మల్లట, బల్లటిగి తదితర గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. సాయంత్రం మాన్వి ఐబీలో అధికారులు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఈ మేరకు మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ప్రకటన జారీ చేశారు.

బసవరాజ్‌కు తాత్కాలిక ఊరట

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కేఆర్ పురం ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌ను జులై 21 వరకు అరెస్టు చేయకుండా ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. రౌడీ షీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివు హత్య కేసులో ఐదో నిందితునిగా తనను చేర్చడం వెనుక కుట్ర ఉందని బసవరాజ్ ఆక్రోశించారు. సీనియరు న్యాయవాది సందేశ్ జె.చౌటా వాదనలను జస్టిస్ ఎస్ఆర్ కృష్ణకుమార్ ఆలకించారు. ఆ వాదనలకు ప్రభుత్వ న్యాయవాది బీఏ బెళ్లియప్ప ఆక్షేపణలు వ్యక్తం చేశారు. అర్జీ వేసుకునే ముందు తమకు నోటీసులు ఇవ్వకుండానే ఉన్నత న్యాయస్థానానికి వచ్చారని తెలిపారు. తమ అర్జీలో ఉన్న అంశాలు, వాదనలను పరిగణనలోకి తీసుకోకుండానే బెళ్లియప్ప ఆక్షేపణలు తెలియజేయడం సరికాదని చౌటా పేర్కొన్నారు. భైరతి బసవరాజ్‌కు- ఈ హత్యకు ఎటువంటి సంబంధం లేదని హతుని తల్లి ఇప్పటికే స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని సోమవారం వరకు ఎమ్మెల్యేను అరెస్టు చేయవద్దని సూచించి విచారణను వాయిదా వేశారు.

20న రంగమందిరంలో విప్రోత్సవం

విలేకరులకు వివరిస్తున్న రమేష్ కులకర్ణి

రాయచూరు, న్యూస్‌టుడే: ఈ నెల 20న స్థానిక రంగమందిరంలో విప్రోత్సవాన్ని నిర్వహిస్తామని బ్రాహ్మణ మహాసభ జిల్లా ఎన్నిక ప్రతినిధి రమేష్ కులకర్ణి వెల్లడించారు. పది, పీయూసీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాలను, సాధకులు సీఏ వెంకట కృష్ణన్, విశ్రాంత అధ్యాపకురాలు కళావతి విపశ్రీ పురస్కారాలను ప్రదానం చేస్తామని, ప్రత్యేక సాధకులైన త్రివిక్రమజోషి, డాక్టర్ సంజయ్, విజయేంద్ర, సుప్రియాను సత్కరిస్తామని వివరించారు. ఆయన శుక్రవారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మంత్రి దినేష్ గుండూరావు ప్రారంభిస్తారని, మంత్రి బోసురాజు, బ్రాహ్మణ అభివృద్ధి మండలి అధ్యక్షుడు జయసింహా, బ్రాహ్మణ సమాజం ప్రముఖుడు నరసింగరావ్ దేశపాండే ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు ఎంపీ కుమారనాయక్, ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ దద్దల్, ఎమ్మెల్సీ వసంత్‌కుమార్, ఆర్‌డీఏ అధ్యక్షుడు రాజశేఖర్, నగర పాలక సంస్థ బాధ్య అధ్యక్షుడు సాజీద్ సమీర్‌ను ఆహ్వానించామన్నారు. జిల్లాలోని బ్రాహ్మణులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారు. సమావేశంలో ప్రతినిధులు వేణుగోపాల్ ఇనాందార్, రామారావ్, తదితరులు ఉన్నారు.

తాలూకాగా గుర్తించేలా ఒత్తిడి

మంత్రికి వివరిస్తున్న సంచాలకుడు

రాయచూరు, న్యూస్‌టుడే: యరగేరా ఫిర్కాను తాలూకా కేంద్రంగా గుర్తించేలా ప్రభుత్వానికి సూచించాలని తాలూకా సాధనా పోరాట సమితి ప్రతినిధులు వైద్య విద్యా శాఖ, జిల్లా బాధ్య మంత్రి శరణ ప్రకాష్ పాటిల్‌పై ఒత్తిడి తెచ్చారు. ప్రధాన సంచాలకుడు మహ్మద్ నిజాముద్దీన్ నాయకత్వంలో బసవరాజ హూగార, జాఫర్ ఆలీ పటేల్, మల్లికార్జునగౌడ, విద్యానంద రెడ్డి, మూర్తి శెట్టి తదితరులు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన మంత్రిని భేటి అయి వినతి పత్రం అందజేశారు. యరగేరా తాలూకా కావటానికి అన్ని అర్హతలు ఉన్నాయని వివరించారు. గత నెల యరగేరా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి ఇదే విషయాన్ని రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్ తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. తాలూకాగా ప్రకటించాలని కోరుతూ ఈ నెల 21న బెంగళూరు స్వతంత్ర ఉద్యానవనంలో నిరవధిక ధర్నా ప్రారంభిస్తామని మంత్రి ఎదుట స్పష్టం చేశారు.

ఆరోగ్య శిబిరం విజయవంతం

రాయచూరు, న్యూస్‌టుడే: తాలూకాలోని ఉడమగల్ ఖానాపూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శుక్రవారం జరిపిన ఆరోగ్య పరీక్షల శిబిరం విజయవంతమైంది. రక్తపు ఒత్తిడి, చక్కెర వ్యాధి, కంటి, దంత సమస్యలు, మోకాళ్ల నొప్పులు, చర్మ రోగాలకు సంబంధించి పరీక్షలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. వైద్యాధికారిణి ఫరహానస్రీన్ ఖాజి మాట్లాడుతూ బీపీ, షుగర్, కొలస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకుంటే మంచిదని తెలిపారు. వైద్యురాలు ఉమా మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌ను నిర్ధారించే మామోగ్రఫీ పరీక్షను ఏడాది కొకసారి అయినా చేసుకోవాలని సూచించారు. వ్యాధిని ఆరంభంలో గుర్తిస్తే నిర్మూలించడం సాధ్యపడుతుందని తెలిపారు. వైద్యులు కిరణ్ కుమార్, వినాయక్, ఆనంద్, రెడ్ క్రాస్ సంస్థ జిల్లా సంచాలకుడు బిరాదార్, క్షేత్ర ఆరోగ్యాధికారి నాగరాజ్, సురేష్, మౌనిక, ఇందిరమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

బాలుడి ఆరోగ్యాన్ని పరీక్షిస్తున్న వైద్యురాలు

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని మనవి

రాయచూరు, న్యూస్‌టుడే: 'రాయచూరు నగర పాలక సంస్థలోని నేరవేతన కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి. ఎటువంటి పరిహారం పొందకనే పదవీ విరమణ చేసిన, మృతి చెందిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. తాత్కాలిక ఉద్యోగులకు ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాన్ని చెల్లించాలని దినకూలీ, ఒప్పంద పౌరసేవా కార్మికుల సంఘం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మారెప్ప నాయకత్వంలో నగర పాలక సంస్థ కార్యాలయం అధికారిణికి మనవి పత్రాన్ని అందజేశారు. డిమాండ్లను ఏకరవు పెట్టారు. సఫాయి కర్మచారిల పిల్లల ఉన్నత విద్యకు బడ్జెట్‌లోని 22.5 నిధుల్లో కేటాయించాలని, సమవస్త్రాలను, పరికరాలను ఇవ్వాలని, మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించేలా సూచనలు చేయాలని కోరారు.

డిమాండ్లను తెలియజేస్తున్న మారెప్ప

ఘనంగా అంబాభవాని ఆషాఢోత్సవం

అంబాభవాని విగ్రహానికి అలంకరణ

సిరివార(మాన్వి): స్థానిక మహాత్మాగాంధీ కాలనీలోని అంబాభవాని అమ్మవారి ఆలయంలో ఆషాఢోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని భక్తులు ఈ ఉత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భావసార క్షత్రియ సమాజ మండలి, ఆలయ సద్భక్త మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నీటిపారుదల కార్యాలయం ముట్టడి

నీటిపారుదల అధికారికి పరిస్థితిని వివరిస్తున్న రైతులు

సింధనూరు, న్యూస్‌టుడే: కాలువలు పారుతున్నాయే తప్ప తమ చేలకు చుక్కనీరు అందడం లేదు. కాలువల్లోకి వస్తున్న నీరంతా పైప్రాంతంలో ఉన్న కొంతమేరకే సరిపోతున్నాయని ఆరోపిస్తూ సింధనూరు 54వ కాలువ రైతులు శుక్రవారం స్థానిక పీడబ్ల్యూడీ క్యాంపులోని నీటిపారుదల కార్యాలయాన్ని ముట్టడించారు. ఆగ్రహంతో కార్యాలయానికి తాళాలు వేయాలని ప్రయత్నించారు. లోపల ఉన్నతాధికారులు లేరని తెలుసుకుని ఆగారు. విషయం తెలుసుకుని రైతుసంఘం నాయకులు కాలువ రైతులకు బాసటగా నిలిచారు. 10 రోజులుగా ఎడమకాలువకు వదలాల్సిన కోటా నీటి గణాంకాలను చూపాలని రైతుసంఘం నాయకులు అక్కడున్న నీటిపారుదల సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారు. రైతుసంఘం నాయకులు శరణప్ప, రామయ్య జవళగేరి మాట్లాడుతూ..దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్లు ఈ ఏడాది వరుణుడి కృపతో జలాశయంలో సమృద్ధిగా నీటి నిల్వలు ఉన్నా..ఇక్కడి అధికారులు కాలువలకు పూర్తిస్థాయి గేజ్ ఇవ్వడానికి సతమతమవుతున్నారని దుయ్యబట్టారు. ఏకకాలంలో రైతులంతా పనులు ఆరంభిస్తే..కూలీల కొరత తలెత్తుతుంది, నూర్పిళ్ల సమయంలో కోత యంత్రాల సమస్య ఎదురవుతుందని అన్నారు. ఇన్ని సమస్యల్లో అప్పులపాలయ్యే రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారని హెచ్చరించారు. అధికారులు తక్షణం గేజ్ పెంచి కాలువల్లో సజావుగా నీరు పారేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతులు బాలయ్యక్యాంపు టి.రామకృష్ణ, ఎన్.సత్యనారాయణ, పరయ్య, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇనుప ఖనిజం లోడింగ్ రద్దుకు డిమాండ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: చెళ్లకెర రైల్వే స్టేషన్‌లో కొత్తగా ప్రారంభించిన ముడి ఇనుప ఖనిజం లోడింగ్, అన్‌లోడింగ్‌ను అధికారులు వెంటనే రద్దు చేయాలని లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ పౌరహితరక్షణ సమితి కార్యకర్తలు రైల్వే స్టేషన్ వద్ద చేపట్టిన ఆందోళనకు మద్దతుగా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. పట్టణానికి సమీపాన, నివాసిత ప్రాంతాల మధ్య ఉన్న చెళ్లకెర రైల్వేస్టేషన్ వద్ద వందల లారీల లోడుల ముడి ఇనుప ఖనిజం అన్‌లోడ్ చేయడం, దాన్ని రైల్వే రేక్‌లకు లోడింగ్ చేయడంతో పెద్ద ఎత్తున ధూళి పట్టణంలో ప్రవేశించి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల పరిణామాలను కలుగ జేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నాలో భాజపా జిల్లా అధ్యక్షుడు కె.టి. కుమారస్వామి, రైతు సంఘం నేత రెడ్డిహళ్లి వీరణ్ణ, సణ్ణ పాలయ్య, బిఎం సురేశ్, సోమశేఖర మండిమఠ పాల్గొన్నారు.

చెళ్లకెర రైల్వేస్టేషన్ వద్ద చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న ఎంపీ గోవిందకారజోళ, తదితరులు

సామాజిక స్పృహ అవసరం

మాన్వి: విద్యార్థులు సామాజిక స్థితిగతులపై దృష్టి సారించాలని, ఇది వ్యక్తిత్వ వికాసం చెందేందుకు సహాయపడుతుందని లయోలా సంస్థ సహాయక డైరెక్టర్ జార్జ్‌పింటో సూచించారు. శుక్రవారం కళాశాల బీఏ, బీకాం, బీసీఏ పదవీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఒక రోజు కార్యాగారాన్ని ప్రారంభించి మాట్లాడారు. లయోలా సంస్థ విద్యార్థులకు శిక్షణేకాకుండా పాఠ్యేతర అంశాలపైనా అవగాహన కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రవేశించే విధంగా వారిని తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతినిధులు అవిశాశ్ లోబోచ జోయెల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జార్జ్‌పింటో

సింధనూరు ప్రగతికి మేమూ చేయూతనిస్తాం

బాబూగౌడను సత్కరిస్తున్న తాలూకా కాపు సమాజం పెద్దలు

సింధనూరు, న్యూస్‌టుడే: ఎంతోకాలంగా యోజనా కార్యాలయంగా ఉన్న సింధనూరు 'సుడా' ఇప్పుడు నగరాభివృద్ధి ప్రాధికారగా అప్‌గ్రేడ్ కావడం సింధనూరు ప్రజల అదృష్టమని సింధనూరు తాలూకా కాపు సమాజం అధ్యక్షుడు బొబ్బిలి రాము అన్నారు. సమాజం పెద్దలతో కలసి శుక్రవారం ఆయన ప్రాధికారకు నూతన అధ్యక్షుడిగా నియిమితుడైన బాబూగౌడ బాదర్లిని సత్కరించారు. ఇంతవరకూ సింధనూరు ఓ ఎత్తు..ఇకపై మరో ఎత్తు అంటూ.. నగర పౌరులకు అనుకూలంగా మారే సరికొత్త విన్యాసాలతో ప్రాధికార ఆధ్వర్యంలో లేఅవుట్లు సిద్ధమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సింధనూరు పట్టణ అందమైన ప్రగతికి కాపు సమాజం ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. సమాజం ప్రముఖులు చిట్టిబాబు, శివ, తిలక్, కాశీ విశ్వనాథ్, ఆనంద్ నాయుడు, లక్ష్మీనారాయణ, మహేశ్, వంశీ, లలిత పాల్గొన్నారు.

గిరినిలయం.. సాహస వలయం

రామనగరకు 'విహార' శోభ


అద్భుతమనిపించే ప్రకృతివిలాస సాహస కేంద్రం.. రామనగర గిరివలయం

సాహస పర్యాటకానికి ఇపుడు పడమటి కొండలదాకా పరుగులు తీస్తూ వెళ్లాల్సిన పనిలేదు. షోలే సినిమాలో ప్రతినాయకుడి స్థావరమైన కొండలు గుర్తున్నాయి కదూ.. ఆ గిరిధామమే రామనగర! బెంగళూరు నగరానికి కేవలం 60 కిలోమీటర్ల దూరంలో విహరించిన ఈ కొండకోనల్లో విహారం.. మధురానుభూతికి నిదర్శనం.

తాడు సాయంతో కొండ ఎక్కుతున్న యువతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉద్యాననగరి నుంచి రాచనగరికి సాగే 95 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ హైవేలో అత్యంత రమణీయంగా ఆకట్టుకునే ప్రకృతి కేంద్రం.. రామనగర! బెంగళూరు దక్షిణ జిల్లా కేంద్రమైన ఈ పట్టణ శివార్లలో విస్తరించిన అనేకానేక కొండల సమాహారం అబ్బురమనిపిస్తుంది. ఈ కొండలను ఆలంబనగా చేసుకుని సాహస పర్యాటకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. సంబంధిత ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమైనట్లు జిల్లాధికారులు వివరించారు. జులై ఆఖరు వారమంతా పర్వతారోహణ వేడుకలు కొనసాగనున్నాయి. సాహస వేడుకల్లో పాల్గొనేందుకు ఇప్పటికే అనేక మంది పర్వతారోహకులు తమ పేర్లను నమోదు చేసుకుని ముందస్తు పర్వతారోహణకు అనుమతించారు. సెలవు రోజుల్లో కొందరు అక్కడికి చేరుకుని సాహస ప్రక్రియల శిక్షణ పొందుతున్నారు. ఇలా వస్తున్న వారిలో విదేశీయులూ ఉండటం ప్రస్తావనార్హం. అందులో ప్రధానమైనవి.. ఎస్ఆర్ఎస్, షోలే, రామగడ్డ కొండలు. పైభాగం నుంచి బలమైన తాళ్లు కట్టి.. దిగువ నుంచి ఎగబాకడానికి అనువైన వాతావరణం ఇక్కడుంది. పరిసరాల్లో లెక్కలేనన్ని విశ్రాంతి గుడారాలు అమర్చి, ఔత్సాహికులకు వాటిని బాడుగకు సమకూరుస్తున్నారు. విశాల మైదానాలు..మధ్యలో తటాకాలు విస్తరించిన గిరిసీమ చూడముచ్చటగా ప్రకృతి ప్రేమికులు ఆస్వాదిస్తారు. యువజన, క్రీడల శాఖ అందిస్తున్న సహకారంతో ఇక్కడొక శాశ్వత పర్వతారోహణ వేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. సురక్షిత చర్యల్లో భాగంగా సంచార వైద్య బృందం, అంబులెన్స్, అగ్నిమాపక సిబ్బందిని రానున్న రోజుల్లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.

కొండ కిందనే విస్తరించిన విశ్రాంతి కేంద్రాలు

ప్రజ్వల్ కేసు 21కి వాయిదా

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : అత్యాచారం చేసిన ఆరోపణలపై 13 నెలల కిందట అరెస్టయిన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ బెయిలు కోసం చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. దీనిపై ఆక్షేపణలు తెలిపేందుకు ప్రత్యేక దర్యాప్తు దళం (సిట్)కు అవకాశం కల్పిస్తూ న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే శుక్రవారం తాఖీదులు జారీ చేశారు. తదుపరి విచారణ 21వ తేదీకి వాయిదా పడింది. హొళెనరసీపురలో ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులో కొత్తగా బెయిలు కోసం అర్జీ వేసుకునేందుకు ఉన్నత న్యాయస్థానం ఇటీవలే ప్రజ్వల్‌కు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

18-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1614.31
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	33,844	82,491
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	33,486	300
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	46.802

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బళ్ళారి కమ్మ మహాజన సంఘం (రి) 5/1945
పాత కోర్టు రోడ్డు, బళ్ళారి, కర్ణాటక.
2024 - 2025 వార్షిక సర్వసభ్య సమావేశం
తేది: 20-07-2025 ఆదివారం ఉదయం 10.30 గం॥లకు
సంఘ కార్యాలయ ఆవరణమున జరుపబడును. సదరు నోటీసును ఫోను మరియు వాట్సాప్ ద్వారా సభ్యులందరికీ పంపడమైనది. సభ్యులందరూ తప్పక హాజరు కాగోర మనవి.
నోటీసు అందనివారు దీనినే తమ వ్యక్తిగత ఆహ్వానంగా భావించి పాల్గొనవలెనని కోరడమైనది.
సమావేశానంతరం కమ్మని విందు భోజనం
బళ్ళారి: 20-07-2025
అధ్యక్షులు, కార్యదర్శి మరియు కార్యనిర్వాహక వర్గ సభ్యులు

■ ఈనెల 25 నుంచి ఈరన్న పండగ
■ తరలిరానున్న ఐదు రాష్ట్రాల భక్తులు
■ గుంతలమయంగా రహదారులు

ఉత్సవం వస్తోంది.. ఉరుకులు పెట్టాలి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: నెలరోజుల ఉత్సవం.. ఐదు రాష్ట్రాల భక్తులు.. ఇసుకేస్తే రాలనంత జనం.. ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్న స్వామి సన్నిధి కిటకిటలాడుతుంటుంది.. ప్రసిద్ధి గాంచిన ఈ పుణ్యక్షేత్రం శ్రావణమాస ఉత్సవాలకు సిద్ధమైంది.. ఈనెల 25 నుంచి నెల రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలొస్తారు. వారొచ్చే బాటలు నలుదిక్కులూ బాగా లేవు.. అడుగడుగునా గుంతలతో నిండిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ఆలయానికి ఏడాదికి రూ.12 నుంచి రూ.15 కోట్ల ఆదాయం వస్తోంది.. పశ్చిమ ప్రాంత వాసుల ఇంటి దేవుడి కోవెలకు వెళ్లి మొక్కుతీర్చుకోవడానికి 'మార్గం'సుగమం చేయాలని భక్తజనం విన్నవిస్తోంది.

నలుదిక్కులా గుంతలే

▸▸ ఆలయానికి ప్రధానంగా ఆదోని నుంచి ఎరిగేరి, కామవరం మీదుగా చేరుకుంటారు. తెలంగాణ, కర్ణాటకలోని రాయచూరు, గుల్బర్గా తదితర ప్రాంతాల నుంచి వచ్చేవారు మాధవరం, కోసిగి మీదుగా ఉరుకుందకు వస్తారు.

▸▸ బళ్లారి, సిరుగుప్ప, సింధనూరు తదితర ప్రాంతాల నుంచి కౌతాళం మీదుగా చేరుకుంటారు. మాన్వి, సిరవార, దేవదుర్గ తదితర ప్రాంతాల వారు కౌతాళం మండలంలోని కుంబళనూరు వద్ద తుంగభద్ర నదిని దాటి హాల్వి గ్రామం మీదుగా ఉరుకుందకు చేరుకుంటారు. ఆలయానికి నలువైపులా ఉన్న రహదారుల నుంచి భక్తులు వాహనాలు, బస్సుల్లో వేలాదిగా తరలొస్తారు.

▸▸ ఆదోని-ఉరుకుంద మార్గంలో ఎరిగేరి నుంచి ఉరుకుంద-హాల్వి వరకు 18.2 కి.మీ రహదారి నిర్మాణానికి 2020లో పుష్కరాల సందర్భంగా రూ.4 కోట్లు మంజూరయ్యాయి. ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదు. దీంతో ఈ రహదారిలో అడుగడుగునా గుంతలే ఏర్పడ్డాయి. ఇటీవలే కూటమి ప్రభుత్వం మరమ్మతులు చేపట్టినా.. మళ్లీ గుంతలమయంగా మారాయి.

▸▸ హాల్వి-ఉరుకుంద, ఉరుకుంద-కౌతాళం, ఉరుకుంద-ఆదోని గ్రామాల మధ్య రహదారులు గుంతలమయంగా మారాయి. హాల్వి రహదారిలో అడుగడుగునా గుంతలే దర్శనమిస్తున్నాయి.

▸▸ ఉరుకుంద-కోసిగి రహదారి అనేక మలుపులు, ఇరువైపులా పంటపొలాలు ఉండటంతో ఒక వాహనమే వెళ్లడానికి వీలుంది. ఎదురెదురుగా మరో వాహనం వస్తే రాకపోకలు స్తంభిస్తాయి. గతంలో ఆదోని-ఉరుకుంద రహదారిలో గుంతల్లో వాహనాలు అదుపుతప్పి పలువురు భక్తులు గాయపడగా, ఓ వృద్ధుడు మరణించారు.

అవినీటి పనులు

తుంగభద్ర జలాశయం నుంచి ఈ నెల 10న నీటిని విడుదల చేశారు. జలాలు 14న రాష్ట్ర సరిహద్దు చింతకుంటకు చేరాయి.. కాల్వలో ఆరేడు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తోంది. నీరొచ్చి నాలుగైదు రోజులు గడిచినా ఇప్పటికీ పనులు కొనసాగుతున్నాయి. 133 కి.మీ నుంచి 134 కి.మీ వరకు దిగువ కాల్వను పరిశీలించగా లైనింగ్ పనులు చేసేందుకు యంత్రంతో పాటు కూలీలు సిద్ధంగా ఉన్నారు. పునాది తీసి, బెడ్డింగ్ వేసి లైనింగ్ పనులు చేసేందుకు సమాయత్తమయ్యారు. నీళ్లల్లో పనులు చేయడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

–న్యూస్‌టుడే, హాలహర్వి

అనర్హుల చెట్టాపట్టాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నామంటూ గత వైకాపా పాలకులు ఆర్భాటం చేశారు.. పేదలకు ఇళ్ల స్థలాల ముసుగులో అక్రమాలకు పాల్పడ్డారు.. గూడు లేక అల్లాడుతున్న వేలాదిమంది పేదలను గాలికొదిలేశారు. 2,609 మంది అనర్హులకు పట్టాలు కట్టబెట్టారు. కర్నూలు జిల్లాలో 349 గ్రామాల పరిధిలో 537 కాలనీల్లో 1,29,620 ప్లాట్లు వేశారు. 75,562 మందికి పట్టాలు అందజేశారు. ఇందులో 921 మంది అనర్హులుగా తేలింది. మరో 22 మంది విచారించాల్సి ఉంది. నంద్యాల జిల్లాలో 327 గ్రామాల పరిధిలో 589 కాలనీల్లో 92,151 ప్లాట్లు వేశారు. 55,286 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా 1,688 మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించారు.

స్థలాల పంపిణీలో మాయాజాలం

▸▸ అప్పటికే సొంత భవనాలు ఉన్న వారికి పట్టాలిచ్చారు. వైకాపా ఎమ్మెల్యేల సిఫార్సు ఉంటే చాలు అధికారులు కళ్లు మూసుకుని స్థలాలు కట్టబెట్టారు. సొంత ఇళ్లు కలిగున్న వారికి, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించే వారు, స్థానికేతరులు, అవివాహితులు, సంపన్న వర్గాలు, దీర్ఘకాలికంగా వలస వెళ్లినవారికీ పట్టాలిచ్చేశారు.

▸▸ ఉమ్మడి జిల్లాలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు 2020లో ఇళ్లు మంజూరు చేశారు. వీరిలో 63,622 మంది ఐదేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టకపోవడం గమనార్హం. కర్నూలు జిల్లాలో 49,429 ప్లాట్లు, నంద్యాలలో 36,865 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి.

▸▸ కర్నూలు జిల్లాలో 72,946 మంది లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ పట్టాలు తీసుకున్నారు. వీరిలో 45,444 మంది ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టక పోవడం గమనార్హం. నంద్యాల జిల్లాలో 31,947 మందికి రిజిస్ట్రేషన్ చేయించిన పట్టాలు పంపిణీ చేశారు. వీరిలో 18,178 మంది పునాదులే వేయలేదు.

పట్టాలు పొందిన వారిలో అనర్హులు	కర్నూలు	నంద్యాల
సొంత ఇళ్లు, స్థలాలు ఉన్నవారు	318	460
ప్రభుత్వ ఉద్యోగులు	154	142
నాలుగు చక్రల వాహనం ఉన్నవారు	59	57
దీర్ఘకాలికంగా వలస వెళ్లివారు	40	75
ఇతర కారణాలు	353	954

భూ సేకరణలోనూ అడ్డదారులే

▸▸ కాలనీలకు కర్నూలు జిల్లాలో 2,182.5 ఎకరాలు, నంద్యాలలో 1,528.165 ఎకరాలు సేకరించారు. ఇందులో ప్రభుత్వ ప్రైవేటు భూములు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండు విడతల్లో 143 గ్రామాల్లో 1,034.85 ఎకరాలకు రూ.153.43 కోట్లు వెచ్చించారు.

▸▸ రైతుల దగ్గర తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి.. ప్రభుత్వానికి అధిక మొత్తానికి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. బీడు భూములు కారుచౌకగా కొనుగోలు చేసి లక్షలాది రూపాయలు జేబులో వేసుకున్నట్లు.. ఇందుకు రెవెన్యూ అధికారులు సహకరించినట్లు ప్రాథమిక అంచనాకొచ్చారు.

▸▸ ఆదోని, నందికొట్కూరు, ఆలూరు, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, మంత్రాలయం భూ దందా జరిగినట్లు సర్వేలో తేలింది.

▸▸ కర్నూలు మండలం పి.రుద్రవరం. నగరానికి 16 కి.మీ ఉంటుంది. అక్కడ 430 ఎకరాలు సేకరించారు. అందులో 54 ఎకరాలు ప్రభుత్వ భూమి.. మిగిలింది డి.పట్టా. అంత కొండ ప్రాంతం. అయినా భూ సేకరణకు ఎకరా రూ.18 లక్షల చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. వైకాపా నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి పర్సంటేజీల రూపంలో సుమారు రూ.6 కోట్ల వరకు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

పల్లె దారుల బాగుకు ప్రతిపాదనలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : రాష్ట్ర గ్రామీణ రహదారుల ప్రాజెక్టు (ఏపీ ఆర్‌ఆర్‌పీ) కింద ఉమ్మడి కర్నూలు జిల్లాలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ కర్నూలు ఎస్ఈ రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని జడ్పీ ఆవరణలోని సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. 2019 ఫిబ్రవరిలో ఏపీ ఆర్‌ఆర్‌పీ కింద ఉమ్మడి జిల్లాకు 139 రహదారులు మంజూరు కాగా 76 పనులు పూర్తయ్యాయని ఎస్ఈ తెలిపారు. ప్రభుత్వం మారడంతో పూర్తయిన పనులకు రూ.40 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. మిగిలిన 63 పనులు చేసేందుకు రూ.95 కోట్లు అవసరమవుతాయని డీఈఈలు ఎస్ఈకి వివరించారు.

కంకరపై కాలు పెట్టలేం

కల్లుకంట, మేకడోన రహదారిని తవ్వి వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.1.35 కోట్లు మంజూరు చేసింది. నెల రోజుల క్రితం పనులకు భూమి పూజ చేశారు. తర్వాత ఇరువైపుల ముళ్ల పొదలు తొలగించి మట్టి తవ్వి వదిలేయడంతో కంకర తేలింది. దీనిపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరగా పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

విరిగిన చక్రాలు.. తిరగని రిక్షాలు

ఆస్పరి మండలం ములుగుందంలో పారిశుద్ధ్యం లోపించింది. చెత్త సేకరణకు ఇచ్చిన రిక్షాల చక్రాలు విరిగి మూలకు చేరాయి. దీంతో తడిచెత్త, పొడి చెత్త సేకరణ నిలిచిపోయింది.

– న్యూస్‌టుడే, ఆస్పరి

అధనపు వెలుగులు

■ లోడు పెంపు కోసం 7,673 దరఖాస్తు
■ విద్యుత్తుశాఖకు రూ.1.26 కోట్ల ఆదాయం



సర్వీసులు	2,408
అదనపు లోడు (కిలోవాట్లు)	3,471
ఆదాయం(రూ.ల్లో)	42,30,850

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఆ శాఖ 50 శాతం రాయితీ ప్రకటించడంతో వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించింది. మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానించింది. పెద్ద సంఖ్యలో వినియోగదారులు ముందుకొచ్చారు. నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 7,673 విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించి 10,427 కిలోవాట్ల అదనపు లోడు పెంచాలంటూ రూ.1,26,11,850 మేర నగదు జమ చేశారు.

పెరిగిన విద్యుత్తు వినియోగం

కొత్తగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు నిమిత్తం గ్రామాల్లో కనీసం ఒక కిలోవాట్, పట్టణాల్లో 2 కిలోవాట్ల చొప్పున దరఖాస్తు చేయిస్తున్నారు. పదేళ్ల కిందట గృహాల్లోని ఎలక్ట్రానిక్స్ పరికరాల వినియోగం ఆధారంగా 0.5 కిలోవాట్ లోడుకు మాత్రమే రుసుం చెల్లించేవారు. కాలక్రమేణా ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం పెరుగుతోంది. ప్రత్యేకించి ఏసీల వాడకం విపరీతంగా పెరగడంతో పల్లెలు, పట్టణాలన్న తేడా లేకుండా లోవోల్టేజీ సమస్య వేధిస్తోంది. దీంతో తరచూ విద్యుత్తు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఇందుకనుగుణంగా అవసరమైన చోట నియంత్రికలు ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతోంది.

రాయితీతో పెరిగిన స్పందన

● ఇళ్లలోని ఫ్యాన్లు, ఏసీలు, టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఇతర పరికరాలకు వినియోగిస్తున్న విద్యుత్తు ఆధారంగా లోడు అంచనా వేసి దాన్ని కిలోవాట్లలో లెక్కిస్తారు. కిలోవాట్‌కు విద్యుత్తు శాఖకు సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, దరఖాస్తుకు రూ.50, డెవలప్‌మెంట్ ఛార్జీగా రూ.2 వేలు చెల్లించాలి. అంటే అదనంగా కిలోవాట్ విద్యుత్తు పొందాలంటే రూ.2,250 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే డెవలప్‌మెంట్ ఛార్జీలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఒక్కో కిలోవాట్‌కు రూ.1250 చొప్పున వసూలు చేశారు. ఎంత అదనపు లోడు క్రమబద్ధీకరించుకున్నా 50 శాతం రాయితీ ఇచ్చారు. దీంతో చాలామంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రుసుము చెల్లించారు.

● దీనికితోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూర్యఘర్ పేరుతో సౌర ఫలకాల ఏర్పాటుకు ప్రోత్సాహకం ఇస్తోంది. ఈ పథకం కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారు ఇంట్లో విద్యుత్తు లోడు ఎన్ని కిలోవాట్లు ఉంటే అంతే సామర్థ్యంతో సౌర విద్యుత్తు యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చాలామంది వినియోగదారులు సోలార్ యూనిట్లను దృష్టిలో పెట్టుకుని లోడు పెంపునకు దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో సంస్థకు మరింత ఆదాయం సమకూరుతోంది.

నియంత్రికల ఏర్పాటుకు మార్గం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. దీంతో కొందరు వినియోగదారులు పునః పరిశీలనకు వినియోగదారులు అర్జీలు సమర్పిస్తున్నారు. మరి కొందరు రుసుం చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారు. ఈ కారణాలతో అదనపు లోడు తట్టుకునేలా అధిక సామర్థ్యమున్న నియంత్రికల ఏర్పాటు చేసేందుకు నిధులు కొరత వేధిస్తోంది. తాజాగా దరఖాస్తు రూపంలో నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు అవసరమైన చోట నూతన నియంత్రికలు ఏర్పాటు చేయనున్నారు.

మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, పక్కన కలెక్టర్ పి.రంజిత్‌బాషా

పరిహారం పంపిణీలో జాప్యం తగదు

■ ఉచిత బస్సు ప్రయాణంపై నివేదికలు ఇవ్వండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రహదారుల భూ సేకరణకు సంబంధించి రైతులకు పరిహారం పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ర.భ.శాఖ, జాతీయ రహదారులు, ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రవాణా, ఆర్టీసీ అంశాలపై ఆర్‌అండ్‌బీ, నేషనల్ హైవే, రెవెన్యూ, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ 340, 340సీ, 150సీ, 40వ జాతీయ రహదారులు, ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన సమస్యలుంటే తెలపాలని అధికారులను కోరారు. ఎన్‌హెచ్ 150సీకి సంబంధించి బసాపురం, దిన్నెదేవరపాడు గ్రామాల పరిధిలో భూమి సమస్యలు పెండింగ్ ఉన్నాయని అధికారులు ఆయన దృష్టికి తెచ్చారు. వారంలోపు వీటిని పరిష్కరించాలని ఆయన కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. జిల్లాలో అన్ని సౌకర్యాలతో ఒక మోడల్ బస్ స్టేషన్‌ను తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలతో జిల్లాకు సంబంధించి నివేదికను ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా మాట్లాడుతూ ప్రతినెలా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ సమావేశంలో జాతీయ రహదారుల నిర్మాణాలు, భూ సేకరణ తదితర అంశాలపై సవివరంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతా నియమాలపై కళాశాలలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, కర్నూలు, పత్తికొండ ఆర్డీవోలు సందీప్‌కుమార్, భరతనాయక్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి, డీటీసీ శాంతకుమారి, నేషనల్ హైవేస్ ప్రత్యేక ఉప కలెక్టర్ సునీతాబాయి, నేషనల్ హైవేస్, రోడ్లు భవనాలు, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాజులదిన్నె నింపితేనే గడపకు నీరు



ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, గోనెగండ్ల: హంద్రీనీవా సుజల స్రవంతి(హెచ్ఎన్ఎస్ఎస్) కాల్వ వస్తున్న నీటిని గాజులదిన్నెకు ఎప్పటి నుంచి మళ్లిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. తుంగభద్ర డ్యాంలో 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయలేం.. ఎల్లెల్సీకి రబీకి నీటిని విడుదల చేయమని తుంగభద్ర బోర్డు అధికారులు అధికారికంగానే ప్రకటించారు. దీంతో సుంకేసుల జలాశయంలో తగినంత నీటిని నిల్వ చేసే పరిస్థితి ఉండదని తేల్చారు. ఈ నేపథ్యంలో కర్నూలు నగరంలో నివసిస్తున్న సుమారు 6.5 లక్షల మందికి సుంకేసుల నుంచి తాగునీరు అందించడం సవాలుగా మారనుంది. దీన్ని అధిగమించడానికి గాజులదిన్నెలో నీటిని నిల్వ చేసుకుని వచ్చే వేసవిలో వినియోగించుకోవాలని తీర్మానించారు.

పెండింగు పనులు పూర్తయితే..

గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.5టీఎంసీల నుంచి 5.5 టీఎంసీలకు పెంచే పనులను రూ.57.35కోట్లతో చేపట్టారు. ఇంకా 476.19 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. రైతులకు పరిహారం చెల్లించలేదు. తాజాగా హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి పుష్కలంగా నీరు వస్తున్న నేపథ్యంలో పెండింగు పనులు పూర్తిచేయాలి.

హంద్రీ వస్తోంది.. అప్రమత్తం కావాలి

హంద్రీనీవా కాల్వలో 3,850 క్యూసెక్కులు ప్రవహించేలా విస్తరించారు. తాజాగా నీటిని విడుదల చేశారు. హంద్రీనీవా కాల్వ నుంచి గాజులదిన్నె జలాశయానికి వెళ్లే కాలువ ప్రవాహ సామర్థ్యం 300 క్యూసెక్కులే. 114 రోజుల పాటు నీటిని తరలిస్తే గానీ జలాశయానికి మూడు టీఎంసీల నీరు వచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం జలాశయంలో 1.6 టీఎంసీల నీరుంది. మొత్తం సామర్థ్యం 4.5 టీఎంసీలు. ఇప్పటి నుంచే నీటిని తరలిస్తేనే వచ్చే వేసవికి తాగునీటిని పూర్తిస్థాయిలో నిల్వచేసుకునే వెసులుబాటు కలుగుతుంది.

● ఇటీవల జరిగిన నీటి పారుదల సలహామండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా కూడా అధికారులను అప్రమత్తం చేశారు. నగర అవసరాలకు తగినట్లుగా గాజులదిన్నె ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది ఇంకా ఖరారు చేయలేదు. వాస్తవానికి జలవనరులశాఖ, కార్పొరేషన్ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకుని ప్రభుత్వపరంగా చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై చర్చించుకోవాల్సి ఉండగా ఆ దిశగా ఏమాత్రం ఆలోచించడంలేదు.

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం కో-కన్వీనర్లు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్.మజర్‌హుసేన్, మంగళలక్ష్మి డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏపీ జేఏసీ రాష్ట్ర నాయకులు హృదయరాజు, ఏపీయూఎస్ నాయకుడు సత్యనారాయణ, యూటీఎఫ్ నాయకుడు రవికుమార్, ఎస్టీయూ ప్రతినిధి గోకారి, పీఆర్‌టీయూ నేత కృష్ణారెడ్డి, టీఎన్‌యూఎస్ నాయకుడు మీసాల బజారన్న, ఫ్యాప్టో నాయకుడు సేవాలాల్‌నాయక్, 1938 ఏపీటీఎఫ్ నాయకులు మాధవస్వామి, రమణయ్య, భాస్కర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో 56 మి.మీ వర్షం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని 11 మండలాల్లో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు 156.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. పత్తికొండలో అత్యధికంగా 56 మిల్లీమీటర్ల వర్షం పడింది. తుగ్గలి 24.2, కల్లూరు 14.2, కర్నూలు అర్బన్ 13.6, కర్నూలు రూరల్, ఓర్వకల్లు, దేవనకొండ 12.2, సి.బెళగల్ 4.8, వెల్దుర్తి 3.2, కృష్ణగిరి 2.2, గూడూరులో 1.4 మి.మీ వర్షపాతం నమోదైంది.

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా
FREE SEMINAR
19th July 7 PM
20th July SUNDAY
11 AM / 3 PM / 7 PM
HOTEL SURAJ GRAND
Ballary Chowrastha
KURNOOL.
KRISHNA KAILAS
703 280 4888
701 369 0018

రెండో పట్టణ పోలీసు స్టేషన్ వద్ద విద్యార్థినులు ఆందోళన

రోడ్డెక్కిన విద్యార్థులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పాఠశాల నుంచి వసతి గృహానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించాలంటూ ఆదోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆర్టీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. స్పందించిన వారు బస్సును పంపించడంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు. బస్సులో వసతి గృహానికి వెళ్లారు. ఉదయం, సాయంత్రం విద్యార్థినుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు డిమాండు చేశారు.

పండ్ల తోటలకు ఉపాధి గొడుగు

ఇప్పటి వరకు ఉపాధి హామీ పనుల్లో మట్టి పనులకు ప్రాధాన్యమిచ్చిన అధికారులు పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించారు. రైతుల పొలాలు, చెరువు గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల ఇరువైపులా మొక్కలు నాటాలని ప్రణాళిక రూపొందించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,000 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాలని డ్వామా లక్ష్యంగా నిర్ణయించుకుంది. కర్నూలు జిల్లాలో 4,500 ఎకరాలు, నంద్యాలలో 4,500 ఎకరాల్లో పెంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ జాబితాలో కొబ్బరి, మామిడి, నిమ్మ, జామ, చీనీ, సపోటా, నేరేడు, మునగ తోటలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని 53 మండలాల్లో తోటల సాగు లక్ష్యంగా నిర్ణయించుకున్నా.. మెట్ట ప్రాంతాల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

నీటి వనరుల గట్లపై..

గ్రామాల్లోని చెరువులు, జలాశయాల గట్లపైన కొబ్బరి మొక్కల పెంపకానికి ప్రణాళికలు రూపొందించారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల వివరాలు సేకరించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 100 చొప్పున ఎకరాల్లో అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఒక్కో 50 కి.మీ. పొడవునా రహదారుల వెంట నీడనిచ్చే మొక్కలు పెంచనున్నారు. ఒక్కొక్క జిల్లాలో 30 సంస్థల్లో పండ్ల మొక్కలు పెంచనున్నారు. చుట్టూ ప్రహరీ ఉండి రక్షణకు అనువుగా ఉండే ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో వీటిని పెంచనున్నారు.

మహిళా సంఘాలకు బాధ్యతలు

మొక్కల సంరక్షణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అప్పగించాలని నిర్ణయించారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాధ్యతలను ఉపాధి పథకం సహకారంతో వారే చూస్తారు. కొబ్బరి చెట్ల దిగుబడి వచ్చిన తర్వాత వాటిపై వచ్చే ఆదాయాన్ని ఆయా సంఘ సభ్యులందరికీ వర్తించేలా ప్రణాళికలు రూపొందించారు.

మొక్క	ధర (రూ.ల్లో)
మామిడి	45
చీనీ	40
దానిమ్మ	40
కొబ్బరి	90
మునగ(విత్తనాలు)	08

ఎకరానికి 60 మొక్కలు

▸▸ డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లి, కోవెలకుంట్ల, రుద్రవరం, ఆత్మకూరు, మిడుతూరు, కొత్తపల్లె, మహానంది, పాణ్యం, గడివేముల, సంజామల, పత్తికొండ, కృష్ణగిరి, వెల్దుర్తి, నందవరం, చిప్పగిరి, ఆస్పరి, దేవనకొండ, హాలహర్వి, పెద్దకడబూరు, సి.బెళగల్, గూడూరు తదితర మండలాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

▸▸ ఎకరానికి 60 మొక్కల చొప్పున నాటనున్నారు. మొక్కలను ప్రభుత్వ నర్సరీల ద్వారా తెప్పిస్తారు. ప్రభుత్వం ఇప్పటికే ధరలు నిర్ణయించింది. మామిడి, కొబ్బరి, చీనీ, దానిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మునగ సాగుకు విత్తనాలను సిద్ధంగా ఉంచారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయంలో వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 19న), రేపు(ఆదివారం, జులై 20న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పొందొచ్చు. ★ ఈ ఆషాడంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు (చివరి తేది జులై 24 వరకు) అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు 91543 66099 & 80080 02165

కస్తూర్బా బాలికలు.. బాక్సింగ్‌లో ఛాంపియన్‌లు

☛ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన

బాక్సింగ్‌లో సాధన చేస్తూ..

ఆలూరు, న్యూస్‌టుడే: వారంతా పల్లె విద్యార్థినులు. అయితేనేం ప్రతిభలో సాటిలేరు. చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే.. ఆటపోటీల్లోనూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు. ఆలూరులోని కస్తూర్బా విద్యాలయం బాలికలు బాక్సింగ్‌లో సత్తా చాటుతున్నారు. ప్రిన్సిపల్ సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన ప్రోత్సాహంతో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో హేమమాలిక, హేమశ్రీ, ఉషా, పుష్ప, శ్రావణి, పద్మావతి, సుమలత సత్తా చాటారు. ఉషా, హేమశ్రీ బంగారు.. సుమలత, హేమమాలిక, పద్మావతి వెండి, పుష్ప, శ్రావణి కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

సాధనతో సత్తా చాటుతూ..

విద్యార్థినులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణిస్తున్నారు. పదో తరగతి చదువుతున్న హేమశ్రీ ఇప్పటికే నాలుగుసార్లు రాష్ట్ర స్థాయిలో, ఒకసారి జాతీయ స్థాయిలో పాల్గొంది. ఆక్టోబరులో కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది.

◆ పదో తరగతి చదువుతున్న హేమమాలిక సైతం మూడుసార్లు రాష్ట్ర, ఒకసారి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మరోసారి పాల్గొననుంది. ఎనిమిదో తరగతి చదువుతున్న ఉషా కూడా జాతీయ స్థాయికి ఎంపికైంది.

శిక్షణపై ఆసక్తి

వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన శిక్షణలో విద్యార్థినులు బాక్సింగ్‌లో మెలకువలు నేర్చుకుంటున్నారు. విద్యార్థినులకు రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. బాలికలు సైతం ఆసక్తి చూపుతున్నారు. మ్యాట్‌తోపాటు కిట్లు, క్రీడా దుస్తులు అందిస్తే.. మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని శిక్షకులు, బాలికలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆరో తరగతి నుంచే: హేమశ్రీ, పదో తరగతి

అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని ఎర్రగుడి గ్రామం మాది. అమ్మానాన్న జ్యోతి, నాగేంద్ర. నాన్న గొర్రెలు కాస్తూ నన్ను చదివిస్తున్నారు. ఆరో తరగతి నుంచే బాక్సింగ్ నేర్చుకుంటున్నా. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటా. చదువుతోపాటు క్రీడల్లోనూ ఉన్నతంగా రాణించాలని ప్రయత్నిస్తున్నా.

క్రమం తప్పకుండా శిక్షణ - హేమమాలిక, పదో తరగతి

మాది కోడుమూరు మండలం కానాపురం గ్రామం. తల్లిదండ్రులు మద్దిలేటి, సుజాత వ్యవసాయం చేస్తూ.. నన్ను చదివిస్తున్నారు. ప్రిన్సిపల్ సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బాక్సింగ్‌లో రాణిస్తున్నా. రోజూ పాఠశాలలో ఉదయం, సాయంత్రం బాక్సింగ్‌లో ఇచ్చే శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నాం

మహిళతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం దుర్మార్గపు పాలన కారణంగా రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్రం నెత్తిన పడిందని మంత్రి పి.నారాయణ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించారు. వార్డుల్లో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుస్తోందన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లోపించడంతో పాటు సరైన ప్రణాళిక లేకుండా పాలన చేయడం తోనే ఈ సమస్య వచ్చిందన్నారు. అపార అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఎన్ని కష్టాలు ఉన్నా ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతున్నామన్నారు. పురపాలకలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.25లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పురపాలిక అభివృద్ధి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ పురపాలికను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

బడిలో చెరువు

పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి కోసిగి మండలం బెల్గల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలిచింది. నీరు వెళ్లేందుకు దారి కూడా లేదు. దీంతో విద్యార్థులు సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో బ్యాగులు తలపై పెట్టుకొని అవస్థలు పడుతూ వెళ్లారు. పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 400 మంది వరకు చదువుతున్నారు. పాఠశాల ఆవరణలో సమాంతరంగా లేకపోవడంతో వర్షం నీరు నిలుస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బాగు చేయాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కోసిగి

భూహక్కు పత్రాల బదులు పాసుపుస్తకాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో శాశ్వత భూహక్కు- భూరక్ష పేరుతో రీసర్వే చేపట్టారు. కర్నూలు జిల్లాలో 250 గ్రామాల్లో గత ప్రభుత్వంలో హడావుడిగా రీసర్వే చేశారు. అప్పటి సీఎం జగన్ ఫొటో ముద్రించిన భూహక్కు పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. రీసర్వేలో భూ విస్తీర్ణంలో తేడాలు, పేర్ల తప్పిదాలు, సర్వే నంబర్ల గల్లంతు, జాయింట్ ఎల్పీఎంలు తదితర తప్పులు పెద్దఎత్తున దొర్లాయి. వాటిని సరిచేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2024 అక్టోబరు, నవంబరు మాసాల్లో అధికారులు రీసర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి బాధితుల నుంచి 18 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించారు. వైకాపా ప్రభుత్వంలో రైతులకు పంపిణీ చేసిన భూహక్కు పత్రాల స్థానంలో జగన్ బొమ్మ లేకుండా పాత పద్ధతిలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనుంది.

కలెక్టరేట్‌కు చేరిన పట్టాదారు పాసుపుస్తకాలు

పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. సీసీఎల్ఏ ఆదేశానుసారం చెన్నైలో కొత్త పాసుపుస్తకాలను ముద్రించారు. శుక్రవారం చెన్నై నుంచి జిల్లాకు 38,252 పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయి. వాటిని రెవెన్యూ అధికారులు కలెక్టరేట్‌లో భద్రపరిచారు. ఒకట్రెండు రోజుల్లో జిల్లాకు వచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను మండలాలకు సరఫరా చేసి రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని రెవెన్యూ అధికారులు తెలిపారు.

సర్వజన ఆసుపత్రిలో మహిళకు అరుదైన చికిత్స

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు సర్వజన వైద్యశాలలోని కార్డియాలజీ విభాగం వైద్యులు ఓ మహిళకు అరుదైన చికిత్స చేసినట్లు కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఆదిలక్ష్మి తెలిపారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలోని క్యాత్‌ల్యాబ్‌లో కార్డియాలజీ విభాగాధిపతి ఆధ్వర్యంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, కార్డియాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ లలితకుమారి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. 'హెచ్‌వోడీ తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా మిడుతూరు గ్రామానికి చెందిన చంద్రావతి తీవ్రమైన ఎడమ చేతి నొప్పితో గతనెల 29న కార్డియో థొరాసిక్ విభాగంలో చేరారు. ఆ విభాగం వైద్యులు పరీక్షలు చేసి ఎడమ చేతి రక్తనాళం సబ్ క్లేవియన్ ధమనిలో రక్తం గడ్డకట్టి పూర్తిగా మూసుకుపోవడం వల్లే తీవ్రమైన నొప్పి వస్తున్నట్లు గుర్తించారు. ఆమెకు శస్త్రచికిత్స అవసరం లేదని నిర్ధారించి ఆమెను ఈనెల 11న కార్డియాలజీ విభాగానికి పంపించారు. 14వ తేదీన ఆమెకు రక్తం గడ్డకట్టి మూసుకుపోయిన రక్తనాళాలను సరిచేసేందుకు ప్రత్యేక చికిత్స (సబ్‌క్లేవియన్ ఆంజియో ప్లాస్టి) చేసినట్లు వివరించారు. సర్వజన వైద్యశాలలో ఇటువంటి చికిత్సను మొదటిసారి విజయవంతంగా చేసినట్లు తెలిపారు. ఈ చికిత్స ప్రైవేటుగా చేయించుకోవాలంటే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. తాము ఎన్టీఆర్ వైద్యసేవ కింద చేసినట్లు వెల్లడించారు.

కుంగిన బసాపురం ట్యాంకు

■ పరిశీలించిన అధికార బృందం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తున్న బసాపురం నీటి కుంట తాత్కాలిక పనులకు కోసం స్థానిక అధికారులు పై అధికారులకు నివేదించారు. రోజురోజుకూ కుంట లోపలి భాగంలో సీసీ పలకలు జారిపోయి.. మట్టి కట్ట దెబ్బతింటోంది. గత వైకాపా పాలనలో రెండు చోట్ల మట్టి కట్ట దెబ్బతినగా, తాజాగా మరోచోట కట్టపై సీసీ పలకలు జారి, మట్టి ఒకవైపు కుంగిపోయింది. సుమారు 330 మీటర్ల మేర మట్టికట్ట దెబ్బతింది. ఇప్పటికే రూ.2, 3 కోట్లు దాకా వ్యయం చేసి తాత్కాలికంగా రివిట్‌మెంట్ పనులతో పాటు ఇసుక బస్తాలతో అడ్డుకట్ట పనులు చేసిన నిలవడం లేదు. దీంతో కుంట సామర్థ్యం 3110 మిలియన్ లీటర్లు కాగా, 75శాతం మేర నీటితో నింపుకుంటున్నారు. ప్రస్తుతం దెబ్బతిన్న దాంతో సగం నీటిని కూడా నిల్వ చేసుకునే పరిస్థితి ఉంటుందో లేదో అంతు చిక్కని ప్రశ్నగా మారింది.

దెబ్బతిన్న ట్యాంకు లోపలి భాగంలో మట్టి కట్ట

రూ.40 కోట్లు అవసరం

☛ బసాపురం కుంట పునర్నిర్మాణానికి సుమారు రూ.40-50 కోట్ల మేర నిధులు అవసరమవుతాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన నీటి విభాగం సమీక్షలో ఎమ్మెల్యే డా.పార్థసారథి కుంట సమస్యను వివరించారు. ట్యాంకు గ్రామీణ ప్రాంతంలో ఉండటంతో ఎన్ఆర్ఈజీఎస్, జలజీవన్ మిషన్ ద్వారా కాని తాత్కాలిక పనుల కోసం నిధులు విడుదల చేయాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలతో ఇటీవల డీఆర్‌డీఏ పీడీ రమణయ్య నేతృత్వంలో అధికార బృందం నీటి ట్యాంకును పరిశీలించి వెళ్లారు. పునర్నిర్మాణ పనులకు రూ.6 కోట్ల దాకా నిధులు అవసరమని స్థానిక యంత్రాంగం లెక్కలు కట్టింది. అయితే పై నుంచి నిధులు విడుదలైతే తప్ప..ట్యాంకు పునర్నిర్మించలేని పరిస్థితి ఏర్పడింది. ఇక వచ్చేది వర్షాకాలం కావడంతో తాత్కాలిక పనులు చేపట్టకపోతే..నీటి ట్యాంకు మరింత దెబ్బతినే అవకాశముంది. దెబ్బతిన్న ప్రాంతంలో ఇసుకబస్తాలతో పూడ్చివేత పనులు చేస్తే కొంతవరకు నిలిచే అవకాశముంది. లేకపోతే ప్రమాదం ఏర్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఎత్తిపోతల పథకాలకు రూ.74 లక్షలు మంజూరు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఈనెల 17న ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయడం పట్ల కర్నూలు పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని తెదేపా జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలోని మూగలదొడ్డి, సోగనూరు, దుద్ది, మాధవరం, బసలదొడ్డి, చిలకలడోన, నదిచాగి, పులచింత, నందవరం ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు కార్యదర్శులకు గతంలో ఎన్నడూలేని విధంగా వరాలు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు కె.గురుస్వామి పేర్కొన్నారు. అమరావతిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నలుగురు సభ్యుల కమిటీ సమావేశంలో కర్నూలు జిల్లా నుంచి కార్యదర్శుల సంఘం ప్రతినిధులు శేషన్న, శివశంకర్, చెన్నయ్య, వెంకటరమణయ్య, షేక్‌పాషా, నంద్యాల జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ హాజరైనట్లు ఆయన తెలిపారు. ఆ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో)గా పిలవాలని, పంచాయతీల్లో 5 గ్రేడ్లను మూడు చేయాలని, పదవీ విరమణ జనాబా కలిగిన పంచాయతీని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని, అత్యవసర పరిస్థితుల్లో కార్యదర్శులకు కొంత సొమ్ము కేటాయించాలన్న కార్యదర్శుల సంఘం ప్రతిపాదనలను కమిటీ ఆమోదించిందని హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.

హర్షం వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు గురుస్వామి, కార్యదర్శి శేషన్న తదితరులు

ఇసుక అక్రమార్కులపై కేసులు నమోదు చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షించాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు చెప్పారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు వెంటనే తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు.

రాయలసీమ ద్రోహి జగన్

- ఎమ్మెల్యే బీవీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రాజెక్టులను విస్మరించి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రూ.782కోట్లు దుబారా చేసిన వైకాపా అధినేత జగన్ ద్రోహం చేశారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. ఎమ్మిగనూరు పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో బీవీ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మాజీ సీఎం కేసీఆర్‌తో కలిసి జగన్ ఆత్మీయ నేతలతో సమావేశం చేయించుకొని కొంగజపం చేశారని ధ్వజమెత్తారు. అప్పట్లో జగన్, కేసీఆర్ కలిసి ఏపీకి తీవ్ర ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. వృథా నీటిని ఒడిసిపట్టి బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. సముద్రంలోకి వెళ్లే వృథా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు సమానంగా వాడుకుంటే లక్షల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. సీఎం చంద్రబాబు హయాంలో హెచ్ఎన్ఎస్ కాలువలో 3600 క్యూసెక్కుల నీరు పారే విధంగా చేశారన్నారు. వైకాపా హయాంలో కర్నూలుకు హైకోర్టు తెస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. మూడు రాజధానుల పేరిట ఏపీ ప్రజలను నిలువునా ముంచారని ధ్వజమెత్తారు. సమావేశంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను వెలికితీస్తున్నందుకే చంపాలని చూశారు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: పదో వార్డులోని దొంగ ఓట్ల వివరాలు వెలికి తీస్తున్నందుకే వైకాపా కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావెద్ తనను చంపేందుకు ప్రయత్నించారని పదో వార్డు తెదేపా ఇన్‌ఛార్జి మహబూబ్‌ఖాన్ అన్నారు. పాతబస్తీలోని దుర్వేష్‌బాద్షా మసీదు వద్ద శుక్రవారం సాయంత్రం ఆయన తెదేపా నాయకులతో కలిసి మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తున్న తనపైన వారు కత్తి, రాడ్లతో దాడిచేశారని చెప్పారు. స్థానికులు రావడంతో అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు. స్థానికులు రాకపోతే తనను చంపేసేవారని పేర్కొన్నారు. తర్వాత కర్నూలు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధిని తాను వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. యూనుస్ పదో వార్డులో దొంగ ఓట్లు చేర్చారని ఆరోపించారు. వాటన్నింటినీ తాను వెలికితీయడాన్ని జీర్ణించుకోలేక తనను హతమార్చే ప్రయత్నం చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఇలాంటి వ్యక్తులకు మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. ఎన్ని దాడులు చేసినా తాను తెదేపాతోనే ఉంటానన్నారు. తెదేపా నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ.. మహబూబ్‌ఖాన్‌పై దాడిని ఖండించారు. కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేస్తున్న మంత్రి టీజీ భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైకాపా నాయకులు రౌడీ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు.

సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌ఖాన్

వైకాపా కార్పొరేటర్‌పై హత్యాయత్నం కేసు నమోదు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలోని పదో వార్డు వైకాపా కార్పొరేటర్ యునుస్‌బాషాపై ఒకటో పట్టణ పోలీసులు గురువారం అర్ధరాత్రి తర్వాత హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పాతబస్తీకి చెందిన తెదేపా వర్గీయులపై కూడా కేసు నమోదు చేశారు. పదో వార్డులోని తన కార్యాలయంపై మహబూబ్‌ఖాన్, మహ్మద్‌ఖాన్, కలాం, పాములు దాడిచేసి తలుపు అద్దాలు, కంప్యూటర్, ఫర్నీచర్ ఇతర వస్తువులు ధ్వంసం చేశారని, అక్కడ ఉన్న స్నేహితులను బెదిరించారంటూ కార్పొరేటర్ షేక్ యునుస్‌బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. రాజకీయ వైరంతో తమ యజమాని ఖడక్‌పురాకు చెందిన మహబూబ్‌ఖాన్‌పై కార్పొరేటర్ యునుస్ బాషా, ఆతని స్నేహితుడు జావీద్ మారణాయుధాలతో దాడిచేసి గాయపర్చారంటూ షేక్ సభా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై హత్యాయత్నం, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకి ఇల్లు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/కాలేజీ ప్రాపర్టీలపై హౌసింగ్/బిజినెస్ లోన్లు ఇవ్వబడును. ప్రత్యేక ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. శ్రీ సిరిలక్ష్మీ క్రెడిట్స్, M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9491314477.

JOBS

DRIVERS

కర్నూలులో గల బిజినెస్ Man కు అనుభవం గల డ్రైవర్ కావలెను. Cont: 94412 63989.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

HOUSE FOR SALE

Kurnool 2 BHK 2.75 Cents N/E Corner Ind. house, Kuda Layout, Bellary Road, 4 KM From Ameliya Hospital. ✆ 99518 27771, 98481 05588.

LAND FOR SALE

కర్నూలు దగ్గర ప్రభుత్వ సమ్మర్ స్టోరేజ్ దగ్గర సర్వే నెం. 134/1A2లో 1.5 ఎ॥ & 25/2C1A 0.6850 ఎ॥ పొలం అమ్మబడును. ✆ 93462 03117, 94411 12654.

PLOT FOR SALE

నగరవనం ఎదురుగా గ్రీన్‌లేక్ వ్యూ వెంచర్‌లో ప్లాటు నెం: 94, ఉత్తరం పడమర కార్నర్ 6 1/4 సెంట్ల ప్లాటు అమ్మబడును. సంప్ర: 94415 80948.

అన్నికాలాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలకు 5% GST అదనం

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఉద్యోగాల ప్రకటనల కోసం లేదా పెళ్లి సంబంధాల కోసం ఎవరికైనా డబ్బు చెల్లించే ముందు జాగ్రత్తగా ఉండాలి. క్లాసిఫైడ్ ప్రకటనల్లో ఇచ్చే ఏ వాగ్దానాలకు ఈనాడు బాధ్యత వహించదు. ... చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానిదే.

YEMMIGANUR MUNICIPALITY

E-Procurement Tender Notice No. 6/15th F.C.G.& General Fund - 2025-2026/E1, dt. 18-07-2025

మునిసిపల్ సాధారణ నిధులతో 13 పనులు గాను రూ. 47.35 లక్షలతో అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు apeprocurement.gov.in నందు పొందగలరు.

సం/- కమిషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘం

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

FORM No. 4 [[See Regulation-15(1)(b)]]

NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMEND FROM TIME TO TIME.

Case No. SA 638/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Smt. Kamineni Seemanthini

VS

HDFC Bank Limited & others

To,

1. (R3) Bavineni Sai Deepika, D/o Rama Mohana Rao, residing at D.No. 2-187, Vanthena Down, Penamaluru, Vijayawada-521139
2. (R5) Puri Prakash Swayam, S/o Chinana Balraj, D. No. 1-103, Veldanda Village, Kalwakurthi Nagar, Kurnool-509360

PAPER PUBLICATION

An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security Interest Act, 2002 has been filed before this Tribunal. Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book from in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before this Tribunal on 14.08.2025 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. You are also directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant. THE RESPONDENT SHOULD APPEAR BEFORE THIS TRIBUNAL ON 14.08.2025.

Given under my hand and the seal of this Tribunal on this date: 14.07.2025

Sd/- By order of Tribunal
Signature of the Officer Authorized Person.

చెట్టును ఢీకొన్న కారు

☛ భార్య మృతి.. భర్తకు తీవ్రగాయాలు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రకోట వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో గుజరాతీ లక్ష్మి(55) మృతి చెందగా భర్త రామకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. కర్నూలుకు చెందిన రామకృష్ణ భార్యతో కలిసి కారులో కర్ణాటకలోని సిరుగుప్పలో ఉన్న కుమార్తె వద్దకు వెళ్తున్నారు. ఎర్రకోట వద్ద కారు అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ప్రమాదంలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలిస్తుండగా లక్ష్మి మృతిచెందారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

రైల్లో గొలుసు దొంగ హల్‌చల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు మీదుగా వెళ్తున్న రైల్లో ఓ దొంగ మహిళ మెడలోని బంగారు గొలుసు తెంచుకెళ్లాడు. తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు మండలం మొగలికుదురుకు చెందిన మృత్యుంజయరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలు సందర్శించి కర్నూలుకు వచ్చారు. మార్గమధ్యంలో మీదుగా శ్రీశైలం వెళ్లేందుకు కర్నూలు రైల్వేస్టేషన్‌లో కొరంగాబాద్- గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. మృత్యుంజయరావు భార్య లక్ష్మీప్రసూనాంబ (60) రైల్లో బాత్‌రూంకు వెళ్లి బయటకు రాగానే ఓ దొంగ ఆమె కళ్లలో కారం కొట్టి మెడలోని బంగారు గొలుసును లాగాడు. అప్రమత్తమైన ఆమె గొలుసును పట్టుకోవడంతో సగం తెగిపోయి కొంతభాగం దొంగ చేతిలోకి వెళ్లడంతో అతను రైలు దిగి పరుగులు తీశాడు. దుండగుడు తెంచుకెళ్లిన గొలుసు రెండు తులాలు ఉన్నట్లు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యమే బలితీసుకుంది

☛ యువకుడి బంధువుల ఆరోపణ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో అంజి (36) అనే వ్యక్తి మృతి చెందాడు.. కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో ఆందోళన చేపట్టారు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రాయనగర్‌లో నివాసం ఉంటున్న వెల్డర్ అంజి వివాహ వ్యక్తికి భార్య రోజమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. అంజి ఉదయం ఛాతినొప్పి, కడుపునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఉదయం 7.40 గంటలకు ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆ సమయంలో ఒక్క నర్సు మాత్రమే ఉన్న నర్సు ఇంజక్షన్ వేసింది. వైద్యులను పిలవాలని పిలిచినా ఎవరూ రాలేదు మాత్రం చెప్పారు. అప్పట్లో అడ్మిట్ చేసుకోవాలంటే చెప్పకోలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆ తర్వాత తమ అంజిని ఇంటికి తీసుకెళ్లగా.. ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో మళ్లీ హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని పేర్కొన్నారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆగ్రహావేశంతో ఊగిపోయారు. వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ సిబ్బందితో ఆస్పత్రికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. ఈ విషయమై ఆస్పత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మకుమార్ వివరణ కోరగా తమ సరైన వైద్యమే చేశాము.. నిర్లక్ష్యం చేయలేదని సమాధానం ఇచ్చారు.

ఆందోళన చేస్తున్న మృతుడి తరపు కుటుంబ సభ్యులు

ఏఈ ఓబులమ్మకు వినతి పత్రం ఇస్తున్న కాలనీ వాసులు

విద్యుత్తు సౌకర్యం కల్పించండి

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద రాళ్ల చేను 10వ వార్డులో 80 కుటుంబాలు ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నాయి. కొంత మంది కర్రలను పాతుకుని విద్యుత్ తీగలను ఏర్పాటు చేసుకున్నారు. గత సంవత్సరం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఇంత వరకు తీగలను అమర్చలేదు. రాత్రి వేళల్లో విష పురుగుల సంచారంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సమస్యపై కాలనీవాసులు హొళగుంద ఏఈ ఓబులమ్మకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వివిధ పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.5400, గరిష్ఠంగా రూ.8239, మధ్య ధర రూ.7980లు. వేరుశనగ రూ.3039-6270-5840లు పలికాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని మరాఠీవీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. వీటి వల్ల పిల్లలను ఒంటరిగా బయటకు పంపలేకపోతున్నాం. సమస్యను పరిష్కరించాలి. **- ఆర్.బాషా, ఆదోని.**

✔: కుక్కల పట్టివేత చేపట్టి, సమస్యను పరిష్కరిస్తాం. - కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి, కలుగొట్ల, రామళ్లకోట విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆ శాఖ ఏఈ శేషాద్రి తెలిపారు. కేంద్రంలో నిర్వహణ నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

స్తంభాన్ని సరిచేసిన అధికారులు

స్పందనకు వందనం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇస్వీ బైపాస్ రహదారిలో జమ్మిమరదా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని అధికారులు సరిచేశారు. విద్యుత్ నియంత్రికకు చెందిన ఓ స్తంభం పక్కకు ఒరిగి, కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై గత నెల 26వ తేదీన చిత్రకథనం ప్రచురితమైంది. స్పందించిన డీఈ పురుషోత్తం, ఏఈ హులిగప్ప సిబ్బందిని పంపి విద్యుత్తు స్తంభాన్ని సరిచేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదంలో 10 మందికి గాయాలు

☛ ఒకరి పరిస్థితి విషమం

తీవ్రంగా గాయపడిన శేఖర్

చిప్పగిరి, న్యూస్‌టుడే : ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో 10 మంది వ్యవసాయ కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల వివరాల మేరకు శుక్రవారం రాత్రి 8 గంటలకు బెల్డోణలో కూలి పనులు ముగించుకొన్న వ్యవసాయ కూలీలు గుంతకల్లుకు ఆటోలో వెళ్తున్నారు. ఆ సమయంలో గుంతకల్లు నుంచి వస్తున్న ద్విచక్రవాహనం రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొట్టింది. అదుపుతప్పిన ఆటో బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న కూలీలకు గాయాలయ్యాయి. ద్విచక్రవాహనదారుడు శేఖర్, ఆటో డ్రైవర్ వంశీ తీవ్రంగా గాయపడ్డారు. శేఖర్ పరిస్థితి విషమంగా ఉందని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

యువకుడిపై వేధింపుల కేసు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం బైచిగేరికి చెందిన ఎం.భాస్కర్ అనే యువకుడిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు తాలూకా ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. ఈ నెల 15న గ్రామానికి చెందిన ఓ యువతి పట్ల అతడు అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు వేధింపులకు గురిచేశాడు. యువతి ఫిర్యాదు మేరకు భాస్కర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

■ డిజిటల్ అరెస్టుల విషయంలో జాగ్రత్త ■ ఈనాడు-ఈటీవీ సదస్సులో డీఎస్పీ హేమలత

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు వివరించాలని ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత అన్నారు. ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ అధ్యక్షత వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల కొందరు సైబర్ నేరగాళ్లు డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి.. తాము పోలీసు అధికారులమని చెప్పి.. మీరు నేరాలకు పాల్పడ్డారంటూ.. ఈ కేసుతో మీకు సంబంధం ఉందని.. అరెస్టు చేసేందుకు వస్తున్నామని భయపెడతారన్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్‌కు భయపడితే మీ బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బులు లాగేసుకుంటారన్నారు. ఇటీవల ఓ విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఆదోని పట్టణంలో ఇలా డిజిటల్ బెదిరింపునకు గురై రూ.15వేలు దాకా కోల్పోయారని గుర్తుచేశారు. ఇలాంటి ఫోన్‌కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే 112 లేదా 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా మీకు ఉద్యోగం ఇప్పిస్తాం.. డబ్బు డిపాజిట్ చేయమని చెబుతుంటారని.. ఇలాంటి వారికి డబ్బులు చెల్లించి మోసపోరాదన్నారు. కార్యక్రమంలో శక్తి టీం పోలీసు బృందం సభ్యులు రాజేశ్వరి, మల్లప్ప, బాలభాస్కర్, నాగరాజు, మంజునాథ్, ఉపాధ్యాయులు నాగరాజు, సతీశ్, విజయభారతి, సునీల్‌రాజ్‌కుమార్, రమేశ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు చేయూత

సిమ్ బ్లాక్ చేసి.. ఖాతా ఖాళీ

దేవనకొండ, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ సిమ్ కార్డు బ్లాక్ చేసి ఖాతాలోని రూ.2.15 లక్షల సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకున్న ఘటన దేవనకొండ మండలం తెర్నేకల్‌లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన షాలుబీ అనే 62 ఏళ్ల మహిళకు గ్రామంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉంది. జూన్ 28న బీమా సొమ్ము రూ.60 వేలు జమయ్యాయి. స్వయం ఉపాధి కోసం పొదుపు అప్పు రూ.1.50లక్షలు జులై 2న ఖాతాలో జమైంది. మొత్తం తన ఖాతాలో మొత్తం రూ.2.15 లక్షలు ఉన్నాయి. బాధితురాలి కుమారుడు సుభాన్ చరవాణి సిమ్‌కార్డును జులై 7న రాత్రి సైబర్ నేరగాళ్లు బ్లాక్ చేశారు. ఇది తెలియక చరవాణి పనిచేయడం లేదని, అదే నంబరుతో గురువారం కొత్త సిమ్ తీసుకొన్నారు. తన చరవాణి ఖాతా సమాచారం రావడంతో వెంటనే స్థానిక బ్యాంకుకు వెళ్లి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. 8వ తేదీన రెండు సార్లు రూ.49,999, 9వ తేదీన రెండు సార్లు రూ.49,999 డ్రా చేసినట్లు తెలిసింది. ఇలా ఐదు విడతల్లో నగదును దోచుకున్నట్లు బాధితులు తెలిపారు. గురువారం కూడా రూ.500 డ్రా చేసుకున్నారని స్టేట్‌మెంట్‌లో వివరాలు వచ్చినట్లు బాధితులు తెలిపారు.

పేదల ఆరోగ్యానికి సీఎం భరోసా

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారని ఆదోని తెదేపా బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు అన్నారు. పట్టణానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు శుక్రవారం సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.17 లక్షల చెక్కులను మీనాక్షినాయుడు పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలతో ప్రజలు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు ఖర్చయిన డబ్బులకు

సీఎం సహాయనిధి చెక్కుల్ని బాధితులకు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

సంబంధించి అన్ని బిల్లులు తమకు సమర్పిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కొంత మొత్తాన్ని తిరిగి ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, కురవ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ దేవేంద్రప్ప, రామస్వామి, రంగన్న, రంగస్వామినాయుడు, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

స్వకులసాలీయులకు సముచిత స్థానం కల్పించారు

ఆదోని సాంస్కృతికం: ఆదోని మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా స్వకులసాలీ (చేనేత) సమాజానికి చెందిన జిందే శారదను ఎంపిక చేసి.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కులం వారికి న్యాయం చేశారని ఆదోని మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ఎంపికైన జిందే శారద, తెదేపా సీనియర్ నాయకుడు జిందే శంకర్ దంపతులు, స్వకులసాలీ సమాజం సభ్యులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడును కలిసి ఘనంగా సన్మానించారు. తెదేపా పార్టీ తమను గుర్తించి సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సభ్యులు కె.వెంకోబ, పి.లక్ష్మన్న, ఎస్.రఘు, శంకర్, నాగరాజు, యువరాజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంపై.. పడక

రవాణా వాహనాల్లో లోడు చేసిన సరకుపై కూర్చుని కొందరు ప్రయాణం సాగిస్తున్నారు. ఇది ఎంతో ప్రమాదం అని తెలిసినా కొందరు లెక్క చేయడం లేదు. వేరుసెనగ బస్తాల లోడుపై నిర్లక్ష్యంగా కూర్చుని ప్రయాణిస్తూ కొందరు కెమెరా కంటికి చిక్కారు. ఏ మాత్రం అదుపు తప్పినా ప్రాణాలతో చెలగాటమే. నిత్యం ఇలాంటి వాహనాలపై రాకపోకలు సాగిస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నా మార్పు రావడం లేదు.

- న్యూస్‌టుడే, మద్దికెర

20 రోజులకోసారి..తాగునీరు

మండలంలోని మారుమూల గ్రామం టి.సాకిబండ. ఈ గ్రామానికి చింతకుంట పథకం నుంచి తాగునీరు సరఫరా కావాల్సి ఉంది. చెరువులో నీటి లభ్యత తక్కువగా ఉండటంతో దాదాపు 20 రోజులుగా సాకిబండ గ్రామానికి తాగునీరు రాలేదని గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం తాగునీరు సరఫరా చేసినా అరకొరగానే వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో ఏ కుళాయిలు చూట్టు చూసిన పదుల సంఖ్యలో ఖాళీ బిందెలతో గ్రామస్థులు దర్శనం ఇస్తున్నారు. ప్రస్తుతం దిగువ కాల్వకు నీరు రావడంతో అధికారులు ఇప్పటికైనా వారంలో రెండు దఫాలుగా తాగునీరు సరఫరా చేసి నీటి సమస్య తీర్చాలని గ్రామీణులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హాలహర్వి**

స్తంభం ఎక్కిన తీగలు

పాత బస్టాండు సమీపంలోని చెరువు వద్ద ఓ చెట్టు తీగలు విద్యుత్తు స్తంభాన్ని చుట్టేశాయి. స్తంభం పరిసర ప్రాంతమంతా ముళ్ల కంపలు, చెట్లు పెరగడంతో తీగలు కాస్తా స్తంభాన్ని అల్లుకున్నాయి. దాంతో స్తంభం పై భాగంలో కొద్ది వరకు మాత్రమే కనపడుతోంది. ఇలా తీగలు విద్యుత్తు స్తంభానికి చుట్టుకోవడం వల్ల ప్రమాదాలు జరగొచ్చని అధికారులు స్పందించి తీగలను తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆలూరు

తవ్వారు.. మరిచారు

బొందిమడుగుల (తుగ్గలి), న్యూస్‌టుడే: గ్రామం నడిబొడ్డునున్న సిమెంట్ రహదారిని ఫైబర్‌నెట్ కేబుల్‌వైరు వేసేందుకు తవ్వి అలాగే వదిలేశారు. వారం రోజులు క్రితం రోడ్డుని తవ్విపోశారు. కంకర మిశ్రమం, వ్యర్థాల్ని అలాగే రోడ్డుపై వదిలేయడంతో రాకపోకలకు జనం ఇబ్బందిపడుతున్నారు. ఇళ్ల ముందు ఈ కుప్పలు వల్ల వాహనాలు, ఎడ్లబండ్ల రాకపోకలకు కష్టంగా మారింది.

త‌ుగ్గలి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరు పేదలంతా ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రవి సూచించారు. దరఖాస్తులను వీఆర్వోలకు అందజేస్తే విచారించి అర్హులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదోని సాంస్కృతికం: రాష్ట్ర ప్రభుత్వం కురవ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి కురవల ఆర్థికాభివృద్ధికి సహకరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, నాయకులు హనుమంతు కోరారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కురవలు ఐక్యతతో పోరాడి.. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కురవలకు అత్యధిక స్థానాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి: కీటకజనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంచార నోడల్ అధికారి రఘు సూచించారు. ఎల్.కొట్టాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రై డే- డ్రై డే' కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: మండలంలోని హెబ్బటం గ్రామ తెదేపా నాయకులు శుక్రవారం రాయలసీమ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్‌ను పూల నాగరాజును ఆదోనిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను పూల మాల, శాలువాతో సత్కరించారు. గ్రామంలో నిజాయితీగా పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అయ్యాళప్ప, వన్నూరప్ప, లక్ష్మయ్య, ముసలయ్య, శ్రీనివాసులు, శివ తదితరులు ఉన్నారు.

హత్తిబెళగల్ (ఆలూరు గ్రామీణ): గ్రామంలో తెదేపా కార్యకర్త వైకుంఠం జ్యోతి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాల గురించి వివరించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబునాయుడు 80శాతం హామీలను నెరవేర్చారన్నారు.

కురుకుంద(ఆలూరు గ్రామీణ): ఆలూరు నుంచి కురుకుందకు వెళ్లే దారి గుంతలుపడి అధ్వానంగా మారిందని... వెంటనే బాగు చేయాలని కురుకుంద, ముద్దనగేరి గ్రామస్థులు దేవిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేష్ కోరారు. నిత్యం వందల మంది ఆటోలు, ద్విచక్ర వాహనాలపై మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఇప్పటికైనా రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలన్నారు.

ఆదోని పురపాలకం: పట్టణంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ కృష్ణ శుక్రవారం తెలిపారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఉదయం 8 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. పుర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నునుసరాల్ల, నల్లగుండ్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు తహసీల్దార్ రవికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా బీసీలకు పెద్దపీట వేసిందని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. పార్టీ ఇటీవల ప్రకటించిన జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల్లో బీసీలకు సముచితస్థానం కల్పించడంతో ఎమ్మెల్యేను శుక్రవారం సన్మానించారు.

ఆలూరు, న్యూస్‌టుడే: సోలార్ కంపెనీలు చేపడుతున్న బలవంతపు భూ సేకరణ వెంటనే నిలుపుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆలూరు జ్యోతిబసు భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా శివారెడ్డి బాధ్యతలు చేపట్టారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

మద్దికెర, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని, అందుకు అనుగుణంగా తామంతా పని చేస్తున్నామని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మద్దికెరలో స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఇంటింటికి పర్యటించారు. గ్రామంలో పలువురు నీటి ఎద్దడి గురించి ఆయన దృష్టికి తీసుకురాగా.. 'సమాధానం చెప్పేందుకు ఒక్క అధికారి కూడా లేడా' అంటూ ఎంపీడీవో కొండయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజన్న, పురుషోత్తం చౌదరి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవనకొండ: అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రాజాసాబ్, తెదేపా పట్టణ అధ్యక్షుడు మస్తాన్ అన్నారు. గ్రామంలో శుక్రవారం ఇంటింటికి పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

చిప్పగిరి: మండలం బంటనహాలులో జడ్పీటీసీ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఇంటింటికి పర్యటించారు. ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించారు. సర్పంచి సుశీలమ్మ, తెదేపా నాయకులు సురేష్, చంద్రశేఖర్, మాజీ సర్పంచి మార్తాండ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాబానగర్‌లో శుక్రవారం తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, కురవ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్పలు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని మండలం బలదూరు గ్రామంలో శుక్రవారం తెదేపా సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామచంద్ర, బుద్ధారెడ్డి, మల్లికార్జున, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: అభివృద్ధి, సంక్షేమం సమతూకంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర, మనోహర్ చౌదరి అన్నారు. పగిడిరాయిలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి పర్యటించి కూటమి పాలన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు శివరాముడు, వేణు, చక్రపాణి, బాలన్న, ప్రతాప్, వెంకటరాముడు చౌదరి పాల్గొన్నారు.

మద్దికెరలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

'నాడు అధికారంలో ఉంది మీరు కాదా?'

ఆస్పరి: కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి లేదని మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మల్లికార్జున, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సంజన్న, తెదేపా యూత్ కన్వీనర్ రఘుయాదవ్ అన్నారు. స్థానిక గాంధీపార్కులో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. నీటి సమస్యపై ఎమ్మెల్యే, వైకాపా ప్రజా ప్రతినిధులు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలోని నీటి సమస్యను తాము మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని వెల్లడించారు.

నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర సహకార సంఘం మాజీ అధ్యక్షుడు, తెదేపా సీనియర్ నాయకుడు కాకర్ల చంద్రశేఖర చౌదరిని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

చెరువులకు జలకళ

తుగ్గలి, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తుగ్గలి, పగిడిరాయి, జొన్నగిరి చెరువుల్లో జలకళ సంతరించుకొంది. అందులో తుగ్గలి చెరువుకు ఎక్కువ భాగం నీరు వచ్చింది. వర్షంతో పొలాలకు, పశువులకు నీటి సమస్య ఉండదని రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటికి కొరత ఉండదని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

నిండుకుండలా తుగ్గలి చెరువు

పట్టుదలతో చదివితే విజయం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థి వై.సుమంత్ జాతీయ స్థాయిలో జరిగే శ్రేష్ట పరీక్షల్లో 1657 ర్యాంకు సాధించి కేరళలోని లేబర్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పట్టణంలోని ఎం.ఎస్. అకాడమి నిర్వాహకులు శుక్రవారం సన్మానించారు. ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత, కిద్మత్ బ్యాంకు ఛైర్మన్ ఇలియాస్ మనియార్ పాల్గొన్నారు.

ఆలూరు, న్యూస్‌టుడే: పట్టుదలతో చదివితే విజయం సొంతమవుతుందని విశ్రాంత డీఎస్పీలు రంగముని, శ్రీరాములు, అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ రంగస్వామి, ఆలూరు, హాలహర్వి ఎంఈవో చిరంజీవిరెడ్డి అన్నారు. ఆదర్శ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు శుక్రవారం ఆలూరు ప్రధాన ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆదర్శ పాఠశాలకు ఎంపికైన 36 మంది విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

అందుబాటులో యూరియా

చిన్నహుల్తి(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రైతులకు అవసరమైన యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు అన్నారు. చిన్నహుల్తి, హోసూరు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు శుక్రవారం యూరియా బస్తాలను అందజేశారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో 200 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కృష్ణగిరి: మండలంలోని బాపనదొడ్డి గ్రామానికి చెందిన ఎం.ఏసన్న(59) కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్ఐ జి.కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 9న మృతుడు తమ ఇంటి ఎదుట గడ్డి తొలగిస్తుండగా విషపురుగు కుట్టగా కుటుంబసభ్యులు చికిత్సకు తరలించారు.

సచివాలయ సిబ్బందిపై ఎంపీడీవో ఆగ్రహం

హాలహర్వి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బాపురం సచివాలయ సిబ్బంది గైర్హాజరుపై ఎంపీడీవో వరలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో సచివాలయాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండా ముగ్గురు సిబ్బంది విధులకు హాజరు కాలేదన్నారు. వారిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపుతామని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సిబ్బంది లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

అమ్మవార్లకు శాకంబరి అలంకారం

శంకరబండ,(ఆస్పరి), న్యూస్‌టుడే: రామతీర్థం క్షేత్రంలో కొండపై కొలువైన పంచముఖి గాయత్రీదేవి అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం చివరి శుక్రవారం కావడంతో గ్రామంలోని భక్తులు వర్షం కురవాలని ప్రత్యేకంగా పూజలు, భజనలు చేశారు. వేద పండితులు భక్తులతో గాయత్రి హోమం చేయించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

అలంకరణలో అమ్మవారు

ఆలూరు: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆలూరు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని శుక్రవారం అమ్మవారిని శాకంబరి రూపంలో అలంకరించారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆదోనిలో శ్రావణమాస శోభ

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలో శ్రావణమాస శోభ సంతరించుకుంది. ఈ నెల 25 నుంచి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కౌతాళం మండలం ఉరుకుంద ఈరన్నస్వామి పుణ్యక్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భీమాస్ కూడలి వద్ద పెద్ద ఆర్చిని ఏర్పాటు చేశారు.

ఆశలు..అడియాశలు

● అంతర్గత విభేదాలతో ఆగిన నామినేటెడ్ పదవులు

● మార్కెట్‌యార్డు, సహకార సంఘాల అధ్యక్షుల ఎంపిక లేదాయే!

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ఆలూరు తెదేపాలో వర్గ విభేదాలతో ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్, ఆరు సహకార సంఘాలకు త్రిసభ్య సంఘం నియామకం జరగలేదు. జిల్లాలోని దాదాపుగా అన్ని మార్కెట్‌యార్డు ఛైర్మన్ల నియామకం పూర్తైనా ఆలూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్‌ను మాత్రం నియమించలేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆలూరులో గ్రూపు తగాదాల వల్ల ఒకరిపై ఒకరు అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసుకోవడంతో నామినేటెడ్ పదవుల భర్తీని అధిష్ఠానం చేపట్టలేదు. దాంతో పార్టీకోసం కష్టపడిన కార్యకర్తలు నామినేటెడ్ పదవులపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి.

వర్గపోరుతో నష్టపోతున్న పార్టీ

ఆలూరులో తెదేపాలో వర్గపోరు పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతూనే ఉంది. మసాల, వైకుంఠం మధ్య వర్గపోరు తలెత్తింది. తరువాత కోట్ల సుజాతమ్మ, వీరభద్రగౌడ్ మధ్య, మొన్న వీరభద్రగౌడ్, వైకుంఠం వర్గ పోరు కొనసాగుతూనే ఉంది. ఈ పరిస్థితి నేటికీ అలాగే ఉంది. 2009 ఎన్నికల్లో ఆలూరు స్థానం పొత్తుల్లో భాగంగా తెదేపా సీటు సీపీఐకి కేటాయించారు. దీంతో తెదేపాలోనే ఓ వర్గం అప్పటి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిచ్చి ఆమె గెలుపునకు పాటుపడ్డారు. తర్వాత 2014 ఎన్నికల్లో తెదేపా సీటు వీరభద్రగౌడ్‌కు ఇవ్వగా అదే వర్గం నాటి వైకాపా అభ్యర్థికి మద్దతు ఇవ్వడంతో తెదేపా అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో ఆలూరు అభ్యర్థిగా కోట్ల సుజాత పోటీ చేయగా ఆ ఎన్నికల్లో ఆమె ఓటమిపాలవుతుందని ఓ వర్గం నాయకులు బెట్టింగ్‌లు కాయగా, మరో వర్గం ఆమెకు ఓట వేయకూడదనే ప్రచారం చేశారనే ఆరోపణలు వచ్చాయి.

2024 ఎన్నికల్లో తిరిగి వీరభద్రగౌడ్ పోటీచేయగా ఓ వర్గం మాత్రం ఆయన గెలుపుకోసం పనిచేయలేదు దీంతో స్వల్ప మెజార్టీతో ఓటమి పాలయ్యారు.

మూతపడ్డ పశువుల ఆసుపత్రి పరిశీలన

చిప్పగిరి, న్యూస్‌టుడే: సిబ్బంది లేక 15 రోజులుగా మూత పడిన పశువుల ఆసుపత్రిని పశు సంవర్ధక శాఖ ఏడీ ధనుంజయుడు, అశోక్‌కుమార్ పరిశీలించారు. సర్పంచి దాశరి గోవిందరాజులు జేడీకి ఫిర్యాదు చేయడంతో వారు శుక్రవారం ఆసుపత్రిని పరిశీలించి సమస్యను తెలుసుకున్నారు. చిప్పగిరి ఆసుపత్రిలో పని చేస్తున్న సిబ్బంది బదిలీ కావడంతో మొలగవల్లి ఆసుపత్రికి చెందిన అశోక్ కుమార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండటంతో పశు యజమానులకు సరిగా సేవలు అందడం లేదని సర్పంచి అధికారులకు విన్నవించారు. వెంటనే సిబ్బందిని నియమించి సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది మహేష్, సాయి, మంజుల, శివ, గాదిలింగ, నారాయణ పాల్గొన్నారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

సాగునీటి పథకాలకు రూ.3.22కోట్లు మంజూరు

మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి, పక్కన సోదరుడు శ్రీనివాసరెడ్డి

కోసిగి, మంత్రాలయం, న్యూస్‌టుడే: రైతుల ప్రభుత్వమని, అందుకే వారి సంక్షేమం కోసం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంకు, మరమ్మతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.3.22 కోట్లు మంజూరు చేయించినట్లు జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన సోదరుడు పాలకుర్తి శ్రీనివాసరెడ్డితో కలిసి మాట్లాడారు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం దుద్ది, సాతనూరు, మూగలదొడ్డి, మంత్రాలయం మండలం మాధవరం12, చిలకలడోన, పెద్దకడుబూరు మండలం బసలదొడ్డి తదితర గ్రామాల్లో రామలింగేశ్వరస్వామి సాగునీటి ఎత్తిపోతల పథకాలు, పంప్‌హౌస్ మరమ్మతులు, నిర్వహణ పనులకు ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. మరోవైపు రాష్ట్ర దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు, గౌరవ అధ్యక్షుడు ఆదెప్ప రాజు కలిసి దివ్యాంగుల సాధికారత పోరాట ఆవిర్భావ సభకు తిక్కారెడ్డిని ఆహ్వానించారు.

పేదలకు అందుబాటులో ఉంటాం

బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కోడుమూరు నియోజకవర్గంలో పేదలకు, వారి సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని, ఆపదలో అండగా ఉంటానని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో బాధితులకు చెక్కును పంపిణీ చేశారు. వారికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,100

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,100, మధ్యస్థ ధర రూ.6,890, కనిష్ఠ ధర రూ.3,870కు వ్యాపారులు కొన్నారు. రైతులు మార్కెట్‌కు 2,504 వేరుసెనగ బస్తాలు అమ్మకానికి తెచ్చారు.

అందుబాటులో యూరియా

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో 162 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి సురేశ్ పేర్కొన్నారు. పెద్దకడబూరులో 27 టన్నులు, మేకడోన 13.5, దొడ్డిమేకల 13.5, గవిగట్టు 27.5, చిలకలడోన 13.5, కల్లుకుంట 27, జాలవాడి 13.5, నౌలేకల్ 13.5, ఉన్నట్లు యూరియా ఉన్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు గ్రామీణం	కోసిగి
80085 73794	9550434095

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని నెరుడుప్పల గ్రామ శివారులో నూతన సచివాలయ భవనం వద్ద రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు కప్పేశాయి. రోడ్డుపై మలుపులు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. - శ్రీను, నెరుడుప్పల.

✔: అధికారంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం. -అనంతశయన, డిప్యూటీ ఎంపీడీవో, గోనెగండ్ల.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: రామమందిరం కాలనీ ఎదో లైన్‌లో మట్టిరోడుతో ఇబ్బందులు పడుతున్నాం. - సురేష్, కాలనీవాసి

✔: కొత్త రహదారికి ప్రతిపాదనలు పంపించాం. - శరత్, ఏఈ

?: 18 వార్డు ఆంజనేయస్వామి వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిగా ఉంది. - సుంకన్న, కాలనీవాసి

✔: త్వరలో రహదారి పనులు చేపడతాం. - మదన్, ఏఈ

?: జీఎం పెట్రోల్ బంక్ వెనక కాలనీలో మురుగు కాల్వలు లేక ఇళ్ల వద్ద కుంట ఏర్పడింది. - హరిప్రసాద్, కాలనీవాసి

✔: కొత్త కాల్వల నిర్మాణం కోసం ప్రతిపాదనలు తయారు చేస్తాం. - మదన్,ఏఈ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మా గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రిపూట దోమల బెడద ఎక్కువైంది. గ్రామ కార్యదర్శి పట్టించుకోవడం లేదు. -గ్రామస్థులు, నౌలేకల్.

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి చర్యలు చేపడతాం. -ప్రభావతి దేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

బస్సులు రావు.. బాధలు తీరవు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సరైన రవాణా సదుపాయం ఉంటేనే అభివృద్ధికి అడుగులు పడతాయి. నియోజకవర్గంలో ఇప్పటికీ చాలా గ్రామాలకు బస్సు సర్వీసులు లేవు. రోడ్లు బాగాలేవని కొన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపడం లేదు. మరికొన్ని గ్రామాలకు రహదారులు బాగున్నా.. బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి కోసం నిత్యం పట్టణాలకు వెళ్లే వారు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆటోల యజమానులు సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్నారు. ప్రమాదాలు జరిగి కొన్ని కుటుంబాలు, గతంలో పలువురు ఆటో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలున్నాయి.

పేరుకే పెద్ద పంచాయతీలు

కోడుమూరు నియోజకవర్గ ఖజానా కార్యాలయం గూడూరులో ఉంది. దాంతో ఉద్యోగులు, ఇతరులు అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. బస్సులు లేకపోవటంతో ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. పేరుకు గూడూరు నగర పంచాయతీ అయినా బస్సులు లేక నియోజకవర్గానికి రావటానికి అవస్థలు పడుతున్నారు. రెండు కూడా మండల కేంద్రాలు అయినప్పటికీ బస్సు సర్వీసులు లేకపోవటంతో ఇబ్బందులు కలిగిస్తోంది. కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ జనాభా దాదాపు 40వేలు, గూడూరు నగర పంచాయతీ దాదాపు 30వేలు ఉంటుంది. వాటి మధ్య దూరం కేవలం 11 కిలోమీటర్లు. ఆ రెండు ఊర్లకు మధ్య బస్సు సర్వీసు లేకపోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఆ పంచాయతీల మధ్య చనుగొండ్ల గ్రామ పంచాయతీ ఉంది. ఈ దారి కొత్తకోట, సుంకేసుల, తెలంగాణలోని రాజోలికి కలుపుతుంది. ఆయా గ్రామాల మధ్య బంధుత్వాలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. ఒకప్పుడు కోడుమూరు నుంచి చనుగొండ్ల, గూడూరు మీదుగా కొత్తకోట, సుంకేసులకు బస్సులుండేవి. అటు నుంచి రాజోలి, వడ్డేపల్లి, శాంతినగర్‌కు ఇతర వాహనాలను ప్రయాణికులు ఆశ్రయించేవారు. ఎంతో ప్రాధాన్యమున్న దారిని బస్సులు లేకపోవటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఆటోలో వెళ్తున్న ప్రయాణికులు

నడుచుకుంటూ వెళ్తూ..

కోడుమూరు నుంచి ముడుమలగుర్తికి, కోడుమూరు నుంచి కృష్ణాపురం మీదుగా పోతుగల్లు, ఎర్రబాటు తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. గతంలో దారులు బాగాలేవని సాకుతో బస్సు సర్వీసులను ఎత్తివేశారని విమర్శలున్నాయి.

అత్యవసర సమయంలో ఆటోలే దిక్కు

ప్రస్తుతం రహదారులు బాగు చేసినా బస్సులు నడపక పోవడంతో ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కోడుమూరుకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు నడుచుకుంటూ, మరికొంత మంది ద్విచక్ర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ద్విచక్రవాహనం తప్పనిసరి

అశోక్, రాజేష్

మా స్వగ్రామం చనుగొండ్ల. కోడుమూరు, గూడూరుకు మధ్యలో ఉంది. సరకులు, చదువులకు ఇతర అవసరాలకు కోడుమూరుకు రోజూ వెళ్తుంటాం. బస్సు సౌకర్యం లేక పోవటంతో ప్రతి ఒక్కరికీ ద్విచక్రవాహనం అవసరంగా మారింది. సొంత వాహనం లేని చాలా మంది ఇతర వాహనాలను ఆశ్రయిస్తుంటారు.

ఏడాదిలోనే దశాబ్దాల సమస్యలు పరిష్కారం

వీరంపల్లి గ్రామంలో కరపత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే బీవీ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది మాత్రమే పూర్తయిందని, కానీ దశాబ్దాల నాటి సమస్యలను పరిష్కరించామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం వీరంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో కాలినడకన పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కృష్ణా జలాలను రైతులకు అందించడానికి ముఖ్యమంత్రి చూపిన చొరవ రైతులు మరచిపోలేరన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, సీసీరోడ్లు తదితర సమస్యలను గ్రామప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లయ్య, తిరుపతయ్యనాయుడు, తిమ్మారెడ్డి, సాయి, కౌలుట్ల, సంజీవయ్యఆచారి, రమణ, రాఘవేంద్ర, ఏలియా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై ప్రత్యేక దృష్టి

బాధితురాలి తండ్రికి చెక్కు అందజేస్తున్న తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి

మాధవరం(మంత్రాలయం), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి తెదేపా కార్యకర్త సమస్యను పరిష్కరిస్తామని, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి అన్నారు. మాధవరంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రోడ్లు, తాగునీటి సమస్యలపైనే ఎక్కువగా వినతిపత్రాలు ఇచ్చారని అన్నారు. కాలేయ చికిత్సకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.8 లక్షల చెక్కును బాధితురాలి తండ్రికి అందజేశారు.

హామీల అమలే కూటమి ధ్యేయం

కరపత్రం ఇస్తున్న రామకృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: హామీల అమలే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న పేర్కొన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరు మండలంలోని నౌలేకల్ గ్రామంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి అభివృద్ధి పనులపై కరపత్రాలు అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు ఏసోబు, నర్సిహులు, నాగేశ్, అంజినయ్య, తిక్కన్న, బాష పాల్గొన్నారు.

పంచాయతీ ఆదాయం పెంచాలి

నందవరం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యాలయాలకు ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని జడ్పీ సీఈవో నాసరరెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకొత్తిలి గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెత్త సంపద కేంద్రాల్లో తయారు చేసే సేంద్రియ ఎరువును రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఈవోపీఆర్డీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువును పరిశీలిస్తున్న నాసరరెడ్డి

షట్టరు విరిగి.. ముళ్ల పొదలు పెరిగి..

మండలంలోని గాజులదిన్నె జలాశయం కుడి కాల్వ ద్వారా కోడుమూరు, కృష్ణగిరి, గోనెగండ్ల, దేవనకొండ మండలాల్లోని గ్రామాలకు సాగునీరు సరఫరా అవుతోంది. సుమారు 10 వేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. ఈ పంట కాల్వ పరిధిలోని తిప్పనూరు గ్రామానికి సాగునీరు సరఫరా అయ్యే కాల్వ తూము షట్టరు శిథిలావస్థకు చేరింది. దీంతో సాగునీటి విడుదల సమయంలో సిబ్బంది, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాల్వకు ఇరువైపులా ముళ్లపొదలు కప్పేశాయి. పనిచేయని కాల్వ తూము షట్టరుకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

చిత్తశుద్ధి లేక.. చెత్త పేరుకుపోయి..

గ్రామాల్లోని చెత్త సేకరించి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'చెత్త సంపద కేంద్రాలు' వృథాగా మారాయి. మరోవైపు గ్రామాల్లో చెత్త సేకరణ సరిగా లేక శివారుల్లో రహదారుల వెంట ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారు. గూడూరు మండలంలోని జూలకల్లు గ్రామంలో ఊరి బయట రూ.లక్షలు వెచ్చించి చెత్త సంపద కేంద్రం నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యంతో పశువుల పాకగా మారింది. మరోవైపు గ్రామంలో ఎక్కడ పడితే అక్కడే చెత్త వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, జూలకల్లు (గూడూరు గ్రామీణం)

ముళ్ల చెట్ల మాటున ప్రమాదం



కోడుమూరులోని ఆగర్తకు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభానికి ముళ్ల చెట్లు పెరిగిపోవటంతో ప్రమాదకరంగా మారింది. విద్యుత్తు నియంత్రిక నుంచి ఈ స్తంభానికి ప్రధాన తీగలు అమర్చారు. దీని నుంచే ఇతర స్తంభాలకు, గృహాలకు విద్యుత్తు సరఫరా అవుతోంది. ముందే వర్షాకాలం కావటంతో చెట్లకు విద్యుత్తు సరఫరా అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ముళ్ల చెట్లు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

చినుకుపడితే చిత్తడే..

నగర పంచాయతీలోని శివారు కాలనీల్లో కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పడమర బీసీ కాలనీలో సుమారు మూడు వందలకు పైగా ఇళ్లు ఉన్నాయి. సీసీ దారులు, మురుగు కాల్వల సౌకర్యం లేకపోవడంతో బురదలోనే రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే కాలనీ రహదారులు బురదమయం అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సీసీ దారులు, కాల్వలు మంజూరు చేయాలని పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి సమస్య పరిష్కారించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గూడూరు నగర పంచాయతీ

చేనేతపురిలో పచ్చదనం పెంచుదాం

హెచ్‌బీఎస్ కాలనీలో మొక్కలు నాటుతున్న పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, తదితరులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చేనేతపురిలో ఇంటింటికి మొక్కలు నాటి పచ్చదనం పెంచుదామని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. హెచ్‌బీఎస్ కాలనీలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో ప్రధాన వీధులు, శివారు ప్రాంతాల్లో మొక్కలు పెంచేందుకు శ్రీకారం చుట్టామన్నారు. పట్టణంలో దాదాపు లక్ష మొక్కలు నాట్టేందుకు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో డీఈ నీరజా, ఏఈ శరత్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్ ఆరా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మిగనూరు పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, పురపాలక కమిషనర్ గంగిరెడ్డి వివిధ సమస్యలపై సమాధానాలు ఇచ్చారు. గృహనిర్మాణ లక్ష్యం పూర్తి చేసినట్లు వివరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: కలెక్టర్ రంజిత్ బాషా నిర్వహించిన సమీక్షలో సి.బెళగల్ మండల పరిషత్ కార్యాలయం నుంచి మండల ప్రత్యేకాధికారి రమణా రెడ్డి, ఎంపీడీవో రాణెమ్మ, ఉప ఎంపీడీవో మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నదిలో దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

మంత్రాలయం, న్యూస్‌టుడే: మాధవరం గ్రామానికి చెందిన గోపురప్ప మంత్రాలయం వద్ద తుంగభద్ర నదిలో దూకి ఆత్మహత్యాయత్నం చేయగా ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం రక్షించిన ఘటన శుక్రవారం జరిగింది. ఎస్సై శివాంజల్ తెలిపిన వివరాల మేరకు.. గోపురప్ప నదిలో దూకగా.. అక్కడే ఉన్న ఎస్‌డీఆర్‌ఎఫ్ కానిస్టేబుల్ మనోహర్ వెంటనే దూకి అతడిని రక్షించాడు. వైద్య పరీక్షలు చేసి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ తెలిపారు.

ఘటనా స్థలంలో రక్త నమూనాల సేకరణ

వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్

మంత్రాలయం, న్యూస్‌టుడే: కర్ణాటక వ్యక్తి దుళ్లయ్య మృతి చెందిన స్థలంలో రక్త నమూనాలను సేకరించినట్లు సీఐ రామాంజులు తెలిపారు. ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు శుక్రవారం మంత్రాలయంలో ఘటన జరిగిన స్థలంలో పరిశీలించారు. సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిఘా నేత్రాల వీడియోను డీఎస్పీ వీక్షించారు. కర్నూలు నుంచి వచ్చిన ఫోరెన్సిక్ నిపుణులు ఘటన జరిగిన స్థలంలో రక్త నమూనాలను సేకరించారు. త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకుంటామని సీఐ తెలిపారు.

ఎమ్మిగనూరుకు చేరిన తుంగభద్ర జలాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాలువకు నీరు విడుదల చేయడంతో ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకున్నాయి. శుక్రవారం గుడేకల్లు చెరువులోకి నీరు చేరింది. డీఈ విద్యాసాగర్ చెరువులో గంగమ్మ తల్లికి పూజలు చేసి నూతన వస్త్రాలను వదలారు. చెరువులో ఆరు అడుగుల మేరకు నిల్వ చేసి అనంతరం గోనెగండ్లకు మళ్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మణికంఠ, రవి తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాలకు పూజలు చేసిన డీఈ, ఏఈ, సిబ్బంది

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా.. పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేస్తోందని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి అనీఫ్ ఆరోపించారు. శుక్రవారం రైతు కూలీ సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనీఫ్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం తక్షణమే ఆపాలన్నారు. సమావేశంలో జయన్న, లక్ష్మన్న, షఫీ, మధు, షద్రక్, రామలింగ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

రాజీలేని పోరాటం చేస్తాం: సీపీఐ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా నాయకులు పంపన్నగౌడ్ పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. పంపన్నగౌడ్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాజీవ్, బజారి, దాదావలి, జబ్బార్, విరూపాక్షి, ఈరమ్మ, షమీవుల్లా, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల రాక.. తప్పని నిరీక్షణ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గంజహళ్లి గ్రామ సచివాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటించడంలేదని రోజు ఆలస్యంగా విధులకు హాజరవుతున్నారని గ్రామస్థులు షాజహాన్‌బాషా, ఖాజవలి, ఉప్పరి రంగమ్మ, బార్కి సురేష్, టేకమ్మ, లక్ష్మీ ఆరోపించారు. శుక్రవారం సచివాలయం వద్ద అధికారుల కోసం మధ్యాహ్నం వరకు నిరీక్షించినట్లు చెప్పారు. సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గంజహళ్లిలో అధికారుల కోసం ఎదురు చూస్తున్న గ్రామస్థులు

20 ఏళ్లుగా పట్టించుకోని ప్రభుత్వాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలని సీఐటీయూ నాయకులు రాముడు కోరారు. పురపాలక సంఘం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. సర్వీసుల సాధన కోసం 20 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించడం లేదని ఆరోపించారు. నాయకులు ఖాజా, బాషా, అరీఫ్, ఇమ్మానీలు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరులో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాముడు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే బి.దస్తగిరి హాజరవుతున్నట్లు చెప్పారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తికావటంతో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. అమడగుంట్ల, చిల్లబండ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలపై ఆరా తీశారు. సర్పంచి వరలక్ష్మి, రమేష్, చిల్లబండ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కలుగొట్లలో చెందిన యేసేపు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు కొండన్న అంత్యక్రియలకు రూ.5వేల నగదు కుటుంబసభ్యులకు అందజేశారు.

ఎమ్మిగనూరు గ్రామీణం : మండలంలోని కలుగొట్ల, బనవాసి తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. అనంతరం తెదేపా నాయకులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు.

ఈర్లదిన్నె (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో తుంగభద్రనది తీరంలో వెలసిన ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

కులుమాల, (గోనెగండ్ల)న్యూస్‌టుడే: మండలంలోని కులుమాల జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను గ్రామపెద్దల సమక్షంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మద్దిలేటి, షేహనాజ్, సరస్వతి, దూద్‌సాహెబ్, లక్ష్మీకాంత్ బదిలీ అయినట్లు తెలిపారు.

పెద్దమర్రివీడు(గోనెగండ్ల), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దమర్రివీడులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కాశిం రూ.10 వేలు విలువ చేసే బీరువా విరాళం ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయురాలు సునితబేగ్ శుక్రవారం తెలిపారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ బి.మునెప్ప అధ్యక్షతన ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాణెమ్మ శనివారం తెలిపారు. గ్రామాల్లో ఏడాది కొనసాగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం సిద్ధం చేసిన నివేదికలను ప్రజావేదికలో డీఆర్పీలు చదివి వినిపించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కల్లపరి గ్రామంలో వెలసిన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి శుక్రవారం పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి హారతులు ఇచ్చారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కౌలు రైతులు కౌలు కార్డులను పునరుద్ధరణ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ తెలిపారు. మండలంలో మొత్తం 1100 కార్డులుండగా ఇప్పటి వరకు 500 పునరుద్ధరించినట్లు తెలిపారు. కొత్త కార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

సమస్యల వలయంలో..శివారు కాలనీలు

■ పన్నుల రూపంలో వసూళ్లు .. సౌకర్యాలు శూన్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చేనేతపురి శివారులోని కాలనీలు మౌలిక వసతులు లేక కాలనీవాసులు సతమతమవుతున్నారు. ప్రజలతో పన్నులు వసూళ్లు చేస్తున్నారు. కానీ వసతుల కల్పించడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. వైకాపా హయాంలో పార్టీకి చెందిన నేతలు చెప్పిన చోట పనులు చేపట్టి... శివారు ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. కూటమి ప్రభుత్వమైన ఆ కాలనీల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కనీస వసతులు కరవు

ప్రస్తుతం పట్టణ జనాభా 1.35లక్షలకు చేరుకుంది. దాదాపు 18 నూతన కాలనీలు విస్తరించాయి. ఆ కాలనీల్లో తాగునీరు, విద్యుత్తు, మురుగు కాల్వలు, రోడ్లు, ఇతర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో 22,500 నివాస గృహాలు ఉండగా పన్నుల రూపంలో రూ.6 కోట్లు వసూళ్లు చేస్తున్నారు. దాదాపు 12వేల ఇళ్లకు మంచినీటి పైపులు లేవు. ప్రజలు ప్రైవేటు నీటి శుద్ధ కేంద్రాలకు రోజూ రూ.1.50 లక్షల ఖర్చు చేస్తున్నారు.

కాలనీలోని ఇళ్ల మధ్యలో నిలిచిన మురుగు

వీధి దీపాలు లేక..

శివారులో 15 కాలనీల్లో మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మణ్‌టాకీస్ ఏరియా కాలనీలో రహదారిపైనే మురుగు నిల్వ ఉంటుంది. దాంతో దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడే అవకాశం ఉందని కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. 27వ వార్డు కాలనీలో వీధి దీపాలు లేక ప్రజలు చీకటిలోనే జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి సమయంలో పాములు సంచరిస్తున్నాయి. గతంలో పాము కాటుకి ఒక వ్యక్తి మృత్యువాత పడ్డారు.

అభివృద్ధి చేస్తాం : – గంగిరెడ్డి, పురపాలక కమిషనర్ ఎమ్మిగనూరు

శివారు కాలనీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధ చేస్తున్నాం. వీధి దీపాల ఏర్పాటు, రోడ్లు, కాల్వలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం.

విద్యుత్తు సమయాల్లో మార్పులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కర్నూలు నుంచి గూడూరు సబ్ స్టేషన్‌కు వచ్చే 132 కేవీ లైను షిఫ్టింగ్ పనులు జరుగుతున్నందున శనివారం నుంచి విద్యుత్తు సరఫరా సమయాల్లో సర్దుబాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ ఈఈ జి.జేసన్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ ఏ సమయంలో ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, గ్రూప్ బీ సమయంలో ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళలకు కల్పించే ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వమే ఆదుకోవాలని సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండు చేశారు. శుక్రవారం మండల పరిధిలోని సుందరయ్య భవన్ సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ మండల కార్యదర్శి జీ.పి వీరన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గఫూర్ మియా, రంగస్వామి పాల్గొన్నారు.

(c) eenadu

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేసే ఒప్పంద ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒప్పంద ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మునిస్వామి, నాయకులు ఏవీరెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, మహేష్‌రావు, రాజా, గంగాంజనేయులు పాల్గొన్నారు.

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

వాము క్వింటా గరిష్ఠ ధర రూ.16,926

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వాము క్వింటా గరిష్ఠ ధర రూ.16,926 పలికింది. వేరుశనగకాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.7,100, ఆముదాలు రూ.6,139, వాము పొట్టు రూ.7,140, కందులు రూ.6,359, కందుల వడకలు రూ.4,000, ఉల్లి రూ.1,295, కొర్రలను రూ.2,940తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ?: గురురాఘవేంద్రనగర్, నిర్మల్‌నగర్‌లలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. పూడిక తొలగించి కాలువలను శుభ్రం చేయాలి. - అనిల్

?: శరీన్‌నగర్‌లో వీధికుక్కలు ప్రజలపై దాడిచేసి గాయపరుస్తున్నాయి. - స్థానికులు

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. త్వరలో వీధికుక్కలను పట్టిస్తాం. - నగరపాలక అధికారులు

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. కల్లూరు పట్టణ పరిధిలోని ఆరు వార్డుల్లో రూ.2.30 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. 32, 35వ వార్డుల పరిధిలోని చెన్నమ్మ కూడలి నుంచి ఏపీఐఐసీ కార్యాలయం వరకు రూ.90 లక్షలతో రహదారి విస్తరణ, 36వ వార్డు వై.జంక్షన్ నుంచి పెద్దపాడు వరకు రూ.25 లక్షలతో విభాగినులపై పచ్చదనం పెంపు పనులు, 30వ వార్డులో సుంకులమ్మ ఆలయం నుంచి హంద్రీనది వరకు రూ.49.95 లక్షలతో డిస్పోజబుల్ డ్రైన్, 37వ వార్డులో రూ.50 లక్షలతో మురుగు కాలువ, 41వ వార్డులో రూ.15 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి ఆమె భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిమళనగర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ విశ్వనాథ, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కమిషనర్ విశ్వనాథ

నగరం.. స్వచ్ఛతలో తిరోగమనం

○ పారిశుద్ధ్య నిర్వహణలో అధికారుల విఫలం
○ ఈసారీ మెరుగుపడని ర్యాంకు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : స్వచ్ఛ సర్వేక్షణ్ 2024- 25 పోటీల్లో కర్నూలు నగరపాలక సంస్థ గతేడాదితో పోలిస్తే మరింత వెనుకబడింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో దేశవ్యాప్తంగా 45వ ర్యాంకు వచ్చినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని పట్టణాల మధ్య స్వచ్ఛతలో పోటీతత్వాన్ని పెంచేందుకు కేంద్రం ఏటా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులు ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల్లో జనాభా ఆధారంగా వివిధ విభాగాల్లో పోటీలను నిర్వహిస్తోంది. పట్టణాభివృద్ధి, పరిశుభ్రత, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, చెత్త సేకరణ, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, వినియోగం, ప్లాస్టిక్ వాడకంపై నిషేధం, స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం, ఆన్‌లైన్ సేవలపై ప్రజలకు అవగాహన ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక బృందం క్షేత్రస్థాయిలో సర్వేచేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా ర్యాంకులను ప్రకటిస్తారు. ఈసారి ప్రకటించిన ర్యాంకులలో నగరపాలక కొంచెం వెనుకబడింది.

రోడ్డు పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

అభిప్రాయ సేకరణపై దృష్టేదీ..?

సంవత్సరం	ర్యాంకు
2021-22	77
2022-23	55
2023-24	32
2024-25	45

కర్నూలు నగరంలోని 52 వార్డుల పరిధిలో సుమారు 6.5 లక్షల జనాభా ఉంది. 1.20 లక్షలకు పైగా కుటుంబాలకు ఉన్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ర్యాంకు కోసం ఫిబ్రవరి, మార్చి నెలల్లో ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా ప్రజలు స్వచ్ఛతపై తమ అభిప్రాయాన్ని తెలపవచ్చు. చాలామంది నగర వాసులు తమ అభిప్రాయాన్ని తెలపలేదు. అధికారులు సైతం పట్టించుకోలేదు. ఫీడ్‌బ్యాక్ తీసుకునే సమయం ముగుస్తున్న సమయంలో మేల్కొన్న అధికారులు తిప్పలుపడి సంఖ్యను కాస్త పెంచుకున్నారు. క్షేత్రస్థాయిలో నగర వాసుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడంలో వెనుకపడ్డారు. ఫలితంగా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆశించిన మేర ర్యాంకు రాకపోవడం గమనార్హం.

అందరూ ఉన్నా.. కొరవడిన పర్యవేక్షణ

కర్నూలు నగరంలో ఎటుచూసినా పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఇంటింటి చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా జరగడం లేదు. చెత్త తొలగింపు కూడా అంతంతమాత్రంగానే ఉంది. వీధులు, ప్రధాన రహదారుల్లో చెత్త, వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి.

❒ నగరంలో సుమారు 1400 కి.మీ మురుగు కాలువలున్నాయి. కర్నూలు నగరపాలక పరిధిలో రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులు దాదాపు 1067 మంది ఉన్నారు. వీరితో పూడికతీగ కార్మికులు అదనంగా 200 మంది వరకు పనిచేస్తున్నారు.

❒ మలేరియా విభాగం కాకుండా 17 డివిజన్లకు 17 మంది పారిశుద్ధ్య తనిఖీదారులు, మేస్త్రీలు ఉన్నారు. వీరు క్షేత్రస్థాయిలో సరిగా పర్యవేక్షించని కారణంగా ఇంటింటి చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత, రహదారుల పరిశుభ్రత వంటి పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. ఫలితంగా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు కోసం నగర వాసుల నుంచి ఫీడ్‌బ్యాక్ అడుగుతున్నా సరిగ్గా స్పందించడం లేదు.

జాయింట్ ఎల్పీఎం సమస్యలు పరిష్కరించాలి

ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు మండలం ఉలిందకొండ, కొల్లంపల్లి తండా గ్రామాల్లో జాయింట్ ఎల్పీఎంల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. జాయింట్ ఎల్పీఎంలను విడదీసి భూములను ఆన్‌లైన్ చేయాలని కోరుతూ కల్లూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 85 మంది రైతులకు జాయింట్ ఎల్పీఎంలు ఇవ్వడం వల్ల రైతులు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని చెప్పారు. అనంతరం తహసీల్దారు ఆంజనేయులుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మద్దు, పుల రంగడు, మారన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కె.మార్కాపురం (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. కల్లూరు మండల పరిధిలోని కె.మార్కాపురం గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలతో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, తెదేపా నాయకులు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని దిగువపాడు, శివరామపురం గ్రామాల్లో కర్నూలు మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలన, సంక్షేమ పథకాల అమలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి ఈశ్వరయ్య, తెదేపా నాయకులు కృష్ణయాదవ్, రామచంద్రుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నాగరాజు, మధు, రాంబాబు, పద్మ, వెంకటపతినాయుడు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయండి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : రాయలసీమ జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నమయ్య జిల్లా రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి కోరారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డితో కలిసి శుక్రవారం కర్నూలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమ చేస్తానని సీఎం చంద్రబాబు ప్రకటించడం వరకు బాగానే ఉన్నా.. బంజరు భూములను సస్యశ్యామలం చేసేందుకు గండికోట, వెలిగల్లు, సిద్దేశ్వరం, ఆర్డీఎస్ తదితర ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. కర్నూలులో హైకోర్టు, న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మేయర్ బీవై రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెర్నేకల్ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఓర్వకల్లులోని జీవేశ్వరాలయంలో శుక్రవారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఖాజా బందేనవాజ్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : శ్రీచక్ర ఆసుపత్రిపై దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని ఐఎంఏ కార్యాలయంలో ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రామచంద్రనాయుడు, డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, అప్నా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్, ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవీశ్యామల, శ్రీచక్ర హాస్పిటల్ ఎండీ డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శ్రీచక్ర హాస్పిటల్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైద్యులకు రక్షణ కల్పించాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధిలోని గొందిపర్ల గ్రామానికి చెందిన ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థికసాయం చెక్కును కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న ఆయనకు సీఎం సహాయనిధి నుంచి రూ.2.22 లక్షల సాయం అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KURNOOL
O.S. No. 69/2024

Boya Pedda Ranganna S/o. B.C.Nallanna, Aged about 60 Years, Hindu, Business, R/o. H.No: 41-147, Kothapeta, Kurnool City, Mandal & District. -Plaintiff

Vs

V.Rama Krishnudu S/o Hanumanna, Aged about 56 years, Hindu, Business, R/o H.No: 76-111-46/2A/4, Raghavendra Nagar, Kurnool City, Kallur Mandal, Kurnool District. -Defendant

Summons

Where as the Plaintiff filed the above suit against the defendant seeking for recovery of amount due under suit promissory note, you the defendant hereby directed to appear before this Hon'ble Court or appear through an Advocate on your behalf to file your written statement and for trail with documents on 07-08-2025 at 10.30 A.M. without fail otherwise the matter will be settled, in your absense, by this Hon'ble Court.

Sd/- K.Uma Hanumantha Rao
Advocate, Kurnool. Cell: 94402 44246.

కాలువ పూడ్చేసి.. కష్టాలు మిగిల్చి

కల్లూరు పట్టణం పరిమళనగర్‌లోని అన్న క్యాంటీన్ సమీపంలో కొందరు మురుగు కాలువలో రాళ్లు వేసి పూడ్చేశారు. దీంతో మురుగు నీరు నిల్వ చేరుతోంది. భారీ వర్షాలు పడితే మురుగు, వర్షంనీరు ముందు కెళ్లే పరిస్థితి లేదు. సమీపంలోని జనావాసాలు జలమయమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక అధికారులు స్పందించి రాళ్లు తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

దారంతా బురద.. అడుగేయాలంటే వ్యథ

ఇటీవల కురిసిన వర్షానికి నగర శివారు కాలనీలైన అరుంధతినగర్ నుంచి అంబేడ్కర్ నగర్‌కు వెళ్లే రహదారి బురదమయంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా కంకర రాళ్లు వేశారు. రహదారి నిర్మాణం కోసం ఎర్ర మొరుసు కూడా తోలించారు. పనులు మాత్రం చేయకుండా వదిలేశారు. దీంతో వర్షం కురిసిన ప్రతిసారి ఈ రెండు కాలనీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

ప్రమాదాల మార్గం.. వాహనదారులకు నరకం

సంతోష్‌నగర్ సమీపంలోని ఆటోనగర్‌లో రహదారి గుంతలమయమైంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే గుంతల్లో నీరు నిలిచి మడుగులు ఏర్పడుతున్నాయి. నీటిలో గుంతల లోతును గుర్తించలేక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారికి మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ఆషాఢ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ, కుంకు మార్చనలు నిర్వహించారు. స్థానిక నెహ్రూనగర్ సత్యసాయి మందిర ఆవరణలోని మహాబలేశ్వర ఆలయంలో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో శాకంబరి అలంకరణ చేశారు. పలువురు మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కల్లూరు కన్యకాపరమేశ్వరి ఆలయం, పాతబస్తీలోని లలితాపీఠంలో కుంకుమార్చన జరిపించారు. లలితా సహస్ర నామావళి పఠించారు. సూర్యనారాయణస్వామి ఆలయంలోని మహాగౌరీ సన్నిధిలో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలు చేశారు.

లలితాపీఠంలో ప్రత్యేక అలంకరణ

ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు చర్యలు

అవగాహన కల్పిస్తున్న కర్నూలు రెండో పట్టణ పోలీసులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని విద్యాలయాలు, వసతిగృహాల వద్ద ఈవ్‌టీజింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ విక్రాంత్‌పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ ఆధ్వర్యంలో 11 ప్రత్యేక బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సీఐలు మహేశ్వరరెడ్డి, విజయలక్ష్మి ప్రత్యేక గస్తీని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు కర్నూలులో 64 మంది ఆకతాయిలను పట్టుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో మంత్రణం చేశామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యాలయాల సమీపంలో ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తమ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యాలయాలకు 100 గజాల వరకు సిగరెట్, బీడీ, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నిషేధమన్నారు. మహిళలు, విద్యార్థినులు ఏవైనా సమస్యలు ఎదురైతే డయల్ 112కు గాని శక్తి యాప్ లేదా శక్తి వాట్సప్ నంబరు 7993485111కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యతోనే సమాజంలో మార్పు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : విద్యతోనే సమాజంలో మార్పు తీసుకురాగలమని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు పేర్కొన్నారు. నగరంలోని కేకేభవన్‌లో ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు అధ్యక్షతన శుక్రవారం టి.సి.లక్ష్మమ్మ వర్ధంతి సభ నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'ప్రస్తుత సమాజంలో మహిళలు' అనే అంశంపై చర్చా వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టి.సి.లక్ష్మమ్మ మహిళలను చైతన్యపరుస్తూ.. వారి ఆర్థిక సాధికారత కోసం కృషి చేశారన్నారు. శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, పద్మ, అరుణమ్మ, ఆనంద్‌బాబు, గోపాల్, రాధాకృష్ణ, రాముడు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు

డాక్టరేట్ ప్రదానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని బీ.క్యాంపులో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కిశోర్ రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా పొందారు. డీఎల్ఎడ్ విద్యార్థి ఉపాధ్యాయుల భావోద్వేగ, సామాజిక పరిపక్వతలో వారి నైతిక తీర్పు ఎలా ఉంటుందనే అంశంపై ప్రొఫెసర్ డా.అక్తర్ పర్వీన్ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు.

మరమ్మతులు మరచి.. వృథాగా వదిలేసి

● నిర్వహణ లోపంతో దెబ్బతిన్న ఓపెన్‌జిమ్ పరికరాలు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ప్రజలకు ఆహ్లాదం పంచాలి.. వ్యాయామం చేసేలా ప్రోత్సహించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో.. నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన బహిరంగ వ్యాయామశాలలు (ఓపెన్ జిమ్‌లు) నిర్వహణ లోపంతో ప్రజలకు ఉపయోగపడటం లేదు. ఒక్కో జిమ్ ఏర్పాటుకు రూ.లక్షల్లో నిధులు వ్యయం చేశారు. డబ్బు ఖర్చు పెట్టే వరకే తమ బాధ్యత తర్వాత వాటితో సంబంధం లేదన్నట్లు అధికారులు వాటి నిర్వహణను గాలికొదిలేశారు. దీంతో చాలా పరికరాలు దెబ్బతిన్నాయి. నిధులు ఖర్చయినా ప్రయోజనం లేకుండాపోతోందని ప్రజలు నిట్టూరుస్తున్నారు.

★ కర్నూలు నగరంలోని 52 వార్డుల పరిధిలో ఉద్యానవనాల ఏర్పాటు కోసం 150కు పైగా స్థలాలు కేటాయించారు. వీటిలో 50 చోట్ల మాత్రమే పార్కులను అభివృద్ధి చేశారు. వీటి నిర్వహణ కూడా అధ్వానంగా ఉంది.

★ పార్కులకు వచ్చే ప్రజలు వ్యాయామం చేసేందుకు వీలుగా సుమారు 35 చోట్ల ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.2 కోట్ల నిధులు వెచ్చించారు.

రామలింగేశ్వర్‌నగర్‌లో పక్కన పడేసిన పరికరాలు

పాడైపోతే పట్టించుకోరు

ప్రస్తుతం చాలాచోట్ల పరికరాలు పాడయ్యాయి. రామలింగేశ్వర్‌నగర్, సీతారాంనగర్, బీక్యాంపు తదితర ప్రాంతాల్లో విరిగిపోయిన వాటిని బాగు చేయించకుండా వదిలేశారు. చిన్న చిన్న మరమ్మతులు చేయిస్తే చాలావరకు పరికరాలు ఉపయోగపడతాయి. అయినాసరే అధికారులు వాటిపై దృష్టిపెట్టడం లేదు. దీంతో నగరవాసులు వ్యాయామానికి దూరమవుతున్నారు.

సంక్షిప్త సమాచారం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా మహిళా ఉద్యమ నేత టీసీ లక్ష్మమ్మ ఆశయాలను కొనసాగించాలని సీఐటీయూ, ఐద్వా నాయకులు పిలుపునిచ్చారు. నగరంలో శుక్రవారం టీసీ లక్ష్మమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చెప్పారు. మాధవనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నగరంలోని డ్వామా కార్యాలయంలో శుక్రవారం నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ (ఎన్ఎల్ఎం) సభ్యులు పీడీ వెంకటరమణతో సమావేశమయ్యారు. ఉపాధిహామీ పనుల్లో గుర్తించిన అంశాలపై పీడీతో సమీక్షించారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. సమావేశంలో ఎంపీడీవో జీవీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : విధుల్లో అలసత్వం వహించిన ఐదుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఐదుగురు శానిటేషన్ కార్యదర్శులకు నగరపాలక సంస్థ అధికారులు షోకాజ్‌నో టీసులు జారీ చేశారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : తల్లిదండ్రులు, భార్య మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదన్న మనస్తాపంతో ఓర్వకల్లులోని పెండేకంటినగర్‌కు చెందిన షేక్ మౌలాలి (36) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సునీల్‌కుమార్ తెలిపారు. భార్య అఫ్సానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

53వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Union Bank of India
1st Floor, Ucon Plaza, Park Road, Kurnool.
ఖాతాదారులకు అమూల్యమైన సేవలందిస్తూ 52వ సం॥ పూర్తి అయిన సందర్భంగా మేనేజర్ గార్కి మరియు సిబ్బందికి ఇవే మా వార్షికోత్సవ శుభాకాంక్షలు...

Naroju Shankara Chary
Senior Manager (Branch Head)
Carrier ROYAL
AIRCONDITIONING & REFRIGERATION, Kurnool. Cell: 9849796071.

53వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Union Bank of India
1st Floor, U-Con Plaza, Park Road, Kurnool.

Naroju Shankara Chary
Senior Manager (Branch Head)
ఖాతాదారులకు అమూల్యమైన సేవలందిస్తూ.. 52వ సం॥ పూర్తి అయిన సందర్భంగా మేనేజర్ గారికి మరియు సిబ్బందికి ఇవే మా వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ఆదర్శ విద్యా సంస్థలు కర్నూలు

53వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Union Bank of India
1st Floor, U-Con Plaza, Park Road, Kurnool.

ఖాతాదారులకు అమూల్యమైన సేవలందిస్తూ.. 52వ సం॥ పూర్తి అయిన సందర్భంగా మేనేజర్ గారికి మరియు సిబ్బందికి ఇవే మా వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Naroju Shankara Chary
Senior Manager (Branch Head)
రవీంద్ర విద్యా సంస్థలు కర్నూలు

(c) eenadu

ఉచిత ఇసుకకు రెక్కలు

● డోన్‌లో అనధికారిక నిల్వలు ● అధిక ధరకు విక్రయం

డోన్, న్యూస్‌టుడే: ఉచిత ఇసుక వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. తుంగభద్ర తీరం వెంట కె. శింగవరం, ఈర్లదిన్నె, పల్‌దొడ్డి, ముడుమాల, కొత్తకోట, కౌతాళం మండల పరిధిలో పలు చోట్ల ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కౌతాళంలో ఓ పెన్, సి. బెళగల్ మండలంలో డీసిల్టింగ్ పద్ధతిలో ఇసుక తీస్తారు. డోన్ పట్టణ పరిధిలో ఎక్కడా రీచ్‌లు లేవు. . నిల్వ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయలేదు.. దీన్ని వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకొన్నారు. పట్టణానికి సమీపంలో ఉన్న అనంతపురం జిల్లా తాడిపత్రిలోని ఇసుక రీచ్‌ల వద్ద ఉచితంగా తీసుకొస్తున్నారు. టిప్పర్లలో తెచ్చి కంబాలపాడు సర్కిల్ సమీపంలో పెద్దఎత్తున నిల్వ చేసుకొంటున్నారు.

కంబాలపాడు సర్కిల్ సమీపంలో ఇసుక నిల్వలు

టిప్పర్లలో తెచ్చి.. ట్రాక్టర్ లెక్కన అమ్మి

డోన్ పట్టణానికి చెందిన కొందరు తాడిపత్రి నుంచి టిప్పర్లలో తీసుకొస్తున్నారు. అక్కడ ఒక టిప్పర్‌కు రూ.13 వేల చొప్పున చెల్లిస్తున్నారు. ఇక్కడ పట్టణ సమీపంలో నిల్వ చేసి ట్రాక్టర్ లెక్కన విక్రయిస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుకను రూ.2500 నుంచి రూ.3 వేలకు విక్రయిస్తున్నారు. ఒక టిప్పర్‌లో ఐదు ట్రాక్టర్ల వరకు ఇసుక వస్తుంది. నిత్యం అక్కడ వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇసుక నిల్వలపై రెవెన్యూ సిబ్బందికి ఇటీవల సమాచారం అందటంతో తనిఖీలకు వెళ్లారు. వ్యాపారులు బెదిరింపులకు దిగారు. ఇసుకను స్వాధీనం చేసుకుంటే ఎలా పనిచేస్తారో చూస్తామంటూ ఓ వ్యాపారి హుకుం జారీ చేయడం గమనార్హం. ''డోన్ సమీపంలో ఇసుక నిల్వలపై అధికారికంగా అనుమతుల్లేవు.. సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించి పరిశీలన చేయించి చర్యలు తీసుకుంటామని'' ఆర్డీవో నరసింహులు తెలిపారు.

వాగుల్లో తెచ్చి..

గృహ అవసరాల నిమిత్తం వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చని ప్రభుత్వం ప్రకటించింది. అందుకు గనులు, భూగర్భ శాఖ రూపొందించిన ఏపీ శాండ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఊరు దాటి వెళ్లే వాహనాలను తహసీల్దారు, ఎంపీడీవో, ఎస్సై పర్యవేక్షించాలి. ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుకను తీసుకెళ్తే జరిమానా విధించొచ్చు. క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడంతో అక్రమార్కులు గృహ అవసరాల పేరుతో నదులు, వాగులు, వంకల్లో ఇసుకను తవ్వి ఊరు దాటిస్తున్నారు. ట్రాక్టరు ఇసుక రూ.1,500-2,500, రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇది బహిరంగంగా జరుగుతున్నా సచివాలయ ఉద్యోగుల నుంచి గనులు, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారుల వరకు ఎవరూ పట్టించుకోవడం లేదు.

గోడ దాటితే గోడు తప్పదు

బనగానపల్లి పట్టణ శివారులోని అవుకుకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్సార్బీసీ కాల్వపై ఏర్పాటు చేసిన వంతెన రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్వలో పడిపోయే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

మల్లన్న భద్రతకు మసక

● తరచూ హుండీల్లో చేతివాటం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో నిఘా కళ్లు మసక బారాయి. తరచూ చోరీలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఆలయ భద్రతకు వైపులు సెక్యూరిటీ సిబ్బంది, హోంగార్డులు, ఆర్మ్‌డ్ పోలీసులు, ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారు. వీరందరిని సమన్వయం చేసి పని చేయించడానికి ముఖ్య భద్రతాధికారి(చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్) పోస్టును దేవాదాయ శాఖ మంజూరు చేసింది. కొన్నేళ్ల పాటు ఆ పోస్టును భర్తీ చేసి నిర్వహణ చేపట్టారు. ఈ కుర్చీని గత మూడేళ్ల నుంచి ఖాళీగా ఉంచడంతో పట్టించుకునేవారు లేకుండాపోయారు.

ట్రాఫిక్ విధులకే హోంగార్డులు

● శ్రీశైల క్షేత్ర పరిధిలో మొత్తం 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని పరిశీలించేందుకు ఈవో కార్యాలయం పక్కనే కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. దీని బాధ్యత సెక్యూరిటీ గార్డులకు అప్పగించారు. అక్కడ హోంగార్డులను నియమించకపోవడం లోపభూయిష్టంగా కనిపిస్తోంది.

విభాగం	పనిచేస్తున్న వారు
సెక్యూరిటీ గార్డులు	200
సెక్యూరిటీ సూపర్‌వైజర్లు	5
హోంగార్డులు	40
ఎస్పీఎఫ్ పోలీసులు	10
ఏఆర్ కానిస్టేబుళ్లు	6

● స్వామి అమ్మవార్ల ఆలయ ప్రాంగణాలు, క్యూలైన్లపైన నిఘా పెట్టాల్సి ఉండగా, నైపుణ్యం తక్కువగా ఉండే సెక్యూరిటీ గార్డుల వల్ల ఆలయంలో జరిగే దొంగతనాలను సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ● పోలీస్ శాఖలో శిక్షణ పొంది వచ్చిన హోంగార్డులను కేవలం క్షేత్ర పరిధిలోని పలు ప్రదేశాల వద్ద ట్రాఫిక్ విధులకు వినియోగించుకుంటున్నారు.

పర్యవేక్షణ ఖాళీ

● శ్రీశైల దేవస్థానంలో ముఖ్యభద్రతాధికారి(సీఎస్‌వో) పోస్టును మూడేళ్ల నుంచి ఖాళీగా ఉంచారు. డీఎస్పీ స్థాయి అధికారిని నియమించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ హోదా కలిగిన వారు ఆసక్తి చూపడం లేదు. డీఎస్పీ అధికారిని నియమించాలని కొందరు ఈవోలు మొండిపట్టు పట్టడంతో అతీగతి లేకుండా పోయింది. ప్రస్తుతం పర్యవేక్షకుడి హోదా అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ● ఆలయంలో పనిచేసే ఆర్మ్‌డ్, ఎస్పీఎఫ్, హోంగార్డులు, సెక్యూరిటీ గార్డులకు షిఫ్టుల వారీగా రోల్ కాల్ నిర్వహిస్తుంటారు. రోల్ కాల్‌లో భద్రత సిబ్బంది విధులకు హాజరు కావడమే కాకుండా, డ్యూటీ పాయింట్‌లో ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నది హెచ్చరిస్తుండాలి. మొక్కుబడిగా రోల్‌కాల్ జరుతుండటం లోపాలకు తావిస్తోంది. ● ఆలయ ప్రాంగణంలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు తక్కువగా ఉన్నాయి. లగేజీ స్కానర్ పనిచేయడం లేదు. మెటల్ డిటెక్టర్లు, స్కానర్లను ఏర్పాటు చేయాలి.

ఆలయ క్యూకాంప్లెక్స్‌లో పనిచేయని స్కానర్

విస్తుగొలుపుతున్న విద్యాధర్ లీలలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : మల్లికార్జునస్వామి ఆలయంలో హుండీ నగదు దొంగిలించిన ఒప్పంద పరిచారకుడు హెచ్. విద్యాధర్ లీలలు విస్తుగొలుపుతున్నాయి. ఈనెల 16న స్వామివారి ఆలయంలోని హుండీ నుంచి రూ.24,220 దొంగిలిస్తూ పట్టుబడ్డారు. ఈనెల 4వ తేదీ నుంచి రోజు మార్చి రోజు హుండీ సొమ్మును స్వాహా చేసినట్లు సమాచారం. నిత్యం వేకువజామున పర్యవేక్షకుడు లేదా ఇన్‌స్పెక్టర్‌తోపాటు అర్చకులు కలిసి ఆలయ ద్వారాలు తెరవాల్సి ఉంటుంది. హెచ్. విద్యాధర్‌కు పెత్తనం ఇవ్వడంతో ఆలయ అధికారుల కంటే ముందుగా వచ్చి ద్వారాలు తెరిచి హుండీ నగదు తస్కరించినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 3 గంటలకు ద్వారాలు తెరవాల్సి ఉండగా.. రాత్రి 2.15 గంటల తర్వాత నుంచే ద్వారాలు తెరిచి చోరీకి పాల్పడుతున్నట్లు తేలిసింది. చాలా రోజుల నుంచి ఈ తతంగం జరుగుతున్నప్పటికీ పసిగట్టలేకపోవడం గమనార్హం. అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తే దొంగతనం జరిగిన తీరు, ఆలయ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించే వారి అలసత్వం మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మిడుతూరు: భారీ వర్షం కురవడంతో ప్రధాన రహదారిపై పారుతున్న నీరు

ఆరుతడి

జిల్లాలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు 708.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, ప్యాపిలి మినహా అన్ని మండలాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా ఆత్మకూరులో 62.4 మి.మీ., అత్యల్పంగా డోన్ మండలంలో 1.8 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.

– న్యూస్‌టుడే, నంద్యాల వ్యవసాయం

ప్రయాణికుల నెత్తిన ప్రమాదం

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమంటారు. కానీ, ప్రయాణ ప్రాంగణమే ప్రమాదం అన్నట్లుంది ఇక్కడి పరిస్థితి. నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండు పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడు ఊడి పడుతుందో తెలియని దుస్థితి. పైకప్పు దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

– ఈనాడు, నంద్యాల, నందికొట్కూరు, గ్రామీణం.

రూ.2.13 కోట్లు పక్కదారి

● రుద్రవరం సర్పంచితో సహా బాధ్యులపై చర్యలకు ఆదేశాలు

ఈనాడు, నంద్యాల: ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం గ్రామానికి కేటాయించిన నిధుల్లో రూ.2.13కోట్లను పక్కదారి పట్టించినట్లు అధికారుల విచారణలో నిగ్గుతేలింది. వైకాపాకు చెందిన గ్రామ సర్పంచి బైరి విజయలక్ష్మి తరఫున ఆమె భర్త బైరి బ్రహ్మం పర్యవేక్షించేవారని, పంచాయతీలో పనిచేసిన ఉద్యోగులు ఆయన సూచనల మేరకే పనిచేసేవారని గతంలో కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి కేటాయించిన నిధులను నిబంధనలకు విరుద్ధంగా వెచ్చిస్తున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. దీంతో అధికారులు విచారణ చేయగా పంచాయతీ సాధారణ నిధులతో చేపట్టిన పలు పనులకు తీర్మానాలే చేయలేదని, బిల్లులు కూడా పెట్టలేదని, కొన్ని పనులకు నకిలీ బిల్లులు పెట్టారని తేలింది. గ్రామంలో కబేళా, వారాంతపు సంత, దినసరి మార్కెట్ వేలాలకు సంబంధించి పంచాయతీకి రావాల్సిన మొత్తాలు రాలేదని గుర్తించారు. 14, 15 ఆర్థిక సంఘాల నిధులను కూడా నిబంధనలకు విరుద్ధంగా వెచ్చించారని తేల్చారు. కొన్ని పనులు చేయకుండానే చేసినట్లు చూపారని, కొలతల పుస్తకాల్లో కూడా వివరాలు నమోదు చేయలేదని నిర్ధారించారు. 2021వ సంవత్సరం జూన్ ఒకటో తేదీ నుంచి ప్రస్తుత సంవత్సరం మార్చి 31వ తేదీన కేటాయించిన నిధుల్లో మొత్తం రూ.2.13కోట్లను దుర్వినియోగం చేశారని నిగ్గు తేల్చారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.సుబ్బారావు ఆయా అక్రమాలకు బాధ్యుడని ప్రాథమికంగా తేల్చారు. దుర్వినియోగం అయిన నిధులను రాబట్టడానికి, అక్రమాలను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి జిల్లా ఆడిట్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారిలతో కమిటీ వేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ వి.ఆర్.కృష్ణతేజ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆమేరకు కమిటీ వేయాలని సూచించారు. ఆయా అక్రమాలకు సంబంధించిన రికార్డులను, పత్రాలను కమిటీతో పరిశీలన చేయించాలని ఆదేశించారు. గ్రామ సర్పంచితో సహా తప్పిదాలకు బాధ్యులైన అందరినీ గుర్తించాలని సూచించారు.

పండ్ల తోటలకు ఉపాధి గొడుగు

ఇప్పటి వరకు ఉపాధి హామీ పనుల్లో మట్టి పనులకు ప్రాధాన్యమిచ్చిన అధికారులు పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించారు. రైతుల పొలాలు, చెరువు గట్లు, ఖాళీ స్థలాలు, రహదారుల ఇరువైపులా మొక్కలు నాటాలని ప్రణాళిక రూపొందించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9,000 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాలని డ్వామా లక్ష్యంగా నిర్ణయించుకుంది. కర్నూలు జిల్లాలో 4,500 ఎకరాలు, నంద్యాలలో 4,500 ఎకరాల్లో పెంచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ జాబితాలో కొబ్బరి, మామిడి, నిమ్మ, జామ, చీనీ, సపోటా, నేరేడు, మునగ తోటలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని 53 మండలాల్లో తోటల సాగు లక్ష్యంగా నిర్ణయించుకున్నా. . మెట్ట ప్రాంతాల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

ఎకరానికి 60 మొక్కలు

● డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లి, కోవెలకుంట్ల, రుద్రవరం, ఆత్మకూరు, మిడుతూరు, కొత్తపల్లె, మహానంది, పాణ్యం, గడివేముల, సంజామల, పత్తికొండ, కృష్ణగిరి, వెల్దుర్తి, నందవరం, చిప్పగిరి, ఆస్పరి, దేవనకొండ, హాలహర్వి, పెద్దకడబూరు, సి.బెళగల్, గూడూరు తదితర మండలాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

● ఎకరానికి 60 మొక్కల చొప్పున నాటనున్నారు. మొక్కలను ప్రభుత్వ నర్సరీల ద్వారా తెప్పిస్తారు. ప్రభుత్వం ఇప్పటికే ధరలు నిర్ణయించింది. మామిడి, కొబ్బరి, చీనీ, దానిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నాయి. మునగ సాగుకు విత్తనాలను సిద్ధంగా ఉంచారు.

మామిడి మొక్కలు

నీటి వనరుల గట్లపై..

గ్రామాల్లోని చెరువులు, జలాశయాల గట్లపైన కొబ్బరి మొక్కల పెంపకానికి ప్రణాళికలు రూపొందించారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల వివరాలు సేకరించి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 100 చొప్పున ఎకరాల్లో అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఒక్కో 50 కి.మీ. పొడవునా రహదారుల వెంట నీడనిచ్చే మొక్కలు పెంచనున్నారు. ఒక్కొక్క జిల్లాలో 30 సంస్థల్లో పండ్ల మొక్కలు పెంచనున్నారు. చుట్టూ ప్రహరీ ఉండి రక్షణకు అనువుగా ఉండే ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో వీటిని పెంచనున్నారు.

మొక్క	ధర (రూ.ల్లో)
మామిడి	45
చీనీ	40
దానిమ్మ	40
కొబ్బరి	90
మునగ (విత్తనాలు)	08

మహిళా సంఘాలకు బాధ్యతలు

మొక్కల సంరక్షణ బాధ్యతను స్వయం సహాయక సంఘాల సభ్యులకు అప్పగించాలని నిర్ణయించారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాధ్యతలను ఉపాధి పథకం సహకారంతో వారే చూస్తారు. కొబ్బరి చెట్ల దిగుబడి వచ్చిన తర్వాత వాటిపై వచ్చే ఆదాయాన్ని ఆయా సంఘ సభ్యులందరికీ వర్తించేలా ప్రణాళికలు రూపొందించారు.

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు ఉచిత సేవలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గనియా వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వైద్యాధికారులతో డీడీసీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐవీఆర్ఎస్, మెడికల్ ఆడిట్ కేసులను సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేసిందన్నారు. రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే అపరాధ రుసుం విధించి ఆసుపత్రి లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ, డీసీహెచ్‌ఎస్ డా.ఒ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయకర్త డా.వై.రూపేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

అనర్హుల చెట్టాపట్టాలు

☛ 2,609 మందికి పంపిణీ

నంద్యాల గ్రామీణ న్యూస్‌టుడే : ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నామంటూ గత వైకాపా పాలకులు ఆర్భాటం చేశారు.. పేదలకు ఇళ్ల స్థలాల ముసుగులో అక్రమాలకు పాల్పడ్డారు.. గూడు లేక అల్లాడుతున్న వేలాదిమంది పేదలను గాలికొదిలేశారు. 2,609 మంది అనర్హులకు పట్టాలు కట్టబెట్టారు. కర్నూలు జిల్లాలో 349 గ్రామాల పరిధిలో 537 కాలనీల్లో 1,29,620 ప్లాట్లు వేశారు. 75,562 మందికి పట్టాలు అందజేశారు. ఇందులో 921 మంది అనర్హులుగా తేలింది. మరో 22 మంది విచారించాల్సి ఉంది. నంద్యాల జిల్లాలో 327 గ్రామాల పరిధిలో 589 కాలనీల్లో 92,151 ప్లాట్లు వేశారు. 55,286 మందికి ఇంటి పట్టాలు ఇవ్వగా 1,688 మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించారు.

స్థలాల పంపిణీలో మాయాజాలం

■ అప్పటికే సొంత భవనాలు ఉన్న వారికి పట్టాలిచ్చారు. వైకాపా ఎమ్మెల్యేల సిఫార్సు ఉంటే చాలు అధికారులు కళ్లు మూసుకుని స్థలాలు కట్టబెట్టారు. సొంత ఇళ్లు కలిగున్న వారికి, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించే వారు, స్థానికేతరులు, అవివాహితులు, సంపన్న వర్గాలు, దీర్ఘకాలికంగా వలస వెళ్లినవారికీ పట్టాలిచ్చేశారు.

■ ఉమ్మడి జిల్లాలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు 2020లో ఇళ్లు మంజూరు చేశారు. వీరిలో 63,622 మంది ఐదేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టకపోవడం గమనార్హం. కర్నూలు జిల్లాలో 49,429 ప్లాట్లు, నంద్యాలలో 36,865 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి.

పట్టాలు పొందిన వారిలో అనర్హులు	కర్నూలు	నంద్యాల
సొంత ఇళ్లు, స్థలాలు ఉన్నవారు	318	460
ప్రభుత్వ ఉద్యోగులకు	154	142
నాలుగు చక్రాల వాహనం కలిగిన వారు	59	57
దీర్ఘకాలికంగా వలస వెళ్లిన వారు	40	75
ఇతర కారణాలు	353	954

■ కర్నూలు జిల్లాలో 72,946 మంది లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ పట్టాలు తీసుకున్నారు. వీరిలో 45,444 మంది ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టక పోవడం గమనార్హం. నంద్యాల జిల్లాలో 31,947 మందికి రిజిస్ట్రేషన్ చేయించిన పట్టాలు పంపిణీ చేశారు. వీరిలో 18,178 మంది పునాదులే వేయలేదు.

భూ సేకరణలోనూ అడ్డదారులే

■ కాలనీలకు కర్నూలు జిల్లాలో 2,182.5 ఎకరాలు, నంద్యాలలో 1,528.165 ఎకరాలు సేకరించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో రెండు విడతల్లో 143 గ్రామాల్లో 1,034.85 ఎకరాలకు రూ.153.43 కోట్లు వెచ్చించారు.

■ రైతుల దగ్గర తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి.. ప్రభుత్వానికి అధిక మొత్తానికి విక్రయించి సొమ్ము చేసుకున్నారు. బీడు భూములు కారుచౌకగా కొనుగోలు చేసి లక్షలాది రూపాయలు జేబులో వేసుకొన్నట్లు.. ఇందుకు రెవెన్యూ అధికారులు సహకరించినట్లు ప్రాథమిక అంచనాకొచ్చారు.

■ ఆదోని, నందికొట్కూరు, ఆలూరు, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, మంత్రాలయంలో భూ దందా జరిగినట్లు సర్వేలో తేలింది.

■ కర్నూలు మండలం పి.రుద్రవరం. నగరానికి 16 కి.మీ ఉంటుంది. అక్కడ 430 ఎకరాలు సేకరించారు. అందులో 54 ఎకరాలు ప్రభుత్వ భూమి.. మిగిలింది డి.పట్టా. అంతా కొండ ప్రాంతం.. అయినా భూ సేకరణకు ఎకరా రూ.18 లక్షల చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. వైకాపా నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి పర్సంటేజీల రూపంలో సుమారు రూ.6 కోట్ల వరకు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

బటన్ నొక్కి నీటిని విడుదల చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జయసూర్య

రాయలసీమను రతనాలసీమగా మార్చుతాం

పాములపాడు, న్యూస్‌టుడే: కమీషన్ల కోసం కాకుండా ప్రజల కోసం పని చేసేదే తెదేపా ప్రభుత్వమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన పూజలు నిర్వహించారు. బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ నుంచి గాలేరు నగరి సుజల స్రవంతి కాల్వకు నీటిని విడుదల చేశారు. కృష్ణా జలాలకు సారె సమర్పించి జలహారతి ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ..నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో మొదలుకొని నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెదేపా ప్రభుత్వంలోనే ప్రాజెక్టుల అభివృద్ధి జరిగిందన్నారు. గోరుకల్లు ప్రాజెక్టు 2014-19 చంద్రబాబు హయాంలోనే రూ.300 కోట్లతో పూర్తి చేశామన్నారు. 6 టీఎంసీలతో మొదలు పెట్టి 12 టీఎంసీల నిల్వ వరకు పెంచిన ఘనత బాబుకే దక్కుతుందన్నారు. గోరుకల్లు, అవుకు, కడప గండికోట రిజర్వాయర్లను నింపి.. ప్రతి ఎకరాకు నీరందించి రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చంద్రబాబు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్డీవో నాగజ్యోతి, జలవనరుల శాఖ ఎస్ఈ కబీర్‌బాషా, మండల అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న కోవెలకు పురాతన పద్ధతుల్లో మరమ్మతులు

ఈనాడు, నంద్యాల : శ్రీశైల మహాక్షేత్రంలోని పలు నిర్మాణాల పైకప్పు లీకేజీలను అరికట్టడానికి పురాతన పద్ధతుల్లో మరమ్మతులు చేస్తున్నారు. ఇందులో భాగంగా కరక్కాయ, బెండకాయ, సున్నం, బెల్లం, అరబిక్ చెట్టు జిగురును పెద్దపెద్ద తొట్లలో నానబెట్టి మిశ్రమాన్ని తయారుచేస్తున్నారు. ఆ మిశ్రమాన్నే కాంక్రీట్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తారు. పుణెకు చెందిన వెంకటేశ్వర ఛారిటబుల్, రెలీజియస్ ట్రస్టు ప్రతినిధుల పర్యవేక్షణలో పలువురు కార్మికులు ఆ మిశ్రమాన్ని తయారుచేస్తున్నారు. ఆ మిశ్రమాన్ని మరికొన్ని రోజులు నానబెట్టిన తర్వాత పైకప్పునకు కాంక్రీట్ మాదిరిగా వేయనున్నారు.

పురాతన పద్ధతుల్లో కాంక్రీటుకు ప్రత్యామ్నాయంగా తయారుచేసిన మిశ్రమం

అధనపు వెలుగులు

☛ లోడు పెంపునకు 7,673 మంది దరఖాస్తు
☛ విద్యుత్తుశాఖకు రూ.1.26 కోట్ల ఆదాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఆ శాఖ 50 శాతం రాయితీ ప్రకటించడంతో వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించింది. మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానించింది. పెద్ద సంఖ్యలో వినియోగదారులు ముందుకొచ్చారు. నిర్ణీత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 7,673 విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించి 10,427 కిలోవాట్ల అదనపు లోడు పెంచాలంటూ రూ.1,26,11,850 మేర నగదు జమ చేశారు.

నియంత్రికల ఏర్పాటుకు మార్గం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ అదనపు లోడు రుసుం విధిస్తున్నారు. దీంతో కొందరు వినియోగదారులు పునఃపరిశీలనకు వినియోగదారులు అర్జీలు సమర్పిస్తున్నారు. మరి కొందరు రుసుం చెల్లించడంలో ఆలస్యం చేస్తున్నారు. ఈ కారణాలతో అదనపు లోడు తట్టుకునేలా అధిక సామర్థ్యమున్న నియంత్రికల ఏర్పాటు చేసేందుకు నిధులు కొరత వేధిస్తోంది. తాజాగా దరఖాస్తు రుసుముల రూపంలో నిధులు సమకూరడంతో నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు అవసరమైన చోట్ల నూతన నియంత్రికలు ఏర్పాటు చేయనున్నారు.

జిల్లా	సర్వీసులు	అదనపు లోడు (కిలోవాట్లు)	ఆదాయం (రూ.ల్లో)
కర్నూలు	2,408	3,471	42,30,850
నంద్యాల	5,265	6,956	83,81,000



రాయితీతో పెరిగిన స్పందన

ఇళ్లలోని ఫ్యాన్లు, ఏసీలు, టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఇతర పరికరాలకు వినియోగిస్తున్న విద్యుత్తు ఆధారంగా లోడు అంచనా వేసి దాన్ని కిలోవాట్లలో లెక్కిస్తారు. కిలోవాట్‌కు విద్యుత్తు శాఖకు సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, దరఖాస్తుకు రూ.50, డెవెలప్‌మెంట్ ఛార్జీగా రూ.2 వేలు చెల్లించాలి. అంటే అదనంగా కిలోవాట్ విద్యుత్తు పొందాలంటే రూ.2,250 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే డెవలప్‌మెంట్ ఛార్జీలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఒక్కో కిలోవాట్‌కు రూ.1250 చొప్పున వసూలు చేశారు. ఎంత అదనపు లోడు క్రమబద్ధీకరించుకున్నా 50 శాతం రాయితీ ఇచ్చారు. దీంతో చాలామంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి రుసుము చెల్లించారు.

● దీనికితోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూర్యఘర్ పేరుతో సౌర ఫలకాల ఏర్పాటుకు ప్రోత్సాహకం ఇస్తోంది. ఈ పథకం కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకునే వారు ఇంట్లో విద్యుత్తు లోడు ఎన్ని కిలోవాట్లు ఉంటే అంతే సామర్థ్యంతో సౌర విద్యుత్తు యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌భవన్ సెంటర్‌లో ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, జులై 19న), రేపు(ఆదివారం, జులై 20న) ఉదయం 9 గంట నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు. ★ ఈ ఆఫర్‌లో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు (చివరి తేదీ జులై 24 వరకు) అందుబాటులో ఉన్నాయి.

మరిన్ని వివరాలకు 91543 66099 & 80080 02165

నేత్రపర్వంగా పల్లకిసేవ

కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు

నందవరం(బనగానపల్లె గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఘనంగా పల్లకిసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అలంకరించిన పల్లకిలో ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులున్నారు.

కస్తూర్బా బాలికలు.. బాక్సింగ్‌లో ఛాంపియన్‌లు

బాక్సింగ్‌లో సాధన చేస్తూ..

☛ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన

ఆలూరు, న్యూస్‌టుడే: వారంతా పల్లె విద్యార్థినులు. అయితేనేం ప్రతిభలో సాటిలేరు. చదువులో ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే.. ఆటపోటీల్లోనూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు. ఆలూరులోని కస్తూర్బా విద్యాలయం బాలికలు బాక్సింగ్‌లో సత్తా చాటుతున్నారు. ప్రిన్సిపల్ సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన ప్రోత్సాహంతో ప్రతిభ చూపుతున్నారు. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా క్రీడా పోటీల్లో హేమమాలిక, హేమశ్రీ, ఉషా, పుష్ప శ్రావణి, పద్మావతి, సుమలత సత్తా చాటారు. ఉషా, హేమశ్రీ బంగారు, సుమలత, హేమమాలిక, పద్మావతి వెండి, పుష్ప శ్రావణి కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.

సాధనతో సత్తా చాటుతూ..

విద్యార్థినులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణిస్తున్నారు. పదో తరగతి చదువుతున్న హేమశ్రీ ఇప్పటికే నాలుగుసార్లు రాష్ట్ర స్థాయిలో, ఒకసారి జాతీయ స్థాయిలో పోల్గొంది. అక్టోబరులో కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ◆ పదో తరగతి చదువుతున్న హేమమాలిక సైతం మూడుసార్లు రాష్ట్ర, ఒకసారి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో మరోసారి పాల్గొననుంది. ఎనిమిదో తరగతి చదువుతున్న ఉషా కూడా జాతీయ స్థాయికి ఎంపికైంది.

శిక్షణపై ఆసక్తి

వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన శిక్షణలో విద్యార్థినులు బాక్సింగ్‌లో మెలకువలు నేర్చుకుంటున్నారు. విద్యార్థినులకు రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. బాలికలు సైతం ఆసక్తి చూపుతున్నారు. వ్యాయామ పోటీలు, క్రీడ టీచర్లు అందిస్తే.. మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని శిక్షకులు, బాలికలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఆరో తరగతి నుంచే: హేమశ్రీ, పదో తరగతి

అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని ఎర్రగుడి గ్రామం మాది. అమ్మానాన్న జ్యోతి, నాగేంద్ర. నాన్న గొర్రెలు కాస్తూ నన్ను చదివిస్తున్నారు. ఆరో తరగతి నుంచే బాక్సింగ్ నేర్చుకుంటున్నా. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటా. చదువుతోపాటు క్రీడల్లోనూ ఉన్నతంగా రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

క్రమం తప్పకుండా శిక్షణ - హేమమాలిక, పదో తరగతి

మాది కోడుమూరు మండలం కానాపురం గ్రామం. తల్లిదండ్రులు మద్దిలేటి, సుజాత వ్యవసాయం చేస్తూ.. నన్ను చదివిస్తున్నారు. ప్రిన్సిపల్ సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయిని సులోచన, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో బాక్సింగ్‌లో రాణిస్తున్నా. రోజూ పాఠశాలలో ఉదయం, సాయంత్రం బాక్సింగ్‌లో ఇచ్చే శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

పేదరికాన్ని రూపుమాపేందుకే 'పీ4'

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా ప్రభుత్వం పీ4 విధానాన్ని రూపొందించిందని మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ షాదీఖానాలో మార్గదర్శకుల అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పీ4 ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాలను మరోసారి పునః పరిశీలన చేసి మార్పులు, చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. వారిని మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆ కుటుంబాలను ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, సహాయ మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు, దాదోలు ఇలియాస్, పట్నశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

YEMMIGANUR MUNICIPALITY
E-Procurement Tender Notice No. 6/15th F.C.G.& General Fund - 2025-2026/E1, dt. 18-07-2025

మునిసిపల్ సాధారణ నిధులతో 13 పనులు గాను రూ. 47.35 లక్షలతో అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును. వివరములకు apeprocurement.gov.in నుండి పొందగలరు.

సం/- కమిషనరు, ఎమ్మిగనూరు పురపాలక సంఘం

SRISAILA DEVASTHANAM

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం, శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా

స్వల్పకాలిక ఇ-ప్రొక్యూర్మెంట్-కం-బహిరంగవేలం ప్రకటన (రెండవ పిలుపు)

ఆర్.సి.నం.సి2/444/2023, తేది 18.07.2025

శ్రీశైల దేవస్థానం హక్కు భుక్తములలోని ఈ క్రింద తెలిపిన ఐటమ్‌కు లైసెన్సు హక్కులు మంజూరు కొరకు తేదీ. 28-07-2025న ఉదయం గం. 11-00ల నుండి పరిపాలన భవనము నందు బహిరంగవేలం నిర్వహించబడును.

క్ర. సం	వివరములు	కొలతలు	లీజుకాలము	ధరావత్తు రూ.	Upset Price Permonth
1.	సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయముపై భాగమున డార్మెటరీ & రెస్టారెంట్ నిర్వహణ లైసెన్సు హక్కు	3491 Sft	స్వాధీనపరచిన తేది నాటి నుండి రెండు(2) సంవత్సరముల కాలపరిమితికి మాత్రమే	10,00,000/- D.D. మూడు (3) పోస్ట్ డేటెడ్ చెక్కులు & ఏదైనా గుర్తింపు కార్డు	5,50,000/-

ఆసక్తి గల వారు శ్రీయుత కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం పేరున ధరావత్తుగా డి.డి & 3 పోస్టు డేటెడ్ చెక్కులు మరియు గుర్తింపు కార్డు సమర్పించి పాల్గొనవచ్చును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు పాల్గొనుటకు వెబ్‌సైట్ www.apeprocurement.gov.in ను సందర్శించి పాల్గొనవచ్చును. ఇతర వివరముల కొరకు దేవస్థానం కార్యాలయ పనివేళలలో సెల్ నెం. 6300057600, 9441096182 & 8801192939 ను సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- యం.శ్రీనివాస రావు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ & కార్యనిర్వహణాధికారి.

इंडियन बैंक Indian Bank **ఇండియన్ బ్యాంక్**
इलाहाबाद ALLAHABAD
కడప శాఖ, ఫోన్ నెం. : 08562-241816
20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప, ఆం.ప్ర.

స్వాధీనత ప్రకటన (చరా మరియు స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) క్రింద

ఇందుమూలముగా, ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుకొనవలసిన సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60రోజుల లోపు నోటీసు తేది.07.04.2025 నాటికి తెలిపిన బకాయి రూ.7,40,04,742.00 (అక్షరాల ఏడు కోట్ల నలభై లక్షల నాలుగు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.08.04.2025 నాటి నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ బకాయిలతో పూర్తిగా తిరిగి చెల్లించమని మా కడప శాఖ కు చెందిన ఋణగ్రహీతలు

1. శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : శ్రీ పిట్టర్ మహబూబ్ పీరా
చిరునామా 1: 14533 డైమండ్ పార్క్ లేన్, కాన్రో, టెక్సాస్-77384 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
చిరునామా 2 : 10503, ఫ్లాక్సెన్ మనోర్ CT స్ప్రింగ్, TX, 77379 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
చిరునామా 3 : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001, ఆం.ప్ర.
చిరునామా 4: డి.నెం.2-17-1, జిఎమ్ టాకీస్, బనగానపల్లె, నంద్యాల జిల్లా-518124 ఆం.ప్ర.

2. శ్రీమతి షేక్ తహీరా బేగం కోగటం, భర్త : శ్రీ పిట్టర్ బద్రుద్దీన్
చిరునామా 1 : 14533 డైమండ్ పార్క్ లేన్, కాన్రో, టెక్సాస్-77384 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
చిరునామా 2 : 10503, ఫ్లాక్సెన్ మనోర్ CT స్ప్రింగ్, TX, 77379 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
చిరునామా 3 : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001,ఆం.ప్ర.
చిరునామా 4 : డి.నెం.2-17-1, జిఎమ్ టాకీస్, బనగానపల్లె, నంద్యాల జిల్లా-518124, ఆం.ప్ర.

వార్లను కోరుతూ తేది.08.04.2025 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి లభించిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.14-07-2025 న దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా ఋణం మొత్తం తేది.13-07-2025 నాటికి రూ.7,50,59,065/- (అక్షరాల ఏడు కోట్ల యాభై లక్షల యాభై తొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే) మరియు తేది.14-07-2025 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా కలిపి ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది.13.07.2025 నాటికి గల వివరములు దిగువ తెలుపబడినవి.

ఖాతా నెం.	పుస్తక బకాయి	జమకూడు వడ్డీ	అదనపు ఛార్జీలు	ఫీజుల / ఛార్జీలు/ ఎమ్.ఓ.బి	మొత్తం
7492034562	Rs.7,03,15,862.00	Rs.46,79,212.00	Rs.25,674.00	Rs.38,317.00	Rs.7,50,59,065

ఋణగ్రహీతలు చట్టంలో సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

మీలో 1వ వారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: నంద్యాల జిల్లా, బనగానపల్లి టౌన్, వార్డు నెం.2, సర్వే నెం.189/2 వద్ద ఖాళీ స్థలము శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.
స్థలము విస్తీర్ణం : ఎ.0-17 సెంట్లు లేదా 826.75 చ.గ.లు
హద్దులు : యస్‌యస్‌ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : పి.మహబూబ్ పీరా గారి నుండి దరఖాస్తుదారుడు కొనుగోలు చేసిన స్థలము, పడమర: మసూమ్ బాషా దర్గా రోడ్డు, ఉత్తరం : సర్కార్ రోడ్, దక్షిణం : జియమ్ సినిమా హాల్ ప్రహారీ గోడ.
హద్దులు : ఈవిఆర్ ప్రకారం : తూర్పు : దరఖాస్తుదారుని స్థలము, పడమర: రోడ్డు మసూమ్ బాషా దర్గా, ఉత్తరం : రోడ్, దక్షిణం : జియమ్ టాకీస్ ప్రహారీ గోడ.

ఆస్తి-2 : నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలం, బనగానపల్లె గ్రామ పరిధిలో, సర్వే నెం. 189/1 లోని డి.నెం.2/17తో గల స్థలము మరియు నిర్మిస్తున్న జిఎమ్ పిక్చర్ ప్యాలెస్ శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.
స్థలము విస్తీర్ణం : 2914.88 చ.గ.లు
హద్దులు: యస్‌యస్‌ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : దాసరి వెంకట సుబ్బయ్య మరియు ఇతరులు స్థలము, ఇల్లు, పడమర : దరఖాస్తుదారు మరియు ఇతరుల రూములు, ఉత్తరం : ఫాతిమా బీ & ఇతరుల స్థలము, దక్షిణం : ఆర్ & బి నంద్యాల రోడ్డు.
స్థలము విస్తీర్ణం : 2420.00 చ.గ.లు
హద్దులు : ఈవిఆర్ ప్రకారం : తూర్పు : డి వెంకట సుబ్బయ్య, పి.బ్రహ్మయ్య, వి.రామకృష్ణయ్య గార్ల స్థలము & దరఖాస్తుదారుని స్థలము, పడమర : దరఖాస్తుదారుని స్థలము, ఉత్తరం : దరఖాస్తుదారుని ఇల్లు, దక్షిణం : రాస్తా & దరఖాస్తుదారుని స్థలము.

ఆస్తి-3 : నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలం & గ్రామం, వార్డు నెం.2, సర్వే నెం.189/1 లోని ఖాళీ స్థలము శ్రీ బద్రుద్దీన్ పిట్టర్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.
స్థలము విస్తీర్ణం : 305.55 చ.గ.లు (40 చ.గ.లు + 110.00 చ.గ.లు + 155.55 చ.గ.లు)
హద్దులు: ఐటమ్ నెం.1 (40 చ.గ.లు) : తూర్పు : సర్వే నెం. 189/2 స్థలము, పడమర : 22' రాస్తా, ఉత్తరం : జి.ఎమ్.టాకీస్, దక్షిణం : ఆర్ & బి రోడ్డు.
హద్దులు: ఐటమ్ నెం.2 (110 చ.గ.లు) : తూర్పు : 22' రాస్తా, పడమర : 22' రాస్తా, ఉత్తరం : జి.ఎమ్.టాకీస్, దక్షిణం : ఆర్ & బి రోడ్డు.
హద్దులు: ఐటమ్ నెం.3 (155.55 చ.గ.లు) : తూర్పు : 22' రాస్తా, పడమర : ఫాతిమా బీ గారి స్థలము, ఉత్తరం : జి.ఎమ్.టాకీస్, దక్షిణం : ఆర్ & బి రోడ్డు.

తేది: 14.07.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నాం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: గత వైకాపా దుర్మార్గపు పాలన కారణంగా రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్రం నెత్తిన పడిందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పడకండ్లలో పర్యటించారు. వార్డుల్లో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పును ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుస్తోందన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లోపించడంతో పాటు సరైన ప్రణాళిక లేకుండా పాలన చేయడంతోనే ఈ సమస్య వచ్చిందన్నారు. అపార అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఎన్ని కష్టాలు ఉన్నా ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారన్నారు. పడకండ్లలో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ. 25లక్షలు మంజూరు చేయిస్తానన్నారు. ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పురపాలిక అభివృద్ధి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ పురపాలికను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

మహిళతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నట్లు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుమ్మలపెంట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతిహామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. గ్రామాల్లో కక్షలు, ఘర్షణలకు వైకాపా నాయకులు ఆజ్యం పోస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల ప్రజలు వైకాపా నాయకుల మాటలు విని నాశనం చేసుకోవద్దన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. తెదేపా నాయకులు మల్లెల రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, వీఆర్ లక్ష్మిరెడ్డి, జయలక్ష్మిరెడ్డి, గూడూరు నాగేశ్వర్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

సీసీ రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

పల్లకిలో స్వామి అమ్మవారిని ఊరేగిస్తున్న అర్చకులు

వైభవంగా తిరుచ్చి వేడుకలు

ఆర్ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో తిరుచ్చి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన పల్లకిలో కొలువుదీర్చి ఊరేగించారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం

ప్యాపిలి, న్యూస్‌టుడే: అన్నదాత సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ కార్యాలయంలో రైతులకు యూరియా బస్తాలు శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. రాయితీపై వేరుసెనగ విత్తనాలు, పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మేనేజర్ రాజేష్, బ్రాంచి మేనేజర్లు శరణ్య, షేక్షావలి, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, రామ్మోహన్, నాగేంద్ర, సందీప్, కోదండరామయ్య పాల్గొన్నారు.

రైతులకు యూరియా బస్తాలు అందజేస్తున్న వై.నాగేశ్వరరావుయాదవ్

ఆర్.కొత్తపల్లెలో కొత్తగా టోల్ గేట్



ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె నుంచి డోన్ సమీపంలో గుత్తి జాతీయ రహదారి వరకు 650 కోట్లతో నిర్మిస్తున్న హైవే 340బీ నిర్మాణంలో భాగంగా బేతంచెర్ల మండలం ఆర్.కొత్తపల్లె సమీపంలో టోల్ గేట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రయాణికుల సౌకర్యార్థం టోల్ గేట్ నిర్మాణం, విశ్రాంతి గది, గ్రామాల పేర్లను చూపే సూచికల బోర్డుల ఏర్పాటు, వేగ నిరోధకాలను ఏర్పాటు చేస్తున్నట్లు జాతీయ రహదారి అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 44 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన 9 కి.మీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ అనుమతులు రాగానే పనులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, ఆర్‌కొత్తపల్లె (బేతంచెర్ల)

భక్తిశ్రద్ధలతో మొక్కులు

శాకంబరి అలంకరణలో కాశీవిశాలాక్షి అమ్మవారు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న జగజ్జనని అమ్మవారికి భక్తులు సారె సమర్పించారు. ఆషాఢ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఉప్పరిపేట, నాగర్ కర్నూలు, సత్తెనపల్లె పిడుగురాళ్లు, వెంకటాపురం తదితర ప్రాంతాల నుంచి భక్తులు సారెను తీసుకొచ్చి అమ్మవార్లకు సమర్పించారు.

జగజ్జనని అమ్మవారికి సారె తీసుకొస్తున్న భక్తులు

నంద్యాల గాంధీచౌక్: నంద్యాల పట్టణం సంజీవనగర్ రామాలయంలో ఉన్న కాశీవిశాలాక్షి అమ్మవారిని, కాశీవిశ్వేశ్వరుడిని భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరించారు. భక్తులు కుంకుమార్చన, తదితర పూజలు చేశారు.

పర్యాటకాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో ఛాలెంజ్ బేస్ డెస్టినేషన్ కింద అహోబిలంలో రూ. 25 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అటవీ శాఖతో సమన్వయం చేసుకుని తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా నంద్యాలలో రెండు ఎకరాలు, శ్రీశైలంలో 50 ఎకరాలు, సంగమేశ్వరంలో 10 ఎకరాలు, నొస్సంలో ఐదు ఎకరాల భూమి సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. డీఎఫ్‌వో అనురాగ్ శర్మ, పర్యాటక అధికారి సత్యనారాయణ, తెలుగుగంగ ఎస్ఈ ప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

రూ.25 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వ్యవసాయ అధికారుల తనిఖీలో సరైన పత్రాలు లేని ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి సిబ్బందితో కలిసి కోవెలకుంట్లలోని ఈలా ఎరువుల దుకాణంలో శుక్రవారం తనిఖీ చేశారు. సుమారు రూ.25.68లక్షల విలువైన ఎరువులకు సంబంధించి పత్రాలు లేకపోవడంతో వాటి అమ్మకాలను నిలిపివేశారు. 21రోజుల్లోపు సంబంధిత పత్రాలు చూపకపోతే చట్టప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఏవో తెలిపారు. ఎవరైనా నకిలీ మందులు, కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బిల్లులు లేనిదే ఎలాంటి ఎరువులు, మందులను రైతులు కొనుగోలు చేయరాదన్నారు.

పురుగు మందులను తనిఖీ చేస్తున్న అధికారులు

అంతరిక్ష విద్యపై అవగాహన

రాకెట్ నమూనాలను పరిశీలిస్తున్న అధికారులు, విద్యార్థులు

బనగానపల్లి గ్రామీణం: బనగానపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు అధ్యక్షతన సైన్సు సిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు అంతరిక్ష విద్యపై అవగాహన కల్పించారు. స్పేస్ ఎడ్యుకేషన్ ప్రదర్శన ఆకట్టుకుంది. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉప విద్యాధికారి వెంకట్రామిరెడ్డి, సైన్సు సిటీ సీఈవో వెంకటేశ్వర్లు విద్యార్థులకుఅవగాహన కల్పించారు. ఎంఈవోలు స్వరూప, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

సర్వజన ఆసుపత్రిలో మహిళకు అరుదైన చికిత్స

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలోని కార్డియాలజీ విభాగం వైద్యులు ఓ మహిళకు అరుదైన చికిత్స చేసినట్లు కార్డియాలజీ హెచ్‌వోడీ డాక్టర్ ఆదిలక్ష్మి తెలిపారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలోని క్యాత్‌ల్యాబ్‌లో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, కార్డియాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ లలితకుమారి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి శుక్రవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. హెచ్‌వోడీ తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా మిడుతూరు గ్రామానికి చెందిన చంద్రావతి తీవ్రమైన ఎడమ చేతి నొప్పితో గతనెల 29న కార్డియో థొరాసిక్ విభాగంలో చేరారు. ఆ విభాగం వైద్యులు పరీక్షలు చేసి ఎడమ చేతి రక్తనాళం సబ్ క్లేవియన్ ధమనిలో రక్తం గడ్డకట్టి పూర్తిగా మూసుకుపోవడం వల్లే తీవ్రమైన నొప్పి వస్తున్నట్లు గుర్తించారు. ఆమెకు శస్త్రచికిత్స అవసరం లేదని నిర్ణయించి ఈనెల 11న కార్డియాలజీ విభాగానికి పంపించారు. 14వ తేదీన ఆమెకు రక్తం గడ్డకట్టి మూసుకుపోయిన రక్తనాళాలను సరిచేసేందుకు ప్రత్యేక చికిత్స (సబ్‌క్లేవియన్ ఆంజియో ప్లాస్టి) చేసినట్లు వివరించారు. సర్వజన వైద్యశాలలో ఇటువంటి చికిత్సను మొదటిసారి విజయవంతంగా చేసినట్లు తెలిపారు. ఈ చికిత్స ప్రైవేటుగా చేయించుకోవాలంటే రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. తాము ఎన్టీఆర్ వైద్యసేవ కింద చేసినట్లు వెల్లడించారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

కర్నూలు నగరం(జడ్పీ), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేయడంతోపాటు కార్యదర్శులకు వరాలు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు కె.గురుస్వామి పేర్కొన్నారు. అమరావతిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నలుగురు సభ్యుల కమిటీ సమావేశంలో జిల్లా నుంచి సంఘం ప్రతినిధులు శేషన్న, శివశంకర్, చెన్నయ్య, వెంకటరమణయ్య, షేక్‌షావలి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ తదితరులు హాజరైనట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఈవో)గా పిలవాలని, పంచాయతీల్లో 5 గ్రేడ్లను మూడు చేయాలని, పదివేల జనాభా ఉంటే ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని, అత్యవసర పరిస్థితుల్లో కార్యదర్శులకుసొమ్మను కేటాయించాలన్న కార్యదర్శుల సంఘం ప్రతిపాదనలను కమిటీ ఆమోదించిందని హర్షం వ్యక్తం చేశారు.

హర్షం వ్యక్తం చేస్తున్న గురుస్వామి, శేషన్న తదితరులు

రైల్లో గొలుసు దొంగ హల్‌చల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మీదుగా వెళ్తున్న రైల్లో ఓ దొంగ మహిళ మెడలోని బంగారు గొలుసు తెంచుకెళ్లాడు. తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు మండలం మొగలికుదురుకు చెందిన మృత్యుంజయరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలు సందర్శించి కర్నూలుకు వచ్చారు. మార్కాపురం మీదుగా శ్రీశైలం వెళ్లేందుకు కర్నూలు రైల్వేస్టేషన్‌లో ఔరంగాబాద్- గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. మృత్యుంజయరావు భార్య లక్ష్మీప్రసూనాంబ (60) రైల్లో బాత్‌రూంకు వెళ్లి బయటకు రాగానే ఓ దొంగ ఆమె కళ్లలో కారం కొట్టి మెడలోని బంగారు గొలుసును లాగాడు. అప్రమత్తమైన ఆమె గొలుసును పట్టుకోవడంతో అది తెగిపోయి కొంతభాగం దొంగ చేతిలోకి వెళ్లడంతో అతను రైలు దిగి పరుగులు తీశాడు. దుండగుడు తెంచుకెళ్లిన గొలుసు రెండు తులాలు ఉన్నట్లు తెలిసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టరుపై నుంచి పడి డ్రైవర్ మృతి

సంజామల, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ట్రాక్టరుపై నుంచి కిందపడి డ్రైవర్ మృతి చెందిన ఘటన సంజామలలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సి.నాగరాజు(31) ట్రాక్టరుతో పొలంలో దున్నుతుండగా ప్రమాదవశాత్తు సీటు నుంచి ఎగిరి కిందపడ్డాడు. దీంతో తలకు రోటవేటర్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకునేలోపే డ్రైవర్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి నాగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

నాగరాజు (దాచిన చిత్రం)

ఆలయ సిబ్బందిపై కేసు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం సిబ్బందిపై ఆళ్లగడ్డ గ్రామీణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఆలయ సిబ్బంది ఎ.నరసింహ, సుబ్బరాయుడు, నిరంజన్, ఎలక్ట్రీషియన్ ఎన్.పి.ఆచారి జూన్ నెల 26వ తేదీ ఎగువ అహోబిలంలో హుండీని రాడ్డుతో ధ్వంసం చేసి రూ.82వేలు నగదు చోరీ చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. మఠం ప్రతినిధి సుందరరాజన్ ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీ ఫ్యాక్టరీలపై ఫైనాన్స్/ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9491314477.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

HOUSE FOR SALE

Kurnool 2 BHK 2.75 Cents N/E Corner Ind. house, Kuda Layout, Bellary Road, 4 KM From Ameliya Hospital. ✆ 99518 27771, 98481 05588.

LAND FOR SALE

కర్నూలు కార్పొరేషన్ పరిధిలో మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ దగ్గర సర్వే నెం. 134/1A2లో 1.5 ఎ & 25/2C1A 0.5850 అర ఎకరం భూమి అమ్మకం. ✆ 93462 03117, 94411 12854.

PLOT FOR SALE

నగరవనం ఎదురుగా గ్లోబల్‌లేక్‌వ్యూ వెంచర్‌లో ప్లాటు నెం: 94, ఉత్తరం పడమర కార్నర్ 6 1/4 సెంటు ప్లాటు అమ్మకంనకు కలదు. సంప్ర: 94415 80948.

JOBS

DRIVERS

కర్నూలులో గల బిజినెస్ Manకు అనుభవం గల డ్రైవర్ కావలెను. Cont: 94412 63989.

EENADU THE Ee WAY CLASSIFIEDS

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

తెదేపాతోనే మహిళా సంక్షేమం

బనకచెర్లలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

పాములపాడు, న్యూస్‌టుడే: తెదేపాతోనే మహిళా సంక్షేమం సాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం బనకచెర్ల గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.

నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాలు కురిపించారని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మిడుతూరు ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తూ రూ.60కోట్లు ప్రకటించడం, అలగనూరు జలాశయం మరమ్మతులకు రూ36 కోట్లు, నందికొట్కూరు గ్రామీణ ప్రాంతానికి మోడల్ పాఠశాల మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరంప్రసాదరెడ్డి, కౌన్సిలర్ జాకీర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోరుకల్లు జలాశయానికి ఎమ్మెల్యే చరితారెడ్డి కృషి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: గోరుకల్లు జలాశయం కోసం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి కృషి చేస్తున్నారని మండల తెదేపా అధ్యక్షుడు జయరామిరెడ్డి, బీసీ నాయకులు లాయర్‌బాబు అన్నారు. గోరుకల్లు జలాశయం కోసం ముఖ్యమంత్రి రూ.96 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించడంతో శుక్రవారం

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పాణ్యం తెదేపా కార్యాలయంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రంగారమేష్, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రైతుల పక్షపాతి

గడివేముల: తెదేపా రైతు ప్రభుత్వమని తెదేపా మండల కన్వీనర్, సహకార సంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి అన్నారు. గడివేములలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అలగనూరు జలాశయానికి మరమ్మతులు చేసి నీటిని నింపుతామని ముఖ్యమంత్రి ప్రకటించడం రైతుల పట్ల ఆయనకు ఉన్న అభిమానం తెలియజేస్తుందన్నారు. అలగనూరు జలాశయం మరమ్మతులకు, బైపాస్ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు సభ్యుడు సీతారామిరెడ్డి, సర్పంచి మాలిక్‌బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమణారెడ్డి, షన్ముఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

పాములపాడు: ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని పీడీ సూర్యనారాయణ అన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గుర్తించిన లోపాలను డీఆర్పీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని తిక్కయ్యస్వామి దర్గా మలుపు వద్ద ఉన్న వీధి దీపం వెలగడం లేదు. - నాగన్న, స్థానికుడు.

✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

?: తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో పూడిక, వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - సుధాకర్, స్థానికుడు.

✔: కార్మికులకు సూచించి పూడిక తొలగిస్తాం. - జీవన్‌కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకులు.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఉప్పరిపేటలోని కాలువ వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. -ప్రసాద్, స్థానికుడు.

?: పట్టణంలో సుంకులమ్మ వీధిలో దోమల బెడద అధికమైంది. - శివ, స్థానికుడు

?: పట్టణంలోని తెలుగుపేటలో కాలువలు సరిగా శుభ్రం చేయడం లేదు. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - మంజు, స్థానికుడు.

?: పట్టణంలోని నూనెపల్లెలో కుక్కల బెడద అధికమైంది. - బబ్లు, స్థానికుడు.

✔: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయించి, స్ప్రే, ఫాగింగ్ చేయిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మినీ అంగన్‌వాడీలకు మోక్షం

◆ ప్రధాన కేంద్రాలుగా ఉన్నతీకరణ

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్య పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇటీవల ఉద్యోగ విరమణ సొమ్ము రూ.50వేల నుంచి రూ.1.2లక్షలకు పెంచింది. మరణించిన వారి మట్టి ఖర్చుల కోసం రూ.15 వేలు చెల్లించేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈవెంట్ల బకాయిలు సైతం విడుదల చేసింది. ఇటీవల మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా ఉన్నతీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 11 డిమాండ్లతో అంగన్‌వాడీ కార్యకర్తలు 43 రోజుల సమ్మె చేసినా ఫలితం లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ సమస్యలను పరిష్కరిస్తోందని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

★ నంద్యాల జిల్లాలో 1,663 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 43 మినీకేంద్రాలు ఉన్నాయి. నంద్యాల ప్రాజెక్టు పరిధిలో 4 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. త్వరలోనే ఇవి ప్రధాన కేంద్రాలుగా మారనున్నాయి.

నంద్యాల ఆదర్శనగర్‌లోని మినీ అంగన్‌వాడీ కేంద్రం

ఉపయోగాలు..

మినీ అంగన్‌వాడీలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడం వల్ల పిల్లల విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ మెరుగుపడతాయి. కార్యకర్తల జీతాలు పెరుగుతాయి. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లభిస్తుంది. మౌలిక వసతులైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం వంటివి అందుబాటులోకి వస్తాయి.

పదో తరగతి ఉత్తీర్ణత అవసరం

మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలుగా పనిచేస్తున్న వారు అంగన్‌వాడీ కార్యకర్తలుగా అర్హత సాధిస్తారు. వారికి ఇప్పుడు ఇస్తున్న వేతనం రూ.7,500 నుంచి రూ.11,500లకు పెరగనుంది. మినీ అంగన్‌వాడీ కేంద్రం ప్రధాన కేంద్రంగా మారినా, అందులో పని చేసే కార్యకర్త పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఏడాదిలోగా పదోతరగతి పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన పెట్టారు. లేదంటే మినీ కార్యకర్తగానే పరిగణిస్తారు.

ప్రమాదానికేది చికిత్స!

నందికొట్కూరు సీహెచ్‌సీ ప్రధాన గేటు వద్ద ఇనుప కడ్డీలు ప్రమాదకరంగా మారాయి. ఆసుపత్రి ఆవరణలోకి పందులు, ఆవులు వంటివి ప్రవేశించకుండా ఇనుప కడ్డీలతో అడ్డంగా నిర్మించారు. వాటిలో కొన్ని ఒరిగిపోయి.. మరికొన్ని విరిగాయి. చికిత్స కోసం వచ్చే రోగుల్లో వృద్ధులు, వికలాంగులు దాన్ని దాటేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పొరపాటున అడుగు తడబడితే అంతే సంగతి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

– ఈనాడు, నంద్యాల, న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

పనిచేయని ట్యాంకు.. పట్టించుకోని సిబ్బంది

నంద్యాల పట్టణంలోని పురపాలక కార్యాలయంలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ పనిచేయడం లేదు. ఈ కార్యాలయానికి రోజూ 500మందికి పైగా ప్రజలు వస్తుంటారు. తాగునీటి కోసం వీరు అవస్థలు పడుతున్నారు. బయట ఉన్న దుకాణాల్లో నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

భారీ వర్షం.. రోడ్లు జలమయం

నంద్యాలలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద కూలిన చెట్టు

ఎట్టకేలకు శుక్రవారం కురిసిన వర్షంతో ఆయా ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలిపడ్డాయి. భారీ వర్షంతో ఓ వైపు అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. మరోవైపు కొన్నిప్రాంతాల్లో కట్టలు తెగి పొలాల్లోకి వరద నీరు పారింది. – న్యూస్‌టుడే బృందం

లింగాపురం–సంతజూటూరు గ్రామాల మధ్య గుంతల్లో నిలిచిన నీరు

పీ4 సర్వేపై సమీక్ష

పగిడ్యాల, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన పీ4 సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి నగేష్, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నగేష్, ఎంపీడీవో సుమిత్రమ్మ, తహసీల్దార్ శివరాముడు ఆధ్వర్యంలో శుక్రవారం పీ4 సర్వేపై సమీక్ష నిర్వహించారు. మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మిడుతూరు: మండలంలోని కలమందలపాడు గ్రామానికి చెందిన బీసీ, ఎస్టీలకు గతంలో పట్టాలు ఇచ్చారని, నేటికీ వారికి భూముల హద్దులు చూపలేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరరావు ఆరోపించారు. తహసీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.

నంద్యాల పట్టణం: చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో తాహెర్ హుస్సేన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ అబ్దుల్లా రషాదీ, ఆల్‌మేవా జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహ్మద్ అబులైస్, అబ్దుల్ సమద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు.

నంద్యాల పాతపట్టణం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంవోయూ ప్రకారం వేతనాలు రూ.18,600 ఇవ్వాలని అడిగితే ఇద్దరు భద్రతా సిబ్బంది పర్యవేక్షకులను తొలగించడం అన్యాయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు అన్నారు. సర్వజన ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం భద్రతా సిబ్బంది విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.

జూపాడుబంగ్లా(నందికొట్కూరు): రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాతలకు ఎరువులు పంపిణీ చేపట్టాలని సీపీఐ నాయకుడు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని 80 బన్నూరు పరపతి సహకార సంఘం వద్ద శుక్రవారం రైతులతో కలిసి సీపీఐ నాయకులు ధర్నా చేశారు.

నంద్యాల పట్టణం: కనీస సమాచారం లేకుండా నంద్యాల మాడల్ స్కూల్‌ను బండిఆత్మకూరు మండలం పార్నపల్లె గ్రామానికి మార్చడం తగదని స్కూల్ వైస్ ఛైర్మన్ సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం పాత మాడల్ స్కూల్ ప్రాంగణంలో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆయన నిరసన తెలిపారు.

నంద్యాల పట్టణం: పచ్చదనం లాభాలు తెలుపుతూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాల నంద్యాల-2 విద్యార్థులు గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పచ్చదనం గురించి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.

కొత్తపల్లి, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా కృష్ణానదిలో బోట్లు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై జయశేఖర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం సిద్దేశ్వరం ఘాట్‌ను తనిఖీ చేశారు. అక్కడి నుంచి తెలంగాణలోని సోమశిల ప్రాంతానికి ప్రయాణిలను చేరవేస్తున్నారు.

ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాలలో ఈ నెల 21న ఎన్టీఆర్ షాదీఖానాలో నిర్వహించే మెగా జాబ్

గోడపత్రాలను విడుదల చేస్తున్న ఫిరోజ్

మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి సుబ్బన్న, స్కిల్ హబ్ సమన్వయకర్త మస్తాన్‌వలి తదితరులతో కలిసి ఆవిష్కరించారు.

స.హ చట్టం ద్వారా వివరాలు అందించాలి

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: సమాచారం హక్కు చట్టం ద్వారా వివరాలను ప్రజలకు తెలియజేయడం, దరఖాస్తుదారులకు వివరాలు తప్పని సరిగా ఇవ్వాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు

మాట్లాడుతున్న నాగరాజు

అన్నారు. శుక్రవారం నంద్యాలలో ఉద్యాన శాఖ, ఏపీఎమ్ఐపీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎమ్ఐపీ డైరెక్టర్ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

కానాల సొసైటీలో ఎరువుల పంపిణీ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని కానాల వ్యవసాయ సహకార పరపతి సంఘంలో డీఏపీ, యూరియా ఎరువులను శుక్రవారం సొసైటీ సీఈవో ఖాదర్‌భాష పంపిణీ చేపట్టినట్లు చెప్పారు. 560 బస్తాల యూరియా, 400 బస్తాల డీఏపీ వచ్చాయన్నారు. రైతుకు 5 బస్తాల యూరియా, 5 బస్తాల డీఏపీ ఎరువుల ఇస్తున్నట్లు వెల్లడించారు. ఎరువులు వచ్చినట్లు సమాచారం అందడంతో వందలాది మంది రైతులు రావడంతో తోపులాట జరిగింది. అనంతరం సొసైటీ కార్యాలయంలో అధికారులు కూర్చొని ముగ్గురు రైతులను మాత్రమే లోపలకు పంపే ఏర్పాట్లు చేశారు.

కృష్ణా నది యాజమాన్య బోర్డు బాధ్యత ప్రజాప్రతినిధులదే

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలులో కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసే బాధ్యత రాయలసీమ ప్రజాప్రతినిధులదేనని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చి ప్రజల రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడాన్ని ఆయన శుక్రవారం స్వాగతించారు. విజయవాడ కేంద్రంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశం కూడా కర్నూలులో కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని తీర్మానించిన విషయాన్ని గుర్తు చేశారు. రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు.

భక్తి శ్రద్ధలతో జియారత్

బసాపురం (మహానంది), న్యూస్‌టుడే : మండలంలోని బసాపురంలో భక్తిశ్రద్ధలతో లాల్సావలి స్వామి జియారత్ శుక్రవారం నిర్వహించారు. మొహర్రం ముగిసిన 11 రోజులకు లాల్సావలి స్వామి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్థులు తెలిపారు. గురువారం రాత్రి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం రాత్రి పీరు ఊరేగింపులో భక్తులు పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజా భాగస్వామ్యంతోనే డెంగీ నివారణ

ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది విద్యార్థులు

మహానంది, న్యూస్‌టుడే : సమాజ భాగస్వామ్యంతోనే డెంగీ వ్యాధి నివారణ సాధ్యమవుతుందని ఎంపీహెచ్ఈవో బి.సి.హుస్సేన్‌రెడ్డి పేర్కొన్నారు. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి నిర్మూలన మాసోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ కీటక జనిత వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీహెచ్ఏ నరసింహారావు, హెచ్.ఎరహిమాన్, ఏఎన్ఎం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పుల్లయ్యయాదవ్

గోపవరం (మహానంది), న్యూస్‌టుడే : మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు పుల్లయ్యయాదవ్ బీసీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వైకాపా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి, సమన్వయకర్త భువనేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్తు అదాలత్ నేడు

మహానంది: నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నారని మండల ఏఈ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గడివేముల: నంద్యాలలోని ఈఈ కార్యాలయంలో శనివారం విద్యుత్తు అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు ఏఈ ఖలీల్‌పాషా తెలిపారు.

శాకంబరి అలంకరణలు

నందికొట్కూరులో చౌడేశ్వరీదేవి అమ్మవారు

నందికొట్కూరు: నందికొట్కూరు చౌడేశ్వరీదేవి అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నంద్యాల గాంధీచౌక్: సంజీవనగర్ రామాలయంలో ఉన్న కాశీవిశాలాక్షి అమ్మవారిని, కాశీవిశ్వేశ్వరుడిని ప్రత్యేకంగా కూరగాయలతో అలంకరించారు. భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు.

నంద్యాల గాంధీచౌక్: నంద్యాల పట్టణం పార్కు రోడ్డులోని వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న నిమిషాంబదేవికి ఆర్యక్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఉదయం పంచామృతాభిషేకాలు, అర్చనలు విశేషమైన పూజలు చేసి అమ్మవారిని అలంకరించారు.

పేదరికాన్ని నిర్మూలించేందుకే 'పీ-4'



మాట్లాడుతున్న కలెక్టరు రాజకుమారి గణియా

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: పేదరికాన్ని రూపు మాపేందుకే ప్రభుత్వం పీ-4 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కలెక్టరు రాజకుమారి గణియా పేర్కొన్నారు. బండిఆత్మకూరు మండలంలోని జీసీపాలెం మజరా గ్రామమైన నెమిళ్ల కుంటలోని గిరిజన కుటుంబాలను దత్తత తీసుకున్న విషయం విదితమే. ఆమె శుక్రవారం నెమిళ్లకుంట గూడాన్ని సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమాన్ని నంద్యాల జిల్లాలో వందశాతం విజయవంతం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. అనంతరం గిరిజన కుటుంబాలకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గృహోపకరనాలు పంపిణీ చేశారు. సర్పంచి కంచర్ల శోభారాణి, ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్, కేసీకెనాల్ ప్రాజెక్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి, సాగునీటి సంఘం ఛైర్మన్ పాలశంకర్, తహసీల్దారు పద్మావతి, ఎంపీడీవో రామకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి జిల్లాను ప్లాస్టిక్, చెత్త రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. 19వ తేదీన జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని శుక్రవారం ఆదేశించారు.

అంతర్గత రహదారులు అధ్వానం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని పలు వార్డులు, కాలనీల్లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా గుంతలు ఏర్పడి, రాళ్లుతేలి రాకపోకలకు జనం ఇబ్బంది పడుతున్నారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం అంతర్గత రహదారులను విస్మరించింది. ఆత్మకూరులో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులపై నీళ్లు నిలబడి గుంతలు ఏర్పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం సిమెంటు రహదారులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బురదమయంగా జంగాలవీధి రహదారి

రాకపోకలకు జనం సతమతం

పాత బస్టాండు, దుద్యాల నుంచి వెంగళరెడ్డి నగర్, అర్బన్‌కాలనీ, మార్కండేయ దేవాలయం ప్రాంతాలకు వెళ్లే రహదారి అసంపూర్తిగా ఉంది. గతంలో సగం వరకు సిమెంటు రోడ్డు నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. ఈ మార్గంలో పాఠశాల విద్యార్థులు, జనం రోజూ వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. రహదారిలో రాళ్లు తేలటంతో వాహనదారులు కిందపడుతున్నారు.

★ పట్టణంలోని నంద్యాల-వెలుగోడు మార్గం నుంచి రహ్మత్‌నగర్, రఘునాథ్ థియేటరు ప్రాంతం వెళ్లే అంతర్గత రహదారి చిన్నపాటి వర్షం కురిసినా బురదమయమవుతుంది. నిత్యం వందల సంఖ్యలో జనం, ద్విచక్ర వాహనాలు తిరుగుతున్నాయి. కాలినడకన వెళ్లే ప్రజలు భయపడుతున్నారు. గతంలో సగం వరకు సిమెంటు రహదారి నిర్మించి వదిలేశారు.

★ ఇందిరానగర్‌లో కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి నుంచి జంగాలవీధికి వెళ్లే రహదారి గుంతలమయమైంది. శివారు ప్రాంతం కావటంతో ఎవరూ పట్టించుకోవటం లేదు. చిన్నపాటి వర్షం కురిస్తే గుంతల్లో నీళ్లు నిలుస్తున్నాయి. సిమెంటు రహదారి లేకపోవటంతో ఈ ప్రాంతమంతా అభివృద్ధికి దూరంగా ఉంది.

అక్రమ ఆస్తుల స్వాధీనానికి ప్రభుత్వ అనుమతి

కర్నూలు సచివాలయం: బండి ఆత్మకూరు గ్రూపు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ అధికారి రబ్బా వీరయ్య ఆదాయానికి మించి కలిగి ఉన్న అక్రమ ఆస్తుల విలువ రూ.1,06,64,225 స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఆస్తులను జప్తు చేయడానికి కోర్టు అనుమతి తీసుకోవడానికి అధికారులను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ(విజిలెన్స్) సెక్రటరీ వి.వినయ్ చంద్ శుక్రవారం జీవో జారీ చేశారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరి దుర్మరణం

నందికొట్కూరు గ్రామీణం: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరు మృతి చెందారు. మరొకరికి గాయపడ్డారు. నందికొట్కూరు పట్టణ సమీపంలో నాగలూటి క్రాస్‌రోడ్డు 340సీ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై తిరుపాలు కథనం ప్రకారం.. మిడుతూరు మండలంలోని ఉపలదడియా గ్రామానికి చెందిన సోమన్న(58), చాకలి రాముడు శుక్రవారం ద్విచక్రవాహనంపై నందికొట్కూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో అదుపుతప్పి సోమన్న అక్కడికక్కడే మృతి చెందారు. రాముడిని ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నందికొట్కూరు గ్రామీణం: మండలంలోని 10 బొల్లవరం గ్రామంలో విద్యుదాఘాతంతో ఓ గేదె మృతి చెందింది. జంబులయ్య గేదెలను మేత కోసం తీసుకెళ్తుండగా దారి పక్కనే వేలాడుతున్న విద్యుత్తు నియంత్రిక తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

వివాహిత అదృశ్యం

మిడుతూరు: తొగటవీధిలో ఉంటున్న మధు, మాధవి భార్యభర్తలు. వీరికి ఇద్దరు కుమార్తెలు. రెండు రోజుల కిందట అక్క ఇంటికి వెళ్తున్నానంటూ వెళ్లిన మాధవి తిరిగి రాలేదు. ఇప్పటికి భార్య ఆచూకీ లభించలేదని మధు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఓబులేసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

గ్రామాల్లో నేడు మంత్రి బీసీ పర్యటన

కోవెలకుంట్ల, అవుకు, న్యూస్‌టుడే: రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోవెలకుంట్లకు శనివారం వస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ నాయుడు శుక్రవారం తెలిపారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అభివృద్ధి పనులను ప్రారంభించే క్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శనివారం అవుకు మండలం శివవరం గ్రామాన్ని సందర్శించనున్నారని ఎంపీడీవో శ్రీరామ్ తెలిపారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుంటారని వెల్లడించారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాలని ఆదేశించారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

యాదవులంతా ఐక్యమై పోరాడాలి

ఇల్లూరుకొత్తపేట (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: భారత్ సైన్యంలో యాదవ రెజిమెంట్ ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరయాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇల్లూరుకొత్తపేట గ్రామానికి శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలశయాత్ర చేరుకోవడంతో స్థానిక సంఘం నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాదవుల సమస్య పరిష్కారానికి కలిసికట్టుగా కొనసాగాలని ఆమె సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని యర్రగుంట్ల ఎస్సీ కాలనీలోని మినీ నీటి తొట్టె వద్ద అపరిశుభ్రత నెలకొంది. - తిమ్మక్క.
✔: అపరిశుభ్రతను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - అశ్విన్‌కుమార్, ఇన్‌ఛార్జి ఈవో.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ?: కొండుపల్లె ఎంపీపీ పాఠశాల ఆవరణలో చేతి పంపు పనిచేయటం లేదు. - యోహాన్.
✔: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - ఉమామహేశ్వరరావు ఎంపీడీవో, ఉయ్యాలవాడ.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో బైపాస్ రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగిపోయాయి. - మల్లికార్జున, ఎన్‌జీవో కాలనీ.
✔: సిబ్బందితో ముళ్లపొదలు తొలగిస్తాం. - హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్.
?: బుగ్గానిపల్లె గ్రామం మాలపేట కాలనీలో విద్యుత్తు తీగలు కిందికి వాలాయి. - సుమంత్, బుగ్గానిపల్లె.
✔: పరిశీలించి తీగలను సరిచేస్తాం. - మధుసూదన్‌రెడ్డి, ఏడీ, బేతంచెర్ల.

అవుకు, న్యూస్‌టుడే: ?: మెట్టుపల్లెలో తాగునీటి కుళాయి వద్ద కాల్వలో మురుగు ప్రవహించడం లేదు. - వెంకటనాగన్న, మెట్టుపల్లె.
✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - దినేష్, పంచాయతీ కార్యదర్శి, మెట్టుపల్లె.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బిజనవేముల గ్రామంలో జగతికట్టకు వెళ్లే దారిలో మురుగు కాల్వ కల్వర్టు దెబ్బతింది. - హుశేని, స్థానికుడు.
✔: నిధులు మంజూరైతే మరమ్మతులు చేపడతాం. - పక్కీరమ్మ, సర్పంచి.

పట్టణాభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులతో సమావేశమైన మంత్రి నారాయణ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలక అధికారులతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఆళ్లగడ్డ పురపాలిక అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను, ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ వసూళ్లు పెంచాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. రహదారులు, మురుగు కాల్వల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నేత భార్గవ్‌రామ్ నాయుడు, కమిషనర్ పి.కిశోర్, మేనేజర్ ఆనంద్, ఆర్‌ఐ జిలానీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. కోవెలకుంట్లలోని శ్రీవాసవి భొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల పరిసరాల్లో శ్రమదానం చేసి ప్లాస్టిక్ వస్తువులను సేకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని, ఇది ప్రమాదకరమన్నారు. దీని నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, రమణారెడ్డి, కృష్ణశశాంక తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయం.. వసతులు శూన్యం

డోన్ పట్టణం, ప్యాపిలి, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కనీస సౌకర్యాలు కొరవడటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు సౌకర్యాలు లేక ఇరుకు గదుల్లో కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. తాగునీరు, మరుగుదొడ్లు, స్నానం గదులు, కిటికీలు సరిగా లేకపోవడం తదితర సమస్యలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

డోన్ పట్టణంలో..

డోన్ పట్టణంలో బీసీ బాలుర, బాలికల వసతి గృహాలు, ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాలు ఉన్నాయి. వీటిల్లో 1,005 మంది దాకా విద్యార్థులు ఆశ్రయిస్తున్నారు. రెవెన్యూ క్వార్టర్స్‌లో బీసీ బాలికల వసతిగృహం ఉంది. ఇక్కడ 396 మంది దాకా విద్యార్థులు ఉన్నారు. విద్యార్థినుల సంఖ్యకు తగ్గట్టు గదులు కొరత ఉంది. కొంతమంది బాలికలు వరండాలో పెట్టెలను ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది. కొండపేటలోని బీసీ బాలుర వసతి గృహంలో 190 విద్యార్థులు ఉన్నారు. భవనం వెనుక సన్‌షెడ్‌కు పెచ్చులు ఊడి కడ్డీలు తేలాయి. ఎస్సీ వసతిగృహం కిటికీ తలుపులు లేకుండాపోయాయి.

పెచ్చులూడుతున్న డోన్ బీసీ బాలుర వసతిగృహం భవనం సన్‌షెడ్

ప్యాపిలి మండలంలో..

● జలదుర్గం ఎస్సీ బాలుర వసతిగృహంలో ఆర్వో ప్లాంటు లేక విద్యార్థులు కుళాయి నీటిని తాగుతున్నారు. కిటికీలకు మెష్ ఏర్పాటు చేయకపోవడంతో దోమల బెడద అధికమైంది. జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. ప్యాపిలిలోని బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు శుద్ధ జల కేంద్రం లేక బోరు నీరే శరణ్యంగా మారింది. భవనానికి ప్రహరీ పలు చోట్ల దెబ్బతింది. అధికారులు మరమ్మతులు చేయకుండా విస్మరించారు.

● ప్యాపిలి పట్టణంలో బీసీ బాలుర, ఎస్సీ బాలికల వసతి గృహాలతో పాటు జలదుర్గంలో ఎస్సీ బాలుర, రాచర్లలో బీసీ బాలుర వసతిగృహాలు ఉన్నాయి. వాటిల్లో 265 మంది విద్యార్థులు ఉంటున్నారు. ప్యాపిలి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో 80 మంది విద్యార్థినులు ఉంటున్నారు. మరమ్మతులకు నిధులు మంజూరైనా పనులు పూర్తవలేదు. బోరు, శౌచాలయాలకు నీటి సరఫరా, నీటి తొట్టి ఏర్పాటు చేయలేదు. ఆర్వో ప్లాంటు నిరుపయోగంగా మారింది. కొత్త పంకాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆ దిశగా సంబంధిత గుత్తేదారు నేటికీ ఏర్పాటు చేయలేదు. భవనంపై నుంచి వర్షం నీరు కిందకు పడేలా పైపులు ఏర్పాటు చేయలేదు. వర్షం నీరంతా గోడల వెంట కారుతుండటంతో దెబ్బతినే ప్రమాదం ఉంది.

ఖాళీ స్థలాలు.. అపరిశుభ్రతకు నిలయాలు

బనగానపల్లి పట్టణంలోని పలు కాలనీల్లో ఖాళీగా ఇళ్లు కట్టుకోలేక వదిలేసిన స్థలాలు కంపు కొడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ప్రధాన కాలనీల నుంచి మారుమూల ప్రాంతాల్లోని కాలనీల్లో ఇలాంటి పరిస్థితే ఉంది. ఖాళీ స్థలాల పక్కన ఇళ్లు నిర్మించుకున్న ప్రజలకు దుర్వాసన దోమల బెడద తప్పడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

కార్యాలయ దారి.. అధ్వానంగా మారి

రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ఉన్నతాధికారి కార్యాలయానికి నిత్యం ప్రజలు వస్తుంటారు. మండల స్థాయి అధికారులు వస్తూ వెళ్తుంటారు. ఇలాంటి ముఖ్యమైన కార్యాలయంలోకి వెళ్లే రహదారి చిన్నపాటి వర్షం వచ్చినా బురదమయంగా మారి, గుంతల్లో నీరు నిలిచిపోతోంది. – న్యూస్‌టుడే, డోన్

రహదారి శిథిలం.. అవస్థలే నిత్యం

బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ మాలపేటలో సీసీ రోడ్డు గుంతలు పడి కంకర తేలి అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. చాకలిపేట నుంచి మాలపేట వరకు రహదారి గుంతలు పడి కంకర తేలి శిథిలావస్థకు చేరింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా సీసీరోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుగ్గానిపల్లె(బేతంచెర్ల)

పశువైద్యం.. అందని దైన్యం

హుస్సేనాపురం పశువైద్యశాల

పశువైద్యాధికారులు బదిలీ కావడంతో ఆయా పశువైద్యశాలల పరిధిలోని పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్యాపిలి మండలంలోని జలదుర్గం, హుస్సేనాపురం, రాచర్ల, చిన్నపూదెళ్ల వేరే ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వారి స్థానాల్లో పశువైద్యాధికారులు ఇక్కడకు రాకపోవడంతో సమీప ప్రాంతంలోని వైద్యులనే ఇన్‌ఛార్జీలుగా నియమించారు. తద్వారా పశువులకు వైద్య సేవలు అరకొరగానే అందుతున్నాయి. – న్యూస్‌టుడే, ప్యాపిలి

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉపకేంద్రం నిర్వహణ, ఇతర మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని వారు తెలిపారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అనంతరావు శుక్రవారం తెలిపారు. మూడో శనివారం సందర్భంగా సబ్ స్టేషన్‌లో మరమ్మతులు పనులు ఉంటాయని ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు ఉండదన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా వై.ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆలూరు వీడీవో గ్రేడ్-1 నుంచి ప్రమోషన్‌పై డిప్యూటీ ఎంపీడీవోగా ఇక్కడికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్‌ఎస్ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: బేతంచెర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురం గ్రామ పంచాయతీలో దుకాణాల వ్యాపారులకు చెత్తా చెదారంతో పాటు పలు రకాల వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేస్తూ అపరిశుభ్రంగా మారుస్తున్నారని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తాఖీదులు జారీ చేశారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: పట్టణంలో గత కొన్ని రోజుల నుంచి పందుల బెడద అధికంగా ఉంది. ఇళ్ల వద్దనే సంచరిస్తూ పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయని గ్రామానికి దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి సామాజిక బాధ్యత అని ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. యర్రగుంట్ల గ్రామంలో గల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో శుక్రవారం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలను నాటి నీరుపోశారు.

సంజామల, న్యూస్‌టుడే: మండలంలోని పేరుసోముల పెద్దకోనేరు వద్ద గుప్తనిధుల కోసం కొందరు దుండగులు ఈ నెల 17న తవ్వకాలు జరిపారు. ఈ విషయం గ్రామంలో చర్చనీయాంశమైంది. విషయం పోలీసులకు తెలియడంతో విచారణ చేపట్టారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ పరిసరాల్లో నివాసముంటున్న ఓ వ్యక్తి మృతి చెందటంతో విషయం తెలుసుకున్న ద్రోణాచల సేవా సమితి సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల ఖర్చును చరణ్‌తేజరెడ్డి అందించారు. కార్యక్రమంలో షాదీఖానా రాజా, గురుస్వామి, తాహీర్‌బాషా, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: పేరుసోముల జడ్పీ పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నరసింహ, సురేంద్రనాథ్, వెంకటరాముడు, శేఖర్, ప్రతాప్, సరోజిని, చంద్రకళావతి, నాగలక్ష్మి, అనురాధలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉయ్యాలవాడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేందుకు జులై 24 నుంచి ఆగస్టు 4 వరకు గ్రామాల్లోని వైకాపా నాయకులు కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచారం చేయాలన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో జూదమాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జున రెడ్డి శుక్రవారం తెలిపారు.

కేకే కొట్టాల(బేతంచెర్ల), న్యూస్‌టుడే: కనుమకింది కొట్టాల గ్రామ సమీపంలో బిల్వస్వర్గం గుహల్లో సినిమా చిత్రీకరణ కోసం గుడిసెల సెట్టింగ్స్ వేస్తున్నారు. ఈనెల 22, 23న సినీ హీరో సత్యదేవ్ ఇతర నటులతో చిత్రీకరణ కొనసాగుతుంది.

సిమెంట్‌నగర్(బేతంచెర్ల),న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెదేపా నాయకులు రాముడు, సుభాన్ అన్నారు. శుక్రవారం సిమెంట్‌నగర్ గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర్లు, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ఆషాఢమాస పూజలు

ఆధ్యాత్మికం

చాగలమర్రి: సామూహిక గోరింటాకు కార్యక్రమంలో మహిళలు

న్యూస్‌టుడే బృందం: ఆషాఢ మాసం శుక్రవారం పురస్కరించుకుని శుక్రవారం ఆలయాల్లో అమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. కాళికా మాత, వాసవీ మాత తదితర అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఒడిబియ్యం, చీర సారె సమర్పించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కొన్ని ఆలయాల్లో అన్నదానం చేశారు.

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండల పరిధిలోని నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయాభివృద్ధికి బండిఆత్మకూరు మండలం యర్రగుంట్లకు చెందిన వెంకటనాగేశ్వరరెడ్డి, విజయ దంపతులు రూ.50,116 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. అంతకుముందు దాతలు అమ్మవారికి పూజలు చేశారు.

నందవరంలో అర్చకులకు విరాళం అందజేస్తున్న దాతలు

ఆళ్లగడ్డలో ఆలయానికి ఊరేగింపుగా వస్తున్న భక్తులు

బేతంచెర్ల: కుంకుమార్చనలో ఆర్యవైశ్య మహిళలు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఇంటింటి పర్యటనలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్టీ శ్రేణులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. 'సుపరిపాలనతో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 2, 3 వార్డుల్లో ఆమె ఇంటింటి పర్యటన చేపట్టారు. వార్డుల్లోని పలు వీధుల్లో తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని, కొత్తగా పింఛన్లు మంజూరు చేయాలని, వసతుల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆమె స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు.

వీరారెడ్డిపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో తెదేపా ప్రథమస్థానంలో నిలిచిందని తెదేపా గ్రామ నాయకులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వీరారెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు, పనితీరు, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామకృష్ణారెడ్డి, రాఘవేంద్రారెడ్డి, తలారి బాలయ్య, తలారి అంజలి పాల్గొన్నారు.

వెంకటాంపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని మండలంలోని వెంకటాంపల్లె గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న వై.నాగేశ్వరరావుయాదవ్

బంగారు కుటుంబాలను బాధ్యతగా భావించాలి

ఎంపికైన కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న హరిగోపాల్

చింతకొమ్మదిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం మార్గదర్శులు బాధ్యతగా భావించాలని ప్రత్యేక అధికారి హరిగోపాల్ పేర్కొన్నారు. చింతకొమ్మదిన్నె గ్రామంలో ఆయన బంగారు కుటుంబాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. మార్గదర్శులతో సమావేశమై బంగారు కుటుంబాలను ఆదుకొని ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: బంగారు కుటుంబాలకు సాయం చేయడం అందరి బాధ్యతని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. అల్లూరులో శుక్రవారం గ్రామస్థులతో ఏర్పాటైన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో 80 బంగారు కుటుంబాలు ఉండగా 78 కుటుంబాలను గ్రామానికి చెందిన ప్రశాంతి, మిగిలిన రెండు కుటుంబాలను భాస్కరరెడ్డి, చంద్రశేఖరరెడ్డి దత్తత తీసుకున్నారన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి

మైలేరి సురేఖతో జనసేన నాయకులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన మైలేరి సురేఖను పలువురు జనసేన నాయకులు అభినందించారు. పట్టణంలోని జనసేన కార్యాలయం చేరుకుని ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ పదవికి తనను ఎంపిక చేసినందుకు అధినేత పవన్ కల్యాణ్‌కు మైలేరి సురేఖ కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ సంక్షేమ గౌరవాధ్యక్షుడు డా.ఎంవీ ప్రసాదు, అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు అభినందనలు తెలియజేశారు.

ఎమ్మెల్యే దృష్టికి గురుకుల సమస్యలు

పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న భాజపా నాయకులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచితే ఎలా అని భాజపా అసెంబ్లీ కన్వీనర్ సందు వెంకటరమణ సిబ్బందిని ప్రశ్నించారు. పట్టణం సమీపంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం భాజపా నాయకులు సందర్శించారు. బాలికలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మెనూ ప్రకారం బాలికలకు భోజనం వడ్డించాలన్నారు. గురుకుల సమస్యలను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్, శివప్రకాష్ పాల్గొన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యత లేని మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ నాయక్ డిమాండ్ చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

స్థలం కేటాయించేలా చూడాలి

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి, ఎస్సై సోమశేఖర్‌లు ఆర్డీఓ నరసింహులును కోరారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి గతంలో ఎక్సైజ్ కార్యాలయానికి స్థలం కేటాయిస్తామన్నారని ఆ స్థలం వివరాలను తెలియజేశారు. ఈ విషయంపై ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ గతంలో స్థలం ఎక్కడ కేటాయించారు, స్థలం పూర్తి వివరాలు తెలుసుకుంటామన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

మాట్లాడుతున్న కమిషనర్ హరిప్రసాద్

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని, సచివాలయ సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి బదిలీపై వచ్చిన సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తల్లికి వందనం, పీ4 సేవలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ సేవలు తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణలక్ష్మి, మెప్మా అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్తు దీపాల ఏర్పాటు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని ప్రధాన రహదారిలో పంచాయతీ అధికారులు స్తంభాలకు విద్యుద్దీపాలు అమర్చారు. ఈనాడులో శుక్రవారం 'అంధకారం.. అవస్థలే నిత్యం' అనే చిత్ర కథనం ప్రచురితమైంది. పంచాయతీ ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి స్పందించారు. ప్రధాన రహదారిలో అన్ని విద్యుత్తు స్తంభాలకు దీపాలను అమర్చారు. అవసరమైన చోట్ల దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈవో వెల్లడించారు.

పన్ను భారం.. పథకం దూరం

● సాంకేతిక లోపంతో అవస్థలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ ప్రజలపై డబుల్ అసెస్‌మెంట్ల(ఒకే ఇంటికి రెండు ఆస్తి పన్నులు) భారం వేధిస్తోంది. ఒక ఇంటికే రెండు పన్ను రసీదులు ఇస్తున్నారు. ఇలా పన్నులు విధించడం తప్పని తెలిసినా పైనుంచి రసీదులు వస్తుండటంతో కింది స్థాయి సిబ్బంది ఏమి చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. గత్యంతరం లేక వాటిని గృహ యజమానులకు పంపిణీ చేసి పన్నులు చెల్లించాలని నోటీసులు ఇస్తున్నారు. తమకు ఒకే ఇల్లు ఉంటే రెండు పన్నులు ఎలా విధిస్తారని యజమానులు ప్రశ్నిస్తే సమాధానమివ్వడం లేదు. సాంకేతిక లోపంతో డబుల్ అసెస్‌మెంట్ ద్వారా కొందరికి ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయి.

★ పట్టణానికి చెందిన అమీనాబి అనే మహిళ ఇంటి నం.3-10-1పై అసెస్‌మెంట్ నం. 1162004244కు రూ.3,402లతోపాటు పాత బకాయిలు రూ.6,674 బకాయిపై వడ్డీ రూ.1,123 మొత్తంగా రూ.11,199 చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. ఈ ఇల్లు వాస్తవానికి వహాబ్‌వీధిలో ఉండగా నోటీసుల్లో మాత్రం తోటపల్లి నరసయ్య వీధిలో ఉన్నట్లు చూపించారు. మళ్లీ అమీనాబి పేరుపై ఇంటి నం.3-10-2పై అసెస్‌మెంట్ నం.1162003494 రూ.4,366 ఆస్తిపన్నుగా చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అసెస్‌మెంట్లలో పక్క పక్క నంబర్లు, ఇళ్ల చిరునామా మాత్రం వేర్వేరు వీధుల్లో ఉన్నట్లు చూపడం సిబ్బంది తప్పిదాన్ని ఎత్తి చూపుతోంది.

ఈ చిత్రంలో సాల్మన్ అనే వ్యక్తి రెండేళ్ల కిందట అప్పటి కమిషనర్ రమేష్‌బాబును కలిసి తనకు డబుల్ అసెస్‌మెంట్ వస్తోందని, ఈ కారణంగా తనకు ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయని వినతిపత్రం ఇస్తున్నారు. డబుల్ అసెస్‌మెంట్ కారణంగా ఇంటి పన్ను అధికంగా ఉండడంతో ఇంటి విస్తీర్ణం 1000 అడుగుల కంటే అధికంగా ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపుతోంది. దీంతో ఈ ఏడాది అతడి పిల్లలకు తల్లికి వందనం పథకం అందలేదు.

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

పట్టణంలోని 10వ నంబరు సచివాలయంలోనే డబుల్ అసెస్‌మెంట్లు 120కి పైగా ఉన్నాయి. గత నాలుగేళ్ల క్రితం ఆళ్లగడ్డ పురపాలికలో డబుల్ అసెస్‌మెంట్లపై ఫిర్యాదు రావడంతో సిబ్బంది స్పందించారు. ఆళ్లగడ్డ పురపాలికలో మొత్తం 14,915 అసెస్‌మెంట్లకు గాను ప్రాథమిక విచారణలో 471 డబుల్ అసెస్‌మెంట్లు ఉన్నట్లు నిర్ధారించారు. వీటిని రద్దు చేయాలంటూ నివేదిక పంపించారు. అయినా ఇంత వరకు వీటిని తొలగించకపోవడంతో మళ్లీ వారం క్రితం మరోసారి డబుల్ అసెస్‌మెంట్లతో కలిపి గృహ యజమానులకు నోటీసులు ఇవ్వడం గమనార్హం.

(c) eenadu

ఈనాడు ఒడిశా

హోంగార్డు పరీక్షల్లో అవకతవకలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: హోంగార్డు ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగాయని గజపతి రాణాలో పలువురు అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం దక్షిణాంచల్ ఐజీ నితిశేఖర్ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అభ్యర్థులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలామంది పరుగులో అర్హత సాధించకపోయినా.. వారి పేర్లు ఎంపికైన జాబితాలో ఉన్నాయని వెల్లడించారు. అనంతరం ఐజీ నితిశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ..

ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అభ్యర్థులు

ఉన్నతాధికారులతో మాట్లాడి మరోసారి ఎంపికైన జాబితా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు 22 జిల్లాలకు వర్షసూచన

గోపాలపూర్, న్యూస్‌టుడే: ఉత్తర బంగాళాఖాతంలో ఈ నెల 24న అల్పపీడనం ఏర్పడే సూచనలున్నాయని గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం(ఐఎండీ) అధికారి ఉమాశంకర్‌దాస్ శుక్రవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. బంగాళాఖాతంలో వరుసగా ఆవర్తనాలు, పీడనాలు ఏర్పడటంతో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు క్రియాశీలంగా ఉన్నాయని, థండర్ స్టార్మ్ ప్రభావం కూడా ఉన్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటల్లో చాలా చోట్ల వర్షాలు కురిశాయని, రాయగడ జిల్లా కోట్రగుడలో 12 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైందన్నారు. శనివారం(19న) సుందర్‌గఢ్, ఝార్సుగుడ, బరగఢ్, సంబల్‌పూర్, దేవగఢ్, అనుగుల్, ఢెంకనాల్, కేంఝర్, మయూర్‌భంజ్, సోన్‌పూర్, బౌద్ధ్, నువాపడ, బొలంగీర్, కలహండి, కొంధమాల్, నవరంగపూర్, రాయగడ, కొరాపుట్, మల్కాన్‌గిరి, గంజాం, గజపతి, బాలేశ్వర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉండటంతో 'ఎల్లో' హెచ్చరికలు జారీ చేశామన్నారు.

ఇలా ఉంటే రోగాలు రావా..!

రాయగడ జిల్లా గుణుపురం పురపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం పడకేసింది. గుణుపురం కొత్త బస్టాండు నుంచి బలరాంనగర్ రహదారిలో కాలువలో వ్యర్థాలు నిలిచిపోయి మురుగు కూపాన్ని తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో మురుగు రోడ్లపైకి చేరి దుర్వాసన, అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. పుర ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడా దృష్టికి సమస్య తీసుకెళ్లగా రెండు మూడు రోజులకు వ్యర్థాలు తొలగిస్తున్నా.. మళ్లీ వచ్చి చేరుతున్నాయని, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, గుణుపురం

మరో 5 ఎన్‌సీసీ బెటాలియన్లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మరో 5 ఎన్‌సీసీ బెటాలియన్లు ఏర్పాటు కానున్నాయి. దీనిపై ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ ఎన్‌సీసీ సంచాలకుడికి గురువారం లేఖ రాశారు. రాష్ట్రంలో 63 వేల మంది క్యాడెట్లు ఉన్నారని, ఈ సంఖ్య 90 వేలకు పెంచాలని నిర్ణయించారు. అన్ని విద్యాసంస్థల్లో ఎన్‌సీసీ యూనిట్లు ప్రారంభించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి విపత్తులు, ఇతర సేవా కార్యక్రమాల్లో నియమించాలన్నది ప్రభుత్వ ధ్యేయం.

వలకు చిక్కిన వంద కిలోల చేప

ఒడిశాలోని సోన్‌పూర్ జిల్లా బినిక పట్టణానికి చెందిన మత్స్యకారుల వలకు 100 కిలోల భారీ చేప చిక్కింది. స్థానిక మత్స్యకారులు మహానదిలో చేపల వేటకు వెళ్లగా సుమారు 6 అడుగుల పొడవున్న గూంచ్ క్యాట్ ఫిష్ దొరికింది. దీనిని చూసేందుకు, కొనుగోలు చేసేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఔషధ గుణాలు కలిగి ఉండే చేపని కిలో రూ.300 చొప్పున విక్రయించినట్లు స్థానిక మత్స్యకారులు తెలిపారు.

–న్యూస్‌టుడే, రాయగడ పట్టణం

మహా వివాదం ముగిసినట్లేనా..?

భువనేశ్వర్, న్యూస్‌టుడే

ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల మధ్య మహానది జల వివాదం కొన్నేళ్లుగా నలుగుతోంది. సుప్రీంకోర్టు జోక్యంతో కేంద్రం 2018లో ట్రైబ్యునల్ ఏర్పాటు చేసింది. ఇంతవరకు 46 పర్యాయాలు విచారణ జరిగింది. వివాదం పరిష్కారానికి నోచుకోలేదు. ట్రైబ్యునల్ తీర్పు వెలువడలేదు.

మహానది

అంగీకరించని మాజీ సీఎం నవీన్

నవీన్‌పట్నాయక్ హయాంలో కేంద్రం కీలక ప్రతిపాదన చేసింది. న్యాయస్థానాలను ఆశ్రయించకుండా కేంద్రం మధ్యవర్తిత్వంలో రెండు రాష్ట్రాల సీఎంలు, అధికారులతో త్రైపాక్షిక సమావేశం చేపట్టి సమస్య పరిష్కరించుకోవాలని సూచన చేసింది. అప్పట్లో నవీన్ ప్రభుత్వం అంగీకరించలేదు. దీంతో ట్రైబ్యునల్ ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కేంద్రంలో ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో భాజపా ప్రభుత్వాలున్నాయి. చర్చల ద్వారా మహానది వివాదం పరిష్కరించుకోవాలని నిర్ణయించాయి. గురువారం దిల్లీలో ట్రైబ్యునల్ అధ్యక్షుడు జస్టిస్ ఎం.త్రివేది ఆధ్వర్యంలో విచారణ జరిగింది. మరోవైపు రెండు రాష్ట్రాల సీఎంలు మోహన్‌చరణ్ మాఝి(ఒడిశా), విష్ణుదేవ్‌సాయి(ఛత్తీస్‌గఢ్)లు మహానదికి సంబంధించి మాట్లాడుకున్నారు. సామరస్యపూర్వకంగా వివాదం పరిష్కరించుకుందామని అంగీకారానికి వచ్చారు.

అనుమతి లేకుండా నిర్మాణాలు

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను ఆనుకుని ప్రవహిస్తున్న మహానది ఒడిశా భూభాగంలో 494 కిలోమీటర్లు, ఛత్తీస్‌గఢ్ 357 కిలోమీటర్లు పరిధిలో ఉంది. నీటి పంపకాల విషయంలో రెండు రాష్ట్రాలకు సమాన హక్కులు ఉన్నాయి. కానీ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నిబంధనలు ఉల్లంఘించింది. ఒడిశా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా కల్మా అనే బ్యారేజీని ఝార్సుగుడ సమీపంలో నిర్మించింది. అధికంగా నీటిని తోడేస్తుండటంతో వేసవిలో సాగు, తాగు నీటితోపాటు విద్యుత్తుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై వివాదం నెలకొంది. ఒడిశా ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి లేఖలు రాసినా.. స్పందించలేదు. దీంతో నవీన్ హయాంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. న్యాయస్థానం ట్రైబ్యునల్ ఏర్పాటు చేసింది.

చర్చలకు శ్రీకారం చుట్టిన ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు

పరిష్కారానికి బాటలు పడ్డాయి

ఒడిశా తరఫున ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తున్న అడ్వకేట్ జనరల్(ఏజీ)పీతాంబర ఆచార్య శుక్రవారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి బాటలు పడ్డాయన్నారు. రెండు రాష్ట్రాల సీఎంలు మాట్లాడుకోగా, తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు(సీఎస్‌లు), జలవనరుల శాఖల ఇంజినీర్ల మధ్య చర్చలు జరగనున్నాయన్నారు. ఆగస్టు 2న ట్రైబ్యునల్ విచారణ చేపట్టనుండగా, దీనికి ముందుగా సమస్య పరిష్కరించుకోవాలన్న ధ్యేయంతో ఉన్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులోగా రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు, ఇంజినీర్ల సమావేశం జరుగుతుందని, వివరాలు ట్రైబ్యునల్‌కు తెలియజేసి జల వివాదానికి తెరదించాలని నిర్ణయించామన్నారు.

రైలు ఢీకొని 3 గజరాజుల మృతి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ నుంచి ఝార్‌గ్రామ్ వెళ్తున్న జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో భాస్తలా సమీపంలో చంచల్ ప్రాంతంలో మూడు ఏనుగులను ఢీకొంది. ఈ ఘటనలో ఒక ఏనుగు, రెండు గున్న ఏనుగులు అక్కడికక్కడ మృతి చెందాయి. అటవీ సిబ్బంది అక్కడకు చేరుకుని కరిరాజుల కళేబరాలను పొక్లెయిన్ సాయంతో తరలించారు. ఈ ఘటనపై రైల్వే ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఏనుగు కళేబరాన్ని తరలిస్తున్న అటవీ సిబ్బంది

ముమ్మరంగా దర్యాప్తు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మాహుతి ఘటన పూర్వాపరాలు పరిశీలించేందుకు విశ్వవిద్యాలయ విత్త సంస్థ(యూజీసీ) దర్యాప్తు ప్రారంభించింది. యూజీసీ ఆచార్య రాజ్‌కుమార్ మిత్తల్‌అధ్యక్షతన నలుగురు సభ్యుల నిజ నిర్ధారణ సంఘం నియమించిన సంగతి తెలిసిందే. ఈ బృందం శుక్రవారం బాలేశ్వర్ చేరుకుంది. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని మృతి ఘటన దర్యాప్తు బాధ్యత క్రైంబ్రాంచ్‌కు అప్పగించిన నేపథ్యంలో అధికారులు శుక్రవారం విద్యార్థిని స్వగ్రామం పొలాసియా చేరుకుని మృతురాలి తల్లిదండ్రుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నదులకు వరద తాకిడి

పట్టాముండై వద్ద బ్రాహ్మణి నది ప్రవాహం

లోతట్టు ప్రాంతాలు జలమయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు బ్రాహ్మణి, ఖరస్రోత, కని నదులకు వరద తాకిడి పెరిగింది. కేంద్రపడ జిల్లాలోని పట్టాముండై, ఒళి, రాజ్‌నగర్ సమితుల్లోని 30 లోతట్టు గ్రామాల్లోకి శుక్రవారం వరద నీరు ప్రవేశించడంతో మూడు సమితుల మధ్య రాకపోకలు స్తంభించాయి. రోడ్లపై మూడడుగుల నీరు ప్రవహిస్తోంది. శ్రీరాంపూర్, బలభద్రపూర్, ముకుందపూర్ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. బ్రాహ్మణి నదిలో మొసళ్లు గ్రామాలకు చేరుకుంటాయన్న భయంతో ప్రజలు వణికిపోతున్నారు. కేంద్రపడ జిల్లా పాలనాధికారి స్మృతిరంజన్ ప్రధాన్ పరిస్థితి సమీక్షించారు. ప్రభావిత గ్రామాలకు సహాయ బృందాలను తరలించారు. ఆయా చోట్ల పంటలు పూర్తిగా నీట మునగడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భువనేశ్వర్‌లో జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీరు చంద్రశేఖర్ పాఢి విలేకరులతో మాట్లాడుతూ నదులు ప్రమాదస్థాయి దిగువ ఉన్నాయని, స్వల్పంగా నీటిమట్టాలు పెరిగినందున లోతట్టు గ్రామాలకు వరదనీరు చేరిందన్నారు. క్రమేణా తగ్గుతాయని, ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నామన్నారు.

ముంపునకు గురైన బలభద్రపూర్ గ్రామం

మచ్చ పడింది.. బోసిపోయింది

- కళతప్పిన గోపాల్‌పూర్ తీరం
- పర్యాటకులు లేకపోవడంతో గణనీయంగా తగ్గిన ఆదాయం
- ఆందోళనలో వ్యాపారులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: నిత్యం సందర్శకులతో కళకళలాడే గోపాల్‌పూర్ తీరం కొన్నాళ్లుగా వెలవెలబోతోంది. పర్యాటకుల రాకపోకలు గణనీయంగా తగ్గాయి. దీంతో పర్యాటక రంగంపై ఆధారపడిన హోటళ్ల నిర్వాహకులు, వీధి వ్యాపారులు, రెస్టారెంట్లలో వ్యాపారం దెబ్బతింది.

దెబ్బతీసిన అత్యాచార ఘటన

గత నెల(జూన్) 15 రాత్రి గోపాల్‌పూర్ పంథనివాస్ తీరం పరిధిలో పర్యాటకురాలిపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన పర్యాటక రంగంపై ప్రభావం చూపింది. ప్రశాంత తీరంగా అంతా చెప్పుకొనే చోట జరిగిన ఘటన భద్రతకు ప్రశ్నార్థకంగా మార్చింది. మెరైన్ ఠాణా ఏర్పాటు దస్త్రాలకే పరిమితమై ఉండగా, టౌన్ ఠాణా పోలీసుల బీచ్ పెట్రోలింగ్ నామమాత్రం, అత్యాచారం ఘటన జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. గోపాల్‌పూర్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్న రవాణా, వాణిజ్య, ఉక్కు గనుల శాఖల మంత్రి బిభూతి భూషణ్ జెనా, పోలీసు, క్రైంబ్రాంచ్ ఉన్నతాధికారులంతా వచ్చి ఆ సమయంలో హడావిడి చేశారు. రూ.150 కోట్ల వ్యయంతో బీచ్ విస్తరణ, తీరమంతటా విద్యుత్తు కాంతు, ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. నెలరోజులు దాటినా 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడ' అన్న చందంగా బీచ్ పరిస్థితి తయారైంది. అధికారులొచ్చి చూసి వెళ్లడం మినహా పనుల జాడలేదు.

భద్రతకు ఢోకా లేదు

బ్రహ్మపుర ఎస్పీ డా. శరవణ వివేక్.ఎం ఇటీవల విలేకర్లతో మాట్లాడుతూ గోపాల్‌పూర్ తీరంలో రాత్రి వరకు పోలీసు పెట్రోలింగ్ జరుగుతోందని పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యతిచ్చామని చెప్పారు. సందర్శకులు రావాలని కోరారు. ఎస్పీ భరోసా ఇచ్చినా తీరంలో తాకిడి కనిపించడం లేదు.

7 గంటల తర్వాత వెలవెల

సాయంత్రం వేళల్లో స్వల్పంగా పర్యాటకులు తీరానికి వస్తున్నారు. 7 గంటల తర్వాత స్వర్గద్వార బీచ్ వెలవెలబోతోంది. విశాలమైన తీరంలో దీపాలు లేకపోవడం దీనికి ముఖ్యకారణం. ఈ విషయమై మంత్రి బిభూతిని శుక్రవారం 'న్యూస్‌టుడే' ఫోన్‌లో అడగ్గా గోపాల్‌పూర్ పర్యాటకాభివృద్ధికి సంబంధించి నూతన నిర్మాణాలు, దీపాలు, ఇతర సౌకర్యాలు తథ్యమని, టెండర్లు పిలిచామని, రాగానే పనులు మొదలు పెడతామన్నారు.

కొరత లేకుండా.. సాగుకు ఆటంకం కలగకుండా..!

రాష్ట్రంలో 6.82 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సకాలంలో ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఎరువుల కొరతకు ఆస్కారం ఉండదని అన్నదాతలకు భరోసా ఇచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ 6.82 లక్షల మెట్రిక్ టన్నుల(ఎంటీ) ఎరువుల పంపిణీకి ప్రణాళికలు రచించగా, జులై 17 నాటికి 5 లక్షల ఎంటీలను సిద్ధం చేసినట్లు వెల్లడించింది. ఇంతకు ముందు నిల్వలతో కలిపి ప్రస్తుతం 7.94 లక్షల ఎంటీల ఎరువులు అందుబాటులో ఉండగా, వీటిలో యూరియా, డీఏపీ, ఎంవోపీ, ఎస్ఎస్‌పీ ఇతర రకాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. అదనంగా మరో 23,589 ఎంటీల ఎరువులు రవాణా దశలో ఉన్నాయని పేర్కొంది. మార్క్‌ఫెడ్ కార్యాలయాలకు తగినంత పరిమాణంలో ఎరువులను సరఫరా చేయాలని తయారీ సంస్థలకు దిశానిర్దేశం చేసినట్లు సర్కారు వెల్లడించింది. నల్లబజారుకు తరలిపోయే అవకాశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అన్ని జిల్లాల్లో ప్రత్యేక బృందాలను మోహరించింది.

రాయగడ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో నిల్వ ఉంచిన ఎరువుల బస్తాలు

426 మంది వ్యాపారులకు నోటీసులు

ఇంతవరకు 1993 రిటైల్ ఎరువుల విక్రయ కేంద్రాలను అధికారులు తనిఖీ చేసినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. 426 మంది రిటైల్ వ్యాపారులకు ఎరువుల వివరాలు సరిగా చూపకపోవడతో షోకాజ్ నోటీసులు జారీ చేయడం గమనార్హం. ఎనిమిది కేసుల్లో రిటైల్ వ్యాపారులకు స్టాప్-సేల్ నోటీసులు జారీ చేయగా, ఎఫ్‌సీఓ నిబంధనలను ఉల్లంఘించడంతో మరో 25 డీలర్ లైసెన్సులు రద్దు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది ఇదే సమయానికి 7.71 లక్షల ఎంటీల ఎరువుల నిల్వ ఉండగా, ఈ ఏడాది 7.94 లక్షల ఎంటీలు అందుబాటులో ఉన్నట్లు సర్కారు గుర్తు చేసింది. రాయగడ జిల్లాలో ఎరువుల నిల్వకు సంబంధించి ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక ఇటీవల మార్క్‌ఫెడ్ కార్యాలయం, ఎన్‌పీసీఎస్ గోదాంలను తనిఖీ చేసి వివరాలను సేకరించిన విషయం తెలిసిందే.

27న జిల్లా స్థాయి లోక్ అదాలత్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 27న (ఆదివారం) జిల్లా స్థాయి లోక్ అదాలత్ జరుగుతుంది. స్థానిక జిల్లా న్యాయస్థానం వేదికగా జరగనున్న కార్యక్రమంలో చెక్కు బౌన్స్ కేసులు పరిష్కరించనున్నారు.

ఔషధ మొక్కలతో పర్యావరణానికి మేలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు, తెంతులిగుడకు చెందిన గుప్తేశ్వర హెర్బల్ రీసెర్చ్ సెంటర్‌లు సంయుక్తంగా తెంతులిగుడలో గురు, శుక్రవారాలు రెండు రోజుల పాటు అవిభక్త కొరాపుట్ జిల్లాస్థాయి ఔషధ మొక్కల పెంపకంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అటవీ శాఖ అధికారి కె.వి.భాస్కర్ రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఔషధ మొక్కలతో పర్యావరణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రెండు రోజులపాటు శిక్షణ శిబిరం జరిగింది. హరిపంగి, గగన్ బిహారి సాహు, ఇస్మిత పరిడాలు, విశ్వనాథ సాహు, సుకాంత్ కుమార్ డోలాయి, సునీతాలు పాల్గొన్నారు.

సందర్శకులకు ఔషధ మొక్కల వివరాలు వెల్లడిస్తున్న శాస్త్రవేత్తలు

అల్లర్ల నియంత్రణపై పోలీసులకు శిక్షణ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఒడిశాలో నువాపడ జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో అల్లర్ల నియంత్రణపై శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. నువాపడలోని రిజర్వు పోలీసు మైదానంలో జరిగిన దీన్ని నువాపడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల పర్యవేక్షించి, అల్లర్లు, శాంతిభద్రతలు నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ అంశాలను ఆయన వివరించారు. డ్రిల్‌లో పాల్గొన్న పోలీసులకు టియర్ గ్యాస్ ప్రయోగం, రబ్బరు బుల్లెట్‌లు, గ్రెనేడ్ల వినియోగం ఇతర ఆయుధాలను ఉపయోగించి చూపించారు.

టియర్ గ్యాస్‌ను ప్రయోగిస్తున్న ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల

అంతా కలిసి గంజాం జిల్లాను అభివృద్ధి చేద్దాం

సమావేశంలో పాల్గొన్న మంత్రి మల్లిక్. చిత్రంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అభివృద్ధికి అంతా కలిసికట్టుగా, సమయన్వయంతో పనిచేద్దామని ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ (జడ్పీ), జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఛత్రపురంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి భవనం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి జడ్పీ అధ్యక్షురాలు అంజలి స్వాయిన్ అధ్యక్షత వహించారు. మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్, ఎంపీలు ప్రదీప్ కుమార్ పాణిగ్రహి (బ్రహ్మపుర), అనితా శుభదర్శిని (అస్కా), ఎమ్మెల్యేలు కృష్ణచంద్ర నాయక్ (ఛత్రపురం), మనోరంజన్ ద్యాన్‌సామంత్రాయ్ (చికిటి), సరోజ్ కుమార్ పాఢి (అస్కా), రమేష్‌చంద్ర జెనా (సన్నొఖెముండి), పూర్ణచంద్ర సెఠి (కళ్లికోట), జడ్పీ ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి దొరలు పాల్గొని మాట్లాడారు. పాలనాధికారి దివ్య జ్యోతి పరిడా, జిల్లా గ్రామీణాభివృద్ధి ముఖ్య అభివృద్ధి అధికారిణి మధుమిత తదితరులు హాజరయ్యారు. జిల్లా అభివృద్ధిపై అంతా దృష్టి పెట్టాలని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూడాలని వారు కోరారు. రైల్వే, రహదారులు, యువతరానికి ఉపాధి, పరిశ్రమలు తదితరాల అభివృద్ధితో జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దుదామని వారు పేర్కొన్నారు. సమావేశంలో వివిధ అంశాలు, అభివృద్ధి పనులు, సమస్యలపై వారంతా చర్చించారు.

గిరాకీ కొండంత.. ఆదాయం గోరంత...!

రాయగడలో పైనాపిల్‌కు గిట్టుబాటు ధర కరవు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లాలో పండే అనాస పండ్లకు విపరీతమైన గిరాకీ ఉన్నప్పటికీ, వాటిని పండించే రైతులకు ఆదాయం అంతంతమాత్రంగానే దక్కుతోంది. లాభాల మాట అటుంచితే కనీసం గిట్టుబాటు ధర లభించకపోవడం రైతులకు శాపంగా మారుతోంది. బిసంకటక్ సమితి నియమగిరి కొండ ప్రాంతంలో పండే అనాస పండ్లు ప్రత్యేక రుచిని కలిగి ఉంటాయని వినియోగదారులు చెబుతుంటారు. దీంతో ఇక్కడ నివసించే ఆదిమ గిరిజన తెగ(పీవీటీజీ)కు చెందిన డొంగిరియా ప్రజలు వీటి సాగుపై దృష్టిసారించారు. వీటికున్న గిరాకీని గుర్తించిన జిల్లా యంత్రాంగం చాటికోన గ్రామంలో రూ.1 కోటి వ్యయంతో అనాస ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు 2021లో నిర్ణయించింది. దీని ద్వారా ప్యాకింగ్, వివిధ రకాల అనాస ఉత్పత్తులు తయారీతో వెయ్యి మందికి పైగా డొంగిరియా ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యం విధించింది. కానీ అధికారుల అలసత్వంతో ఆ ప్రాజెక్టు పనులు ముందుకు కదలక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. దీంతో చేతికి అందివచ్చిన పంట విక్రయించుకోలేక, ఉంచుకోలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

వాహనంలోకి లోడ్ చేస్తున్న అనాసపండ్లు

2వేల ఎకరాల్లో సాగు

ప్రాజెక్టు కోసం ఏటా ఎదురుచూపులే తప్ప ఇంకేమి మిగలకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో దళారులకు, స్థానిక వ్యాపారులకు ఎంతోకొంతకి విక్రయిస్తుండగా, మరికొందరు గిట్టుబాటు ధర లభించక పంటను అలాగే వదిలేస్తున్నారు. ఒక్కో అనాసపండు కనీసం రూ.5 పలికినా గొప్పే అని డొంగిరియా ప్రజలు నిట్టూరుస్తున్నారు. దీంతో కొందరు ఇతర ప్రాంతాల వ్యాపారులు వాహనాల్లో వీటిని లోడింగ్ చేసి, వేరే ప్రాంతాలకు తరలించి విక్రయిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు. డొంగిరియా కొందొ అభివృద్ధి సంస్థ(డీకేడీఏ) రికార్డుల ప్రకారం బిసంకటక్ సమితి పరిధిలో దాదాపు 2 వేల ఎకరాల్లో ఏడాదికి సగటున 28 లక్షలకు పైగా అనాసపండ్ల ఉత్పత్తి జరుగుతుండటం గమనార్హం.

విద్యాలయాల్లో గుణాత్మక విద్య అవసరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: విద్యాలయాల్లో గుణాత్మక విద్య అవసరమని నాల్కో ఫైనాన్స్ డీజీఎం సంజయ్ గుప్తా అన్నారు. దమన్‌జోడికి చెందిన డిల్లీ పబ్లిక్ స్కూల్ 42వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుప్త పాల్గొన్నారు. నాల్కో హెచ్ఎంఏ విభాగం జనరల్ మేనేజర్ ఎస్. ఆనంద్ బాసు పాల్గొని విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. ● ఈ సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కొరాపుట్ రక్త నిధి అధికారుల పర్యవేక్షణలో 72 మంది రక్తదానం చేశారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్ గిరిధర్, జిల్లా రక్తదాతల సంఘం ప్రతినిధి నరేష్ చంద్ర సాహు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

(c) eenadu

150 ఎకరాల పంట భూమి కోత

కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మానస్ భూయా

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: మిడ్నాపూర్ సదర్ బ్లాకులు దనిదాహ గ్రామంలో పంట భూమి కోతకు గురైంది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంసావతి నదిలో నీటిమట్టం పెరగడంతో ఈ పరిస్థితి ఎదురైందని స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు గురువారం స్థానికులు రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి మానస్ రంజన్ భూయాకు తెలియజేయడంతో ఆయన తృణమూల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సుజయ్ హజ్రా వెంట వచ్చారు. పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీఇచ్చారు.

24న అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్

లక్ష్మీ సబర

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి సమితి అధ్యక్షురాలు లక్ష్మీ సబరపై సమితిలో సభ్యులు, సర్పంచులు కలిసి గత నెల 18వ తేదీన అవిశ్వాస తీర్మానం ప్రకటించి సబ్ కలెక్టరు కిరణ్‌దీప్ కౌర్ సహోతాకు పత్రాన్ని సమర్పించారు. తీర్మానంలో ఉన్న సభ్యుల సంతకాలను, వ్యక్తిగత అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ నెల 24వ తేదీన అవిశ్వాస తీర్మాన ఓటింగు జరుగుతుంది. ఈ ఓటింగ్‌లో సమితిలో తొమ్మిది మంది సర్పంచులు, తొమ్మిది మంది సమితి సభ్యులతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ ఓటింగ్ చేయవచ్చును.

18 కిలోల గంజాయి పట్టివేత

నరసన్నపేట, న్యూస్‌టుడే: మడపాం టోల్‌గేట్ వద్ద 18.750 కిలోల గంజాయి పట్టుబడింది. సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో గురువారం తనిఖీలు చేస్తుండగా.. ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన అజిత్‌కుమార్ నాయక్, దేవేంద్రప్రధాన్ సరకును చెన్నై తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు.

గిరిజన ప్రజలతో పుట్టినరోజు వేడుకలు

ఎమ్మెల్యే రూపేష్‌ను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి నియోజకవర్గ ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి తన పుట్టిన రోజు వేడుకలను గుసాని సమితి కత్తల కవిటి పంచాయితీ డాక్టర్ బంజీరు గ్రామంలో జరుపుకొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే తన అనుచరులతో కలిసి గ్రామానికి చేరుకొని మొదట దేవాలయం, అనంతరం చర్చిలో ప్రత్యేక పూజలు జరుపుకొని, గ్రామస్థుల మధ్య సందడిగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం రూపేష్ మాట్లాడుతూ ఆదివాసులతో ఇలా వేడుక జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకల్లో కాశీనగర్ సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ, జడ్పీ సభ్యుడు ఎస్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

యార్డులో పెరుగుతున్న చెత్త

మకాపుట్ డంప్‌యార్డులో పడి ఉన్న చెత్త

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో మకాపుట్ డంప్‌యార్డులో ఉన్న చెత్త ప్రాసెసింగ్ పనులు ఆగిపోవడంతో చెత్త పెరిగిపోయింది. గతేడాది జాతీయ హెరిటేజ్ ట్రైబ్యునల్ చెత్తను తొలగించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు ఆ బాధ్యతలు అప్పగించింది. చెత్త పరిమాణాన్ని సర్వే చేయగా రెండున్నర ఎకరాల డంప్‌యార్డులో 43,810 టన్నుల చెత్త ఉనట్లు తేలింది. దీని ప్రాసెసింగ్ కోసం పురపాలక రూ. 2.3 కోట్లకు నువాపడకు చెందిన జైన్ ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్స్‌కు ఆ టెండర్ అప్పగించింది. వర్షాల కారణంగా సకాలంలో ప్రాసెస్ చేయకపోవడంతో వందల టన్నుల చెత్త ఇప్పటికే పేరుకుపోయింది. వర్షాలు కారణంగా తడిచిపోవడంతో దాని నుంచి దుర్గంధం రావడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' పారిశుద్ధ్య నిపుణుడు రాజశేఖర్‌ను అడగ్గా, ఈ ఏడాది చివరి నాటికి పనులు పూర్తి అవుతాయని తెలిపారు.

మజ్జిగౌరి అమ్మవారికి ఆషాఢమాసం సారె

రాణిగూడ ఫారం నివాసితులు సమర్పించిన సారె

రాయగడ, న్యూస్‌టుడే: ఉత్కళ ఆంధ్రుల ఇలవేల్పు, రాయగడ ప్రజల ఆరాధ్య దేవత మజ్జిగౌరి అమ్మవారికి భక్తులు ఆషాఢం సారె సమర్పించారు. శుక్రవారం స్థానిక కస్తూరీనగర్, బుదరావలస వీధులకు చెందిన కుటుంబాలవారు ఇంటికో రకం మిఠాయిలతో భారీ శోభాయాత్రగా మజ్జిగౌరి ఆలయానికి చేరుకున్నారు. కోలాట నృత్యాలు, మంగళ వాయిద్యాలతో ర్యాలీ సాగింది. అమ్మవారికి భక్తులు సమర్పించిన మిఠాయిలను నివేదనగా సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. స్థానిక రాణిగూడ ఫారం భక్తులు కూడా ఆషాఢం సారె సమర్పించి భక్తులకు పంచిపెట్టారు. వర్షాలు బాగా కురిసి, పంటలు పండాలని, ప్రజంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఏటా ఇలా ఆషాఢం సారె సమర్పిస్తున్నట్లు భక్తులు తెలిపారు. వందలాది మంది భక్తులు తరలిరావడంతో మందిరం వద్ద భక్తజన కోలాహలం ఏర్పడింది.

దుర్గా పూజలపై సన్నాహక సమావేశం

సమావేశంలో పాల్గొన్న వాణిజ్య సంఘం సభ్యులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడకు చెందిన శివశక్తి వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది దుర్గా పూజలు అత్యంత వైభవంగా జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక శివాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు రాజేంద్ర కుమార్ పాత్ర్ అధ్యక్షతన సభ్యులందరూ పాల్గొని పూజల నిర్వహణపై ఒక కమిటీ ఏర్పాటు చేశారు.

రాజభాష హిందీ కార్యాయన్ సమితి సమీక్షా సమావేశం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ రాజభాష కార్యాయన్ సమితి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో డీఆర్ఎం కార్యాలయం తెలిపింది. ఈ సమావేశానికి కేఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ సమావేశం జరిగింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు రాజభాష హిందీ విభాగం నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. రానున్న మూడు నెలలు చేయాల్సిన కార్యక్రమాలు జాబితాను రూపొందించారు. సమితి కార్యక్రమాలు మరిన్ని చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

సమావేశంలో డీఆర్ఎం చౌదరి

వంటగదిలో తాచుపాము కలకలం!

గంజాం జిల్లా దిగపోహండి సమితిలోని నువాపడ సమీపంలో ఖొయిరపంక గ్రామంలోని పెద్ద వీధిలో శుక్రవారం ఉదయం సావిత్రి సాహు అనే మహిళ ఇంటి వంటగదిలో కనిపించిన సుమారు 12 అడుగుల తాచుపాము కలకలం రేపింది. సమాచారం అందుకున్న స్నేక్ హెల్ప్ లైన్ ప్రతినిధి రామచంద్ర సాహు హుటాహుటిన అక్కడికి చేరుకుని, పామును పట్టుకున్నాడు. అటవీ అధికారుల సూచన మేరకు సమీప అడవిలో సురక్షితంగా విడిచిపెట్టాడు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

కాలువల మరమ్మతులు ఇంకెప్పుడు?

రాళ్లు, మట్టి, చెత్తతో నిండి ఉన్న ప్రధాన కాలువ

జయపురం సబ్‌డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు గాను ఈనెల 20వ తేదీ నుంచి సాగునీటిని సరఫరా చేయనున్నట్టు సాగునీటి సరఫరా శాఖ ప్రకటించింది. కొలాబ్ జలాశయం నుంచి పరాబెడ చౌక్ వద్ద ఉన్న ప్రధాన కాలువ నుంచి జయపురం, కుంద్రా, బొరిగుమ్మ సమితుల్లో 42,456 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. కానీ నేటికీ కాలువలో మట్టి, రాళ్లు, చెత్త నిండిపోయిందని, పలుచోట్ల మరమ్మతులకు గురయ్యాయని, ఇప్పటివరకు శాఖ తరపున ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. కాలువ మరమ్మతులు చేయకపోతే తమ పొలాలకు సాగునీరు సరఫరా కాదని, ఇంకెప్పుడు మరమ్మతులు చేస్తారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సబ్ కలెక్టర్ సస్యరెడ్డిని అడగ్గా, ఆ శాఖాధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, జయపురం

బిజద పార్టీ వీడిన సమితి సభ్యురాలు

లక్ష్మీ కద్రకా

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా రామన్నగుడ సమితి పారికెతి పంచాయతీ సమితి సభ్యురాలు లక్ష్మీ కద్రకా బిజద పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే 2021 సంవత్సరం ముందు లక్ష్మీ కద్రకా పారికెతి సర్పంచిగా ఉండేవారు. 2021 సంవత్సరం పంచాయతీ ఎన్నికల్లో రామన్నగుడ సమితి సభ్యురాలిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలో రవికాంత గమాంగ్ ఉప్పలు పంచాయతీ నుంచి సమితి సభ్యునిగా పోటీ చేసి గెలుపొంది కాంగ్రెస్ సభ్యుల మద్దతుతో సమితి ఛైర్మన్ అయ్యారు. దీంతో లక్ష్మీ కద్రకా బిజద తీర్థం పుచ్చుకున్నారు. గత విధానసభ ఎన్నికల సమయంలో బిజద కోసం పని చేశారు. ప్రస్తుతం ఆమె బిజద పార్టీని వీడారు.

నిర్వహణ గాలికి



స్వర్గద్వార పార్కులో రాజీవ్‌గాంధీ విగ్రహం

గోపాలపూర్, న్యూస్‌టుడే: గోపాల్‌పూర్ స్వర్గద్వార పార్కు ఆవరణలోని దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి నిర్వహణ కరవైంది. 2008లో ఎన్‌ఏసీ యంత్రాంగం ఈ విగ్రహం ఏర్పాటు చేసింది. విగ్రహం మళ్లీ పునరుద్ధరణకు నోచుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎన్‌ఏసీ ఈఓ ప్రమోద్‌కుమార్ పాడిని శుక్రవారం 'న్యూస్‌టుడే' వివరణ అడగగా చర్యలు తీసుకుంటామన్నారు.

21న ఆర్డీసీ కార్యాలయాల వద్ద బిజద దీక్షలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని బ్రహ్మపుర, కటక్, సంబల్‌పూర్ ఆర్డీసీ కార్యాలయాల వద్ద 21న(సోమవారం) దీక్షలు చేస్తామని బిజద శుక్రవారం తెలిపింది. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు దేవీప్రసాద్ మిశ్ర భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ బాలేశ్వర్ ఎఫ్ఎం కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ మృతికి నిరసనగా మూడుచోట్ల దీక్షలు నిర్వహిస్తుందని చెప్పారు.

తమ డిమాండ్లు నెరవేర్చాల్సిందే..

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, అప్పటివరకు సమ్మె విరమించేది లేదని ఇచ్ఛాపురం పుర కార్మికులు పేర్కొన్నారు. ఏపీ పురపాలక సంఘ ఉద్యోగ, కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎ.రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు.

మరదలని హతమార్చిన బావ

శైలేంద్ర సరకని (పాత చిత్రం)

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే; తమ్ముడి భార్య వరసకు మరదలు ఏఎన్ఎంగా పనిచేసిన్నున్న శైలేంద్ర సరకని(35)ని తన బావ (భర్త సోదరుడు) ఆయిన లత్రిక ప్రక గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేశాడు. మృతురాలికి భర్త, 12ఏళ్లలోపు నలుగురు ఆడపిల్లలున్నారు. రాయగడ జిల్లా కల్యాణ సింగుపూర్ సమితి డెప్పగుడ గ్రామంలో ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కె. సింగుపూర్ సబ్‌సెంటర్‌లో ఏఎన్ఎమ్‌గా పనిచేస్తున్న శైలేంద్ర ఉదయం వంట చేస్తున్న సమయంలో లత్రిక ఆవేశంగా ఇంట్లోకి వచ్చి తన వెంట తీసుకు వచ్చిన గొడ్డలితో మెడపై, తల మీద దారుణంగా నరికేశాడు. అనంతరం నేరుగా కెసింగుపూర్ పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమని తెలిసింది. ముందురోజు(గురువారం) రాత్రి రెండు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగింది. తగువులకు కారణం మరదలు శైలేంద్రే అని ఆమెని లత్రిక దారుణంగా హత్య చేశాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని రాయగడ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృత్యువాత

జయపురం, న్యూస్‌టుడే: వేర్వేరు చోట్ల వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం కుంద్రా సమితి బితేయిసాహి గ్రామానికి చెందిన రబిపొర్జా(27), ఈశ్వర్ గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై పంజియాగుడ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఘాట్‌బాగ్ర గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం వారిని ఢీకొట్టింది. ఇద్దరూ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం రబి మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. రండాపల్లి పంచాయతీ బిషోయిపుట్ గ్రామానికి చెందిన అర్జున్ హరిజన్(42) గురువారం రాత్రి జాతీయ రహదారి-26పైన నడుచుకుంటూ వెళుతుండగా ఓ వాహనం ఢీకొంది. దీంతో అతడు తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రిలో చేర్చగా శుక్రవారం తెల్లవారు జామున మృతిచెందాడు.

ఐఐటీ విద్యార్థి ఆత్మహత్య

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ఐఐటీ మెకానికల్ ఇంజినీరింగ్ నాలుగో సంవత్సర విద్యార్థి రిథమ్‌కుమార్ మండల్ (23) తన గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఐఐటీ ఆర్పీ హాల్లో ఉంటున్న విద్యార్థి రిథిమ్ శుక్రవారం అతని గది తలుపులు తెరవకపోవడంతో తోటి విద్యార్థులు హాల్ మేనేజ్మెంట్‌కి తెలియజేశారు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి గది తలుపులు పగులగొట్టి వేలాడుతున్న విద్యార్థి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. రిథిమ్ కోల్‌కతా సౌత్ 24 వరగణాలకు చెందిన వాడు.

ట్రాక్టరు ఢీకొని ఒకరి దుర్మరణం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా సురద ఠాణా పరిధిలోని బుగుడా గ్రామ సమీపంలో శుక్రవారం ట్రాక్టరు ఢీకొని గోపాలపూర్ శశన గ్రామానికి చెందిన చంద్ర ప్రధాన్ (45) మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన అనిల్ గౌడ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని బుజంగర్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

నదిలో బ్యాంకు ఉద్యోగి గల్లంతు

బికాష్ సాహు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఓ బ్యాంకు ఉద్యోగి సెల్ఫీ తీసుకుంటూ నదిలో గల్లంతైన ఘటన ఝార్సుగూడ జిల్లాలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. కొలబిరా పోలీసులు తెలిపిన వివరాల మేరకు బ్రజరాజ్ నగర్‌కు చెందిన బికాష్ సాహు(27) ఝార్సుగూడలోని ఓ బ్యాంకులో పనిచేస్తున్నారు. గురువారం బంద్ కారణంగా బికాష్ మరో ఆరుగురి తోటి ఉద్యోగులతో కలిసి సొదమల పంచాయతీ ఔడెన్ నదీ తీరాన ఉన్న శివాలయానికి వెళ్లారు. నదీ తీరాన సెల్ఫీ తీసుకుంటుండగా బికాష్ అదుపుతప్పి నదిలో పడిపోయారు. మరో మహిళా ఉద్యోగి నదిలో పడిపోగా స్థానికులు రక్షించారు. బికాష్ ఆచూకీ మాత్రం లభించకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన యువకుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వైద్యురాలి అనుమానాస్పద మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్ జిల్లా రునాగామ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ)లోని ఆయుష్ వైద్యురాలు సలీలా పండ మృతదేహం శుక్రవారం ఉదయం ఆమె నివాసగృహంలో కనుగొన్నారు. తలుపులు తెరవకపోవడంతో ఇరుగుపొరుగు వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. శవపరీక్షకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాలలో అగ్నిప్రమాదం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం ఒక తరగతిలో ఏసీలో షార్ట్ సర్క్యూట్ కావడంతో స్వల్పంగా మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన 60 మంది విద్యార్థులు, సిబ్బంది బయటకు పరుగు తీశారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు నియంత్రించారు.

రెండు ఆలయాల్లో చోరీ

బ్రహ్మపుర నగరం: గంజాం జిల్లా ఛత్రపురం ఠాణా పరిధిలో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు ఆలయాల్లో చోరీ జరిగింది. టగిరియా బ్రహ్మపుర గ్రామంలోని మా కనక దుర్గ అమ్మవారి మందిరంలోకి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి, ఆవరణలో నిద్రిస్తున్న పూజారిపై దాడి చేసి, అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటాలు, ఇతర ఆభరణాలతోపాటు హుండీలో భక్తులు వేసిన కానుకలు, సొమ్మును దొంగిలించారు. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనున్న ఉజ్వలేశ్వర మందిరంలోనూ దొంగలు పడ్డారు. ఆయా ఘటనలపై శుక్రవారం ఛత్రపురం, ఛమ్మాఖండి ఠాణాల అధికారులు ఆలయానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఆయా చోట్ల అమర్చిన సీసీటీవీ ఫుటేజీలను వారు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

దోపిడీయత్నం భగ్నం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలో గురువారం తెల్లవారుజామున రింగు రోడ్డు (ఝడాంకుళి-నిమ్మఖండి ఉన్నత పాఠశాల మధ్య)లోని ఓ నిర్మాణంలో ఉన్న ఇంటి సమీప మైదానంలో కొందరు యువకులు గుమిగూడినట్లు గస్తీ జరుపుతున్న ఎస్సై అభిషేక్ పాండేకు రహస్య సమాచారం అందింది. దీంతో ఆయన సిబ్బందితో హుటాహుటిన అక్కడ దాడి జరిపి, నలుగురిని పట్టుకోగా, ఒకరు పరారయ్యారు. నిందితుల్ని గురువారం న్యాయస్థానానికి తరలించామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నాటు పిస్టోలు, రెండు మ్యాగజీన్‌లు, నాలుగు తూటాలు, రెండు కత్తులు, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు సమీపంలో ఇళ్లు లేదా వ్యాపార సంస్థల్లో దోపిడీకి పథక రచన చేస్తున్నట్లు తెలిసిందన్నారు. నిందితులపై పలు ఠాణాల్లో వివిధ నేరారోపణలతో కేసులున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.

మహిళ మృతదేహం స్వాధీనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక సిటీ ఆసుపత్రి రోడ్డులోని బస్టాప్ సమీపంలో ఓ మర్రి చెట్టు కింద శుక్రవారం మధ్యాహ్నం ఓ మహిళ స్పృహ లేకుండా పడి ఉంది. స్థానికులు గుర్తించి, ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలు స్థానిక హరడాఖండి ప్రాంతంలోని ధర్మనగర్‌కు చెందినదిగా ప్రాథమికంగా తెలిసింది. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు.

నలుగురి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంఝర్ జిల్లా చంపువాలోని ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థి కృష్ణప్రధాన్(16) అయిదురోజుల కిందట పాఠశాల పైకప్పు మీది నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు పాఠశాల ఉపాధ్యాయుడు శశిశేఖర్ ఝా, మరో నలుగురు ఉద్యోగుల్ని శుక్రవారం అరెస్టు చేశారు.

పార్కింగ్ ప్రదేశాలు ఇప్పించండి సారూ

అదనపు పాలనాధికారి ఫాల్గుణ మాఝికి సమస్యను వివరిస్తున్న గ్రామస్థులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా మోహన సమితి లాబర్ సింగ్ పంచాయతీలోని రంగుడా, ఖసడా గ్రామాలకు చెందిన ప్రజలు శుక్రవారం అదనపు పాలనాధికారి ఫాల్గుణ మాఝికి వినతి పత్రాన్ని తన కార్యాలయంలో అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ పంచాయతీలోని ఖసడా గ్రామ ప్రాంతంలో ఉన్న రామ మందిరం, ఖసడా జలపాతం ప్రాంతాల వద్ద వాహనాలు పార్కింగ్ చేసేందుకు ప్రదేశం ఉందని, అది తమ పంచాయతీ పరిధిలో ఉన్నప్పటికీ వేరే ప్రాంతానికి చెందిన వారు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని ఆ స్థలాన్ని మా గ్రామాలకు అప్పగిస్తే పార్కింగ్ పేరిట వచ్చే ఆదాయం జలపాతం, మందిరం అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని కోరుతున్నారు.

న్యాయ సేవలపై అవగాహన

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి సమావేశ మందిరంలో లీగల్ అథారిటీ తరపున జిల్లా న్యాయమూర్తి ప్రదీప్‌కుమార్ మహంతి ఆదేశాల మేరకు గురువారం న్యాయ సేవలపై అవగాహన శిబిరం జరిగింది. సమితి ఉపాధ్యక్షురాలు పూర్ణిమ బారిక్, జయపురం పోక్సో న్యాయవాది డా.గాయత్రిదేవి, సబితా బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న మహిళలు

బిజద కొవ్వొత్తుల ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న మహిళా బిజద నేతలు

నవరంగపూర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్‌లో ఎఫ్ఎం కళాశాలకు చెందిన విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మహత్య ఘటనకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని, నవరంగపూర్ జిల్లాకు చెందిన బిజద మహిళా నేతలు నవీనా నాయక్, ఉమ్మర్‌కోట్ సమితి అధ్యక్షుడు సుశీల మాఝి, పురాధ్యక్షురాలు రాధబొత్ర, మాజీ ఎంపీ రమేష్‌చంద్రమాఝి, మాజీ ఎమ్మెల్యే సుభాష్‌గండ్ నేతృత్వంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇటీవల మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, వారికి రక్షణ లేకుండాపోయిందని, నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని నినాదాలు చేశారు.

వాహనాలకు జరిమానా

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో పలుచోట్ల నో పార్కింగ్‌లో వాహనాలు నిలపడంతో వాహనదారుల నుంచి ఆర్టీవో, పోలీసులు సంయుక్తంగా రూ.32,500లు జరిమానా వసూలు చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

PLOT FOR SALE

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

చిన్నారులతో చేతులు కడిగిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జయపురం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక పరిధిలో ఉన్న పారాబెడ ప్రాంతంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. 'తన పరిశుభ్రతే తన ఆరోగ్యం' శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని, విజయవంతం చేశారు. ఇంటిని, ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేతులను కడిగిస్తున్నారు.

వార్డుల అభివృద్ధికి కృషి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పురపాలక సంస్థ పరిధిలో 25 వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ పాత్ర్ అన్నారు. సంస్థ పరిధిలో 18, 19, 20 వార్డుల్లో అనేక రోడ్ల నిర్మాణం కోసం శుక్రవారం అధ్యక్షుడు రాజేంద్ర శంకుస్థాపనలు చేశారు. ప్రస్తుతం జోరుగా రోడ్డు పనులు జరుగుతున్నాయని, అన్ని రహదారులు మెరుగుపరుస్తామని తెలిపారు. ఉపాధ్యక్షురాలు రీతుకంట అధ్యక్షతలో కౌన్సిలర్ మమతా రాయ్, అసిస్టెంట్ ఇంజినీర్ మనోజ్ పాత్ర్, జూనియర్ ఇంజినీర్ అరుణ్‌కుమార్ నాయక్, కాంట్రాక్టర్ భరత్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రాజేంద్ర, రీతు, మమతా, మనోజ్‌లు

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రేషన్ కార్డులు అందజేస్తున్న రాజేంద్ర, కౌన్సిలర్లు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సునాబెడ పురపాలక సంస్థ అధ్యక్షుడు రాజేంద్రకుమార్ పాత్ర్ కోరారు. సంస్థ కార్యాలయంలో శుక్రవారం కొత్త రేషన్ కార్డులు ఆయన పంపిణీ చేశారు. రీతు కంట, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రభుత్వ నివాస భవనంలో గృహ ప్రవేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చికిటి ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్‌సామంత్రాయ్ ఆయన సతీమణి మీనా ధ్యాన్‌సామంత్రాయ్‌లు గురువారం భువనేశ్వర్‌లోని ప్రభుత్వ నివాస భవనంలో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. సాయంత్రం ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన సింగ్‌దేవ్, భాజపా రాష్ట్రాధ్యక్షుడు మన్మోహన్ సామల్, బ్రహ్మపుర ఎంపీ ప్రదీప్ కుమార్ పాణిగ్రహి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన్‌సామంత్రాయ్ నివాస భవనం సందర్శించి ఆయన్ను కలిసి అభినందించారు.

గాంధీ విగ్రహం వద్ద బిజద నేతల నిరసన

బిజద నాయకులు, మహిళలు శుక్రవారం భువనేశ్వర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల వస్త్రాలు కట్టుకుని దీక్ష చేశారు. బుధవారం ఆ పార్టీ నేతలు బాలేశ్వర్ ఎఫ్ఎం కళాశాల విద్యార్థిని సౌమ్యశ్రీ ఆత్మాహుతి ఘటనకు నిరసనగా లోక్‌సేవాభవన్(సచివాలయం) ఘెరావ్ యత్నం చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో పోలీసులు టియర్ గ్యాస్, నీరు పిచికారీ చేసి నేతలు, కార్యకర్తల్ని తొక్కేశారని ఆరోపించిన వారంతా దీనికి నిరసనగా దీక్ష చేశారు.

- న్యూస్‌టుడే, భువనేశ్వర్

వరద బాధితుల సేవలో పోలీసులు

ఆహారం పంపిణీ చేస్తున్న పోలీసులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్, ఝూర్‌గ్రామ్ జిల్లాల్లో వరదలతో జనజీవనం అస్తవ్యస్తంగా ఉంది. వరద బాధితులు ఆశ్రమ కేంద్రాలో తలదాచుకుంటున్నారు. జిల్లా యంత్రాంగం వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. పోలీసు ఉన్నతాధికారులు పిలుపు మేరకు పోలీసులు పలుచోట్ల వరద బధితులకు ఆహారం వండి, వడ్డిస్తూ తమ సేవా భావనను చాటుకుంటున్నారు.

ఘనంగా సద్గురు అర్జున జయంతి

ప్రవచనాలు వింటున్న మహిళలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం నొడియాబడసాయిలో ఉన్న సత్సంగం భవనంలో శుక్రవారం సద్గురు శ్రీశ్రీ అర్జున 92వ జయంతి వేడుకలు పెద్దిని సుదర్శనరావు అధ్యక్షతన జరిగాయి. వేడుకల్లో భాగంగా సత్సంగ ప్రవచనాలు, అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

(c) eenadu

సక్రమంగా సరకులు పంపిణీ చేయండి

అవగాహన కల్పిస్తున్న పీడీ కనకదుర్గ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట, సీతానగరం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు సరకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ టి.కనకదుర్గ ఆదేశించారు. బలిజిపేటలో శుక్రవారం రెండు మండలాల కార్యకర్తలతో సమావేశమై సూచనలు చేశారు. 7 నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరకులు ఇవ్వాలని, ఆరేళ్లలోపు వారికి పీపీ1, పీపీ2 పుస్తకాలు అందించాలన్నారు. టాటా ట్రస్ట్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కె.సుబ్రహ్మణ్యం, అసోసియేట్ జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మరో నిందితుడి అరెస్టు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దుగ్గసాగరం సమీపంలో మే7న 183 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో నిందితులు కారును వదిలి పరారయ్యారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ఒకరిని ఇప్పటికే అరెస్టు చేయగా.. గురువారం అదే రాష్ట్రంలోని సునాబెడకు చెందిన రాహుల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

సూపర్‌వైజర్లతో మాట్లాడుతున్న సీడీపీవో

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సీడీపీవో కె.విజయగౌరి ఆదేశించారు. శుక్రవారం ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. పార్వతీపురం పట్టణం, మండలాల్లో కేంద్రాల పరిస్థితిపై ఆరా తీశారు. అన్ని చోట్లా మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. సోమవారం నుంచి ఆకస్మిక తనిఖీలు చేపడతామని, అవకతవకలు ఎదురైతే సిబ్బందిపై చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ఉపాధితో సాగు.. ఉత్పత్తులు బాగు

మరుపల్లిలో గతేడాది ఉపాధి హామీ పథకం కింద రైతు సత్యనారాయణ అరెకరాలో డ్రాగన్ పంట వేశారు. గడిచిన నెల రోజులుగా పండ్లు అందుతున్నాయని, ఇప్పటికి 150 కిలోల మేర విక్రయించినట్లు చెప్పారు.

చిట్టాయవలసలో కాయలతో తైవాన్ జామ మొక్క

గజపతినగరం, న్యూస్‌టుడే: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి రైతులకు అండగా ఉంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది. ఏడాది కాలంలో రైతులు వాటి ఫలాలను పొందుతున్నారు. గజపతినగరం మండలంలో గతేడాది అన్నదాతలు వేసిన పంటలు ఉత్పత్తులను ఇస్తుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 18 రకాల పండ్ల తోటల పెంపకానికి గానూ ప్రభుత్వం ఏడాదికి రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకు అందిస్తోంది. మొక్కల కొనుగోలు, గోతులు తవ్వేందుకు కూలి, ఇతర చెల్లింపులకు ఉపాధి నిధులు ఇస్తోంది. సన్న, చిన్నకారు రైతులు భూ హక్కు పత్రం అందిస్తే జాబ్‌కార్డు ఆధారంగా పథకానికి అర్హత పొందొచ్చు. ఇప్పటికే మరుపల్లి, కొత్తబగ్గాం, చిట్టాయవలస, మర్రివలస తదితర ప్రాంతాల్లో పండ్ల తోటలున్నాయి. దాదాపు 100 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. జామ, డ్రాగన్, మామిడి, జీడి మామిడి, సపోటా తదితర మొక్కలను వేసుకోవచ్చు. ఈఏడాది కొత్తగా శ్రీరంగరాజపురంలో ఓ రైతు ఎకరా మేర తైవాన్ జామ మొక్కలు నాటారు. మరో ఆరుగురు డ్రాగన్ పంట వేసేందుకు సుముఖత చూపుతున్నారు. గజపతినగరం మండలంలో మరో 100 ఎకరాల్లో పండించేందుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. నీటి సదుపాయానికి గానూ కుంటలు సైతం తవ్వుకోవచ్చని, సకాలంలో నిధులు వస్తున్నాయని ఉపాధి పథకం ఏపీవో కృష్ణవేణి తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నష్టపోతే కౌలు కునేదెలా..

సీసీఆర్సీ కార్డుల మంజూరులో జాప్యం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కౌలు రైతులు పండించిన ఉత్పత్తులు ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నా.. విపత్తుల కారణంగా నష్టపోతే సాయం పొందాలన్నా.. ప్రభుత్వ లబ్ధి పొందడానికి సీసీఆర్సీ కార్డులు తప్పనిసరి. ఖరీఫ్ ప్రారంభమైనా వీటి మంజూరు నామమాత్రంగా సాగుతోంది. కౌలు గుర్తింపు కార్డులు వస్తే పంట సాగుకు అవసరమైన పెట్టుబడి రుణం పొందొచ్చని ఆశగా ఎదురుచూస్తున్నారు. రైతులకు అవగాహన లేకపోవడం.. వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో లక్ష్యం మేరకు ప్రక్రియ సాగడం లేదు.

డివిజన్	ఆర్ఎస్‌కేలు	సీసీఆర్సీ లక్ష్యం	జారీ చేసినవి
సోంపేట	81	1,058	827
పలాస	95	1,428	1,125
టెక్కలి	104	2,331	1,409
నరసన్నపేట	91	1,702	1,068
శ్రీకాకుళం	104	1,278	608
రణస్థలం	99	871	543
కొత్తూరు	82	1,132	822

జిల్లాలో కౌలు కార్డుల లక్ష్యం 9,800 కాగా ఇప్పటివరకు 6,402 మందికి జారీ చేశారు. ఈ-పంట నమోదు ప్రక్రియ త్వరలో మొదలవుతుంది. కౌలు రైతుల వద్ద సీసీఆర్సీ కార్డులు లేకపోతే వారి పేర్లు నమోదు కావు. పంట రుణాలు పొందలేరు. విపత్తుల సమయంలో పంట నష్టపోతే పరిహారం రాదు. ఇటీవల గ్రామ సచివాలయాల్లో, సాధారణ ఉద్యోగుల బదిలీల నేపథ్యంలో కార్డుల అందజేత ప్రక్రియ ఆలస్యమైందని సమాచారం. ఇప్పటికైనా అధికారులు కౌలు రైతులను గుర్తించి సకాలంలో వారు ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

ప్రయోజనాలివీ..: సీసీఆర్సీ కార్డు పొందిన రైతు వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు తీసుకోవచ్చు. బ్యాంకులు, పీఏసీఎస్ నుంచి రుణాలు పొందొచ్చు. అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి చేకూరుతుంది. ఈ కార్డుల కోసం సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలి. కౌలు రైతుకు కార్డు ఉంటే భూ యజమానితో పాటు సమానంగా పథకాలు వర్తిస్తాయి. ఈ-పంటలో వివరాల నమోదుకు ఇది తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు.

అర్హులందరికీ అందజేస్తాం..

సీసీఆర్సీ కార్డుల అందజేత ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. చాలా మంది రైతు సేవా కేంద్రాల్లో వివరాలు నమోదు చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నాం. ఈ నెలాఖరు నాటికి అర్హులందరికీ కార్డులు అందజేస్తాం.

– కె.త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి, శ్రీకాకుళం

అర చేతిలో వ్యవసాయ విద్య

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

వ్యవసాయం, అనుబంధ రంగాలపై మీకు ఆసక్తి ఉందా.. పుట్టగొడుగులు, చిరుధాన్యాలు, తేనెటీగలు పెంచాలని ఉన్నా మెలకువలు తెలియడం లేదా..? మీ కోసమే ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం కొత్త కోర్సులు ప్రవేశపెట్టింది. ఇంటి వద్ద ఉంటూనే ఆన్‌లైన్లో తరగతులకు హాజరై పరిజ్ఞానం పెంచుకోవచ్చు. వ్యవసాయ విద్యను రైతులు, మహిళలు, యువత, ఆసక్తి ఉన్న అందరికీ అందించాలనే ఉద్దేశంతో దూర విద్య కేంద్రాన్ని ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం ప్రారంభించింది. వ్యవసాయంలో నైపుణ్యం పెంచుకోవాలని అనుకున్నవారికి ఇదో చక్కటి అవకాశం.

ప్రారంభం కానున్న కోర్సుల వివరాలు..

కోర్సు	సమయం
సేంద్రియ వ్యవసాయం	జులై-సెప్టెంబరు
మిద్దె తోటల పెంపకం	జులై-సెప్టెంబరు
పుట్టగొడుగుల పెంపకం	జులై- సెప్టెంబరు
జీవన ఎరువులు	సెప్టెంబర్- నవంబరు
తేనెటీగల పెంపకం	సెప్టెంబర్- నవంబరు
పట్టుపురుగుల పెంపకం	నవంబరు- జనవరి
చిరుధాన్యాలు	నవంబరు- జనవరి
వర్మీకంపోస్టు, సేంద్రియ ద్రావణాలు, కషాయాలు	జనవరి- మార్చి

అందరూ అర్హులే..

మొత్తం ఎనిమిది వారాల పాటు సర్టిఫికెట్ కోర్సులుంటాయి. తెలుగు రాయడం, చదవడం వస్తే చాలు. ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. వయో పరిమితి లేదు. ● అభ్యర్థుల వద్ద కంప్యూటర్ లేదా ఆండ్రాయిడ్ చరవాణి ఉండాలి. ● కోర్సుల్లో భాగంగా ఆరు ఆన్‌లైన్ తరగతులు, ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌లో అనుభవ పూర్వక, ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ● వారంలో ఒక రోజు 2-3 గంటల ఆన్‌లైన్ తరగతి ఉంటుంది. ● చివరి వారంలో జరిగే పరీక్ష రాయాలంటే 100 శాతం హాజరు తప్పనిసరి. ● విశ్వవిద్యాలయమే పాఠ్య పుస్తకాలు ఇస్తుంది. కనీసం 50 శాతం మార్కులు వస్తేనే ధ్రువపత్రం అందజేస్తారు.

ఆచార్య ఎన్జీ రంగ విశ్వవిద్యాలయం

అందుబాటులో సర్టిఫికెట్ కోర్సులు

ఇలా నమోదు చేసుకోండి..

www.angrau.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించి నమోదు పత్రం డౌన్‌లోడ్ చేసుకోవాలి. పూర్తి వివరాలు నింపి రూ.1,500 డీడీ, మని ఆర్డరు ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్ ఏఎన్జీఆర్ఏయూ పేరుతో గుంటూరులో చెల్లే విధంగా తీసి పంపించాలి. మరిన్ని వివరాలకు జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రం లేదా 90632 19959 నంబరును సంప్రదించాలని కురుపాం కేవీకే శాస్త్రవేత్త డా. తేజేశ్వరరావు తెలియజేశారు.

బకాయిల విడుదలకు డిమాండు

బందలుప్పిలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సూర్యనారాయణ

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.సూర్యనారాయణ డిమాండు చేశారు. శుక్రవారం మండలంలోని బందలుప్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. బోధనేతర పనులు, యాప్‌లోత ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర సహాయ, జిల్లా కార్యదర్శులు రామినాయుడు, విజయ్, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇచ్చిందే పుచ్చుకోండి..!

అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం కందిపప్పు

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, పాతపట్నం

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారం సరఫరాలో పర్యవేక్షణ కొరవడుతోంది.. కొన్ని కేంద్రాలకు పంపిణీ చేస్తున్న కందిపప్పు నాసిరకంగా ఉంటోంది. పుచ్చులతో కూడిన పప్పు కొద్ది రోజులకే పాడవుతోందని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. చేసేదేం లేక ఇచ్చిందే తీసుకుంటున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

★ జిల్లాలో 16 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా, వీటి పరిధిలో 3,385 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. బాలింతలు, గర్భిణులు కలిపి 18,422 మంది లబ్ధిదారులున్నారు. వీరికి ప్రతినెలా బియ్యం మూడు కిలోలు, నూనె అరకిలో, కందిపప్పు కిలో అందిస్తారు. మూడు నుంచి ఏడేళ్ల వయసు కలిగిన పిల్లలకు ప్రీ స్కూల్ విద్య అందించడంతో పాటు మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు.

లోపించిన నాణ్యత

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా సగటున 30 నుంచి 35 మెట్రిక్ టన్నుల కందిపప్పు సరఫరా చేస్తున్నారు. చాలా కేంద్రాల్లో పప్పు ముద్దగా మారి నాసిరకంగా ఉంటోంది. గుత్తేదారు సంస్థ కిలో చొప్పున ప్యాకింగ్ చేసి పంపిస్తున్నారు. కొన్నిచోట్ల మూడు నెలలు నిల్వ ఉన్న సరకు వచ్చేనెలకు సర్దుబాటు చేస్తూ పంపిణీ చేస్తున్నారు. నిల్వ సరకు కావడంతో పురుగులు పడుతోంది.

పాతపట్నంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పాడైన కందిపప్పు

తనిఖీలేవి..?

పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఆమదాలవలస, జి.సిగడాం, ఇచ్ఛాపురం, జలుమూరు, కంచిలి, కోటబొమ్మాళి, కొత్తూరు, లావేరు, మెళియాపుట్టి, నరసన్నపేట, పలాస, సరుబుజ్జిలి, శ్రీకాకుళం, టెక్కలిలో నిల్వ కేంద్రాలున్నాయి. ఇక్కడికొచ్చిన సరకును పరిశీలించి పంపిణీ చేపట్టాల్సి ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన కొత్తలో జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పెద్దఎత్తున తనిఖీలు నిర్వహించారు. అప్పట్లో రెండు లారీల్లో పప్పు నాసిరకంగా ఉందని గుర్తించి వెనక్కి పంపించారు. తర్వాత వీటివైపు చూసేనాథుడే లేకపోయారు.

చిన్నారులు వయసుల వారీగా..

0–3 : 59,524
3–6 : 44,862

చర్యలు తీసుకుంటాం

కందిపప్పు సరఫరాలో నాణ్యత లోపించినట్లు తేలితే చర్యలు తీసుకుంటాం. గతంలో తనిఖీలు చేయగా కొన్నింటిని గుర్తించి వెనక్కి పంపించాం. ఆయా కేంద్రాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. తాజాగా మళ్లీ పరిశీలిస్తాం. సిబ్బంది కూడా నాణ్యత లేనట్లు గుర్తిస్తే మా దృష్టికి తీసుకురావాలని సూచించాం.

– వేణుగోపాల్, డీఎం, పౌరసరఫరాల సంస్థ, – శాంతి శ్రీ, పీడీ, ఐసీడీఎస్ శ్రీకాకుళం

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు (మెయిన్): 2,786 | మినీ : 599 | కార్యకర్తలు: 3,316 | సహాయకులు: 2,704 | బాలింతలు: 8,242 | గర్భిణులు: 10,180

బాలికా విద్యకు భరోసా

కేజీబీవీలకు అదనపు హంగులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, భామిని

పేద, అనాథ బాలికలు చదువుకు దూరం కాకూడదన్న ఆలోచనతో ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఇక్కడ అన్ని వసతులతో బోధిస్తుండటంతో ఆదరణ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

భామినిలో ప్రారంభమైన అదనపు భవనాల నిర్మాణం

బాలికలు పదితో చదువు ఆపేయకుండా ఈ విద్యాలయాలను జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించారు. ప్రస్తుతం జిల్లాలోని 14 చోట్ల ఒక్కో గ్రూపు నిర్వహిస్తున్నారు. గ్రూపునకు 40 మంది చొప్పున 1,160 మంది విద్య అభ్యసిస్తున్నారు. కేవలం పాఠశాలలకు మాత్రమే గదులు నిర్మించారు. కళాశాలలుగా కొన్నింటిని మార్చడంతో బాలికలు ఇరుకు గదుల్లో చదివేవారు. దీంతో పాటు షెడ్లు, వరండాల్లో తరగతులు జరిగేవి. గత ప్రభుత్వం నాడు-నేడులో భవనాలు నిర్మిస్తామని కాలయాపన చేసింది. ప్రస్తుత కూటమి సర్కారు అదనపు గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టింది.

రూ.17.60 కోట్లతో పనులు

జిల్లాలో 14 కేజీబీవీలు నడుస్తున్నాయి. వీటిని పలు దశల్లో అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ గ్రూపులు ప్రారంభించారు. ముందుగా 11 విద్యాలయాల్లో అదనపు గదులు అవసరమని గుర్తించి ఒక్కో దానికి రూ.1.60 కోట్ల చొప్పున రూ.17.60 కోట్లు మంజూరు చేశారు. పాచిపెంట కేజీబీవీలో స్థలం లేక నిర్మాణాలు జరగలేదు.

గదులు, మరుగుదొడ్లు..

ప్రతి విద్యాలయంలో ఇంటర్ విద్యార్థుల కోసం అదనంగా ఆరు గదులు నిర్మిస్తారు. మరుగుదొడ్లు, స్నానాల గదులు ఏర్పాటు చేస్తారు. అవసరమైన పంకాలు, ఇతర వసతులు సమకూర్చనున్నారు. స్థలం లేనిచోట్ల ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామని సమగ్ర శిక్షా ఏపీసీ, డీఈఈ తేజేశ్వరరావు, శ్రీరామమూర్తి తెలిపారు.

జిల్లాలో వివరాలు..	కేజీబీవీలు	మంజూరైన అదనపు భవనాలు	కేటాయించిన నిధులు	టెండర్లు	పనులు
	14	11	రూ.17.60 కోట్లు	పూర్తయినవి: 10	ప్రారంభం: 6

పేదల సంక్షేమమే ధ్యేయం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్విన్‌పేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యేకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేశ్ చంద్రదేవ్, ఏఎంసీ అధ్యక్షురాలు కె.కళావతి, ట్రైకార్ డైరెక్టర్ పి.లావణ్య, పి.సుదర్శనరావు, ఎన్.సింహాచలం, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ● గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరిలో రూ.26.50 లక్షలతో నిర్మించిన గ్రామీణ పశు సంవర్ధక యూనిట్‌ను జగదీశ్వరి ప్రారంభించారు. జిల్లా పశు సంవర్ధక అధికారి డా.మన్మథరావు, ఏడీ దినకుమార్, పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న విప్ జగదీశ్వరి

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా యువతను తీర్చిదిద్దేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల విస్తరణకు రూపొందించిన ర్యాంప్ పథకం ద్వారా కార్యక్రమాలు చేపడతామని శుక్రవారం తెలిపారు. డ్రెడ్జ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరిశ్రమల వ్యవస్థాపకత, వృత్తిగత నైపుణ్యంపై కురుపాం, పాలకొండ, సాలూరులో నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. 18 నుంచి 58 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులన్నారు. తెల్ల రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయానికి అందజేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సమన్వయకర్త అరుణ్‌కుమార్‌కు 98851 17831ను సంప్రదించాలని సూచించారు.

పిడుగు పడి నిలిచిన రిజిస్ట్రేషన్లు

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లకు అంతరాయం ఏర్పడింది. మూడు రోజుల క్రితం పిడుగు పడటంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, నెట్ కనెక్షన్లు పాడయ్యాయి. దీంతో గురువారం సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కంప్యూటర్లను విశాఖ తరలించి బాగు చేయిస్తున్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయం నుంచి తాత్కాలికంగా నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసినా రెండో రోజు అంతంత మాత్రంగానే సేవలు వినియోగంలోకి వచ్చాయి. రోజుకు 20 నుంచి 30 వరకు రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉండగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శనివారం నుంచి పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వస్తాయని కార్యాలయ సిబ్బంది చెప్పారు.

పీ4కు 218 దరఖాస్తులు.. జియ్యమ్మవలస: మండలంలోని అలమండ, కొండచిలకాం, అంకవరం, పెదబుడ్డిడిలో శుక్రవారం పీ4 కార్యక్రమంపై ఎంపీడీవో కె.ధర్మారావు, డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్.హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అలమండ-14, కె.చిలకాం-61, అంకవరం-57, పెదబుడ్డిడి-86 నుంచి దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE 4th ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE CUM SPECIAL JUDGE FOR TRAIL OF CASES UNDER S.C.s AND S.T.s (POA) ACT AT VIZIANAGARAM.

Cross Appeal in Appeal No. 71/2023.

Between:

Korada Adeyya. ... Cross Appellant

And:

1. Korada Apparao, 2. Korada Visweswara Rao,
3. Korada Venkata Rao, 4. Korada Santha Ram,
5. Nimmala Ramana, 6. Korada Appalaramana,
7. Korada Prasad, 8. Korada Suresh 9. Botsha Savitri. ... Respondents

To

THE RESPONDENT No.2

Korada Visweswara Rao, S/o late Appalaswamy, Hindu, aged about 64 Years, R/o QR No-2 RA-5/2, Unit 8, Near OMC Colony, Bubaneswar, Orissa State.

Please take notice that the above named Cross Appellant instituted the above matter against you. The said Honourable Court is pleased to post the said Cross Appeal to 7th day of August, 2025 at 10.30 A.M. for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at 10.30 A.M., failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA, BODDU KARTHIK,
ADVOCATES, VIZIANAGARAM Ph: 9492019394.

ముద్ర రుణం.. నేతన్నకు వరం..!

ఈ ఏడాది లబ్ధిదారుల లక్ష్యం 300 మంది

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ముద్ర పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తోంది. ఎప్పుడూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే రంగానికి ఊరటనిచ్చేందుకు ప్రత్యేక రాయితీలు అందిస్తోంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని చేయూతనందిస్తోంది. జిల్లాలో ఈ ఏడాది కూడా 300 మందికి ముద్ర రూ.2.86 కోట్ల మేర రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుని.. ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు.

పొందూరులో వస్త్రం నేస్తున్న కార్మికుడు

జిల్లాలో పొందూరు, అంపోలు, తోలాపి తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారు. పొందూరు ఖద్దరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇలాంటి ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు నేతన్నలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఓ వైపు యార్న్ ధరలు పెరగడం, సాంకేతిక మార్పులు, తక్కువ ధరకు మిల్లు ఉత్పత్తులు మార్కెట్‌లోకి రావడంతో నేత వస్త్రాల అమ్మకాలు తగ్గిపోతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు రుణాలు అందిస్తోంది. వినియోగదారులను ఆకట్టుకునేలా వస్త్ర ప్రదర్శనల ఏర్పాటుతో పాటు రాయితీపై అమ్మకాలను ప్రోత్సహిస్తోంది.

నాలుగేళ్లలో 759 మందికి లబ్ధి..

జిల్లావ్యాప్తంగా గత నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా 759 మంది లబ్ధిపొందారు. రూ.5.27 కోట్ల మేర ఆర్థిక చేయూతనందించారు. మగ్గం ఉండి.. నేత కార్మికుడిగా గుర్తింపు ఉన్న ప్రతి ఒక్కరికీ రాయితీపై రుణం మంజూరు చేస్తారు. అందులో ఒక్కో లబ్ధిదారునికి 20 శాతం రాయితీ కల్పించారు.

జిల్లాలో వివరాలిలా..

ఆర్థిక సంవత్సరం	లబ్ధిదారుల సంఖ్య	ఇచ్చిన రుణం (కోట్లలో..)
2021-22	268	1.34
2022-23	225	1.23
2023-24	52	0.35
2024-25	214	2.35

ఎంత ఇస్తారంటే...

ఒక్కో చేనేత కార్మికుడు ముద్ర పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. రుణ మొత్తంలో ప్రభుత్వం 20 శాతం రాయితీ ఇస్తుంది. ఈ రాయితీ రూ.25 వేల వరకు పొందొచ్చు. అర్హులైన లబ్ధిదారులకు మూడేళ్ల కాలానికి ఆరు శాతం వడ్డీ చెల్లించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 14 మందికి రూ.16 లక్షలు ఇచ్చారు. మిగిలిన వారికి రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, అర్హులందరికీ అందజేస్తామని జిల్లా చేనేత జౌళీశాఖ ఏడీ జగన్నాథరావు తెలిపారు.

రైతులకు సేవలు మెరుగుపరచాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బి.విజయచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఏఎంసీ నూతన అధ్యక్షురాలు గొట్టాపు గౌరి, రమణ దంపతులు, నర్సిపురం-2 ఎంపీటీసీ సభ్యుడు తవిటినాయుడు, కూటమి నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. మహిళలకు తెదేపా ప్రాధాన్యం ఇస్తుందని విజయచంద్ర పేర్కొన్నారు.

ఏఎంసీ అధ్యక్షురాలు, నాయకులతో ఎమ్మెల్యే విజయచంద్ర

ఈనాడు
పల్నాడు
శనివారం జులై 19, 2025
7

వరుణుడు కరుణించే.. ఆశలు చిగురించే

సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు

పెదకూరపాడు: పత్తి చేలో ఎండిపోయిన మొక్కల స్థానంలో విత్తనాలు వేస్తున్న రైతు కూలీలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

వరుణుడు కరుణించడంతో రైతుల్లో సాగుపై ఆశ చిగురించింది. ఒకవైపు పత్తి మొక్కలు ఎండిపోతుండటం.. మరోవైపు పంట వేద్దామంటే చినుకు జాడ లేకపోవడంతో అన్నదాతల్లో కలవరం మొదలైంది. జులై నెల రెండు వారాలు గడచినా వరుణుడు ముఖం చాటేయడంతో ఈ ఏడాది ఎలా ఉంటుందోనని ఆలోచనలో పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో గురువారం సాయంత్రం మొదలైన వర్షం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల వరకు కురిసింది. దుక్కి దున్ని విత్తనం వేయడానికి అదును కోసం చూస్తున్న రైతులకు వర్షం వరంలా మారింది. రాత్రంతా కురిసిన వానకు వెల్దుర్తి, సత్తెనపల్లి, అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని వాగులు పొంగి ప్రవహించాయి.

పత్తి మొక్కలకు జీవం.. జిల్లాలో వేసవి పత్తి వేస్తుంటారు. మే చివరి వారంలో విత్తనం వేశారు. ఇలా వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, రెంటచింతల, గురజాల, కారంపూడి, పెదకూరపాడు, అమరావతి మండలాల్లో వేశారు. తర్వాత వానలు కురవకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు లేకపోవడంతో బోర్ల కింద సాగుచేసే రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. గురువారం రాత్రి కురిసిన వాన ఆ మొక్కలకు ఊపిరిపోసింది. కొందరు జూన్ చివరి వారంలో నాటిన పత్తి విత్తనాలు మొలకెత్తి ఎండిపోవడంతో ఇప్పుడు మళ్లీ నాటుతున్నారు.

జిల్లాలో వర్షాధారంగా పత్తి, మిరప, కంది తదితర పంటలు సాగు చేస్తుంటారు. సాధారణ సాగు విస్తీర్ణం 4.53 లక్షల ఎకరాలు కాగా.. ఇప్పటివరకు 16,005 ఎకరాల్లో మాత్రమే పంటలు వేశారు. పత్తి సాధారణ విస్తీర్ణం 2,28,915 ఎకరాలు కాగా.. 15,883 ఎకరాల్లో సాగైంది. వర్షాలు కురవకపోవడంతో రైతులు ఇప్పటివరకు మిర్చి నారు కొనుగోలు చేయలేదు. వానలు కురిసినందున ఇక కొనుగోలు చేసే అవకాశం ఉంది.

గురువారం ఉదయం 8 నుంచి శుక్రవారం ఉదయం 8 గంటల వరకు నమోదైన వర్షపాతం

ప్రాంతం	మిల్లీ మీటర్లు
పెదకూరపాడు	69.8
అచ్చంపేట	55.2
క్రోసూరు	42.6
మాచవరం	38.8
శావల్యాపురం	38.4
బొల్లాపల్లి	34.6
వెల్దుర్తి	31.0
చిలకలూరిపేట	24.8
యడ్లపాడు	22.8
నరసరావుపేట	22.4
నాదెండ్ల	20.2
దుర్గి	17.2
వినుకొండ	15.8

గాయత్రీదేవికి సారె



నరసరావుపేట ప్రకాశ్‌నగర్‌లోని శ్రీసాయి క్షేత్రంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆషాఢ శుక్రవారం సందర్భంగా మందిరంలోని గాయత్రీదేవికి పూజలు చేసి సారె సమర్పించారు.

-న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

దశాబ్దాల కల.. వరికపూడిశెల

రూ.14.81 కోట్లు ఇస్తే పనులు చేపట్టే అవకాశం

ఈనాడు – అమరావతి

పల్నాడు జిల్లాకు వరికపూడిశెల ప్రాజెక్టు అత్యంత కీలకమైంది. సాగర్ కాలువలు నీరందించలేని ప్రాంతానికి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించే పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అటవీ శాఖకు రూ.14.81 కోట్లు చెల్లిస్తే పనులు చేపట్టడానికి వీలు పడుతుంది. బడ్జెట్లో నిధులు కేటాయించినా విడుదల చేయడంలో జాప్యం జరుగుతుండటంతో మూడు నెలలుగా ఎదురు చూపులు తప్పడంలేదు. అటవీ శాఖకు సొమ్ము జమచేస్తే పనులు చేసుకోవడానికి అనుమతి లభిస్తుంది. పథకం పూర్తయితే పల్నాడు జిల్లా మాచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజక వర్గాల్లో సుమారు 1,00,114 ఎకరాలకు సాగునీరు అందనుంది. నాగార్జునసాగర్ చెంతనే ఉన్నా మాచర్ల నియోజక వర్గ ప్రజలు తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెయ్యి అడుగులకుపైగా బోరు బావులు తవ్వినా భూగర్భ జలాలు లభించని దుస్థితి. అన్నదాతలు పంటలు పండించుకోవడానికి పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

ప్రాజెక్టు నిర్మించే ప్రాంతం

ఊరిస్తున్న పథకం: వరికపూడిశెల ఎత్తిపోతల పథకం దశాబ్దాల నుంచి ఈ ప్రాంత ప్రజలను ఊరిస్తోంది. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచి వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామ సమీపంలో వరికపూడి వాగు వద్ద నీటిని ఎత్తిపోసి పొలాలకు అందిస్తారు. అటవీ ప్రాంతంలో పైపులైన్ నిర్మించి పొలాలకు సాగునీరందించేలా పథకానికి రూపకల్పన చేశారు. ఇది వైల్డ్‌లైఫ్ పరిధిలో ఉండటంతో అనుమతులు రావడంలో జాప్యం జరిగింది. ఇప్పుడు అటవీ అనుమతులు రావడం, తొలి దశకు పరిపాలన అనుమతులు ఉండటంతో ఇక పనులు ప్రారంభించడమే మిగిలింది. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నిధులు విడుదల చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరారు. త్వరలోనే నిధులు విడుదలై పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు.

నిధులు మంజూరైతే ఆరేళ్లయినా..

తెదేపా ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 2న వరికపూడిశెల ప్రాజెక్టు తొలిదశకు రూ.340.26 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులిచ్చింది. తొలిదశలో 24,900 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం, అటవీ శాఖ నుంచి అనుమతులు రావడంలో జాప్యం జరిగింది. రెండో దశలో రూ.3543 కోట్లతో పనులు చేపట్టడానికి వైకాపా ప్రభుత్వం 2023లో ప్రణాళిక రూపొందించింది. అప్పటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాలేదు. అటవీ శాఖ అనుమతులు కొలిక్కి రావడం.. కూటమి ప్రభుత్వం అప్పట్లో పనులు దక్కించుకున్న గుత్తేదారు సంస్థతో చర్చించడంతో పనులు చేయడానికి ముందుకొచ్చారు. ఈ క్రమంలో అటవీ శాఖకు రూ.14.81 కోట్లు చెల్లించాల్సి ఉంది. 2025-26 బడ్జెట్లో కృష్ణా డెల్టా విభాగం కింద నిధులు కేటాయించింది. వాటిని అటవీ శాఖకు జమ చేస్తే.. గుత్తేదారు సంస్థ పనులు ప్రారంభించే అవకాశం ఉంటుంది.

ఉపాధి హామీ వేతనాలకు ఎదురుచూపులు

మే 15 నుంచి కూలీలకు అందని సొమ్ము

ఈనాడు – అమరావతి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రెండు నెలలుగా వేతనాలు అందడం లేదు. మే 15 వరకు చెల్లించిన ప్రభుత్వం అప్పట్నుంచి బకాయిలు పెడుతూ వస్తోంది. కేంద్రం నుంచి నిధుల విడుదల జాప్యం కావడమే కారణం. కూలీలకు ప్రతి రోజూ పని కల్పిస్తూ 15 రోజులకు చెల్లింపులు చేయాలనేది నిబంధన. ఇందుకు భిన్నంగా బకాయిలు పేరుకుపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ కూలీ డబ్బులతో జీవనం సాగించే కుటుంబాలు ఎక్కువ. వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోకపోవడంతో ఉపాధి హామీనే నమ్ముకుని వెళ్తున్నారు. జూన్‌లో పాఠశాలలు ప్రారంభం కావడంతో పిల్లలకు పుస్తకాలు, దుస్తులు, ఇతరత్రా అవసరాలకు సొమ్ము అవసరమై ఇబ్బందులు పడ్డారు. సామగ్రి విభాగం కింద ఇటీవల విడుదల చేసిన నిధులను లబ్ధిదారుల ఖాతాలకు రెండురోజులుగా జమ చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం అధికారి ఒకరు కేంద్రం నుంచి నిధుల విడుదల కాలేదని, వారం రోజుల్లో వచ్చే అవకాశం ఉందన్నారు. నిధులు రాగానే కూలీల ఖాతాలకు జమ చేస్తామన్నారు.

జిల్లా	బకాయిలు (రూ.కోట్లలో)
పల్నాడు	90
బాపట్ల	53.24
గుంటూరు	9

ఇంట్లోనే జగన్ ఓదార్పు యాత్ర : హోం మంత్రి

వృద్ధురాలికి సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న మంత్రులు అనిత, రవికుమార్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: జగన్ ఈసారి ఓదార్పు యాత్ర ఇంట్లోనే చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. కార్యకర్తలు చనిపోతే వాళ్ల ఇళ్లకు వెళ్లకుండా, వాళ్లనే తన ఇంటికి రప్పించుకుని ఓదారుస్తున్నారని ఎద్దేవా చేశారు. పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కలిసి ఆమె ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రూ.2 కోట్లతో కంభంపాడు - ఉంగుటూరు రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1.50 కోట్లతో నిర్మించిన జలాల్‌పురం - కంభంపాడు రహదారిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పేరు చెప్తే మైక్రోసాఫ్ట్ కంపెనీ, పోలవరం, రాజధాని అమరావతి, క్వాంటం వ్యాలీ లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయన్నారు. అదే జగన్ పేరు చెప్తే గొడ్డలి వేటు, కోడి కత్తి, గులకరాయి, మద్యం కుంభకోణం వంటివి గుర్తుకొస్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలన చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. రప్పా రప్పా నరుకుతామని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ జగన్ రౌడీయిజం చేయాలని చూస్తున్నారని, హింసను ప్రోత్సహించేలా మాట్లాడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. పల్నాడు పర్యటనలో సొంత పార్టీ కార్యకర్త చనిపోయినా.. పట్టించుకోని వ్యక్తిని చూసిన ప్రజలు, పార్టీ కార్యకర్తలపై జగన్‌రెడ్డికి ఏమాత్రం బాధ్యత ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు అడుగులు

మ్యాప్ పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు తదితరులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: విజయపురిసౌత్‌లోని మేకలగొంది నుంచి జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.1200 కోట్లతో పల్నాడు ప్రాంతానికి తాగునీటిని అందించేందుకు వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. అన్ని అనుమతులు మంజూరైతే వాటర్ గ్రిడ్ నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ సందీప్‌కుమార్, మాచర్ల తహసీల్దారు కిరణ్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచండి: డీఏవో

డీలర్‌కు సూచనలిస్తున్న జగ్గారావు, పక్కన ఏవో శాంతి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు రైతుల అవసరాల మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు ఆదేశించారు. పట్టణంలోని ఎరువుల దుకాణాలను, ఈ-పోస్ యంత్రాల పనితీరును శుక్రవారం ఆయన తనిఖీ చేసి డీలర్లకు పలు సూచనలు చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఎరువుల నిల్వలకు, ఈ-పోస్‌లో నమోదుకు తేడా లేకుండా చూడాలన్నారు. అనుమతి లేకుండా పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట నరసరావుపేట మండల వ్యవసాయాధికారిణి శాంతి ఉన్నారు.

బుగ్గవాగు లాకులు అమర్చేదెప్పుడు?

నేడు సాగునీటి సలహా మండలి సమావేశం

బిగించాల్సిన బుగ్గవాగు గేట్లు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: శ్రీశైలం నుంచి వరద వస్తుండటంతో నాగార్జునసాగర్ జలాశయం నిండుతోంది. ఈ నెల చివరి వారంలో కుడి కాలువకు నీటిని విడుదల చేసే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లో సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేశారు. ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలెక్టర్ అరుణ్‌బాబు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కాంతారావు, డీసీలు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఎన్నెస్పీ ఎస్ఈలు, ఇతర అధికారులు సమావేశానికి హాజరుకానున్నారు. కుడి కాలువ నుంచి తాగు, సాగునీటి విడుదల విషయమై చర్చించే అవకాశముంది. త్వరలో కుడికాలువ నీరు విడుదలయ్యే అవకాశం ఉండటంతో అంతలోపు మేజర్, మైనర్ కాలువల మరమ్మతులు పూర్తి చేయాల్సి ఉండగా.. ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బుగ్గవాగు లాకులను ఇంతవరకు అమర్చలేదు. ఆరుగేట్లలో నాలుగు గేట్లు మరమ్మతులకు గురయ్యాయి. ఇందులో ప్రస్తుతం రెండు గేట్లకు మాత్రమే నిధులు మంజూరు కావడంతో వాటిని బాగు చేయనున్నారు. కొత్తవి తీసుకొచ్చి పక్కన పెట్టారే కానీ ఇంతవరకు అమర్చడం లేదు. ఎందుకు ఆలస్యం చేస్తున్నారనేది సమావేశంలో చర్చించాలని రైతులు కోరుతున్నారు. కొత్త గేట్లు అమర్చితేనే నీటి వృథాకు అడ్డుకట్ట పడనుంది.

పెరిగిన సాగర్ నీటి మట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 563.10 అడుగులకు పెరిగింది. ఇది 239.6552 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం నుంచి 67,133 క్యూసెక్కుల నీరు వస్తోంది.

గ్రామాల్లో అంతర్ రహదారులకు రూ.22 కోట్లు

పీఎంఏజీవై కింద ఒక్కో పంచాయతీకి రూ. 60 లక్షలు

'న్యూస్‌టుడే'తో ఉమ్మడి జడ్పీ సీఈవో జ్యోతిబసు

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్ రహదారులతోపాటు గ్రామాలను అనుసంధానించే మార్గాల నిర్మాణానికి రూ. 22 కోట్లు కేటాయించినట్లు జిల్లా పరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు తెలిపారు. గ్రావెల్ రోడ్లతోపాటు బీటీ, సీసీ రోడ్లు నిర్మించి గ్రామాల మధ్య రహదారుల సౌకర్యం కల్పించనున్నారు. 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..

✦ 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 424 పనులను జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా సమ్మతితో ఈ నెల 4న జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టగా. . సభ్యులు ఆమోదించారు. గ్రావెల్, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు జడ్పీ సాధారణ నిధుల నుంచి రూ. 22 కోట్లు మంజూరు చేశాం. త్వరలోనే గుత్తేదారులకు పనులు కేటాయించి ప్రారంభింపజేస్తాం.

✦ ఉమ్మడి జిల్లాలోని 70 సీపీడబ్ల్యూఎస్ పథకాల ఓఅండ్ఎం (ఆపరేషన్, నిర్వహణ) కింద రూ. 31 కోట్లు విడుదల చేశాం. ఈ పథకాల పరిధిలోని ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాన్ని ఆదేశించాం. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపే ప్రక్రియ మొదలైంది. సీపీడబ్ల్యూఎస్ ట్యాంకులకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తాం.

✦ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ్ యోజన (పీఎంఏజీవై) పథకం కింద గుంటూరు జిల్లాలో 39, పల్నాడు జిల్లాలో 21, బాపట్ల జిల్లాలో 58 వెరసి 118 గ్రామ పంచాయతీలను కేంద్రం ఎంపిక చేసింది. ఈ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతీ గ్రామానికి కేంద్రం రూ. 20 లక్షలు ఇస్తుంది. కన్వర్జెన్సీ కింద అనుబంధ శాఖల నుంచి మరో రూ. 60 లక్షల చొప్పున సేకరించి మొత్తం రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తారు. ఈ నిధులతో ఆయా గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

✦ ఉమ్మడి జిల్లాలో ఏడుచోట్ల డివిజన్ కేంద్రాల్లో డీఎల్‌డీవో కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ భవనాలను గుర్తించి, వాటికి మరమ్మతులు చేయిస్తున్నాం. వీటిని ఆగస్టు 15న ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది కేటాయింపుతోపాటు మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఉపాధి హామీ పథకం పనులు, గ్రామ/వార్డు సచివాలయాలపై పర్యవేక్షణ చేయనుండడంతో పంచాయతీరాజ్‌శాఖ బలోపేతం కానుంది.

చరిత్ర ఘనం.. ప్రగతి కనం

పర్యాటక ప్రాంతంపై నిర్లక్ష్యం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే

ఇక్ష్వాకుల కట్టడాలు.. బౌద్ధుల నాటి ఆనవాళ్లు.. చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన అనుపు ప్రాంతంపై నిర్లక్ష్యం నెలకొంది. ఒకప్పుడు పర్యాటకంగా కళకళలాడిన ప్రదేశం నేడు వెలవెలబోతోంది. నాగార్జునసాగర్ జలాశయానికి ఏడు కిలోమీటర్ల దూరంలో అనుపు ఉంది. 1976కు ముందు సమీప జలాశయ తీరం నుంచే నాగార్జునకొండ మ్యూజియానికి లాంచీలు వస్తుండేవి. కొండకు వెళ్లే ముందు లేదా తిరిగి వచ్చిన తర్వాత ఈ చారిత్రక ప్రదేశాన్ని అందరూ దర్శించేవారు. లాంచీలను దక్షిణ విజయపురికి మరల్చడంతో ప్రస్తుతం పర్యాటకుల రాక తగ్గి నిరాదరణకు గురవుతోంది.

క్రీడా ప్రాంగణం విశిష్టత.. అనుపులో ఇక్ష్వాకుల కాలం నాటి క్రీడా ప్రాంగణం నేటికీ ఉంది. దీని నిర్మాణ తీరు విశిష్టమైంది. రాజు, మంత్రి, సేనాధిపతి, పరివార జనం, అంతఃపుర స్త్రీలు, పౌరులు కూర్చోవడానికి స్థాయిలను బట్టి బండ పరుపులు, ఆసనాలు ఏర్పాటు చేశారు. సైనికులు నిరంతరం చైతన్యవంతంగా ఉండటానికి కత్తిసాము, ఇతర యుద్ధవిద్యలు ప్రదర్శించేవారు. మల్లయుద్ధ పోటీలు జరిగేవి. సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉపయోగపడింది.

అనుపు వద్ద ఇక్ష్వాకుల కాలం నాటి క్రీడా ప్రాంగణం

ప్రయాణ సౌకర్యం కల్పిస్తే.. నాగార్జునసాగర్, ఎత్తిపోతల జలాశయం తదితర ప్రాంతాలకు నిత్యం పర్యాటకులు తరలివస్తున్నారు. ముఖ్యంగా శని, ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లోనూ పెద్ద సంఖ్యలో వస్తున్నారు. ఆ రోజుల్లో అనుపు ప్రాంతానికి ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఇక్ష్వాకుల కాలం నాటి భవన వాస్తు నిర్మాణాన్ని దర్శించే అవకాశం కలుగుతుంది.

పర్యాటక ప్రాంతాలకు గుంటూరు మీదుగా ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను కలుపుతూ హైదరాబాద్-కన్యాకుమారి-హైదరాబాద్ మధ్య ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలును గుంటూరు మీదుగా నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఆగస్టు 13 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు ప్రతి బుధవారం ఈ రైలు(07230) హైదరాబాద్‌లో 17.20 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్ 17.45, నడికుడి 21.19, సత్తెనపల్లి 21.59, గుంటూరు 23.00, తెనాలి 23.38, తిరుపతి 07.30, అరుణాచలం, చిదంబరం, కుంభకోణం, తంజావూరు, కొడైకెనాల్, మధురై, నాగర్‌కోయిల్ మీదుగా కన్యాకుమారి శుక్రవారం 02.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07229) ఆగస్టు 15 నుంచి అక్టోబరు 10వ తేదీ వరకు ప్రతి శుక్రవారం కన్యాకుమారిలో 05.15 గంటలకు ప్రారంభమై నాగర్‌కోయిల్, అరుణాచలం మీదుగా తిరుపతి 22.10, గుంటూరు 05.50, సత్తెనపల్లి 07.00, సికింద్రాబాద్ 13.05, హైదరాబాద్ 14.30 గంటలకు చేరుతుంది.

ఇసుక పుష్కలం

చౌడవరం, పెదకాకాని ప్రాంతాల్లో నిల్వ

ఈనాడు, అమరావతి

వర్షాకాలంలో ఇసుక కొరత రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కృష్ణా నదిలో వరద ప్రవాహం పెరిగితే తవ్వకాలకు వీలుండదు. ఈ నేపథ్యంలో లింగాయపాలెం, గుండిమెడ ఇసుక రీచ్‌ల నుంచి గుంటూరు సమీపంలోని చౌడవరం, పెదకాకాని ప్రాంతాల్లో నిల్వ చేస్తోంది. అక్కడి నుంచి సరఫరా అయ్యేలా ప్రణాళిక రూపొందించింది. లింగాయపాలెం నుంచి చౌడవరం 49 కిలోమీటర్లు, పెదకాకాని 32 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు గుర్తించింది. గుండిమెడ నుంచి చౌడవరం 50 కిలోమీటర్లు, పెదకాకాని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఇసుక రీచ్‌ల నుంచి నిల్వయార్డులకు రవాణా ఛార్జీలు కూడా నిర్ణయించింది.

లింగాయపాలెం నుంచి చౌడవరంలోని నిల్వ యార్డుకు 4.5 టన్నుల ట్రాక్టరుకు రూ.2,619. 10 టన్నుల ట్రక్కుకు రూ.4,760. 10 టైర్ల వాహనానికి రూ.7,632. 12 టైర్ల వాహనానికి రూ.8,480, 14 టైర్ల వాహనానికి రూ.10,600. ❖ పెదకాకాని నిల్వయార్డుకు కూడా ఇదే విధంగా ఛార్జీలు నిర్ణయించారు. ❖ ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో రవాణా ఛార్జీలను జిల్లా యంత్రాంగం నిర్ణయించి అమలయ్యేలా చూస్తోంది.

ప్రకాశం బ్యారేజీ ఎగువన 1.14 కోట్ల క్యూబిక్ మీటర్లు.. ప్రకాశం బ్యారేజీ ఎగువన హైడ్రోగ్రాఫిక్ సర్వే ద్వారా ఎంత పూడిక ఉందో అధికారులు గుర్తించారు. మొత్తం 1,14,26,836 క్యూబిక్ మీటర్ల మేర పూడిక ఉన్నట్టు తేలింది. ఇందులో గుంటూరు జిల్లా పరిధిలో 74,78,627 క్యూబిక్ మీటర్లు, ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 39,48,208 క్యూబిక్ మీటర్ల పూడిక ఉంది. దీన్ని తీయడానికి కృష్ణా నది పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో టెండర్లు పిలిచి గుత్తేదారులను ఎంపిక చేస్తారు. పూడిక తీత ద్వారా వచ్చే ఇసుక, మట్టిని రాజధాని నిర్మాణ అవసరాలకు వాడుకునేలా ప్రణాళిక రూపొందించారు.

వినుకొండ 9.. దాచేపల్లి 96

- గత ఏడాది కంటే మెరుగైన నరసరావుపేట
- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 పోటీలో రాష్ట్ర స్థాయిలో జిల్లాలోని వినుకొండ పురపాలక సంఘం 9వ ర్యాంకు సాధిస్తే.. దాచేపల్లి నగర పంచాయతీ 96వ ర్యాంకుతో సరిపెట్టుకుంది. స్వచ్ఛ సర్వేక్షణ్-24 ర్యాంకులను కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఇంటింటా చెత్త సేకరణ, డంపింగ్ యార్డులు, ఘన వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రతలో వినూత్న పద్ధతులను అవలంబించే విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2023తో పోల్చుకుంటే జిల్లాలోని పురపాలక సంఘాలు రాష్ట్ర, జాతీయస్థాయిలో మెరుగయ్యాయి. గత ఏడాది నరసరావుపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో 18వ ర్యాంకు వస్తే ఈసారి 14 వచ్చింది. జిల్లాలోని ఆరు పురపాలక సంఘాలు, రెండు నగర పంచాయతీలకుగాను నాలుగు రాష్ట్ర స్థాయిలో 20లోపు ర్యాంకులు సాధించడం గమనార్హం.

జాతీయస్థాయిలో.. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో చిలకలూరిపేట 257, నరసరావుపేట 265, దాచేపల్లి 3,084, గురజాల 3,397, మాచర్ల 1,047, పిడుగురాళ్ల 1,746, సత్తెనపల్లి 1,473, వినుకొండ 1,977 ర్యాంకులు సాధించాయి. 2024లో వినుకొండ 301, నరసరావుపేట 390, చిలకలూరిపేట 397, మాచర్ల 425, సత్తెనపల్లి 480, పిడుగురాళ్ల 618, గురజాల 1288, దాచేపల్లి 1485 ర్యాంకులు పొందాయి. నరసరావుపేట, చిలకలూరిపేట మినహా మిగిలినవి మెరుగయ్యాయి.

లోటుపాట్లపై దృష్టి అవసరం... ఇంటింటా చెత్త సేకరణ, ఘనవ్యర్థాల నిర్వహణలో సంతృప్తి శాతం కొన్ని పట్టణాలు, నగర పంచాయతీల్లో అత్యంత తక్కువగా ఉంది. మాచర్ల ఈ విషయంలో ఎంతో పురోగతి సాధించాల్సి ఉంది. పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి పురపాలికలు ఇంటింటా చెత్త సేకరణపై దృష్టి సారించాలి. ఘనవ్యర్థాల నిర్వహణపరంగా చూస్తే అన్ని తిరోగమనంలో ఉన్నాయి. డంపింగ్ యార్డుల్ని ఏర్పాటు చేసుకోవడంతోపాటు తడి, పొడి చెత్తలతో వర్మీకంపోస్టు, గ్యాస్, విద్యుదుత్పత్తి తయారీపై దృష్టి సారించాలి. పట్టణాల్ని పరిశుభ్రంగా మార్చేందుకు సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంతో పాటు ఘనవ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చూసుకోవాలని కేంద్ర బృందం సూచించింది.

మున్సిపాలిటీ	సంతృప్తి (శాతాల్లో)		రాష్ట్ర ర్యాంకు
	ఇంటింటా చెత్త సేకరణ	ఘనవ్యర్థాల నిర్వహణ	
వినుకొండ	100	59	9
నరసరావుపేట	100	55	14
చిలకలూరిపేట	99	62	15
మాచర్ల	39	31	19
సత్తెనపల్లి	99	65	21
పిడుగురాళ్ల	59	00	41
గురజాల	39	00	62
దాచేపల్లి	59	00	96

స్వచ్ఛ రథం.. వినియోగించుకోండి

గుంటూరు: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అన్నారు. గుంటూరు రూరల్ మండలంలో రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్వచ్ఛ రథం వద్దనున్న మహిళలతో మాట్లాడారు. 'స్వచ్ఛ రథం ఏవిధంగా ఉపయోగపడుతుంది. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే.. ఎటువంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. గ్రామంలోకి ఎన్ని రోజులకోసారి వస్తే బాగుంటుంది' అని ప్రశ్నించారు. మహిళలు మాట్లాడుతూ.. గతంలో ఇంటి పక్కనో.. ఎక్కడో ఒకచోట ప్లాస్టిక్ డబ్బాలు పడేసేవాళ్లం. పంచాయతీ అధికారులు వచ్చి స్వచ్ఛ రథం వాహనం గురించి అవగాహన కల్పించారు. అందువల్ల ఇంటిలోని పొడి చెత్తతో పాటు వాడిన ప్లాస్టిక్ సీసాలు, సంచులను ప్రత్యేకంగా ఒక గోతంలో ఉంచి స్వచ్ఛ రథం వచ్చిన సమయంలో వారికి అందిస్తున్నాం' అని తెలిపారు. ఇదే వస్తువులను పాతసామగ్రి వారికి ఇవ్వొచ్చు కదా అని కమిషనర్ కృష్ణతేజ మహిళలను అడగ్గా.. వారి వద్ద తూకాల్లో తేడాతో పాటు ఉల్లిపాయలు మాత్రమే ఇస్తారని, ఇక్కడ ఉల్లిపాయలతో పాటు ఇతర నిత్యావసరాలు లభిస్తున్నందున స్వచ్ఛ రథం వద్దకు తీసుకొస్తున్నామని తెలిపారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ సీఈఓ వి.జ్యోతిబసు, సర్పంచి నల్లపాటి లలితకుమారి, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

కూటమి పరిపాలనలో ప్రజల్లో సంతోషం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : కూటమి సుపరిపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల, కావూరు, కోమటినేనివారిపాలెంలో అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో శుక్రవారం మంత్రి పాల్గొని మాట్లాడారు. వైకాపా పాలనలో చిలకలూరిపేట నియోజకవర్గంలో మేకపిలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు తప్ప అభివృద్ధికి ప్రాముఖ్యం ఇవ్వలేదని అన్నారు. ఈ కారణంగానే ప్రజలు వైకాపాకు తగిన గుణపాఠం చెప్పారని.. ఎమ్మెల్యే ప్రత్తిపాటిని భారీ మెజార్టీతో గెలిపించారని కొనియాడారు. వైకాపా అధినాయకుడే రప్పా రప్పా అంటూ.. చీకట్లో కన్ను గొడితే రాత్రికి చంపేయాలని అని నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతున్నా వారిని జగన్ వెనకేసుకొస్తుంటే ప్రజలు ఛీ కొడతారన్న బాధ కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా గౌరవంగా ప్రవర్తిస్తే కనీసం ఈ సారైనా ప్రతిపక్ష హోదా దక్కుతుందని హితవు పలికారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని కష్టాలు ఉన్నా అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పీఆర్ కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ జిల్లా, మండల పరిషత్, పంచాయతీ ఆధ్వర్యంలో వాటి నిధులతోనే లింగంగుంట్లలో తాగునీటి సమస్యకు పరిష్కారం చేసుకోవడంతో గ్రామ స్వరాజ్యం వచ్చినట్లు ఉందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీడబ్ల్యూసీ స్కీం పునరుద్ధరణ శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి సుభాష్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

ఎత్తిపోతలు.. ఎదురుచూపులు

నిర్లక్ష్యం చేసిన వైకాపా ప్రభుత్వం ☛ కూటమిపైనే రైతుల ఆశలు

వినుకొండ, న్యూస్‌టుడే

నిధులు ఉంటే నీళ్లు ఎత్తిపోసి సాగు సస్యశామలం చేయొచ్చు. జిల్లాలోని గుండ్లకమ్మ, నేంద్రవాగు, రాళ్లవాగులపై ఎత్తిపోతల పథకాలు నిర్మించి సుమారు 31 వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు ఐడీసీ (సాగునీటి అభివృద్ధి సంస్థ) నీటి అనుమతులతో పాటు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపింది. ఐదేళ్ల వైకాపా పాలనలో వాటిని పట్టించుకోకుండా అటకెక్కించారు. కూటమి పాలనలో వాటిని పట్టాలెక్కిస్తారన్న ఆశతో రైతులు ఎదురు చూస్తున్నారు.

గుండ్లకమ్మ నదిలో వృథాగా వెళ్తున్న నీళ్లు

- వినుకొండ నియోజకవర్గంలో సుమారు 10 వేల ఎకరాలకు గుండ్లకమ్మ నదిపై ఆరు చోట్ల రూ.110 కోట్లతో ఎత్తిపోతల పథకాలు నిర్మించాలని సర్వే చేసి అంచనాలు పంపారు. గురజాల నియోజకవర్గంలోని రాళ్లవాగు, తంగేడు వాగులపై సుమారు రూ.22 వేల ఎకరాలకు సాగు నీరందించేందుకు రెండు భారీ పథకాలు నిర్మించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు వీరవట్నం వద్ద నక్కవాగుపై 1100 ఎకరాలకు సరిపడా మరో పథకానికి రూపకల్పన చేశారు. వీటికి నిధులు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలం గడిపేసింది. దీంతో పొలాల్లో పైరుకు చేరాల్సిన నీళ్లు కడలిపాలవుతున్నాయన్న ఆవేదన రైతుల్లో నెలకొంది.
- గత ఏడాది వర్షాలు పుష్కలంగా కురవడంతో వాగులు ప్రవహించాయి. ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేస్తే వృథాగా వెళ్తున్న ఈ జలాలతో బంగారు పంటలు పండుతాయని ఆయా గ్రామాల రైతులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా వీటిని నిర్మించాలని కోరుతున్నారు. వినుకొండ, గురజాల శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావు చొరవ తీసుకుని నిధులు తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయా పథకాలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు ఐడీసీ మాచర్ల సబ్ డివిజన్ ఏఈ వెంకటయ్య తెలిపారు.

ప్రతిపాదిత ఎత్తిపోతల పథకాల వివరాలు

పథకం పేరు	సాగు విస్తీర్ణం
కంభంపాడు	2,593
ఉప్పలపాడు	2,074
కె.కొత్తపాలెం	870
ములకలూరు	666
పువ్వాడ	3,178
ఐనవోలు	1,150
తంగేడు	12,480
రాళ్లవాగు	8,993
వీరవట్నం	1,150

ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని విచారించిన పోలీసులు

సత్తెనపల్లి గ్రామీణ: ఇటీవల రెంటపాళ్లలో జగన్ పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని శుక్రవారం సత్తెనపల్లి గ్రామీణ పోలీసులు విచారించారు. పోలీసుల అనుమతి లేకపోయినా జగన్ ర్యాలీకి ఎందుకు హాజరయ్యారు. భారీగా జన సమీకరణలో మీ పాత్ర ఏమిటి తదితర అంశాలపై ఆయనను ప్రశ్నించినట్లు తెలిసింది. పెదకూరపాడు మండలంలో మంత్రుల పర్యటన బందోబస్తులో సీఐ సుబ్బారావు ఉండటంతో ఎస్సై అమీనుద్దీన్ అప్పిరెడ్డిని విచారించారు. అనంతరం 35(3) నోటీసులు ఇచ్చి పంపారు. ఇకముందు ప్రకటించే తేదీల్లో హాజరై కేసు దర్యాప్తుకు సహకరించాలని ఎస్సై సూచించారు.

అమ్మవారి ఆదాయం రూ.51.23 లక్షలు

దుర్గి: అడిగొప్పల శ్రీనిదానంపాటి లక్ష్మికి భక్తులు కానుకల రూపంలో రూ.51,23,353 హుండీల్లో వేసినట్లు ఆలయ ఈవో ఆదిశేషనాయుడు తెలిపారు. శుక్రవారం హుండీల్లోని కానుకలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు సమక్షంలో లెక్కించారు.

పెట్రోల్‌లో నీళ్లొచ్చాయ్

వాహనదారుల ఆందోళన

మాచవరం, న్యూస్‌టుడే: మాచవరంలోని పెట్రోలు బంకులో శుక్రవారం గందరగోళం నెలకొంది. పెట్రోలులో నీరు కలిసిందంటూ ద్విచక్ర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాల్లో పెట్రోలు పోయించుకొని వెళుతుండగా మధ్యలో నిలిచిపోయాయి. దాంతో ఒకరి తరువాత మరొకరు, పదుల సంఖ్యలో బంకుకు క్యూకట్టారు. పెట్రోలులో నీరు ఎలా కలిసిందంటూ మండిపడ్డారు. అందరూ తమ వాహనాల్లోని ఆయిల్‌ను బయటకు తీయగా, అందులో తొంబై శాతం నీరు ఉండటం కనిపించింది. దీంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులను పిలవాలని పట్టుబట్టారు. గతంలోనూ ఇలాగే కల్తీ వ్యవహారం పలుమార్లు వెలుగుచూసినా మార్పు రాలేదని ఆరోపించారు. దీనిపై తహసీల్దారు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక బృంద సభ్యులతో బంకును పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

బంకు నిర్వాహకులను ప్రశ్నిస్తున్న ద్విచక్ర వాహనదారులు

అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ఉద్దేశించిన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వయోజన విద్య ఉప సంచాలకుడు ఆంజనేయులు అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాస్థాయి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇందులో మాట్లాడుతూ నిరక్షరాస్యులకు చదవడం, రాయడంతో పాటు చిన్న లెక్కలు చేయగలిగేలా, డిజిటల్, ఆర్థిక లావాదేవీలు సొంతంగా నిర్వహించేలా సిద్ధం చేయాలని చెప్పారు. నిరక్షరాస్యులకు స్వచ్ఛందంగా బోధించే ఉపాధ్యాయులను గుర్తించాలని తెలిపారు. జిల్లాలో 1,27,565 మందిని అక్షరాస్యులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు సమష్టిగా కృషి చేయాలని చెప్పారు. ఆగస్టు 7 నుంచి అక్షరాస్యత కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అవి మార్చి చివరి వరకు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వయోజన విద్య ఉప సంచాలకుడు ఆంజనేయులు, హాజరైన అధికారులు

భార్యాభర్తలపై దాడి కేసులో నిందితుడు అరెస్టు

నూజెండ్ల, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : నూజెండ్ల మండలం ఐనవోలుకు చెందిన భార్యాభర్తలు నీలబోయిన పెద్ద శ్రీను, మంగమ్మలపై ఈనెల 16న పెట్రోల్ పోసి.. నిప్పంటించారు. మంగమ్మ మృతికి కారణమైన కేసులో నిందితుడు నీలబోయిన యలమందను శనివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. నరసరావుపేటలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు యలమంద గతంలో జైల్లో ఉండి వచ్చాడు. ప్రస్తుతం ఫైనాన్స్‌లో ఆటో తీసుకుని నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతని అన్న కోటయ్య మృతి చెందగా వదిన చిన్నమ్మాయి అతని మంచి, చెడులు చూస్తుంటుంది. యలమంద పెదనాన్న కుమారుడు పెద్దశ్రీను ఇంటి మరమ్మతులు చేయిస్తూ 15 రోజుల నుంచి వేమల వెంకటేశ్వర్లు పొలంలో పొగాకు షెడ్‌లో ఉంటున్నాడు. ఇంటి వద్ద గోడ కట్టుకునే విషయంలో పక్కింట్లో ఉండే చిన్నమ్మాయితో పెద్దశ్రీను గొడవపడ్డాడు. అంతేకాక అతని భార్య మంగమ్మ, కోడలు నాగమణి కలిసి చిన్నమ్మాయిని కొట్టారు. పెద్దశ్రీను గతంలో పొలం వద్ద దారి విషయంలో యలమందతో గొడవ పెట్టుకుని తిట్టాడు. దీంతో చిన్నమ్మాయి, యలమంద తల్లి అన్నపూర్ణమ్మ గొడవ వద్దని యలమందకు చెప్పారు. యలమంద పెద్దశ్రీను వద్దకు వెళ్లి పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని చెప్పాడు. అప్పుడు అతని భార్య మంగమ్మ అసభ్యంగా మాట్లాడింది. పెద్దశ్రీను కూడా యలమందను తిట్టాడు. దీన్ని మనసులో పెట్టుకున్న యలమంద ఇద్దరిని చంపాలని 15న రాత్రి మద్యం తాగి తన ద్విచక్ర వాహనంలోని పెట్రోల్ తీసుకుని రాత్రి 2.30కు పెద్దశ్రీను ఇంటి వద్దకు వెళ్లాడు. నిద్రిస్తున్న శ్రీను దంపతులపై పెట్రోల్ పోసి నిప్పంటించి పారిపోయాడు. గాయపడ్డ ఇద్దరిని వినుకొండ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు మంగమ్మ మృతి చెందింది. ప్రస్తుతం పెద్దశ్రీను చికిత్స పొందుతున్నాడు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాలతో వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఐనవోలు ఎస్సై కృష్ణారావు, బండ్లమోటు ఎస్సై బాలకృష్ణ, సిబ్బందితో వెళ్లి ఐనవోలులో నిందితుణ్ని అరెస్టు చేశారు.

స్టేషన్‌లో దాడి చేశారని ఆందోళన

రాజుపాలెం, న్యూస్‌టుడే: న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ వద్దే తమపై దాడి చేశారంటూ బాధిత మహిళలు మాచర్ల - గుంటూరు రహదారిపై శుక్రవారం ధర్నా చేశారు. ఆకులగణపవరానికి చెందిన షేక్ అబ్దుల్ కరీం అదే గ్రామానికి చెందిన ఓ వితంతువుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ భార్య నగీనను ఇబ్బందులు పెడుతున్నాడు. దీంతో నగీన ఆరు నెలల క్రితం తెనాలి మండలం నందివెలుగులోని పుట్టింటికి వెళ్లింది. కొద్ది రోజుల తర్వాత అత్తగారింట్లో ఉన్న తన పిల్లలను చూసేందుకు రాగా భర్త బంధువులు రానివ్వలేదు. శుక్రవారం తల్లిదండ్రులు, బంధువులతో కలిసి ఆమె ఆకుల గణపవరం వచ్చింది. భర్త కరీం అక్కడే ఉండటంతో బంధువులు అతడిపై దాడి చేశారు. అతను 100కు ఫిర్యాదు చేయగా పోలీసులు వెళ్లి అందరినీ స్టేషన్‌కు పిలిపించారు. కరీంపై దాడి చేసిన వారిని విచారిస్తుండగా భర్త బంధువులు స్టేషన్‌లోకి వచ్చి ఎస్సై వేణుగోపాల్‌తో వాగ్వాదానికి దిగారు. అక్కడే ఉన్న సిబ్బంది వారిని పక్కకు నెట్టే క్రమంలో నగీన బంధువు పఠాన్ మున్ని చేతికి దెబ్బ తగిలింది. దీంతో వారు కోపోద్రిక్తులై రహదారిపైకి చేరుకుని ధర్నా చేశారు. అనంతరం సత్తెనపల్లి పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు రాజుపాలెం చేరుకుని బాధితురాలి బంధువులతో మాట్లాడి పిల్లలు అల్లాభక్షు, మహ్మద్ రఫీలను ఆమెకు అప్పగించారు.

రహదారిపై బైఠాయించిన బాధితులు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు శనివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
సువ్వి సేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కోరిక సైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297



రైతులకు స.హ. చట్టంపై అవగాహన కల్పించండి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే : రైతులకు స.హ. చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని జిల్లా సూక్ష్మనీటి సాగు అధికారి కార్యాలయంలో శుక్రవారం ఏపీఎంఐపీ సిబ్బందికి స.హ. చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రణాళిక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు చట్టం అన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా సూక్ష్మనీటి సాగు అధికారి ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బంధువులను కలిసి ఇంటికి వస్తూ.. మృత్యువాత

శావల్యాపురం, న్యూస్‌టుడే: వేగంగా వస్తున్న కారు డ్రైవర్ ముందు ఉన్న ద్విచక్ర వాహన చోదకుడిని బలంగా ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి మార్గంలో శావల్యాపురం మండలం కిష్టాపురం వద్ద ఇది జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని పిచికలపాలేనికి చెందిన తిరువీధుల రత్తయ్య (45) రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెంలోని తమ బంధువుల వద్దకు వెళ్లి వస్తున్నాడు. కిష్టాపురం ప్రాథమిక పాఠశాల వద్ద నరసరావుపేట వైపు వస్తున్న కారు వెనుక నుంచి ఇతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రత్తయ్య రోడ్డు మీద పడగా తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో నరసరావుపేట వైపు వెళ్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు రత్తయ్య మృతదేహాన్ని పరిశీలించి.. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రత్తయ్యకు కుమార్తె, భార్య ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై లేళ్ల లోకేశ్వరరావు తెలిపారు.

రత్తయ్య (పాత చిత్రం)

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరుకు చెందిన హనుమంతు(41) ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో ఉరేసుకున్నారు. అతని భార్య కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రవి తేజ తెలిపారు. హనుమంతు అంగలకుదురు సబ్బుల ఫ్యాక్టరీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవారు. భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. ప్రయాణికులు క్షేమం

బొల్లాపల్లి, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే : ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు రోడ్డు దాటి పక్కకు దూసుకెళ్లింది. ప్రయాణికుల వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్సు వినుకొండ నుంచి ప్రకాశం జిల్లా మర్రివేముల వెళ్తోంది. బొల్లాపల్లి మండలం వెల్లటూరు సమీపంలో ఎదురుగా ఆటో రాగా దాన్ని తప్పించబోగా బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో బస్సులోని ప్రయాణికులు కేకలు వేశారు. డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణికులందరూ కిందకు దిగారు. కొద్దిసేపటి తర్వాత బస్సును రోడ్డుపైకి చేర్చి యథావిధిగా గమ్యస్థానానికి చేర్చారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 107, రిటైల్ ధర - 129, చికెన్ విత్‌స్కిన్ - 187, చికెన్ స్కిన్‌లెస్ - 213.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 106, 114, 125 చికెన్ విత్ స్కిన్ - 204 చికెన్ స్కిన్‌లెస్ - 211

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

వ్యక్తి అనుమానాస్పద మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: లాడ్జి గదిలో వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన శుక్రవారం కొండమోడు వద్ద చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం .. కారంపూడి మండలం చినగార్లపాడు గ్రామానికి చెందిన చింతలచెరువు వీరాంజనేయరెడ్డి(38) ఏడేళ్ల నుంచి పట్టణంలోని స్వర్ణపిచ్చయ్య బజారులో ఉంటూ కూలీ పనులతో జీవిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన షేక్ కిరణ్ కూడా పట్టణంలో ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు గురువారం రాత్రి కొండమోడు సమీపంలోని లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. రాత్రి పూట ఇద్దరు మద్యం తాగారు. కిరణ్ తెల్లవారుజామున వెళ్లిపోయాడు. మధ్యాహ్న సమయంలో లాడ్జిలో పనిచేసే సిబ్బంది గది తీయగా వీరాంజనేయరెడ్డి చనిపోయి ఉన్నాడు. వెంటనే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఐ వెంకట్రావు, ఎస్సై శివనాగరాజు అక్కడికి చేరుకుని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులో గొంతు ఎండి లేదా గుండెపోటుతో మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

మందులు వేయలేదని... భర్త మందలించడంతో..

తూబాడు (చిలకలూరిపేట గ్రామీణ): కుమారుడికి జ్వరంగా ఉండటంతో సమయానికి మందులు వేయలేదని భార్యను భర్త మందలించగా క్షణికావేశంలో పురుగు మందు తాగి ఆమె ఆత్మహత్య చేసుకుంది. నాదెండ్ల మండలం తూబాడులో ఈ ఘటన విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన కొల్లి పార్వతి (24), భర్త పోలురాజు దంపతులు. వీరి చిన్నారి కుమారుడికి జ్వరం వచ్చింది. జాగ్రత్తగా చూసుకుంటూ మందులు ఎందుకు వేయలేదని భార్యను భర్త మందలించాడు. దీంతో క్షణికావేశంలో పార్వతి పురుగు మందు తాగింది. కొద్దిసేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు నరసరావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.

చెరువులో పడి వృద్ధురాలు...

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : లింగంగుంట్లలో ప్రమాదవశాత్తు శుక్రవారం చెరువులో పడి గ్రామానికి చెందిన కూరాకుల లక్ష్మీకాంతమ్మ (70) మృతి చెందింది. ఈమెకు మతిస్థిమితం సరిగా లేదు. శుక్రవారం చెరువు వద్దకు వచ్చింది. ఆ సమయంలో చాలామంది ఉన్నారు. వారంతా వెళ్లాక చెరువులో దిగడంతో కాలుజారి నీళ్లల్లో పడి మునిగి చనిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని మృతదేహం

అమృతలూరు, న్యూస్‌టుడే: తురుమెళ్ల గ్రామం వద్ద తూర్పు కాలువలో శుక్రవారం గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. వీఆర్వో నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై రవితేజ తెలిపారు.

కట్నం వేధింపులు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే : మేడికొండూరుకు చెందిన చంద్రశేఖర్ భార్య నాగళ్ల ఝాన్సీని అదనపు కట్నం తెమ్మని దాడి చేయగా ఆమె ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

BUSINESS OFFER

గుంటూరు సంగడిగుంట కన్యకాపరమేశ్వరి గుడి దగ్గర బాపూజీ హైస్కూల్ ఎదురు రన్నింగ్‌లో ఉన్న కళ్యాణ మండపం అద్దెకు గాని, మేనేజ్మెంట్ గాని, గోడౌన్‌కి గాని, అద్దెకి ఇవ్వబడును. ✆ 92467 77627.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ప్లాట్లు అమ్మకంనకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004.

MR Constructions
గుంటూరులో 2 & 3 BHK Flats For Sale
₹ 5,250 (Per Sq.Ft.)
2 BHK 1258, 1280, 1305, 1330
3 BHK 1690, 1783, 1965, 2010, 2055
(FULL FINISHED)
సంప్ర: ఎస్.వి.కోటేశ్వరరావు ✆ 93949 99945

LAND FOR SALE

GENERAL

★ మెగా అవకాడో ★పామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ సమీపమున ఎకరం మూడు సెంట్లు (1.03 AC), డొంక హద్దు గల వ్యవసాయ పట్టా భూమి అమ్మకమునకు కలదు. దయచేసి మధ్యవర్తులు సంప్రదించవద్దు. ✆: 89199 32066.

PLOT FOR SALE

TENALI

తెనాలి ఐతానగర్ గోలిడొంక రోడ్‌లో CRDA అప్రూడ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు ప్రారంభ ఆఫర్: గజం - 13 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం. జలగం ఇన్‌ఫ్రా డెవలపర్స్ - 96031 53226, 99633 32222.

GENERAL

1258 S.YDS East Facing (3 adjacent plots) for Sale in Golden Sands Beach Resorts, Bapatla @ Rs 16K/SYd. ✆ 96189 48457/ 90140 36760.

TO LET

గుంటూరు, బ్రాడీపేట, 6/12 వ లైన్, శాంతి నిలయం అపార్ట్మెంట్, 2 BHK 1300 S.Ft., కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో ఫ్లాట్ అద్దెకు కలదు. ఉద్యోగులకు ప్రాధాన్యత. 94236 32159.

COMMERCIAL

గుంటూరు, లక్ష్మీపురం 4వ లైనులో డా॥ లక్ష్మణస్వామి హాస్పిటల్ ఎదురుగా వాణిజ్య అవసరాల కొరకు (కమర్షియల్) 5 రూములు పోర్షన్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98492 85744.

చీరాల భాష్యం స్కూల్ ఎదురు 60x30 సైజ్ గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించగలరు. ✆: 94412 69908.

JOBS

Wanted DTP Operators with Telugu and English Typing. Contact: Don Bosco Printing Press. Guntur. Ph: 98661 13331, 83309 60969.

Wanted English Speaking lady professional for data entry and drafting emails in Piduguralla. Contact: 9133492038.

Walk-in @ Denken Solutions (Night Shifts Only). Exp US IT Recruiters & Graduate, MBA Freshers. on July 20th, 9AM to 4 PM. Above Reliance trends, Gujangundla, Guntur 95734 84941.

Wanted Qualified and Experienced Civil Site Engineers, Civil Site Supervisors, Civil Senior Engineers, Accountants and Drivers to work in Jyothi Infra Global Pvt.Ltd., at Guntur. Cont: 95020 55553, 90528 55559.

Wanted full time junior Accountant to work on Tally ERP and MS Excel for a hardware store in Auto nagar, Guntur @ 13,500/- PM 9 AM to 6.30 PM. : 83310 29045.

Wanted B-Pharmacy or D-Pharmacy Candidates to work in a Pharmacy in Guntur City. PCI Registration Mandatory. Contact: 63009 75241.

Wanted Maths, English, Hindi B.Ed experienced lady Teaches to teach high School. Call: 94918 98905. Between: 9:00 am to 5:00 pm.

కొత్తపేటలో 50 పడకల హాస్పిటల్‌కి సీనియర్ పి ఆర్ ఓ లు, నర్సులు (లేడీస్/ జెంట్స్ కావలెను). సంప్రదించాల్సిన నెంబర్ 62815 06491.

డ్యూటీ డాక్టర్స్, రిసెప్షనిస్ట్స్, నర్సెస్ (MPHW), ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 94941 31450.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు ACDEMIC INCHARGE గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: డిగ్రీ నుండి పి.జి. వరకు. వయస్సు: 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 95739 26611.

గుంటూరులో ప్రముఖ డోర్ కర్టన్ షాపులో పనిచేయుటకు 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. సంప్రదించు వేళలు: 10:30 AM to 8PM. 90324 55294.

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరు నందు పనిచేయుటకు 3-5 Exp గల Tally & కంప్యూటర్ నాలెడ్జి కలిగిన అకౌంటెంట్ (M) కావలెను. జీతం: 15,000/- Ph: 78931 36195.

గుంటూరు, ఒంగోలులో గల కాలేజీ హాస్టల్ నందు పనిచేయుటకు లేడి వార్డెన్స్ మరియు వంట చేయుటకు లేడి హెల్పర్స్ కావలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 81224 61164. 70327 10958.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్ (Female) కావలెను. జీతం: 10,000/- రూ. ఇతర అలవెన్స్ ఇవ్వబడును. Samaad. 94930 22639.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థలో తెనాలిలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-06 (M) కావలెను. Qlf: ఇంటర్, జీతం: 12K + TA + DA + Incentives. ఇంటర్వ్యూ: 22-07-25. ✆ 77990 28444, 92810 22773.

DRIVERS

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ✆ 92471 13200.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం, న్యూస్‌టుడే : దివ్యాంగులకు భవిత కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 పి.లలితకుమారి తెలిపారు. శుక్రవారం శావల్యాపురం భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలన సమస్యలు, సెరిబ్రాల్ పాలసీ, కాళ్లు, చేతులు వంకరగా తిరిగి ఉండటం తదితర సమస్యలు కలిగిన 18 ఏళ్ల లోపు బాల, బాలికలకు ఉచితంగా ఫిజియోథెరపీ చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు టి.పార్వతి, రీసోర్స్‌పర్సన్లు కె.జగన్‌మోహన్‌రెడ్డి, పార్వతీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలలో అవగాహన సదస్సు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : పట్టణంలోని కే-రిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఫర్జానా వైద్యశాల ఆధ్వర్యంలో ఎముకలు, గైనిక్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యులు ఫర్జానా పర్వీన్ కౌమార దశలో బాలికలకు వచ్చే సమస్యలు, రుతుక్రమం, పరిశుభ్రత తదితర అంశాలు వివరించారు. డాక్టర్ ఫర్జుక్ ఫర్వేజ్ ఎముకల సాంద్రత పరీక్షించి జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ బర్నబాస్, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలో చలివేంద్ర బజారులో అల్పాహార దుకాణాల వద్ద రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. **- లక్ష్మణరావు** ✔ వాహనాలు రోడ్డు మార్జిన్‌లో పెట్టుకునేలా చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **- రమేష్, సీఐ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? నూజండ్ల కమ్మవారిపాలెం వీధికి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. పక్కా కాల్వలు నిర్మించి.. రోడ్డు వేయకపోవడంతో మురుగు నిలుస్తోంది. **-శ్రీనివాసరావు** ✔ రోడ్డు వేయడానికి ప్రతిపాదనలు పెట్టాం. నిధులు వస్తాయని భావిస్తున్నాం. రాకపోతే పంచాయతీ నిధులు వెచ్చించి రహదారి వేస్తాం. **-ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి, నూజండ్ల.** –న్యూస్‌టుడే, నూజండ్ల

? పట్టణంలోని బస్టాండ్, పల్నాడు రోడ్డు ప్రాంతాల్లో పెద్ద ఫ్లెక్సీలకు కట్టిన బ్యానర్లు వేలాడుతున్నాయి. వీటి వల్ల ప్రమాదం పొంచి ఉంది. **- కోటేశ్వరరావు** ✔ ప్రమాదకరంగా ఉన్న వాటిని పరిశీలించి.. వాటి నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం **- సాంబయ్య, పట్టణ ప్రణాళికా విభాగం అధికారి** –న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

? పట్టణంలోని సాంబశివనగర్‌లో ట్యాంకుల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు మొలచి పాములు సంచరిస్తున్నాయి. **-వెంకట్రావు** ✔ పిచ్చి మొక్కలు పూర్తిగా తొలగించి శుభ్రం చేయించి.. దోమలు, పాములు రాకుండా చర్యలు తీసుకుంటాం. **-రమణారావు, పారిశుద్ధ్య అధికారి** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? పట్టణంలోని బరంపేట ఇస్కాన్ మందిరం పక్కన విద్యుత్తు నియంత్రికకు పిచ్చి మొక్కలు అల్లుకుని నిప్పురవ్వలు వస్తున్నాయి. **-ప్రభావతి** ✔ పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు చేపడతాం. **-రవి, విద్యుత్తు శాఖ ఏఈ** -న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

పాలకవర్గం లేక.. నిధులు రాక

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: గత వైకాపా అనాలోచిత నిర్ణయం వల్ల నరసరావుపేట మున్సిపాలిటీ పాలకవర్గం లేకుండా పోయింది. గ్రామాల విలీన ప్రక్రియ తీసుకు రావడంతో కొందరు గ్రామస్థులు విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తూ పిటిషన్లు వేశారు. దీంతో హైకోర్టు స్టే ఇవ్వడంతో ఇది నిలిచిపోయింది. కోర్టు ఉత్తర్వుల కారణంగా 2021 మార్చిలో జరగాల్సిన పురపాలిక ఎన్నికలు నిలిచాయి. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి.

మున్సిపాలిటీ జనాభా: 1.50 లక్షలకు పైగా
వార్డులు : 34

విడుదల కాని నిధులు

మండలంలోని రావిపాడు, ఇస్సపాలెం, యల్లమంద, కేసానుపల్లి, లింగంగుంట్ల గ్రామాలను విలీనం చేస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే తమ గ్రామాలు విలీనం చేయవద్దంటూ కొందరు కోర్టులో పిటిషన్లు వేయడంతో అటు మున్సిపాలిటీ ఎన్నికలతో పాటు ఇటు విలీన గ్రామాలకు ఎన్నికలు నిలిచిపోయాయి. దీంతో మున్సిపాలిటీకి, గ్రామాలకు విడుదల కావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాక

నరసరావుపేట పురపాలక సంఘ కార్యాలయం

గత పాలకుల నిర్ణయంతో ప్రజలకు శాపం

అభివృద్ధి కుంటుపడింది.

విలీనమే శాపమా...

విలీనం పేరుతో పంచాయతీల్లో తలెత్తుతున్న చిన్న సమస్యలైన వీధి దీపాలు, మురుగు కాలువల గురించి పట్టించుకోవటం లేదు. సమస్యలు పరిష్కరించాలని ఎవరికి చెప్పాలో అర్థం కాక అల్లాడుతున్నారు. మున్సిపాలిటీ వారి దృష్టికి తీసుకెళ్తే ఇంకా విలీనం కాలేదు... పంచాయతీ వారికి చెప్పమని చెబుతున్నారు. పంచాయతీ వారిని అడిగితే మున్సిపాలిటీ వారికి చెప్పండని సమాధానమిస్తున్నారు.

ఇలా విలీన గ్రామాల ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత పాలకుల మాదిరి కాకుండా ఈ ప్రభుత్వమైనా తమ మొర ఆలకించాలని విలీన గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇష్టారాజ్యంగా బిల్లుల మంజూరు

గత వైకాపా పాలనలో మున్సిపాలిటీ పాలకవర్గం లేకపోవడంతో గుత్తేదారులు, అధికారులు కలిసి నిధులు పక్కదారి పట్టించి అందినకాడికి దోచుకున్నారు. ఉదాహరణకు రూ.10 లక్షల పనులు చేసి రూ.15 లక్షలకు బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. పాలకవర్గం ఉంటే ప్రతి బిల్లు కౌన్సిల్‌లో పొందుపరిచి కౌన్సిల్ ఆమోదం పొందిన తరువాత బిల్లులు మంజూరు చేసుకోవాలి. కానీ పాలకవర్గం లేకపోవడంతో ఇష్టారాజ్యంగా బిల్లులు చేసుకొని జేబులు నింపుకొన్నారు.

రూ.9 కోట్లు నిలిచిపోయాయి

కౌన్సిల్ ఎన్నికలు జరగకపోవడంతో 2023-24 సంవత్సరానికి రెండు విడతలుగా విడుదల కావాల్సిన రూ.9 కోట్లు నిధులు నిలిచిపోయాయి. దీంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. కౌన్సిల్ ఎన్నికలు జరిగితేనే నిధులు వస్తాయి. అభివృద్ధి పనులు చేయడానికి వీలుంటుంది.

– జస్వంతరావు, కమిషనర్

ఎమ్మెల్యే ప్రత్తిపాటిని విమర్శించే అర్హత ఏ పార్టీ వారికీ లేదు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును విమర్శించే అర్హత ఏ పార్టీ వారికి లేదని పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్కే రఫానీ తెలిపారు. పురపాలక కౌన్సిల్ సమావేశం అనంతరం తెదేపా నాయకులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్తిపాటి పుల్లారావు నియోజకవర్గంలో ఏడాదిలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఆటోనగర్ అభివృద్ధి, టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. తెదేపా కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలో అనేక కుంభకోణాలు చేశారని విమర్శించారు. కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మాజీ మంత్రి రజిని నియోజకవర్గ అభివృద్ధి చేయలేదని తెలిపారు.

చిలకలూరిపేట పట్టణం : అభివృద్ధి అంటే ఏమిటో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును చూసి నేర్చుకోవాలని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను మాజీ మంత్రి విడదల రజిని విమర్శించడాన్ని తెదేపా నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు తెదేపా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి విడదల రజిని నియోజకవర్గ ప్రజలను నిలువునా ముంచేసి గుంటూరుకు పారిపోయిందని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటిపై అవాకులు, చవాకులు పేలితే ప్రజలు ఆమెను మరింత అసహ్యించుకుంటారన్నారు. పుల్లారావు చేసిన అభివృద్ధి పనులు తానే చేశానని రజిని చెప్పుకోవటం సిగ్గుచేటని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, కందుల రమణ, కొత్త కోటేశ్వరరావు, జరీనా సుల్తానా, గంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

ఈపూరు, న్యూస్‌టుడే : ఈపూరు మండల పరిషత్తు సర్వసభ్య సాధారణ సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సమస్యలపై చర్చిస్తారని, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

తుప్పు పడుతున్నా పట్టించుకోరా..?

ఎస్సీ కాలనీలోని మహిళా రింగ్ సబ్ డివిజన్ కార్యాలయం ముందు ఇనుము తుప్పు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. చాలా కాలం క్రితం కుడి ప్రధాన కాల్వకు 85వ మైలు వద్ద ఏర్పాటు చేసిన షట్టర్ విరిగిపోవడంతో తీసి ఇక్కడ పడేశారు. అప్పటి నుంచి ఎండ, వానకు వదిలేశారు. అది తుప్పు పట్టి మట్టిపాలు కాక ముందే నిబంధనల ప్రకారం వేలంలో విక్రయిస్తే కొంతైన ఖజానాకు ఆదాయం వస్తుంది. ఈ విషయాన్ని డీఈఈ ఆర్‌ఎల్‌ఎన్ రాజు దృష్టికి తేగా.. తాను ఇప్పుడు సెలవులో ఉన్నానని.. వేలం వేయడానికి ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలని చెప్పారు. – న్యూస్‌టుడే, వినుకొండ

తీగలు ఇలా.. స్తంభం ఎక్కేదెలా

విద్యుత్తు స్తంభాల చుట్టూ ఇష్టారాజ్యంగా కేబుళ్ల తీగలు చుట్టేసి వెళ్లిపోతున్నారు. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. రామిరెడ్డిపేట శ్రీ చైతన్య విద్యాసంస్థ పక్కన స్తంభానికి కింద నుంచి పైకి కేబుల్ వైర్ల చుట్టలు, వైర్లు తగిలించారు. విద్యుత్తు మరమ్మతుల సమయంలో, ఆనుకొని ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. స్తంభం ఎక్కేదెలా అని సిబ్బంది ఆయోమయంలో పడుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ రవి ఆదేశాల మేరకు కేబుల్ వైర్లు తొలగిస్తామని పేర్కొన్నారు. –మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే

విద్యుత్తు స్తంభానికి కేబుల్ వైర్లు

దొంగల భయం.. సాగదు వ్యవసాయం

బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెం పరిసర గ్రామాల్లో వారం వ్యవధిలో 8 విద్యుత్తు నియంత్రికలను పగలకొట్టి.. ఇంధనం, రాగి తీగను చోరీ చేశారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు చుట్టుపక్కల గ్రామాల్లో 8 నియంత్రికలను పగలకొట్టారు. ఇప్పుడు వ్యవసాయ పనులు ఎలా చేయాలో అని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇంతకుముందే తమకు ఏ రైతు పొలంలో విద్యుత్తు ఆందోళన చెందుతున్నారు. దీనిపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసి దొంగలను పట్టుకోవాలని వారు కోరుతున్నారు. నాయకులు రైతులను పట్టుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. -బొల్లాపల్లి, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే

దొంగలు ధ్వంసం చేసిన నియంత్రిక

సంక్షేమ పథకాల అమల్లో ముందంజ

శావల్యాపురం: దేశంలో అధికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, గత వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించినా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆదర్శ పాలన అందిస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం రాత్రి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శావల్యాపురంలో నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలు తన కేసుల మాఫీ కోసమే చేశారు తప్ప, రాష్ట్ర అభివృద్ధి నిధులు తేలేదని ఆరోపించారు. జీడీసీసీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెదేపా మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, డీసీ అధ్యక్షుడు మందలపు వెంకటనారాయణ, శావల్యాపురం సొసైటీ ఛైర్మన్ గడుపూడి విశ్వనాథం, మాజీ ఎంపీపీ యరమాసు కోటేశ్వరరావు, తెదేపా నేతలు పాల్గొన్నారు.

నిర్మాణం.. పూర్తి చేస్తే ఉపయోగం

మండలంలోని పసుమర్రులో గత తెదేపా ప్రభుత్వంలో రూ.10 లక్షలతో నిర్మించిన షాదీఖానా భవన నిర్మాణం నిలిచి.. నిరుపయోగంగా మారింది. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచాయి. విషయం పసుమర్రు ఈవో శ్రీనివాసరెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

నిరుపయోగంగా షాదీఖానా భవనం

రైతు పక్షపాతి.. నిస్వార్థ నేత నల్లపాటి

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : రైతుల పక్షపాతి, నిస్వార్థ రాజకీయ నాయకుడు, నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు పాటించిన వ్యక్తి జీడీసీసీబీ మాజీ ఛైర్మన్ నల్లపాటి శివరామచంద్రశేఖరరావు అని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నల్లపాటి సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. నరసరావుపేట రాజకీయాల్లో చంద్రశేఖరరావు తనదైన గుర్తింపు సాధించారని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జీడీసీసీబీ ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆయన రైతుల అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నల్లపాటి కింది స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్, అరవిందబాబు, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, సీపీఐ రాష్ట్ర నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాయపాటి శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె. శ్రీనివాసరావు, దండా బ్రహ్మానందం, రావిళ్ల సత్యనారాయణ, నల్లబోతు వెంకట్రావు పాల్గొని శివరామచంద్రశేఖరరావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నల్లపాటి పెద్ద కుమారుడు రామచంద్ర ప్రసాద్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే ప్రవీణ్, దండా బ్రహ్మానందం తదితరులు

నివాళి అర్పిస్తున్న ఎంపీ లావు, సీపీఐ రాష్ట్ర నాయకుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు

ప్రజదర్బార్‌లో వినతుల వెల్లువ

వినుకొండ, న్యూస్‌టుడే : డ్రైనేజీ కాల్వపై బడ్డీబంకు పెట్టి నీరు ముందుకు వెళ్లకుండా ఆక్రమణదారు అడ్డుకుంటున్నాడని నూజండ్ల మండలం కొండ్రాయినిపాలెం గ్రామ మహిళలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు. కొత్తపేటలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన్ను కలిసి సమస్య వివరించారు. గత ప్రభుత్వంలో అప్పటి నాయకుల అండతో కాల్వ పూడ్చారని వాపోయారు. దీంతో ఆయన సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణానికి చెందిన ఓ వృద్ధురాలు తన పెద్ద కుమారుడు ఆస్తి కోసం ఇబ్బంది పెడుతున్నాడని, పురపాలక సంఘంలో ఆస్తి రికార్డులో తన పేరు తొలగించి అతని పేరు నమోదు చేయించాడని చెప్పగా ..అలా ఎందుకు చేశారని జీవీ అధికారులను ఫోన్‌లో ప్రశ్నించారు. చట్టబద్ధంగా చేయాలని ఆదేశించారు. ఈపూరు మండలం కొచ్చెర్లలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు కొద్దిసేపు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో సమస్య వింటున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ఏడాదిలో సీఎం సహాయ నిధి నుంచి రూ.394 కోట్లు

వైకాపా ప్రభుత్వంలో ఏడాదికి రూ.179 కోట్లు.. ఇస్తే కూటమి ప్రభుత్వం రెండు రెట్లు ఎక్కువగా రూ.394 కోట్లు సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు సాయం అందించిందని జీవీ తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం 48 మందికి రూ.85.05 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.

వైకాపా నేతలవి పగటి కలలు

అధికారంలోకి వస్తామని వైకాపా నాయకులు పగటి కలలు కంటున్నారని.. గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చాయని.. ఈసారి ఒకటికి పరిమితం కాక తప్పదని జీవీ అన్నారు. నరుకుతాం.. పొడుస్తామంటే ప్రజలు బెదరరన్న విషయం తెలుసుకోవాలని ఆయన చెప్పారు.

డీనోటిఫై అంశం వ్యతిరేకించిన వైకాపా కౌన్సిలర్లు

మాట్లాడుతున్న ఛైర్మన్ రఫాని

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్మన్ ఎస్కే రఫానీ అధ్యక్షతన స్థానిక మైలవరపు గుండయ్య కౌన్సిల్ భవనంలో శుక్రవారం నిర్వహించారు. అజెండాలో 2వ అంశమైన పురపాలక సంఘంలో విలీనమైన గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాలను డీనోటిఫై చేసే విషయం పరిశీలించి తదుపరి చర్య నిమిత్తం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి పంపేందుకు అజెండాలో పొందుపరిచారు. దీనిపై వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విలీన గ్రామాలను మున్సిపల్ నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని అధికారులను కోరితే.. ఇది కోర్టు పరిధిలో ఉందని, మున్సిపల్ నిధులు విలీన గ్రామాలకు ఖర్చు చేయడం కుదరదని చెప్పారన్నారు. దీంతో నాలుగేళ్లుగా గ్రామాలు అభివృద్ధికి దూరమైనట్లు చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని అజెండాలో ఎలా పెట్టారని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ శ్రీహరి సమాధానమిస్తూ విలీన గ్రామాలకు సంబంధించి డీనోటిఫై కౌన్సిల్ అభిప్రాయం తెలియజేయడం కోసమేనని, కోర్టు పరిధిలోనే ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్నారు. తెదేపా కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో అనేక కౌన్సిల్ సమావేశాల్లో విలీన గ్రామాల్లో అభివృద్ధి చేయలేదని, పంచాయతీలకు రావాల్సిన నిధులు, ఉపాధి హామీ నిధులు రావడం లేదని తెలిపామన్నారు. గ్రామసభలు పెట్టుకుని విలీన గ్రామాలను మున్సిపాలిటీలో చేర్చవద్దని, పంచాయతీగానే కొనసాగించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఛైర్మన్ రఫాని మాట్లాడుతూ మున్సిపాలిటీ సమీపంలోని 3 కి.మీ. సమీపంలోని గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టారని, మూడు గ్రామాలు కలిస్తే పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెంది, ఇంకా అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో చేసి ఉండవచ్చని చెప్పారు. అనంతరం కోర్టుకు వెళ్లడంతో విలీన గ్రామాలను అభివృద్ధి జరగలేదన్నారు. వాటిని పంచాయతీరాజ్ శాఖ ద్వారా అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదన్నారు. అజెండాలోని 2వ అంశాన్ని ఆమోదిస్తున్నానని, దీనిపై అభ్యంతరాలు ఉంటే అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తూ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వైకాపా కౌన్సిలర్లు వెళ్లిపోయారు.

ఎమ్మెల్యేకు న్యాయవాదుల కృతజ్ఞతలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : నరసరావుపేట వెళ్లే దారిలో గంగమ్మ గుడి వద్ద 91 సెంట్ల స్థలాన్ని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు. ఈ నేపథ్యంలో పలువురు న్యాయవాదులు సహకరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ రఫానీ, కమిషనర్ శ్రీహరి, తహసీల్దార్ హుస్సేన్, కౌన్సిల్ సభ్యులకు న్యాయవాదుల సంఘ సభ్యులు, న్యాయవాద గుమస్తాల సంఘ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

షేక్ కరిముల్లాకు సన్మానం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన షేక్ కరిముల్లాను ప్రత్తిపాటి పుల్లారావు తన ఇంట్లో శుక్రవారం సన్మానించారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే : మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. రొంపిచర్ల డీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సీఎస్ఆర్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు గృహావసరాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన గోనుగుంట్ల మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.భవిత మాట్లాడుతూ ఏఎన్‌యూ విద్యతో పాటు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. శిక్షణకు హాజరైన మహిళలకు ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.రమణ, ఏపీఎం సోమశేఖర్, విజయలక్ష్మి, నరసింహారావు పాల్గొన్నారు.

శిక్షణకు హాజరైన వారికి ధ్రువపత్రం అందజేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు

చెత్త సేకరణ సక్రమంగా కొనసాగాలి

శావల్యాపురం: శావల్యాపురంలో పారిశుద్ధ్యం నిర్వహణను నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తనిఖీ చేశారు. కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి వెంబడి చెత్తా చెదారం ఉండటంతో హరితరాయబారులతో తొలగించారు. ఇళ్ల నుంచి సక్రమంగా చెత్త సేకరణ చేయాలని ఆదేశించారు. సర్పంచి ఏకొసిరి చెన్నమ్మ, ఏసురాజు పాల్గొన్నారు.

WANTED
మా వినుకొండ బ్రాంచిలో పనిచేయుటకు
క్యాషియర్ (MALE)
జీతం: Rs:15,000/-,విద్యార్హత: డిగ్రీ
ఇంటర్వ్యూ తేది: 24.07.2025
ఉ:11 గం.ల నుండి సా:5:30 గం.వరకు
GV రెడ్డి ఎలక్ట్రానిక్స్ ప్రక్కన, కారంపూడి రోడ్, వినుకొండ
శ్రీ విష్ణుప్రియ ఫైనాన్స్ కార్పొరేషన్
77990 28444
92810 22773

దుష్ఫలితాలు లేని మందుల తయారీ అవసరం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : దుష్ఫలితాలు లేని మందులు తయారు చేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. బెన్నుపాటి ఇండో- అమెరికన్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఫార్మసీ విద్యార్థులు వైద్యశాలల్లోనే కాకుండా ఔషధ రంగంలోనూ ఉద్యోగ, ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం పరిశోధనలు భారీగా సాగుతున్నాయని.. వాటికి సిద్ధం కావడానికి కళాశాల స్థాయిలో పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ చెన్నుపాటి పవన్, ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, ఏవో రమేష్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జిగారి కోర్టులో (సీనియర్ డివిజన్)
ఇ.పి.నెం.128/2019 ఇన్ ఓ.యస్.నెం.176/2014
తిరమలశెట్టి అనూరాధ ... డి.హెచ్.ఆర్.
మరియు
సొరకొండ పద్మావతి ... జె.డి.ఆర్.
పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్. డిక్రీ బాకీ వసూలు నిమిత్తము ఈ దిగువ ఇ.పి.షెడ్యూలు ఆస్తిని వేలంనకు తీసుకొని రాగా పై కోర్టు వారు ది.28-7-2025న పై కోర్టు వారి ఎదుట ఉ॥ 10-30 గం॥ల నుండి వేలం వేయుటకు నిర్ణయించినారు. కావున వేలం పాటలో పాల్గొనదలచిన వారు పాల్గొనగలరు.
షెడ్యూలు: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ నరసరావుపేట మున్సిపల్ లిమిట్స్‌లోని ఏనుగుల బజార్‌లోని డోర్ నెం.2-8-17/8లోని ఆర్.సి.సి. డాబా ఇంటికి హద్దులు.
తూర్పు: బెల్లంకొండ అనంతమ్మ గారి ఆస్తి హద్దు, దక్షిణం: ఆవుల సత్రం యొక్క ఖాళీ స్థలము హద్దు, పడమర: బల్లేపల్లి కోటమ్మ గారి ఇల్లు హద్దు, ఉత్తరం: మున్సిపల్ బజార్ హద్దు.
డి.హెచ్.ఆర్ విలువ రూ.4,00,000/-
అమీనా విలువ రూ.5,00,000/-
వేలం తేది.28-07-2025
బి.అనిల్‌కుమార్
అడ్వకేట్, డి.హెచ్.ఆర్.తరుపు
అడ్వకేట్, నరసరావుపేట.

దూర విద్య విధానంలో పది, ఇంటర్ చదువుకునే అవకాశం

ఉపాధ్యాయులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించిన రవీంద్రనాథ్, హుస్సేన్ తదితరులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సార్వత్రిక విద్యా పీఠం ద్వారా దూర విద్యా విధానంలో పది, ఇంటర్ చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అపోస్ రాష్ట్ర సమన్వయకర్త రవీంద్రనాథ్ తెలిపారు. నాదెండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 -26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు చెప్పారు. అపోస్ జిల్లా సమన్వయకర్త హుస్సేన్, ఎంఈవో కృష్ణారెడ్డి, హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు

తాకితే ప్రాణాపాయమే

నాదెండ్ల మండలం తూబాడు సచివాలయం సమీపంలో ఎత్తు తక్కువలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ఫీజులు ప్రమాదకరంగా మారాయి. పిల్లలకు చేతికి అందే ఎత్తులో ఇవి ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను విద్యుత్తు శాఖ ఏఈ వీరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి పరిశీలిస్తామని చెప్పారు.

–న్యూస్‌టుడే, నాదెండ్ల
(చిలకలూరిపేట గ్రామీణ)

ఆరో రోజుకు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : జీతాలు పెంచాలని, సమ్మె కాలం ఒప్పందాలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం ఆరో రోజుకు చేరింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి డి.శివకుమారి, కౌలు రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కామినేని రామారావు మద్దతు తెలిపారు. సమ్మెలో మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు సిలార్ మసూద్, షేక్ చిన్న అల్లాభక్షు, సోమశేఖర్, కుంచాల శ్రీనివాసరావు, బాలాజీసింగ్, జీవరత్నం, విజయలక్ష్మి, వీరకుమారి పాల్గొన్నారు. సాయంత్రం ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి కార్యాలయ అధికారులకు వారు వినతిపత్రం అందజేశారు.

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

చేనేత డిజైనర్‌కు సత్కారం

మురళిని సత్కరిస్తున్న వివిధ సంఘాల బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికైన పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత డిజైనర్ కర్నాటి మురళిని వివిధ సంఘాల బాధ్యులు, స్నేహితులు శుక్రవారం ఆయన నివాసంలో సత్కరించారు. సత్తెనపల్లికి మురళి వన్నె తెచ్చారని వారు చెప్పారు. తాలుకా పింఛనుదారుల సంఘం బాధ్యుడు లక్ష్మీనారాయణ, న్యాయవాదులు చినసత్యనారాయణ, శివనాగేశ్వరరావు, విశ్రాంత హెచ్‌ఎం మురహరిరావు, విశ్రాంత తపాలా ఉద్యోగి శివకోటయ్య, పీడీ శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు మోటార్ల ఏర్పాటు

మోటార్లను ప్రారంభించిన డీఈ శ్రీనివాసరావు తదితరులు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ రక్షిత మంచినీటి పథకానికి నూతన మోటార్లను ఏర్పాటు చేశారు. పాత మోటార్లు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు రూ.2.50 లక్షలు వెచ్చించి నూతన మోటార్ల ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తెదేపా మండల కోర్ కమిటీ సభ్యుడు వెన్నా సీతారామిరెడ్డితో కలిసి వాటిని ప్రారంభించారు. ఏఈ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? రాజుపాలెం పులిచింతల పునరావాస కాలనీ నుంచి పొలాలకు వెళ్లే మార్గంలో చీకటి పడిందంటే మందుబాబులు తిష్ట వేస్తున్నారు. **- పులిచింతల కాలనీ వాసులు**

✔ సిబ్బందితో గస్తీ నిర్వహించి మందుబాబుల ఆగడాలను అరికడతాం. **- వేణుగోపాల్, ఎస్సై.** - న్యూస్‌టుడే, రాజుపాలెం

? దొడ్లేరు ఎస్సీ కాలనీలో మురుగు నిల్వలతో ఇబ్బందిగా ఉంది. దోమలు చేరి ఇబ్బంది పెడుతున్నాయి. **- కుమార్, దొడ్లేరు**

✔ పరిశీలించి పూడిక తీయించేలా చర్యలు తీసుకొంటాం. **- రవి కుమార్, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, క్రోసూరు (అచ్చంపేట)

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ముప్పాళ్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11 కేవీ మాదల ఫీడర్‌లైను మరమ్మతుల దృష్ట్యా రామకృష్ణాపురం, మాదల, ఇరుకుపాలెం గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ సుచరిత తెలిపారు.

వెల్దుర్తి (మాచర్ల): దుర్గి, ధర్మవరం, పోలేపల్లి, కోలగుట్ల, ఎస్‌ఎస్ తండా, ముటుకూరు 33 కేవీ ఉపకేంద్రాల్లో రీఓరియంటేషన్ పనుల కారణంగా పలు గ్రామాల్లో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీ రామయ్య తెలిపారు.

ఆరోగ్య కేంద్రం.. సేవల్లో ఆదర్శం

పీహెచ్‌సీకి రాష్ట్ర స్థాయి గుర్తింపు

మాచవరం, న్యూస్‌టుడే

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. వైద్యసేవల్లో ఆదర్శంగా నిలిచింది. అన్ని వసతులతో భవనం, చుట్టూ పచ్చదనంతో ఆరోగ్య కేంద్రం ప్రైవేట్ ఆసుపత్రిని తలదన్నేలా ఉంది. సేవలు కూడా అదే రీతిలో ఉంటాయి. జూన్ మాసానికి సంబంధించి వైద్య, ఆరోగ్య శాఖ ప్రకటించిన ర్యాంకింగ్‌లో రాష్ట్ర స్థాయి రెండు, జిల్లా స్థాయిలో మొదటి స్థానం దక్కింది.

నూతన హంగులతో భవనం: దాదాపు 61 ఏళ్ల కిందట పీహెచ్‌సీని ప్రారంభించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కృషి ఫలితంగా సుమారు రూ.1.50 కోట్లతో చూడచక్కని భవనాన్ని నిర్మించారు. ఇందులో వైద్యులు, ఔషధాల నిల్వ గది, ఫార్మాసిస్టు, రక్త పరీక్షలు, స్టాఫ్‌నర్సు, సూపర్‌వైజర్లు, మేల్, ఫిమేల్ వార్డులు, ఆపరేషన్, కాన్పులు, టీకాలు నిల్వ చేసే గదులు, మధ్యలో విశాలమైన వరండా.. ఇలా ప్రణాళిక ప్రకారం నిర్మించారు. 2018లో భవనాన్ని ప్రారంభించారు.

జూన్ మాసానికి సంబంధించి సేవల ఇలా..

అంశం	లక్ష్యం	అందిన సేవలు
ఓపీ	2500	3158
ఇన్‌పేషంట్లు	100	204
ప్రసవాలు	10	6
రక్త పరీక్షలు	5000	7784
గర్భనిరోధక సాధనాలు	6	7

అందుబాటులో వైద్యులు: ప్రస్తుతం ఆసుపత్రిలో నలుగురు వైద్యులు, ముగ్గురు స్టాఫ్‌నర్సులు, ఐదుగురు సూపర్‌వైజర్లు, ఇద్దరు సామాజిక ఆరోగ్య అధికారులు, ప్రతి గ్రామాన ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పనిచేస్తున్నారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు. గతంలో కంటే ఓపీ సంఖ్య బాగా పెరిగింది.

నెలకు 20పైగా శస్త్రచికిత్సలు: మాచవరం పీహెచ్‌సీ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలకు పెట్టింది పేరు. మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో గురజాల, మాచవరంలో మాత్రమే వీటిని నిర్వహిస్తున్నారు. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, దాచేపల్లి, పిడుగురాళ్ల నుంచి మహిళలు ఇక్కడకు వస్తున్నారు. నెలకు 20కి పైగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ప్రసవాలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయి. ఇక్కడ 60 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తారు. వీటికితోడు శుభ్రత, పరిసరాలన్నీ ఆహ్లాదకరంగా ఉన్నాయి.

ఐదు అంశాల్లోనూ ఏ గ్రేడ్: ప్రభుత్వం ఐదు అంశాలను పరిగణనలోకి తీసుకొని, ఆసుపత్రికి ర్యాంకింగ్ ప్రకటించింది. ఇందులో ఓపీ, ఇన్‌పేషంట్లు, ప్రసవాలు, రక్త పరీక్షలు, గర్భనిరోధక సాధనాలు ఉన్నాయి. అన్నింటిల్లోనూ లక్ష్యానికి మించి సేవలు అందడంతో 'ఏ' గ్రేడ్ వచ్చింది.

సమష్టి కృషి వల్లే..

ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది కృషి ఫలితమే ఈ గుర్తింపు. ప్రతి నెలా ఆశా, ఆరోగ్య, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహిస్తున్నాం. ప్రసవాలు, కు.ని శస్త్రచికిత్సలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నాం. పనితీరు బాగున్న సిబ్బందికి రివార్డులు అందజేస్తున్నాం. దాంతో మెరుగైన ఫలితాలు సాధించాం. - ప్రసాదరావు, వైద్యుడు

20న చదరంగం పోటీలు

వెల్దుర్తి (మాచర్ల), న్యూస్‌టుడే: మాచర్ల కోదండరామాలయంలో ఈనెల 20న చదరంగం పోటీలు వాసవి క్లబ్, పల్నాడు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కోచ్ కిరణ్ తెలిపారు. మొదటి పది స్థానాల్లో నిలిచిన వారికి నగదు, ట్రోఫీలు అందజేస్తామన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ మండలం పాపాయపాలెంలోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దారు అరుణకుమారి పరిశీలించారు. 23వ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

వీధి దీపాలు వెలగక.. చీకట్లు

ముప్పాళ్ల: ముప్పాళ్ల ప్రధాన రహదారి పక్కన పీర్ల చావిడి నుంచి జెండాచెట్టు వెళ్లే రోడ్డులో రెండుచోట్ల వీధి దీపాలు వెలగక రాత్రిపూట చీకట్లు అలుముకుంటున్నాయి. దీనిపై స్థానిక పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని స్థానికులు ఆరోపించారు. ముప్పాళ్ల నుంచి తురకపాలెం మీదుగా దమ్మాలపాడుకు వెళ్లే రోడ్డు ఇది. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి.

సహకార సంఘాల చైర్మన్ల ప్రమాణస్వీకారం


కరాలపాడు సొసైటీ చైర్మన్ యలమందారెడ్డిని సత్కరించిన నాయకులు

బాధ్యతలు తీసుకుంటున్న రామకృష్ణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కరాలపాడు సొసైటీ చైర్మన్‌గా అనబోతుల యలమందారెడ్డి, సభ్యులుగా సాంబశివరావు, రాజారావు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. సొసైటీ కార్యదర్శి అంకారావు వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, డీసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ సర్వేశ్వరరావు, నాయకులు చెన్నారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి: రైతుకు రుణాలు అందించేలా కృషి చేస్తామని కారంపూడి సొసైటీ చైర్మన్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో చైర్మన్‌గా ఆయన ప్రమాణస్వీకారం చేశారు.

మున్సిపల్ కార్మికుల దీక్ష

పిడుగురాళ్ల: పురపాలక సంఘంలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు. ఆరురోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. శుక్రవారం జానపాడురోడ్డులో దీక్షా శిబిరం నిర్వహించారు.

సత్తెనపల్లిలో పొగాకు కొనుగోలు కేంద్రం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల పరిధిలో పొగాకు సాగు చేసిన రైతులకు ఉపయుక్తంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు, మూడ్రోజుల్లో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి రైతుల సమస్యల్ని తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అంగీకరించారన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం: ప్రజాదర్బార్‌లో స్వీకరించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే కన్నా చెప్పారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. అర్జీలపై ప్రభుత్వశాఖల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండల తహసీల్దారుగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు సీఆర్డీఏ తహసీల్దారుగా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన సరోజ రాజుపాలెం బదిలీ అయ్యారు.

విద్యుత్తు సమస్యలన్నీ పరిష్కరిస్తున్నాం

మంత్రి గొట్టిపాటి

కంభంపాడు-ఉంగుటూరు రహదారి పనుల ప్రారంభోత్సవంలో మంత్రులు అనిత, గొట్టిపాటి, ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పెదకూరపాడు మండలం కంభంపాడు గ్రామంలో శుక్రవారం మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 80 శాతం హామీలు అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఏడాదిలో 74 లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల విద్యుత్తు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అచ్చంపేట పరిధిలో 132 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేశామన్నారు. విద్యుత్తు సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యుత్తు స్తంభాలు, నియంత్రికల ఏర్పాటుకు పలువురు అర్జీలు అందించారు.

రూ.100 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

జలాల్‌పురం-కంభంపాడు గ్రామాల మధ్య రూ.కోటి న్నరతో రహదారి నిర్మించి గ్రామస్థులు, అన్నదాతల కష్టాలు తొలగించామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. కంభంపాడు-ఉంగుటూరు రహదారిని రూ.రెండు కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఏడాది కాలంలో పెదకూరపాడు నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.47 కోట్లు రహదారుల అభివృద్ధికి ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి లావణ్య, నేతలు వెన్నా సాంబశివారెడ్డి, జానీ, మద్దిరాల గంగాధర్, అర్తిమళ్ల రమేష్, వేగుంట రాణి, పఠాన్ నూర్జహాన్, మండల పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాదినేని సుబ్బయ్య, ఆంధ్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించలేరా?

మాట్లాడుతున్న ఎంపీపీ స్వర్ణమ్మబాయి

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులు వాటిని నియంత్రించలేరా అంటూ ఎంపీపీ స్వర్ణమ్మబాయి ఎంఈవోను ప్రశ్నించారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ టీసీ ఇచ్చేందుకు ప్రైవేటు పాఠశాలలో రూ.2,500 డిమాండ్ చేయడం శోచనీయమన్నారు. ఫీజుల బోర్డులు ప్రదర్శించేలా చూడాలన్నారు. సంపద సృష్టి కేంద్రాల వద్ద తొట్టెలు నిర్మించాలని ఎంపీడీవో కె.శ్రీనివాసరావు కోరారు. ఏవో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు మాణిక్యం, పీఆర్ ఏఈ శివయ్య, ఏపీవో వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ వినోద్ తదితరులు మాట్లాడారు. సొసైటీ చైర్మన్ కోటేశ్వరరావును సత్కరించారు.

ప్రమాదాల దారి

గురజాల - కారంపూడి, చర్లగుడిపాడు - జనార్ధనపురం గ్రామాల మధ్య రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. పలుచోట్ల ప్రమాదకర గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలు వచ్చినప్పుడు నీరు చేరి గుంతలు కనిపించడం లేదు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

జోరుగా మట్టి తరలింపు

సత్తెనపల్లి మండలం పెదమక్కెనలో గ్రావెల్ తరలిస్తూ బారులు తీరిన ట్రాక్టర్ల చిత్రం ఇది. గర్నెపూడి రోడ్డులోని పంచాయతీ చెరువులోని మట్టిని బండెనక బండి కట్టి.. అనే రీతిలో ఇలా తరలిస్తున్నారు. బావులు పూడ్చేందుకు, ఇంటి నిర్మాణాలు, ఇళ్ల ముందర మెరక కోసం మట్టి రవాణా చేస్తున్నారు. ఈ విషయమై సర్పంచి మాట్లాడుతూ ట్రక్కుకు రూ.100 వంతున సీనరేజి వసూలు చేసి పంచాయతీకి జమ చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు. **- న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ**

అసలే ఇరుకు.. ఆపై చిరాకు

పట్టణంలోని మాయబజారులో రోడ్డు ఇరుకుగా ఉంటుంది. ఈ వీధిలో బంగారం, జనరల్ స్టోర్స్, స్టీల్ ఇత్తడి వస్తువుల దుకాణాలు ఉన్నాయి. శివాలయం, ఆశ్రమం బజారు, పిల్లలగడ్డ, చెరువుకట్ట బజారు ప్రాంతాలకు ఈ దారి గుండానే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అసలే ఇరుకుగా ఉన్న రోడ్డుపై దుకాణదారులు సామగ్రిని నిల్వ చేస్తున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. కారు, ఆటో వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. **- న్యూస్‌టుడే, పిడుగురాళ్ల**

20న శంకరమంచి బాలగోపాలశాస్త్రి శత జయంత్యుత్సవాలు

అమరావతి, న్యూస్‌టుడే : పంచారామ క్షేత్రం అమరావతిలోని బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడిగా పనిచేసిన బ్రహ్మశ్రీ శంకరమంచి బాలగోపాలశాస్త్రి శతజయంతి ఉత్సవాలు ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు కృష్ణనాగరాజ మల్లిక్ తెలిపారు. ఈ సందర్భంగా మహాగణపతి హోమం, శోభాయాత్ర, రుద్రాభిషేకం, పంచారామ ఆలయాలకు చెందిన అర్చకులకు సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు.

రైతుకు మేలు చేస్తుంటే విమర్శిస్తారా?

దాచేపల్లి, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేక సెల్ఫీ వీడియోలతో విమర్శించడం సరికాదని కూటమి నాయకులు పేర్కొన్నారు. దాచేపల్లిలో నిర్వహించిన కిసాన్ మేళాపై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. నారాయణపురంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటి చేయడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అన్నదాతలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నడికుడి మార్కెట్ యార్డులో కిసాన్ మేళా నిర్వహణకు చొరవ చూపారన్నారు. ఈ సమావేశంలో తెదేపా మండల కన్వీనర్ బద్రి, వినోద్‌రెడ్డి, తంగెళ్ల శ్రీను, తిరుమల కుమార్, బాలయ్య, అంబటి మల్లి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు

గురజాల: గురజాల నగర పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగంపై చర్యలు చేపట్టారు. నగర పంచాయతీ అధికారులు, కమిషనరు శివన్నారాయణరావు పట్టణంలోని దుకాణాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను పట్టుకున్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతీసే ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనరు హెచ్చరించారు.

మనస్తాపంతో యువతి ఆత్మహత్య

కన్నెగండ్ల(పెదకూరపాడు), న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కన్నెగండ్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బ్రహ్మానాయుడు, ప్రేమ్ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె తులసి(18) పదోతరగతి అనంతరం చదువు మానేసింది. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఉన్నత చదువులకు వెళ్లలేకపోయింది. మరోవైపు తల్లిదండ్రులు వివాహ ప్రయత్నాలు చేస్తుండటం, మందలించడం వంటి కారణాలతో మనస్తాపానికి గురైంది. గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేనిసమయం చూసి యువతి గడ్డి మందు తాగింది. విషయం తెలుసుకున్న బంధువులు ఆమెను తొలుత సత్తెనపల్లి ప్రైవేటు వైద్యశాలకు, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు జీజీహెచ్‌కి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. యువతి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు.

పోలేరమ్మా.. దీవించమ్మా

పరస గ్రామంలో అమ్మవారికి పూజలు

పెదకూరపాడు: పరస గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం పోలేరమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. వేకువజామున అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం మహిళలు 108 కలశాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. ఆషాడం సారె సమర్పించారు.

శాకంబరిగా దుర్గామాత

దుర్గిలో అమ్మవారు

దుర్గి, న్యూస్‌టుడే: ఆషాఢమాసం పురస్కరించుకుని శుక్రవారం దుర్గిలో దుర్గామాతను శాకంబరిగా అలంకరించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

చౌడేశ్వరి ఉత్సవాలు

సారెతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

రెంటచింతల: రెంటచింతల చౌడేశ్వరీమాత ఆలయంలో శుక్రవారం వేడుకలు జరిగాయి. ఆషాఢం పుట్టింటి సారెను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. బోనాలతో మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

పీ-4 సర్వేపై గ్రామసభలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: నిరుపేదలను సంపన్నులను చేయడమే పీ-4 లక్ష్యమని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పీ-4 సర్వేపై అవగాహన కల్పించడానికి శుక్రవారం భట్రుపాలెం, కాట్రపాడులో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 79 కుటుంబాలను ఎంపిక చేశారని, వారంతా అర్హులా కాదా అన్నది పరిశీలించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదల గుర్తింపునకు చేపడుతున్న సర్వేతో ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం లేదన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గిద్దాం

రైతుకు రాయితీ విత్తనాలు అందజేస్తున్న అధికారులు

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: జీవన ఎరువులను విరివిగా వాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం డీడీఏ శివకుమారి అన్నారు. సత్తెనపల్లి మండలం గుడిపూడిలో రైతు శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. డీడీఏ మాట్లాడుతూ ఆఖరి దుక్కిలో ఫాస్ఫరస్ ఎరువులు వాడాలన్నారు. వరి విత్తనాలు నారుమడిలో చల్లే ముందుగా విత్తనశుద్ధి చేయాలన్నారు. కేంద్రం ఏవో అరుణ మాట్లాడుతూ తొలకరి వర్షాలకు నవధాన్యాలను సాగు చేసి, పూత దశలో భూమిలో కలియ దున్నాలన్నారు. జాతీయ ఆహార భద్రతా పథకం కింద 100 శాతం రాయితీపై మినుములు, కంది విత్తనాల సంచులను రైతులకు అందించారు. ఏవో సుబ్బారెడ్డి, సర్పంచి తిరుపతయ్య, నాయకులు గజానన, పుల్లారావు, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

సమస్యలు తెలుసుకుంటున్న గౌతమ్‌రెడ్డి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నాయకుడు జూలకంటి గౌతమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం విజయపురిసౌత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గౌతమ్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. నాయకులు చిరంజీవిరెడ్డి, వీరాస్వామి యాదవ్, సైదారావు, సాంబశివరావు, సుధాకర్‌రెడ్డి, శ్రీను, వెంకటేశ్వర్లు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

విజయపురిసౌత్‌లో తెదేపా కార్యకర్త నాగార్జున మాతృమూర్తి సాయిలమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందింది. జూలకంటి గౌతమ్‌రెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

చెత్త సేకరణ ఆగింది

పేరుకుపోయిన చెత్త

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పనిచేసే ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. వారికి మద్దతుగా మూడ్రోజుల నుంచి పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో పట్టణంలో అనేక చోట్ల చెత్తకుప్పలు పేరుకుపోయాయి. దుర్వాసన వెదజల్లుతోంది. మూడు రోజులుగా ఇంటింటి నుంచి చెత్త సేకరణ నిలిపివేశారు. మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. పిడుగురాళ్ల పురపాలక సంఘంలో 65 మంది ఇంజినీరింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో 36 మంది సమ్మెలో పాల్గొంటున్నారు. తాగునీటి సరఫరా కార్మికుల ద్వారా చేయిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలో 124 మంది పనిచేస్తుండగా.. 104 మంది సమ్మెలో ఉన్నారు. విధులకు 20 మంది కార్మికులే వస్తున్నారు. వారితోనే ప్రధాన రోడ్లపై చెత్త తొలగిస్తున్నారు. ఇతర ప్రాంతాలపై దృష్టి సారించడం లేదు. నిత్యం మున్సిపాలిటీలో 28 మెట్రిక్ టన్నుల చెత్త లభ్యమవుతోంది. కార్మికుల సమ్మెతో రోజూ 10-12 మెట్రిక్ టన్నులు మాత్రమే డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం వర్షం పడటంతో చెత్తకుప్పలు తడిసి దుర్వాసన ఎక్కువగా వస్తోంది.

(c) eenadu

వసతి వేదన

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు

అందని రక్షిత నీరు.. అధ్వానంగా వంట గదులు.. ప్రాంగణాల్లో క్షీణించిన పారిశుద్ధ్యం.. ఇదీ పలు వసతి గృహాల్లో పరిస్థితి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు నిశితంగా పరిశీలించారు. ప్రతిచోటా విద్యార్థుల దయనీయ పరిస్థితులను చూసి చలించిపోయారు.
– ఈనాడు, విజయనగరం

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వసతి గృహాల వైపు కన్నెత్తి చూడలేదు. భవనాల మరమ్మతులకు కాసులు విదల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంచెలంచెలుగా వసతి గృహాల మరమ్మతులకు నిధులిచ్చింది. కొన్నిచోట్ల పనులు పూర్తయ్యాయి. మరికొన్నిచోట్ల జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో భవనాల మరమ్మతులకు సుమారు రూ.15 కోట్లు విడుదల చేసింది.

★ విజయనగరం జిల్లాలో ప్రభుత్వ బీసీ సంక్షేమ విద్యార్థుల వసతి గృహాలు 51, ఎస్సీ వసతి గృహాలు 30, ఎస్టీ వసతి గృహాలు 8, విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలు రెండు ఉన్నాయి. ప్రస్తుతం ప్రవేశాలు చివరి దశలో ఉన్నాయి. వీటిలో 6,745 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు.

★ పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాలు 8, బీసీ హాస్టళ్లు 10, ఎస్టీ ఆశ్రమ పాఠశాలలు 58 ఉన్నాయి. వీటిలో సుమారు ఇరవై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

సీతంపేట : బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో భోజనశాల లేకపోవడంతో ఆరుబయటే తిని.. బోరు వద్ద కంచాలు కడుక్కుంటున్న విద్యార్థులు

ఇదీ పరిస్థితి

వసతి గృహాలు చాలా వరకు శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్నాయి. చాలాచోట్ల భవనాలకు ప్రహరీలు లేవు. కనీస మరమ్మతులు లేక గదుల్లో గచ్చులు, గోడలు పెచ్చులూడిపోయాయి. కొన్నిచోట్ల విద్యార్థులు నేలపైనే నిద్రిస్తున్నారు. మరుగుదొడ్లు సరిపడా లేవు. ఉన్నవాటికి వాడుక నీరు లేక వినియోగించలేకపోతున్నారు. బాలికల వసతి గృహాల్లో పరిస్థితి మరీ దయనీయం.

43 చోట్ల తనిఖీలు

సాంఘిక సంక్షేమ, బీసీ, గురుకుల ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల లేమిపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అన్ని జిల్లాల్లో పరిస్థితిని పరిశీలించి నివేదించాలని గతంలో ఆదేశించింది. ఉమ్మడి జిల్లాలో ఇంత వరకు 43 వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టిన న్యాయాధికారులు హైకోర్టుకు నివేదించారు. వీటిని పరిశీలించిన హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సౌకర్యాలు మెరుగుపర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరణ ఇచ్చేందుకు ప్రతిపాదనలతో ఈ నెల 21న హాజరు కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా సంబంధిత సంక్షేమ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కాస్త కదలిక కనిపించింది. వసతి గృహాల్లో తాజా పరిస్థితిపై నివేదికలు అందజేయాలని ఉభయ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

మత్స్యారే... చిక్కితే మజారే!

బలిజిపేట మండలం నారాయణపురంలో శుక్రవారం మధ్యాహ్నం కనిపించిన చిత్రమిది. ఇటీవల కురిసిన వర్షాలతో సువర్ణముఖి నదిలో వరద నీరు పారుతోంది. ప్రవాహంలో పెద్ద పెద్ద చేపలు రావడంతో సమీపంలోని గ్రామస్థులు ఇలా నదిలో దిగారు. పదుల సంఖ్యలో వలలతో చేపలు పట్టడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది.
– న్యూస్‌టుడే, బలిజిపేట గ్రామీణం

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వీలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల విస్తరణకు రూపొందించిన ర్యాంప్ పథకం ద్వారా కార్యక్రమాలు చేపడతామని శుక్రవారం తెలిపారు. డ్రెడ్జ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరిశ్రమల వ్యవస్థాపకత, వృత్తి నైపుణ్యంపై కురుపాం, పాలకొండ, సాలూరులో నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. 18 నుంచి 58 ఏళ్ల మధ్య వయసున్నవారు అర్హులన్నారు. తెల్ల రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయానికి అందజేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సమన్వయకర్త అరుణ్‌కుమార్‌కు 98851 17831ను సంప్రదించాలని సూచించారు.

ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధికి సహకారం

కేంద్రమంత్రి రావ్ ఇంద్రజీత్ సింగ్ వెల్లడి

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే : ఆకాంక్షిత జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు, ప్రణాళిక శాఖ మంత్రి రావ్ ఇంద్రజీత్ సింగ్ అన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో ఆకాంక్షిత జిల్లాల జాబితాలో ఉన్న అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీఓలు, ఇతర అధికారులతో వేరువేరుగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 49 ముఖ్య అంశాల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని కలెక్టర్లు ఎ.ఎస్.దినేష్‌కుమార్, ఎ.శ్యామ్‌ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. వివిధ కార్యక్రమాల అమల్లో లోటుపాట్లు సరిదిద్దుకుని రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధివైపు దూసుకెళ్లాలని ఆయన సూచించారు. పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు బి.విజయచంద్ర, ఎన్.జయకృష్ణ వివిధ అంశాలపై కేంద్ర మంత్రికి విన్నవించి, నిధులు మంజూరు చేయాలని కోరారు.

కాఫీ స్టాల్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి ఇంద్రజీత్ సింగ్, అధికారులు

★ ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను కేంద్ర మంత్రి సందర్శించారు. గిరిజన మహిళలు రూపొందించిన పట్టుచీరను పరిశీలించి, వారిని అభినందించారు. అల్లూరి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, చింతూరు పీఓ అపూర్వభరత్, ట్రైనీ సహాయ కలెక్టర్ సాహిత్, పార్వతీపురం పీఓ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సౌర గృహం.. కాంతిమయం

సూర్యఘర్‌కు మరింత ప్రోత్సాహకం

న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

సౌర విద్యుత్తు వినియోగం పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాయి. సూర్యఘర్ పథకంలో భాగంగా ఇన్నాళ్లు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ప్లాంట్లు అందిస్తుండగా.. ఇప్పుడు బీసీలకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. ఆగస్టు 31లోగా జిల్లాలో 1000 సౌర విద్యుత్తు యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నారు.

పార్వతీపురంలో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సౌర ప్లాంట్

జిల్లాలో దరఖాస్తు నుంచి రుణ సౌకర్యం, ప్లాంట్ ఇన్‌స్టాలేషన్ వరకు ఈపీడీసీఎల్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో జులై 18 నాటికి 1,782 మంది సూర్యఘర్ పథకానికి దరఖాస్తు చేశారు. వీరిలో 380 మంది యూనిట్లు ఏర్పాటు చేసుకున్నారు.

బీసీలకు రాష్ట్ర ప్రభుత్వ రాయితీ

పీఎం సూర్యఘర్ ముఫ్త బిజిలీ యోజన కింద బీసీ వినియోగదారులకు అదనపు ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం రెండు కిలోవాట్లకు ఇచ్చే రూ.60 వేలు రాయితీకి అదనంగా రాష్ట్రం రూ.20 వేలు ఇవ్వనుంది. యూనిట్ ఏర్పాటుకు సగటున రూ.1.10 లక్షలు ఖర్చవగా.. రాయితీ పోనూ రూ.30 వేలు లబ్ధిదారుడు చెల్లించాలి. ఈ మొత్తం బ్యాంకు రుణంగానూ తీసుకోవచ్చు.

ఎస్సీ, ఎస్టీలకు ఉచితం..

ఈ పథకం కింద ఇప్పటికే ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. వారికి నెలకు 200 యూనిట్ల విద్యుత్తు అందిస్తారు. ప్రస్తుతం లబ్ధిదారులను గుర్తించి రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసేలా ఈపీడీసీఎల్ జిల్లాలో కార్యాచరణ సిద్ధం చేస్తోంది. దీంతో పాటు గిరిజన ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లోనూ ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా చేయనున్నారు.

వినియోగం పెంచడమే లక్ష్యం

జిల్లాలో సౌర విద్యుత్తు వినియోగం పెంచడమే లక్ష్యం. కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలు ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. ఎస్సీ, ఎస్టీలకు రాయితీ ఎక్కువగా ఉన్నందున వారిని ప్రోత్సహిస్తున్నాం.
– కె.మల్లికార్జునరావు, సంస్థ పర్యవేక్షక ఇంజినీర్

ఉద్యోగాల భర్తీకి 22న కౌన్సెలింగ్

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: వైద్య విధాన పరిషత్తు పరిధిలోని పలు ఆసుపత్రుల్లో 12 కేటగిరీల్లో భర్తీ చేయనున్న పలు పోస్టులకు సంబంధించి గతంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అభ్యర్థుల అర్హతల వడపోత అనంతరం తుది జాబితా విజయనగరం వెబ్‌సైటులో అందుబాటులో ఉంచినట్లు డీసీహెచ్‌ఎస్ రాణి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో పేర్లున్న అర్హులైన వారందరూ ఈ నెల 22న మహారాజ సర్వజన ఆసుపత్రి మేడపైన ఉన్న డీసీహెచ్‌ఎస్ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. ఉదయం 10 గంటలకల్లా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరాలకు vizianagaram.ap.gov.in వెబ్‌సైటులో పరిశీలించాలన్నారు.

విద్యార్థికి బహుమతి అందిస్తున్న ఉపాధ్యాయులు

నాని.. నువ్వు సూపర్!

ముగ్గుర్ని కాపాడిన బాలుడికి అభినందన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పొగిరి నానిని శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 13న మండల పరిధిలోని అంపిలి గ్రామాన్ని ఆనుకుని ఉన్న నాగావళి నదిలో స్నానాలు చేసేందుకు ముగ్గురు బాలురు దిగారు. నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఈత రాక ఒడ్డుకు చేరుకునేందుకు ఇబ్బంది పడ్డారు. అక్కడే ఉన్న నాని వారిని కాపాడి, ఒడ్డుకు చేర్చాడు. దీంతో పాఠశాల హెచ్‌ఎం డి.నాగభూషణరావు, సంస్కృత ఉపాధ్యాయుడు బౌరోతు శంకరరావు తదితరులు బాలుడ్ని అభినందించారు.

పిడుగు పడి నిలిచిన రిజిస్ట్రేషన్లు

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లకు అంతరాయం ఏర్పడింది. మూడు రోజుల క్రితం పిడుగు పడటంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, నెట్ కనెక్షన్లు పాడయ్యాయి. దీంతో గురువారం సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. కంప్యూటర్లను విశాఖ తరలించి బాగు చేయిస్తున్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయం నుంచి తాత్కాలికంగా నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసినా రెండో రోజు అంతంతమాత్రంగానే సేవలు వినియోగంలోకి వచ్చాయి. రోజుకు 20 నుంచి 30 వరకు రిజిస్ట్రేషన్లు జరగాల్సి ఉండగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శనివారం నుంచి పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వస్తాయని కార్యాలయ సిబ్బంది చెప్పారు.

ఎరువు.. ఉండదిక బరువు

నానో యూరియాతో రైతులకు మేలు

ద్రవ రూపంలో ఉన్న యూరియా, డీఏపీ

పార్వతీపురం పట్టణం, పార్వతీపురం, న్యూస్‌టుడే: పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతన్న ఆరుగాలం శ్రమిస్తాడు. ఈ క్రమంలో ఎరువుల కోసం ఏటా అవస్థలు ఎదుర్కొంటున్నాడు. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు నకిలీలు అంటగడుతుంటారు. దీనికి తోడు బస్తాల మోత. ఇలాంటి వాటి నుంచి బయట పడేందుకు ప్రభుత్వం నానో ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చింది. తక్కువ ధరతో పాటు సులభంగా రవాణా చేసుకునే వీలున్నందున వినియోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

ఇవీ ప్రయోజనాలు..

బస్తా యూరియా రూ.266. మార్కెట్లో రూ.350 పలుకుతోంది. ఇంటికి తీసుకురావడానికి మరో రూ.50 అదనపు ఖర్చు. అదే నానో యూరియా 500 మి.లీ. సీసా రూ.225కే లభిస్తుంది. డీఏపీ బస్తా ధర రూ.1350. నానో డీఏపీ సీసా రూ.600 మాత్రమే. బస్తాలు మోయాల్సిన పని ఉండదు. డబ్బాను ఎక్కడికైనా చేతిలో పట్టుకుపోవచ్చు. ఎరువు నేలపై చల్లితే మొక్కకు పూర్తిస్థాయిలో అందుతుందో లేదో తెలియదు. అదే 500 మి.లీ ద్రావణం ఎకరాకు సరిపోతోంది. రెండు సార్లు పిచికారీ చేస్తే చాలని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో వివరాలు..

సాగు విస్తీర్ణం:
2.35 లక్షల ఎకరాలు

గతేడాది ఎరువుల వినియోగం:
43 వేల టన్నులు

ఈ ఏడాది అవసరం:
45 వేల టన్నులు

జిల్లాలో 2,35,515 ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. రైతులు ఎక్కువగా యూరియా, డీఏపీ బస్తాలను కొనుగోలు చేసి పంటలకు వేస్తున్నారు. కొండ ప్రాంతంలో బస్తాలను పైకి తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. బస్తా ధర కూడా ఎక్కువే. సమయానికి నీటి తడులు అందకపోయినా, నీరు ఎక్కువైనా ఎరువు అంతా వృథా కావాల్సిందే. ఈ స్థితి నుంచి ఉపశమనం పొందాలంటే నానో యూరియా ఉత్తమమని నిపుణుల మాట.

అవగాహన కల్పిస్తున్నాం...

జిల్లాలో నానో యూరియా, డీఏపీ నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. వీటి వినియోగంతో రైతుకు ఆర్థిక భారం, శారీరక శ్రమ తగ్గుతాయి. రైతులకు వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. – రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయాధికారి

వంట పోస్టులకు లంచాలు తినేశారు..!

న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

'ఎవరైనా అడిగితే మాకు ఉద్యోగం ఉచితంగా ఇచ్చారు.. పేదలమని, పనితీరు మెచ్చి ఇచ్చారని చెప్పండి. ఒక్క రూపాయి కూడా చెల్లించలేదనే చెప్పాలి. డబ్బులు ఇచ్చిన విషయం బయటకొస్తే తర్వాత రోజు మీ ఉద్యోగం ఉండదు.' ఇవీ కొత్తగా కేజీబీవీల్లో వంట పనివారిగా చేరిన వారికి నాయకుల బెదిరింపులు.

సాలూరు మండలం కరాసువలస పంచాయతీ కేజీబీవీకి చెందిన ప్రత్యేకాధికారిణితో పాటు నలుగురు వంట మనుషులను ఇటీవల ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. వారి స్థానాల్లో కొత్త వారిని నియమించడంలో సాలూరు గ్రామీణం, పట్టణాలకు చెందిన ఇద్దరు నాయకులు కీలకంగా వ్యవహరించి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాతవారిని తొలగిస్తారని ముందే తెలియడంతో సస్పెండ్‌కు ముందుగానే పైరవీలు ప్రారంభించారు. ఒక్కో పోస్టుకు రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా నాలుగు పోస్టులు అమ్మేసినట్లు విమర్శలు వస్తున్నాయి.

తాత్కాలికమే అయినా..

వంట మనిషికి రోజుకు రూ.250 చెల్లిస్తారు. ఏ రోజు ఆగిపొమ్మని చెబితే అక్కడితో ఉద్యోగం సరి. నియామకానికి ఎలాంటి పత్రాలు ఉండవు. ఒక్క రోజు గైర్హాజరైనా రూ.250 కోత పడుతుంది. కాకపోతే నెలకు రూ.7,500 జీతం వచ్చే ఉద్యోగం. అదీ కేజీబీవీలో కావడంతో కొందరు నాయకులకు డబ్బులు ఇచ్చినట్లు సమాచారం. పేదలకు ఇవ్వాల్సిన పోస్టుల్లో నాయకులు చేతివాటం ప్రదర్శించడంపై స్థానికంగా విమర్శలు వస్తున్నాయి.

(c) eenadu

ముమ్మరంగా రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస రైల్వే స్టేషన్ ఆధునికీకరణ దిశగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం నడక వంతెన, కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం పనులు చేస్తున్నారు. 'అమృత్ భారత్' పథకంలో భాగంగా ఈ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ.12 కోట్లు మంజూరయ్యాయి. 2023లో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఆధునికీకరణలో భాగంగా రైల్వే స్టేషన్ కొత్త భవనాలు నిర్మాణంతోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌కు రెండు వైపులా ప్రవేశమార్గాలు, నిరీక్షణ మందిరం, స్థానిక ఉత్పత్తుల కోసం ప్రత్యేక వేదిక, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వసతులు, లిఫ్టు, ఎస్కలేటర్, బ్యాటరీ కార్లు, ఏసీ విశ్రాంతి గదులు వంటి వసతులతో సౌకర్యవంతంగా ఆధునికీకరించనున్నారు. ఈ పనులు పూర్తయితే ఈ స్టేషన్ సరికొత్త రూపు సంతరించుకోనుంది.

నిర్మాణంలో ఉన్న కొత్త స్టేషన్ భవనం

నిర్మిస్తున్న నడక వంతెన

నేలవాలిన కష్టం

ఈదురు గాలులతో రైతన్నకు నష్టం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదురు గాలులతో కూడిన వర్షానికి అరటి, బొప్పాయి రైతులు నష్టపోయారు. గంట్యాడ మండలం పెదమజ్జిపాలెం, మదనాపురం, బోనంగి, మధుపాడ, కొండతామరాపల్లి గ్రామాల పరిధి పొలాల్లో మరికొన్ని రోజుల్లో కోతకు సిద్ధమైన అరటి, బొప్పాయి తోటలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరా భూమి కౌలుకు తీసుకుని బొప్పాయి సాగు చేస్తే నేలమట్టమైందని, ప్రభుత్వం ఆదుకోవాలని పెదమజ్జిపాలెం గ్రామానికి చెందిన ఇజ్జాడ హనుమంతరావు వాపోయారు.

నేలకూలిన బొప్పాయి

వంతెన ఎక్కిన వరద!

చీపురుపల్లిలో విజయనగరం-పాలకొండ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనపై వరదనీరు నిలిచి ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ మార్గంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. తోటపల్లి గజపతినగరం పిల్లకాలువపై గతంలో వంతెన నిర్మించారు. పల్లంగా ఉండడంతో వాన కురిస్తే నీరు నిలుస్తోంది. నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రంధ్రాలు మట్టితో మూసుకుపోయాయి. ఇలాగే ఉంటే వంతెన పాడై కూలి పోయే ప్రమాదం ఉందని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. దీనిపై ర.భ శాఖ ఏఈ కె.మురళీబాబు మాట్లాడుతూ వంతెనపై వర్షం నీరు నిలిచిపోకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

22 వరకు డైట్ కళాశాలలో ప్రవేశాలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జిల్లా డైట్ కళాశాలలో 2025-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ఈనెల 22 వరకు మొదటి విడతలో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ కె.రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ సెట్‌లో ర్యాంకులు పొంది, వెబ్ ఐచ్ఛికం ఇచ్చిన విద్యార్థులు ప్రవేశాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు. 18వ తేదీన తెలుగు మాధ్యమంలో అయిదుగురు, ఆంగ్లంలో పది మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించామని వివరించారు. మిగిలిన విద్యార్థులు వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలను సంప్రదించాలని అన్నారు.

సర్వజన ఆసుపత్రిలో ఎస్టీ సెల్ ఏర్పాటు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే రోగుల కోసం కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశాలతో మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎస్టీ సెల్ ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సెల్‌లో ప్రత్యేకంగా ఒక వైద్యుడు, ఇద్దరు సూపర్‌వైజర్లు, నలుగురు ఏఎన్ఎంలు ఉంటారని, తక్షణ వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. సేవలను గిరిజన ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు యాజమాన్యంలో పనిచేస్తున్న పలువురికి కారుణ్య నియామకాలు, పదోన్నతులు కల్పించారు. శుక్రవారం వీరికి జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తన ఛాంబర్లో ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, గణాంకాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు

జగన్ అండ్ కో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

కళా వెంకటరావు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడిగా అనర్హుడని, జగన్ అండ్ కంపెనీ అలజడులు సృష్టిస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ధ్వజమెత్తారు. రామలింగాపురంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స, పేర్ని నాని ఇతర నాయకులు రాష్ట్రాభివృద్ధికి సలహాలు ఇవ్వాల్సింది పోయి, అధోగతి పాల్జేసేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రను ఉద్ధరించినట్లు ప్రతిసారి చెప్పుకొంటున్న బొత్స ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలన్నారు. వైకాపా విశాఖ స్టీల్‌ప్లాంటుకు నిధులు తీసుకురాలేదని, సీఎం చంద్రబాబు చొరవతో రూ.13 వేల కోట్లు తీసుకొచ్చి ఆదుకున్నామన్నారు. చంద్రన్న ఇచ్చిన మాట ప్రకారం, ప్రధాని మోదీ చొరవతో విశాఖ రైల్వే జోన్‌ను ఆచరణలోకి తెచ్చిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర డీజీపీని జగన్ డాన్ మాదిరిగా పోలుస్తూ మాట్లాడటం దిగజారుడు ప్రవర్తనకు తెలియజేస్తోందన్నారు.

తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలి

తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్. రాంభూపాల్ అన్నారు. శుక్రవారం రామతీర్థం దేవస్థానంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళికంగా విడిపోయినా తెలుగు భాష ఉన్నంత కాలం కలిసే ఉంటామని తెలిపారు. స్వామి వారి అనుగ్రహంతో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న రాంభూపాల్

జనపనార సంచుల గోదాంలో అగ్ని ప్రమాదం

వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: వీరఘట్టంలో వ్యాపారి కొత్తకోట వెంకటరమణకు చెందిన కేవీఆర్ గన్నీ ట్రేడర్స్ గోదాములో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలో వారికి ఉన్న గోదాములో ధాన్యం నిల్వ చేసే జనపనార సంచులు ఉంచుతున్నారు. రాత్రి ఒక్కసారిగా గోదాములో మంటలు వ్యాపించడంతో సంచులన్నీ కాలి బూడిదైపోయాయి. స్థానికుల సమాచారంతో యజమానులు, పోలీసులు, పాలకొండ, పార్వతీపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. విలువైన సామగ్రి దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదాముకు పక్కగా యూనియన్ బ్యాంకు ఉండటంతో బ్యాంకు ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు. మేనేజర్ ప్రధాన్, సిబ్బందితో విలువైన దస్త్రాలను భద్రపరిచే పనిలో నిమగ్నమయ్యారు. తహసీల్దారు సాయికామేశ్వరరావు పరిశీలించారు. ఘటనకు కారణాలు తెలియాల్సి ఉంది. రూ.60లక్షల వరకు నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారులు అంచనా.

ఆశల అలలు తీరం చేరేనా!

న్యూస్‌టుడే, పూసపాటిరేగ

జిల్లా అభివృద్ధిలో మరో మణిహారం చేరనుంది.. తూర్పు తీరంలో పూసపాటిరేగ మండలం చింతపల్లి వద్ద మరో గొప్ప మత్స్య ఓడరేవు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్న మత్స్యకారులకు ఉపాధి దక్కనుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖ తరహాలో పూర్తిస్థాయి 'ఫిషింగ్ హార్బర్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో వేలాది మంది మత్స్యకారులు చేపల వేటతో జీవనం సాగిస్తున్నారు. వేటకు వెళ్లే వీరంతా తమ బోట్లను తీరానికి చేర్చాలన్నా, చేపలను నిల్వ చేయాలన్నా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నా ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉన్నా.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చింతపల్లి వద్ద ఆరు ఎకరాల్లో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపినా.. అయిదేళ్లు నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో మత్స్యకారులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మత్స్య ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తూ వృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ఫిషింగ్ హార్బర్ ప్రణాళికను తెరపైకి తెచ్చింది. దీని ఏర్పాటుకు తీర ప్రాంతంలో 22 ఎకరాల స్థల సేకరణకు యోచిస్తున్నారు. సెంట్రల్ కోస్టల్ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

జిల్లాలో వేటాడిన మత్స్య సంపద వాహనాలతో విశాఖ హార్బర్‌కు తరలించి విక్రయిస్తున్నారు. దీంతో రవాణా ఖర్చు, సమయం వృథా అవుతున్నాయి. హార్బర్ ఏర్పాటైతే మత్స్యకారులు హార్బర్‌లోనే చేపలు విక్రయించవచ్చు. ఇతర రాష్ట్రాలకూ తరలించొచ్చు. మరోవైపు పర్యాటకంగానూ జిల్లా అభివృద్ధి చెందుతుంది. బహుముఖ లాభదాయక మత్స్య కేంద్రంగా నిలుస్తుందని ఆ శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

బోట్ల వద్దే చేపలు విక్రయం

ఇదీ పరిస్థితి...

సముద్ర తీరం	29 కి.మీ
పంచాయతీలు	16
మత్స్యకార జనాభా	27వేలు
వేటపై ఆధారపడిన కుటుంబాలు	6 వేలు
జిల్లాలో మోటరైజ్డ్ బోట్లు	714
చింతపల్లిలో మోటరైజ్డ్	487
సంప్రదాయ వేట పడవలు	361

ఇవీ ప్రయోజనాలు.. ★ రోడ్ల వసతులు మెరుగవుతాయి ★ కోల్డ్ స్టోరేజీలతో వ్యర్థాలు తగ్గుతాయి. ★ మత్స్య ఉత్పత్తులకు గిట్టుబాటు ధర వస్తుంది. ★ ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. ★ పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ★ పర్యాటక రంగానికి ఊతం వస్తుంది. ★ అభివృద్ధి హబ్‌గా మారుతుంది.

• చింతపల్లి వద్ద 'ఫిషింగ్ హార్బర్'కు ప్రతిపాదనలు • మత్స్యకారుల ఉపాధే లక్ష్యంగా అడుగులు

అనుమతులు రాగానే ప్రారంభిస్తాం.. చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు వర్చువల్‌గా ప్రారంభమైనా గత ప్రభుత్వం పూర్తిచేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకు 22 ఎకరాలు అవసరం. ఇటీవల సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ కోస్టల్ ఇంజినీరింగ్ ఆఫ్ ఫిషరీస్ అధికారులు ఈ ప్రాంతంలో స్థలానికి పరిశీలించి నివేదికను పంపించారు. అనుమతులు రాగానే స్థల సేకరణ పనులు చేపడతాం. -శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో మత్స్యశాఖ

జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విజయవాడలోని గవర్నర్‌పేటలో ఈ నెల 16న జరిగిన జంట హత్యల కేసులో నిందితుడు జమ్ము కిశోర్ (42)ను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఏసీపీ పావన్‌కుమార్, సీఐ నాగమురళి వివరాలు వెల్లడించారు. విజయనగరానికి చెందిన వెంకటరావు, విజయవాడకు చెందిన రాజు, వించిపేటకు చెందిన రౌడీషీటర్ కిశోర్ కేటరింగ్ మేస్త్రీ రాము వద్ద పనులు చేసేవారు. ఆ ఇద్దరితో పాటు కిశోర్ కూడా ఆ గదిలో ఉండేవాడు. ముగ్గురి మధ్య గదిలో చోటు, డబ్బుల విషయమై గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో కిశోర్‌ను గది నుంచి పంపేయాలని రాజు, వెంకటరావు నిర్ణయించుకున్నారు. ఆ విషయం తెలిసిన కిశోర్ వారితో గొడవ పడేవాడు. ఎలాగైనా వారిని అడ్డు తొలగించుకోవాలని కత్తి తీసుకొచ్చి గదిలో దాచి ఉంచాడు. 16వ తేదీ మధ్యాహ్నం అతను వచ్చేసరికి గదిలో రాజు, వెంకటరావులతో పాటు నాగరాజు, బాషా కూడా ఉండటంతో గొడవ పెరిగింది. తాను పడుకునేందుకు చోటులేదంటూ కత్తి తీసుకుని పొడవడంతో వారిదద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తరువాత రైలులో సికింద్రాబాద్ పారిపోగా.. పోలీసులు అరెస్టు చేశారు.

మంత్రి కొండపల్లి శుభాకాంక్షలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్‌గజపతిరాజుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన బంగ్లాకు విచ్చేసి అశోక్‌తో కొంతసేపు మాట్లాడారు. మాజీ ఎంపీపీ కొండబాబు, గజపతినగరం పీఏసీఎస్ ఛైర్మన్ గోపాలరాజు, నాయకులు ఆయన వెంట ఉన్నారు.

ఉద్యోగ మేళా నేడు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: డీఆర్డీఏ ఆధ్వర్యంలో టోల్‌ప్లాజాలో వివిధ ఉద్యోగాల కోసం టీటీడీసీ-వెలుగు కార్యాలయంలో శనివారం ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ సావిత్రి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. సందేహాలు ఉంటే 80747 26936 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులు అధికం.. వసతులు హీనం..

కట్టెల పొయ్యిపై ఆరుబయట వంటలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్మార్‌నగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా సరిపడా వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయిదేళ్లుగా అదనపు తరగతి గదులు, వంటశాల, భోజన గదుల నిర్మాణాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయి. పాఠశాలలో 6 నుంచి పది తరగతుల్లో 416 మంది చదువుతున్నారు. కొన్ని తరగతులకు రెండేసి గదుల్లో బోధన సాగుతోంది. ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రయోగశాల, గ్రంథాలయం, మధ్యాహ్న భోజన సరకుల నిల్వలకు గదుల అవసరం ఉంది. 10 గదులే ఉండటంతో

వంటలకు అవస్థలే..: ఇక్కడ విద్యార్థులకు అవసరమైనన్ని పాత్రల్లేక బయట నుంచి తీసుకొచ్చి వంటలు చేస్తున్నారు. ఇక్కడ ఉన్నది ఒక్కటే సిలిండర్ కావడంతో కొన్నిసార్లు కట్టెల పొయ్యిలే దిక్కవుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సిలిండర్ల సంఖ్య పెంచలేదని హెచ్‌ఎం డీవీ.కుమార్ తెలిపారు. విషయం ఎంఈవో 2 ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీగాయత్రీ జోతిష్యం, గతం 25 సం॥లు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

1050 Sft. 2 BHK Flat for sale Sri Raga Enclave, Opp: Saibaba Temple, fort city, School back side, KVR New layout, VZM. with all facilities. C:6374826437, 7893476789.

SVN నగర్ సరస్వతి టెంపుల్ దగ్గర 3BHK new flats (One floorకి One Flat) Conceptతో VMRDA అనుమతితో Sale కలవు. * GST ఫ్రీ Cont: 6303038353.

HOUSE FOR SALE

Independent House, 90 Sq.Yds, 3 Floors, North facing, direct from Owner, No Brokers, Palnagar, Vizianagaram. Ph: 9542711721.

PLOT FOR SALE

విజయనగరం, రామవరం రోడ్, కలక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

COMMERCIAL SPACE FOR SALE

6500 Sft Comml Space for Sale 60ft Approach Road PN Colony 10th Lane Nr. Medicover & Kims Hospitals Srikakulam. ✆ 7032522199, 9502815909.

JOBS

విశాఖపట్నంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలో నెలకు 1 లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. ఫుల్/ పార్ట్‌టైంగా RGM, GM, VP పోస్టులుగా చేసుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. 25 to 60 Yrs. ✆ 63042 25518.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FACULTY/ TEACHERS

బొబ్బిలిలో డిగ్రీ కాలేజ్‌లో బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అర్హత, అనుభవం గల అభ్యర్థులు కావలెను. Ph: 9008133291.

DRIVERS

4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont ఆంజనేయ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రై॥ లి॥ విజయనగరం Ph:6301413962.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

గరివిడిలో పనిచేయుటకు Security Guards కావలెను. 15,000/- Salary ఉచిత వసతి సదుపాయం కలదు. Contact No:9949826283, 8341732380.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

లారీని ఢీకొన్న కారు: ఐదుగురి మృత్యువాత

● హైదరాబాద్‌లో ఘటన
● మృతుల్లో ఒకరిది తెర్లాం మండలం

ఈనాడు, హైదరాబాద్- ఆదిభట్ల, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన శుక్రవారం హైదరాబాద్‌లోని ఔటర్ రింగు రోడ్డుపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దాసరి తండాకు చెందిన గుగులోత్ జనార్దన్(45), వరంగల్ జిల్లాకు చెందిన మాలోత్ చందు(29), విజయనగరం జిల్లా తెర్లాం మండలం కాలంరాజుపేటకు చెందిన జాడ కృష్ణ(25), శ్రీకాకుళం జిల్లా వెదుళ్లవలసకు చెందిన దాసరి భాస్కరరావు(39) మొయినాబాద్ ఎన్కేపల్లిలోని ఓ రిసార్టులో డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. వీరంతా ఎల్కపల్లిలో ఉంటున్నారు. వీరికి ఇక్కడ చికెన్ దుకాణ నిర్వాహకుడు బాలరాజు(40)తో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. గురువారం వీరంతా బాలరాజు కారులో యాదగిరిగుట్ట ప్రాంతానికి వెళ్లి మద్యం తాగి అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. ఘట్‌కేసర్ వద్ద ఔటర్ ఎక్కారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో బొంగులూరు ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరి కారు ఢీకొట్టింది. జనార్దన్, చందు, బాలరాజు, భాస్కర్ అక్కడికక్కడే మరణించారు. స్థానికుల సమాచారంతో వచ్చిన పెట్రోలింగ్ సిబ్బంది కృష్ణను బీఎన్‌రెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు.

వీడలేని బంధం.. వీడెను ప్రాణం

రోజు వ్యవధిలో దంపతుల మరణం

శీర పకీరునాయుడు

పోలమ్మ

పార్వతీపురం, కొమరాడ, న్యూస్‌టుడే: ఆ దంపతులది 58 ఏళ్ల వైవాహిక బంధం. ఒకరికి ఒకరు తోడుగా నిలిచారు. ఎక్కడికెళ్లినా కలిసే ప్రయాణం. అలాంటిది భర్త మరణంతో ఒక్కసారిగా ఆమె కుంగిపోయింది. అతను మరణించిన 24 గంటల్లోనే తానూ ప్రాణం వీడింది. ఈ ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. కొమరాడ మండలం కళ్లికోటకు చెందిన శీర పకీరునాయుడు(80) వయసు మీద పడటంతో అనారోగ్య సమస్యలతో గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. సాయంత్రం అంత్యక్రియలు పూర్తయ్యాయి. భర్త మృతితో భార్య పోలమ్మ(75) రాత్రంతా భోజనం చేయకుండానే గడిపేశారు. అదే బెంగతో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలొదిలేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఒక్క రోజు వ్యవధిలో కన్నుమూయడంతో కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కన్నీటి పర్యంతమయ్యారు.

స్నానానికి నేలబావిలో దిగి హలధారి మృతి

రాజాం, న్యూస్‌టుడే: స్నానానికి నేలబావిలో దిగిన రైతు మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎస్సీ వీధికి చెందిన రేజేటి సోమయ్య (54) ఈ నెల 17న మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఆయన సోదరుడు భాస్కరరావు పొలంలోని నేలబావి వద్ద సోమయ్య మృతదేహం గుర్తించారు. వ్యవసాయ పనులు ముగించుకుని స్నానం చేసేందుకు బావిలో దిగి ఊపిరాడక మృతి చెంది ఉంటారని సోమయ్య భార్య సరోజిని ఫిర్యాదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

ముద్దాన అప్పన్న (పాతచిత్రం)

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన దత్తిరాజేరు మండలంలో చోటుచేసుకుంది. పెదమానాపురం ఎస్సై జయంతి వివరాల మేరకు.. వంగర పంచాయతీ ముద్దానపేట గ్రామానికి చెందిన రైతు ముద్దాన అప్పన్న(38)కు మూడు ఎకరాల పొలం ఉంది. రెండు మూడేళ్లుగా పండిన పంటలో నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడు. ఇదే విషయమై కుటుంబ సభ్యుల వద్ద బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో 14వ తేదీ రాత్రి ఇంటి వెనుకకు వెళ్లి పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు గజపతినగరం, విజయనగరం ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యానికి విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అప్పన్నకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

వంట.. ఇదేం తంట!

బాగోలేదంటూ ఇల్లు విడిచి వెళ్లిపోయిన భర్త

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: భార్య వంటలు సరిగా వండడం లేదంటూ ఓ వ్యక్తి అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన మండలంలోని కొండకరకాంలో చోటుచేసుకుంది. గ్రామీణ పోలీసుల వివరాల ప్రకారం.. కొండకరకానికి చెందిన వై.గౌరీనాయుడు(50) ఫ్లోర్ మిల్లులో కూలి పనులు చేస్తుంటాడు. 12వ తేదీన ఇంట్లో ఎప్పటిలాగే భోజనం చేశాడు. వంట నచ్చకపోవడంతో భార్యతో గొడవపడ్డాడు. అలిగి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య శుక్రవారం గ్రామీణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	96	162	172

పశుగ్రాసం పెంపునకు ఉపాధి ఊతం

న్యూస్‌టుడే, కొత్తవలస

జిల్లాలో వ్యవసాయం, పాడి పెంపకం.. రెండింటికీ రైతులు అధిక ప్రాధాన్యమిస్తారు. కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. పశుగ్రాసం కొరత వల్ల పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి, రైతులు నష్టపోతున్నారు. దీన్ని అధిగమించడానికి బహువార్షిక పశుగ్రాస పథకాన్ని అమలు చేస్తోంది. దీనికి జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరుచేస్తోంది. ఉపాధి హామీ జాబ్ కార్డు, పొలం, నీటి వసతి ఉన్నవారు దీనికి అర్హులు. ఆధార్, రేషన్ కార్డు, భూమి పత్రాలు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం ఉండాలి. అవసరమైన సామగ్రి కొనుగోలుకు నగదు, కూలీల వేతనాలను ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఎవర్ని సంప్రదించాలి..

ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత ఎంపీడీవోకి దరఖాస్తు చేసుకోవాలి. ఆయన పరిశీలించి ఉపాధి ఏపీవోకు పంపుతారు. ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత సాంకేతిక సహాయకుడు అంచనాలు తయారు చేస్తారు. దరఖాస్తుదారుడికి పశువులు ఉన్నదీ లేనిదీ పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పనిచేసే సచివాలయ ఉద్యోగి నిర్ధారిస్తారు.

చింతలపాలెంలో వేసిన పశుగ్రాసం

అనంతరం నిధులు మంజూరు చేస్తారు. కూలీలకు చెల్లింపులు చేపడతారు.

అర్హులు వీరే.. అయిదు ఎకరాల లోపు భూమి గల చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు.

చెల్లింపులు ఇలా..

విస్తీర్ణం సెంట్లలో	వేతనాలు (రూ.లలో)	సామగ్రి ఖర్చు (రూ.లలో)	మొత్తం (రూ.లలో)
10	3,000	3,599	6,599
20	6,000	7,197	13,197
30	9,000	10,795	19,795
40	12,000	13,394	26,394
50	15,000	17,992	32,992

ఒక్కో రైతు 10 నుంచి 50 సెంట్ల విస్తీర్ణంలో పశుగ్రాసం పెంచుకోవచ్చు. జిల్లాలో జూన్ నాటికి 756 మంది పాడి రైతులు 341.29 ఎకరాల్లో పెంచడానికి ముందుకొచ్చారు.

వంద శాతం రాయితీ.. పశుగ్రాస భద్రత, రైతులు స్వయం సమృద్ధి సాధనకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసింది. వంద శాతం రాయితీపై బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలను ప్రోత్సహిస్తోంది. సమీకృత దాణాను రైతులకు 50 శాతం రాయితీపై సరఫరా చేసింది. స్వల్పకాలిక పశుగ్రాసం కొరతను నివారించడానికి ఆర్ఎస్‌కే ద్వారా సీఎస్‌హెచ్ 24ఎంఎఫ్ రకం విత్తనాలు 75 శాతం రాయితీపై ఇస్తున్నాం. ఇందుకోసం 100 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 కిలోల విత్తనాల పూర్తి ధర రూ.460 కాగా ప్రభుత్వం రూ.115 కే ఇస్తోంది. – వై.వి.రమణ, జిల్లా పశువైద్యాధికారి

(c) eenadu

గుట్టలు దాటితేనే చదువు సాగేది

వీరు సాలూరు మండలంలోని ఎగువకాశాయివలస విద్యార్థులు. కరడవలస పాఠశాలకు వెళ్లేందుకు దారి లేక కొండలు, గుట్టలు దాటాల్సిన పరిస్థితి. మొత్తం 9 మంది కిలోమీటరున్నర దూరానికి పైగా రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నా ఎవరూ స్పందించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇటీవల ఆశా కార్యకర్తకు అనారోగ్యంగా ఉంటే ఈ గ్రామం నుంచే డోలీ కట్టి వైద్యం కోసం తీసుకువెళ్లారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

రూ.4 లక్షలు నిరుపయోగం

పార్వతీపురం పుర కార్యాలయంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. గతంలో కార్యాలయం మధ్యలో టాయిలెట్లు ఉండేవి. దీంతో సిబ్బంది ఇబ్బంది పడుతుండటంతో శివారున మూడేళ్ల క్రితం రూ.4 లక్షలతో కొత్తవి నిర్మించారు. వీటిని ఇప్పటికీ ప్రారంభించలేదు. పాత వాటిని తొలగించలేదు. విషయం పుర డీఈ జి.శ్రీనివాసరాజు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి వినియోగంలోకి తీసుకువచ్చేలా చూస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

కల్వర్టు పడగొట్టారు.. కట్టడం మరిచారు

పాలకొండ పట్టణంలో మురళీమోహన్‌నగర్ వీధి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల సాగునీటి కాలువలను బాగు చేయగా రహదారిపై ఉన్న కల్వర్టును కూల్చి వేశారు. మళ్లీ నిర్మాణం చేపట్టక పోవడంతో పాట్లు తప్పడం లేదు. శ్రీనివాసనగర్, నాయుడునగర్, షిర్డీసాయినగర్‌లోని ప్రజలు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారు. కొత్త కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీ కమిషనరు రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నాలుగేళ్లుగా పునాదుల్లోనే!

కురుపాం మండలంలోని పెదగొత్తిలి పంచాయతీ కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడులో భాగంగా అదనపు భవన నిర్మాణం చేపట్టారు. నాలుగేళ్ల క్రితం ప్రారంభించి పునాదుల స్థాయిలోనే వదిలేశారు. స్తంభాల కోసం ఏర్పాటు చేసిన ఇనుము తుప్పు పట్టి పాడవుతోంది. ఊచలు ప్రమాదకరంగా ఉండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

అల్లుకున్నాయ్.. భయపెడుతున్నాయ్



భామిని మండల కేంద్రంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాల సమీపంలోని విద్యుత్తు స్తంభానికి దట్టంగా లతలు అల్లుకున్నాయి. పశువులు మేత కోసం ఇక్కడకు వెళ్తుండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని కాపరులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక్కడే విద్యార్థులు ఆటపాటలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాల్సి ఉంది. పరిశీలించి లతలు తొలగిస్తామని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, భామిని

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పాలకొండ ఎన్‌కేరాజపురం కూడలి వద్ద చెత్త రోడ్డుపైనే పారబోస్తున్నారు. - **రమేష్, ఉద్యోగి** ★ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనరు** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? కురుపాం మండలంలోని ప్రధాన రహదారి నుంచి పూతికవలస వెళ్లే మార్గం గుంతలుగా మారింది. - **రాము** ★ పరిశీలించి రోడ్డు బాగు చేస్తాం. - **జె.ఉమామహేశ్వరి, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? అడ్డూరివలస జీసీసీ డిపో దారి పాడైంది. సరకులు తీసుకెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. - **రామయ్య, అడ్డూరివలస** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **పాపారావు, ఉప ఎంపీడీవో** – పార్వతీపురం గ్రామీణం

? తామరకండి ప్రధాన రహదారిలో విద్యుత్తు స్తంభం అడ్డంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **శ్రీరాములు** ★ పరిశీలించి స్తంభం మారుస్తాం. - **శశిభూషణ రావు, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

నైపుణ్య ప్రాప్తిరస్తు

● పీఎం ఇంటర్న్‌షిప్‌నకు 920 దరఖాస్తులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

చేతిలో ఎన్ని డిగ్రీలు ఉన్నా.. ఏదైనా అంశంపై నైపుణ్యం ఉంటేనే ఏదో ఒక ఉద్యోగం వరిస్తుంది. ఈ నేపథ్యంలో చదువులు పూర్తి చేసి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ కార్యక్రమం చేపట్టింది. దీనికి జిల్లా నుంచి మంచి స్పందన లభించింది.

దరఖాస్తులు చేస్తున్న యువత

తొలి విడతగా 23 మంది..

పది, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ తదితర కోర్సులు చేసిన వారికి ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్‌నకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. 21- 24 ఏళ్ల మధ్య వయసున్న 920 మంది ఏప్రిల్ 15లోపు నమోదు చేసుకున్నారు. వీరిలో ఇప్పటివరకు తొలి విడతగా 23 మంది శిక్షణకు ఎంపికైనట్లు పత్రాలు వచ్చాయి. మిగిలిన వారికి త్వరలో రానున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఏడాది పాటు శిక్షణ..

శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు పలు ప్రైవేటు కంపెనీల్లో 12 నెలల పాటు శిక్షణ ఇస్తారు. కొన్ని కంపెనీలు 9, 10 నెలల్లోనే ముగిస్తాయి. తర్వాత ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. దేశ వ్యాప్తంగా 5 వేల పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఉంది. దరఖాస్తుదారులు సొంత జిల్లాలతో పాటు వెబ్‌సైట్‌లో పేర్కొన్న ఇతర రాష్ట్రాల్లోని మరో రెండు ప్రాంతాలను ఎంచుకోవాలి. వాటిలో ఎక్కడనుంచైనా పిలుపు రావొచ్చు. శిక్షణ సమయంలో నెలకు రూ.5 వేలు ప్రోత్సాహం, పూర్తయ్యాక రూ.6 వేలు అందిస్తారు.

దూరంతో వెనుకంజ..

జిల్లాకు చెందిన యువత దరఖాస్తులు చేసుకునే సమయంలో ఎక్కువగా స్థానికంగా శిక్షణకు అవకాశం ఉంటుందని భావించారు. ఆఫర్ లెటర్లు వచ్చేసరికి బెంగళూరు, చెన్నై వంటి దూర ప్రాంతాలకు కేటాయించడంతో కొందరు వెనుకంజ వేస్తున్నారు. శిక్షణ సమయంలో రూ.5 వేలు ప్రోత్సాహక నగదు చెల్లిస్తారని, పెద్ద నగరాల్లో ఆ మొత్తం సరిపోదనే ఆలోచనతో ఉన్నారు. దరఖాస్తు సమయంలో స్పష్టత లేక ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పోర్టల్ మార్పునకు అవకాశం..

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఇటీవల కొందరికి ఆఫర్ లెటర్లు అందజేశాం. దూర ప్రాంతాలు కేటాయించడంతో యువత మొగ్గు చూపడం లేదు. కొందరు పేర్లు నమోదు చేసే సమయంలో పొరపాట్లు చేసినట్లు గుర్తించాం. యువత నుంచి అభిప్రాయాలు సేకరించాం. దరఖాస్తు పోర్టల్ మారుస్తున్నట్లు తెలిసింది.

- సాయికృష్ణ చైతన్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

అనుసంధానం.. అయోమయం

గరుగుబిల్లి నుంచి బీవీపురం వెళ్లే మార్గం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనుసంధాన రహదారులు గోతులతో దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఉద్దవోలు నుంచి గరుగుబిల్లికి 2 కి.మీ దూరం. రెండు చెరువుగట్ల మీదుగా ఉన్న మార్గం ఎక్కడికక్కడ పాడైంది. రోజూ సుమారు 30 మంది విద్యార్థులు గరుగుబిల్లి ఉన్నత పాఠశాలకు అవస్థలు పడుతూ వెళ్తున్నారు. ● శివ్వాం వెళ్లే ప్రధాన రహదారి నుంచి సీమలవానివలస, గడబవలస వెళ్లే రోడ్డు 1.5 కి.మీ మేర అధ్వానంగా మారింది. వర్షాలు పడితే బురదగా మారి వాహనాలు కూరుకుపోతాయి. ● గరుగుబిల్లి నుంచి బీవీపురం వెళ్లే 2 కి.మీ రోడ్డుది, రావుపల్లి- కొత్తూరు రహదారిది ఇదే పరిస్థితి. వీటన్నింటినీ బాగు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. విషయం ఏఈ గౌరీ శంకరరావు వద్ద ప్రస్తావించగా.. ఉద్దవోలు- గరుగుబిల్లి రహదారికి రూ.2.5 కోట్లు, సీమలవానివలస రోడ్డుకు రూ.1.5 కోట్లు, చిలకాం మార్గానికి రూ.90 లక్షలతో ప్రతిపాదనలు చేశామన్నారు. బీవీపురం, రావుపల్లి- కొత్తూరు రహదారులకు రూ.1.10 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపడతామని తెలియజేశారు.

బెలగాం దారిలో కాంతులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఆసుపత్రి నుంచి బెలగాం మార్గంలో దీపాలు వెలిగాయి. కొన్నాళ్లుగా చీకట్లు అలుముకోవడంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈనాడులో శుక్రవారం 'కళ్లే దీపాలు.. కాళ్లే స్తంభాలు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీంతో శ్రీనివాసరాజు స్పందించి కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

స్పందనకు వందనం

మొక్కలు తొలగింపు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్మార్‌నగరం పశువుల ఆసుపత్రిలో తుప్పలు పెరిగిపోయాయి. ఇక్కడ సమస్యలపై జూన్ 21న 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. వైద్యాధికారి చక్రధర్ పరిసరాలు శుభ్రం చేయించారు.

రావుపల్లిలో కుక్కల బెడద

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని రావుపల్లిలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. గురు, శుక్ర వారాల్లో పది మందిని కరిచాయని స్థానికులు చెబుతున్నారు. వీరిని గరుగుబిల్లి పీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. దీనిపై ఈవోపీఆర్డీ ఎల్.గోపాలరావు మాట్లాడుతూ.. పశువైద్య అధికారితో మాట్లాడి కుక్కలకు వ్యాక్సిన్‌లు వేయిస్తామన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గోవిందరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. బంగారమ్మకాలనీకి చెందిన బి.అజయ్‌కుమార్ డిప్లొమా చదువుతున్నట్లు చెప్పి 17న ఇంటి నుంచి బయలుదేరాడు. శుక్రవారం ఇంటిని తల్లి శుభ్రం చేస్తుండగా కుమారుడి పర్సు, చరవాణితో పాటు ఒక గదిలో దొరికిన కాగితంలో 'నా గురించి వెతక్కండి.. ఐయాం సారీ టు ఆల్' అని రాసిన కాగితం లభ్యం కావడంతో విషయం భర్తకు చెప్పింది. దీంతో అజయ్‌కుమార్ తండ్రి శ్రీనివాసరావు పట్టణ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

పేదల సంక్షేమానికి కృషి

కరపత్రాలు అందజేస్తున్న విప్ జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్విన్‌పేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యేకు గ్రామస్థులు మనస్ఫూర్తిగా పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేశ్‌చంద్రదేవ్, ఏఎంసీ అధ్యక్షురాలు కె.కళావతి, ట్రైకార్ డైరెక్టర్ పి.లావణ్య, పి.సుదర్శనరావు, ఎన్.సింహాచలం, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ★ గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరిలో రూ.26.50 లక్షలతో నిర్మించిన గ్రామీణ పశు సంవర్ధక యూనిట్‌ను జగదీశ్వరి ప్రారంభించారు. జిల్లా పశు సంవర్ధక అధికారి డా.మన్మథరావు, ఏడీ దినకుమార్, పి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం పట్టణాభివృద్ధే ధ్యేయం

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం సమీపంలో సెంట్రల్ లైటింగ్ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. రూ.50 లక్షల సుడా నిధులతో దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు రహదారి విస్తరణ పనులు చేపట్టి సగంలో వదిలేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసిందన్నారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, పాలకొండ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు ఉదయాన ఉదయభాస్కర్, నాయకులు జామి లక్ష్మీనారాయణ, బి.హరి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ఏఎంసీ అధ్యక్షురాలు, నాయకులతో ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే బి.విజయచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఏఎంసీ నూతన అధ్యక్షురాలు గొట్టాపు గౌరి, రమణ దంపతులు, నర్సిపురం-2 ఎంపీటీసీ సభ్యుడు తవిటినాయుడు, కూటమి నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. మహిళలకు తెదేపా ప్రాధాన్యం ఇస్తోందని విజయచంద్ర పేర్కొన్నారు.

బంగారు కుటుంబాలకు బాసట

కొమరాడ, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి జీవనం మెరుగు పడేలా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీవో రమేష్ అన్నారు. శుక్రవారం పీ-4 సదస్సులను గుమడ, కొమరాడలో నిర్వహించారు. 44 దరఖాస్తులు స్వీకరించారు. ★ జియ్యమ్మవలస మండలంలోని అలమండ, కొండచిలకాం, అంకవరం, పెదబుడ్డిడిలో శుక్రవారం పీ4 కార్యక్రమంపై ఎంపీడీవో కె.ధర్మారావు, డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్.హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. అలమండ-14, కె.చిలకాం-61, అంకవరం-57, పెదబుడ్డిడిలో 86 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు.

ఉద్యోగ విరమణ వయసు పెంచాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పుర కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని సిటు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. శుక్రవారం పలు సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఉద్యోగ విరమణ వయసు పెంచాలన్నారు. విధుల్లో మరణిస్తే దహన సంస్కారాల ఖర్చులకు నగదు పెంపుతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సిటు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింహాచలం, నాయుడు, రమణరావు, మన్మథరావు, వెంకటరమణ పాల్గొన్నారు.

మరో నిందితుడి అరెస్టు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దుగ్ధసాగరం సమీపంలో మే 7న 183 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో నిందితులు కారును వదిలి పరారయ్యారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ఒకరిని ఇప్పటికే అరెస్టు చేయగా.. గురువారం అదే రాష్ట్రంలోని సునాబెడకు చెందిన రాహుల్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు.

బకాయిల విడుదలకు డిమాండు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎ.సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని బందలుప్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. బోధనేతర పనులు, యాప్‌లతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర సహాయ, జిల్లా కార్యదర్శులు రామినాయుడు, విజయ్, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

బజారు లేక బేజారు

సాలూరు పట్టణంలోని రైతు బజారును 2018లో రూ.36 లక్షలతో దండిగాం రోడ్డులో నిర్మించారు. ఇప్పటి వరకు వినియోగంలోకి తీసుకురాలేదు. మొక్కుబడిగా స్టాళ్లు ఏర్పాటు చేసి, వారంలోనే ఎత్తేశారు. పట్టణ, పరిసర ప్రాంత రైతులు కూరగాయలను రోడ్డుపైనే విక్రయిస్తున్నారు. రైతు బజారు స్థలంలో పశువుల్ని కడుతుండగా, బయట ఆవరణను పార్కింగ్ ప్రదేశంగా మార్చారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టామని ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

పాలిథిన్ వినియోగంతో ముప్పు

సాలూరు, సీతంపేట, న్యూస్‌టుడే: వ్యాపారులు కూరగాయలు, పండ్లు, పాలు వంటివి విక్రయించేందుకు పాలిథిన్ కవర్లు వినియోగించొద్దని పుర కమిషనర్ బీవీ.ప్రసాద్ ఆదేశించారు. వస్త్రాలతో చేసిన సంచుల్ని ఉపయోగించాలని పట్టణ జాతీయ రహదారిలో దుకాణదారులకు అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు. ★ సీతంపేటలో ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో బి.బి.మిశ్ర, డిప్యూటీ ఎంపీడీవో కె.సత్యం తదితరులు పాల్గొన్నారు.

పశువుల పెంపకంతో ఆదాయం

సీతంపేట, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో అన్నదాతలకు మేలని వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు అన్నారు. మండలంలోని మోహనకాలనీలో గిరి వికాసం ఎఫ్‌పీవో పదో మహాసభ నిర్వహించారు. రైతులు పండించిన పంటలకు ఆర్గానిక్ ధ్రువపత్రాలు పొందాలన్నారు. పశువులు పెంచడం ద్వారా మంచి ఆదాయం వస్తుందన్నారు.

సౌకర్యాలు కల్పించాలని వినతులు

పాలకొండ, సీతంపేట, కురుపాం, న్యూస్‌టుడే: పాలకొండ నుంచి సీతంపేట మండలం శంబాంకు ఆర్టీసీ బస్సు సర్వీసు రద్దు చేయడంతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఏపీ టీఏసీ సభ్యుడు ఎస్.మాలయ్య, తెదేపా నాయకుడు ఎన్.నాగేశ్వరరావు అన్నారు. శంబాంకు బస్సులు తిప్పాలని పాలకొండ డిపో మేనేజర్ పి.వెంకటేశ్వరరావుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ★ కురుపాం మండలం నీలకంఠాపురం పంచాయతీలోని సాలీదంగుగూడ నుంచి సిరికొండ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే జగదీశ్వరికి ఆ ప్రాంత గిరిజనులు వినతిపత్రం అందజేశారు.

142 మందికి వైద్య పరీక్షలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని కొండవాడ, లుంబేసు గ్రామాల్లో ఆంధ్ర వనవాసి స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించారు. కొండవాడలో 63, లుంబేసులో 79 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వైద్యుడు డి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

29న పాలకవర్గ ప్రమాణస్వీకారం

పాలకొండ: పాలకొండ ఏఎంసీ ఛైర్మన్‌గా బిడ్డిక సంధ్యారాణి ఈ నెల 29న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే జయకృష్ణను కలిసి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

అభిప్రాయాలు సేకరించాలి

సీతంపేట: జీవో 3పై సీతంపేట ఐటీడీఏ పరిధిలో అభిప్రాయ సేకరణ చేపట్టాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్‌కుమార్ కోరారు. అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

అన్వేషణాత్మక బోధన

వీరఘట్టం: విద్యార్థులకు అన్వేషణాత్మకంగా బోధించాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం సందర్శించి, కౌన్సెలింగ్ నిర్వహించారు. పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని, ప్రిన్సిపల్ త్రినాథ్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు

పార్వతీపురం గ్రామీణం: అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సీడీపీవో కె.విజయగౌరి ఆదేశించారు. శుక్రవారం ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. పార్వతీపురం పట్టణం, మండలాల్లో అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిపై ఆరా తీశారు.

శుభ్రతపై అవగాహన

కొమరాడ: పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు సూచించారు. విక్రాంపురంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

మహిళలకు శిక్షణ

సీతంపేట: గోకులం పథకం ద్వారా గిరిజనులకు పాడి పశువులు అందజేస్తామని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు సూచించారు. సీతంపేటలో మహిళా సంఘ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. పీహెచ్‌వో ఎస్.వి.గణేష్, ఏడీ శ్రీనివాసరావు, డీపీఎం ఆర్.వి.రమణ, ఏపీఎం కమల ఉన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని పట్టణ సీఐ బి.అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో తరగతుల వారీగా విద్యార్థులు నాయకుల్ని ఎన్నుకున్నారు. సీఐ వారికి బ్యాడ్జీలు ధరించి అభినందించారు. ప్రిన్సిపల్ శివకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సాలూరు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. KONDURU SUBRAHMANYAM** S/o Late K.Chakradhara Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

ITEM No.01: (Property covered under document No.4257/2022)

Parvathipuram Manyam District, Parvathipuram Sub-District, Parvathipuram Mandalam, Narsipuram Gram panchayat and village accounts Khata No.251, S.No.394-3 part an extent of Ac.0.12 cents or 0.048 hectors or 580.8 Sq.yards or 485.371 Sq.meters of vacant site is bounded by:

East: Railway Boundary, **South:** Dry land of Reddy Appala Naidu, **West:** Gorja, **North:** Dry land of Pathiwada people

ITEM No.02: (Property covered under document No. 4322/2023)

Parvathipuram Manyam District, Parvathipuram Sub-District, Parvathipuram Mandalam, Narsipuram Gram panchayat and village accounts Khata No. 251, S.No. 394-3 part an extent of Ac. 0.16 cents or 0.064 hectors or 774.4 Sq.yards or 650.49 Sq. meters of vacant site is bounded by:

East: Railway Boundary, **South:** Dry land of Konduru Subrahmanyam, **West:** Gorja, **North:** Dry land of Konduru Subrahmanyam.

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13. Mobile No. **9885166648**
Mail: **sreenivaskoduri@gmail.com**

Visakhapatnam Dt.18.07.2025

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PINNINTI VENKATA RAMANA** S/o Late P.Appa Rao by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

ITEM No.01: Parvathipuram Manyam District, Parvathipuram Sub-District, Parvathipuram Municipal Area, Parvathipuram village accounts 13th ward, 26th Block, Northern side of Road leading to Ganta Veedhi, covered by S.No. 334-2 part, site measuring East to West 14.5 feet or 4.42 meters and North to South 55 Feet or 16.77 meters totaling 88.61 sq.yards or 74.43 Sq.meters of vacant site is bounded by:

East: Vacant site of Pinninti Ramesh, **South:** Municipal CC Road, **West:** Vacant site of Gembali Jayanth Kumar, **North:** Vacant site of Gembali Jayanth Kumar

ITEM No.02: Parvathipuram Manyam District, Parvathipuram Sub-District, Parvathipuram Municipal Area, Parvathipuram village accounts 13th ward, 26th Block, Northern side of Road leading to Ganta Veedhi, covered by S.No. 334-2 part, site measuring East to West 18.9 feet or 5.76 meters and North to South on Eastern side 89.11 feet and Western side 82.6 feet average 86.25 feet or 26.30 meters totaling 179.68 sq. yards or 150.83 Sq.meters of vacant site is bounded by:

East: Vacant site of Pinninti Ramesh, **South:** Municipal CC Road, **West:** Vacant site of Mudedla Atchuta Rao, **North:** Vacant site of Gembali Jayanth Kumar.

KODURI SREENIVASA RAO
Smt. SIVA KUMARI JALADI
Advocates
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13. Mobile No. **9885166648**
Mail: **sreenivaskoduri@gmail.com**

Visakhapatnam Dt.18.07.2025

ముఖ ఆధారిత సరకుల పంపిణీ తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న పీడీ కనకదుర్గ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట, సీతానగరం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు సరకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ టి.కనకదుర్గ ఆదేశించారు. బలిజిపేటలో శుక్రవారం రెండు మండలాల కార్యకర్తలతో సమావేశమై సూచనలు చేశారు. 7 నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరకులు ఇవ్వాలని, ఆరేళ్లలోపు వారికి పీపీ1, పీపీ2 పుస్తకాలు అందించాలన్నారు. టాటా ట్రస్ట్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కె.సుబ్రహ్మణ్యం, అసోసియేట్ జగన్‌మోహన్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీపీ ఎస్.పద్మావతి ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. నీలకంఠాపురం పరిధిలో 150 మందికి తల్లికి వందనం నగదు రాలేదని సర్పంచి మన్మథరావు తెలిపారు. నీలకంఠాపురం, జరడ, ఒబ్బంగిలో ఎరువుల పంపిణీ జరగలేదన్నారు. తహసీల్దారు కె.జయ, జడ్పీటీసీ సభ్యురాలు సుజాత, ఉప ఎంపీపీ బి.అన్నాజీరావు, ఏవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారిని ప్రశ్నిస్తున్న ఎంపీపీ పద్మావతి

కక్ష సాధింపులు సరికాదు

ప్రచారం చేస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

సాలూరు, న్యూస్‌టుడే: వైకాపా నేతల కుటుంబ సభ్యులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. శుక్రవారం సాలూరు పట్టణంలోని 20, 21, 22 వార్డుల్లో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసిందన్నారు. జిల్లాలో ఉపాధి పథకంలో పలువురు క్షేత్ర సహాయకులను తొలగించారని, కేజీబీవీలో తప్పు చేయకుండానే ప్రత్యేకాధికారిణి, వంట మనుషులను సస్పెండ్ చేశారన్నారు.

ఆరోగ్య కార్యకర్తల ఆందోళన

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: సచివాలయాల్లో వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఆరోగ్య కార్యకర్తల నియామకాలు చేపట్టినా.. రిలీవ్ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోయారు. శుక్రవారం సిటు నాయకుడు మన్మథరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 27 పోస్టులు ఖాళీలు చూపించడంతో సమస్యలు తలెత్తాయన్నారు. నియామక ఉత్తర్వులతో ముందు పనిచేసిన ఆసుపత్రులకు వెళ్తే రిలీవింగ్ ఆర్డర్లు ఇవ్వడం లేదన్నారు. అనంతరం డీఆర్వో హేమలతకు వినతిపత్రం అందించారు.

కలెక్టరేట్‌కు వచ్చిన కార్యకర్తలు

(c) eenadu

UPTO 50% OFF
1st ANNIVERSARY CELEBRATIONS @ ONGOLE
ఇదిదా సర్ ప్రైజ్!
LUCKY shopping mall
WOMEN • MEN • KIDS
తులసి రామ్ సెంటర్, కర్నూలు రోడ్, ఒంగోలు
ఈ ఆఫర్లు మా మార్కాపురం బ్రాంచ్ లో కూడా వర్తిస్తాయి

ఈనాడు ప్రకాశం

GENERAL SAREES

ప్రింటెడ్ జార్జెట్ శారీస్ ~~₹199/-~~ ₹95/-	సిమ్ సిమ్ శారీస్ ~~₹399/-~~ ₹199/-	సాఫ్ట్ సిల్క్ శారీస్ ~~₹999/-~~ ₹499/-
మయూరి కాటన్ శారీస్ ~~₹299/-~~ ₹149/-	కలంకారీ సిల్క్ శారీ ~~₹599/-~~ ₹275/-	రుద్ర పట్టు శారీస్ ~~₹1399/-~~ ₹699/-
కుబేర పట్టు శారీస్ ~~₹499/-~~ ₹249/-	అక్షయ పట్టు శారీ ~~₹599/-~~ ₹299/-	నక్షత్ర పట్టు శారీస్ ~~₹1599/-~~ ₹799/-
శిల్పకళా శారీ ~~₹599/-~~ ₹279/-	శ్రీకళ కేటలాగ్ 5@999/-	గంగోత్రి పట్టు శారీస్ ~~₹2199/-~~ ₹1099/-
బెంగాలీ కాటన్ శారీస్ 5@499/-	వైశాలి పట్టు శారీస్ 4@899/-	మష్రూమ్ బనారస్ శారీస్ ~~₹2499/-~~ ₹1299/-
ఇక్కత్ మసిలిన్ సారీస్ 4@999/-	పూర్వి సిల్క్ శారీస్ 4@899/-	దివ్య పట్టు శారీస్ ~~₹699/-~~ ₹349/-
ఇందర్ కేటలాగ్ 4@999/-	గ్రీన్ మ్యాంగో శారీస్ 3@799/-	కాంచీపురం పట్టు శారీస్ ~~₹799/-~~ ₹399/-
మంగళగిరి ప్రింటెడ్ శారీస్ ~~₹190/-~~ ₹90/-	మోతీ మహల్ బ్లౌజ్ శారీస్ ~~₹699/-~~ ₹379/-	ప్యూర్ పోచంపల్లి సిల్క్ శారీస్ ~~₹1099/-~~ ₹549/-
ఉప్పాడ సిల్క్ శారీస్ ~~₹1499/-~~ ₹749/-	వర్క్ శారీస్ ~~₹1999/-~~ ₹999/-	గాయత్రి పట్టుశారీస్ ~~₹2399/-~~ ₹1199/-

LADIES WEAR

షరార UPTO 30%	వెస్ట్రన్ టాప్స్ 4@999/-
డ్రస్ మెటీరియల్స్ 7@999/-	టి షర్ట్స్ 7@499/-
కుర్తీస్ 7@499/-	వెస్ట్రన్ షార్ట్ ఫ్రాక్స్ 4@999/-
లెగ్గింగ్స్ 6@399/-	నైటీస్ 4@499/-
ఫ్యాన్సీ కాటన్ టాప్స్ 4@499/-	కుర్తీ సెట్ 3@899/-
బోటమ్స్ 5@499/-	కార్డ్ షర్ట్ 2@799/-

PATTU SAREES

- శ్రీ వేదా పట్టు శారీస్ ~~₹2499/-~~ ₹1249/-
- కంచి పదయా శారీస్ ~~₹3999/-~~ ₹1999/-
- సహస్ర పట్టు శారీస్ ~~₹4999/-~~ ₹1999/-
- యశోద బ్రొకెడ్ శారీస్ ~~₹5999/-~~ ₹2999/-
- క్యాటలాగ్ శారీస్ UP TO 30%
- గాగ్రాస్ UP TO 40%
- డిజైనర్ వర్క్ శారీస్ UP TO 50%

MENS WEAR

- బ్రాండెడ్ షర్ట్స్ 4@999/-
- ట్రూ నార్త్ బ్రాండ్ షర్ట్స్ 4@1099/-
- Pronine కాటన్స్ 3@999/-
- బ్రాండెడ్ జీన్స్ 3@1099/-
- బ్రాండెడ్ ట్రాక్స్ 2@499/-
- బ్రాండెడ్ షార్ట్స్ 2@349/-
- షర్ట్స్ 2@899/- TO 1499/-
- కాటన్స్ 2@899/- TO 1499/-

Being human, CRIMSOUNE CLUB, spykar: Buy 2 Get 50% OFF

KILLER, Levi's: Buy 1 Get 1 FREE

LINEN CLUB, parx, U.S. POLO ASSN.: Buy 2 Get 2 FREE

OXEMBERG, COOL COLORS, TWILLS, BLUE JERSEY: Buy 2@ 1599/-

HANDLOOM

1+1 పిల్లోస్ ₹99	4 టవల్స్ ₹199
4 బెడ్‌షీట్స్ ₹499 (4x6)	5 డోర్ కర్టెన్స్ ₹499
3 బెడ్‌షీట్స్ ₹699 (6x6)	7 పెట్టీ కోట్స్ ₹499

KIDS WEAR

1+1 & COMBO OFFERS

*T&C Apply

(c) eenadu

మాట్లాడుతున్న ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

సత్వరం విద్యుత్తు కనెక్షన్ల మంజూరు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించాలని ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక విద్యుత్తు భవన్‌లో శుక్రవారం జిల్లాలోని విద్యుత్తు శాఖ ఏఈ, డీఈ, ఈఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్తు కనక్షన్లను సత్వరం మంజూరు చేయాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టంచేశారు. అవసరమైన చోట పరివర్తకాల మార్పుతోపాటు, వినియోగదారులకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. సౌర ఫలకాల ఏర్పాటుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లపై వినియోగదారుల్లో ఉన్న అపోహలను తొలగించాలని సూచించారు. విద్యుత్తు బిల్లుల బకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, వ్యవసాయ విద్యుత్తు కనక్షన్లపై సమీక్షించారు. సమావేశంలో సీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారం అండ.. ప్రతిపక్షం దందా

అందరి ఆశీస్సులతో అక్రమ వెంచర్లు

అక్రమ వెంచర్లు మళ్లీ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. చాలా వాటికి అనుమతులు కూడా లేకపోవడంతో ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సైతం సమకూరడం లేదు. పనిలో పనిగా వెంచర్ల పక్కనున్న ప్రభుత్వ భూములను కలిపేసుకుంటున్నా యంత్రాంగం మొద్దునిద్ర నటిస్తోంది.

నిఘా

శానంపూడి గ్రామ పరిధిలోని అక్రమ వెంచరు

న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

వైకాపా నాయకులు స్థానిక అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకుని అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల సింగరాయకొండ, జరుగుమల్లి, కొండపి, పొన్నలూరు మండలాల్లో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఆయా తహసీల్దారు కార్యాలయాల్లో కొందరు అధికారుల అండదండలతోనే అక్రమార్కులు ఈ తతంగాన్ని నడుపుతున్నారు. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి వెంచర్లుగా మారుస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చకుండానే అక్రమ లేఔట్లు ఏర్పాటు చేశారు.

భారీగా ధరలు పెంచేసి..

రూ.వేలల్లో ఉన్న స్థలాల విలువ రూ.లక్షల్లోకి మారుతోంది. కనుమళ్ల, శానంపూడి, మూలగుంటపాడు, సోమరాజుపల్లి, సింగరాయకొండ గ్రామాల పరిధిలో అధికారులు సుమారు 30 అనుమతులు లేని వెంచర్లు గుర్తించారు. ఎకరాకు అనుమతి తీసుకుని అయిదెకరాల వరకు వెంచర్లు వేసినవి మరో 30 నుంచి 40 వరకు ఉన్నాయి. మండలంలోని శానంపూడి గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి వెంబడి సర్వే నంబరు 438లో పదెకరాల స్థలంలో నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణానికి చెందిన వైకాపా నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా మూడు వెంచర్లు ఏర్పాటు చేశారు. కనుమళ్ల, సోమరాజుపల్లి, మూలగుంటపాడు గ్రామాల పరిధిలో సుమారు 50 ఎకరాల్లో వెంచర్లతో పాటు గృహ నిర్మాణాలు సాగుతున్నాయి. అక్కడ సెంటు స్థలాన్ని రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నారు.

ఆక్రమణలో అసైన్డ్ భూములు..

సింగరాయకొండలోని బాలయోగినగర్ సమీపంలో గతంలో పేదలకిచ్చిన అసైన్డ్ భూములను కొందరు తక్కువకు కొనుగోలు చేసి వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నా అధికార యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పైగా విద్యుత్తు, ఇతర శాఖల అధికారులు తమవంతు సాయం చేస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై సింగరాయకొండ ఇన్‌ఛార్జి తహసీల్దార్ పుల్లారావును వివరణ కోరగా.. పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా వేసిన వెంచర్లలో హద్దు రాళ్లను తొలగిస్తామన్నారు. అక్రమార్కులకు నోటీసులు అందజేసి క్రిమినల్ చర్యలు సైతం చేపడతామన్నారు.

ఔషధ దుకాణాలపై విస్తృత దాడులు

ఒంగోలులో ఔషధ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: దుకాణదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఔషధ నియంత్రణ విభాగం అధికారులు హెచ్చరించారు. జిల్లా డ్రగ్ కంట్రోల్ అథారిటీ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎస్ జ్యోతి పర్యవేక్షణలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామమూర్తి శుక్రవారం నగరంలో పలు ఔషధ దుకాణాలను తనిఖీ చేశారు. ప్రధానంగా ఎంఆర్‌పీ కన్నా ఎక్కువ రేటు అమ్ముతున్నట్లు వస్తున్న ఆరోపణలపై దృష్టి పెట్టి పరిశీలన జరిపారు. నెల్లూరు బస్టాండ్, రిమ్స్ ఆసుపత్రి వద్ద, కర్నూలు రోడ్డు, మంగమూరు రోడ్డులో మూడు చోట్ల; చీమకుర్తి, సింగరాయకొండలో రెండుచోట్ల తనిఖీలు జరిపారు. కొన్నిచోట్ల ఫార్మాసిస్టు లేకపోవడం, విక్రయ రసీదులు ఇవ్వకపోవడం లాంటి ఉల్లంఘనలు గుర్తించారు. వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గడిచిన మూడు రోజుల్లో 13 దుకాణాల్లో తనిఖీలు జరిగాయన్నారు. ఎంఆర్‌పీ కన్నా ఎక్కువ రేటుకు ఔషధాలు అమ్ముతున్నట్లు తమ దృష్టికి రాలేదన్నారు. కొన్ని ఔషధ తయారీ సంస్థలు డ్రగ్స్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ 2013 ఉల్లంఘించినట్లు గుర్తించి అందుకనుగుణంగా శాఖాపరమైన విచారణలు, న్యాయస్థానంలో కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సైలెన్సర్లు... తుక్కు తుక్కు

ఒంగోలు గ్రామీణం : భారీ శబ్దాలు పుట్టించే సైలెన్సర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు బిగించిన సైలెన్సర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు దాదాపు రూ.25 లక్షలు విలువచేసే 550 సైలెన్సర్లను స్థానిక మంగమూరు రోడ్డులో శుక్రవారం సాయంత్రం రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్.దామోదర్ మాట్లాడుతూ, మార్చిన సైలెన్సర్ అమర్చి ప్రజలు, తోటి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు కోటయ్య, శ్రీనివాసరావు, శివప్రసాద్ ఉన్నారు.

సైలెన్సర్లు ధ్వంసం చేస్తున్న దృశ్యం. చిత్రంలో ఎస్పీ

నిఘాతో నిలిచిపోయిన లారీలు

చీమకుర్తి: రామతీర్థం, యల్లయ్య నగర్ ప్రాంతాల్లోని కంకర మిల్లుల నుంచి కంకర తదితర ఉత్పత్తుల రవాణా గత మూడు రోజులుగా నిలిచిపోయింది. దీంతో వాహనాలన్నీ స్థానిక కంకర, గ్రానైట్ మిల్లులకే పరిమితమయ్యాయి. రవాణా శాఖ అధికారులు అనుమతికి మించిన బరువులపై కేసులు నమోదు చేస్తుండటంతో యజమానులు మూడు రోజులుగా లారీలను నిలిపివేసినట్లు తెలిసింది. చీమకుర్తి క్వారీలు, కంకర మిల్లుల నుంచి అక్రమంగా గ్రానైట్, కంకర ఉత్పత్తులు రవాణా చేస్తున్నారని సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులందాయి. దీంతో అధికారుల నిఘా పెంచారు. దీంతో సుమారుగా రెండు వందలకు పైగా లారీలు నిలిచివేశారు. ఇలా అయితే తమకు గిట్టుబాటు కాదని యాజమాన్యాలు చెబుతున్నాయి.

రామతీర్థం కంకరమిల్లుల్లో నిలిచిపోయిన లారీలు, పేరుకున్న నిల్వలు

బాలుడిపై పోక్సో కేసు నమోదు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించిన 13 ఏళ్ల బాలుడిపై ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఒంగోలు మండలంలోని ఒక గ్రామంలో 11 ఏళ్ల విద్యార్థిని ఆరో తరగతి చదువుతోంది. శుక్రవారం సాయంత్రం ఆమె వాష్‌రూమ్‌కు వెళ్లింది. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలుడు అక్కడికి వెళ్లి అనుచితంగా ప్రవర్తించాడు. దీనిపై బాలిక నిలదీయడంతో అతను దాడిచేసి విచక్షణారహితంగా కొట్టాడు. ఈ విషయాన్ని ఆమె పాఠశాల సిబ్బందితో పాటు కుటుంబీకులకు తెలిపింది. అక్కడినుంచి ఒంగోలు వచ్చి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని ఫిర్యాదు మేరకు సదరు బాలుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొగాకు రైతులను ఆదుకోండి

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా పొగాకు పంట అధిక ఉత్పత్తిపై అపరాధ రుసుం రెండు శాతమే విధించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు సంఘం నాయకులు శుక్రవారం స్థానిక రామనగర్‌లోని కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట దిగుబడి తగ్గడం, మార్కెట్‌లో ధర లేకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ మేరకు అపరాధ రుసుమును రెండు శాతానికి మించకుండా చూడాలని కోరారు. ఇప్పటికే సాగు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. కార్యక్రమంలో రైతు నాయకులు వడ్డెళ్ల ప్రసాద్, అబ్బూరి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌పై శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను సమర్థంగా నిర్వహించడానికి జిల్లాలో సైన్స్ టీచర్లను రిసోర్స్‌పర్సన్లుగా నియమించారు. వారికి ఈనెల 15 నుంచి 18 వరకు విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో కార్యశాల నిర్వహించారు. జిల్లా నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు పీవీ రమణయ్య, కె.పోతురాజు, కేవీ రవికాంత్, పి.వెంకట్రావు, సీహెచ్ లక్ష్మణ్‌తోపాటు సైన్స్ అధికారి టి.రమేష్ పాల్గొన్నారు. డిజైన్ థింకింగ్, సోలార్ పవర్, రోబోటిక్స్, కోడింగ్, అటల్ డాష్‌బోర్డు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు డీఈవో ఎ.కిరణ్‌కుమార్ తెలిపారు. అటల్ ల్యాబ్‌లను బలోపేతం చేసి పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు వారు సహకారం అందిస్తారన్నారు.

ల్యాబ్‌ల నిర్వహణకు ఎంపికైన సైన్స్ ఉపాధ్యాయులు

ప్రదర్శన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగ సత్యలత

తనిష్క్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కర్నూలు రోడ్డులోని ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న తనిష్క్ షోరూమ్‌లో ఏర్పాటుచేసిన జ్యూయలరీ ప్రదర్శనను శుక్రవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగ సత్యలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టాటా సంస్థ నమ్మకంతో పాటు మంచి నాణ్యమైన ఆభరణాలు తనిష్క్ సొంతమన్నారు. ప్రదర్శనలో ఉంచిన వజ్రాభరణాల్లో నాణ్యత, డిజైన్ అద్భుతంగా ఉన్నట్లు తెలిపారు. తనిష్క్ ప్రాంతీయ బిజినెస్ మేనేజర్ పూర్ణ మాట్లాడుతూ, 200కు పైగా ప్రత్యేక డిజైన్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రూ.3 లక్షల నుంచి రూ.కోటి వరకు విలువైన ఆభరణాలు ఉన్నట్లు వివరించారు. ప్రదర్శన మూడు రోజులపాటు నిర్వహించనుండగా; ఆభరణాల పూర్తి విలువపై మంచి డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు బొడ్డపాటి చౌదరి, కిరణ్, మేనేజర్ నవీన్ పాల్గొన్నారు.

కూలిన పొగాకు బ్యారన్

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని జమ్ములపాలెంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి నరగర్ల కొండయ్య అనే రైతుకు చెందిన పొగాకు బ్యారన్ కూలిపోయింది. ఈ సంఘటనపై బోర్డు అధికారులకు బాధిత రైతు సమాచారం ఇచ్చారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 520 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 110, రిటైల్ లైవ్ - 132, చికెన్ విత్ స్కిన్ - 191, చికెన్ స్కిన్‌లెస్- 218

జాతీయస్థాయి థల్ సైనిక్ క్యాంపునకు ఎంపిక

ఒంగోలు నగరం: స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి విజయ్ థల్ సైనిక్ క్యాంపునకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి ఎన్‌సీసీ ఆబ్‌స్టికల్ ట్రైనింగ్‌లో సత్తాచాటాడు. ఈనెల 7 నుంచి 16 వరకు అనంతపురంలో జరిగిన థల్ సైనిక్ క్యాంపులో వివిధ అంశాల్లో సత్తా చాటడంతో 34 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్ నుంచి జాతీయస్థాయికి ఎంపికచేశారు. ఈ సందర్భంగా విజయ్‌ను కళాశాల అధినేత నిడమానూరి కళ్యాణ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి, ప్రిన్సిపల్ వైవీ హనుమంతరావు, విభాగాధిపతి గంటా శ్రీనివాసరావు అభినందించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

వెలిగండ్ల, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వెలిగండ్ల మండలం మొగుళ్లూరుకు చెందిన యువకుడు చెన్నైలో మృతిచెందాడు. గురువారం ఈ సంఘటన చోటు చేసుకోగా, శుక్రవారం వెలుగులోకి వచ్చింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, మొగుళ్లూరు గ్రామానికి చెందిన పోకూరి నారాయణమ్మ కుమారుడు **శివ** (25) గృహ నిర్మాణాల సెంట్రింగ్ పనులు చేసేందుకు చెన్నై వెళ్లాడు. అక్కడ నిర్మాణంలో ఉన్న ఇంటిలో విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడు మృతి చెందడంతో తల్లి నారాయణమ్మ కన్నీరుమున్నీరయ్యారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

రాచర్ల : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని యడవల్లి అడ్డరోడ్డు వద్ద అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై కోటేశ్వరరావు కథనం మేరకు.. కొమరోలు మండలం గుంద్రెడ్డిపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల చిన్నవెంకటసుబ్బయ్య (74)కు మతిస్థిమితం లేదు. గురువారం అర్ధరాత్రి ఇంటి నుంచి బయటకొచ్చి జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందారు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కోలభీమునిపాడు సర్పంచి ఆకస్మికంగా..

మార్కాపురం: మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు గ్రామ సర్పంచి చిట్టిరెడ్డి సుబ్బారెడ్డి (65) గురువారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో గుండెలో నొప్పిరావడంతో గ్రామం నుంచి మార్కాపురం పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతిచెందారు. మాజీ ఎమ్మెల్యేలు కె.పి.కొండారెడ్డి, అన్నా వెంకట రాంబాబుతో పాటు పలువురు వైకాపా, తెదేపా నాయకులు మృతదేహానికి నివాళి అర్పించారు.

దశాబ్దాలుగా అదే వరస

ఇద్దరు ఎంపీలున్నా దక్కని జాతీయ హోదా

ఇటీవల రూపుదిద్దుకున్న ఎన్నో రహదారులకు జాతీయ హోదా దక్కినా.. ఒంగోలు - కర్నూలు రహదారికి ఆ మహా భాగ్యం దరిచేరడం లేదు. ఇద్దరు ఎంపీలు, నలుగురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నా నేటికీ ఎలాంటి ఫలితం లేదు. దీంతో ఈ ఛిద్ర రహదారిపై అష్టకష్టాలు పడుతూ జిల్లావాసుల ప్రయాణం సాగుతోంది.

న్యూస్‌టుడే, చీమకుర్తి

ఒంగోలు - కర్నూలు రోడ్డుకు జాతీయ హోదా అన్నది దశాబ్దాలుగా ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. పశ్చిమ ప్రకాశంలో పలు రోడ్లు జాతీయ రహదారులుగా మారుతూ నాలుగు వరసలుగా విరాజిల్లుతుంటే ఎంతో ప్రాముఖ్యమున్న ఈ రోడ్డును మాత్రం ఆ జాబితాలో చేర్చడం లేదు. ఒంగోలు నుంచి బేస్తవారపేట కూడలి వరకు ఉన్న 107 కిలోమీటర్ల రోడ్డుకు జాతీయ హోదా ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. అయితే ఒంగోలు - చీమకుర్తి మధ్య 21 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలంటే కారులో సైతం నలభై నిమిషాలు పడుతుందంటే పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఎందరో ప్రాతినిధ్యం..: ఒంగోలు నుంచి చీమకుర్తి మండలం వరకూ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. అక్కడి నుంచి బేస్తవారపేట కూడలి వరకు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉంది. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా జాతీయ హోదా మాత్రం నేటికీ కలగానే మిగిలింది. అదేవిధంగా సంతనూతలపాడు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు శాసనసభ్యులు సైతం నిత్యం ఆపసోపాలు పడుతూ జిల్లాకేంద్రానికి వస్తుంటారు. వీరేకాక ఒంగోలు నుంచి రాయలసీమ, పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు రాష్ట్ర రహదారులు జాతీయ రహదారులుగా మారి సర్వాంగ సుందరంగా తయారవుతున్నాయి. ఒంగోలు - పొదిలి మధ్య శిథిల రహదారిలో ప్రయాణిస్తూ ఏడాదికి కనీసం 25 మంది వరకూ మృత్యువాత పడుతున్నారు. ఇక క్షతగాత్రుల సంఖ్యకు అయితే లెక్కేలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు హోదా కల్పించడంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

మర్రిచెట్లపాలెం శివారు మూసినది వంతెన చెంత రహదారి దుస్థితి

ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం తగదు

మాట్లాడుతున్న యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌హై

పామూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పలు రకాల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థలో అయోమయం నింపిందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై అన్నారు. స్థానిక దాచూరి రామిరెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన యూటీఎఫ్ పామూరు డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వివిధ కార్యక్రమాల అమలు అంటూ ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం తగదన్నారు. బదిలీల తర్వాత చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, దీంతో బోధన సరిగా జరగక విద్యాభివృద్ధి కుంటుపడుతుందని చెప్పారు. ఇలాంటి సమయాల్లో ప్రతిరోజూ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖాధికారులకు గంటలకొద్దీ వెబెక్స్ సమావేశాలు పెట్టడం సరికాదన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల్లో త్వరితగతిన విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. డీఏ బకాయిలను, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించాలన్నారు. పామూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సురేష్, ప్రధాన కార్యదర్శి డి.ఉదయ్‌కుమార్, సి.ఎస్.పురం మండల ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ బి.మాధవ, యూటీఎఫ్ సీనియర్ నాయకులు పి.తిరుపతిరెడ్డి, జె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ప్రభాకర్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: నల్లగుంట్లలో ఈ నెల 4న జరిగిన ప్రతీకార హత్య కేసులో నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. బైరబోయిన వెంకటేశ్వర్లు పాత కక్షల నేపథ్యంలో మరికొందరితో కలసి 2022 ఫిబ్రవరి నెలలో మొద్దు వెంకటేశ్వర్లును హత్య చేశారు. దీనికి ప్రతీకారంగా మొద్దు వెంకటేశ్వర్లు తమ్ముడు మొద్దు తిరుపతిరావు, బంధువులు బైరబోయిన బాల తిరుమలయ్య, మొద్దు వెంకటేశ్వర్లు, మొద్దు రామ్‌కుమార్‌లతో పాటు మరో బాలుడు కలిసి బైరబోయిన వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు కుట్ర పన్నారు. అందులో భాగంగా ఈ నెల 4న గ్రామంలో పీర్ల ఊరేగింపులో అతనిపై ప్రత్యర్థులు కత్తులతో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కొర్రప్రోలు సమీపంలో శుక్రవారం నిందితులను మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు. సమావేశంలో ఎస్సై మహేష్, పోలీసులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

నాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం, ఒంగోలు. కోర్సులు: M.Sc ఫుడ్ & న్యూట్రిషన్, M.Sc మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, M.Sc బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, డిగ్రీ: B.A, B.Com, B.Com కంప్యూటర్స్. సంప్ర: ప్రకాశం అకాడమి, ఒంగోలు. 70936 21555.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

డా॥ లక్ష్మిప్రియాంక ఫౌండేషన్ వానప్రస్థ వృద్ధాశ్రమం డార్మిటరీ 1,2,3తో షేరింగ్ రూమ్స్ 24/7 కేర్ టేకర్స్ అందుబాటులో గలరు. సెల్: 62811 78484, 70322 50098.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.88617 38550. Genuine Buyer's Only.

FARM LANDS (ఎర్రచందనం, మహాగని మొక్కలు) గది కేవలం: 20,000/- మాత్రమే. ఒంగోలు బస్టాండు నుండి కేవలం 10 కిలోమీటర్లు మరియు NH-16కి 3కిలోమీటర్ల దూరం మాత్రమే. 21 గదులు, 31 గదులు Farm Land ప్లాట్లు కలవు. 89770 20021, 96590 20999.

ఆంధ్రప్రదేశ్‌కు వరమైనటువంటి ఎర్రచందనం పంటకు మన ప్రకాశం జిల్లాలో అనువైన నేల ఉండటం మన అదృష్టం. 22 సెంట్లలో 90 మొక్కలతో పామ్‌ల్యాండ్ రూపంలో దొరుకుతుంది. వివరములకు 99088 22077.

FLAT FOR SALE

3 Bhk in IJM Raintree gated society near University. Lake view with acrylic interiors @82L - 8099664004

ఒంగోలు, బెల్లం కోటయ్య అపార్ట్‌మెంట్ నందు 3BHK ఓపెన్ కిచెన్, నార్త్ ఈస్ట్ కార్నర్ వెస్ట్ ఫేసింగ్ 1705 Sft ఫ్లాట్ అమ్మబడును. సంప్ర॥ 99499 11577.

HOUSE FOR SALE

మార్కాపురం సెంటర్లో పాండురంగ స్వామి గుడి వీధి, నెహ్రూబజార్‌లో 90గజాల్లో 3 అంతస్తుల భవనం అమ్మబడును. సంప్ర ✆ 95423 84192, 83743 22624.

LEASE/ RENT

యర్రగొండపాలెం పట్టణంలో వినుకొండరోడ్, రవీంద్ర హాస్పిటల్ ప్రక్కన వైపున 480 చదరపు గజాలు (48X90) వ్యాపారానికి అనుకూలమైన సువిశాలమైన ఖాళీస్థలము, రోడ్ ఫేసింగ్ ప్రాపర్టీ (గతంలో మిర్చి రెస్టారెంట్) లీజుకు ఇవ్వబడును. సం॥ 99088 26544, 85558 03633.

JOBS

Paparao High School, Uppalapadu, Prakasam, Wanted Qualified Teachers for High School Science, Free Boarding & Lodging Salary Negotiable ✆: 7019326579, 9392182210

ఒంగోలు, మంగమ్మ కాలేజీ పక్కన, క్యాన్సర్ హాస్పిటల్ ఎదురుగా గీత ఫిల్లింగ్ స్టేషన్‌లో పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 14000+ రాత్రి భోజనం కలదు. సంప్ర: ✆ 84980 10783, 98487 58985.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

ఒంగోలు విగ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో మేనేజర్‌గా పని చేయుటకు (స్త్రీ) కావలెను. అనుభవం అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత. సెల్: 83743 03003, 80748 29846.

MARKETING/ SALES

వాయు ఎలక్ట్రిక్ వాహనాలు ప్రమోట్ చేయటానికి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావాలి. ఒంగోలు ప్రాంతంలో మా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రచారం చేయగలవారు కావాలి. ఆసక్తి గల అభ్యర్థులు మమ్మల్ని సంప్రదించండి. ✆ 9030703213, 7672071369

అధిక స్పందనలు పొందిండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

అంతిమ కష్టాలు ఇక అంతం!

▶ శ్మశానవాటికలకు స్థలాన్వేషణలో అధికారులు
▶ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

అయినవారు పోగొట్టుకుని దుఃఖంలో ఉంటే వారి అంతిమ సంస్కారాలు ఎలా నిర్వహించాలో దానిపై శ్మశాన స్థలం సమస్య రావడం ఆవేదన కలిగిస్తోంది. మరుభూమిలో కాలు పెట్టడమే సాహసం చేయాల్సి వస్తోంది. జిల్లాలో చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈ కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం శ్మశానవాటికల సమస్య పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించింది. -ఈనాడు, ఒంగోలు

గ్రామాల్లో శ్మశానవాటికలు ఆక్రమణల్లో చిక్కుకోవడం, స్థానికుల పంచాయతీలు పట్టించుకోకపోవడంతో కంప చెట్లు మొలిచి సమస్యగా మారాయి. కొన్నిచోట్ల కనీసం వెళ్లేందుకు దారి లేక పొలాల నుంచి కాలువ గట్ల వెంబడి వెళ్లాల్సి వస్తోంది. పట్టణాల్లోని పలు చోట్ల సమాధులతో నిండిపోయి స్థలం లేకుండా పోయింది. సమస్యను గుర్తించిన ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం కదిలింది. ప్రస్తుతం శ్మశానవాటికల స్థలాలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి..? ఆక్రమణల్లో చిక్కుకున్నవి ఎన్ని..? తదితర వాటిపై ఆరా తీస్తున్నారు. ఎక్కడైనా స్థలం అందుబాటులో లేకపోతే సేకరించాలని ఆదేశాలు అందాయి. ఆ దిశగా రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం అన్వేషిస్తోంది. ఏయే గ్రామాల్లో ఎంతెంత స్థలం అవసరం ఉందో తహశీల్దార్లు నివేదిక ఇచ్చే పనిలో ఉన్నారు.

టంగుటూరు మండలం వెలగపూడి శ్మశానవాటికలో పెరిగిన కంప చెట్లు

దాతల సహకారం: గ్రామాల్లో దాతల సహకారంతో పలుచోట్ల శ్మశానవాటికలు రూపుదిద్దుకున్నాయి. గ్రామస్థుల నుంచి విరాళాలు సేకరించి అక్కడ సౌకర్యాలు కల్పిస్తున్నారు. కొన్నిచోట్ల దాతలు ముందుకొచ్చినా స్థలాలు ఆక్రమణల్లో చిక్కుకోవడంతో ముందడుగు పడడం లేదు. రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం ఆక్రమణల సమస్యపై ప్రత్యేక దృష్టిసారిస్తే కొంత వరకు సమస్య పరిష్కారమవుతుంది.

ఆదేశాలిచ్చాం: శ్మశానవాటికల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. సమస్య పరిష్కారానికి రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టనుంది. జిల్లాలో ప్రాంతాల వారీగా ఎక్కడెక్కడ స్థలాలు సేకరించాలనే విషయమై ఇప్పటికే తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేశాం. అవసరమైనచోట ప్రైవేటుగా భూములను సేకరిస్తాం.
– గోపాలకృష్ణ, జేసీ

దారంతా బురద... దాటాలంటే బాధ

మార్కాపురం-పొ.పాలెం-హైదరాబాద్ జాతీయ రహదారి-565పై వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. యర్రగొండపాలెం మండలం మల్లాపాలెం నుంచి పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని అటవీ ప్రాంతంలో 20 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దాపులపల్లి సమీపంలో రహదారి బురదమయంగా మారడంతో శుక్రవారం తెల్లవారుజామున రెండు భారీ లారీలు ఇరుక్కుపోయాయి. ఎన్‌హెచ్ఏఐ అధికారులు శుక్రవారం మధ్యాహ్నానికి లారీలను బయటకు తీసి రాకపోకలు పునరుద్ధరించారు. -న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

ఈనాడు ప్రకాశం
శనివారం 19 జులై 2025

రభశా.. కబ్జాల రభస!

▶ సీఆర్పీ నివాస స్థలాలు అన్యాక్రాంతం ▶ పట్టించుకోని అధికార యంత్రాంగం

ఒంగోలు నగర నడిబొడ్డునున్న ప్రభుత్వ స్థలాలు పరాధీనమవుతున్నాయి. వీటిని పరిరక్షించాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండటంతో ఆక్రమణలు ఆగే దాఖలాలే లేకుండా పోతోంది. రూ.కోట్ల విలువైన భూముల్లో ఇళ్లు నిర్మించి వాటిని అద్దెకిచ్చి కాసులు దండుకుంటున్నారు. నగరంలోని రహదారులు, భవనాలశాఖ (రభశా) ఆధ్వర్యంలో సీఆర్పీ నివాస సముదాయాల స్థలాలను ఒకరిని చూసి మరొకరు ఆక్రమించేస్తున్నారు. కొంత కాలానికి ఇక్కడ ప్రభుత్వ స్థలమనేది లేకుండా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. -ఈనాడు, ఒంగోలు

▶ ప్రభుత్వ ఉద్యోగులకు ఆవాసం కల్పించేందుకు సీఆర్పీ నివాసాలను టైప్-ఎ, బి, సి, డి నాలుగు రకాలుగా నిర్మించారు. నాలుగు దశాబ్దాల కిందట నిర్మించడం, నిర్వహణ లేకపోవడంతో చాలా నివాసాలు నివాస యోగ్యం కాకుండా మారాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. ప్రస్తుతమున్న వాటిలో కూడా ఎవరు నివాసం ఉంటున్నారో తెలియని పరిస్థితి. ఇక్కడ ప్రైవేటు వ్యక్తులు నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఇక్కడ నివాస సముదాయాలను ఆనుకుని ఉన్న స్థలాలను ఒక్కొక్కరిగా ఆక్రమించేసి భారీ భవంతులు నిర్మించేశారు. కొందరు ఏకంగా నాలుగంతస్తుల భవనాలు నిర్మించారంటే ఏ స్థాయిలో ఇక్కడ ఆక్రమణలున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతంపై అవగాహన ఉన్న ఉద్యోగులు కన్నేసి కబ్జా చేస్తున్నారు.

▶ పోలీసుశాఖలో ఎ.ఎస్.ఐ.గా పనిచేస్తున్న ఒకరు ఏకంగా భారీ భవంతిని నిర్మించి అద్దెకు ఇచ్చారు. ఉద్యోగ సంఘంలో పట్టున్న కొంతమంది నేతలు, స్థానిక రాజకీయ నేతలు స్థలాలు స్వాహా చేయడంలో ముందున్నారు. తాజాగా రహదారిని ఆనుకుని ఉన్న రూ.కోట్ల విలువైన 100 గదుల స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. ఏకంగా యంత్రాలతో చదును పనులు చేపట్టినా అధికారులు కనీసం కన్నెత్తి చూడడంలేదు. శిథిలమైన నివాసాల పక్కనే ఉన్న స్థలాన్ని బాహాటంగా ఆక్రమించేస్తున్నా చర్యలు తీసుకోని అధికారుల తీరుపై స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలుత నివాసాల చుట్టూ ఉన్న స్థలాన్ని చదును చేసి క్రమేపీ కబ్జా చేసేస్తున్నారని వారంతా ఆరోపిస్తున్నారు.

భూ ఆక్రమణలకు చేపట్టిన చదును పనులు

పొంచి ఉన్న ప్రమాదం

నివాసాలను ఆనుకుని ఉన్న కొండను సైతం తొలిచేసి భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. తొలుత తాత్కాలికంగా రేకుల షెడ్లు వేస్తున్నారు. కొంతకాలం తరువాత కాంక్రీటు నిర్మాణాలు చేపడుతున్నారు. కొండను చిద్రం చేసి అంతకంతకూ పైపైకి నిర్మాణాలు చేపడుతున్నారు. కొండను తొలచడంతో వర్షాలకు బండరాళ్లు కదిలి దిగువకు జారిపోయే ప్రమాదం పొంచి ఉంది. కొండ నుంచి మట్టి పెళ్లలు విరిగిపడినా, బండరాళ్లు జారి పడినా దిగువన పెద్దసంఖ్యలో నివాసం ఉంటున్న సామాన్యుల ప్రాణాలకు ముప్పు తప్పదు. అధికార యంత్రాంగం ముందుగానే మేల్కొనాల్సిన అవసరం ఉంది. ఆక్రమణలు తొలగించాలని ఇప్పటికే రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రహదారులు, భవనాలశాఖ ఈఈ కె.గోపినాయక్ పేర్కొన్నారు. రెవెన్యూశాఖ అధికార యంత్రాంగం సహకారంతో ఆక్రమణలు తొలగించి విలువైన స్థలాన్ని కాపాడతామన్నారు.

శాకంబరీదేవిగా వాసవీమాత

ఆషాఢ మాసం సందర్భంగా పామూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు శుక్రవారం శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్టును వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. –న్యూస్‌టుడే, పామూరు

పాత పింఛనే కావాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకూ అమలు చేయడంతోపాటు అర్హులందరికీ పాత పింఛను వర్తింపజేయాలని డిమాండు చేస్తూ స్థానిక కలెక్టరేట్ ఎదుట శుక్రవారం డీఎస్సీ- 2003 ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2004, సెప్టెంబరు 1వ తేదీ అనంతరం విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పింఛను వర్తింపజేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 ఆధారంగా 16 రాష్ట్రాల్లోని ఉద్యోగులకు పాత పింఛను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోనూ అమలు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శేషయ్య, సుబ్బారావు, వీరాంజనేయులు, బాజీపఠాన్, విజయసారథి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియాకు అందజేశారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయుల ఫోరం నాయకులు

2,322 బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శుక్రవారం 2,322 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,621 బేళ్లు రాగా 906, ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,749 బేళ్లు రాగా 1,416 బేళ్లు తిరస్కరించారు. వెల్లంపల్లి కేంద్రంలో కిలో అత్యధిక ధర రూ.281 చొప్పున లభించింది.

సలకలవీడులో పొగాకును దహనం చేస్తున్న రైతులు

పొగాకు రైతుల కన్నెర్ర

బేస్తవారపేట, న్యూస్‌టుడే : పొగాకు వేలంలో బేళ్లను తిరస్కరించడంపై సలకలవీడు రైతులు భగ్గుమన్నారు. ఒంగోలు-నంద్యాల జాతీయ రహదారిని శుక్రవారం దిగ్బంధించి పొగాకు బేళ్లను దహనం చేసి ఆందోళనకు దిగారు. ఐటీసీ సంస్థ సూపర్‌వైజర్లు కొన్ని నెలల కిందట గ్రామంలోకి వచ్చి తాము అందించే విత్తనాలు, నారుతో పంటను సాగు చేస్తే మంచి ధరకు తామే కొనుగోలు చేస్తామని చెప్పారు. దీంతో కొందరు రైతులు వైట్‌బర్లీ విత్తనాలు, మరికొందరు వైట్ బర్లీ నారు తెచ్చుకుని సాగు చేశారు. ఇటీవల నంద్యాలలోని ఓ కోల్డ్ స్టోరేజీ వద్దకు బేళ్లను తీసుకురావాలని సంస్థ సమాచారమివ్వడంతో రైతులంతా అక్కడికి బేళ్లను తీసుకెళ్లగా, నాణ్యత లేదని వెనక్కు పంపారు. శుక్రవారం గ్రామంలో 600 పొగాకు బేళ్లు నిల్వ ఉండగా, కేవలం నలుగురికి చెందిన పొగాకును మాత్రమే కొనుగోలు చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. రూ.లక్షలు ఖర్చు పెట్టి పొగాకు సాగుచేస్తే కొనడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఎస్.ఐ.రవీంద్రారెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. పొగాకు బేళ్ల కొనుగోళ్ల విషయంలో సంస్థ వారితో ఒప్పించే ప్రయత్నం చేస్తామని సర్దిచెప్పి పంపించారు.

జలమయమైన టంగుటూరు-కొండపి రహదారి

మేఘం ఉరిమింది.. ఉక్కపోత తొలగింది!

▶ వైపాలెంలో అత్యధికంగా 122.4 మి.మీ. వర్షపాతం నమోదు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా గురువారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. జులై మూడో వారం వచ్చినా గత పది రోజులుగా వేసవి తరహాలో పగటి ఉష్ణోగ్రతలు తలపిస్తున్నాయి. వేడి, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జిల్లా వాసులకు తాజాగా కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం లభించింది. అర్ధరాత్రి వేళ కోస్తా తీర ప్రాంత మండలాల్లో ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీచాయి. దీంతో కొన్ని చోట్ల గ్రామీణ ప్రాంతాల్లో చెట్లకొమ్మలు విరిగి విద్యుత్తు స్తంభాలపై పడ్డాయి. దీంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై గుంతల్లోకి నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. జిల్లాలోని పలు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ఖరీఫ్ పంటలు జీవం పోసుకోనున్నాయి. మెట్ట ప్రాంత రైతులు వేసవి దుక్కులు దున్నేందుకు సన్నద్ధమవు తున్నారు.

మండలాల వారీగా వర్షపాతం (మి.మీలలో)

మండలం	వర్షపాతం
వైపాలెం	122.4
టంగుటూరు	88.0
కొత్తపట్నం	77.4
మద్దిపాడు	70.2
జరుగుమల్లి	68.4
తాళ్లూరు	59.8
దర్శి	54.6
ఎస్ఎన్‌పాడు	52.6
తర్లుపాడు	49.8
పుల్లలచెరువు	49.4
బేస్తవారపేట	46.4
రాచర్ల	46.2
దొనకొండ	43.6
పెద్దారవీడు	42.8
చీమకుర్తి	40.0
సింగరాయకొండ	39.4
మార్కాపురం	36.2
పొన్నలూరు	32.4
ఎన్జీపాడు	30.2

ఆక్రమణలపై ఉక్కుపాదం

ఈనాడు కథనానికి స్పందన

మార్కాపురం, న్యూస్‌టుడే : మార్కాపురం మండలం పెద్దనాగులవరంలో సర్వే నంబర్లు 173-1ఏ, 173-2, 176-1లలోని ప్రభుత్వ వాగు పోరంబోకు భూమిని కొంత మంది స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించుకుని తమ వెంచర్లలో కలిపేసుకున్నారు. దీనిపై 'ఈనాడు'లో గత నెల 15న 'ఇదో రియల్ దందా' శీర్షికన ప్రచురితమైన కథనంపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. వీరి ఆదేశాల మేరకు తహసీల్దారు కె.చిరంజీవి, మండల సర్వేయరు సంజీవయ్యతో పాటు సర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బంది గ్రామానికి శుక్రవారం చేరుకుని ఆక్రమిత ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. పూర్తి స్థాయిలో సర్వే చేసి మూడు సర్వే నంబర్లల్లో 0.81 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు తేల్చారు. ఆక్రమణకు గురైన భూమిలో నిర్మించిన ప్రహరీని కూల్చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారు.

ఆక్రమిత భూమిలో ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూశాఖ సిబ్బంది

ట్రంక్ రోడ్డు విస్తరణకు తొలి అడుగు

వ్యాపారులకు నోటీసులు జారీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని ప్రధాన రహదారి ట్రంక్ రోడ్డు విస్తరణకు చేపట్టిన చర్యల్లో భాగంగా శుక్రవారం వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. ట్రంక్ రోడ్డులోని చర్చి ప్రహరీ వద్ద నుంచి మస్తాన్ దర్గా అవతల వరకు వంద అడుగులు విస్తరించాలనేది నగరపాలక సంస్థ ప్రతిపాదన. దీనిపై వ్యాపారులతో ఎమ్మెల్యే దామచర్ల, అధికారులు ఇప్పటికే రెండు సార్లు చర్చించారు. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం 250 మంది నష్టపోతారని గుర్తించారు. మాస్టర్‌ప్లాన్ ప్రకారం విస్తరణ జరిగితే ఏ దుకాణానికి ఎంతమేరకు నష్టం జరుగుతుందో అంచనాలు రూపొందించారు. విస్తీర్ణం, భవనం, దుకాణం వివరాలు నోటీసులో పొందుపరిచారు. నోటీసు అందుకున్న వారం లోగా యజమాని తన ఆమోదం తెలియజేయాల్సి ఉంటుంది. తరువాత తొలగించే కట్టడాన్ని యజమాని రిజిస్టర్ చేయాల్సి ఉంటుంది. దానిని బట్టి టీడీఆర్ బాండ్లు, పరిహారం అందజేస్తారు. రెండో దశలో మస్తాన్ దర్గా నుంచి కొత్తపట్నం బస్టాండు వరకు రహదారిని 80 అడుగులకు విస్తరించాలని ప్రతిపాదించారు.

విస్తరించబోతున్న ట్రంకు రోడ్డు

నేడు జిల్లాలో స్వర్ణాంధ్ర... స్వచ్ఛాంధ్ర

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా జిల్లావ్యాప్తంగా 'ప్లాస్టిక్ కాలుష్యం-అంతం' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్కాపురంలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు పాల్గొనున్నారు.

అరపూట చీకట్లు... అంతటా ఇక్కట్లు

మార్కాపురం పట్టణంలో గురువారం అర్ధరాత్రి భారీ వర్షం కురవడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం తెల్లవారుజామున నుంచి సాయంత్రం వరకు అరపూట పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో రోగులు, చిన్న పిల్లలు గాలి ఆడక భరించలేని ఉక్కపోతతో నానా అవస్థలు పడ్డారు. ఉదయం 10 గంటలకు విద్యుత్తుశాఖ అధికారులు రంగంలోకి దిగి సాయంత్రం 5 గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ వైద్యశాలలో 25 ఏళ్ల కిందట అమర్చిన విద్యుత్తు తీగలు పాడైపోయాయని, పాత తీగల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి నివేదించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, మార్కాపురం

3 రోజులపాటు తపాలా సేవలు బంద్

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: తపాలాశాఖలో సాంకేతిక విధానాన్ని అమలు చేస్తున్నట్లు తపాలా శాఖ ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ముహమ్మద్ జాఫర్ సాదిక్ శుక్రవారం తెలిపారు. సేవల్లో సామర్థ్యం పెంపు, చరవాణి ద్వారా ఆర్థిక, బీమా, బ్యాంకింగ్ ఇతర లావాదేవీల నిర్వహణతో పాటు మెరుగైన ట్రాకింగ్‌తో వినియోగదారులకు సేవలను అందించడం నూతన సేవల ఉద్దేశమన్నారు. ప్రకాశం డివిజన్ పరిధిలోని 452 తపాలా కార్యాలయాల్లో ఈ విధానం అమలవుతుందని ఆయన తెలిపారు. నూతన సంస్కరణలో భాగంగా ఈ నెల 19వ తేదీ నుంచి 21వ తేదీ తేదీ వరకు తపాలాశాఖ కార్యాలయాల్లో సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. తిరిగి 22వ తేదీన సేవలు పునఃప్రారంభమవుతాయని తెలిపారు.

కొనకనమిట్ల: సూక్ష్మ సేద్యం పనులు పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ అధికారులు

సూక్ష్మానికి మోక్షం!

● నూరు శాతం రాయితీపై పరికరాలు
● ఈ ఏడాది పది వేల హెక్టార్ల లక్ష్యం

గత వైకాపా ప్రభుత్వంలో ఖాయిలా పడిన సూక్ష్మ సేద్యం మళ్లీ ఊపందుకుంది. నీటి వనరులుండి పండ్ల తోటలు, కూరగాయలు సాగు చేసుకునే రైతులకు 90 నుంచి వంద శాతం రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం కల్పించారు. చిన్న నీటివనరులుండి సాగు చేయడానికి సరి పోక ఇబ్బందులు పడుతున్న రైతులకు సూక్ష్మ సేద్యం పరిచయం చేశారు. బోరు బావుల నుంచి 1.5 నుంచి 2.0 డిశ్చార్జి నీరు అందుబాటులో ఉన్నా రెండు, మూడు ఎకరాల్లో పంటలు సాగుచేసుకునే సాంకేతికతను రైతులకు చేరువ చేశారు. ఆ విధంగా తెదేపా ప్రభుత్వ హయాంలో 35 వేల హెక్టార్లలో 80 శాతం రాయితీపై సూక్ష్మ సేద్యం అమల చేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యం తగ్గింది. 2021, 2022లలో ఒక్క ఎకరాకు కూడా పరికరాలు మంజూరు చేయలేదు. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

రైతుల్లో ఆనందం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూక్ష్మ సేద్యానికి మంచి రోజులొచ్చాయి. రైతులకు ఇచ్చే రాయితీ సైతం పెంచారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా, ఇతర రైతులకు 90 శాతం రాయితీపై పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. గతేడాది 10,400 హెక్టార్లలో పరికరాలివ్వగా, ఈ ఏడాది 10 వేల హెక్టార్లలో రూ.93.30 కోట్లతో పరికరాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు 9 వేల మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, వారిలో 600 హెక్టార్లకు పాలనాపరమైన ఉత్తర్వులిచ్చారు. మొత్తం 22 కంపెనీలకు టెండర్లు ఖరారు చేశారు. పేదలకు ఉచితంగా పరికరాలు అందించడంతో ఈ ఏడాది ఎస్సీ, ఎస్టీ కేటగిరీలోని చిన్న కారు రైతులకు మేలు జరగనుంది. మార్కాపురం, యర్రగొండపాలెం, కనిగిరి, గిద్దలూరు, పొదిలి ప్రాంతాల్లో పండ్ల తోటల విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. సముద్ర తీర మండలాలు కొత్తపట్నం, సింగరాయకొండ, ఒంగోలు, నాగులుప్పలపాడు మండలాల్లో వేరుశనగ, పండ్లతోటలు, కూరగాయల సాగు ఊపందుకోనుంది.

సూక్ష్మసేద్యం పథకం అమలు: 2003-04

ఇప్పటివరకు పరికరాలు పొందిన రైతులు: 92,167 మంది

సూక్ష్మసేద్యం పరిధిలోకి వచ్చిన విస్తీర్ణం : 1,06,425

ఈ ఏడాది లక్ష్యం (హెక్టార్లలో) : 10,000

ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే రాయితీ : 100 శాతం

ఇతర రైతులకు ఇచ్చేది : 90 శాతం

25లోగా మార్గదర్శకులను గుర్తించండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీ-4 అమలులో భాగంగా బంగారు కుటుంబాలకు అండగా నిలిచేందుకు మార్గదర్శకులను ఈ నెల 25వ తేదీలోగా గుర్తించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. పీ-4 అమలుపై స్థానిక ప్రకాశం భవన్ నుంచి జిల్లాలోని మండల అధికారులతో శుక్రవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 74,911 బంగారు కుటుంబాలను ప్రాథమికంగా గుర్తించినట్లు వివరించారు. పీ-4 లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులు ప్రత్యేక శ్రద్ధ సారించాలని, సాయం చేసేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ప్రైవేటు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు జోషఫ్‌కుమార్, నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా



(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ ప్రభాకర్, ఎస్.ఐ. మహేష్

ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ నిషేధంలో అందరూ భాగస్వాములు కావాలని సీఐ ప్రభాకర్ కోరారు. స్థానిక నటరాజ్ కూడలిలో శుక్రవారం ప్లాస్టిక్ నిషేధం, డ్రగ్స్ వాడకం, సైబర్ క్రైమ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు వంటి వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు

మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

కంభం, న్యూస్‌టుడే: పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వ్యాపారులు, ప్రజలు ఎంపీడీవో వీరభద్రాచారి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డిని కోరారు. మార్కెట్‌ను శుక్రవారం ఉదయం వారి పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మార్కెట్‌లో అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కంటి ఇన్‌ఛార్జి రేంజర్‌గా హరి

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని నెక్కంటి అటవీ రేంజర్‌గా దోర్నాల రేంజర్ ఎస్.హరి ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఆరిఫ్‌ఖాన్ బదిలీ కావడంతో ఈయన సున్నిపెంటలోని కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గంజివారిపల్లె రేంజర్ బదిలీ కావడంతో వై.పాలెం రేంజ్ డీఆర్‌వో నరసింహారావుకు గంజివారిపల్లె ఇన్‌ఛార్జి రేంజర్‌గా బాధ్యతలు అప్పగించారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం

రాచర్ల, త్రిపురాంతకం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చోళ్లవీడు గ్రామంలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. త్రిపురాంతకం మండలంలోని డీవీఎన్ కాలనీలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందించారు. పాత ముడివేములకు చెందిన రమేష్ అనే యువకుడికి రూ.72,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు.

రాచర్లలో మహిళలకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

త్రిపురాంతకంలో మహిళలకు కరపత్రాన్ని అందిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

హమ్మయ్య.. కురిసింది వాన

పొంగి పొర్లిన వాగులు ▶ సాగుకు అన్నదాత సన్నద్ధం

వేములకోట పొలాల్లోకి చేరిన నీరు

గిద్దలూరు పట్టణం, మార్కాపురం, మార్కాపురం అర్బన్, యర్రగొండపాలెం, యర్రగొండపాలెం పట్టణం, పెద్దారవీడు : పశ్చిమ ప్రకాశంలో గురువారం కురిసిన వర్షం ఖరీఫ్‌లో అరకొరగా సాగు చేసిన పంటలకు ఊరటనిచ్చింది. ఇటీవల వర్షాలు లేకపోవడం, ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో వర్షాధారంగా రైతులు సాగుచేసిన పంటలు వాడుదశకు చేరుకున్నాయి. వాటికి వర్షం జీవం పోసింది.
● గురువారం రాత్రి రాచర్ల, బేస్తవారపేట మండలాల్లో 4 సెంటీమీటర్ల వర్షపాతం, గిద్దలూరులో 2 సెంటీమీటర్లు, కొమరోలులో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ● గిద్దలూరు మండలంలో ఇప్పటికే రైతులు సాగుచేసిన ఆముదం, నువ్వు పంటలు కాయ దశకు చేరుకున్న సమయంలో గురువారం కురిసిన వర్షం పంటలకు జీవం పోసింది.
● మార్కాపురం మండలంలో వేములకోట చెరువుకు పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతోంది. కానాల వాగు ప్రవహిస్తోంది. శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల నుంచి ఆరు గంటల వరకు వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. దీంతో వాగులు పొంగి పొర్లాయి. మండలంలోని కోలభీమునిపాడు, వేములకోట చెరువుల్లోకి నీరు చేరింది. పలు పంట పొలాలు వర్షానికి నీరు నిలబడ్డాయి.
● యర్రగొండపాలెం మండలంలో భారీ వర్షం కురిసింది. చాన్నాళ్ల తర్వాత వరుణుడు కరుణించడంతో నీటితావులకు జలకళ సంతరించుకుంది. పంటలు వేసేందుకు దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులకు ఊరట లభించింది. పట్టణంలోని రాళ్లవాగు, దువ్వలేరు వాగు, చెక్‌డ్యాంలు, నీటి కుంటలు వాననీటితో కొత్తరూపు సంతరించుకున్నాయి. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ● పెద్దారవీడు మండలంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి వాగులు పొంగిపొర్లడంతో పాటుగా పొలాల్లో నీళ్లు నిలిచాయి. పుచ్చకాయలపల్లి-పెద్దారవీడు రహదారి మధ్యలోని పంటపొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపించాయి.● పుల్లలచెరువు మండలంలోని పలు చెరువులు, కుంటలకు నీరు వచ్చింది.

పుచ్చకాయలపల్లి-పెద్దారవీడు రహదారిపై పారుతున్న వర్షపు నీరు

21 వరకు పోస్టల్ సేవలు నిలిపివేత

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్న కారణంగా మార్కాపురం డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసుల్లో ఈనెల 21వ తేదీ వరకు పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు డివిజనల్ సూపరిండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

కొనసాగిన కార్మికుల సమ్మె

పొదిలి: నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మె రెండో రోజుకు చేరింది. శుక్రవారం మస్టర్ కేంద్రం బయట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు.

సెల్‌టవర్ ఏర్పాటుకు వినతి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో పేరుగాంచిన ఆలయాల్లో ఒకటైన పెద్దారవీడు మండలంలోని కాటంరాజు ఆలయం వద్ద సెల్‌టవర్ నిర్మాణం చేపట్టాలని శుక్రవారం మార్కాపురంలోని బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులకు బీసీ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

ర్యాలీ విజయవంతానికి తరలి రావాలని పిలుపు

బేస్తవారపేట, న్యూస్‌టుడే; విద్యుత్తుశాఖలో పనిచేసే మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న విజయవాడలోని రామవరప్పాడు నుంచి విద్యుత్తుసౌధ వరకు నిర్వహించే భారీ ర్యాలీకి మండలంలోని మీటర్ రీడర్స్ అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యుత్తు మీటర్ రీడర్స్ అధ్యక్షుడు శ్యాంబాబు కోరారు. స్థానిక విద్యుత్తుశాఖ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో ర్యాలీ గోడపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. మీటర్ రీడర్స్ అందరికి సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి చూపించి ఉద్యోగ భద్రత కల్పించాలని, షిఫ్ట్ ఆపరేటర్స్, పోల్ టు పోల్, ఫీల్డ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్, అటెండర్, బ్రేక్‌డౌన్ సిబ్బంది తదితర ఉద్యోగాల్లో తమను నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేంద్రబాబు, ప్రసాద్, ఫణి, అలీ, రమణ పాల్గొన్నారు.

గోడపత్రాన్ని ఆవిష్కరిస్తున్న విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు

కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు

కంభం, న్యూస్‌టుడే : కష్టపడి పనిచేసే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని సర్పంచి శ్రీనివాసులు అన్నారు. మండలంలోని యర్రబాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఇటీవల బదిలీపై తురిమెళ్ల వెళ్లిన జ్యోతిలక్ష్మమ్మను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయిని సేవలను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, తదితరులు కొనియాడారు.

జ్యోతిలక్ష్మమ్మను సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది

మత్తు... జీవితాలు చిత్తు!

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జున

కంభం, న్యూస్‌టుడే : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటితో జీవితాలు చిన్నాభిన్నమవుతాయని సీఐ మల్లికార్జున పేర్కొన్నారు. ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు తదితర విషయాలపై ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తిరుమలయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చరవాణులను విద్యార్థులు తక్కువగా వినియోగించుకోవాలని చెప్పారు. వాటితోనే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని చెప్పారు. ఓటీపీలను ఎవరికీ చెప్పవద్దని, అనవసరమైన లింకులు ఎవరైనా పంపిస్తే వాటిపై క్లిక్ చేయవద్దని సూచించారు. సెల్‌ఫోన్ల నుంచి మంచిని మాత్రమే స్వీకరించాలని తెలిపారు. దానితో విలువైన సమయం వృథా చేసుకోకూడదని పేర్కొన్నారు. అమ్మాయిలను యూవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటివి చేయడం నేరమని వివరించారు. ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ విద్యార్థులు ఆకర్షణకు దూరంగా ఉండాలన్నారు. ఆకర్షణకు గురైతే జీవితాలు నాశనమవుతాయని వివరించారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఈగల్ క్లబ్ సభ్యులు బి.వి.శివలక్ష్మమ్మ, శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు సుంకరి కృష్ణయ్య, పార్థ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న యువత

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే : ఉజ్వల భవిష్యత్తుకే యువత మేల్కోవాలని పొదిలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తాళ్లూరి అరుణకుమారి సూచించారు. శుక్రవారం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ యుక్త వయసులోని యువతీ, యువకులు వ్యసనాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత తరవాణి వినియోగం పెరిగిపోవడంతో యువత పెడదోవ పడుతోందని పేర్కొన్నారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సివిల్) వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి తీసుకునేవారు తారసపడితే వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని చెప్పారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, తల్లిదండ్రులు, తోటివారికి తెలియజేయాలని సూచించారు. ఎస్ఐ వేమన, ప్రధానోపాధ్యాయుడు ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత వ్యసనాల బానిసలు కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నడవడికను మార్చుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ అరుణకుమారి

హాజరైన విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

?: మార్కాపురం పట్టణం రాజ్యలక్ష్మీ కాలనీ వద్ద ఉన్న రహదారి గుంతమయంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – **రసూల్, స్థానికుడు.**

✓: గుంత పూడ్చే ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం – **నారాయణరావు, మున్సిపల్ కమిషనర్, మార్కాపురం.**

?: మార్కాపురం మండలంలోని బొందలపాడు గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగిపోయాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – **పెద్దిరెడ్డి, బొందలపాడు**

✓: చెట్లను తొలగించేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే చర్యలు తీసుకుంటాం – **షేక్ షబ్బీర్, ఆర్అండ్‌బీ, ఏఈ, మార్కాపురం**

?: పెద్దదోర్నాల తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరగడంతో విషపురుగులు తిరుగుతున్నాయి. – **వెంకటేశ్వర్లు, పెద్దదోర్నాల**

✓: చిల్లచెట్లను వెంటనే తొలగించి సమస్యను పరిష్కరిస్తాం. – **శివకోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, పెద్దదోర్నాల**

?: బేస్తవారపేట మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ వద్ద ఉన్న దారి గుంతలమయంగా మారింది. చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – **పంచాయతీవాసులు, బేస్తవారపేట.**

✓: మట్టిని తోలించి గుంతలను చదును చేయిస్తాం. ఇబ్బంది లేకుండా చూస్తాం.
– రంగనాయకులు, ఎంపీడీవో, బేస్తవారపేట
– మార్కాపురం అర్బన్, మార్కాపురం గ్రామీణం, పెద్దదోర్నాల, బేస్తవారపేట, న్యూస్‌టుడే

గిద్దలూరు ఆర్టీసీ ప్రాంగణం దుస్థితి ఇదీ..

పొదిలి బస్టాండ్‌లోకి వెళ్లేందుకు అవస్థలు

బస్టాండ్ ప్రాంగణాలు ఇలా.. రాకపోకలు ఎలా?

గిద్దలూరు పట్టణం, పొదిలి, న్యూస్‌టుడే: గిద్దలూరు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం ముందు గుంతలు ఉండటంతో చిన్నపాటి వర్షానికే అవి నిండిపోతున్నాయి. ప్రయాణికులు నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ కార్గో బుకింగ్ కేంద్రానికి ఈ గుంతల మీదుగా వెళ్లాల్సి రావడంతో వినియోగదారులు ఇబ్బందులకు పడుతున్నారు. ● పొదిలి ఆర్టీసీ బస్టాండ్ లోకి ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచి పోతోంది. కాలువలోకి వెళ్లే మార్గం నీరు చేరడంతో బస్టాండ్‌లోకి వచ్చే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పక్కనే ఉన్న దుకాణాల ముందు నుంచి బస్టాండ్‌కి రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

విద్యార్థులు అప్రమత్తత అవసరం

బేస్తవారపేట, న్యూస్‌టుడే; సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలని ఎస్సై రవీంద్రారెడ్డి సూచించారు. మండలంలోని పాత మల్లాపురం ప్రాథమిక పాఠశాలలో సైబర్‌నేరాలు, రోడ్డు ప్రమాదాలు, పోక్సో చట్టంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని పేర్కొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవీంద్రారెడ్డి

గోవా గవర్నర్‌ను కలిసిన కరీముల్లా

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలేనికి చెందిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుత గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఎస్కే.కరీముల్లా గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్‌గజపతిరాజును కలిశారు. శుక్రవారం విజయనగరంలోని రాజుకోటలో ఆయనను కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

ఎట్టకేలకు శుభ్రం చేశారు

స్పందనకు వందనం

పుల్లలచెరువు, న్యూస్‌టుడే: పుల్లలచెరువు మండల కేంద్రంలో చెత్త ఎత్తకపోవడంతో, కాలువలు పూడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనంపై ఈనాడులో 'పారిశుద్ధ్యం కనుమరుగు' అన్న శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. గురువారం మండల కేంద్రంలో రోడ్లపై చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు. కాలువలోని పూడికను తీసివేయించారు.

కాలువలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

మార్గదర్శకులను గుర్తించండి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు నియోజకవర్గంలో పీ4 సర్వే ద్వారా గుర్తించిన పేద కుటుంబాలను దత్తతు తీసుకొనేందుకు మార్గదర్శకులను గుర్తించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం తన నివాసగృహంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఆర్పీలకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను నగర పంచాయతీ అధికారులు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

నేడు మార్కాపురంలో మంత్రి స్వామి పర్యటన

మార్కాపురం, తర్లుపాడు: మార్కాపురం నియోజకవర్గంలో ఈనెల 19వ తేదిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామితో పాటు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పర్యటించినున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కార్యాలయం నుంచి శుక్రవారం పత్రికాప్రకటన విడుదల చేశారు. మార్కాపురం మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో స్వచ్ఛ-ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు.
● తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన అదనపు భవనాన్ని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డితో కలిసి మంత్రి ప్రారంభిస్తారని వైద్యాధికారి హరీష్ తెలిపారు.

మార్తాల మృతికి ఎమ్మెల్యే సంతాపం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: సంజీవరాయునిపేట సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి(78) అనారోగ్యంతో కర్నూలు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందారు. మృతదేహాన్ని స్వగ్రామం తాళ్లపల్లెకు తీసుకురాగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి తన సంతాపం తెలియజేశారు.

వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పెద్దమస్తాన్

తర్లుపాడు, న్యూస్‌టుడే: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తర్లుపాడు మండలంలోని కేతగుడిపి పంచాయతీకి చెందిన సర్పంచి దూదేకుల పెద్ద మస్తాన్ ఎంపికయ్యారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వివిధ ఆరోగ్య సమస్యలకు అయిన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం వచ్చిన సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంతలక్ష్మీ పంపిణీ చేశారు.

సాగులో మెలకువలు పాటిస్తే మేలు

కొనకనమిట : సాగులో మెలకువలు పాటిస్తే డబ్బు, సమయం, శ్రమ ఆదా చేసుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజ తెలిపారు. సిద్ధవరంలో శుక్రవారం ఏవో ప్రకాశ్‌లో కలిసి రైతులకు భూసార ఫలితాల పత్రాలను అందించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

భూసార ఫలితాల పత్రాలను రైతులకు అందిస్తున్న ఏవోలు శైలజ, ప్రకాష్

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: నల్లగుంట్ల, ఎగువచెర్లోపల్లె గ్రామాల పరిధిలోని చెంచు గిరిజన గర్భిణులకు సీడబ్ల్యూఎస్ సంస్థ ఉచితంగా 18 రకాల కూరగాయల విత్తనాలను శుక్రవారం పంపిణీ చేసింది.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెం మండలం చెన్నరాయునిపల్లెలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఓ శీతల పానీయాల దుకాణంలో అక్రమంగా విక్రయిస్తున్న 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మండ్లా బాలయోగి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

చౌడేశ్వరీదేవికి ఆషాఢం సారె

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో ఆషాఢ మాస సందర్భంగా చౌడేశ్వరీదేవి అమ్మవారికి సాయి భక్తులు శుక్రవారం సారె అందజేశారు. స్థానిక షిర్డీ సాయిబాబా దేవాలయ భక్త బృందం మేళతాళాలతో ఆలయానికి సారె తీసుకెళ్లి అందజేసి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

అమ్మవారికి సారె అందజేసి హారతి ఇస్తున్న భక్తులు

బస్సును సీజ్ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మాధవరావ్

పరీక్షలు చేయించరు.. నిబంధనలు పాటించరు

బేస్తవారపేట, న్యూస్‌టుడే;

బడి బస్సుల విషయంలో తప్పనిసరిగా సామర్థ్య పరీక్షలు చేసుకోవాలని నిబంధనలను పాటించాలని రోడ్డు రవాణాశాఖ అధికారులు పదే పదే చెబుతున్నా ఆ విషయంలో ఆయా ప్రైవేటు యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నాయి. ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. బస్సుల్లో ప్రయాణించే బడి పిల్లల రక్షణను దృష్టిలో ఉంచుకుని ఆయా పాఠశాలల యాజమాన్యాలు తమ బడి బస్సులను కండీషన్‌లో ఉంచాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే పాఠశాలలు పునఃప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించడంపై నేటికి దృష్టిసారించడం లేదు. దీంతో విద్యార్థుల క్షేమం ప్రశ్నార్థకంగా మారుతోంది.

ఇటీవల నమోదు చేసిన కేసులు

ఇటీవల అర్ధవీడు మండల కేంద్రంలో ఓ ప్రైవేటు విద్యాసంస్థకు చెందిన బస్సు 15 ఏళ్లు దాటిన కారణంగా మార్కాపురం రవాణాశాఖ అధికారులు తనిఖీ నిర్వహించి సీజ్ చేశారు. ఈ నెల 1న బేస్తవారపేటలో నిర్వహించిన తనిఖీలో భాగంగా కంభానికి చెందిన ఓ పాఠశాలకు చెందిన బస్సు ఫిట్‌నెస్, ట్యాక్స్ లేని కారణంగా ఆ బస్సుకు రూ.1,69,040 అపరాధ రుసుం విధించి సీజ్ చేశారు. ఈ నెల 10న గిద్దలూరులోని పలు ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీలు నిర్వహించారు. ట్యాక్స్, ఫిట్‌నెస్, బీమా పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు.

కఠిన చర్యలు తీసుకుంటాం

విద్యాసంస్థలు తమ బస్సులను ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. మార్కాపురం డివిజన్ పరిధిలో ఇప్పటికే పలు చోట్ల ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాం. నిబంధనలు పాటించని బస్సులకు అపరాధ రుసుం విధించాం. 15 ఏళ్లు దాటిన కొన్ని బస్సులను సీజ్ కూడా చేశాం. మార్కాపురం ఆర్టీవో కార్యాలయ పరిధిలో ఇప్పటివరకు సుమారు 200 బస్సులకు సామర్థ్య పరీక్షలు చేసి వాటికి ఎఫ్‌సీలు జారీ చేశాం. మరో 30 బస్సులకు ఎఫ్‌సీలు జారీ చేయాల్సి ఉంది.
– ఎ.మాధవరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, మార్కాపురం.

నడిచి వెళ్లేదెలా..!

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరులోని నల్లబండవీధి రైల్వేకాలనీలోని సెయింట్‌పాల్స్ పాఠశాల ముందు ఉన్న సిమెంట్ రహదారిపై కొద్దిపాటి వర్షానికి నీరు నిల్వ ఉంటున్నాయి. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఈ రహదారిపై నిలిచిన నీటిలో నడిచి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో రహదారిపై వర్షపునీరు నిల్వ లేకుండా పురపాలకశాఖ అధికారులు తాత్కాలికంగా కాలువను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైల్వేకాలనీలో సెయింట్‌పాల్స్ పాఠశాల వద్ద...

బడికొచ్చిన తటాకం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: వై.పాలెం పట్టణంలోని జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణం వర్షపునీటితో తటాకాన్ని తలపించింది. భారీ వర్షానికి నీరంతా నిలిచిపోవడంతో తరగతులకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. గదుల ముందే నీరుండడంతో అపరిశుభ్రంగా దర్శనమిచ్చింది. వందల మంది విద్యార్థులు విద్యనభ్యసించే చోట ఇలాంటి పరిస్థితిపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తరగతి గది ముందే నిలిచిన నీరు

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

రోడ్లు లేక.. మురుగు తొలగక!

న్యూస్‌టుడే, కనిగిరి

మున్సిపాలిటీ	: కనిగిరి
వార్డు	: 11
కుటుంబాలు	: 280
ప్రాంతం	- కాశిరెడ్డినగర్

కనిగిరి మున్సిపాలిటీలోని 11వ వార్డులో గల కాశిరెడ్డినగర్‌లో సమస్యలు వీడడం లేదు. మురుగు తొలగక, రోడ్లు లేక, ఫ్లోరైడ్ నీటితో స్థానికులు సతమతమవుతున్నారు. శివారు ప్రాంతం కావడంతో పందుల సంచారం అధికంగా ఉంది. మురుగునీరు ఇళ్ల ఆవరణలు, ఖాళీ స్థలాల్లో నిలిచిపోతుంది. దీంతో దోమలు పెరిగిపోయి రాత్రి వేళ కంటిమీద కునుకు ఉండటం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. పేరుకు మంచినీటి పథకం ఉన్నా కుళాయిలు లేక పోవడంతో నీరు సరిగా రావడం లేదని, బోర్లలో వచ్చే ఫ్లోరైడ్ నీటినే తాగాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో అధికంగా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలవారే నివసిస్తున్నారు. గత పాలకులు ఇంటింటికి సాగర్ జలాలు సరఫరా చేస్తామంటూ కాలనీ పక్కనే ట్యాంకు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అది పూర్తికాకపోవడంతో తమ ఇక్కట్లు తీరలేదని వాపోతున్నారు. ఈ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిని వివరణ కోరగా.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

కాశిరెడ్డినగర్ మూడో వీధిలో రోడ్డుపై నిలిచిన మురుగు నీరు

దోమలు విజృంభిస్తున్నాయి

కాశిరెడ్డినగర్‌లో పేరుకు కొన్ని చోట్ల సీసీరోడ్లు నిర్మించినా సైడ్ కాలువలు ఏర్పాటు చేయలేదు. మట్టి రోడ్లు అధికంగా ఉండటం వల్ల చిన్న పాటి వర్షానికే నీళ్లు, మురుగు చేరి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రాత్రివేళ దోమలతో అవస్థలు పడుతున్నాం. ఫాగింగ్ చేయడం పూర్తిగా మర్చిపోయారు. మున్సిపల్ అధికార్లు స్పందించి సమస్యలను పరిష్కరించాలి. – శ్రీరామ్, స్థానికుడు

అన్ని వర్గాలకూ ప్రభుత్వ పథకాలు

కనిగిరి, న్యూస్‌టుడే: అన్ని వర్గాల వారికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కనిగిరి, పామూరు, సీఎస్ పురం మండలాలకు చెందిన మత్స్యకారులు స్థానిక అమరావతి మైదానంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో చాలా చోట్ల నీటి వనరులు ఇతరులు గుప్పెట్లో ఉన్నాయని, వాటిని మత్స్యకారులకు అప్పగించి చేపలను పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైకాపా తప్పిదం వల్ల కొన్ని ఇతరుల గుప్పెట్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే కొన్ని చెరువులను మత్స్యకారులకు అప్పగించామన్నారు. మిగతా వాటి సమస్యలు పరిష్కరించి మత్స్యకారులు, గిరిజనులకు అప్పగిస్తామన్నారు. తెదేపా నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు. సుపరి పాలనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలోని మాచవరంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

▶ హనుమంతునిపాడు: మండలంలోని పాపిరెడ్డిపల్లి, మంగంపల్లి గ్రామాల్లో శుక్రవారం తెదేపా నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు మురహరి నరసయ్య, మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో తేడాలొద్దు

సి.ఎస్.పురం: మండలంలోని కార్డుదారులకు చౌకదుకాణాల డీలర్లు నిత్యావసరాలను సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్ భూపతితో కలిసి ఆయన శుక్రవారం డీలర్ల సమావేశం నిర్వహించారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ప్రతి నెలా వారి ఇంటి వద్దకెళ్లి సరకులు అందించాలని ఆదేశించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు పంపిణీ చేయాలని సూచించారు. అలసత్వం వహించినా, సజావుగా పంపిణీ చేయకపోయినా అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తూకంలో తేడాలు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీనియర్ సహాయకుడు కె.పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం

పది, ఇంటర్, డిగ్రీ, పీజీ చదివిన కొందరు యువత పలు కారణాలతో ఇళ్ల వద్దే ఖాళీగా ఉంటున్నారు. ఏదో ఒక పనిచేసి కుటుంబానికి అండగా నిలవాలని ఉన్నా.. అవకాశాలు లేక ఆగిపోతున్నారు. వారు చదివిన సంప్రదాయ కోర్సులు ఆయా కంపెనీల అవసరాలకు తగిన విధంగా లేకపోవడమూ మరో కారణంగా నిలుస్తోంది. అలాంటి వారందరికీ కంప్యూటర్, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తే వారు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందే వీలుంది. ఈ కోవలో కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్కిల్‌హబ్ సెంటర్ (నైపుణ్యాభివృద్ధి సంస్థ) ఏర్పాటు చేశారు. ఇందులో యువతకు ఉచితంగా కంప్యూటర్ బేస్డ్ శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

కొండపి స్కిల్‌హబ్ సెంటర్‌లో కంప్యూటర్ శిక్షణలో పాల్గొన్న యువత

15 మందికి ఉద్యోగాలు వచ్చాయి

కొండపిలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలో ఇప్పటికి ఒక బ్యాచ్ పూర్తయింది. ప్రస్తుతం రెండో బ్యాచ్ శిక్షణ పొందుతున్నారు. మొదటి విడతలో 25 మంది శిక్షణ పొందగా.. అందులో 15 మంది ప్రైవేటు ఉద్యోగాలు సాధించారు. కంప్యూటర్ కోర్సుల్లో ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్ తదితర ప్రాథమిక కోర్సులపై తర్ఫీదు ఇస్తున్నారు. డిగ్రీ పూర్తిచేసిన తాను ప్రైవేటు ఉద్యోగమైనా సాధించేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ శిక్షణకు హాజరవుతున్నట్లు జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన యువతి వై.మానస తెలిపారు. వర్ధినేనివారిపాలేనికి చెందిన మరో యువతి వై.అనిత మాట్లాడుతూ.. డిగ్రీ చదివిన తాను ప్రభుత్వం కల్పించిన ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకుంటానని చెప్పారు.

యువత సద్వినియోగం చేసుకోవాలి

చదువుకొని ఖాళీగా ఉన్న యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ హబ్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 78 రోజులపాటు కంప్యూటర్ అంశాలపై తర్ఫీదు ఇస్తాం. 75 శాతం హాజరు ఉంటేనే కోర్సు పూర్తిచేసినట్లు ధ్రువపత్రాన్ని సైతం అందజేస్తాం. మూడో బ్యాచ్ ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించనున్నాం. ఈ అవకాశాన్ని పది, ఇంటర్, డిగ్రీ చదివిన యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి.

-అనూష, నైపుణ్య శిక్షణ కోఆర్డినేటర్

ఆర్టీసీ బస్టాప్ వినియోగంలోకి తెస్తాం

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరులోని ఆర్టీసీ బస్టాప్‌ను వాడుకలోకి తీసుకొస్తామని రీజనల్ మేనేజర్ జి.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన దీనిని సందర్శించారు. ఈ నెల 21 నుంచి ఒంగోలు, కందుకూరు, కావలి, కొండపి మార్గాల్లో ప్రయాణించే పల్లెవెలుగు, ఇతర ఎక్స్‌ప్రెస్ బస్సులు కేవలం ఆర్టీసీ బస్టాప్‌లో మాత్రమే నిలుపుదల చేయనున్నట్లు చెప్పారు. ప్రధాన సెంటర్లలో ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు అనుమతులు లేవన్నారు. ప్రయాణికులు బస్టాప్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ బి.ఫణికుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా నారాయణస్వామి గ్రామోత్సవం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాత్రి స్వామివారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి, సమేత విష్ణుమూర్తి విగ్రహాలను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తుల విగ్రహాలను ట్రాక్టర్‌పై తీసుకొచ్చి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ కుంభ హారతి ఇచ్చారు. సీఐ ఎం.భీమానాయక్, ఎస్సై టి.కిషోర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి జీవీ అరవింద, తెదేపా నాయకులు పూజలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ కె.చిన్న ఆదినారాయణ, సిబ్బంది పర్యవేక్షించారు.

ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

560 పొగాకు బేళ్ల తిరస్కరణ

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం 159 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 957 బేళ్లను తీసుకురాగా.. 798 కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ. 280, కనిష్ఠ ధర రూ. 160, సరాసరి ధర రూ.197 పలికినట్లు వేలం కేంద్ర నిర్వాహకుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ▶ కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో శుక్రవారం 401 పొగాకు బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్‌బాబు తెలిపారు. జోర్లు పరిధిలోని నెన్నూరుపాడు, మూగచింతల, గుర్రపడియ, చతుకుపాడు, కె.అగ్రహారం తదితర గ్రామాలకు చెందిన రైతులు 1,223 బేళ్లను అమ్మకానికి తీసుకువచ్చారు. అందులో 822 బేళ్లు కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.160 పలికిందన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని కనిగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు అన్నారు. మండలంలోని అంబవరం, డీజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఆయన విద్యార్థులకు డెంగీ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. గృహ పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గృహాల్లో ఉండే నీటి తొట్లెలు, డ్రమ్ములు, టైర్లు, ఖాళీ కొబ్బరి బొండాల్లో డెంగీ కారక దోమలు ఉంటాయని పేర్కొన్నారు. జ్వరం సోకిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉప వైద్య మెడికల్ అధికారి ప్రసాదరెడ్డి కుష్ఠు వ్యాధి నివారణ గురించి తెలియజేశారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ శోభారాణి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా.. అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంతో కేవలం ఏడుగురితో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభించి మమ అనిపించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో చేతి పంపుల మరమ్మతులు, తాగునీటి పైపుల వివరాలను ఆయా పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని సూచించారు. పది పంచాయతీల నుంచి కార్యదర్శులు సమావేశానికి రాకపోవడంతో సమస్యలు విన్నవించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఎంపీడీవో జయమణి మాట్లాడుతూ.. ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై చర్చించాలన్నారు. ఈవోపీఆర్డీ పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల భద్రతకు డ్రోన్‌తో నిఘా

కనిగిరి: బాలికల భద్రతకు డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేసినట్లు సీఐ షేక్ ఖాజావలి తెలిపారు. పట్టణంలోని ఎమ్మెస్సార్ మహిళా జూనియర్ కళాశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లో శుక్రవారం 'స్త్రీ, ఐ ప్రహరా' ప్రాజెక్టులో భాగంగా డ్రోన్ కెమెరాతో నిఘా నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. విద్యార్థినుల భద్రతే ప్రధాన లక్ష్యమన్నారు. బాలికలపై వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

వాసవీ మాతకు ఆషాఢం సారె

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు ఆషాఢమాసం సారెను సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక షిర్డీ సాయిబాబా దేవస్థానం నుంచి మహిళలు మేళతాళాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెండు ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారి సారెతో ఆర్యవైశ్య మహిళలు

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపోకు వెళ్లే మార్గంలో విద్యుద్దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. -ప్రయాణికులు
✓: వెంటనే పరిశీలించి లైట్లు ఏర్పాటు చేస్తాం. - సయానాబేగం, డిపో మేనేజర్

?: ముండ్లమూరు మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ వెళ్లే రోడ్డు తారుదేలిపోయి గుంతలు ఏర్పడి రాళ్లు బయటపడ్డాయి. రాకపోకల సమయంలో చాలా కష్టాలు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. -గ్రామస్థులు
✓: ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. - వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ

?: కురిచేడు పంచాయతీ పేరంబొట్లపాలెంలో యల్లమ్మ అమ్మవారి ఆలయ వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. -రమేష్, స్థానికుడు
✓: రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - కృష్ణయ్య, సర్పంచి

-న్యూస్‌టుడే, కనిగిరి, ముండ్లమూరు, కురిచేడు

విద్యుత్తు లైన్లకు మరమ్మతులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని బొద్దికూరపాడులో విద్యుత్తు లైన్లు సరిగా లేవు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల సమీపాన తీగలు తక్కువ ఎత్తులోనే వేలాడుతూ ప్రమాదాలకు నెలవుగా మారాయి. ఈ విషయమై ఇటీవల ఈనాడులో చిత్ర కథనం ప్రచురితం కావడంతో విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. దర్శి ఈఈ పి.శ్రీనివాసులు, ఏఈ రామకృష్ణారెడ్డి సూచనలతో శుక్రవారం సిబ్బంది అక్కడి విద్యుత్తు లైన్లలో లోపాలను సరిచేశారు.

స్పందనకు వందనం

కాలువల్లో పూడికతీత

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈవోపీఆర్డీ రమేష్ తెలిపారు. గిరిజన కాలనీలు మురికికూపాల్లా మారడంపై గత సోమవారం 'ఈనాడు'లో 'శివారు కాలనీలు..వీడని సమస్యలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆయన. శుక్రవారం సిబ్బందితో సోమరాజుపల్లి పరిధిలోని అప్పాపురం, ఆవులవానిపాలెం ప్రాంతాల్లో పర్యటించి కాలువలను శుభ్రం చేయించారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

హనుమంతునిపాడు: సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాధవరావు సూచించారు. శుక్రవారం హెచ్‌ఎంపాడు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు వీటిపై అవగాహన కల్పించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై వివరించారు. బాల్యవివాహాలు ప్రోత్సహించరాదని.. ఎక్కడైనా జరిగితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్లు లాటరీలో మీకు బహుమతులు వచ్చాయని, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు చెప్పాలన్నారు. మోసాలకు పాల్పడినా, గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించినా.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రిన్సిపల్ అంజమ్మ, ఉపాధ్యాయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

▶ వెలిగండ్ల: అవసరమున్నంత వరకే సెల్‌ఫోన్ వినియోగించుకోవాలని ఎస్సై కృష్ణపావని తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సెల్‌ఫోన్ వాడకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో ఫొటోలు, సమాచారం పోస్ట్ చేయవద్దన్నారు.

నీళ్లు.. అందక కన్నీళ్లు

న్యూస్‌టుడే, దొనకొండ

బిందె నీటికోసం నానా కష్టాలు పడుతున్నా తమను పట్టించుకున్నవారే లేరని దొనకొండ మండలంలోని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. 20 సంవత్సరాల నుంచి నీరు అందక ఫ్లోరైడ్ నీటినే తాగి అనారోగ్యంతో బాధపడుతున్నారు. మండలంలోని చందవరం-1 చెరువును 1982లో 885 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నిర్మించారు. ప్రస్తుతం నీరు ఏ గ్రామానికి ఎప్పుడు సరఫరా అవుతుందో తెలియని స్థితిలో ఉంది. మండలంలో 42 గ్రామాలు ఉన్నాయి. అందులో 26 గ్రామాలకు సరఫరా జరుగుతుందని అధికారులు చెప్పటమే తప్ప ఆచరణలో లేదు. అప్పటి పైపులైన్లు పూర్తిగా దెబ్బతినటంతో లీకులు ఎక్కువై వారాల తరబడి నీరు అందక బిందె నీటికోసం ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. భూగర్భ జలాలు సైతం అడుగంటి పోవటంతో చేతి పంపులు, డీప్‌బోర్లలోనూ నీరు రావడం లేదు.

సిద్ధాయపాలెంలో డీప్‌బోరు నీరు పట్టుకుంటున్న మహిళలు

వచ్చినా అంతంతమాత్రంగానే..

దొనకొండ మండలంలోని పెద్దగుడిపాడు, చిన్నగుడిపాడు, పెద్దన్నపాలెం, ఎన్‌ఎన్‌పల్లి, దొనకొండ గ్రామాల్లో ట్యాంకులు కూలిపోయాయి. తాత్కాలికంగా ఆ గ్రామాలకు రెండు కుళాయిలు ఏర్పాటు చేశారు. వాటి నుంచే వచ్చే నీటి ధార పది ఇళ్లకు కూడా సరిపోక వేరే ప్రాంతాలకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. కొచ్చెర్లకోట, రాగమక్కపల్లి, పుల్లాయపల్లి, వీరేపల్లి, వద్దిపాడు, రుద్రసముద్రం, సంగాపురం, కలివెలపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు సైతం పనిచేయటం లేదు. ట్యాంకర్ నీరు సరఫరా చేస్తున్నా అవి సరిపోక ఇంకా పెంచాలని వేడుకుంటున్నారు. నిధులు మంజూరుచేసి నూతన పైపులైను, ట్యాంకులు నిర్మిస్తే సమస్య తీరుతుందని ప్రజలంతా కలిసి చెప్పినా పట్టించుకున్నవారు లేరు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. మండలంలో నీటి సమస్య లేకుండా ఉండాలంటే రూ.60 కోట్లు నిధులు అవసరం అవుతుందన్నారు. పైపులైన్ల మరమ్మతులకు ఎక్కువ సమయం పడుతున్నందువల్ల సమయానికి నీరు అందించలేకపోతున్నామన్నారు. నిధులు మంజూరైతే తాగునీటి సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు వేతన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం ఎంఈవో శ్రీనివాసులును కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులుగా నమోదు చేయాలన్నారు. సింగరాయకొండ సుందరనగర్ గిరిజన కాలనీలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు మంజూరయ్యేలా ఉన్నతాధికారులకు నివేదిక అందజేయాలన్నారు. పి.శ్రీనివాసరావు, ఆర్.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అజయ్‌కుమార్‌చౌదరి, మాలీరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

సి.ఎస్.పురం, పామూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎంతో కృషిచేశారని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, పి.కోటిరెడ్డి తెలిపారు. సి.ఎస్.పురం మండల ఉప్పలపాడు ప్రాథమికోన్నత, పామూరు మండలం వీరభద్రాపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సన్మానం శుక్రవారం ఆయా పాఠశాలల్లో నిర్వహించారు. సర్పంచి జయమ్మ, సి.ఎస్.పురం సొసైటీ ఛైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బి.సుధాకరరెడ్డి, షేక్ నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

వానొచ్చె.. వ్యర్థాలు తెచ్చె!

న్యూస్‌టుడే, మర్రిపూడి, సీఎస్‌పురం

చిన్నపాటి జల్లులకే మురుగునీరు పలు గ్రామాల్లో రోడ్డెక్కుతోంది. మండల కేంద్రమైన మర్రిపూడిలో కొన్ని నెలలుగా పారిశుద్ధ్య పనులు చేయించిన దాఖలాలు లేకపోవటంతో కాలువలు చెత్తా, చెదారంతో నిండిపోయాయి. స్థానిక నడిగడ్డ వీధిలోని కాలువలో మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. ఇతర వీధుల్లోను నీరు నిలిచి అధ్వానంగా మారుతున్నప్పటికీ అధికారులు చర్యలు చేపట్టలేదని స్థానికులు వాపోతున్నారు. పడమర బజారులోని కాలువలో ప్లాస్టిక్ డబ్బాలు, చెత్తాచెదారం చేరాయి. గురువారం రాత్రి కురిసిన వర్షానికి పడమర బజారులోని మహాలక్ష్మీ అరుగు సమీపంలోని కాలువలపై ఉన్న కల్వర్టు వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడంతో నీరంతా రోడ్డుపైకి చేరి అపరిశుభ్రంగా మారింది. ఉదయాన్నే మురుగునీటిలోనే రాకపోకలు సాగించాల్సి వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి నాయుడు దృష్టికి తీసుకెళ్లగా.. కాలువలు పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తామని తెలిపారు.



మర్రిపూడి పడమర బజార్‌లో రోడ్డుపై నిలిచిన ప్లాస్టిక్ వ్యర్థాలు

సీఎస్‌పురంలోని ప్రధాన రహదారిపై..

సి.ఎస్.పురంలోని బొడ్డురాయి వద్ద ప్రధాన రహదారిపై శుక్రవారం కురిసిన కొద్దిపాటి వర్షానికే బురద నిలిచిపోయింది. ఏనిమెట్ట వీధిలో మురుగు కాలువలు లేకపోవడం, ఉన్నా సరిగా లేకపోవడం, పూడికలు తొలగించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. వర్షం కురిసినప్పుడల్లా ఇక్కడ బురద, వర్షానికి కొట్టుకు వచ్చిన చెత్తాచెదారం, చిన్న రాళ్లు వంటివి ఉంటున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి

పామూరు, న్యూస్‌టుడే: కనిగిరిలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు డిమాండ్ చేశారు. మండలంలో బర్లీ పొగాకు రైతు సమస్యలపై రైతు సంఘం బృందం శుక్రవారం కోడిగుంపల, రజాసాహెబ్‌పేట, అయ్యవారిపల్లి, బోడవాడ గ్రామాల్లో పర్యటించింది. పొగాకు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో సుమారు వెయ్యి క్వింటాళ్ల రైతుల వద్ద బర్లీ పొగాకు ఉన్నట్లు తెలిపారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకుడు మాల్యాద్రి పాల్గొన్నారు.

ప్రయాణికులకు కుర్చీల ఏర్పాటు

కనిగిరి, న్యూస్‌టుడే: ఆదాయంలో మేటిగా ఉన్న కనిగిరి ఆర్టీసీ డిపో గత వైకాపా పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.21 కోట్ల విలువ చేసే 51 నూతన బస్సులు ఏర్పాటు సమకూర్చింది. వీటితో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు రూ.2 లక్షల విలువ చేసే 15 సోఫా కుర్చీలు శుక్రవారం ఏర్పాటు చేశారు. వీటితో పాటు 7 ఫ్యాన్లు, నాలుగు సీసీ కెమెరాలు, ప్రయాణికుల దాహం తీర్చేందుకు దాతల సహకారంతో రూ.1 లక్ష విలువ చేసే కూలర్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సయానాబేగం తెలిపారు. ప్రయాణికుల తమ సమస్యలు తెలిపేందుకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశామన్నారు.

అవీ... ఇవీ.. అన్నీ..

ఇంటింటా చెత్త సేకరణ తప్పనిసరి

పొన్నలూరు: తడి, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. శుక్రవారం పొన్నలూరు, సింగరబొట్లపాలెం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అయిదు వేల జనాభా ఉన్న గ్రామాల్లో చెత్త సేకరణకు 1 ఆటో, 4 రిక్షాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటింటికీ తిరిగి రోజూ చెత్త సేకరిస్తున్నారా.. లేదా.. అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

▶ పీసీపల్లి: గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలని ఎంపీడీవో హనుమంతరావు సూచించారు. మండలంలోని గుదేవారిపాలెంలో అధికారులతో కలిసి పర్యటించారు. డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సర్పంచి శాంసన్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని నాగంబొట్లపాలెంలో మీసాల నాగ మల్లేశ్వరరావుకు చెందిన ఆవు శుక్రవారం వేకువజామున పిడుగు పడడంతో మృతి చెందింది. ఒంగోలు జాతికి సంబంధించినది కావడంతో తమకు నష్టం వాటిల్లిందని యజమాని వాపోయారు.

హామీలు అమలు చేసేలా పోరాటం

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ పేరుతో శుక్రవారం జరిగిన వైకాపా విస్తృతస్థాయి సమావేశం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌లపై విమర్శలతోనే ముగిసింది. వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల, ఆ పార్టీ నాయకులు కె.నాగేశ్వరరావు, బి.బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ తదితరులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

▶ మర్రిపూడి: కార్యకర్తలకు వైకాపా అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సురేష్ అన్నారు. శుక్రవారం మర్రిపూడిలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీలు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేలా పోరాటం చేస్తామన్నారు.

రహదారి.. కోసుకుపోయి

వర్షంతో రహదారి కోతకు గురై ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. కురిచేడు నుంచి పేరంబొట్లపాలెం వెళ్లే రహదారిలో శుక్రవారం ఈ పరిస్థితి నెలకొంది. కురిచేడు నుంచి గొల్లపాలెం, కాటంవారిపల్లె మీదుగా పేరంబొట్లపాలెం మార్గంలో భారీ వర్షానికి రహదారి పలుచోట్ల కోతకు గురైంది. ఏడేళ్లుగా ఆ రోడ్డు నిర్మాణం ఆగిపోయి రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కోతకు గురవడంతో వాహనచోదకులకు మరింత ఇబ్బందికరంగా మారిందని నాలుగు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ శాఖ జేఈ శ్రీనివాసరెడ్డిని వివరణ కోరగా.. ఇటీవల రహదారిని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తారు రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. –న్యూస్‌టుడే, కురిచేడు

పారిశుద్ధ్య కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

కనిగిరి, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి మూడో రోజుకి చేరింది. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. సీఐటీయూ నాయకుడు కేశవరావు మాట్లాడుతూ.. జనాభాకు తగ్గట్టుగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు లక్ష్మయ్య, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు

(c) eenadu

ఒంగోలు

• ఒంగోలు • సంతనూతలపాడు

సమస్యలు విన్నాం.. పరిష్కరిస్తాం

బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో ఒంగోలు-మార్కాపురం ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. ఆర్టీసీ డీపీటీవో జి.సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు డిపోల్లో 524 బస్సులుండగా వీటిలో 34శాతం మేరకు 164 కొత్త బస్సులను తీసుకువచ్చినట్లు వివరించారు. డిపో మేనేజర్ జి.శ్రీనివాసరావు, ఏవో ఓ.శ్రీనివాసరావు, ఏవో హెపీస్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి తెదేపా'లో భాగంగా ఒంగోలు నగరంలోని 11, 13వ డివిజన్‌లోని రైలుపేట, క్లౌపేట, కబాడీపాలెం ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, యక్షం తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

దొడ్డవరప్పాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

మద్దిపాడు, న్యూస్‌టుడే: చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ శుక్రవారం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొడ్డవరప్పాడులో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి అడకా స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందాల అమలుకు కార్మికుల డిమాండు

కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఒంగోలుతోపాటు మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, పొదిలి, దర్శి, చీమకుర్తి పట్టణాల్లో కార్మికులు సమ్మెలో ఉన్నారు. ఇంజినీరింగ్ కార్మికులు ఈనెల 12 నుంచి, పారిశుద్ధ్య కార్మికులు మూడు రోజులుగా విధుల బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. నగరంలో 681 మంది కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు, 150 మంది కొవిడ్ సమయంలో విధుల్లో చేరినవారు సమ్మెలో ఉండగా, రెగ్యులర్ కార్మికులు 85 మంది, రాత్రి శానిటేషన్ కోసం జీవీఎం నియమితులైన 15 మంది విధులకు హాజరవుతున్నారు. వారితో ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి, సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నంబర్ 36 ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో జరిగిన ఒప్పందాలను అమలు చేయాలన్నారు. సాధారణ కార్మికులకు రూ.21 వేలు, స్కిల్డ్ వర్కర్లకు రూ.24 వేల వేతనం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహం, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమ్మెపట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా సీటు నాయకులు పి.వెంకట్రావు కోరారు. మున్సిపల్ కార్మికులు శుక్రవారం చీమకుర్తిలో పురపాలక సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించగా ఆయన మాట్లాడారు. యూనియన్ నాయకులు పి.ఏడుకొండలు, పి.పద్మ, ఇ.నాగయ్య, బి.ఏడుకొండలు, పిచ్చయ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇళ్లపైనే ఆశ.. బిల్లులందక నిరాశ

❖ 2014-19 మధ్య బకాయిలు రూ.5.88 కోట్లు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

పేదల సొంతింటి కలను నిజం చేయాలని 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన వారికి పక్కా గృహాలను మంజూరు చేసింది. అప్పట్లో చేపట్టిన గృహ నిర్మాణాలకు సంబంధించిన బిల్లులను 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపి వేసింది. బిల్లులు విడుదల చేయకుండా ఆయిదేళ్లూ లబ్ధిదారులకు మొండి చేయి చూపింది.

❖ **కూటమి ప్రభుత్వ సర్వేతో కదలిక**

సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకున్నవారికి 2014 నుంచి 2019 మధ్య ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద అప్పటి తెదేపా ప్రభుత్వం ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 16 వేల పక్కాగృహాలను మంజూరు చేసింది. అందుకు ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు; ఎస్సీ, ఎస్టీలకు రూ.2.50 లక్షల చొప్పున యూనిట్ విలువగా నిర్ణయించారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే నాటికి నాలుగు దశల్లో బిల్లులు చెల్లించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒంగోలు 1,216; సంతనూతలపాడు 3,215 పక్కాగృహాలకు సంబంధించి నేటికీ పలు దశల్లో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సగానికి పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. అందుకు మొత్తం రూ.5.88 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. నిర్మాణ దశల వారీగా బిల్లులు అప్‌లోడ్ చేసినప్పటికీ అదే సమయంలో 2019 సార్వత్రిక ఎన్నికల ప్రకటన రావడంతో నిధుల విడుదల నిలిచిపోయింది. ఎన్నికల హామీలో భాగంగా అప్పటి గృహాలకు బిల్లులు చెల్లించాలని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గతేడాది అక్టోబర్, నవంబర్ నెలలో క్షేత్రస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో సర్వే చేయించారు. ప్రస్తుతం ఇళ్లు ఏ దశలో ఉన్నాయో యాప్‌లో అప్‌లోడ్ చేశారు. తద్వారా పెండింగ్ బిల్లులపై ప్రభుత్వానికి నివేదించారు. సర్వే ప్రక్రియ పూర్తయి ఎనిమిది నెలలు గడిచినా ఇంతవరకు నగదు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

ఒంగోలు కేశవరాజుకుంటలో నిర్మాణంలో ఉన్న ఓ పక్కాగృహం

❖ 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో పక్కా గృహాలు మంజూరై, బిల్లుల పెండింగ్ ఉన్న ఇళ్ల వివరాలు ఇలా..

మండలం	బిల్లులు రావాల్సి ఉన్న గృహాలు
ఒంగోలు	255
కొత్తపట్నం	961
మద్దిపాడు	720
సంతనూతలపాడు	849
చీమకుర్తి	753
నాగులుప్పలపాడు	893

ఔషధ దుకాణాల్లో తనిఖీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని పలు ఔషధ దుకాణాల్లో శుక్రవారం ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఒంగోలు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. తగిన చీటీ లేకుండానే కొన్ని దుకాణాల్లో ప్రమాదకరమైన ఔషధాలు విక్రయిసున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు చేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మద్దిపాడు, న్యూస్‌టుడే: విద్యుత్ లైన్లలో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్తు శాఖ ఏఈ చెన్నారెడ్డి ఆదివారం తెలిపారు. 33కేవి నూతన విద్యుత్ లైన్ నిర్మాణం, ఇండస్ట్రియల్ ఫీడర్‌లో విద్యుత్తు లైన్‌లకు అవరోధంగా ఉన్న చెట్లు తొలగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం గం.07-00ల నుంచి సాయంత్రం గం.03-00ల వరకు వెల్లంపల్లి, కొలచనకోట, గుండ్లాపల్లి, గార్లపాడు, ఘడియాపూడి, బూరేపల్లి గ్రామాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అసౌకర్యానికి వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

చీమకుర్తి: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా చీమకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాలకు ఈనెల 19న శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సహాయక ఇంజినీర్ చంద్రశేఖర్ రావు తెలిపారు. పట్టణంలోని జవహర్ ఆసుపత్రి, బంగారమ్మ తోపు, దిన్నేపురం, నవాబు పేట, ఇసుకవాగు కేంద్రం, గంగవరం రోడ్డు తదితర ప్రాంతాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

అడిగిన సమాచారం వెంటనే ఇవ్వండి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలు అడిగిన సమాచారాన్ని సకాలంలో అందించాలని ఏపీఎం ఐపీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.జెన్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని ఏపీఎంఐపీ క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి దీనిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాచారం కోరే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందన్నారు. దాన్ని బాధ్యతగా స్వీకరించి కోరిన సమాచారం వెంటనే ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

శాకంబరి.. కన్యకాపరమేశ్వరి

స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని శుక్రవారం శాకంబరి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళలు అమ్మవారిని కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు నేలబొట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

– న్యూస్‌టుడే, సంతనూతలపాడు

వాగు పొంగి... రాకపోకలు ఆగి

జులై మాసంలో కూడా వేసవిని తలపిస్తూ ఎండలతో అల్లాడిపోయిన ప్రజలకు శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో కొంత ఊరట లభించింది. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది. వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. గ్రామాల్లో రహదారుల వెంబడి వర్షపు నీరు నిలిచింది. కొత్తకోట వాగు పొంగి ప్రవహించడంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. –న్యూస్‌టుడే,నాగులుప్పలపాడు

ముగిసిన వైద్య శిబిరం

మద్దిపాడు: మండల పరిధిలోని బసవన్నపాలెంలో శుక్రవారం మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం మద్దిపాడు వైద్యులు ఆదినారాయణ పర్యవేక్షణలో కిమ్స్ జనరల్ విభాగం వైద్యులు 126 మందికి వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈఎన్‌టీ, కంటి విభాగం, జనరల్ విభాగంలో వైద్యులు ఆంజనేయులు, శ్రావణి చికిత్స చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ నాగరాజు, ఎఎన్ఎం మాధవి, ఎంఎల్‌హెచ్‌పీ జెస్సీరాణి, చంద్రమౌళి, గోవిందరావులు, లక్ష్మీనారాయణ, మండల జయంతిబాబు తదితర పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

క్లస్టర్ ఉపాధ్యాయ సమావేశాలకు పరిశీలకుల నియామకం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 150 క్లస్టర్లలో శనివారం జరగనున్న ఉపాధ్యాయ సమావేశాలకు పరిశీలకులను నియమిస్తూ డీఈవో ఎ.కిరణ్‌కుమార్ ఉత్తర్వులిచ్చారు. ఎంఈవోలు, డైట్ అధ్యాపకులు, కేజీబీవీ ప్రత్యేకాధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సీనియర్ హెచ్‌ఎంలకు ఈ బాధ్యత అప్పగించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 వరకు పాఠశాలలుంటాయి. అక్కడ పనిచేసే టీచర్లు సమావేశానికి హాజరవుతారు. విద్యాబోధన మెరుగ్గా చేపట్టడానికి అనుసరించాల్సిన విధానంలో చర్చిస్తారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మైనంపాడు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే:

?: ఎస్ఎన్‌పాడు మండలం, మైనంపాడు నుంచి చలప్పాలెం వెళ్లే మార్గంలో రహదారి వెంట వ్యర్థాలను పోయడంతో రాకపోకలకు వీలు కావడంలేదు. వీటిని తొలగించగలరు.
–శ్రీనివాసరావు, సంతనూతలపాడు.

✓:చెత్తాచెదారం అక్కడ వేయకుండా చూస్తున్నాం. పలు మార్లు తొలగించాం. పూర్తిస్థాయిలో తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
– రవికుమార్, పంచాయతీ కార్యదర్శి

మద్దిపాడు, న్యూస్‌టుడే:

?: మద్దిపాడు మండలం సీతారామపురం కోస్టాల్ గ్రామంలో నూతన కాలనీలో విద్యుత్తు మోటార్ ఆన్ ఆఫ్ స్విచ్ భూమికి రెండు అడుగుల ఎత్తులో ఉంది. చిన్న పిల్లలు, పశువులు ఆ మార్గంలో తిరుగుతుంటాయి. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మోటారు స్విచ్ బోర్డు ఎత్తుకు బిగించగలరు. సమాధానం: సిబ్బందిని పంపి స్విచ్ బోర్డు అందకుండా ఎత్తుకు అమర్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. – ఏఈ, చెన్నారెడ్డి, మండల విద్యుత్తు శాఖ, మద్దిపాడు.

?: మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామ పంచాయతీ స్టేట్ బ్యాంక్ వెళ్లే మార్గం గతుకుల గుంతలతో నిండిపోయింది. వర్షం వస్తే గుంతల్లో నీరు చేరి రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. ఈ మార్గాన్ని సీసీ రహదారిగా నిర్మించగలరు.
– షేక్ అబ్దుల్ రహిమాన్, మద్దిపాడు.

✓: పంచాయతీ అధికారులను సంప్రదించి తదుపరి వచ్చే నిధులతో సిమెంట్ రహదారిగా మార్పిస్తాం. - రవి, పంచాయతీ రాజ్ ఏఈ, మద్దిపాడు మండలం.

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే:

?: ఒంగోలు నగరంలో గద్దలగుంటలో కుక్కలు గుంపులుగా ఏర్పడి, పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. రోడ్డులో వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. – కోటేశ్వరరావు, ఒంగోలు

✓: కుక్కలకు టీకాలు, సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నాం. ఆ ప్రాంతంలోని వాటిని పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం.
– వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్.

చరవాణి టవర్‌లో మంటలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక కర్నూలురోడ్డులోని సరోజ్ మయూరి థియేటర్ వద్ద ఓ చరవాణి టవర్‌లో ప్రమాదవశాత్తూ శుక్రవారం మంటలు వ్యాపించాయి. టవర్‌కు అమర్చిన బ్యాటరీలో అధిక విద్యుత్తు వల్ల మంటలు అంటుకున్నట్లు స్థానికులు భావిస్తున్నారు. ప్రమాద విషయాన్ని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్ర జీఎంపీఎస్ కార్యదర్శి కిలారి పెద్ద బ్బాయ్ కోరారు. చీమకుర్తిలోని పంగులూరి క్రిష్ణయ్య భవనంలో శుక్రవారం జరిగిన మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సమావేశంలో పెద్దబ్బాయ్ ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. పూసపాటి వెంకట్రావు ప్రసంగిస్తూ వృత్తి అభివృద్ధి కోసం నిధులను ప్రభుత్వాలు వేరే అవసరాలకు మళ్లించడం భావ్యం కాదన్నారు. బి.రామ్మూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆర్.సురేష్, ఎం.శ్రీను, ఎస్.శ్రీను, ఎం.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య విద్యార్థుల ప్రతిభ

ఒంగోలునగరం: నాసా స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో స్థానిక లాయర్‌పేట శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థులు హాస్యశ్రీ, శివాని, అక్షర, సిద్ధార్థరుషి, నిరంజన్, మోక్షలక్ష్మి, హర్షిణి, పూర్ణ, సాజిత, పుష్కర ఈ ప్రాజెక్టులో భాగస్వాములైనట్లు ప్రిన్సిపల్ జోసెఫ్ తంబి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, సమన్వయకర్త జి.శ్రీనివాసరావు, డీన్‌బాలసుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపల్ శివపార్వతిపాల్గొన్నారు.

విద్యార్థులతో శ్రీచైతన్య స్కూలు ప్రతినిధులు

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఇండిపెండెంట్ డెలివరీ సెంటర్స్‌లో కనీస సౌకర్యాలు, పోస్ట్‌మాన్‌లకు వసతులు కల్పించాలని కోరుతూ.. ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్ట్‌మాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట తపాలా ఉద్యోగులు ధర్నా చేపట్టారు. డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌యూపీఈ ప్రకాశం సెక్రటరీ సిద్దయ్య మాట్లాడుతూ.. పోస్ట్‌మాన్లు అందరికీ డెలివరీకి ఈ బైక్‌లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్, రామాంజనేయులు, మోహన్‌రావు, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పోస్ట్‌మాన్‌లు

దోచేస్తున్నారు.. హడలెత్తిస్తున్నారు!

❖ **ఒంగోలు నగరంలో దొంగల హల్‌చల్**

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు ప్రజలను వరుస చోరీలతో బెంబేలెత్తిస్తున్నారు. బుధవారం రాత్రి స్థానిక రాజీవ్‌నగర్‌లో ఒకేసారి నాలుగు ఇళ్లలో చోరీలకు తెగబడ్డారు. అదేరోజు రాత్రి సత్యనారాయణపురంలో ఒక ఇంట్లో 208 గ్రాముల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ కేసుల్లో నిందితుల్ని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్న సమయంలోనే తాజాగా మామిడిపాలెం రెడ్డిహాస్టల్ సమీపంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పొదిలి బ్రహ్మం ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. రూ.55వేలు నగదు, ఉంగరంతో పాటు వెండి వస్తువులు అపహరించుకుని వెళ్లారు.

రాజీవ్‌నగర్‌లో దొంగలు చిందరవందర చేసిన బీరువాలోని వస్తువులు

ఆధారాలు, ఆనవాళ్లు దొరక్కుండా..

జిల్లాలోని ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే జిల్లా కేంద్రం ఒంగోలులో చోరీల సంఖ్య ఇటీవల కాలంలో బాగా తగ్గింది. ఇతరత్రా నేరాల సంగతి ఎలాగున్నా విజిబుల్ పోలీసింగ్‌తో చోరులు ఆగడాలకు పోలీసులు ముకుతాడు వేశారు. అదే సమయంలో జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో దొంగతనాలు పెరిగాయి. వాటిపై పోలీసులు సీరియస్‌గా దృష్టి సారించారు. ఈ క్రమంలో అనూహ్యంగా ఒంగోలులో వరస చోరీలు జరగటం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది. చేతులకు గ్లౌజులు, ముఖాలకు మాస్కులు, నెత్తికి టోపీలు ధరించి తమ ఆధారాలు, ఆనవాళ్లు దొరక్కుండా ఒకేరోజు ఒకేప్రాంతంలో నాలుగిళ్లు కొల్లగొట్టడం నగరంలో కలకలం సృష్టించింది.

కొత్తముఠాలు రంగంలోకి దిగాయా..

వరసగా చోరీలు జరగటం, అదీ పోలీసులకు ఆధారాలు లభించకుండా దొంగలు జాగ్రత్తపడటం చూస్తుంటే కొత్తముఠాలు రంగంలోకి దిగాయనే అనుమానిస్తున్నారు. ఈ తరహాలో నేరాలకు పాల్పడే ముఠాల గురించి పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇప్పటికే క్లూస్ టీమ్ బృందాలు ఆధారాల సేకరణ పనిలో నిమగ్నమయ్యాయి. జిల్లా కేంద్రంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్) సిబ్బందితో పాటు నగరంలోని మూడు లా అండ్ ఆర్డర్ స్టేషన్ల క్రైమ్ టీమ్స్ నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. వరస చోరీలకు పాల్పడుతున్న ముఠాలను పట్టుకునేందుకు ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు వెళ్తున్నట్లు కొందరు తెలిపారు.

క్లస్టర్ కేంద్రాలకు మధ్యాహ్న భోజనం బియ్యం

ఒంగోలు నగరం: మధ్యాహ్న భోజనం కోసం పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం ఇకపై స్కూల్ క్లస్టర్‌కు చేర్చడం జరుగుతుందని డీఈవో ఎ.కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో నిర్వహించిన వెబ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

సమగ్ర మంచినీటి పథకానికి డీపీఆర్ తయారీ

చీమకుర్తి : చీమకుర్తి పట్టణానికి రామతీర్థం జలాశయం నుంచి నేరుగా తాగు నీరు అందించేందుకు రూ.73 కోట్లతో ప్రతిపాదించిన సమగ్ర మంచి నీటి పథకం నిర్మాణం కోసం ప్రస్తుతం డీపీఆర్ తయారు చేసే పనులు జరుగుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఒంగోలు నేరవిభాగం: రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన ఒంగోలు - కొత్తపట్నం రహదారిలోని రైల్వే ఓవర్‌బ్రిడ్జి వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. ఎదురుగా వస్తున్న లారీ, ఆటోను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటో నుజ్జునుజ్జుకాగా డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

మహిళ మెడలో గొలుసు అపహరణ

ఒంగోలు నేరవిభాగం: మహిళ మెడలో నుంచి గొలుసు అపహరించుకుని వెళ్లిన సంఘటన ఒంగోలులో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానిక మంగమూరురోడ్డులోని మోర్ సూపర్‌మార్కెట్ ఎదురు సందులో మహిళ ఒకరు రాత్రి తొమ్మిది గంటల సమయంలో నడిచివెళ్తున్నారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై అనుసరించిన ఆగంతకులు ఆమె మెడలో ఉన్న గొలుసును లాక్కుని ఉడాయించారు. బాధితురాలు కేకలు వేసినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే నిందితులు పరారయ్యారు. బాధితురాలు ఇంటికి వెళ్లి కుటుంబీకులకు ఈ సమాచారం తెలియజేశారు. వారిద్వారా సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. బాధితురాలి నుంచి సమాచారం సేకరించారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

ప్రేమ పేరిట మోసం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: ప్రేమిస్తున్నానంటూ ఓ యువకుడు ఓ అమ్మాయిని ముగ్గులోకి దించి గర్భవతి చేసిన ఘటన కొత్తపట్నం మండలంలో జరిగింది. ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపట్నం మండలానికి చెందిన నవీన్ రెడ్డి (29) ట్రాక్టర్ డ్రైవర్ పని చేస్తుంటాడు. ఓ గ్రామానికి చెందిన, కూలీ పనులకు వెళ్లే బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి గర్భవతిని చేశాడు. కడుపు నొప్పితో బాధపడుతుండటంతో తల్లిదండ్రులు ఆ బాలికను ఒంగోలులోని ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించగా రెండు నెలల గర్భవతిగా వైద్యులు పేర్కొన్నారు. దీనిపై కొత్తపట్నం పోలీసు స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ఇలా.. ఇక్కట్లు తొలగేదెలా..

న్యూస్‌టుడే, మద్దిపాడు:

కొద్దిపాటి వర్షం పడినా చాలు డివిజన్ పరిధిలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లాలంటే విద్యార్థులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది.

మోకాళ్లలోతు నీళ్లలో..

గురువారం రాత్రి కురిసిన వర్షంతో మద్దిపాడు మండల కేంద్రంలో విద్యార్థులు శుక్రవారం ఉదయం మోకాళ్ల లోతు నీళ్లలో తరగతి గదులు చేరుకోవాల్సి వచ్చింది. అందమైన విశాల గదులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, మానసిక ఉల్లాసం పెంపొందించడానికి క్రీడా మైదానం నిర్మించారు. కానీ వీటన్నింటినీ వినియోగించుకునే విద్యార్థులు విద్యాలయంలోకి రావడానికి సరైన మార్గం ఏర్పాటుచేయడం విస్మరించారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలో..

దాదాపు 700కుపైగా విద్యార్థులు

మద్దిపాడు మండల కేంద్రంలో 500 మందికి పైగా విద్యార్థులతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 200 మందికి పై చిలుకు విద్యార్థులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులతో పాటు, ఇటీవల క్రీడా మైదానం లెవలింగ్ చేయడం వల్ల పాఠశాలలోకి వెళ్లే దారి బాగా లోతట్టు ప్రాంతంగా మారింది, ఎప్పుడూ చిన్నపాటి వర్షం పడినా విద్యార్థులతోపాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది నీళ్లలో తడుస్తూ అవస్థలు పడుతూ పాఠశాలలోకి వెళ్లాల్సి వస్తోంది. లేదంటే ఆ రోజు సెలవు ప్రకటించాల్సిందే..

❖ గురువారం రాత్రి కురిసిన వర్షానికి నీరంతా పాఠశాలకు వెళ్లే దారిలో నిలిచిపోయింది. ఓ ఉపాధ్యాయురాలు నీటిలో జారి పడటంతో విద్యార్థులు ఆమెను క్షేమంగా కార్యాలయానికి చేర్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల, కళాశాల వెళ్లే దారిని నూతనంగా నిర్మించి ఇక్కట్లు తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కె.పల్లెపాలెం పాఠశాల పరిశీలన

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలం కె.పల్లెపాలెం గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ స్కూల్‌ను డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వర రావు శుక్రవారం పరిశీలించారు. మండల ప్రజా పరిషత్ ప్రాథమికను 10వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయాలని గ్రామస్థులు కలెక్టరేట్‌లో మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో కలెక్టర్ ఆదేశాలు మేరకు.. హైస్కూలుకు ఏర్పాటు చేయడానికి వసతులు ఉన్నాయో లేవో పరిశీలించారు. గతంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలగా ఉండేదని, అయితే 2009 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ మాట్లాడుతూ.. హై స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి పద్మావతి, ఎంపీటీసీ నరసింహారావు, శ్రీనివాసరావు, స్కూల్ ఛైర్మన్ పిన్ని దేవప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో.. డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు

(c) eenadu

వారసులకూ వర్తింపు

మరో 25,653 మందికి అన్నదాత- సుఖీభవ

సంగం, న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజనకు ఇప్పటికే జిల్లాలో 1,99,425 కుటుంబాలు ఎంపికవగా- తాజాగా మరో 25,653 మందికి ప్రయోజనం కలిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరంతా మృతి చెందిన రైతు కుటుంబాల్లోని వారసులు కావడం గమనార్హం. ఈ పథకాల ద్వారా ఏటా రూ. 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. పీఎం కిసాన్ పథకం ద్వారా మూడు విడతల్లో రూ. రెండు వేల చొప్పున లభించే రూ. 6వేల సాయానికి తోడు.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 14వేలు జమ చేయనుంది. తొలి రెండు విడతల్లో రూ. అయిదు వేల చొప్పున.. మూడోసారి రూ. నాలుగు వేల మేర అందించనున్నారు.

ప్రక్రియ మొదలు.. తాజా ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా ఇప్పటికే జిల్లాలో ప్రక్రియ మొదలైంది. వ్యవసాయ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా మృతి చెందిన రైతు కుటుంబాల్లోని వారసులకు లబ్ధిని అందించే చర్యలు మొదలుపెట్టారు. 26,653 రైతు కుటుంబాల్లోని వారసుల పేరుపైకి మ్యుటేషన్ ద్వారా భూ దస్త్రాలు మార్చనున్నారు. అత్యవసరంగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్న ఆదేశాలు జారీ అయ్యాయి.

> జిల్లా వ్యాప్తంగా 38 మండలాల్లో ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల సంఖ్యను పరిశీలిస్తే.. 8,495తో పొదలకూరు ప్రథమ, 8,215 మందితో కలిగిరి ద్వితీయ స్థానంలో ఉండగా. . కందుకూరు, జలదంకి, కొండాపురం మండలాల్లో ఏడు వేల మందికిపైగా ఉన్నారు.

ఈనాడు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఇచ్చింది కొంత.. మేసింది ఇంత!

మాజీ డీఎం పద్మతో సహా.. అయిదుగురి ప్రాసిక్యూషన్‌కు అనుమతి

పౌరసరఫరాల సంస్థ కుంభకోణంపై ప్రభుత్వ నిర్ణయం

పౌరసరఫరాల సంస్థలో దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు (పాతచిత్రం)

ఈనాడు, నెల్లూరు: వైకాపా ప్రభుత్వ హయాంలో.. జిల్లా పౌరసరఫరాల సంస్థలో జరిగిన భారీ కుంభకోణంపై కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. రూ. కోట్ల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించడంతో పాటు నకిలీ లావాదేవీలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి అధికారులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చింది. 2022లో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, హమాలీ ఛార్జీల సొమ్మును ప్రభుత్వం విడుదల చేసినా.. దాన్ని రైతులకు అందించకుండా పక్కదారి పట్టించారన్న ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై స్పందించిన అప్పటి అధికారులు తనిఖీలు చేశారు. ఏళ్లుగా ఆడిట్ జరగలేదని గుర్తించారు. దాంతో అప్పటి కలెక్టర్ చక్రధర్ బాబు విచారణకు ఆదేశించారు. నాటి జేసీ కూర్మనాథ్ విచారణ జరిపారు. డీఎం బ్యాంకు ఖాతా నుంచి ఇతరుల ఖాతాలకు నగదు జమ చేసిన అన్ని లావాదేవీలను పరిశీలించారు. ఉద్దేశపూర్వకంగా రూ. 40 కోట్లు కాజేసినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో నాడు డీఎంగా పనిచేస్తున్న పద్మతో పాటు రికార్డు అసిస్టెంట్, క్యాషియర్ టి.అరుణ్‌కుమార్, అసిస్టెంట్ మేనేజరు(ఏ)సీహెచ్ జయశంకర్, అసిస్టెంట్ మేనేజరు (జీ) రాధమ్మలను 2022 అక్టోబరు 22న సస్పెండ్ చేశారు. న్యాయస్థానం సూచనల మేరకు ఇటీవల వీరిపై సస్పెన్షన్ ఎత్తివేయగా.. తాజాగా నమోదైన కేసులపై కోర్టులో విచారించేందుకు అనుమతిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు వారు ఎలా మోసం చేశారు? ఎన్ని నిధులు కాజేశారు? విచారణలో అధికారులు గుర్తించిన అంశాలను ప్రస్తావించారు.

డీఎం పద్మ.. రూ. 29.78 కోట్ల పక్కదారి

2021, మార్చి 7 నుంచి 2022 అక్టోబరు 10 వరకు పనిచేసిన డీఎం పద్మ రూ. 29.78 కోట్ల ప్రభుత్వ నిధులను నకిలీ స్టేట్‌మెంట్లు, ఫేక్ చెక్కులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా స్నేహితుల ఖాతాల్లోకి తరలించినట్లు గుర్తించారు. కొన్ని చెక్కులు రద్దయినట్లు రిజిస్టర్‌లో నమోదు చేసినా. . వాటి ద్వారా డబ్బు విత్‌డ్రా చేసినట్లు బట్వాడా ఖాతాల పరిశీలనలో తేలింది. దర్యాప్తులో భాగంగా ఈమె నుంచి రూ. 76 లక్షల విలువైన ఆస్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బదిలీపై వెళ్లేటప్పుడూ..

నెల్లిపూడి రాధమ్మ 2020-22 వరకు అసిస్టెంట్ మేనేజరుగా పనిచేశారు. నకిలీ లావాదేవీల ద్వారా రూ. 1.07 కోట్లు మళ్లించి.. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించినట్లు ఆడిట్‌లో తేలింది. ఈమె తన బదిలీ సమయంలో ప్రధాన నిందితుడైన శివకుమార్ నుంచి రూ. 2.88 లక్షల విలువైన బంగారు ఆభరణాలు కానుకగా స్వీకరించినట్లు అనిశా అధికారులు గుర్తించారు. 2022 నవంబరు 25న రాధమ్మను అరెస్టు చేసి.. కోర్టులో హాజరు పరిచారు.

జయశంకర్.. రూ.27.76 కోట్లు

2020 మే 16 నుంచి 2022 ఆగస్టు 3 వరకు అసిస్టెంట్ మేనేజరు(అకౌంట్స్)గా పనిచేసిన జయశంకర్ ప్రభుత్వ నిధులను అక్రమంగా తన స్నేహితుల ఖాతాల్లోకి పంపినట్లు ఆడిట్‌లో తేలింది. మొత్తంగా రూ. 27.76 కోట్లు ప్రభుత్వం నష్టపోయినట్లు తేల్చారు. ధాన్యం రవాణా పేరిట చేసిన చెల్లింపుల్లో బంధువులను జత చేయడం, అప్పటికే చెల్లింపులైన బిల్లులకు నకిలీ చెక్కులు జారీ చేయడం వంటి మోసాలను గుర్తించారు.

భార్య ఖాతాలోకి మళ్లింపు

అవుట్ సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసిన సందేపూడి శివకుమార్ రూ. 30 కోట్లకుపైగా నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించారు. ఆడిట్ ప్రకారం రూ. 29.78 కోట్లు బంధువుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఇందులో రూ. 1.68 కోట్లను శివకుమార్ స్వయంగా మళ్లించుకున్నట్లు ఆధారాలు లభించాయి. అనిశా దాడుల్లో రూ. 2.92 కోట్ల ఆస్తులు స్వాధీనం చేసుకున్నారు. ఇతడే తన భార్య ఖాతాకు రూ. 53.81 లక్షలు మళ్లించగా.. వాటితో భవనాలు, వ్యవసాయ భూములు, బంగారం, వాహనాలు, ఫిక్సిడ్ డిపాజిట్‌ల వంటి రూపాల్లో పెట్టుబడి పెట్టినట్టు నిర్ధారించారు. ఇందుకు సంబంధించి రూ. 1.50 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు.

టిడ్కోకు మొగుళ్లూరు తిప్ప భూములు!

పొదలకూరు, న్యూస్‌టుడే: మొగుళ్లూరు తిప్ప, వావింటపర్తి గ్రామాల వద్ద ఉన్న వంద ఎకరాల మేత పొరంబోకు భూములను ఏపీ టిడ్కో కార్పొరేషన్‌కు కేటాయించాలని రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇక్కడి 258 సర్వే నంబరులో 218.40 ఎకరాలు ఉండగా.. వాటిలో 90 ఎకరాలకుపైనే అసైన్డ్‌గా పంపిణీ చేశారు. రీసర్వేలో 128.10 ఎకరాలున్నట్లు గుర్తించగా.. అందులో 28 ఎకరాలను ఎలాంటి అనుమతులు లేకుండా పేదలు సాగుచేసుకుంటున్నారు. వాటిని వదిలేసి.. మిగతా వంద ఎకరాలను తేల్చారు. సమీపంలో కండలేరు, సోమశిల జలాశయాలు, పెంచలకోన క్షేత్రం, ఉండటంతో ఏపీ టూరిజం హిల్ రిసార్టుగా అభివృద్ధి చేసేందుకు అనుకూలమని ఈ ఏడాది మార్చిలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి మ్యాపు కూడా రూపొందించి పంపారు. తాజాగా వాటిని టిడ్కోకు ప్రతిపాదించారు. ● తహసీల్దారు శివకృష్ణయ్య మాట్లాడుతూ... పర్యాటకశాఖ అధికారులు తమకు ఉపయోగపడవని తేల్చారన్నారు. ఏపీ టిడ్కో సంస్థకు అవసరమని కలెక్టరు నుంచి ఆదేశాలు రావడంతో వివరాలు అందజేశామని పేర్కొన్నారు.

సర్వే అధికారులు గుర్తించి ఆమోదించిన భూమి



(c) eenadu

బాలలా.. కార్మికులా!

నెల్లూరు పొదలకూరు రోడ్డులో ఉన్న ఎస్సీ గురుకులంలోని బాలికలు వీరు. శుక్రవారం ఇక్కడికి వచ్చిన పుస్తకాలు, యూనిఫారాలు, పలు వస్తువులను బాలికలతో వాహనంలో నుంచి దింపించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు దగ్గర నిలబడి ఈ పనులు చేయించారు. బాలికలతో మూటలు దింపించిన విషయం మా దృష్టికి వచ్చిందని దీనిపై విచారించి సంబంధించిన వారిపై చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమాధికారిణి పరిమళ వివరించారు. – ఈనాడు, నెల్లూరు, (విద్య), న్యూస్‌టుడే

ఏరియా ఆసుపత్రికి వీల్‌చైర్ల అందజేత

కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తెదేపా నాయకుడు గొట్టిపాటి హరికృష్ణ సూచన మేరకు దాత ఉన్నం నిఖిల్ చౌదరి రూ.60వేల విలువైన నాలుగు వీల్‌చైర్లు, రెండు స్ట్రెచర్లు, 14 సెలైన్‌స్టాండ్లు, 4 బీపీ యంత్రాలు బహూకరించారు. దివ్యాంగులు, రోగులను ఆసుపత్రి లోపలికి తీసుకెళ్లేందుకు వీల్‌చైర్లు లేక బంధువులు చేతులపై మోసుకు పోతున్న వైనంపై ఈనెల 9న 'హతవిధీ.. మేడీ' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఉన్నం శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. ఆయన జ్ఞాపకార్థంగా కుమారుడు నిఖిల్ శుక్రవారం సామగ్రిని వైద్యులు శశికళ, వెంకటరెడ్డికి అందజేశారు. – న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

బండిపై నాగరాజు బుసలు

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని వవ్వేరు దళితవాడలో ఒక వ్యక్తి ద్విచక్రవాహనాన్ని బయట పెట్టి ఇంట్లోకి వెళ్లారు. కొంత సేపటికి సమీపంలో ఉన్న గడ్డిలో నుంచి నాగుపాము బైక్ ఎక్కి హెడ్‌లైట్ వద్ద బుసలు కొట్టింది. ఒక మహిళ చూసి పెద్దగా కేకలు వేసింది. కాసేపటికి కిందకు జారి పక్కనున్న గడ్డి, మరుగులోకి వెళ్లిపోయింది. ఇదంతా చూసిన స్థానికులు అవాక్కయ్యారు. శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం. వేదికపై చైర్‌పర్సన్ అరుణమ్మ, కలెక్టర్ ఆనంద్ తదితరులు

కలిసి రాకున్నా అభివృద్ధి ఆగదు: ఆనం

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: సభ్యులు మాతో కలిసిరావాలని.. రాకున్నా అభివృద్ధి ఆగదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్‌కలెక్టర్ మీనా, కావలి, ఉదయగిరి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు డీవీ కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ హాజరయ్యారు. ఈసందర్భంగా సభ్యులు పలు సమస్యలు ప్రస్తావించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జడ్పీటీసీలు మారాలని సూచించారు. పార్టీల వేరైతే అభివృద్ధికి సహకరించక, దూరంగా ఉండడం తగదన్నారు. అధ్యక్షత ప్రయత్నం చేస్తే నష్టపోతారని హెచ్చరించారు. మండల అభివృద్ధి కార్యాలయాల నిర్మాణాలకు నిధులు ఇవ్వమని జడ్పీ ఛైర్మన్‌కు చెప్పడం తగదన్నారు.

హాజరైన ఎమ్మెల్యేలు, సభ్యులు

వాటిని వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్, జడ్పీ సీఈవోకు సూచించారు. ఉదయగిరి, అనంతసాగరం, కలువాయి, కావలి, వింజమూరు తదితర మండలాల్లో సచివాలయాల భవనాల పనులు ఆగిపోయాయని ఎమ్మెల్సీ బల్లి చక్రవర్తి పలువురు సభ్యులు తెలిపారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ గత పాలనలో బిల్లులు ఇవ్వకపోవడంతోనే ఈపరిస్థితి ఏర్పడిందన్నారు. వాకాడు మండలంలో డ్వామా ఏపీవో అక్రమాలను జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ సభ దృష్టికి తెచ్చారు. ప్రజాప్రతినిధులపై ఏపీవో పెట్టిన నాన్‌బెయిలబుల్ కేసులపై విచారణకు ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీ నిధులు విడుదల కాలేదని, రూ. 2.75 కోట్ల పనులు చేశామని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి తెలిపారు. వేరే పథకం ద్వారా వాటిని చెల్లిస్తామని పీడీ ఎస్‌ఈ సత్యనారాయణరెడ్డి తెలిపారు. తల్లికి వందనం నిధులు రాలేదని కలువాయి జడ్పీటీసీ సభ్యులు అనిల్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బోగోలు, ఉదయగిరిలో వందలాది మంది విద్యార్థులకు రాలేదని ఎమ్మెల్యేలు తెలపగా.. దీనిపై నివేదిక ఇవ్వాలని డీఈవోను మంత్రి, కలెక్టర్ ఆదేశించారు. 30 నెలల నుంచి గౌరవ వేతనం ఇవ్వడం లేదని జడ్పీటీసీ సభ్యులంతా నినదించారు. 16 నెలల బిల్లులు సిద్ధంగా ఉన్నాయని సీఈవో వివరించారు. జడ్పీ మాజీ ఛైర్మన్ బాల చెన్నయ్య మృతికి సంతాపంగా మౌనం పాటించారు.

గురుకులం.. సమస్యల పారం

కప్పరాళ్లతిప్పలోని గురుకుల పాఠశాల

న్యూస్‌టుడే, బిట్రగుంట

అందరూ కలిసికట్టుగా గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సమస్యలు వేధిస్తున్నాయి. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించినా సమస్యలు తీరలేదు. ప్రహరీలు, వాచ్‌మెన్లు లేక రక్షణ కరవైంది. వంట గ్యాస్ ప్రిన్సిపాళ్లకు గుదిబండగా మారింది. జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఒక్కో చోట ఒక్కో సమస్య నెలకొంది. జిల్లాలో ఎనిమిది ఉంటే 4,694 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రధానంగా కప్పరాళ్లతిప్ప పాఠశాల విద్యార్థులకు భద్రత కరవైంది. ప్రాంగణంలో లోతైన నీటి గుంత ఉంది.

ఆదులో నుంచి వచ్చిన ఓ విష సర్పం ఓ విద్యార్థిని గత ఏడాది కాటు వేసింది. సకాలంలో వైద్యం అందడంతో ఆమెకు ప్రాణాపాయం తప్పింది.

ప్రమాదభరితమైన నీటిగుంత

గ్యాస్ కష్టాలు

గురుకుల పాఠశాలలకు కేటాయించిన ఏజెన్సీల నుంచి నెలనెలా గ్యాస్ సరఫరా రావడం లేదని తెలిసింది. వీరికి ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ఏజెన్సీలు సరఫరా చేయడం లేదని సమాచారం. దీంతో వంట చేసేందుకు గ్యాస్ ఏజెన్సీకి సొమ్ము చెల్లిస్తున్నామని పాఠశాలల బాధ్యులు వాపోతున్నారు. రెండు రోజుల కిందట కప్పరాళ్లతిప్ప పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశానికి హాజరైన బోగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ హాజరయ్యారు. 6 నెలల నుంచి గ్యాస్ కొనుగోలు చేయాల్సి వస్తుందన్న సమాచారం ఆయన చెవిన పడింది. విద్యార్థుల అవసరాల కోసం రూ.20 వేల నగదు అందిం చారని 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

'ఈనాడు' కథనంతో

గత ఏడాది జిల్లాలో గురుకులాల్లో సమస్యలపై 'ఈనాడు'లో కథనం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి కప్పరాళ్లతిప్ప గురుకుల పాఠశాలలను సందర్శించారు. ప్రాంగణంలో ఉన్న భారీ లోతు ఉన్న నీటి గుంతను పరిశీలించారు. విషసర్పాలకు నిలయంగా ఉందని.. ఇక్కడ విద్యార్థులకు భద్రత కూడా లేదని భావించారు. తక్షణమే నీటి గుంతను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి స్పందించి ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో రూ.34 లక్షలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఆరు నెలలు గడిచినా వీటికి మోక్షం కలగలేదు. భారీ వర్షాలు కురిస్తే ఇది చెరువును తలపిస్తోంది.

మా దృష్టికి రాలేదు: ప్రభావతి, డీసీఓ

వంట గ్యాస్ సమస్య మా దృష్టికి ఎవరూ తీసుకురాలేదు. బోగోలులోని డాక్టర్ రామకృష్ణ ఇచ్చిన రూ.20 వేలు నగదు విద్యార్థుల అవసరాలకు వినియోగిస్తున్నారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చేందుకు కలెక్టర్ చొరవ తీసుకుంటున్నారని బదులిచ్చారు.

ప్రతి నెలా మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జేసీ కార్తీక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో డీఆర్వో హుస్సేన్ సాహెబ్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయాలు, ఐసీడీఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. 124 మంది అర్జీలు అందించారు. ఎక్కువగా బదిలీకి సంబంధించినవి ఉన్నాయి. కార్యక్రమంలో ఏవో విజయకుమార్ పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ కార్తీక్

అంబులెన్స్‌లో వచ్చి..

ఇరిగేషన్ డివిజన్ ఆత్మకూరులో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అలూరి కిరణ్‌కుమార్ అంబులెన్స్‌లో వచ్చి అర్జీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఫిబ్రవరిలో కింద పడి మెడ వద్ద గాయమైందని చికిత్స, సర్జరీ చేసినా నయం కాకపోవడంతో రెండేళ్లుగా మంచంపైనే ఉన్నానన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కింద పదవీ విరమణ కోసం అర్జీ పెట్టుకున్నానని, ఎస్‌ఈ మెడికల్ బోర్డుకు వైద్య పరీక్షలకు పంపించారన్నారు. ప్రభుత్వాసుపత్రి వైద్యులు ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రతను నిర్ధారిస్తూ ధ్రువీకరించి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. తనకు సంతానం లేదని, పదవీ విరమణ చేసి నా భార్యకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని వేడుకున్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 9,423
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 75,384
వెండి గ్రాము :	రూ. 119.20

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	108
రిటైల్	130
లేయర్	112
బ్రాయిలర్స్	189
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	215
లేయర్ మాంసం	190
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	120
లేయర్	112
బ్రాయిలర్స్	216
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

రూ.8.32 కోట్ల ఎరువులు, పురుగు మందుల స్వాధీనం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను రాష్ట్ర విజిలెన్స్ బృందం అయిదు రోజులుగా తనిఖీ చేసి రూ. 8.32 కోట్ల విలువైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు నగరం, పొదలకూరు, వింజమూరు, కందుకూరు, ఉదయగిరి, కలిగిరి, కావలి, గుడ్లూరులో 14 పురుగుమందులు, 12 ఎరువులు, రెండు విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, అనుమతి పత్రాల పునరుద్ధరణ చేయకుండా అమ్మకాలు సాగించడం తదితర అంశాలను పరిశీలించారు. వీటిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విత్తనాలు, మందులు, ఎరువులు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో వినుకొండ ఏడీఏ సీహెచ్ రవికుమార్, ఒంగోలు విజిలెన్స్ అధికారి సీఐ రామారావు, నెల్లూరు వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడీఏ నరసోజీరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి మోజులో తుదముట్టించిన భార్య

రాపూరు, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధానికి ఒక జీవితం బలైంది.. పిల్లల భవిష్యత్తును సైతం ఆలోచించకుండా ప్రియుడి మోజులో నెల రోజుల క్రితమే భర్తను హత్య చేయాలని పన్నాగం పన్నింది.. చివరకు కడ తేర్చి.. గోడకు కొట్టుకొని చనిపోయారని నమ్మించే ప్రయత్నం చేసింది. పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో తానే ప్రియుడితో కలిసి హతమార్చినట్లు అంగీకరించి జైలు పాలైంది.. ఈ ఉదంతంతో చిన్నారి ఒంటరిగా మిగలడం స్థానికులను కలచివేసింది... రాపూరు సీఐ సత్యనారాయణ శుక్రవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. రాపూరు అరుంధతీయవాడకు చెందిన లేబాకు శీనయ్య (28).. ధనమ్మను మూడేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి రెండేళ్ల కుమార్తె ఉంది. కొంతకాలం వీరి కాపురం సజావుగానే సాగింది. అనంతరం పంగిలికి చెందిన వెంకట రమణయ్య అలియాస్ కల్యాణ్‌తో ధనమ్మ వివాహేతర సంబంధం పెట్టుకుంది. దాంతో వారి మధ్య స్పర్థలు చెలరేగాయి. ఆ క్రమంలో భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. బుధవారం రాత్రి మద్యం మత్తులో నిద్రపోతున్న భర్తను ప్రియుడితో కలిసి మెడకు వైరు బిగించి కిరాతకంగా హత్య చేసింది. భర్త తాగొచ్చి.. గొడవ పడి తల గోడకు కొట్టుకుని పడిపోయాడంటూ మృతుడి తల్లిదండ్రులను నమ్మించే ప్రయత్నం చేసింది. చెవుల నుంచి రక్తం కారడం, మెడ కమిలిపోయి ఉండడంతో వారు నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ధనమ్మ, వెంకటరమణను అదుపులోకి తీసుకొని విచారించగా నిజాలు వెలుగులోకి వచ్చాయని సీఐ సత్యనారాయణ వివరించారు.

నేడు జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

నెల్లూరు (క్రీడా విభాగం): జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు శనివారం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానం ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-11, 13, 15, 17, 19 విభాగాల్లో సింగిల్, డబుల్స్, మెన్, ఉమెన్ కేటగిరీల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు.

20న కబడ్డీ.. కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి జి. సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరిగే ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెల 25న కాకినాడలో జరిగే యువ ఆంధ్ర కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు.

చెరువుల చెర.. రైతన్న వ్యథ

తగిన నీటి నిల్వ సామర్థ్యం

బిట్రగుంట, న్యూస్‌టుడే: ఆక్రమణదారులు చెలరేగిపోతుండడంతో.. చెరువులు బక్కచిక్కిపోతున్నాయి. నానాటికీ నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. కష్టకాలంలో ఆయకట్టులోని పైర్లను సంరక్షించలేని పరిస్థితి వస్తోంది. బోగోలు మండలంలో 8 చిన్న, 20 పెద్ద చెరువులు ఉన్నాయి. అధికార, అనధికార ఆయకట్టు 11వేల ఎకరాల వరకు సాగులో ఉంది. చెరువు ప్రాంతాలు 3,187 ఎకరాలు ఉండగా.. సుమారు వెయ్యి ఎకరాల వరకు ఆక్రమణలకు గురైనట్లు ప్రాథమిక సమాచారం.

దక్షిణం వైపు ఆక్రమణలకు గురైన బోగోలు చెరువు

కాపాడుకోవాలి

చెరువులను సంరక్షిస్తే ఎంతో మేలు జరుగుతుంది. సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. మండలంలోని 50వేల మంది జనాభాకు తాగునీరు అందించే జక్కేపల్లిగూడూరు చెరువు ఉనికిని కోల్పోయింది. బోగోలు, విశ్వనాథరావుపేట, కోవూరుపల్లి, కడనూతల, నాగులవరం వంటి గ్రామాల చెరువుల దిగువున తాగునీటి బోర్లు, బావులు ఉన్నాయి. ఆక్రమణల వల్ల నీటి సామర్థ్యం తగ్గి వేసవిలో నీటికి ఇక్కట్లు ఎదురవుతున్నాయి.

సమన్వయంతో పనిచేస్తేనే..

సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చిన్నతరహా నీటి పారుదలశాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంగా పనిచేయాలి. ఆక్రమణలపై దృష్టి సారించడంతోపాటు ఫుల్‌ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్)ను గుర్తించి హద్దుల్లో మళ్లీ అన్యాక్రాంతం కాకుండా ట్రంచ్ ఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

త్వరలోనే చర్యలు

జితేంద్రరెడ్డి, బోగోలు చిన్నతరహా నీటిపారుదలశాఖ ఏఈ

చెరువులో ఆక్రమణలు తొలగించాలని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి ఇటీవల ఆదేశాలిచ్చారు. వివిధ శాఖల అధికారులను కలుపుకొని సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో ఆక్రమణల తొలగింపునకు త్వరలోనే చర్యలు తీసుకుంటాం.

రైళ్లలో సమస్యలా.. ఆసరా పొందండిలా!

మీ కోసం

రైలు ప్రయాణంలో ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా.. ఆపదలో చిక్కుకున్నారా.. మరే ఏ సమస్యలైనా సరే.. ఆ శాఖ టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదిస్తే సరి. మీకు పరిష్కారం లభిస్తోంది. మీ ప్రయాణం సాఫీగా సాగుతుంది.

న్యూస్‌టుడే, నెల్లూరు (రైల్వేస్టేషన్)

జిల్లా మీదుగా వెళ్లే రైళ్లలో నిత్యం వేలాది మంది వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. ప్రయాణ సమయంలో వీరు పలు సమస్యలను ఎదుర్కొంటారు. వీటిని పరిష్కరించేందుకు టోల్‌ఫ్రీ నంబర్లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చింది. ఇవి 24 గంటలూ పనిచేస్తాయి. అవి ఎలా ఉపయోగించుకోవాలో మీకోసం..

- **139:** దీనిద్వారా బుక్ చేసుకున్న టిక్కెట్ కన్ఫర్మ్ అయిందా లేదా బెర్తు నంబరు తదితర వివరాలు తెలుసుకోవచ్చు. మనం ఎక్కాల్సిన రైలు స్టేషన్‌కు ఎంత సమయంలో వస్తుందనే సమాచారం వస్తోంది. ఛార్జీ వివరాలు, రైలు టైంటేబుల్, రైలు నంబరు తదితర వివరాలు వస్తాయి.

- **138:** రైల్లో పరిశుభ్రత బాగాలేకపోయినా.. వాష్ బేసిన్లలో నీరు రాకపోయినా.. అసౌకర్యానికి గురైనా దీన్ని వినియోగించుకోవచ్చు. ఈ దీనికి పి. ఎన్. ఆర్. నంబరును ఫీడ్ చేసి సమస్యను తెలియజేస్తే చాలు తదుపరి స్టేషన్‌లో రైల్వే సిబ్బంది అప్రమత్తమవుతారు. సమస్యను పరిష్కరిస్తారు.

- **182 :** మహిళా ప్రయాణికులకు రక్షణ కవచంలా పనిచేస్తోంది. ఒంటరిగా ప్రయాణాలు సాగించే వారికి రక్షణగా ఉంటుంది. ఉదాహరణకు గుంటూరు నుంచి దిల్లీకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని వెళుతుండగా ఆకతాయిలు అమర్యాదగా ప్రవర్తిస్తే.. ఈ నంబరును ఉపయోగించుకోవచ్చు. దీనికి తన పీఎన్ఆర్ నంబరు పంపితే చాలు. దీంతో ఫిర్యాదు చేసిన మహిళా ప్రయాణికురాలు ప్రయాణించే రైలు తదుపరి స్టేషన్‌లోని రైల్వే పోలీసు సిబ్బంది వచ్చి ఆకతాయిలపై చర్యలు తీసుకుంటారు.

- **1800 111 321 :** రైల్లో నాణ్యమైన ఆహారం అందకపోయినా, ధరల్లో వ్యత్యాసం ఉన్నా దీని ద్వారా పరిష్కారం లభిస్తోంది. దీనికి సంక్షిప్త సమాచారం ఇస్తే చాలు రైల్వే అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారు.

కావలి కాలువలో వృద్ధుడి మృతదేహం

దగదర్తి, న్యూస్‌టుడే: మబ్బుగుంటపాళెం వద్ద కావలి కాలువలో వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. ఎస్సై జంపాని కుమార్ కథనం మేరకు.. సంగం మండలం తరుణవాయికి చెందిన తిరుపతయ్య(75)కు కాలువ పక్కనే రెండెకరాల పొలం ఉంది. ఈ నేపథ్యంలో అటుగా వెళుతూ ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయారు. అక్కడ నుంచి మబ్బుగుంటపాలెం వద్ద మృతదేహం బయటపడింది. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని బయటకు తీశారు. బంధువులకు సమాచారమివ్వడంతో వారు మృతదేహాన్ని గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రౌడీ షీటరుపై పీడీ యాక్ట్

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: కలెక్టర్ ఒ. ఆనంద్ ఆదేశాలతో షేక్ యాసిర్‌పై వేదాయపాలెం పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. వెంగళరావునగర్‌కు చెందిన షేక్ యాసిర్‌పై వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో రౌడీషీటు ఉంది. బెదిరించి నగదు దోచుకోవడం, మారణాయుధాలతో దౌర్జన్యం చేయడం, హత్యాయత్నం తదితరాలకు సంబంధించి ఆరు కేసులు ఉన్నాయి. ప్రస్తుతం హత్యాయత్నం కేసులో జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్నాడు. కౌన్సెలింగ్ నిర్వహించినా ప్రవర్తనలో మార్పు రాకపోగా నేరాలకు పాల్పడుతున్నాడు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో పీడీ యాక్ట్ నమోదు చేశారు. శుక్రవారం యాసిర్‌ను కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

అమ్మకము - గానుగ చెక్క, వేరుశనగ, పొద్దుతిరుగుడు మరియు నువ్వుల చెక్క అలాగే పాత వస్తువులు, ఖాళీ అట్ట బాక్సులు, ప్లాస్టిక్ బాటిల్స్, ఆయిల్ డబ్బాలు, పాత అల్యూమినియం, ఇనుము అమ్మకానికి కలవు. Cont: నెల్లూరు Ph: 7997991863, 8019977269

EDUCATION

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), B.A, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, M.A, M.Com, MBA, MCA Regular/Lateral Entry ✆ 93812 87629.

DISTANCE EDUCATION

10th/ Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, M.Sc, MCA, MBA, MLIS, Dip. B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 90300 30125

PROFESSIONAL SERVICES

ASTROLOGY

మంత్ర, యంత్ర, తంత్ర మొ|| ఎలాంటి సమస్యలకైనా జ్యోతిష్య ప్రకారం శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర: అజయ్ శర్మ. ఫోన్: 98495 24118.

PEOPLE CARE

OLD AGE HOME

డా|| లక్ష్మీప్రియాంక ఫౌండేషన్ వానప్రస్థ వృద్ధాశ్రమం డార్మిటరీ1,2,3తో షేరింగ్ రూమ్స్ 24/7 కేర్ టేకర్స్ అందుబాటులో గలరు. సెల్: 62811 78484, 70322 50098.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

Flats for Sale Two bedroom flats at Platinum Projects (behind Medicover Hospitals, Chintareddypalem) for sale. Contact: Kumar ✆ 98490 50607

PLOT FOR SALE

అం|| 30 వేల నుండి 4 లక్షల వరకు ద్వారకమయి, కాకుపల్లి, ఎన్టీఆర్ నగర్ హైవే, పద్మావతి, అల్లీపురంలలో ప్లాట్స్ బ్యాంకు లోనుతో అమ్మబడును. సంప్ర : 77020 23359

TO LET

నెల్లూరు సండే మార్కెట్, సుబ్రమణ్య స్వామి గుడి ప్రక్కవీధి. Opp: విజయలక్ష్మీ హాస్పిటల్, 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అన్నీ వసతులతో బాడుగకు కలదు. Contact: 98850 19844

JOBS

నెల్లూరు గాంధీ బొమ్మ వద్ద గల మా షాప్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్ కావలెను. అర్హత: 10th ఆపైన. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: 94947 52811.

నెల్లూరులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ -2, సప్లయర్స్ -4, ఫైర్‌మ్యాన్ -1, స్టోర్ హెల్పర్ ప్యాకింగ్ -4, రైస్ మాస్టర్ -1, క్లీనింగ్ + హెల్పర్ -4, పార్శిల్ డ్యూటీ -2, క్యాషియర్స్-2 కావలెను. హోటల్ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత కలదు. ✆ 79815 40612, 89857 17076

కావలిలో ప్రముఖ క్వాసి బ్యాంకు నందు పనిచేయుటకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: 8K to 18K. ✆ 91776 53965

మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను మరియు డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వారికి (పార్ట్ టైం జాబ్) అవకాశం, లోకల్ వారికి ప్రాధాన్యత కలదు. ✆ 79897 82506

నెల్లూరు, అయ్యప్పగుడి దగ్గర LGU-PVC windows & Doors (Tagore UPVC Enterprises) నందు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & కంప్యూటర్ ఆపరేటర్ (Tally) కావలెను. ✆ 97016 76101, 83330 73456

ప్రముఖ విద్యా సంస్థకు ఫీల్డ్ అనుభవం & టూ వీలర్ కల్గిన 30 సం||లోపు PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు ఇతర అలవెన్సులు కల్పించబడును. ✆ 90300 30125

అనురాగ్ మానవ సేవా సంస్థ, వృద్ధుల ఆశ్రమం, బోలిచౌకి, హైదరాబాద్-500008. Ph: 9391008292, లో చేరుటకు వృద్ధులు & పనిచేయుటకు నర్సులు, ఆయాలు, స్త్రీలు కావలెను.

FACULTY/ TEACHERS

WANTED TEACHERS to Teach 9th to 10th Hindi-1, 6th to 10th Computer-1, 6th to 10th Spoken English-1, IIT Maths (8th to 10th) -1. Salary: Negotiable. Cont: Vivekanandha EM School, Buchi. ✆ 94401 22213.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కావలి
• కావలి • ఉదయగిరి • కందుకూరు

రెడ్‌క్రాస్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

కావలి డీఎస్పీని సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

కావలి : రెడ్‌క్రాస్ సేవలు ప్రపంచస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని కావలి డీఎస్పీ పి శ్రీధర్ అన్నారు. శుక్రవారం సంస్థ ప్రతినిధులు డీఎస్పీ అందిస్తున్న సహాయసహకారాలకు కృతజ్ఞతగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరివిగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. తలసీమియా బాధితులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాశ్, ఉప ఛైర్మన్ హరినారపరెడ్డి, గొట్టిపాటి మనోరమ, వైద్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రంలో 34 మి.మీ వర్షపాతం

లింగసముద్రం, న్యూస్‌టుడే: కందుకూరు డివిజన్‌లో గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు సగటున 17 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లింగసముద్రం-34.0, వలేటివారిపాలెం-31.4, కందుకూరు-18.4, గుడ్లూరు-15.8, ఉలవపాడు-14.8, వరికుంటపాడు-2.6, కొండాపురం-2.4 మి.మీ వర్షం కురిసిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కావలి వెంగళరావునగర్ కాలనీలో నవవికాస్ కేంద్ర ప్రాంతంలో పది రోజులుగా సక్రమంగా నీటి సరఫరా జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **- జనార్దన్‌నాయుడు**
సమాధానం: నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. పరిష్కరిస్తాం. **- వినోద్, సహాయక ఇంజినీర్ - న్యూస్‌టుడే, కావలి**

? మిట్టపాలెం యాదవవీధిలో సిమెంటు రహదారిపై వ్యర్థాలు వేస్తుండటంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. **- అరుణ్‌యాదవ్**
✓ శుభ్రం చేయిస్తాం. **- నరేశ్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, గుడ్లూరు**

? వెలగపాడులో నివాసగృహాల పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, 11 కేవీ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదు. **- ప్రసాద్, స్థానికుడు**
✓ సమస్య మాదృష్టికి వచ్చింది. పరిష్కరిస్తాం. **- దినేశ్‌కుమార్, ఏఈ ట్రాన్స్‌కో - న్యూస్‌టుడే, కలిగిరి**

? నలదలపూరులోని చల్లా రంగస్వామి ఇంటి సమీపంలోని కొద్దిపాటి వర్షానికి నీరు నిలుస్తోంది. **- వెంకటేశ్వర్లు, స్థానికుడు**
✓ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం. **- నరేంద్రదేవ్, ఎంపీడీవో - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

సర్పంచులకు అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే

కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

గుడ్లూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సర్పంచులకు అధిక ప్రాధాన్యమిస్తోందని అందరూ కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చుండి గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. మండల తెదేపా బాధ్యుడు మాదాల లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

జలదంకి: సీఎం చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధితో కూడిన సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం చామదలలో పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు తెలియజేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు ఎం.తిరుమలరెడ్డి, పి.మధురెడ్డి, కె.అప్పలనాయుడు, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

అల్లూరు: ప్రజలందరికీ తాను జవాబుదారీగా ఉంటానని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అల్లూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు బీద గిరిధర్, శ్రీనివాసులురెడ్డి, శంకరరెడ్డి, కృష్ణచైతన్య, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి లేక వంటకు తంటా

పాఠశాలలో అసంపూర్తిగా నిర్మాణాలు

కావలిలోని ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మండుటెండలో ఇంటి వద్ద తయారు చేసిన వంటకాలు రిక్షాలో తీసుకుని పాఠశాలకు వెళుతున్నారు. అనంతరం మర్నాడు అవసరమయ్యే కోడిగుడ్ల ట్రేలతో తిరిగి ఇంటికి చేరుకుంటారు. మరోసారి రాగి జావను తయారు చేసి పాఠశాల వద్దకు వెళ్లి వస్తున్నారు. బడిలో వంటగది లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

కావలిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిన వంటగది ఇది. నిత్యం భోజన ఏజెన్సీ నిర్వాహకులు ఇంటి వద్ద వండి ఆటోలో తీసుకొస్తుండడంతో ఒక్కోసారి సరైన సమయానికి విద్యార్థులకు భోజనం అందడం లేదు.

న్యూస్‌టుడే, కావలి

కూటమి ప్రభుత్వం నాణ్యమైన భోజనాన్ని ప్రతి విద్యార్థికి అందించేలా కృషి చేస్తోంది. కానీ పాఠశాలలో వంట గదులు లేకపోవడంతో మధ్యాహ్న భోజనాన్ని ఏజెన్సీ ప్రతినిధులు ఇళ్ల వద్ద వండి తీసుకురావాల్సి వస్తోంది. బడుల రూపురేఖలు మారుస్తామని గొప్పలు చెప్పిన నాటి వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరుతో పలు భవనాల నిర్మాణాలను ప్రారంభించింది. నిధులు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో అరకొరగా చేసి చేతులు దులుపుకొన్నారు. ప్రస్తుతం ఎక్కడా చూసినా అసంపూర్తి నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. ఇరుకు తరగతి గదుల్లోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ముఖ్యంగా బయట నుంచి భోజనం వస్తుండడంతో తయారీకి వినియోగించే పదార్థాల నాణ్యత, శుభ్రత వంటి వాటిపై ఉపాధ్యాయుల పర్యవేక్షణ కరవైంది. నిర్వాహకులు వండిన పదార్థాలను చాలాసార్లు సకాలంలో చేరుకోలేకపోతున్నారు. వాహనాల్లో తెచ్చేవారికి రవాణా వ్యయం కూడా అదనపు భారంగా మారుతోంది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో వారు భోజనాన్ని గిన్నెల్లో పెట్టుకుని వస్తున్నారు. బడుల్లో కాకుండా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువస్తే ఆహారం కలుషితమయ్యే అవకాశం ఉందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. కావలిలో కళుగోళమ్మపేట, పాతూరు పురపాలకోన్నత పాఠశాలల్లో మినహాయిస్తే ఎక్కడా వంటగదులు అందుబాటులో లేవు. మన బడి- మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది. ఈ విషయమై సర్వ శిక్షా అభియాన్ ఏపీసీ వెంకటసుబ్బయ్య స్పందిస్తూ సెప్టెంబరులోగా నిర్మాణాలన్నీ పూర్తవుతాయన్నారు.

వివరాలు ఇలా.. జిల్లాలో పాఠశాలలు: 3431 నాడు- నేడు తొలి విడతలో ఎంపికైనవి: 1065 రెండో విడత - 1376 వంటగదులు అందుబాటులో ఉన్నవి: సుమారుగా 200

డెంగీపై అప్రమత్తత అవసరం

జలదంకి, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలతో పాటు వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటే డెంగీ బారిన పడకుండా చూసుకోవచ్చని కావలి సబ్‌యూనిట్ అధికారి లక్ష్మి నరసయ్య సూచించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎన్.హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పని సరి

దగదర్తి : అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పచ్చిరొట్ట విత్తనాలు 50 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామని తెలిపారు. అవసరమైన వారు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఆషాఢమాస చివరి శుక్రవారం సందర్భంగా పలు ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో పార్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అలాగే సంతానలక్ష్మి అమ్మవారు శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో జనం తరలించారు. **కావలి :** పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. భక్తులు భారీగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

శాకంబరిదేవి అలంకారంలో సంతానలక్ష్మి అమ్మవారు

విగ్రహం ఏర్పాటుకు స్థల కేటాయింపుపై హర్షం

గుడ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానిలో శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించడంపై మండల ఆర్యవైశ్యసంఘం సంతోషం ప్రకటించింది. సంఘం బాధ్యులు అమరా మాల్యాద్రి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు శుక్రవారం బస్టాండ్ కూడలిలోని పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాసరావు, తెదేపా నాయకులు సి. మల్లికార్జున, సర్పంచి శంకర్ తదితరులు పాల్గొన్నారు. **కావలి:** కూటమి పరిపాలనతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తటవర్తి వాసు అన్నారు. శుక్రవారం ఆయన కావలిలో విలేకరులతో మాట్లాడారు. అమరావతిలో 6.8 ఎకరాల భూమిని పొట్టి శ్రీరాములు స్మారకభవన నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.

పరిసరాల శుభ్రత ముఖ్యం

దగదర్తి , న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉలవగుంటపాలెంలో పర్యటించి.. గ్రామస్థులకు తడి, పొడి చెత్తను సేకరించే పద్ధతులు వివరించారు. వాటిని వేర్వేరుగా సేకరించి ఇవ్వాలని కోరారు. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అడ్డుగా నిలుపుతూ.. ఇక్కట్లు సృష్టిస్తూ

చిత్రంలో కనిపించేది కావలి పట్టణంలో ప్రైవేటు బస్సుల ఆగడాలకు నిదర్శనం. ఆర్టీసీ డిపో ఎదుట ట్రంకు రోడ్డులో తరచూ ఉదయం, రాత్రి వేళల్లో ఇతర వాహనాలు వెళ్లలేని స్థితిలో నిలుపుతూ పలువురు ట్రాఫిక్ ఇక్కట్లు సృష్టిస్తున్నారు. సమస్యగా ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కావలి రెండో పట్టణ పోలీసులు స్పందిస్తూ ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కావలి**

పక్కనే వ్యర్థాలు.. స్థానికులకు అవస్థలు

మండలంలోని తెల్లపాడులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. సంబంధిత సిబ్బంది పట్టించుకోకపోవడంతో నివాస గృహాల పక్కనే వ్యర్థాలు పేరుకుపోయి కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. దుర్గంధం, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కలిగిరి**

ప్రభుత్వ వాహనం శిథిలం

గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వీలుగా జీపులను ఏర్పాటు చేశారు. నేడు అవి పూర్తిస్థాయిలో శిథిలమవుతున్నాయి. పట్టణంలోని ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయశాఖ కార్యాలయాల దగ్గర జీపులు అలానే పడి ఉన్నాయి. వీటి చక్రాలు, సామగ్రి దొంగతనం జరుగుతున్నా వీటిపై చర్యలు లేవు. **- న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

ఒరిగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

కావలి-ఉదయగిరి రహదారి నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం ఒరిగి.. ప్రమాదకరంగా ఉంది. కొద్దిపాటి గాలులు వీచినా పడిపోయే స్థితి నెలకొన్నా.. అధికారులు మాత్రం పట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై డిస్కం ఏఈఈ నాగూర్ వలి మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

ప్రకృతి సాగుపై అవగాహన కల్పించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: పురుగు మందుల్లేని ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్, రాష్ట్ర అధికారి మీరబీ అన్నారు. డివిజన్ పరిధిలోని ఏపీఎంలు, వీహెచ్‌ఏలకు మూడురోజుల శిక్షణలో భాగంగా శుక్రవారం గండిపాళెంలో సేంద్రియవిధానంలో పండించిన పంటలపై క్షేత్రస్థాయి సందర్శన నిర్వహించారు. అతిగా రసాయనిక ఎరువులు, మందుల వాడకంతో భూమి సామర్థ్యం కోల్పోయి.. దిగుబడులు తగ్గుతాయన్నారు. సబ్‌డివిజన్ మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

కొనసాగిన కార్మికుల నిరసన

కావలి, న్యూస్‌టుడే: పురపాలక పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. పలువురు సీఐటీయూ అనుబంధ కార్మికులు జీతాలు పెంచాలంటూ విధులు బహిష్కరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కావలి పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ నుంచి పడి యువకుడి మృతి

దగదర్తి,న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం నుంచి పడి తీవ్రగాయాలపాలైన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని సిద్దారెడ్డిపాలెంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. సిద్దారెడ్డిపాళేనికి చెందిన వెంకటేశ్వర్లు నాయక్(35) ద్విచక్రవాహనంపై బంధువుల ఇంటికి వెళుతుండగా కుక్క అడ్డంగా వచ్చింది. దాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తు కింద పడ్డారు. తలకు బలమైన గాయమవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. బంధువులు చికిత్స నిమిత్తం నెల్లూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

కావలి, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధురాలు దుర్మరణం పాలయ్యారు. పోలీసుల వివరాల మేరకు శుక్రవారం కావలి మండలం గౌరవరం గ్రామ ఎస్సీకాలనీకి చెందిన కందిపాటి శేషమ్మ(82) ఒంగోలులో బంధువుల ఇంటిలో జరుగుతున్న ఉత్తరక్రియలకు హాజరయ్యేందుకు టోల్‌ప్లాజా వద్దకు నడిచి వెళుతున్నారు. సాంబశివాపురం అడ్డరోడ్డుకు సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దాంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. ఆమె కుమార్తె ఫిర్యాదు ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

ఉదయగిరి, దుత్తలూరు, న్యూస్‌టుడే: దుత్తలూరు మండలం సోమలరేగడ సమీపంలో 167-బీజీ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు తీవ్రగాయాలు కాగా అదే ప్రదేశంలో కారు బోల్తాపడి పలువురు స్వల్పగాయాలైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల మేరకు.. ఉదయగిరి బిట్-2 వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న హజరత్‌మస్తాన్ విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై స్వగ్రామమైన వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లికి వెళుతున్నారు. సోమలరేగడ సమీపంలో గేదెలు అడ్డుగా రావటంతో ఢీకొని కింద పడిపోయారు. కుడిచేయి, కాలికి తీవ్రగాయాలయ్యాయి. అదే ప్రదేశంలో ఉదయగిరికి చెందిన షేక్ మస్తాన్ కుటుంబ సభ్యులతో కలిసి కారులో బుచ్చిరెడ్డిపాళెం నుంచి వెళ్లి వస్తుండగా గేదెలను తప్పించబోయి కారు రోడ్డు పక్కన ఉన్న గుంతలో బోల్తాపడింది. కారులో ఉన్న వారికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచారమందించటంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీఆర్వోను నెల్లూరుకు తరలించారు. ● **కావలి:** స్థానిక రెండో పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో బైక్ అదుపు తప్పడంతో ఓ యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. ముగ్గురు యువకులు వస్తుండగా, ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడికి కావలి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

లక్ష్యసాధనతో ముందడుగు

బ్యాగులు అందజేస్తున్న సబ్‌కలెక్టర్ టి.శ్రీపూజ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేయాలని సబ్‌కలెక్టర్ టి.శ్రీపూజ అన్నారు. వరల్డ్‌విజన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 57 మంది విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ వరల్డ్‌విజన్ సంస్థ విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందనీయమన్నారు.

కావలి : నడింపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కావలి వాసవి సెవన్ లయన్స్ బృందం విద్యాసామగ్రిని అందజేసింది. లయన్స్ ప్రతినిధులు వేణుగోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **గుడ్లూరు:** తెట్టు ఎస్టీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయిని లక్ష్మీశ్రీదేవి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక

వింజమూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎంపీడీవో కేతు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకమైనందున కార్యదర్శులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. కమిటీ అధ్యక్షురాలుగా ఎం.విజయమ్మ, ఉపాధ్యక్షులుగా సందీప్, పెంచలయ్య, ప్రధానకార్యదర్శిగా కె.శేఖర్, కోశాధికారిగా టి.భారతిలను ఎన్నుకున్నారు. డిప్యూటీ ఎంపీడీవో గోపీశ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలు

ఎమ్మెల్యే ఫిర్యాదుతో కేసు నమోదు

కావలి, న్యూస్‌టుడే: ఆర్థిక లావాదేవీల్లో అక్రమాలకు పాల్పడ్డారంటూ తన సంస్థకు చెందిన పూర్వ ఉద్యోగిపై ఎమ్మెల్యే కృష్ణారెడ్డి రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం విచారించిన న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధించింది. పోలీసుల వివరాల మేరకు.. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారానికి చెందిన దేవరపల్లి రఘురామిరెడ్డి.. ఎమ్మెల్యే మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సంస్థలో.. కొన్నేళ్ల క్రితం వరకు లైజనింగ్ మేనేజర్‌గా పనిచేసేవారు ఆ క్రమంలోనే సదరు వ్యక్తి 2023 ఆగస్టుకు పూర్వం సంస్థకు సంబంధించిన పన్నులు చెల్లించినట్లుగా నకిలీ రసీదులను సృష్టించారు. రూ.78,13,300 మొత్తాన్ని తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించుకున్నారు. ఆ సొమ్ముతోనే ఇంటిని, భూమిని కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచడంతో ఈనెలాఖరు వరకు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు.

రిజిష్టరు విక్రయ పత్రము పోయినది

కావలి స.రి. ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ పత్రము తేది 30.09.2024 దస్తావేజు నెం. 19333/2024 ద్వారా కొనుగోలు చేసి కావలి మండలం, ముసునూరు గ్రామ స.నెం. 913 బాలాజినగర్‌లోని 26 1/2 అంకణముల స్థలముకు సంబంధించిన లింకు డాక్యుమెంటు అయిన సదరు గ్రామ స.నెం.913 బాలాజినగర్‌లోని 13 1/4 అంకణముల స్థలమునకు సంబంధించి కావలి స.రి. ఆఫీసులో తేది 11.09.1996న రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 1564/1996 ను నేను 12.07.2025 తేదీన ముసునూరు లోని మా ఇంటి నుండి జెరాక్సు సెంటరుకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

KAKURU SILPA, Cell: 9030249777

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

మొక్క నాటుతున్న ఎన్ఆర్ఐ, తదితరులు

కలిగిరి, న్యూస్‌టుడే: మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, మానవ మనుగడకు వాటి పెంపకం తప్పనిసరి అని కలిగిరి సీఐ పి.వెంకట నారాయణ తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ నీలిమ దాతృత్వంతో స్థానిక పాఠశాలలో శుక్రవారం 150 మొక్కలను నాటారు. ప్రిన్సిపల్ శ్రీనువాసులు, తెదేపా మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, సర్పంచి డి.వెంకటసుబ్బయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ పి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేయూతనివ్వాలి.. స్ఫూర్తిగా నిలవాలి

● 11,351 బంగారు కుటుంబాల గుర్తింపు
● మార్గదర్శుల కోసం అన్వేషణ

సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సేవా దృక్పథం ఉన్న సంపన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలను దత్తత తీసుకుని వారి ఎదుగుదలకు చేయూతనివ్వడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమానికి సంబంధించి మార్చిలో సచివాలయ సిబ్బందితో ఇంటింటి సర్వే చేసి బంగారు కుటుంబాలను గుర్తించారు. ప్రస్తుతం వీరి జీవన ప్రమాణాల మెరుగుదలకు అండగా నిలిచేలా ఆర్థికంగా బాగున్న మార్గదర్శుల కోసం అన్వేషిస్తున్నారు.

ఆగస్టు 15 నుంచి అమలు

కందుకూరు నియోజకవర్గంలో సుమారు 80 వేల కుటుంబాలు ఉంటాయని అంచనా. ఇటీవల సచివాలయ సిబ్బంది నిర్వహించిన పీ-4 సర్వేలో కనీస సదుపాయాలైన విద్యుత్తు, తాగునీరు, వంటగ్యాస్, టీవీ, ఫ్రిజ్, ద్విచక్రవాహనాలు, ఆదాయ వనరులు లేని వారి వివరాలను నమోదు చేశారు. పలు రకాల సంక్షేమ పథకాలు పొందుతున్నా.. వాటికి సంబంధం లేకుండా కేవలం పేదరికమే అర్హతగా 11,351 కుటుంబాలను నిరుపేదలుగా ప్రాథమికంగా గుర్తించారు. వీరి వివరాలను సచివాలయాలకు పంపి.. గ్రామసభల ద్వారా పునః పరిశీలన చేశారు. ఈ ప్రక్రియ అనంతరం వీరికి బంగారు కుటుంబాలుగా నామకరణం చేశారు. ఆర్థిక, ఉపాధి తదితర రంగాల్లో సహకారం అందించేలా సంపన్న కుటుంబాలను(మార్గదర్శులు) గుర్తిస్తున్నారు. వారు ఒక కుటుంబం నుంచి గ్రామం, మండలం, నియోజకవర్గ, జిల్లా స్థాయి వరకు దత్తత స్వీకరించేందుకు అవకాశముంది. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

నియోజకవర్గంలో వివరాలు ఇలా..

● మండలం	● బంగారు కుటుంబాలు
కందుకూరుపట్టణం	2915
కందుకూరుమండలం	1275
లింగసముద్రం	1182
గుడ్లూరు	1826
వలేటివారిపాలెం	1691
ఉలవపాడు	2462

పీ4లో భాగస్వాములవ్వాలి

పీ4 పథకంలో సంపన్న కుటుంబాలకు(మార్గదర్శులు) చెందిన వారు భాగస్వాములవ్వాలి. అట్టడుగున ఉన్న పేదవారిని దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెంపుదలకు మనవంతుగా సాయం అందించేందుకు ముందుకు రావాలి. - కె.అనూష, మున్సిపల్ కమిషనర్

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

ఉపాధ్యాయులతో ట్రస్టు నిర్వాహకులు

ఉపాధ్యాయులకు సత్కారం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేట మండలం చిరమన జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీలైన ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మానించారు. గ్రామానికి చెందిన కంచర్ల శేషయ్యానాయుడు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బదిలీ అయిన వారిని నిర్వాహకులు అంకయ్యానాయుడు, ఎస్ఎంసీ కమిటీ ఛైర్మన్ కంచర్ల శ్రీధర్‌నాయుడు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

22న అమ్మవారికి సారె సమర్పణ

ఇందుకూరుపేట: ఇందుకూరుపేట మండలం గంగపట్నంలో వెలసిఉన్న చాముండేశ్వరి అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పణ కార్యక్రమం ఈనెల 22వ తేదీన జరుగుతుందని ఆలయ ఈవో తాతా శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 20వ తేదీన అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకంబరి అలంకారం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు : 8008573949

సమస్య: ఏఎస్‌పేట నుంచి పొనుగోడు వెళ్లే మార్గంలో రోడ్డు గోతులతో నిండి ప్రయాణానికి అనువుగా లేదు. రోడ్డుకు మరమ్మతులు చేస్తే మండల కేంద్రానికి దగ్గర దారి అవుతుంది. - **వెంకటేశ్వర్లు నాయుడు, గ్రామస్థుడు**

సమాధానం: నిధులు మంజూరవగానే మరమ్మతులు చేస్తాం. - **ఖాదర్‌మస్తాన్, ఏఈ**

? సంగం మండలం చెర్లోవంగల్లు వద్ద దువ్వూరు చెరువు గట్టు మీద ముళ్ల చెట్లు విస్తారంగా పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **హజరత్తయ్య, స్థానికుడు**

✓ ముళ్లచెట్లను తొలగించి శుభ్రం చేస్తాం. - **వినయ్‌కుమార్, జలవనరులశాఖ ఏఈ**

? పొదలకూరు రూరల్ పరిధిలోని యాదవ వీధిలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. - **రసూల్, స్థానికుడు**

✓ సిబ్బందికి చెప్పి వెంటనే శుభ్రం చేయిస్తాం. - **యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి**

? చేజర్ల మండలం మైపాటివారిపల్లెకు ప్రధాన రహదారి నుంచి వెళ్లే మార్గంలో నీరు నిలిచి మడుగులా తయారవుతోంది. - **స్థానికులు**

✓ రైతులు నీరు వెళ్లకుండా కట్ట వేయడంతో మడుగులా ఉంది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **అన్వేష్, ర.భ ఏఈ**

? చేజర్ల మండలం వావిలేరు-దొరువుపాడు మధ్య కల్వర్టుకు రేలింగ్ లేక వాహనదారులకు ఇబ్బంది. ప్రమాదకర స్థితిలో ఉంది. - **స్థానికులు**

✓ చర్యలు తీసుకుంటాం. - **అన్వేష్, ర.భ ఏఈ**

? మనుబోలు బీసీకాలనీ మీదుగా చెర్లోపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ప్రధాన రహదారిలో అంధకారం నెలకొంది. - **సురేష్, స్థానికుడు**

✓ పరిష్కరిస్తాం. - **గురయ్య, పంచాయతీ కార్యదర్శి**

? పొదలకూరు మండలం సూరాయపాళెం గ్రామానికి చెందిన శ్మశానాన్ని ఆక్రమించారు. ఆక్రమించిన స్థలాలకు కంచె ఏర్పాటు చేసుకోవడంతో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నాం. - **రవీంద్ర, స్థానికుడు**

✓ ఆక్రమణదారులకు నోటీసులిచ్చాం. త్వరలో తొలగిస్తాం. - **శివకృష్ణయ్య, తహసీల్దారు**

? మనుబోలు బీసీకాలనీ మీదుగా చెర్లోపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వీధిదీపాలు వెలగడం లేదు. - **సురేష్, స్థానికుడు**

✓ పరిష్కరిస్తాం. - **గురుడయ్య, ఈవో**

సాంకేతిక విద్యలో అగ్రగామిగా ఆత్మకూరు

సంగం : పరిశీలిస్తున్న మంత్రి ఆనం, తదితరులు

సంగం, ఆత్మకూరు, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యలో ఆత్మకూరును అగ్రగామిగా చేయడమే లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తరుణవాయి పంచాయతీ అనుబంధ గ్రామమైన అమరపనాయుడి కండ్రికలో శుక్రవారం రాత్రి లగడపాటి భవనాలను పరిశీలించిన తరువాత మాట్లాడారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలతో ఈ ప్రాంత విద్యార్థులు సాంకేతిక విద్యనభ్యసించేందుకు సులువైందన్నారు. సీఎం చంద్రబాబు ఎంఎస్ఎంఈ పార్కును ఆత్మకూరులో ప్రారంభించడంతో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, వారి తల్లి రామలక్ష్మమ్మ, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో మాట్లాడిన తరువాత వారు సుమారు రూ. ఏడుకోట్ల విలువచేసే స్థలం, భవనాలు విరాళంగా అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, నాయకులు తదితరులు హాజరయ్యారు.

❖ ఆత్మకూరు రూరల్ మండలం బట్టేపాడులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. రూ. 22లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో రూ. 12.18 కోట్లతో జలజీవన్‌మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటు పథకానికి శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

న్యూస్‌టుడే, సంగం, కోవూరు

యూరియా అందక పలు గ్రామాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నామని, కొందరు మాదృష్టికి తేగానే ఉన్నతాధికారులకు మాట్లాడి అందుబాటులోకి తెచ్చామని **కోవూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి.అనిత** అన్నారు. ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే సమాచారమివ్వాలని, సాగులో జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని పేర్కొన్నారు. 'న్యూస్‌టుడే- ముఖాముఖి'లో పలు విషయాలపై మాట్లాడారు.

57 రైతు సేవా కేంద్రాలు...

సబ్ డివిజన్ పరిధిలో కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం, సంగం మండలాల్లో 57 రైతు సేవా కేంద్రాలున్నాయి. అయిదు మండలాల్లో వ్యవసాయాధికారులు, సిబ్బంది అవసరమైన మేరకు ఉన్నారు. వ్యవసాయాధికారులు, సహాయకులకు సూచనలు చేశాం. ప్రతి 20 మీటర్ల పరిధిలో పొలాల ఛాయాచిత్రం తీయడంతో వివరాలు పక్కాగా ఉంటాయి. అన్ని భూముల వివరాలు తెలుస్తాయి. దానికనుగుణంగా ఎరువుల సరఫరా, పథకాల పంపిణీ సక్రమంగా చేసేందుకు వీలవుతుంది.

55 వేల ఎకరాల్లో సాగు...

అయిదు మండలాల పరిధిలో 55 వేల ఎకరాల్లో పంట సాగులో ఉంది. 8.5 వేల టన్నుల యూరియా అవసరమవగా, ఇప్పటికే తొమ్మిది వేల టన్నులు అందించాం. మరో 200 టన్నులు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం

18 వేల మంది అర్హులుగా గుర్తింపు..

అన్నదాత సుఖీభవ పథకానికి 18 వేల మంది రైతులను అర్హులుగా గుర్తించాం. ఆధార్, మ్యుటేషన్, ఇతర సమస్యలను అధిగమించిన మరో 250 మంది అర్హులుగా గుర్తించాలని అర్జీలు ఇచ్చారు. పరిశీలన జరుగుతోంది. గతంలో సాయం పొందిన వారు 1800 మంది మృతిచెందారని, వారి కుటుంబ సభ్యులు సరైన దస్త్రాలతో అర్హత పొందితే వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేస్తాం. మరో 1500 దస్త్రాలు తహసీల్దార్ల పరిశీలనలో ఉన్నాయి. వాటిని త్వరగా పరిష్కరిస్తే వారికి సాయం లభిస్తుంది. ఒక వేళ ఆలస్యమైనా, వారికి ఒకేసారి రెండు విడతల సాయం అందుతుంది.

4,400 నమూనాలు..

సబ్‌డివిజన్ పరిధిలో 4,400 మట్టినమూనాలు సేకరించగా, వాటి భూసార ఫలితాల గురించి నెల్లూరులోని ప్రయోగశాలలో పరీక్షలు జరుగుతున్నాయి. గతేడాది సేకరించిన నమూనాల్లో లభించిన ఫలితాల ఆధారంగా జింకు లోపం కలిగిన భూములకు రూ.25 లక్షల విలువైన సూక్ష్మపోషకాలు పంపిణీ చేయనున్నాం.

అవగాహన కల్పిస్తున్నాం...

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం వరి, వేరుసెనగ పంటలకు మాత్రమే చేసుకునే అవకాశముంది. వరికి ఎకరాకు రూ. 840, వేరుసెనగకు రూ. 280 వంతున ప్రీమియం చెల్లించాలి. వేరుసెనగకు నెలాఖరు వరకు, వరి పంటకు ఆగస్టు 15వతేదీ వరకు గడువు ఉంది.

6,500 మందికి కౌలు కార్డులు..

6,500 మందికి కౌలు రైతు కార్డులు ఇవ్వాలనే లక్ష్యముంది. సంబంధిత రైతులు రెవెన్యూ శాఖ నుంచి ధ్రువీకరణ పొందాలి. ఫలితంగా వారు వ్యవసాయ పథకాలు, రాయితీలు పొందుతారు. ధాన్యం విక్రయాలు చేసేందుకు ఇబ్బందులుండవు.

పెరిగిన డ్రోన్ల వినియోగం..

వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పెరిగింది. అయిదుగురు రైతులు ఒక సంఘంగా ఏర్పడి, రూ. రెండు లక్షలు చెల్లిస్తే, రూ.పది లక్షల విలువైన డ్రోన్ లభిస్తుంది. రూ.ఎనిమిది లక్షల మేర రాయితీ పొందవచ్చు. వారు ఉపాధి పొందడంతో పాటు, మిగిలిన రైతులకు మేలు చేసినట్లవుతుంది.

లేగదూడల సంరక్షణే లక్ష్యం

మనుబోలు, న్యూస్‌టుడే : లేగదూడల సంరక్షణే తమ లక్ష్యమని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో పెయ్యదూడల ఉత్పత్తి పథకంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ లేగదూడల పెంపకానికి తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. నెల్లూరు డివిజన్ పరిధిలో 600 లేగదూడలకు ఎలాంటి వ్యాధులు రాకుండా వ్యాక్సినేషన్ చేయించామన్నారు. పెయ్యదూడల ఉత్పత్తి పథకం ద్వారా పాడి రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం పెయ్య దూడల అందాల పోటీలను నిర్వహించి పాడిరైతులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరిక వేణుగోపాల్‌రెడ్డి, పొన్నూరు అశోక్, సుమన్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ ఏడీ గురవారెడ్డి, పశువైద్యులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. జీతాలు పెంచాలని వీరు డిమాండ్ చేశారు. వామపక్షాల పిలుపు మేరకు వేతనాల పెంపునకు చేపట్టిన సమ్మె రెండో రోజు కొనసాగింది. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు శివప్రసాద్, పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు, కొండమాని హజరత్తయ్య, కార్మిక నాయకులు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో బైఠాయించిన కార్మికులు

అక్రమ కట్టడాలను తొలగించాలి

ఆక్రమణలను పరిశీలిస్తున్న రైతులు

మనుబోలు, న్యూస్‌టుడే : ప్రధాన పంట కాలువను ఆక్రమించి చేపడుతున్న అక్రమ కట్టడాలను తొలగించాలని మనుబోలు రైతులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్‌నగర్ పక్కనే ఉన్న ప్రధాన పంట కాలువను ఓ వ్యక్తి ఆక్రమించి శుక్రవారం ఇంటి నిర్మాణానికి అవసరమైన పిల్లరు ఏర్పాటు చేయడంతో రైతులు అడ్డుకున్నారు. కాలువ ఆక్రమణ లేకుండా నిర్మాణం చేసుకోవాలని పలుమార్లు ఆ వ్యక్తికి చెప్పినా పట్టించుకోకుండా నిర్మాణాలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రెండు వేల ఎకరాలకు సాగునీటిని సరఫరా చేసే కాలువను ఆక్రమిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు పడతామని వాపోయారు. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలుపుదల

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలం గంగపట్నం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు డిస్కం ఏఈ నరసింహులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పరిశీలన

సైదాపురం: సైదాపురం మజరా మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలోని భూముల్లో ఆక్రమణలపై శుక్రవారం రెవెన్యూ, అటవీ, ఉద్యానశాఖ అధికారులతో సంయుక్త పరిశీలన నిర్వహించారు. ఇక్కడి 793 సర్వే నంబరులోని భూములు ఆక్రమణలపై పరిశీలించినట్లు తహసీల్దారు సుభద్ర తెలిపారు. భూముల ఆక్రమణలపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యానశాఖాధికారి ఆనంద్, బీట్ అధికారి రవిశేఖర్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు బాలిక

కలువాయి, న్యూస్‌టుడే: మతిస్థిమితం సరిగా లేక ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలికను ఎస్సై కోటయ్య శుక్రవారం ఐసీడీఎస్ సిబ్బంది సమక్షంలో తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పోలీసుల వివరాల మేరకు... ఈ నెల 15వ తేదీ బాలిక ఇందుకూరుపేటలో తను నివాసముంటున్న ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అక్కడ రైలు ఎక్కి విజయవాడకు వెళ్లి తిరిగి మరో రైలులో తిరుపతికి చేరింది. రైల్వే స్టేషన్‌లో అమాయకంగా తిరుగుతూ కనిపించిన బాలికను రైల్వే పోలీసులు గుర్తించి వివరాలు తెలుసుకున్నారు. సొంతూరు కలువాయి.. తండ్రి పేరు చంద్ర అని చెప్పడంతో స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సై తల్లిదండ్రులను గుర్తించి విషయం తెలియజేశారు. కలువాయికి చెందిన మేడిబోయిన చంద్ర పని నిమిత్తం రెండేళ్లుగా ఇందుకూరుపేటలో నివాసముంటున్నారు. ఐసీడీఎస్ సిబ్బంది సమక్షంలో బాలికను తండ్రికి అప్పగించి జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు.

ప్రకృతి వ్యవసాయంపై క్షేత్ర ప్రదర్శన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం మంచి ఫలితాలు ఇస్తుందని ఆత్మకూరు ఏడీఏ శైలజాకుమారి తెలిపారు. శుక్రవారం మహిమలూరులో ప్రకృతి వ్యవసాయంపై క్షేత్ర ప్రదర్శన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సస్యరక్షణకు వివిధ కషాయాలు తయారీ విధానం చేసి చూపించారు. వరికోతల సమయంలోనే చిరుధాన్యాల సాగుతో చేకూరే ప్రయోజనాలు వివరించారు.

నిరంతరం.. అంతరాయం

సంగం బస్టాండు కూడలిలో నిరంతరం వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పామూరు, ఏఎస్‌పేట బస్సులు ఇక్కడే వెనుతిరుగుతుంటాయి. ఇందుకు తోడు ఇసుక లారీల రాకపోకలు అధికమవడంతో, నియంత్రణ లేక వాహనాలు నిలిచిపోతుండటంతో ప్రయాణికులతో పాటు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సంగం**

ఆదమరిస్తే..ఆసుపత్రికే

విడవలూరు మండలం తుమ్మగుంట అరుంధతీవాడ వద్ద రహదారిపై తాటి మానులు, పేడ దిబ్బలు ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి వేళల్లో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం తప్పదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మార్జిన్ లేకుండా ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విడవలూరు**

కాలువల్లేక అవస్థలు

పొదలకూరులోని ప్రధాన రహదారికి ఇరువైపులా సైడు కాలువలు లేవు. కొంత భాగంలో ఉన్నా అవి కాస్తా ఆక్రమణలకు గురవడంతో వర్షపునీరు రోడ్డు మీద నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చిన్నపాటి వర్షానికే నీరు రహదారులపైకి చేరుతోంది. సైడు కాలువలు ఉన్నచోట ఆక్రమణలు తొలగించి సాఫీగా నీరు పోయేలా చర్యలు తీసుకోవాలి. **- న్యూస్‌టుడే, పొదలకూరు**

ఇలాగైతే వ్యాధులు రావా?

పొదలకూరు మండలం తాటిపర్తి ప్రధాన రహదారి వద్ద ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఎదుట మురుగు కాలువ దుర్గంధం వెదజల్లుతోంది. ప్రస్తుతం 36 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. దుర్వాసనతో అడుగు పెట్టాలంటే వారు నరకయాతన పడుతున్నారని తలిదండ్రులు వాపోతున్నారు. నిల్వ మురుగు నీటిపై దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. అధికారులు స్పందించి శుభ్రం చేయాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్**

పొంచి ఉన్న ప్రమాదం

కలువాయి మండలంలోని వెంకటరెడ్డిపల్లి సమీపంలో ఉన్న వంతెన నిత్యం అధికలోడు వాహనాలు రాకపోకలతో ప్రమాదకరంగా మారింది. వెంకటరెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి మధ్యలో ఉన్న వంతెనపై గుంత ఏర్పడి కమ్ములు బయటపడ్డాయి. భారీ లోడుతో కూడిన పెద్దవాహనాలు తిరుగుండటంతో రహదారులు దెబ్బతింటున్నాయని పలువురు వాపోతున్నారు. ఇలాగే వదిలేస్తే పూర్తిగా దెబ్బతినే ప్రమాదముందని గ్రామస్థులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, కలువాయి**

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నం పోర్టులో నీటి గుంటలో పడి వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... నెల్లూరు గ్రామీణ మండలం పెనుబర్తికి చెందిన వెంకటకృష్ణయ్య(48) కొంత కాలంగా కుటుంబ సభ్యులతో వివాదాలతో దూరంగా ఉంటూ... కూలీ పనులు చేసుకుంటూ బయట ప్రాంతాల్లో ఉంటున్నారు. గురువారం పోర్టులోని 5వ బెర్త్ సమీపంలో నీటి సంపు వద్ద మృతదేహమై తేలాడు. అతని శరీరంపై గాయాలున్నాయి. ఎలా మృతిచెందాడన్న విషయంపై అంతుపట్టడం లేదు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి..

ఇందుకూరుపేట : యువకుడు జీవితంపై విరక్తిచెంది పురుగుమందు తాగి ఆత్మహత్య పాల్పడి మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గంగపట్నంనకు చెందిన గునుకుల చంద్ర(28) తల్లి ఇటీవల మృతిచెందారు. మనస్తాపం చెందిన యువకుడు మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.

ఆ మృతదేహం ఎవరిది?

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని చింతోపు పంచాయతీ ఆంజనేయపురం సమీపంలోని సర్వేపల్లి కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రెండు రోజులు గడుస్తున్న మృతుడి ఆచూకీ కానరాలేదని వారు తెలిపారు. సుమారు 35 ఏళ్లు ఉన్న ఆ వ్యక్తి నాలుగు రోజుల క్రితం కాలువలో పడి మృతిచెంది ఉండొచ్చని భావిస్తున్నారు. ఎడమ చేతిపై మల్లీశ్వరి అని పచ్చబొట్టు, మెడలో వెంకటేశ్వరస్వామి వెండి డాలరు ఉన్నట్లు గుర్తించారు. పంచనామా నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చుట్టుపక్కల మండలాల్లో మృతుడి వివరాల కోసం విచారిస్తున్నట్లు వారు తెలిపారు.

త్రుటిలో తప్పించుకున్న ఖైదీ

వెంకటాచలం, న్యూస్‌టుడే: మూడు రోజుల క్రితం జిల్లా కేంద్ర కారాగారం నుంచి గోడ దూకి పారిపోయిన ఖైదీ ఇండ్ల సురేశ్ కోసం జైలు అధికారులు, పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నిందితుడు సురేశ్ శుక్రవారం సంగం మండలం మర్రిపాడులో ఉన్న బంధువుల వద్దకు వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన అక్కడికి చేరుకోగా అప్పటికే అక్కడి నుంచి పరారయ్యాడు. కేవలం పది నిమిషాలు మాత్రమే ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు గాలిస్తున్నారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

ముత్తుకూరు : మండలంలోని పొట్టెంపాడుకు చెందిన అరవింద్ రెడ్డి (28) అనే యువకుడు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. సీఏ పూర్తి చేసిన అరవింద్ రెడ్డి చెన్నైలో కార్యాలయం పెట్టేందుకు అప్పులు చేశాడు. అప్పులు అధికమవడంతో రెండు రోజుల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ముత్తుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాచీన కళలను కాపాడుకుందాం

మనుబోలు : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ప్రాచీన కళలను వ్యాప్తి చేయడానికి అందరూ ముందుకు రావాలని కూచిపూడి నాట్య గురువు సాంబశివరావు పిలుపునిచ్చారు. మనుబోలులోని ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు కూచిపూడి నృత్యంపై శుక్రవారం అవగాహన కల్పించారు.

అదృశ్యంపై కేసు నమోదు

పొదలకూరు : పొదలకూరులోని కాకాణి నగర్‌కు చెందిన హరికృష్ణ(25) నెల రోజులుగా ఇంట్లో నుంచి కనపడకుండా పరారయ్యాడని ఎస్సై హనీఫ్ తెలిపారు. బాధితుడి బంధువులు, స్నేహితులు వద్దకు వెళ్లి విచారించినా ప్రయోజనం లేక పోవడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

బాధితుడికి నగదు అందజేస్తున్న హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ సభ్యులు

అనంతసాగరం, న్యూస్‌టుడే: పడమటి కంభంపాడు గ్రామానికి చెందిన ఖాజావలి వైద్య ఖర్చుల కోసం హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల ఖాజావలి ఆరోగ్యం క్షీణించి గుండె పోటు రావడంతో ఆయన శస్త్రచికిత్స చేయించుకున్నారు. కుటుంబ పెద్ద ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు వెంకటరమణారెడ్డి ఆయన మందుల కోసం రూ.15 వేలు నగదును అందించారు. భవిష్యత్తులో అండగా ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి, మురళి, నరసింహారెడ్డి, మల్లిఖార్జున, గౌస్, విజయ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు తహసీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని అయిదు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. తహసీల్దారు సీహెచ్ సుబ్బయ్య వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కల్పించారు. సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు శుద్ధజలం

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), అనంతసాగరం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. క్రమం తప్పకుండా ప్రతినెలా పోషకాహారం అందిస్తోంది. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు కుళాయిలు, గృహ అవసరాలకు వినియోగించే నీరు తాగడంతో తరచూ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు శుద్ధజలం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అనంతసాగరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 150 కేంద్రాల్లో 4961 చిన్నారులు ఉన్నారు. తొలి విడతగా మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లోని 10 కేంద్రాలకు శుద్ధ జల యంత్రాలు అందజేశారు. ఒక్కోదాని విలువ సుమారు రూ. 17 వేలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. విద్యుత్తు సౌకర్యం ఉన్న కేంద్రాలనే ఎంపిక చేసి.. ఆయా చోట్ల వాటిని అమర్చారు. వాటికి స్థానిక నీటి వనరు ద్వారా సరఫరా జరిగేలా ఏర్పాటు చేశారు. యంత్రంతో పాటు ప్రత్యేకంగా ఒక ట్యాంకును అందజేశారు. రెండో విడతలో మరిన్ని కేంద్రాల్లో యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తామని సీడీపీవో పద్మావతి తెలిపారు.

నందవరం కేంద్రంలో ఏర్పాటు చేసిన యంత్రం

సీహెచ్‌సీలో గైనకాలజిస్ట్ పోస్టు భర్తీ ఎన్నడో..!

న్యూస్‌టుడే, పొదలకూరు

మెట్టప్రాంతంలో కీలక పట్టణమైన పొదలకూరు సీహెచ్‌సీలో గైనకాలజిస్ట్ లేక మహిళా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది ఇక్కడికి వస్తుంటారు. ప్రభుత్వాసుపత్రుల్లో అత్యవసరమైన గర్భకోశ వైద్యురాలు నెల రోజులుగా లేరు.. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టరు పద్మావతి అల్లూరుకు బదిలీ కావడంతో అప్పటి నుంచి భర్తీ చేయలేదు. వారానికి ఒక రోజు ఇన్‌ఛార్జి వైద్యురాలు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

❖ సైదాపురం, కలువాయి, చేజర్ల, మనుబోలు మండలాలతో పాటు పొదలకూరు చుట్టుపక్కల మండలాలకు కేంద్రం కావడంతో నిత్యం 300కు పైగా ఓపి నమోదవుతుంది. గర్భకోశ వ్యాధులకు సంబంధించిన రోజుకు పది నుంచి 15 మందికిపైగా వస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు వెచ్చించలేని ఎక్కువ మంది గిరిజన, పేద కుటుంబాలకు చెందిన వారు వస్తున్నారు. గర్భవతులు, బాలింతలతో పాటు ఇతర రుగ్మతలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు.

పొదలకూరు సీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలు

❖ ఆసుపత్రిలో స్కానింగ్, రక్త పరీక్షలు, ఎక్స్‌రే వంటి సదుపాయాలు ఉండటంతో వీరి సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోంది. మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ అక్కడ భవన సదుపాయం లేకపోవడంతో అయిదేళ్లుగా సీహెచ్‌సీలోనే కాన్పులు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్నారు. ప్రతి నెల 9న ప్రధాన మంత్రి సురక్ష యోజనా పథకం కింద 70 మంది గర్భిణులకు, స్కానింగ్, రక్తపరీక్షలు చేయాల్సి ఉంది. కీలకమైన కేంద్రంలో వైద్యశాఖ ఉన్నతాధికారులు పోస్టు భర్తీ చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆసుపత్రిలో ఫార్మసిస్టు పోస్టు కూడా ఖాళీగా ఉంది.

❖ సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా. ప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రికి ఇద్దరు గైనకాలజిస్టుల పోస్టులు కేటాయించిందని, పొదలకూరు 30 పడకల ఆసుపత్రికి ఒక వైద్యురాలు ఉండాలన్నారు. ప్రస్తుతం చేరేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో అల్లూరు, వెంకటాచలం, రాపూరు ఆసుపత్రుల నుంచి గర్భకోశ వ్యాధుల వైద్య నిపుణులను వారంలో ప్రతి బుధవారం డ్యూటీ చేసే విధంగా నియమించారన్నారు. ఓపీ ఎక్కువగా ఉండటంతో శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా - రేబాల శాఖ.
Ph.No.08622-252700
118వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ
బ్యాంక్ ఆఫ్ బరోడా 118వ వ్యవస్థాపక దినోత్సవ శుభసందర్భంగా బ్రాంచి మేనేజర్
శ్రీ ఎస్.రవి గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..
బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది & స్టాఫ్, రేబాల శాఖ

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

నగరపాలక సంస్థలో బదిలీలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరపాలకసంస్థలో పలువురిని బదిలీ చేస్తూ కమిషనర్ వైవో నందన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న ఎల్.చిన్నబాబును రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్‌గా, సీహెచ్ కృష్ణరాజును ఇంజినీరింగ్ విభాగానికి, కె.కృపాకర్‌ను ప్రజారోగ్య విభాగానికి బదిలీ చేశారు. పీఆర్వో ఎన్.కృష్ణకిషోర్‌ను జీ3, టీపీ విభాగం, ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో పని చేస్తున్న ఏఎం మృదుల, ఎ.ఆనంద్‌బాబును వీఆర్ హైస్కూల్‌కు, జీ3, టీపీ సెక్షన్‌లో ఉన్న ఎంవీబీ కృష్ణారావును పీఆర్వోగా నియమించారు. ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఉన్న డీవీఎల్ సుభాషిణిని మెప్మాకు, అక్కడ ఉన్న జి.బాలసుబ్రహ్మణ్యంను హెచ్ఎఫ్ఏ విభాగానికి బదిలీ చేశాం

ఆరోగ్యాధికారిగా డాక్టర్ కనకాద్రి

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారిగా డాక్టర్ కనకాద్రిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులుఇచ్చింది. డిప్యుటేషన్‌పై ఉన్న డాక్టర్ చైతన్య గడువు ఈనెల 21వ తేదీతో ముగియనుంది. దీంతో వైద్యఆరోగ్య శాఖలో కేంద్ర కారాగారంలో వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ కనకాద్రిని నియమించారు.

801 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 801 మెట్రిక్ టన్నుల యూరియా అందజేశారు. 18 సొసైటీలు, 28 ఆర్ఎస్‌కేల ద్వారా రైతులకు అందించామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి తెలిపారు.

20న బుద్ధుడితో నా ప్రయాణం నాటిక

నెల్లూరు(మార్కెట్ సెంటర్): బుద్ధుడితో నా ప్రయాణం అనే నాటికను నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఈ నెల 20న ప్రదర్శించనున్నట్లు బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా కన్వీనర్ మస్తాన్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈమేరకు ప్రకటించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: హరనాథపురం రెండో వీధిలో కాలువలు పూడికతో నిండిపోయాయి. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - సుజాత, స్థానికురాలు

సమాధానం: కాలువలను శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. - డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

? కోటమిట్ట మెక్లిన్స్ రోడ్డులోని డిప్యూటీ మేయర్ కార్యాలయం పక్క వీధిలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. - సుభహాన్

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

- న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

సమాచార హక్కు చట్టంపై అవగాహన

పద్మావతి సెంటర్ (నెల్లూరు), న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంలో ఎవరైనా సమాచారం అడిగిన 30 రోజుల్లో ఇవ్వాలని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈచట్టంపై నెల్లూరులోని తన కార్యాలయంలో ఉద్యాన అధికారులు, సిబ్బందికి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిపై నిర్లక్ష్యం చూపరాదని వివరించారు.

డాక్టర్ శశికాంత్‌పై క్రమశిక్షణ చర్యలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శవ పరీక్ష నివేదికలో లోపాలకు కారణమైన ఎస్వీఎంసీ ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ శశికాంత్‌పై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. మూడు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్లు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించే సమయంలో ఓ మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించి... లోపాలతో నివేదిక సమర్పించినట్లు ఆ కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం విచారణాధికారిని నియమించి దర్యాప్తు జరిపింది. నివేదికలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఆ మేరకు నిర్ణయం తీసుకుంది.

జలం.. కలుషితం.. వ్యాధుల భయం

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

నగరంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో తాగునీరు కలుషితమై వస్తోంది. ఎక్కడో ఒకచోట రంగు మారి.. దుర్వాసనతో సరఫరా అవుతోంది. దీన్ని నివారించడంలో అధికారులు విఫలమవుతున్నారు. పైపులైన్ల లీకేజీలను ఇంజినీరింగ్ విభాగం అధికారులు అరికట్టడం లేదు. దీంతో నిత్యం లక్షల లీటర్ల నీరు వృథాగా నేల పాలవుతోంది. ఈ లీకేజీలతో ప్రజలకు సరిపడా నీరు అందడం లేదు.

కాలువలో తాగునీటి కుళాయి

కాలువపై నుంచే కుళాయిల పైపులైన్లు

రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా..: నగరంలో 54 డివిజన్లు ఉండగా.. దాదాపు పది లక్షల మంది జనాభా ఉన్నారు. వీరి అవసరాలకు రూ.550 కోట్లు ఖర్చు చేసి 120 ఎంఎల్‌డీ సామర్థ్యంతో తాగునీటి పథకాన్ని నిర్మించారు. ఇళ్లకు అనుసంధానం చేయలేదు. నగరంలోని జనాభాకు నిత్యం 80 ఎంఎల్‌డీ వరకు అవసరం అవుతోంది. ఇందులో 10 ఎంఎల్‌డీ వరకు వృథా అవుతోంది. ఒక ఎంఎల్‌డీ శుద్ధి చేసేందుకు రూ.వేలల్లో నిధులు ఖర్చు చేయక తప్పదు. ఆలం, క్లోరినేషన్, విద్యుత్తు, సిబ్బంది జీతభత్యాలు ఇలా అన్నింటికీ లెక్కిస్తే రూ.లక్షల్లో ఖర్చు అవుతుంది.

నగర జనాభా: 10 లక్షలు
డివిజన్లు: 54
కుటుంబాలు: 1.56 లక్షలు
తాగునీటి బావులు: 21
పంపింగ్ కేంద్రాలు: 3
ప్రతి రోజూ పంపిణీ: 80 ఎంఎల్‌డీ
సరఫరా సమయం: ఉదయం 6 నుంచి 8 గంటలు, సాయంత్రం 5 నుంచి 7 గంటలు

ఎందుకిలా..: నగరంలో 9.5 కిలోమీటర్ల మేర తాగునీటి పైపులైన్లు మురుగు కాలువల్లో నుంచి వెళుతున్నాయి. 406 కుళాయిలు కాలువల్లోనే ఉన్నాయి. మురుగునీటిలో గొట్టాలు తుప్పుపట్టి రంధ్రాలు పడుతున్నాయి. అందులోకి మురుగునీరు చేరడంతో రక్షిత నీరు కలుషితమై రావడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. చాలా చోట్ల ఎయిర్ వాల్వులు లేక విద్యుత్తు సరఫరాలో లోపాల సమయంలో ఒత్తిడికి గొట్టాలు పగుళ్లిస్తున్నాయి. ఎప్పుడో వేసిన భూగర్భ గొట్టాలు.. ఇప్పుడు రహదారుల కిందకు వచ్చాయి. వాటి నుంచి లీకేజీలు షరామామూలయ్యాయి. ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా మళ్లీ మొదటికే వస్తున్నాయి. పాత పైపులకు ఎక్కడపడితే అక్కడ రంధ్రాలు పడి నీరు వృథాగా పోవడంతో పాటు కలుషితమవుతోంది. దీంతో నగరవాసులకు రంగు మారి సరఫరా అవుతోంది. ఆ నీటిని తాగలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీనిపై నగరపాలకసంస్థ ఎస్ఈ రామమోహనరావును వివరణ కోరగా లీకేజీలను అరికడతామని వివరించారు.

కన్యకాపరమేశ్వరికి శాకంబరి అలంకరణ

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శాకంబరి అలంకరణ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. పది టన్నుల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. కార్యక్రమంలో ఛైర్మన్, కార్యనిర్వాహక అధ్యక్షులు కోటా గురుబ్రహ్మం, శేగు షణ్ముగరావు, ఆలయ కార్యదర్శి చిరంజీవితోపాటు సభ్యులు జనార్దన్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, హేమంత్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా అమ్మవారు

రాజరాజేశ్వరికి ఆషాడమాస పూజలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): దర్గామిట్టలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని విశేష పూజలు జరిగాయి. 72 మంది అమ్మ వారికి చీర, జాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో రాహుకాల దీపాలు వెలిగించారు. సాయంత్రం వేదపారాయణం, కుంభ హారతులు ఇచ్చి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కోవూరు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

ఘనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నగరంలోని టెక్కేమిట్ట రెండో వీధిలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగింది. వివిధ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. వై.సుబ్రహ్మణ్యం దంపతుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

వ్యర్థాలతో నిండిన కాలువ

నగరంలోని ఇరుగాళమ్మ సంఘంలో కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. వ్యర్థాలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. మురుగునీటి పారుదలకు ఆటంకంగా మారాయి. వర్షం వస్తున్నా.. పూడికతీతకు నోచుకోలేదు. వర్షం పడితే వ్యర్థాల కారణంగా నీరంతా నెల్లూరు- పొట్టేపాళెం రోడ్డుపై చేరుతుంది. జొన్నవాడ, నరసింహకొండ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులతో పాటు వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)



వామ్మో గుంత - ఆదమరిస్తే ప్రమాదమే!

నగరంలోని వెంకటరామాపురం వద్ద మినీబైపాస్ రోడ్డు పక్కనే పెద్ద గుంత ప్రమాదకరంగా ఉంది. రోడ్డుకు సమాంతరంగా ఆరేడు అడుగుల లోతున ఉన్న ఇందులో మురుగునీటి పైపులు ఉన్నాయి. రోడ్డు పక్కనే ఉన్నా అధికారులు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు చేయలేదు. ఆదమరుపుగా వెళితే ప్రమాదానికి గురవుతారు. - న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

నడి రోడ్డుపై విద్యుత్తు స్తంభం

నగరంలో పలు చోట్ల విద్యుత్తు స్తంభాలు నడి రోడ్డుపై ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. భక్తవత్సల్‌నగర్ లోని జంగం వారి వీధిలో నడి రోడ్డుపై స్తంభం ఉంది. నాలుగు రోడ్లు కలిసే చోట ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. - న్యూస్‌టుడే (పద్మావతి సెంటర్), నెల్లూరు

డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నిరసన



డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని ఉపాధ్యాయుల పోరాట కమిటీ టీవీ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి డీఆర్వో హుస్సేన్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాసా ప్రసాద్, చలపతి, దశరథరాములు, హజరత్, శివ, మణి, వేణుగోపాల్, సుబ్బారెడ్డి, బాజారహంతుల్లా తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

కాంట్రాక్టు అధ్యాపకుల పునరుద్ధరణ

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: గత విద్యాసంవత్సరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తున్న వారిని ఈ విద్యాసంవత్సరానికి పునరుద్ధరణ చేస్తున్నట్లు డీకే ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు ధ్రువీకరణ పత్రాలు పూరించి ప్రస్తుతం పనిచేస్తున్న కళాశాలలో ఈ నెల 21 తేదీలోగా దరఖాస్తు అందించాలని తెలిపారు.

రాజకీయంగా ఎదుర్కోలేక దాడి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: రాజకీయంగా ఎదుర్కోలేక నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారని వైకాపా రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి బట్టేపాటి నరేంద్రరెడ్డి తెలిపారు. శుక్రవారం 100 మంది నాయకులు ధరణి ప్రసన్నకుమార్‌రెడ్డికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బట్టేపాటి విజయమ్మ, మావులూరు శ్రీనివాసులురెడ్డి, విజయకుమార్, శ్రీలత, పద్మజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడపలో ఏసీఏ సౌత్‌జోన్ అండర్-16 పురుషుల మల్టీ డే రెండో రౌండ్ క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. 3 వికెట్ల నష్టానికి 54 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో కడప జట్టు రెండో రోజు శుక్రవారం బ్యాటింగ్‌ను ఆరంభించి 51.2 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. ఆపై కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి 57.5 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేసింది. ● కడపలోని కేఓఆర్ఎం మైదానంలో 6 వికెట్ల నష్టానికి 93 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్‌ను ఆరంభించిన అనంతపురం జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 60.2 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. జట్టులో కిరణ్‌కుమార్ 66, కుశల్‌సాయి 32 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లలో నేత్రానంద 4 వికెట్లు తీసుకోగా... విక్రాంత్‌రెడ్డి, రుత్విక్‌లు చెరో రెండు వికెట్లు దక్కించుకున్నారు. ఆపై నెల్లూరు జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 61 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. జట్టులో గురుమోహన్ 66, రిషికుమార్ 57 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్లలో దేవాన్ష్ 3 వికెట్లు తీసుకున్నారు.

22న అమ్మవారికి సారె సమర్పణ

ఇందుకూరుపేట : గంగపట్నంలో వెలసిఉన్న చాముండీశ్వరి అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పణ కార్యక్రమం ఈనెల 22వ తేదీన జరుగుతుందని ఆలయ ఈవో తాతా శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 20వ తేదీన అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాకాంబరి అలంకారం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

అదనపు వసూళ్లకు పాల్పడితే చర్యలు: జేసీ

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా సమయంలో వినియోగదారుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ హెచ్చరించారు. శుక్రవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో సివిల్‌సప్లై, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు అందించే సమయంలో తూకం వేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఎస్వో విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో గ్రంథాలయ బకాయిలు: జేసీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): గ్రంథాలయ సెస్ బకాయిలను ఆరు నెలల్లో చెల్లించాలని స్థానిక సంస్థల అధికారులను జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆదేశించారు. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు కార్పొరేషన్, జిల్లాలోని పురపాలక సంఘాల కమిషనర్లు, గ్రంథాలయాల ఉద్యోగులు హాజరయ్యారు. దాదాపు 52 కోట్లు రూపాయలు బకాయిలు పేరుకుపోవడంతో గ్రంథాలయ నిర్వహణ కష్టంగా మారుతోందని గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి కుమార్ రాజా తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ రూ.50 లక్షలు, కావలి, గూడూరు మున్సిపాలిటీలు రూ.20 లక్షలు, మిగిలిన పురపాలక సంఘాలతో పాటు నగర పంచాయతీలు నెలనెలా కొంత గ్రంథాలయాలకు చెల్లించాలని ఆదేశించారు. ఆరునెలల్లోగా పూర్తిగా చెల్లించాలని సూచించారు. నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, కావలి, నాయుడుపేట, బుచ్చి, అల్లూరు, వెంకటగిరి కమిషనర్లు, గూడూరు పురపాలకసంఘం మేనేజర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

నెల్లూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరు రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి కేవీఆర్ పెట్రోల్ బంకు వద్ద రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నెల్లూరు అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య మాట్లాడుతూ కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం బలహీన వర్గాల కడుపులు కొట్టడం సరైన చర్య కాదన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సీఐటీయూ నెల్లూరు నగర నాయకులు సూర్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని పలు సబ్‌స్టేషన్లలో మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సరస్వతీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో రామ్‌నగర్, ఓల్డ్ మిలిటరీ కాలనీ, కొండాయపాలెం గేట్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉండదన్నారు. ● నవలాకుల గార్డెన్ ప్రాంతాలైన స్టోన్‌హౌస్‌పేట, నవాబుపేట, ఎఫ్‌సీఐ కాలనీ, ఏసీ నగర్, సౌత్‌రాజుపాలెం, ఇండస్ట్రియల్ ఏరియా పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుంది. ● శెట్టిగుంటరోడ్డు సబ్‌స్టేషన్ పరిధిలో మూడో మైలు, ప్రశాంతినగర్, వెంగళరెడ్డినగర్, రాజీవ్‌గాంధీ కాలనీ, ఇండస్ట్రీస్ ఏరియా, డీఎస్ నగర్, కిసాన్ నగర్, బంగ్లాతోట, యనమలపాలెం, సింహపురి కాలనీ, వేణుగోపాల్‌నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

అనధికార నిర్మాణాలు గుర్తించాలి: కమిషనర్

నెల్లూరు (నగరపాలకసంస్థ): అనుమతులు లేకుండా చేపట్టే అనధికార నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి సంబంధిత యజమానులపై ఛార్జిషీట్లు దాఖలు చేసి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ఛార్జిషీట్లు దాఖలుపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలతో పాటు తాత్కాలిక దుకాణాలు, అనుమతులు లేని పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, ఇన్‌ఛార్జి సీపీ రఘునాథరావు, అసిస్టెంట్ సిటీప్లానర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ వైవో నందన్ సూచించారు. శుక్రవారం పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కేవీఆర్ పెట్రోలు బంకు కూడలిలో పర్యటించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విభాగం పాత్ర అభినందనీయం

నెల్లూరు(నగరపాలకసంస్థ) : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరపాలకసంస్థ రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించడంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయమని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని ఛాంబరులో ఇంజినీరింగ్ విభాగం అధికారులు కమిషనర్‌ను కలిసి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఈ రామమోహనరావు, ఈఈ రహంతుజానీ, డీఈలు ముజాహిద్దీన్, అనిల్, రఘురామ్, సుదేష్ణ, ప్రసాద్, ఏఈ అర్చితను సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి, హార్టికల్చర్ ఏడీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలని ఆందోళన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లు విడుదల చేయాలని, విద్యార్థులకు ఉన్నత చదువును దూరం చేసే జీవో నంబరు 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించి డీఆర్వో హుస్సేన్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినందుకు సంబరాలు చేసుకుంటున్నారే తప్ప.. విద్యార్థుల కష్టాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి శివవర్ధన్, నాయకులు అబ్దుల్, జీవన్, సాయి, కోటి, జాహ్నవి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

మత్స్యశాఖ అధికారి ఎవరు?

నెల్లూరు, (పద్మావతిసెంటర్): జిల్లా మత్స్యశాఖ జేడీగా పని చేసిన నాగేశ్వరరావు గత నెలాఖరున పదవీ విరమణ చేశారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రకాశం జిల్లా జేడీగా పని చేస్తున్న సి.హెచ్.శ్రీనివాసరావుకు జిల్లా జేడీగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. 18 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు జిల్లా మత్స్య శాఖ కార్యాలయానికి వచ్చిన పరిస్థితులు కనబడలేదు. నూతనంగా ఎవరికీ బాధ్యతలు అప్పగించిన పరిస్థితులు లేవు. దీంతో ఈశాఖ సిబ్బందిపై పర్యవేక్షణ కొరవడింది.

భార్య కేసులు పెడుతోందని ఆత్మహత్య

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్లలో భార్య తప్పుడు కేసులు బనాయిస్తుందని మనస్తాపానికి గురై భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం నగరంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మూలాపేటలో నివాసం ఉంటున్న నదీమ్ అహ్మద్‌కు ఇద్దరు కుమారులు. ఇతని పెద్ద కుమారుడు ఎండీ యాసిన్ అహ్మద్ (27) న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఏడాది క్రితం కోవూరుకు చెందిన యువతితో వివాహమైంది. అనంతరం భార్య గర్భం దాల్చడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. తర్వాత ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త కుటుంబ సభ్యులతో ఎలాంటి సంప్రదింపులు చేయలేదు. కనీసం ఫోన్లు కూడా తీయడం లేదు. ఈ క్రమంలో భర్త, కుటుంబ సభ్యులు కోవూరుకు వెళ్లి పరిశీలించగా ఆమె అబార్షన్ చేయించుకున్నట్లు తెలుసుకున్నారు. కోవూరు పోలీసుస్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీనిపై పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చి రెండు నెలల క్రితం మూలాపేటలో కాపురం పెట్టారు. అప్పటి నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఇద్దరి మధ్య వాదనలు జరిగాయి. మళ్లీ కేసు పెడతానని బెదిరించి ఇంటి నుంచి వెళ్లిపోయింది. బయటకు వెళ్లి గాలించినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో మనస్తాపం చెంది ఇంటికి వచ్చి పడక గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇది గుర్తించిన తండ్రి 108కు సమాచారం అందించగా వారు వచ్చి పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధరించారు. మృతుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డెంగీపై విద్యార్థులకు అవగాహన

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నగరం వెంకటేశ్వరపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం డెంగీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనార్దన్‌రెడ్డి కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి నాగార్జునరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అర్బన్ సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి అడుగుపెట్టగలమా!

వర్షం నీటితో నిండిన కోనేరు కూరగాయల మార్కెట్

న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

నగరం నడిబొడ్డులో మద్రాసు బస్టాండ్ దగ్గరున్న కోనేరు కూరగాయల మార్కెట్‌లో అపరిశుభ్రత తాండవిస్తోంది. కూరగాయలు కొనేందుకు వెళ్లే వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి, పరిసరాలు కంపు కొడుతున్నాయి. ప్రధాన కూరగాయల మార్కెట్ ఆనుకునే ఉన్న కోనేరు స్థలంలో పదిహేనేళ్ల క్రితం దీన్ని నిర్మించారు. దాదాపు 130 దుకాణాలు నిర్మించారు. గ్రామీణ ప్రాంత రైతులు తమ ఉత్పత్తులను తీసుకొచ్చి అమ్ముకుంటుంటారు. నెల్లూరు రూరల్, ఇందుకూరుపేట, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ముత్తుకూరు, వెంకటాచలం మండలాల్లోని పలు గ్రామాల రైతులు నిత్యం వచ్చి కూరగాయలు విక్రయిస్తుంటారు. నగరవాసులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. మార్కెట్ కమిటీ కూడా వీరి నుంచి రోజుకు రూ.40 వంతున సెస్ వసూలు చేస్తున్నా సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. వర్షాకాలం వస్తే వ్యాపారులు, వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా ఉంటాయి. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. వర్షం నీరు నిలిచిపోయి, దోమలు, ఈగలు వాలుతూ పరిసరాలు దుర్భరంగా దర్శనమిస్తున్నాయి. రాత్రిళ్లు దీపాలు లేక అంధకారంలో విక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు.

In the Court of the IV Addl. District Judge : Nellore
O.S.No. 27/2019
Modegunta Sanjeevaiah ... Plaintiff
Vs.
1. Bathala Venkata Subba Reddy (died) and 3 others ... Defendants
Notice to 4th Defendant
Bathala Neelothpala Reddy
S/o Venkata Subba Reddy, resident of 24/2/1392, Viswa Residence, Flat No. 304, Dargamitta, Nellore - 3.
పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తికి తనని ఓనర్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 29-07-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వి.నరసింహారావు, B.A., B.L.,
జె.శివయ్య, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the I Addl. Civil Judge (Junior Division) Nellore
I.A.No. 234/2025
O.S.No. 260/2023
Vemireddy Sudheeramma ... Petitioner / Plaintiff
Vs.
Tummalapenta Lakshminarayana ... Respondent / Defendant
Notice to Respondent
Tummalapenta Lakshminarayana, S/o. Venkateswarlu, resident of D.No: 25/3-333, Lakeview Colony, Podalakur Road, Nellore Town, SPSR Nellore District.
పై నెంబరున పిటిషనరు / వాది పై తెలిపిన కోర్టులో ఫైనల్ డిక్రీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే 28-07-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
వేమన గోపి, B.Com., LLB.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

(c) eenadu

ఎత్తిపోతలకు నిధుల గ్రహణం

● పథకం పనులు 20 శాతమే పూర్తి ● గత వైకాపా సర్కారు నిర్వాకం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: హంద్రీనీవా నీటితో భూములను సస్యశ్యామలం చేయాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. ముదిగుబ్బ మండలం ములకవేముల వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకం పనులు నిధులలేమితో అసంపూర్తిగా నిలిచిపోయింది. రూ.1.47 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తీసుకొచ్చారు. అనంతపురం జిల్లా నుంచి చిత్తూరుకు వెళ్లే హంద్రీనీవా కాలువ ముదిగుబ్బ మండలంలో 8 కిలోమీటర్ల మేర ఉంది. మలకవేముల క్రాస్‌లోని హంద్రీనీవా నుంచి ఆ గ్రామ చెరువుకు నీరందేలా ఏర్పాటు చేశారు. లిఫ్ట్ పద్ధతిలో హంద్రీనీవా జలాలను చెరువుకు నింపేలా పంప్‌హౌస్, ట్రాన్స్‌ఫార్మర్ యార్డ్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

నిలిచిపోయిన పంప్‌హౌస్ పనులు

తవ్వి వదిలేశారు..

2021, జులైలో పంప్‌హౌస్ నిర్మాణానికి గుంత తవ్వి వదిలేశారు. కాలువ నుంచి చెరువు వరకు పైప్‌లైన్ తవ్వి కొంతమేర పైపులు ఏర్పాటు చేశారు. ఏడాదిన్నరలో పనులు పూర్తిచేయాల్సి ఉన్నా నిధులలేమితో 20 శాతమే అయింది . మిగిలిన 80 శాతం పనులు ఆగిపోయాయి. గత వైకాపా పాలనలో పనులు ముందుకు సాగలేదు.

★ పథకం పూర్తయితే ఏటా 0.039 టీఎంసీల హంద్రీనీవా జలాలను చెరువులో నింపుతారు. ముదిగుబ్బ మండలం ములకవేముల, ఎనుముల వారిపల్లితో పాటు నల్లమాడ మండలంలోని ఎర్ర వొంకపల్లి, చుట్టుపక్కల గ్రామాలతో కలిపి సుమారు 200 ఎకరాలకు సాగు నీటి సమస్య తీరుతుంది. భూగర్భజలాలు పెరిగి మరిన్ని బీడు భూములు సాగులోకి వచ్చే అవకాశముంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- లోకేష్, ఏఈఈ, ఏపీఎస్ఐడీసీ

పనులు నిలిచిపోయిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొన్ని బిల్లులు మంజూరు కావాల్సి ఉంది. పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఆధ్యాత్మికతే స్వీయ పరివర్తనకు మార్గం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: యువత ఆధ్యాత్మిక మార్గంలోకి అడుగుపెట్టాలని సత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి స్వీయ పరివర్తన కోసం 'యువకుల నాయకత్వం' అనే అంశంపై శుక్రవారం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజుల శిక్షణ కార్యక్రమాన్ని రత్నాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. 18 దేశాల నుంచి తొమ్మిది జోన్లలో 223 మంది గ్రాడ్యుయేట్లు ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికత మాత్రమే వ్యక్తులను, వారి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని శాంతిమయంగా మారుస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ 8, 9 జోన్ల ఛైర్మన్లు సత్యపాలన్, సూబ్రినాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

తేలుతున్న లెక్క.. అక్రమాలు పక్కా!

■ నకిలీ ధ్రువపత్రాలతో దివ్యాంగుల పింఛన్లు ■ రీవెరిఫికేషన్‌లో వెలుగులోకి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: వికలాంగత్వం అర్హత లేకున్నా.. కొందరు అక్రమంగా సదరం ధ్రువపత్రాలు పొంది ప్రతి నెలా వేల రూపాయలు పింఛన్ పొందుతున్నారు. వీటిపై రాష్ట్ర ప్రభుత్వానికి వరుస ఫిర్యాదులు రావడంతో రీవెరిఫికేషన్ చేపట్టింది. ఏ వికలాంగత్వంతో పత్రాలు పొందారో.. అందుకు సంబంధించి నిపుణులైన ప్రభుత్వ వైద్యులను నియమించింది. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి పత్రాలు, ప్రస్తుత పరిస్థితులను నమోదు చేయాలని ఆదేశించింది. దీంతో మూడు నెలల కిందట వైద్యులు లబ్ధిదారుల చెంతకు వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. అందులో చాలా వరకు నకిలీ ధ్రువపత్రాలు పొందినట్లు గుర్తించారు. వీటిలో ఎక్కువగా రూ.6,000 పింఛను పొందుతున్నారని వైద్యులు తెలుసుకున్నారు. లబ్ధిదారులు ధ్రువపత్రాలతో స్థానిక వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా సమీపంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తప్పకుండా రావాలని సూచించారు. నెల రోజులుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వికలాంగుల ధ్రువపత్రాల రీవెరిఫికేషన్ జరుగుతోంది.

రాష్ట్రంలోనే ధర్మవరం రెండో స్థానం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీవెరిఫికేషన్లో నకిలీ ధ్రువపత్రాలతో పింఛన్ పొందుతున్న వారిలో పులివెందుల నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంటే, ధర్మవరం రెండో స్థానంలో ఉండటం గమనార్హం. ఇవి ఎక్కువగా గత వైకాపా ప్రభుత్వ హయాంలోనే పొందినట్లు అధికారులు గుర్తించారు. వికలాంగత్వం లేకున్నా అప్పట్లో వాలంటీర్లకు డబ్బు ఆశజూపి రూ.6,000 పింఛన్లు మంజూరు చేయించుకున్నారు. ఈ పింఛన్లు పొందుతున్న వారి జాబితాలో వైకాపా సానుభూతిపరులే ఎక్కువగా ఉండటం విశేషం.

రీవెరిఫికేషన్‌కు డుమ్మా

వికలాంగ పింఛన్లపై రీవెరిఫికేషన్ పకడ్బందీగా చేపడుతుండటంతో అనర్హుల్లో గుబులు రేగుతోంది. దొడ్డిదారిలో పొందిన పత్రాలను చూపిస్తే వైద్యులు పలు రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో నిజం ఎక్కడ బయటపడుతుందోనని అక్రమార్కులు రీవెరిఫికేషన్‌కు గైర్హాజరు అవుతున్నారు. హాజరైన వారు తమ వికలాంగత్వం నిరూపించేందుకు వైద్యుల ఎదుట నటనను ప్రదర్శిస్తున్నట్లు వైద్యసిబ్బంది చెబుతున్నారు.

జిల్లాలో వికలాంగ పింఛన్లు ఇలా..

నియోజకవర్గం	రూ.6వేలు తీసుకుంటున్నవారు	రూ.10 వేలు..	రూ.15 వేలు..
ధర్మవరం	7,243	92	295
కదిరి	6,129	89	225
పుట్టపర్తి	6,020	92	406
హిందూపురం	3759	93	193
మడకశిర	3782	79	188
పెనుకొండ	5094	68	212

రీవెరిఫికేషన్ కోసం ఆసుపత్రికి వచ్చిన వికలాంగులు

అర్హులకు ప్రతినెలా పింఛన్

- నరసయ్య, డీఆర్‌డీఏ పీడీ

వికలాంగుల పింఛన్లపై రీవెరిఫికేషన్ జిల్లా వ్యాప్తంగా జరుగుతోంది. అది మా పరిధిలోకి రాదు. ప్రభుత్వం విడుదల చేసే అర్హుల జాబితా మాత్రమే మావద్ద అందుబాటులో ఉంటుంది. అర్హులైన వారికి ప్రతి నెలా పింఛన్ అందుతుంది.

కరవు నేల.. కానరాని చినుకు జాడ

ఏడు ఎకరాల్లో పత్తి పంటను తొలగించిన రైతు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : జిల్లాలో ఈఏడాది వరుణుడు కరుణించకపోవడంతో ఖరీఫ్ పంటలసాగుపై మొదట్లోనే రైతన్నలు ఆశలు వదులుకోవాల్సి వస్తోంది. పెద్దవడుగూరు మండలం ఆవులాంపల్లి, విరుపాపురం గ్రామాల్లో రైతులు నెలరోజుల కిందట సాగు చేసిన పత్తిపంటకు వర్షం లేక తేమశాతం భూమిలో లేకపోవడంతో మొక్కల ఎదుగుదల ఆగిపోయింది. ఆవులాంపల్లికి చెందిన శంకర్ రెడ్డి ఏడు ఎకరాల్లో వేసిన పత్తిపంటను శుక్రవారం ట్రాక్టర్ సాయంతో తొలగించారు. ఈఏడాది జులై మాసం పూర్తి కావస్తున్నా చినుకు జాడకరవైందని, ఇక లాభం లేదనుకొని ప్రత్యామ్నాయ పంటలే దిక్కని వాపోయారు. సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇదే బాటలో మరికొంత మంది రైతులు ఉండటం గమనార్హం. జిల్లాలో సాధారణ వర్షపాతం 120 మి.మీ ఉండగా కనీసం ఇరవై మి.మీ.లు కూడా నమోదు కాకపోవడాన్ని బట్టి ఇక్కడి కరవు పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆవులాంపల్లి సమీపంలో పత్తిపంటను తొలగిస్తున్న రైతు

గదులు కూలినా.. నిర్లక్ష్యమేనా?

రెండు నెలల కిందట కురిసిన భారీ వర్షాలకు చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాలలోని రెండు గదులు కూలిపోయాయి. దీంతో పాఠశాలలో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. విరామ సమయంలో విద్యార్థులు కూలిన భవనాల సమీపంలోనే ఎక్కువగా ఉండాల్సి వస్తోంది. కూలిన శిథిలాలను సత్వరమే తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓబుళమ్మను వివరణ కోరగా.. సమస్యను డీఈఓ కార్యాలయ, సర్వశిక్ష ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని వారి నుంచి ఎలాంటి అనుమతి రాలేదన్నారు. ఆదేశాలు రాగానే మరమ్మతు చర్యలు చేపడతామని తెలిపారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

మామూళ్ల మత్తు.. అక్రమార్కులకు మద్దతు!

■ అనుమతిలేని లేఅవుట్ల ఏర్పాటు

■ పట్టించుకోని యంత్రాంగం

ఈనాడు, అనంతపురం: అక్రమార్కుల చర్యలు.. అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రభుత్వ ఖజానాకు రూ.వందల కోట్లు నష్టం వాటిల్లుతోంది. గత వైకాపా పాలనలో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా ఏర్పాటయ్యాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాట్లు వేసి విక్రయించారు. ఫలితంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. భూబదిలీ చేయకుండానే ప్లాట్లు వేయడం ద్వారా రెవెన్యూ శాఖకు నష్టం వాటిల్లుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమ లేఅవుట్లపై ప్రజాప్రతినిధులు, స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అహుడా అధికారులు నివేదికలు అందిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. దీంతో అమాయకులు అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాటు కొనుగోలు చేసి నష్టపోతున్నారు.

నిబంధనల ఉల్లంఘన

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక శాతం పంచాయతీలు అహుడా (అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలోకి వస్తాయి. లేఅవుట్‌లో 10 శాతం భవిష్యత్తు అవసరాలకు కేటాయించాలి. ప్రాంతాన్ని బట్టి 33, 60 అడుగుల రోడ్లు ఏర్పాటు చేయాలి. దీంతో 30 నుంచి 40 శాతం భూమి వదులుకోవాల్సి వస్తుందని యజమానులు అహుడా నుంచి అనుమతులు తీసుకోవడం లేదు.

రాప్తాడు పరిధిలో అనధికార లేఅవుట్

★ అహుడా నివేదిక మేరకు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి. లేఅవుట్ యజమానులకు నోటీసులు అందించి ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలి. స్పందించకపోతే తొలగించాలి. అలా చేయకపోతే పంచాయతీ కార్యదర్శులపై చట్టపరంగా చర్యలు తీసుకునే అధికారం జిల్లా అధికారికి ఉంటుంది. అహుడా నివేదికలను అటు పంచాయతీ అధికారి, ఇటు కార్యదర్శులు బుట్టదాఖలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులు లేని వాటికి రిజిస్ట్రేషన్ చేయవద్దని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు నివేదికలు పంపుతున్నా వారు పట్టించుకోవడం లేదు.

రూ.వందల కోట్ల నష్టం

అహుడా అనుమతి పొందాలంటే భూమి విలువను బట్టి ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు చెల్లించాలి. రెండు జిల్లాల్లో అనుమతులు లేని లేఅవుట్ల విస్తీర్ణం సుమారు 6 వేల ఎకరాలు ఉంటుంది. ఈ లెక్కన ప్రభుత్వానికి కనీసం రూ.50 కోట్ల నష్టం చేకూరుతోంది. లేఅవుట్‌లో 10 శాతం భూమి చొప్పున ఇరు జిల్లాల్లో సుమారు 600 ఎకరాలు పంచాయతీలకు స్వాధీనం చేయాల్సి ఉంటుంది. ఆ భూమి విలువ కనీసం రూ.300 కోట్లు ఉంటుందని అంచనా.

తగిన చర్యలు తీసుకుంటాం

- నాగరాజు, డీపీవో, అనంతపురం

అనధికార లేఅవుట్లకు సంబంధించి బాధ్యులకు ఇప్పటికే నోటీసులు అందించాం. త్వరలోనే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. విధిగా నిబంధనలు పాటించాల్సిందే.

అహుడా పరిధిలో ఇలా..	మొత్తం పంచాయతీలు: 993	లేఅవుట్లు: 1500	అనుమతులు ఉన్నవి: 380	అనుమతులు లేనివి: 1120

హెచ్ఎన్ఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: హెచ్ఎన్ఎస్ఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ టీఎస్‌చేతన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్షించారు. పనులను ఏజన్సీలకు అప్పగించినట్లు తెలిపారు. టన్నెల్ మట్టి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. లైనింగ్, టన్నెల్‌తోపాటు బెడ్ వరకు ఆగస్టు 20 లోపు పూర్తి చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు స్తంభాలు, షిఫ్టింగ్‌పై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ రాజాస్వరూప్‌కుమార్, ఈఈలు మురళి, శ్రీనివాసులు, వెంకటేశ్వర శెట్టి,గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఇంజినీరు.. పారిశుద్ధ్య కార్మికుడై..

స్వయంగా చెత్త సేకరించి నిరసన

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అతనొక పంచాయతీరాజ్ విశ్రాంత ఇంజినీరు. అతని పేరు వి.రఘు. రెవెన్యూ కాలనీ సమీపంలోని పంచముఖ ఆంజనేయ స్వామి రోడ్డులో చెత్త సేకరణకు నగరపాలక సంస్థ కార్మికులు రాలేదు. ఇంటింటా చెత్త పేరుకుపోయింది. ఎక్కడ వేయాలో అర్థం కాలేదు. దీంతో విసిగెత్తిపోయిన విశ్రాంత ఇంజినీరు పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తారు. చెత్త సేకరణ బండి తీసుకెళ్లారు. ఇంటింటా చెత్తను సేకరించడం అందరినీ ఆశ్చర్య పరిచారు. సేకరించిన చెత్తను సమీపంలో ఉన్న సచివాలయం వద్దకు తీసుకెళ్లారు. అక్కడే ఉన్న శానిటరి ఇన్‌స్పెక్టరు సాయికుమార్ ఇక్కడ కాదు నగరపాలక సంస్థ కార్యాలయానికి తీసుకెళ్లండని సలహా ఇచ్చారు. దీంతో చిర్రెత్తిన విశ్రాంత ఇంజినీరు చెత్తను మొత్తం సచివాలయం ముందు పారబోశారు. అతనితో పాటు కాలనీవాసులు మంజునాథ్, ప్రసన్నకుమారిలు కూడా వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం అదే కాలనీ సమీపంలో మంత్రి నారాయణ కూడా పర్యటించారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే పంచముఖ ఆంజనేయస్వామి పరిసర ప్రాంతాలకు ట్రాక్టరు పంపించి చెత్తను సేకరించారు. విశ్రాంత ఇంజినీరు పారిశుద్ధ్య కార్మికుడిగా అవతారమెత్తడంతో అందరూ ఆశ్చర్యపోవడంతోపాటు అధికారులు కూడా స్పందించారు. వి.రఘు మాట్లాడుతూ పదిరోజుల నుంచి చెత్త సేకరణ చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ తరహాలో నిరసన చేశానని తెలిపారు.

చెత్త సేకరిస్తున్న పీఆర్ విశ్రాంత ఉద్యోగి రఘు

సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం

అనంతపురం (లక్ష్మీనగర్), న్యూస్‌టుడే: ఉమ్మడి అనంత జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. ఉమ్మడి జిల్లాలో ప్లాంట్ల ఏర్పాటుకు గాను 2,958 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే సదరు కంపెనీ ప్రతినిధులు, నెట్‌క్యాప్ అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అనంతపురం జిల్లా యల్లనూరు, కూడేరు, గుంతకల్లు, పుట్లూరు, కుందుర్పి మండలాల్లో 1,405 ఎకరాలు.. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలంలో 1,193 ఎకరాల్లో ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. పూర్తయితే రోజుకు సగటున 22 మెట్రిక్ టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి కానుంది. ఇందుకు అవసరమయ్యే నేపియర్ గడ్డిని సదరు కంపెనీనే సాగు చేయనుంది. పైప్‌లైన్లు అందుబాటులో లేకపోతే ఉత్పత్తి చేసే గ్యాస్‌ను సిలిండర్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనుంది.

భూములు అప్పగించాం..

- శివశంకర్‌నాయుడు, నెట్‌క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్, అనంతపురం

బయోగ్యాస్ ఉత్పత్తి చేసేందుకుగాను రిలయన్స్ కంపెనీకి ప్రభుత్వం భూమి కేటాయించింది. ఇప్పటికే భూములు అప్పగించాం. త్వరలోనే గ్యాస్ ఉత్పత్తికి అవసరమయ్యే చర్యలు కంపెనీ చేపట్టనుంది. ఐదు మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉత్పత్తికి సంబంధించి ప్లాంట్ నెలకొల్పేందుకు సుమారు రూ.30 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

(c) eenadu

గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ హుండీల ఆదాయం రూ.31.4 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

నార్పల, న్యూస్‌టుడే: గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శాశ్వత హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 31.4 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి దేవాదాయశాఖ అధికారులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నడుమ హుండీలను లెక్కించారు. నగదును స్వామి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు నరసింహులు, జాఫర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల పర్యవేక్షణాధికారిగా శ్రీరాములునాయక్



శ్రీరాములునాయక్‌కు నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ అనిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) అధికారిగా డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీరాములు నాయక్ నియమితులయ్యారు. ఇన్‌ఛార్జి వీసీ అనిత ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ రమేష్‌బాబు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాలు ఇన్‌ఛార్జి వీసీ అందజేశారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా ఉన్న లోకేశ్‌ను ఫైనాన్స్ అధికారిగా నియమించారు. బోధనేతర ఉద్యోగులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నవోదయం స్ఫూర్తి.. నాటు సారా విముక్తి!

ఫలితాన్నిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నాటుసారా వ్యసనం వ్యక్తి ఆరోగ్యంతోపాటు కుటుంబాన్ని కబళిస్తోంది. ఆర్థికంగా కుంగదీసి కుటుంబాలను వీధిన పడేస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలించడానికి 'నవోదయం 2.0' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది.

జిల్లాలో 51 నాటుసారా రహిత గ్రామాలు

అనంతపురం జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన నివారణ చర్యల కారణంగా నాటుసారా తయారీ తగ్గుముఖం పట్టింది. జిల్లాలో ఏడాది క్రితం 104 నాటుసారా ప్రభావిత గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం వాటిలో 51 ఊళ్లు ఆ మహమ్మారి రహిత గ్రామాలుగా రూపాంతరం చెందాయి.

- ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సారా ప్రభావిత గ్రామాలను ఎ, బి, సి కేటగిరీలుగా విభజించి నవోదయం 2.0 కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టింది. దానివల్ల కలిగే దుష్ప్రభావాలపై గ్రామసభల ద్వారా అవగాహన కల్పించారు. సారా తయారు చేస్తే పడే శిక్షలు గురించి పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహించారు. సారా తయారీ, విక్రయాల్లో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి బైండోవర్ చేశారు.

గ్రామంలో కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు

సంపూర్ణంగా నిర్మూలిస్తాం..



నవోదయంతో ప్రజల్లో గణనీయంగా మార్పు వస్తోంది. ఈ ఏడాది చివరికల్లా జిల్లాలో నాటుసారా సంపూర్ణంగా నిర్మూలిస్తాం. నక్కనదొడ్డి తండా ఓ స్ఫూర్తి. జిల్లాలో మొదటి నాటుసారా రహిత గ్రామంగా ప్రకటించాం. సారా తయారీ ఆధారంగా బతికే వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపిస్తాం. - నాగమద్దయ్య, డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్

నక్కనదొడ్డి తండా ఆదర్శం..

ప్రభుత్వం చేపట్టిన నవోదయం కార్యక్రమం ఓ గ్రామంలో నాటుసారా పేరు వినిపించకుండా చేసింది. గుంతకల్లు మండలం నక్కనదొడ్డి పంచాయతీలోని నక్కనదొడ్డి తండాలో నాటుసారా గుప్పుమనేది. తండాలో 170 కుటుంబాలు ఉండగా, 30 కుటుంబాలకు సారా తయారీనే జీవనోపాధిగా ఉండేది. దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అబ్కారీ అధికారులు ఆ ఊరిని పూర్తిగా మార్చారు. సారా తయారీకి బెల్లం సరఫరా చేసే వ్యాపారులపైనా కేసులు నమోదు చేశారు. కొందరు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్నారు. 12 మందికి ప్రభుత్వం రుణాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపారు. 40 మంది మహిళలకు ఐవోసీ సంస్థ సహకారంతో ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించారు. త్వరలో వీరందరికీ కుట్టుమిషన్లు అందజేయనున్నారు. తమ గ్రామం నాటుసారా రహితంగా గుర్తించడంపై నక్కనదొడ్డి తండా సర్పంచి డుంగావత్ వరలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

అండర్-16 క్రికెట్ జట్టుకు ఎంపిక

సంతోశ్

కదిరి, న్యూస్‌టుడే: అండర్-16 దక్షిణ మండల అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు కదిరి క్రీడాకారుడు సంతోశ్ ఎంపికైనట్లు కోచ్ నజీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో కడపలో ప్రారంభం కానున్న పోటీలకు వెళ్లే ఉమ్మడి అనంతజిల్లా జట్టులో స్థానం పొందినట్లు పేర్కొన్నారు. కుడిచేతి వాటం లెగ్ స్పిన్నర్ సంతోశ్ బ్యాటింగ్, ఫీల్డింగ్‌లోనూ ప్రతిభావంతుడని తెలిపారు. అతన్ని కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి అభినందించారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ జయకేతనం

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలకవర్గానికి శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో అన్ని స్థానాల్లో రైల్వే మజ్దూర్ యూనియన్‌కు చెందిన నాయకులు జయకేతనం ఎగరవేశారు. ఇన్‌స్టిట్యూట్ కమిటీ కార్యదర్శిగా బరిలో ఉన్న ఎల్లప్ప సంఘ్‌కు చెందిన మల్లికార్జునపై 50 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎల్లప్పకు 451 ఓట్లు, మల్లికార్జునకు 401 ఓట్లు పడ్డాయి. సహాయ కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా నెతానియేల్ గెలుపొందారు.

EENADU Classifieds

EDUCATION

GNM అడ్మిషన్స్: ఇంటర్మీడియట్‌లో Any Group పాస్ స్టూడెంట్స్‌కి G.N.M (Nursing)కి గవర్నమెంట్ సీట్స్ కలవు. ఆసక్తిగల వారు సంప్రదించండి. G.Cell: 9030661651, ATP.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ... M.S.R. ఫైనాన్స్. 9491314477.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

PLOT FOR SALE

Urgent sale of 25 cent plot in Sharada nagar, near Kasturi Physiotherapy College, Anantapur. Prime location. For further details contact: 9632469698

ఇంటి స్థలం అమ్మబడును: ATP హౌసింగ్ బోర్డ్ కాలనీపార్క్ వెనుక హమాలీకాలనీలో సర్వే నెం.322, ప్లాట్ నెం.326, కార్నర్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9885763347.

TO LET

APARTMENTS

2 BHK Flat for Rent. Confort Opal Apartment, Near Crescent School, Ramnagar, ATP. Cell: 9848745923.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ బెల్ ఇన్‌ఫ్రా ATP నందు పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. టార్గెట్‌తో పనిలేకుండా ఫిక్స్డ్ జీతం ఇవ్వబడును. ATP. Cell: 9989452444.

ప్రముఖ E-Kart's, వాటి అనుబంధ సంస్థలలో వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అర్హత: 10th, డిగ్రీ. జీతం: 18000 నుంచి కలదు. 81976 59359.

వాంటెడ్ డ్రైవర్స్ హెవీ ట్రక్ నడుపుటకు తాడిపత్రి ఆంధ్రప్రదేశ్. 12 వీల్, 16 వీల్, 22 వీల్ (బల్కర్) 1 ఇయర్ ఎక్స్‌పీరియన్స్. మంచి జీతం, బత్తా. Ph: 7994761626.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు ఇతరాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

వైకాపా కోసం పనిచేస్తే సాగనంపుతారా? : కొండూరు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రస్తుత సమన్వయకర్త చేతకానితనం వల్లే పార్టీ నుంచి అనేక మంది కౌన్సిలర్లు, నాయకులు వెళ్లిపోయారని వైకాపా మాజీ సమన్వయకర్త, సీనియర్ నాయకుడు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి విమర్శించారు. ఇంట్లో ఎలుకలు పడితే.. ఇంటికే తగలబెట్టిన చందంగా విధేయులను పార్టీ నుంచి బయటకు పంపడం సరికాదని, ఇద్దరు మాజీ సమన్వయకర్తలు, కౌన్సిలర్లు, నాయకులను పార్టీ నుంచి ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన వందలాది మంది నాయకులతో తన కార్యాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. తాము పార్టీ పెట్టిన మొదటిరోజు నుంచి జెండా పట్టుకుని ముందుకు నడిచామని, పార్టీ కోసం అన్నీ వదులుకొని ఎవరిని అభ్యర్థిగా నిలిపినా గెలుపు కోసం పని చేశామన్నారు. అయితే తమ వివరణ కోరకుండానే పార్టీ నుంచి సాగనంపడం ఏంటని ప్రశ్నించారు. పార్టీని నడపటం చేతకాని సమన్వయకర్త ఇచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తమను పార్టీ నుంచి తొలగించడం బాధాకరమన్నారు. పార్టీ అధిష్ఠానం క్షేత్రస్థాయికి వచ్చి ఎవరి బలం ఎంతో చూడాలని కోరారు. తనను పార్టీ నుంచి తొలగించినా, అనేక మంది ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ సమావేశానికి వచ్చారంటే పరిస్థితిని అధిష్ఠానం గుర్తించాలని కోరారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ అధ్యక్షుడు జగన్‌కు దూరం కామని, ఎప్పటికీ ఆయనే తమ నాయకుడు అని పేర్కొన్నారు.

అమ్మా.. నేను చనిపోతున్నా!

మల్లికార్జున

బుక్కరాయసముద్రం న్యూస్‌టుడే : 'అమ్మా... ఐయామ్ వెరీ సారీ. ఇక నీ కొడుకు లేడు. మీరు జాగ్రత్తగా ఉండాలి మా. మళ్లీ పుడతాను.. మానస (చెల్లి) కడుపున పుడతాను అమ్మా. నా కోసం మీరు ఉండాలి. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు. ప్లీజ్ అమ్మా. ఐయామ్ సారీ మా. నేను చనిపోతున్నా' అంటూ ఓ యువకుడు ఫేస్‌బుక్‌లో పెట్టిన వీడియో వైరల్ అయింది. వీడియో తీసుకున్న తర్వాత మల్లికార్జున(23) చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్పల మండలం పులసలనూతల గ్రామానికి చెందిన ఆదినారాయణ, మునేశ్వరి దంపతుల కుమారుడు మల్లికార్జున అనంతపురంలో డ్రైవింగ్ నేర్చుకుంటున్నాడు. వారానికి ఒకసారి స్వగ్రామం పులసలనూతల గ్రామానికి వచ్చి వెళ్లేవాడు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్న సమయంలో తన ఫేస్‌బుక్ ఖాతాలో తాను చనిపోతున్నా అంటూ ఏడుస్తున్న వీడియో పెట్టాడు. ఆ పోస్టు చూసిన వెంటనే యువకుడి బంధువులు, స్నేహితులు మల్లికార్జున ఎక్కడ ఉన్నాడో గాలించే లోపే బొమ్మలాటపల్లి గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరేసుకొని విగత జీవిగా కనిపించాడు. ఈవిషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు. ఏ కష్టం వచ్చిందని నాయనా ఇంత పని చేశావంటూ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని అనంతపురం వైద్యశాలకు తరలించిన బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైకాపా చేయలేని అభివృద్ధి ఏడాదిలో చేశాం

'కస్తూర్బా'లో అదనపు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సునీత భూమిపూజ

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో చేయలేని అభివృద్ధిని ఒక ఏడాదిలో చేసి చూపిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం రామగిరి మండలం సుద్దకుంటపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు రామగిరిలోని కస్తూర్బా బాలికల పాఠశాల ఆవరణలో రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న పాఠశాల అదనపు భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కాసేపు విద్యార్థినులతో ముచ్చటించి, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎస్‌ఓ సౌమ్యలత, విద్యార్థినులకు తెలిపారు. అనంతరం సుద్దకుంటపల్లిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా పర్యటించి తెదేపా ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో రూ. 18 కోట్ల రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, మారుతీప్రసాద్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప పాల్గొన్నారు.

ఉద్రిక్తత నడుమ వైకాపా సమావేశం

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలో వైకాపా చేపట్టిన విస్తృతస్థాయి సమావేశం, రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం శుక్రవారం ఉద్రిక్తతల నడుమ సాగింది. ఈ నెల 15న తాడిపత్రిలో జరగాల్సిన సమావేశాన్ని శాంతిభద్రతల దృష్ట్యా 18వ తేదీకి వాయిదా వేశారు. అందులో భాగంగా శుక్రవారం మార్కెట్ యార్డు సమీపంలో ఓ పత్తి మిల్లులో సమావేశం జరిగింది. ఈసందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌ను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చారని, సీఎంగా ఏడాది పూర్తి అయినా హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. పెద్దారెడ్డిని ఊళ్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని, త్వరలోనే ఆయన కూడా వస్తారన్నారు. శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శైలజానాథ్, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు రమేశ్‌రెడ్డి, ఫయాజ్‌బాషా, బొంబాయి రమేశ్ నాయుడు, పేరం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

పెద్దారెడ్డి కోడలు రాకతో..

పెద్దారెడ్డి పెద్దకోడలు హర్షితరెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈవిషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి కార్యకర్తలతో సమావేశ స్థలానికి బయలుదేరి వచ్చేందుకు ప్రయత్నించారు. పోలీసులు హర్షితరెడ్డిని తిరిగి పంపడంతో సమస్య సద్దుమణిగింది. ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మద్యం సీసాలు

తాడిపత్రిని నాశనం చేసేందుకే వచ్చారా?

'పురపాలిక కార్మికులు సమ్మెలో ఉన్నారు. వైకాపా నాయకులు ఏర్పాటు చేసిన స్థలం వద్ద చెత్తాచెదారం, మద్యం సీసాలు పడేశారు. సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు వచ్చారా లేక తాడిపత్రిని నాశనం చేసేందుకు వచ్చారా' అని జేసీ ప్రభాకర్‌రెడ్డి వైకాపా నాయకులను ప్రశ్నించారు. శుక్రవారం వైకాపా నిర్వహించిన సమావేశ స్థలంలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండటాన్ని స్థానికులు ఫిర్యాదు చేయడంతో కౌన్సిలర్లు శుభ్రం చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ సమావేశాలు ఎవరైనా పెట్టుకోవచ్చని, తరువాత అక్కడ చెత్తను శుభ్రం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. ఐదేళ్లలో పెద్దారెడ్డి ఇలాంటివి విస్మరించడం వల్లే ఆయన్ను ఇంటికి సాగనంపారన్నారు. అనంతవెంకటరామిరెడ్డి.. తాడిపత్రి జేసీ జాగీరా అని మాట్లాడుతున్నారని, అలాంటి కాలం పోయిందన్నారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్లు, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సభా ప్రాంగణం వద్ద చెత్తను తొలగిస్తున్న కౌన్సిలర్లు

అదుపు తప్పిన కారు.. విరిగిపడిన చెట్టు

గుంతకల్లు ప్రధాన దారిలో వజ్రకరూరు మండలం ప్యాపిలి వద్ద శుక్రవారం వేకువజామున దారి అంచున ఉన్న వేపచెట్టును కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై నాగస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న యాడికి మండలం రాయలచెరువుకు చెందిన సతీశ్ కారులో వెళ్తుండగా జింకలు అడ్డు వచ్చాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో సతీశ్ తీవ్రంగా గాయపడగా.. స్థానికులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురానికి తరలించారు. కారు నుజ్జునుజ్జైంది. బెలూన్లు తెరచుకోవడంతో ప్రమాద తీవ్రత తగ్గిందని వజ్రకరూరు పోలీసులు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఉరవకొండ, వజ్రకరూరు

ప్రాణం తీసిన నిర్లక్ష్యం!

చరవాణిలో మాట్లాడుతూ విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఇస్మాయిల్

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా చరవాణిలో మాట్లాడుతుండగా విద్యుదాఘాతం తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటన రాయదుర్గం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక కార్మికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.

. పట్టణంలోని కోట ఏరియాలో కొత్త ఇల్లు నిర్మించేందుకు మేస్త్రి ఇస్మాయిల్(35) ఒప్పందం చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఏడుగురు కూలీలతో పనులు చేస్తుండగా ఇస్మాయిల్ మిద్దె పైకిఎక్కి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. పక్కనే ఉన్న విద్యుత్తు తీగలను గమనించకపోగా.. అవి చేతికి తగలడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే ఆయన మిద్దె మీద నుంచి కిందకు పడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కూలీలు ఆయనను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇస్మాయిల్‌కు భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలుగుబంటి దాడిలో యువకుడికి తీవ్రగాయాలు

ఆసుపత్రిలో పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మండలం చోళగిరి కొండలో ఎస్.రాయాపురం గ్రామానికి చెందిన తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి భూతరాజు శుక్రవారం ఉదయం ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాలిలా.. ఎస్.రాయాపురం గ్రామానికి చెందిన కొంతమంది భక్తులతో కలిసి భూతరాజు గురువారం సాయంత్రం చోళగిరి కొండపై ఉన్న సిద్దేశ్వరస్వామి ఆలయానికి వెళ్లారు. రాత్రి అక్కడే ఉండి స్వామి వారికి పూజలు, భజనలు చేశారు. శుక్రవారం ఉదయాన్నే కొండపై నుంచి భూతరాజు, మరో ఇద్దరు వ్యక్తులు వస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు ముందు వెళ్తుండగా వెనుక వస్తున్న భూతరాజుపై పొదలమాటు నుంచి వచ్చి ఎలుగుబంటి ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అతడి ఎడమ చేయి కండరాన్ని లాగేసింది. కడుపు, ఛాతిపై గాయపర్చింది. ఈ పరిస్థితిలో ప్రాణం కాపాడుకునేందుకు దొరికిన రాయిని ఎలుగుబంటి ముఖానికి కొట్టడంతో అది పరుగులు తీసింది. గాయపడిన అతడిని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరామర్శించి మెరుగైన చికిత్సలు అందించాలని డాక్టర్లకు సూచించారు. అక్కడి నుంచి అతడిని హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

గ్రామాన్ని సందర్శించిన అటవీశాఖ అధికారులు

ఎస్.రాయాపురం గ్రామాన్ని డీఎఫ్‌ఓ చక్రపాణి, పెనుకొండ రేంజ్‌ఆఫీసర్ ఈజ.శ్రీనివాసరెడ్డి, డీఆర్‌ఓ చాంప్లానాయక్, మహదేవ్, వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ వాచర్లు సౌకత్‌అలీ, భీమప్పలు సందర్శించారు. గాయపడిన భూతరాజు కుటుంబ సభ్యులతో సంఘటన వివరాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వెళ్లి భూతరాజును పరామర్శించారు. శాఖాపరంగా ఆర్థికసాయం అందించి ఆదుకుంటామని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

మడకశిర, న్యూస్‌టుడే: అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి వైబీపీటీఏ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు మడకశిర పట్టణ శివారులోని శివాపురం వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో పావగడ నుంచి తుమకూరుకు అక్రమంగా రవాణా చేస్తున్న 455 బస్తాల రేషన్ బియ్యం పట్టుబడింది. బియ్యంతోపాటు లారీని జప్తు చేసి తహసీల్దార్ కార్యాలయంలో ఉంచినట్లు ఆర్ఎస్‌డీటీ ఇ.ప్రసాద్ తెలిపారు. బియ్యం తరలిస్తున్న కర్ణాటకకు చెందిన డ్రైవర్ రాజశేఖర్, బియ్యం యజమాని సేతురాంలపై మడకశిర పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు వివరించారు. తనిఖీల్లో సీఐ ఎస్.జమాల్‌బాషా, డీసీటీఓ బి.సురేశ్‌కుమార్, మడకశిర తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురిపై వేధింపుల కేసు

ఉరవకొండ, న్యూస్‌టుడే: గుంతకల్లుకు చెందిన ఐదుగురిపై శుక్రవారం వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ మహానంది పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలిలా.. ఉరవకొండ మండలం ఆమిద్యాలకు చెందిన మహిళకు గుంతకల్లుకు చెందిన సురేశ్‌తో ఆరేళ్ల కిందట వివాహమైంది. అదనపు కట్నం కోసం భర్తతోపాటు కుటుంబ సభ్యులు కొన్నాళ్లుగా వేధిస్తున్నారు. పెద్దలు నచ్చజెప్పినా వారిలో మార్పు రాకపోవడంతో శుక్రవారం ఆమె స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భర్తతోపాటు మరో నలుగురిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

యూరియా కలిపిన నీరు తాగి గొర్రెలు మృతి

రైతుకు రూ.3.24 లక్షల నష్టం

రామగిరి, న్యూస్‌టుడే: యూరియా కలిపిన నీరు తాగి 27 గొర్రెలు మృత్యువాత పడిన ఘటన శుక్రవారం పెద్దకొండాపురంలో చోటుచేసుకుంది. పశువైద్యుడు మౌలాలీ తెలిపిన వివరాలు మేరకు.. రామగిరి మండలం పెద్ద కొండాపురం గ్రామానికి చెందిన గంగన్న, పెద్దన్నలకు చెందిన 32 గొర్రెలు గ్రామ సమీపంలోని ఒక పొలంలో పంటకు వదలడానికి కలిపిన నీరు తాగి 32 గొర్రెలు అస్వస్థతకు గురై 27 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో 5 గొర్రెలకు చికిత్స చేయడంతో అవి ప్రాణాలతో బయటపడినట్లు పశు వైద్యుడు తెలిపారు. బాధిత రైతులకు రూ.3 లక్షల 24 వేలు నష్టం చేకూరినట్లు తెలిపారు. రైతు విద్యుత్తు మోటారు మరమ్మతుకు గురికావడంతో యూరియా కలిపిన నీరు అలానే వదిలేయడంతో సంఘటన చోటుచేసుకున్నట్లు వైద్యుడు తెలిపారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

మినీ కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

గుడిబండ, న్యూస్‌టుడే: రైతులు ప్రత్యా మ్నాయ పంటలైన కందులు, రాగుల విత్తనాల కిట్లను సద్వినియోగం చేసుకొని పంటలు సాగు చేసుకోవాలని నాయకులు, అధికారులు సూచించారు. గుడిబండలో శుక్రవారం రైతులకు ఉచితంగా మినీ కిట్లను పంపిణీ చేశారు. తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, సర్పంచి కరుణాకరగౌడ, వ్యవసాయాధికారి వీరనరేశ్ తదితరులు పాల్గొన్నారు.



కూరగాయలతో అమ్మవారి అలంకారం

హిందూపురం : వాసవీమాతకు వడిబియ్యం సమర్పిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

పెనుకొండలో శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి

లేపాక్షిలో ముత్యాలమ్మ అమ్మవారు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య : దొడగట్ట ఎస్సీ కాలనీలో కాలువలు లేక రోడ్డుపై మురుగు చేరుతోంది. **-గోపాల్**
సమాధానం : మురుగు తొలగించడానికి చర్యలు చేపడతాం. **-గోవిందప్ప, ఈవోపీఆర్డీ**
సమస్య: డి.రంగాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో ఉన్న నియంత్రిక వద్ద తీగలు ప్రమాదకరంగా మారాయి. **-దేవరాజ్**
సమాధానం : పరిశీలించి సంబంధిత లైన్‌మెన్ ద్వారా మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **-శ్రీనివాసమూర్తి, ఏఈ, రొద్దం.**
–న్యూస్‌టుడే, రొద్దం
సమస్య: మైదుగోళం గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. **- హనుమంతు**
సమాధానం: కాలువలు శుభ్రం చేయించి ఫాగింగ్ చేయిస్తాం. **- రామచంద్రారెడ్డి, సర్పంచి**
సమస్య: ఓబుళాపురంలో వీధి దీపాలు వెలగక ఇబ్బందిగా ఉంది. **-నారాయణమ్మ**
సమాధానం: మూడు రోజుల్లో సిబ్బంది చేత వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **-నరేంద్ర కుమార్, సర్పంచి, బిసలమానేపల్లి.**
– న్యూస్‌టుడే, లేపాక్షి.

సమస్యలు పరిష్కారం

స్పందనకు వందనం

లేపాక్షి : మండలంలోని పలు గ్రామాల్లో నెల కొన్న సమస్యలను 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత బాధ్యులు స్పందించి వాటిని పరిష్కరించారు. మండల కేంద్రమైన లేపాక్షి ఎస్సీ కాలనీలో రహదారి పక్కన ఉన్న చెత్తకుప్పలను సర్పంచి ఆదినారాయణ ఆదేశాలతో సిబ్బంది తొలగించి శుభ్రతా చర్యలు చేపట్టారు. కొండూరు బీసీ కాలనీలో సర్పంచి సిద్ధార్థ ఆధ్వర్యంలో సిబ్బంది వీధి దీపాలను ఏర్పాటు చేసి అంధకారాన్ని తొలగించారు.

కరుగుతున్న కార్తెలు.. కురవని వర్షాలు

పులేరు సమీపంలో దుక్కిదున్ని సాగుకు సిద్ధం చేసిన పొలం

గోరంట్ల, సోమందేపల్లి, న్యూస్‌టుడే: ఆరుద్ర, పునర్వసు కార్తెల్లో ఖరీఫ్ పంటగా వేరుసెనగ, కంది సాగైతే అదునుగా భావించి మంచి పంటలు పండుతాయన్నది రైతుల అభిప్రాయం. ఈఏడాది రెండు కార్తెలు దాటిపోయినా ఇంతవరకు వరుణ దేవుడి కరుణ లేకపోవడంతో అదును దాటిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మేలో ఊరించి జూన్, జులై మాసాల్లో ఉసూరు మనిపించాడని వాపోతున్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో ఖరీఫ్‌లో వేరుసెనగ, కంది, మొక్కజొన్న, ఉలవ పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతాయి. ఈ ఏడాది ఇంతవరకు కొన్ని ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో దున్నకాలు కూడా జరగలేదు. రైతన్న ఈసారి ఏమవుతుందోనని ఆకాశంవైపు ఎదురుచూస్తున్నాడు.

అదును దాటిపోతోందని అన్నదాత ఆందోళన

విత్తన వేరుసెనగ పంపిణీ పూర్తి

అయిదు మండలాల పరిధిలో ఖరీఫ్‌లో సాగుకు అవసరమైన విత్తన వేరుసెనగ పంపిణీ పూర్తయింది. ప్రత్యామ్నాయ పంటలుగా సాగుచేయడానికి కంది, రాగి, మొక్కజొన్న, మినుములు కొన్ని మండలాల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. వర్షం ఎప్పుడొస్తుందా, ఏదోక పంట సాగుచేద్దామని ఎదురు చూడడం రైతుల వంతైంది.

మండలం	సాగు అంచనా (హెక్టార్లలో)	విత్తన పంపిణీ (క్వింటాళ్లలో)
గోరంట్ల	600	2802
సోమందేపల్లి	400	850
రొద్దం	60	850
పరిగి	570	834
పెనుకొండ	250	620

ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నపై మొగ్గు

అన్ని మండలాల పరిధిలో వేరుసెనగ స్థానంలో మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు. ఖర్చు తక్కువ, వర్షాభావ పరిస్థితుల్లోనూ కొంతమేరకైనా పంట చేతికి దక్కుతుందన్న అభిప్రాయంతో పంట మార్పిడికి ఇష్టపడుతున్నారని చెబుతున్నారు.

ఎదురుచూపులే మిగిలాయ్..



నాలుగెకరాల్లో వేరుసెనగ సాగుచేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పొలం దున్ని, మూడు బస్తాల విత్తనం సిద్ధం చేసుకుని వర్షం కోసం ఎదురుచూస్తున్నాం. గతేడాది నా పొలంలో పండిన విత్తన కాయలు ఉండడంతో కొత్తగా కొనుగోలు చేయలేదు. **-నర్సిరెడ్డి, పులేరు**

ఈ నెలాఖరు వరకు సాగు చేసుకోవచ్చు

వేరుసెనగ, కంది పంటలు ఈ నెలాఖరు వరకు సాగు చేసుకోవచ్చు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు చర్యలు తీసుకుంటోంది. **-శంకర్‌నాయక్ వ్యవసాయాధికారి, గోరంట్ల**

శాకంబరిగా కొల్హాపుర మహాలక్ష్మి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి వీధిలో ఉన్న కొల్హాపుర మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చన, 200 కిలోలతో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకంబరి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

భక్తిశ్రద్ధలతో ఆషాఢమాస పూజలు

పెనుకొండ : ఆషాఢమాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఉజ్జయిని మహంకాళి, శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల్లోనూ పూజలు నిర్వహించారు.

హిందూపురం అర్బన్ : పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యాన్ని సమర్పించారు. సంఘం అధ్యక్షురాలు కళావతమ్మ, కార్యదర్శి శోభారాణి, కోశాధికారి సుజాత, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

లేపాక్షి : గొంగటిపల్లిలో వెలసిన గ్రామదేవత ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు వడిబియ్యం అందించి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మౌలాలి ఉరుసు ప్రారంభం

మౌలాలి స్వామిని ఊరేగిస్తున్న భక్తులు

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురంలో మౌలాలి ఉరుసు శుక్రవారం నుంచి ప్రారంభమైంది. సాయంత్రం మౌలాలి దేవస్థానం నుంచి స్వామి వారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఈనెల 21వరకు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

జలధికి తరలిన పీర్లు

పెనుకొండలో ఊరేగింపుగా జలధికి తరలివెళుతున్న పీర్లు

పెనకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు వీధుల్లో కొలువుదీరిన పీర్ల స్వాములను శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా జలధికి తరలించారు. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు రొట్టెలు పంచిపెట్టారు.

సోమందేపల్లి : కొత్తపల్లిలో శుక్రవారం సాయంత్రం పీర్లను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా జలధికి తరలించారు.

మడకశిర గ్రామీణం : జమ్మానుపల్లిలో భక్తులు పీర్లను ఊరేగించారు. తురకవాండ్లపల్లి నుంచి పీర్లను ఊరేగింపుగా జమ్మానుపల్లికి తీసుకురావడంతో భక్తులు చక్కెర, బొరుగులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కాలనీ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకొంటున్న మున్సిపల్ ఛైర్మన్

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురం, నింకంపల్లి కాలనీల్లో పర్యటించారు. ధర్మపురంలోని డ్రైనేజీలో చెత్తాచెదారం, వ్యర్థపదార్థాలు పేరుకుపోవడంతో మురుగు రోడ్డుపైకి వచ్చింది. వెంటనే ఆయన పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. అదేవిధంగా సప్తగిరి కళాశాల రోడ్డు నుంచి నింకంపల్లి రహదారిలో ఉన్న ప్రజలకు పైపులైన్ వేయించి నీటి సమస్య లేకుండా చేశారు. పరిగి రోడ్డులో కొత్త పైపు లైన్ వేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ చంద్రమ్మ, ఏఈ జనార్దన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

21న మడకశిరలో హోం మంత్రి పర్యటన

మడకశిర, న్యూస్‌టుడే: ఈనెల 21వ తేదీన మడకశిర నియోజకవర్గంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొంటారని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు..

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 21 నుంచి పట్టణంలోని ఎన్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ, బీఎస్సీ, బీకాం కోర్సులకు ప్రవేశాలు ప్రారంభమవుతాయని ప్రిన్సిపల్ ఎం.ప్రగతి తెలిపారు. చేరాలనుకొన్న అర్హులైన విద్యార్థులు మార్కుల జాబితా, టీసీ, ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, 3 ఫొటోలతో కళాశాలలో సంప్రదించాలన్నారు. దూరప్రాంత విద్యార్థులకు వసతిగృహ సౌకర్యం అందుబాటులో ఉందని వివరించారు.

'ఐటీఐ ప్రిన్సిపల్‌పై చర్యలు చేపట్టాలి'

పెనుకొండ : పట్టణ పరిధిలోని తిమ్మాపురంలోగల శ్రీవెంకటసాయి ఐటీఐ విద్యార్థుల ఫీజుల విషయంలో అవకతవకలకు పాల్పడిన ప్రిన్సిపల్ రాజుపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్ఏ(ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ రాజు కారణంగా విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కాలేకపోతున్నారని శుక్రవారం ఎస్సై వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురం : మేళాపురం విద్యుత్తు లైన్ మరమ్మతు పనులు శనివారం చేపడుతున్నట్లు ఏఈ విష్ణు తెలిపారు. సదాశివనగర్, అహ్మద్ నగర్, సత్యసాయినగర్, తెలుగుతల్లికూడలి, బ్యాంకుకాలనీ, మేళాపురం, మిలద్‌నగర్, దీప్తి స్కూల్ ప్రాంతం, ఆర్టీసీకాలనీ, చైతన్యనగర్, త్యాగరాజనగర్, శాంతినగర్ లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

భూ సదస్సును జయప్రదం చేయండి

పెనుకొండ : ఈనెల 20న నంద్యాలలో నిర్వహిస్తున్న రాష్ట్ర భూ సదస్సులో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు హరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సివిల్‌సప్లై గిడ్డంగి వద్ద భూసదస్సుకు సంబంధించిన కరపత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బాబావలి, సివిల్ సప్లై హమాలీయూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి

చిలమత్తూరు: కరపత్రాలను చూపుతున్న తెదేపా నాయకులు

కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. **రొద్దం** మండలం పెద్దిపల్లిలో పార్టీ నాయకులు మాధవనాయుడు, ఆంజనేయులు, పుల్లప్పచౌదరి, హరికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు. **చిలమత్తూరు**లో నాయకులు గంగప్ప, నరసింహమూర్తి, నాగరాజు, గొల్ల నరసింహారెడ్డి, తదితరులు ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. **పరిగి** మండలం శ్రీరంగరాజుపల్లిలో జిల్లా తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రామాంజినేయులు, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, నాయకులు పాల్గొన్నారు. **గుడిబండ** మండలం మద్దనకుంట, కేకే పాళ్యం, కొంకల్లు, ఎస్ఎస్ గుండ్లు, పూజారిపల్లి, మండలపల్లి దిన్నేహట్టి, గుణేమోరుబాగల్, బాలేపల్లి, మోపురుగుండు, ఎన్ఆర్‌రొప్పం తదితర గ్రామాల్లో సంక్షేమ పథకాలు వివరించారు. కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, ఆసుపత్రి కమిటీ మాజీ ఛైర్మన్ శివకుమార్ తదితరులు విస్తృతంగా ప్రచారం చేశారు. **హిందూపురం గ్రామీణ** మండలం తూముకుంటలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ రాము, మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వత్థనారాయణరెడ్డి తదితరులు పాల్గొని కరపత్రాలు పంచారు. –న్యూస్‌టుడే, బృందం

గోరంట్ల మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్‌గా శైలజ

శైలజను సత్కరిస్తున్న తెదేపా నాయకులు, పక్కన ఆమె భర్త, మండల కన్వీనర్ వెంకటేశ్

సోమందేపల్లి, న్యూస్‌టుడే: గోరంట్ల మార్కెట్ యార్డు కమిటీ ఛైర్‌పర్సన్‌గా శైలజ ఎన్నికయ్యారు. సోమందేపల్లి తెదేపా మండల కన్వీనర్‌గా ఉన్న నడింపల్లి వెంకటేశ్ భార్య శైలజ పేరును ఈమేరకు బుధవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జడ్పీటీసీ సభ్యుడిగా, ఎంపీపీగా వెంకటేశ్ వ్యవహరించారు. అయితే గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సోమందేపల్లి సర్పంచి అభ్యర్థినిగా శైలజ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో శైలజను మార్కెట్ యార్డు కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఎంపిక చేయడంతో హర్షం వ్యక్తం చేసిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెను ఘనంగా సత్కరించారు.

రేపు మూర్ఛవ్యాధి నివారణకు ఉచిత వైద్య శిబిరం

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 20న జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్పీజీటీ రోడ్‌లోని అల్‌హిలాల్ పాఠశాలలో మూర్ఛవ్యాధి నివారణకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఈటీ రామ్మూర్తి తెలిపారు. మూర్ఛవ్యాధితో ఇబ్బందులు పడుతున్న వారు ఈ శిబిరానికి హాజరై వైద్యసేవలు పొందాలన్నారు.

తెరుచుకోని ఆయుర్వేద ఆసుపత్రి

శంకరగల్లులో ఆయుర్వేద ఆసుపత్రి మూతపడి రోగులు అవస్థలు పడుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆయుర్వేద డాక్టరు, సిబ్బందిని ఇతర ప్రాంతానికి బదిలీ చేయడంతో ఏడాదికి మూతపడింది. ఈ ఆసుపత్రికి వచ్చే రోగులు ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆయుర్వేద డాక్టరు, సిబ్బందిని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుడిబండ

నీటిని గ్రామాలకు పంపుతున్న తెదేపా నాయకులు

మిత్ర వాటర్‌ప్లాంట్ పునః ప్రారంభం

అగళి న్యూస్‌టుడే: రెండు నెలల నుంచి నిలిపివేసిన మిత్ర వాటర్‌ప్లాంట్‌ను శుక్రవారం రక్షిత తాగునీటి పథకాన్ని ఎంపీపీ రేణుక, తెదేపా కన్వీనర్ తిప్పేస్వామి ప్రారంభించారు. బోరులో నీరు లేకపోవడంతో వాటర్‌ప్లాంట్‌ను నిలిపివేశారు. సమస్యను జడ్పీటీసీ సభ్యుడు ఉమేశ్, కూటమి నాయకులు ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో బోరు వేయించి కొత్తగా పైప్‌లైన్ వేసి తిరిగి ప్రారంభించారు. శుక్రవారం అన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారు. మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

10 మందిపై కేసు నమోదు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని బస్టాండు సమీపంలో గురువారం ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన ప్రహరీ తొలగింపుపై 16 మందిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అనంతరం సుమారు 30 మంది వరకు కదిరి రహదారిలో గురువారం రాత్రి ఒకచోట చేరి ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా ప్రవర్తించారు. అందులో పదిమందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శేఖర్ తెలిపారు.

● **తొలగించిన ప్రహరీ నిర్మాణం :** అధికారుల అనుమతులు లేకుండా దౌర్జన్యంగా కూల్చిన ఆర్అండ్‌బీ శాఖకు చెందిన ప్రహరీ స్థానంలో శుక్రవారం తొలగించిన వారే కొత్త నిర్మాణం చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

రొద్దం : మండలంలోని పెద్దకోపల్లి వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పిన ప్రమాదంలో ఈశ్వర్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈశ్వర్ సొంత పనులపై పెద్దకోడిపల్లికి వెళ్లాడు. ఈ క్రమంలో ఓ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి కిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తీసుకెళ్లినట్లు బంధువులు తెలిపారు.

ఎఫ్‌సీఆర్‌ఏపై అమిత్‌షాకు పోస్టుకార్డులతో వినతి

పోస్టుకార్డులతో ప్రదర్శనగా వెళ్తున్న విద్యార్థులు

రొద్దం: పేదలకు సేవలందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని కోరుతూ విద్యార్థినులు కేంద్ర మంత్రి అమిత్‌షాకు పోస్టుకార్డులను పంపారు. దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రొద్దంలోని జ్యోతిబాపులె గురుకులం విద్యార్థులు, కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినులు పోస్టుకార్డులు రాసి ర్యాలీగా వెళ్లి పోస్టు చేశారు. కార్యక్రమంలో దొడగట్ట గోపాల్, గోనిమేకలపల్లి వేణుగోపాల్‌లతో పాటు ఆర్డీటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీపీఎం జిల్లా మహాసభలకు తరలిరండి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కదిరి పట్టణంలో ఈనెల 27, 28వ తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలకు కార్మికులు, కర్షకులు, కూలీలు, పేద ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు హనుమయ్య, రంగప్ప, వెంకటేశులు పిలుపునిచ్చారు. పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ నాయకులు పార్టీ కార్యాలయంలో కరపత్రాలు ప్రదర్శించారు.

బాల్యవివాహాల అనర్థాలపై ప్రదర్శన

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం పంచాయతీలో ఆర్.కుర్లపల్లిలో బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై నాటిక ప్రదర్శించారు. శుక్రవారం అనంతశక్తి సొసైటీ సీఈవో లావణ్య ఆధ్వర్యంలో ముందుగా గ్రామంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లల సంరక్షణలో భాగంగా ఆడ, మగ సమానమేనన్న విషయాన్ని కుటుంబ సభ్యులు తెలుసుకోవాలని సూచించారు. న్యాయ సలహా కమిటీ సభ్యులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

నాటికను వీక్షిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

నృత్యాలు చేశారంటే.. ప్రశంసలు వెన్నంటే

వంద ప్రదర్శనలిచ్చిన లాలస

హిందూపురం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి సమాజంలో రోజురోజుకు జరుగుతున్న మార్పులకు అనుగుణంగా చదువుకుంటున్న బాలికలు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారంతో అదనపు పరిజ్ఞానం వైపు దృష్టి సారిస్తునారు. చిన్నతనం నుంచే విద్య, క్రీడలతో పాటు భారతీయ సంప్రదాయ కళల్లో ఒకటైన కూచిపూడి నృత్యంపై ఆసక్తి చూపుతున్న హిందూపురం విద్యార్థినులు ఈ కోవకు చెందిన వారే. సత్యనారాయణ పేటలో ఉన్న శ్రీసాయి నృత్య కళానిలయంలో నిర్వాహక శిక్షకురాలు వారీజనాథ్ మార్గదర్శకంలో నృత్యం నేర్చుకొని అనుభవం, నైపుణ్యం అనేవి సొంతం చేసుకున్నారు. పుణ్యక్షేత్రాలు, దేవాలయాల్లో ప్రదర్శనలు ఇచ్చి అందరి ప్రశంసలు అందుకుని తోటి విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

చాలా సంతోషంగా ఉంది

సవిత యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశా. 16 సంవత్సరాల నుంచి నృత్యం చేస్తున్నాను. నాకు నర్తనబాల, నాట్యశివశంభో, నాట్యతులసి ఇలా ఎన్నో అవార్డులు రావడంతో చాలా సంతోషంగా ఉంది. పుణ్యక్షేత్రాల్లో ప్రదర్శనలు ఇచ్చాను. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే నా ఆకాంక్ష. **-జి.కె.గగనప్రియ, ఇంజినీరింగ్**

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే..

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే నృత్యాలయంలో చేరాను. తొమ్మిదేళ్లుగా నేర్చుకుంటూ వివిధ పుణ్యక్షేత్రాల్లో, వంద ప్రదర్శనలిచ్చాను. నర్తనబాల, నర్తనమయూరి, నాట్యతులసి, ఉగాది నర్తనబాల, నాట్య మయూరి అవార్డులందుకున్నాను. మరింత మెరుగులు దిద్దుకొని అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకొస్తాను. **-సి.లాలస, ఇంటర్**

నృత్యాలయం స్థాపించి ఉచిత శిక్షణ ఇస్తా

పదేళ్లుగా నృత్యం చేస్తున్నా. శ్రీసాయి నృత్య కళానిలయంలో శిక్షకురాలు నేర్పిన అంశాలను ఏకాగ్రతతో అర్థం చేసుకుని నాట్యం చేయడం ప్రారంభించా. ఇప్పుడు నర్తనశర్వాణి, నర్తనబాల, నర్తనశిరోమణి ఇలా మరెన్నో అవార్డులు వచ్చాయి. రాష్ట్రస్థాయిలో అనేక ప్రదర్శనలు ఇచ్చాను. నృత్యాలయం స్థాపించి బాలికలకు ఉచితంగా శిక్షణ ఇవ్వాలన్నదే నా కోరిక. **- జి.ప్రజ్ఞారాధ్య, ఇంటర్**

సీసీ రోడ్లు ధ్వంసం.. కాలువలు శిథిలం

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణంలోని జీవీసీ కాలనీలోని ప్రధాన వీధుల్లో పలుచోట్ల సిమెంటు రోడ్లు పగిలిపోవడంతో కాలువలు ధ్వంసమయ్యాయి. స్థానికులు రోడ్డు పక్కనే చెత్త పడేయడంతో అందులోని ప్లాస్టిక్ వ్యర్థాలు ధ్వంసమైన డ్రైనేజీల్లో చేరి మురుగు పారేందుకు అడ్డంకిగా మారాయి. కాలనీలో 400కు పైగా నివాస గృహాలు, 2000 జనాభా నివసిస్తున్నారు. మురుగు నిల్వతో కాలనీలో దోమల ఉద్ధృతి అధికమై దోమకాటు కారణంగా ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. కియా, అనుబంధ పరిశ్రమల్లో విధులు నిర్వహించే కార్మికులు అధికంగా ఈ ప్రాంతంలో అద్దెలకు ఉండడంతో చెత్త బయట పడేస్తున్నారు. పట్టణంలోని పశువులు, కోతులు ఆహారం కోసం వాటిని కదిలించడం కారణంగా వ్యర్థాలు డ్రైనేజీలో చేరి దుర్గంధం వెదజల్లుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. చెత్తకుండీలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఒక్కొక్కటిగా పూర్తి చేస్తాం

ఇటీవల పట్టణంలోని జీవీసీ కాలనీలో ధ్వంసమైన సిమెంటు రోడ్డుకు కల్వర్టులు మర్మతులు చేపట్టాం. ఒక్కొక్కటిగా అన్ని పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తాం. కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం. **-సతీశ్‌కుమార్, కమిషనర్, పెనుకొండ**

అంగన్‌వాడీ వీధిలో సిమెంటురోడ్డు పగిలిపోయి డ్రైనేజీకి అడ్డుపడడంతో నిలిచిన మురుగు

హామీల అమలు చేయని తెదేపా

పురం వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక

చిలమత్తూరు, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపిక ఆరోపించారు. శుక్రవారం చిలమత్తూరు మండలం మరవకొత్తపల్లి బీసీకాలనీలోని విరాట్ ప్యాలెస్‌లో వైకాపా నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ బాధ్యత గల శాసన సభ్యుడిగా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండాల్సింది పోయి ఎక్కడో దేశ విదేశాల్లో షూటింగ్‌లు చేసుకుంటూ చుట్టపు చూపుగా ప్రైవేట్ కార్యక్రమాలకు పురానికి వస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **B K Rajesh Babu** Alias **Krishna Rajesh Babu Bysani** S/o B.A.Krishna, Residing at 1-14, Near B.P.C. Petrol Bunk, Main Road, Gorantla, Sri Satyasai Dist, Andhra Pradesh - 515 231, Have Changed My Name to **Krishna Rajesh Bysani** For all future purposes.

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

మానవ అక్రమ రవాణాను అరికడదాం

ధర్మవరం, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణా ఏ రూపంలో జరిగినా దాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ధర్మవరం రైల్వేస్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు అన్నారు. శుక్రవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వేస్టేషన్‌లో జస్ట్ రైట్స్, సమత స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ మేనేజర్‌తో పాటు ఆర్పీఎఫ్ సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ కోటేశ్వరరావు, జీఆర్పీఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వరరెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మనోహర్‌నాయుడు, ఉమాశంకర్‌రెడ్డి, బాబ్జాన్ ప్రయాణికులకు అవగాహన కల్పించారు. రైళ్లలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానితులు సంచరిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 100, చైల్డ్‌లైన్ నంబర్ 1098కు తెలియజేయాలన్నారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మండలం కొడపగానిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయురాలు మంజులవాణి ఆధ్వర్యంలో శశికళ, లక్ష్మీకాంతమ్మ, చంద్రశేఖరరెడ్డి, రమేష్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు.

బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: తలుపుల మండలంలోని ఒక్కసముద్రం పంచాయతీ ఎస్సీ కాలనీలో వెళ్లే రోడ్డులో విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి, సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. స్తంభాలను సరి చేయాలి. **- వెంకటరాముడు**

సమాధానం: రెండు రోజుల్లో సరి చేస్తాం. **- శివతేజ, ఏఈ - న్యూస్‌టుడే, తలుపుల**

సమస్య: తాడిమర్రి మండలం దాడితోట గ్రామంలో ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వీధుల్లో డ్రైనేజీ నిర్మించాలని అధికారులను కోరినా స్పందన లేదు. **- నారాయణరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మురళి**

సమాధానం: డ్రైనేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు రాగానే పనులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

సమస్య: చిల్లకొండాయపల్లి గ్రామంలోని పలు వీధుల్లో దీపాలు లేక చీకట్లు అలుముకున్నాయి.

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. (పై ప్రశ్నలకు డిప్యూటీ ఎంపీడీవో విజయశేఖర్‌నాయుడు సమాధానమిచ్చారు.) **- న్యూస్‌టుడే, తాడిమర్రి**

సమస్య: కదిరి పట్టణంలోని మీనర్స్ కాలనీలో రహదారిపై వృథానీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- కాలనీవాసులు**

సమాధానం: పరిశీలించి, చర్యలు చేపడతామన్నారు. **- నటరాజులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, కదిరి పట్టణం**

కృష్ణాజలాలు పారేదెన్నడో?

కొన్నేళ్లుగా రైతుల ఎదురుచూపులు

హంద్రీనీవా 14వ ప్యాకేజీలో ఆగిన లైనింగ్ పనులు

తలుపుల, న్యూస్‌టుడే: హంద్రీనీవా 14వ ప్యాకేజీ పుంగనూర్ బ్రాంచి ప్రధాన కాలువకు కృష్ణాజలాలు ఎప్పుడు వస్తాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు. తలుపుల మండలంలో 14, 15, 16, 17 ప్యాకేజీల్లో భాగంగా హంద్రీనీవా కాలువ దాదాపు 35 కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది. కృష్ణాజలాలు ప్రవహిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. చెరువులతోపాటు బావులు, బోరుల్లో భూగర్భజలం పుష్కలంగా లభించే అవకాశం ఉంది. ఈ ఏటా మండలంలో చెప్పుకోదగ్గ వర్షం పడకపోవడంతో రైతులు హంద్రీనీవా కాలువపై ఆశలు పెంచుకొన్నారు. పండ్ల తోటల సాగు నియోజకవర్గంలోనే ఇక్కడ అధికంగా ఉంది. ప్రస్తుత పరిస్థితిలో వర్షాలు లేక వేడిగాలులకు మామిడి తోటలు వాడుముఖం పట్టాయి. పరిస్థితి ఇలాగే ఉంటే పాతాళగంగ మరింత లోతుకు పడిపోయి తాగు, సాగునీటి కష్టాలు ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీరంతా వృథా

గతేడాది హంద్రీనీవా ప్రధాన కాలువకు నెలరోజులపాటు నీటిని వదిలారు. లైనింగ్ పనులు లేకపోవడంతో నీరంతా వృథాగా పోయింది. నెలరోజులు నీరొచ్చినా కొండారెడ్డి చెరువుకు సగానికి కూడా నీరు రాలేదు. వచ్చిన నీటిలో ఎక్కువ శాతం పులివెందులకే వెళ్లిపోయిందని ఇక్కడి రైతులు ఆరోపిస్తున్నారు. దాంపల్లి సమీపంలో కాలువను కొండవాలులో తీయడంతో, అక్కడ గరుగుమట్టి (రాతిపొరలు) ఎక్కువగా ఉండటంతో నీరంతా కిందకు వెళ్లిపోయింది.

కాలువలో అడ్డుగా మట్టి, రాళ్లు..

★ 14వ ప్యాకేజీ హంద్రీనీవా కాలువకు, కొండారెడ్డి చెరువు సమీపంలో చేస్తున్న లైనింగ్ పనులను గుత్తేదారు అర్ధాంతరంగా ఆపేసి వెళ్లిపోయారు. ఈ పనుల కోసం పలుచోట్ల కాలువకు వేసిన మట్టికట్టలు నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. కల్వర్టుల వద్ద నిర్మించాల్సిన రాతి కట్టడాలను మధ్యలో ఆపేశారు. నూతనకాలువ సమీపంలోనూ కాలువలో బండరాళ్లు అడ్డంగా పడ్డాయి.

★ నూతన కాలువ సమీపంలో హంద్రీనీవా కాలువపై సహజసిద్ధంగా ప్రవహించే వాగు ఉద్ధృతికి కాలువలో ఇసుక మేటలు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారిందని అధికారులు ఆలస్యంగా గుర్తించారు. వాగు నీరు కాలువపైన లోతట్టుకు వెళ్లేలా అక్కడ వంతెన నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు పునాది తీసి కడ్డీలు వేసి వదిలేశాడు.

నూతనకాలువ సమీపంలో అసంపూర్తిగా వంతెన నిర్మాణం

గుత్తేదారు పనులు ఆపేశారు

- వనజ, డీఈ హంద్రీనీవా 14వ ప్యాకేజీ

హంద్రీనీవా 14వ ప్యాకేజీ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి గుత్తేదారు ముందుకు రాలేదు. పలు దఫాలు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. దాదాపు రూ.10 కోట్ల మేర ఖర్చు చేస్తే పెండింగ్ పనులన్నీ పూర్తి చేయవచ్చు. 14వ ప్యాకేజీ కాలువ లైనింగ్ పనుల కోసం రూ.140 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించాం. నిధులు వస్తే పనులు పూర్తి చేస్తాం.

తీరిన నీటి సమస్య

మేడాపురం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మేడాపురం గ్రామ సమీపాన మొట్టెన్నగారి బావుల వద్ద తాగునీటి సమస్య పరిటాల రవీంద్ర స్మారక ట్రస్టు చొరవతో తీరింది. బావుల వద్ద దాదాపు 60 నివాసాలు ఉండగా ఐదేళ్ల నుంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక తెదేపా నాయకులు సమస్యను తెదేపా సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి దృష్టికి తీసుకుపోగా ట్రస్టు ద్వారా నూతన మోటారు, దానికి సంబంధించి సామగ్రి అందించారు. స్థానికులు శుక్రవారం బోరుబావికి మోటారు అమర్చి నీటిని పంపింగ్ చేశారు. ఎమ్మెల్యే సునీత, సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన పెంచుకోవాలి

ఎన్ఎస్‌గేట్ (చెన్నేకొత్తపల్లి): ఫ్లోరోసిస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్టెంట్ ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని ఎన్ఎస్‌గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బంది, విద్యార్థులకు ఫ్లోరోసిస్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. రక్షిత మంచినీటిని తీసుకోవాలన్నారు.

క్రికెట్ పోటీల్లో రామాపురం, బత్తలపల్లి జట్ల విజయం

విజేత జట్ల ఉత్సాహం

బత్తలపల్లి(ధర్మవరం), న్యూస్‌టుడే: బత్తలపల్లిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ క్రికెట్ పోటీ ఫైనల్స్ శుక్రవారం జరిగాయి. మాల్యవంతం జడ్పీ ఉన్నత పాఠశాల బాలికల జట్టు, రామాపురం బాలికల ఉన్నత పాఠశాల జట్ల మధ్య జరిగిన పోటీలో రామాపురం జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ప్రసూన, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా చరిత నిలిచారు. బాలుర విభాగంలో బత్తలపల్లి, మాల్యవంత జట్లు తలపడ్డాయి. బత్తలపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మహేంద్ర, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా భరత్ నిలిచారు. విజేతలకు జ్ఞాపికలను బోయపాటి అప్పస్వామి స్పాన్సర్ చేశారు. ఆర్డీ హనుమంతప్ప, గ్రామీణ సీఐ ప్రభాకర్ విజేత జట్లను అభినందించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బత్తలపల్లి (ధర్మవరం), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరు ఆసుపత్రిలో వైద్యం పొందుతూ గురుప్రసాద్ (25) మృతి చెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. డి.చెర్లోపల్లికి చెందిన గురుప్రసాద్ జీవనోపాధి నిమిత్తం బెంగళూరులో ఉంటున్నాడు. మొహర్రం సందర్భంగా స్వగ్రామానికి వచ్చాడు. ఈనెల 6న ద్విచక్ర వాహనంలో కట్టకిందపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా అదుపుతప్పి గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

అందరి సహకారంతో అభివృద్ధి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శత జయంత్యుత్సవాల సందర్భంగా అందరి సహకారంతో పుట్టపర్తికి నూతన శోభ తీసుకొస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం ఛైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది. సత్యసాయి శత జయంతి వేడుకలకు దేశ, విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులతో పాటు ప్రముఖులు విచ్చేస్తారని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకనుగుణంగా మున్సిపాలిటీ అధికారులు తాగునీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, రహదారులను తీర్చిదిద్దాలని తెలిపారు. పన్ను బకాయిలపై దృష్టి సారించాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పుడా పార్కులో ఓపెన్‌జిమ్, ఫౌంటెన్, చిల్డ్రన్స్‌పార్కు వంటి వాటికి జాయ్‌లుక్యాస్ ద్వారా రూ.1.20 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కమిషనర్ క్రాంతికుమార్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

'తల్లీబిడ్డను సంరక్షించాల్సిన బాధ్యత మనదే'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఏ తల్లి జన్మనిస్తూ.. ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదని, సంరక్షణ కోసం వైద్యులు, సిబ్బంది బాధ్యతగా సేవలందించాలని జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జూన్‌లో జరిగిన మాతా, శిశుమరణాలపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో మరణాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. డీసీహెచ్ఎస్ మధుసూదన్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగేంద్రనాయక్, ఉప జిల్లా వైద్యాధికారిణి మంజువాణి, వైద్యులు ప్రత్యూష, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు, ధరలు తెలిపే బోర్డులు ఉంచాలి

పుట్టపర్తి: జిల్లాలో రిజిష్టర్ చేసుకున్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, క్లినిక్‌లు, ల్యాబ్, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా సేవలు, వాటి ధరలను నోటీసు బోర్డులో ఉంచాలని డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రిలకు సర్క్యులర్ జారీ చేశారు. రిజిష్టర్ చేసుకుని ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ సెంటర్ల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నొస్టిక్ సెంటర్లను నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దాడికి యత్నం.. కేసు నమోదు

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దకోట్ల గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు గంగయ్యపై గురువారం రాత్రి అదే గ్రామానికి చెందిన గురుప్రసాద్ వేటకొడవలితో దాడి చేసేందుకు ప్రయత్నించాడు. శుక్రవారం తెదేపా నాయకులు వెళ్లి ఈ ఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు.

స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారని..

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఇతరుల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపేసి పునాదులు వేసుకున్నారన్న ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కదిరిపట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు. కదిరికి చెందిన కిరణ్‌కుమార్‌కు సైదాపురం రెవెన్యూ పొలంలోని సర్వేనంబరు 192ఏ-1 లో స్థలం ఉంది. అందులోకి యశ్వంత్‌కుమార్, అశోక్‌కుమార్, రవితేజ అక్రమంగా ప్రవేశించి హద్దురాళ్లను పగులగొట్టి గుంతలు తవ్వి పునాదులు నిర్మించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

ఓటు హక్కు నమోదు చేసుకోండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జనవరి 1 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ టీఎస్‌చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్వో సూర్యనారాయణరెడ్డితో కలిసి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటా వెళ్లి అర్హులైన ఓటర్లను నమోదు చేయాలన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు అందేలా చూడాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. శుక్రవారం పీ4, పీజీఆర్ఎస్, వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశానిర్దేశం చేశారు.

న్యాయం చేయాలంటూ నిరసన

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: తమకు పరిహారం అందేలా చూడాలంటూ నల్లమాడ మండలం పులగంపల్లికి చెందిన రైతు వెంకటరమణ, కుటుంబసభ్యులు ఓడీసీ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తమ పొలంలో రెండు బోర్లు, పైపులైన్లు, వ్యవసాయ సామగ్రి కోల్పోతున్నామని, పరిహారం అందించి ఆదుకోవాలని శుక్రవారం వారు కోరారు. పరిహారం బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని నేషనల్ హైవే ఇంజినీర్ సుజిత, ఎన్ఎస్పీఆర్ సంస్థ ప్రతినిధి రాజేంద్రరెడ్డి రైతుకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉందని ఇలాంటి పరిస్థితుల్లో బోర్లు తొలగిస్తే తాము నష్టపోతామని రైతు వారితో వాగ్వాదానికి దిగారు. అక్కడికి చేరుకున్న నల్లమాడ సీఐ నరేంద్రరెడ్డి, ఓడీసీ ఎస్సై మల్లికార్జునరెడ్డి బాధితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో వారు స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

పోగొట్టుకున్న సామగ్రి అప్పగింత

కదిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న విలువైన వస్తు సామగ్రిని బాధితులకు అప్పగించటంలో చొరవ చూపిన కంట్రోల్ ఈశ్వరయ్యను పలువురు అభినందించారు. గురువారం రాత్రి చెన్నై నుంచి అనంతపురానికి బస్సులో సుధ, రాధిక ప్రయాణించారు. వీరు దుస్తులు, ఆధార్, పాన్, డెబిట్ కార్డులు కలిగిన లగేజీ బ్యాగును బస్సు క్యారియర్‌లో పెట్టారు. తనకల్లులో దిగిన ఓ ప్రయాణికుడు పొరపాటున ఆ బ్యాగును తీసుకెళ్లిపోయాడు. కదిరి బస్టాండులో బ్యాగు కనిపించక పోవటంతో బాధితులు కంట్రోలర్ ఈశ్వరయ్య దృష్టికి తీసుకొచ్చారు ఆయన టికెట్ రిజర్వేషన్‌లోని ఫోన్ నంబరుతో మాట్లాడి సామగ్రిని తెప్పించి ఇవ్వటంతో సుధ, రాధికలు కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులు విధుల బహిష్కరణ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా దినసరి (డైలీవేజ్) పారిశుద్ధ్య కార్మికులు శుక్రవారం విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టారు. దీక్ష శిబిరాన్ని ఇంజినీరింగ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీఐటీయూ మండల అధ్యక్షుడు సందర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా సత్యసాయి వాటర్ వర్కర్స్ అధ్యక్షుడు నరేశ్, సీఐటీయూ నాయకులు అయూబ్‌ఖాన్, ఇంజినీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

చిత్రావతి నదీతీరం.. వ్యర్థాలమయం

సత్యసాయి నడయాడిన చిత్రావతి నదీ తీర ప్రాంతం వ్యర్థాలతో నిండిపోయింది. పర్తియాత్రతో దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు చిత్రావతిని తప్పక సందర్శిస్తారు. అలాంటి పవిత్రమైన నది.. నేడు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మురుగునీరు కలుస్తూ కలుషితమవుతోంది. చెత్తకుప్పలు, భవన నిర్మాణ వ్యర్థాలు, పందుల సంచారంతో అధ్వానంగా మారింది. పక్కనే ఉన్న మూత్రశాలలకు తాళాలు వేయడంతో ఎక్కడపడితే అక్కడ కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. సాయంత్రం వ్యాహ్యాళికి వచ్చే వారు ముక్కు మూసుకుని వెళ్తున్న పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు శుభ్రతా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

గోడపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

మహాసభలు విజయవంతం చేయండి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రైతులు, కార్మికులు, నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యలను కులంకుశంగా చర్చించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 31న ధర్మవరంలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్యయాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోం కార్యాలయంలో మహాసభల గోడపత్రాలను సీపీఐ నాయకులు విడుదల చేశారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కానిస్టేబుళ్లకు సన్మానం

తాడిమర్రి: తాడిమర్రి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ (రామగిరి మండలం), మన్సూర్ (అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం) బదిలీ అయ్యారు. శుక్రవారం వీరిని ఎస్సై కృష్ణవేణి శాలువాలతో సన్మానించారు.

ఆటవస్తువుల వితరణ

పుట్టపర్తి పట్టణం: మారిషస్ దేశానికి చెందిన సత్యసాయి భక్తులు త్రిదేవో సులేఖన్ కుటుంబసభ్యులు శుక్రవారం యనుములపల్లి దివ్యాంగ భవిత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కాసేపు గడిపి వారికి ఆటవస్తువులను, తినుబండారాలను అందజేశారు. ఉపాధ్యాయులు పద్మజ, రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

బత్తలపల్లి(ధర్మవరం): బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆర్డీటీ సహకారంతో మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం, సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు గోవర్ధన్‌నాయుడు, అరుణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. 30 మంది మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు జ్యోతి, సుప్రజ, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు

కదిరి గ్రామీణం, తనకల్లు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి సమత అధికారులకు సూచించారు. శుక్రవారం తనకల్లుతోపాటు మొటుకుపల్లి పంచాయతీ పరిధిలోని మొటుకుపల్లి, కౌలేపల్లి కాలనీ గ్రామాల్లో చెత్త సేకరణ తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో పోలప్ప, డిప్యూటీ ఎంపీడీవో శకుంతల, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడులు అరికట్టాలి

నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు

తలుపుల, న్యూస్‌టుడే: ఉద్యోగులపై దాడులను అరికట్టాలంటూ తలుపుల మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ (డీపీవో) అధికారి నాగరాజునాయుడును, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పరుష పదజాలంతో దూషించడాన్ని ఖండించారు. జిల్లా అధికారులకే రక్షణ కరవైతే తామెలా ఉద్యోగాలు చేసేదంటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో నసీమాకు వినతిపత్రం సమర్పించారు.

సభ్యత్వ నమోదులో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

జీతాల మంజూరులో జాప్యం తగదు

నంబులపూలకుంట(గాండ్లపెంట), న్యూస్‌టుడే: బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా కొత్తగా మంజూరైన పోస్టుల్లో చేరిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు మంజూరు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం మోడల్ ప్రైమరీ పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరించి ప్రధానోపాధ్యాయులు, అదనపు ఉపాధ్యాయులను నియమించడాన్ని ఎస్టీయూ స్వాగతిస్తుందన్నారు. కానీ ఉపాధ్యాయులకు జూన్ నెల జీతాలు ఇంతవరకు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే జూన్, జులై నెల జీతాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ సభ్యులు జవహర్, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, తిరుమలప్రసాద్, రమేశ్, హెచ్ఎం శాంతమ్మ, ఉపాధ్యాయులు గంగయ్య, రాజశేఖర్, సాంబశివారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, శ్రీవాణి, స్రవంతి, అనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా, ధర్మవరం టౌన్, ఇంటి నంబరు 17-28, బోయవీధి నందు కాపురం ఉండు శివపుర మంజునాథ S/o ఎస్.శ్యామ్‌రావు అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని, STATE BANK OF INDIA, TOWN BRANCH, ధర్మవరం శాఖ వారికి ఆయకం ఉంచి ఋణము పొందుటకు వచ్చియున్నారు. ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి ఎస్.మంజునాథకు వారి తండ్రి ఎస్.శ్యామ్‌రావు గారు వ్రాసి ఇచ్చిన రిజిష్టరు వీలునామా తేది: 4-1-2017, Document No. 1/2017 ద్వారా సంక్రమించినది. కావున ఎవరికైన పై వీలునామా ద్వారా సంక్రమించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి ఏమైనా క్లైయిమ్స్ (CLAIMS), అబ్జెక్షన్స్ (Objections), విక్రయాలు, ఆయకములు గాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు నాకుగాని, లేదా STATE BANK OF INDIA, TOWN BRANCH, ధర్మవరం శాఖ వారికి గాని లిఖితపూర్వకముగా తెలుపగోరుచున్నాను. పై తెలిపిన గడువులోపు, షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎలాంటి ఆక్షేపణలు రానిచో STATE BANK OF INDIA, TOWN BRANCH, ధర్మవరం శాఖ వారు, పై తెలిపిన ఎస్.మంజునాథ్‌కు, షెడ్యూలు దాఖలా ఆస్తికి ఋణము మంజూరు చేయుదురని తెలుపడమైనది.

షెడ్యూలు

శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తి R.D, ధర్మవరం S.R.D. ధర్మవరం గ్రామం పొలంలో, ధర్మవరం మునిసిపల్ ఏరియా శివానగర్‌లో గల ఇంటి వివరం.

D.No. 4/111 (**S.No.** 395-1), **E-W:** 41ft X **N-S:** 14 ft or 12.496 మీ X 4.267 మీ or 63.73 చ॥గ॥ కొలతలు గల ఇంటికి

చెక్కుబందులు: తూ: రస్తా, **ద:** రస్తా, **ప:** రస్తా, **ఉ:** ఇతరులకు ఎస్.శ్యామ్‌రావు విక్రయించిన స్థలము.

D.D.Hema Kumar, P.Lakshminarayana,
Advocates, Dharmavaram, Cell: 9948106576

అడుగు వేయాలంటే మురుగు తొక్కాల్సిందే..

నల్లమాడ ఎస్సీ, మైనార్టీ కాలనీల్లో సమస్య తీవ్రం

ఎస్సీ కాలనీలో రోడ్డుపై పారుతున్న మురుగు

నల్లమాడ, పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: నల్లమాడ ఎస్సీ, మైనార్టీ కాలనీల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. ఈ రెండు కాలనీల్లో సుమారు 300 కుటుంబాలు ఉండగా 2,000 మందికిపైగా జనాభా నివాసం ఉంటున్నారు. ప్రధానంగా ఇక్కడ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. కనీసం నడవడానికి కూడా వీలులేకుండా రోడ్లన్నీ పాచిపట్టి ఉన్నాయి. ప్రజలు, వాహనదారులు జారిపడి గాయపడిన ఘటనలెన్నో. మురుగులో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. మైనార్టీ కాలనీలో రోడ్డు మధ్యలోనే కాలువ తవ్వడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పంచాయతీ అధికారులు, పాలకులు కాలనీల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నల్లమాడ పంచాయతీ కార్యదర్శి త్రివేణి వివరణ కోరగా రహదారులు, కాలువల నిర్మాణానికి నిధుల మంజూరు కోరుతూ కలెక్టర్‌కు నివేదించాం. విడుదల కాగానే పనులు పూర్తి చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు.

మైనార్టీ కాలనీలో రోడ్డు మధ్యలో తవ్విన కాలువ

బాలికల రక్షణకు శక్తి టీమ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మహిళలు, బాలికల రక్షణ కోసం శక్తిటీమ్‌లను ఏర్పాటు చేయడంతోపాటు ప్రత్యేక యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చామని ముదిగుబ్బ టౌన్ సీఐ శివరాముడు తెలిపారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నేరాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చని వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముదిగుబ్బ టౌన్ సీఐ శివరాముడు

(c) eenadu

రావాలన్నా.. రాయాలన్నా.. నువ్వే..

పోలాకి మండలం ప్రియాగ్రహారం పంచాయతీ తెల్లవానిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది ఒక్కరే విద్యార్థిని చదువుతున్నారు. గ్రామంలోని పిల్లలంతా ప్రైవేటు పాఠశాలకు వెళ్తుండటంతో ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సదరు బాలిక రెండో తరగతి చదువుతోంది. ఈ సంవత్సరం కొత్తగా ఎవరూ చేరలేదు. ఈ విషయమై మండల విద్యాశాఖాధికారి లింగరాజు మాట్లాడుతూ.. ఈ పాఠశాలతో పాటు దువ్వవలసలో ఒకరు, కమ్మరి పేటలో ఇద్దరు మాత్రమే ఉన్నారని.. పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

పోటాపోటీగా..

జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన 'ఈనాడు-ఛాంపియన్' చదరంగం పోటీల్లో శ్రీకాకుళం నగరపాలక సంస్థ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు పోటీలను ప్రారంభించారు. నిత్యం విధి నిర్వహణలో తలమునకలయ్యే వారంతా నువ్వానేనా అన్నట్లు తలపడ్డారు. ఆద్యంతం ఉత్కంఠంగా సాగిన పోటీల్లో 24 మంది ఉద్యోగులు పాల్గొని.. నాలుగు రౌండ్లలో వారి క్రీడా ప్రతిభను చూపించారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం, పాతబస్టాండ్

వివరాలు 8 లో..

పురుషులకో పొదుపు సంఘం..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

● తొలి విడతలో 77 సంఘాల ఏర్పాటు

పొదుపు మార్గాన్ని అనుసరిస్తే ప్రతి కుటుంబం వృద్ధిలోకి వస్తుందనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు రుణాలు మంజూరు చేస్తోంది. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం ఉపాధి పొందేందుకు సహకారం అందిస్తోంది. పట్టణ పేదలను మరో మెట్టు ఎక్కించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో పురుషులతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోంది. జిల్లాలో తొలి విడతగా 77 సంఘాలను ఏర్పాటు చేశారు.

నగరంలోని మెప్మా కార్యాలయంలో పురుష సంఘాల సమావేశం

శ్రీకాకుళం నగరంతో పాటు ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పట్టణాల్లో పురుషులతో పొదుపు సంఘాలు ఏర్పాటు చేశారు. పట్టణ ప్రాంతాల్లో ముందు వీటిని ప్రారంభించి తర్వాత గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే యోచనలో అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఒక్కో సంఘంలో ఐదు నుంచి పది మంది సభ్యులను చేర్చుతున్నారు. తొలి విడతగా స్వల్పకాలిక రుణం రూ.10 వేలు వంతున మంజూరు చేస్తున్నారు. ఆ మొత్తాన్ని సకాలంలో చెల్లించేవారికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో మళ్లీ రుణం ఇస్తున్నారు. సభ్యులు వారి వృత్తికి తగినట్లు రుణాలు పొందేందుకు వీలుంటుందని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలోని సంఘాలు ఇలా..

● భవన నిర్మాణ కార్మికులు:	28
● ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్:	35
● పారిశుద్ధ్య కార్మికులు:	6
● సర్వీసు ప్రొవైడర్లు:	3
● డొమెస్టిక్ వర్కర్స్:	3
● కేర్ టేకర్స్:	2

అర్హులు ఎవరంటే..

నగరాలు, పట్టణాల్లో అధికంగా ఉండే భవన నిర్మాణ కార్మికులు, పారిశుద్ధ్య సిబ్బంది, దివ్యాంగులు, గిగ్, రవాణా కార్మికులు(రిక్షా, సామగ్రి తీసుకెళ్లేవారు), కేర్ టేకర్లు, వృత్తి పనివాళ్లు, ఏసీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్, ఎలక్ట్రీషియన్, ప్లంబరు, కార్పెంటర్, బ్యూటీషియన్ వంటి సర్వీసు ప్రొవైడర్లు అర్హులు. వీరిలో ఆసక్తి ఉన్న వారిని గుర్తించి సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నారు. వారి వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు ప్రోత్సహిస్తున్నారు.

జీవనోపాధి మెరుగుకు..

వృత్తి నైపుణ్యం ఉన్న పురుషులను గుర్తించి.. వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం. వారిలో ఆసక్తిని పెంచి స్వయం ఉపాధి రుణాలు అందిస్తున్నాం. ఇప్పటికే 77 సంఘాలు ఏర్పాటు చేశాం. త్వరలో మరికొన్ని ప్రారంభిస్తాం.
– ఎస్.వి.రమణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్

తోపుడు బండ్లపై లౌడ్ స్పీకర్లు వాడొద్దు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: తోపుడు బళ్ల వ్యాపారులు లౌడ్ స్పీకర్లు వాడితే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ వి.నాగరాజు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని జీటీ రోడ్డులో తోపుడు బళ్ల వ్యాపారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నగర పరిధిలో 52 మంది బళ్ల వ్యాపారులతో పాటు చరవాణి అమ్మకం దుకాణదారులకు నోటీసులు అందజేశారు. లౌడ్ స్పీకర్ల కారణంగా శబ్దకాలుష్యం పెరుగుతోందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే కలెక్టరేట్

'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో వ్యక్తిగత, సామాజిక, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, రెవెన్యూ పరమైన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి. ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని, ఆక్రమణలు తొలగిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

● సంయుక్త కలెక్టర్‌తో ఈనాడు-ఫోన్‌ఇన్‌కు స్పందన

సమస్యలు పరిష్కరిస్తాం..

ఆక్రమణలు తొలగిస్తాం..

ఫిర్యాదుదారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

? ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరులోని పెద్ద చెరువులో ఉపాధి పనులు చేపట్టాలి. పనులు అడ్డుకుని కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు.
– పి.రాంబాబు, సర్పంచ్, బొంతల కోడూరు
జేసీ: తహసీల్దార్ వచ్చి పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటారు.

? గార మండలం వమరవల్లి గ్రామంలోని పెద్ద చెరువు ఆక్రమణకు గురైంది. – గ్రామస్థుడు
● క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి ఆక్రమణలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే తొలగిస్తాం.

? సంతబొమ్మాళి నౌపడలో సర్వే నంబరు 418లో గ్రామ కంఠాన్ని కబ్జా చేశారు. స్థానిక అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదు. – నౌపడ గ్రామస్థులు
● అధికారులను ఆదేశించి పరిశీలన చేయించి ఆక్రమణలు తొలగిస్తాం.

? బూర్జ మండలం సింగనపాలెం పంచాయతీలో ప్రభుత్వ స్థలంలో నీలగిరి మొక్కలు వేస్తున్నారు. దీనికి వీఆర్వో సహకరిస్తున్నారు.
– సింగనపాలెం నివాసి
● అనుమతిలేకుండా ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి కార్యకలాపాలకు చేపట్టకూడదు. అధికారులను పంపిస్తాం.

? పాతపట్నంలోని చాకిరేవుమెట్ట వద్ద కొండను ఆక్రమిం చేశారు. - పాతపట్నం నివాసి
● కొండలు ఆక్రమణ చేయడం నేరం. చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

? పొందూరు మండలం వీఆర్ గూడెంలో 25 శాతం రైతుల పేర్లు వెబ్ ల్యాండ్‌లో అన్‌నౌన్ అని పెట్టారు.
– సువ్వారి గాంధీ, ఆమదాలవలస
● వెబ్‌ల్యాండ్‌లో పరిశీలించి రైతుల ఇబ్బందులు తొలగిస్తాం.

? ఆధార్ కార్డుకు విద్యుత్తు సర్వీసు నంబర్లు తెలియని వారివి అనుసంధానం చేశారు. ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నాం.
– మధుమూర్తి ఇచ్ఛాపురం
● సంబంధిత సిబ్బందిని ఆదేశించి సర్వీసు నంబర్లు ఆధార్ నుంచి తొలగిస్తాం.

? గార మండలం వమ్మరవల్లిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వసతుల సమస్య తీవ్రంగా ఉంది. విద్యార్థులు పడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. – ఈశ్వరరావు, పేరెంట్
● ఇంజినీరింగ్ అధికారులను పంపిస్తాం. పరిశీలించి చర్యలు చేపడతాం.

? జలుమూరులోని సర్వే నంబరు 187 1ఏలోని చెరువులో నాలుగేళ్లుగా ఉపాధి పనులు చేపట్టడంలేదు.
– తిరుపతిరావు, జలుమూరు
● ఇందుకు కారణాలు తెలుసుకుంటాం.

? బూర్జ మండలం ఓవీపేటలో నకిలీ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని అమ్మేస్తున్నారు. - స్థానికుడు
● తహసీల్దారుతో మాట్లాడి పరిశీలన చేయిస్తాం.

? ఎచ్చెర్ల మండలం కొత్తపేట నుంచి తోటపాలెం వెళ్లే దారి దారుణంగా ఉంది. వాహన రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
– రమేష్, కొత్తపేట, ఎచ్చెర్ల
● పంచాయతీ సిబ్బంది పరిశీలించి, సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు.

మరిన్ని సమస్యలు, సమాధానాలు క్లస్టర్ పేజీల్లో

మెరుగు పడేనా.. నీరు పారేనా..?

కొత్తూరు మండలంలో దాదాపు వెయ్యి ఎకరాలకు సాగునీరందించే కర్లెమ్మ గెడ్డ అధ్వానంగా మారింది. కర్లెమ్మ, నేతాజీనగర్ కాలనీ, కొత్తూరు, సిరుసువాడ గ్రామాల్లోని రైతులకు ఇదే ఆధారం. గత పాలకులు గెడ్డ నిర్వహణకు ఎలాంటి నిధులు విడుదల చేయలేదు. లోపలి భాగంలో పూడిక, పనికిరాని మొక్కలు పెరిగిపోవడంతో ఖరీఫ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నదాతలు వాపోతున్నారు. కనీసం గెడ్డలో మొక్కలు తొలగింపు చర్యలైనా చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యపై నీటిపారుదల శాఖ ఏఈ శివరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ.. చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, కొత్తూరు

మంచు దుప్పటిలో భానుడు

లావేరు మండలంలో శుక్రవారం భిన్న వాతావారణం కనిపించింది. తెల్లవారు జాము నుంచి ఉదయం 8.30 గంటల వరకు మంచు విస్తారంగా కురిసింది. ఓ వైపు సూర్యోదయం.. మరో వైపు మంచు కమ్మేసింది. మంచు వీడిన అనంతరం భానుడు భగభగలతో జనం అల్లాడిపోయారు. రోజు తప్పించి రోజు వర్షం కురిసినప్పటికీ ఎండ తీవ్రతకు ఇబ్బందులు తప్పలేదు. – న్యూస్‌టుడే, లావేరు

ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న అధ్యాపకుల రెన్యువల్‌కు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పురుషులు) ప్రిన్సిపల్ కె.శ్రీరాములు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025 ఏప్రిల్ 30 నాటికి ఒప్పంద అధ్యాపకులుగా పని చేసినవారు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 19న సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులు ఆయా ప్రిన్సిపల్స్‌కు అందజేయాలని చెప్పారు. జిల్లా ఎంపిక కమిటీ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.

Medicine ABROAD
Event in VIZAG
MBBS starts from 20 lakhs
USA MBBS pathway
Residency in USA & Nepal
SCHOLARSHIPS & VISIT VISAS
July 20 | OAKS OFFICE
Oaks Overseas +91 98490 25444

పసిడి ఛాయ.. పేటలో మాయ..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట

● బంగారు దుకాణాల్లో మోసాలు
● అధికారుల తనిఖీల్లో వెల్లడి

నరసన్నపేట.. ఈ పేరు విన్న వెంటనే గుర్తుకొచ్చేది బంగారం.. జిల్లాలోని ఎక్కడా లేని దుకాణాలు ఇక్కడున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మరీ ఇక్కడి వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తుంటారు. కొనుగోలుదారుల నమ్మకాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. బంగారం కొన్నా, అమ్మినా వారే లాభాలు మూటగట్టుకుంటున్నారు. నిబంధనలను చీకటి వ్యాపారంలో కనిపించకుండా చేస్తున్నారు. ఇటీవల అధికారుల తనిఖీల్లో మోసాలు వెలుగులోకి వచ్చాయి..



నరసన్నపేటలో బీఐఎస్ అధికారులు గుర్తించిన కేంద్రంలో నకిలీ హాల్‌మార్కు పరికరాలు

అక్రమంగా దిగుమతి..

నరసన్నపేటలో బంగారం కొనుగోలు చేసేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపుతుంటారు. ఇందుకు కారణంగా ఇతర ప్రాంతాల కంటే కాస్త తక్కువ ధరకు వ్యాపారులు విక్రయిస్తారు. ఇందుకు కారణం ప్రభుత్వ పన్నుల పరిధిలోకి రాని బంగారాన్ని అమ్మడమే. సంబంధిత అధికారులకు తెలియకుండా లోపాయికారి వ్యాపారం గుట్టుగా కానిచ్చేస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి వివిధ రూపాల్లో కిలోల కొద్దీ తీసుకొస్తారు. దశాబ్దాలుగా ఇదే తీరున వ్యాపారం ఇక్కడ కొనసాగుతోంది. గతంలో అక్రమంగా తీసుకొస్తూ దొరికిపోయిన ఘటనలూ ఉన్నాయి.

జిల్లాలో నరసన్నపేట, శ్రీకాకుళం, పలాస, హిరమండలం, కొత్తూరు, నివగాం, ఇచ్ఛాపురం, సోంపేట, మందస, హరిపురం తదితర ప్రాంతాల్లో 600లకు పైనే బంగారు దుకాణాలున్నాయి. 50 మంది వరకు గుత్త వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్క నరసన్నపేట పట్టణంలోనే అత్యధికంగా 100కు పైగా నడుస్తున్నాయి. 25 వరకు గుత్త వ్యాపారాలు సాగుతున్నాయి. ఇక్కడ చాలా మేరకు బిల్లులు లేకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు. నగలపై తప్పనిసరిగా హెచ్‌యూఐడీ సంఖ్య నమోదు కావాలి. లేకుంటే నకిలీ వస్తువులుగా గుర్తిస్తారు. ఈ సంఖ్య ఆధారంగానే నగల స్థితిని తెలుసుకోవచ్చు. కానీ ఇందుకు భిన్నంగా వ్యాపారాలు సాగించి వినియోగదారులను మోసగిస్తున్నారు.

హాల్‌మార్కులోనూ మాయజాలం..

బంగారు నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి ధ్రువీకరించే హాల్‌మార్కు కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా 32 ఉన్నాయి. జిల్లాలో మూడుంటే అవీ శ్రీకాకుళం నగరంలో ఏర్పాటు చేశారు. కానీ నరసన్నపేటలో గుట్టుగా హాల్‌మార్కు కేంద్రం నిర్వహించడాన్ని బీఐఎస్ అధికారులు గుర్తించారు. పట్టణ పరిధిలో పలుచోట్ల హాల్‌మార్కు కేంద్రాలు అనధికారికంగా నడిపిస్తున్నారు. బంగారు వస్తువుల నాణ్యతా ప్రమాణాలు ధ్రువీకరించే కేంద్రాలకు బీఐఎస్ అనుమతి అవసరం. అక్రమాలపై డీఆర్ఐ (డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్) నిశితంగా పరిశీలిస్తుంది.

- ఈ నెల 8న రణస్థలం వద్ద జాతీయ రహదారిపై తనిఖీలు సుమారు 6 కిలోల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నరసన్నపేటలో కొన్ని దుకాణాలకు విక్రయించి తీసుకెళుతుండగా పట్టుకున్నారు. వీటికి జీఎస్టీ బిల్లులు చూపలేదు.
- కొంతకాలం కిందట ప్రైవేటు బస్సుల ద్వారా బంగారు వస్తువుల హవాలను గుర్తించిన డీఆర్ఐ అధికారులు రూ.3 కోట్ల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.
- ఆమదాలవలస రైలు నిలయంలో బంగ్లాదేశ్ నుంచి రూ.15 కోట్ల విలువైన బంగారం బిస్కెట్ల రవాణాపై నిఘా వేసి డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు.
- బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ దొరికిపోయిన సంఘటనకు నరసన్నపేట వ్యాపారులతో సంబంధాలున్న సందర్భాలు అనేకం.

అట్టడుగు వర్గాల రక్షణకు చర్యలు: కలెక్టర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని పౌర హక్కుల పరిరక్షణతో పాటు, అట్టడుగు వర్గాల రక్షణకు పీసీఆర్, పీవోఏ చట్టాలను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలపై జరిగే హింసాత్మక చర్యలను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 9 మందికి రూ.6,95,052 పరిహారం అందించినట్లు తెలిపారు. హత్య కేసుల్లో ఉపాధి కల్పనకు సంబంధించి 11 మందికి ఉద్యోగాలిచ్చామని, ఒక కేసుకు సంబంధించి ఉపాధి పెండింగ్‌లో ఉందన్నారు. ఈ చట్టం కింద జిల్లాలోని ప్రత్యేక కోర్టులో 267 కేసులు విచారణలో ఉన్నాయన్నారు. వాటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వారానికి ఒక గ్రామాన్ని అధికారులు సందర్శించాలని, ప్రతి నెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎస్పీ మహేశ్వరరెడ్డి

(c) eenadu

పాత పింఛను విధానం అమలు చేయాల్సిందే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాల్సిందేనని ఆ ఫోరం ఉమ్మడి జిల్లాశాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ సమీపంలోని జ్యోతిరావుపులే పార్కు వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కొత్తకోట శ్రీహరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో-57ను అమలు చేయాలన్నారు. పాలకులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. నిరసనకు ఎన్‌జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.భానుమూర్తి తదితరులు సంఘీభావం తెలిపారు. శిబిరం వద్ద ఉపాధ్యాయుడు జి.చిన్ని కృష్ణంనాయుడు శీర్షాసనం వేసి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కన్వీనర్ బి.శ్రీనివాసరావు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిరసన దీక్షలో పాల్గొన్న డీఎస్సీ 2003 ఫోరం ప్రతినిధులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

శ్రీకాకుళం నగరం, పాతబస్టాండ్, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, కలిసి ఆటలు ఆడటంతో ఉద్యోగుల మధ్య స్నేహభావం ఇనుమడిస్తుందని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో శుక్రవారం 'ఈనాడు-ఛాంపియన్' ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై మరుగునపడిన క్రీడా నైపుణ్యాలకు పదునుపెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని చెప్పారు. అనంతరం పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఉద్యోగులు సీపాన షణ్ముఖరావు(వార్డు ప్రణాళిక కార్యదర్శి), బలగ కొండబాబు(జూనియర్ సహాయకులు)కు జ్ఞాపికలు అందించారు. పోటీలను ఫిడే ఆర్బిటర్, ఆలిండియా చెస్ ఇన్ స్కూల్ కమిటీ సభ్యులు సనపల భీమారావు పర్యవేక్షించారు. జిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు బగ్గు అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు, ఫిడే ఆర్బిటర్ సనపల భీమారావు తదితరులు

హైదరాబాద్‌లో జిల్లా వాసి దుర్మరణం

ఈనాడు, హైదరాబాద్, ఆమదాలవలస గ్రామీణం, ఆదిభట్ల, న్యూస్‌టుడే: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో జిల్లా వాసి దుర్మరణం పాలయ్యారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమదాలవలస మండలం వెదుళ్లవలస చెందిన బాలకృష్ణ(39) మొయినాబాద్ ఎల్కపల్లిలోని డ్రీమ్ వ్యాలీ రిసార్టులో పని చేస్తున్నారు. గురువారం స్నేహితులతో కలిసి కారులో యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బొంగులూరు ఎగ్జిట్ సమీపంలోకి రాగానే ఆగి ఉన్న లారీని వీరి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలకృష్ణతో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మద్యం మత్తులో వాహనం నడపడమే ప్రమాదానికి కారణమని పోలీసులు గుర్తించారు. బాలకృష్ణ తల్లి చిన్నప్పుడే మృతి చెందారు.. తండ్రి వేరే వివాహం చేసుకుని తమిళనాడులో ఉంటున్నారు. చిన్నప్పటి నుంచి నాన్నమ్మ దాసరి అమ్మడమ్మ వద్దే స్వగ్రామంలో పెరిగారు. ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లారు. బాలకృష్ణ మృతితో ఇక తనకు దిక్కెవరంటూ వృద్ధురాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది.

బాలకృష్ణ (పాత చిత్రం)

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రకాశరావు

హరిపురం(మందస), న్యూస్‌టుడే: మందస మండలం చినబహడపల్లికి చెందిన తెప్పల ప్రకాశరావు (62) పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడికి ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్య పుష్పవతికి ఇద్దరు కుమారులు, రెండో భార్య శ్యామలకు కుమార్తె ఉన్నారు. ప్రకాశరావు ప్రస్తుతం రెండో భార్యతో కలిసి ఉంటున్నారు. ఆయన మద్యానికి బానిస కావడంతో రెండో భార్యతో తరచూ గొడవలు జరిగేవి. ఇదే విషయమై గురువారం భార్యాభర్తలు గొడవపడ్డారు. మనస్తాపానికి గురైన ప్రకాశరావు శ్యామల జీడిపిక్కల పరిశ్రమకు కూలీ పనికి వెళ్లిన తర్వాత మద్యం మత్తులో పురుగు మందు తాగారు. బంధువులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లగా అర్ధరాత్రి దాటాక మృతి చెందారు. ఘటనపై బంధువులు శుక్రవారం మందస పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

అక్షర నిలయం.. అపూర్వ ప్రస్థానం..

125వ వసంతంలోకి మందస ఎస్ఆర్ఎస్ఎం పాఠశాల

ఆ బడి ఎన్నో జ్ఞాపకాలకు వేదికైంది. ఎంతో మంది మేధావులను తీర్చిదిద్దింది. అనేక విజయాలను సొంతం చేసుకుంది. సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఒడుదొడుకులను ఎదుర్కొంటూ.. అక్షర యజ్ఞాన్ని కొనసాగిస్తూనే ఉంది. అదే మందసలోని శ్రీరాజా శ్రీనివాస మెమోరియల్ (ఎస్.ఆర్.ఎస్.ఎం) జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల. ఈ ఏడాది 125వ వసంతంలోకి అడుగు పెడుతోంది. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

– న్యూస్‌టుడే, మందస

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాల పురాతన భవనం

మందస సంస్థానాన్ని పాలించిన రాజు శ్రీనివాస రాజమణి రాజదేవ్ 1901లో ఈ బడిని స్థాపించారు. మొదట్లో ఆంగ్లం, ఒరియా మాధ్యమాల్లో బోధన జరిగేది. 1932లో ప్రభుత్వ బడిగా గుర్తించడంతో శ్రీరాజా స్కూల్.. శ్రీరాజా శ్రీనివాస రాజమణిదేవ్ మెమోరియల్ బోర్డు హైస్కూల్‌గా రూపాంతరం చెందింది. అనంతరం శ్రీకాకుళం ప్రత్యేక జిల్లాగా ఏర్పడిన తర్వాత తెలుగు మాధ్యమం కూడా అందుబాటులోకి వచ్చింది. నాటి నుంచి నేటి వరకు లక్షలకుపైగా విద్యార్థులు ఇక్కడ చదువుకున్నారు. వారిలో చాలా మంది ఉన్నతాధికారులుగా దేశవిదేశాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 900 మందికిపైగా విద్యార్థులతో విరాజిల్లుతోంది.

వీరంతా చదివింది ఇక్కడే..

ఒడిశా మాజీ సీఎం బిజు పట్నాయక్, స్వతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న, వడ్డి పట్టాభి, పీసీసీ మాజీ అధ్యక్షుడు మజ్జి తులసీదాసు, మాజీ ఎమ్మెల్సీలు మార్పు బాలకృష్ణమ్మ, మజ్జి శారద, ఉత్కళాంధ్ర సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శిగా సేవలందించిన బసంత్‌కుమార్ పాణిగ్రహి వంటి ప్రముఖులంతా ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే.

నేడు, రేపు వేడుకలు..

పూర్వ విద్యార్థులు అంగరంగ వైభవంగా 125 ఏళ్ల వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ భవనం శిథిలావస్థకు చేరింది. పూర్వ విద్యార్థులంతా కలిసి దానికి కొత్త రూపు తీసుకొచ్చారు. అమెరికాలో ఉంటున్న ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ ఆచారి దాదాపుగా 500 మందికి పైగా పూర్వ విద్యార్థులు పాత భవనం అభివృద్ధికి విరాళాలు పంపారు. మొత్తం రూ.30 లక్షలతో పురాతన భవనానికి పూర్వ వైభవం తీసుకొచ్చారు. దాన్ని శుక్రవారం ప్రారంభించారు. శనివారం ఆత్మీయ సమ్మేళనం జరపనున్నారు.

ఎప్పటికీ మర్చిపోలేను..

మాది మందస మండలం గుడారిరాజమణిపురం. అప్పట్లో మా ఊరికి దగ్గర్లో ఉన్నత పాఠశాల లేక మందసలోని ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఎస్ఆర్ఎస్ఎం బడిలో 1968లో ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేశాను. ఇంటర్ తర్వాత ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరాను. కొన్నాళ్లు వసతి గృహ వార్డెన్, సహకారశాఖలో పని చేశాను. అనంతరం తహసీల్దారు, ఆర్డీవోగా ఎంపికయ్యాను. సీనియారిటీ ప్రాతిపదికన కన్ఫర్డ్ ఐఏఎస్ అధికారిగా సేవలందించాను. ఎక్కువ కాలం తితిదే సీఈవోగా విధులు నిర్వర్తించాను. అంకిత భావంతో పాఠాలు బోధించిన గురువులను, ఆ బడిని ఎప్పటికీ మర్చిపోలేను.

– రుంకు అప్పారావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి

పరీక్ష రాస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ప్రాంగణ ఎంపికలకు 120 మంది హాజరు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం షేర్ మహ్మద్‌పురం పంచాయతీలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శుక్రవారం ప్రాంగణ ఎంపిక పరీక్ష జరిగింది. ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన మీఆమి టెక్నాలజీస్ సంస్థ నిర్వహించిన రాత పరీక్షకు 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో అర్హత సాధించిన వారికి వారం రోజుల్లో ఆన్‌లైన్‌లో మౌఖిక పరీక్ష, అనంతరం హైదరాబాద్‌లోని సంస్థలో నేరుగా ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగం కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఏడాదిపాటు ఇంటర్న్‌షిప్ ఉంటుందన్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కె.వి.జి.డి.బాలాజీ, అకాడమిక్ డీన్ శివ రామకృష్ణ, వెల్‌ఫేర్ డీన్ గేదెల రవి, ప్లేస్‌మెంట్ అధికారి హెచ్.శ్రీనివాస వరప్రసాద్, సంస్థ హెచ్.ఆర్‌లు నవీన్, రవిరామ్ వర్మ, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.7.15 లక్షల ఎరువుల విక్రయాలు నిలిపివేత

కంచిలి, న్యూస్‌టుడే: కంచిలి మండలంలోని ఓ ప్రైవేటు ఎరువుల దుకాణంలో శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎరువుల అదనపు గోదాంలో జీఎస్టీలో పొందుపర్చలేదని అందులోని సుమారు రూ.7.15 లక్షలు విలువైన(45.355 మెట్రిక్ టన్నులు), ఎరువుల విక్రయాలు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ ప్రసాద్, విజిలెన్స్ విభాగం అధికారి అడారి సంతోష్ కుమార్ తెలిపారు. ఎరువులు, పురుగు మందులు అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్, ఈ-పోస్ పరికరంలో ఎరువుల నిల్వల సమాచారం పొందుపరచాలన్నారు. ఏవో కె.సురేష్, ఏడీ వెంకటరావు, వ్యవసాయ విస్తరణాధికారి సంతోష్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	100	155	175

పొలాల్లోకి వ్యర్థ జలాలు

రణస్థలం మండలం బంటుపల్లి సమీపంలోని ఓ పరిశ్రమ నుంచి వ్యర్థ జలాలు కంబాలపేట, బంటుపల్లి పొలాల్లోకి విడిచిపెడుతున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. గతంలో సీతంపేట వైపు విడిచిపెట్టడంతో ఆ గ్రామస్థుల ఆందోళన వ్యక్తం చేశారని, అందుకని ఇప్పుడు తమ ప్రాంతం వైపు వ్యర్థాలను మళ్లించేస్తున్నారని వాపోతున్నారు. ఆ వ్యర్థాలు చెరువుల్లోకి చేరడమే కాకుండా పంట పొలాలు కలుషితమై మేతకు వచ్చే పశువులు తాగి రోగాల బారిన పడుతున్నాయని చెబుతున్నారు. ఈ విషయంపై కాలుష్యనియంత్రణ ఈఈ కుసుమశ్రీ వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపించి, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

జి.సిగడాం, న్యూస్‌టుడే: ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాలు ప్రబలుతున్న తరుణంలో అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా పంచాయతీ డివిజనల్ అధికారి గోపీబాల, జిల్లా మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ అన్నారు. జి.సిగడాం మండలం టంకాలదుగ్గివలసలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల జ్వరాలు ప్రబలడంతో ప్రస్తుత పరిస్థితిపై వైద్య బృందంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. వైద్యాధికారి యశ్వంత్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని చేపట్టి రక్తనమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాటున వేరే ఖాతాలోకి నగదు

★ తిరిగి జమ చేసిన తపాలా అధికారులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పరిధిలోని తపాలాశాఖ కార్యాలయంలోని తన పొదుపు ఖాతా నుంచి విశ్రాంత రైల్వే శాఖ ఉద్యోగి ఎస్.చంద్రశేఖర్ రూ.2 లక్షలను పొరపాటున వేరే ఖాతాలోకి ఆర్టీజీఎస్ ద్వారా ఇటీవల బదిలీ చేశారు. వెంటనే అప్రమత్తమై తపాలాశాఖ కార్యాయాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారు. ఆ శాఖ సిబ్బంది జిల్లా కేంద్రశాఖ అధికారులను సంప్రదించి వెంటనే చెన్నైలోని ఉన్నతాధికారులతో మాట్లాడారు. నగదును తిరిగి ఆయన ఖాతాలో జమ చేయించారు. శుక్రవారం ఖాతాదారుడు కుటుంబ సభ్యులతో కలిసి తపాలశాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగుల సమస్యలపై 17 వినతులు

సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో దివ్యాంగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ విభిన్న ప్రతిభావంతులశాఖ ఇన్‌ఛార్జి ఏడీఈ, జడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్‌రాజాను ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ట్రైసైకిళ్లు, పింఛన్లు, ఇళ్ల మంజూరు తదితర అంశాలపై మొత్తం 17 వినతులు వచ్చాయి. కలెక్టర్ అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. దివ్యాంగ ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని మాత్రమే హెల్త్ స్కీంపై వైద్య సేవలందిస్తున్నాయని ఏపీ ఎన్జీవో సంఘ నాయకుడు సాయిరాం కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూముల జోలికొస్తే పోరాటమే

మాట్లాడుతున్న కార్గో విమానాశ్రయ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు వాసు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటు పేరుతో తమ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని, బాధిత రైతులు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని విమానాశ్రయం ఏర్పాటు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు కె.వాసు అన్నారు. మందస మండలం బిడిమిలో శుక్రవారం రైతులతో సమావేశమయ్యారు. విమానాశ్రయం ఏర్పాటుతోనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొనడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని, అంతవరకు ఎవరు వచ్చినా సహించేది లేదని స్పష్టం చేశారు. రాంపురం సర్పంచి పి.ధర్మారావు, చిత్త గున్నయ్య, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో సత్ఫలితాలు

ప్రసంగిస్తున్న పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: వ్యాపారులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే సత్ఫలితాలు పొందొచ్చని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఛైర్మన్ కృష్ణయ్య అన్నారు. పలాసలో జీడిపప్పు ఉత్పత్తిదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస ప్రాంత జీడి పప్పు విదేశాలకు ఎగుమతి చేయాలని తద్వారా ఆదాయం పెంచుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యమిస్తున్నాయని, రాష్ట్రంలో 120 రొయ్యల సాగు యూనిట్లు ద్వారా రూ.16,000 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అనంతరం పారిశ్రామికవాడలోని జీడి పప్పు కర్మాగారాలు సందర్శించారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కరుణశ్రీ, పీసీఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా శ్రీనివాసరావు, టి.రవిశంకర్ గుప్తా, కోశాధికారి సంతోష్‌కుమార్, పారిశ్రామికవాడ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఎం.రామేశ్వరం, కార్యదర్శి టి.శ్రీనివాసరావు, బి.నారాయణరావు, ఎస్.మురళీకృష్ణ పాల్గొన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

PLOT FOR SALE

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246878028.

శ్రీకాకుళం (పొన్నాడ) వెంకన్నగారి పేట మెయిన్ రోడ్‌కు ఆనుకొని ఈస్ట్ ఫేస్ 35 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. సెల్ : 9059350123, 9440241649.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

COMMERCIAL SPACE FOR SALE

6500 Sft Comml Space for Sale 60ft Approach Road PN Colony 10th Lane Nr. Medicover & Kims Hospitals Srikakulam. ✆ 7032522199, 9502815909.

JOBS

నూతనంగా ప్రారంభించబోతున్న రియల్ ఎస్టేట్ కంపెనీకి అప్రూవల్ లేఅవుట్స్ & ఫామ్ ల్యాండ్స్ మార్కెటింగ్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్, మార్కెటింగ్ లీడర్స్ & మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 9491683366.

శ్రీ ఆనందసాయి టౌన్‌షిప్, తోటపాలెం రోడ్, కేరళ బిల్డింగ్ ఎదురుగా పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / టెలీకాలర్స్ (M/F) కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత సంప్ర॥ ✆ 9704443222.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

విశాఖపట్నంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలో నెలకు 1 లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. ఫుల్/ పార్ట్‌టైంగా RGM, GM, VP పోస్టులుగా చేసుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. 25 to 60 Yrs. ✆ 63042 25518.

MARKETING/ SALES

Wanted PRO's/ marketing staff for a reputed residential school in Vizag. No's: 9441225296, 7569534430.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీకాకుళంలో ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి 28-35 ఏజ్ గలవారు కావలెను. జీతం 18,000 + TA + DA + ఇన్సెంటివ్. ✆ 8500590187.

MEDICAL

Medplus Required Pharmacists with 2-3 Yrs. Experience. Work at Ranasthalam. Cont: 8897887771, 9959991783.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

గరివిడిలో పనిచేయుటకు Security Guards కావలెను. 15,000/- Salary ఉచిత వసతి సదుపాయం కలదు. Contact No:9949826283, 8341732380.

13 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ చిన్నంనాయుడు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: అక్రమంగా గంజాయి తరలిస్తూ ముగ్గురు పట్టుపడ్డారని ఇచ్ఛాపురం పోలీసులు తెలిపారు. సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముంబయిలో ఉంటున్న గంజాయి వ్యాపారి అజయ్ చౌరాసియా, అవసరమైన సరకును అక్కడే ఉంటున్న రాజస్థాన్ వాసి త్రిలోక్ నాథూరామ్ దొల్‌పురియా ద్వారా ఒడిశా నుంచి తెప్పించుకుంటాడు. త్రిలోక్‌కు గజపతి జిల్లా మోహన సమితి కిర్టింగ్‌కి చెందిన సునీల్ పాయక్‌తో పరిచయం ఉంది. పాయక్‌తోపాటు అతని స్నేహితుడైన బాలుడు తరచూ సరకును త్రిలోక్‌కు అందిస్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం 13 కిలోల గంజాయి కావాలని త్రిలోక్ చెప్పడంతో ఒడిశాలోని అనంతబిరో వద్ద కిలో రూ.3 వేల చొప్పున కొనుగోలు చేసి, తన ద్విచక్ర వాహనంపై ఇచ్ఛాపురం తీసుకొచ్చారు. ఇక్కడ త్రిలోక్‌కు సరకు అందిస్తుండగా ఇచ్ఛాపురం రైలు నిలయానికి సమీపంలో దాడులు చేస్తున్న పోలీసులకు పట్టుబడ్డారు. త్రిలోక్ సునీల్ పాయక్, అతని స్నేహితుడికి సరకు సొమ్ముతోపాటు చెరో రూ. 3వేలు అందించి, ముంబయిలో కిలో రూ.8 వేలకు విక్రయిస్తుంటాడని సీఐ వివరించారు. నిందితుల నుంచి మూడు చరవాణులు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

మడపాం టోల్‌గేట్ వద్ద మరో ఇద్దరు..

నరసన్నపేట, న్యూస్‌టుడే: మడపాం టోల్‌గేట్ వద్ద 18.750 కిలోల గంజాయి పట్టుబడింది. సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై దుర్గాప్రసాద్ సిబ్బందితో గురువారం రాత్రి తనిఖీలు చేస్తుండగా.. ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన అజిత్‌కుమార్ నాయక్, దేవేంద్రప్రధాన్ మూడు బ్యాగుల్లో సరకును చెన్నై తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

రానున్నది వైకాపా ప్రభుత్వమే

మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ఏడాది పాలన పూర్తయినా సూపర్ సిక్స్‌లోని సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. వజ్రపుకొత్తూరులో వైకాపా మండలాధ్యక్షుడు రాజారావు అధ్యక్షతన శుక్రవారం కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వైకాపా పాలనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి సంక్షేమ ఫలాలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయకుండానే ఒక్క ఏడాదిలో రూ.1.84 లక్షల కోట్లు అప్పులు చేసిందని, ఆ సొమ్ములు ఎవరి జేబులోకి వెళ్లాయని ప్రశ్నించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో డిపాజిట్లు దక్కని వారిలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మొదట స్థానంలో ఉందన్నారు. మద్యంపై ధరలు పెంచి అక్రమ వసూలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. రానున్నది వైకాపా ప్రభుత్వమేనని కార్యకర్తల్లో భరోసా కల్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్లాస్టిక్ నిషేధానికి 12 సూత్రాలు

– న్యూస్‌టుడే, పలాస

స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అంతమొందించేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా జిల్లాలో ప్రతి నెలా మూడో శనివారం ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది. ఈ నెల 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' పేరుతో అవగాహన కల్పించనున్నారు. జిల్లావ్యాప్తంగా 932 గ్రామ, సచివాలయాలతో పాటు ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ, ఆమదాలవలస పురపాలక సంఘాలు, శ్రీకాకుళం నగరపాలకసంస్థ, 30 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఇందుకు 12 రకాల సూత్రాలను రూపొందించారు. వాటిని అమలు చేసేలా చూడాలని ఉత్తర్వులు జారీ చేశారు.

పలాసలో రహదారి పక్కన పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు

అమలు చేయాల్సిన అంశాలివే..

★ ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు, రోగాలతో పాటు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించడం

★ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సభలు, శుభకార్యాల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించడం

★ విద్యాసంస్థల్లో ప్లాస్టిక్ ఫ్రీ కార్యక్రమాల నిర్వహణ

★ కూరగాయలు, చేపల మార్కెట్, చికెన్, మటన్ దుకాణాలు, సంతలు, వాణిజ్య హబ్‌ల వద్ద చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం

★ గోడలపై ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలపై చిత్రాలు గీయించడం, నాటకాలు ద్వారా ప్రచారం చేయడం

★ పంచాయతీ, పురపాలక సంఘాల ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడుల నిర్వహణ

★ పురపాలక సంఘాలు, పంచాయతీల్లో బై బ్యాక్ సెంటర్లు ఏర్పాటు చేసి వేస్ట్ ప్లాస్టిక్‌ను కొనుగోలు చేసి వాటి బదులు నగదు లేదా సరకులు అందజేత

★ ప్రతి వార్డు, పంచాయతీలో స్వయం శక్తి సంఘాలు, జాతీయ సేవాపథకం వాలంటీర్లు, ఎన్‌సీసీ, ఎన్‌వైకేఎస్‌ల సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడం

★ జూట్, క్లాత్, పామ్ లీఫ్ వంటి ఉత్పత్తుల తయారీపై డ్వాక్రా సంఘాల మహిళలకు శిక్షణ

★ మైక్రో ప్లాస్టిక్ ఆహారంతో కలిగే రోగాలపై అవగాహన

★ ప్రతి వార్డు, గ్రామంలో ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చే సచివాలయాలకు ప్రోత్సాహకాలు అందజేయడం

★ గత, తాజా పరిస్థితులపై 'నా జిల్లా ప్లాస్టిక్‌కు వ్యతిరేకం' అంటూ రీల్స్ తీయడం

★ సాసా యాప్‌లో పరిశుభ్రం చేయక ముందు, చేశాక చిత్రాలు, వీడియోలు అప్‌లోడ్ చేయడం

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పలాస నియోజకవర్గంలో సమస్యలా..?

రేపు ఎమ్మెల్యే గౌతు శిరీషతో 'ఈనాడు ఫోన్‌ఇన్'

పలాస నియోజకవర్గంలో అర్హులైనా సంక్షేమ పథకాలు అందడం లేదా? మీ ప్రాంతంలో అభివృద్ధి పనులు జరగడం లేదా? సమస్యలపై అధికారులు సక్రమంగా స్పందించడం లేదా? ఇలా సమాజ శ్రేయస్సు కోరే ఏ ఇబ్బందులైనా నేరుగా నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తుంది.. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. కింద పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేసి చెప్పడమే. అలాగే ఆయా సమస్యల చిత్రాలు వాట్సాప్ కూడా చేయవచ్చు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. - న్యూస్‌టుడే, పలాస

తేది 20.07.2025 (ఆదివారం), ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు
ఫోన్ చేయాల్సిన నంబర్లు: 83284 94900, 80085 74279 (వాట్సాప్ నంబరు)

డిమాండ్లు నెరవేర్చాల్సిందే

ఇచ్ఛాపురంలో కార్మికుల నిరసన ప్రదర్శన

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని, అప్పటివరకు సమ్మె విరమించేది లేదని ఇచ్ఛాపురం పుర కార్మికులు పేర్కొన్నారు. ఏపీ పురపాలక సంఘ ఉద్యోగ, కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎ.రమేష్ పట్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ముందుగా ఆసుపత్రి రోడ్డులో ఉన్న మస్తరు కేంద్రం వద్ద సమావేశమై రాష్ట్ర సంఘం సూచనలపై చర్చించారు. అనంతరం ప్రధాన వీధుల మీదుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం	9440437129
పలాస	8008574279
కవిటి గ్రామీణం	9063144707
పలాస గ్రామీణం	7386408926
కంచిలి గ్రామీణం	9063144708

?: ఏఎస్‌పేట కాలనీలో కాలువల పరిస్థితి దుర్భరంగా ఉంది. కొత్తవి నిర్మించాలి. - **బి. మహేష్, ఇచ్ఛాపురం** ❖ నిధుల లభ్యత మేరకు సమస్యను పరిష్కరిస్తాం. - **ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: పలాస మండలం సున్నాడలోని మధ్య వీధికి కుళాయిల ద్వారా సరిపడా నీరు సరఫరా కావడం లేదు. - **స్థానికులు** ❖ సమస్యను పరిష్కరిస్తాం. - **సద్గుణ, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, లొద్దభద్ర** - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు)లో ఖాళీగా ఉన్న రసాయన శాస్త్ర (కెమిస్ట్రీ) అధ్యాపక స్థానాన్ని అతిథి అధ్యాపక విధానంలో భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.శరత్‌బాబు తెలిపారు. రసాయనశాస్త్రంలో 50శాతానికి పైగా మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పరిశీలించి... పరిష్కరిస్తాం..

'ఈనాడు' ఆధ్వర్యంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమానికి పలువురు పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల సమస్యలు విన్నవించుకున్నారు. పరిశీలించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

?: 1.20 ఎకరాల భూమి ఉంది. కానీ అడంగల్, 1బీ రావడంలేదు. - **అరుణకుమారి, పలాసపురం, సోంపేట** ❖ సమస్యను పరిశీలించి పరిష్కరించేలా చూస్తాం.

?: మా పంచాయతీకి సచివాలయ భవనం లేదు. - **వెంకటరమణ, నువ్వులరేవు, వజ్రపుకొత్తూరు** ❖ చర్యలు తీసుకుంటాం.

?: గతంలో ఇచ్ఛాపురం మార్కెట్ యార్డులో పని చేశాను. ఓ వ్యక్తి తప్పు చేసినందుకు మిగిలిన వారిని అన్యాయంగా తొలగించారు. అప్పట్లో తమకు ఎనిమిది నెలల జీతం ఇవ్వలేదు. **- మోహన్‌రావు, ఇచ్ఛాపురం** ❖ మార్కెటింగ్ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తాం.

?: గతంలో నాకు ఇంటి స్థలం వచ్చింది. ఆ సమయంలో నా భర్త అనారోగ్యంతో బాధపడుతుండటంతో వైద్యానికి వేరే ప్రాంతానికి వెళ్లాం. అప్పట్లో ఒత్తిడి చేస్తే పట్టా వద్దని చెప్పాం. ప్రస్తుతం నా భర్త మృతి చెందారు. ఉండేందుకు ఇల్లు లేదు. మంజూరు చేసేలా చూడండి. **- అన్నపూర్ణ, ఇచ్ఛాపురం** ❖ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటాం.

?: కవిటి జామియా మసీదు భూములపై మ్యూటేషన్ పెట్టి రెండేళ్లవుతున్నా పని పూర్తి కాలేదు. - **రఫీ**
❖ కారణాలపై ఆరా తీస్తాం.

స్త్రీ నిధి.. విద్యార్థులకు పెన్నిధి..

- న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, వాళ్లకి ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరిట కొత్త పథకం రూపొందించింది. ఈ పథకం ద్వారా 35 పైసల వడ్డీకి రుణం అందజేసి డ్వాక్రా మహిళల పిల్లల చదువుకు చేయూత ఇవ్వనుంది. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలు నుంచి రూ. లక్ష వరకు రుణం ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని వాయిదాల రూపంలో తిరిగి చెల్లించాలి. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. పిల్లల చదువు కోసం అవసరమైన డబ్బులను తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులు పాలవుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. దీని వల్ల వేలాది కుటుంబాలకు మేలు జరగనుంది.

పలాసలో సమావేశంలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

తక్కువ వడ్డీకే రుణం

కేజీ నుంచి పీజీ వరకు చదువుకోవడానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పం కింద రుణాలను స్త్రీ నిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ద్వారా అర్హులైన వాళ్లకి అందించనున్నారు. వీటిని కేవలం 35 పైసల వడ్డీతో మూడేళ్ల కాలపరిమితితో చెల్లించొచ్చు. ఈ డబ్బును పూర్తిగా పిల్లల చదువుకే వినియోగించాల్సి ఉంటుంది. ఫీజులు, పుస్తకాల కొనుగోలు, సాంకేతిక విద్యా సామగ్రి, చదువుకు ఉపయోగపడే ఏదైనా కార్యక్రమానికి వాడుకోవచ్చు. నగదు దేనికి ఖర్చు చేశారో ఆ రసీదులను స్త్రీ నిధి అధికారులకు అందజేయాల్సి ఉంటుంది.

నియోజకవర్గ వివరాలు

మండలం	డ్వాక్రా సంఘాలు	పొదుపు మహిళలు
పలాస	1091	12206
వజ్రపుకొత్తూరు	1985	22851
మందస	2006	22030

త్వరలో విధి విధానాలు

ఈ పథకం విధి విధానాలు ఇంకా రాలేదు. తక్కువ వడ్డీతో ఇస్తున్న రుణాలను మహిళలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపడతాం. విధి విధానాలు విడుదలైన తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ప్రారంభిస్తాం. - వి.సత్యనారాయణ, ఏజీఎం, స్త్రీ నిధి, శ్రీకాకుళం

గదులున్నా.. ఆరుబయటే

కంచిలి మండలం జక్కర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు సెప్టిక్ ట్యాంకు పాడైంది. దీంతో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. అత్యవసరమైతే ఆరుబయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో దృష్టికి తీసుకెళ్లగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

చెత్త ఎత్తరూ...

కంచిలి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఎస్.ఆర్.పురం-కంచిలి సీసీ రోడ్డుకు ఇరువైపులా చెత్త పేరుకుపోయింది. ఇటీవల స్థానిక యువత శ్రమదానంతో చాలా వరకు చెత్తను తొలగించినా వాటిని వేరొక ప్రాంతానికి తరలించే చర్యలను పంచాయతీ అధికారులు ముందుకు రావడం లేదు. రెండు పంచాయతీలకు చెందిన అధికారులు సమస్య అని ఎవరికి వారు సమస్య మాది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారని యువజన సంఘాలు మండిపడుతున్నాయి. దీనిపై ఎస్.ఆర్.సి.పురం పంచాయతీ కార్యదర్శి విశ్వనాథం వివరణ కోరగా కంచిలి పంచాయతీ కార్యదర్శితో చర్చించామని, త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కంచిలి

ప్రమాదాలు జరుగుతున్నా పట్టదా

దగ్గు చెరువు గట్టు వీధికి సంబంధించిన కాలువ అసంపూర్ణంగా వదిలేయడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వీధి నుంచి మురుగునీరు బయటకు వచ్చేలా ఏర్పాటు చేసిన కాలువ వంద మీటర్ల మేర నిర్మించకుండా వదిలేశారు. దీంతో వరదనీటి ప్రవాహానికి రహదారి కూడా కోతకు గురైంది. పది అడుగుల మేర ఉండే రోడ్డు సగానికి తగ్గిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్యను ఈవో ఎం.శాంతిశ్రీ దృష్టికి తీసుకెళ్లగా కాలువ పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు చేశామని, త్వరలో పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

తీగలకు తాకి.. ప్రమాదకరంగా మారి

ఇచ్ఛాపురం పట్టణం బ్రాహ్మణవీధిలో విద్యుత్తు తీగల మధ్యకు విస్తరించిన చెట్టుకొమ్మలు ప్రమాదకరంగా మారాయి. ఒక ఇంటి ఆవరణ నుంచి ఏపుగా ఎదిగిన చెట్టు కొమ్మలు మరింత విస్తరించి పైనున్న విద్యుత్తు తీగలకు చేరాయి. గాలీవానప్పుడు, వర్షం పడినప్పుడు అవస్థలు పడుతున్నామని, ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కొమ్మలు తొలగించి సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ ఏఈ కేవీ గోవిందరావు తెలిపారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

చినుకు పడితే నరకం..

ఇచ్ఛాపురం మండలం బాలకృష్ణాపురంలో ప్రధాన రహదారి మురుగుమయమైంది. చినుకు పడితే నడిచేందుకు వీలు లేని పరిస్థితి. రోడ్డుకు ఇరువైపులా కాలువ వ్యవస్థ లేకపోవడంతో వర్షపునీరు రోడ్డుపై నిల్వ ఉంటోంది. రోజుల తరబడి మురుగు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కె.రామారావు వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రైతులతో మమేకమైతే.. ఉత్తమసేవకు ఆస్కారం

బాధ్యతలు స్వీకరిస్తున్న ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, డైరెక్టర్లు కిశోర్ కుమార్, మహాలక్ష్మి

ఇచ్ఛాపురం, కంచిలి, న్యూస్‌టుడే: పదవులొచ్చాయని కార్యాలయానికి పరిమితం కాకుండా, రైతులతో మమేకమైతే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఇచ్ఛాపురం, కంచిలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన పాలకమండలి సభ్యులు పదవీ స్వీకారోత్సవం శుక్రవారం ఆయా పీఏసీఎస్ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించారు. ఇచ్ఛాపురం సంఘ అధ్యక్షుడిగా పెదిని బాబ్జి, డైరెక్టర్లు బాసి భారతి, గిన్ని బాలరాజులకు విప్ నియామకపత్రాలు అందించారు. కంచిలి పీఏసీఎస్ అధ్యక్షుడిగా పైల పురుషోత్తంరెడ్డి, డైరెక్టర్లుగా కిశోర్‌కుమార్ పాండి, డొక్కర మహాలక్ష్మి విప్ అశోక్, జనసేన ఇచ్ఛాపురం నియోజకవర్గం బాధ్యుడు దాసరి రాజు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. విప్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా రైతాంగం చాలా కష్టాల్లో ఉందని, కంచిలి పీఏసీఎస్‌లో సుమారు రూ.20కోట్లకు పైగా గతంలో అవినీతి జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి అపకారాలు జరగకుండా సేవలందించాలని కోరారు. సబ్ డివిజన్ సహకార అధికారి పాపారావు, డీసీసీబీ మేనేజర్ అనిత పండా, పీఏసీఎస్ సీఈవో భుజంగరావు, ఏఎంసీ అధ్యక్షుడు మణి చంద్ర ప్రకాష్, పార్టీ కంచిలి మండలాధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి రామారావు, నాయకులు తవిటయ్య, పద్మనాభం, శ్రీను, డిల్లీరావు, కోటి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష, డైరెక్టర్ల నియామక పత్రాలు అందిస్తున్న విప్ డా.అశోక్

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

పలాస, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు. ఎచ్చెర్ల స్కూల్ పరిసర ప్రాంతాల నివాసితులు రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని, పలాస మండలంలో 4 పంచాయతీల పరిధిలో ఉండే రైతుల రాకపోకలు సాగించేందుకు రైల్వేలైన్ కింద పంచాయతీ చెరువు మీదుగా అండర్ పాస్ నిర్మాణం చేయాలని కోరారు. తర్లాకోటలో ముస్లింలకు షాదీఖానా, సమావేశాలకు భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని, బంటుకొత్తూరులో ఎద్దడి నివారణ, రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. మందస మండలం కుటుంబాలకు రైల్వే హద్దులతో రహదారి లేకుండా పోతోందని, తమకు రహదారి సౌకర్యం కల్పించాలని, పలాస మండలం పెదంచలలో సామాజిక భవనం నిర్మాణ బిల్లులు మంజూరు చేయాలని, అంబుసోలి దోయసాగరం పరిధిలోని చెరువులను మరమ్మతులు జరిగేలా చూడాలని విన్నవించారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాధ్యక్షులు దుర్యోధన, మోహనరావు, విఠల్, కృష్ణారావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

పలాస తెదేపా కార్యాలయంలో ప్రజాఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పూడిక పనులు ప్రారంభం

మందస: చత్రపురం వద్ద సునాముది గెడ్డపై చెక్‌డ్యాం నుంచి పొలాలకు సాగునీరు అందించే కాలువల్లో పూడిక తొలగించే పనులు ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. అంతకుముందు సంకుజోడు సిస్టంలో కుంటికోట వద్ద రూ.35 లక్షలతో చేపట్టిన చెక్‌డ్యాం పనులు పరిశీలించారు. మండలాధ్యక్షులు దుర్యోధనరావు, లింగరాజు, చంద్రయ్య జలవనరులశాఖ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి

మందస, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం బైరిసారంగపురంలో శుక్రవారం కూటమి ప్రభుత్వ సుపరిపాలన ప్రచార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాబ్జి పాల్గొన్నారు. తెదేపాతోనే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. మండలాధ్యక్షులు బి.దుర్యోధనరావు, నాయకులు పాల్గొన్నారు. ❖ పలాస మండలం బ్రాహ్మణతర్లాలో కూటమి నాయకులు శుక్రవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. సుదర్శనరావు, మురళి, కృష్ణ పాల్గొన్నారు.

అనర్హులను తొలగించేందుకు గ్రామసభలు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: గురుదాసుపురం, మామిడిమెట్టు, నీలావతి, మాకన్నపల్లిలో శుక్రవారం బంగారు కుటుంబాలు కార్యక్రమంపై గ్రామ సభలు నిర్వహించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల జాబితాలను పరిశీలించారు. జాబితాలో అనర్హులుంటే తొలగించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వసంతకుమార్ తెలిపారు. పీ-4 కార్యక్రమానికి సంబంధించి పలాస నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు. ❖ పలాస మండల పరిషత్తు కార్యాలయంలో పీ-4 కార్యక్రమానికి సంబంధించి ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. బంగారు కుటుంబాల ఎంపిక ప్రక్రియపై చర్చించారు. ❖ గురుదాసుపురానికి చెందిన మడియా మహాలక్ష్మి అనే వృద్ధురాలికి సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వీహెచ్‌ఏ నవీన్ నిత్యావసర సరకులు అందజేశారు. ఎంపీడీవో వసంతకుమార్, డిప్యూటీ ఎంపీడీవో వైకుంఠరావు, తెదేపా నేత కుత్తుం లక్ష్మణ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

సోంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా గ్రామ సంఘాల సహాయకులు, సిబ్బంది పనిచేయాలని వెలుగు ఏపీఎం ఎస్.ప్రసాదరావు సూచించారు. శుక్రవారం సోంపేట వెలుగు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. రుణాల వినియోగం, రికవరీ ఇతర అంశాల గురించి వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు బి.జానకి, సీసీలు శ్రీనివాసరావు, పాపారావు, గణపతిరావు, శ్రీను, భారతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

'మంజూరు' పుస్తకావిష్కరణ

మందస మండలం హరిపురంలో శుక్రవారం 'మంజూరు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు దుప్పల రవికుమార్ సంకలనం చేసిన ఈ పుస్తకాన్ని సిక్కోలు ఉద్దానం జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎం.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. ఉత్తరాంధ్రలోని 260 మంది రాసిన కవితల సమాహారం 'మంజూరు' పుస్తకమన్నారు. ఈ కవితలు సామాజిక చైతన్యం, స్ఫూర్తిని కలిగించాయని పేర్కొన్నారు. కవులు నల్లి ధర్మారావు, కుమార్‌నాయక్, వినోద్, ధనరాజు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

వైకాపా బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శుల నియామకం

నర్తు శివాజీ

నర్తు నరేంద్ర యాదవ్

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వైకాపా బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎమ్మెల్సీ నర్తు రామారావు కుమారుడు నర్తు శివాజీని నియమిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శివాజీని పలువురు అభినందించారు. ❖ వైకాపా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విభాగ కార్యదర్శిగా నర్తు నరేంద్ర యాదవ్‌ను ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన పార్టీ నాయకులకు నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

నల్లబొడ్డులూరులో పోలీసుల పల్లెనిద్ర

హరిపురం (మందస), న్యూస్‌టుడే: బహాడపల్లి పంచాయతీ నల్లబొడ్డులూరులో మందస పోలీసులు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వర్గ విభేదాలు ఉండటంతో ఎస్సై కృష్ణప్రసాద్ అందరితో సమావేశం నిర్వహించారు. ఆయా వర్గాలను కౌన్సిలింగు చేశారు.

సేవలు ప్రశంసనీయం

వజ్రపుకొత్తూరు మండలంలోని డోకులపాడు ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయులు కాంతారావు, ప్రకాశరావులను శుక్రవారం ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు సన్మానించారు. గంగాధర సేవాసంఘం, పాఠశాల సిబ్బంది, పీఎంసీ, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. సర్పంచి సరిత, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు పాపారావు తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

క్రమశిక్షణతో చదువు.. ఉన్నతంగా ఎదుగు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నతంగా ఎదగొచ్చని పట్టణ హెచ్‌సీ ఎం.విశ్వనాథం అన్నారు. శుక్రవారం రవీంద్రభారతి విద్యాలయంలో పాఠశాల విద్యార్థుల సంఘ ప్రమాణ స్వీకార వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జీకే నాయుడు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో హెచ్‌సీ పాల్గొని, కార్యవర్గ విద్యార్థులకు బ్యాడ్జిలు అమర్చారు.

బాధితుడికి ఆర్థిక సాయం

వజ్రపుకొత్తూరు గ్రామీణం: గోపినాథపురానికి చెందిన కాంతారావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న పూండికి చెందిన యువతరం సేవాసమితి సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం బాధితుడికి రూ.15 వేలు నగదు అందించారు. అధ్యక్షుడు మురళి, సభ్యులు సునీల్, లక్ష్మణరావు, పుష్పలత పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా కూరగాయల సాగు చేసే అధిక లాభాలు సాధించొచ్చని ఏడీ ధనంజయ అన్నారు. శుక్రవారం సిలగాం పంచాయతీ జమేదారపుట్టుగలో డి.లక్ష్మీనారాయణ పొలంలో కూరగాయలు పండించే విధానంపై అవగాహన కల్పించారు. ముల్లంగి, గోంగూర, తోటకూర,పాలకూర, బెండ, గోరుచిక్కుడు, బీర, కాకర, తదితర రకాల విత్తనాలు వేశారు. ఎన్ఎఫ్ఏలు గోవింద్, శివాజీ, ఐసీఆర్పీలు స్వాతి, సంతోషి, జయ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వంట గది మంజూరుకు కృషి

స్పందనకు వందనం

పలాస మండలం దానగోరలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(గిరిజన సంక్షేమ)లో వంట గది లేకపోవడంతో వేరే చోట మధ్యాహ్న భోజనం వండుతున్నారు. ఈ అంశంపై ఈనెల 8న 'అక్కడ వంట...ఇక్కడ భోజనం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పలాస ఎంఈవో-2 సత్యం స్పందించారు. శుక్రవారం పాఠశాలతోపాటు వంట చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. పాఠశాలకు వంట గది మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. సోమవారం నుంచి పాఠశాలలోనే వండించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు జగన్నాయకులకు సూచించారు. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కంచె కట్టారు

మందస, న్యూస్‌టుడే: మందస మండలం కిల్లోయిలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ తిత్లీ తుపాను సమయంలో గాలులకు ధ్వంసమైంది. అక్కడి పరిస్థితిపై 'ఈనాడు'లో ఇటీవల చిత్ర వార్త ప్రచురితమైంది. ఐటీడీఏ అధికారులు స్పందించి కొంతమేర పునర్నిర్మించారు. మిగిలిన భాగంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు కంచె కట్టించారు.

ఎట్టకేలకు మరమ్మతులు

సోంపేట, న్యూస్‌టుడే: జలంత్రసోంపేటలో జల్‌జీవన్ కుళాయి పైపుల మరమ్మతుల పేరిట నెలరోజుల కిందట తవ్విన గోతులు ఎట్టకేలకు పూడ్చారు. ఈ సమస్యపై ఇటీవల 'పైపులైన్‌కు మరమ్మతులు..గోతులతో అవస్థలు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టారు. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన పైపులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

లక్ష్యం నీరుగారింది

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గ్రామ పంచాయతీల్లో చెత్త తరలించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు, చెత్త సేకరణ, ఇతర పనులు చేసుకోవడానికి వీలుగా కూటమి ప్రభుత్వం అధిక జనాభా ఉన్న పంచాయతీలకు ట్రాక్టర్లు అందించింది. వాహనాలను అందించింది కానీ ఇప్పటి వరకు వాటి ట్రక్కులు ఇవ్వకపోవడంతో వచ్చినవి నిరుపయోగంగా ఓ మూలన సేదదీరుతున్నాయి..

మాణిక్యపురంలో ట్రాక్టర్

ఇదీ పరిస్థితి

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రధాన పంచాయతీల్లో చెత్తను తరలించడానికి, ఇతర పనుల నిమిత్తం రూ.6 లక్షలకు పైగా

ట్రక్కులు రాక నిరుపయోగంగా వాహన ఇంజిన్లు

వెచ్చించి ట్రాక్టర్లు పంపిణీ చేశారు. కవిటి మండలంలో కపాసుకుద్ది, సహలాలపుట్టుగ, జగతి, మాణిక్యపురం, బెలగాం, నెలవంక పంచాయతీలకు, కంచిలి మండలంలో కొల్లూరు, సోంపేట మండలంలో కొర్లాం, బేసిరామచంద్రాపురం, ఉప్పలాం, మామిడిపల్లి పంచాయతీలకు, ఇచ్ఛాపురం మండలంలో కేశుపురం, మండపల్లి, బూర్జపాడు, తులసిగాం పంచాయతీలకు అందించారు. ట్రాక్టర్ ఇంజిన్ మాత్రమే ఇచ్చి ట్రక్కులు ఇవ్వకపోవడంతో గత ఎనిమిది నెలలుగా వాటిలో కొన్ని గ్రామ సచివాలయాలు వద్ద, మరి కొన్ని గ్రామాల్లో సర్పంచుల ఇళ్ల వద్దనే మూలుగుతున్నాయి.

నియోజకవర్గ వివరాలు

మండలం	పంచాయతీలు	అందించిన ట్రాక్టర్లు
కవిటి	23	06
ఇచ్ఛాపురం	21	04
కంచిలి	31	01
సోంపేట	22	04

ఉన్నతాధికారులకు తెలియజేశాం..

ప్రభుత్వం నుంచి కేవలం ఇంజిన్లు మాత్రమే వచ్చాయి. వచ్చిన వాటిని ప్రధాన పంచాయతీలకు పంపిణీ చేశాం. ట్రక్కులు ఇంతవరకు రాలేదు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించాం. వచ్చిన వెంటనే ఆయా పంచాయతీలకు అందజేస్తాం.
- త్రినాథ్, ఎస్.రామారావు, ఎంపీడీవోలు, కవిటి, ఇచ్ఛాపురం

(c) eenadu

టెక్కలి

• టెక్కలి • నరసన్నపేట • పాతపట్నం

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఈనాడు ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం నిర్వహించిన ఫోన్ఇన్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా పలువురు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా జేసీ హామీ ఇచ్చారు.

?: హిరమండలం పరిధిలోని కొరాడలో మా భూమి 22సెంట్లు ఉంది. దీనిని కొందరు ఆక్రమిస్తున్నారు. నా వద్ద ఆధారాలున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదు. – మోహిని, హిరమండలం

★ మీ వద్ద ఉన్న ఆధారాలు పరిశీలించి న్యాయం జరిగేలా చేస్తాం.

సమస్యలు విన్నాం.. చొరవ చూపుతాం

ప్రశ్న: హిరమండలం మేజర్ పంచాయతీ సుభలయ కాలనీలో కుళాయిల నుంచి నాలుగు రోజులుగా నీరు రావడం లేదు. – నారాయణరావు, స్థానికుడు

జేసీ సమాధానం: సమస్యను సంబంధిత పంచాయతీ అధికారులకు తెలియజేస్తాం.

?: హిరమండలం పరిధి దాసుమానగూడలో మా భూములకు వేరే వ్యక్తుల 1బీ, పాసు పుస్తకాలు తీసుకున్నారు. – తిరుపతిరావు, గ్రామస్థుడు

★ అన్ని ఆధారాలు పరిశీలించి న్యాయం చేస్తాం.

?: సారవకోట కొమ్ముసరియపల్లిలో 23 సెంట్లు భూమి ఉంది. నా ఆధార్‌లో 7.68 ఎకరాలు ఉన్నట్లుగా అనుసంధానం చేశారు. దీంతో ప్రభుత్వ పథకాలు అందడంలేదు. – గోవర్ధనరావు, సారవకోట

?: శ్రీముఖలింగం నుంచి టెక్కలికి ఆర్టీసీ సర్వీసు నడపాలి. ఊరికి స్వాగత ద్వారం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. – రాజశేఖర్, శ్రీముఖలింగం

★ బస్సు సౌకర్యం కల్పించేలా ఆర్టీసీ అధికారులకు ఆదేశిస్తాం. స్వాగత ద్వారం నిర్మాణానికి సంబంధించి పంచాయతీ అధికారులతో మాట్లాడతాం.

?: మాది పోలాకి మండలం దనల్లిపురం. వయసు 86 ఏళ్లు. నా భూమిని ఆక్రమించేశారు. న్యాయం చేయాలి. – పకీరు

★ స్థానిక అధికారులను పంపించి పరిశీలన చేయిస్తాం. వాస్తవాలు తెలుసుకుంటాం.

సంక్షేమం, అభివృద్ధే కూటమి ధ్యేయం

బూరగాంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, నాయకులు

పాతపట్నం, కోటబొమ్మాళి, పోలాకి, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని తెలిపారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

పాతపట్నం, న్యూస్‌టుడే: మహిళలు సామాజిక మాధ్యమాలతో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై బి.లావణ్య అన్నారు. శుక్రవారం చంగుడి గ్రామంలో నారీశక్తి కార్యక్రమం నిర్వహించారు. సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై బి.లావణ్య

ఎరువు.. కరవు

ప్రైవేటు దందాతో అన్నదాతల ఇక్కట్లు

– న్యూస్‌టుడే, హిరమండలం, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, మెళియాపుట్టి, పాతపట్నం

ఎరువుల కొరతతో అన్నదాతలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వం రాయితీపై సరఫరా చేస్తున్నా.. పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వారు ఇదే అవకాశంగా ఇష్టారాజ్యంగా ధరలు పెంచేస్తున్నారు. దుకాణాల వద్ద కనీసం ధరల పట్టిక సైతం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రైతుసేవా కేంద్రాల ద్వారా అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

ఇదీ పరిస్థితి..

★ పాతపట్నం మండలంలో 360 టన్నుల యూరియా, 280 టన్నుల డీఏపీ మంజూరుకు అధికారులు ప్రతిపాదనలు పంపించగా.. 360 టన్నుల యూరియా, 80 టన్నులు డీఏపీ మంజూరైంది. ఎల్ఎన్‌పేట పరిధిలో 240 టన్నులు యూరియా, 219 టన్నుల డీఏపీ, 24 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు మొదటి విడతలో మంజూరుకు ప్రతిపాదించగా అవి రైతు సేవా కేంద్రాలకు చేరుకున్నాయి. అయితే పంపిణీ ప్రక్రియ ప్రారంభించలేదు. ★ హిరమండలం పరిధిలో 220 టన్నుల యూరియా, 200 టన్నుల డీఏపీ రావాల్సి ఉండగా మొదటి విడతలో 120 టన్నుల యూరియా, 60 టన్నుల డీఏపీ మంజూరు చేశారు. కొత్తూరు మండల రైతులకు 54 టన్నుల యూరియా, 540 టన్నుల డీఏపీ కావాల్సి ఉండగా.. ఇంతవరకు 60 టన్నుల యూరియా, 160 టన్నుల డీఏపీ మాత్రమే మంజూరైంది.

హిరమండలం: కిట్టాలపాడు రైతు సేవాకేంద్రం వద్ద లారీ నుంచి దించుతున్న ఎరువుల బస్తాలు

వ్యాపారుల మెలిక

ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి ప్రైవేటు వర్తకులు రెచ్చిపోతున్నారు. రెండు యూరియా బస్తాలు కావాలంటే ఒక దుబ్బు గుళికలు ప్యాకెట్ తప్పనిసరిగా తీసుకోవాల్సిందే అంటూ మెలిక పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అవసరం లేకపోయినా కొనాల్సి వస్తుందని చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రైవేటు వర్తకులే వాహనాలపై రైతుల ఇంటి వద్దకు ఎరువులు తీసుకెళ్లి అధిక ధరలకు విక్రయించి, ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు.

నియోజకవర్గం వివరాలు

మండలం	వరిసాగు (ఎకరాల్లో)	రైతుసేవా కేంద్రాలు
పాతపట్నం	15,350	18
ఎల్ఎన్‌పేట	9,915	12
హిరమండలం	7,500	13
మెళియాపుట్టి	15,500	21
కొత్తూరు	14,500	27

రైతుసేవా కేంద్రాలకు చేరాయి

రైతుసేవా కేంద్రాలకు మొదటి దశ ఎరువుల నిల్వలు ఇప్పటికే చేరుకున్నాయి. రెండో విడతకు సంబంధించి వచ్చే సోమవారం నాటికి చేరుకుంటాయి. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారుల ద్వారా ప్రైవేటు వర్తకులకు తెలియజేశాం. – బి.రాజగోపాల్, వ్యవసాయ శాఖ ఏడీ, కొత్తూరు

పాత్రికేయుడి మృతికి సంతాపం

సారవకోట, న్యూస్‌టుడే: గొర్రిబంద గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు చౌదరి వైకుంఠరావు (66) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. 1987 నుంచి వివిధ పత్రికల్లో ఆయన పనిచేశారు. గుండెపోటు రావడంతో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతికి పలువురు సంతాపం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: సంతబొమ్మాళి మండలం పాలవానిపేటలో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. ఎక్కడికక్కడ మురుగు నిలిచి, ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు

★ రెండు రోజుల్లో గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి, సమస్యను పరిష్కరిస్తాం. – ఉమాపతి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, నౌపడ – న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

?: సారవకోటలోని ప్రధాన వీధుల్లో కాలువలపై ఆక్రమ నిర్మాణాలు చేపట్టడంతో మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. – అప్పారావు, గ్రామస్థుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. – లక్ష్మి, కార్యదర్శి, సారవకోట – న్యూస్‌టుడే, సారవకోట

?: నందిగాం మండలం పెద్దతామరాపల్లి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఒంటరిగా వెళ్లాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. – తెంబూరు దీనబంధు, స్థానికుడు

★ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. – రాజారావు, డిప్యూటీ ఎంపీడీవో, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

భూ సమస్యపై నిరాహారదీక్ష

టెక్కలి, న్యూస్‌టుడే: చింతలగార రెవెన్యూ పరిధిలో తన భూమిని కొంతమంది ఆక్రమించి దస్త్రాలు మార్చేస్తున్నారని బోకర మోహనరావు ఆరోపించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళితులతో కలిసి నిరాహారదీక్ష చేపట్టారు. న్యాయం చేయాలని కోరారు.

పక్కనే ప్రమాదం.. పట్టని వైనం

నందిగాం మండలం నరేంద్రపురం పంచాయతీ పాలవలసలో 1986లో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. ముందు జాగ్రత్తగా పక్కనే కొత్త భవనం నిర్మించి అందులో తరగతులు నిర్వహిస్తున్నారు. పాతది నేలమట్టం చేయకుండా వదిలేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల ఇంజినీరింగ్ అధికారితో చర్యలు తీసుకుంటామని ఎంఈవో జి.నరసింహులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

నెరవేరని లక్ష్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం

సారవకోట మండలం చిన్నకిట్టాలపాడు పంచాయతీ బొంతు గ్రామ సమీపంలో బీటీ రోడ్డు కాలువలు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. వీటిలో కొందరు పశువుల వ్యర్థాలు నిల్వ చేస్తుండటంతో లక్ష్యం నీరుగారిపోయింది. నీరు దిగువకు ప్రవహించడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా.. పట్టించుకునే వారే లేకుండా పోయారని వాపోతున్నారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని కార్యదర్శి ప్రవీణ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

కుప్పగా వేశారు.. ఎప్పుడు తీస్తారు

కోటబొమ్మాళి మండలం కొత్తమ్మతల్లి ఆలయంలోని కాలక్షేప మండపంలో ప్రతి మంగళవారం, గురువారం అన్నదానం చేపడుతున్నారు. అదే ప్రదేశంలో ఓ చోట పాత సామాన్లు నిల్వ చేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరి కొద్ది నెలల్లో అమ్మవారి జాతర సైతం జరుగుతుందని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆలయ కార్య నిర్వహణాధికారి వాచకర్ల రాధాకృష్ణ వద్ద ప్రస్తావించగా.. సిబ్బందికి తెలియజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వీడని గ్రహణం.. కలగని మోక్షం

సారవకోట మండలంలోని రేగులపాడు, గొర్రిబంద, బురద కొత్తూరు ప్రాథమిక పాఠశాలలకు పదేళ్ల కిందట అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. గుత్తేదారులు పనులు ప్రారంభించి, బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో చివరి దశలో వదిలేశారు. దీంతో సరిపడా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రేగులపాడులో పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. సమస్యను ఎంఈవో వెంకటరమణ దృష్టికి తీసుకెళ్లగా.. ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

కాలువ గట్టే చెత్త నిల్వ కేంద్రం

ఎల్ఎన్‌పేట మండలం కరకవలస పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనులు పూర్తికాక పోవడంతో గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను శ్యామలాపురం వద్ద వంశధార కుడి ప్రధాన కాలువ గట్టుపై వేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు చెత్త కొట్టుకుపోయి కాలువలోకి చేరుతోంది. దీంతో నీరు కలుషితమవడంతో పాటు పొలాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారి శ్రీనివాసరావు చెప్పారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఉపాధ్యాయులకు దిక్సూచిగా కరదీపికలు

సారవకోట, న్యూస్‌టుడే: కరదీపికలు బోధనలో ఉపాధ్యాయులకు దిక్సూచిగా నిలుస్తాయని ఎంఈవో ఎం.వెంకటరమణ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా కరదీపిక పేరుతో పేరుతో పాఠ్యాంశాలను ఏ విధంగా బోధించాలో ముద్రించి పంపిణీ చేస్తుందని శుక్రవారం ఆయన చెప్పారు. 1 నుంచి 10వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా మండల విద్యా వనరుల కేంద్రానికి పుస్తకాలు చేరుకున్నాయి. ఈనెల 19 నుంచి జరిగే పాఠశాల సముదాయ సమావేశాల్లో ఉపాధ్యాయులకు వీటిని అందిస్తామని ఎంఈవో చెప్పారు.

పంపిణీకి సిద్ధం చేస్తున్న కరదీపికలు

ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించండి

జలుమూరు, సంతబొమ్మాళి, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేద్దామని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జలుమూరు మండలం కొండపోలవలసలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ వాన గోపి, పోలాకి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పాల్గొన్నారు. ★ సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, టెక్కలి వైకాపా సమన్వయకర్త పేరాడ తిలక్ మాట్లాడారు. పీపీసీఎస్ మాజీ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, వైకాపా మండలాధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ★ రాష్ట్రంలో అబద్ధాల ప్రభుత్వం నడుస్తోందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట మండలం మోదుగువలస పునరావాస కాలనీలో (చిన్నకొల్లివలస) జరిగిన కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారంతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు ప్రదర్శించారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మీ ఉన్నారు.


చిన్నకొల్లివలసలో కరపత్రాలు ప్రదర్శిస్తున్న వైకాపా నాయకులు, శ్రేణులు

సమస్యల పరిష్కారానికి వినతుల స్వీకరణ

పాతపట్నం, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను సమర్పించారు. శ్యామలాపురంలో దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని గ్రామస్థులు కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవాలని నలుగురు, పింఛన్లు మంజూరు చేయాలని ఏడుగురు వినతులు ఇవ్వగా మొత్తం 38 ఫిర్యాదులు అందాయి.

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

పాతపట్నం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని సీతంపేట ఐటీడీఏ పీవో పి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాతపట్నం మండలం లాబర, బొమ్మిక గిరిజన ఆశ్రమ వసతి గృహాలను పరిశీలించారు. ★ బహుళ ప్రయోజనాల కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పీవో యశ్వంత్‌కుమార్ సూచించారు. మెళియాపుట్టి మండలంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మాణంలో భవన సముదాయాలను పరిశీలించారు. డీఈఈ శిమ్మన్న పాల్గొన్నారు.

పాతపట్నం: సిబ్బందికి సూచనలు చేస్తున్న పీవో యశ్వంత్‌కుమార్

సమ్మె నోటీసు అందజేత

కొత్తూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ ఉద్యోగులకు ముఖాధారిత యాప్‌ల నుంచి మినహాయించాలని సంఘ నాయకులు హేమలత, లక్ష్మి, ధనలక్ష్మి, అనురాధ, బోడెమ్మ కోరారు. ఈ మేరకు ఈనెల 21న రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. స్థానిక ప్రాజెక్టు కార్యాలయంలో పీవోకు ఈమేరకు శుక్రవారం సమ్మె నోటీసు అందించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కొత్తూరు, న్యూస్‌టుడే: నిబంధనలకు లోబడి ఎరువుల విక్రయాలు చేపట్టాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు విజయప్రసాద్, విజిలెన్స్ అధికారి సంతోష్‌కుమార్ అన్నారు. కొత్తూరు మండలంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం వారు తనిఖీ చేశారు. పాలకొండ రహదారిలోని ఎరువుల దుకాణంలో దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో 12.5 లక్షల ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. మండల వ్యవసాయాధికారిణి స్వర్ణలత పాల్గొన్నారు.

వ్యాయామ శిక్షకుడు ఏర్పాటు

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలోని సుభలయ ఆర్ఆర్ కాలనీలో ఈ ఏడాది జడ్పీ ఉన్నత పాఠశాలగా గుర్తింపు పొందిన కోరాడ కాలనీ పాఠశాలలో తన సొంత నిధులతో జడ్పీటీసీ సభ్యుడు పొగిరి బుచ్చిబాబు తాత్కాలికంగా వ్యాయామోపాధ్యాయుడిని నియమించారు. విద్యార్థులకు కరాటే, యోగాలో శిక్షణ ఇచ్చేందుకు నియమించినట్లు ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర సాహు శుక్రవారం చెప్పారు.

విద్యతోనే ఉన్నత విలువలు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే.. ఉన్నత విలువలు పొందగలరని కంచరాన రోహన్‌కుమార్, ఝాన్సీ అన్నారు. కరజాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదోతరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన బగాది మహికి రూ.15వేలు, రాయపల్లి రాకేష్, గేదెల హరికృష్ణలకు రూ.10వేలు చొప్పున, ప్రగడ శ్రుతికి రూ.5వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందించారు. పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.40 వేలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి, సర్పంచి బమ్మిడి పున్నయ్య, ఎంపీటీసీ సభ్యుడు దాసరి రవికుమార్, బమ్మిడి జగన్నాథం పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

డ్రోన్లను సద్వినియోగం చేసుకోవాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: రైతులకు డ్రోన్ ద్వారా మెరుగైన సేవలు అందుతాయని అవకాశం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం పాతపట్నంలో డ్రోన్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. 80 శాతం రాయితీతో అందిస్తున్న డ్రోన్ల ద్వారా పురుగు మందుల పిచికారీ చేసుకోవచ్చన్నారు.

శ్రీనివాస నగర్‌లో చోరీ

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీనివాసనగర్‌లోని విశ్రాంత ఏఎస్ఐ నర్సింహమూర్తి ఇంట్లో చోరీ జరిగింది. ఇంటి తలుపులు తెరచి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వారు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. నర్సింహమూర్తి హైదరాబాద్‌లోని కుమారుడి ఇంటికి నెల రోజుల కిందట వెళ్లారు. వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. బాధితులు ఫిర్యాదు చేయాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

మెరైన్ అధికారుల పల్లె నిద్ర

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: పాత మేఘవరం గ్రామంలో మెరైన్ అధికారులు శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భావనపాడు మెరైన్ ఎస్సై శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి గ్రామంలోని మత్స్యకారులకు తీవ్రవాదులు చొరబడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు తీరం వెంబడి ఎవరైనా రవాణా చేస్తే 1093, 93929 14710 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయాలి

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మేఘవరం, మరువాడ తీర ప్రాంతంలో ఉప విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయాలని టెక్కలి విద్యుత్తు శాఖాధికారి నరసింహకుమార్‌ను మండల మత్స్యకార నాయకులు సూరాడ దాసురాజ్, ధనరాజ్ కోరారు. ఈమేరకు టెక్కలిలో వినతిపత్రం అందజేశారు.

ఆక్వా సాగుపై అవగాహన

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఆకాశలఖవరంలో ఆక్వా సాగులో యాజమాన్య పద్ధతులు, విభిన్న జాతుల పెంపకంపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ తీసుకున్న రైతులకు టెక్కలి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజు పాత్రో, అంజి చేతులు మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు.

యూకో బ్యాంకు శాఖ ప్రారంభం

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలిలో యూకో బ్యాంకు శాఖను ప్రారంభించింది. బ్యాంకు డీజీఎం ఎస్.శర్వణ్ శుక్రవారం బ్యాంకును ప్రారంభించారు. శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలందిస్తామని, తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పారు.

పీ-4 అమలుపై అవగాహన సదస్సు

పోలాకి, న్యూస్‌టుడే: పీ- 4 కార్యక్రమం అమలుపై శుక్రవారం అంపలాం సచివాలయంలో ఎంపీడీవో జి.వి.రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుప్రసాద్, తెదేపా నాయకులు ఉప్పాడ అప్పలరెడ్డి, మైలిపిల్లి త్రినాథ్ పాల్గొన్నారు.

మద్యం సీసాలతో ఒకరి అరెస్టు

సారవకోట, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న సారవకోట బ్రాహ్మణవీధికి చెందిన డి.సింహాచలంను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.అనీల్‌కుమార్ తెలిపారు. సరకు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నెల్సన్ మండేలా జయంతి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.వైకుంఠరావు ఆధ్వర్యంలో భారతరత్న నెల్సన్ మండేలా జయంతి నిర్వహించారు. ఆయన పోరాటం ఆఫ్రికా ఖండంలో పలు దేశాల స్వతంత్ర పోరాటానికి ఊతమిచ్చాయన్నారు.

శక్తి యాప్ సద్వినియోగం చేసుకోవాలి

కొత్తూరు, న్యూస్‌టుడే: శక్తియాప్ బాలికలు, మహిళలకు ఎంతో మేలని శక్తియాప్ టెక్కలి డివిజన్ బాధ్యులు గిరిధర్ అన్నారు. మండలంలోని వసప కస్తూర్బా బాలికల వసతిగృహంలో ఈ అంశంపై శుక్రవారం అవగాహన కల్పించారు

ఆయిల్‌పామ్ పంటతో రైతుకు మేలు

ఆయిల్‌పామ్ పంటతో రైతులకు రెండింతల ఆదాయం వస్తుందని ఉద్యాన శాఖాధికారిణి కత్తిరి సునీత అన్నారు. జలుమూరు మండలం రామదాసుపేటలో శుక్రవారం ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా నిర్వహించారు. రైతు గొద్దు మునలినాయుడు వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎకరాకు 40 నుంచి 50 మొక్కలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అంతర పంట సాగుచేస్తే ఎకరానికి రూ.5200 రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజరు వీరబాబు, సిబ్బంది ఆమని, మీనాక్షి పాల్గొన్నారు.– న్యూస్‌టుడే, జలుమూరు

రహదారి వివాదంపై పరిశీలన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండల కేంద్రం మెళియాపుట్టిలో కొలువైన మల్లికార్జున స్వామి ఆలయానికి ఉత్తర రహదారి వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. సమస్యపై స్థానికులు ఇటీవల కలెక్టర్ ఫిర్యాదుల విభాగంలో వినతిపత్రం అందించారు. దీనిపై శ్రీకాకుళానికి చెందిన దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాద్‌బాబు, పాతపట్నం ఈవో వాసుదేవరావులు ఆలయాన్ని సందర్శించి సమస్య తెలుసుకున్నారు.

ముంపునకు శాశ్వత పరిష్కారం

– న్యూస్‌టుడే, టెక్కలి

దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్ లోతట్టు ప్రాంతం కావడంతో చిన్న వర్షానికే ముంపునకు గురయ్యేది. వైకాపా హయాంలో పట్టించుకునే వారే లేకుండా పోవడంతో ఐదేళ్లుగా స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి అచ్చెన్నాయుడు టెక్కలి పట్టణంలోని అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిచ్చారు. ఈక్రమంలోనే శ్రీనివాసనగర్‌లో రూ.57 లక్షలతో కాలువలు, కల్వర్టులు, సీసీ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తొలివిడతగా రూ.30 లక్ష

శ్రీనివాసనగర్‌లో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు

రూ.57 లక్షలతో అభివృద్ధి పనులు

లతో పనులు చేపట్టారు. ఇవి పూర్తవడంతో ఇటీవల వర్షాలకు ముంపు సమస్య పునరావృతం కాలేదు. శనివారం మంత్రి అచ్చెన్న మిగిలిన రూ.27లక్షల పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

ఎట్టకేలకు కొత్తరూపు

ప్రధాన రహదారిని కొంతమేర విస్తరించడంతో పాటు కాలువలు నిర్మించడంతో శ్రీనివాసనగర్ కాలనీ ఎట్టకేలకు కొత్తరూపు సంతరించుకుంది. పనుల సమయంలో కాలువలపై చేపట్టిన నిర్మాణాలను అధికారులు తొలగించారు. అక్కడక్కడా అడ్డంకులు ఎదురైనా సంప్రదింపులు జరిపి ముందడుగు వేశారు. త్వరితగతిన మిగతా పనులు పూర్తి చేయిస్తామని మండల ఇంజినీరింగ్ అధికారి లక్ష్మణనాయుడు పేర్కొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆర్డీవో తనిఖీలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీలోని ఎరువుల దుకాణాల్లో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దస్త్రాలను సమగ్రంగా పరిశీలించారు. ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి గోవిందరావును ఆదేశించారు. తహసీల్దార్ అప్పలరాజు, సూపరింటెండెంట్ ప్రసాదరావు పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట కొండపై పర్యాటకాభివృద్ధికి స్థల పరిశీలన చేశారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి, చిత్రంలో రెవెన్యూ, వ్యవసాయాధికారులు

(c) eenadu

శ్రీకాకుళం
•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

సమస్యలు పరిష్కరిస్తాం: జేసీ

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం: ఈనాడు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి క్లస్టర్ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వారి సమస్యలు వివరించారు. ఆయన సమాధానాలు ఇలా ఉన్నాయి.

? విశాఖ బీ కాలనీ మూడో వీధిలో రోడ్డు మంజూరైంది. గుత్తేదారు జాప్యం చేస్తున్నారు. - **రవి, స్థానికుడు**

● సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం.

? ఫాజుల్‌బాగ్‌పేటలో నా భూమిని వేరేవాళ్లు ఆక్రమిస్తుంటే వారికి వీఆర్వో సహకరిస్తున్నారు. - **స్థానికుడు**

● ఆక్రమణపై ఆరా తీస్తాం. ఆధారాలు పరిశీలించి న్యాయం చేస్తాం.

? ఏఎస్ఎన్ఎం కాలనీలో మున్సిపల్ రోడ్డుపై కారు షెడ్డు నిర్మించారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. - **నాగరాజు, నగరం**

● మున్సిపల్ అధికారులను ఆదేశించి అనధికారిక నిర్మాణాలు తొలగిస్తాం.

? **ప్రశ్న:** గారమండలం కళింగపట్నం పంచాయతీలో వ్యవసాయ భూమిని ల్యాండ్ కన్వెన్షన్ లేకుండా ఇళ్లనిర్మాణాలు చేస్తున్నారు. - **స్థానికుడు**

● **జేసీ జవాబు:** నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం.

? గార మండలంలో మాకున్న 8 ఎకరాల భూమిలో రీసర్వేలో ఎకరా 30 సెంట్లు భూమి వేరే వాళ్లపేరు మీదుగా ఎక్కించారు. సవరించమని తిరుగుతున్నా స్పందించడంలేదు. - **శ్రీకాంత్, శ్రీకాకుళం**

● సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? గుజరాతీపేట వంతెన ఉత్తరం వైపు సర్వీసు రోడ్డులో అనుమతిలేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. -**స్థానికుడు**

● క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తాం.

? పొందూరు తొలాపిలో 48 సెంట్లు భూమిని రీసర్వేలో తారుమారు చేశారు. 1బి రావడంలేదు. - **దుంపల కల్యాణ్ చక్రవర్తి, తోలాపి**

● రీ సర్వే సమస్య పరిష్కరించి 1బి వచ్చేలా చూస్తాం.

? టిడ్కో గృహాలకు గతంలో డబ్బులు కట్టాం. ఇప్పటి వరకు మాకు ఇళ్లు కేటాయించలేదు. తిరిగి సొమ్ము వెనక్కి ఇవ్వలేదు. - **బి. సతీష్, ఆదిత్య నగర్ కాలనీ, అరసవల్లి**

● సంబంధిత అధికారులతో మాట్లాడతాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

తెరపై ఈనాడు

● **కిన్నెర :** కొత్తపల్లిలో ఒకప్పుడు.. ● **కీర్తన :** ఓ భామ..అయ్యో రామ.. ● **కీర్తిక :** 3బీహెచ్‌కే ● **మారుతి :** ఏం మాయ చేశావే ● **సూర్యమహల్:** కన్నప్ప ● **ఎస్సీసీ (రామలక్ష్మణ):** మై బేబీ ● **సన్‌మాక్స్:** సూర్య సన్నాఫ్ కృష్ణన్ ● **సరస్వతి :** జూనియర్ –న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM) 9502198883 8008552704

ప్రశ్న: ఆమదాలవలస మండలం పొన్నాంపేట గ్రామంలో తాగునీటి బోరు పనిచేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **గ్రామస్థులు**

సమాధానం: తాగునీటి బోరు మరమ్మతులు చేపడతాం. - **పూర్ణమ్మ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

పగలు ఆరవు.. రాత్రి వెలగవు

• నగరంలో అస్తవ్యస్తంగా వీధి దీపాల నిర్వహణ • పట్టించుకోని నగరపాలక యంత్రాంగం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరంలో వీధి దీపాల నిర్వహణ కొద్ది నెలలుగా అస్తవ్యస్తంగా తయారైంది. మరమ్మతులకు గురైన దీపాలకు నెలల తరబడి మరమ్మతులు చేసే వారే కరవయ్యారు. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలు సైతం వీధి దీపాలకు నోచుకోవడం లేదు. మరో వైపు పనిచేస్తున్న వీధి దీపాలూ కొన్ని ప్రాంతాల్లో పగటి సమయంలో వెలుగుతూ విద్యుత్తు దుబారా అవుతోంది. ఫలితంగా అన్ని ప్రాంతాల్లోని పలు దీపాలు నెలలు తరబడి పనిచేయక స్థానికులు రాత్రివేళ అంధకారంలో ఇబ్బంది పడుతున్నారు. రోజురోజుకు మరమ్మతులకు గురైన దీపాల సంఖ్య పెరుగుతున్నా నగరపాలక సంస్థ విద్యుత్తు విభాగం అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

★ నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల విలీనమైన ప్రాంతాల్లో ఉన్న సుమారు 4వేల వీధి దీపాలను నగరపాలక సంస్థ నిర్వహణ బాధ్యతలు చేపడుతోంది.

నగరంలో డివిజన్లు: 50
జనాభా : 1.86 లక్షలు
కుటుంబాలు: 55,471
వీధి దీపాలు: 12,269

రాత్రి వేళ వీధి దీపాలు పనిచేయని నగరంలోని గార వీధి

విడిభాగాల కొరతతో..

ఏడేళ్ల కిందటి వరకు శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో వీధి దీపాల నిర్వాహణ బాధ్యతలు ఈఈఎస్ఎల్ సంస్థ చేపట్టేది. మూడేళ్ల కిందట ఒప్పంద గడువు ముగిసిపోవడంతో నగరపాలక సంస్థే అప్పటి నుంచి ఆ బాధ్యతలు చేపడుతోంది. ఆరు నెలలుగా అవసరమైన మేరకు కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయకపోగా ఉన్నవాటికి మరమ్మతులు చేపట్టేందుకు విడిభాగాలు కొనుగోలు చేయలేదు. దీంతో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కావడంలేదు. పెద్ద సంఖ్యలో సిబ్బంది ఉన్నా వీధి దీపాలు సకాలంలో పునరుద్ధరణకు నోచుకోవడం లేదు.

సీసీఎంఎస్ నిర్వహణలో విఫలం..

కమాండ్ కంట్రోలింగ్ సిస్టం (సీసీఎంఎస్) ద్వారా వీధి దీపాలు నిర్దిష్ట సమయంలో వెలిగేలా సాంకేతిక పరిజ్ఞానం నిర్వహణ గాడి తప్పింది. నియంత్రికల పరిధిలో ఏర్పాటు చేసిన సీసీఎంఎస్ పరికరాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాల సెన్సార్లు పూర్తి స్థాయిలో పాడైపోవడంతో పగటిపూట గంటన్నర సమయం అదనంగా దీపాలు వెలుగుతూ వందల యూనిట్ల విద్యుత్తు వృథా అవుతోంది. గతంలో ప్రతి నెల రూ.10 లక్షలు విద్యుత్తు ఛార్జీలు రాగా ప్రస్తుతం రూ.3 లక్షల నుంచి రూ. 4లక్షల వరకు నగరపాలకకు అదనపు భారం పడుతోంది.

చర్యలు తీసుకుంటాం..

నగరంలో పనిచేయని వీధి దీపాలను ఎప్పటికప్పుడు గుర్తించి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. శివారు కాలనీల్లో సైతం కొత్త విద్యుద్దీపాలు ఏర్పాటు చేస్తున్నాం. అవసరమైన విడిభాగాలు కొనుగోలుపై దృష్టిసారించాం.

– పి.వి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్

బీసీ సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షుడిగా రౌతు

ఎంపిక పత్రం అందుకుంటున్న శంకరరావు

శ్రీకాకుళం అర్బన్: బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన రౌతు శంకరరావు ఎన్నికయ్యారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరిగిన సంఘ జాతీయ మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. జాతీయ అధ్యక్షుడు లాక వెంగళరావు, జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం చేతుల మీదుగా శంకరరావు ఎంపిక పత్రం అందుకున్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్

కలెక్టరేట్(శ్రీకాకుళం): అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కె.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఒంగోలులో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కండి

డీమత్స్యలేశంలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పరిశ్రమలు స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజా అవసరాలు, సమస్యలు పరిష్కారమయ్యేలా సామాజిక సేవా కార్యక్రమాల్లో (సీఎస్ఆర్ ఎక్టివిటీస్)లో భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని డీమత్స్యలేశంలో భూగర్భజలాలు కలుషితం కావడంతో స్థానిక వైశాఖి బయో హేచరీ పరిశ్రమ సహకారంతో గ్రామంలో ఏర్పాటుచేసి మూడు వాటర్‌ప్లాంట్‌లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, పార్టీ మండలాధ్యక్షుడు బెండు మల్లేసు పాల్గొన్నారు.

పనికిరాని మొక్కలు తొలగించరూ!

సరుబుజ్జిలి మండలంలోని నక్కలపేట రహదారిలో సీసీ రోడ్డుకు ఇరు వైపులా పనికిరాని మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. విషసర్పాల సంచారం ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ రామారావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

పందుల బెడద..!

పొందూరు పట్టణంలో పందుల బెడద స్థానికులకు తలనొప్పిగా మారింది. మార్కెట్ ఆవరణతోపాటు ముఖ్యమైన రహదారుల్లో గుంపులుగా సంచరిస్తూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వీటిని నియంత్రించాలని కోరుతున్నారు. ఈ విషయమై పొందూరు మేజర్ పంచాయతీ ఈవో మోహన్‌బాబు వద్ద ప్రస్తావించగా పందుల యజమానులకు హెచ్చరించామని, మరోసారి మాట్లాడతామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మురుగుతో అవస్థలు

శ్రీకాకుళం నగరం గోవింద నగర్ కాలనీలో మురుగునీటి వ్యవస్థ అధ్వానంగా ఉంది. వాడుక నీరు పోయేందుకు మార్గం లేక పోవడంతో ఇళ్ల మధ్యనే మురుగు నిలిచిపోతోంది. దోమలు, దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో పాటు కాలనీలోని సమస్యలపై శుక్రవారం ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే గొండు శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

నీరు నిలిచి ఇబ్బందులు

ఆమదాలవలస మండలం చిన్నజొన్నవలసలో సీసీ రోడ్డు నిర్మించి కాలువలు నిర్మాణం చేపట్టకపోవడంతో ఇళ్లలోని వాడుక నీరు రోడ్లపైకి వస్తుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. దీంతో దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

వాహనాలకు పరీక్షే..

రణస్థలం మండలంలోని జాతీయ రహదారి నుంచి ఉప్పువలస వెళ్లే మార్గం నిర్మాణం పూర్తి కాకపోవడంతో వాహనాలు బురదలో దిగిపోతున్నాయి. 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా.. చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఏఈ అప్పన్న వద్ద ప్రస్తావించగా త్వరలో పనులు పూర్తి చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, రణస్థలం

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రణస్థలం, పొందూరు, పొందూరు గ్రామీణం, ఆమదాలవలస గ్రామీణం, కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజాప్రతినిధులన్నారు. శుక్రవారం శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.

జేఆర్‌పురంలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎంపీ కలిశెట్టి

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

పొందూరు: లచ్చయ్యపేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

లింగాలవలసలో అనర్హులకు ఇళ్లు..?


లే అవుట్‌లో అనర్హులకు కేటాయించినట్లుగా అధికారులు గుర్తించిన స్థలం ఇదే..

గార, న్యూస్‌టుడే: గార మండలం రామచంద్రాపురం పంచాయతీకి చెందిన ఓ వైకాపా నాయకుడి అక్రమాల భూభాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంపోలు పంచాయతీ లింగాలవలసలో గుర్తించిన ప్రభుత్వ భూమిని అధికారులు జగనన్న కాలనీ లేఅవుట్ మార్చారు. అక్కడ రామచంద్రాపురం, లింగాలవలస, ఆడవరం గ్రామాలకు చెందిన 42 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. వారిలో 8 అనర్హులకు పట్టాలిచ్చారని, వాటిని స్వాధీనం చేసుకోవాలని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దానిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అధికారులు అది వాస్తవమేనని గుర్తించినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయమై తహసీల్దారు చక్రవర్తి వద్ద ప్రస్తావించగా విచారణ చేసి.. నివేదికను ఉన్నతాధికారులకు అందజేసినట్లు తెలిపారు.

'దొంగ హామీలతో అధికారంలోకి'

గెడ్డకంచరాంలో క్యూఆర్‌కోడ్ ప్రదర్శిస్తున్న వైకాపా నాయకులు

జి.సిగడాం, ఎచ్చెర్ల, లావేరు, పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మోసపూరిత, దొంగ హామీలతో కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిందని వైకాపా మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జి.సిగడాం మండలం గెడ్డకంచరాంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ★ పొందూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ పాల్గొన్నారు.

అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు

గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక గజపతిరాజును లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ వ్యవస్థాపకుడు నటుకుల మోహన్, కార్యదర్శి డా.సింధూర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

జనసేన నాయకుల ఆందోళన

శ్రీకాకుళం నగరం: నగరంలోని జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఆందోళన చేశారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా శ్రీకాకుళం ఏఎంసీ అధ్యక్షురాలిగా దారపు జ్యోత్స్నను నియమించడాన్ని వ్యతిరేకించారు. ఆమె భర్త మామిడి విష్ణు గతంలో వైకాపా సానుభూతి పరుడని, ఇప్పటికీ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్‌లతో సన్నిహితం మెలుగుతారని పలువురు పేర్కొన్నారు.

అర్హులైన రైతులకు అందజేయండి

సరుబుజ్జిలి: మండలంలోని రైతులకు ఖరీఫ్ సాగుకు ఎరువులు సక్రమంగా అందజేయాలని పలువురు సభ్యులు కోరారు. సరుబుజ్జిలి మండలంలోని మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కిల్లి రమాదేవి ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అర్హులైన రైతులకు ఎరువులు అందజేయడం లేదని జడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావుతో పాటు పలువురు సభ్యులు ఏవో మన్మథరావును నిలదీశారు.

దోమల నివారణకు సహకరించండి

శ్రీకాకుళం నగరం: పరిసరాల పరిశుభ్రత పాటించి. . దోమల నివారణకు అంతా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు కోరారు. నగరంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.

పని వేళల్లో మార్పులు చేయాలి

పాతబస్టాండ్: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న పీఈటీలు పని వేళల్లో మార్పులు చేయాలని కోరారు. జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య కార్యాలయంలో జిల్లా పీఈడీ, పీటీ సంఘ అధ్యక్ష, కార్యదర్శులకు వినతి పత్రం అందించారు. జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి.రమణ, సాంబమూర్తిలు, పావని, గీత, సునీత, సన్యాసమ్మ పాల్గొన్నారు

ఎరువుల పంపిణీ సక్రమంగా చేపట్టండి

బాణాం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న అధికారులు

పొందూరు, ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: రైతులకు అందించే ఎరువుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఏమైనా ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని రణస్థలం వ్యవసాయశాఖ ఏడీఏ వి.శ్రీనివాసరావు అన్నారు. పొందూరు మండలం బాణాం రైతు సేవా కేంద్రంలో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ★ ఎచ్చెర్ల మండలం షేర్‌మహ్మద్‌పురంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై ఎరువులను పంపిణీ చేశారు.

వృద్ధురాలి నేత్రదానం

జయలక్ష్మి

శ్రీకాకుళం నగరం: శ్రీకాకుళం నగరంలోని చంపాగల్లివీధికి చెందిన అందవరపు జయలక్ష్మి (68) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేయాలని నిర్ణయించి రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు పి.జగన్మోహనరావును సంప్రదించారు. మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం సిబ్బంది పి.సుజాత, బి.జగదీష్ వృద్ధురాలి కంటి నుంచి కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.ఎన్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి పంపారు.

ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచండి

పొందూరు గ్రామీణం: పొందూరులో మండల వనరుల కేంద్రాన్ని డిప్యూటీ డీఈవో విజయకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో తొమ్మిది ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో 45 లోపు విద్యార్థుల సంఖ్య ఉండటం శోచనీయమని అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈవోలు జి.శ్రీరాములు, పి.రాజారావు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

ఎచ్చెర్ల: ఎన్టీఆర్ సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (మహిళా ప్రాంగణం)లో జిల్లాలో యువతులకు శిక్షణ కోర్సులు పెంచి ఎక్కువ మందికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రాంగణం జిల్లా మేనేజర్ పైల విమల అన్నారు.

ఆకతాయిల హల్‌చల్

రణస్థలం, న్యూస్‌టుడే : ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల వద్ద కొంత మంది యువకులు సాయంత్రం సమయంలో ద్విచక్రవాహనాలపై ముగ్గురేసి ప్రయాణిస్తూ రాకపోకలు చేస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లపై ఆకతాయిలు వేగంగా వాహనాలు నడుపుతూ, వెకిలిచేష్టలు చేస్తున్నారని పలువురు విద్యార్థినులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఎస్సై చిరంజీవి వద్ద ప్రస్తావించగా విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జూదరుల అరెస్టు

శ్రీకాకుళం నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జడ్పీ దరి కామేశ్వరి కల్యాణ మండపం సమీపంలోని ఓ ఇంట్లో జూదమాడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి రూ.46,970, ఐదు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తెలిపారు. నిందితులు బోను గోవింద, బలగ ప్రసాద్, షేక్ కబీర్ అలీ, మచ్చ మోహన్ కృష్ణ, మకర రాజశేఖర్‌పై ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

విలువ ఆధారిత ఉత్పత్తులతో ఆర్థిక భరోసా

గిరిజన యువతకు పండ్ల రసాల తయారీపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త సునీత

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సునీత అన్నారు. శుక్రవారం స్థానిక కృషివిజ్ఞాన కేంద్రంలో గిరిజన యువతకు పైనాపిల్ పండ్ల రసాల తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఆర్ట్సు కోఆర్డినేటర్ అనూప్ తదితరులు పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కరవై...!

వార్డు: 2
ఇళ్లు : 960
జనాభా: 1,900

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డు కృష్ణాపురం, నాయుడు కాలనీ, ప్రధాన రహదారి, పెద్దవీధి, చిన్న వీధి, పేడాడవారి, కూనవారి, సనపల వారి, మెట్టవారి, గురుగుబెల్లివారి వీధుల్లో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. నేటికీ శిథిలమైన కాలువలు, ఇరుకైన వీధులు, మరమ్మతులకు గురైన రోడ్లతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు.

అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ

రెండు, మూడు రోజులకోసారి కాలువల్లో తీసిన చెత్త రహదారులు, చెరువు గట్టుపైనే పడేస్తుండటంతో దుర్వాసనలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. పురపాలక అధికారులు పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టిసారించట్లేదని పలువురు పేర్కొంటున్నారు. కొన్ని వార్డుల్లో సీసీ దారులు ఉన్నా వాటికి కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే మురుగు ప్రవహిస్తోంది. రోడ్డును ఆక్రమించేసి ఇళ్లు నిర్మించుకోవడంతో రహదారి ఇరుకుగా మారి స్థానికులు రాకపోకలకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

కృష్ణాపురం పేడాడవారి వీధిలో అధ్వానంగా కాలువలు, ఇరుకుగా రహదారి

* పలు వీధుల్లో తాగునీటికి కోసం అవస్థలు పడుతున్నారు. కుళాయిలు లేక తాగునీటి సరఫరా జరగడం లేదని పక్క వీధుల్లోకి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. రాత్రి సమయంలో పలుచోట్ల విద్యుత్తు దీపాలు వెలగక వృద్ధులు, చిన్నారులు బయటకు వెళ్లడానికి జంకుతున్నారు.

త్వరలోనే అన్ని పనులు..

ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు కేటాయింపు చేశాం. టెండర్లు పిలిచి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. తాగునీరు, విద్యుత్తు దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర పనులు చేపడతాం. - టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళమే లక్ష్యం

మాట్లాడుతున్న కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య, చిత్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఇతర అధికారులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి. కృష్ణయ్య పిలుపునిచ్చారు. అక్టోబరు 2 నాటికి నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సూచించిన విధానాలను అమలు చేయాలని చెప్పారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ కరుణశ్రీ, కమిషనర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం.. పొందూరు గ్రామీణం, ఎచ్చెర్ల: పొందూరు మండలం గునానపేట, ఎచ్చెర్ల మండలం ముద్దాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీ అయినా ప్రధాన ఉపాధ్యాయులు గురుగుబిల్లి మధుబాబును, మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పైడి శ్రీనివాసరావు, అమరావతిలను స్థానిక ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం నగరం: మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం కార్మికులు విధులు బహిష్కరించి శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరుగు సేవల కార్మికులకు పనికి తగిన వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కన్వీనర్ ఆర్.ప్రకాష్, ఫెడరేషన్ నాయకులు ఎ.గణేష్, ఎన్.బలరాం ఎ.శంకర్, ఆర్.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంగారం చోరీ

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలం జేఆర్‌పురంలోని గరికిపాలెం కాలనీలో గురువారం రాత్రి తులంన్నర బంగారం, మూడు కిలోల వెండి చోరీకి గురైంది. జేఆర్ పురానికి చెందిన లంక దిలీప్ బ్రాహ్మణవీధిలో బంగారం దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయన గరికిపాలెంలోని సొంత ఇల్లు ఉండగా పిల్లల చదువు నిమిత్తం కొన్ని నెలల కిందట శ్రీకాకుళంలో నివాసముంటూ రాకపోకలు సాగిస్తున్నారు. ఎప్పటిలాగానే శుక్రవారం దుకాణం నుంచి అక్కడి వెళ్లగా ఇంటి తలుపులు విరగ్గొట్టి, బీరువా తెరిచి ఉండటం చూసి అవాక్కయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

చెక్‌బుక్ పోయినది
పూజారి జగన్నాథరావు S/o. లేటు ముఖలింగం, ఇందిరానగర్ కాలనీ, శ్రీకాకుళంలో నివాసం ఉంటున్నారు. తేది. 08-07-2025న నా యొక్క ICICI బ్యాంక్, శ్రీకాకుళం బ్రాంచ్, అకౌంట్ నెం. 038201507705. చెక్‌బుక్ నెం: 97820 నుండి 97830 వరకు 10 చెక్కులు కలిగిన చెక్‌బుక్ పొరపాటున మిస్సయినది. కావున ఎవరికైనను దొరికినచో దయచేసి ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియపరచగలరు.
సెల్: 9100172188

(c) eenadu

10 జిల్లాలకు భారీవర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నీలగిరి, కోయంబత్తూరు మొదలైన 10 జిల్లాల్లో శనివారం భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. శనివారం నీలగిరి, కోయంబత్తూరు జిల్లాల్లోని కొండ ప్రాంతాల్లో ఒకటి రెండుచోట్ల భారీ నుంచి అతి భారీవర్షాలు, తేని, తెన్‌కాశి, కన్నియాకుమరి, తిరువళ్లూరు, రాణిపేట, వేలూర్, తిరువణ్ణామలై జిల్లాలు, తిరునెల్వేలి జిల్లాలోని కొండ ప్రాంతాల్లో ఒకటి రెండుచోట్ల భారీవర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 20న నీలగిరి, కోయంబత్తూరు జిల్లాల్లోని కొండ ప్రాంతాల్లో ఒకటి రెండుచోట్ల భారీ నుంచి అతి భారీవర్షా, తేని, తెన్‌కాశి, కన్నియాకుమరి జిల్లాలు, తిరునెల్వేలి జిల్లాలోని కొండ ప్రాంతాల్లో భారీవర్షం, 21న నీలగిరి, తెన్‌కాశి, తేని జిల్లాలు, కోయంబత్తూరు కొండ ప్రాంతాల్లో, 22న నీలగిరి, కోయంబత్తూరు జిల్లాలోని కొండ ప్రాంతాల్లో ఒకటి రెండుచోట్ల భారీవర్షాలకు అవకాశం ఉందని వివరించింది. చెన్నైలో శనివారం ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఉత్తర బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సముద్రతీరంలో 24న అల్పపీడనం ఏర్పడి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వెల్లడించింది.

శాస్త్రీయ దర్యాప్తు విధానాలపై దృష్టి సారించండి: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: శాస్త్రీయ దర్యాప్తు విధానాలపై దృష్టి సారించాలని శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలకు ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. ఊనమాంజేరిలోని తమిళనాడు పోలీసు ఉన్నత శిక్షణ కేంద్రంలో శుక్రవారం జరిగిన డీఎస్పీల శిక్షణ ముగింపు కవాతు వేడుకల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. పటిష్ఠమైన ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్న 9 మంది మహిళా అధికారులు సహా 24 మంది డీఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు అధికారులు ఉన్నత ప్రమాణాలతో కూడిన శిక్షణను పొందాలనే ఉద్దేశంతో 2008లో 129 ఎకరాల్లో శిక్షణా కేంద్రాన్ని నాటి ముఖ్యమంత్రి కరుణానిధి ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కేంద్రంలో ఇప్పటివరకు 5,055 మంది ఎస్సైలు, 297 మంది డీఎస్పీలు ప్రాథమిక శిక్షణ పొందారన్నారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా పరిష్కరించే అత్యంత ఉన్నతమైన సేవ పోలీసు ఉద్యోగమని తెలిపారు. ప్రజలతో గౌరవంగా ప్రవర్తించి వారి సమస్యలు సావధానంగా వినాలని, న్యాయమైన, నిజాయతీతో కూడిన సేవలను త్వరితంగా అందించాలని పేర్కొన్నారు. ఉన్నత సాంకేతికతను ఉపయోగించాలని, అందులో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. ఉత్తమంగా, నిజాయతీగా సేవలు అందించి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.

ఆడి మాసం మొదటి శుక్రవారం సందర్భంగా మైలాపూర్ ముండక్కణ్ణి అమ్మన్ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేశారు. నాగదేవతలకు పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కోవైకు అగ్రస్థానం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 పోటీలో రాష్ట్రంలోని కోయంబత్తూరు అగ్రస్థానంలో నిలిచింది.

శుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యకలాపాలపై ఏటా సర్వే నిర్వహించి ర్యాంకింగ్ జాబితా విడుదల చేస్తుంటారు. 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల విభాగంలో కోవై జాతీయస్థాయిలో 28 ర్యాంకు పొందింది. చెన్నై జాతీయ స్థాయిలో 38, రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. మదురై కార్పొరేషన్ జాతీయస్థాయిలో 40, రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని అత్యంత పరిశుభ్రమైన నగరాల జాబితాలో కోయంబత్తూరు అగ్రస్థానంలో ఉండటం ఇది రెండోసారి. 2020లోనూ రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గమనార్హం.

రాష్ట్ర సమస్యలు బలంగా వినిపిద్దాం

డీఎంకే ఎంపీల సమావేశంలో తీర్మానం

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా అధికారంలో ఉన్న 11 ఏళ్లుగా తమిళనాడు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై రానున్న వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో గళం విప్పుదామంటూ డీఎంకే ఎంపీల సమావేశం తీర్మానించింది. డీఎంకే అధ్యక్షుడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో అన్నా అరివాలయంలోని పార్టీ కార్యాలయంలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సమావేశం శుక్రవారం జరిగింది. ఇందులో... భాజపా ప్రభుత్వ వంచనను పార్లమెంట్‌లో వెల్లడించి రాష్ట్ర విద్య, నిధి తదితర హక్కులను నెలకొల్పుదామని తీర్మానించారు. దేశ అత్యంత ముఖ్యమైన సమస్యలను కూడా వర్షాకాల సమావేశాల్లో లేవనెత్తాలని నిర్ణయించారు. ఈ ఏడాది మే 24న దిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి వక్కాణించిన కావేరి, వైగై, తామిరభరణి నదుల ప్రక్షాళనకు కొత్త ప్రాజెక్టు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు అందరికీ అనుబంధ భాషగా ఉన్న ఆంగ్లంలో పేర్లు పెట్టడం, త్రిభాషా విధానాన్ని చొప్పించే ప్రయత్నంలో రాష్ట్రానికి సర్వశిక్షా అభియాన్ నిధులను నిరాకరించడం, కేంద్ర పన్నుల ఆదాయంలో రాష్ట్రాలకు 50 శాతం పంపిణీ, 15వ ఆర్థిక సంఘం సిపారసులు మేరకు 41శాతం రెవెన్యూ పంపిణీకి బదులుగా 33.16శాతం మాత్రమే అందించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నెరవేర్చే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా పెరగడంతో ఏర్పడుతున్న ఆర్థిక సంక్షోభం వంటి విషయాలను పార్లమెంట్‌లో బలంగా వినిపించాలని తీర్మానించారు.

సమావేశంలో ముఖ్యమంత్రి స్టాలిన్, ఎంపీలు

హక్కుల గళం నినదించాలి

తమిళుల ప్రత్యేక సంస్కృతిని శాస్త్రీయంగా నిరూపించిన తర్వాత కూడా ప్రాచీనతపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడం, కీలడి పురావస్తు పరిశోధన నివేదికను ఆమోదించడానికి నిరాకరించడం, రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు అందించకుండా వంచించడం, ఉపాధిహామీ పథకం నిధులను సక్రమంగా అందించకుండా జాప్యం చేయడం, రాష్ట్ర ఆర్థిక స్వయం ప్రతిపత్తికి ముప్పు కలిగించేలా తమిళనాడు నిధి హక్కులను హరించడం వంటివాటిని ఐక్యంగా హక్కుల గళం నినదించాలని తీర్మానించారు. రాష్ట్ర జాలర్లను శ్రీలంక నావికా దళం తరచూ అరెస్టు చేయడం, కచ్చతీవును తిరిగి పొందడం, విద్యను రాష్ట్ర జాబితాకు తీసుకురావడం, తిరుక్కురళ్‌ను జాతీయగ్రంథంగా ప్రకటించడం, తమిళం సహా అన్ని ప్రాంతీయ భాషలను తిరస్కరించి హిందీ, సంస్కృతాన్ని రుద్దడం, పేదలను నష్టపరిచేలా రైలు చార్జీలు పెంచడం తదితర అంశాలపైనా లోక్‌సభలో మాట్లాడాలని తీర్మానించారు.

టీనగర్‌లో కొత్త బస్ టెర్మినల్

◆ రూ.254 కోట్లతో ఏర్పాటుకు ప్రణాళిక ◆ ఈ ఏడాది చివర్లో ప్రారంభమవనున్న పనులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతాల్లో టీనగర్ ఒకటి. జౌళి, బంగారం, ఇతర వాణిజ్య దుకాణాలు అధికంగా ఉండటంతో నిత్యం జనం వస్తుంటారు. ఇక్కడి బస్టాండ్‌లో ప్రయాణికులకు, రవాణా సంస్థ సిబ్బందికి సరైన సౌకర్యాలు లేవు. తగిన స్థలం లేకపోవడంతో బయటే బస్సులు ఆపాల్సిన పరిస్థితి. ఈ కారణంగా తరచూ రద్దీ ఏర్పడుతోంది. ఆ సమస్యకు పరిష్కారంతోపాటు ప్రయాణికులకు సరైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ టీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్ ఏర్పాటుకు సిద్ధమైంది. ఇది సుమారు 1.97 ఎకరాల విస్తీర్ణంలో రూ.254 కోట్లతో టీనగర్‌లోని చెన్నై మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(ఎంటీసీ) ప్రస్తుత ప్రాంగణంలో ఏర్పాటవుతుంది. ఇందుకు సంబంధించి నివేదిక తయారు చేసి తమిళనాడు మౌలికసదుపాయాల అభివృద్ధి బోర్డుకు సమర్పించింది. ఏడాది చివర్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

భారీ పార్కింగ్ సౌకర్యం

97 బస్సులు, 235 వాహనాలు నిలిపేలా పార్కింగ్ వసతి కల్పించనున్నారు. రోజూ 300కు పైగా బస్సులు, వందకుపైగా మినీ బస్సులు రాకపోకలు సాగించే సామర్థ్యంతో నిర్మించనున్నారు. కోడంబాక్కం, టీనగర్, అరుంబాక్కం బస్ రూట్లకు కొత్త బస్ టెర్మినల్ ముఖ్య కేంద్రంగా ఉండనుంది. ఐదంతస్తులతో అందుబాటులోకి రానుంది. కింది అంతస్తులో బస్సులు నిలిపి ఉంచేందుకు సౌకర్యాలు, ఏటీఎంలు, టిక్కెట్ కౌంటర్లు ఉంటాయి. పై అంతస్తుల్లో దుకాణాలు, కార్యాలయాలు, వైద్యకేంద్రాలు, హోటళ్లు, పిల్లల సంరక్షణ కేంద్రాలు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు నిర్మించనున్నారు. ఒక అంతస్తులో 50,471 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ పార్కింగ్ స్థలాన్ని కూడా సిద్ధం చేయనున్నారు.

వాహన రద్దీకి పరిష్కారం

కొత్త టెర్మినల్ పూర్తయితే వాహనాల రద్దీ తగ్గుతుందని, ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించగలరని అధికారులు చెబుతున్నారు. టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక వాణిజ్యం, పార్కింగ్ ద్వారా ఐదేళ్లలో రూ.29.52 కోట్ల వరకు ఆదాయం ఆర్జించవచ్చని అంచనా వేస్తున్నారు. రవాణాశాఖ సిబ్బందికి కూడా ప్రయోజనం చేకూరుతుందని అధికారులు అంటున్నారు.

ప్రస్తుత బస్టాండ్

బల్లల శబ్దాలతో ఆకాశం దద్దరిల్లిన రోజు

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభలో బల్లల శబ్దాలతో ఆకాశం దద్దరిల్లిన రోజు ఇదని ముఖ్యమంత్రి స్టాలిన్ స్మరించుకున్నారు. తమిళనాడు డే సందర్భంగా ఆయన తన 'ఎక్స్' పేజీలో.. 1967 జులై 18న డీఎంకే అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర చిరునామా తొలి లైను మారిందన్నారు. తమిళనాడు అనే నిజమైన పేరును అధికారికంగా పొంది, ఏళ్ల తరబడి గుండెల్లో మోసిన కల నెరవేరిన రోజుని తెలిపారు. అన్నాదురై నామకరణం చేసి 'తమిళనాడు తమిళనాడు తమిళనాడు' అంటూ మూడుసార్లు శాసనసభలో చెప్పగా బల్లల శబ్దాలతో ఆకాశం దద్దరిల్లిన రోజు ఇదని వెల్లడించారు.

ద్రోహులను తరిమిగొడదాం: ఉదయనిధి

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడు డే సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్

తమిళనాడు డేపై స్టాలిన్

తన 'ఎక్స్' పేజీలో.. తమిళుల సుదీర్ఘకాల కోరికను 1967లో తొలిసారి అధికారంలోకి వచ్చిన డీఎంకే ప్రభుత్వం నెరవేర్చిన రోజు ఇదన్నారు. తమిళనాడు పేరును మార్చేందుకు తహతహలాడే ఆధిక్య మూక కుట్రను అన్నాదురై, కరుణానిధి మార్గంలో నిలబడి స్టాలిన్ తిప్పికొట్టారని తెలిపారు. మన నాయకులు పోరాడి సాధించిన రాష్ట్ర హక్కులను దిల్లీకి బలిచ్చేందుకు బయలుదేరి నిరంకుశత్వానికి పల్లకీ మోసేవారిని అణచివేద్దామని పేర్కొన్నారు. తమిళనాడు నేల, భాష, ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని భావించే విరోధులను, ద్రోహులను ఏకజట్టుగా నిలబడి తరిమికొడదామంటూ తమిళనాడు డేలో ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు.

ఉత్తమ రచయితలకు ప్రోత్సాహం

సైదాపేట, న్యూస్‌టుడే: ఆదిద్రావిడ, గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆదిద్రావిడ, గిరిజన కళలు, సాహిత్య అభివృద్ధి సంఘం తరపున ఉత్తమ రచయితలకు ప్రోత్సాహక నగదు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో శుక్రవారం చెన్నై ఆదిద్రావిడ సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. ఆదిద్రావిడ, గిరిజన సంక్షేమశాఖ మంత్రి మదివేందన్ పాల్గొని ప్రోత్సాహక నిధి, ప్రశంసాపత్రాలు అందించారు. 2023-24 ఏడాదికి ఉత్తమ రచయితలుగా ఎంపికైన 11 మందికి తలా రూ.50,000 చొప్పున చెక్కులు బహూకరించారు. కార్యక్రమంలో ఆదిద్రావిడ సంక్షేమ కమిషనర్ ఆనంద్, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ అన్నాదురై తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న రచయితలతో మంత్రి మదివేందన్

బిషప్ ఎజ్రా సర్గుణం రోడ్డు నామఫలకం ఆవిష్కరణ

చెన్నై, న్యూస్‌టుడే: కీళ్‌పాక్కంలో కొత్తగా నామకరణం చేసిన బిషప్ ఎజ్రా సర్గుణం రోడ్డు నామఫలకాన్ని మంత్రి కేఎన్ నెహ్రూ శుక్రవారం ఆవిష్కరించారు. బిషప్ ఎజ్రా సర్గుణం నివాసమున్న కీళ్‌పాక్కంలోని రోడ్డుకు ఆయన పేరిట 'బిషప్ ఎజ్రా సర్గుణం రోడ్డు'గా నామకరణం చేశారు. నార్త్ ఉస్మాన్ రోడ్డు, సీఐటీ నగర్ మెయిన్ రోడ్డులో రూ.164.92 కోట్లతో నిర్మిస్తున్న పైవంతెన పనులు, త్యాగరాయనగర్‌లోని ప్రకాశం రోడ్డులో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన గిగ్ వర్కర్ల లాంజ్‌ను పరిశీలించారు. సింగార చెన్నై 2.0 ప్రాజెక్టు కింద రూ.32.82 కోట్లతో రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలోని విక్టోరియా పబ్లిక్ హాలును పునరుద్ధరిస్తున్న పనులను పరిశీలించారు. వెంట మంత్రి పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు వేలు, కరుణానిధి, ఇనిగో ఇరుదయరాజ్, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కమిషనరు కుమరగురుభరన్ తదితరులు ఉన్నారు.

ఆవిష్కరిస్తున్న మంత్రి కేఎన్ నెహ్రూ తదితరులు

నిజాయతీపరులైన అధికారులకు విలువేదీ?

◆ కూటమి వ్యూహం వెల్లడించలేం ◆ ఎడప్పాడి పళనిసామి

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో నిజాయితీపరులైన అధికారులకు విలువలేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తెలిపారు. 'మక్కలై కాప్పోం- తమిళగత్తై మీట్పోం' ప్రచారంలో భాగంగా శుక్రవారం మైలాడుదురై చిన్నకడై వీధిలో రోడ్‌షో నిర్వహించారు. ఈపీఎస్ మాట్లాడుతూ.. 50 నెలల డీఎంకే పాలనలో మైలాడుదురై జిల్లాలో ఒక్క పెద్ద పథకం కూడా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ఎన్నికల్లో ఓడిపోతామనే భయం ఇప్పుడే పట్టుకుందని ఎద్దేవా చేశారు. స్టాలిన్‌కు రాష్ట్ర ప్రజలపై అక్కర్లేదని, కుటుంబ సభ్యుల గురించే ఆలోచిస్తుంటారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో డీఎంకే ఒత్తిడి ఎదుర్కోనుందన్నారు. వీసీకే అధికారంలో భాగస్వామ్యం కోరుతోందని, కమ్యూనిస్టు పార్టీలు అధిక నియోజకవర్గాలు అడుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయానికి డీఎంకే కూటమి నుంచి కొన్ని పార్టీలు బయటికొస్తాయని పేర్కొన్నారు. తొలుత ఆయన మైలాడుదురై వైదీశ్వరన్ ఆలయంలో సామి దర్శనం చేసుకున్నారు. ప్రచారంలో భాగంగా రైతు, జాలర్లు, వ్యాపార్లు తదితర పలు సంఘాల నిర్వాహకులతో మాట్లాడారు. ఈపీఎస్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 500 మందికిపైగా అన్నాడీఎంకేలో చేరారు. గురువారం రాత్రి సీర్గాళి, పూంపుహార్ నియోజకవర్గాల పరిధిలో రోడ్‌షో జరిగింది.

పూంపుహార్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఈపీఎస్ ◆ వైదీశ్వరర్ ఆలయంలో ఎడప్పాడి

ఊహాజనిత సమాధానాలు చెప్పలేం..

డీఎంకేను ఇంటికి సాగనంపేందుకే భాజపాతో కూటమి ఏర్పాటు చేసినట్లు ఎడప్పాడి ఓ ఆంగ్ల పత్రికకు తెలిపారు. విజయ్‌తో కూటమి చర్చలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నకు వ్యూహాలను బయటకు చెప్పటం కుదరదని సమాధానమిచ్చారు. విజయ్ కూటమిలోకి వస్తే భాజపాతో తెగదెంపులు చేసుకుంటారా అని ప్రశ్నించగా ఊహాజనిత సమాధానాలు ఇవ్వటం కుదరదన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు

చెన్నై, న్యూస్‌టుడే: పలువురు లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు ఉత్తర్వులను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ అందించారు. బేసిన్ బ్రిడ్జి, పాల డిపో ప్రాంతాల్లో నివసించిన కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు మూలకొత్తళంలోని తమిళనాడు అర్బన్ హాబిటాట్ డెవలప్‌మెంట్ బోర్డు నివాసాల్లో ఇళ్ల కేటాయింపు ఉత్తర్వుల అందజేత కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, అన్బరసన్, పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు శేఖర్, మూర్తి, గృహనిర్మాణం, పట్టణాభివృద్ధిశాఖ అదనపు ప్రధానకార్యదర్శి కాకర్ల ఉష, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కమిషనరు కుమరగురుభరన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందిస్తున్న ఉదయనిధి స్టాలిన్

మాజీ మంత్రి వీరమణిపై ఎన్నికల కేసు

రద్దు చేయాలన్న పిటిషన్ కొట్టివేత

ప్యారిస్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కేసీ వీరమణిపై ఎన్నికల కేసు రద్దు చేయాలని దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. 2021 శాసనసభ ఎన్నికల్లో తిరుప్పత్తూరు జిల్లా జోలార్‌పేట నియోజకవర్గంలో అన్నాడీఎంకే తరఫున కేసీ వీరమణి పోటీచేశారు. ఆయన దాఖలు చేసిన నామినేషన్‌లో ఆస్తి వివరాలు తక్కువ చేసి చూపినట్లు వేలూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త రామమూర్తి కేంద్ర ఎన్నికల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ తరఫున తిరుప్పత్తూరు కోర్టులో కేసు దాఖలైంది. ఈ కేసు రద్దు చేయాలని మాజీ మంత్రి కేసీ వీరమణి మద్రాసు హైకోర్టు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు తిరుప్పత్తూరు కోర్టు విచారణకు మధ్యంతర స్టే విధించింది. అనంతరం జూన్ 13న జస్టిస్ వేల్‌మురుగన్ ముందు మళ్లీ విచారణకు వచ్చింది. ఎన్నికల కమిషన్ తరఫున పిటిషన్‌పై జవాబిచ్చేందుకు గడువు కోరడంతో అంగీకరిస్తూ విచారణ వాయిదా వేశారు. ఈ కేసు శుక్రవారం మళ్లీ విచారణకు వచ్చింది. కేసీ వీరమణి నకిలీ పాన్‌కార్డ్ నెంబరు ఇచ్చి, ఆస్తి వివరాలు దాచినట్లు తెలిసిందని, నామినేషన్‌లో తెలిపిన ఆస్తి వివరాలు తప్పు అని ఎన్నికల కమిషన్ పేర్కొన్నారు. అనంతరం న్యాయమూర్తి కేసీ వీరమణి పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

పాండిచ్చేరి వర్సిటీలో పరిశోధనా కేంద్రాలు ప్రారంభం

వడపళని, న్యూస్‌టుడే: పాండిచ్చేరి వర్సిటీలో ఉపకులపతి, ఆచార్యులు పి.ప్రకాశ్‌బాబు రెండు పరిశోధనా కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. చరిత్ర విభాగంలో ఉన్న కేంద్రాలు ఏడాది పీజీ డిప్లొమా కోర్సు అందించనున్నాయి. దేశ, విదేశీ స్కాలర్లకు చరిత్ర విభాగం అందిస్తున్న సేవలను ఆ విభాగ ఆచార్యులు ఎన్.చంద్రమౌళి వివరించారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని చెప్పారు. చరిత్ర విభాగ సహ ఆచార్యులు డాక్టర్ రూమన్ బెనర్జీ, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సస్, ఇంటర్నేషనల్ స్టడీస్ డీన్, ఆచార్యులు జి.చంద్రిక, పాండిచ్చేరి అరబిందో సొసైటీ సభ్య కార్యదర్శి డాక్టర్ కిశోర్ కుమార్ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. డిప్లొమా కోర్సులకు త్వరలో ప్రవేశాలు ప్రారంభమవుతాయని ఉపకులపతి పేర్కొన్నారు.

భాజపా-అన్నాడీఎంకే కూటమి

ఎన్నికల వరకు కొనసాగేనా?

అమిత్‌షా, ఈపీఎస్ వ్యాఖ్యలతో పార్టీల్లో సందిగ్ధం

సైదాపేట, న్యూస్‌టుడే:

◆ ప్రభుత్వంలో భాజపా భాగస్వామిగా ఉంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పదేపదే చెబుతున్నారు.

◆ కూటమి పాలన ప్రసక్తే లేదని, అన్నాడీఎంకే సొంతంగా ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి స్పష్టం చేస్తున్నారు.

◆ రెండు పార్టీల పరస్పర విరుద్ధ వ్యాఖ్యలతో శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. కూటమి ఎన్నికల దాకా కొనసాగుతుందా అనే అనుమానాలు రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

పదే పదే అదే ప్రకటన..

అధికారంలో భాగస్వామ్యం అనే నినాదం అమిత్‌షా ఇప్పటికిప్పుడు చేసింది కాదు. ఈ ఏడాది ఏప్రిల్ 11న ఆయన చెన్నై వచ్చినప్పుడు ఎడప్పాడి పళనిసామిని పక్కన పెట్టుకుని ఎన్డీయే కూటమిలో అన్నాడీఎంకే చేరుతుందని, 2026లో కూటమి పాలనే అని ప్రకటించారు అమిత్‌షా. ఆ రోజు ఏమీ మాట్లాడని ఈపీఎస్ రెండు రోజుల తర్వాత తమిళనాడులో కూటమి పాలన అని అమిత్‌షా చెప్పలేదని, దిల్లీకి ప్రధాని మోదీ, తమిళనాడుకు ఎడప్పాడి పళనిసామి అని తెలిపారన్నారు. జూన్ 8న మదురైలో జరిగిన భాజపా నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న అమిత్‌షా మరో అడుగు ముందుకేసి దిల్లీలో 27 సంవత్సరాల తర్వాత భాజపా అధికారం కైవసం చేసుకున్నట్లు తమిళనాడులోనూ కమలం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలు అన్నాడీఎంకే వర్గాల్లో దిగ్భ్రాంతి కలిగించాయి. అదేనెల 27న మళ్లీ అమిత్‌షా ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. తమిళనాడులో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తప్పక ఏర్పాటు అవుతుందన్నారు. ఎడప్పాడి పళనిసామి పేరు చెప్పకుండా అన్నాడీఎంకేకు చెందిన ఒకరు ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే మాజీ మంత్రులు ఆర్బీ ఉదయకుమార్, రాజేంద్ర బాలాజీ, వైగై సెల్వన్‌లు ఖండించారు.



అమిత్‌షా



ఎడప్పాడి

కుదరని పొంతన!

అన్నాడీఎంకే- భాజపా కూటమి ఏర్పాటైనా రెండు పార్టీల నేతలు, కార్యకర్తలకు పొంతన కుదరలేదనే చెప్పాలి. డీఎంకేకు వ్యతిరేకంగా కలిసి పని చేయాల్సిన ఈ పార్టీలు సంయుక్తంగా ఇంతవరకు ఒక్క పోరాటాన్ని కూడా ప్రకటించలేదు. క్లిష్ట పరిస్థితుల్లో ఈపీఎస్ భాజపాతో చేతులు కలిపారని, తద్వారా పలు స్వప్రయోజనాలు పొందారని రాజకీయవర్గాల భోగట్టా. ఎడప్పాడి పళనిసామిని ఎప్పటికీ నమ్మొద్దని భాజపా పెద్దలకు అన్నామలై మద్దతుదారులు చెబుతున్నట్లు తెలుస్తోంది.

సొంతంగా అధికారంలోకి..

అన్నాడీఎంకే సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఈపీఎస్ చెబుతున్నారు. జూన్ 29న కళ్లకురిచ్చిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎవరినో నమ్ముకుని తమ పార్టీ లేదన్నారు. వచ్చే ఏడాది అన్నాడీఎంకే పాలనాపగ్గాలు చేపడుతుందని, 31 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన తమ పార్టీని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టిన ఎడప్పాడి తాను వెళ్లే చోటల్లా అన్నాడీఎంకే ఒంటరిగానే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పునరుద్ఘాటిస్తున్నారు.

విడిపోయి.. మళ్లీ కలిసి

2019లో జరిగిన సార్వత్రిక, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే, భాజపా కలిసి పోటీ చేశాయి. తమ అధినేత్రి జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నామలై భాజపా రాష్ట్ర సారథిగా ఉంటే తాము 'ఎన్డీయే'లో ఉండబోమని 2023లో ప్రకటించిన అన్నాడీఎంకే.. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు కూటమి నుంచి బయటికొచ్చి విడిగా పోటీకెళ్లింది. ఆ చీలిక డీఎంకేకు బాగా లాభించింది. తమిళనాట ఒంటరిగా ఎదుగుదామని ఆశించిన భాజపాకు ఆ ఎన్నికల్లో భంగపాటు ఎదురైంది. ఈ నేపథ్యంలో అన్నామలైను రాష్ట్ర సారథి బాధ్యతల నుంచి తొలగించింది. సుదీర్ఘ చర్చల తర్వాత అన్నాడీఎంకేతో తిరిగి పొత్తు కుదుర్చుకుంది. ఈ తరుణంలో అమిత్‌షా, పళనిస్వామి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

(c) eenadu

ప్రసంగిస్తున్న మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ

'డీఎంకేకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు'

సేలం, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని అన్నాడీఎంకే మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ విమర్శించారు. రాష్ట్రంలో డీఎంకే పాలనలో శాంతిభద్రతలు క్షీణత, డ్రగ్స్ చలామణి, లైంగిక వేధింపులు, హత్యలు, దోపిడీలు, లాకప్ మరణాలు అధికమయ్యాయని ఆరో పిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సేలం జిల్లా ఆత్తూరులో గురువారం అన్నా డీఎంకే తరఫున ఆందోళన జరిగింది. సేలం జిల్లా యూత్ కౌన్సిల్ తరఫున జరిగిన ఆందోళనకు ఆ విభాగ కార్యదర్శి రాజరాజచోళన్ నేతృత్వం వహిం చారు. మాజీ మంత్రి, పార్టీ సంస్థాగత కార్యదర్శి రాజేంద్ర బాలాజీ పాల్గొని ప్రసంగించారు. అన్ని రకాల పన్నులు పెంచి డీఎంకే ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, రవాణా, ఆవిన్ తదితర సంస్థలు తాకట్టులో ఉన్నాయని తెలిపారు.

రాష్ట్రంలో 37 మోడల్ సౌర గ్రామాలు

ఏర్పాటుకు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ చర్యలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమి టెడ్ (టీఎన్‌జీఈసీఎల్).. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 37 మోడల్ సౌర గ్రామా లను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి టీఎన్‌జీఈసీఎల్ ఆరోవిల్లే కన్సల్టింగ్ సంస్థతో ఇటీవల ఒప్పందంపై సంతకం చేసింది. ఈ సంస్థ సౌర పలకలను చేర్పాటు చేయడం, సబ్ స్టేష న్ల నిర్మాణం, వివరణాత్మక నివేదికలను సిద్ధం చేయడం, కాంట్రాక్టర్ల ఎంపికలో సాంకేతిక సాయం అందించనుంది. 33 గ్రామాల్లో సాధ్యాసాధ్యా లపై అధ్యయనం పూర్తి చేసినట్లు టీఎన్ఈఈ అధికారి ఒకరు తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత 37 గ్రామాలకు సంబంధించిన స్పష్టమైన ప్రక టన విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులోగా టెండరు ఆహ్వా నిస్తామన్నారు. 5 వేలకన్నా అధిక జనాభా ఉన్న గ్రామాలను కలెక్టర్ల నేతృ త్వంలోని జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు.

మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలి: జీకే వాసన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఆలస్యం చేయకుండా మద్యం దుకాణాలను అంచెలంచెలుగా మూసివేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాలురు, విద్యార్థులు, యువకులు, వృద్ధులు మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ఇటీ వల విరుదునగర్ జిల్లాలోని ప్రభుత్వ బాలుర మహోన్నత పాఠశాలలో మద్యం మత్తులో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు మద్యం సీసాతో ఉపాధ్యా యుడిపై దాడి చేశారన్నారు. కొన్నిరోజులుగా రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, చోరీలు, అత్యాచార ఘటనలు మద్యం కారణంగానే జరుగుతున్నాయని ఆరో పించారు. ప్రజల క్షేమంపై బాధ్యత ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణా లను మూసివేసేందుకు ప్రకటనను వెంటనే విడుదల చేయాలని తెలిపారు.

44 నియోజకవర్గాల్లో మినీ మైదానాలు

– న్యూస్‌టుడే, వడపళని

❖ చెన్నైలో మూడు అదనం ❖ ముఖ్యమంత్రి 'మినీ స్టేడియం' పథకంలో నిర్మాణం

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 'మినీ స్టేడియం' పథకంలో భాగంగా రాష్ట్ర క్రీడా విభాగం 24 జిల్లాల్లోని 44 నియోజకవర్గాల్లో అదనపు సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియా లను నిర్మించేందుకు నిర్ణయించింది. మొదటి విడతగా తొమ్మిది మైదానాలు ఇప్పటికే నిర్మా ణమయ్యాయి. 18 నియోజకవర్గాల్లో రెండో దశ కింద నిర్మాణం జరుగుతోంది. మూడో దశలో చెన్నైలో మదురవోయల్, తిరువీకా నగర్, పెరంబూరులో అదనంగా మరో మూడు మినీ మైదానాలు వెలుస్తాయి. ఈత కొలనులు, టర్ఫ్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, పరుగెత్తడానికి ప్రత్యేక ట్రాక్‌ల కోసం స్థల సేకరణ కూడా పూర్తయింది.

ఒక్కొక్కటి రూ.3 కోట్లతో..

ఒక్కో మైదానానికి రూ.మూడు కోట్ల వ్యయం కానుంది. స్థానికుల అవసరాలకు తగ్గట్లుగా మైదానం రూపాంతరం కానుంది. ఈత కొలనులు, పరుగెత్తడానికి ట్రాక్‌లతో పాటు ఇండోర్ జిమ్, టేబుల్ టెన్నిస్‌లాంటి ఇండోర్ గేమ్‌లకు కావల సిన పరికరాలు, క్యారం వంటివి అందుబాటులోకి రానున్నాయి. ప్రయివేటు సంస్థ నిర్వహణలో చేపా

కొళత్తూరులోని మైదానం

క్‌లో 'ఫస్టల్ టర్ఫ్'ను ఏర్పాటు చేయనున్నామని, చాలా మంది ఇది కావాలనుకుంటున్నారని తమి ళనాడు క్రీడాభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎస్‌డీఏటీ ఎన్) సభ్య కార్యదర్శి మేఘనాథ రెడ్డి పేర్కొ న్నారు. చెన్నై నగరంలో ప్రస్తుతం చేపాక్‌లోని మద్రాసా స్థలంలో టర్ఫ్ టౌన్ ఆధ్వర్యంలో మినీ మైదానం నడుస్తోందని, రెండో విడతగా ముఖ్య మంత్రి నియోజకవర్గమైన కొళత్తూరులో నిర్మాణ దశలో ఉందని, కొళత్తూరులో ఈత కొలనుకు మాత్రమే వీలుగా ఉందని, చేపాక్‌లోని టర్ఫ్ నుంచి నెలకు రూ.2 నుంచి రూ.3 లక్షల వరకు ఆదాయాన్ని గడిస్తోందని ఆయన చెప్పారు.

అసోసియేషన్లకు ఉచితం

అన్ని మైదానాల్లో బాస్కెట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులుంటాయి. ప్రయివేటు వ్యక్తు లకు కూడా నామమాత్రపు రుసుము వసూలు చేసి వారు కూడా ఆడుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తుంది. ఈ రకంగా కూడా ఎస్‌డీఏటీకి ఆదాయ వనరులు బాగా ఉంటాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులకు, అసోసి యేషన్లు ఉచితంగానే వినియోగించుకోవచ్చు. పూనమల్లి, గుమ్మిడిపూండి, పొన్నేరిలాంటి శివారు ప్రాంతాల్లో సదుపాయాలు కల్పించడంతో పాటు జిల్లాల బయట కూడా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. 44 నియోజకవర్గాల్లోని తేని జిల్లా కంబం, మదురై జిల్లాలోని ఈస్ట్, వెస్ట్, సేలం జిల్లాలోని ఎడప్పాడి, తూత్తుకుడి జిల్లాలోని కోవిల్‌పట్టి, పొల్లాచ్చిలో కూడా క్రీడా మైదానాలు ఆవిర్భవించనున్నాయి. నిర్మాణానికి సంబంధించిన పనులు మరో నెలలో ప్రారంభించి ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేయను న్నారు. 2026 మార్చి కల్లా 71 నియోజకవర్గాల్లో మినీ మైదానాలుంటాయని అధికారులంటున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మ తు కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోరూరు, తిరుముడివాక్కం, తిరుముల్లైవాయల్, పెరుంగుడి, వేళచ్చేరి ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్ప డనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ● **రెడ్‌హిల్స్:** తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సబ్‌స్టేషన్ పరి ధిలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ మేరకు పొన్నేరి, బాలాజీనగర్, పెరియకావణం, చిన్నకావణం, ఉప్పళం, పరిక్కప్పట్టు, మూగాం బిగైనగర్, ఎన్జీవోనగర్, తిరువేంగడపురం, శక్తినగర్, అనుపం పట్టు, ఏఆర్‌పాళ్యం, పెరుంబేడు, తడపెరుంబాక్కం, మేట్టు పాళ్యం, ఆశానపుదూర్, అరెడు, కొళత్తూరు, పెరుంబేడు, కమ్ము వారిపాళ్యం, మడిమైకంద్రిగై, వెన్‌పాక్కం, కొక్కుమేడు, కండన్ పాళ్యం, ముకరంబేడు తదితర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదు.

మానవ హక్కులపై డాక్యుమెంటరీ పోటీలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: జాతీయ మానవ హక్కుల కమి షనరేట్ తరఫున మానవ హక్కులపై డాక్యుమెంటరీ (లఘు చిత్ర) పోటీలు నిర్వహిస్తున్నారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన డాక్యుమెంట్లకు వరుసగా రూ.2 లక్షలు, రూ.1.5 లక్షలు, రూ.లక్ష నగదు బహుమతి అందజేస్తారు. అంతేకా కుండా మూడు అదనపు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసాప త్రాలు ప్రదానం చేస్తారు. దేశంలోని ఏ భాషలోనైనా డాక్యుమెం టరీ తయారు చేయవచ్చు. మూడు నిమిషాలకు తగ్గకుండా, 10 నిమిషాలకు మించకుండా ఉండాలి. నిబంధనల ప్రకారం రూపొందించి మానవ హక్కుల కమిషనరేట్ ఈ-మెయిల్‌కు ఆగస్టు 31వ తేదీలోగా పంపాలి. ఈ మేరకు ధర్మపురి జిల్లా కలెక్టర్ సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రైలు సేవల్లో మార్పు

వడపళని, న్యూస్‌టుడే: తిరువనంతపురం యార్డులో జరుగు తున్న మరమ్మతులు, ఇతర పనుల కారణంగా కింది రైలు సేవల్లో మార్పులు జరిగినట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో తెలి పింది. ● **12695** చెన్నై సెంట్రల్‌లో జులై 19 నుంచి ఆగస్టు 8 వరకు 15.20కు బయలుదేరే రైలు మరుసటి రోజు తిరువ నంతపురం సెంట్రల్ వరకు కాకుండా తిరువనంతపురం నార్త్‌కు 07.40కి చేరుతుంది. ● **12696** తిరువనంతపురం సెంట్రల్ కాకుండా తిరువనంతపురం నార్త్ నుంచి జులై 20 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు 17.20కు బయలుదేరి మరసటి రోజు చెన్నై సెంట్రల్‌కు వస్తుంది.

వందేభారత్‌లో రిజర్వేషన్లకు కొత్త సదుపాయం

వడపళని, న్యూస్‌టుడే: వందేభారత్ రైళ్లలో చివరి నిమి షంలో ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు దక్షిణ రైల్వే ప్రయోగాత్మక చర్యను గురువారం నుంచి ప్రారంభిం చింది. ఈ పద్ధతి ద్వారా ప్రయాణికులు వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను మార్గమధ్యలో ఉండే స్టేషన్ల నుంచి బుక్ చేసుకునే వీలుంది. రైలు టెర్మినల్ పాయింట్ నుంచి బయలుదేరిన తర్వాత కూడా బుక్ చేసు కోవచ్చు. కొత్త విధానంలో రైళ్లో సీట్లు ఖాళీగా ఉంటే ప్రయా ణికులు ఎక్కాల్సిన స్టేషను నుంచి బయలుదేరడానికి 15 నిమిషాలకు ముందుగా బుక్ చేసుకోవాలి. దక్షిణ రైల్వే జోన్‌లోని చెన్నై సెంట్రల్-విజయవాడు, మంగళూరు సెంట్రల్-తిరువనంతపురం సెంట్రల్, తిరువనంతపురం సెంట్రల్-మంగళూరు సెంట్రల్, చెన్నై ఎగ్మూరు-నాగర్‌కో యిల్, నాగర్‌కోయిల్-చెన్నై ఎగ్మూరు, కోయంబత్తూరు-బెంగ ళూరు కంటోన్మెంట్, మంగళూరు సెంట్రల్-మడ్గాన్, మదురై-బెంగళూరు కంటోన్మెంట్ మార్గంలో పయనించే ఎనిమిది వందేభారత్ రైళ్లకు సదుపాయం కల్పించారు.

చెన్నై రాజా అన్నామలైపురంలోని డీఎన్ రాజారత్నం ఆడిటోరియంలో జరిగిన 'తమిళనాడు డే' వేడుకల్లో రాష్ట్రస్థాయి వ్యాసరచన, బృంద చర్చ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తమిళాభివృద్ధి, సమాచారశాఖ మంత్రి సామినాథన్ శుక్రవారం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ ఈశ్వరసామి తదితరులు పాల్గొన్నారు. – ప్యారిస్, న్యూస్‌టుడే

శ్రీలంక తమిళుల వివాహాల రిజిస్ట్రేషన్‌కు ఆదేశం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో శరణార్థుల శిబిరాలలో నివసి స్తున్న శ్రీలంక తమిళుల వివాహ రిజిస్ట్రేషన్లు చాలాకాలంగా పెండిం గ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటిని రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 898 జంటల వివాహాలను నమోదు చేయడానికి ఈనెల 26వ తేదీ సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యా లయాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

పళని మురుగన్ ఆలయ హుండీల ఆదాయం రూ.2.81కోట్లు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిండుక్కల్ జిల్లా పళని మురుగన్ ఆలయానికి విచ్చేసిన భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. ఆలయ నిర్వా హకులు, బ్యాంకు అధికా రులు, పళనియాండవర్ ఆర్ట్స్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఆ మేరకు రూ.2.81కోట్ల నగదు, 5,005 గ్రాముల బంగారం, 11,438 గ్రాముల వెండి, 1,324 విదేశీ కరెన్సీ నోట్లు ఆదాయంగా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

బుస్సీ ఆనంద్‌కు పుదుచ్చేరి సీఎం జన్మదిన శుభాకాంక్షలు

బుస్సీ ఆనంద్‌కు శాలువా కప్పుతున్న సీఎం రంగసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: బుస్సీ ఆనంద్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంద్ నుదుటన రంగసామి విభూది పెట్టి ఆశీర్వదించారు. పుదుచ్చేరి మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీల నేతలు కూడా శుభాకాం క్షలు తెలిపారు. బుస్సీ ఆనంద్ ఉదయం కుటుంబంతో కలిసి చిన్నసుబ్బరాయ పిళ్లై వీధిలోని అంకాళమ్మన్ ఆలయంలో స్వామి దర్శనం చేసుకున్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ ఫోన్‌లో బుస్సీ ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిషేధం ఉన్నా పుదుచ్చేరిలో టీవీకే నిర్వాహకులు బ్యానర్లు పెట్టారు.

ఎడక్కాడు ప్రాంతంలో చిరుత సంచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా అటవీ ప్రాంతం నుంచి శుక్రవారం వేకువజామున బయ టకు వచ్చిన ఓ చిరుత ఊటీ సమీపంలోని ఎడక్కాడు ప్రాంతానికి చేరుకుంది. కాసేపు రోడ్డుపై సంచ రించింది. అనంతరం అక్కడి వంతెన గోడపై ఎక్కి వేట కోసం అన్వేషిస్తూ నడిచి వెళ్లింది. ఈ దృశ్యాలను అటుగా వెళ్తున్నవారు తమ సెల్‌ఫోన్లలో వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారాయి. సమాచారం తెలుసుకున్న అటవీ శాఖవారు ఆ మార్గంలో పయని స్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని, జంతువులను ఫొటోలు తీయకూడదని సూచించారు. మళ్లీ చిరుత కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అత్యవసర నెంబర్లకు సమాచారం చేరవేయాలని పేర్కొన్నారు.

వంతెన గోడపై నడిచి వెళ్తున్న చిరుత

అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే ఇంట్లో అనిశా సోదాలు

సత్యా పన్నీర్‌సెల్వం

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే సత్యా పన్నీర్‌సెల్వం ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు తని ఖీలు చేపట్టారు. 2016-2021 కాలంలో కడలూరు జిల్లా బన్రూట్టి నియోజకవర్గ ఎమ్మెల్యేగా సత్య పన్నీర్‌సెల్వం వ్యవహరించారు. ఆ సమయంలో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు అవినీతి నిరోధక శాఖ ఆమెపై కేసు నమోదు చేసింది. అంతేకాకుండా ఆమె భర్త పన్నీర్‌సెల్వంపై కూడా కేసు నమోదు చేసి గత ఫిబ్రవరిలో ఇంట్లో తనిఖీలు జరిపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మళ్లీ వారి నివాసంలో శుక్రవారం ఉదయం నుంచి సోదాలు చేపట్టారు.

పోలీసుశాఖపై ప్రజలకు నమ్మకం పోయింది: అన్నామలై

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర పోలీసుశాఖపై ప్రజలు నమ్మకం కోల్పోయారని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై ఆరోపించారు. ఆయన శుక్రవారం తిరుప్పూర్‌లో విలేకరులతో మాట్లా డుతూ... తిరువళ్లూర్ బాలిక అత్యాచార ఘటన బాధకరమన్నారు. ఘటన జరిగి ఏడు రోజులైనా నిందితుడిని ఇంకా అరెస్ట్ చేయలేదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయనడానికి ఇంతకంటే సాక్ష్యం లేద న్నారు. ఘటనపై ఇప్పటివరకు ముఖ్యమంత్రి స్పందించలేదన్నారు. రాష్ట్ర పోలీసుశాఖపై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ఎన్నికల సమయంలో నగదు పంచుతామని చెప్పి సుమారు రెండు కోట్ల మందిని బలవంతంగా డీఎంకేలో సభ్యులుగా చేర్చినట్లు ఆరోపించారు.

పౌర సేవలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీ శశికాంత్ సెంథిల్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ప్రజా సేవ చేయా లనుకునే వారు సివిల్ సర్వీసెస్‌పై అవగాహన పెంచుకోవాలని తిరువళ్లూరు కాంగ్రెస్ ఎంపీ, మాజీ ఐఏఎస్ అధికారి శశికాంత్ సెంథిల్ పేర్కొన్నారు. తిరువళ్లూరు జిల్లా పూండి సమీప పెన్నాలూరుపేటలోని ప్రభుత్వ మహో న్నత పాఠశాలకు తన నియోజకవర్గ అభివృద్ధి నిధి నుంచి రూ.5 లక్షల విలు వైన కుర్చీలు, బల్లలు శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సేవ చేయాలని భావించేవారు సివిల్ సర్వీసెస్‌పై అవ గాహన పెంచుకోవాలని సూచించారు. పూండి యూనియన్ డీఎంకే కార్యద ర్శులు చంద్రశేఖర్, పొన్నుస్వామి, కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీలు, ఎమ్మెల్యేలపై అవినీతి కేసుల వ్యవహారం

టీవీకే అప్పీల్‌పై నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మాజీ, ప్రస్తుత ఎంపీలు, ఎమ్మెల్యేలపై అవినీతి కేసుల గురించి వివరాలను అందించాలని టీవీకే ఇచ్చిన వినతిపై 12 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర సమాచార కమిషనర్‌కి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. టీవీకే చెన్నై ప్రాంతీయ అడ్వకేట్ విభాగ జాయింట్ కార్యదర్శి ఆదిత్య చోళన్ మద్రాసు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో... రాష్ట్రంలో ప్రస్తుతం పదవిలో ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న అవినీతి కేసుల వివరాలను అందించా లని గతేడాది నవంబరులో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా వారిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ప్రస్తుత పరిస్థితి గురించి వివరాలను తెలపా లని కోరినట్లు పేర్కొన్నారు. తమ అభ్యర్థనను నిరాకరించడంతో రాష్ట్ర సమాచార కమిషనరేట్‌లో అప్పీల్ చేశామని, కానీ ఇప్పటివరకు సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కోరిన సమాచారాన్ని నిరాక రించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా తెలిపారు. కావున తాము కోరిన వివరాలను అందించాలని రాష్ట్ర సమాచార కమిషనర్‌ని ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ ఎన్ మాలా. . అప్పీల్‌పై 12 వారాల్లోగా జవాబివ్వాలని ఉత్తర్వులు జారీ చేశారు.

మారిషస్ యువజన, క్రీడాభివృద్ధిశాఖ మంత్రి ధర్మరాజన్ నాగలింగం శుక్రవారం సచివాలయంలో తమిళ అభివృద్ధి, సమాచారశాఖ మంత్రి సామినాథన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు జ్ఞాపిక అందించారు. తమిళ అభివృద్ధి, సమాచారశాఖ కార్యదర్శి రాజారామన్, తమిళ అభివృద్ధిశాఖ సంచాలకులు అరుళ్ పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, చెన్నై

'ఐఐటీఎం' జంజిబర్ శాఖలో డిగ్రీ ప్రదానోత్సవం

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్ జంజిబర్ శాఖలో ఈ నెల 11వ తేదీ డిగ్రీల ప్రదానోత్సవం జరిగింది. 2023-25 విద్యా సంవత్సరంలో ఎంటెక్

డిగ్రీ అందుకున్న విద్యార్థులతో ఆచారిణి ప్రీతి అఘలయం, మంత్రి లెలా మొహమ్మద్ ముస్సా తదితరులు

డాటా సైన్స్, ఏఐ కోహార్ట్ కోర్సు పూర్తి చేసిన తొమ్మిది మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. మిగిలిన వారికి పోస్టు ద్వారా పంపనున్నారు. అభ్య ర్థులు వర్చువల్‌గా హాజరయ్యారు. జంజిబర్ దేశ విద్యాశాఖ మంత్రి లెలా మొహమ్మద్ ముస్సా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇటీవల ఐఐటీ మద్రా స్‌లో 62వ స్నాతకోత్సవం జరిగినప్పుడు డైరెక్టర్ వి.కామకోటి తన ప్రసం గంలో.. గత సంవత్సరం ఐఐటీ మద్రాస్ జంజిబర్ శాఖ ఓ ప్రముఖ అంత ర్జాతీయ క్యాంపస్‌గా స్థానాన్ని బలోపేతం చేసుకుందని పేర్కొన్నారు. బీఎస్ (డీఎస్ఏఐ), ఎంటెక్ (డీఎస్ఏఐ), ఎంటెక్ (ఓషియన్ స్ట్రక్చర్స్)లో రెండో బ్యాచ్ తరగతులు 2024 అక్టోబరులో ప్రారంభమయ్యాయని తెలిపారు. జంజిబర్‌లో 30శాతం మంది మహిళలతో 105 మంది విద్యార్థులున్నారని, భారత్, నేపాల్, టాంజేనియా, జంజిబర్, కెన్యా, జాంబియాల నుంచి విద్యా ర్థులు చేరారని పేర్కొన్నారు. 50 పైచిలుకు రకాలైన కోర్సులు ఇక్కడ నేర్పి స్తున్నారని కామకోటి చెప్పారు. ఆచారిణి ప్రీతి అఘలయం, ఐఐటీఎంజడ్ గవర్నింగ్ కౌన్సిల్ ఛెయిర్, ఆచార్యులు మొహమ్మద్ షేక్, ఆచార్యులు ఏకే సురేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సిప్‌కాట్‌కు పర్యావరణ అనుమతి కోరిన ప్రభుత్వం

సైదాపేట, న్యూస్‌టుడే: హోసూరులో మరో సిప్‌కాట్ ఏర్పాటుకు పర్యావరణ అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం విన్నవించింది. హోసూరు వద్ద శూలగిరిలో 1882 ఎకరాల్లో రూ.1,003 కోట్ల పెట్టుబడితో కొత్త పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కానుంది. తద్వారా 14,000 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది.

ఎక్సైజ్ డీఎస్పీ సుందరేశన్ ఆరోపణలు

మైలాడుదురై ఎస్పీ కార్యాలయంలో డీఐజీ ఆకస్మిక తనిఖీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మైలాడుదురై ఎక్సైజ్, ప్రొహిబిషన్ డీఎస్పీ సుందరేశన్ గురువారం ఉన్నతాధికారులపై ఆరోపణలు చేసిన నిమిత్తం శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తంజావూర్ రేంజ్ డీఐజీ ఆకస్మిక తనిఖీలు చేశారు. మైలాడుదురై ఎక్సైజ్, ప్రొహిబిషన్ డీఎస్పీ సుందరేశన్ విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారు లపై పలు ఆరోపణలు చేశారు. తనను పైఅధికారులు ఒత్తిడికి గురిచేస్తున్నారని, జిల్లా ఎస్పీ స్టాలిన్ తన మాట వినకుంటే అణచివేస్తానని బెదిరించారని తెలిపారు. తన కారుని సీఎం ఎస్కార్ట్‌కు మార్చేసి, మరమ్మతుకు గురైన వాహనాన్ని తనకు ఇచ్చా రని, అందువలన కార్యాలయానికి రోజూ నడిచే వెళ్తున్నానని చెప్పారు. ఇందుకు సంబంధించి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా శుక్రవారం డీఐజీ జియావుల్ హక్ మైలాడుదురై జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన ఎస్పీ కార్యాలయంలో వివరణ అడగ్గా.. సమావేశంలో డీఎస్పీ సుందరేశన్‌కు సంబంధించి ఏ విచారణ జరగలేదన్నారు. అదేవిధంగా తన వద్ద ఎలాంటి విచారణ జరపలేదని డీఎస్పీ సుందరేశన్ తెలిపారు.

అడవులను నాశనం చేసి పరిశ్రమల ఏర్పాటు తగదు

సైదాపేట, న్యూస్‌టుడే: ఇళ్లు, అడవులను నాశనం చేసి పరిశ్రమలను ఏర్పాటు చేయడం తగదని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... కడలూరు సమీపం కొడుక్కన్‌పాళెయంలో గృహాలను, వారు పెంచుతున్న జీడి చెట్లను తొలగించి కర్మా గారాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. ఇది సరికాద న్నారు. ముఖ్యమంత్రి ప్రకటనకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు దాడులకు పాల్పడుతుండటం దారుణమన్నారు. ఆ ప్రాంతంలో సుమారు 300కు పైగా కుటుంబాలు నివసిస్తూ జీడి తోటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా రని పేర్కొన్నారు. కావున కొడుక్కన్‌పాళెయంలో పరిశ్రమల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

వినతిపత్రం అందుకుంటున్న మంత్రి పెరియస్వామి

'పళనిసామి చెప్పేవన్నీ అసత్యాలే'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: అధికారంలోకి వస్తామని ఎడప్పాడి పళ నిసామి అబద్ధాలు చెబుతున్నారని మంత్రి పెరియస్వామి తెలిపారు. దిండుక్కల్ జిల్లా తాడికొంబు ప్రాంతంలో 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం శుక్రవారం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి పెరియ స్వామి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం విలే కరులతో మాట్లాడుతూ... అందుకున్న వినతులలో అర్హతగల వాటిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. కామరాజర్ గుడియాత్తం నుంచి పోటీ చేసినప్పుడు డీఎంకే పోటీ చేయలేదన్నారు. కామరాజర్ శ్రమ, త్యాగాన్ని గౌరవించే ఒకే ఒక పార్టీ డీఎంకేనే అన్నారు.

సీఎండీఏ సభ్య కార్యదర్శిని అరెస్టు చేయాలన్న ఉత్తర్వులు ఉపసంహరణ

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీఎండీఏ) సభ్య కార్యదర్శిని అరెస్టు చేసి హాజరుపరచా లన్న ఉత్తర్వులను చెన్నై సివిల్ కోర్టు ఉపసంహరించుకుంది. రితిన్ సభాపతి అనే వ్యక్తి ప్రైవేటు భవన నిర్మాణ సంస్థ తదితర నలుగురు సరైన ప్రాజెక్టు అనుమతి పొందకుండా నిర్మాణ పనులు చేపట్టినట్లు సివిల్ కోర్టులో 2019లో కేసు వేశారు. ఈ కేసు విచా రణ సమయంలో తగిన పత్రాలు దాఖలు చేయాలని పిటిషనర్ తర ఫున కోరడంతో సాక్ష్యం ఇచ్చేందుకు సీఎండీఏ సభ్య కార్యదర్శికి సమన్లు జారీచేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు. సమన్లను సభ్య కార్యదర్శి తరఫున తీసుకోలేదని తెలిసింది. అనంతరం ఈ విషయమై పిటిషనర్ తరఫున కోర్టులో చెప్పడంతో సభ్య కార్యద ర్శిని అరెస్టు చేసి హాజరుపరచాలని న్యాయమూర్తి రాజ్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కేసు శుక్రవారం విచారణకు వచ్చింది. సీఎండీఏ సభ్య కార్యదర్శి ప్రకాశ్ కోర్టులో హాజరయ్యారు. కోర్టు ఉత్తర్వులను కావాలనే ఉల్లంఘించలేదని, నకలు అందలేదని తెలిపి కేసుకు సంబంధించిన పత్రాలు దాఖలు చేశారు. అరెస్టు చేసి హాజ రుపరచాలని జారీచేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు. విచా రణను వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు.

చేపల పెంపక కేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలన

కలెక్టరు ప్రతాప్‌కు సూచనలిస్తున్న అన్నాదురై

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప పళవేర్కాడు ప్రాంతం బంగాళాఖాతానికి ఆనుకుని ఉంది. ఇక్కడ 36 జాలరి గ్రామాలున్నాయి. ఇక్కడి ప్రజలు సముద్రం, పులికాట్ సరస్సులో చేపలు పట్టి జీవనోపాధి పొందుతున్నారు. వర్షాకాలం, చేపల వేట నిషేధ సమయాల్లో ఉపాధి కోల్పోతున్నారు. అలాంటి సందర్భాల్లో ఉపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపలు, ఎండ్రకాయల పెంపక కేంద్రాలు నిర్మించేందుకు నిర్ణ యించింది. ఈ కేంద్రాలు నిర్మించే ప్రాంతాల ఎంపిక శుక్రవారం చేపట్టారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షే మశాఖ డైరెక్టర్ అన్నాదురై నేతృత్వంలో అధికారుల బృందం శుక్ర వారం పళవేర్కాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా అన్నాదురై మాట్లాడుతూ.. చేపల పెంపక కేంద్రాలను త్వరలో నిర్మించ నున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతాప్, పొన్నేరి ఆర్డీవో రవి కుమార్, తహసీల్దారు సోమసుందరం వెంట ఉన్నారు.

తిరువళ్లూరు ఎస్పీ బాధ్యతల స్వీకరణ

వివేకానంద శుక్లా

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 27 మంది పోలీసు ఉన్న తాధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు తిరువళ్లూరు ఎస్పీగా విధులు నిర్వ హించిన శ్రీనివాస పెరుమాల్ మదురై ఆహార భద్రతాశాఖకు బదిలీ అయ్యారు. రాణిపేట ఎస్పీగా ఉన్న వివేకానంద శుక్లా తిరువ ళ్లూరు ఎస్పీగా నియమితులయ్యారు. ఆయన గురు వారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఏఎస్పీ, డీఎస్పీలు పుష్పగుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. వివేకాంద శుక్లా తిరువళ్లూరు జిల్లాకు 23వ ఎస్పీ కావడం గమనార్హం.

విద్యార్థుల సమస్యల పరిష్కార శిబిరం నేడు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: ఉన్నత చదువు కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి తిరువళ్లూరు కలెక్టరే ట్‌లో శనివారం ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రతాప్ ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఇందుకు సంబంధించి 93444 10803, 75500 57547 నెంబర్లపై సంప్రదించవ చ్చని తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

వసతిగృహంలోకి చొరబడిన ఎలుగుబంటి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా కున్నూర్‌లోని ప్రైవేట్ వసతిగృహంలో ఎలుగుబంటి చొరబడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. కున్నూర్, పరిసర ప్రాంతాల్లో ఇటీవల ఎలుగుబంట్ల సంచారం పెరిగింది. బెడ్‌ఫోర్డ్ మౌంట్ ప్లెసెంట్ సమీపంలోని వసతిగృహంలో గురువారం ఆహారం కోసం ఎలుగు బంటి చొరబడింది. ఈ దృశ్యం సీసీటీవీ కెమెరాలలో నమోదైంది. వన్యప్రాణులు నివా సప్రాంతాల్లోకి రాకుండా అటవీశాఖ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

EENADU Classifieds
REAL ESTATE
GENERAL
TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

ప్యారిస్: ఇరుక్కన్‌కుడి ఆలయానికి నిప్పుకుండతో వస్తున్న భక్తురాలు ● ఊత్తుకోట: అలంకరణలో సాయిబాబా ● వేలూరు: బంగారు కవచంతో చెల్లియమ్మన్ ● వేలూరు: విష్ణు దుర్గ అమ్మవారికి చందనకాపు ● కోయంబత్తూరు: వెయ్యి కళ్ల అలంకరణలో మాగాళియమ్మన్ ● కోయంబత్తూరు: పుళియకుళం మారియమ్మన్ ● విల్లివాక్కం: కొబ్బరి చిప్పలు కాలుస్తున్న భక్తులు

అమ్మవార్లకు ఆడి మాస పూజలు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆడి మాసం మొదటి శుక్రవారం సందర్భంగా విరుదునగర్ జిల్లా సాత్తూర్ సమీపంలోని ఇరుక్కన్‌కుడి మారియమ్మన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. గురువారం రాత్రి నుంచే రావడం ప్రారంభించారు. నిప్పు కుండ, వేపాకు చేతబట్టి, శరీరానికి శూలాలు గుచ్చుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. ● **ఊత్తుకోట:** తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట రెడ్డి వీధిలోని షిర్డీ సాయిబాబా మందిరంలో ఆడి మాస ప్రారంభం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా మహిమలు తెలిపే గాత్ర కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ● **వేలూరు:** వేలూరు జిల్లాలో ఆడి మాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. వేలూరు గ్రామదేవత ఆనైకుళతమ్మన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. వేలూరు బస్టాండు వద్ద ఉన్న చెల్లియమ్మన్ ఆలయంలో అమ్మవారు బంగారు కవచంతో, చందనకాపు అలంకరణలో విష్ణు దుర్గ అమ్మవారు దర్శనమిచ్చారు. అదేవిధంగా జిల్లాలోని అనేక అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. ● **విల్లివాక్కం:** కరూర్‌లో ఆడి మాసం ఆగమనాన్ని పురస్కరించుకొని అమరావతి, కావేరి నదీ తీరంలో కొబ్బరి చిప్పలు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. కరూర్‌లో తిరుమానిలైయూర్, ఐందుసాలై, మేలప్పాలయం, పడిత్తురై, ఆండాంకోవిల్ తదితర ప్రాంతాలు, కావేరి తీరంలోని నెరూర్, దళవాపాలయం, వాంగల్ తదితర ప్రాంతాలలో గురువారం సాయంత్రం నూతన దంపతులు తమ కుటుంబాలతో కలిసి కొబ్బరి చిప్పలు కాల్చారు. కాల్చిన చిప్పలను ఇళ్లకు తీసుకెళ్లారు.

వైభవంగా ఆంజనేయ ఉత్సవం

సైదాపేట: మహామంత్ర భజన మండలి నిర్వహిస్తున్న శ్రీ షోడశనామ సంకీర్తన సప్తాహ మహోత్సవం ముగిశాక శ్రీ ఆంజనేయ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీ ఆంజనేయస్వామి చిత్రపటాన్ని కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. స్వామివారి ఎదుట పలు రకాల పండ్లను పరచి నివేదించారు. మండలి సభ్యుల నామ సంకీర్తనం భక్తిభావాన్ని పెంచింది. హనుమాన్ చాలీసా బృంద పారాయణం చేశారు. అధ్యక్షులు వీరబొమ్మల జనార్ధనరావు పూర్ణ సప్తాహ ఉభయదారులను సత్కరించారు. కార్యదర్శి కొత్త బాల నరసింహులు, కోశాధికారి పొన్నూరు వెంకటసుబ్బయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భజన చేస్తున్న భక్తులు

ఘనంగా శ్రీరాజశ్యామలదేవి పూజ

టీనగర్, న్యూస్‌టుడే: తమిళనాడు ఆర్యవైశ్య మహిళాసభ ఆధ్వర్యంలో శ్రీరాజ శ్యామలదేవి అనుగ్రహ పూజ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నగరంలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద ఘనంగా జరిగింది. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి విగ్రహం వద్ద మహిళలు దీపలక్ష్మి పూజ చేశారు. పద్మలత వీణాకచేరి ఆకట్టుకుంది. సభ అధ్యక్షురాలు ప్రశాంతి సతీష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారి ఆలయంలో...

టీనగర్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చెన్నైలోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం లక్ష్మీపూజ జరిగింది. ఆడి మాసం ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తితిదే స్థానిక సలహా మండలి మాజీ అధ్యక్షులు శ్రీకృష్ణ దంపతులు, ఆలయ సూపరింటెండెంట్ పుష్పలత, ఏఈవో పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీరాజశ్యామల దేవి

దీపపూజలో పాల్గొన్న మహిళలు

తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న శ్రీకృష్ణ దంపతులు

అరక్కోణం: కుంభనత్తం గ్రామంలో ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ చంద్రకళ

ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా వాలాజాపేట పంచాయతీ యూనియన్ కొండకుప్పం పంచాయతీ కుంభనత్తం గ్రామంలో కలైజ్ఞర్ కనవు ఇల్లం, పీఎం ఆవాస్ యోజన పథకాల కింద 34 ఇళ్లు, అదేవిధంగా ఏకాంబర నెల్లూరు పంచాయతీ తిమ్మిరిపాళ్యం గ్రామంలో ఇరులర్ వర్గ ప్రజలకు నూతన గృహాలు నిర్మిస్తున్నారు. ఈ పనులను జిల్లా కలెక్టర్ చంద్రకళ శుక్రవారం పరిశీలించారు. వెంట జిల్లా పథకాల అమలు డైరెక్టర్ శరణ్యదేవి, కార్యనిర్వహణ ఇంజినీర్ సెంథిల్‌కుమార్, వాలాజాపేట పంచాయతీ యూనియన్ బీడీవో రవిచంద్రన్, ఏకాంబర నెల్లూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మహేంద్రన్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

దివ్యాంగుల గణన పనులు...

విల్లివాక్కం: నామక్కల్ జిల్లాలో దివ్యాంగుల గణన పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందుకుగాను జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఫ్రంట్‌లైన్ కార్యకర్తలను నియమించారు. ఈ నెల 10వ తేదీ ప్రారంభమైన పనులు సెప్టెంబరు చివరిలోగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ పనులను గురువారం జిల్లా కలెక్టర్ దుర్గామూర్తి పరిశీలించారు. దివ్యాంగుల సంక్షేమం కోసం పథకాలు వారి ఇళ్ల వద్దకే చేరే విధంగా ప్రపంచ బ్యాంకు నిధులతో తమిళనాడు హక్కుల ప్రాజెక్టును అమలుపరుస్తున్నట్లు తెలిపారు.

మూడో అంతస్తు నుంచి కిందపడి విద్యార్థి మృతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కళాశాల మూడో అంతస్తు నుంచి అదుపుతప్పి పడిన ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటన నాగపట్నంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పాప్పాకోవిల్ ప్రాంతంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో తిరువారూర్ జిల్లా కంబర్‌వీధికి చెందిన శబరీశ్వరన్(23) అనే యువకుడు ఫిజియోథెరపీ నాలుగో ఏడాది చదువుతున్నాడు. గురువారం సాయంత్రం శబరీశ్వరన్ కళాశాల మూడో అంతస్తు నుంచి అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. శబరీశ్వరన్ మరణంలో అనుమానం ఉందని బంధువులు, విద్యార్థి సంఘం కళాశాల వద్ద ఆందోళన చేశారు. పోలీసులు వారితో చర్చలు జరపడంతో ఆందోళన విరమించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆస్పత్రి ఉద్యోగి...

పెరియపాళ్యం: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం వెంగల్ అన్నాదురై వీధికి చెందిన ప్రవీణ్‌కుమార్ (21) చెన్నైలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. ఈయన విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై గురువారం రాత్రి వెంగల్‌కు బయలుదేరారు. కారణిపేట వద్ద అదుపుతప్పిన వాహనం డివైడర్‌ను ఢీకొనడంతో కిందపడి ఘటనా స్థలిలోనే మృతి చెందాడు. వెంగల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని యువతి...

విల్లివాక్కం: నామక్కల్ జిల్లా కొసవంపట్టికి చెందిన లారీ డ్రైవర్ వరదరాజ్ లారీలో కర్ణాటక నుంచి కరూర్‌కు ఇనుప రేకుల లోడుతో బయల్దేరాడు. నామక్కల్-కరూర్ జాతీయ రహదారిలో వెళ్తుండగా అదుపుతప్పిన లారీ రోడ్డు మధ్య డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఆ సమయంలో అటుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దానిపై ఉన్న సుధ(45), ఆమె కుమార్తె స్నేహ(24) తీవ్రంగా గాయపడ్డారు. స్నేహ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సుధ, లారీ డ్రైవర్ వరదరాజ్‌ని స్థానికులు నామక్కల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. నల్లిపాలయం పోలీసులు స్నేహ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో కార్మికుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం తిరుముల్లైవాయల్ అన్నై సత్యా నగర్‌కు చెందిన శివ(28) భవన నిర్మాణ కార్మికుడు. ఇతను శుక్రవారం ఆదే ప్రాంతంలో భవన నిర్మాణ పనిలో ఉండగా పైన వేలాడుతున్న విద్యుత్తు తీగ ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుముల్లైవాయల్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల బస్సు డ్రైవర్ హత్య

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ సమీపం చిన్నతొట్టిపట్టికి చెందిన విజయకుమార్(46) గురుసామిపాలయంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈయన గురువారం ఉదయం బస్సులో విద్యార్థులను ఎక్కించుకొని వస్తుండగా ఏళూర్ గ్రామంలో మలుపు వద్ద దారి వదిలే విషయంలో ఆటో డ్రైవర్ అరవింద్(27)తో గొడవ జరిగింది. పరస్పరం దాడికి పాల్పడ్డారు. అరవింద్ ఆక్రోశంతో విజయకుమార్ మర్మాంగంపై దాడి చేయడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం మేరకు పుదుచత్రం పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని విజయకుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి ఆటో డ్రైవర్ అరవింద్‌ని అరెస్టు చేశారు.



విజయకుమార్ (పాతచిత్రం)

బస్సు డ్రైవర్ బలవన్మరణం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం కావాంగరై లాల్‌బహదూర్ శాస్త్రి నగర్‌కు చెందిన కపిల్‌నాథ్(29) ఎంటీసీ బస్సు డ్రైవర్. గురువారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన ఆయన పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు కారణాలు తెలియలేదు. పుళల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరకట్నం కోసం వివాహితకు చిత్రహింసలు

భర్త, అత్తమామలపై కేసు నమోదు

ప్యారిస్, న్యూస్‌టుడే: వరకట్నం కోసం వివాహితను చిత్రహింసలకు గురిచేసిన వ్యవహారంలో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మదురైకి చెందిన తంగప్రియ ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయిని. ఆమెకు మదురై సమీపం అప్పన్‌తిరుపతి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భూపాలన్‌తో 2017లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులున్నారు. భూపాలన్ తండ్రి సెంథిల్‌కుమార్ విరుదునగర్ జిల్లా సాత్తూర్‌లో ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నారు. తంగప్రియ వివాహ సమయంలో పుట్టింటి వారు 60 సవర్ల బంగారు నగలు, వెండి వస్తువులు, ద్విచక్రవాహనం మొదలైన వాటిని కట్నంగా ఇచ్చారు. ఇదిలా ఉండగా గత కొన్ని నెలలుగా భూపాలన్, అత్త విజయ, భూపాలన్ సోదరి అనిత తదితరులు తంగప్రియను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కొత్త ఇల్లు కొనుగోలు చేసేందుకు పుట్టింటి నుంచి డబ్బులు తీసుకురావాలని కొట్టారు. అదనపు కట్నం తీసుకురాకుంటే చంపి, మరో పెళ్లి చేసుకుంటానని భర్త బెదిరించాడు. తీవ్రంగా గాయపడిన తంగప్రియ మదురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భూపాలన్, మామ సెంథిల్‌కుమార్, అత్త విజయ, అనితలపై శుక్రవారం పోలీసులు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తి అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెంగల్పట్టుకి చెందిన 40 ఏళ్ల మహిళ చెన్నై మధురవాయల్‌లోని ఓ ప్రైవేటు గార్డెన్‌లో కుటుంబంతో జీవిస్తోంది. ఆమె భర్త గార్డెన్‌లో పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా మహిళ గురువారం తెల్లవారుజామున ఇంటి బయటకు వచ్చింది. అప్పుడు అక్కడున్న ఓ వ్యక్తి ఆమెను అడ్డుకుని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఆమె పెద్దగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆనందన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

ఆనందన్

కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఇద్దరు...

ప్యారిస్: చెన్నై అన్నానగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మారియప్పన్ బుధవారం రాత్రి అన్నానగర్ మొదటి అవెన్యూ ప్రాంతంలోని టాస్మాక్ మద్యం దుకాణం వద్ద గస్తీ నిర్వహించారు. అప్పుడు ఇద్దరు వ్యక్తులు గొడవపడటాన్ని చూసిన మారియప్పన్ వారిని అక్కడి నుంచి వెళ్లిపొమ్మని చెప్పాడు. దీంతో వారిద్దరు కలిసి మారియప్పన్‌ని అసభ్య పదజాలంతో దూషించి కిందకు నెట్టేసి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి అభిలాష్, అజయ్‌కుమార్‌లను అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరిని కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కి తరలించినట్లు పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ప్రేమించాలని యువతిని వేధించిన జిమ్ ట్రైనర్...

ప్యారిస్: చెన్నై వెస్ట్ మాంబలంకి చెందిన 28 ఏళ్ల యవతి ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తోంది. ఆమె అశోక్‌నగర్‌లో ఉన్న ఓ జిమ్‌లో చేరింది. అక్కడ ట్రైనర్ రాజ్‌కుమార్ తనను ప్రేమించాలని ఆమెను వేధిస్తున్నట్లు పోలీసులకి ఫిర్యాదు చేసింది. అదేవిధంగా తనతో స్నేహంగా ఉంటూ అప్పుడప్పుడు అవసరం ఉందని రూ.1.10 లక్షలు వరకు నగదు తీసుకున్నాడని తెలిపారు. తనను ప్రేమించాలని వేధిస్తుండటంతో మాట్లాడడం మానేశానని, దీంతో తన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రాజ్‌కుమార్‌ని అరెస్టు చేశారు. అతని నుంచి రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

రూ.4.5 కోట్ల మోసానికి పాల్పడి పరారైన నిందితుడు...

కోయంబత్తూరు: కోయంబత్తూరు అన్నూర్ వద్ద పిళైయప్పంపాళైయానికి చెందిన శక్తివేల్ స్థానికంగా ప్రైవేటు మిల్లు నడుపుతున్నాడు. ఇక్కడ తయారుచేసే దుస్తులను ముంబైకి చెందిన భరత్‌కుమార్ మాండిత్ కొనుగోలు చేస్తుంటాడు. 2022లో రూ.6 కోట్లకు వస్త్రాలు తీసుకుని రూ.1.5 కోట్లు మాత్రమే ఇచ్చాడు. మిగిలిన నగదు విషయమై శక్తివేల్, మిల్లు నిర్వాహకులు అడిగితే సరైన సమాధానం ఇవ్వలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో శక్తివేల్ కోయంబత్తూరు జిల్లా క్రైమ్ విభాగ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్న విషయం తెలిసిన భరత్‌కుమార్ మాండిత్ పరారీలో ఉన్నాడు. ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసు జారీ చేశారు. ముంబై విమానాశ్రయానికి వచ్చిన భరత్‌కుమార్ మాండిత్‌ను పోలీసులు పట్టుకున్నారు. సమాచారం మేరకు కోయంబత్తూరు జిల్లా క్రైమ్ పోలీసులు ముంబైకి చేరుకుని భరత్‌కుమార్ మాండిత్‌ను అరెస్టు చేశారు. కోయంబత్తూరు ఆరో మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచి కోయంబత్తూరు సెంట్రల్ జైలుకు తరలించారు.

భరత్‌కుమార్ మాండిత్

మహిళపై దాడి కేసులో నలుగురు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం వళుదిలంబేడుకు చెందిన సరస్వతి గృహిణి. ఈమెకు రాజపాళ్యానికి చెందిన సునీల్ అనే వ్యక్తి కుటుంబంతో అప్పు వ్యవహారంలో పాతకక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో గురువారం రాత్రి సునీల్ తన సోదరులు ప్రతాప్, అభినేష్, బంధువు మురళితో కలిసి సరస్వతిపై దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గుమ్మిడిపూండి పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులు నలుగురిని శుక్రవారం అరెస్టు చేశారు.

లంచం తీసుకున్న దేవదాయశాఖ అధికారిణి...

కోయంబత్తూరు: కోయంబత్తూరు జిల్లా సూలూరు పాప్పంపట్టి ప్రాంతంలోని ఓ ఆలయం నిర్వహణ విషయంలో సురేష్‌కుమార్ అనే వ్యక్తికి అనుకూలంగా వ్యవహరించడానికి దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఇంద్ర లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మొదట రూ.3 లక్షలు డిమాండ్ చేసి చివరకు రూ.1.5 లక్షలకు ఒప్పుకుంది. ఆ నగదును నేరుగా చేతికి ఇవ్వకుండా తన బ్యాగులో ఉంచమని సురేష్‌కుమార్‌కి చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ముందుగానే సమాచారం అందిన అవినీతి నిరోధక శాఖ అధికారులు నిఘా ఉంచారు. సురేష్‌కుమార్ నుంచి నగదు తీసుకుంటున్న ఇంద్రను శుక్రవారం అరెస్టు చేసిన అధికారులు రూ.1.5లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన ఇంద్ర

హంతకుడికి జీవిత ఖైదు

మండ్య, న్యూస్‌టుడే: నగల కోసం మహిళను హత్య చేసిన తమిళనాడులోని కోయంబత్తూరు సమీపంలోని పెరియనాయకనపాళ్యకు చెందిన ఆనంద, అతని భార్య ఆనందిలకు మండ్య జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. కూలి పనుల కోసం వచ్చి, మళవళ్లిలో ఉంటున్న సమయంలో వారికి స్థానికురాలు ఆరోగ్యమేరితో పరిచయమైంది. కబ్బాళమ్మ దేవాలయానికి వెళ్లివద్దామని ఆమెను 2012 మే 26న తీసుకువెళ్లిన వారు, దారి మధ్యలో మద్యం తాగించారు. ఆమె మత్తులో ఉన్నప్పుడు గొంతు నులిమి హత్య చేసి, బాధితురాలి ఒంటిపై ఆభరణాలతో పరారయ్యారు. హలగూరు ఠాణా పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి హంతకులను అరెస్టు చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జేఎస్ సుబ్రహ్మణ్య శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని సంబంధిత అధికారులు శుక్రవారం ప్రకటించారు. నిందితులకు వ్యతిరేకంగా ప్రభుత్వ న్యాయవాది జి.వెంకట లక్ష్మమ్మ వాదనలు వినిపించారు.

భాజపా నినాదాన్ని తమిళులు ఆమోదించరు: సెల్వ పెరుంతగై

చెన్నై, న్యూస్‌టుడే: భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ నినాదాన్ని తమిళులు ఆమోదించరని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తెలిపారు. ముఖ్యమంత్రి స్టాలిన్‌ను ఆయన శుక్రవారం కలిసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడారు. కామరాజర్ వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టామని, దీనిపై అన్నామలై బాధపడాల్సిన అవసరం లేదన్నారు. అన్నామలై స్వీకరించిన సిద్ధాంతవాదులే దిల్లీలో నాడు కామరాజర్‌ను సజీవదహనం చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. వారే నేడు కామరాజర్‌కు జయంతి, వర్ధంతిని నిర్వహిస్తున్నారని విమర్శించారు.

పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

గుమ్మిడిపూండిలో 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలో 'ఉంగళుడన్ స్టాలిన్' శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షత వహించారు. 21 శాఖల అధికారులు పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, వృద్ధాప్య పింఛను తదితరాలు కోరుతూ 500 మందికి పైగా వినతులు అందజేశారు. వీటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఆరోగ్యశాఖ తరఫున గర్భిణులకు పౌష్టికాహార కిట్‌లను అందజేశారు.

పంచాయతీ యూనియన్ సమావేశం

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా నెమిలి పంచాయతీ యూనియన్ కౌన్సిలర్ల సమావేశం శుక్రవారం జరిగింది. యూనియన్ అధ్యక్షుడు వడివేలు నేతృత్వంలో జరిగిన సమావేశంలో బీడీవో గిరిజ, ఉపాధ్యక్షుడు దీనదయాళన్, 25 మంది కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

అటవీశాఖ తరఫున మొక్కల పంపిణీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా అటవీ శాఖ తరఫున రైతుల ప్రయోజనం కోసం ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నారు. రైతులు వాటిని పొంది లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. సిల్వర్ ఓక్, సోలై ట్రీ, నావల్, విక్కీ, కోళి, కిలింజి, షెన్బగం, మోప్పియా తదితర మొక్కలను అందజేస్తున్నారు. అవసరమైనవారు ఆధార్ కార్డు నకలు, భూమి పట్టా నకళ్లతో వీసీ కాలనీలోని ఊటీ నార్త్ అటవీ సర్కిల్ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా అటవీశాఖ అధికారులు సూచించారు.

ఎర్రచందనం దుంగల స్వాధీనం

ఏడుగురు కూలీల అరెస్టు

కల్లూరు, న్యూస్‌టుడే: వాహనం సహా ఎర్రచందనం దుంగలు, ఏడుగురు కూలీలను అరెస్టు చేసిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు ఘాట్ రోడ్డు కొమ్మిరెడ్డిగారిపల్లె మలుపు వద్ద జరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరు డివిజన్ అటవీశాఖ అధికారి గురు ప్రభాకర్, ఆ శాఖ రేంజ్ అధికారి ఎస్.చంద్రశేఖర్ వివరాల మేరకు... ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం వేకువజామున కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా... ఓ వాహనం వేగంగా వచ్చింది. అటవీ అధికారులను గమనించి కల్లూరు ఘాట్ రోడ్డు వైపు వెళ్లింది. వాహనాన్ని వెంబడించి కొమ్మిరెడ్డిగారిపల్లె వద్ద అడ్డుకుని అందులో 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని.. తమిళనాడులోని కళ్లకురిచ్చి జిల్లా కుళవరామ్‌మలైకు చెందిన ఏడుగురు కూలీలను అరెస్టు చేశారు. దుంగల విలువ రూ.20 లక్షలు ఉంటుందని తెలిపారు.

విశ్రాంత రైల్వే అధికారి ఇంట్లో చోరీ

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై నుంగంబాక్కం వేల్స్ గార్డెన్ రోడ్డులోని అపార్ట్‌మెంట్‌లో విశ్రాంత రైల్వే అధికారి వెంకటాచలం నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఆయన ఇంట్లోని బీరువాలో ఉన్న రూ.కోటి నగదు, బంగారు గాజులు చోరీకి గురైనట్లు శుక్రవారం థౌజండ్‌లైట్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనాస్థలిలో దర్యాప్తు చేశారు. చోరీ జరిగినట్లు ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదు. దీంతో ఇంట్లో వారే చోరీ చేసి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ఈ-సిగరెట్లు స్వాధీనం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయంలో 'ఫారిన్ పోస్ట్ ఆఫీస్(ఎఫ్‌పీఓ)' నుంచి అక్రమంగా తరలిస్తున్న ఈ-సిగరెట్లను చెన్నై ఎయిర్ కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విమానాశ్రయంలో బుధవారం అధికారులు పార్సిళ్లను స్కానింగ్ చేస్తుండగా మలేషియా నుంచి వచ్చిన మూడు పార్సిళ్లపై అనుమానం కలిగింది. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి దుస్తులు తగిలించే హ్యాంగర్లు, వస్త్రాల మధ్య 29 కిలోల ఈ-సిగరెట్లను గుర్తించారు. 'ఈఎల్ఎఫ్‌బీఏఆర్' బ్రాండ్‌కు చెందిన రూ.23 లక్షల విలువైన 998 ఈ-సిగరెట్లను ఫారిన్ పోస్టాఫీసు ద్వారా అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించగా స్వాధీనం చేసుకుని తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

చొరవ చూపితే.. చకచకా ప్రగతి

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు.. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పట్టాలెక్కిస్తున్నారు. ఏడాదిలోనే హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) లైనింగ్, విస్తరణ చేసి.. కుప్పానికి కృష్ణా జలాలు తెప్పిస్తున్నారు.

ప్రతిపాదనలకు సీఎం ఆమోదిస్తే అభివృద్ధి పరుగులు

కబ్జాదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తేనే దారిలోకి

కష్టాల్లో ఉన్న మామిడి రైతులకు ప్రభుత్వమే కిలోకు రూ.4 చొప్పున అదనంగా చెల్లించి ఆదుకుంది. కృష్ణపట్నం పారిశ్రామిక నగరం (క్రిస్ సిటీ)లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేసింది. ఇదేవిధంగా ఎంఎస్‌ఎంఈలకు రాయితీలు, తిరుపతి స్మార్ట్ సిటీ పనుల పూర్తి, నిండ్రలోని చెరకు రైతులకు చేయూతనివ్వాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జగన్ పాలనలో రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీలో 30 ఎకరాల ప్రభుత్వ, చెరువు భూములను నాటి ప్రజాప్రతినిధి, అనుచరులు కొట్టేశారు. రేణిగుంట తహసీల్దారు కార్యాలయం వెనుక పది ఎకరాల భూమినీ అన్యాక్రాంతం చేశారు. శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లోనూ వైకాపా నేతలు ప్లాట్లు అమ్ముకున్నారు. ఏర్పేడు, తొట్టంబేడులోనూ విలువైన భూములు ఆరగించారు. గుడిపాల మండలం నారగల్లులో దాదాపు 200 ఎకరాల పశువుల మేత భూమి కబ్జాకు గురైంది. వీటన్నింటినీ స్వాధీనం చేసుకోవాలి.

విలువైన భూములు కొట్టేసినా



పర్యాటకానికి ఊపిరిలూదితే..

తిరుపతి జిల్లాలో పారిశ్రామిక రంగం తర్వాత పర్యాటకం నుంచే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఇప్పటికే ప్రతిపాదించిన తూపిలిపాలెం, మల్లెమడుగు, తలకోన, మామండూరు ప్రాంతాల్లో భూములు గుర్తించడంతోనే సరిపెట్టారు. వీటికి ప్రభుత్వపరంగా సహకారం అందించి ప్రైవేటు వ్యక్తులు పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సాహం అందించాలి. చిత్తూరు జిల్లాలో పులిగుండు, మల్లప్పకొండ, ననియాల, కైగల్‌ను అభివృద్ధి చేయాలి.

స్మార్ట్‌సిటీకి చేయూతనందిస్తే..

2016లో తెదేపా హయాంలో తిరుపతి స్మార్ట్ సిటీ పనులు మొదలయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.500 కోట్లు, స్థానిక సంస్థ నుంచి రూ.1,093 కోట్లు విడుదల చేయాలి. వైకాపా పాలనలో రాష్ట్ర వాటా జమ చేయలేదు. ఈ ఏడాది జూన్‌తో స్మార్ సిటీ పథకం నిలిచిపోయింది. అసంపూర్తి పనులకు కూటమి సర్కార్ చేయూతనందించాలి. డబ్బులొస్తే సమీకృత భవన నిర్మాణం, మల్టీ లెవల్ కారు పార్కింగ్ వంటి ప్రాజెక్టు పనులు కదులుతాయి.

చెరకు బకాయిలు విడుదలయ్యేలా..

నిండ్రలోని నేటమ్స్ షుగర్స్ చెరకు రైతులకు రూ.36 కోట్ల బకాయిలు విడుదల చేయాలి. రెవెన్యూ రికవరీ (ఆర్‌ఆర్) యాక్టు ప్రయోగించి అన్నదాతలకు ఈ మొత్తం చెల్లిస్తామని ప్రకటించినా ఆచరణలోకి రాలేదు. న్యాయపరమైన ఇబ్బందులు తొలగించాలి.

ఎంఎస్‌ఎంఈలకు రాయితీలెప్పుడు?

ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఈల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వం నుంచి త్వరగా రాయితీలు ఇస్తే ఔత్సాహికులు ముందుకొస్తారు. తిరుపతి జిల్లాలో రూ.1.15 కోట్లు, చిత్తూరు జిల్లాలో రూ.కోటి సబ్సిడీ రావాలి. పీపీపీ విధానంలో విజయపురం మండలం కోసలనగరం పారిశ్రామిక పార్కు అభివృద్ధిపై శ్రద్ధ తీసుకుంటే అనతికాలంలోనే పెట్టుబడులొస్తాయి.

అలిపిరిలో బేస్ క్యాంప్‌నకు ఆటంకాలు

తిరుమలలో రద్దీ తగ్గించేందుకు అలిపిరిలో బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. భూములు కూడా గుర్తించినా వాటిని ముంతాజ్, దేవలోక్ ప్రాజెక్టులకు కేటాయించారు. దీంతో ఈ ప్రాజెక్టుకు ఆటంకాలు ఎదురయ్యాయి. రద్దు చేసిన భూములనే అలిపిరి బేస్ క్యాంప్‌కు ఇస్తే కొండపై వసతికి ఇబ్బంది ఉండదు.

రైల్వేస్టేషన్‌లో తనిఖీ.. తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వేస్టేషన్‌ను గుంతకల్ డివిజన్ రైల్వే భద్రతా దళం డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆకాష్ కుమార్ జైస్వాల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఇటీవల యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ఆరా తీశారు.

తిరుచ్చిపై శ్రీపద్మావతీదేవి

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.

WANTED SAFETY OFFICERS FOR A SEAFOOD PROCESSING PLANT

COMPANY NAME - ROYALE MARINE IMPEX PVT LTD
Kavurivaripalem, Chirala Mandal, Bapatla District - 523166

Qualification:
Degree or Diploma in Engineering (Preferably Industrial Safety)
1 Year regular diploma in industrial safety
2+ Years relevant experience

SALARY AS PER INDUSTRY STANDARDS

Contact: 7680903360, 7680903366
email: humanresources@royalemarineimpex.com

వంతెన అనుసంధానానికి రాజకీయ గ్రహణం

అసంపూర్తిగా వంతెన ◆ పాలమంగళం (ఉత్తరం)లో నిచ్చెన ఎక్కి వెళ్తున్న గ్రామస్థులు

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక నాయకుల ఆధిపత్య పోరు, వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి నారాయణవనం మండలం పాలమంగళం (ఉత్తరం) గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షాలొస్తే రాకపోకలు సాగించలేక చిన్నపాటి ఇనుప నిచ్చెనపై సాహసం చేస్తున్నారు. పాలమంగళం ఉత్తరం నుంచి పాలమంగళం దక్షిణం, మండలకేంద్రానికి చేరుకోవడానికి మధ్యలో అరుణానది ప్రవహిస్తోంది. పాత వంతెన శిథిలం కావడంతో 12 ఏళ్ల కిందట నాటి ప్రభుత్వం కొత్త వంతెన నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేయగా పనులు పూర్తి చేశారు. వారధి అనుసంధానానికి అవసరమైన భూమి సేకరణకు పరిహారం అందకపోవడంతో సదరు భూమి యజమానులు అనుసంధాన పనులు అడ్డుకున్నారు. వైకాపా హయాంలో ఎమ్మెల్యే స్పందించి ఒప్పించినా స్థానిక నాయకులు అడ్డుపడటంతో పనులు సాగలేదు. దీంతో బాధితులు పరిహారం చాలడం లేదని కోర్టుకు వెళ్లారు. దీనిపై సీఎం దృష్టి సారిస్తే దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

తల్లికి వందనానికి 300 మంది దూరం

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు మండలం తిక్కవరం ఉన్నత పాఠశాలలో చదువుతున్న దాదాపు 300 మంది విద్యార్థుల్లో ఏ ఒక్కరికీ తల్లికి వందనం పథకం కింద నగదు జమకాలేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ క్రమంలో వారు ఉపాధ్యాయుల సహకారంతో సమీప సచివాలయాల్లో వినతులు సమర్పించారు. రెండో విడతలోనైనా నగదు జమ అవుతుందని ఎదురు చూసినా ఫలితం లేదు. దీనిపై ప్రధానోపాధ్యాయుడు పీవీ రమణను వివరణ కోరగా విద్యార్థుల తల్లుల ఆధార్‌కార్డులోని 12 నంబర్లు బదులు అంకె 9 నమోదైనట్లు తెలిసిందన్నారు. అందరికీ న్యాయం జరిగేలా తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.



(c) eenadu

సైన్స్ సెంటర్‌లో ఉపగ్రహ రూపకల్పనపై శిక్షణ

తిరుపతి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా చెన్నైకు చెందిన స్పేస్ కిడ్జ్ సహకారంతో రెండు రోజుల పాటు ఉపగ్రహ రూపకల్పనపై తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు కార్యశాల నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి రోజు గురువారం ఖగోళశాస్త్రం, ఉపగ్రహాల సంచారంపై అవగాహన, నీటి రాకెట్ ప్రయోగ కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజైన శుక్రవారం డేటా సేకరణ, స్మార్ట్ ఉపగ్రహాల అసెంబుల్, కోడింగ్ చేయడంపై శిక్షణ ఇచ్చారు. మానవుడు చంద్రుడిపై దిగిన సందర్భాన్ని, ప్రవేశపెట్టిన ఉపగ్రహాల వివరాలను విద్యార్థులకు వివరించారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)

ఆవిష్కరణలకు సిద్ధం

● ఐఐటీ వేదికగా ఇన్నోవేషన్ హబ్ ● నేడు ప్రారంభించనున్న సీఎం

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక విజ్ఞానానికి తగ్గట్టుగా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పర్యావరణ పరిరక్షణ, సమాజ హితమైన కొత్త ఆవిష్కరణలకు వీలుగా వీటిని అభివృద్ధి పరచాలని నిర్ణయించింది. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలతో నవీన ఆవిష్కరణలకు రూపకల్పన చేసేలా వీటిని సిద్ధం చేయాలన్నది లక్ష్యం. అందుకు వీలుగా రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)ల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇందులో ప్రధాన కేంద్రం అమరావతితో పాటు విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఎన్టీఆర్ జిల్లా, తిరుపతి, అనంతపురం జిల్లాల్లోనూ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని 2024-29 వ్యవధిలో అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ సంకల్పం.

ఐఐటీలో ఏర్పాటు..

ఏర్పేడులోని తిరుపతి ఐఐటీలో ఏర్పాటు చేసిన రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను శనివారం సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ వెంకటేశ్వర్ నేతృత్వంలో అన్ని శాఖల అధికారులు, ఐఐటీ ఆచార్యులు ఏర్పాట్లల్లో తలమునకలయ్యారు. ప్రధానంగా విస్తరిస్తున్న సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులకు శిక్షణ, విద్యార్థులు, ఆచార్యులు సంయుక్త భాగస్వామ్యంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం తాత్కాలిక భవనాల్లో ఏర్పాటు చేసిన రానున్న రోజుల్లో ఇందుకోసం ప్రత్యేకించి ఐదు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఐఐటీకి అప్పగించింది. అలాగే కేంద్రాన్ని మరింత విస్తృతంగా సేవలందించేలా అభివృద్ధి పరచనుంది.

రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్

నవ్యత.. నవీకరణ..: సాంకేతిక పురోభివృద్ధిని అందిపుచ్చుకునేలా ఇన్నోవేషన్ హబ్‌లను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. రాష్ట్రాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు వీలుగా ఈ హబ్‌లు పనిచేస్తాయి. తాజా మార్పులకు తగ్గట్టుగా నూతన ఆవిష్కరణలకు సంబంధించి శిక్షణ అందిస్తారు. వీటిల్లో అధికారులతో పాటు పారిశ్రామిక నిపుణులు సభ్యులుగా నియమించనున్నారు. తద్వారా సాంకేతిక విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులను ఆయా పరిశ్రమల పరిజ్ఞానాన్ని పెంచడంలో ఈ హబ్‌లు ప్రధాన పాత్ర పోషించనున్నట్లు సాంకేతిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడే ఇన్నోవేషన్ హబ్ ఇక్కడికి రావడం ఎంతో శుభపరిణామమని ఐఐటీ డైరెక్టర్ ఆచార్యులు కె.సత్యనారాయణ అన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, జులై 19న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

ఈ ఆషాఢంలో ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్న వారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆఫర్ జులై 24వ తేదీ వరకు వర్తిస్తుంది.

మరిన్ని వివరాలకు 91547 72006 80080 02165 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శ్రీవారి సేవలో కర్ణాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శుక్రవారం తెల్లవారుజామున అభిషేక సేవలో కర్ణాటక హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వి.కామేశ్వరరావు దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారిని కూడా జస్టిస్ కామేశ్వరరావు దర్శించుకున్నారు.

ఆలయం ఎదుట జస్టిస్ కామేశ్వరరావు తదితరులు

డాక్టర్ శశికాంత్‌పై క్రమశిక్షణ చర్యలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శవ పరీక్ష నివేదికలో లోపాలకు కారణమైన ఎస్వీఎంసీ ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ శశికాంత్‌పై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. మూడు వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ల జరిమానా విధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చింది. నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించే సమయంలో ఓ మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించి... లోపాలతో నివేదిక సమర్పించినట్లు ఆ కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం విచారణాధికారిని నియమించి దర్యాప్తు జరిపింది. నివేదికలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం ఆ మేరకు నిర్ణయం తీసుకుంది.

నీటి ప్రవాహం.. ప్రమాదకర ప్రయాణం

మంగళం-శెట్టిపల్లె మార్గంలో కల్వర్టు వద్ద నీటి ప్రవాహంలో జనం ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. నూతనంగా కల్వర్టును నిర్మిస్తున్న కారణంగా వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం అమాంతం పెరిగిపోయింది. తాత్కాలిక రోడ్డు పైనుంచి నీరు ప్రవహిస్తున్న కారణంగా వాహనాలు, బాటసారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

- న్యూస్‌టుడే, తిరుపతి(మంగళం)

భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని పాత భవనాలను భక్తుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ఉపయోగంలోకి తీసుకురావాలని తితిదే ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో నిరుపయోగంగా ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ భవనాన్ని శుక్రవారం తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరితో కలిసి పరిశీలించారు. ముందుగా హెచ్‌వీడీసీ, బాలాజీ నిలయం, తిరుమల మందిరం (ఆంప్రో రెస్ట్ హౌస్) విశ్రాంతి భవనాలను పరిశీలించారు.

డీఈఈ సెట్ కౌన్సెలింగ్‌కు 13మంది హాజరు

కార్వేటినగరం: డీఈఈ సెట్ కౌన్సెలింగ్‌కు 13మంది హాజరయ్యారని డీఈవో వరలక్ష్మి తెలిపారు. స్థానిక డైట్‌లో డీఈఈ కోర్సులో ప్రవేశానికి సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల అసలు ధ్రువపత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఎంపికైన వారు ఆయా కళాశాలల్లో చేరడానికి అలాట్‌మెంట్ పత్రాలు అందజేశామని, కార్వేటినగరం ప్రభుత్వ డైట్‌లో తెలుగు మాధ్యమంలో ఐదుగురికి, ఆంగ్ల మాధ్యమంలో నలుగురికి, ప్రైవేటు డీఈడీ కళాశాలలో ఇద్దరికి అనుమతి ధ్రువపత్రాలు ఇచ్చామన్నారు.

శాకంబరిగా చెంగాళమ్మ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఆంధ్ర, తమిళ భక్తుల ఆరాధ్య దైవమై సూళ్లూరుపేటలో వెలసిన చెంగాళమ్మ పరమేశ్వరిదేవికి ఆషాఢ మాసం బహుళ అష్టమి సందర్భంగా శుక్రవారం శాకంబరి అలంకరణ చేశారు. ఆలయ ఆవరణలో రకరకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో పందిళ్లు వేసి సుందరంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శాకంబరి అలంకారానికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి భక్తబృందం, సేవా సమితి మహిళలు అమ్మణ్ణికి సారె అందించారు. పెంచలకోన ఆలయ మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ, తెదేపా నేతలు టి.సుధాకర్‌రెడ్డి, ఎ.రమేష్, పెరుమాళ్ పాల్గొన్నారు.

అంతరాలయం ముందు అలంకరణ

దశకంఠుడిపై.. షణ్ముకుని రాజసం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కుమారస్వామి దశకంఠునిపై కొలువుదీరారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ వళ్లీ దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి రావణుడిపై ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ విశేషోత్సవాన్ని సందర్శించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

రావణుడిపై కొలువుదీరిన కుమారస్వామి

సీఎం పర్యటనలో అలసత్వం వద్దు

తిరుపతి (నేరవిభాగం, తితిదే), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. శుక్రవారం పోలీసు కవాతు మైదానంలో ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. సీఎం పర్యటన నిమిత్తం నలుగురు అదనపు ఎస్పీల పర్యవేక్షణలో పది మంది డీఎస్పీలు, 41 మంది సీఐలు, 288 హెచ్‌సీలు, 490 కానిస్టేబుల్, 86 మహిళా పోలీసులు, 153 హోంగార్డులు విధులు నిర్వహిస్తారు. ● తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామి ఆలయానికి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న నేపథ్యంలో ఆలయంలో ఏర్పాట్లను తితిదే ఈవో శ్యామలరావు, కలెక్టర్ వెంకటేశ్వర్ శుక్రవారం వేర్వేరుగా పరిశీలించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్, క్యూలైన్లు, పాదరక్షలు భద్రపరచు కౌంటర్లు, పుష్కరిణి, జలపాతాన్ని ఈవో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

దేశ భవిష్యత్‌కు ఆశాకిరణం ఎర్రజెండానే

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: దేశ భవిష్యత్‌కు ఆశాకిరణం ఎర్రజెండాయే అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. పేరుకు డబుల్‌ఇంజిన్ అంటూ డబుల్ అప్పులే అని, రానున్న కాలంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులంతా ఏకమై భాజపాని నిలువరిస్తాయని చెప్పారు. నగరంలో శుక్రవారం సీపీఐ 14వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. బహిరంగ సభకు ముందుగా కాటన్‌మిల్లు నుంచి క్రిష్టారెడ్డి కాలనీ వరకు ఎర్రజెండాలు చేతపట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. సభ ప్రారంభంలో ఎర్రజెండా ఆవిష్కరించి, అమర వీరుడు కృష్ణారెడ్డి స్తూపానికి నివాళి అర్పించారు. ఆగస్టు 5న మరో విద్యుత్తు పోరాటానికి పిలుపునిస్తున్నట్టు చెప్పారు. నాయకులు పెంచలయ్య, రాధాకృష్ణ, కత్తి రవి, నదియా, ఎన్‌డీ రవి, శివ, రాజా, రామకృష్ణ, పద్మనాభరెడ్డి, ప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీలో సీపీఐ నాయకులు

మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో

ఆషాఢం డిస్కౌంట్ సేల్

916 KDM BIS హాల్‌మార్క్

అన్ని బంగారు ఆభరణములపై తరుగు కేవలం

4.99%

916 KDM BIS హాల్‌మార్క్

రాళ్ల ఆభరణాలపై తరుగు, కూలీలు, రాళ్ల ఛార్జీలు లేకుండా పొందే సువర్ణ అవకాశం.

వెండి వస్తువులపై తరుగు కూలీలు లేవు.

ప్రతి ఆదివారం షాపు తెరచి ఉండును.

కాకర్లవారివీధి, చిన్నబజార్, నెల్లూరు.

Cell: 9393 770 990, Ph: 0861-2327549

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్

● రూ.6.13 కోట్ల సరకు విక్రయాల నిలిపివేత

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విజిలెన్స్ దృష్టి సారించింది. తిరుపతి ప్రాంతీయ విజిలెన్స్ నిఘా అధికారి కరీముల్లా షరీఫ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఐదు రోజుల్లో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని సుమారు 50 ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. విక్రయించకూడని ఎరువులు, పురుగు మందులు, రికార్డుల్లో పొందుపరచని ఎరువులు, తక్కువగా విక్రయ నమోదులను గుర్తించారు. బిల్లులు సరిలేని రూ.6.13 కోట్ల సరకు విక్రయాలు నిలిపివేశారు. దానికి సంబంధించిన రికార్డులు సమర్పించి అనుమతులు పొందాలన్నారు. విజిలెన్స్ అధికారులు వెంకటరవి, నరసింహారావు, వ్యవసాయ శాఖ అధికారులు ధనంజయరెడ్డి, ఆంజనేయ పాల్గొన్నారు.

విక్రయాలను పరిశీలిస్తున్న అధికారులు

రూ.1.80 కోట్ల సిగరెట్ల కాల్చివేత

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: సరైన పత్రాలు లేకుండా అక్రమంగా కంటైనర్‌లో తరలిస్తున్న రూ.1.80 కోట్ల విలువైన సిగరెట్లను 2023 డిసెంబరులో విజిలెన్స్ అధికారులు పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. వీటి వినియోగానికి కాలపరిమితి దాటిపోవడంతో సూళ్లూరుపేట కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం ఏకొల్లు చెరువు ప్రాంతంలో తిరుపతి ఆహార భద్రత అధికారి సమక్షంలో సిగరెట్ల పెట్టెలను గుట్టగా పోసి కాల్చేశారు. స్థానిక ఎస్సై అజయ్, వీఆర్వో భార్గవ్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంటల్లో కాలిపోతున్న సిగరెట్ల పెట్టెలు

ఎమ్మెల్యే పులివర్తి నానికి మాతృవియోగం

పాకాల, న్యూస్‌టుడే: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి లక్ష్మీభారతి(84) చిత్తూరులోని వారి స్వగృహంలో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కన్నుమూశారు. ఆమె పార్థివదేహాన్ని మధ్యాహ్నం స్వగ్రామమైన పాకాల మండలం పులివర్తివారిపల్లికి తీసుకొచ్చారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, వీఎం థామస్, ఆరణి శ్రీనివాసులు, తుడా అధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆమెకు నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాని, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివర్తివారిపల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు.

లక్ష్మీభారతి (పాతచిత్రం)

నివాళి అర్పిస్తున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే నాని

పోలీసుల అదుపులో ఎర్రచందనం ముఠా

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి నుంచి తడ మీదుగా తమిళనాడుకు ఓ మినీ లారీలో ఎర్రచందనం దుంగలు తరలిస్తుండగా వరదయ్యపాళెం పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు సభ్యులు, పది దుంగలతో వాహనంలో పారిపోతున్నారన్న సమాచారంతో పోలీసులు మాటువేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్, మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎర్రచందనం ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

EENADU Classifieds

EDUCATION

LAST CHANCE: 10TH, INTER, DIRECT DEGREE (DISC) BA, B.Com, B.SC, BBA, BCA, B.TECH, DIPLOMA, MA, M.Com, MBA, MCA REGULAR / LATERAL ENTRY. ☎ 93812 87629.

FINANCIAL SERVICES

MARRIAGE SERVICES

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

HOUSE FOR SALE

GENERAL

Building for sale: 33 ankanams G+1, Near Hero Honda showroom, Renigunta Road, Tirupati. Ph.no.95388 63401, 89195 18253.

LEASE/ RENT

GENERAL

RENTAL: Space Available for COMMERCIAL GODOWN 2800sft (80x34) Fire Extinguisher & CCTV Supervision Available. Near Standard Firework, Flipkart Mart Backside, Near Old EENADU Press, Bismillah Nagar, Renigunta if Interested Please Call: ☎ 90523 98044.

TO LET

JOBS

WANTED: Front Office Executive to Work at Partha Dental Tirupati, Qual: Any Degree with Computer Knowledge. ☎ 95501 39755, 0877 - 2250105

AP Transco 400 KVSS Chittoor B.tech(EEE) / Diploma(EEE) OC-1, B.tech Electronics / Diploma Electronics OC-1, 400 KVSS, Chittoor S.Chandra Sekhar Cont: 9849018929.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు.. 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

(తెలుగు వర్గీకృత ప్రకటనలు చిన్న అక్షరాలలో ఉన్నందున చదవదగినంతగా లేవు)

అనుమానంతో తల్లి గొంతు నులిమి చంపాడు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: వివాహేతర సంబంధ అనుమానంతో తల్లి గొంతు నులిమి చంపేసిన ఉదంతమిది. అలిపిరి ఎస్ఐ నాగార్జున రెడ్డి వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండల మోటమల్లెల పంచాయతీకి చెందిన శారద(38)ను ఇరవై ఏళ్ల క్రితం తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం నల్లబులవారిపల్లెకు చెందిన సురేష్‌కిచ్చి వివాహం చేశారు. సురేష్ ఏడాది క్రితం జీవనాధారం కోసం కువైట్ వెళ్లాడు. వారి ఇద్దరు పిల్లలతో కలిసి శారద తిరుపతి గొల్లవానిగుంటలో అద్దెకు ఉంటోంది. ఆమె మారుతీ షోరూమ్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. పెద్ద కుమారుడు ధనుష్ కుమార్ ఇంటర్‌ను మధ్యలో ఆపేసి జులాయిగా తిరుగుతుంటాడు. స్నేహితులతో కలిసి మద్యం తాగుతూ ఎలాంటి పనులు చేయకుండా ఉంటాడు. తల్లి వివాహేతర సంబంధంపై కుమారుడికి అనుమానం ఉంది. గురువారం రాత్రి 10 గంటలకు మద్యం మత్తులో ఇంటికొచ్చిన కొడుకు ధనుష్‌కుమార్ తల్లితో గొడవపడ్డాడు. నీ పనుల వల్ల సమాజంలో తిరగలేకపోతున్నానని కొడుకు గొడవకు దిగగా. . ముందు ఏదైనా పని చేసి బతకమని తల్లి హెచ్చరించింది. ఆగ్రహించిన కుమారుడు తల్లి ముఖంపై కొట్టడంతో కిందపడిపోయింది. తర్వాత ఆమె గొంతు నులిమి చంపాడు. తల్లి మృతదేహంతో ఇంట్లో ఐదు గంటల పాటు ఉండి.. శుక్రవారం వేకువజామున 4 గంటలకు ఊర్లో ఉన్న అమ్మమ్మ పార్వతికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. సమాచారంతో అలిపిరి పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శారద (పాతచిత్రం)

పెట్రోల్ క్యాన్‌తో వాటర్‌ట్యాంక్ ఎక్కిన మహిళ

● అత్తారింటి వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: అత్తారింటి వేధింపుల నుంచి తనను కాపాడాలని త్రిష అనే మహిళ పెట్రోల్ క్యాన్‌తో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన ఘటన శుక్రవారం దుర్గసముద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమెకు సర్దిచెప్పడంతో కిందికి దిగింది. ఆమె మాట్లాడుతూ.. 'దుర్గసముద్రం గ్రామానికి చెందిన వెంకటేష్‌తో ఐదేళ్లకు ముందు నాకు వివాహమైంది. మాకు ఒక పాప, బాబు ఉన్నారు. ఆరు నెలల నుంచి భర్త వెంకటేష్ అదనపు కట్నం తేవాలని, లేకుంటే రెండో పెళ్లి చేసుకుంటానని వేధిస్తున్నాడు. అత్త, మామ, మరదల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. భరించలేక మా పుట్టిళ్లు చిత్తూరు జిల్లా పెనుమూరుకు వెళ్లి పోయి ముత్యాలరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాను. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. అత్తమామ, మరదల నుంచి నాకు ప్రాణహాని ఉంది. వారి నుంచి నన్ను, నా పిల్లలను కాపాడాలి. నాకు నా భర్త కావాలి. న్యాయం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు' అంటూ పోలీసు వాహనం ముందు భైఠాయించింది. పోలీసులు సర్దిచెప్పి ఇద్దరినీ స్టేషన్ రావాలని చెప్పి వెళ్లారు. పోలీసులను వివరణ కోరగా త్రిష ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. అత్తారింటి నుంచి నగదు, బంగారు కావాలి అని త్రిష అడుగుతోంది. న్యాయస్థానంలో ఈ సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉందన్నారు. కుటుంబంలో వివాదానికి నగదు లావాదేవీలే కారణమని స్థానికులు చెబుతున్నారు.

వాటర్ ట్యాంక్ ఎక్కుతున్న త్రిష

అన్యమత ప్రార్థనల్లో మరో తితిదే ఉద్యోగి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తితిదే విద్యుత్ శాఖ విభాగంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న కన్నిగ తరచూ చర్చిలకు వెళ్తూ.. అన్యమత ప్రార్థనల్లో పాల్గొంటోందంటూ తిరు క్షేత్రాల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ శుక్రవారం తితిదే అధికారులకు ఫిర్యాదు చేశారు. గత ఆదివారం మహిళా యూనివర్సిటీ సమీపంలో ఉన్న చర్చిలో ఆమె పాల్గొని చిన్న పిల్లలకు బైబిల్, ప్రార్థన పుస్తకాలు పంచిపెట్టి బోధనలు చేసిందని వీడియో ఆధారంగా ఓంకార్ ఆరోపించారు.

చర్చిలో తితిదే ఏఈ కన్నిగ

టౌన్ బ్యాంకు ఎండీని సాగనంపేందుకు పాలకవర్గం కుట్ర!

తిరుపతి(గాంధీరోడ్డు): తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) శివకుమార్‌రెడ్డిని సాగనంపేందుకు పాలకవర్గం కుట్ర చేస్తోందన్న ఆరోపణలున్నాయి. పాలకవర్గం చేసిన కుంభకోణంలో ఇరికించేందుకు పక్కా ప్రణాళికతో వారు ఉండగా.. ఉద్యోగులు ఎండీకి అండగా నిలవడం చర్చనీయాశమైంది. ప్రస్తుత వైకాపా పాలకవర్గం ఎన్నికల్లో దౌర్జన్యం చేసిన గెలుపొందడం, రూ.3 కోట్లు వైకాపా అనుకూల వ్యక్తులు, సానుభూతిపరులకు వివిధ రుణాల్లో మాఫీ చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖ రిజిస్ట్రార్ విచారణ చేయించగా.. పాలకవర్గం తప్పిదాలు, అవినీతి వెల్లడైంది. ఈ క్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్, మేనేజర్ సస్పెండ్ అయ్యారు. తదుపరి పాలకవర్గానికి నోటీసులిచ్చి సస్పెండ్ చేస్తారన్న ఉద్దేశంతో అవినీతికి తమకు ఎలాంటి సంబంధం లేదని, ఎండీ మార్గదర్శకాలతో తప్పుదోవ పట్టించారంటూ ఆయన్ను బలిచేసేందుకు యత్నిస్తున్నారు. బ్యాంకు అస్తవ్యస్తంగా ఉందన్న సాకుతో ప్రస్తుత ఎండీ శివకుమార్‌రెడ్డిని సాగనంపి, మరో ఎండీని నియమించుకునేందుకు నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై ఎండీ జవాబు పత్రం సిద్ధం చేసుకోగా, సహచర బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం.

హైదరాబాద్‌లో బస్సు ఢీకొని యువకుడి మృతి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బీఎన్ కండ్రిగ మండలం కాంపాళెం ఎస్సీకాలనీకి చెందిన యువకుడు మృతి చెందారు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్సీ కాలనీకి చెందిన మల్లెమ్మ కుమారుడు నరసింహులు (28) ఏడాదిగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో పని చేస్తున్నారు. గురువారం రాత్రి విధులకు వెళ్తుండగా బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొంది. ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో యువకుడు ఘటనాస్థలంలోనే మరణించారు. కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి తల్లి, సోదరి ఉన్నారు.

నరసింహులు (పాతచిత్రం)

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	103
రిటైల్	125
లేయర్	112
బ్రాయిలర్	181
బ్రాయిలర్ స్కిన్ లెస్	206
లేయర్ మాంసం	190

104FM Tirupati

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈ స్టార్ మీ స్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9000180635

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

లక్ష్మీ కుబేర హోమాలు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: సిరామాపురంలోని శ్రీసిద్ధేశ్వర తీర్థ ఆవరణలో మహారాష్ట్రకు చెందిన జగద్గురు స్వామి శాంతి గిరిజన ప్రభువు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీలక్ష్మీ కుబేర హోమాలు చేపట్టారు. దేశ ప్రజల సుఖసంతోషాల కోసం ఈనెల 22వ తేదీ వరకు హోమాలు చేస్తామని ఆయన చెప్పారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని శుక్రవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో జాతీయ బీసీ కులాల ఛైర్మన్ హన్స్‌రాజ్ గంగారామ్ ఆహిర్, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆదిమూలం, బొలిశెట్టి శ్రీనివాస్, హీరోయిన్ ప్రగ్యానయన్, ఎంహెచ్‌సీ ప్లాంటేషన్స్ ఎండీ మహ్ కింగ్ థియాన్ దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ అడ్డగింత

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: మంగళం సమీపంలోని తిరుమలనగర్ పంచాయతీ పరిధి గంగాదేవి గిరిజన కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని, గుడిసెలు నిర్మించేందుకు కొందరు చేసిన ప్రయత్నాన్ని శుక్రవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: సమస్య: ఎస్వీఎస్ కళాశాల రోడ్డుకు ఇరువైపులా వాహనాలను రోజుల తరబడి నిలిపేస్తున్నారు. **- పావని, స్థానికురాలు**
సమాధానం: సంబంధిత ప్రాంత ప్రణాళిక కార్యదర్శితో పర్యవేక్షించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. **- ఖాన్, పట్టణ ప్రణాళికాధికారి, నగరపాలిక**

సమస్య: కొత్తపల్లెలోని ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. **- లక్ష్మీదేవి, కొత్తపల్లె**
సమాధానం: వర్షపునీరు నిలువకుండా చర్యలు చేపడతాం. **-శ్యాంసుందర్, ఎస్ఈ, నగరపాలిక**

చంద్రగిరి, న్యూస్‌టుడే: సమస్య: కొత్తపేట భారతీనగర్-రెడ్డివారిపల్లి క్రాస్ రోడ్డు వద్ద మురుగు కాలువ చెత్తాచెదారంతో నిండి ఉంది. **- రవిచంద్ర, స్థానికుడు**
సమాధానం: పూడిక తీయించి, శుభ్రం చేయిస్తాం. **-శివ, పారిశుద్ధ్య మేస్త్రీ, చంద్రగిరి పంచాయతీ**

తిరుమలలో వర్షం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో శుక్రవారం సాయంత్రం నుంచి వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకుని బయటకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. కొందరు ఆలయం ఎదుట ఉన్న జర్మన్‌షెడ్లలో తలదాచుకున్నారు. ఆలయం నుంచి గదులకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడ్డారు. చలి తీవ్రత పెరిగింది.

వకుళమాత ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం: తితిదే

తిరుపతి (గ్రామీణ, తితిదే), న్యూస్‌టుడే: వకుళమాత ఆలయానికి భక్తుల రాక పెరుగుతోందని, అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులపై నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల రాకపోకలకు ఆటో ఏర్పాటు

ఆటోలో పాఠశాలకొచ్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇక్కడి తొమ్మిది మంది ఉపాధ్యాయులు రామిరెడ్డిపల్లి, కూచివారిపల్లి, నాగయ్యగారిపల్లి గ్రామాల్లోని ఏడుగురిని పాఠశాలకు వచ్చేలా చేశారు. రాకపోకలకు ఆటోను ఏర్పాటు చేశారు. ఆటో ఖర్చులను నెలకు రూ.ఏడు వేలు ఉపాధ్యాయులే చెల్లిస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

తక్కువ బరువు, చిన్న కోడిగుడ్లు తీసుకోవద్దు

కోడిగుడ్ల నాణ్యత పరిశీలిస్తున్న డీఈవో కేవీఎన్ కుమార్

చంద్రగిరి, న్యూస్‌టుడే: బరువు తక్కువ.. చిన్నసైజు కోడిగుడ్లు వస్తే వాటిని తిరస్కరించాలని, విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రోజువారీ మెనూ మేరకు అందించాలని డీఈవో కేవీఎన్ కుమార్ అన్నారు. మండలంలోని తొండవాడ జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలపై ముఖాముఖి నిర్వహించారు. పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భాస్కర్, ఉపాధ్యాయులు షర్మిల, ఓంప్రకాష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన జనసేన నేత

హోంమంత్రి అనితకు శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న హరిప్రసాద్

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: హోం మంత్రి అనితను హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్, జనసేన నేత డా.పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. త్వరలో తిరుపతి జిల్లాలో పర్యటిస్తానని మంత్రి తెలిపారు.

పాలనా దక్షతకు మారుపేరు చంద్రబాబు

కార్యక్రమంలో మాజీ సర్పంచి మమత తదితరులు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: పాలనా దక్షతకు మారుపేరు సీఎం చంద్రబాబునాయుడని ముత్యాలరెడ్డిపల్లి మాజీ సర్పంచి మమత పేర్కొన్నారు. ముత్యాలరెడ్డిపల్లిలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.

కాలువల్లో కట్టడాలు.. ముంపునకు కారణాలు

చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి మురుగు

లీలామహల్ రోడ్డు- తిరుమల బైపాస్ రోడ్డు అనుసంధాన అబ్బన్న కాలనీలో నీటమునిగిన వీధి ఇది. శుక్రవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి మురుగునీటితో కలిసిన వర్షపు నీరు చేరింది. ఈ వీధి సమీపంలో విశాలమైన వర్షపునీటి కాలువ ఉండగా.. దానిని దాదాపుగా అన్యాక్రాంతం చేశారు. కాలువ ఆక్రమణలు, కట్టడాలతో నిండిపోవడంతో విశాలమైన కాలువ కుంచించుకుపోయి చిన్న మురుగు కాలువగా మారింది. ఆక్రమణలకు తోడు కాలువ నిండా మట్టి చేరి కాలువలో నీరు పారే పరిస్థితి కనిపించలేదు. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా వీధి మునిగిపోవడం, ఇళ్లలోకి నీరు చేరడం పరిపాటి. సొంత ఇళ్లు నిర్మించుకున్న స్థానికులు, పలువురు ఉద్యోగులు మురుగు, ముంపు సమస్యను భరించాల్సి వస్తోంది.

-న్యూస్‌టుడే, తిరుపతి(నగరపాలిక)

నగరవ్యాప్తంగా ఇదే సమస్య.. ఈ సమస్య ఒక్క అబ్బన్న కాలనీ వాసులది మాత్రమే కాదు, నగరంలోని వందలాది వర్షపు నీటి కాలువల పరివాహక ప్రాంతాల్లో నిది. నగరపాలక సంస్థ నిర్లక్ష్యంతో నగరంలోని వర్షపునీటి కాలువలు కనుమరుగవుతున్నాయి. కాలువలు లేకపోవడంతో వర్షపునీరు నగరంలోని ప్రధాన రహదారుల మీదుగా ఇళ్లలోకి చేరుతోంది. నగరంలో, శివారు ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు... నగరంలోని వీధులు, రోడ్లు పూర్తిగా జలమయం అవుతాయి.

భవిష్యత్ మరింత ఆందోళనకరం.. నగరంలో 42కు పైగా ముంపు ప్రాంతాలున్నాయి. నగరంలోని కపిలతీర్థం, మాల్వాడిగుండం కాలువలతో పాటు శివారు ప్రాంతాల నుంచి మజ్జిగ కాలువ, కొమేనుగుంట, పూలవానిగుంట తదితర ప్రాంతాల మీదుగా పడమటి నుంచి తూర్పునకు వర్షపు నీరు పారుతుంది. అయితే అనాదిగా కాలువలపై పాలకుల నిర్లక్ష్యంతో వర్షపునీటి కాలువలన్నీ ఆక్రమణకు గురై కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయి. ఓ మోస్తరు వర్షం కురిసినా.. నగరంలోని ఆటోనగర్, మాధవనగర్, మధురానగర్, కొర్లగుంట, కొత్తపల్లె, ఎమ్మార్‌పల్లె, పూలవానిగుంట, యశోదనగర్ లాంటి 42 ప్రాంతాలు ముంపును ఎదుర్కోవాల్సిందే. భవిష్యత్‌లో ఆక్రమణల తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తే పర్యవసానాలు ఆందోళనకరంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు.

తిరుపతిలోని
వర్షపునీరు పారే కాలువల నిడివి: 43 కి.మీ
ప్రధాన మురుగునీటి కాలువలు: 370 కి.మీ
మధ్య తరహా మురుగునీటి కాలువలు: 473 కి.మీ

వైకాపా పాలనలోని వారికే మళ్లీ పెత్తనం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ పాలనలో తిరుమల, తిరుపతిలోని తితిదే ముఖ్య విభాగాల్లో అధికార పెత్తనం చెలాయించిన వారినే మళ్లీ నియమిస్తున్నారని తెదేపా అనుబంధ కార్మిక విభాగం (టీఎన్‌టీయూసీ) తితిదే సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముత్యాలరెడ్డిపల్లెలోని కార్మిక శాఖ విభాగంలో డిప్యూటీ కమిషనర్ కార్మికశాఖ విభాగం అధికారికి ఫిర్యాదు చేశారు. శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

బలిజభవన్ పూర్తి చేస్తాం

తిరుపతి(భవానీనగర్): ఏడాదిలో బలిజ భవన్ నిర్మాణం పూర్తి చేస్తామని బలిజ భవన్ అభివృద్ధి సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో తెలిపారు.

WANTED
మా తిరుపతి బ్రాంచిలో పనిచేయుటకు
క్యాషియర్ (MALE)
జీతం: Rs:20,000/-,విద్యార్హత:డిగ్రీ
ఇంటర్వ్యూ తేది: 25 & 26.07.2025
ఉ:11 గం.ల నుండి సా:5 గం.వరకు
కొరంట్ల సెంటర్, తిరుమల బైపాస్, మారుతి నగర్, తిరుపతి
శ్రీ విష్ణుప్రియ ఫైనాన్స్ కార్పొరేషన్
77990 28444
92810 22773

అంతరాయం లేని విద్యుత్తు సరఫరా లక్ష్యం

సమావేశంలో ఎస్పీడీసీఎల్ ఛైర్మన్ సంతోషరావు, అధికారులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్తు సరఫరానే లక్ష్యమని ఎస్పీడీసీఎల్ ఛైర్మన్, ఎండీ సంతోషరావు పేర్కొన్నారు. తిరుపతిలో ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో శుక్రవారం సంస్థ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగదారులు విద్యుత్తు సమస్యలపై టోల్‌ఫ్రీ నం.1800 425 155333, వాట్సప్ నంబరు 91333 31912కు సమాచారం ఇవ్వవచ్చన్నారు. డైరెక్టర్ టెక్నికల్, హెచ్‌ఆర్డీ గురవయ్య, డైరెక్టర్, ప్రాజెక్ట్స్ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన తెలుగుగంగ పైపులైను

ఆగిన నీటి సరఫరా

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: నగర పరిధి శెట్టిపల్లెకు తెలుగు గంగ నీటిని సరఫరా చేసే పైపులైను నీట మునగడంతో అధికారులు గ్రామానికి నీటి సరఫరా నిలిపేశారు. మంగళం-శెట్టిపల్లె మార్గంలో కల్వర్టు నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో పనుల కారణంగా తెలుగు గంగ పైపులైను దెబ్బతింది. పైపులైను నుంచి నీరు లీకేజీ ఏర్పడింది. నగరపాలక అధికారులు మరమ్మతు చేపట్టేలోగా రెండుసార్లు భారీ వర్షం కురిసింది. పెద్దఎత్తున మురుగునీరు శెట్టిపల్లె సమీపంలోని అన్నచెరువులోకి చేరింది. చెరువు మొరవ పారడంతో నీరంతా కల్వర్టు నిర్మిస్తున్న ప్రదేశం మీదుగా శెట్టిపల్లె చెరువులోకి చేరుతోంది. ఈ క్రమంలోనే నీరు లీకవుతున్న తెలుగు గంగ పైపులైను మునిగిపోయింది. తాగునీటిలోకి మురుగు కలిసిపోతుందన్న కారణంగా అధికారులు నీటిసరఫరా నిలిపేశారు. నాలుగు రోజులుగా శెట్టిపల్లె గ్రామస్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

వసతిగృహం విద్యార్థుల అప్పగింత

విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్సై అనిత

చంద్రగిరి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బీసీ బాలుర సంక్షేమ వసతిగృహం నుంచి అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులు గురువారం రాత్రి చిత్తూరు జిల్లా సదుం బస్టాండు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సదుం ఎస్సై షేక్షావలి వీరి వివరాలు సేకరించి చంద్రగిరి ఎస్సై అనితకు సమాచారమిచ్చారు. చంద్రగిరి పోలీసులు సదుంకు చేరుకుని 9వ తరగతి విద్యార్థులు గోపీనాథ్ (పీలేరు), శ్యామ్‌నాగరాజు (తిరుపతి)ను శుక్రవారం చంద్రగిరి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. వసతిగృహ సంరక్షకురాలు వనజ సమక్షంలో ఎస్సై అనిత కౌన్సెలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు విద్యార్థులను అప్పగించారు.

మహిళా వర్సిటీలో తైవాన్ విద్యార్థులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్, మహిళా వర్సిటీ మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో 3 నెలల ఇంటర్న్‌షిప్ కోసం వచ్చిన ముగ్గురు జాతీయ తైవాన్ వర్సిటీ విద్యార్థులు శుక్రవారం శ్రీపద్మావతి మహిళా వర్సిటీని సందర్శించారు. వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజినితో తైవాన్ విద్యార్థులు సమావేశమై వర్సిటీలోని విభాగాలు, పనితీరును తెలుసుకున్నారు.

కుస్తీలో విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: గిరిజన భవన్‌లో ఈ నెల 12, 13 తేదీలలో జరిగిన కుస్తీ పోటీలలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి తెలిపారు. శుక్రవారం విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు. 17 మంది పోటీలో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు.

పాఠశాలలో విద్యాసామగ్రి వితరణ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన తడుకు మునిరాజు కుటుంబసభ్యులు విద్యాసామగ్రిని వితరణగా అందజేశారు. సర్పంచి మురగయ్య, హెచ్‌ఎం మునికృష్ణారెడ్డి తదితరులున్నారు.

యోగాలో పసిడి పతకం.. తిరుపతి(విద్య): జాతీయ సంస్కృత వర్సిటీలో యోగాలో సైరేంద్రి దేహిరి ఒడిశా యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమం, రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచి పసిడి పతకం సాధించింది.

పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల తనిఖీ.. తిరుపతి(విద్య): రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ గణేష్ కుమార్ పిళ్లారిపట్టులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి పద్మావతిపురంలోని ఐటీఐ, తిరుపతి రూరల్ చంద్రగిరిలోని ఐటీఐ కళాశాలలను తనిఖీ చేశారు.

ప్లాట్ల కబ్జాకు యత్నిస్తున్నారు.. తిరుపతి(భవానీనగర్): ఎరుకంబట్టు పంచాయతీలోని తమ ప్లాట్లను పన్నీరు సెల్వం తదితరులు కబ్జాకు యత్నిస్తున్నారని యజమానులు శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు.



అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను
ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.
అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.
ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.
ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.
CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి,
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

ప్రేమించి పెళ్లి చేసుకుని వదిలేశాడు

పులివెందుల వైకాపాకు చెందిన వ్యక్తిపై ఫిర్యాదు

పులివెందుల, న్యూస్‌టుడే: కడపలో చదువుకునే రోజుల్లో ప్రేమించి వివాహం చేసుకుని తీరా బిడ్డ పుట్టిన తర్వాత నాకు నువ్వు వద్దని వదిలేసి రెండో పెళ్లి చేసుకున్నాడని, తనకు న్యాయం చేయాలంటూ తిరుపతికి చెందిన వివాహిత కె.లావణ్య శుక్రవారం పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌కు ఫిర్యాదు చేశారు. పులివెందుల వైకాపాకు చెందిన శ్రీపతి చక్రవర్తి తనను ప్రేమించి తమ తల్లిదండ్రులను ఒప్పించి తిరుపతిలో వివాహం చేసుకున్నాడని తెలిపారు. అధిక కట్నం తీసుకుని రావాలని తన భర్తతో పాటు ఆడపడుచులు, అత్తమామలు వేధించారన్నారు. అధిక కట్నం ఇవ్వలేదని ఇటీవల రెండో వివాహం చేసుకుని తనకు అన్యాయం చేశాడని బాధితురాలు కె.లావణ్య అలియాస్ కె.రజని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పుట్టిన బిడ్డ నామకరణం చేసేందుకు రమ్మని పిలిచినా నువ్వెవరో తెలియదంటూ.. తాను పులివెందులకు చెందిన వ్యక్తినంటూ బెదిరించాడన్నారు. తన బిడ్డను చంపేందుకు కూడా వెనుకాడలేదని, బిడ్డను కిడ్నాప్ చేసి తిరిగి మళ్లీ వదిలేశాడని ఆమె వివరించారు. కేసును పులివెందుల పట్టణ సీఐ చాంద్‌బాషాకు అప్పగించామని, పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు.

ఎర్రచందనం స్వాధీనం.. ఒకరి అరెస్టు

తిరుపతి(జీవకోన): ఏపీ టాస్క్‌ఫోర్స్ బలగాలు కడప జిల్లా వీరబల్లి అడవిలో నిర్వహించిన దాడుల్లో తిరుపతి జిల్లాకు చెందిన స్మగ్లర్‌ను అరెస్టు చేసి. . మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు.



14 మందికి జరిమానా

తిరుపతి (లీగల్): నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 14 మంది నిందితులు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ నాల్గో అదనపు మున్సిఫ్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

అలిపిరి వద్ద జింక పిల్ల మృతి

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి, తిరుమలలో చిరుత పులి సంచారంతో భక్తులు, యాత్రికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు వారాలుగా అలిపిరి, జూ పార్కు, తిరుమలలో సంచరిస్తోంది. శుక్రవారం ఉదయం అలిపిరి సమీపంలో ఓ జింక మృతి చెంది ఉండటాన్ని యాత్రికులు గమనించారు. ఆ జింకను చిరుత పులి చంపిందా? లేక శునకాలు దాడి చేసి చంపాయా? ప్రమాదవశాత్తు గాయపడి మృతి చెందిందా? అనే దిశగా అటవీ శాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. కళేబరాన్ని పోస్టుమార్టానికి తరలించారు. సీసీ కెమెరాల్లో చిరుత పులి జాడ లేదని, మూడు శునకాలు జింక వైపు వెళ్లినట్లు రికార్డయ్యిందని అలిపిరి ఏవీఎస్‌వో రమేష్ కృష్ణ తెలిపారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కొట్టే సాయి

ముక్కంటి సేవలో జనసేన ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఈయనకు శుక్రవారం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం పూర్తయ్యాక ముక్కంటి ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహద్భాగ్యం

శ్రీకాళహస్తి: రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా అవకాశం కల్పించడం మహద్భాగ్యమని తెదేపా నేత సుబ్బయ్య అన్నారు. విజయవాడలో నారా లోకేశ్ స్వగృహంలో ఆయన్ను కలిశారు. అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు సుబ్బయ్య తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: **సమస్య:** శ్రీరాంనగర్ కాలనీలోని మురుగు కాల్వల్లో పూడిక తొలగించడం లేదు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. మురుగు కదలక, దుర్వాసన వస్తోంది. **- సుందరయ్య, శ్రీరాంనగర్ కాలనీ**

సమాధానం: వీలైనంత త్వరలో పారిశుద్ధ్య కార్మికులను పంపి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
- బాలకృష్ణ, పారిశుద్ధ్య విభాగం, పురపాలక సంఘం

సమస్య: ప్రాజెక్టు వీధి రోడ్లు అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. పలు దఫాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు.
- రాజేష్, ప్రాజెక్టువీధి, శ్రీకాళహస్తి

సమాధానం: అధ్వానంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి సంబంధించి నివేదికలు సిద్ధం చేశాం. నిధులు మంజూరు కాగానే అభివృద్ధి చేస్తాం.
- సంజీవకుమార్, కమిషనర్, పురపాలక సంఘం

ఇనుప చువ్వల తొలగింపు

స్పందనకు వందనం

కేవీబీపురం: శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన మార్గానికి పక్కన ప్రమాదకరంగా ఉన్న ఇనుప చువ్వలను తొలగించారు. గురువారం మేమున్నాం.. మీకుతోడుగాలో సమస్య ప్రచురితమైంది. స్పందించిన ట్రాన్స్‌కో ఏఈ మునికుమార్ జేసీబీతో పనులు చేయించారు. **సత్యవేడు:** మండలంలోని రాళ్లకుప్పం వీధులకు ఇరువైపులా పిచ్చిమొక్కలను ఎట్టకేలకు తొలగించారు. ఈనెల 5న సమస్య ప్రచురితమైంది. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి హరిత స్పందించి పనులు చేయించారు. **వరదయ్యపాళెం:** ఇందిరానగర్ తాగునీటి సమస్య తొలగింది. సమస్యపై ఈనెల 11న మేమున్నాం.. మీకుతోడుగాలో వార్త ప్రచురితమైంది. శుక్రవారం అధికారులు మరమ్మతులు చేయించారు. **నాగలాపురం:** వీకేఎం వీధిలోని రెండు తాగునీటి కుళాయిలకు పంచాయతీ సిబ్బంది శుక్రవారం మరమ్మతులు నిర్వహించారు. సమస్యపై ఈనెల 17న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. సర్పంచి చిన్నదురైసుధ స్పందించి మరమ్మతులు చేయించారు. **బీఎన్‌కండ్రిగ:** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ వెంబడి పిచ్చి మొక్కలను శుక్రవారం తొలగించారు. ఈనెల 7న సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో వెంకటరత్నమ్మ పారిశుద్ధ్య కార్మికులతో పిచ్చి మొక్కలు తొలగింపజేశారు.

ఎట్టకేలకు గుంతలు పూడ్చారు

ఈనాడు స్పందన

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడులోని వెంకటగిరి ప్రధాన రహదారి ఎట్టకేలకు మరమ్మతులకు నోచుకుంది. ప్రధాన రహదారి వెంబడి ప్రమాదకరంగా గుంతలు ఉండటంతో చిన్నపాటి వర్షం కురిసిన పెద్దఎత్తున నీరు నిల్వ చేరుతుందని 'ఈనాడు'లో శుక్రవారం 'సీఎం వస్తున్నా.. రోడ్డు మారదా..' శీర్షికన సమస్యను తెలిపే చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఏర్పేడులోని మూడురోడ్ల కూడలి నుంచి ఐఐటీ వరకు రోడ్డు బాగుచేసి సమస్యను పరిష్కరించారు.

పీ4తో పేదరిక నిర్మూలన.. బీఎన్‌కండ్రిగ: పీ4 సర్వేతో 20 శాతం కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడమే లక్ష్యమని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దారు, శ్రీదేవి, ఎస్సై విశ్వనాథనాయుడితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం

పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతి భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరిస్తూ.. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చేమూరు, రాంబట్లపల్లి, గొట్టిపూడి, కనపర్తి గ్రామాల్లో గ్రీన్ ప్యానల్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు శుక్రవారం ఆయన ప్రారంభించారు. గొట్టిపూడి ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా కరపత్రాలను అందించారు. మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు, వెంకటాచలం, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ❖ **శ్రీకాళహస్తి:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ❖ **శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు):** మండలంలోని విష్ణుకెమికల్స్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఊరందూరు ఎస్సీకాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.

కూటమి పాలనతో అందరిలో ఆనందం

మహిళలకు కరపత్రం అందిస్తున్న ఎస్సీవీ నాయుడు, మునిరామయ్య తదితరులు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: కూటమి పాలనలో అభివృద్ధిని చూస్తూ, సంక్షేమాన్ని అందుకుంటూ అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, మునిరామయ్యలు తెలిపారు. మండలంలోని తంగేళ్లపాలెంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మహిళలకు కరపత్రాలు అందించారు. సర్పంచ్ చెంచుకృష్ణమనాయుడు, ప్రసాద్‌నాయుడు, మోహన్‌నాయుడు పాల్గొన్నారు. **శ్రీకాళహస్తి:** పట్టణంలోని మిట్టకండ్రిగలో చేపట్టిన అభివృద్ధి పనులను సత్వరమే టెండరు పిలిచి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు విజయకుమార్ తెలిపారు. శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. కంఠా రమేష్, రమేష్‌బాబు, భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు. **సత్యవేడు:** మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మండలంలోని పల్లవీధి, గంగమిట్ట వీధుల్లో ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు పరమశివ, శివయ్యశెట్టి, జతిరబాబు, సురేంద్ర, శివానందం, కోనయ్య, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో రాణింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంజీఎం స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న హనుశ్రీ ధన్విత నృత్య ప్రదర్శనలో రాణించారు. నెల్లూరు శ్రీకృష్ణ కల్చరల్ అండ్ ఈవెంట్ నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారి అద్భుత ప్రదర్శనతో ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని పాఠశాల నిర్వాహకులు మయూర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. హెచ్ఎం మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విహారం కారాదు.. విషాదం

● అవగాహన లేమితో ప్రమాదాలు
● జలపాతాల వద్ద సూచికలు కరవు

సిద్దేశ్వరకోన జలపాతం వద్ద యువత (పాత చిత్రం)

కేవీబీపురం, న్యూస్‌టుడే: తమిళనాడు, ఆంధ్రా సరిహద్దులోని సత్యవేడు నియోజకవర్గంలోని పలు మండలాల్లో జలపాతాలున్నాయి. వారాంతంలో సరదాగా గడిపేందుకు ఇరు రాష్ట్రాలతో పాటు తెలంగాణకు చెందిన యువత, పెద్దలు, కుటుంబాలు సైతం వస్తుంటారు. కొందరు జలపాతాల్లో ఈతకు దిగుతారు. మరికొందరు విన్యాసాలు చేస్తుంటారు. సమీపంలోని జలాశయాల వద్ద లోతు తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటి వరకు సరైన వర్షాలు కురవలేదు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు పారుతూ ఆహ్లాదంగా కనిపిస్తాయి. పర్యాటకులు వచ్చే అవకాశముంది. అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది.

వసతుల్లేవు

నియోజకవర్గంలోని సిద్దేశ్వరకోన, ఉబ్బలమడుగు, కైలాసకోన, చద్దికూడుమడుగు వంటి జలపాతాలు, సమీపంలోని జలాశయాలను ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఉండటంతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుంది. వాటిని వద్దకు చేరుకునేందుకు సరైన రహదారి వసతి కూడా లేదు. రవాణా సౌకర్యం ఉండదు. ఔత్సాహికులు సొంత వాహనాల్లో వచ్చి.. కొంత దూరం నడిచి అక్కడికి చేరుకుంటారు. వ్యయప్రయాసల తర్వాత సేద తీరేందుకు నీటిలో దూకి ప్రమాదాల బారిన పడుతున్నారు. జలాశయాల వద్ద ప్రమాదాలపై అప్రమత్తం చేసేలా కనీసం సూచికలు లేవు. అటవీ శాఖ సిబ్బందిని నియమించాల్సి ఉన్నా.. అటువైపు దృష్టి సారించడం లేదు.

అందరూ బాధితులే

చెన్నై, హైదరాబాద్, విజయవాడ, ముంబాయి లాంటి పట్టణాల్లో ప్రముఖ కంపెనీలు, సినీ పరిశ్రమల్లో స్థిరపడిన వారి పిల్లలు, అక్కడ పనిచేసే యువతీ, యువకులు ఇక్కడికి అధికంగా వస్తుంటారు. మూడేళ్ల క్రితం కోలివుడ్ డైరెక్టర్ కుమారుడు, రెండేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన రాజకీయ నాయకుడి బంధువు సిద్దేశ్వరకోన ప్రమాదం బారిన పడి మరణించారు. పేరొందిన కుటుంబాలకు చెందిన పిల్లలు ఇక్కడకు వచ్చి ప్రమాదానికి గురై.. అధికారులకు తలనొప్పి తెచ్చి పెడుతున్నారని ఉన్నతాధికారులు వాపోతున్నారు. సామాన్యులు సైతం ప్రమాదాల్లో బాధితులు మారి కుటుంబ సభ్యులకు కడుపుకోత మిగులుస్తున్నారు.

మద్యం మత్తులోనే అధికం

నారాయణవనం, బీఎన్‌కండ్రిగ, నాగలాపురం మండలాల్లో కైలాసకోన, ఉబ్బలమడుగు, చద్దికూడుమడుగుకు వచ్చే యువకులు మద్యం మత్తులో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. పార్టీలు చేసుకోవడం, అటవీ ప్రాంతంలోనే వంట చేసుకుని, మద్యం తెచ్చుకుని సేవిస్తున్నారు. ఆ మత్తులో జలపాతాల నుంచి దూకుతూ ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. మత్తులో నియంత్రణ కోల్పోయి రాళ్లపై పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వీటిని నియంత్రించాల్సిన అటవీ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలున్నాయి. వరద ఉద్ధృతి సమయాల్లోనూ ఇక్కడ సిబ్బంది ఉండటం లేదు. రక్షిత అటవీ ప్రాంతంలోకి వెళ్లాలంటే అనుమతులు తీసుకోవాలి. ఇవేమీ అక్కడ అమలు కావడం లేదనే విమర్శలున్నాయి.

అవగాహన కల్పిస్తాం

జలపాతాల్లో సుడిగుండాల సమాచారం తెలియక చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ మేరకు సిబ్బందిని ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తాం. సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నాం. ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించి ఆ సమయంలోనే సందర్శనకు వచ్చేలా చర్యలు తీసుకుంటాం.
- రవీంద్ర, సెక్షన్ అధికారి, పిచ్చాటూరు

శ్రీకాళహస్తి(గ్రామీణ): కరపత్రం పంపిణీ చేస్తున్న తెదేపా నేతలు

పేదల సంక్షేమానికే ప్రాధాన్యం

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని శ్రీకాళహస్తి మండలం తెదేపా అధ్యక్షులు కృష్ణయాదవ్ తెలిపారు. మండలంలోని చుక్కల నిడిగల్లు, టీఎంవీ కండ్రిగలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పథకాల గురించి అవగాన కల్పించారు. చెంచయ్య నాయుడు, కామేష్‌యాదవ్, రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక పురోభివృద్ధికి అవకాశం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బంగారు కుటుంబం ద్వారా పేదల ఆర్థిక పురోభివృద్ధికి సహకరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ అన్నారు. పట్టణంలోని 12, 15 సచివాలయాల ఆవరణలో శుక్రవారం బంగారు కుటుంబం గురించి అవగాహన కల్పించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అధికారులు, పార్టీ నేతలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

నారాయణవనం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉద్యోగమేళా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈనెల 23వ తేదీన ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పిచ్చాటూరులో జరిగే ఉద్యోగ మేళాలో ఈసీయం, శ్రీసిటీ, తిరుపతి, చెన్నైకి చెందిన 15 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, 500 పైగా ఉద్యోగాలు భర్తీ చేస్తారని వివరించారు. జడ్పీటీసీ సభ్యుడు సుమన్ కుమార్, ఎంపీడీవో అరుణ, ఏకాంబరం, గోవింద స్వామి, భక్తవత్సలం పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సత్యవేడు: మండల కేంద్రంలో బాలుర గురుకుల పాఠశాలలో హిందీ పండిట్ పోస్టుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉండాలన్నారు. అర్హతలు పరీక్షించి ఎంపిక చేస్తామని అందులో పేర్కొన్నారు.

రాయంచపై.. స్కందుని రాజసం

ఆడికృత్తిక వార్షిక ఉత్సవాల్లో భాగంగా శ్రీవల్లీ దేవసేన సమేతుడైన చెంగల్వరాయ స్వామి హంస వాహనాన్ని అధిరోహించారు. ఉభయ దేవేరీ సమేతుడైన స్వామి వారు శుక్రవారం చతుర్మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మేళ తాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఉత్సవమూర్తులకు విశేష పూజలు జరిపారు.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

కార్మికుల తీరు.. స్థానికులు బేజారు

మండలంలోని అప్పాయపాళెం నడిబొడ్డున మురుగు, చెత్త నిల్వ చేరి అధ్వానంగా మారింది. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల అప్పాయపాళెంలో స్థలం కొనుగోలు చేసి భవనం నిర్మించారు. అందులో శ్రీసిటీ కార్మికులు అద్దెకు ఉంటున్నారు. కార్మికులు రాత్రి సమయాల్లో మద్యం సేవించి ఆ సీసాలను భవనం వెనుకవైపున పడేస్తున్నారు. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మురుగు నీటి పారుదల లేకపోవడంతో ఇంకుడు గుంత ఏర్పాటు చేశారు. దానికి మూత లేకపోవడంతో దోమలకు నిలయంగా మారింది. దీంతో పరిసర గృహస్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, సత్యవేడు

కట్టుదిట్టంగా సీఎం పర్యటన ఏర్పాట్లు

రేణిగుంట, న్యూస్‌టుడే: సీఎం పర్యటనకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా శుక్రవారం ఆయన పర్యటన సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. విధులు కేటాయించిన అధికారులు ఎటువంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, నగర కమిషనర్ మౌర్య పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, పెందుర్తి వెంకటేష్

అంజూరు: స్థానికులతో మాట్లాడుతున్న డీడీవో సుస్మిత

ఉపాధిలో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: మండలంలోని అంజూరుపాళ్లెంలో మరుగుదొడ్లు లేనివారికి ఉపాధి పథకంలో త్వరితగతిన చేపట్టాలని డివిజనల్ అభివృద్ధి అధికారిణి సుస్మిత ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అంజూరు, అంజూరుపాళ్లెం పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై స్థానికుల్లో ఇప్పటి వరకు వచ్చిన అవగాహనపై ఆరా తీశారు. 20 ఏళ్ల కిందట నిర్మించిన తాగునీటి పైపులు నేడు దుస్థితికి చేరుకున్నాయని, మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈవోపీఆర్డీ తరుణాక్షిరెడ్డి పాల్గొన్నారు.

అనధికార ఫ్లెక్సీల తొలగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణ వీధుల్లో వైకాపా అనధికారికంగా ఏర్పాటు చేసిన రాజకీయ ఫ్లెక్సీలను పుర అధికారులు తొలగించారు. శ్రీకాళహస్తి పట్టణంలో శుక్రవారం నియోజక వర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని వైకాపా నిర్వహించింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనే ముఖ్య నేతలకు సంబంధించిన ఫ్లెక్సీలను రోడ్డు పొడవునా, గోడపత్రికలు ఏర్పాటు చేశారు. అయితే ముందస్తు అనుమతులు లేకుండా కట్టడం, అనధికారికంగా ఏర్పాటు చేయడం పట్ల ఫ్లెక్సీలను పురపాలక సంఘ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది తొలగించారు.

అనధికారికంగా వైకాపా నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగిస్తున్న పుర సిబ్బంది

కార్మికులకు తీరని అన్యాయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికులకు అన్యాయం చేయద్దంటూ సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. పట్టణంలోని పురపాలక కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జీవో సంఖ్య 33ను తక్షణం అమలు చేయాలని కోరారు. కార్మికులకు పదవీ విరమణ సాయం పెంపు, వయో పరిమితి 62 ఏళ్లకు పెంపు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గురవయ్య, మణి, వెంకటేష్, గురునాథం పాల్గొన్నారు.

పుర కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

విద్యుత్తు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. పిచ్చాటూరులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన తెదేపా ప్రస్తుతం అదే విధానాన్ని పాటించడం దారుణమన్నారు. పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్, రమేష్, నాగరాజు, వెంకటేష్, మురుగేశన్, రాజేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు

నియామకం **వరదయ్యపాళెం:** రాష్ట్ర వైకాపా మైనారిటీ విభాగ కార్యదర్శిగా వరదయ్యపాళెంనకు చెందిన అబ్దుల్ నియమితులయ్యారు. రాష్ట్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు వెలువడినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.దయాకర్‌రెడ్డి తెలిపారు.

తల్లిదండ్రులు ఉలకరు.. అధికారులు పలకరు

● వీలిన పాఠశాలల్లో చేరని విద్యార్థులు ● ప్రశ్నార్థకంగా మారనున్న భవిష్యత్తు

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వేడాం గ్రామస్థులు

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు), న్యూస్‌టుడే: ప్రాథమిక విద్య బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన తరగతుల విలీన ప్రక్రియ పేద విద్యార్థులకు శాపంగా మారింది. తమ పిల్లలను పక్కగ్రామాలకు పంపే ప్రసక్తే లేదని తల్లిదండ్రులు పట్టుబట్టి.. విద్యార్థులను పాఠశాలలను పంపడం లేదు. సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాల్సిన అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో నెలరోజులుగా విద్యార్థులు చదువులకు దూరమయ్యారు. ఇదేరీతిలో కొనసాగితే ఈ ఏడాది విద్యాభ్యాసం ప్రశ్నార్థకంగా మారనున్నది.

పాగాలిలో గ్రామస్థుల ఆందోళన

కొనసాగుతున్న ఆందోళనలు

శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గంలోని వందకి పైగా పాఠశాలల్లో 3,4,5 తరగతులను సమీప గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో వీలినం చేసి ఆదర్శ పాఠశాలలుగా మార్చారు. అయితే శ్రీకాళహస్తి మండలంలోని వేడాం పంచాయతీలో రెండు పాఠశాలలు, రాజుగుంట, ఏర్పేడు మండలంలోని పల్లంపేట, పాగాలి, పోతుమానుగుంట, మేర్లపాక ఎస్సీకాలనీ వంటి పలు గ్రామాల్లో తల్లిదండ్రులు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ముందస్తుగా తమకు సమాచారం ఇవ్వకుండానే అధికారులు విలీన ప్రక్రియ చేపట్టడంతో దూరం పిల్లలు రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చేపట్టారు. దీనిపై అధికారులు పలుమార్లు చర్చలు జరిపినప్పటికి ఫలితం లేకపోవడంతో నిరసనలు కొనసాగుతున్నాయి.

హాజరు పడదు.. ఆహారం అందదు

కొన్నిగ్రామాల్లో విద్యార్థులు ఏ పాఠశాలలో చేరకుండా బడికి దూరంగా ఉండగా మరికొందరు విద్యార్థులు స్థానికంగా ఉన్న పాఠశాలలకు అనధికారికంగా వెళ్తున్నారు. దీంతో వీరికి హాజరు నమోదు కావడం లేదు. అదే విధంగా ప్రభుత్వం పంపిణీ చేసే మధ్యాహ్న భోజనం వీరికి అందడం లేదు. అయితే అధికారులు ఎప్పటికైనా స్పందించి స్థానిక పాఠశాలల్లోనే తరగతులు నిర్వహిస్తారని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. అంతే కాకుండా అధికారులు స్పందించే వరకు పిల్లలను పంపట్లేదని తెగేసి చెబుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఇప్పటికే పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు జరిపాం. వారు ఒప్పుకోవడం లేదు. అదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారి సూచనలో త్వరలోనే ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం.
- భువనేశ్వరి, ఎంఈవో, శ్రీకాళహస్తి

'ప్రభుత్వంపై ప్రజలు తిరగబడాలి'

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడాలని ఉమ్మడి చిత్తూరు వైకాపా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని శుక్రవారం శ్రీకాళహస్తిలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, అంజూరు తారకశ్రీనివాసులు పాల్గొన్నారు. ● మా ఆడ బిడ్డ కోట వినుతపై దాడిచేస్తారా అని గతంలో ప్రశ్నించిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని కరుణాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాయుడు సోదరి రోదన వినిపించడం లేదా..?..మౌన మునిలా ఎందుకు మారిపోయారన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని సంతవేలూరు పంచాయతీ సాధనవారిపాళెంలో విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ప్రతాప్‌కు చెందిన ఆవు మేత మేస్తుండగా, తక్కువ ఎత్తులోని నియంత్రిక విద్యుత్తు తీగలు తగిలి ఆవు మృతి చెందింది. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవిస్తూనే ఉన్నా ఫలితం శూన్యమని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత
వయస్సు: 19-30 సంవత్సరాల లోపు
తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి
జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది
19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science
C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి.
ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

సిద్ధమైన గ్రామ శక్తి చెల్లాతమ్మ ముగ్గు

వేడుకగా పోలేరమ్మ జాతర

తడ: చేనిగుంటలో గ్రామదేవత చెల్లాతమ్మ తిరునాళ్లు శుక్రవారం వేడుకగా మొదలైంది. ఉదయం అమ్మణ్ణి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. సాయంత్రం ఆలయం వద్ద గ్రామ ప్రజలు సామూహిక పొంగళ్లు పెట్టి అమ్మణ్ణికి నైవేద్యం సమర్పించారు. యువకులు గంగపెట్టెను ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో చెల్లాతమ్మ ముగ్గు వేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు.

శాకంబరిగా చెంచమ్మ తల్లి



వెంకటగిరి, న్యూస్‌టుడే: డక్కిలి మండలం కొలిత్తోటలోని చెంచమ్మ తల్లి శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అమ్మ వారికి విశేషాలంకరణ చేశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పట్టణంలోని కాశీతోటలోని చెంచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులు సంప్రదాయబద్ధంగా నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.

దుర్గా మల్లేశ్వరికి గాజుల అలంకరణ

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో తిమ్మాజీకండ్రిగ సమీపంలోని దుర్గా మల్లేశ్వరి అమ్మవారు ఆషాడ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా గాజుల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అభిషేకాలు, పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆత్మామలిక్ ధ్యాన మందిరంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆడికృత్తిక మహోత్సవంలో భాగంగా మందిరంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పాశుపత హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం 365 కలశాలతో తిరువీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 26 నుంచి రూ. 35 వరకు

రెండో రకం: కిలో రూ. 15 నుంచి రూ. 25 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	120
లేయర్	112
బ్రాయిలర్స్	216
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	240
లేయర్ మాంసం	190

ధ్వంసం చేస్తూ.. ఆక్రమిస్తూ

నాయుడుపేట రైల్వే ఓవర్‌బ్రిడ్జి వద్ద ఇరిగేషన్ కాలువలో పనులు చేస్తున్న యంత్రం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా నీటి పారుదల శాఖ కాలువను అక్రమార్కులు ధ్వంసం చేస్తున్నారు. మురుగు పారుదలకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. కొందరు రాజకీయ నాయకులే అంతా తామై వ్యవహరిస్తున్నారు. కాలువకు అడ్డంగా గుంతలు తవ్వుతున్నారు. ఆవలికి కల్వర్టు నిర్మాణానికి పనులు చేపడుతున్నారు. అనుమతుల్లేకుండా పనులు చేయడంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

❖ నాయుడుపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు

వైకాపా నాయకులు దగ్గరుండి మరీ..

ఇక్కడి కాలువ ఆక్రమించి కల్వర్టు నిర్మాణాన్ని వైకాపా నాయకులు దగ్గరుండి మరీ చేయిస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారులతో కుమ్మక్కై ప్లాట్లు వేసేందుకు సర్వత్రా సిద్ధం చేస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా.. అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం విమర్శలకు తావిస్తోంది.

❖ పట్టించుకోని అధికారులు

ఆనుకుని లోతట్టు ప్రాంతంలోని ఇరిగేషన్ కాలువ స్థలంలో కల్వర్టు నిర్మిస్తున్నారు. ఈ కాలువ ఆనుకుని ఉండే ఖాళీ స్థలాల్లో స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్లు చేసేందుకు ఆక్రమించి కల్వర్టు కట్టేందుకు పూనుకున్నారు.

మురుగు పారుదలకు అడ్డంకులు

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకూ నీటి పారుదల శాఖ కాలువలోనే మురుగు నీరు పారుతోంది. పట్టణంలోని సగం ప్రాంతాల ప్రధాన కాలువ ఇదే. దీన్నే ఎక్కడపడితే అక్కడ ఆక్రమిస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండు మలుపు నుంచి ఓవర్ బ్రిడ్జి వరకూ పలుచోట్ల వ్యాపార సంస్థలకు ఇష్టమొచ్చినట్లుగా ఆక్రమించి కల్వర్టులు కట్టుకుంటున్నారు. కల్వర్టులను వంకర్లు వంకర్లుగా తిప్పి కొన్ని చోట్ల వెడల్పుగా, సన్నగా నిర్మిస్తున్నారు. దీంతో కాలువ ఎన్ని మలుపులు తిరుగుతుందో చెప్పలేని పరిస్థితి. పురపాలక సంఘం పట్టణ ప్రణాళిక అధికారులు సిబ్బంది చేరుకుని డ్రైనేజీ కాలువలో నీరు పోకుండా నామమాత్రంగా హెచ్చరికలు జారీ చేశారు. అయినా వ్యవహారం నడుస్తునే ఉంది.

వెంటనే నిలిపేస్తాం..

కాలువ ఆక్రమణ విషయం మా దృష్టికి రాలేదు. ఎక్కడెక్కడో పరిశీలిస్తాం. వెంటనే పనులు నిలుపుదల చేయిస్తాం. - విశ్వనాథ్, డీఈ, నీటి పారుదల శాఖ

కలిసి రాకున్నా అభివృద్ధి ఆగదు: ఆనం

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: సభ్యులు మాతో కలిసిరావాలని.. రాకున్నా అభివృద్ధి ఆగదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం నెల్లూరు జడ్పీ సర్వసభ్య సమావేశం జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్‌కలెక్టర్ మీనా, కావలి, ఉదయగిరి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు డీవీ కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు పలు సమస్యలు ప్రస్తావించారు.

'పాఠశాల తెరిచే వరకు పిల్లల్ని పంపం'.. వెంకటగిరి: గ్రామంలో పాఠశాల తెరిచేవరకు మా పిల్లల్ని పాఠశాలకు పంపమంటూ గ్రామస్థులు తెగేసి చెప్పారు. పాలెంకోటలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈవో-2 బాబయ్య శుక్రవారం సమావేశమయ్యారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల్లో భాగంగా 3,4,5 తరగతులను ఒకే పాఠశాలలోకి తరలించారన్నారు. వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు .. సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాళమ్మ ఆలయ సమీపంలోని 33కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ పనులు చేస్తున్న దృష్ట్యా.. శనివారం ఉదయం 9 నుంచి 2 గంటలకు విద్యుత్తు ఉండదని డీఈఈ శేఖర్ తెలిపారు.

IN THE COURT OF THE VIIth ADDL. DISTRICT JUDGE: GUDUR

E.P. No: 79 / 2023

O.S. No: 1 /2020

Madiri Sreenivasulu - DHR

Vs

1) Doniparthy Bhagya Lakshmi and others. - J.Drs

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా డి.హెచ్.ఆర్ కు రావలసిన బాకీ వసూలు నిమిత్తం జేడీఆర్స్ (గతించిన ఒకటవ జె.డి.ఆర్. తర్ఫ, రెండవ, మూడవ జె.డి.ఆర్స్ తండ్రి ఆయన వారసు సుదూరా యొక్క ఎస్టేట్ అయిన) యొక్క క్రింది షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలమునకు తెచ్చి యున్నాము. వేలములో పాల్గొనదలచిన వారు తే.06-08-2025దిన పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరై వేలము షరతులను లోబడి పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District present Tirupati District, Gudur Registration District, Gudur Sub- Registration, Gudur Mandal, Chennuru Village, Chennuru Grama Panchayat Bit- II, Near Door No. 27, Assessment Nos. 279 and 367, S.Nos. 1688/1A, 1892/A and 1892/B, Block No. 4, Mittaveedi 153.84 sq. Meters of site and 102.70 Sq. Meters of Ground Floor and 102.70 Sq. Meters of First Floor, open site 51.14 Sq. Meters therein situated within the following boundaries.

East: House of K.Prasad, South: Houses of Raghavaiah and Chalamaiah and venkateswarlu, West: Road, North: House of Sankaraiah.

DHR Value Rs. 40,00,000-00

Ameen Value Rs. 60,00,000-00

బోమిడి సంజీవయ్య B.A., B.L.,

డిక్రీహోల్డరు తరపు న్యాయవాది,

గూడూరు. సెల్: 94403 77805

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు : 85002 02046

నాయుడుపేట: 80085 73970

సూళ్లూరుపేట: 96188 78782

వెంకటగిరి : 80085 73966

సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట: సమస్య: మంగళంపాడు పంచాయతీలో చేతిబోర్లు సరిగా పనిచేయడం లేదు. **- నాగమ్మ**

సమాధానం: బోరు మెకానిక్ లేక జాప్యం జరుగుతోంది. **- ఎ.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి**

గూడూరు పట్టణం: సమస్య: గూడూరు-విందూరు ప్రధాన రహదారిపై రెండో పట్టణం ప్రాంతంలో చెత్తాచెదారాలు తొలగించలేదు. **- కల్పన**

సమాధానం: సిబ్బందితో తొలగిస్తాం. **- వెంకటేశ్వర్లు, కమిషనర్**

తడ: సమస్య: తడకండ్రిగ పంచాయతీ పరిధిలో తడ-శ్రీకాళహస్తి రోడ్డులో రాత్రి సమయాల్లో వీధి దీపాలకున్న ఫ్యూజ్‌ను ఆకతాయిలు తొలగిస్తున్నారు. **- అశోక్**

సమాధానం: ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్యలు చేపడతాం. **- గాబ్రియేల్, పంచాయతీ కార్యదర్శి**

నాయుడుపేట పట్టణం: సమస్య: స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆనుకుని ఉండే వీధి మలుపులో గ్యాస్ పైపులైన్లకు గుంత తవ్వి వదిలేశారు. **- మురళీరెడ్డి**

సమస్య: స్థానిక వీధులు శుభ్రంగా లేవు. **- మునిచంద్ర**

సమాధానం: గుంత పూడ్చిస్తాం. పారిశుద్ధ్య సిబ్బందితో దుమ్ము, శుభ్రం చేయిస్తాం. **- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్**

సచివాలయానికి పేరొచ్చిందోచ్

బాలాయపల్లి: గ్రామ సచివాలయ కేంద్రానికి నేమ్‌బోర్డు కూడా లేదనేది ఈ నెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి స్పందించారు. వెంగమాంబాపురం గ్రామ సచివాలయానికి శుక్రవారం కార్యదర్శి దయాకర్ పర్యవేక్షణలో నేమ్‌బోర్డు కల్గిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

ట్యాంకు శుభ్రం

స్పందనకు వందనం

దొరవారిసత్రం: ఆనేపూడి ఎస్టీ కాలనీ వాసులు తాగునీటి ఇబ్బంది పడుతున్న విషయమై 'ఈనాడు' సమస్య ప్రచురితమైంది. అధికారులు స్పందించారు. ట్యాంకును శుభ్రం చేయించి కాలనీకి తాగునీరు సరఫరా చేస్తున్నారు.

కదిలిన మురుగు.. గూడూరు పట్టణం: పట్టణంలోని పూలతోట ప్రాంతంలో డ్రైనేజీ కాలువలో మురుగు ముందుకు కదలకపోవడంతో.. పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు సిబ్బందితో కాలువను పునరుద్ధరించారు. **బాలాయపల్లి:** పెరిమిడి పంచాయతీ మేల్నూరులో డ్రైన్లలో మురుగు తొలగించకపోవడంతో... ఇన్‌ఛార్జి ఎంపీడీవో టి.రామకృష్ణ.. కార్యదర్శి ఆర్ముగం పర్యవేక్షణలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తదితరులు

కోట, న్యూస్‌టుడే: చంద్రబాబునాయుడు ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రి అని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. చిట్టమూరు మండలం ఆరవపాళెం, ఆరూరు పంచాయతీల్లో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆరూరు, ఆరవపాళెం పంచాయతీల్లో రూ.10లక్షలతో, రూ.5లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను ప్రారంభించారు. రోడ్ల నిర్మాణానికి మరో రూ.10లక్షలు మంజూరు చేస్తామన్నారు. తెదేపా అధ్యక్షుడు కిషోర్‌నాయుడు, నియోజకవర్గ పరిశీలకులు శివకోటేశ్వర రెడ్డి, సర్పంచులు చెంగమ్మ, రాజేష్‌రెడ్డి, నాయకులు గిరినాయుడు, దేవుడు, జనార్దన్‌రెడ్డి, శివరెడ్డి, ముత్యంరాజు, శరత్‌చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలు అందుబాటులో ఉండాలి

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలో రైతు సేవాకేంద్రాలు రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఏవో దీప అన్నారు. మండలంలోని కొత్తగా బాధ్యతలు చేపట్టిన గ్రామ సహాయకులతో శుక్రవారం సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ కేంద్రాల ద్వారా రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పంట కోతలపై అవగాహన కల్పించాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో 1996-2000లో ఇంజినీరింగ్ చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్న, పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన వారు, వ్యాపారాలు, వ్యవసాయంలో స్థిరపడి ప్రస్తుతం 25 ఏళ్ల తరువాత కలిసి గురువులను సత్కరించారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందిస్తామని తెలిపారు. కరస్పాండెంట్ రామ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, కిషాందర్ పాల్గొన్నారు.

గురువులతో పూర్వవిద్యార్థులు

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: పేదలందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే విజయశ్రీ పేర్కొన్నారు. దొరవారిసత్రం మండలం బూదూరు, తనయాలి గ్రామాల్లో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేదలకు మేలు చేసేందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, సర్పంచి చెంగయ్య, మాజీ జడ్పీటీసీలు శ్రీహరిరెడ్డి, రత్నయ్య, నాయకులు శ్రీనివాసులు, చంద్రయ్య, విజయకుమార్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

రహదారి బాధితులకు న్యాయమైన పరిహారం

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి, రెవెన్యూ అధికారులు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌ఏ రహదారి విస్తీర్ణం కోసం ఇళ్లు కోల్పోయిన బాధితులకు న్యాయపరమైన పరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తోందని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి తెలిపారు. పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామం వద్ద ఎన్‌హెచ్ 71 సంబంధించి సర్వీసు రోడ్డు నిర్మాణం విషయమై భూసేకరణకు అభ్యంతరం తెలుపుతున్న లబ్ధిదారులతో శుక్రవారం చర్చించారు. వేర్వేరుగా పరిహారమివ్వాలని బాధితులు ఆర్డీవోను కోరగా.. స్థలాలు ప్రభుత్వానికి చెందినవి కావడంతో పరిహారం రాదని కొత్తగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. తహసీల్దారు హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విద్యాసామగ్రి వితరణ

విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని పోలిరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన 60 విద్యార్థులకు శుక్రవారం సూళ్లూరుపేటకు చెందిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు, బిస్కెట్లు వితరణగా అందించారు. కె.హేమలత తన మనుమరాలు సంజన పుట్టిన రోజు సందర్భంగా భోజనం పళ్లేలు, గ్లాసులు పంపిణీ చేశారు. లలిత, అరుణకుమారి, ప్రసూన, పి.రమ పాల్గొన్నారు. **ర్యాక్‌లు.. గూడూరు పట్టణం:** పురపాలక సంఘంలోని దివిపాలెం ఎంపీపీ పాఠశాలకి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కొణిదల మునిగిరీష్ దాతృత్వంతో స్టేషనరీ ర్యాక్‌లను శుక్రవారం అందజేశారు.

అసిస్టెంట్ సేల్స్‌మెన్ కావలెను

ప్రముఖ దిన పత్రికకు చందాదారులను చేర్పించడానికి చురుకైన చొరవ కలిగిన యువకులు కావలెను.

అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత

వయస్సు: 19-30 సంవత్సరాల లోపు

తెలుగులో వ్రాయడం, చదవడం వచ్చి ఉండాలి

జీతం: 15,252/- + టి.ఎ. + డి.ఎ. ఇవ్వబడును.

ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీలతో పాటు 6 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఈ క్రింది అడ్రస్ లేదా ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.

ఇంటర్వ్యూ తేది

19-7-2025 తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకాగలరు.

CIEL HR inspired by science

C/o ఈనాడు ఆఫీస్, రైల్వే కాలనీ, దేవేంద్ర థియేటర్ రోడ్డు, తిరుపతి,

ఫోన్: 99597 99553, 96665 07240, 80082 34889

గడ్డకట్టిన నిర్లక్ష్యం..!

సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని కోళ్లమిట్ట ప్రాథమిక పాఠశాలను నాడు-నేడు కింద ఎంపిక చేశారు. స్టీలు, సిమెంటు, తదితర సామగ్రిని విద్యాశాఖ పంపిణీ చేసింది. అప్పట్లో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు నాడు-నేడు పనులు సక్రమంగా పనిచేయక సిమెంటు పాడైంది. స్టీలు తుప్పు పట్టింది. తాజాగా పాఠశాలలో ఓ గదిని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. దాంతో గదిని పరిశీలించగా అందులో గడ్డ కట్టిన సిమెంటుతోపాటు, ఇతర సామగ్రి కనిపించింది. ఇక చేసేది లేక సిమెంటు బస్తాలు బయటపడేశారు. **- న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

అడుగుకో గుంత.. ఆదమరిస్తే చింత

విద్యానగర్ గాంధీబొమ్మ సెంటర్ నుంచి కళాశాల సమీపంలోని ర.భ. రోడ్డు అడుగుకో గుంతతో అధ్వానంగా మారింది. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షమొస్తే గుంతల్లో నీరు చేరి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో చోదకులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేదు. ఈ విషయమై ర.భ. ఇన్‌ఛార్జి ఏఈ మల్లికార్జున రావును వివరణ కోరగా వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, కోట**

చేతి పంపు బాగు చేయరూ!

పురపాలిక సంఘంలో తాగునీటి పథకాలు, బోర్ల మరమ్మతులు కోసం ఏటా రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు రాస్తున్నారు. క్షేత్రస్థాయిలో తగినట్లుగా పనులు కనిపించడం లేదు. నిత్యం జనసంచారం ఉండే ప్రభుత్వాసుపత్రి ఆవరణలో గతంలో చేతిపంపును ఏర్పాటు చేశారు. కుళాయిలు నుంచి నీటి సరఫరాలేని సమయంలో వేసవిలో ఈబోరు ఉపయోగకరంగా ఉంది. హ్యాండిల్ దెబ్బతిని లోపల చైను పనిచేయక పోవడంతో ఏడాది నుంచి నీరు రావడం లేదు. మోకానిక్‌లున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. సరిచేస్తే రోగులు దాహార్తి తీర్చుకుంటారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

నాడు-నేడు.. పట్టించుకోలేదు చూడు!

✦ రెండు విడతల్లోనూ విద్యార్థులకు అన్యాయమే..

మండలం: చిల్లకూరు

ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు(ఎంపీఎస్): 23

ఫౌండేషన్ (ఎఫ్ఎస్): 28 ఉన్నత: 11 గురుకుల : 1

విద్యార్థులు: 2795 (బాలురు), 2249 (బాలికలు)

అంకులపాటూరులో పాత భవనమే దిక్కు

చిల్లకూరు, న్యూస్‌టుడే: పేద విద్యార్థులు చదువుకునే సర్కారు బడులను సుందరంగా తీర్చిదిద్దుతామంటూ అప్పటి వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. ఈ క్రమంలోనే నాడు-నేడు కింద వాటిని బాగు చేసేందుకు శ్రీకారం చుట్టింది. నిధులు హారతి కర్పూరంగా కరిగిపోయాయే గానీ, పూర్తిస్థాయిలో పాఠశాలల్లో వసతులు సమకూరలేదన్న ఆరోపణలున్నాయి. భవనాలు సక్రమంగా ఉన్న వాటికి పైపై మెరుగులు దిద్ది చేతులు దులుపుకొన్నారు. రెండు విడతల్లోనూ శిథిలావస్థలోని పాఠశాల భవనాలను పట్టించుకోలేదు. దీంతో ఏళ్ల కిందట నిర్మించిన భవనాల్లోనే పిల్లలు చదువులు కొనసాగించాల్సిన దుస్థితి మండలంలో నెలకొంది.

ఎక్కడెక్కడంటే..

చిల్లకూరు మండలంలోని దాదాపు తొమ్మిది పాఠశాలలను రెండు విడతల్లోనూ జాబితాలో చేర్చలేదు. అంకులపాటూరు ఎంపీఎస్, ఓడూరు గిరిజన కాలనీ, తీపనూరు, చేడిమాల ప్రధాన, గుత్తావారిపాలెం, ముత్యాలపాడు, వడ్డికండ్రిగ, కోవూరువారిపాలెం ఎఫ్ఎస్ పాఠశాలలు, చిల్లకూరు దళితవాడ ఎంపీఎస్ అదనపు భవనం మరమ్మతులకు నోచుకోకపోవడం గమనార్హం. దీంతో కొత్తవాటిని నిర్మిస్తే మేలని విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వంపై గంపెడాశతో ఉన్నారు.

ప్రతిపాదనలు పంపాం

శిథిలావస్థలోని భవనాల వివరాలు ఉన్నతాధికారులకు నివేదించాం. అవసరమైన చోట్ల కొత్తవి మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపాం. - ఎండీ రవూఫ్ అహ్మద్, ఎంఈవో

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

కోట: చిట్టేడు సమీపంలోని ర.భ. రోడ్డుపై కోట నుంచి గూడూరుకు వెళ్తుండగా మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న వరప్రసాద్ అనే యువకుడు గేదెను ఢీకొని శుక్రవారం తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు నెల్లూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

కారును ఢీకొన్న టిప్పర్

చిల్లకూరు: స్థానిక పోలీసుస్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై శుక్రవారం కారును టిప్పర్ అదుపుతప్పి ఢీకొట్టింది. తిరుపతి నుంచి కొందరు జొన్నవాడ ఆలయ దర్శనార్థం కారులో బయలుదేరారు. ఇక్కడకు వచ్చేసరికి ప్రమాదం చోటుచేసుకుంది. కారు దెబ్బతింది. అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎస్సై సురేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని ఠాణాకు తరలించారు.

చిన్నారికి పాముకాటు

వెంకటగిరి: శ్రీకాళహస్తి మండలం జగ్గరాజుపల్లికి చెందిన ఐదేళ్ల చిన్నారి లోకేశ్ పాముకాటుకు గురయ్యాడు. శుక్రవారం రాత్రి ఇంటి ముందు ఉండగా పాము కాటు వేసింది. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలేవీ?

వెంకటగిరి: పురపాలిక పరిధిలోని పలు లేఅవుట్లకు అక్రమంగా చెరువు మట్టి తోలి చదును చేసినా జలవనరుల శాఖ అధికారులు చర్యలు చేపట్టలేదని కౌన్సిలర్, వైకాపా ఆర్టీఐ విభాగపు అధ్యక్షుడు శంకరయ్య అన్నారు. రూ.2 కోట్లు విలువ చేసే చెరువు మట్టిని అక్రమంగా తవ్వి తరలించారని, చర్యలు తీసుకోవాలని అధికారులకు శుక్రవారం వినతిపత్రం అందించారు.

తడలో తమిళనాడు పోలీసుల గాలింపు

తడ: తడకు సమీపంలో తమిళనాడు పరిధిలోని ఆరంబాకం రైల్వేస్టేషన్ వద్ద ఆరు రోజుల కిందట పట్టపగలు పదేళ్ల బాలికపై గుర్తు తెలియని దుండగుడు అత్యాచారానికి పాల్పడి పారిపోయాడు. అప్పటి నుంచి పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం రాత్రి తడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోనూ ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. నిందితుడు ఘటనకు ముందు రైల్లో వచ్చినట్లు సీసీ కెమెరా పుటేజీలో గుర్తించారు. సూళ్లూరుపేట రైల్వేస్టేషన్‌లో దిగలేదని, తడ, అక్కంపేట రైల్వేస్టేషన్లలో దిగి ఎక్కడో తల దాచుకుంటున్నట్లుగా తమిళనాడు పోలీసులు భావిస్తున్నారు. నిందితుడు హిందీలో మాట్లాడినట్లు సమాచారం.

In the Court of the VII Addl District Judge, GUDUR

E.P.No: 122/2019

AC PNo: 1/2018

M/s The Water Base Limited
Rep. by its Legal Officer,
J.V.Sreedhar Rao, Kodavaluru Village & Mandal, SPSR Nellore Dt. ...Dhr

Vs

Mr.Lingareddy Murali Krishna Reddy, S/o Chandra Sekhar Reddy, Proprietor of M/s Amrutha Aquafeeds and Chemicals, HSc No: 1136, Kothagunta Village, Chittamuru Post, Chittamuru Mandal, Tirupati Dt. ...Jdr

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి ఆదేశానుసారంగా తే 06-08-2025 దిన ఉదయం 10-30 గంllలకు పై కోర్టులో వేలము వేయుదురు. కావున వేలములో పాల్గొనువారు పై తేదీన వేలములో పాల్గొని వేలములో పై కోర్టువారు నిర్ణయించిన షరతుల ప్రకారం పాడుకోవలసినదిగా మనవి.

షెడ్యూలు

Item No.1

1) SPSR Nellore District-Naidupet Sub District Registration-Doravari Satram Mandal, Damaraya Kandriga Village. Patta No.35 Survey No.9-2 Exten: Ac.0-28 cents.

Within the following boundaries:

East: 9-3 L.Hareram Reddy's land; South: L.Harerama Reddy to some extent; West: Land of Duvvuru Kota Reddy to some extent and L.Radhika to some extent; North: 9-1 L.Harerama Reddy's Land;

D.Hr. Value: Rs.55,000/-

2) Survey No.9-5 Ac.0-87 cents.

Within the following boundaries:

East: 8-2 L.Ramaraghava Reddy land; south: 8-6 L.Hareram Reddy land to some extent and L.Ramaraghava Reddy to some extent; West: 9-1, L.Hareram Reddy land; North: L.Radhika Land:

D.Hr. Value: Rs.1,70,000/-

3)Survey No: 10-10 Extent: Ac.0-30 cents

Within the following boundaries:

East: 10-17: L. Hareram Reddy land; South: L. Hareram Reddy land and V. Audemma land; West: Esanaka Janakirami Reddy land; North: Lingareddy Mamatha land;

D.Hr. Value: Rs.60,000/-

4) Survey No.37-2 Extent: Ac.0-43 cents

Within the following boundaries:

East: Vakka Veeraswamy land; South: Poramboku; West: S.Chengamma land; North: Government land;

D.Hr. Value: Rs.1,10,000/-

5) Survey No.35-10 Extent: Ac.0-73 cents

Within the following boundaries:

East: Lingareddy Pushpavathi land; (Ac.0-38); South: Duvvuru Sumathi land; West: S.Chengamma to some extent land; North: Ganapathi Kalyani Chandra sekhar land and L.Hareram Reddy land to some extent;

D.Hr. Value: Rs.1,80,000/-

6)Survey No.49 Extent: Ac.1-34 cents

Within the following boundaries:

East: Lingareddy Chandrasekhar Reddy; South: Poramboku; West: S.No.47 Government land; North: L.Hareram Reddy to some extent;

D.Hr. Value: Rs.3,20,000/-

7) Survey No.40-2 Extent: Ac.0-11 cents

Within the following boundaries:

East; Vakati Mohan Reddy land; South: Poramboku; West: 47 Poramboku; North: Pelluru Vasudeva Reddy land to some extent and Sammana China papaiah land to some extent;

D.Hr. Value: Rs.12,000/-

Total D.Hr. Value: Rs.9,07,000/-

Item No. II

1) SPSR Nellore District-Naidupet Sub District Registration- Doravari Satram Mandal, Nadimi Kandriga Village: Patta No: 41: Survey No: 26-3 Extent: Ac.1-00

Within the following boundaries:

East: 27-7 Avadhanam Venkamma land; South: 31-1 Gonupalli Subbaiah land; West: 32-4 Duvvuru Pedda Subba Reddy land and 25-5 some extent; Gonupalli Veera Ragavaiah: North:26-2 Gonupalli Subbaiah land:

D.Hr. Value: Rs.2,10,000/-

2) Survey No.4-5 Extent: Ac.0-09 cents

Within the following boundaries:

East: 5-37 Lingareddy Ramasubba Reddy land: South: Lingareddy Muralikrishna Reddy site (Ac.0-10); West: Lingareddy Sumathi land; North: Vakati Mohan Reddy, Vakati Audemma to some extent: 0-14.

D.Hr. Value: Rs.10,000/-

3) Survey No: 4-13 Extent: Ac.0-37 cents

Within the following boundaries:

East: Government land; South: Poramboku; West: Lingareddy Murali Krishna Reddy: (40-14) to some extent; North: P.Narasimha Rao land;

D.Hr. Value: Rs.65,000/-

4) Survey No.4-18 Extent: Ac.0-25 cents

Within the following boundaries:

East: L.Radhakrishna Reddy land; South: 19/A G.Polamma land; West: 4-19 B Gonipalli Chinnaiah land; North: Duvvuru Venkata subbaiah to some extent;

D.Hr. Value: Rs.60,000/-

Total Value: Rs.3,45,000/-

Total D.Hr. Value: Rs.12,52,000/-

Total Amin Value: Rs.56,00,000/-

ఇట్లు

పి.వి.సాయికుమార్ రెడ్డి

D.H.R. తరపు న్యాయవాది, గూడూరు

(c) eenadu

UPTO 50% OFF
లక్కీ ఆడీ సేల్
ఇదిదా సర్ ప్రైజ్!
LUCKY shopping mall
WOMEN • MEN • KIDS
జగదాంబ సెంటర్
దాబా గార్డెన్స్
గోపాలపట్నం - గాజువాక
అనకాపల్లి

GENERAL SAREES

ప్రింటెడ్ జార్జెట్ శారీస్	95/-	~~195/-~~
మంగళగిరి ప్రింటెడ్ శారీస్	99/-	~~199/-~~
వారాహి పట్టు శారీస్	149/-	~~299/-~~
కేరళ కాటన్ శారీస్	199/-	~~399/-~~
కుబేరా పట్టు శారీస్	249/-	~~499/-~~
దివ్య పట్టు శారీస్	299/-	~~599/-~~
బెంగాలీ కాటన్ శారీస్	5pcs @ 499	
శ్రీకళా శారీస్	5pcs @ 999	
సూపర్ ఫాస్ట్ కాటన్ శారీస్	4pcs @ 899	
ఇక్కత్ మస్లిన్ శారీస్	4pcs @ 999	
పూర్వి సిల్క్ శారీస్	3pcs @ 799	
గ్రీన్ మ్యాంగో శారీస్	3pcs @ 899	
ధరణి పట్టు శారీస్	349/-	~~699/-~~
మోతి మహల్ బ్లౌజ్ శారీస్	379/-	~~699/-~~
కాంచీపురం పట్టు శారీస్	399/-	~~799/-~~
సాఫ్ట్ శిల్క్ శారీస్	499/-	~~999/-~~
మందాకిని పట్టు శారీస్	549/-	~~1099/-~~
శిల్క్ ఎంబోజ శారీస్	599/-	~~1199/-~~
రుద్ర పట్టు శారీస్	699/-	~~1399/-~~
భాగ్యశ్రీ వర్క్ శారీస్	749/-	~~1599/-~~
నక్షత్ర పట్టు శారీస్	899/-	~~1499/-~~
డ్రీమ్ వర్క్ శారీస్	999/-	~~1999/-~~
గంగోత్రి పట్టు శారీస్	1099/-	~~2199/-~~
గాయత్రి పట్టు శారీస్	1199/-	~~2399/-~~

LADIES WEAR

6 లెగ్గింగ్స్	399/-
7 డ్రస్ మెటీరియల్స్	499/-
7 కుర్తీస్	499/-
4 ఫ్యాన్సీ కాటన్ టాప్స్	499/-
3 కుర్తి సెట్	899/-
5 బొటమ్స్	499/-
2 కార్డ్ షర్ట్	799/-
4 వెస్టర్న్ టాప్స్	999/-
7 టీ- షర్ట్స్	499/-
4 వెస్టన్ షార్ట్ ఫ్రాక్స్	999/-
4 నైటీస్	499/-
షరార	UPTO 30% OFF

PATTU SAREES

శ్రీ వేదా పట్టు శారీస్	₹ ~~2499/-~~ ₹ 1249/-
కంచి పడయా శారీస్	₹ ~~3999/-~~ ₹ 1999/-
సహస్ర పట్టు శారీస్	₹ ~~4999/-~~ ₹ 1999/-
యశోద బ్రొకెడ్ శారీస్	₹ ~~2999/-~~ ₹ 5999/-
క్యాటలాగ్ శారీస్	UP TO 30%
గద్వాల్	UP TO 40%
డిజైనర్ వర్క్ శారీస్	UP TO 50%
కలంకారీ గద్వాల్	₹ ~~499/-~~ ₹ 899/-

డిజిటల్ ప్రింటెడ్ హాఫ్ శారీస్ ~~599/-~~ 1199/-

MENS WEAR



OXEMBERG, COOLCOLORS, TWILLS, BLUE JERSEY
Buy 2 @ 1599/-

CANOE, ROOKIES, CRIMSOUNE CLUB, spykar
BUY 2 GET 50% OFF

MUFTI
Flat 50% Off

LINEN CLUB, parx, U.S. POLO ASSN.
Buy 2 Get 2 FREE

Branded Tracks 2@499/-

KILLER, Levi's, FLYING MACHINE
Buy 1 Get 1 FREE

Jeans 2@899/- to 1499/-

Shirts 2@899/- to 1499/-

Cottons 2@899/- to 1499/-

HANDLOOM

4 డోర్ కర్టెన్స్	₹ 299
4 బెడ్‌షీట్స్	₹ 499 (4x6)
5 బెడ్‌షీట్స్	₹ 999 (6x6)
పిల్లోస్	1+1 ₹ 99
4 టవల్స్	₹ 199
7 పెట్టీ కోట్స్	₹ 499

KIDS WEAR

1+1 & COMBO OFFERS

*T&C Apply

(c) eenadu

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ఎత్తయిన పర్వత శ్రేణులు, విశాలమైన మైదానాలు, పీఠభూములు, తీరప్రాంతాలు, ఎడారులు, ద్వీపాలతో భారత భౌగోళిక నిర్మితి చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఉత్తరాన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన హిమాలయ పర్వతాలు ఉంటే, వాటికి దిగువన గంగా-సింధు మైదానాలు విస్తరించి ఉన్నాయి. దక్షిణాన దక్కన్ పీఠభూమి ఉంది, దీనికి తూర్పు, పడమరల్లో తూర్పు, పశ్చిమ కనుమలు సరిహద్దులుగా ఉన్నాయి. మొత్తం విస్తీర్ణంలో ఒక సగం భూభాగంతో, మరో సగం సముద్రంతో అనుసంధానమై విలక్షణంగా ఉంటుంది. భూమి ఉత్తరార్ధ గోళంలో, ఆసియా ఖండానికి దక్షిణంలో అత్యధిక జనాభాతో, అతి పెద్ద దేశంగా ఉన్న ఈ విశిష్ట భూభాగం భౌగోళిక విశేషాలపై పోటీ పరీక్షార్థులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. విస్తీర్ణం, తీరరేఖ, ప్రాదేశిక జలాల పరిధి, ప్రామాణిక కాలమానం మొదలైన గణాంకాలను, ఇతర వివరాలను తెలుసుకోవాలి.

వైవిధ్య స్వరూపాల ద్వీపకల్పం!

భారతదేశ భౌగోళిక నిర్మితి

భారత్ భౌతిక, సాంఘిక, సాంస్కృతిక వైవిధ్యాలతో విస్తారమైన భూభాగాన్ని కలిగి ఉంటుంది. దేశ క్షేత్రీయ ఆకారం, ఉనికి, పొరుగు దేశాలతో సరిహద్దులు, సముద్ర తీరం, వివిధ దీవులు పరిశీలిస్తే ఒక ఖండానికి ఉండే లక్షణాలన్నీ కనిపిస్తాయి. అందుకే భారతదేశాన్ని 'ఉపఖండం' అంటారు. చారిత్రకంగా గమనిస్తే ఒకప్పటి అవిభక్త భూభాగంలో నేటి పాకిస్థాన్, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక, మాల్దీవులు ఉపఖండం భాగాలే. మూడు వైపుల్లో నీరు (సముద్రం) ఒక వైపు భూభాగం ఉండటం వల్ల 'ద్వీపకల్పం'గా కూడా భారత్‌ను వ్యవహరిస్తారు. నాలుగు వైపుల్లో నీరుండే ప్రాంతాన్ని ద్వీపం అంటారు. సింధూనది పేరు మీదుగా దేశం పేరు స్థిరపడిందని చెబుతారు. దేశాన్ని దండయాత్ర చేసిన గ్రీకులు సింధూనదిని 'ఇండస్' అని పలికేవారు. ఇండస్ నది పరీవాహక ప్రాంతాల్లో ఉండేవారిని ఇండోయిలు/ ఇండియన్స్ అని పిలిచేవారు. తద్వారా దేశానికి 'ఇండియా' అనే పేరు వచ్చినట్లు తెలుస్తోంది.

భూగోళంలో ఉత్తరార్ధ గోళంలో, ఆసియా ఖండంలో దక్షిణ భాగంలో భారతదేశం ఉంటుంది. జనాభా పరంగా ప్రపంచంలో మొదటి స్థానం, భూభాగ పరంగా 7వ స్థానంలో ఉంది. ప్రపంచ భూభాగంలో భారత్ వాటా 2%. వైశాల్యపరంగా చూస్తే 3.28 మిలియన్ చదరపు కిలోమీటర్లు. ఉత్తర- దక్షిణాల పొడవు 3,214 కిలోమీటర్లు; తూర్పు-పడమరలుగా 2,933 కిలోమీటర్లు. 8°.4' నుంచి 37°.6' ఉత్తర అక్షాంశం; 68° 7' నుంచి 97° 25' తూర్పు రేఖాంశం మధ్య ఉంది. దేశ తూర్పు, పడమర సరిహద్దుల మధ్య సమయంలో 2 గంటల వ్యత్యాసం ఉంటుంది.

◆ దేశ తూర్పు సరిహద్దుగా అరుణాచల్‌ప్రదేశ్, పడమర సరిహద్దుగా గుజరాత్‌లోని సౌరాష్ట్ర, ఉత్తరాన లద్దాఖ్ (ఇందిరా కల్), దక్షిణాన ప్రధాన భూభాగంలో కేప్ కెమరూన్, దీవుల పరంగా గ్రేట్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్.

భూగోళంలోని ఉత్తరాన ఉన్న కర్కటరేఖ దేశ మధ్య భాగం నుంచి వెళుతోంది. ఈ రేఖ గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, త్రిపుర, మిజోరం రాష్ట్రాల మీదుగా వెళుతోంది.

◆ భారతదేశానికి పశ్చిమ భూసరిహద్దులో పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, చైనా (టిబెట్); ఉత్తరాన నేపాల్, భూటాన్; తూర్పున బంగ్లాదేశ్, మయన్మార్ ఉన్నాయి. దక్షిణాన సముద్ర సరిహద్దుల్లో శ్రీలంక, మాల్దీవులు ఉన్నాయి. భారతదేశ అంతర్జాతీయ భూసరిహద్దు 15,200 కిలోమీటర్లు. ఇది పశ్చిమం, వాయవ్యం నుంచి ఉత్తరాన ఈశాన్య భాగం వరకు ఉంటుంది. దేశానికి అత్యధిక పొడవైన భూసరిహద్దు బంగ్లాదేశ్‌తో, అతి తక్కువ భూసరిహద్దు అఫ్గానిస్థాన్‌తో ఉంది.

గుజరాత్ తీరం

కేప్ కెమరూన్

ఇందిరా పాయింట్

దేశంలో ప్రస్తుతం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం 29వ రాష్ట్రంగా 2014లో ఏర్పడగా, 2019 అక్టోబరులో జమ్ము-కశ్మీర్ రాష్ట్రాన్ని జమ్ము-కశ్మీర్, లద్దాఖ్‌లుగా వేరు చేసి రెండింటినీ కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు. దాంతో రాష్ట్రాల సంఖ్య 28కి తగ్గింది. ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతాలు (8). అవి.. 1) అండమాన్, నికోబార్ దీవులు 2) చండీగఢ్ 3) దాద్రానగర్ హవేలి, డామన్- డయ్యు, 4) దిల్లీ 5) జమ్ము-కశ్మీర్, 6) లద్దాఖ్ 7) లక్షదీవులు 8) పుదుచ్చేరి.

◆ విస్తీర్ణపరంగా పెద్ద రాష్ట్రాలు రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర. చిన్న రాష్ట్రం గోవా. మూడు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి. (కరైకల్ - తమిళనాడు, యానాం - ఆంధ్రప్రదేశ్, మాహె - కేరళ)

◆ భూపరివేష్టిత రాష్ట్రాలు (సముద్ర తీర రేఖ లేని రాష్ట్రాలు) మొత్తం ఆరు. అవి.. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఝార్ఖండ్, హరియాణా. దేశంలో అత్యధిక రాష్ట్రాలతో(8) సరిహద్దులున్న రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్. అతి తక్కువ రాష్ట్రాలతో (1) సరిహద్దు ఉన్నవి సిక్కిం, మేఘాలయ.

◆ భారతదేశ ప్రామాణిక కాలాన్ని 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం ఆధారంగా నిర్ణయించారు. ఇది గ్రీన్‌విచ్ రేఖ కంటే 5 గంటల 30 నిమిషాల ముందు ఉంటుంది. భారత కాలప్రామాణిక రేఖ పుదుచ్చేరి; ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల మీదుగా వెళుతుంది.

అండమాన్, నికోబార్ దీవులు

దేశ పటాన్ని పరిశీలిస్తే సగభాగం భూభాగంతో, సగభాగం సముద్ర సరిహద్దుతో విభజించి ఉన్నట్లు ఉంటుంది. భారత సముద్ర తీర ప్రాంతం ప్రధాన భూభాగానికి 6,100 కిలోమీటర్లు ఉండగా అండమాన్-నికోబార్, లక్షదీవులు లాంటి దీవులతో కలిపి 7,517 కిలోమీటర్ల తీరరేఖ ఉంది. ప్రపంచంలో తీరరేఖ పరంగా భారత్ 18వ స్థానంలో ఉంది. పొడవైన తీరరేఖ ఉన్న రాష్ట్రాలు గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు. అతితక్కువ తీరరేఖ ఉన్నవి గోవా, పశ్చిమ బెంగాల్. దేశంలో మొత్తం 9 రాష్ట్రాలకు తీరరేఖ ఉండగా, అందులో తూర్పు తీరాన 4, పశ్చిమతీరాన 5 రాష్ట్రాలున్నాయి. 4 కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా సముద్ర తీరం ఉంది. దేశంలో తీరరేఖ ఉన్న జిల్లాలు 73. మూడు సముద్రాల తీరరేఖ ఉన్న రాష్ట్రం తమిళనాడు. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి 12 నాటికల్ మైళ్లు (తీరం నుంచి), వాణిజ్య హక్కు ఉన్న జలాల పరిధి 200 నాటికల్ మైళ్లు.

ముఖ్యాంశాలు

◆ ప్రపంచ జనాభాలో భారత్ మొదటి స్థానంలో ఉంది. ప్రపంచ భూవిస్తీర్ణంలో ఏడో స్థానంలో ఉంది. ◆ దేశంలో మొత్తం రాష్ట్రాలు 28, కేంద్రపాలిత ప్రాంతాలు 8. ◆ కర్కటరేఖ 8 రాష్ట్రాల నుంచి పోతుంది. ◆ భారత కాలమానంలో తూర్పు, పడమర చివర ప్రాంతాల మధ్య తేడా 2 గంటలు. ◆ దేశ ఉత్తర చివరి ప్రాంతం ఇందిరా కల్ (లద్దాఖ్). ◆ దేశ దక్షిణ చివరి ప్రాంతం ఇందిరా పాయింట్ (నికోబార్ దీవులు). ◆ దేశ అంతర్జాతీయ భూసరిహద్దు రేఖ పొడవు 15,200 కి.మీ.లు. ◆ దేశ అంతర్జాతీయ సముద్ర తీర రేఖ పొడవు 7,517 కి.మీ.లు (దీవులతో కలిపి). ◆ మూడు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి. ◆ దేశంలో అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు ఉన్న రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్. ◆ భారత ప్రామాణిక కాల రేఖ 82 1/2 డిగ్రీల తూర్పు రేఖాంశం. ◆ దేశంలో అంతర్జాతీయ సముద్రతీర రేఖ ఉన్న రాష్ట్రాలు 9. ◆ మూడు సముద్రాల తీరరేఖ ఉన్న రాష్ట్రం తమిళనాడు. ◆ దేశ ప్రాదేశిక జలాల పరిధి 12 నాటికల్ మైళ్లు.

మాదిరి ప్రశ్నలు

1. విస్తీర్ణంలో భూభాగపరంగా భారతదేశం ప్రపంచంలో ఎన్నో స్థానంలో ఉంది?
   1) మొదటి 2) రెండో 3) ఐదో 4) ఏడో
2. ప్రస్తుతం మన దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య?
   1) 29 రాష్ట్రాలు, 10 కేంద్రపాలిత ప్రాంతాలు
   2) 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు
   3) 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు
   4) 28 రాష్ట్రాలు, 9 కేంద్రపాలిత ప్రాంతాలు
3. మన దేశంలో కర్కటరేఖ ఎన్ని రాష్ట్రాల ద్వారా వెళుతుంది?
   1) 5 2) 8 3) 12 4) 15
4. మన దేశంలో ఏ రాష్ట్రం మూడు సముద్రాల తీర రేఖ కలిగి ఉంది?
   1) కేరళ 2) తమిళనాడు
   3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
5. భారత్‌తో అతి పొడవైన భూ సరిహద్దు ఉన్న దేశం?
   1) చైనా 2) పాకిస్థాన్
   3) అఫ్గానిస్థాన్ 4) బంగ్లాదేశ్
6. కింది వాటిలో భూపరివేష్టిత రాష్ట్రం కానిది?
   1) అస్సాం 2) తెలంగాణ
   3) హరియాణా 4) మధ్యప్రదేశ్

సమాధానాలు

1-4; 2-3; 3-2; 4-2; 5-4; 6-1.

రచయిత: డాక్టర్ గోవగోని ఆనంద్

కరెంట్ అఫైర్స్

■ బ్రిక్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (బీఆర్ఐసీఎస్ సీసీఐ) నూతన ఛైర్మన్‌గా ఇటీవల ఏ భారతీయుడు బాధ్యతలు స్వీకరించారు? (ఈయన కేఆర్ చావ్లా అండ్ కో అడ్వకేట్స్ సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్నారు.)
జ: హర్వంష్ చావ్లా

మాదిరి ప్రశ్నలు

■ భారత ప్రభుత్వం ఇటీవల ఏ ప్రముఖ క్రీడాకారుడికి టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది? (ఈయన టోక్యో ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో లో స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. ఇప్పటికే భారత సైన్యంలో సుబేదార్ మేజర్ పదవిలో ఉన్నాడు.)
జ: నీరజ్ చోప్రా

■ అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు? (సమాజంలో కుటుంబాలు పోషించే ముఖ్యమైన పాత్రను గుర్తించడానికి 1994లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది.)
జ: మే 15

■ ఏ రాష్ట్రంలోని జెవార్‌లో సెమీ కండక్టర్ అసెంబ్లీ, ప్యాకేజింగ్ ప్లాంట్‌ను రూ.3,706 కోట్ల వ్యయంతో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
జ: ఉత్తర్‌ప్రదేశ్

మరింత సమాచారం

మాక్ కౌన్సెలింగ్ 2025
ఐసెట్
నీట్



స్థలాల ఆక్రమణలో వారే సూత్రధారులు

వైకాపా నాయకులపై మూర్తియాదవ్ ఆరోపణలు

మాట్లాడుతున్న కార్పొరేటర్ మూర్తియాదవ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో జీవీఎంసీ పార్కులు, ఖాళీ స్థలాల ఆక్రమణలో వైకాపా నాయకులే సూత్రధారులని 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. అక్రమార్కులకు డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగంలోని రాష్ట్రస్థాయి అధికారి సహకరిస్తున్నారన్నారు. శుక్రవారం ఆయన ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "మధురవాడ ఎంఎస్ఆర్ లే అవుట్‌లోని సీతాకోకచిలుక పార్కులో స్థలం కోసం, నరవ సాంఘిక సంక్షేమ శాఖ లే అవుట్‌లో ఖాళీ స్థలం మార్పిడికి వైకాపా నాయకుల అనుచరులే దరఖాస్తులు చేశారు. వారికి కూటమి నాయకులు కొందరు సహకరిస్తున్నారు. రేవళ్లపాలెంలో రూ.208 కోట్ల విలువైన టీడీఆర్ రద్దయినా.. మళ్లీ దరఖాస్తుకు అనుమతి ఇవ్వడంపై పలు అనుమానాలు ఉన్నాయి. నగరంపాలెం రహదారి విస్తరణలో జారీ చేసిన టీడీఆర్లలోనూ అక్రమాలు జరిగాయి. సాయినగర్ వుడా లే అవుట్‌లో ఖాళీ స్థలానికి టీడీఆర్ మంజూరు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొమ్మాది సర్వే నెంబరు 29/4లోని వుడా లే అవుట్‌లో ఖాళీ స్థలం ఇప్పటికే ప్రైవేటు వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. ఎండాడ మాస్టర్ ప్లాన్‌లో రహదారి విస్తరణ చేపట్టకుండానే టీడీఆర్ జారీ చేశారు. మధురవాడ సర్వే నెంబరు 6/3లో రేవళ్లపాలెం శ్మశానవాటిక స్థలానికి టీడీఆర్ కోరుతూ ఇప్పటికే ఓ దరఖాస్తు అందింది. వీటిపై ప్రభుత్వం విచారణ జరిపి, అక్రమ టీడీఆర్‌లు జారీ చేయకుండా నియంత్రించాలి. సీతాకోకచిలుక, నరవ స్థల మార్పిడికి సంబంధించి కౌన్సిల్ ఆమోదం లేదు. ఫేకర్ లే అవుట్ పార్కు స్థలం కాజేసేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తులు గతంలో వైకాపా నేత విజయసాయిరెడ్డిని ఆశ్రయించి, బేరసారాలు సాగించారు. అప్పట్లో వ్యూహం బెడిసికొట్టడంతో, ఇప్పుడు మళ్లీ కూటమి నాయకుల సహకారంతో స్థలం దక్కించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని మూర్తియాదవ్ ఆరోపించారు.

'హిందీ' అమలుకు ప్రాధాన్యం


సమావేశంలో పాల్గొన్న టోలిక్ ప్రతినిధులు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : హిందీ అమలుపై ప్రచారానికి అంకిత భావంతో పని చేస్తున్న సంస్థలు, అధికారుల సేవలు అభినందనీయమని టోలిక్ విశాఖపట్నం ఛైర్మన్, మొయిల్ సీఎండీ, ఉక్కు ఇంఛార్జి సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా అన్నారు. శుక్రవారం ఉక్కునగరంలోని మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ అధికార భాషా అమలు కమిటీ(టోలిక్) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష అమలుకు కృషి చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, హిందీ అధికారులను సత్కరించారు. కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ సురేష్ చంద్ర పాండే, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార భాషాశాఖ డిప్యూటీ డైరెక్టర్(అమలు) అనిర్బన్ కుమార్ బిశ్వాస్, విశాఖలోని హిందీ బోధనా పథకం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రీటా త్రివేది తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకరు ఢీకొని కూలీ మృతి

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం వీడీఆర్ గోదాముల వద్ద ఈనెల 17న రాత్రి ఆయిల్ ట్యాంకరు ఢీకొని దినసరి కూలీ మృతి చెందాడు. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థాక ఏఎస్సార్ కాలనీకి చెందిన వెంకటరావు(38) డాక్‌యార్డు దరి ఓ ప్రైవేట్ సంస్థలో కూలీగా పనిచేస్తున్నాడు. 17వ తేదీ రాత్రి 7గంటల సమయంలో ధనరెడ్డి గోడౌన్ సమీపంలో నడిచి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆయిల్ ట్యాంకరు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతన్ని సహచరులు కేజీహెచ్‌కు తరలించగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఆదేశం

ఏయూలో ఖాళీలపై ఎస్సీ కమిషన్ సభ్యుడి ఆగ్రహం

మాట్లాడుతున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామ్‌చందర్, చిత్రంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చీ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో ఎస్సీ బ్యాక్‌లాగ్ పోస్టులను 3 నెలల వ్యవధిలో భర్తీ చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్‌చందర్ ఆదేశించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌కు వెళ్లారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో నిర్వహించిన సమీక్షలో రామ్‌చందర్ పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాలుగేళ్ల నుంచి బ్యాక్‌లాగ్ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదో వివరణ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఏయూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ ద్వారా ఎస్సీలకు ప్లాట్లు కేటాయించాలన్నారు. ఎస్సీలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ కింద ఎంత మేర రుణాలు ఇచ్చారో 15 రోజుల్లో నివేదిక అందజేయాలని సూచించారు. ఏదైన ఘటనలో ఎస్సీ సామాజిక వర్గం బాధితులకు సకాలంలో న్యాయం అందించేలా పోలీసు వ్యవస్థ పని చేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ జి.సునీల్, కుమార్‌బాబు, డీసీపీలు అజిత, మేరీప్రశాంతి, డీఆర్వో భవానీశంకర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, కమిషన్ అధికారులు నవీన్, వరప్రసాద్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

'పేదలకు సేవలందించే సంస్థలకు సహకరించాలి'

వేపగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థికంగా వృద్ధి చెందిన వారు పేదలకు సేవలందించే స్వచ్ఛందసంస్థలకు సహకరించాలని రాష్ట్ర శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు. నాయుడుతోటలోని శ్రీసాయిమాధవనగర్‌లోని శంకర్‌ఫౌండేషన్ కంటిఆసుపత్రిని శుక్రవారం పరిశీలించారు. పేదలకు ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను గురించి ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సేవలు ప్రారంభించినప్పటినుంచి నేటికి సుమారు 18 లక్షలమంది రోగులను పరీక్షించి అందులో సుమారు 4.85 లక్షల మందికి కంటి ఆపరేషన్లు చేయడం చిన్నవిషయం కాదన్నారు. అనంతరం ఆపరేషను చేయించుకునేందుకు వచ్చిన రోగులను ఆయన పరామర్శించారు. పండ్లు, కళ్లజోళ్లు, మందులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణమోహన్, ప్రజా సంబంధాల అధికారి బంగార్రాజు, సీనియర్ వైద్యులు డాక్టర్ రవీంద్ర, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే ఆరోపణలు

వైకాపా అధినేత జగన్ తీరుపై మంత్రి పార్థసారథి మండిపాటు

కొలుసు పార్థసారథి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వైకాపా అయిదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసాలు, పోలవరంతో సహా నీటి పారుదల ప్రాజెక్టుల్లో జరిగిన తప్పిదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం విశాఖపట్నంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రానికి పెట్టుబడుదారులు, నిధులు రాకూడదనే ఉద్దేశంతో జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, అబద్ధాలే పునాదిగా చేసుకుని వైకాపాను నడిపిస్తున్నారు. ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తూ, పోలీసులను కించపరిచేలా మాట్లాడడం దారుణం. రాజకీయ లబ్ధి కోసమే జగన్ ఇదంతా చేస్తున్నారు. ఆయన సీఎంగా ఉన్న కాలంలో.. పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని దుస్థితిలో ఉండేవారు. ఇప్పటికైనా జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిలా ప్రవర్తించాలి. కూటమి పాలనలో 2027 నాటికి పోలవరం పూర్తి చేసి ఆయా ప్రయోజనాలు ప్రజలకు అందిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు.

'ఒన్ స్టాప్' కేంద్రం సేవలపై ఆరా

దస్త్రాలు పరిశీలిస్తున్న అదనపు డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజ్‌కమల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేజీహెచ్ ఆవరణలోని 'ఒన్ స్టాప్ సెంటర్'ను శుక్రవారం నగర పోలీసు విభాగం అదనపు డిప్యూటీ పోలీసు కమిషనర్ (ఏడీసీపీ) డాక్టర్ వీబీ.రాజ్‌కమల్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం కేంద్రానికి వచ్చిన ఆయన పలు దస్త్రాలు పరిశీలించి, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. కేంద్రం నిర్వాహకురాలు జి.శరణ్య, మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో 'స్వచ్ఛ' అవార్డు

మేయర్ పీలా శ్రీనివాసరావుకు స్వాగతం పలుకుతున్న అధికారులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : స్వచ్ఛతలో విశాఖ నగరం మరింత మెరుగుపడాలని మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. దిల్లీలో జాతీయ స్థాయి స్వచ్ఛ అవార్డు అందుకున్న ఆయన శుక్రవారం రాత్రి జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అవార్డు రావడానికి కారకులైన పారిశుద్ధ్య కార్మికులు, నగర ప్రజల కృషిని మేయర్ ప్రశంసించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్యం విభాగాధికారుల శ్రమకు ఫలితం దక్కిందన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజినీర్ పల్లంరాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకర్‌రావు, ఏడీసీ వర్మ, వ్యయ పరిశీలకులు వాసుదేవారెడ్డి, డీసీఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎన్.రవి, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొట్లాట కేసులో నిందితులకు జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : కొట్లాట కేసులో నేరం రుజువు కావడంతో ఐదుగురు నిందితులకు ఏడాది చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు మొదటి నిందితుడికి రూ.51 వేల జరిమానా, మిగిలిన వారికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తూ 11వ అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక న్యాయస్థానం) న్యాయమూర్తి పి.శ్రీసత్యదేవి తీర్పు ఇచ్చారు. నిందితులు చెల్లించే జరిమానాలో బాధిత మహిళకు రూ.25 వేలు, ఆమె భర్తకు రూ.25వేలు పరిహారంగా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.వి.ఆర్.మూర్తి శుక్రవారం అందించిన కేసు వివరాలివి. కంచరపాలెం ప్రాంతానికి చెందిన బి.గోపీనాథ్, పి.గోవర్ధన్, డి.సూర్యకుమార్, ఎన్.ఉదయ్‌ప్రణీత్, ఆర్.హేమంత్ స్నేహితులు. అదే ప్రాంతంలో టి.నీలవేణి తన భర్త, పిల్లలతో నివాసం ఉంటున్నారు. 2019 ఆగస్టులో మొదటి నిందితుడు బి.గోపీనాథ్ ఆకతాయి చేష్టలతో నీలవేణిని ఇబ్బంది పెట్టడంతో ఆమె నిలదీసింది. దీంతో గోపీనాథ్ దుర్భాషలాడి ఆమెపై చేయి చేసుకున్నాడు. ఇంతలో బాధితురాలి తల్లి, భర్త వచ్చి అడ్డుకున్నారు. ఆ సమయంలో గోపీనాథ్ స్నేహితులు అక్కడకు చేరుకుని బాధిత కుటుంబంపై దాడి చేశారు. ఈ ఘటనపై బాధిత మహిళ ఫిర్యాదుతో కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల్ని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

ఉత్తరాంధ్ర నీటి వాటా నిర్ణయించాలని లేఖ

సీతంపేట, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రకు చట్టపరంగా రావాల్సిన నీటి వాటాను నిర్ణయించాలని ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక గౌరవ అధ్యక్షుడు ఆచార్య కె.ఎస్.చలం ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఉత్తరాంధ్ర నుంచి గోదావరిలో కలుస్తున్న శబరి, సీలేరు మిగులు జలాల నీటి వనరులను వినియోగించుకునేందుకు ఇక్కడి ప్రజలు, రైతుల కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని నీటి పారుదల అవసరాలపై దృష్టి సారించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఉత్తరాంధ్రకు చెందాల్సిన నీటి వాటా అడగటం ఇక్కడి ప్రజల నిజమైన హక్కు, చట్టబద్ధమైన డిమాండ్ అని లేఖలో పేర్కొన్నారు.

వుడాపార్కులో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్

దస్త్రాలు పరిశీలిస్తున్న వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, శాప్ ఛైర్మన్ రవినాయుడు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వుడాపార్కులో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ రింక్ నిర్మించనున్నట్లు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం వుడాపార్కులో ప్రస్తుత స్కేటింగ్ రింక్‌ను ప్రణవ్‌గోపాల్, శాప్ ఛైర్మన్ వి.రవినాయుడు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో శాప్ సహకారంతో ఈ రింక్ నిర్మాణం చేపడతామన్నారు. 2027లో ఆసియాస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌నకు విశాఖ వేదిక కానుందని తెలిపారు. అనంతరం స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు వారిని సత్కరించారు. శాప్ డైరెక్టర్లు బుచ్చిరాజు, ఎం.డి.రమేష్‌కుమార్, జగదీశ్వరి, వీఎంఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులు భవానీశంకర్, బలరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు

డాక్టర్ వి.నారాయణన్‌కు స్వామి చిత్రపటం అందిస్తున్న నిర్వాహకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ పర్యటనలో ఉన్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఇతర పరిశోధకులు శుక్రవారం ఆశీల్‌మెట్ట సంపత్ వినాయగర్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం నిర్వాహకులు సంప్రదాయ స్వాగతం పలికి, స్వామి చిత్రపటాన్ని అందించారు. ★ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం కుటుంబ సమేతంగా స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ★ నగరానికి చెందిన ఆర్.అజయ్, మీనాకుమారి దంపతులు ఆలయ అన్నప్రసాద వితరణకు రూ.50వేలు, స్వామి మూల నిధికి రూ.50వేలు విరాళం అందజేశారు.

(c) eenadu

అంటగట్టే ముఠా.. కొంటే తంటా!!

★ నకిలీ పత్రాలతో స్థలాలు అమ్మేస్తున్న మాయగాళ్లు
★ వరుస ఉదంతాలతో కలకలం

బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీలో అక్రమార్కులు అమ్మేసిన ఓ స్థలం

ఈనాడు–విశాఖపట్నం, మధురవాడ–న్యూస్‌టుడే: 'స్థలాల యజమానులు స్థానికంగా ఉన్నారా? లేరా?... వేరే చోట ఉద్యోగాలు చేస్తున్నారా? విదేశాల్లో ఉంటున్నారా? పట్టాదారుల్లో ఎవరైనా చనిపోయారా?' అని అక్రమార్కులు పక్కాగా ఆరా తీస్తారు. వారెవరూ ఇక్కడ లేరని తెలితే చాలు... రోజుల వ్యవధిలో నకిలీ పత్రాలు సృష్టించేస్తారు. వారసులు, హక్కుదారులుగా చెప్పుకొని దర్జాగా విక్రయించేస్తున్నారు. ఎప్పటికో ఈ విషయం తెలిసి.. అసలైన యజమానులు లబోదిబోమంటున్నారు.

మధురవాడలో కేటుగాళ్లు

మధురవాడలో స్థలాల విలువ చాలా ఎక్కువ. అందుకే ఇటీవల మధురవాడ కేంద్రంగా నకిలీ పత్రాలు సృష్టించే ముఠాలు పెరిగిపోయాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తుండటంతో ఒక్కో బాగోతం భయటపడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఐదు స్థలాలను నకిలీ పత్రాలతో కబ్జా చేసిన తీరు బయటపడింది. ఈ కేటుగాళ్ల ముఠాలకు కొందరు డాక్యుమెంట్ రైటర్లు, రాజకీయ నాయకులు అండదండగా ఉన్నట్లు సమాచారం.

ఇదీ పన్నాగం: లే-అవుట్‌లలో ఖాళీ స్థలాల వివరాలు రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి సంపాదిస్తారు. తొలుత ఆ యజమాని చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టిస్తారు. ఆ యజమానికి వారసులుగా ఓ మహిళను చూపించి ఫ్యామిలీ సర్టిఫికేట్ తీసుకుంటారు. ఈ పత్రాలతో స్థలాలు రిజిస్ట్రేషన్ చేయిస్తారు. ఈసీలో చూస్తే యజమాని పేరు అలాగే ఉన్నా..వారసుల పేరు మాత్రం నకిలీ మహిళది ఉంటుంది. ఈసీ చూపించి ప్లాట్లు చేతులు మార్చేస్తున్నారు.

★ అదేవిధంగా తాత ముత్తాతల నుంచి సంక్రమించిన స్థలం అంటూ నకిలీ అడంగళ్, ఎఫ్‌ఎంబీ సృష్టిస్తున్నారు. వాటి ఆధారంగా జీపీఏ (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) చేసుకుంటారు. ఆ వెంటనే రిజిస్ట్రేషన్ చేసి సొమ్ములు సంపాదిస్తున్నారు.

వెలుగులోకి కొన్నే..

సందర్భం 1 బీచ్ రోడ్డులో రామానాయుడు స్టూడియో సమీపంలో 1986 నాటిదిగా ఒక డాక్యుమెంట్ సృష్టించారు. 2004, 2006, 2009లో మూడుసార్లు రిజిస్ట్రేషన్లు అయినట్లు పత్రాలు సృష్టించి స్థలంలో పాగా వేశారు. నిజమైన యజమానులు తెరపైకి రావడంతో స్టేషన్‌లో విచారణ చేపట్టారు. ఇరువర్గాలను పత్రాలు తీసుకురమ్మని చెప్పగా, అందులో పాగా వేసిన వారి మోసం బయటపడింది. దాదాపు రూ. 15 కోట్ల విలువైన 2,900 గజాలను కొట్టేసేందుకు యత్నించారు.

సందర్భం 2 మధురవాడ షిప్‌యార్డు లే-అవుట్‌లో 1980లో తాతముత్తాతల పేరుతో ఓ అడంగళ్ తెచ్చి నకిలీ పత్రాలు సృష్టించారు. రూ. 7కోట్ల విలువైన స్థలంపై కన్నేయడంతో యజమాని ఫిర్యాదు చేశారు.

సందర్భం 3 మధురవాడ సర్వేనెంబరు 203/14ఏలో బ్యాంక్ ఆఫీసర్స్ లేఅవుట్‌లో నకిలీ పత్రాలు సృష్టించి 1500 గజాలకు పైగా స్థలాన్ని కొట్టేసినట్లు గుర్తించి బాధితులు ఫిర్యాదు చేశారు.

సందర్భం 4 మధురవాడ టీచర్స్ లేఅవుట్‌లో ముగ్గురికి చెందిన 900 గజాలను 150 గజాల చొప్పున నకిలీ పత్రాలతో అమ్మేసిన బాగోతం వెలుగులోకి వచ్చింది. ఖతార్‌లో ఉండే ఓ కుటుంబం ఈ నకిలీ ప్లాటు కొనుగోలు చేసి మోసపోయినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ముఠా మాటలు నమ్మి తాను ఓ 150 గజాలు తీసుకున్నానంటూ శుక్రవారం మరో బాధితుడు పీఎంపాలెం పోలీసులను ఆశ్రయించడం గమనార్హం.

రిజిస్ట్రేషన్లు ఎలా?: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రిజిస్ట్రేషన్లలో పారదర్శకతకు పెద్దపీట వేసింది. ఇలాంటి సమయంలోనూ నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్స్ జరుగుతుండటంపై అధికారులు, సిబ్బంది పాత్రపైనా ఆరా తీయాలని బాధితులు కోరుతున్నారు.

మీకు తెలుసా?

విద్యుత్తు బిల్లు చెల్లింపు మరింత సులువు

విద్యుత్తు బిల్లు కట్టాలంటే ఏపీఈపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో మన మీటర్ సర్వీస్ అంకెలు నమోదు చేసి చెల్లిస్తుంటాం. పొరపాటున సర్వీస్ నెంబర్ అంకెలు తప్పుకొడితే వేరొకరికి బిల్లు చెల్లింపు జరిగిపోతుంది. ఇక డిజిటల్ చెల్లింపుపై అవగాహన లేని వారంతా విద్యుత్తు కార్యాలయాలకు వెళ్తుంటారు. ఒక్కోసారి అక్కడ సర్వర్ పనిచేయక గంటలకొద్దీ నిరీక్షించాల్సి ఉంటుంది. ఈ బాధలు పడకుండా సులువుగా కూర్చున్న చోట నుంచే ఫోన్‌లో బిల్లు చెల్లించే విధానాన్ని ఏపీఈపీడీసీఎల్ ప్రవేశపెట్టింది. వినియోగదారునికి ఇచ్చే విద్యుత్తు బిల్లు కింద క్యూఆర్ కోడ్ ఉంటుంది. దాన్ని ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం ద్వారా స్కాన్ చేసి వెంటనే బిల్లు చెల్లించే అవకాశం కల్పించారు.

– న్యూస్‌టుడే, గురుద్వారా

ఈ బుడుగు.. చిచ్చర పిడుగు

అబ్బురపరుస్తున్న విద్యార్థిని జ్ఞాపకశక్తి

మైండ్ మ్యాపింగ్.. మైండ్ బ్లోయింగ్: మంత్రి లోకేశ్

ఏ నుంచి జెడ్ వరకు మైండ్ మ్యాపింగ్ ప్రదర్శన చేసిన చిన్నారి ఆరాధ్య

పరవాడ, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బాపడుపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఆరాధ్య 'మైండ్ మ్యాపింగ్' ప్రతిభకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ముగ్ధుడయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా స్పందించి 'మైండ్ మ్యాపింగ్ ...మైండ్ బ్లోయింగ్. చిన్నారి ఆరాధ్యకు నా ఆశీస్సులు' అంటూ పోస్ట్ చేశారు. చిన్నారిని చిచ్చర పిడుగులా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయుడు కె.గంగాధర్‌కు అభినందనలు తెలిపారు. పిల్లల ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ఉపాధ్యాయులు కృషి తోడైతే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకెన్నో అద్భుతాలు సాధించవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

★ ఒడిశాలోని జయపురానికి చెందిన చిన్నారి ఆరాధ్య తండ్రి అజయ్‌కుమార్ ఉపాధి కోసం ఏడాది క్రితం పరవాడ మండలానికి వచ్చారు. స్థానికంగా ఓ ప్రైవేటు కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నారు. పరవాడ మండలం భరణికం శివారున ఉన్న షెడ్లలో నివాసం ఉంటున్నారు. చిన్నారిని ఈ ఏడాది జూన్‌లో బాపడుపాలెం ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారు.

★ చిన్నారి చురుగ్గా ఉండటంతో పాటు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉందని ఉపాధ్యాయుడు కోరుపోలు గంగాధర్ గ్రహించారు. ఈ మేరకు చిన్నారికి 'మైండ్‌మ్యాపింగ్'లో శిక్షణ ఇచ్చారు. ఆంగ్ల అక్షరాలతో కూడిన కార్డులను కనిపించకుండా వెనక్కి తిప్పి బెంచిపై వరుసక్రమంలో కాకుండా ఉంచారు. తరువాత ఆమె ఏ అక్షరం ఏ కార్డులో ఉందో గుర్తు పెట్టుకొని వరుస క్రమంలో వాటిని తీసింది. అలాగే... ఒకటి నుంచి 20 వరకు అంకెలనూ ఇదే విధంగా గుర్తించింది. దీనిని ఉపాధ్యాయుడు గంగాధర్ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయగా... మంత్రి దృష్టికి వెళ్లడంతో ఆయన ప్రశంసల వర్షం కురిపించారు.

ఉపాధ్యాయుడు గంగాధర్

కలవరపెడుతున్న డయేరియా

పెరుగుతున్న కేసులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆరోవార్డు పరిధి గాయత్రీనగ్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో శుక్రవారం మరో రెండు డయేరియా కేసులు వెలుగు చూశాయి. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం బాధితుల సంఖ్య 9కి చేరింది. వీరిలో 60 ఏళ్ల వయసున్న మహిళ కేజీహెచ్‌లో, పదేళ్ల చిన్నారి మధురవాడ గాయత్రీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి పల్లా సుజాన్ తెలిపారు. కాలనీలో డయేరియా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి ఇ.నరేష్‌కుమార్, జెడ్సీ కె.కనకమహాలక్ష్మి, సహాయ వైద్యాధికారి కిశోర్ తదితరులు పర్యటించారు. డయేరియా బారిన పడిన కాలనీ వాసుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయా బ్లాకులపై నివాసితులకు సంబంధించిన 60 నీటి ట్యాంకులు శుభ్రం చేశారు. కాలువలు, బ్లాకుల వెనుక సెప్టిక్‌ట్యాంక్‌ల వద్ద శుభ్రత పనులు నిర్వహించి బ్లీచింగ్ చల్లడంతో పాటు మురుగు ప్రవహించే ప్రదేశాల్లో మందులు పిచికారీ చేశారు. మలేరియా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. కాలనీలో 24 గంటలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సురక్షిత తాగునీరు అందించేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే ల్యాబ్‌కు పంపిన నీటి శాంపిల్స్ ఫలితం రాగానే అవసరమైన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారి పేర్కొనారు.

జాగ్రత్తల గురించి వివరిస్తున్న జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేష్‌కుమార్

'నిస్తార్' అంకిత వేళ

డైవింగ్ సపోర్టు వెసల్ 'ఐఎన్‌ఎస్ నిస్తార్'ను శుక్రవారం జాతికి అంకితం చేసేందుకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్‌సేథ్‌కు గౌరవ వందనం సమర్పిస్తున్న నేవీ సిబ్బందిని చిత్రంలో చూడొచ్చు. –న్యూస్‌టుడే, సింధియా

నేడు ట్రాఫిక్ మళ్లింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : తలసీమియా బాధితులకు భరోసా కల్పించేలా ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆర్కే బీచ్‌లో 10కె, 5కె, 3కె రన్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సీపీ శంఖబ్రతబాగ్చీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీచ్‌కు వచ్చే సందర్శకులు, తలసీమియా రన్‌లో పాల్గొనే వారు ఆల్ ఇండియా రేడియో స్టేషన్, ఎన్టీఆర్ సర్కిల్, ఏయూ అవుట్‌గేట్, పార్క్‌హోటల్ సమీప ఎంజీఎం మైదానంలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకుని, కాలినడకన చేరుకోవాలని సూచించారు. బీచ్‌రోడ్డులో వాహనాలకు అనుమతి లేదన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు అన్ని కులాల అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు(శనివారం, జులై 19న), రేపు(ఆదివారం జులై 20న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ ఈ ఆషాఢ మాసంలో ఈనెల 24వ తేదీ వరకు ఉచితంగా ప్రొఫైల్ నమోదు చేసుకున్నవారికి ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి.

★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001686** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నెంబర్లకు పంపవచ్చు. **– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం**

ఆటిజం బాలలకు ప్రత్యేక పాఠశాల

ఆర్‌సీడీ ఆసుపత్రి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పోలియో వ్యాధి నివారణలో పెదవాల్తేరు ప్రభుత్వ రాణిచంద్రమణి దేవి (ఆర్.సి.డి.) ఆసుపత్రి ఒకప్పుడు దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా ఇక్కడికి వచ్చేవారు. సంవత్సరాలపాటు ఇక్కడే ఉంటూ శస్త్రచికిత్స, ఫిజియోథెరపి చేసుకొని పూర్తిగా నయమైన తరువాత స్వస్థలాలకు వెళ్లేవారు. ప్రస్తుతం పోలియో తగ్గిపోవడంతో ఆసుపత్రిలో చిన్నపిల్లలు, ఎముకల వ్యాధులకు వైద్యం అందిస్తున్నారు.

ప్రయోజన సమాచారం

★ ఆసుపత్రిలో ఆటిజం బాలలకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ బాధిత పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపి, స్పీచ్‌థెరపి ఇస్తారు. వస్తువులను పోల్చుకోవడంపై, పేర్లపై అవగాహన కల్పిస్తామని, సెలబ్రల్‌పాల్సీ సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స చేస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్.వి.గోపాలకృష్ణ తెలిపారు. 70 పడకల సామర్థ్యం గల ఆసుపత్రిలో ప్రతి నెల సుమారు 15 వరకు కాలివంకర్లు, తదితర అవకరాలకు శస్త్రచికిత్సలు చేస్తుంటామన్నారు.

★ ఆసుపత్రికి ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువ మంది వస్తున్నారు. ఇక్కడ అన్ని రకాల రక్తపరీక్షలు, ఎక్స్‌రే, ఈసీజీ, తదితర వైద్యపరికరాలు ఉన్నాయి. ప్రమాదవశాత్తు గాయపడిన వారికి చికిత్స అందిస్తామని, వంశపారం పర్యంగా వచ్చే వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉంటుందని డాక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపీ ఉంటుందని చెప్పారు.

'ఏసీ'లు.. సరికొత్త రూపులో!

ఈ చిత్రాల్లో ఏసీలను చూశారా.. కొంగొత్తగా ఆకర్షిస్తున్నాయి కదూ. శుక్రవారం విశాఖ డాక్‌యార్డులో 'ఐఎన్‌ఎస్ నిస్తార్' జాతికి అంకితం చేసే కార్యక్రమంలో నావికాదళ ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా ఎండ వేడి బాగా పెరిగిన నేపథ్యంలో అతిథుల పక్కనే నూతన ఏసీలను అమర్చారు. నల్లని, తెల్లని రంగుల్లోని ఏసీలు చుట్టూ తిరుగుతుండగా వాటిలోనుంచి వచ్చిన శీతల గాలులతో ఉపశమనం పొందారు. అలాగే పీఎంపాలెంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ధరించిన 'శీతల శిరస్త్రాణం'ను చిత్రంలో చూడొచ్చు. – ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, పీఎంపాలెం

కోలాహలంగా చదరంగం పోటీలు

జ్ఞాపికలు అందుకున్న పి.హేమంత్‌కుమార్ (ప్రథమ), ఎం.రాజేశ్ (ద్వితీయ)తో వీఎంఆర్‌డీఏ చీఫ్ అకౌంట్స్ అధికారి వై.హరిప్రసాద్

వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో చదరంగం పోటీలు ఉత్సాహంగా సాగాయి. 'ఈనాడు- ఈటీవీ ఛాంపియన్' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చెస్ పోటీల్లో నువ్వానేనా అన్నట్లు ఉద్యోగులు ఎత్తులు వేస్తూ ప్రతిభను చాటుకున్నారు. నిత్యం విధి నిర్వహణలో తలమునకలయ్యే ఉద్యోగులకు ఇలాంటి పోటీలు ఉపశమనంగా ఉంటాయని పలువురు పేర్కొన్నారు. పి. హేమంత్‌కుమార్ ప్రథమ స్థానం, ఎం. రాజేశ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. వీఎంఆర్‌డీఏ చీఫ్ అకౌంట్స్ అధికారి వై.హరిప్రసాద్ చేతుల మీదుగా విజేతలు జ్ఞాపికలు అందుకున్నారు. –న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

వివరాలు 14లో

నేడు 60 అంశాలతో 'స్థాయీ' సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ 'స్థాయీ' సంఘం సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటల నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు 60 అంశాలతో కూడిన అజెండా కాపీలను సభ్యులకు అందించామని కార్యదర్శి బీవీ.రమణ తెలిపారు. అయితే గత నెలలో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చి, మేయరు తీర్మానం చేసిన అంశాన్ని మళ్లీ తిరిగి అజెండాలో చేర్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

★ నగరంలోని పూర్ణమార్కెట్ ఆశీలు దక్కించుకున్న గుత్తేదారు నుంచి ఏడాది కాలానికి రూ.1.10 కోట్లు, గాజువాక మార్కెట్ దక్కించుకున్న గుత్తేదారు నుంచి ఏడాదికి రూ.1.85 కోట్లు వసూలు చేయాలని మేయర్ ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన జోన్-4, -6 జెడ్సీలు మాట్లాడుతూ... సంబంధిత గుత్తేదారులతో మాట్లాడి 12 నెలల కాలానికి నిధులు మొత్తం వసూలు చేయిస్తామన్నారు. దీంతో తీర్మానం అలాగే రాయాలని మేయర్ సూచించారు. అయితే నేడు జరిగే స్థాయీ సమావేశంలో గాజువాక మార్కెట్ అంశాన్ని తిరిగి అజెండాలో చేర్చడం గమనార్హం.

బేడామండపం ప్రదక్షిణ చేస్తున్న అశోక్ గజపతిరాజు దంపతులు

అప్పన్న సన్నిధిలో అశోక్ గజపతిరాజు

సింహాచలం, న్యూస్‌టుడే: గవర్నర్‌గా రాజ్యాంగాన్ని గౌరవించాలంటే ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ కేంద్ర మంత్రి, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. గోవా గవర్నర్‌గా నియమితులైన నేపథ్యంలో ఆయన కుటుంబ సమేతంగా శుక్రవారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ 1978లో తొలిసారిగా శాసనసభ్యుడిగా ఎన్నికైన నేపథ్యంలో అప్పన్న స్వామిని దర్శించుకుని అసెంబ్లీకి వెళ్లానని.. ఇప్పుడు అదే మాదిరి రాజ్యాంగబద్ధ పదవిని చేపట్టే ముందు స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. తొలుత అశోక్ గజపతిరాజు దంపతులు, వీరి కుమార్తె, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుకు ఈవో వేంద్ర త్రినాథరావు తదితరులు ఘన స్వాగతం పలికారు.

(c) eenadu

దేశంలో ఎక్కడా లేని విధంగా 'సుపరిపాలన'

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే గంటా, తదితరులు

ఆనందపురం, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పింఛన్లు అమలు చేస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు చొప్పున నెలకు రూ.3 వేల కోట్లు కేటాయిస్తున్నామని.. ఇలా ఏదేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. జగన్ ఒకరికే ఇస్తే... ఇంట్లో ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం కూటమి ప్రభుత్వం ఇస్తోందన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయడం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. మత్స్యకార భరోసా కింద రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కేంద్ర ప్రభుత్వంతో కలిసి రైతు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ రూ.20 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్రంలో ఏ గ్రామం వెళ్లినా మంచి గౌరవం, ఆశీర్వాదం లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నాయకులు బీఆర్‌బీ.నాయుడు, తాతాజు అప్పారావు, గండెడ్డి స్వామినాయుడు, కోరాడ రాము తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడికి 'చెక్' పెట్టేద్దాం..!

'ఈనాడు- ఈటీవీ ఛాంపియన్' చెస్ పోటీల్లో ఉద్యోగుల నూతనోత్సాహం

విశాఖ(క్రీడలు), న్యూస్‌టుడే: నిత్యం కార్యాలయంలో విధులు, ఇంట్లో కుటుంబ బాధ్యతలతో ఉద్యోగులు ఒత్తిడితో సతమతమవుతుంటారు. వారికి కాస్త ఉపశమనం కల్పించేలా తొలిసారిగా 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' పేరిట క్రీడా పోటీల నిర్వహణకు ముందడుగు పడింది. శుక్రవారం నగరంలోని వుడా చిల్డ్రన్స్ ఏరినాలో వీఎంఆర్‌డీఏ ఉద్యోగులకు చదరంగం పోటీలు నిర్వహించారు. పలువురు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని.. తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను చాటి పెట్టారు. ఎత్తుకు పైఎత్తు వేసి ప్రత్యర్థుల ఆట కట్టించారు. ఈ పోటీల్లో పి.హేమంత్‌కుమార్ ప్రథమ స్థానంలో, ఎం.రాజేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీఎంఆర్‌డీఏ చీఫ్ అకౌంట్స్ అధికారి వై.హరిప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇన్నాళ్లు విద్యార్థులు, యువతకు మాత్రమే క్రీడా పోటీలు నిర్వహించిన 'ఈనాడు' యాజమాన్యం తొలిసారిగా ఉద్యోగులకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పోటీలు ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు.

ఈనాడు etv ఛాంపియన్

చదరంగం పోటీల్లో పాల్గొన్న వీఎంఆర్‌డీఏ ఉద్యోగులు

★ **ఉద్యోగులకు చక్కని అవకాశం:** క్రీడలతో ప్రతి ఒక్కరికీ మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఉద్యోగులకు ఇదో చక్కని అవకాశం. ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించేందుకు క్రీడలు దోహదం చేస్తాయి. 'ఈనాడు' యాజమాన్యం కొత్త విధానానికి శ్రీకారం చుట్టడంతో కొత్త అనుభూతి కలిగింది.

–పి.హేమంత్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, వీఎంఆర్‌డీఏ

★ **అన్ని విభాగాల్లో నిర్వహించాలి:** ప్రభుత్వ కార్యాలయాల్లోని అన్ని విభాగాల్లోనూ పోటీలు నిర్వహిస్తే మిగిలిన ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఇన్నాళ్లు క్రీడలకు దూరంగా ఉన్న వారంతా 'ఈనాడు' చొరవతో ఇకపై నిత్యం సాధన చేసే వీలుంటుంది. సామాజిక బాధ్యతగా ఇలాంటి పోటీలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం.

– ఎం.రాజేష్, జూనియర్ ప్లానింగ్ అధికారి, వీఎంఆర్‌డీఏ

సంస్కృతి, విలువలే ప్రధాన ఆస్తి

సమావేశంలో సీఐఐ ఛైర్మన్ గన్నమనేని మురళీకృష్ణ తదితరులు

మాధవధార, న్యూస్‌టుడే: రోజువారీ జీవన విధానంలో సంస్కృతి, విలువలను పాటించాలని ఏపీ సీఐఐ ఛైర్మన్ గన్నమనేని మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆర్కేబీచ్ వద్ద ఉన్న మారియట్ హోటల్‌లో శుక్రవారం సీఐఐ ఆధర్యంలో 'సంస్కృతి, విలువల ద్వారా సంస్థను నిర్మించడం' అనే థీమ్‌తో 'హెచ్ఆర్ కాన్‌క్లేవ్' పేరుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలు, సంస్కృతి వ్యక్తి ప్రధాన ఆస్తిగా చూడాలన్నారు. ఇవి మన ప్రవర్తన విధానానికి, ఆలోచనలకు పెద్దపీట వేస్తాయన్నారు. మనకు ఎదురైన సవాళ్లను అధిగమించి, అవకాశాలను పెంపొందిస్తాయన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2024 ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ ప్రకారం 68 శాతం మంది ఉద్యోగులు దేశ సంస్కృతి, విలువలు పాటించడంతో పాటు తమ ఉత్తమ ప్రతిభ చూపగలుగుతున్నారు. కార్యక్రమంలో సీఐఐ సభ్యులు ఎమ్.శ్రీనివాసరావు, ఎమ్.అమరదీప్ మిత్రా, ఆర్.వి.ఎస్.రుద్రరాజు, ఎస్.కె.సాహు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

కోరాపుట్ వరకే కిరండూల్ రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ నుంచి కిరండూల్ వెళ్లాల్సిన పలు రైళ్ల రాకపోకల్ని కోరాపుట్ వరకు కుదించి నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ★ ఈ నెల 19 నుంచి 23 వరకు విశాఖ-కిరండూల్-విశాఖ(18515-18516), 19 నుంచి 22 వరకు విశాఖ- కిరండూల్- విశాఖ (58501-58502), 19 నుంచి 23 వరకు జగదల్‌పూర్- భువనేశ్వర్ (18448), 18 నుంచి 22 వరకు హావ్‌డా- జగదల్‌పూర్ (18005), భువనేశ్వర్- జగదల్‌పూర్ (18447), 20 నుంచి 24 వరకు జగదల్‌పూర్- హావ్‌డా (18006) రైళ్లు కోరాపుట్ వరకే రాకపోకలు సాగిస్తాయన్నారు.

సంక్రాంతి నాటికి గృహ ప్రవేశాలు కల్పిస్తాం

రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయకుమార్

వేపగుంట, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 70 వేలమంది లబ్ధిదారులకు సంక్రాంతి నాటికి టిడ్కో ఇళ్లు అందించి గృహప్రవేశాలు చేయిస్తామని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయకుమార్ లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తున్నారన్న విషయం కూటమి ప్రభుత్వం గుర్తించి ఆ రుణాలను తిరిగి చెల్లిస్తోందన్నారు. అలా ఇప్పటికే రూ.150 కోట్లు చెల్లించిందన్నారు. మరో రూ.35 కోట్లు త్వరలోనే చెల్లించి రుణ భారాన్ని తీరుస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంకర్లు ఇబ్బంది పెడితే ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్, యూసీడీ పీడీలకు

మాట్లాడుతున్న టిడ్కోఛైర్మన్ అజయ్‌కుమార్

తెలిపారు. 95వ వార్డు చీమలపల్లిలోని టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇళ్లను వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. గృహప్రవేశాలు చేసేందుకు ఇక్కడి వాతావరణం అనువుగా లేదన్నారు. కొంతసమయం తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లు అందజేస్తామన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు పిర్యాదు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ స్థానిక లబ్ధిదారులకు వేరొక ప్రాంతంలో ఇళ్ల కేటాయింపులు జరిగాయని, వైకాపా ప్రభుత్వ హయాంలో అర్హులైన కొందరి లబ్ధిదారులను బలవంతంగా తొలగించారని విమర్శించారు. వారి సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. కార్యక్రమంలో 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, జోనల్‌కమిషనర్ హేమావతి, హౌసింగ్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాకంబరీ నమోస్తుతే..!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ కండేపల్లి వీధిలోని విజయదుర్గ అమ్మవారిని శుక్రవారం శాకంబరిగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు.

'ఆకాంక్షిత' జిల్లాల అభివృద్ధికి సహకారం

కేంద్ర మంత్రి రావ్ ఇంద్రజీత్‌సింగ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : 'ఆకాంక్షిత' జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు, ప్రణాళిక శాఖ మంత్రి రావ్ ఇంద్రజీత్ సింగ్ అన్నారు. ఆయా జిల్లాల ప్రత్యేక అభివృద్ధి అవసరాలపై నివేదిక అందజేస్తే కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో ఆకాంక్షిత జిల్లాల జాబితాలో ఉన్న అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీఓలు, ఇతర అధికారులతో వేరువేరుగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 49 ముఖ్య అంశాల్లో ఆయా జిల్లాలు గత రెండేళ్లలో సాధించిన ప్రగతిని కలెక్టర్లు ఎ.ఎస్.దినేష్‌కుమార్, ఎ.శ్యామ్‌ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్రమంత్రికి వివరించారు. వివిధ కార్యక్రమాల అమల్లో లోటుపాట్లు సరిదిద్దుకుని రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధివైపు దూసుకెళ్లాలని కేంద్రమంత్రి సూచించారు. పార్వతీపురం, పాలకొండ ఎమ్మెల్యేలు బి.విజయచంద్ర, ఎన్.జయకృష్ణ వివిధ అంశాలపై కేంద్రమంత్రికి విన్నవించి, నిధులు మంజూరు చేయాలని కోరారు.

కాఫీ స్టాల్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి ఇంద్రజీత్ సింగ్, ఇతర అధికారులు

● ఈ సందర్భంగా అరకు కాఫీపై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్‌ను కేంద్రమంత్రి సందర్శించారు. గిరిజన మహిళలు చేతితో రూపొందించిన పట్టుచీరను పరిశీలించి, మహిళల్ని అభినందించారు. అల్లూరి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ, చింతూరు పీఓ అపూర్వభరత్, ట్రైనీ సహాయ కలెక్టర్ సాహిత్, పార్వతీపురం పీఓ శ్రీవాత్సవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమ నిర్వహణపై అధికారులతో వీడియోకాల్ మాట్లాడారు. శనివారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, పార్కులు, బస్‌స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

స్పా కేంద్రంపై ద్వారకా పోలీసుల దాడి

గురుద్వారా, న్యూస్‌టుడే: స్పా ముసుగులో వ్యభిచారం నడుపుతున్న కేంద్రంపై ద్వారకా పోలీసులు శుక్రవారం ఆకస్మిక దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ద్వారకానగర్ మొదటి లైన్‌లో శివకుమార్ అనే వ్యక్తి లావిస్ పేరుతో కొన్నేళ్లుగా స్పా కేంద్రం నడుపుతున్నాడు. ఆ ముసుగులో యువతులతో వ్యభిచారం చేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు స్పా కేంద్రంపై ఎస్సై అసిరితాత, సిబ్బంది వెళ్లి తనిఖీ చేయగా ఏపీ, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన నలుగురు యువతులను, ఓ విటుడిని పట్టుకున్నారు. యజమాని శివకుమార్, మేనేజర్ సోమేశ్వరరావుతో పాటు, విటుడిపై కేసు నమోదు చేశారు.

రౌడీషీటర్లకు రిమాండ్

మాధవధార, న్యూస్‌టుడే: గంజాయి విక్రయించి, అక్రమంగా రవాణా చేస్తున్న రౌడీషీటర్‌ను కంచరపాలెం పోలీసులు శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. కంచరపాలెం సుభాష్‌నగర్ వద్ద నివాసముంటున్న ఆర్.వెంకటరమణపై కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. ఇతను శుక్రవారం సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ దరి శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడకు చేరుకుని అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద రెండు కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్నేహితుడిపై దాడి చేసిన ఘటనలో: మద్యం మత్తులో స్నేహితుడిపై దాడి చేసిన రౌడీషీటర్‌పై కంచరపాలెం, పెందుర్తి పోలీసులు హత్యాయత్నం, గంజాయి కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పెందుర్తిలో నివాసం ఉంటున్న ఎన్.సాయి(28) రౌడీషీటర్. ఇతని స్నేహితుడు కంచరపాలెం చాకలిగెడ్డ ప్రాంతానికి చెందిన జి.మూర్తి(29) వద్దకు గురువారం సాయంత్రం వచ్చాడు. వీరిద్దరూ ఆర్‌పీపేట రైల్వే ట్రాక్ వద్ద అర్ధరాత్రి వరకు మద్యం తాగారు. అనంతరం వీరి మధ్య వాగ్వాదం జరగడంతో సాయి వద్ద ఉన్న ఒక చిన్న కత్తెరతో మూర్తిపై దాడి చేశాడు. స్థానికులు 112కి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కంచరపాలెం పోలీసులు మూర్తిని ఆసుపత్రికి తరలించారు. సాయిని పట్టుకోవడానికి ప్రయత్నించగా అక్కడ నుంచి పారిపోయాడు. వెంటనే పెందుర్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అప్రమత్తమై సాయిని పట్టుకున్నారు. అతని వద్ద రెండున్నర కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. దాడి ఘటనపై కంచరపాలెం పోలీసులు హత్యాయత్నం కేసు, గంజాయితో పట్టుబడటంతో పెందుర్తి పోలీసులు గంజాయి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

భవనం పైనుంచి పడి యువకుడి మృతి

అక్బర్ అలీ (పాతచిత్రం)

గాజువాక, న్యూస్‌టుడే : గంగవరం పోర్టు రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్ బాల్కనీ నుంచి పడి యువకుడు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు గాజువాక పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. శుక్రవారం ఎస్ఐ నజీర్ తెలిపిన వివరాలివి. కర్ణాటక రాష్ట్రం బళ్లారి ప్రాంతానికి చెందిన అక్బర్ అలీ (24) స్థానిక ప్రైవేట్ కెమికల్ కంపెనీలో సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో అపార్ట్‌మెంట్ 5వ అంతస్తు బాల్కనీలోంచి ప్రమాదవశాత్తూ కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. నిద్ర మత్తులో జారి పడిపోయాడా..?, ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా..? అని పోలీసులు ఆరా తీస్తున్నారు. బళ్లారిలో మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని, కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత కేసు నమోదు చేస్తామని సీఐ పార్థసారథి తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	87	76
లైవ్	109	96
డ్రెస్‌డ్	158	162
స్కిన్‌లెస్	180	172

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION

Tender Notice No.9/APMSIDC/2025-26, Dt.18.07.2025

Tenders are invited for 2 Nos works (ECV 7.81Lakhs), of submission Close date:28.07.2025 @5.30PM, for further details please Contact Ph.No. 8978680793 & 7075126482

Technical Officer, APMSIDC Division, Visakhapatnam

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FOR SALE

RESTAURANT FOR SALE
Excellent Running Hyderabadi Non Veg RESTAURANT (40 seating) for sale. Near Rama talkies, VISAKHAPATNAM
✆ 9573337307

BUILDING CONSTRUCTION

ఇళ్లు, ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100-500 గ॥లోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. *మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

JOB TRAINING

ఉచిత శిక్షణ, కోర్స్: BPO వాయిస్ ఎగ్జిక్యూటివ్, మల్టీమీడియా డెవలప్‌మెంట్, సర్టిఫైడ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) అర్హులు: SC, ST, OC, డేటాప్రో వైజాగ్, ✆ 7036593053.

FINANCIAL SERVICES

We are doing all Loans Personal, Business, Home, Mortgage, Vehicle & Education Loans for all profiles with good service. 9393932337.

రిటైర్డ్ పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సులభ వాయిదా పద్ధతిలో 5 లక్షలు లోపు ఫైనాన్స్ చేయబడును (సిబిల్ చూడబడదు). JK అసోసియేట్స్, ✆ 96665 47338.

FURNITURE & FURNISHING

GRAND LIVING
PREMIUM FURNITURE MALL
5 FLOORS BIGGEST FURNITURE MALL
SOFA EXCHANGE MELA
MVS JEWEL PARK BUILDING, OPP ASILMETTA BUSSTOP, VIZAG
✆ 84532 89999 / 90527 51666

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వే స్టేషన్ రోడ్డు, చావుల మదుం జంక్షన్ వద్ద, ప్రతినెల 5, 19 తేదీల్లో మందులు.

PAYING GUEST ACCOMMODATION

ఉద్యోగ మహిళలకు, చదువుచున్న బాలికలకు భోజనం మరియు హాస్టల్ సౌకర్యము కల్పించబడును. ఆసక్తి గల వారు సం॥ ప్ర ఫోన్: 9441225296, 7569534430

PEOPLE CARE

OLD AGE HOME

Elders Home Medical & 24 Hrs. Nurse Care, Bedside Attenders, Home Care Services @ Akkayyapalem & Gajuwaka. ✆ 8790449799.

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248514644

శ్రీ వైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్ హాస్పటల్, ఓల్డ్‌ఏజ్ హోమ్స్, హోమ్ నర్సింగ్ సర్వీసెస్, బెడ్‌రిడెన్, ఫిజియోథెరపి, A/C, Non A/C రూమ్స్, నర్సింహా రెడ్డి 9676000633. సీతమ్మధార/ విశాలాక్షినగర్/ P.M. పాలెం.

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్ వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్మెంట్ హోమ్స్. ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్ ✆ 8919106992, 9059595022.

REAL ESTATE

GENERAL

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

మేము 50 మంది 4th క్లాస్ ప్రభుత్వ ఉద్యోగులము. 3 నెలలలోపు గృహప్రవేశం చేసే విధంగా 25 లక్షలలోపు 750 నుండి 900 Sft. గల 2B/R ఫ్లాట్స్ పెందుర్తి, P.M. పాలెం, కొమ్మాది, మధురవాడ సమీప ఏరియాల్లో కావలెను. వాట్సాప్‌లో మీ డీటెయిల్స్ పంపండి. ✆ 9963585556.

ఆర్థిక ఇబ్బందుల వలన కన్‌స్ట్రక్షన్ మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్స్, గ్రూప్‌హౌస్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్, కమర్షియల్ కాంప్లెక్స్, శ్లాబ్ లెవెల్/ బ్రిక్‌వర్క్స్/ ప్లాన్ వచ్చి కన్‌స్ట్రక్షన్ వర్క్ మొదలుపెట్టనివారు సంప్రదించండి. మీకు పెట్టుబడి ఏర్పాటు చేయగలం/ Out Rates కి తీసుకొనబడును. ✆ 7981279922.

FLAT FOR SALE

AKKAYYAPALEM

అక్కయ్యపాలెం చెక్కుడు రాయి బిల్డింగ్ దగ్గరలో కొత్త 2Bhk ఫ్లాట్ 52 లక్షల కే అమ్మకం. ✆ 9866321992

BEACH ROAD

Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel, Consultant No: 9052410253.

DWARAKANAGAR

1100 Sft Flat No.303 (2BHK) at SGK Estate, Shree Complex, side of Srichaitanya College, Bhudil park hotel, Dwaraka Nagar, VSP. C:9440878893.

KURMANNAPALEM

3 BHK 1223 Sft with Cupboards, Lift, Carparking, 3 Yrs Old S,W/F Vadlapudi Nr. Sivalayam, VEPZ Road. Cont: 9949701827.

MADHURAWADA

2 BHK Flat in 8th Floor, in Mithilapuri Vuda Colony for sale. Ready to move with woodwork, false ceiling and grills in an excellent condition. Genuine Buyers only. Contact: 9632542429. Brokers Excuse.

2 BHK Flat 800 Sft E/F Located in peaceful residential area @ Madhurawada is for sale. 8897204908.

2BHK Flat Sale. 1000 SFt, East Face, 80 SFt. Car Park, Lift. Sai Priya Gardens, Opp. MVV Grand, Madhurawada ✆ 8790900624.

MARRIPALEM

3BHK 1540 Sft UDS 69 Sqy S/F KSR Green Valley Apartments Marripalem Next to Mariot Hotel NSTL 1Cr. ✆ 9849352323.

N A D

1150 Sft Flat West Facing 20 Feet Road Near Karasa Indian Oil Pump Near Nad. ✆ 9949174550.

RUSHIKONDA

2700 Sft New 3BHK E/F Beachview Residential Flat, Sagarnagar Beach Road. One Flat Per Floor. Ph: 7893126804

SIRIPURAM

3BHK 1375 Sft 48 Sqy UDS E/F Siri Avenue Apartment near Sampath Vinayaka Swamy Temple Siripuram 1.15 Cr. ✆ 9849352323

SEETHAMMADHARA

2450 Sft New Smart 3BHK N/F Luxory Flat. One Flat Each Floor. Seethammadhara, HB Colony. Ph: 7893126804

GENERAL

Deluxe 3BHK 1539 SFt. E/W Flats Opp. Road to 3 Town PS. Under Construction at Chinawaltair. Pl. Cont: 9573493811.

HOUSE FOR SALE

MVP COLONY

Individual House East Facing 180 Sq.Yds, 10 Years old, Small Road, Peddagadili Bus Stop Backside Health City ✆ 7989959416.

LAND FOR SALE

GENERAL

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజి దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

PLOT FOR SALE

ANANDAPURAM

Urgent Sale, Kusuluwada, Nr. Anandapuram, Vizag.216 Sq.yds, N/E Corner, VMRDA Aprd. Market Price 30L, Now 25L only. Ph: 7997939997

ANAKAPALLI

90 yards VUDA approved west plot very near Anakapalli Collector office, Rebaka. ✆ 9030840631

BHEEMILI

Nerellavalasa, Near Beach Road VUDA Layout Villa Plots for Sale with Clear Title @ Bank Loan available. Ph.: 8897956418.

BHOGAPURAM

VMRDA AP RERA ప్లాట్స్ (విల్లా ప్రాజెక్ట్) బీచ్‌కి 800 మీ॥లతో కోస్టల్ కారిడార్‌కి 200 మీ॥లలో టూరిజం జోన్‌కి 2 కి॥మీ॥ ఎయిర్ పోర్ట్‌కి 9 కి.మీ. బ్యాంక్ లోన్స్‌తో. ✆ 9985543479.

శ్రావణమాసం ఆఫర్ 189 చ॥గ॥ సవరవిల్లి - భోగాపురం ఉడా ప్లాట్ కొన్నవారికి రెడ్డిపల్లి, తగరపువలసలలో 169 గ॥ VMRDA ప్లాటు ఉచితం! ఒక్క ప్లాట్‌కి రిజి॥ ఫ్రీ! ✆ 9246643836.

హైవే Facing (NH-16) తగరపువలస, పోలిపల్లి, సవరవల్లి జం॥, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ లేఔట్‌లో 167 చ॥గ॥ నుండి 90% లోన్‌తో ప్లాట్స్ కలవు. ✆ 8309646918.

KOTHAVALASA

VUDA అప్రూవ్డ్ ప్లాట్లు కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 1 KM & నేషనల్ హైవేకి 500 మీ॥లో ఊరుని ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునేలా చ॥గ॥ 13,500/- మాత్రమే. 9652635807.

KAPULUPPADA

Kapuluppada Nr. 6 Lines Beach, Close to IT SEZ VUDA 534, 200 SYd's Private 534, 700, 1100 SYd's Nr. Blue Marino Villas ✆ 8822909999.

PENDURTHI

పెందుర్తి జుత్తాడ మరియు రాజయ్యపేటలలో వుడా LRS కలిగిన స్థలములు మరియు నూతన గృహములు అమ్మకానికి కలవు. ✆ 9032038026, 8309303120.

GENERAL

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

శ్రీమిత్రవారి ప్రతిష్టాత్మకమైన వెంచర్ "గోల్డెన్ మెడోస్" శొంఠ్యాం హైవేని ఆనుకొని VMRDA Approved తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. ✆ 9154822222.

అగర్‌వుడ్ మొక్కలతో 100 చ॥గ॥ 3 లక్షలకే మొదటి లక్ష కట్టగానే రిజిస్ట్రేషన్ ఫ్రీగా చేయబడును. 2L వాయిదాల్లో కట్టవచ్చు 8 సం॥లో 20 లక్షల ఆదాయం. ✆ 9951139229.

అనకాపల్లి జిల్లా తాళ్ళపాలెం నేషనల్ హైవేకి 50 మీటర్లలో VMRDA approved ప్రాజెక్టులో స్థలాలు అమ్మబడును. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9848840122.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

6500 Sft Comml Space for Sale 60ft Approach Road PN Colony 10th Lane Nr. Medicover & Kims Hospitals Srikakulam. ✆ 7032522199, 9502815909.

SHOP FOR SALE

GENERAL

పెందుర్తి, పులగాలనిపాలెం రోడ్డులో 2 Shops ఈచ్ 1467 Sft. Total Sft. 2934. విడిగా లేదా ఏకమొత్తంగా అమ్మకము కలవు. For Sft. 5,500/- ✆ 707 555 3377.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

TO LET

SIRIPURAM

Single Room in Cellar at VIP Road for Rent AC Furnished, Cot Bed Table Chair Geyser Wifi Washing M/C CC Cover. ✆ 9290876448, 9848194242.

COMMERCIAL

MADHURAWADA

1740 Sft commercial space for Rent at 3rd floor, MJR Residency, HIG-18, HB Colony, 500 Mtrs. from Highway, PM Palem Main Road, VSP. Ph:9177401993.

GENERAL

1500 Sft 1st, 2nd Floor E/F each opp APEPDCL NRI Hospital Road for Office, Bank, Hospital Rent 40K & 45K. ✆ 9849352323.

JOBS

Wanted for Vizag 1) B.Tech Civil with 1Yr. Exp. 2) DCE with 2Yrs Exp. Firm: Sir MVITS IND Pvt Ltd. ✆ 9849957401, 9177598545.

Urgent Rq. Female Front Office Executive experience in computer application at Yendada, Vizag. ✆ 8977458111.

Wanted Teachers for Primary and High School National English Medium School, Sabbavaram. ✆ 7013795589, 9441058736.

Wanted - Hostel warden - male out Sourcing, Govt. Unit. Vizag local wage PF, ESI, Food & Accombination. ✆ 9573335319, 7842827593.

Wanted Marketing Staff for Generators Sales and Ass. Any Degree Two Wheeler must good Salary+ Incentives. Ph: 9248033337.

Wanted Treatment Plant Operators at Ramnagar, Vizag. 10th Pass/ ITI/ Diploma Person. Knowledge in Operating Pumps required. ✆ 8106534678.

Walk-In-Interview: A Multi Crore org required the below caders for AP & Telangana. (1) Managers - 5 Nos. Age 30+. Retd./ would be Retd. in any Dept. Monthly Package: 1,60,000/- (Salary + incentives). (2) Asst.. General Managers - 4 Nos. M/F. Qlf: Previous Working in any Dept. Yearly Package: 19,20,000/- (Salary+ Incentives). Persons who attend Interview on 19, 20 July Physically are given priority. ✆ 9110762087/ 9652834999.

JOB OPPORTUNITY
Our Esteem Org. The following jobs to work for our upcoming new branches at Visakhapatnam.
❖ CHIEF ADMINISTRATIVE OFFICERS: Posts-6
Qlf: Retd. Managers in any Dept. & Sector.
Monthly package: 1,25,000/- PM
❖ TEAM LEADERS: Posts-12
Qlf: Min. 1 year Exp. in any Organisation.
Age: 30 yrs & above
Monthly Package: 80,000/-
❖ CUSTOMER SUPPORTING MANAGERS: Posts-15
Qlf: 1 Year exp. in any Business sector.
Age: 30 years & above
Monthly Package: 60,000/-
Note: 1. Appoint immediately
2. Interviews at Board Room
On: 19th & 20th- JULY
Con: M.B.N. SATYANARAYANA
A.S.R. NAGAR-VIZAG
Ph: 9848197936

స్టేట్/ సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్ పర్సన్స్‌కు మంచి అవకాశం. సీతమ్మధార ఆఫీసులో వర్క్ చేయుటకు మేనేజర్స్ కావలెను. M/F వయస్సు: 30+ నో టార్గెట్ 15 లక్షల ప్యాకేజ్. Con : 7330811149.

కళ్యాణి స్ప్రెసెన్‌లో పనిచేయుటకు సేల్స్ పర్సన్స్ Female & Male కావలెను. అనుభవం: 0-2 సం॥లు జీతం: 15K- 20K, విశాఖపట్నం. ✆ 8179141616, 8977772269.

ప్రముఖ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైం చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), Retd. పర్సన్స్, ఈవెంట్స్ కండక్ట్ చేయుటకు (F) కావలెను. జీతం+ ఇన్‌సెంటివ్స్. ✆ 9985209038.

పరవాడలో ఉన్న ప్లాస్టిక్ కంపెనీలో లోడింగ్ చేయుటకు లేబర్ & డ్రైవర్స్ కావలెను. (హెవీ & లైట్) జీ॥ 15 to 20K, లేబర్ 11 to 13K. ✆ 8555800994, 9848899279.

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పార్ట్ / ఫుల్ టైం పనిచేయుటకు జనరల్ మేనేజర్స్ - 5, Reg. జనరల్ మేనేజర్స్ - 10, 30 సం॥పైబడిన M/F కావలెను. జీతం + కమీషన్. సంప్ర॥ 9948333456.

ప్రముఖ స్వీట్స్ & బేకరి గాజువాక మల్కాపురంలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. పురుషులు మాత్రమే. భోజనం మరియు వసతి సదుపాయం కలదు. ✆ 9866073366.

ప్రైవేటు బ్యాంకులోకి 10th, Inter, all (Degree, B.Tech., Dip. & ITI) కావలెను. Sal: 18-25K, Age 35లోపు స్పాట్ జాయిన్. ✆ 7995439539.

విశాఖపట్నంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలో నెలకు 1 లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. ఫుల్/ పార్ట్‌టైంగా RGM, GM, VP పోస్టులుగా చేసుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. 25 to 60 Yrs. ✆ 63042 25518.

ప్రముఖ స్వీట్స్ & బేకరి సంస్థ వైజాగ్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు హౌస్‌కీపింగ్ కావలెను. భోజనం సదుపాయం కలదు. ✆ 9948557714.

కళాసీలు కావలెను. జీ॥ 11,500/- భువనేశ్వరీ పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, వైజాగ్. Ph.: 8886571718.

పెందుర్తిలో మహిళా శక్తి సదన్‌లో ఉండిపోయి పనిచేయుటకు సూపరిండెంట్ (F) కావలెను అర్హత Any P.G. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 7331124498.

FACULTY/ TEACHERS

Wanted 5th & 6th Maths (EM) Full Time Teacher. Contact Wonworld School, 4-47-7, Lawsonsbay Colony, Pedawaltair, VSP. Ph: 8235123123.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ అన్ని ప్రాంతాల్లో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 38,000/- ✆ 6300071128.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - జూనియర్

స్క్రీన్-2 - మై బేబీ

బకాయి వేతనాలు చెల్లించాలని నిరసన

పరవాడ, న్యూస్‌టుడే: బకాయి పడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కూలీలు శుక్రవారం మడకపాలెంలో నిరసన చేశారు. సకాలంలో వేతనాలు చెల్లించి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి 25 వరకు ఆధార్ క్యాంపులు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఆధార్‌లో సమస్యలు ఉన్న వారి కోసం ఆయా సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మజ శుక్రవారం తెలిపారు. పుట్టిన తేదీల్లో మార్పు, అక్షర దోషాలు, తదితర సమస్యలను సరి చేయించుకునేందుకు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ నెల 22న-గొట్టివాడ, తవ్వవానిపాలెంలో, 23న-గొట్టివాడ (ఆరిపాక), వంగలిలో, 24న-సబ్బవరం-4, నారపాడు-1లోను, 25న-సబ్బవరం-4, (సబ్బవరం-1), గొర్లెవానిపాలెంలోను ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయా తేదీల్లో ఆధార్ కార్డుల్లో తప్పులను సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రం పరవాడ నుంచి తానాం వెళ్లే రహదారిలోని ఊర చెరువు ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో చీకటిగా ఉంటుంది. – సతీష్, ఫార్మాసిటీ.
✓: వీధి దీపాలను ఏర్పాటుచేయడానికి కృషి చేస్తాం – ధర్మారావు, ఈవోపీఆర్డీ, పరవాడ

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం పంచాయతీ పరిధిలోని అక్కిరెడ్డిపాలెం గ్రామంలో ఏళ్లుగా కాలువల్లో పూడికలు తీయడం లేదు. మురుగు నిలిచిపోయి దోమలు, దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నాం. – అక్కిరెడ్డి రాజు, అక్కిరెడ్డిపాలెం.
✓: కాలువలు శుభ్రం చేయించి పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం. – కామేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో, పెందుర్తి.

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 93వ వార్డు ఈస్ట్‌పాయింట్‌కాలనీలో ఇంటిగోడలమీద వ్యాపార ప్రకటన దారులు అనుమతి లేకుండా స్టిక్కర్లు అంటించి ఇళ్లను పాడుచేస్తున్నారు. – బీఆర్.మూర్తి, శ్రీనివాసనగర్. ✓: ఇళ్ల యజమాని అనుమతులు లేకుండా వ్యాపార ప్రకటనలు గోడలకు అంటిస్తే చర్యలు తీసుకుంటాం – అప్పలనాయుడు, ఏఎంహెచ్‌వో. జోన్–8

?: సాయినగర్ కాలనీ అంబేడ్కర్ విగ్రహం సమీపంలో వ్యర్థాలు పేరుకోవడంతో దుర్వాసన వస్తుంది. – బి.లక్ష్మణరావు, సబ్బవరం.
✓: వ్యర్థాలు తొలగించేలా చర్యలు చేపడతాం. – చైతన్య ఈవోపీఆర్డీ సబ్బవరం

?: సబ్బవరం ఎన్జీవో కాలనీకి వెళ్లే పాత సినిమాహాలు వద్ద వెళ్లే మార్గంలో మురుగు పారేందుకు కాలువ లేకపోవడంతో రోడ్డు మీదకు వచ్చేస్తుంది. – పి.వెంకటరావు, సబ్బవరం.
✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. కాలువ నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. – డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం.

గోకాడ చెరువు పనుల్లో జాప్యం

తుప్పలు పెరిగిపోవడంతో పాముల బెడద

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తిలోని గోకాడ చెరువు అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. రూ.కోటి నిధులతో ఈ చెరువును అభివృద్ధి చేసే పనులు ప్రారంభించి ఏడు నెలలు గడుస్తోంది. చెరువు గట్టు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించి విద్యుత్తు దీపాలు ఏర్పాటుకు, పిల్లలు ఆడుకునే ఆట సామగ్రిని ఉంచేందుకు ప్రతిపాదనలు చేశారు. ఇప్పటికి ఒక వైపు మాత్రమే ట్రాక్ నిర్మాణం పూర్తి చేశారు. మరో వైపు నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. చెరువు గట్టుపై వాకర్స్, సందర్శకులు సేదతీరేందుకు ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి.

సిమెంటు బెంచీల వద్ద ఇలా..

వాకింగ్ ట్రాక్‌ను ఆనుకుని పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, చెట్లు

భారీగా పెరిగిపోయిన పిచ్చిమొక్కలు

అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ వెంబడి పెద్దఎత్తున పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో గుబురుగా ఉన్న వీటిలో నుంచి తరచుగా పాములు, విషకీటకాలు ట్రాక్‌పైకి వస్తున్నాయని ఉదయం, సాయంత్రం నడకకు వచ్చే పలువురు ఆవేదన చెందుతున్నారు. ట్రాక్ ప్రారంభ స్థానం నుంచి బహిరంగ వ్యాయామశాల వరకు ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడే రోజూ సాయంత్రం ఎక్కువ మంది చిన్నపిల్లలు వచ్చి సైకిల్ తొక్కడంతో పాటు ఇతర ఆటలు ఆడుతున్నారు. ట్రాక్ పనులు పూర్తయ్యేలోగా పక్కనున్న పిచ్చిమొక్కలు తొలగించకపోతే పాముల బెడదతో పిల్లల్ని పార్క్‌కు పంపించాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

త్వరలోనే పనులు పూర్తి

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రెండోవైపు ట్రాక్ నిర్మాణంలో కాస్త జాప్యం జరిగింది. చెరువు అభివృద్ధిలో భాగంగా ఇందులోకి వస్తున్న మురుగు నీటిని మళ్లించేందుకు కాలువ నిర్మాణం కూడా చేస్తున్నాం. పూర్తిగా వర్షం నీటితోనే చెరువు నిండేలా చర్యలు తీసుకోబోతున్నాం. మరో రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం.
– శివ రాంప్రసాద్, ఏఈ, 96వ వార్డు.

'త్వరితగతిన టిడ్కో ఇళ్లు అందజేత'

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్

పరవాడ, న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాలు కల్పించి రాష్ట్రంలో ఉన్న 70 వేల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77వ వార్డు పరిధి నడుపూరు, అప్పికొండలోని టిడ్కో ఇళ్లను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడ్కో ఇళ్లకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసి అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నడుపూరు, అప్పికొండ రెవెన్యూ పరిధి ఉన్న టిడ్కో ఇళ్లకు తాగునీరు సరఫరా, డ్రైనేజీల పనులు పూర్తికావాల్సి ఉందని తెలిపారు. త్వరలోనే కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. గత ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట బ్యాంకు రుణాలను తీసుకుని ఇళ్లను నిర్మించకుండా దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు అందేవరకు బ్యాంకు రుణాలకు చెందిన అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటోందని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. డిసెంబర్ నాటికి 70 వేలు ఇళ్లను పూర్తిచేయడానికి దాదాను రూ.1500 కోట్లు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి, వార్డు తెదేపా అధ్యక్షుడు పాల అచ్చిలనాయుడు, వార్డు జనసేన అధ్యక్షుడు కాకిబాబు పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, స్వర్ణలక్ష్మీ అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు.

వేంకటాద్రిపై సౌర విద్యుత్తుకు రూ.1.40 లక్షల విరాళం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి ఆలయానికి సౌర విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఎన్‌ఆర్‌ఐ ముక్కు గౌతం రూ.1.40 లక్షలు విరాళం ఇచ్చారు. ఆయన తల్లిదండ్రులు శుక్రవారం ఆలయ అర్చకులు స్వామికి చెక్కును అందించారు. 3 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేసే పనులను సౌర విద్యుత్తు ఫలకాలు నెలకొల్పే సంస్థకు అప్పగించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు.


అర్చక స్వామికి విరాళం చెక్కు అందిస్తున్న దాత కుటుంబ సభ్యులు

మూడో నేత్రంతో పహారా

200 గ్రాముల గంజాయితో ఇద్దరు నిందితుల అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులకు మూడో నేత్రాన్ని బ్రహ్మాస్త్రంలా వాడుతున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుగా గంజాయి దాచుకున్న ఇద్దరు నిందితులను డ్రోన్ సాయంతో గుర్తించి గురువారం అరెస్టు చేశారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ దరి ఆంజనేయులునగర్‌కు చెందిన రాందాస్ వినయ్ (25), కార్మికనగర్‌కు చెందిన తప్పెట్ల లోకేశ్ (22) ఉద్యోగం లేక ఖాళీగా ఉంటున్న వీరికి గంజాయి పీల్చడం అలవాటుగా మారింది. మన్యం నుంచి గంజాయి తీసుకువచ్చి గుట్టుగా దాచుకుని అవసరమైనప్పుడు వినియోగిస్తుంటారు. పెందుర్తి పోలీసుల డ్రోన్ నిఘాలో భాగంగా సుజాతనగర్ దరి నాగమల్లి లేఅవుట్ పరిసర కొండవాలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఒక యువకుడు అనుమానాస్పదంగా తుప్పల్లో నుంచి ఒక పాలిథీన్ కవర్‌ను తీయడం డ్రోన్ కెమెరా ఆధారంగా పోలీసులు గుర్తించారు. వారి కదలికలను చిత్రిస్తున్న విషయాన్ని గమనించిన నిందితులు తుప్పల్లో పాలిథీన్ సంచి విసిరేసి ద్విచక్ర వాహనంపై పారిపోయారు. పట్టుకునేందుకు అప్పటికే సిద్ధంగా ఉన్న పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనంపై వెంబడించి అడ్డుకున్నారు. సంఘటన ప్రాంతానికి వెళ్లి పాలిథీన్ సంచిని పరిశీలించగా అందులో 200 గ్రాములు గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆ మేరకు నిందితులను వద్ద ఉన్న ద్విచక్ర వాహనం, చరవాణిలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డ్రోన్‌కు చిక్కిన నిందితుడు

సబ్బవరంలో భారీ వర్షం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో ఇరువాడ కొండ, సబ్బవరం రహదారి మీదుగా ప్రవహించిన నీరు సబ్బవరం పోలీస్ స్టేషన్‌లోకి చేరింది. దండు కోనేరువద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలు సాగించేందుకు వాహన దారులు ఇబ్బంది పడ్డారు. వరి నారు మళ్లు తయారుచేసేందుకు, నారు పోయడానికి, దుక్కి చేసుకోవడానికి ఈ వర్షం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందని సబ్బవరం మండల వ్యవసాయాధికారి పి.సత్యనారాయణ తెలిపారు.

దండుకోనేరు వద్ద రహదారిపై నిలిచిన వర్షపు నీరు

3 నెలల పశువులకు టీకాలు తప్పనిసరి

సబ్బవరం, న్యూస్‌టుడే: మూడు నెలలు దాటిన సంకరజాతి పశువులన్నింటికీ థైలేరియా టీకాలు తప్పని సరిగా వేయించాలని ఇన్‌ఛార్జి సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు సూచించారు. సబ్బవరం ఏరియా పశువైద్యశాల పరిధిలో అమృతపురం, బొండావానిపాలెం గ్రామాల్లో నిర్వహించిన థైలేరియా టీకా కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. పశువులకు వచ్చే వ్యాధుల మీద రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆరిపాక, అంతకుముందు పశువైద్యాధికారులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ అరుణ, గొట్టివాడ జేవీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగానికి 16 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావు హాజరై వినతులు స్వీకరించి, వారి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. జోన్-2కు 3, జోన్-3కు 5, జోన్-5కు 2, జోన్-8కు 6 వినతులు వచ్చాయి.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు ప్రజారోగ్య సిబ్బంది

పురుషోత్తపురం(దేవగుంట), న్యూస్‌టుడే: పురుషోత్తపురంలో కమిషనర్ ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రతపై శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎంహెచ్‌వో అప్పలనాయుడు స్వచ్ఛత పాటించకపోతే కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో శానిటీ ఇన్‌స్పెక్టర్ ప్రసాదు, ఆశావర్కర్లు సూపర్‌వైజర్లు, స్థానికులు పాల్గొన్నారు.

13 మంది ఉపాధ్యాయులకు సత్కారం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడమండలం వాడచీపురుపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన 13 మంది ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో సత్కరించారు. పూర్వ హెచ్ఎం కనకేశ్వరరావు, ఉపాధ్యాయులు విక్టోరియా ఫ్రాన్సిస్, రమేశ్‌బాబు, సంపతిరావు, కూర్మారావు, సంజీవరావు, అప్పలనాయుడు, రెడ్డి, ఇందిరా, వెంకటలక్ష్మి, ఉమాదేవి, సుజాతారాణి, అన్నాజీరావులను పీఎంసీ ఛైర్మన్ లెక్కల సన్యాసి, హెచ్ఎం శ్రీనివాసరావు తదితరులు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. విద్యార్థుల అభ్యున్నతితో పాటు పాఠశాల అభివృద్ధికి వారు అందించిన సేవలను వీరు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరించిన పీఎంసీ సభ్యులు, హెచ్ఎం తదితరులు

పీఏసీఎస్ ఛైర్మన్‌కు అభినందనలు

సింహాచలం నాయుడికి జ్ఞాపిక అందిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా ఎంపికైన సింహాచలం నాయుడిని పెందుర్తి మండలానికి చెందిన యాదవ సంక్షేమ సంఘం సభ్యులు చినముషిడివాడలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చందక చలపతిరావు, ఉప్పిలి కనకరాజు, కాయితి ఎర్రిబాబు, అయితి ఎర్రిబాబు, పీతల విష్ణుమూర్తి, మామిడి దుర్గాప్రసాద్, గొలగాని సంతోష్, సారిపల్లి భీమేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి : సీపీఐ

వేపగుంట, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు తగ్గించి, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు వేపగుంట కూడలి వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు రాంబాబు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

అసంపూర్తి నిర్మాణంతో అవస్థలు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డుపరిధి దేశపాత్రునిపాలెంలోని సచివాలయానికి వెళ్లే మార్గంలో గాజువాక- ఎలమంచిలి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న కాలువ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇళ్లల్లో వాడుక నీరంతా రహదారిని ఆనుకుని ఉన్న గుంతలో నిలిచి పోవడంతో మురుగా మారి దుర్గంధం వస్తోంది. రాకపోకలు సాగించాలంటే ముక్కుమూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. మురుగు వలన దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఏళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి మురుగుసమస్యకు మోక్షం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిని ఆనుకుని మురుగుకూపం

ప్రమాదకరంగా మలుపులు

పరవాడ, న్యూస్‌టుడే: మండలకేంద్రం పరవాడ సినిమాహాల్ కూడలి నుంచి కలపాక వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారిలోని మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఈ రహదారిలోని ఎనిమిదికి పైగా మలుపులున్నాయి. వేగంతో మలుపుల వద్ద వాహనదారులు అదుపుతప్పుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చేవరకు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఫోకస్

మలుపువద్ద హెచ్చరికబోర్డు లేని దృశ్యం

రహదారి అంతా.. అడుగుకో గుంత

సబ్బవరం, న్యూస్‌టుడే: రోజూ రద్దీగా ఉండే మొగలిపురం, మల్లునాయుడుపాలెం, గుల్లేపల్లి, అయ్యన్నపాలెం మీదుగా వెళ్లే పినాడి-కె.కోటపాడు రహదారి ప్రమాదకరంగా మారింది. ఇటీవల పడిన వర్షాల కారణంగా అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ గుంతల కారణంగా అయ్యన్నపాలెం వద్ద ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి గుంతలు పూడ్చి రహదారికి మరమ్మతులు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

మల్లునాయుడుపాలెం పాల కేంద్రం వద్ద ఏర్పడిన గుంత

స్టీల్‌క్లబ్‌లో వేడుకలు ప్రారంభం

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉక్కునగరంలోని స్టీల్‌క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులు ఎం.ఎం.రావు, కార్యదర్శి పి.రామకృష్ణ, ఇతర సభ్యులంతా కుటుంబ సమేతంగా హాజరై ఉత్సాహంగా గడిపారు. అనంతరం మెగా హౌసీ కార్యక్రమం నిర్వహించారు. సభ్యుల మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

రహదారి నిర్మాణ పనుల అడ్డగింత

సబ్బవరం, న్యూస్‌టుడే: కోడూరులో ఏర్పాటు చేస్తున్న ఆటోనగర్ (ఎంఎస్ఎంఈ)పార్కుకు వేస్తున్న రహదారి నిర్మాణ పనులను సబ్బవరం మండలం పీతపాలెం గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. అసకపల్లి-లంకెలపాలెం రహదారి నుంచి పైడివాడ అగ్రహారం శివారు పీతపాలెం మీదుగా అనకాపల్లి-ఆనందపురం రహదారిని కోడూరు వద్ద కలిపేందుకు వంద అడుగుల రహదారికి డీపీఆర్ పూర్తయి పనులు ప్రారంభమైయ్యాయి. రైతులకు మొత్తం పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం పనులు ప్రారంభించినట్లు పైడివాడ అగ్రహారం మాజీ సర్పంచి బొబ్బరి కాన్నారావు తెలిపారు. గ్రామ సభలో చెప్పిన విధంగా టీడీపీఆర్ బాండ్లును సైతం ఇవ్వలేదన్నారు. నష్టపరిహారం, టీడీపీఆర్ బాండ్లు ఇచ్చేవరకు తాము రహదారి నిర్మాణాన్ని అడ్డుకుంటామని తెలిపారు. వెంటనే పరిహారం చెల్లించాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో భూములు కోల్పోయిన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరులోని ఆటోనగర్ (ఎంఎస్ఎంఈ) పార్కు రహదారి పనులను అడ్డగిస్తున్న పీతపాలెం గ్రామస్థులు

విద్యార్థులకు రాతసామగ్రి వితరణ

పాపయ్యరాజుపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్య రాజుపాలెం ఎన్ఏడీ కాలనీకి చెందిన శ్రీలలిత బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గొల్లవిల్లివానిపాలెంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాతసామగ్రిని పంపిణీ చేశారు. పుస్తకాలు, పెన్నులు, తదితర సామగ్రిని సంఘం ప్రతినిధులు ఎస్వీఆర్ మూర్తి, ఆకెళ్ల మల్లికార్జునశర్మ, బులుసు శ్రీదేవి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాతసామగ్రి అందిస్తున్న బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

పేరు ధృవీకరణ

నేను అనగా కరకవలస తులసిలక్ష్మి, అలియాస్ కరకవలస సరిత, భర్త: కరకవలస రమేష్, వయస్సు: 46 సం॥లు, నివాసం: ఫ్లాటు నెం: 306, 4వ అంతస్తు, SVLN ప్యారడైజ్ 3, పెందుర్తి, సుజాతనగర్, విశాఖపట్నం వారు ఇందుమూలంగా నిర్ధారించడమేమనగా, నా పేరు ఆధార్ కార్డు: 8676 4912 5233 లో కరకవలస తులసిలక్ష్మిగా, నా SSC సర్టిఫికేట్‌లో తులసిలక్ష్మి సిహెచ్ గా, ఇంకొక పేరు కరకవలస సరిత అనగా నా కుమారుడగు కరకవలస అభిరాం SSC సర్టిఫికేట్‌లో కరకవలస సరితగా నమోదు కాబడినవి. నేను ఇందుమూలంగా ధృవీకరించడమేమనగా ఈ మూడు పేర్లు అనగా కరకవలస తులసిలక్ష్మి, తులసిలక్ష్మి సిహెచ్, కరకవలస సరిత గా ఉన్న పేర్లు అన్నీ నాకు చెందినవే.
ప్రకటనదారుడు
తులసి లక్ష్మి @ సరిత

యథేచ్ఛగా పారిశ్రామిక వ్యర్థాల పారబోత

పరవాడ, న్యూస్‌టుడే: పారిశ్రామిక వ్యర్థాలను యథేచ్ఛగా గుట్టు చప్పుడు కాకుండా పారబోస్తున్నారు. అచ్యుతాపురం, పరవాడ ఫార్మాసంస్థలకు చెందిన ఘన వ్యర్థాలు, రసాయన ప్లాస్టిక్ కవర్లు, లిక్విడ్ సీసాలు, ఈ.భోనంగి ఇండస్ట్రియల్ పార్కుకు చెందిన పారిశ్రామిక వ్యర్థాలను భారీ వాహనాలపై తీసుకొచ్చి దేశపాత్రునిపాలెం, ఈ.భోనంగి, పరవాడ రెవెన్యూ పరిధికి చెందిన కొండప్రాంతాల వద్ద రాత్రి వేళల్లో డంప్ చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఒక్కోసారి వ్యర్థాలకు నిప్పు పెట్టి వెళ్లిపోతుండటంతో చుట్టూ పొగ అలుముకుని శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు వ్యర్థాలను పారబోస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని పరసర గ్రామస్థులు కోరుతున్నారు.

పరవాడ కొండప్రాంతంలో డంప్ చేసిన పారిశ్రామిక వ్యర్థాలు

అక్రమ క్వారీ తవ్వకాలకు అడ్డుకట్టపడేదెప్పుడు?

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం జీవీఎంసీ పరిధిలోని గంగవరం, నంగినారపాడు గ్రామాల్లో కొడవాలు ప్రదేశాలు, జగనన్న కాలనీల వద్ద అక్రమంగా క్వారీల తవ్వకాలు జరుపుతున్నారు. ఇక్కడ మట్టిని, గ్రావెల్‌ను అధికంగా తవ్వి విక్రయించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. విషయాన్ని ఒక వారం రోజులు క్రితం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లగా అడ్డుకునేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కానీ ఎక్కడా తవ్వకాలు ఆగకపోవడంతో సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా క్వారీలు తవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గంగవరం కొండ వద్ద ఇష్టారాజ్యంగా తవ్వకాలు

అభిప్రాయం తెలిపిన వేపగుంట రైతులు

వేపగుంట, న్యూస్‌టుడే : వివాదాస్పదంగా ఉన్న 144 ఎకరాల స్థలానికి బదులుగా ఎకరాకు 1500 గజాలు అభివృద్ధి స్థలాన్ని కేటాయిస్తేనే వీఎంఆర్డీయేకు తమ భూములను ఇస్తామని లేకుంటే మా భూములు ఇచ్చేదిలేదని వేపగుంట రైతులు స్పష్టం చేశారు. భూ వివాద పరిష్కారం విషయమై వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో శుక్రవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. వీఎంఆర్డీయే అధికారులు రైతుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులకు న్యాయం చేస్తామని కార్పొరేటర్ బల్ల శ్రీనువాసరావు తెలిపారు.

రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వీఎంఆర్డీయే ఎస్టేట్ అధికారి దయానంద్

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకుల దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలతో డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు పని చేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశ కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి జిల్లా ప్రగతికి తోడ్పడాలన్నారు. అనంతరం వారి నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం.సత్యవతి, మణికుమారి పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మాకు బంగారు భవిష్యత్తును ఇచ్చిన మీరు మా నుండి దూరమై నేటికి ఒక సంవత్సరం గడిచినా మీ మధురస్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ...

కీ॥శే॥ ముమ్మన సింహాద్రమ్మ గారు
మరణం: 19-07-2024
W/o కీ॥శే॥ ముమ్మన అప్పలనాయుడు గారు
మాజీ మునసబు, చినముషిడివాడ

శోకతప్త హృదయాలతో...

కుమారులు: - కోడళ్లు
ముమ్మన సత్యనారాయణ - శ్రీమతి శ్యామల
ముమ్మన దేముడు, 95వ వార్డు కార్పొరేటర్, GVMC - శ్రీమతి రమణమ్మ
ముమ్మన దాలినాయుడు - శ్రీమతి శ్యామలరాణి
ముమ్మన శ్రీరామమూర్తి - శ్రీమతి నటరాజేశ్వరి
కుమార్తె - అల్లుడు
శ్రీమతి రాపర్తి మంగలక్ష్మి - పెంటయ్య
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్: కొత్తపల్లిలో ఒకప్పుడు
రామలక్ష్మి: వర్జిన్ బాయ్స్
శాత: మై బేబీ
స్వప్తగిరి: జూనియర్

రెండు కేజీల ప్లాస్టిక్ స్వాధీనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను విడనాడాలని జోన్-3 శానిటరీ సూపర్ వైజర్ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం జోన్-3 ప్రజారోగ్య విభాగ అధికారి ప్రసాదరావు ఆదేశాల మేరకు ఎంవీపీ కాలనీలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. సుమారు రెండు కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ.4,500 అపరాధ రుసుం విధించామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుతో ప్రజా మన్ననలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలను చూరగొందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పేర్కొన్నారు. భీమిలి గొల్లపాలెంలో తెదేపా ఆధ్వర్యంలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

ఎండాడ, న్యూస్‌టుడే: ?: రాజీవ్‌నగర్ (ఎండాడ) కొండవాలు ప్రాంతాల కాలువల్లో పూడిక పేరుకుపోయింది. - కాలనీవాసులు

✓ కాలువల్లో పూడిక తొలగిస్తాం. - రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: రుషికొండ నుంచి ఎండాడ జాతీయ రహదారిలో రాత్రి వేళ వీధి కుక్కల సంచారం తీవ్రంగా ఉంది. - రుషికొండ వాసులు

✓ వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - కిశోర్, ఆరోగ్య అధికారి

?: సిరిపోలీస్ (మధురవాడ) ప్రాంతంలో దోమల సంచారం ఎక్కువగా ఉంది. - వి. రమేశ్, మధురవాడ.

✓ దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. - కిశోర్, ఆరోగ్య అధికారి

?: కొమ్మాది చెరువు ప్రాంతంలో మందుబాబుల బెడద తీవ్రంగా ఉంది. - కొమ్మాది వాసులు.

✓ మందుబాబులపై చర్యలు తీసుకుంటాం. - పీఎంపాలెం గస్తీ పోలీసులు

పూడిక తొలగించారు

స్పందనకు వందనం

ఎండాడ, న్యూస్‌టుడే: గొల్ల ఎండాడ వెంకన్న ఆలయం ఎదురుగా ఉన్న వీధుల్లో కాలువలు అధ్వాన్నంగా ఉన్నాయని 'ఈనాడు' 'మేమున్నాం... మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి స్పందించి తమ సిబ్బందితో కాలువల్లో పేరుకున్న పూడిక తొలగించి శుభ్రత చర్యలు చేపట్టారు.

బంగారు బాల్యానికి.. విద్యా బాట

మధురవాడ, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో నూతన సంస్కరణలు తీసుకొచ్చింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను బలోపేతం చేసి మెరుగైన ఫలితాలకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బంగారు బాల్యానికి బాటలు వేసేందుకు ప్రణాళికతో 'నవచేతన, ఆధార్ శిల' తదితర పుస్తకాలను తీసుకొచ్చారు. వీటిని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. చిన్నారులు శారీరకంగా, మానసికంగా ఎదగడానికి దోహదపడే అంశాలతో పాఠ్యాంశాలను రూపొందించారు. చిట్టి కథలు, హావభావాల వివరణతో పాటు ఆసక్తికర బొమ్మలు ప్రముఖంగా ఉన్నాయి.

మధురవాడ వాంబే కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల్లో చిన్నారులు

★ పిల్లలు పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, సంరక్షణ ఎలా చేపట్టాలి వంటి అంశాలతో పాటు గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నవచేతన పుస్తకంలో పొందుపరిచారు. నెలలు, ఏడాది పిల్లలతో కుటుంబ సభ్యులు ఏ విధంగా ప్రవర్తించాలో అందులో ఉన్నాయి. తల్లితో పాటు బిడ్డ ఎదుగుదల ఏ విధంగా జరుగుతుందో, రోజువారీ దినచర్య, తీసుకోవాల్సిన పోషకాహార వివరాలను ముద్రించారు.

★ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాలు, బోధన ప్రక్రియ తదితరాలను 'ఆధార్ శిల' పుస్తకంలో పొందుపరిచారు. వారంలో రెండు రోజుల పాటు కథలు, ఆటలు, మంచి అలవాట్లు వివరిస్తారు. ఆటపాటలతో విషయాలు గ్రహించేలా కృత్యాలు బోధిస్తారు. భాషా నైపుణ్యం, సృజనాత్మకత పెంపొందించే కథలున్నాయి. స్టోరీ అండ్ రైమ్స్ పుస్తకంలో పిల్లలకు సంబంధించిన కథలు, అభినయ గీతాలు ఇచ్చారు. ఇవి చిన్నారుల విజ్ఞానానికి, తల్లిదండ్రుల ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయి.

★ **కేంద్రాలపై ప్రత్యేక చొరవ..:** కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆటలు, విజ్ఞానం, ఆరోగ్య రక్షణ తదితరాలతో కూడిన పుస్తకాలను చిన్నారులకు అందించారు. ఇప్పటికే అంగన్‌వాడీ కార్యకర్తలకు పుస్తకాల ద్వారా విద్యా బోధనపై శిక్షణ పూర్తయింది. - లక్ష్మి (మధురవాడ ప్రాజెక్టు అంగన్‌వాడీ సూపర్‌వైజర్)

కథలు, పాటల పుస్తకం | నవచేతన పుస్తకం...



ఆధార్-శిల పుస్తకం..

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తాం

ఆనందపురం, న్యూస్‌టుడే: పోలవరంతో పాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం ఆనందపురంలోని గిడిజాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు పర్యాటక కేంద్రాల ఏర్పాటు, విశాఖను ఆర్థిక రాజధానిగా, సినీ పరిశ్రమకు హబ్‌గా చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేస్తోందన్నారు. రైల్వే జోన్ సాధన, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ కాకుండా చేయడం, భోగాపురం విమానాశ్రయం పనుల్లో వేగం పెంచడం, టీసీఎస్ వంటి కంపెనీల రాక, మెట్రో రైలు నిర్మాణానికి భూ సేకరణ వంటివి కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి సూచికలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో వ్యవసాయ అవసరాల కోసం ఆనందపురం మండలం కుసులవాడలో జగ్గప్ప గెడ్డ జలాశయం నిర్మిస్తామన్నారు.

★ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఏడాది పాలనలో గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానాలతో పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. మంత్రితో కలిసి ఇంటింటికి వెళ్లారు. ఓ ఇంట్లో రామయ్యమ్మ అనే అవ్వను పలకరించారు. పింఛను రూ.4 వేలు ఇస్తున్నారంటూ నాలుగు వేళ్లను చూపుతూ ఆనందం వ్యక్తం చేసింది. మంత్రి మరో అడుగు ముందుకేసి ఇంటికి తెచ్చి ఇస్తున్నారా అని అడిగితే.. మా వీధిలో నాకే ముందు ఇస్తున్నారంటూ మురిసిపోయింది. ఇలా ఇంటింటికి వెళ్లి సమస్యలు, పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కోరాడ అప్పారావు, గాడు వెంకటప్పడు, బీఆర్‌బీ నాయుడు, జి.బోస్ బాబు, కె.శ్రీకాంత్ రాజు, కురుమాన లీలావతి, ఉప్పాడ రాము, కోరాడ రాము, గండ్రెడ్డి స్వామినాయుడు, బలిరెడ్డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రామయ్యమ్మ అనే వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

స్వామి, అమ్మవార్లు

శాకంబరిగా అమ్మవారి దర్శనం

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5, 6 వార్డుల పరిధిలో ఉన్న పలు ఆలయాల్లో ఆషాఢ మాసం బహుళ అష్టమి ఆఖరి శుక్రవారం పురస్కరించుకుని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి రాంకాలనీలో కనకదుర్గాంబికా అమ్మవారి ఆలయంలో, రేవళ్లపాలెం శ్రీమహాలక్ష్మీమాత అమ్మవారి ఆలయంలో అర్చకులు వివిధ రకాల కూరగాయలతో శాకంబరీదేవిగా అమ్మవార్లను అలంకరించారు. అనంతరం భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రసాద వితరణ చేపట్టారు.

కనకదుర్గాంబికా అమ్మవారు

అప్పన్న ఆలయంలో అమ్మవార్ల తిరువీధి

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి అప్పన్న స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవార్ల తిరువీధి వేడుకగా జరిగింది. అర్చకులు చతుర్భుజ తాయార్, సర్వలక్ష్మి అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చారు. పండితుల వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన జరిపారు.

■ ఉప్పాడ గౌరికి ఘన సన్మానం

ఆనందపురం, న్యూస్‌టుడే: భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పాడ గౌరి, భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావులను పెదిపాలెం సేవా బృందం జరిగిన కార్యక్రమంలో దళిత యువజన సేవా సంఘం ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. వెల్లంకి సర్పంచి ఉప్పాడ లక్ష్మణరావు, ఉప్పాడ సీతారాం, గుడివాడ శ్రీను, ఎద్దు సాయి, రావాడ అప్పలరాజు, పైల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

■ ప్రమాద మృతుడి వివరాలు లభ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై మారికవలస కూడలికి సమీపంలో గురువారం రాత్రి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని మృతి చెందిన వ్యక్తి వివరాలు లభ్యమయ్యాయని పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. నగరంలోని రామాటాకీస్ దరి అమర్‌నగర్ ప్రాంతానికి చెందిన పొట్టూరు శంకర్రావు (32) పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్ది రోజుల క్రితం మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీలో ఓ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడు. దీంతో గత రెండు రోజులుగా అక్కడే ఉండి మరమ్మతు పనులు చేయిస్తున్నాడు. గురువారం రాత్రి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటి బస్టాప్‌కు వెళ్తుండగా అతి వేగంగా వస్తున్న కాంక్రీట్ మిక్సర్ లారీ ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

■ సీసీ కాలువ నిర్మాణానికి భూమి పూజ

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం కూడలి నుంచి సచివాలయం వరకు సీసీ కాలువ నిర్మాణానికి ఎంపీపీ కె.రాంబాబు శుక్రవారం భూమి పూజ చేశారు. పద్మనాభం కూడలిలో వాహనాలు, నివాసాల నుంచి వచ్చే వాడకం నీరు రోడ్డుపై ప్రవహించడంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడేవారు. కాలువ నిర్మాణానికి గతంలో పలుమార్లు ప్రతిపాదించిన కార్యరూపం దాల్చలేదు. ఎట్టకేలకు మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ.3 లక్షలు మంజూరు కావడంతో సీసీ కాలువ నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో కృష్ణాపురం ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంపీపీ రాంబాబు

గవర్నర్‌గా అశోక్ నియామకం గర్వకారణం

సింహాచలం, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్‌గా అవకాశం దక్కడం ఉత్తరాంధ్రకు గర్వకారణమని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. అదే సమయంలో ఆలయంలో ఉన్న అశోక్ గజపతిరాజును కలిసి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దర్శనం అనంతరం ముత్తంశెట్టి విలేకరులతో మాట్లాడారు. అశోక్ గజపతి రాజు సుదీర్ఘ రాజకీయ అనుభవం, విధేయతకు గుర్తింపు దక్కిందన్నారు. ఆయన రాజకీయ జీవితంలో చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారన్నారు. గవర్నర్ గానూ తనదైన ముద్ర వేస్తారన్నారు. ఆయనకు అప్పన్న స్వామి మరింత ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కప్పస్తంభం వద్ద మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

బాల్య వివాహాలను అరికట్టాలి

తగరపువలస, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాలని అంగన్‌వాడీ, సచివాలయ, ఉపాధ్యాయ సిబ్బంది సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెదేపా కార్యదర్శి డి.వెంకటేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు సూచించారు. మహిళా పోలీసు శశికళ మాట్లాడుతూ ప్రతీనెలా 1, 3 శుక్రవారాలలో ఈ తరహా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభ్యున్నతికి కృషి చేయాలి

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) అభ్యున్నతికి త్రిసభ్య కమిటీకి ఎంపికైన ప్రతినిధులు కృషి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన పోతిన ప్రసాద్‌కు శుక్రవారం ఎంవీపీ కాలనీలోని గంటా నివాసంలో ప్రభుత్వం అందించిన అధికారిక పత్రాన్ని ఇరువురు కలిసి అందజేశారు. వైకాపా పాలనలో తీవ్రంగా నష్టపోయిన వ్యవస్థల్లో సహకారం సంస్థ ఒకటని పేర్కొన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, తెదేపా నాయకులు పిళ్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సూర్యప్రకాష్, నాగోతి శివాజీ, పిళ్లా రాము, నాగోతి సత్యనారాయణ, కానూరి అచ్యుతరావు, కె.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే నుంచి త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా అధికారిక పత్రం అందుకుంటున్న ప్రసాద్

సర్కారు బడికి.. కార్పొరేట్ విద్యార్థుల తాకిడి

చంద్రపాలెం ఉన్నత పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులు

కొమ్మాది, న్యూస్‌టుడే: కార్పొరేట్ పాఠశాలల్లో చదివే తమ విద్యార్థులను మధురవాడ సమీప చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. ఉపాధ్యాయ బృందం సమష్టి కృషితో మంచి ఫలితాలు రావడం, సాంకేతికతను అందిపుచ్చుకుని డిజిటల్ తరగతులు నిర్వహిస్తుండటంతో విశాఖ నగర పరిధిలోని 36 కార్పొరేట్ పాఠశాలల నుంచి 298 మందికి పైగా విద్యార్థులు వచ్చి ఇందులో చేరారు. కార్పొరేట్ ఫీజుల భారం, ఇక్కడ ప్రభుత్వం అన్ని వసతులు సమకూర్చడం, ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం, దాతల ప్రోత్సాహం అధికంగా ఉండటంతో తల్లిదండ్రులు ఆకర్షితులై వారి పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు ముందుకొస్తున్నారని ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటరావు తెలిపారు. జూన్ 12 నుంచి ఇప్పటి వరకు ఈ ఏడాది 760 మంది విద్యార్థులు చేరారని పేర్కొన్నారు. అందులో కార్పొరేట్ విద్యార్థులు 298 మంది, ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన వారు 462 మంది ఉన్నారని వెల్లడించారు. ప్రస్తుతం పాఠశాలలో 3,154 మంది విద్యార్థులున్నారని, రోజూ కొత్తగా పాఠశాలలో చేరేందుకు ఇద్దరు, ముగ్గురు వస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలి

మారికవలస శారదానగర్‌లో కరపత్రాలతో ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

కొమ్మాది, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని, ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలంటూ సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జీవీఎంసీ 5వ వార్డులో మారికవలస శారదానగర్‌లో ఇంటింటికీ కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్తు అదనపు ఛార్జీల భారం లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన తెదేపా, జనసేన పార్టీలు ఇప్పుడు స్మార్ట్‌మీటర్లు పెట్టేందుకు సిద్ధపడుతున్నాయని పేర్కొన్నారు. సీపీఎం నాయకులు డి.కొండమ్మ, బి.భారతి, కే.సుజాత, ఆర్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస, న్యూస్‌టుడే: సీపీఎం భీమిలీ జోన్‌కమిటీ ఆధ్వర్యంలో జీవీయంసీ 2వ వార్డు పరిధిలో ఉన్న బాలాజీనగర్, ఈతపేట ప్రాంతాల్లో అదానీ స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని నిరసన చేపడుతూ ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. పార్టీ జోన్ కమిటీ సహాయ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ అదానీ స్మార్ట్ మీటర్ల వల్ల సామాన్య ప్రజలపై అధిక భారం పడుతోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు నేలతి రాము గార, నాయకులు రీస్ నర్సింగరావు, రీచ్ చిన్నారావు, రిస పోలమ్మ, రేస్ కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం సభ్యులు

నైపుణ్యంతో మెరుగైన అవకాశాలు

కార్యక్రమంలో పాల్గొన్న పరిశోధకులు, విద్యార్థులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఔషధరంగ పరిశోధకుడు డాక్టర్ సాగర్‌సుమన్ పాండా మాట్లాడుతూ విద్యార్థులు ఫార్మసీ రంగంలో నాణ్యతా ప్రమాణాలు వంటి అంశాలపై లోతైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. డేటా ఆధారిత ఫార్మాస్యూటికల్ పరిశోధనలపై ఆసక్తిని ప్రేరేపించడంతో పాటు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చెందే విధానాలపై యువతకు దిశానిర్దేశం చేశారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.శ్రీనివాస్, డాక్టర్ జి.సౌజన్య తదితర బోధన సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PITTA MAHESWARA REDDY** S/o Late Kata Raju by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that 3/4th share 1085.7 Sq. yards or 907.783 sq. meters out of 1447.6 Sq. yards or 1210.377 sq. meters covered by S. No.29-6 of Nerellavalasa Village Bheemunipatnam Mandalam within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Bheemunipatnam Sub-District is bounded by:

East	Dry land in S. No.29-4
South	Dry land in S. No.29-7
West	Dry land in S. No.29-7
North	Site sold to Y V Lakshmipathi Raju

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu bazar, Seethammadhara,
Visakhapatnam Visakhapatnam-13.
Dt.18.07.2025 Mobile No. 9885166648
Mail: sreenivaskoduri@gmail.com

నూతన కార్యవర్గాల ఏర్పాటు

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

పద్మనాభం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) పద్మనాభం మండల శాఖ కార్యవర్గ ఎన్నిక పద్మనాభంలోని అనంతుని గిరి తొలి పావంచా వద్ద శుక్రవారం జరిగింది. రాష్ట్ర పరిశీలకుడు ఎం.పి.శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్‌కుమార్‌ల సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఆపస్ పద్మనాభం మండల శాఖ గౌరవ అధ్యక్షుడిగా పి.చంద్రునాయుడు, అధ్యక్షుడిగా లగుడు అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా మైపూడి శంకర నారాయణ, కోశాధికారిగా ఆల్తి శ్రీనివాసరావు, మీడియా కన్వీనర్‌గా బి.తమ్మినాయుడు, మహిళా కన్వీనర్‌గా ఎ.శశికళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మనాభం మండలం నుంచి ఆపస్ జిల్లా ఉపాధ్యక్షులుగా కంటుబోతు మురళి, కళిగ శివలు, జిల్లా కార్యదర్శిగా తాలాడ అప్పలనాయుడులను ఎన్నుకున్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి అర్బన్ శాఖ ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. భీమిలిలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా సి. హెచ్. మోహన కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షునిగా డి. ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా టి.వి.సతీష్ కుమార్, ఎన్.జయసుధ, కార్యదర్శులుగా ఎస్. వరహాల బాబు, బి.సూర్య ప్రభాకరరావు, కె.వెంకట రమణ, జిల్లా కౌన్సిలర్లుగా కె. శ్రీనివాసరావు, సి. హెచ్.చిన్నం నాయుడు, బి.సత్యరాజు తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం వీరు ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికలకు పరిశీలకులుగా జిల్లా నాయకులు టి.రామకృష్ణ, బి.సూర్యనారాయణ వ్యవహరించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏపీటీఎఫ్ కార్యవర్గ ప్రతినిధులు

పెరగనున్న పోలింగ్ కేంద్రాలు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే

భీమిలి అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్తగా మరో 40 పోలింగు కేంద్రాలు రానున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా 1200 ఓటర్లు దాటిన కేంద్రాలను రెండుగా విభజించనున్నారు. దీనిపై ఆయా రాజకీయ పక్షాలతో భేటీ అయిన నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో సంగీత్ మాథుర్ వారి అభిప్రాయాలను స్వీకరించారు. ప్రస్తుతం భీమిలి అసెంబ్లీ పరిధిలోని నాలుగు మండలాల్లో 361 పోలింగు స్టేషన్లు ఉన్నాయి. కొత్త స్టేషన్ల ఏర్పాటుతో ఈ సంఖ్య 401కి పెరగనుంది. ఓటర్ల పరంగా 3,65,241 మందితో రాష్ట్రంలోనే భీమిలి ప్రథమ స్థానంలో ఉంది. పోలింగ్ కేంద్రాల పరంగానూ ముందంజలో కొనసాగుతోంది.

మరింత సౌలభ్యం కోసం: ఓటర్ల సౌలభ్యం కోసం కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఓటర్ల సంఖ్య 1200 దాటిన చోట అదనంగా కొత్త స్టేషన్లు రానున్నాయి. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఈ విధమైన చర్యలు చేపట్టింది. - బి.నియోగి (భీమిలి అసెంబ్లీ ఎన్నికల ఉపతహసీల్దార్)

గణాంకాలు

మండలం	కొత్త పోలింగ్ కేంద్రాలు
భీమిలి	07
ఆనందపురం	03
పద్మనాభం	05
విశాఖగ్రామీణం	25
మొత్తం	40

★ ప్రస్తుత ఓటర్ల సంఖ్య - **3,65,241** (ఈ ఏడాది మేలో జరిగిన గణన ప్రకారం)

క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించండి

కొమ్మాది, న్యూస్‌టుడే: క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే మరింతగా రాణిస్తారని విజ్డ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తలశిల విజయమోహన్ పేర్కొన్నారు. కొమ్మాది శివారు క్రీడా మైదానంలో జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలైన కే-1, కే-2 విద్యార్థులకు శుక్రవారం విజ్డ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 మందికి బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు తమ సంస్థ చేయూతగా నిలుస్తోందని, ప్రత్యేకంగా ఫుట్‌బాల్ కోర్టు సైతం నిర్మించడం జరిగిందని, క్రీడాకారులు సాధన చేస్తూ మరింతగా రాణించాలన్నారు. క్రీడాపరికరాలు సైతం అందించామన్నారు. కార్యక్రమంలో ఉప్పరయ్య, అవతార్‌సింగ్, యామిని, రాబియా పాల్గొన్నారు.

క్రీడాకారులకు బూట్లు అందించిన సంస్థ వ్యవస్థాపకులు విజయమోహన్ తదితరులు

మర్యాదపూర్వక కలయిక

పీఎంపాలెం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్‌ను రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, ఆరోవార్డు తెదేపా నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఎమ్మెల్సీగా నగర అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ప్రస్తుతం కూటమి భాగస్వామ్యంలో మరిన్ని సేవలు అందించాలని కోరారు. షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవీపీ కాలనీలోని నివాసంలో తెదేపా భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డీఏఎన్ రాజు శుక్రవారం కలిశారు. కొంతకాలంగా సమాచారం లోపం వల్ల పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నానని, ఇకపై పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాజు పేర్కొన్నారు. వార్డు అధ్యక్షుడు గొలగాని నరేంద్ర, సీనియర్ నాయకుడు వై. అనిల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, మాకు ఆప్యాయతానురాగాలు పంచి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు మానుండి దూరమైననూ... మీ మధుర స్మృతులు సదా మా మదిలో చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ తంగిళ్ల అప్పలరాజు గారు
జననం: 05-11-1959 మరణం: 08-07-2025

శోకతప్త హృదయాలతో...

భార్య : తంగిళ్ల అన్నపూర్ణ

కుమారుడు - కోడలు	: తంగిళ్ల వీరబాబు - శ్రీమహాలక్ష్మి
మనమడు	: తంగిళ్ల జ్యోతిస్వరూప్
పెద్దకుమార్తె - అల్లుడు	: కృష్ణవేణి - కొల్లి అప్పలరాజు
మనుమలు	: కొల్లి తేజా, కొల్లి కిరణ్
చిన్నకుమార్తె - అల్లుడు	: దుర్గాభవాని - ఇంధన అప్పారావు
మనుమరాలు, మనుమడు	: ఇంధన చాందిని, ఇంధన హరీష్

మరియు ఇతర కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు

పెద్దకర్మ: తేది. 19-07-2025 శనివారం కొమ్మాది, శివశక్తినగర్‌లో మా స్వగృహము నందు జరుపబడును. సెల్: 8501015162

(c) eenadu

విశాఖ తూర్పు

సింహాద్రినాథుడికి వైభవంగా సహస్రనామార్చన

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి దేవాలయంలో శుక్రవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో దేవతామూర్తులకు సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

20న ఉచిత మెగా వైద్య శిబిరం

గురుద్వారా, న్యూస్‌టుడే: సహాయ చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ ఎస్.రెహ్మతుల్లా సంయుక్త ఆధ్వర్యంలో ఏజిల్, టొరెంట్, ఫ్రాంకో ఇండియన్ సంస్థల సహకారంతో జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం కొత్త ఎవీజీ ఎదురుగా గల సిరా ఎన్‌క్లేవ్‌లో ఈనెల 20న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 6 నుంచి 11 గంటల వరకు షుగర్, మధుమేహం, థైరాయిడ్, యూరిక్ యాసిడ్ వంటి పరీక్షలు చేస్తారన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పిల్లలు ప్రత్యేకంగా చెవి, దంత, ముక్కు, గొంతు వైద్య పరీక్షలు ఉచితంగా జరుపుతారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
ఎంవీపీ కాలనీ: 8008574768
మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 16వ వార్డు మద్దిలపాలెం శివాలయానికి వెళ్లే మార్గంలో 48/2/3 విద్యుత్ స్తంభానికి చెట్టుకొమ్మలు తగులుతున్నాయి. - నాను, మద్దిలపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి కొమ్మలు తొలగిస్తాం. - హేమతార, ఏఈ

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు డ్రైవర్స్ కాలనీ, కైలాస్‌నగర్ కొండవాలు ప్రాంతాల్లో కొళాయిల నీరు సరిగా రావడం లేదు. నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - ఎల్.పైడిరాజు, డ్రైవర్స్ కాలనీ ✓: ఎత్తులో ఉన్న ప్రాంతాలకు ధార తగ్గి ఉండవచ్చు. పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -డి.వి.చంద్రశేఖర్, లైన్ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తెన్నేటి పార్కు నుంచి సీతకొండ తీరం వరకు బీచ్ రోడ్డు నడకదారిలో కుక్కలు అధికమయ్యాయి. పాదచారులపై దాడులు చేస్తున్నాయి. - ఆర్.త్రినాథరావు, తెన్నేటి నగర్ సంఘం ప్రతినిధి ✓: సిబ్బందిని పంపించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. - డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్, పశువైద్యాధికారి

ఇందిరానగర్ (విశాలాక్షినగర్): 5వ వార్డు ఇందిరానగర్, రాజీవ్‌నగర్ ఎగువ ప్రాంతాల నుంచి యూజీడీ మురుగు నీటిని ప్రధాన గెడ్డలోకి వదిలేస్తున్నారు. దుర్వాసన భరించలేకున్నాం. - కుసుమకుమారి, రాజీవ్‌నగర్. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - సురేష్, ఏఈ

మురుగు నేరుగా తీరంలోకి..!

★ పనిచేయని పాండురంగాపురం ఎస్టీపీ ★ కలుషితమవుతున్న సముద్రం

కలుషిత తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్(పాతచిత్రం)

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నగరంలో ఎక్కువమంది పర్యాటకులు సందర్శించే ప్రాంతంలో ఆర్కేబీచ్ ఒకటి. అలాంటి సుందర తీరం పలు ప్రాంతంలో కాలుష్య కాసారంగా మారుతోంది. దుర్వాసన వెదజల్లుతూ పర్యాటకుల సహనాన్ని పరీక్షిస్తోంది. నగరంలో ఉత్పత్తి అవుతున్న మురుగును శుద్ధి చేయకుండా నేరుగా తీరంలోకి వదిలిపెట్టడం ఈ దుస్థితికి కారణమవుతోంది. తీరం కాలుష్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా పాలకులకు పట్టడం లేదు.

★ **మూలకు చేరిన ఎస్టీపీ:** నగరం నుంచి వస్తున్న మురుగును శుద్ధి చేయడానికి పాండురంగాపురం ప్రాంతంలో ఎస్టీపీ(సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్లాంట్ పాడైపోవడంతో మురుగు పంపింగ్ జరగడం లేదు. దీంతో మురుగు, భూగర్భడ్రైనేజీ వ్యర్థాలు పాండురంగాపురం దరి కొబ్బరి చెట్ల వద్ద సముద్రంలోకి నేరుగా కలుస్తున్నాయి. ఫలితంగా పెదజాలరిపేట నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు తీరం కాలుష్య కాసారంగా మారుతోంది. సుమారు కిలోమీటర్ మేర సముద్రపు నీరు రంగు మారింది. ఇక్కడ స్నానం చేసిన వారు చర్మవ్యాధుల బారిన పడుతున్నారు. జలచరాల ఉనికి కనిపించకుండా పోయింది.

★ **పైపులైన్లకు మరమ్మతులు ఎప్పుడో..:** ఎస్టీపీకి వచ్చిన మురుగులోని వ్యర్థాలను తొలగించి అప్పుఘర్ వద్ద గల ప్రధానప్లాంట్‌కు పైపులైన్ల ద్వారా పంపించేవారు. అక్కడ పూర్తిస్థాయిలో శుద్ధిచేసి సముద్రంలోకి విడిచిపెట్టేవారు. నాలుగు నెలల కిందట శాంతి ఆశ్రమం వద్ద మురుగునీటిని పంపించే పైపులైన్లు పగిలిపోవడంతో ఈ ప్రక్రియకు ఆటంకం కలిగింది. దీంతో కాలువల్లోని మురుగు, భూగర్భ మురుగు నేరుగా పాండురంగాపురం కొబ్బరితోట వద్ద సముద్రంలో కలుస్తోంది. ఇటీవల జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇక్కడ పర్యటించగా, సముద్రం కలుషితం అవుతున్న విషయాన్ని గుర్తించారు. పైపులైన్లు పాడైన ప్రాంతంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

వ్యర్థాలను వేరు చేసే పరికరం

★ భారీగా కొట్టుకొస్తున్న వ్యర్థాలు: పాండురంగాపురం, చినవాల్తేరు, ఈస్టుపాయింట్ కాలనీ, కిర్లంపూడిలేఅవుట్, ఏయూ పరిసర ప్రాంతాలు, ఔట్‌గేటు, సిరిపురం ప్రాంతాల నుంచి భూగర్భ డ్రైనేజీ వ్యర్థాలు, కాలువల్లోని మురుగు ఎస్టీపీకి చేరుతుంది. వర్షాలు పడిన సమయంలో గెడ్డల నుంచి భారీగా ప్లాస్టిక్ వ్యర్థాలు కొట్టుకొచ్చి సముద్రంలోకి చేరుతున్నాయి. వాటిని తిన్న జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. సముద్ర పర్యావరణం కూడా తీవ్రంగా ప్రభావితమవుతోందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నా జీవీఎంసీ అధికారుల్లో చలనం ఉండడం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైంది. అధికారులు, నాయకులు సమస్యను పరిష్కరిస్తామని చెబుతున్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి మురుగును శుద్ధి చేసి సముద్ర పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ నిపుణులు కోరుతున్నారు.

డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణ

మాట్లాడుతున్న అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: డ్రోన్ కెమెరాలతో నేరాలు, ట్రాఫిక్ నియంత్రణతోపాటు ఉపద్రవాలు సంభవించినప్పుడు సమర్థవంతంగా సహాయక చర్యలు అందించవచ్చని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. విశాలాక్షినగర్ కైలాసగిరి ఏపీ క్రీడా ప్రాంగణంలో 'డ్రోన్ వినియోగం-ఉపయోగాలు' అంశంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. ఇక్కడ పొందిన శిక్షణను సిబ్బంది క్షేత్రస్థాయిలో అమలుపరిచి ఉత్తమ ఫలితాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏటీ కోర్ ఎస్సై సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో పేదలపై భారం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతమీటర్ల స్థానంలో స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా పేదలపై ఆర్థిక భారం పడుతుందని సీపీఎం నాయకులు తెలిపారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పదోవార్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. వివేకానందనగర్, రవీంద్రనగర్, ఎవిఎ జీనగర్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్మార్ట్‌మీటర్ల బిగింపుతో కలిగే నష్టాలను సిబ్బంది వచ్చే నెల నుంచి వివరించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసుకుంటే సెల్‌ఫోన్ తరహాలో ముందే రీఛార్జ్ చేసుకోవాలని, ఛార్జింగ్ అయిపోతే కరెంటు ఆగిపోతుందని చెప్పారు. అధిక విద్యుత్తు వాడుతున్నారని చెప్పి ప్రభుత్వ పథకాలు ఆపేసేందుకు కుట్ర జరుగుతోందన్నారు. మీటర్ల బిగింపును ఉపసంహరించే వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆరిలోవ జోన్ కార్యదర్శి నరేంద్రకు మార్ హెచ్చరించారు. నాయకులు పి.వెంకటరావు, కె.కుమారి, తులసీరాం, బాలోజీరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన ట్యాంకర్

రహదారికి అడ్డంగా తిరిగిన కారు

ఆటోమోటివ్ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: హనుమంతవాక నుంచి ఆటోమోటివ్ కూడలికి వస్తున్న మార్గంలో వంశీ ఫుడ్ కోర్ట్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ట్యాంకర్ లారీ కారును ఢీకొట్టింది. దీంతో కారు రహదారికి అడ్డంగా తిరిగిపోయింది. ఎవరికి ప్రాణహాని జరగలేదు. పెద్దప్రమాదమే తప్పిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కారులో ఉన్న వ్యక్తి ఎన్ఏడీ వైపు వెళ్తున్నానని తెలిపారు. ట్యాంకర్ లారీ గంగవరం పోర్టుకు వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం కారణంగా సుమారు గంట కాలం పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ సిబ్బంది అక్కడికి చేరుకుని కారు, లారీలను పక్కకు జరిపి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

బాధితులకు పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా శుక్రవారం బాధితులకు పరిహారం అందించారు. నగర పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కె.ఏసుబాబు, జి.వెంకటజగన్ కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, ప్రమాదాల్లో గాయపడిన సీహెచ్.రాజారావు, కె.అప్పలనాయుడు కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహార చెక్కులు అందజేశారు.

రెండు కేజీల ప్లాస్టిక్ స్వాధీనం

అపరాధ రుసుం విధిస్తున్న ప్రజారోగ్య విభాగ సిబ్బంది

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని జోన్-3 శానిటరీ సూపర్ వైజర్ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం జోన్-3 ప్రజారోగ్య విభాగ అధికారి ప్రసాదరావు ఆదేశాల మేరకు ఎంవీపీకాలనీలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టామన్నారు. సుమారు రెండు కేజీల నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని రూ.4,500 అపరాధ రుసుము విధించామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

రహదారిపై చెత్త తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 16వ వార్డు కేఆర్ఎంకాలనీలోని రామాలయం సమీపంలో రహదారిపై చెత్త పేరుకుపోయిందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

వీధి దీపాలు వెలిగించారు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : స్థానిక బీవీకే కూడలి నుంచి జోడుగుళ్లపాలెం నాగేంద్ర స్వామి ఆలయం వరకు ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదని శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల ఏఈ గాయత్రి స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

స్టేషన్‌ను తరలించి.. వాహనాలను వదిలేసి..!

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ పాత పోలీసు స్టేషన్‌ను హనుమంతువాక ప్రాంతానికి తరలించి సుమారు ఏడాదైంది. అక్కడున్న వాహనాలను మాత్రం అలాగే వదిలేశారు. వివిధ కేసుల్లో పట్టుబడిన ఆటోలు, కార్లు, వ్యాన్లు, ద్విచక్రవాహనాలు సంవత్సరాలుగా ప్రాంగణంలో ఉండిపోయాయి. వాటిని తొలగించి ఆ స్థలంలో ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లలు ఆడుకునే పరికరాలు, వాకింగ్‌ట్రాక్(నడకదారి) ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాలనీ వాసులు చెబుతున్నారు. 12వ వార్డు టీబీఆర్ పాయింట్, లీలా సుందరయ్యనగర్, అంబేడ్కర్ కాలనీ, దుర్గానగర్, ఎస్సీ కాలనీ, భరత్‌నగర్ కాలనీల ప్రజలకు అందుబాటులో చిన్న పార్కు కూడా లేదని, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సహకారంతో పిల్లలు, పెద్దలకు ఉపయోగపడేలా ఈ పార్కును తీర్చిదిద్దవచ్చని చెబుతున్నారు. పాత వాహనాల తొలగింపు విషయమై ఆరిలోవ పోలీసు స్టేషన్ అధికారులతో ప్రస్తావించగా త్వరలోనే వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆరిలోవ పాతపోలీస్‌స్టేషన్ ఆవరణలో వాహనాలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, న్యూస్‌టుడే: 12వ వార్డు న్యూ అంబేడ్కర్‌నగర్, కనకదుర్గానగర్ కాలనీల్లో సిమెంటు రోడ్లు, కాలువల నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.30 లక్షల జీవీఎంసీ నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఆరిలోవ ప్రాంతంలో చాలా వరకు రోడ్లు, కాలువలు పూర్తయ్యాయని, దశల వారీగా కొత్తవి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, వార్డు నాయకులు గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఏడువాక సన్యాసిరావు, పోలారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

పోలమాంబ అమ్మవారికి సారె సమర్పణ

సారెతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరులో వెలసిన శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారికి శుక్రవారం సారె సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెదవాల్తేరు పెద్దింటి చదును పట్టు వద్ద నుంచి పెద్ద ఎత్తున మహిళలు సారెతో ఊరేగింపుగా బయలుదేరారు. ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ చుట్టూ ప్రదక్షిణలు చేసి సారెను సమర్పించారు. భక్తులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈవో గాయత్రి, తెదేపా నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, పీతల అమరేంద్ర, కార్పొరేటర్ మూర్తియాదవ్, బొట్టా రమణ, ఒమ్మి అప్పారావు, సి. హెచ్. జ్యోతి, వాసు, కంబాపు శివారెడ్డి, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా డిగ్రీ కళాశాల సందర్శన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శుక్రవారం ప్రాంతీయ విద్య సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) డాక్టర్ పి.వి.కృష్ణాజి (రాజమహేంద్రవరం) సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ విధులకు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. అనంతరం పలు విభాగాలను తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈస్టుపాయింట్ కాలనీ కేడీపీఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం కిషోర వికాస కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో నీలిమ మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలు బాల్యవివాహాలు చేసుకుంటే తీవ్రంగా నష్టపోతారన్నారు. తల్లిదండ్రులు భయపెడితే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం ఆరో తరగతి నుంచి 10 తరగతి వరకు ఉన్న 20 మంది పిల్లల్ని గ్రూపులుగా విభజించారు. బాల్య వివాహాలతో కలిగే నష్టాలను వివరించారు. అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏయూ సమాచారం

కెమికల్ ఇంజినీరింగ్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా ఆచార్య చిట్టిబాబు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల కెమికల్ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా ఆచార్య ఎన్.చిట్టిబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ నుంచి శుక్రవారం ఆయన ఉత్తర్వులు అందుకున్నారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఆచార్య కె.వి.రమేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆచార్య చిట్టిబాబును ఇంజినీరింగ్ కళాశాల సిబ్బంది అభినందించారు.

వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న ఆచార్య చిట్టిబాబు

రహదార్లు ఛిద్రం.. పైపైన మరమ్మతులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రహదారులు ఛిద్రమయ్యాయి. అడపా దడపా మరమ్మతులు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో బాగు చేయడంలేదు. ఏయూ ప్రాంగణంలో ఉన్న జిల్లా కలెక్టర్ బంగ్లా వద్ద రహదారిపై గోతులు పడ్డాయి. ఈ మార్గంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్ ప్రతి రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. అయినా అధికారులకు ఈ రహదారిని బాగు చేయాలనే ఆలోచన కలగకపోవడం గమనార్హం. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

కార్పొరేటర్ తీరుపై ఆగ్రహం


జీవీఎంసీ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న ఆర్పీలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-3 మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన ఆర్పీలు ఆందోళన నిర్వహించారు. 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇద్దరు ఆర్పీలను తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. శుక్రవారం హోటల్ మేఘాలయలో మూర్తియాదవ్ ప్రెస్‌మీట్ జరుగుతుండటంతో అక్కడకు వచ్చి ఆందోళన చేశారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు ఆర్పీలుగా ఉంటే తొలగించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్వర్తులు లేకపోయినా, కార్పొరేటర్ ఉద్దేశపూర్వకంగానే అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి.. తగిన న్యాయం చేయాలని వారు కోరారు

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

మహిళలకు కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు వివేకానందనగర్, సుందర్‌నగర్‌లలో శుక్రవారం సాయంత్రం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. తల్లికివందనం, గ్యాస్ నిధులు జమ కాలేదని, స్మార్ట్‌మీటర్లతో అధికంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని, మంచినీటి కుళాయిల ద్వారా రంగుమారిన నీరు వస్తోందని, ధార కూడా తక్కువగా వస్తోందని మహిళలు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను అధికారులు నమోదు చేసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇంటింటికెళ్లి కరపత్రాలను పంచిపెట్టారు. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు గాడు అప్పలనాయుడు, కేతా సత్యనారాయణ, రాజశేఖర్, తులసీపార్వతి, కొండమ్మ, దొంత రమణ, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సుందరకాండ హరికథ

హరికథను గానం చేస్తున్న కాళ్ల నిర్మల

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (కళాభారతి) ఆధ్వర్యంలో శుక్రవారం హరికథ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జ్ఞాపకార్థం మూడురోజులపాటు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. మొదటిరోజు విజయనగరానికి చెందిన కాళ్ల నిర్మల సుందరకాండ హరికథా గానం చేశారు. రావణుడు సీతమ్మను అపహరించి ఆశోకవనంలో ఉంచడం. శ్రీరాముడి ఆజ్ఞ మేరకు ఆంజనేయుడు సీతమ్మను వెతుకుతూ లంక చేరుకోవడం, అక్కడ అశోకవనంలో సీతను గుర్తించడం..రామదూతగా వచ్చానని చెప్పడం..తదితర ఘట్టాలను హరికథ రూపంలో కళ్ల ముందు సాక్షాత్కరించారు. కళాభారతి నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, జీఆర్కేప్రసాద్, (రాంబాబు) తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక విభాగానికి 16 ఫిర్యాదులు

వినతులు స్వీకరిస్తున్న ప్రణాళికాధికారి ప్రభాకర్‌రావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావు హాజరై వినతులు స్వీకరించి, వారి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. జోన్-2కు 3, జోన్-3కు 5, జోన్-5కు 2, జోన్-8కు 6 వినతులు వచ్చాయి.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PITTA MAHESWARA REDDY** S/o Late Kata Raju by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that 3/4th share 1085.7 Sq. yards or 907.783 sq. meters out of 1447.6 Sq. yards or 1210.377 sq. meters covered by S. No.29-6 of Nerellavalasa Village Bheemunipatnam Mandalam within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Bheemunipatnam Sub-District is bounded by:

East	Dry land in S. No.29-4
South	Dry land in S. No.29-7
West	Dry land in S. No.29-7
North	Site sold to Y V Lakshmipathi Raju

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu bazar, Seethammadhara,
Visakhapatnam Visakhapatnam-13.
Dt.18.07.2025 Mobile No. **9885166648**
Mail: **sreenivaskoduri@gmail.com**

PUBLIC NOTICE

This is to inform to General Public that my client M/S BANK OF MAHARASTRA, Housing Finance Branch, P.M.Palem, Visakhapatnam, represented by its Branch Manager, that one Mr. Guntreddi Sasibhushan Rao approached the Bank for obtaining Housing Loan. He intending to purchase the schedule property. Which was informed in the original, registered Sale deed vide Doc. No.4495/2023, Dt.15-05-2023, registered at Visakhapatnam (RO) was misplaced, while his vendor was travelling from Ganjipeta to VUDA Building on 25-01-2025 for obtaining Xerox copies under which documents acquired themselves, but the same was reported in III Town police Station, Thus all the efforts have been made to trace said document and issued not traceable "certificate" dt.05-05-2025 by SHO, III Town police Station Visakhapatnam. In this regard if any one has any objection with regard to the title of property or on the transaction involved the same may be informed to the M/S BANK OF MAHARASTRA, Housing Finance Branch, P.M.Palem, Visakhapatnam, within10 days from the date of this publication, or else my client shall go ahead with the banking transactions as property and any claims what so ever made there after shall not bind my client legally and same would not be taken into consideration

DESCRIPTION OF THE PROPERTY

All that the site measuring an extent of 32.50 sq.yds or 27.17 sq.mts., being an undivided and unspecified share out of total extent of 1193.60 Sq. yards, together with Flat No.4 in Fourth Floor with a Plinth area of 915 Sft., of "SOWMITHRI APARTMENTS" bearing Door No.12-1-15/24, Municipal Assessment No. 1086147182 T.S.No.1086147182, Elect, Service connection No.1121031322-121068, Covered by T.S.No. 1051 of Waltair Ward, Present Survey No. 1051/2A of Waltair Ward (as per Endorsement issued by GVMC vide its, File No.GVMC-Est/181/2023-TS ((ZONE-IV) TP-GVMC, dt. 05-04-2023) Block No.49 situated in Ganjipeta, within the limits of Greater Visakhapatnam Municipal Corporation area, in the Registration District of Visakhapatnamand bounded by

Site Boundaries:
East: House of Sri.Kodukula Appalanarsimham Property, **South:** Municipal Road, **West:** House bearing Door No.12-1-14, **North:** E.W.S. House Constructed by the Municipal Corporation in Gedda & allotted to Economy Weaker Section
Boundaries of Flat No. 4 in Fourth Floor:
East: Open Setback Space, **South:** Common Corridor, Lift, Staircase and Flat No.5, **West:** Flat No.3 **North:** Open Setback Space

B. ANANTHA LAKSHMI, ADVOCATE
Opp. Sowndarya Shoppee, Carshed Jn., Madhurawada, Visakhapatnam-41. **Mobile: 9963234888**

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

ఆశ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలతో డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశ కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి జిల్లా ప్రగతికి తోడ్పడాలన్నారు. అనంతరం వారి నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం.సత్యవతి, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద మృతుడి వివరాలు లభ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై మారికవలస కూడలికి సమీపంలో గురువారం రాత్రి రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని మృతి చెందిన వ్యక్తి వివరాలు లభ్యమయ్యాయని పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. నగరంలోని రామాటాకీస్ దరి అమర్‌నగర్ ప్రాంతానికి చెందిన పొట్నూరు శంకర్రావు (32) పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్ది రోజుల క్రితం మారికవలస రాజీవ్‌గృహకల్ప కాలనీలో ఓ ప్లాట్‌ను కొనుగోలు చేశాడు. దీంతో గత రెండు రోజులుగా అక్కడే ఉండి మరమ్మతు పనులు చేయిస్తున్నాడు. గురువారం రాత్రి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటి బస్టాప్‌నకు వెళ్తుండగా అతి వేగంగా వస్తున్న కాంక్రీట్ మిల్లర్ లారీ ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల నిరసన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగులకు బస్సు కండక్టర్ల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నిబంధనల ప్రకారం దివ్యాంగునితో పాటు బస్సులో సహాయకుడు సైతం ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. అయినా అనుమతించడం లేదన్నారు. కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

'మై బేబీ.. చిత్రం అలరిస్తుంది'


ప్రేక్షకులతో మాట్లాడుతున్న నిర్మాత సురేష్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : 'మై బేబీ' చిత్రం అలరిస్తుందని చిత్ర నిర్మాత సురేష్ కొండేటి అన్నారు. శుక్రవారం లీలామహల్ థియేటర్‌లో 'మై బేబీ' ప్రీమియర్ షో ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన సురేష్. . ప్రేక్షకులతో మాట్లాడి, వారి స్పందన తెలుసుకున్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రీదేవి ఫిలిమ్స్ అధినేత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌గా అశోక్ నియామకం గర్వకారణం

సింహాచలం, న్యూస్‌టుడే: కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్‌గా అవకాశం దక్కడం ఉత్తరాంధ్రకు గర్వకారణమని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. అదే సమయంలో ఆలయంలో ఉన్న అశోక్ గజపతిరాజును కలిసి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దర్శనం అనంతరం ముత్తంశెట్టి విలేకరులతో మాట్లాడారు. అశోక్ గజపతి రాజు సుదీర్ఘ రాజకీయ అనుభవం, విధేయతకు గుర్తింపు దక్కిందన్నారు. ఆయన రాజకీయ జీవితంలో చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారన్నారు. గవర్నర్‌గానూ తనదైన ముద్ర వేస్తారన్నారు. ఆయనకు అప్పన్న స్వామి మరింత ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

(c) eenadu

ప్రణాళిక విభాగానికి 16 ఫిర్యాదులు

వినతులు స్వీకరిస్తున్న ప్రణాళికాధికారి ప్రభాకర్‌రావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రణాళిక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావు హాజరై వినతులు స్వీకరించి, వారి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. జోన్-2కు 3, జోన్-3కు 5, జోన్-5కు 2, జోన్-8కు 6 వినతులు వచ్చాయి.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

చకచకా వంతెన పునరుద్ధరణ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్‌లో గతేడాది ఏప్రిల్‌లో మూడో నంబర్ గేట్‌కు సంబంధించిన పైవంతెన అకస్మాత్తుగా కుప్పకూలిపోయింది. స్పందించిన అధికారులు మూడు నెలల పాటు వంతెనను మూసేసి కూలిన ప్రాంతంలో మాత్రమే మరమ్మతులు చేపట్టారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసే లక్ష్యంతో సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.

పనులు చేస్తున్న సిబ్బంది

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

వీధి దీపం వెలగడం లేదు

న్యూస్‌టుడే, జ్ఞానాపురం: ?: జీవీఎంసీ 41వ వార్డు బరిల్ వీధిలోని విద్యుత్తు స్తంభం(49బి/6)పై ఉన్న దీపం రెండు నెలలుగా వెలగడం లేదు. పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరించకుండానే.. పరిష్కారం చూపినట్టు వివరాలు నమోదు చేశారు. –ఎన్.దయసాగర్ – జ్ఞానాపురం

✓: వెంటనే సిబ్బందిని పంపి, మరమ్మతులు చేయిస్తాం. –సంతోష్, జీవీఎంసీ విద్యుత్తు అధికారి

ఉచిత మెగా వైద్య శిబిరం

గురుద్వారా, న్యూస్‌టుడే: సహాయ చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ ఎస్.రెహ్మతుల్లా సంయుక్త ఆధ్వర్యంలో ఎబాట్, టొరెంటో, ఫ్రాంకో ఇండియన్ సంస్థల సహకారంతో జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం కొత్త ఏఎంజీ ఎదురుగా గల సితార ఎన్‌క్లేవ్‌లో ఈనెల 20న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 6 నుంచి 11 గంటల వరకు బీఎండీ, మధుమేహం, థైరాయిడ్, యూరిక్ యాసిడ్ వంటి పరీక్షలు చేస్తారన్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పిల్లలకు ప్రత్యేకంగా చెవి, దంత, ముక్కు, గొంతు వైద్య పరీక్షలు ఉచితంగా జరుపుతారని పేర్కొన్నారు. 8978143240, 9866970816 ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

బాబోయ్ కందిరీగలు..

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీ విద్యుత్ సబ్‌స్టేషనుకు వెళ్లే మార్గంలో ఓ నివాసిత గృహం వద్ద ఉన్న చెట్టుకొమ్మకు పెద్ద కందిరీగ పట్టు ఉంది. పాదచారులపై కందిరీగలు దాడి చేస్తున్నాయి. దీంతో స్థానికులు ఈ మార్గంలో నడవాలంటే భయపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఎన్‌జీజీఓస్‌కాలనీ నివాసిత సంక్షేమ సంఘం సభ్యులు కోరుతున్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగులకు బస్సు కండక్టర్ల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయా సమస్యలు పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని కోరారు.

బాధితులకు పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా శుక్రవారం బాధితులకు పరిహారం అందించారు. నగర పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ శంఖబ్రతబాగ్చీ పాల్గొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కె.ఏసుబాబు, జి.వెంకటజగన్ కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, ప్రమాదాల్లో గాయపడిన సీహెచ్.రాజారావు, కె.అప్పలనాయుడు కుటుంబాలకు రూ.50 వేలు చొప్పును పరిహార చెక్కులు అందజేశారు.

వృద్ధురాలికి ఆశ్రయం

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట వానప్రస్థ వృద్ధాశ్రమం వ్యవస్థాపకుడు రొబ్బి శ్రీనివాస్ ఆశ్రయం కల్పించారు. శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన డబ్బీరు సరస్వతి(70) భర్త సత్యనారాయణ చాలాకాలం క్రితం మరణించడంతో తన సోదరుడితో కలిసి ఉంటోంది. ఇటీవల ఆమె సోదరుడు కూడా మృతి చెందడంతో నిరాశ్రయురాలైన సరస్వతిని రొబ్బి శ్రీనివాస్ ఆశ్రయం కల్పించారు.

డబ్బీరు సరస్వతి

విద్యతోనే ఉజ్వల భవిత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యతోనే ఉజ్వల భవిత సాధ్యమని ఏవీఎన్ కళాశాల పూర్వ విద్యార్థి పువ్వాడ శేషమస్తాన్‌రావు అన్నారు. శక్తి ఎంపవరింగ్ ఉమెన్ (సేవ) ఆధ్వర్యంలో శుక్రవారం ఏవీఎన్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సింహాద్రినాయుడు, సంస్థ అధ్యక్షులు పైడి రజిని, అధ్యాపకులు ఎం.స్వరాజ్యలక్ష్మి, అర్చన పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న శేషమస్తాన్‌రావు

ఇరుకైన దారులు.. తప్పని ఇక్కట్లు..!

✦ ఎక్కడికక్కడ ఆక్రమణలతో స్తంభిస్తున్న ట్రాఫిక్
✦ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల ఆరోపణ

అల్లిపురం, న్యూస్‌టుడే

జీవీఎంసీ 32, 33 వార్డుల పరిధిలోని పలు రహదారులు, నడక మార్గాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా... రెండో పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది, జీవీఎంసీ జోన్-4 టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అల్లిపురం గాంధీ మార్కెట్ రహదారిలో..

నేరెళ్లకోనేరులో రోడ్డుపైనే ఆటోలకు మరమ్మతులు

ఇదీ పరిస్థితి..! ● అల్లిపురం ప్రధాన రహదారి, గోకుల్ థియేటర్, గాంధీ మార్కెట్ రహదారులను సుమారు 30 అడుగులకు పైగా విస్తరించి, జీవీఎంసీ ఆధ్వర్యంలో సీసీ రహదారులుగా పునర్నిర్మించారు. ఆయా మార్గాల్లో ఆక్రమణల కారణంగా ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు రోడ్డు మాత్రమే రాకపోకలకు అందుబాటులో ఉంటుంది.

● చిరు వ్యాపారులు, తోపుడుబళ్ల నిర్వాహకులు, జంగిడీ వ్యాపారులు, నేలపైనే కూరగాయలు విక్రయించే వారు ఎక్కడికక్కడ రోడ్డుపైనే తిష్ఠ వేయడంతో వాహనాల రాకపోకలకు సరైన మార్గం లేక.. తరచూ ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభిస్తుంది. కాలి నడక వెళ్లే వారికీ అవస్థలు తప్పడం లేదు.

● నేరెళ్లకోనేరు ప్రాంతంలోని సీపీఐ కార్యాలయం సమీప రహదారిని స్థానిక ఆటో మెకానిక్‌లు పూర్తిగా ఆక్రమించేశారు. ఎక్కడికక్కడ వాహనాల మరమ్మతులతో రోడ్డునే గ్యారేజీగా మార్చేశారని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

● ఇక్కడ గృహ యజమానులు తమ భవనాల్లో కింది అంతస్తులను దుకాణాలుగా మార్చు చేసి.. ఆటో మెకానిక్‌లకు అద్దెకు ఇస్తున్నారు. ఇంటి అద్దె ఆదాయం కంటే దుకాణం అద్దె ఎక్కువగా రావడంతో... ఆ ప్రాంత భవనాలన్నింటా దుకాణాలు ఉన్నాయి.

● అలా ప్రతి దుకాణదారుడు రోడ్డుపైనే వాహనాలు నిలిపి మరమ్మతులు చేస్తున్నారు. దీంతో తీవ్రమైన ఇంధన దుర్వాసన, హారన్ శబ్దం, ఇతర సమస్యలతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

● ఈ సమస్యలపై పలుమార్లు జీవీఎంసీ కమిషనర్, పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదులు అందుతున్నా... పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

● అప్పుడప్పుడు ట్రాఫిక్ పోలీసులు, జీవీఎంసీ అధికారులు నామమాత్రపు డ్రైవ్ చేపట్టి... అరకొరగా జరిమానాలు విధించి, రహదారిని ఖాళీ చేయిస్తున్నారు. అయితే స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో మళ్లీ పూర్వ స్థితికి చేరుతుంది.

● ఇప్పటికైనా జీవీఎంసీ, ట్రాఫిక్ విభాగం ఉన్నతాధికారులు స్పందించి.. రహదారిపై ఆక్రమణలు తొలగించి, రాకపోకలకు మార్గం సుగమం చేయాలని జనం కోరుతున్నారు.

ఎట్టకేలకు కొమ్మలు తరలించారు..

ఈనాడు కథనానికి స్పందన

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 14వ వార్డులోని పలు ప్రాంతాల్లో కొద్ది రోజులుగా వదిలేసిన చెట్ల కొమ్మలను ఎట్టకేలకు తరలించారు. వీటి కారణంగా స్థానికులు పడుతున్న ఇబ్బందిపై 'కొమ్మలు తొలగించి.. అక్కడే వదిలేసి' శీర్షికతో శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వార్డు పారిశుద్ధ్య అధికారి క్రాంతికుమార్ స్పందించారు. సిబ్బందితో కొమ్మలను తరలించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

బ్యాంకు పక్క వీధిలో తరలించిన తర్వాత ఇలా..

ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో పని చేస్తున్న ఆశ కార్యకర్తలతో డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు పనిచేసే చోట ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో గ్రీవెన్స్ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశ కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేసి జిల్లా ప్రగతికి తోడ్పడాలన్నారు. అనంతరం వారి నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎం.సత్యవతి, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు

ఘనంగా గురుదత్ శత జయంతి వేడుకలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ హిందీ క్లాసిక్ చిత్రాల నటుడు, దర్శకుడు, నిర్మాత గురుదత్ శత జయంతి వేడుకలను(1925-2025) శుక్రవారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ(వి.ఎఫ్.ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కోట శ్రీనివాసరావు, బి.సరోజాదేవి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు ఎ.కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాశరావు, గురుదత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన నటించి, దర్శకత్వం వహించిన 'ప్యాసా' చిత్రాన్ని ప్రదర్శించారు.

గురుదత్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వీఎఫ్ఎస్ ప్రతినిధులు, సభ్యులు

బర్మా కాందిశీకుల భూముల్ని కాపాడాలని వినతి

గురుద్వారా, న్యూస్‌టుడే: బర్మా కాందిశీకుల భూమిని కాపాడాలని బర్మా ఆంధ్రా కాందిశీకుల కేంద్ర సంఘం ప్రతినిధులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌ను కోరారు. నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో శుక్రవారం ఆయన్ను సంఘం ప్రధాన కార్యదర్శి గునుపూడి అరుణ్‌బాబు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. బర్మా కాందిశీకుల కుటుంబాల ఇళ్ల నిర్మాణం, వ్యాపారం నిమిత్తం కేటాయించిన భూములను కొంత మంది స్థానిక నాయకులు కలిసి నకిలీ పత్రాలు సృష్టించి రెవెన్యూ అధికారుల్ని బురిడీ కొట్టిస్తున్నారన్నారు. దీనిపై రామచందర్ సానుకూలంగా స్పందించి కలెక్టర్‌తో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం సంయుక్త కార్యదర్శి దారణ సత్యనారాయణ, బంగారి బీమ, బర్మా కాందిశీకులు పునరావాస సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మాటూరి కృష్ణకిశోర్, సభ్యులు గోపి, వేలమంచలి ప్రసాద్, ఎ.రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అరుణ్‌బాబు, తదితరులు

విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ జీడీ.బాబు

వ్యసనాలకు దూరంగా ఉండండి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చదువుపై శ్రద్ధ చూపాలని ఒకటో పట్టణ సీఐ జీడీ.బాబు అన్నారు. శుక్రవారం పాతనగరంలోని పలు కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మత్తు పదార్థాల జోలికి పోకూడదని, సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలన్నారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీసు సిబ్బంది, విద్యాలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

'మై బేబీ.. చిత్రం అలరిస్తుంది'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : 'మై బేబీ' చిత్రం అలరిస్తుందని చిత్ర నిర్మాత సురేష్ కొండేటి అన్నారు. శుక్రవారం లీలామహల్ థియేటర్‌లో 'మై బేబీ' ప్రీమియర్ షో ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన సురేష్.. ప్రేక్షకులతో మాట్లాడి, వారి స్పందన తెలుసుకున్నారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రీదేవి ఫిలిమ్స్ అధినేత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకులతో మాట్లాడుతున్న నిర్మాత సురేష్

క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ

టీషర్టులతో క్రీడాకారులు, పార్కు సభ్యులు

మురళీనగర్, న్యూస్‌టుడే: నగరంలో ఈనెల 19, 20 తేదీల్లో జరగబోయే రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు వైశాఖి స్పోర్ట్స్ పార్కు స్విమ్మింగ్ పూల్ నుంచి 30 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరికి శుక్రవారం పార్కు ప్రతినిధులు టీషర్టులు అందజేశారు. కార్యక్రమంలో పార్కు అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్, కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.రాజు, కార్యవర్గ సభ్యులు రోణంకి నాగేశ్వరరావు, ఎల్.వి.సుధాకర్, కోచ్ రామారావు పాల్గొన్నారు.

25 నుంచి శ్రావణమాస పూజలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం కురుపాం మార్కెట్ సమీప శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఈనెల 25 నుంచి ఆగస్టు 22 వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ వెంకట కామరాజు తెలిపారు. శుక్రవారం ఆలయంలో పూజలకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు. 25న అమ్మవారికి ముత్యాలచీర అలంకరణ, ఆగస్టు 1న స్వర్ణ వస్త్రాలంకరణ, 8న పట్టువస్త్రాలంకరణ, 15న రజత వస్త్రాలంకరణ, 22న శ్రీలక్ష్మీదేవి అలంకరణతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో పూజాధికాలు జరిపి, పసుపు నీళ్లు, పాలతో అమ్మవారిని అభిషేకించారు. ఉభయదాతలు పాల్గొన్నారు.

శాకంబరిగా లలితాంబిక అమ్మవారు

మురళీనగర్, న్యూస్‌టుడే: స్థానిక సీతారామాలయంలో కొలువైన లలితాంబిక అమ్మవారు శుక్రవారం శాకంబరిగా దర్శనమిచ్చారు. పలు రకాల కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆషాఢ మాసం ఆఖరి శుక్రవారం ఏటా అమ్మవారిని సంప్రదాయ రీతిలో ఈ విధంగా పూజిస్తామన్నారు. ఉదయం క్షీరాభిషేకం అనంతరం మహిళలు లలితా సహస్రనామ పారాయణంతో అమ్మవారిని స్తుతించారు. ఆలయ అర్చకులు భోగాపురపు ప్రసాద్‌శర్మ శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.

కార్పొరేటర్ తీరుపై ఆగ్రహం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-3 మద్దిలపాలెం ప్రాంతానికి చెందిన ఆర్పీలు ఆందోళన నిర్వహించారు. 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఇద్దరు ఆర్పీలను తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. శుక్రవారం హోటల్ మేఘాలయలో మూర్తియాదవ్ ప్రెస్‌మీట్ జరుగుతుండటంతో అక్కడకు వచ్చి ఆందోళన చేశారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు ఆర్పీలుగా ఉంటే వారిని తొలగించాలని ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేకపోయినా, కార్పొరేటర్ ఉద్దేశపూర్వకంగానే అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి.. తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

ఆందోళన చేస్తున్న ఆర్పీలు, మహిళలు

సమావేశంలో పాల్గొన్న వనితా వాకర్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు

వనితా వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-8 వైశాఖి స్పోర్ట్స్ పార్కు వనితా భవన్‌లో శుక్రవారం వనితా వాకర్స్ క్లబ్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు నెలలో చేపట్టబోయే సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. 15న స్వాతంత్ర్య దినోత్సవం, 24న వైద్య శిబిరం, 26న మదర్ థెరెసా జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి, కార్యదర్శి ఎం.జయ, కోశాధికారి కె.భానుమతి, రీజనల్ కౌన్సిలర్ యు.శుభ, ఎం.ప్రమీలారావు, చదువుల పద్మావతి, జి.మంగాదేవి, సురేంద్రకౌర్, పి.సుభద్ర పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కంచరపాలెం, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జోన్-5 జెడ్సీ బి.రాము తెలిపారు. జీవీఎంసీ 54వ వార్డు మహారాణి వీధిలో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే - డ్రైడే' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా తదితర జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు కుట్టా కార్తిక్, శానిటరీ అధికారి కిరణ్, తెదేపా నాయకులు మాధవరావు, కె.శివగణేష్, ఎ.శ్రీనివాస్, కనకరాజు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జోన్-5 జెడ్సీ బి.రాము

శతాబ్ది భవనం అప్పగింత

ఆంధ్ర వైద్య కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల విరాళాలతో నిర్మించిన శతాబ్ది అలుమ్నీ భవనం అప్పగింత కార్యక్రమంలో ఒప్పంద పత్రాలు చూపుతున్న డాక్టర్ రవిరాజు, డాక్టర్ సంధ్యాదేవి, డాక్టర్ వాణి. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన వైద్యులు, ఇతర ప్రతినిధులను ఇక్కడ చూడొచ్చు. –న్యూస్‌టుడే, వన్‌టౌన్

నిలిచిన పనులు.. ప్రజలకు అవస్థలు..

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడాకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న జోన్-5 కార్యాలయం పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు కాకపోవడంతో గత రెండు నెలలుగా పనులు నిలిచిపోయాయి. మొదటి విడతలో రూ.2 కోట్ల వరకు నిధులు మంజూరు కావడంతో దానికి సంబంధించిన పనులను పూర్తి చేశారు. రెండో విడతలో మరోక స్లాబ్, ఇతర నిర్మాణాలకు దాదాపు రూ.3 కోట్ల వరకు నిధులు విడుదల చేయాలని జీవీఎంసీ ఉన్నతాధికారులకు దస్త్రాన్ని అందజేశారు. అయితే ఈ నిధులు మంజూరు కావాలంటే కౌన్సిల్‌లో ఆమోదం పొందాల్సి ఉంది. దీనికి సంబంధించి దస్త్రం ఉన్నతాధికారుల వద్ద ఉండటంతో కౌన్సిల్‌లో ఆమోదం పొందిన వెంటనే, టెండర్లను ఖరారు చేసి, పనులను ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

✦ వైకాపా ప్రభుత్వం హయాంలో: జోనల్ కార్యాలయానికి ఎన్నికల ముందు హడావిడిగా వైకాపా నాయకులు, అధికారులు శంకుస్థాపన చేశారు. నిర్మాణానికి మొదటి విడతలో రూ.2 కోట్లను నిధులను మంజూరు చేయడంతో పాటు అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వంలో విడుదలైన నిధులతో శరవేగంగా మూడు స్లాబులు వేసి, మిగతా పనులను పూర్తి చేశారు. తర్వాత మేయర్ మార్పు, చాలా కాలంగా జీవీఎంసీ కమిషనర్ లేకపోవడంతో వంటి సమస్యలతో నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

సగంలో నిలిచిపోయిన జోనల్ కార్యాలయం పనులు

జోనల్ కార్యాలయం జ్ఞానాపురం దగ్గర ఉండటం, జోన్ పరిధిలోని అధిక ప్రాంత ఉత్తరం నియోజకవర్గంలో ఉండటంతో ప్రజలు ఏ సమస్య వచ్చినా జ్ఞానాపురం వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

✦ నియోజకవర్గానికి ఒక జోనల్ కార్యాలయం ఏర్పాటు: నగర పాలక సంస్థ పరిధిలోని జోన్లను నియోజకవర్గాల వారీగా విభజించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ప్రజలకు అధికారులందరూ ఒకే చోట అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుంది. ఉత్తర నియోజకవర్గంలో మొత్తం 17 వార్డులు ఒక జోనల్ కార్యాలయం ఏర్పాటు కానున్నది. ప్రస్తుతం మూడు నియోజకవర్గాల్లో ఉన్న వార్డులన్నీ జోన్-5 కార్యాలయంలో ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న ఈ కార్యాలయం త్వరగా అందుబాటులోకి వస్తే నియోజకవర్గం పరిధిలోనే జోనల్ కార్యాలయం ఏర్పాటు కానున్నది. దీంతో అటు అధికారులు, ఇటు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీతమ్మధార ఎంఈవో రామారావు విద్యార్థులకు సూచించారు. జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలో జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఈవో పాల్గొని విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల రక్షణపై బాధ్యతగా వ్యవహరించాలి

మాధవధార, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు బాలికల రక్షణను బాధ్యతగా భావించి, నిరంతరం వారికి అండగా నిలవాలని చిల్డ్రన్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్య, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యం, కౌమర బాలికలు, పరిశుభ్రత, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మౌలాబీబీ, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న కమిటీ సభ్యులు

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

స్టీల్‌క్లబ్‌లో వేడుకలు ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరంలోని స్టీల్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులు ఎం.ఎం.రావు, కార్యదర్శి పి.రామకృష్ణ, ఇతర సభ్యులంతా కుటుంబ సమేతంగా హాజరై ఉత్సాహంగా గడిపారు. అనంతరం మెగా హౌసీ కార్యక్రమం నిర్వహించారు. సభ్యుల మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఆలయ నిర్మాణానికి చేయూత

కమిటీ ప్రతినిధులకు నగదు అందజేస్తున్న శ్రీనివాస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 75వ వార్డు ముసిలినాయుడుపాలెంలోని వంశీకృష్ణ ఆలయ పనుల నిమిత్తం 64వ వార్డు వైకాపా ఇన్‌ఛార్జి ధర్మాల శ్రీనివాస్ రూ.50 వేల విరాళం అందజేశారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులకు నగదు అందించారు. వంశీకృష్ణ యువజన సేవా సంఘం, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా క్వారీ అక్రమ తవ్వకాలు..!

మల్కాపురం, న్యూస్‌టుడే: యారాడ గ్రామానికి వెళ్లే ఘాట్‌రోడ్డులో రహదారికి ఆనుకొని ఉన్న కొండపై యథేచ్ఛగా అక్రమంగా క్వారీ తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. యారాడ కొండపై లైట్‌హౌస్ సమీపంలో నిర్మానుష్యంగా ఉన్న ఈ ప్రదేశంలో క్వారీని తవ్వేస్తున్న సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఈ ప్రదేశాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా క్వారీ తవ్వుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యారాడ కొండపై తవ్వడంతో ఏర్పడిన గొయ్యి

సిబ్బంది కొరత.. గస్తీకి కుస్తీ..

సమస్యాత్మక ప్రాంతాల్లో కొరవడుతున్న నిఘా

గోపాలపట్నం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించే పోలీస్‌శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. సెలవులు లేక ఉన్నవారిపైనే భారం పడుతోంది. ఫలితంగా రాత్రి సమయాల్లో గస్తీ నుంచి నేరాల ఛేదన వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశ్చిమ సబ్ డివిజన్ పరిధిలోని గోపాలపట్నం, పెందుర్తి, ఎయిర్‌పోర్టు, కంచరపాలెం పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. హోంగార్డుల నుంచి అధికారుల వరకు అంతా ఒత్తిడిని అధిగమిస్తూనే 24 గంటలూ విధుల్లో ఉంటున్నారు.

ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో : గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో సింహాచలం దేవస్థానం, కొత్తపాలెం, ప్రహ్లాదపురం, అడవివరం, ఇందిరానగర్, లక్ష్మీనగర్, పాత గోపాలపట్నం, చంద్రనగర్, ఎల్లపువానిపాలెం, వెంకటాపురం, పంచగ్రామాలు, గోశాల ఉన్నాయి. ఆ ప్రాంతాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఐదుగురు ఏఎస్సైలు, పదిమంది హెడ్ కానిస్టేబుళ్లు, 17 మంది కానిస్టేబుళ్లు, 16 మంది మహిళా పోలీసులు, ఏడుగురు హోంగార్డులు ఉన్నారు. ఇందులోని 17 మంది పురుష కానిస్టేబుళ్లలో నలుగురు బ్లూకోల్ట్, ఏసీపీ కార్యాలయంలో ముగ్గురు, ఇమిగ్రేషన్, క్లూస్‌టీం, కోర్టు వ్యవహారాలు, సమన్స్‌కు ఇద్దరు, దేవస్థానం ప్రొటోకాల్‌కి ఇద్దరు విధులు కేటాయింపు జరుగుతోంది. దీంతో మహిళా పోలీసులపై భారం పడుతోంది. వీళ్లతోనే బందోబస్తు, రిసెప్షన్, రాతకోతలు చేయిస్తున్నారు. దీంతో అత్యవసర సమయంలోనూ సెలవులు ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. డివిజన్ పరిధిలోని బందోబస్తు, సొత్తు స్వాధీనం చేసుకోవడానికి దూర ప్రాంతాలకు సిబ్బంది వెళ్లాల్సి వస్తే పక్క పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందిని సర్దుబాటు చేసి పనులు చేయించుకోవాల్సి వస్తోంది. ఇక్కడ 34మంది పురుష కానిస్టేబుళ్లు పనిచేయాల్సి ఉండగా 17 మందే ఉన్నారు. ప్రస్తుతం పెరిగిన జనాభా, అవసరాలు, పట్టణీకరణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల తీవ్రత దృష్ట్యా పోస్టుల సంఖ్యను పెంచాల్సిన అవసరముందని సిబ్బంది చెబుతున్నారు.

★ ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్‌ఏడీకూడలి, బుచ్చిరాజుపాలెం, ఏపీఎస్ఈబీ కాలనీ, మాధవధార, 104 ఏరియా, కరాస, విమాన్‌నగర్, విశాఖ ఎయిర్‌పోర్టు ఉన్నాయి. ఇక్కడ మొత్తం 52 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఐదుగురు ఏఎస్సైలు, హెచ్‌సీలు 9 మంది, పురుష కానిస్టేబుళ్లు 27 మంది, మహిళా కానిస్టేబుళ్లు 8 మంది పని చేస్తున్నారు.

దృష్టి సారించకపోవడంతో..

గోపాలపట్నం, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రిళ్లు గస్తీ గాడి తప్పుతోంది. ఉన్నవారిలో కొంతమంది అధికార, అనధికార విధులకు వినియోగిస్తున్నారు. బందోబస్తులు, శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ఏసీపీ, డీఎస్పీ కార్యాలయాల్లో విధులకు హాజరవుతున్నారు. దీంతో సరిపడ సిబ్బంది లేకపోవడంతో నేరాలు అదుపు చేయలేకపోతున్నట్లు సమాచారం.

★ ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాలైన కొత్తపాలెం, ఎల్లపువానిపాలెం, సింహాచలం, అడవివరం గ్రామాలపై దృష్టిసారించలేకపోతున్నారు. రాత్రిపూట గస్తీ నామమాత్రంగా నిర్వహిస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో చేపట్టలేకపోతున్నామని పోలీసు వర్గాలే తెలపడం గమనార్హం. దీంతో రౌడీషీటర్లు, ఆకతాయిల బెడద రోజురోజుకీ పెరుగుతోంది.

ప్లాస్టిక్ వ్యర్థం.. తీవ్ర అనర్థం..!

కూర్మన్నపాలెం రావులచెరువులో..

ఫోకస్

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: నిషేధిత పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గకపోవడంతో... వాటి వ్యర్థాలు నిత్యం ఎక్కడికక్కడ కాలువలు, గెడ్డల్లో, రహదారి పక్కన పేరుకుపోతున్నాయి. దీంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని పలువురు ఆందోళన చెందుతున్నారు. పాలిథిన్ నియంత్రణ చర్యలపై అధికారులు పూర్తిస్థాయిలో నిఘా ఉంచడం లేదని, ప్రత్యామ్నాయ వస్త్ర, నార సంచులు, స్టీల్ బాక్స్‌ల వినియోగంపై అవగాహన కల్పించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

★ వివిధ పండగల సందర్భంలో ఇంట్లో పూజాసామగ్రిని పాలిథిన్ సంచుల్లో తీసుకొచ్చి కూర్మన్నపాలెం శాతవాహననగర్ సమీప రావులచెరువులో కలిపేయడంతో... చెరువు పరిసరాల్లో అధిక మొత్తంలో పాలిథిన్ వ్యర్థాలు నిల్వ ఉంటున్నాయి. ఇటీవల ఆర్ఆర్‌డబ్ల్యూ సంఘం సభ్యులు చెరువు గర్భంలోంచి భారీ మొత్తంలో పాలిథిన్ వ్యర్థాలను బయటకు తీశారు. జాతీయ రహదారి వడ్లపూడి కూడలిలోని ప్రధాన కాలువలోనూ పాలిథిన్ వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పాలిథిన్ నియంత్రణకు చర్యలు అమలు చేయాలని పలువురు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య	గాజువాక: 98494 65088
	పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, న్యూస్‌టుడే, **సమస్య:** బీసీరోడ్డు సంజీవకాలనీలో ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకొస్తున్న సెప్టిక్ ట్యాంకు వ్యర్థాలతో తీవ్ర దుర్వాసన వస్తోంది. –విశ్వేశ్వరరావు, సంజీగిరికాలనీ, **సమాధానం :** తక్షణమే సిబ్బందిని పంపి అవసరమైన చర్యలు తీసుకుంటాం. –కోటేశ్వరరావు, ప్రజారోగ్యం అధికారి. **?:** కణితిరోడ్డు సమీప మెహర్‌నగర్, వంటిల్లు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఉండడం లేదు. –సుజాత, గాజువాక, **✔:** పైపులైన్లు సరి చేసి, ఇబ్బందుల్లేకుండా చూస్తాం. –కేదార్‌నాథ్, ఏఈ, **మల్కాపురం, న్యూస్‌టుడే: ?:** జీవీఎంసీ 62వ వార్డులో త్రినాథపురం నుంచి జనతా కాలనీ వైపుగా వెళ్లే రహదారిలో వాహనాలను ఎక్కడికక్కడ పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో అవస్థలు పడుతున్నాం. – శ్రీనివాసరావు, స్థానికుడు **✔:** ఆ రోడ్డులో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తాం. – అప్పారావు, మల్కాపురం ట్రాఫిక్ ఎస్సై

ఎట్టకేలకు పూడికతీత పనులు

పూడిక తీస్తున్న సిబ్బంది

సాయిరాంనగర్‌లో..

ఈనాడు కథనాలకు స్పందన

గాజువాక, న్యూస్‌టుడే : కొద్దిపాటి వర్షాలకు చిత్తడిగా మారుతున్న బీసీ రోడ్డు కాకతీయ కూడలి, చిన గంట్యాడలో పరిస్థితిపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో, కాలువల్లో పూడికలు తీయించి, శుభ్రత పనులు చేయించారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 67వ వార్డు హైస్కూల్‌రోడ్డు సాయిరామ్‌నగర్‌లో అధ్వానంగా ఉన్న కాలువలపై పరిస్థితిపై 'ఈనాడు'లో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో పూడికలు తీయించి, మురుగు ప్రవాహానికి మార్గం సుగమం చేశారు.

పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు, చిత్రంలో అధికారులు

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే : పారదర్శక పాలనను అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెంలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో శుక్రవారం జోన్ 8 పరిధిలోని 89, 90, 91, 92వ వార్డులకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, జీవీఎంసీ, పోలీస్, విద్యా, ఆరోగ్య, ఐసీడీఎస్, విద్యుత్, సచివాలయ సిబ్బంది, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. వార్డుల వారీగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, సచివాలయంలో రేషన్‌కార్డులు ఇబ్బందులు, తల్లికి వందనం జమ కాలేదని, మంచినీరు, లోవోల్టేజీ సమస్యలు, దీపం పథకం, విద్యుత్ ఛార్జీల పెంపు, శాంతిభద్రతల సమస్యలు పరిష్కరించాలని పలువురు ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు త్వరితగతిన ప్రతిపాదనలు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా అభివృద్ధి పనులు చేసేందుకు సుమారు రూ.25 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని గుత్తేదారులకు పనులు అప్పగించాల్సి ఉందన్నారు. బూత్ స్థాయి నుంచి నాయకులు, ఆర్పీలు, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేసి పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలన్నారు. కార్పొరేటర్లు దాడి వెంకటరమేష్, బొమ్మిడి రమణ, తహసీల్దార్ సీహెచ్.వి.రమేశ్, డీఈ వీరయ్య, ఎంఈవో దివాకర్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సీతానగరం(పెదగంట్యాడ), న్యూస్‌టుడే : ఏడాది కూటమి పాలనలో ప్రజలకు మేలు చేకూరిందని జీవీఎంసీ 75వ వార్డు తెదేపా అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య అన్నారు. శుక్రవారం సీతానగరం, నెల్లిముక్కులో 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఇంటింటా పర్యటించి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. నివాసితులకు కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు క్లస్టర్ ఇంఛార్జి ఉరుకూటి అప్పలరాజు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో ప్రచారం చేస్తున్న తెదేపా నాయకులు

గోతుల దారికి రూ.73లక్షల మంజూరు

స్పందనకు వందనం

శ్రావణ్ షిప్పింగ్ వద్ద గోతులను పూడుస్తున్న దృశ్యం

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం ములగాడ శివారు శ్రావణ్ షిప్పింగ్ సంస్థ పరిసరాల్లో గోతుల దారిని బాగు చేసేందుకు ఎట్టకేలకు పోర్టు యాజమాన్యం ముందుకొచ్చింది. ఇటీవల రహదారి దుస్థితిపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీనికి పోర్టు యాజమాన్యం స్పందించింది. పోర్టు ప్రతినిధి ఏఈ నిరంజన్‌రావు పర్యవేక్షణలో సిబ్బంది తాత్కాలికంగా పొక్లెయిన్‌తో గోతులను పూడ్చారు. రెండు దశల్లో రోడ్డు నిర్మాణం చేపడతామని నిరంజన్‌రావు తెలిపారు. రెండు దశలకు గాను రూ.73లక్షల మేర నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గ్రామపెద్ద శిరపు నరసింగరావు హర్షం వ్యక్తం చేశారు.

కాలువల్లో వ్యర్థాల తొలగించాలి

మల్కాపురం, న్యూస్‌టుడే: కాలనీల్లోని కాలువల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించాలని 63వ వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నాను ప్రజలు కోరారు. జీవీఎంసీ శానిటేషన్, వీధి దీపాలు, తాగునీరు, వర్క్స్ విభాగాలకు చెందిన కింది స్థాయి సిబ్బందితో శుక్రవారం ఆయన వార్డులో పర్యటించారు. కొండవాలు ప్రాంతాల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయడం లేదని, డ్రైనేజీలో వ్యర్థాలను శానిటేషన్ సిబ్బంది సక్రమంగా తొలగించడం లేదని, సీసీ రోడ్లు, మెట్ల మార్గాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయా సమస్యలను ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు.

పేద కుటుంబానికి సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి పెదమడక కాలనీకి చెందిన సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద కుటుంబానికి సాయం అందించారు. స్థానిక దాత ఇందల రవి చొరవతో నెలకు సరిపడా నిత్యావసరాలు అందించారు. ట్రస్టు వ్యవస్థాపకులు గుదే సుశీలగజేంద్రరావు, ప్రతినిధులు పట్టా రామఅప్పారావు, శీరంశెట్టి గోవిందరావు, లక్కరాజు రాము తదితరులు పాల్గొన్నారు.

యువ రచయితలకు అంతర్జాల సహకారం

మాట్లాడుతున్న కొయిలాడ బాబు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: యువ రచయితలకు అంతర్జాల సహకారం ఎంతో అవసరమని రచయిత కొయిలాడ బాబు అన్నారు. శుక్రవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో 'గరిమ సాంస్కృతిక వేదిక' ఆధ్వర్యంలో నిర్వహించిన 'అంతర్జాల సాహిత్యం-యువత' అంశంపై ఆయన మాట్లాడారు. యువ సాహితీ వేత్తలు సాగించే రచనా వ్యాసంగాలకు ఆధునిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ-పుస్తకాలు, బ్లాగులు, సోషల్ మీడియా వేదికలు వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించారు. రచయిత, ఉపాధ్యాయులు సీహెచ్.సూర్యనారాయణ, గరిమ సంస్థ వ్యవస్థాపకులు కేవీఎస్ నరసింహం, కళాశాల అధ్యాపకులు లక్ష్మీదేవి, ఈపీఎస్ భాగ్యలక్ష్మి, అనసూయదేవి ప్రసంగించారు.

'తొలి అడుగులో' సందేహాల నివృత్తి

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే: 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం శుక్రవారం 59వ వార్డులో నిర్వహించారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్య సింహ వాయుపుత్ర కాలనీ నుంచి నెహ్రూనగర్ లేబర్ జంక్షన్ వరకు ఇంటింటికి పాదయాత్ర జరిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మార్గమధ్యలో మహిళలు, వృద్ధులు పథకాలకు సంబంధించి లేవనెత్తిన పలు సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు ఉరుకూటి హరి, ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్, క్లస్టర్ ప్రతినిధి డి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

ఆర్పీపేట పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

కరాస, న్యూస్‌టుడే: ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఫైవ్‌స్టార్ రేటింగ్ వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే గణబాబు సూచించారు. శుక్రవారం 56వ వార్డు రామ్మూర్తి పంతులపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కంచరపాలెం, దయానందనగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. తరగతి గదులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలల్లో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. వార్డు కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, ఎంఈఓలు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

'కనీస సమాచారం ఇవ్వలేదు'

కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్

గాజువాక, న్యూస్‌టుడే : టిడ్కో గృహాల పరిశీలన నిమిత్తం గురువారం గాజువాక వచ్చిన టిడ్కో ఛైర్మన్ అజయ్‌కుమార్ అధికారిక పర్యటన సమాచారం తెదేపా కార్పొరేటర్లకు తెలియపర్చకపోవడం బాధాకరమని 67, 76 వార్డుల కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వారు గాజువాకలో విలేకరులతో మాట్లాడారు. డిప్యూటి మేయర్ దల్లి గోవిందరాజు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ అంశంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేస్తామన్నారు.

జాగ్రత్తలతో సీజనల్ వ్యాధులు దూరం

మాట్లాడుతున్న మలేరియా విభాగ అధికారి రవికుమార్

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వస్తున్నాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి బారిన పడకుండా ఉండొచ్చని ఏడు వార్డుల మలేరియా విభాగ అధికారి డి.రవికుమార్ అన్నారు. 58వ వార్డు కోడిపందేలదిబ్బలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డెంగీ, మలేరియా, చికున్ గున్యా జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోందన్నారు. తక్షణ వైద్య సాయం పొందడంతోపాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య జాగ్రత్తలపై కరపత్రాలు అందజేశారు. హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలతో దోమల వ్యాప్తి

గాజువాక, న్యూస్‌టుడే : ఇళ్లలో నీటి నిల్వల వల్ల దోమల వ్యాప్తి పెరుగుతుందని, ఎవరికి వారే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జీవీఎంసీ సిబ్బంది సూచించారు. శుక్రవారం 'ఫ్రైడే డ్రైడే' సందర్భంగా 66వ వార్డు కణితిరోడ్డులో మలేరియా విభాగం ఆధ్వర్యంలో నివాసితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కూటమి నాయకులు రఫీ, వాసు, లత, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీవీఎంసీ 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ పేర్కొన్నారు. వార్డు పరిధిలోని చంద్రనగర్‌లో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ అప్పలనాయుడు, ఎస్ఎస్ వెంకటరమణ, డీఈ వీరయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, మలేరియా విభాగం సూపర్‌వైజర్ ప్రసాద్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాసితులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వామపక్ష నాయకుల నిరసనలు

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు మాజీసైనికుల కాలనీ రోడ్డులో గోతులను పూడ్చాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానికులు నిరసన తెలిపారు. సీపీఎం నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ములగాడ కాలనీ, వాయుపుత్రకాలనీ, శాంతిగిరి కాలనీల్లో రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు. ★ ఇళ్లకు విద్యుత్తు స్మార్టు మీటర్లను బిగించకుండా నివాసితులు అడ్డుకోవాలని సీపీఐ నాయకులు గుడాల రాంబాబు కోరారు. శుక్రవారం 59వ వార్డు చైతన్య నగర్‌లో స్మార్ట్ మీటర్ల బిగింపుపై నిరసన తెలిపారు. పార్టీ కార్యకర్తలు అప్పారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేవీ అధికారి వేషధారణలో యువకుడి హల్‌చల్

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం షిప్‌యార్డు కమర్షియల్ కాంప్లెక్సు పరిసరాల్లో నేవీ దుస్తులు ధరించి హల్‌చల్ చేస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక ప్రాంతానికి చెందిన సురేష్ కొద్ది రోజులుగా నేవీ దుస్తులతో షిప్‌యార్డు కమర్షియల్ కాంప్లెక్సు పరిసరాల్లో తిరుగుతుండటం స్థానిక ఓ దుకాణ యజమాని గుర్తించాడు. అనుమానం వచ్చి నేవీ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. వారు అతడిని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారించగా తనకు నేవీలో ఉద్యోగం వచ్చిందని కుటుంబ సభ్యులను నమ్మించడానికి ఇలా చేసినట్లు వెల్లడించాడు. ఘటనపై నేవీ సిబ్బంది ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

ఎన్ఏడీలో నాకాబందీ

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: నేర నియంత్రణలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోపాలపట్నం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పెట్రోల్ బంకు, ఎన్ఏడీ, బాజీ కూడళ్లలో శుక్రవారం నాకాబందీ నిర్వహించారు. అటుగా రాకపోకలు సాగించే వాహనాలను నిలిపి తనిఖీ చేపట్టారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, డ్రంక్ అండ్ డ్రైవ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, నేరగాళ్ల కదలికలపై అనుమానాస్పద వాహనాలను నిలిపి పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీఐలు ఎన్.వి.ప్రభాకరరావు, కె.సురేశ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

బాధ్యులపై చర్యలకు డిమాండ్

గాజువాక, న్యూస్‌టుడే : కోడి వ్యర్థాల తరలింపు వ్యవహారంలో తన పరువుకు భంగం కలిగేలా దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం గాజువాక సీఐ పార్థసారథికి ఫిర్యాదు చేశారు.

కనకదుర్గమ్మకు పూజలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ కండేపల్లి వీధిలో విజయదుర్గ అమ్మవారి ఆలయంలో, 76వ వార్డు బర్మాకాలనీ కనకదుర్గ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ లక్ష్మీబాయి, తెదేపా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా దుర్గాదేవి

గోపాలపట్నం (కొత్తపాలెం), న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా జీవీఎంసీ 89వ వార్డు దుర్గానగర్‌లో శుక్రవారం దుర్గాదేవి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరిగా అలంకరించారు. ముందుగా పసుపు, కుంకుమలతో అభిషేకాలు జరిపారు. పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే: సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జేసీఐ వైజాగ్ స్మార్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఏడీకూడలి పరిసర ప్రాంతాల్లోని వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఎండ, వానల నుంచి వీధి వ్యాపారులు ఈ గొడుగులు ఉపశమనం కల్పిస్తాయన్నారు. జేసీఐ అధ్యక్షురాలు కావ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనధికార కళాశాలలపై చర్యలకు డిమాండ్

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : శీలానగర్‌లో కొనసాగుతున్న నర్సింగ్ కళాశాలను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫణీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాశాల యాజమాన్య ప్రతినిధులు ఒకే భవనంలో పలు రకాల పేర్లతో అనధికారికంగా వివిధ కళాశాలలు నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేని కళాశాలలపై అధికారులకు ఫిర్యాదు చేసినా... పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన కోరారు. సంఘం నాయకులు నాగరాజు, బాబ్జీ, అభిషేక్, ఆదర్శ్, శివరాజ్‌కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

చెట్ల నరికివేతపై ఆందోళన

నిరసన తెలుపుతున్న ఆర్ఆర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : కూర్మన్నపాలెం సమీప రావులచెరువు వాకింగ్ ట్రాక్ వెంబడి ఏళ్ల నుంచి పెంచుతున్న చెట్లను నరికేయడం సరైంది కాదని రావులచెరువు రాయల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొండా యల్లాజీరావు అన్నారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో రావులచెరువు వాకింగ్ ట్రాక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో కోరమాండల్ సీఎస్ఆర్ నిధులతో సుమారు 3,500 మొక్కలు నాటి, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడంతో ఏపుగా పెరిగాయన్నారు. ఇప్పుడు విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయని భారీ వృక్షాలను నరికివేయడంతో పచ్చదనం కనుమరుగైందన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తామన్నారు. సంఘం సభ్యులు భాస్కరరావు, ఎం.వి.రమణ, హనుమంతరావు, జగన్, ఉదయశంకర్, వెంకటేశ్వరరావు, దివాకర్, శ్రీనివాస్, రామారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగులకు బస్సు కండక్టర్ల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయా సమస్యలు పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని కోరారు.

మెరుగైన విద్యాబోధనకు ప్రాధాన్యం

గాజువాక, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ ప్రకటన చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి టీఆర్.అంబేడ్కర్ కోరారు. శుక్రవారం శ్రీనగర్ సమీప ఎంపీపీ పాఠశాలలో విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, మెరుగైన విద్యాబోధన చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం మండలశాఖ తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇమంది ప్రసాద్, ఎస్. నూకరాజు, గౌరవ అధ్యక్షుడిగా కె.మురళీకృష్ణ, సభ్యులుగా పలువురు నియమితులయ్యారు.


సమావేశంలో పాల్గొన్న యూటీఎఫ్ నూతన కమిటీ ప్రతినిధులు

శ్రద్ధాంజలి

అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన నీ ఆకస్మిక మరణం మాకు తీరనిలోటు. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

నాన్న: పల్లా దుర్గారావు అమ్మ: పల్లా శాంత

భార్య: సంతోషి కుమారులు: ధనుష్, లోహిత్

అన్నయ్యలు - వదినలు: పల్లా అప్పలరమణ - నాగవెంకటలక్ష్మి

పల్లా హరిబాబు - శ్రీదేవి

పల్లా సుభాష్ (చిన్నా) - శాంతి

చెల్లెలు: ఒమ్మి రామ సుధారాణి - అనిల్‌కుమార్

కుటుంబ సభ్యులు & బంధుమిత్రులు, 9866086827

పల్లా నాగరాజు గారు

జననం: 31-05-1982 మరణం: 04-07-2025

పెద్దకర్మ: తేది 19-07-2025 శనివారం పాతగాజువాక 38 బస్‌స్టాప్ వెనుక మా స్వగృహమునందు జరుగును.

శ్రద్ధాంజలి

ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తూ, అందరి మన్ననలు పొంది, అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన మీ ఆకస్మిక మరణం మాకు తీరనిలోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: పోతిన అంజమ్మ

కుమారుడు: పోతిన రవి - రాజేశ్వరి

కుమార్తె : కె. ఝాన్సీ - హరినారాయణ

మనుమలు : పి. జిష్ణు, కె. సారిక

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ పోతిన రాము గారు

CPI పార్టీ నాయకులు

జననం: 01-07-1952 మరణం: 09-07-2025

పెద్దకర్మ: తేది. 19-07-2025 శనివారం మల్కాపురం, నగరాల వీధిలో మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

ఈనాడు విజయనగరం
శనివారం జులై 19, 2025

పైడితల్లి ఆలయాభివృద్ధికి పచ్చజెండా

రూ.1.80 కోట్ల సీజీఎఫ్ నిధుల మంజూరు

న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఎట్టకేలకు పచ్చజెండా ఊపారు. అంతరాలయం, మండప విస్తరణ పనులు, ఆధునికీకరణకు ప్రభుత్వం సీజీఎఫ్ నిధులు రూ.1.80 కోట్లు మంజూరు చేసింది. దేవస్థానానికి ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగించి రెండేళ్లయినా.. విస్తరణ పనులకు మాత్రం నోచుకోకపోవడంతో అటు భక్తులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఈ పనులకు కొన్నేళ్లుగా దేవస్థానం మ్యాచింగ్ గ్రాంటు చూపిస్తున్నా.. గత ప్రభుత్వ హయాంలో దేవాదాయ శాఖ కాలయాపన చేస్తూ వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించడంతో రూపురేఖలు మారనున్నాయి.

17 అడుగుల మేర విస్తరణ

పైడితల్లి ఆలయం లోపల మండపానికి తూర్పు, పడమర వైపున గోడలు తొలగించి, 17 అడుగుల చొప్పున విస్తరించనున్నారు. మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రత్యేక ఖాతాలో దేవస్థానం రూ.36 లక్షలు చూపితే.. మిగిలిన రూ.1.44 కోట్లు ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇందుకు చేపట్టాల్సిన నిర్మాణాల నివేదిక గ్రాంట్‌తో కలిపి చూపించాలి. గర్భగుడి, రాజగోపురాలకు ఎలాంటి మార్పు చేయరు.

పండగ అనంతరం పనులు

ఈ ఏడాది అమ్మవారి సిరిమాను పండగ అనంతరం ఆలయ విస్తరణ పనులు చేపడతాం. ఇందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

– కె.శిరీష, ఈవో, పైడితల్లి దేవస్థానం

పెట్టుబడులతో యువతకు ఉపాధి

మంత్రి శ్రీనివాస్

అభివృద్ధి పనుల తీరును తెరపై వీక్షిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, ప్రజలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోట కూడలిలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముందుగా కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలో ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. నాయకులు వీరేశ్ చంద్రదేవ్, ఐవీపీ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింగరావు, కార్పొరేటర్ రాధామణి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి 22న కౌన్సెలింగ్

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: వైద్య విధాన పరిషత్ పరిధిలోని పలు ఆసుపత్రుల్లో 12 కేటగిరీల్లో భర్తీ చేయనున్న పలు పోస్టులకు సంబంధించి గతంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అభ్యర్థుల అర్హతల వడపోత అనంతరం తుది జాబితా వెబ్‌సైటులో అందుబాటులో ఉంచినట్లు డీసీహెచ్ఎస్ రాణి ఒక ప్రకటనలో తెలిపారు. అందులో పేర్లున్న వారందరూ ఈ నెల 22న మహారాజ సర్వజన ఆసుపత్రి మేడపైన ఉన్న డీసీహెచ్ఎస్ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. ఉదయం 10 గంటలకల్లా ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఇతర వివరాలకు vizianagaram.ap.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు.

కల్పవల్లికి సారె సమర్పణ

ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారికి భక్తులు శుక్రవారం పెద్దఎత్తున సారె సమర్పించారు. మంగళ వాయిద్యాల నడుమ పిండి వంటలు, పండ్లు ఆలయానికి తీసుకొచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బి.శ్రీనివాస్, అర్చకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

ఎస్.కోటలో జిందాల్ ఎంఎస్‌ఎంఈ పార్కు

మంత్రి అనిత

ఈనాడు, విజయనగరం: పారిశ్రామిక రంగంలో అభివృద్ధికి ఊతమిచ్చేలా ఎస్.కోట మండలంలో జిందాల్ ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పాలని కొందరు.. రైతులకు న్యాయం చేయాలని మరికొందరు ఆందోళనల నేపథ్యంలో శుక్రవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. జిందాల్ అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకు 2007లో 1166.43 ఎకరాలు సేకరించారన్నారు. ఇందుకుగాను 375 మంది డి-పట్టాదారుల్లో 332 మందికి నష్టపరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ మంజూరు జరిగిందన్నారు. మిగిలిన 43 మందిలో 15 మంది అర్హులను గుర్తించి ముగ్గురికి పరిహారం అందజేశారని.. ఒకరు మృతి చెందడంతో ఆ నష్టపరిహారం ప్రభుత్వానికి అప్పగించారని పేర్కొన్నారు. 11 మంది ప్రస్తుత భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇప్పించాలని ఎస్.కోట తహసీల్దారుకు దరఖాస్తు చేసుకున్నారని, 2008 నుంచి నష్టపరిహారం లెక్కించి చెల్లింపునకు యాజమాన్యం అంగీకరించినా.. వీరు తిరస్కరించడంతో ఇప్పుడు ఇచ్చే అవకాశం లేదన్నారు. 18 మందికి సంబంధించి అసైన్డ్ భూమిని పీవోటీ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ దస్త్రాల్లో మిగిలిన పది మంది పేర్లు నమోదు కాకపోవడం వల్ల ఆ భూములను ప్రభుత్వ స్థలాలుగా గుర్తించారన్నారు.

ఇళ్ల పట్టాలిస్తే నలుగురే ముందుకొచ్చారు..

గతంలో 20 మందికి ఇళ్ల పట్టాలు మంజూరవ్వగా, వారిలో నలుగురు ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. మిగిలిన 16 మంది లబ్ధిదారులు ఇటీవల ఇళ్ల పట్టాల మంజూరుకు చేసుకున్న దరఖాస్తులను తహసీల్దారు పరిశీలిస్తున్నారన్నారు. అర్హులను గుర్తించి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తారన్నారు. కంపెనీకి సంబంధించి ఇంకా అర్హులెవరైనా ఉంటే కలెక్టర్‌కు దరఖాస్తు చేస్తే పరిశీలించి పరిహారం ఇస్తారని మంత్రి అనిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు వల్ల ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి మరో ప్రకటనలో వెల్లడించారు.

వసతి వేదన

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు

అందని రక్షిత నీరు.. అధ్వానంగా వంట గదులు.. ప్రాంగణాల్లో క్షీణించిన పారిశుద్ధ్యం.. ఇదీ పలు వసతి గృహాల్లో పరిస్థితి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధికారులు నిశితంగా పరిశీలించారు. ప్రతి చోటా విద్యార్థుల దయనీయ పరిస్థితులను చూసి చలించిపోయారు.

– ఈనాడు, విజయనగరం

విజయనగరంలోని అంధుల పాఠశాల భవనం గోడకు బీటలు

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వసతి గృహాల వైపు కన్నెత్తి చూడలేదు. భవనాల మరమ్మతులకు కాసులు విదల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంచెలంచెలుగా వసతి గృహాల మరమ్మతులకు నిధులిచ్చింది. కొన్నిచోట్ల పనులు పూర్తయ్యాయి. మరికొన్నిచోట్ల జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో భవనాల మరమ్మతులకు సుమారు రూ.15 కోట్లు విడుదల చేసింది.

ఇదీ పరిస్థితి

విజయనగరం జిల్లాలో ప్రభుత్వ బీసీ సంక్షేమ విద్యార్థుల వసతి గృహాలు 51, ఎస్సీ వసతి గృహాలు 30, ఎస్టీ వసతి గృహాలు 8, విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలు రెండు ఉన్నాయి. ప్రస్తుతం ప్రవేశాలు చివరి దశలో ఉన్న వీటిలో సుమారు 6,745 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. వసతి గృహాల భవనాలు చాలా వరకు శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్నాయి. చాలాచోట్ల భవనాలకు ప్రహరీలు లేవు. కనీస మరమ్మతులు లేక గదుల్లో గచ్చులు, గోడలు పెచ్చులూడిపోయాయి. కొన్నిచోట్ల విద్యార్థులు నేలపైనే నిద్రిస్తున్నారు. మరుగుదొడ్లు సరిపడా లేవు. ఉన్నవాటికి వాడుక నీరు లేక వినియోగించలేకపోతున్నారు. బాలికల వసతి గృహాల్లో పరిస్థితి మరీ దయనీయం.

అంధుల పాఠశాలలో

జిల్లా కేంద్రంలోని అంధుల ప్రభుత్వ పాఠశాలలో పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. ఈ పాఠశాలలో సహాయకుల పోస్టులన్నీ ఖాళీ. బోధకులే సహాయకులుగానూ వ్యవహరిస్తున్నారు. అంధుల పాఠశాలని తెలిసీ ఉన్నతాధికారులు సహాయకుల పోస్టుల భర్తీకి ప్రయత్నం చేయకపోవడం విచారకరం. భవనం కిటికీలు బాగోలేవు.

43 చోట్ల తనిఖీలు

సాంఘిక సంక్షేమ, బీసీ, గురుకుల ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల లేమిపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అన్ని జిల్లాల్లో పరిస్థితిని పరిశీలించి నివేదించాలని గతంలో ఆదేశించింది. ఉమ్మడి జిల్లాలో ఇంత వరకు 43 వసతి గృహాల్లో తనిఖీలు చేపట్టిన న్యాయాధికారులు హైకోర్టుకు నివేదించారు. వీటిని పరిశీలించిన హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సౌకర్యాలు మెరుగుపర్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరణ ఇచ్చేందుకు ప్రతిపాదనలతో ఈ నెల 21న హాజరు కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా సంబంధిత సంక్షేమ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో అధికార యంత్రాంగంలో కాస్త కదలిక కనిపించింది. వసతి గృహాల్లో తాజా పరిస్థితిపై నివేదికలు అందజేయాలని ఉభయ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

హరితవనంలా నగరం: కలెక్టర్

ఈనాడు, విజయనగరం: నగరాన్ని పచ్చదనంతో వాయు కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రోగ్రాం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎన్‌సీఏపీలో భాగంగా పార్కులు, రహదారుల అభివృద్ధికి జిల్లాలో 14 పనులు చేపట్టేందుకు ప్రతిపాదించామన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రూ.2.84 కోట్లు మంజూరు చేసిందన్నారు. 2024-25లో 12 పనులకు రూ.71 లక్షలు విడుదల చేయగా.. నాలుగు ఉద్యానాల అభివృద్ధి, రోడ్లు, కాలువలు, కాలిబాటల పనులకు టెండర్లు పిలిచామన్నారు. వాయుకాలుష్య తనిఖీ సంచార వాహనాలను మెప్మా ద్వారా ఏర్పాటు చేయించాలన్నారు. విద్యుత్తు పంపిణీ సంస్థ అధికారులు చెట్లు నరికించేటప్పుడు.. కొమ్మలు మాత్రమే తొలగించేలా చూడాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సరిత, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, పరిశ్రమల శాఖ జీఎం కరుణాకర్, విద్యుత్తు పంపిణీ సంస్థ ఎస్ఈ లక్ష్మణరావు, పౌర సరఫరాల శాఖ అధికారి మధుసూదనరావు, జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు, ఉద్యాన శాఖ డీడీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ స్థాయీ సంఘ సమావేశం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగర పాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శనివారం సాయంత్రం 4 గంటలకు మేయరు వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన జరగనుంది. ఇందుకోసం 21 అంశాలతో కూడిన అజెండాను నగర పాలక సంస్థ రూపొందించింది. ఇందులో పలు అభివృద్ధి పనుల ఆమోదం, ఇతర అంశాలను చేర్చినట్లు కమిషనరు పి.నల్లనయ్య పేర్కొన్నారు.

బంకుల్లో తేడాలొస్తే ఫిర్యాదు చేయండి

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పెట్రోల్ బంకుల్లో ఏమైనా తేడాలు వస్తే ఫిర్యాదు చేయవచ్చని తూనికలు-కొలతల శాఖ విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల సహాయ పర్యవేక్షణాధికారి బి.మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించడం తమ శాఖ బాధ్యత అన్నారు. సమస్య ఉంటే చరవాణి 93981 45360, విజయనగరం, బొబ్బిలి పరిశీలకుడు 97033 53679 నంబర్లలో సంప్రదించాలన్నారు.

Medicine ABROAD
Event in VIZAG
MBBS starts from 20 lakhs
USA MBBS pathway
Residency in USA & Nepal
SCHOLARSHIPS & VISIT VISAS
July 20 | OAKS OFFICE
Oaks Overseas +91 98490 25444

యువ సంకల్పం.. విరియాలి చైతన్యం

నటుడు సుమన్

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న నటుడు సుమన్, డీఐజీ, ఎస్పీ, ఎమ్మెల్యే

బొబ్బిలి, న్యూస్‌టుడే: మత్తుకు దూరంగా ఉంటామని యువత సంకల్పం పూనాలని, కన్నవారికి పేరు తెచ్చేందుకు ప్రయత్నించాలని ప్రముఖ నటుడు సుమన్ చెప్పారు. శుక్రవారం బొబ్బిలి టీబీఆర్ కల్యాణ మండపంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగిన 'సంకల్పం' కార్యక్రమంలో మాట్లాడారు. 'ఓ దశలో నేనూ ఇబ్బందులుపడ్డా. డ్రగ్స్ తీసుకునేవాడినని ఆరోపణలు గుప్పించారు. ఏదో ఒకటి చేసుకోవాలనుకున్నా. కానీ తల్లిదండ్రులు గుర్తొచ్చి నిలబడ్డా. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి' అని సుమన్ చెప్పారు. అనంతరం 'సంకల్పం' టోల్‌ఫ్రీ నంబర్ల గోడపత్రికలను ఆవిష్కరించారు.

43 వేల కిలోల గంజాయి స్వాధీనం: డీఐజీ

విశాఖ రేంజ్ పరిధిలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని డీఐజీ గోపీనాథ్ చెప్పారు. డ్రోన్ల సాయంతో గతేడాది తీసుకున్న చర్యలతో 98.5 ఎకరాలకు సాగు తగ్గిందని వివరించారు. ఇంతవరకు 43 వేల కిలోలు సీజ్ చేసి రెండు వేల మందిని అరెస్టు చేశామన్నారు. యువతకు అవగాహన కల్పించేలా రేంజ్‌లో 12 వేల సదస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే బేబీనాయన బొబ్బిలి వీణను సుమన్, గోపీనాథ్, ఎస్పీ వకుల్ జిందాల్‌కు బహూకరించారు. మత్తువల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐ సతీష్‌కుమార్‌తోపాటు జిల్లాలోని పలు సర్కిళ్లకు చెందిన సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.



సొంత భవనం సాకారమెప్పుడో?

డిగ్రీ కళాశాలల విద్యార్థులకు తప్పని ఇక్కట్లు

న్యూస్‌టుడే– చీపురుపల్లి

జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మంజూరై ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాల నిర్మాణానికి అడుగులు పడడం లేదు. చాలీచాలని గదుల్లో అవస్థల నడుమ బోధన కొనసాగుతోంది. దీంతో బోధకులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

విజయనగరం, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోట, గజపతినగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలున్నాయి. విజయనగరంలో 2019లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. 550 మంది వరకు చదువుతున్నారు. భవనాల కొరతతో సాంస్కృతిక కళాశాల గదుల్లో ఒక్కపూట తరగతులు నిర్వహిస్తున్నారు. సొంత భవనాల నిర్మాణానికి గతంలో వేణుగోపాలపురం డైట్ కళాశాల సమీపంలో స్థలాన్ని గుర్తించినా విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపరని విడిచిపెట్టేశారు.

- చీపురుపల్లిలో 807 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ గ్రూపులు ఎక్కువ. మూడేళ్ల నుంచి ఎమ్మెస్సీ పీజీ కోర్సులు అమలు కావడంతో తరగతి గదులు చాలడం లేదు. 15 వరకు గదులు అవసరం ఉంది. రూసాకు ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు.

జూనియర్ కళాశాలలే గతి...

- గజపతినగరం కళాశాలలో 153 మంది విద్యార్థులున్నారు. వీరికి జూనియర్ కళాశాల భవనాలే గతి. మండలంలోని మరుపల్లి వద్ద అయిదెకరాల స్థలాన్ని కేటాయించి ఏళ్లు గడుస్తున్నా నిధులు మంజూరు కాలేదు.
- రాజాంలోనూ ఇదే పరిస్థితి. కళాశాల ఏర్పాటై పదకొండేళ్లు అవుతోంది. జూనియర్ కళాశాల భవనాల్లో ఒకపూట ఇంటర్, రెండోపూట డిగ్రీ తరగతులు నిర్వహిస్తున్నారు.

చర్యలు చేపడతాం

గజపతినగరం డిగ్రీ కళాశాలకు స్థలాన్ని కేటాయించడంతో భవనాల నిర్మాణానికి రూసాకు ప్రతిపాదనలు పంపాం. రాజాం, విజయనగరంలో స్థల సమస్య ఉంది. అధికారులకు విన్నవించాం.

– పీవీ కృష్ణాజీ, ప్రధానాచార్యుడు, జిల్లా ఐడీ కళాశాల(చీపురుపల్లి)

(c) eenadu

ముమ్మరంగా రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస రైల్వే స్టేషన్ ఆధునికీకరణ దిశగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం నడక వంతెన, కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం పనులు చేస్తున్నారు. 'అమృత్ భారత్' పథకంలో భాగంగా ఈ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తున్నారు. ఇందుకోసం సుమారు రూ.12 కోట్లు మంజూరయ్యాయి. 2023లో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఆధునికీకరణలో భాగంగా రైల్వే స్టేషన్ కొత్త భవనాలు నిర్మాణంతోపాటు ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌కు రెండు వైపులా ప్రవేశమార్గాలు, నిరీక్షణ మందిరం, స్థానిక ఉత్పత్తుల కోసం ప్రత్యేక వేదిక, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వసతులు, లిఫ్టు, ఎస్కలేటర్, బ్యాటరీ కార్లు, ఏసీ విశ్రాంతి గదులు వంటి వసతులతో సౌకర్యవంతంగా ఆధునికీకరించనున్నారు. ఈ పనులు పూర్తయితే ఈ స్టేషన్ సరికొత్త రూపు సంతరించుకోనుంది.

నిర్మాణంలో ఉన్న కొత్త స్టేషన్ భవనం

నిర్మిస్తున్న నడక వంతెన

నేలవాలిన కష్టం

ఈదురు గాలులతో రైతన్నకు నష్టం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదురు గాలులతో కూడిన వర్షానికి అరటి, బొప్పాయి రైతులు నష్టపోయారు. గంట్యాడ మండలం పెదమజ్జిపాలెం, మదనాపురం, బోనంగి, మధుపాడ, కొండతామరాపల్లి గ్రామాల పరిధి పొలాల్లో మరికొన్ని రోజుల్లో కోతకు సిద్ధమైన అరటి, బొప్పాయి తోటలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరా భూమి కౌలుకు తీసుకుని బొప్పాయి సాగు చేస్తే నేలమట్టమైందని, ప్రభుత్వం ఆదుకోవాలని పెదమజ్జిపాలెం గ్రామానికి చెందిన ఇజ్జాడ హనుమంతరావు వాపోయారు.

నేలకూలిన బొప్పాయి

వంతెన ఎక్కిన వరద!

చీపురుపల్లిలో విజయనగరం-పాలకొండ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనపై వరదనీరు నిలిచి ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ మార్గంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. తోటపల్లి గజపతినగరం పిల్లకాలువపై గతంలో వంతెన నిర్మించారు. పల్లంగా ఉండడంతో వాన కురిస్తే నీరు నిలుస్తోంది. నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రంధ్రాలు మట్టితో మూసుకుపోయాయి. ఇలాగే ఉంటే వంతెన పాడై కూలి పోయే ప్రమాదం ఉందని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. దీనిపై ర.భ శాఖ ఏఈ కె.మురళీబాబు మాట్లాడుతూ వంతెనపై వర్షం నీరు నిలిచిపోకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

22 వరకు డైట్ కళాశాలలో ప్రవేశాలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జిల్లా డైట్ కళాశాలలో 2025-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ఈనెల 22 వరకు మొదటి విడతలో నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ కె.రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైట్ సెట్‌లో ర్యాంకులు పొంది, వెబ్ ఐచ్ఛికం ఇచ్చిన విద్యార్థులు ప్రవేశాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు. 18వ తేదీన తెలుగు మాధ్యమంలో అయిదుగురు, ఆంగ్లంలో పది మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించామని వివరించారు. మిగిలిన విద్యార్థులు వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలను సంప్రదించాలని అన్నారు.

సర్వజన ఆసుపత్రిలో ఎస్టీ సెల్ ఏర్పాటు

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల నుంచి వచ్చే రోగుల కోసం కలెక్టర్ అంబేడ్కర్ ఆదేశాలతో మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎస్టీ సెల్ ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సెల్‌లో ప్రత్యేకంగా ఒక వైద్యుడు, ఇద్దరు సూపర్‌వైజర్లు, నలుగురు ఏఎన్ఎంలు ఉంటారని, తక్షణ వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. సేవలను గిరిజన ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు యాజమాన్యంలో పనిచేస్తున్న పలువురికి కారుణ్య నియామకాలు, పదోన్నతులు కల్పించారు. శుక్రవారం వీరికి జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తన ఛాంబర్లో ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో సత్యనారాయణ, గణాంకాధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉత్తర్వులు అందజేస్తున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు

జగన్ అండ్ కో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

కళా వెంకటరావు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడిగా అనర్హుడని, జగన్ అండ్ కంపెనీ అలజడులు సృష్టిస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరిస్తున్నారంటూ తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ధ్వజమెత్తారు. రామలింగాపురంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స, పేర్ని నాని ఇతర నాయకులు రాష్ట్రాభివృద్ధికి సలహాలు ఇవ్వాల్సింది పోయి, అధోగతి పాల్జేసేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రను ఉద్ధరించానని ప్రతిసారి చెప్పుకొంటున్న బొత్స ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలంటూ డిమాండు చేశారు. వైకాపా విశాఖ స్టీల్‌ప్లాంటుకు నిధులు తీసుకురాలేదని, సీఎం చంద్రబాబు చొరవతో రూ.13 వేల కోట్లు తీసుకొచ్చి ఆదుకున్నామన్నారు. చంద్రన్న ఇచ్చిన మాట ప్రకారం, ప్రధాని మోదీ చొరవతో విశాఖ రైల్వే జోన్‌ను ఆచరణలోకి తెచ్చిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర డీజీపీని జగన్ డాన్ మాదిరిగా పోలుస్తూ మాట్లాడడం దిగజారుడు ప్రవర్తనను తెలియజేస్తోందన్నారు.

తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలి

తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాంభూపాల్ అన్నారు. శుక్రవారం రామతీర్థం దేవస్థానంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌగోళికంగా విడిపోయినా తెలుగు భాష ఉన్నంత కాలం కలిసే ఉంటామని తెలిపారు. స్వామి వారి అనుగ్రహంతో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న రాంభూపాల్

జనపనార సంచుల గోదాంలో అగ్ని ప్రమాదం

వీరఘట్టం గ్రామీణం, న్యూస్‌టుడే: వీరఘట్టంలో వ్యాపారి కొత్తకోట వెంకటరమణకు చెందిన కేవీఆర్ గన్నీ ట్రేడర్స్ గోదాములో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామంలో వారికి ఉన్న గోదాములో ధాన్యం నిల్వ చేసే జనపనార సంచులు ఉంచుతున్నారు. రాత్రి ఒక్కసారిగా గోదాములో మంటలు వ్యాపించడంతో సంచులన్నీ కాలి బూడిదైపోయాయి. స్థానికుల సమాచారంతో యజమానులు, పోలీసులు, పాలకొండ, పార్వతీపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. విలువైన సామగ్రి దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదాముకు పక్కగా యూనియన్ బ్యాంకు ఉండటంతో బ్యాంకు ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు. మేనేజర్ ప్రధాన్, సిబ్బందితో విలువైన దస్త్రాలను భద్రపరిచే పనిలో నిమగ్నమయ్యారు. తహసీల్దారు సాయికామేశ్వరరావు పరిశీలించారు. ఘటనకు కారణాలు తెలియాల్సి ఉంది. రూ.60లక్షల వరకు నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారులు అంచనా.

ఆశల అలలు తీరం చేరేనా!

న్యూస్‌టుడే, పూసపాటిరేగ

జిల్లా అభివృద్ధిలో మరో మణిహారం చేరనుంది.. తూర్పు తీరంలో పూసపాటిరేగ మండలం చింతపల్లి వద్ద మరో గొప్ప మత్స్య ఓడరేవు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్న మత్స్యకారులకు ఉపాధి దక్కనుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖ తరహాలో పూర్తిస్థాయి 'ఫిషింగ్ హార్బర్' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.

పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో వేలాది మంది మత్స్యకారులు చేపల వేటతో జీవనం సాగిస్తున్నారు. వేటకు వెళ్లే వీరంతా తమ బోట్లను తీరానికి చేర్చాలన్నా, చేపలను నిల్వ చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నా ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు కొన్నాళ్లుగా ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో చింతపల్లి వద్ద ఆరు ఎకరాల్లో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపినా.. అయిదేళ్లు నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో మత్స్యకారులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మత్స్య ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తూ వృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ఫిషింగ్ హార్బర్ ప్రణాళికను తెరపైకి తెచ్చింది. దీని ఏర్పాటుకు తీర ప్రాంతంలో 22 ఎకరాల స్థల సేకరణకు యోచిస్తున్నారు. సెంట్రల్ కోస్టల్ అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

జిల్లాలో వేటాడిన మత్స్య సంపద వాహనాలతో విశాఖ హార్బర్‌కు తరలించి విక్రయిస్తున్నారు. దీంతో రవాణా ఖర్చు, సమయం వృథా అవుతున్నాయి. హార్బర్ ఏర్పాటైతే మత్స్యకారులు హార్బర్‌లోనే చేపలు విక్రయించవచ్చు. ఇతర రాష్ట్రాలకూ తరలించొచ్చు. మరోవైపు పర్యాటకంగానూ జిల్లా అభివృద్ధి చెందుతుంది. బహుముఖ లాభదాయక మత్స్య కేంద్రంగా నిలుస్తుందని ఆ శాఖ వర్గాలు భావిస్తున్నాయి.

బోట్ల వద్దే చేపలు విక్రయం

ఇవీ ప్రయోజనాలు.. ★ రోడ్ల వసతులు మెరుగవుతాయి ★ కోల్డ్ స్టోరేజీలతో వ్యర్థాలు తగ్గుతాయి. ★ మత్స్య ఉత్పత్తులకు గిట్టుబాటు ధర వస్తుంది. ★ ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. ★ పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ★ పర్యాటక రంగానికి ఊతం వస్తుంది. ★ అభివృద్ధి హబ్‌గా మారుతుంది.

ఇదీ పరిస్థితి...

సముద్ర తీరం	29 కి.మీ
పంచాయతీలు	16
మత్స్యకార జనాభా	27వేలు
వేటపై ఆధారపడిన కుటుంబాలు	6 వేలు
జిల్లాలో మోటరైజ్డ్ బోట్లు	714
చింతపల్లిలో మోటరైజ్డ్	487
సంప్రదాయ వేట పడవలు	361

• చింతపల్లి వద్ద 'ఫిషింగ్ హార్బర్'కు ప్రతిపాదనలు • మత్స్యకారుల ఉపాధే లక్ష్యంగా అడుగులు

అనుమతులు రాగానే ప్రారంభిస్తాం.. చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటు వర్చువల్‌గా ప్రారంభమైనా గత ప్రభుత్వం పూర్తిచేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకు 22 ఎకరాలు అవసరం. ఇటీవల సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ కోస్టల్ ఇంజినీరింగ్ ఆఫ్ ఫిషరీస్ అధికారులు ఈ ప్రాంతంలో స్థలానికి పరిశీలించి నివేదికను పంపించారు. అనుమతులు రాగానే స్థల సేకరణ పనులు చేపడతాం. -శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో మత్స్యశాఖ

మంత్రి కొండపల్లి శుభాకాంక్షలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గోవా గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్‌గజపతిరాజుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన బంగ్లాకు విచ్చేసి అశోక్‌తో కొంతసేపు మాట్లాడారు. మాజీ ఎంపీపీ కొండబాబు, గజపతినగరం పీఏసీఎస్ ఛైర్మన్ గోపాలరాజు, నాయకులు ఆయన వెంట ఉన్నారు.

ఉద్యోగ మేళా నేడు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: డీఆర్డీఏ ఆధ్వర్యంలో టోల్‌ప్లాజాలో వివిధ ఉద్యోగాల కోసం టీటీడీసీ-వెలుగు కార్యాలయంలో శనివారం ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ సావిత్రి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. సందేహాలు ఉంటే 80747 26936 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులు అధికం.. వసతులు హీనం..

కట్టెల పొయ్యిపై ఆరుబయట వంటలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్మార్‌నగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా సరిపడా వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయిదేళ్లుగా అదనపు తరగతి గదులు, వంటశాల, భోజన గదుల నిర్మాణాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయి. పాఠశాలలో 6 నుంచి పది తరగతుల్లో 416 మంది చదువుతున్నారు. కొన్ని తరగతులకు రెండేసి గదుల్లో బోధన సాగుతోంది. ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రయోగశాల, గ్రంథాలయం, మధ్యాహ్న భోజన సరకుల నిల్వలకు గదుల అవసరం ఉంది. 10 గదులే ఉండటంతో

వంటలకు అవస్థలే..: ఇక్కడ విద్యార్థులకు అవసరమైనన్ని పాత్రల్లేక బయట నుంచి తీసుకొచ్చి వంటలు చేస్తున్నారు. ఇక్కడ ఉన్నది ఒక్కటే సిలిండర్ కావడంతో కొన్నిసార్లు కట్టెల పొయ్యిలే దిక్కవుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సిలిండర్ల సంఖ్య పెంచలేదని హెచ్ఎం డీవీ.కుమార్ తెలిపారు. విషయం ఎంఈవో 2 ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విజయవాడలోని గవర్నర్‌పేటలో ఈ నెల 16న జరిగిన జంట హత్యల కేసులో నిందితుడు జమ్ము కిశోర్ (42)ను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం ఏసీపీ పావన్‌కుమార్, సీఐ నాగమురళి వివరాలు వెల్లడించారు. విజయనగరానికి చెందిన వెంకటరావు, విజయవాడకు చెందిన రాజు, వించిపేటకు చెందిన రౌడీషీటర్ కిశోర్ కేటరింగ్ మేస్త్రీ రాము వద్ద పనులు చేసేవారు. ఆ ఇద్దరితో పాటు కిశోర్ కూడా ఆ గదిలో ఉండేవాడు. ముగ్గురి మధ్య గదిలో చోటు, డబ్బుల విషయమై గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో కిషోర్‌ను గది నుంచి పంపేయాలని రాజు, వెంకటరావు నిర్ణయించుకున్నారు. ఆ విషయం తెలిసిన కిషోర్ వారితో గొడవ పడేవాడు. ఎలాగైనా వారిని అడ్డు తొలగించుకోవాలని కత్తి తీసుకొచ్చి గదిలో దాచి ఉంచాడు. 16వ తేదీ మధ్యాహ్నం అతను వచ్చేసరికి గదిలో రాజు, వెంకటరావులతో పాటు నాగరాజు, బాషా కూడా ఉండటంతో గొడవ పెరిగింది. తాను పడుకునేందుకు చోటులేదంటూ కత్తి తీసుకుని పొడవడంతో వారిదద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తరువాత రైలులో సికింద్రాబాద్ పారిపోగా.. పోలీసులు అరెస్టు చేశారు.

EENADU e Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీగాయత్రీ జోతిష్యం, గతం 25 సం॥లు విజయనగరంలో స్థిరపడిఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం మీకు ఎటువంటి సమస్యలున్నా.. జోతిష్యం చెప్పబడును సెల్: 9701778711.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

FLAT FOR SALE

1050 Sft. 2 BHK Flat for sale Sri Raga Enclave, Opp: Saibaba Temple, fort city, School back side, KVR New layout, VZM. with all facilities. C:6374826437, 7893476789.

SVN నగర్ సరస్వతి టెంపుల్ దగ్గర 3BHK new flats (One floor‌కి One Flat) Conceptతో VMRDA అనుమతితో Sale కలవు. * GST ఫ్రీ Cont: 6303038353.

HOUSE FOR SALE

Independent House, 90 Sq.Yds, 3 Floors, North facing, direct from Owner, No Brokers, Palnagar, Vizianagaram. Ph: 9542711721.

PLOT FOR SALE

విజయనగరం, రామవరం రోడ్, కలెక్టరేట్ దగ్గర, వాసవీనగర్ లేఅవుట్ నందు 220 చ॥గ॥ దక్షిణ ముఖం గల ఇంటి స్థలం అమ్మకం నకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే ✆ 9700112125, 9597467913.

విశాఖలో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ చుట్టు ప్రక్కల అప్రూవ్డ్ ఇండ్ల స్థలాలు అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం. గరిమెళ్ళ శ్రీధర్. ✆ 9493640600, 9246678028.

COMMERCIAL SPACE FOR SALE

6500 Sft Comml Space for Sale 60ft Approach Road PN Colony 10th Lane Nr. Medicover & Kims Hospitals Srikakulam. ✆ 7032522199, 9502815909.

JOBS

విశాఖపట్నంలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలో నెలకు 1 లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. ఫుల్/ పార్ట్‌టైంగా RGM, GM, VP పోస్టులుగా చేసుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ అయినవారు కావలెను. 25 to 60 Yrs. ✆ 63042 25518.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FACULTY/ TEACHERS

బొబ్బిలిలో డిగ్రీ కాలేజ్‌లో బోధించుటకు అన్ని సబ్జెక్టులకు అర్హత, అనుభవం గల అభ్యర్థులు కావలెను. Ph: 9008133291.

DRIVERS

4MT వ్యాన్ డ్రైవర్ కావలెను. Cont ఆంజనేయ రోలర్ ఫ్లోర్ మిల్స్ ప్రై॥ లి॥ విజయనగరం Ph:6301413962.

SECURITY GUARDS

వైజాగ్ సిటీ, శ్రీకాకుళం, విజయనగరం పనికొరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్. రూమ్, భోజనం. జీతం: 20,000/-, 36,000/-. ✆ 6300071128.

గరివిడిలో పనిచేయుటకు Security Guards కావలెను. 15,000/- Salary ఉచిత వసతి సదుపాయం కలదు. Contact No:9949826283, 8341732380.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

లారీని ఢీకొన్న కారు: ఐదుగురి మృత్యువాత

● హైదరాబాద్‌లో ఘటన
● మృతుల్లో ఒకరిది తెర్లాం మండలం

ఈనాడు, హైదరాబాద్- ఆదిభట్ల, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన శుక్రవారం హైదరాబాద్‌లోని ఔటర్ రింగు రోడ్డుపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దాసరి తండాకు చెందిన గుగులోత్ జనార్దన్(45), వరంగల్ జిల్లాకు చెందిన మాలోత్ చందు(29), విజయనగరం జిల్లా తెర్లాం మండలం కాలంరాజుపేటకు చెందిన జాడ కృష్ణ(25), శ్రీకాకుళం జిల్లా వెదుళ్లవలసకు చెందిన దాసరి భాస్కరరావు(39) మొయినాబాద్ ఎన్కేపల్లిలోని ఓ రిసార్టులో డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. వీరంతా ఎల్కపల్లిలో ఉంటున్నారు. వీరికి ఇక్కడ చికెన్ దుకాణ నిర్వాహకుడు బాలరాజు(40)తో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. గురువారం వీరంతా బాలరాజు కారులో యాదగిరిగుట్ట ప్రాంతానికి వెళ్లి మద్యం తాగి అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. ఘట్‌కేసర్ వద్ద ఔటర్ ఎక్కారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో బొంగులూరు ఎగ్జిట్ వద్ద ఆగి ఉన్న లారీని వీరి కారు ఢీకొట్టింది. జనార్దన్, చందు, బాలరాజు, భాస్కర్ అక్కడికక్కడే మరణించారు. స్థానికుల సమాచారంతో వచ్చిన పెట్రోలింగ్ సిబ్బంది కృష్ణను బీఎన్‌రెడ్డిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు.

వీడలేని బంధం.. వీడెను ప్రాణం

రోజు వ్యవధిలో దంపతుల మరణం

శీర పకీరునాయుడు

పోలమ్మ

పార్వతీపురం, కొమరాడ, న్యూస్‌టుడే: ఆ దంపతులది 58 ఏళ్ల వైవాహిక బంధం. ఒకరికి ఒకరు తోడుగా నిలిచారు. ఎక్కడికెళ్లినా కలిసే ప్రయాణం. అలాంటిది భర్త మరణంతో ఒక్కసారిగా ఆమె కుంగిపోయింది. అతను మరణించిన 24 గంటల్లోనే తానూ ప్రాణం వీడింది. ఈ ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. కొమరాడ మండలం కళ్లికోటకు చెందిన శీర పకీరునాయుడు(80) వయసు మీద పడటంతో అనారోగ్య సమస్యలతో గురువారం మధ్యాహ్నం మృతిచెందారు. సాయంత్రం అంత్యక్రియలు పూర్తయ్యాయి. భర్త మృతితో భార్య పోలమ్మ(75) రాత్రంతా భోజనం చేయకుండానే గడిపేశారు. అదే బెంగతో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలొదిలేశారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఒక్క రోజు వ్యవధిలో కన్నుమూయడంతో కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కన్నీటి పర్యంతమయ్యారు.

స్నానానికి నేలబావిలో దిగి హలధారి మృతి

రాజాం, న్యూస్‌టుడే: స్నానానికి నేలబావిలో దిగిన రైతు మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎస్సీ వీధికి చెందిన రేజేటి సోమయ్య (54) ఈ నెల 17న మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం ఆయన సోదరుడు భాస్కరరావు పొలంలోని నేలబావి వద్ద సోమయ్య మృతదేహం గుర్తించారు. వ్యవసాయ పనులు ముగించుకుని స్నానం చేసేందుకు బావిలో దిగి ఊపిరాడక మృతి చెంది ఉంటారని సోమయ్య భార్య సరోజిని ఫిర్యాదు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

ముద్దాన అప్పన్న (పాతచిత్రం)

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన దత్తిరాజేరు మండలంలో చోటుచేసుకుంది. పెదమానాపురం ఎస్సై జయంతి వివరాల మేరకు.. వంగర పంచాయతీ ముద్దానపేట గ్రామానికి చెందిన రైతు ముద్దాన అప్పన్న(38)కు మూడు ఎకరాల పొలం ఉంది. రెండు మూడేళ్లుగా పండిన పంటలో నష్టాలు రావడంతో అప్పులపాలయ్యాడు. ఇదే విషయమై కుటుంబ సభ్యుల వద్ద బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో 14వ తేదీ రాత్రి ఇంటి వెనుకకు వెళ్లి పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు గజపతినగరం, విజయనగరం ఆసుపత్రుల్లో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యానికి విశాఖపట్నంలోని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అప్పన్నకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

వంట.. ఇదేం తంట!

బాగోలేదంటూ ఇల్లు విడిచి వెళ్లిపోయిన భర్త

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: భార్య వంటలు సరిగా వండడం లేదంటూ ఓ వ్యక్తి అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన మండలంలోని కొండకరకాంలో చోటుచేసుకుంది. గ్రామీణ పోలీసుల వివరాల ప్రకారం.. కొండకరకానికి చెందిన వై.గౌరీనాయుడు(50) ఫ్లోర్ మిల్లులో కూలి పనులు చేస్తుంటాడు. 12వ తేదీన ఇంట్లో ఎప్పటిలాగే భోజనం చేశాడు. వంట నచ్చకపోవడంతో భార్యతో గొడవపడ్డాడు. అలిగి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భార్య శుక్రవారం గ్రామీణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	96	162	172

పశుగ్రాసం పెంపునకు ఉపాధి ఊతం

న్యూస్‌టుడే, కొత్తవలస

జిల్లాలో వ్యవసాయం, పాడి పెంపకం.. రెండింటికీ రైతులు అధిక ప్రాధాన్యమిస్తారు. కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. పశుగ్రాసం కొరత వల్ల పాడి పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గి, రైతులు నష్టపోతున్నారు. దీన్ని అధిగమించడానికి బహువార్షిక పశుగ్రాస పథకాన్ని అమలు చేస్తోంది. దీనికి జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరుచేస్తోంది. ఉపాధి హామీ జాబ్ కార్డు, పొలం, నీటి వసతి ఉన్నవారు దీనికి అర్హులు. ఆధార్, రేషన్ కార్డు, భూమి పత్రాలు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం ఉండాలి. అవసరమైన సామగ్రి కొనుగోలుకు నగదు, కూలీల వేతనాలను ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఎవర్ని సంప్రదించాలి..

ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత ఎంపీడీవోకి దరఖాస్తు చేసుకోవాలి. ఆయన పరిశీలించి ఉపాధి ఏపీవోకు పంపుతారు. ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత సాంకేతిక సహాయకుడు అంచనాలు తయారు చేస్తారు. దరఖాస్తుదారుడికి పశువులు ఉన్నదీ లేనిదీ పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పనిచేసే సచివాలయ ఉద్యోగి నిర్ధారిస్తారు.

చింతలపాలెంలో వేసిన పశుగ్రాసం

అనంతరం నిధులు మంజూరు చేస్తారు. కూలీలకు చెల్లింపులు చేపడతారు.

అర్హులు వీరే.. అయిదు ఎకరాల లోపు భూమి గల చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి అర్హులు.

చెల్లింపులు ఇలా..

విస్తీర్ణం సెంట్లలో	వేతనాలు (రూ.లలో)	సామగ్రి ఖర్చు (రూ.లలో)	మొత్తం (రూ.లలో)
10	3,000	3,599	6,599
20	6,000	7,197	13,197
30	9,000	10,795	19,795
40	12,000	13,394	26,394
50	15,000	17,992	32,992

ఒక్కో రైతు 10 నుంచి 50 సెంట్ల విస్తీర్ణంలో పశుగ్రాసం పెంచుకోవచ్చు. జిల్లాలో జూన్ నాటికి 756 మంది పాడి రైతులు 341.29 ఎకరాల్లో పెంచడానికి ముందుకొచ్చారు.

వంద శాతం రాయితీ.. పశుగ్రాస భద్రత, రైతులు స్వయం సమృద్ధి సాధనకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేసింది. వంద శాతం రాయితీపై బహువార్షిక పశుగ్రాసం ప్రోత్సహిస్తోంది. సమీకృత దాణాను రైతులకు 50 శాతం రాయితీపై సరఫరా చేసింది. సన్నకారులకు పశుగ్రాసం కొరతను నివారించడానికి ఆర్ఎస్‌కే ద్వారా సీఎస్‌హెచ్ 24ఎంఎఫ్ విత్తనాలు 75 శాతం రాయితీపై ఇస్తున్నాం. ఇందుకోసం 100 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 కిలోల విత్తనాల పూర్తి ధర రూ.460 కాగా ప్రభుత్వం రూ.115 కే ఇస్తోంది. – వై.వి.రమణ, జిల్లా పశువైద్యాధికారి

(c) eenadu

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

గ్రామాల్లో నేరాల నియంత్రణకు కృషి

సూచనలు చేస్తున్న డీఎస్పీ రాఘవులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నేరాల నియంత్రణకు కృషి చేయాలని చీపురుపల్లి డీఎస్పీ ఎస్.రాఘవులు సూచించారు. చీపురుపల్లి మండలానికి కొత్తగా బదిలీపై వచ్చిన గ్రామ సచివాలయ మహిళా పోలీసులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై దాడులు జరగకుండా చూడాలని, ఆకతాయిలపై నిఘా ఉంచాలని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎల్.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది మందికి ఉద్యోగాలు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి ఎస్‌డీఎస్ స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో మినరల్ బెనిఫికేషన్ కోర్సును అభ్యసించిన విద్యార్థులకు డెల్కోర్ కంపెనీ శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించింది. 30 మంది హాజరు కాగా తొమ్మిది మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి బి.రవి, ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణ తెలిపారు. ఉప ప్రిన్సిపల్ ఆర్‌సీహెచ్ సురేష్ కుమార్, ప్లేస్‌మెంట్ అధికారిణి నిహారిక పాల్గొన్నారు.

పారాది ఆనకట్ట నీరు విడుదల

సాగునీరు విడుదల చేస్తున్న పెంట సత్యనారాయణ తదితరులు

రామభద్రపురం, బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పారాది ఆనకట్ట ఛానల్ పరిధిలోని 18 కిలోమీటర్ల మేర కాలువలను రూ.18 లక్షలతో బాగు చేసి సాగునీరు విడుదల చేశామని ఏఈ హరిబాబు తెలిపారు. రామభద్రపురం మండలం రొంపల్లి ఆనకట్ట వద్ద సాగు నీటి సంఘం అధ్యక్షుడు పెంట సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ బి.రమణ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు చేతుల మీదుగా శుక్రవారం నీరు విడుదల చేశారు. రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి మండలాల్లోని 7,000 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఏఈ తెలిపారు. 12 చెరువుల్లో నీరు నింపడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సాగునీరు విడుదల చేస్తే చెరువుల్లో నీరు నింపుకుని, వరి నాట్లు వేసుకుంటామని ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి ఇటీవల రైతులు తీసుకువచ్చారు. దీంతో ఆయన చర్యలు చేపట్టారు.

మత్తును చిత్తు చేద్దాం

విద్యార్థులు, మహిళల ప్రతిజ్ఞ

బొబ్బిలి, న్యూస్‌టుడే: పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 'సంకల్పం' కార్యక్రమానికి నటుడు సుమన్ హాజరైన నేపథ్యంలో సందడి నెలకొంది. అభిమానులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన్ను సత్కరించి, ఫొటోలు దిగారు. దీనికిముందు మత్తుకు దూరంగా ఉంటామని అంతా ప్రతిజ్ఞ చేశారు. ఏబీసీడీ అకాడమి చిన్నారులు మత్తుతో జీవితం ఎలా చిత్తవుతుందో నాటకం ద్వారా ప్రదర్శించారు. డీఐజీ గోపీనాథ్, ఎస్పీ వకుల్‌జిందాల్, ఎమ్మెల్యే బేబినాయన చిన్నారులను అభినందించారు.

దస్త్రాలు తనిఖీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: డీఎస్పీ కార్యాలయంలో డీఐజీ గోపీనాథ్ శుక్రవారం దస్త్రాలను తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని నేరాల రేటు, కేసుల పరిష్కారం వంటి వాటిని తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై సమీక్షించారు. ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ భవ్యారెడ్డి, డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

సమస్యలు విన్నాం.. పరిష్కరిస్తాం

ఎంపీడీవో రవికుమార్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బొబ్బిలి మండల పరిషత్తు అధికారి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన ఫోన్‌ఇన్‌లో ఆయన మాట్లాడారు. మండలానికి చెందిన పలువురు తమ సమస్యలు విన్నవించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

సమస్య: కమ్మవలస పంచాయతీలోని ముత్తాయవలసలో లోఓల్టేజీ సమస్య ఉంది. గాలి పంకాలు, ఇతర పరికరాలు కాలిపోతున్నాయి. అధికారులకు చెప్పినా పరిష్కారం కాలేదు. - బి.ఆదిత్యకుమార్, ముత్తాయవలస

ఎంపీడీవో: సమస్యను సంబంధిత ఏఈ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం.

?: గోపాలరాయుడుపేట గ్రామ శ్మశానానికి స్థలం కేటాయించాలి. ప్రస్తుతం చెరువు పక్కన అంత్యక్రియలు నిర్వహిస్తున్నాం. అక్కడికి వెళ్లడానికి రహదారి లేదు. - స్థానికుడు, గోపాలరాయుడుపేట

✓ పంచాయతీ కార్యదర్శి, సర్పంచితో మాట్లాడి స్థలాన్ని గుర్తిస్తాం. కంకర రోడ్డు మంజూరుకు నిధులు కోరుతూ ప్రతిపాదనలు పంపిస్తాం.

?: పిరిడి ఊరిలో సంపద కేంద్రం లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. ఇబ్బందులు పడుతున్నాం. - భాస్కరరావు, పిరిడి

✓ సంపద కేంద్రం నిర్మాణానికి అయిదు సెంట్ల స్థలం అవసరం. గతంలో పరిశీలించగా అనువుగా ఉండేది లభ్యం కాలేదు. మరోసారి ప్రయత్నించమని పంచాయతీ కార్యదర్శికి తెలియజేశాం. ఈ గ్రామంలో కేంద్రం నిర్మాణానికి నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయి.

?: కలవరాయిలో విద్యుత్తు స్తంభాలు, తీగలకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయి. గాలివానకు తీగలు రాపిడికి గురవుతున్నాయి. కొమ్మలు కొట్టిస్తే మేలు. - శ్రీనివాస్, కలవరాయి

✓ సచివాలయ లైన్‌మెన్‌కు తెలియజేసి చెట్ల కొమ్మలు కొట్టిస్తాం.

?: గోపాలరాయుడుపేట పంచాయతీ పరిధిలోని బట్టివలస గిరిజన గ్రామానికి రహదారి లేదు. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. -ఎం.రాజు, బట్టివలస

✓ వెంటనే ఏఈ రాజశేఖర్‌తో మాట్లాడి ఉపాధిహామీ పథకం నిధులతో కంకర రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం.

?: కింతలవానిపేట పంచాయతీ లింగమ్మవలస నుంచి కోమటిపల్లి వరకు తారురోడ్డు మంజూరు చేసి అయిదేళ్లు దాటినా ఇంతవరకు పూర్తికాలేదు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - పోలీసు, లింగమ్మవలస

✓ పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్య తెలుసుకుంటాను. పూర్తి చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాను.

?: బట్టివలస గిరిజన గ్రామంలో పాఠశాలకు భవనం లేదు. పూరి గుడిసె నిర్మిస్తే గాలికి ఎగిరిపోయింది. ఇప్పుడు చర్చిలో తరగతులు నిర్వహిస్తున్నారు. సొంత భవనం మంజూరు చేయాలి. - మెల్లిక నీలోస్, బట్టివలస

✓ సమస్యను మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లి భవనం మంజూరుకు కృషి చేస్తాను.

మేమున్నాం.. మీకు తోడుగా

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348
(10 AM TO 1 PM)

?: రాజాం పురపాలిక పరిధిలోని డోలపేటలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలి. - స్థానికులు ❖ సమస్య మా దృష్టికి వచ్చింది. అంచనాలు రూపొందించాం. త్వరలో పరిష్కరిస్తాం. - కుమార్, ఈపీడీసీఎల్ ఏఈ – న్యూస్‌టుడే, రాజాం

?: ఆమదాలవలస కాలనీ వద్ద రహదారి పక్కనే ఉన్న రక్షిత నీటి పథకం ఎయిర్‌హోల్ నుంచి తాగునీరు వృథాగా పోతోంది. - గణేష్, ఆమదాలవలస ❖ మరమ్మతులు చేపట్టి వృథాకు అడ్డుకట్ట వేస్తాం. - శ్రీచరణ్, జేఈ – న్యూస్‌టుడే, రేగిడి

?: ఎస్.సీతారాంపురం ఎస్సీ కాలనీలో కాలువ నిర్మించాలి. - స్థానికులు ❖ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - రమేష్, ఏఈ – న్యూస్‌టుడే, రామభద్రపురం

?: బుడతనాపల్లి ఉన్నత పాఠశాలకు దాతలు ఇచ్చిన క్రీడా మైదానం తుప్పలతో నిండింది. - స్థానికులు ❖ తక్షణమే తొలగించేలా చర్యలు చేపడతాం. - వెంకటరావు, ఎంఈవో-2 – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

?: కొప్పరవలసలోని కోమటి చెరువులో పూడిక, పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. - స్థానికులు ❖ ఉపాధిహామీ పథకంలో పూడిక, పిచ్చి మొక్కలు తొలగిస్తాం. - రఘునాథాచారి, ఎంపీడీవో – న్యూస్‌టుడే, వంగర

?: రామభద్రపురం మేజరు పంచాయతీ మెయిన్ రోడ్డు, పెదపల్లి, గొర్లి వీధుల్లోని కుళాయిలకు మూతలు సక్రమంగా లేకపోవడంతో నీరు వృథాగా పోతోంది. - స్థానికులు ❖ మూతలను ఏర్పాటు చేస్తాం. - రవ్వా ఈశ్వరరావు, సర్పంచి – న్యూస్‌టుడే, రామభద్రపురం

ఏమిటీ 'చెత్త' పనులు!

రాజాం పట్టణంలోని పాత ఆర్టీసీ కూడలిలో రైతు బజారు ఎదురుగా ఉన్న సచివాలయం భవనం వెనుక దృశ్యమిది. పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయింది. వ్యర్థాలతో పరిసరాలు దుర్గంధంగా మారాయి. కొందరు మల విసర్జన అక్కడే చేస్తున్నారు. దీంతో సచివాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పక్కనే ఉన్న మురుగు కాలువ చెత్తతో నిండిపోయింది. పరిసరాలను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పురపాలిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. వెంటనే చెత్తను తొలగించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, రాజాం

నీరెలా పారాలి.. పొలం ఎప్పుడు తడవాలి

రాజాం మండలంలోని కంచరాం గ్రామ సమీపంలో తోటపల్లి పిల్ల కాలువ పూడికతో నిండిపోయింది. దీంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు నీరందే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడిక తొలగించాలని అధికారులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. పంటలు పండించుకునేదెలా అని ప్రశ్నిస్తున్నారు. దీనిపై తోటపల్లి కాలువ ఏఈ రాము వద్ద ప్రస్తావించగా త్వరలో కాలువలో పూడిక తొలగించి సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

వెళ్లేదెలా.. ఎరువు తెచ్చేదెలా?

మండలంలోని గోపాలరాయుడుపేట గ్రామంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లడానికి రహదారి లేదు. వర్షం పడితే కేంద్రం చుట్టూ నీరు నిలిచిపోతోంది. మట్టి మార్గం కావడంతో రాకపోకలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బురద రోడ్డుపై ఎరువులు తీసుకెళ్లడం కష్టంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. రహదారి మంజూరు చేస్తామని గతంలో అధికారులు చెప్పినా అమలు కాలేదని అంటున్నారు. రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని ఏఈ రాజశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

అయిదు గంటల యాతన

సంతకవిటి -పొందూరు ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిలో అప్పల అగ్రహారం-మిర్తివలస గ్రామాల మధ్య శుక్రవారం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విశాఖ వెళ్తున్న ఓ ఇసుక లారీ ఎదురుగా వస్తున్న వాహనాలకు దారి ఇచ్చేందుకు పక్కకు వెళ్లింది. ఈ క్రమంలో బురదలో చక్రాలు దిగబడిపోవడంతో సమస్య ఏర్పడింది. అయిదు గంటలపాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న సంతకవిటి పోలీసులు చేరుకుని లారీని బయటకు తీయించారు. అనంతరం వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు. – న్యూస్‌టుడే, సంతకవిటి

ఆర్థిక లావాదేవీలకు రసీదులు తీసుకోండి

మాట్లాడుతున్న విజయరాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు మోసాలకు గురవుతున్న నేపథ్యంలో ఆర్థిక లావాదేవీల అవతలి వ్యక్తి నుంచి తప్పక రసీదు పొందాలని, నమ్మకాల పేరుతో అలసత్వం తగదని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి ఎ.విజయరాజ్‌కుమార్ అన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. డీఆర్‌డీఏ సేవలు వినియోగించుకోవాలన్నారు. చట్టపరంగా మహిళలకు రుణాలు రాని పక్షంలో తమకు తెలియజేస్తే పరిధి మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నారాయణరావు, న్యాయసేవా సాధికార సంస్థ ప్యానల్ న్యాయవాది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: దోమలు, వాటివల్ల వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పెదమజ్జిపాలెం ఆరోగ్య కేంద్రం సహాయకుడు ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం బోనంగి గ్రామంలో దోమల నియంత్రణకు చెరువుల్లో గంబూషియా చేపలను విడుదల చేశారు. ఇవి దోమల లార్వాను తిని, నియంత్రణకు దోహదం చేస్తాయని చెప్పారు.

ఏపీపీగా గోపాలకృష్ణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి అసిస్టెంటు సెషన్సు జడ్జి కోర్టు ఏపీపీగా సీనియర్ న్యాయవాది గంటి గోపాలకృష్ణ శర్మను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన సేవలను గుర్తించిన ఎమ్మెల్యే బేబినాయన ఇటీవల పేరును ప్రతిపాదించారు. ఆ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు.

బోధనేతర పనుల నుంచి తప్పించండి

వంగర, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి తప్పించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వాసు అన్నారు. శుక్రవారం వంగర, యు.కె.గుమ్మడ, ఎం.సీతారాంపురం క్లస్టర్ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు బయోమెట్రిక్ పద్ధతిలో పంపిణీ చేసేందుకు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పెంకి గౌరీశంకరరావు ఉన్నారు.

యూరియా సరఫరాలో విఫలం

గుర్ల, గరివిడి, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుర్ల, గరివిడి మండలాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగా అర్హులకు పింఛన్లు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో గందరగోళం నెలకొందన్నారు. బొత్స సందీప్, ఎస్.అప్పలనాయుడు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మో.. పారిశ్రామికవాడ రోడ్లు

బొబ్బిలి పట్టణంలోని పారిశ్రామికవాడలో రెండు ప్రధాన రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు సుమారు రూ.1.10 కోట్లతో ఇటీవల టెండర్లు పిలిచారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు నెలరోజుల కిందట ప్రారంభించారు. కానీ ఇంతవరకు ఓ దశకు రాలేదు. మరమ్మతులు నత్తనడకగా సాగుతున్నాయి. నిర్మాణం వేగవంతం చేయాలని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి: వాడలో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు ఉండే చోట రహదారులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. భారీగా గోతులు ఏర్పడటంతో కార్మికులు, పరిశ్రమల సిబ్బంది, డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్లుగా వాటి దుస్థితి అలానే ఉంది. గత వైకాపా ప్రభుత్వంలో మరమ్మతులకు చర్యలు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు కేటాయించారు. బెర్రీ, హీరా, సహారా పరిశ్రమలు ఉండే రెండు రోడ్ల తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో మొదటి రహదారి పని పూర్తిస్థాయిలో కాలేదు. రెండో మార్గం ఎప్పుడు బాగు చేస్తారో తెలియని పరిస్థితి. వాస్తవానికి ప్రధాన రహదారులన్నీ పాడయ్యాయి. వాటికి ఇంకా నిధులు కేటాయించక పోవడంతో పెదవి విరుస్తున్నారు. ముడిసరకుతో భారీ వాహనాలు తిరుగుతున్న నేపథ్యంలో రహదారులు పాడవుతున్నాయి. పూర్తిస్థాయిలో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపామని, నిధులొచ్చాక ప్రారంభిస్తామని ఏపీఐఐసీ జోనల్ ప్రబంధకుడు మురళీ మోహనరావు 'న్యూస్‌టుడే'తో అన్నారు. గుత్తేదారుతో మరమ్మతు పనులు వేగవంతం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

దుకాణంలో దస్త్రాలు చూస్తున్న ఆర్డీవో దాట్ల కీర్తి

గంట్యాడ, న్యూస్‌టుడే: రైతులకు ఎరువులు, విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, అదనంగా అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తప్పవని విజయనగరం ఆర్డీవో దాట్ల కీర్తి హెచ్చరించారు. శుక్రవారం కొటారుబిల్లి కూడలిలోని దుకాణాలను తనిఖీ చేశారు. లాభాల కోసం రైతులకు అవసరం లేని ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు. తహసీల్దారు పి.నీలకంఠేశ్వరరెడ్డి, ఏవో బి.శ్యామ్‌కుమార్, రెవెన్యూ, మండల వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధురాలికి గాయాలు

రాజాం, న్యూస్‌టుడే: డోలపేట మారుతీనగర్ మూడో లైను కూడలిలో శుక్రవారం ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వృద్ధురాలు తాయారమ్మకు గాయాలయ్యాయి. వాహన చోదకుడు ఆపకుండా వెళ్లిపోవడంతో స్థానికులు వెంబడించి పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. బాధితురాలిని రాజాంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

గుర్ల, న్యూస్‌టుడే: తనను పెళ్లి చేసుకోవాలని బాలికను బెదిరించిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు గుర్ల ఎస్సై పి.నారాయణరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు చింతలపేటకు చెందిన జి.నితీశ్ కుమార్ మండలానికి చెందిన బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని కొన్ని రోజులుగా బెదిరిస్తున్నాడు. ఆమె విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం డీఎస్పీ రాఘవులు గ్రామాన్ని సందర్శించి కేసుకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని చీపురుపల్లి రహదారిలో ఉన్న ఓ దాబా వద్ద నిర్వహిస్తున్న జూద శిబిరంపై శుక్రవారం దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. వారి నుంచి రూ.1,420 నగదు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

55 మద్యం సీసాల స్వాధీనం

రాజాం, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యంసీసాలు తరలిస్తుండగా శుక్రవారం పట్టుకున్నట్లు సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. పొగిరి గ్రామానికి చెందిన బి.జనార్దన నుంచి 23, జి.సత్యనారాయణ నుంచి 22 సీసాలు స్వాధీనం చేసుకున్నామని, కేసులు నమోదు చేశామన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో రామ్మోహన్‌రావు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: వరినాట్లు జరుగుతున్న నేపథ్యంలో ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు అన్నారు. శుక్రవారం పెదమానాపురం సంతతోటలోని దుకాణాన్ని తనిఖీ చేసి, దస్త్రాలను పరిశీలించారు. అనంతరం రైతుల ఫిర్యాదు మేరకు గడసాం, పోరలి గ్రామాల మధ్య ఉన్న అయ్యప్ప చెరువు ఆక్రమణను పరిశీలించారు. తహసీల్దారు విజయభాస్కర్, ఏవో అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు. ❖ గరివిడి: గరివిడిలో ఎరువుల దుకాణాలను తహసీల్దారు బంగార్రాజు, ఏవో పి.ప్రసాదరావు తనిఖీ చేశారు. ఎరువుల ధరలను పట్టికతో ప్రదర్శించాలని యజమానులకు సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

మంజూరు పత్రాన్ని అందజేస్తున్న రామ్‌మల్లిక్‌నాయుడు

బొబ్బిలి, చీపురుపల్లి, న్యూస్‌టుడే: బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. బొబ్బిలి మండలం పక్కి గ్రామానికి చెందిన కల్యంపూడి రాముకు రూ.1,13,505, గర్భాపు జ్యోతికి రూ.98,751, ముత్తాయవలస గ్రామానికి చెందిన బొద్దల చిన సూర్యనారాయణకు రూ.75,804 అందజేశారు. ❖ చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.5,68,550 చెక్కులు తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు అందజేశారు. ఆర్.కామునాయుడు, డి.రామచంద్రుడు, పి.బలరాం తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే పేదల అభివృద్ధి

బాడంగి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బేబినాయన, బుడా అధ్యక్షుడు తెంటు లక్ష్మంనాయుడు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించారు. తెంటు రవిబాబు, ఎల్.సత్యం, త్రినాథ తదితరులు పాల్గొన్నారు. ❖ శనివారం తెంటువలసలో జరిగే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, బేబినాయన, తెంటు పాల్గొంటారని తెదేపా మండలాధ్యక్షుడు తెలిపారు.

రైతు సంక్షేమానికి పాటుపడండి

గరివిడి, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)లను రైతులకు చేరువ చేసి వారి అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడాలని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు చెప్పారు. కొత్తగా నియామకమైన చీపురుపల్లి, మెరకముడిదాం ఏఎంసీల ఛైర్మన్లు రేగాన రామారావు, తాడ్డి చంద్రశేఖర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి, సత్కరించి.. కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నేతలు పైల బలరాం, సారేపాక సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై దృష్టి

బొండపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మండలాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రభుత్వం సర్వే చేస్తోందని డీపీవో మల్లికార్జునరావు తెలిపారు. శుక్రవారం మరువాడ గ్రామాన్ని పరిశీలించిన ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచి డి.పార్వతి, ఈవోపీఆర్డీ రఘుపతిరావు, కార్యదర్శులు సత్యవతి, సింహాచలం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలు చేయించుకోవాలి

పసికందుతో తల్లి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లోని గర్భిణులు తమ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకోవాలని దత్తిరాజేరు పీహెచ్‌సీ వైద్యుడు వెంకటరమణ అన్నారు. శుక్రవారం రెండు గంటలపాటు కష్టపడి ఓ గర్భిణికి ప్రసవం చేసినట్లు చెప్పారు. మూడున్నర కిలోల బరువు ఉన్న మగబిడ్డ జన్మించాడని తెలిపారు. ప్రసవానికి పట్టణం వెళ్తే రూ.వేలు ఖర్చు అవుతుందన్నారు. ప్రాథమిక కేంద్రాల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్టాఫ్‌నర్సు జయంతి ఉన్నారు.

పక్కాగా ప్రణాళికల అమలు

అవగాహన కల్పిస్తున్న ఏపీఎం సులోచనాదేవి

గంట్యాడ, గజపతినగరం, వంగర, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి ప్రణాళిక కీలకమని, వాటి అమలు పక్కాగా జరగాలని వెలుగు ఏపీఎం సులోచనాదేవి అన్నారు. శుక్రవారం గంట్యాడ వెలుగు కార్యాలయంలో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. గ్రామ అవసరాలు గుర్తించి, ప్రాధాన్యత ప్రకారం అభివృద్ధి చేసుకోవాలన్నారు. సంపద సృష్టి, ఆదాయ వ్యయాలపై అవగాహన అవసరమన్నారు. పొదుపు మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీవోఏలు, గ్రామైక్య సంఘ అధ్యక్షులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. గజపతినగరం, వంగరలో ఏపీఎంలు నారాయణరావు, మంగమ్మ అవగాహన కల్పించారు.

విద్యా సామగ్రి పంపిణీ

మెంటాడ, న్యూస్‌టుడే: లిస్సీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెడ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో జీరికివలస గిరిజన గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, మ్యాట్‌లు శుక్రవారం పంపిణీ చేశారు. లోతుగెడ్డ, ఆంధ్ర పంచాయతీల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో సాయంత్రం సమయంలో గిరిజన బాలలకు ట్యూషన్ చెప్పేందుకు వాలంటీర్లను నియమించామని ఆ సంస్థ విద్యా వ్యవహారాల పథక సమన్వయకర్త శివకుమార్ తెలిపారు. సర్పంచి భీమరాజు, హెచ్‌ఎం శ్రీరామ్, గణపతి, సంస్థ సిబ్బంది లక్ష్మీగాయత్రి, నరేంద్ర, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుర ఆదాయం పెంచేందుకు కృషి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలక ఆదాయం పెంచేందుకు రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ రామలక్ష్మి అన్నారు. శుక్రవారం సిబ్బందితో సమీక్షించారు. పన్ను పరిధిలోకి రాని సముదాయాలను గుర్తించి తక్షణమే పన్ను విధించాలని కోరారు. ఖాళీ స్థలాలు, కుళాయి పన్నులను వసూలు చేయాలని సూచించారు.

ఖరీఫ్ సాగుపై శిక్షణ

మెరకముడిదాం: ఖరీఫ్‌లో సాగు చేసే వివిధ పంటలపై ఊటపల్లి, కొండలావేరు గ్రామాల్లోని రైతులకు జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏవో నిర్మల శిక్షణ ఇచ్చారు. వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ, ఎరువులు, పురుగు మందుల వాడకంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏవో శ్రావణతేజ పాల్గొన్నారు.

మట్టి విగ్రహం.. పర్యావరణ హితం

గరివిడి, న్యూస్‌టుడే: రానున్న వినాయక చవితి పండగను మట్టి విగ్రహాలతో జరుపుకోవాలని మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు.. మట్టి విగ్రహాలే ముద్దు నినాదంతో శుక్రవారం గరివిడి, చీపురుపల్లిలో అవగాహన కల్పించారు. మట్టి బొమ్మల తయారీ కేంద్రాలను సందర్శించి తయారీదారులను ప్రోత్సహించారు. భాజపా నేత ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి సామూహిక ఉగ్రరథ శాంతి

గరివిడి: ఉత్తరాంధ్ర ఆరామ ద్రావిడ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రాజాంలో ఈ నెల 19, 20వ తేదీల్లో సామూహిక ఉగ్రరథ శాంతి నామక షష్టిపూర్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సంఘం గౌరవాధ్యక్షుడు, గరివిడి సూర్యసదనం నిర్వాహకుడు వేమకోటి సూర్యనారాయణ శర్మ శుక్రవారం తెలిపారు. సర్వసభ్య సమావేశం, కార్యవర్గ నియామకం జరుగుతుందన్నారు.

(c) eenadu

విజయనగరం
● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

కూరగాయల ధరలు

రైతుబజార్లలో శుక్రవారం ధరలు (కిలో రూ.లో) ★ వంకాయలు: (తెల్లవి) 45, (లావువి) 35, (నల్లవి) 35 ★ టమాటా: (దేశవాళీ) 32 ★ బెండ: 32 ★ కాకర: 30 ★ బీర: 30 ★ క్యాబేజీ: 28 ★ పొట్ల చిక్కుడు: 28 ★ బరబాటీ: 32 ★ క్యారెట్: 44 ★ దొండ: 36 ★ బీట్‌రూట్: 36 ★ ఉల్లి: 23 ★ బంగాళదుంపలు: 20 ★ గోరుచిక్కుడు: 45 ★ క్యాప్సికం: 95 ★ పొటల్: 45 ★ బీన్స్: 90 ★ ఆగాకర: (హైబ్రిడ్) 90 ★ పందిరి చిక్కుడు: 60 – న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తెరపై ఈనాడు

★ ఎస్వీఎన్: జూనియర్ ★ శ్రీకృష్ణ: ది 100, జురాసిక్ వరల్డ్ రీబర్త్ ★ లీలామహల్: మై బేబీ ★ రంజనీ స్క్రీన్-1: జూనియర్ ★ శివరంజనీ స్క్రీన్-2: కొత్తపల్లిలో ఒకప్పుడు ★ హిమగిరి: కొత్తపల్లిలో ఒకప్పుడు ★ సప్తగిరి: ఏమాయ చేశావె, ఓ భామా.. అయ్యో రామ –న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఎండుతున్న నారుమడి.. రైతన్న కంటతడి!

కొత్తవలస సబ్ డివిజన్‌లో ఖరీఫ్ సాగుపై నీలినీడలు

న్యూస్‌టుడే, కొత్తవలస

వరుణుడు కరుణిస్తే తప్ప ఈ ఖరీఫ్ సీజన్‌లో కొత్తవలస వ్యవసాయ సబ్ డివిజన్‌లో వరి సాగయ్యే పరిస్థితి కనిపించడం లేదు. అవసరమైనప్పుడు వర్షాలు పడకపోవడంతో ఇంతవరకు నారు పూర్తిస్థాయిలో వేయలేదు. వేసిన నార్లు వేసవికి మించిన ఎండలతో ఎండిపోతున్నాయి. బోరుబావులు, నూతుల నుంచి నీరుతోడి నార్లు సంరక్షించుకోడానికి నానా యాతన పడుతున్నారు.

దేవాడలో నీరుతోడి పైపుతో నారుమడిని కాపాడుకునే ప్రయత్నం

మండలాల వారీగా పరిస్థితి ఇదీ (హెక్టార్లలో)

మండలం	సాధారణం	నారు వేసింది
శృంగవరపుకోట	3,991	197
వేపాడ	3,546	190
లక్కవరపుకోట	3,604	210
జామి	5,322	220
కొత్తవలస	890	35
మొత్తం	17,353	852

206 హెక్టార్లలోనే నాట్లు

వ్యవసాయశాఖ అంచనా ప్రకారం సబ్ డివిజన్‌లో 17,353 హెక్టార్లలో వరి సాగవుతోంది. ఇంతవరకు 852 హెక్టార్ల విస్తీర్ణంలో నారు మడులు వేశారు. 206 హెక్టార్లలో నాట్లు పడ్డాయి. ఇందులో 30 హెక్టార్లలో యంత్రాల ద్వారా, అయిదు హెక్టార్లలో డ్రిల్ సీడర్‌తో, 77 హెక్టార్లలో డ్రమ్ము సీడర్, 58 హెక్టార్లలో వెద పద్ధతిలో వేశారు. అన్ ఇరిగేటెడ్ కింద వరి సాగు సాధారణ విస్తీర్ణం 133 హెక్టార్లు ఉండగా ఈసారి ఇప్పటికి 322 హెక్టార్లలో వెద పద్ధతిలో వరి వేశారు. మే నుంచి జులై 16 వరకు సబ్ డివిజన్‌లో 1590.6 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 2436.8 మి.మీ. కురిసింది. సాధారణం కన్నా ఎక్కువగానే వర్షపాతం నమోదైనా వరి సాగుకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదు.

సాగుకు ఉపకరించని వర్షాలు

వర్షపాతం ఎక్కువగా నమోదైనా నారు మడులకు, వరి సాగుకు ఉపయోగపడే పరిస్థితి లేదు. వర్షాలు, చెరువుల్లో నీరు చూసుకుని రైతులు సాగుకు ఉపక్రమించాలి. నారుమడులు బాగా ఎండిపోతున్నట్లు ఉంటే 19.19.19 ఎరువును లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి.

-బి.భానులత, ఏడీఏ, కొత్తవలస

శరణు శాకంబరీ

ముత్యాలమ్మ అలంకరణ

కనకదుర్గమ్మకు ఆషాఢం సారె

జామి మండలం అలమండలోని ముత్యాలమ్మను, ఎల్.కోటలో భద్రమహంకాళమ్మను శాకంబరీదేవిగా అలంకరించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు చేశారు. గోపాలపురంలో కనకదుర్గమ్మకు, జామి కన్యకాపరమేశ్వరి ఆలయంలోని వాసవీమాతకు ఆషాఢ సారె సమర్పించారు. –న్యూస్‌టుడే, జామి, లక్కవరపుకోట, భోగాపురం

తోటలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

కనకదుర్గమ్మ

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలం దేవాడ-ముసిరాం గ్రామాలకు మధ్య మామిడితోటలోని దుర్గమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ధర్మకర్త, దుర్గమ్మ ఉపాసకులు వెంకటరావు తెలిపారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం విడుదల చేశారు. మొదటి శుక్రవారం నుంచి 4వ శుక్రవారం వరకు దుర్గమ్మ లక్ష్మీదేవి రూపంలో ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తారన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

చేపల విడిచిపెడుతున్న డీఎంహెచ్‌వో జీవనరాణి, సిబ్బంది

విజయనగరం గ్రామీణం, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: వర్షాలు కురుస్తున్నందున వైద్యారోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎస్.జీవనరాణి ఆదేశించారు. డెంగీ, మలేరియా దోమలు వ్యాపించకుండా ఉండటానికి శుక్రవారం విజయనగరం మండలం దుప్పాడ చెరువులో గంబూషియా చేపలను విడిచిపెట్టారు. జిల్లాలో 15 పీహెచ్‌సీల పరిధిలోని చెరువుల్లో లక్ష గంబూషియా చేపలను విడిచిపెడుతున్నట్లు చెప్పారు. జిల్లా మలేరియా నివారణ అధికారి వై.మణి, వైద్యాధికారి అఖిల పాల్గొన్నారు. ★ నెల్లిమర్ల మండలం కొండవెలగాడ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో జీవనరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ పరీక్షలు పెంచాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం క్షయ రోగులకు ఫుడ్ బాస్కెట్లను అందజేశారు. వైద్యాధికారి శిరీష, సిబ్బంది, సీసీ రాజు, అనిల్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం -80089 02900
విజయనగరం గ్రామీణం -80085 74317
ఎస్.కోట -8008574326
భోగాపురం -70959 54646

? పూసపాటిరేగ బూడివీధిలో తాగునీటి సమస్య ఉంది. - స్థానికులు, పూసపాటిరేగ ● సమస్య మా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు చేపడతాం. - డీఈ, వెంకటరావు –న్యూస్‌టుడే, పూసపాటిరేగ

? తూడెంలో ట్రీస్ సమస్యతో లోవోల్టేజీతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. - స్థానికులు, తూడెం ● పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాం. - వలీ, విద్యుత్‌శాఖ ఏఈ, - న్యూస్‌టుడే, భోగాపురం

? హనుమాన్‌నగర్, వైఎస్సార్ కాలనీ వెళ్లే దారిలో వీధి దీపాలు వెలగడం లేదు. - రమేష్, మురళి ● అక్కడ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - ప్రవంతి, ఏఈ, నగర పాలక సంస్థ - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

హమ్మయ్య గండం తప్పింది

నగరంలోని బొండివీధిలోని ప్రాంతంలో విద్యుత్తు తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను ఎట్టకేలకు విద్యుత్తు శాఖ సిబ్బంది తొలగించారు. ఇక్కడి సమస్యను స్థానికులు 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. దీన్ని ఈఈ పి.త్రినాథరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

వెలుగులొచ్చాయ్..

స్పందనకు వందనం

నగరంలోని అంబేడ్కర్ కాలనీ, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. మేమున్నాం.. మీకు తోడుగానకు స్థానికులు సమస్యను తెలియజేశారు. దీన్ని ఏఈ ప్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

వసతి గృహం శిథిలం.. పట్టించుకుంటే పదిలం

భోగాపురంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది. అక్కడి విద్యార్థులను జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ తరగతి గదుల్లో వసతికల్పిస్తున్నారు. వసతి గృహాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. మరమ్మతులు చేపట్టి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇంజినీరింగ్ జేఈ గణేష్‌ను వివరణ కోరగా.. జడ్పీ నిధుల నుంచి రూ.5.75 లక్షలు వసతి గృహాల మరమ్మతులకు మంజూరయ్యాయని, త్వరలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, భోగాపురం

గుంతలు పూడ్చేదెప్పుడో!

నగరంలో వర్షాలు పడుతుండటంతో పలు చోట్ల ఉన్న గుంతల కారణంగా వాహన చోదకులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరు చేరి గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల బీటీ, సీసీ రోడ్ల గుంతలు పూడ్చినా మళ్లీ యథాస్థితికి చేరాయి. గాంధీ పార్కు, దాసన్నపేట రోడ్డులో ఇదే పరిస్థితి. సినిమా హాళ్లు, పార్కులు, నాలుగు కూడళ్ల రోడ్డు ఉన్నాయి. ఈ రోడ్డును మూడేళ్ల క్రితం రూ.35 లక్షలతో నిర్మించారు. అంతలోనే గోతులతో నిండింది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పి.నల్లనయ్య తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

న్యాయస్థాన భవనంలో వైద్య శిబిరం

న్యాయవార్త విభాగం, న్యూస్‌టుడే: న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మహేంద్ర ఆసుపత్రి సహకారంతో జిల్లా న్యాయస్థాన భవనంలో న్యాయవాదులకు శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 250 మంది న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మధుమేహం, బీపీ, గుండె పరీక్షలు చేయించుకున్నారు. మాక్సివిజన్ వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 100 మంది మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది క్యాన్సర్ స్క్రీన్ పరీక్షలు చేయించుకున్నారు. 16 మంది న్యాయవాదులు, సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమం అనంతరం డా.మహేంద్రగిరిని జిల్లా న్యాయమూర్తి ఎం.బబిత సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రశాంతి, సుభద్ర, ఏవో పైడి నాయుడు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రవిబాబు పాల్గొన్నారు.

డా.మహేంద్రగిరిని సత్కరిస్తున్న జిల్లా న్యాయమూర్తి

పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ జీవో 57ను అనుసరించి అర్హత కలిగిన ఉద్యోగి, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ సూర రవికుమార్, కాళీ విశ్వనాథం డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 16 రాష్ట్రాల్లో 2004 ముందు నోటిఫై అయిన పోస్టులకు జీవో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శులు జి.నారాయణరావు, సింహాచలం, చక్రధర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అంబేడ్కర్‌కు వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమానికి ఫ్యాప్టో ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈశ్వరరావు, విజయగౌరి, డి.శ్రీనివాసరావు, జోగినాయుడు మద్దతు తెలిపారు.

ఏఎంసీల సేవలు మరింత విస్తృతం కావాలి

పతివాడను సన్మానిస్తున్న గాయత్రి, నాయకులు

అశోక్ గజపతిరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తూ..

పూసపాటిరేగ, నెల్లిమర్ల, విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని రైతులకు ఏఎంసీల ద్వారా మెరుగైన సేవలు అందించాలని నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గేదెల గాయత్రిని మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు సూచించారు. శుక్రవారం మండలంలోని చల్లవానితోటలోని ఆయన స్వగృహంలో గాయత్రి, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాతో సన్మానించారు. భోగాపురంలోని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, ఎమ్మెల్యే నాగమాధవిని కలిశారు. ★ గోవా గవర్నర్‌గా నియమితులైన కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును శుక్రవారం కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సువ్వాడ రవిశేఖర్, కడగల ఆనంద్‌కుమార్, గేదెల రాజారావు, అవనాపు సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య లోపం.. ప్రజారోగ్య భంగం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే

నెల్లిమర్ల మండలంలో సతివాడ గ్రామంలో పారిశుద్ధ్య లోపం తీవ్రంగా వేధిస్తోంది. నిత్యం ప్రజారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రణస్థలం వెళ్లే ప్రధాన మార్గానికి ఇరువైపులా చెత్తతో నిండిపోయింది. దోమలు విజృంభిస్తున్నాయి. కోరాడవీధిలో మురుగు నీరు నిల్వ ఉంటోంది. మరమ్మతులకు గురైన కాలువ స్థానంలో కొత్తది నిర్మించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఎస్సీకాలనీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామంలోని యాతవీధి, జంగాలపేట, మొయిన్ రోడ్డు ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేసేందుకు ఇంటింటా కుళాయిలు లేకుండా పోయాయి. దీని వల్ల నిత్యం తాగు నీటికి ఇక్కట్లు తప్పడం లేదు. ఈ మూడు ప్రాంతాల్లో కుళాయిలు లేకపోవడంతో చేతి బోర్లను ఆశ్రయిస్తున్నారు. కుళాయిలున్నా వాటికి

ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త

★ గ్రామం: **సతివాడ**
★ వార్డులు: **12**
★ జనాభా: **5112**
★ ఓటర్లు: **2670**
★ అవాసాలు: **ముల్లుపేట, ఎంబేరయ్యగుళ్లు**

సతివాడ పంచాయతీలో ఇబ్బందులు

వాల్వులు లేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. మురుగు కాలువల్లోని పైపులైన్లు తొలగించాలని డిమాండు చేస్తున్నారు.

పట్టాలు ఇచ్చారు..స్థలాన్ని మరిచారు..!

గత వైకాపా ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీ స్థలాలను 30 మంది లబ్ధిదారులకు మంజూరు చేశారు. వీటిలో 10 మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు చేపట్టారు. మిగతా వారు కూడా నిర్మాణాలకు సిద్ధమైన సమయంలో అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వం అటవీశాఖ భూముల్లో పట్టాలు మంజూరు చేసిందని అధికారులు లబ్ధిదారులకు తెలిపారు.

చర్యలు చేపడతాం

గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం లేకుండా నిర్వహణకు చర్యలు చేపడతాం. తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు దృష్టిసారిస్తాం. నూతనంగా కాలువలు, సీసీ రహదారులు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. – కె.రామకృష్ణరాజు, ఎంపీడీవో, నెల్లిమర్ల

'అక్షరాంధ్ర'తో అభివృద్ధికి అడుగులు

ఈనాడు, విజయనగరం: అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో వంద శాతం అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని కలెక్టర్ అంబేడ్కర్ అధికారులను ఆదేశించారు. తన కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఉల్లాస్‌లో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని దశల వారీగా నిర్వహించి జిల్లా ప్రజలను అక్షరాస్యులను చేయాలని సూచించారు. తొలి విడత లక్షన్నర మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ నెల 26లోగా నిరక్షరాస్యుల జాబితాలు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో వయోజన విద్య డీడీ ఎస్.సుబ్రహ్మణ్యవర్మ, జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ కె.సావిత్రి, డీఈవో మాణిక్యం నాయుడు, ఐసీడీఎస్ పీడీ విమలారాణి, డ్వామా పీడీ శారదాదేవి, జీఎస్‌డబ్ల్యూవో జిల్లా సమన్వయకర్త రోజారాణి పాల్గొన్నారు.

శక్తి బృందాలతో మహిళలకు రక్షణ

నెల్లిమర్ల: మండలంలో శక్తి బృందాల ద్వారా మహిళలకు మరింత రక్షణ కలుగుతుందని ఎస్సై బి.గణేష్ పేర్కొన్నారు. శుక్రవారం సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. అనంతరం వారిచే ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన

శృంగవరపుకోట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు ఆధ్యక్షతన జరిగిన సదస్సులో ఎక్సైజ్ ఎస్సై దస్తగిరి మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై చట్టపరమైన చర్యలను తెలియజేశారు.

21న అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

కొత్తవలస: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ఒక్క యాప్ మాత్రమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతూ 21న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఆందోళనకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం (సిటు) నిర్ణయించిందని జిల్లా కమిటీ సభ్యురాలు తులసి తెలిపారు.

'జిందాల్ చుట్టూ పోలీసు పాలన'

శృంగవరపుకోట: జిందాల్ భూముల చుట్టూ పోలీసుల పాలన నడుస్తోందంటూ సీపీఎం నాయకుడు చల్లా జగన్ ఆరోపించారు. నిర్వాసితులను జాతీయరహదారి ఎక్కకుండా కట్టడి చేస్తున్న పోలీసులు ఎంఎస్ఎంఈ కట్టాలంటూ జిందాల్ కార్యాలయం చుట్టూ చేరిన వారికి రాచ మర్యాదలు చేస్తున్నారని ఆరోపించారు.

సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, తెదేపా శ్రేణులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడం, ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి ఆర్థిక పరిపుష్టి కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శుక్రవారం గంగుబూడి, దాసుళ్లపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తవలస మార్కెట్ కమిటీ ఛైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకురావడానికి కార్యాచరణతో పనిచేస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శుక్రవారం దాసుళ్లపాలెంలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఇ.శ్యామలత, పాఠశాల కమిటీ ఛైర్మన్ ముచ్చకర్ల రాము కలిసి పాఠశాలల్లో 30 మంది విద్యార్థులకు దుస్తులు, ముచ్చకర్ల పవన్‌కుమార్ 30 మందికి తెలుపు రంగు బూట్లు, సర్పంచి ముమ్మన ధనలక్ష్మి రూ.6 వేలు నగదు ఇచ్చారు. వీటిని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల్లో ఉత్తీర్ణత పెంచడానికి శ్రద్ధ తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

సైకిళ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డి కంచేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకునేందుకు దూర ప్రాంతాల నుంచి నడిచి వస్తున్న పదో తరగతి విద్యార్థులను గుర్తించి శుక్రవారం జిల్లా కేంద్రంలోని థెరెసా క్లబ్ అందజేసిన 10 సైకిళ్లను ఎమ్మెల్యే లోకం నాగమాధవి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజూ కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భవిష్యత్తుకు ఇవి దోహదపడతాయన్నారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాల్సిన అవసరముందని తెలిపారు.

'హామీల అమలులో విఫలం'

విజయనగరం పట్టణం, జామి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి విమర్శించారు. వైకాపా డివిజన్ పర్యటనలో భాగంగా శుక్రవారం రెండో డివిజన్ ఫూల్‌బాగ్ కాలనీలో మేయరు వెంపడాపు విజయలక్ష్మీ, డిప్యూటీ మేయరు కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడరు రాజేష్, కార్పొరేటరు బండారు ఆనంద్, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వీఎస్ ప్రసాద్ తదితరులతో కలిసి పర్యటించారు. ★ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించాలని గజపతినగరం, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. జామిలో వైకాపా మండల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు గొర్లె రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అల్లు అవినాష్, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జడ్పీటీసీ సభ్యురాలు గొర్లె సరయు, వైకాపా నాయకులు పి.సంజీవి, వైకాపా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మంచి చోదకులుగా పేరు తెచ్చుకోవాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సమర్థమైన డ్రైవింగ్‌తో భవిష్యత్తులో మంచి చోదకులుగా పేరు తెచ్చుకోవాలని ఆర్టీసీ డీపీటీవో వరలక్ష్మి అన్నారు. శుక్రవారం 22వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిపో ప్రబంధకుడు జె.శ్రీనివాసరావు, శిక్షకుడు డీఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారం

వినతులు స్వీకరిస్తున్న మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

భోగాపురం, న్యూస్‌టుడే: ఏళ్లుగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పోలిపల్లిలోని ఆయన స్వగృహంలో ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు. తాగునీరు, విద్యుత్తు, రీసర్వే సమస్యలు, రోడ్ల మరమ్మతుల గురించి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నిర్ణీత సమయంలో పరిష్కరిస్తానని అర్జీదారులకు హామీ ఇచ్చారు. నెల్లిమర్ల మండల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి అవసరం

మరిపి విద్యాసాగర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై ఉద్యమించాలని డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెలలోనే పార్టీ మండల, పట్టణ కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఆయన డిమాండు చేశారు.

బకాయిలు చెల్లించే వరకు నిరసన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల బకాయిలు చెల్లించే వరకు నిరసన దీక్షలు విరమించుకునే ప్రసక్తి లేదని సిటు జిల్లా కార్యదర్శి కాకి సురేష్, వ్య.కా.సం. జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు తెగేసి చెప్పారు. శిబిరం వద్దకు శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వచ్చి చర్చించి ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగానే వేతనాలు అందజేస్తామన్నారు. ఆయన మాటలకు ఎవరూ స్పందించలేదు. సిటు జిల్లా కార్యదర్శి కాకి సురేష్, మండల అధ్యక్షుడు తరిణి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు, సిటు నాయకులతో చర్చిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో కుమార్

శ్మశానవాటికలో షెడ్డు తొలగింపుపై దర్యాప్తు

గ్రామస్థులను విచారిస్తున్న ఎంపీడీవో రాధిక

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని కొవ్వాడ అగ్రహారం శ్మశానవాటికలో షెడ్డు తొలగింపుపై స్థానిక నాయకులు చందక హరిబాబు, సామంతుల సోంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎంపీడీవో మంతెన రాధిక, ఈవోపీఆర్డీ జ్ఞానేశ్వరరావు విచారణ జరిపారు. వాస్తుకు విరుద్ధంగా ఉండటంతో పాటు శిథిలావస్థకు చేరడంతో తామే షెడ్డును తొలగించామని, సర్పంచికి సంబంధం లేదని గ్రామస్థులు స్పష్టం చేశారు. సర్పంచి కోట్ల రఘు మాట్లాడుతూ ఫిర్యాదుదారులు ఎక్కడ షెడ్డు నిర్మించమంటే అక్కడ నిర్మిస్తానని తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీ నెల్లిమర్ల ప్రాంతంలో విత్తనాలు, ఎరువులు దుకాణాల్లో శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. శ్రీనివాస్ ట్రేడర్స్ దుకాణంలో పురుగు మందులు, విత్తనాలు, ఎరువుల దస్త్రాలను పరిశీలించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ టి.అప్పలనాయుడు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలన్నారు. కల్తీ ఎరువులు, విత్తనాల అమ్మకాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పలాస ఏడీఏ ఎం.రమణరావు, ఏవో శ్రీలక్ష్మి, ఏఈవో ఎం.నాగరాజు, బి.రమేష్ పాల్గొన్నారు.

ఎరువుల బస్తాలు పరిశీలిస్తున్న విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు

నిధుల దుర్వినియోగంపై విచారణ

పంచాయతీ కార్యాలయంలో విచారణ చేస్తున్న డీఎల్‌పీవో శిరీషరాణి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కొండవెలగాడ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీవో శిరీషరాణి శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామస్థుడు చల్లా రాము ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చేసిన ఫిర్యాదులో 2013-23 మధ్య సర్పంచి బంగారమ్మ, పంచాయతీ కార్యదర్శి రమణ నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. దస్త్రాలను పరిశీలించి, నకళ్లను సిద్ధం చేయాలని ఈవోపీఆర్డీకి ఆదేశాలు జారీ చేశారు. ఈవోపీఆర్డీ శంకర్ జగన్నాథం, పంచాయతీ కార్యదర్శి సీహెచ్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ తరలిస్తే ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న తమ్మినేని సూర్యనారాయణ

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: పాత మహారాజ ఆసుపత్రి వద్ద ఉన్న రైతు బజార్‌ను తరలించి, రైతులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్బీజీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

క్రీడాకారులకు అభినందనలు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో జిల్లాకు చెందిన బాక్సర్లు ప్రతిభతో సత్తా చాటారు. వీరు ఒక స్వర్ణం, రెండు రజతాలు, అయిదు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. వీరిలో బి.సచిన్ నోయిడాలో జరగనున్న జాతీయ పోటీల్లో ఆడనున్నాడు. ఈ సందర్భంగా బాక్సర్లను ఎమ్మెల్యే అదితి బంగ్లాలో అభినందించారు.

(c) eenadu

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే

జిల్లాలో దేవాదాయ భూములపై నిఘా లేకపోవడంతో విలువైన భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. మరికొన్ని వివాదాల్లో చిక్కుకున్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలోని 35 సంస్థలకు చెందిన ఆలయాలు, సత్రాలకు పూర్వం దాతలిచ్చిన భూమి చుట్టూ అక్రమార్కులు వాలిపోయి రూ.కోట్ల విలువైన స్థలాలను ఆక్రమించేశారు. వాటిపై స్థానికులు మీకోసంలో ఫిర్యాదు చేసినా కొంతమంది అధికారులు తూతూ మంత్రంగా పరిశీలన చేసి వదిలేస్తున్నారు. వాటిని చట్టపరంగా స్వాధీనం చేసుకోవాల్సి ఉన్నా వెనకడుగు వేస్తున్నారు.

స్వాధీనమేదీ

✴ తణుకు మండలం నాగేశ్వర స్వామి 28.34, ఇరగవరం తాటకేశ్వర, మల్లేశ్వరస్వామివి 42.70, అత్తిలికి చెందిన సిద్దేశ్వర స్వామి ఆలయాలకు చెందినవి 0.39 ఎకరాలు, తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లిలోని వీరేశ్వరస్వామివి 23.16, తాళ్లముదునూరుపాడులోని బాల వెంకటేశ్వర స్వామి ఆలయానివి 15.09 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి.

✴ భీమవరంలోని భీమేశ్వర స్వామి ఆలయానివి 0.90, కాళ్లలోని జనార్దనస్వామి 13.50, సోమేశ్వరస్వామి 13.10, వీరవాసరం వీరేశ్వరస్వామి విశ్వేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానివి 0.18, వేణుగోపాల, సీతారామ ఆలయానివి 4.07, ఆకివీడు మండలంలో మల్లేశ్వరస్వామి ఆలయానివి 6.57 ఎకరాలు కబ్జా చెరలో ఉన్నాయి.

స్వామీ... అడ్డుకోరేమీ?

- ✧ ఫిర్యాదులొస్తున్నా స్పందించని యంత్రాంగం
- ✧ ఆలయ భూముల అన్యాక్రాంతంపై ఉదాసీనం

- ✪ జిల్లాలో ఆలయాలు 990
- ✪ మొత్తం భూములు 9,632.68 ఎకరాలు
- ✪ ఆక్రమణకు గురైనవి 250
- ✪ ఏడాదిగా పీజీఆర్‌ఎస్‌లో అందిన ఫిర్యాదులు 85

నోటీసులతో సరి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ర్యాండమ్ విధానంలో ఆడిటింగ్ చేయగా 70.15 శాతం దేవాదాయ శాఖలో సమస్యలు పరిష్కారం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోనూ దాదాపు అదే పరిస్థితి నెలకొంది. గతేడాదిగా మీకోసంలో దేవాదాయ శాఖకు చెందినవి 85 సమస్యలు వచ్చాయి. వాటిలో చాలా వరకు అధికారులు పరిశీలన చేసి నోటీసులిస్తున్నారు గాని భూముల స్వాధీనానికి చర్యలు చేపట్టడం లేదు.



ఏళ్ల తరబడి కబ్జా చెరలో..

ఆచంట మండలం సోమేశ్వరస్వామి ఆలయానివి 0.24, పోడూరు మండలం వేదాంగి చౌల్ట్రివి 0.27 ఎకరాలు, ఉమా అగస్త్యేశ్వర దేవాలయానివి 1.33, పెనుగొండ మండలంలో నాగేశ్వర మహిషాసురమర్దిని, వాసవీ కన్యకాపరమేశ్వరి, జనార్దనస్వామి ఆలయానివి 48.59 ఎకరాలు, చెరుకువాడ గ్రామానికి చెందిన చెన్నకేశవస్వామి, వీరేశ్వరస్వామి దేవాలయానివి 29.51, సిద్ధాంతంలోని నందీశ్వరస్వామి 1.39, పెనుమంట్ర మండలం పొలమూరు మార్కండేయ స్వామి 0.12, అత్తిలిలోని ఉమా వాసుకి రవి సోమేశ్వరస్వామి ఆలయానివి 14.35 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు అధికారులు గుర్తించి, అందులో కొందరికి నోటీసులు జారీ చేశారు. ఇవి కాకుండా పలు మండలాల్లో ప్రధాన ఆలయాలు, సత్రాల భూములు సైతం ఏళ్ల తరబడి ఆక్రమణల చెరలో మగ్గిపోతున్నాయి. ఆయా భూముల ఆక్రమణదారులకు నోటీసులిచ్చి చేతులు దులుపుకొంటున్నారు.

✦ జిల్లాలోని ఆలయ భూములపై మరింత పర్యవేక్షణ పెంచాం. ఏపీ ఎండోమెంట్ ట్రైబ్యునల్‌లో కేసులు వేస్తున్నాం. చాలా చోట్ల స్వాధీనం చేసుకున్నాం. మిగిలిన వాటిపై దృష్టి సారించాం. - **వి.హరిసూర్య ప్రకాశ్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి**

వర్మీ కంపోస్టుకు మార్కెటింగ్

సిద్దాపురం (ఆకివీడు), న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం ఆమె ఆకివీడు మండలం సిద్దాపురంలో డ్వాక్రా మహిళా ఆధ్వర్యంలో జిల్లాలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన గుర్రపుడెక్కతో వర్మీ కంపోస్టు ఎరువు తయారీ యూనిట్‌ను పరిశీలించారు. తయారీ విధానం, ఖర్చు, ఎన్ని రోజులకు ఎంత ఎరువు తయారీ అవుతుంది తదితర వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మీకంపోస్టు ఎరువుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. దీనికి మార్కెట్ వసతి కల్పిస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు. యూనిట్ల ఏర్పాటు, తయారీకి ప్రభుత్వ ప్రోత్సాహం గురించి వివరించారు. డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, సర్పంచి చిట్టిబాబు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బొర్రా సుజాత, ఏపీఎం శేషవేణి పాల్గొన్నారు.

సిద్దాపురంలో ఎరువును పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం

భీమవరం కలెక్టరేట్, వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్య నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా జిల్లా అంతటా మూడో శనివారం ప్లాస్టిక్ నిర్మూలనకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ, వార్డు, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కార్యక్రమ నిర్వహణకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

నేడు ప్రత్యేక కార్యక్రమాలు.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామ్‌నాథ్‌రెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కు: మంత్రి

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే స్థానికంగా ఆ ప్రాంతం ఉత్తమ ప్రగతి సాధిస్తుందని చెప్పారు. తణుకు మండలంలో రూ.1.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాధాకృష్ణతో కలిసి పాల్గొన్నారు. అనంతరం 'సుపరిపాలనలో తొలిఅడుగు'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో దాదాపు 25 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటు దిశగా రాధాకృష్ణ కృషి చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి భరత్ నేతృత్వంలో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. అంతకుముందు రూ.1.02 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే వేల్పూరు నుంచి మండపాక పంచాయతీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.35 లక్షలతో నిర్మించిన రోడ్డును రాధాకృష్ణతో కలిసి మంత్రి ప్రారంభించారు. భరత్, రాధాకృష్ణలకు వేల్పూరులో ఘన స్వాగతం లభించింది.

వేల్పూరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న భరత్, రాధాకృష్ణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

భవ్య దశ.. నవ్య దిశ

దాతల చేయూతతో భీమవరానికి శోభ

జిల్లా కేంద్రం సుందరీకరణ దిశగా అడుగులు వేస్తోంది. 'భవ్య భీమవరం' పేరిట పట్టణంలోని ముఖ్యకూడళ్లు, ప్రధాన ప్రాంతాలు, పార్కుల అభివృద్ధికి కలెక్టర్ చదలవాడ నాగరాణి శ్రీకారం చుట్టారు. ఇందులో కొందరు దాతలు తలో చేయి వేస్తున్నారు. ఆగస్టు 15నాటికి భీమవరం రూపురేఖలు మార్చేలా చకచకా పనులు చేస్తున్నారు. కాస్మోపాలిటన్ క్లబ్ సమీపంలోని వంశీకృష్ణా నగర్‌లో పార్కు ఏర్పాటు చేస్తున్నారు. క్లబ్ సౌజన్యంతో ప్రెసిడెంట్ అల్లూరి పద్మరాజు రూ.కోటితో అధునాతనంగా తీర్చిదిద్దేలా పనులు ప్రారంభించారు.

✪ అడ్డవంతెన నుంచి చినఅమిరం కూడలి వరకు రహదారి విభాజకంలో అధునాతన విద్యుద్దీపాలంకరణ పనులను ఎస్ఆర్‌కేఆర్ విద్యాసంస్థలు చేస్తున్నాయి. ఇందుకు రూ.15 లక్షలు అవసరమవుతుంది.

✪ హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆదిత్య కళావేదిక పార్కులో మౌలిక వసతులను జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సామంతపూడి శ్రీరామరాజు సౌజన్యంతో సమకూరుస్తున్నారు. ఇప్పటికే రూ.19 లక్షలు ఖర్చు చేశారు. ఇంకా రూ.20 లక్షలు అవసరం కావడంతో హౌసింగ్‌బోర్డు కాలనీ అసోసియేషన్ రూ.5 లక్షలు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రూ.10 లక్షలు, పురపాలక సంఘం రూ.5 లక్షలు ఇవ్వనున్నాయి.

35వ వార్డులోని పార్కులో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు

✪ ఏఎస్ఆర్‌నగర్‌లోని మంచినీటి సర్వీసు రిజర్వాయరు పార్కులో అవసరమైన మౌలిక వసతులను ఏఎస్ఆర్ సేవా సమితి, దాతల సౌజన్యంతో కల్పిస్తున్నారు. ఇక్కడ రూ.22 లక్షలతో వ్యాయామ, చిన్నారులకు ఆట వస్తువులను పురపాలక సంఘం ఏర్పాటు చేస్తోంది. మరో రూ.10 లక్షలను దాతలు సమకూర్చారు.

✪ దశాబ్దానికి పూర్వం నిర్మించిన భీమవరం పాత బస్టాండ్ కొత్తరూపు సంతరించుకోనుంది. ఇక్కడ కాంప్లెక్స్ పునర్నిర్మాణానికి రామభద్రరాజు ట్రస్ట్ అధ్యక్షుడు చేకూరి రామభద్రరాజు రూ.20 లక్షలకు పైగా నిధులు వెచ్చిస్తున్నారు.

అభివృద్ధి, ఆహ్లాదానికి నమూనా

పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాం. ఇందుకు దాతలు తమవంతు సాయం అందిస్తున్నారు. పట్టణంలో జాతీయ జెండా స్తూపం, మహనీయుల విగ్రహాలు, వారి చరిత్రలు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేస్తాం. - **పులపర్తి రామాంజనేయులు, ఎమ్మెల్యే, భీమవరం**

ఈ పనులు చకచకా

ప్రకాశం చౌక్, అంబేడ్కర్ కూడళ్లు మరింత విస్తరిస్తున్నారు. యనమదుర్రు కాలువ గట్టును వెడల్పు చేస్తున్నారు. చినఅమిరంలో భీమవరం హాస్పిటల్స్ సౌజన్యంతో బస్టాండ్ నిర్మిస్తున్నారు. ఎడ్వర్డ్ ట్యాంకులో పిల్లల కోసం బోటుషికారు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు టెండరు పిలిచినట్లు కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలో స్వాగత ద్వారాలు, దాతల సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలు, ఫౌంటెన్‌లు ఇప్పటికే ఆకర్షిస్తున్నాయి. రెండో పట్టణంలోని అల్లూరి స్మృతివనంలో ఉన్న అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం పర్యాటకులను ఆకర్షిస్తోంది. డాక్టర్ బీవీ రాజు మార్గ్‌లోని విగ్రహాలు, అందమైన భీమవరం బోర్డులు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి.

దయ గల తల్లి.. దానేశ్వరి!

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆషాఢమాసం సందర్భంగా ఆకివీడు మాదివాడలోని దానేశ్వరి అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరిగా శుక్రవారం అలంకరించి విశేష పూజలు చేశారు. మాదివాడ ప్రాంతానికి చెందిన మహిళలు మేళతాళాలతో ప్రదర్శనగా ఆలయానికి వివిధ రకాల పిండి వంటలు, పండ్లు, చీర, గాజులతో తరలివచ్చి సారెను సమర్పించారు.

అన్నదానమా... అమ్మా అనాల్సిందే!

ఆషాఢ మాసం సందర్భంగా భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. దర్శనం అనంతరం అన్నప్రసాదం స్వీకరించడానికి టోకెన్ల కోసం ఎండలో బారులు తీరాల్సిన పరిస్థితి. గతంలో గణపతి ఆలయం వెనుక రేకుల షెడ్డు ఉండేది. అందులో నిలబడి టోకెన్లు తీసుకునేవారు. దానిని తొలగించి క్లాత్ పందిరి వేసి ఫ్యాన్లు, బల్లలు వేశారు. సుమారు రెండు నెలల క్రితం క్లాత్ చిరిగిపోవడంతో పందిరి తీసివేశారు. అప్పటి నుంచి భక్తులు ఎండలో ప్రసాదం టోకెన్ల కోసం ఎదురు చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

22 నుంచి తపాలా శాఖలో 2.0 సేవలు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: తపాలా శాఖ సేవలు ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఈ నెల 22 నుంచి అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ప్రారంభిస్తున్నట్లు భీమవరం డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె.హరికృష్ణప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ కారణంగా 21న ఎటువంటి లావాదేవీలు జరగవని పేర్కొన్నారు.

ఇలాగే వదిలేస్తాం.. అయితే ముంచేస్తాం

ఇది పచ్చిక మైదానం అనుకుంటే మీరు పొరబడినట్లే. ఎందుకంటే ఇది జిల్లాలో అత్యంత కీలకమైన యనమదుర్రు డ్రెయిన్. భీమవరం పట్టణ పరిధిలో ఇలా తూడు, గుర్రపు డెక్క కలిసి మేట వేసింది. దీని వల్ల గత మూడేళ్లుగా అధిక వర్షాలు, వరదల సమయంలో కాలువలో నీటి ప్రవాహం కిందకు వెళ్లనివ్వకుండా పలు ప్రాంతాలను రోజుల తరబడి ముంచేస్తున్నాయి. ఆ సమయంలో అధికారులు ఆయా ప్రాంతాల ప్రజల్ని పునరావాసాలకు తరలిస్తున్నారు. వర్షాలు ప్రారంభమైన ప్రస్తుత తరుణంలో ముందస్తుగా తూడు, గుర్రపు డెక్కను తొలగిస్తే రాబోయే రోజుల్లో ముంపు ముప్పు ఉండదు. దీనిపై జల వనరుల శాఖ ఏఈ ప్రసాదరాజు వద్ద ప్రస్తావించగా.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం అర్బన్**

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వెదురు ఆధారిత వస్తువుల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. మార్కెట్‌లో వెదురుకు పెరుగుతున్న గిరాకీని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ తోటల పెంపకంపై డ్వాక్రా మహిళలను ప్రోత్సహించి, జీవనోపాధి మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. సెర్ప్ ద్వారా బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. వెలుగు ద్వారా రైతులను గుర్తించేందుకు గ్రామ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.

వెదురు.. పెంచుతూ ఎదుగు..!

పొలాల్లో సాగుకు ప్రోత్సాహం

తక్కువ పెట్టుబడి.. దీర్ఘకాల ఆదాయం.. ఇండస్ ట్రీ అనే సంస్థ టైఅప్‌తో అతి తక్కువ ధరకు మొక్కలను సరఫరా చేయనున్నారు. ఇందుకు మండలానికి ఒకటి చొప్పున వెదురు నర్సరీలను నిర్వహించనున్నారు. ఒక్కో రైతు 38 సెంట్ల భూమిలో 400 మొక్కలు నాటాలి. నాలుగో సంవత్సరం నుంచి ఆదాయం వస్తుంది. ఏటా రూ.4 లక్షలకు పైగా రాబడి ఉంటుంది. ఇరవై ఏళ్ల పాటు ఏటా ఎటువంటి పెట్టుబడి లేకుండా పిలకలు వస్తూ తోట పెరుగుతుంది. గణనీయంగా వెదురు ఉత్పత్తి వస్తూ దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుంది. 'ఇంతవరకు బుట్టాయగూడెం మండలంలో 60, జీలుగుమిల్లి మండలంలో 50 మంది రైతులను గుర్తించాం. మరింత ఎక్కువ మందిని గుర్తించి, చురుగ్గా తోటలు వేయించే ప్రక్రియ చేపడతాం' అని వెలుగు వ్యవసాయ జీవనోపాధి విభాగ ఏపీఎం వేణుగోపాల్ తెలిపారు.

ఉపయోగాలు ఇలా..



గృహోపకరణాలు, అలంకరణ సామగ్రి, ఫర్నిచర్ తయారీ, నిర్మాణాలు, వెదురు నుంచి తీసిన గుజ్జుతో కాగితం, సౌందర్య సాధనాలు, వస్త్రం తదితరాల తయారీలో వినియోగిస్తారు.

పశ్చిమ డెల్టా ఈఈ సస్పెన్షన్

పాలకొల్లు, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ గోదావరి పశ్చిమ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరు (ఈఈ) పి.సుబ్రహ్మణ్యేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పాలకొల్లులోని సంబంధిత మంత్రి రామానాయుడు కార్యాలయం నుంచి శుక్రవారం రాత్రి ఒక ప్రకటన విడుదలైంది. నిడదవోలు వద్ద రైల్వే పైవంతెన నిర్మాణం కోసం రబీ పంట అనంతరం ప్రధాన కాలువపై క్రాస్‌బండ్ ఏర్పాటుకు గతంలో అనుమతి ఇచ్చారు. కాల పరిమితి ముగిసినా తొలగించలేదు. దీంతో నరసాపురం ప్రధాన కాలువ, బ్యాంకు కెనాల్‌కు నీటి కొరత ఏర్పడి నారుమళ్లు ఎండిపోయాయి. దీంతో పాటు కాకరపర్రు రెగ్యులేటర్ గేట్ల వద్ద తూడు తొలగించకపోవడం, నిధులు విడుదల చేసినా ఓఅండ్ఎం పనులు చేపట్టకపోవడంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రావమ్మా.. డిజీ లక్ష్మి!

పౌర సేవా కేంద్రాల ఏర్పాటులో వెనుకబాటు

➡ పాలకొల్లు పురపాలక సంఘం పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో డిజీ లక్ష్మి పేరిట 62 కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీలు) ఏర్పాటు చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. కానీ ఈ కేంద్రాల ఏర్పాటుకు 35 మంది మాత్రమే ముందుకు వచ్చారు. ఇతర జిల్లాల్లో ఎంపికైన వారికి శిక్షణ పూర్తిచేసి కేంద్రాల ప్రారంభోత్సవాలు జరుగుతుండగా పశ్చిమ గోదావరి మాత్రం కొంత వెనుకబడింది.

మెప్మా సమావేశంలో మహిళలు

పాలకొల్లు, న్యూస్‌టుడే

పట్టణాల్లో మెప్మా సభ్యులకు పౌరసేవల బాధ్యతలు అప్పగించి వారికి తగిన ఆదాయం వచ్చేలా కూటమి ప్రభుత్వం డిజీ లక్ష్మి పేరిట ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని వల్ల పట్టణాలు, నగర పంచాయతీల్లో సీఎస్‌సీల కొరత తీరడంతో పాటు ప్రతి ప్రాంతానికి పౌరసేవలను చేరువ చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి సమాఖ్య పరిధిలో ఒక సీఎస్‌సీ ఏర్పాటు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఆదాయానికి భరోసా..

ఇప్పటికే ఆన్‌లైన్‌లో శిక్షణ పూర్తిచేసి లాగిన్‌లు అందుకున్న డిజీ లక్ష్ములు సీఎస్‌సీల ద్వారా విద్యుత్తు బిల్లులు వంటివి చెల్లించవచ్చు. ఎల్ఐసీ పాలసీలు, పంటల బీమా, ఈ-శ్రమ్ కార్డుల్ని వీరి ద్వారా పొందవచ్చు. అన్ని రకాల ధ్రువపత్రాలను కూడా జారీ చేస్తారు. ప్రతి సేవకు నిర్ణీత మొత్తంలో కమీషన్ ఉంటుంది. అసంఘటిత కార్మికులుగా పరిగణించే పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఈ-శ్రమ్ చేయించడం ద్వారా ఒక్కో లావాదేవీకు రూ. 14 వరకు కమీషన్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రతి పట్టణంలో వీరు వేలాదిగా ఉండటం కలిసొచ్చే అంశం.

నిబంధనల సడలింపు

డిజీ లక్ష్మికి డిగ్రీ విద్యార్హత అని తొలుత ప్రకటించగా దానిని పదోతరగతిగా మార్పు చేస్తూ ఈ నెల 18న మళ్లీ ఉత్తర్వులు ఇచ్చారు. నిర్వహణకు, పరికరాల కొనుగోలుకు బ్యాంకు రుణం రూ. 2 లక్షలు మంజూరు చేస్తున్నా ఎలాంటి రాయితీ ఇవ్వడంలేదు. ప్రతి సమాఖ్య పరిధిలో ఒక సీఎస్‌సీ ఏర్పాటు చేస్తే కేంద్రాల సంఖ్య ఎక్కువై.. తగినంత ఆదాయం ఉండదనే భావన ఉంది. దీనిపై మెప్మా ఇన్‌ఛార్జి పీడీ ప్రియంవద స్పందిస్తూ అర్హుల ఎంపికకు విద్యార్హతతో పాటు కొన్ని సడలింపులు వచ్చాయన్నారు. త్వరలోనే నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

	సమాఖ్యలు	గుర్తించిన అర్హులు
పాలకొల్లు	63	35
నరసాపురం	30	18
భీమవరం	76	60
తణుకు	52	30
ఆకివీడు	18	14
తాడేపల్లిగూడెం	65	47

20న పాలకొల్లులో ఉపకరణాలకు గుర్తింపు శిబిరం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉచిత ఉపకరణాల ఎంపిక గుర్తింపు శిబిరాన్ని 20న పాలకొల్లులో నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. ఉక్కు మంత్రిత్వ శాఖకు చెందిన సెయిల్ నుంచి రూ.50 లక్షల సీఎస్ఆర్ నిధులను ఈ కార్యక్రమానికి మంజూరు చేయించామని చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో ఉదయం 9 గంటలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. అలెంకో సంస్థకు చెందిన ప్రత్యేక వైద్య బృందం పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలు గుర్తిస్తారన్నారు.

నష్టపరిహారం అందజేతకు ఆదేశం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరుకు చెందిన పల్లి శిరీషదేవి, ఆమె కుమార్తె అలేఖ్యతో కలిసి మే 17న ముంబయి వెళ్లేందుకు విమాన టికెట్లు బుక్ చేసుకున్నారు. గన్నవరం నుంచి హైదరాబాద్, అక్కణ్నుంచి ముంబయికి వేర్వేరు విమానాల్లో వెళ్లాల్సి ఉంది. గన్నవరంలో బయల్దేరాల్సిన ఎయిరిండియా విమానం ఆలస్యం కావడంతో.. ముంబయి వెళ్లే విమానం మిస్సయింది. దీనిపై బాధితురాలు జిల్లా వినియోగదారుల వివాదాల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన కమిషన్ బాధితురాలికి నష్ట పరిహారం రూ.50 వేలు, ఖర్చులకు మరో రూ.10 వేలు చెల్లించాలని ఎయిరిండియా యాజమాన్యాన్ని ఆదేశించింది. నాలుగు వారాల్లోపు నగదు చెల్లించని పక్షంలో మరో రూ.10 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని కమిషన్ అధ్యక్షుడు ద్రోణంరాజు కోదండ రామమూర్తి శుక్రవారం తీర్పునిచ్చారు.

అవగాహన ఇలా.. ఆచరిస్తే భళా!

ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయ సమీపాన నూతనంగా ఏర్పాటు చేసిన క్రాస్‌రోడ్స్ ట్రాఫిక్ పార్కు బాలబాలికలను విశేషంగా ఆకట్టుకుంటోంది. రోడ్డు నిబంధనలు తెలియజేసే రంగురంగుల సూచికలు.. ఆడుకునేందుకు రకరకాల వస్తువులు పిల్లలకు కొంగొత్త అనుభూతి పంచుతోంది. రోజూ వివిధ పాఠశాలల విద్యార్థులు ఉద్యానానికి వచ్చి.. రకరకాల ఆటలాడుతున్నారు. వారికి ట్రాఫిక్ పోలీసులు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. రోడ్లపై ట్రాఫిక్ నిబంధనలు ఆచరించాలని వారు సూచిస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు, టూటౌన్**

రోడ్డు నిబంధనలను విద్యార్థులకు వివరిస్తున్న సీఐ లక్ష్మణరావు

రింగుల పైనుంచి ఎలా దిగాలో చూపుతున్న పోలీసులు

గోదావరిలో 15.01 మీటర్లకు నీటిమట్టం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం వద్ద గోదావరిలో నీటి మట్టం 15.01 మీటర్లకు చేరింది. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద నీటి మట్టం శుక్రవారం సాయంత్రానికి 27.10 మీటర్లకు తగ్గింది. 48 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కులు తిరిగి గోదావరిలోకి వెళుతుంది. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా యథావిధిగా కుడికాలువలోకి 7,700 క్యూసెక్కుల విడుదల కొనసాగుతోంది.

కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశంలో నీడ కోసం ఏర్పాటు చేసిన పందిరి

భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు

ఈనాడు కథనానికి స్పందన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: 'మీ పాట్లు మీవే' శీర్షికన ఈ నెల 14న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆలయ అధికారులు స్పందించారు. భక్తులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించారు. స్వామికి కొబ్బరి కాయలు కొట్టే ప్రదేశంలో భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా, కాళ్లు కాలకుండా ఉండేందుకు నీడ కోసం పందిరి ఏర్పాటు చేశారు. అనివేటి మండపం ప్రారంభంలో తాగు నీటి కుళాయి వద్ద వెదురు చాపలతో పందిరి వేసి నీడ కల్పించారు. శ్రీవారి ఆలయంలో భక్తులకు కాళ్లు కాలకుండా పలు చోట్ల ఏర్పాటు చేసిన కొబ్బరి నార చాపలను ఎప్పటికప్పుడు నీటితో తడుపుతున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

(c) eenadu

అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ స్థలాలు

మాట్లాడుతున్న డీపీటీవో వరప్రసాద్

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం, ఆకివీడు, కలిదిండి ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇవ్వనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ అంశంపై భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. భీమవరంలో ఎన్‌హెచ్ 165ని ఆనుకుని ఉన్న సిబ్బంది క్వార్టర్స్‌లో 6059 గజాలు, ఆకివీడు బస్టాండ్‌లో 3877 గజాలు 15 ఏళ్లకు, భీమవరం బస్టాండ్ పైభాగంలో 2 వేల గజాలు, నరసాపురం బస్టాండ్ పైభాగంలోని 3,524 గజాలు ఐదేళ్ల చొప్పున లీజుకు ఇస్తామని చెప్పారు. టెండర్ల ప్రక్రియ ఈనెల 22లోగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇతర వివరాలకు 99592 25482, 83415 43351 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఛాంబర్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ ఉద్యోగుల రక్తదానం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాయలంలోని జిల్లా రెడ్‌క్రాస్ భవనంలో వైద్య ఆరోగ్య శాఖ, రెడ్‌క్రాస్ సంయుక్తంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించాయి. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారిణి గీతాబాయి ఆధ్వర్యంలో ఆ శాఖ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె వారిని అభినందించారు. రెడ్‌క్రాస్ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ శివరామభద్రిరాజు, డాక్టర్ గోవిందబాబు పాల్గొన్నారు.

పాత పింఛను విధానం వర్తింపజేయండి: ఎమ్మెల్సీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: డీఎస్సీ-2003లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం వర్తింపజేయాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట డీఎస్సీ-2003 ఉపాధ్యాయులు శుక్రవారం చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్సీ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానం అమలు కంటే ముందే డీఎస్సీ-2003 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయిందన్నారు. ఓపీఎస్ విధానం అమలుకు సుమారు ఐదేళ్లు పోరాడుతున్నా, ఏ ప్రభుత్వమూ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఏపీ ఐకాస ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలోని 16 రాష్ట్రాల్లో భారతీయ రైల్వే, తపాలా తదితర శాఖల్లో ఉద్యోగులకు ఇప్పటికే ఈ మెమో అమలు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ ముగ్గురు ఐపీఎస్ అధికారులకు ఈ మెమో ఆధారంగా పాత పింఛను విధానాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులిచ్చారని గుర్తుచేశారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ జి.మోహన్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాయి శ్రీనివాస్, రవికుమార్, టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న గోపీమూర్తి, నాయకులు

వైద్య బిల్లులు మంజూరు చేయండి.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి కోరారు. స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో సీఈవో శ్రీహరిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 700 బిల్లులు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఆయన వెంట యూటీఎఫ్ నాయకులు ఆర్.రవికుమార్, ఎస్.రాంబాబు తదితరులున్నారు.

ఒకటి జిల్లా కేంద్రం.. మరొకటి వాణిజ్య కేంద్రం.. ఈ రెండింటినీ కలిపేది భీమవరం-పిప్పర మార్గం. పశ్చిమలో ఎంతో కీలకమైన రాష్ట్రీయ రహదారి. దీనికి పక్కనే పంట కాలువ ఉండటంతో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదమే. రోడ్డు అంచులు- కాలువ గట్లు కలిసి ఉన్న ప్రాంతాలు బలహీనంగా మారడంతో చోదకులు గుండెలు అదురుతున్నాయి. ఇక పెద్ద పెద్ద గుంతలతో ప్రాణాలు తీస్తోంది.

● యండగండి నుంచి సాగపాడు పరిధి దాటిన తర్వాత మరో కిలోమీటరు వరకు ఉన్న అయిదున్నర నుంచి పది మీటర్ల మేర రహదారి విస్తరణ, బలహీన ప్రాంతాల్లో రక్షణ గోడల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.25 కోట్లు మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఉణుదుర్రు, సాగపాడు ప్రాంతాల్లో బలహీన పడిన గట్ల వెంబడి రాష్ట్ర ఉన్నతాధికారుల అనుమతితో తాత్కాలిక పనులు చేస్తున్నారు. సరివి బాదులు, తడికెలు కట్టి కంకర బస్తాలతో రక్షణ చర్యలు చేపట్టారు.

పిప్పర దారికి మహద్భాగ్యం

రెండు చోట్ల విస్తరణకు రూ.50 కోట్లు మంజూరు

ఉణుదుర్రులో రహదారి అంచుల్లో సరివి బాదులు, తడికెలతో రక్షణ చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: ఎట్టకేలకు రహదారి అభివృద్ధికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అందులో భీమవరంలో అండర్‌పాస్ మీదుగా బైపాస్‌లోని బీవీరాజు విగ్రహం నుంచి బస్టాండ్‌కు, బీవీరాజు కళాశాల నుంచి గొల్లలకోడేరు శివారు ప్రాంతాల వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ, అభివృద్ధికి రూ.25 కోట్లు కేటాయించారు.

రెండు దశాబ్దాల తర్వాత..

రెండు దశాబ్దాలుగా రహదారి విస్తరణకు ప్రతిపాదనలున్నాయి. తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, ఉండి, భీమవరం నియోజకవర్గాల్లోని ఆరు మండలాలను కలిపే ఈ దారిలో వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పిప్పర - భీమవరం మధ్య 20 కిలోమీటర్ల పరిధిలో వివిధ చోట్ల విస్తరణ పనులు చేయాలని గుర్తించారు. యండగండి - గరగపర్రు శివారుల్లో ఇటీవల విస్తరించారు. కొత్తగా రూ.50 కోట్లు రావడంతో మిగిలిన చోట్ల పనులు మొదలు కానున్నాయి. దీనిపై కేంద్రం జీవో ఇచ్చిందని ఆర్అండ్‌బీ శాఖ భీమవరం డీఈ రామరాజు, ఏఈ కనుమూరు శ్రీహరిరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే టెండర్లు ఆహ్వానిస్తామని వివరించారు.

23న అతిథి అధ్యాపకులకు ముఖాముఖీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వివిధ సబ్జెక్టులను బోధించడానికి అతిథి అధ్యాపకులను నియమిస్తున్నట్లు డీఐఈవో ప్రభాకర్‌రావు తెలిపారు. యలమంచిలి కళాశాలలో ఆంగ్లం, వీరవాసరం- రసాయనశాస్త్రం, కామర్స్, తాడేపల్లిగూడెం- లెక్కలు, తణుకు- కామర్స్, సి.ఇ.టి, దుంపగడప- బోటనీ, జువాలజీ, పాలకొల్లు బాలికల జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ, అత్తిలిలో లెక్కలు బోధించడానికి అధ్యాపకులు అవసరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భీమవరంలోని జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు అభ్యర్థులు ముఖాముఖీలకు హాజరు కావాలన్నారు. అభ్యర్థులకు పీజీలో 50 శాతానికి మించి మార్కులు రావాలని చెప్పారు.

పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం

కాళ్ల, న్యూస్‌టుడే: ప్రజల కోసం ప్రజలే సహాయం చేయడం అనే లక్ష్యంతో ప్రభుత్వం పి-4 కార్యక్రమాన్ని రూపొందించిందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కాళ్ల మండలం బొండాడలో పి-4 గ్రామసభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పి-4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో గుర్తించిన 128 బంగారు కుటుంబాల వివరాలను గ్రామ కార్యదర్శి బాలకృష్ణ తెలియజేయగా కలెక్టర్ వారి స్థితిగతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బంగారు కుటుంబాల జాబితాలో అనర్హులకు చోటు కల్పించకపోవడం ఎంత ముఖ్యమో అర్హులను చేర్చడం అంతే ప్రధానం అన్నారు. ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలించి జాబితాను పొందుపరచాలన్నారు. ప్రతి బంగారు కుటుంబానికి ఒకే విధమైన సహాయం అవసరం ఉండదని, కొందరికి ఆర్థికంగా, మరికొందరికి పిల్లల చదువులు, ఏ ఆధారం లేని పెద్దలు, మధ్య వయసులో ఉండి ఆర్థికంగా వెసులుబాటు లేని కుటుంబాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. సీపీవో కె.శ్రీనివాసరావు, వార్డు, సచివాలయాల అధికారి వై.దోశిరెడ్డి, డ్వామా పీడీ, పి-4 స్పెషల్ అధికారి డాక్టర్ కేసీహెచ్.అప్పారావు, ఎంపీడీవో జి.స్వాతి, సర్పంచి మన్నే వరలక్ష్మి, ఉప ఎంపీపీ మన్నె శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

బొండాడలో బంగారు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

నాలుగు రోజులుగా నీళ్లు లేవ్!

పోడూరు, న్యూస్‌టుడే: కవిటం శివారు లాకుల వద్ద నల్లా వెంకయ్య చెరువు ప్రాంత ప్రజలు తాగునీటి కోసం శుక్రవారం ఆందోళనకు దిగారు. గత నాలుగు రోజులుగా కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ధ్వజమెత్తారు. పాలకొల్లు- మార్టేరు ప్రధాన రహదారిపై బైఠాయించడంతో సుమారు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులకు నచ్చచెప్పారు. ఎంపీడీవో బీఎస్ఎల్ మంగాకుమారి, డిప్యూటీ ఎంపీడీవో కేఎం వైభవతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కేవీ కృష్ణకుమారి వారితో మాట్లాడి తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీరుటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. నల్లా వెంకయ్య చెరువు మహిళలు, యువత, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కవిటం లాకు ప్రజలు

సరికొత్త రూపం!

ఏలూరులోని మహిళా పోలీస్‌స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. ఇందులో మహిళలు, చిన్నారులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించనున్నారు. గతంలో దిశ పేరుతో మహిళా పోలీస్‌స్టేషన్ మొదలుకొని వాహనాలకు సైతం వైకాపా జెండాను పోలిన రంగుల స్టిక్కర్లను అతికించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి స్టిక్కర్లను తొలగించి అందమైన గులాబీరంగును వినియోగిస్తున్నారు. త్వరలోనే దీనిని ప్రారంభించనున్నారు. ఇప్పటికే శక్తి పేరుతో మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పిస్తున్నారు. -ఈనాడు, ఏలూరు

క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాలలోని చిట్టూరి సుబ్బారావు గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షురాలు చిట్టూరి ఉషారాణి మాట్లాడుతూ ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు. అండర్ 11, 13, 15, 17, 19 బాలబాలికలు, పురుషులు, మహిళలు అలాగే వెటరన్స్ 35+, 40+, 45+, 50+, 55+, 60+, 65+, 70+ 75 విభాగాల్లో ఈ పోటీలు నిర్వహిస్తామని వివరించారు. విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన చిట్టూరి సుబ్బారావు గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు హేమంత్ శ్రీ, ఆకుల త్రిలోక్, మాన్ మనోజ్ఞ, చల్లా విజయచరణ్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మెంటే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం పొందిన క్రీడాకారులతో రాధాకృష్ణ తదితరులు

అనగనగా ఓ రాణి!

కలిదిండి, న్యూస్‌టుడే : ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి ఒడిలో దర్జాగా కూర్చుని చూస్తోన్న ఆ కొండముచ్చు పేరు 'రాణి'. ఆమె గుండెల్ని బలంగా హత్తుకుని ఉన్న బుడత పేరేమో బిట్టూ. వీళ్లిద్దరి గురించి మీరూ తెలుసుకోవాల్సిందే. కలిదిండి మండలంలోని కోరుకొల్లు, ఆవకూరు, కొచ్చెర్ల, ముదినేపల్లి మండలంలోని దేవపూడి, ప్రొద్దువాక, వైవాక తదితర గ్రామాల్లో కోతల బెడద ఎక్కువగా ఉంది. వీటి నియంత్రణకు అటు అధికారులు.. ఇటు పంచాయతీ పాలకవర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇల్లు పీకి పందిరేయడం.. చెట్లపై పండ్లు తొలిచేయడం.. మనుషులపై దాడి చేయడం వీటికి నిత్యకృత్యంగా మారాయి. ఆక్వా రైతులకూ కోతుల ముప్పు తప్పడం లేదు. దీంతో వీటి బారి నుంచి తాత్కాలిక ఉపశమనం పొందడానికి ఈ 'రాణి' దిక్కవుతోంది. కొత్తపల్లికి చెందిన ఓ వ్యక్తి ఈ కొండముచ్చును పెంచుకుంటున్నారు. ఆయనకో ఫోన్ కొడితే.. రాణితో కలిసి ఇట్టే వాలిపోతారు. నాలుగైదు వందల కోతుల్ని ఒక్క దూకుతో పరిగెత్తించేస్తుందీ రాణి. దీని బాటలో శిక్షణ పొందుతుందీ బిట్టూ. దీంతో ఈమెకు గిరాకీ బాగా పెరిగిపోయింది. అపాయింట్‌మెంట్ దొరకాలంటే చాలా కష్టమండోయ్..!

బాలికపై అత్యాచార యత్నం

52 ఏళ్ల వ్యక్తిపై పోక్సో కేసు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపురంలో 11 సంవత్సరాల బాలికపై ఓ వ్యక్తి అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన గుబ్బల నాగేశ్వరరావు(52) జూన్ 26న ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అప్పటి నుంచి బాలిక ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పలేదు. కొద్ది రోజుల నుంచి బత్తులవారిగూడెంలోని ఒక హోంలో ఉంటోంది. బాలిక మౌనంగా ఉండటం, వాంతులు అవడంతో అనుమానం వచ్చిన హోమ్ నిర్వాహకులు పదేపదే ప్రశ్నించడంతో గతంలో జరిగిన విషయాన్ని పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే హోం నిర్వాహకులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీసుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడంతో రూరల్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తికి భార్యతో పాటు పెళ్లి అయిన ముగ్గురు కుమార్తెలు ఉండటం గమనార్హం. నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్ బాలిక ఉంటున్న ప్రదేశాన్ని, మీర్జాపురంలో సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆయన వెంట సీఐ, ఎస్ఐలు ఉన్నారు. సదరు వ్యక్తి పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. బాలికను చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు.

రొయ్యకు మందుల గండం

● జోరుగా నిషేధిత రసాయనాల అమ్మకాలు
● తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు

కైకలూరు సంత మార్కెట్ వద్ద ఉన్న ఓ ఆక్వా దుకాణంలో ఈ ఏడాది మే 26న నాసిరకం మందుల అంటగట్టడంతో కొర మీను చేప పిల్లలు చనిపోయాయని ఓ రైతు ఆందోళన చేశారు. ఇదే దుకాణంలో అప్పటి ఏడీఏ గంగాధర్ తనిఖీలు నిర్వహించి 32 కేసుల ప్రమాదకరమైన అల్యూమినియం ఫాస్ఫేట్‌ను కనుగొని కేసులు నమోదు చేశారు. ఇక్కడే ఉన్న రెండు దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు ఈ నెల 15న దాడులు నిర్వహించి రూ.8.5 లక్షల నిషేధిత రసాయనిక మందుల అమ్మకాలు నిలుపుదల చేయాలని సీజ్ చేశారు.

కైకలూరు, మండవల్లి, న్యూస్‌టుడే: ఆక్వా దుకాణదారులు రైతులకు కాలం చెల్లిన నాసి రకం మందులను రైతులకు అంటగడుతున్నారు. వ్యవసాయ, మత్స్యశాఖ, ఎంపెడా నిషేధించిన హానికర రసాయనాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక దుకాణాల్లో ఈ తంతు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారింది. సాధారణ తనిఖీలు ఉసే లేని తరుణంలో విజిలెన్స్ తనిఖీలలో నిషేధిత మందులు బయట పడుతుండడం విశేషం.

ఆక్వా మందుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ప్రోబయోటిక్స్, పురుగు మందులు ఒకే చోట

సాధారణంగా ప్రోబయోటిక్స్ అనేవి బతికి ఉండే జీవులు. దీన్ని చెరువుల్లో వినియోగించినప్పుడు కోట్లాది మంచి బాక్టీరియా వృద్ధి చెంది హానికారకాలపై దాడి చేసి రైతులకు లాభాన్ని చేకూర్చుతాయి. కానీ ఆక్వా దుకాణదారులు రొయ్యల మందులతోపాటు వ్యవసాయంలో వాడే పురుగు మందులు అమ్ముకోవడానికి లైసెన్స్‌లు పొందుతున్నారు. ప్రోబయోటిక్స్, పురుగు మందులు ఒకేచోట ఉంచినప్పుడు ప్రోబయోటిక్స్ జీవులు మరణిస్తాయి.

యాంటీ బయోటిక్స్‌తో తీవ్రనష్టం

మందు లేని వ్యాధుల నుంచి రొయ్యలను కాపాడుకోవడానికి పౌల్ట్రీ, పశువులకు వాడే యాంటీబయోటిక్స్‌తో పాటు నిషేధిత జాబితాలో ఉన్న యాంటీ బయోటిక్స్‌ను యథేచ్ఛగా అంటగడుతున్నారు. మన ప్రాంత రొయ్యల సాగులో పెద్దఎత్తున యాంటీబయోటిక్స్ వాడుతున్నట్లు ఎంపెడా అధికారులు వాపోతున్నారు. దీంతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోంది.

దాడులు చేస్తున్నాం.. నిషేధిత రసాయనాలు, యాంటీబయోటిక్స్ విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు దుకాణాలపై దాడులు చేసి అపరాధ రుసుములు విధిస్తున్నాం. పద్ధతి మార్చుకోకపోతే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తాం. - రాజ్‌కుమార్, మత్స్యశాఖ ఏడీ కైకలూరు

నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నిద్ర మాత్రలు మింగి పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మిక దంపతులు దలాయి కొండలరావు, పైడమ్మ ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారు. శుక్రవారం ఈ సంఘటన నూజివీడులో జరిగింది. బాధితులు కథనం ప్రకారం మున్సిపల్ కమిషనర్ తమను 'యూజ్‌లెస్ ఫెలోస్' అన్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పట్టణ తెదేపా అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీశ్, మాజీ కౌన్సిలర్, న్యాయవాది ఇందుపల్లి సత్యప్రకాశ్ తదితరులు బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఎటువంటి ప్రమాదం లేదని పేర్కొన్నారు. ● ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట్రామిరెడ్డిని వివరణ కోరగా.. దంపతులు విధులకు నిత్యం గైర్హాజరవుతుండటంతో తాను ప్రశ్నించానన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను తాను నిత్యం పట్టణంలో పర్యవేక్షిస్తుండటంవల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైందని చెప్పారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నానని పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -102 రిటైల్ ధర 124 చికెన్ విత్ స్కిన్ - 180, చికెన్ స్కిన్‌లెస్ - 205. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 109, 117, 128 చికెన్ విత్ స్కిన్ - 210 చికెన్ స్కిన్‌లెస్ - 220.

రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధం

కోలమూరు (ఉండి), న్యూస్‌టుడే: మండలంలోని కోలమూరులో గట్టుపై ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలు గురువారం అర్ధరాత్రి కాలిపోయాయి. శుక్రవారం వెలుగు చూసిన ఈ సంఘటనపై స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గట్టుపై కొన్ని ద్విచక్ర వాహనాలు ఉంచారు. వాటిలో వ్యాన్ డ్రైవర్ మారిశెట్టి మహేష్‌తో పాటు మరో యువతికి చెందిన ద్విచక్ర వాహనాలు సుమారు ఒంటి గంట ప్రాంతంలో మంటల్లో కాలిపోతున్నట్లు గుర్తించి స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వాటికి సమీపంలోని వాహనాలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని ఉండి పోలీసులు పరిశీలించారు.

వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

APSRTC టెండరు ప్రకటన

No. E1/797(02)/2025/Dy.CPM/VJA, Dt: 18-07-2025 Dy.CPM/VJA Zone

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఫోన్ కొరకు: 79951 98451.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

రిజర్వు ధర : రూ.1,32,00,000/- ధరావత్తు : రూ.13,20,000/- బిడ్ పెంపుదల : రూ.30,000/-

రిజర్వు ధర : రూ.60,00,000/- ధరావత్తు : రూ.6,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

రిజర్వు ధర : రూ.47,00,000/- ధరావత్తు : రూ.4,70,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

రిజర్వు ధర : రూ.29,00,000/- ధరావత్తు : రూ.2,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 21-08-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

తేది: 15.07.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96038 42233, 97054 72233.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

LAND FOR SALE

★మెగా అవకాడో ★ఫామ్‌ల్యాండ్ 11 సెంట్లు ★5 లక్షలు ★ మాత్రమే. 5 నుండి 60 సంవత్సరముల వరకు. ప్రతి ఏటా 2 లక్షల నుండి 5 లక్షల ఆదాయం పొందవచ్చు. Ph: 9133574455.

JOBS

Required Female office Staff well Experience in Computer, Communication & Accounts. Salary-15 to 20K- Depend on Experience. Contact: 94918 48888, 94418 48888. WhatsApp.

KFC Hiring Part Time/ Full Time Jobs in Tadepalligudem. SSC Pass, Age: 18 to 30 Yrs. Male/Female, Salary CTC 15740/- ✆ 8309225385, 9642101030.

ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటానికి సేల్స్ లో అనుభవం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి ఫోన్: 9666242777

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119570, 8639120683.

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కల్గిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ+ జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం - VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ.+ జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్ కలదు. ✆ 92814 52827, 92814 52838.

భీమవరంలో ఫైనాన్స్ కంపెనీ యందు పని చేయుటకు రికవరీ స్టాఫ్ (Male) జీ॥ 14000 to 16000. Ph: 91339 87779, 96526 74226.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డ ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.00 పైసలు
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం
• భీమవరం • ఉండి

బాల్య వివాహాలు అరికట్టాలి

పాలకోడేరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆకివీడు సీడీపీవో వి.వాణివిజయరత్నం కోరారు. శుక్రవారం వేంద్ర పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కడలి నాగేశ్వరి అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ త్వరలో పెళ్లిల సీజన్ రాబోతున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వాటిని పూర్తిస్థాయిలో రూపుమాపాలని సూచించారు. ఐసీడీఎస్ కార్యాలయ అధికారి రాజేశ్, కార్యదర్శి కృష్ణమోహన్, సూపర్‌వైజరు కరుణ, జి.మధుసూదనరావు పాల్గొన్నారు.

ఉండిలో నేడు ప్రజావేదిక

ఉండి, న్యూస్‌టుడే: మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక జరుగుతుందని ఎంపీడీవో ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

ముందు చూడండి.. ఆపై లోపలికి రండి

ఇది భీమవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రవేశం మార్గం. చాలా కాలం కిందటే ఇక్కడ రోడ్డు ధ్వంసమై గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోతోంది. ఏఎంసీ ఆవరణలో మార్కెటింగ్ శాఖ ఏడీ, స్థానిక కార్యదర్శి కార్యాలయంతో పాటు మత్స్యశాఖ జిల్లా కార్యాలయం, ఆక్వా పరీక్ష కేంద్రం ఉన్నాయి. వ్యాపారులు, రైతుల ధాన్యం ఇక్కడ గోదాముల్లో పెద్ద ఎత్తున భద్రపరుస్తారు. ఇటీవల మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రం కూడా ప్రారంభించారు. ఎంతో మంది ఉద్యోగులు, రైతులు, కూలీలు రాకపోకలు సాగించే ఈ మార్గం అధ్వానంగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఏఎంసీ కార్యదర్శి ప్రభాకరరావును సంప్రదించగా ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే రోడ్డును బాగు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, భీమవరం అర్బన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM	
భీమవరం పట్టణం: 80085 74471	వీరవాసరం: 80085 74475
భీమవరం మండలం: 80085 74533	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	పాలకోడేరు: 80085 74467
కాళ్ల : 80085 74474	

ఉండి, న్యూస్‌టుడే: ? కలిసిపూడిలో మంచినీటి చెరువు చుట్టూ చెత్త పోస్తున్నారు. ఆ వ్యర్థాలను తొలగించాలి. - సుబ్రహ్మణ్యం

✔ మంచినీటి చెరువు గట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - వి.అప్పారావు, గ్రామ కార్యదర్శి, కలిసిపూడి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? 13వ వార్డు నల్లంవారితోట శివారు నాలుగు రోజులుగా వీధిదీపాలు వెలగడంలేదు. - స్థానికులు

✔ వెలగని చోట కొత్త బల్బులు అమర్చుతాం. లేకపోతే కొత్తవి వేయించి సమస్య లేకుండా చూస్తాం. - సాంబశివ, ఏఈ, పురపాలక

కక్ష కట్టారు.. పక్కనెట్టారు

శిథిలావస్థకు చేరుకుంటున్న భవనాలు

☛ మత్స్యపురి ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ భవనం మధ్యలోనే నిలిచిపోయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సక్షం పథకంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషణ వాటికల నిర్మాణానికి రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేసింది. పలు చోట్ల భవన నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోవడంతో వాటిని సక్షం పథకానికి ఎంపిక చేయలేదు.

☛ ఇది ఉండిలో నిర్మాణంలో ఉన్న మండల సమాఖ్య భవనం. గత తెదేపా ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

వీరవాసరం, ఉండి, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల అణచివేత పాలన కొనసాగించింది. 2014-19 మధ్య అప్పటి తెదేపా సర్కారు చేపట్టిన మండల, గ్రామ సమాఖ్య, అంగన్‌వాడీ భవనాలు, క్రీడా వికాస కేంద్రాల నిర్మాణానికి నిధులు ఇవ్వలేదు. ఫలితంగా పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం నిలిచిపోయిన భవనాల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశీలన

భీమవరం నియోజకవర్గంలోని రెండు గ్రామీణ మండలాల్లో 192 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 38 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 74 చోట్ల పాఠశాలలు, సామాజిక భవనాల్లో నిర్వహిస్తున్నారు. 80 కేంద్రాలను అద్దె భవనాల్లో ఉన్నాయి. 2014-19 మధ్య కాలంలో రెండు నియోజకవర్గాల్లో 24 కేంద్రాల నిర్మాణానికి అప్పటి తెదేపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా గుత్తేదారులు పనులు ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు నిధులు ఆపేయడంతో పనులు పడకేశాయి. డ్వాక్రా సంఘాల మహిళల కోసం ఆరు మండల, 30 వరకు గ్రామ సమాఖ్య భవనాల పనులు ప్రారంభించారు. వాటికీ నిధులు ఇవ్వక నిలిచిపోయాయి. రెండు రైతు బజార్లు, మూడు క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం పరిస్థితి అంతే.

☛ వీరవాసరంలో రూ.2.50 కోట్లతో చేపట్టిన క్రీడా వికాస కేంద్రమిది. రూ.40 లక్షల విలువ గల పనులు పూర్తయిన తర్వాత నిధులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారు నిలిపివేశారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. 2019కి ముందు పౌర సరఫరాల సంస్థ నుంచి ధాన్యం కొనుగోలు కమీషన్ డీఆర్‌డీఏకు రావాలి. ఆ నిధులు విడుదలైతే వీవో భవనాలను పూర్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ తెలిపారు. అంగన్‌వాడీ భవనాలను పూర్తి చేసేందుకు అధికారులకు నివేదిక పంపినట్లు ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి తెలిపారు.

దారి.. రూపురేఖలు మారి

ఈనాడు కథనానికి స్పందన

పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచి, అధికారులు

పాలకోడేరు, న్యూస్‌టుడే: కుముదవల్లి శివారు పెదపేటలో ప్రధాన రహదారి సమస్య కూటమి ప్రభుత్వం చొరవతో తీరనుంది. గత కొన్నేళ్లుగా రహదారి అస్తవ్యస్తంగా తయారవడంతో కాలనీవాసులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు వెలువడ్డాయి. ఎట్టకేలకు సర్పంచి భూపతిరాజు వంశీకృష్ణంరాజు స్పందించడంతో సిమెంట్ రహదారి నిర్మాణానికి ఎంపీ నిధులు రూ.12 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పనులను సర్పంచి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో డ్రెయిన్లు లేకపోవడంతో వర్షపునీరు రహదారులపై నిలిచిపోతోంది. దీనిపై ఈ నెల 18న 'ఈనాడు'లో 'మురికి కూపం.. పట్టని శుభ్రం' శీర్షికన ప్రచురితమైన కథనానికి రాయకుదురు పంచాయతీ కార్యదర్శి ఎన్.సూర్యనారాయణ స్పందించారు. కష్టాల వారి వీధి ప్రాంతంలో వర్షపునీటిని బయటకు మళ్లించి పారిశుద్ధ్య పనులు చేయించారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించకుంటే ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న రమణారావు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని భీమవరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి రమణారావు హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అంబేడ్కర్ జిల్లా మహాసభ శుక్రవారం స్థానిక వ్యాస్ ప్లాంట్ నాయకులు ... కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్‌వీ.గోపాలన్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. మహాసభలో నాయకులు బొప్పన ఆదమ్మ, బి.వాసుదేవరావు, చింతకాయల బాబూరావు, ఏడుకొండలు, మండా సూరిబాబు, గంగారావు, కేత నాగాంజనేయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాగభూషణం, నాయకులు

ఆలయాభివృద్ధికి కృషి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ ఛైర్మన్‌గా నియమితులైన బొండాడ నాగభూషణం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ★ భీమవరం ఏఎంసీ ఛైర్‌పర్సన్ కలిదిండి సుజాత కలిసి రైతుల సమస్యల పరిష్కారానికి పాటు మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

భీమవరం సినిమాలు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	మై బేబి
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	కొత్తపల్లిలో ఒకప్పుడు
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	ఓ భామ అయ్యో రామ
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	జూనియర్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	కొత్తపల్లిలో ఒకప్పుడు
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	3 బీహెచ్‌కే
విజయలక్ష్మి స్క్రీన్	ఓ భామ అయ్యో రామ
మహాలక్ష్మి స్క్రీన్	జూనియర్

తాగునీటి చెరువులను కలుషితం చేస్తే ఉపేక్షించం

ఆక్రమణలపై ఆరా తీస్తున్న కలెక్టర్ నాగరాణి

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజారోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం ఆమె ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని ఆకాల చెరువు, ధర్మాపురం చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. అనంతరం దొరగారి, కొండయ్య చెరువులను పరిశీలించి వాటిలో పూడికతీత పనులను పూర్తి చేసి మంచినీటి కోసం వినియోగించుకునేలా తీసుకురావాలని ఆదేశించారు. తాగునీటి చెరువులను కలుషితం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజారోగ్యం విషయంలో రాజీ ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ మానవీయ కోణంలో ఆలోచించి మంచినీటి చెరువుల ఆక్రమణకు గురైనా, నీటిని కలుషితం చేస్తున్నా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ కృష్ణమోహన్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు బొల్ల వెంకట్రావు, గొంట్లా గణపతి, గంధం ఉమా, కిమిడి నాగరాజు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా ఉండదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ప్రధాన మంచినీటి సరఫరా విభాగంలోని సంపు శుభ్రత పనుల నిమిత్తం పట్టణంలోని రిజర్వాయర్లకు శనివారం సాయంత్రం సరఫరా ఉండదని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. ఏఎంసీ దగ్గర ఉన్న, దుర్గాపురం, శ్రీరామపురం, ఏఎస్ఆర్‌నగర్, బ్యాంకు కాలనీ, గునుపూడి, బీసీ కాలనీల్లోని రిజర్వాయర్ల నుంచి నీటి సరఫరా కాదని చెప్పారు. పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

భూవిలువ ఆధారంగా పరిహారం

పరిహారం పెంచాలని కోరుతున్న భూయజమానులు

వీరవాసరం, న్యూస్‌టుడే: రూ.కోట్లు విలువ చేసే భూములకు రూ.లక్షల్లో పరిహారం ఇస్తే తాము నష్టపోతామని 165 జాతీయ రహదారి అలైన్‌మెంట్‌లో భూములు కోల్పోతున్న రైతులు, యజమానులు జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి వద్ద వాపోయారు. శుక్రవారం వీరవాసరం తహసీల్దార్ కార్యాలయంలో 165 జాతీయ రహదారి అలైన్‌మెంట్‌లో భూములు కోల్పోతున్న రైతుల అభ్యంతరాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే వ్యవసాయేతర భూములకు చదరపు గజాల్లో నష్టపరిహారం వచ్చే అవకాశం ఉందని, వ్యవసాయ భూములకు రిజిస్ట్రేషన్ శాఖ మార్కెట్ విలువ ఆధారంగా భూవిలువతో కలిపి రెండున్నరెట్లు చొప్పున పరిహారం ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. రైతులు మాట్లాడుతూ జనావాసాలకు దగ్గరగా ఉన్న విలువైన భూములకు రిజిస్ట్రేషన్ శాఖ మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం ఇస్తామంటే నష్టపోతామన్నారు. కొందరు రైతులు మాట్లాడుతూ 2018లో అప్పటి అలైన్‌మెంట్ కారణంగా నష్టపోతున్నామంటూ కోర్టును ఆశ్రయించామని, కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినా మళ్లీ అదే సర్వే నంబర్ల నుంచి అలైన్‌మెంట్ వెళ్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.వి.రామాంజనేయులు, జాతీయ రహదారుల సంస్థ డీఈ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడిన వారికి తెదేపాలో గుర్తింపు

రామరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సుజాత

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: నిబద్ధతతో కష్టపడి పనిచేసిన వారిని తెదేపా ఎప్పుడూ గుర్తిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, పొలిట్‌బ్యూరో సభ్యులు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం ఏఎంసీ ఛైర్మన్‌గా నియమితులైన కలిదిండి సుజాత వారిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కలిదిండి రామచంద్రరాజు మొదటి నుంచి తెదేపా సీనియర్ నేతగా గుర్తింపు పొందారని, అతని సేవలను గుర్తించి పార్టీ ఆయన భార్యకు పదవిని ఇచ్చిందన్నారు. తెదేపా పట్టణాధ్యక్షుడు మద్దుల రాము, ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, మండల కమిటీ అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం పాల్గొన్నారు.

తిరిగి డ్రెయినేజీలోకే వ్యర్థాలు

ఆకివీడులోని డ్రెయినేజీల్లో మురుగునీటి పారుదలకు అవరోధంగా ఉన్న ఆటంకాలను పారిశుద్ధ్య కార్మికులు తొలగించి పక్కనే ఉండే రహదారిపై గుట్టలుగా వేస్తున్నారు. ఎండిన తర్వాత వాటిని తొలగించడంలో జాప్యం చేయడంతో అవి మళ్లీ డ్రెయినేజీల్లోకి చేరి మురుగు పారుదలకు అడ్డు పడుతున్నాయి. అసలే సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నామని, తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సాకేత్‌బాబు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా అన్ని వార్డుల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆకివీడు

గంగానమ్మకోడు వీధిలో రహదారిపై చెత్తపోగులు

సారధి.. చూడరూ వారధి

వీరవాసరం-పెనుమంట్ర రహదారిలో బసవరాజుకోడు వంతెనపై ప్రయాణం భయంగా మారింది. గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతలు పూడ్చకపోతే ప్రజల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది. ఆర్‌అండ్‌బీ ఏఈ డీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా వంతెనపై గుంతలకు మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, వీరవాసరం

వంతెన దుస్థితి ఇదీ

వదలను.. దారిపై కదలను

కాళ్ల, న్యూస్‌టుడే: ఎల్.ఎన్.పురంలో ఏ వీధి చూసినా సీసీ రహదారులపైనే మురుగు తాండవం చేస్తోంది. మురుగు వెళ్లడానికి డ్రెయిన్లు లేకపోవడమే ఇందుకు కారణం. దీంతో దుర్వాసన వస్తోంది. చేసేది లేక స్థానికులు తమ ఇళ్లలో వాడుక నీరు నేరుగా పంట కాలువల్లో కలిసేలా పైపులు ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శి జి.కమల మాట్లాడుతూ కచ్చా డ్రెయిన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. త్వరలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మురుగు బయటకు రాకుండా ఇళ్ల వెనుక గుంతల ఏర్పాటు, పంట కాలువలోకి గొట్టాలు పెట్టకుండా అవగాహన కల్పిస్తామన్నారు.

ఎల్.ఎన్.పురం వీధుల్లో ఇలా...

పురపాలక కార్యాలయం వద్ద నాయకులు, లబ్ధిదారులు నిరసన

మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భీమవరం పురపాలక కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో టిడ్కో కాలనీవాసులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. వాసుదేవరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లు నిర్మించి ఎనిమిదేళ్లు కావస్తున్నా ఆ ప్రాంతంలో మురుగు కాలువలు, తాగునీరు కల్పించడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పలుచోట్ల ఇళ్లలో స్లాబులు దెబ్బతిని వర్షపునీరు కారుతుందన్నారు. 6,300 మంది లబ్ధిదారులకు ఇంకా ఇళ్లు స్వాధీనం చేయకపోవడంతో వారంతా బయట అద్దెలు చెల్లించలేక, బ్యాంకుల నుంచి తీసుకున్న నగదుకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాల, చౌక దుకాణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ఎం.వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, రైతుల కోసం పథకాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజలు, రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు మోటుపల్లి రామవరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆకివీడు 6వ వార్డు పరిధిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రచార కరపత్రాలు అందజేశారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో కిమిడి నాగరాజు, బాలరాజు, శివ పాల్గొన్నారు.

సంపద సృష్టి.. ఆదాయం పుష్టి

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: కొణితివాడలో సంపద సృష్టి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలో పదేళ్ల క్రితం నిర్మించిన ఈ కేంద్రాన్ని ప్రారంభించలేదు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు రూ.5 లక్షలతో మరమ్మతులు చేయిస్తున్నారు.

అంటాం అంతే.. కట్టడి కొంతే

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలో ప్లాస్టిక్ నిషేధం ప్రచార ఆర్భాటంగా మారింది. పురపాలక సంఘ కార్యాలయానికి సైతం తీసుకురావద్దనే అధికారిక ఆజ్ఞలు గాలికొదిలేశారు. దీనికి తోడు పట్టణంలో ఎక్కడ చూసినా పాలిథిన్ సంచులే దర్శనమిస్తున్నాయి. ఉన్నతాధికారులు హెచ్చరించినప్పుడు మాత్రం పుర అధికారులు హడావుడిగా దుకాణాలు తనిఖీ చేస్తారు. అరకొర జరిమానాలు విధించి మమ అనిపిస్తున్నారు.

శ్రీరామపురంలోని డ్రెయిన్‌లో ఎప్పుడు చూసినా ఎక్కువగా కనిపించేది ప్లాస్టిక్ వ్యర్థాలే

ప్రత్యామ్నాయం చూపించినా..

పాలిథిన్‌కు ప్రత్యామ్నాయంగా బయో ఎలైట్ ఉత్పత్తులు ఉపయోగించాలని జిల్లా అధికారులు ఆరు నెలల కిందట ఆదేశించారు. మొక్కజొన్న కండి లోపలి భాగాన్ని వినియోగించి తయారు చేసిన మంచినీటి డబ్బా, గ్లాసులు, స్ట్రా, క్యారీ బ్యాగులు, డస్ట్‌బిన్ సంచులు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లలో వినియోగించే ఆహార పదార్థాల ప్యాకింగ్ డబ్బాలు, భోజనం ప్లేట్లు వంటి వాటిని ఉపయోగించాలని సూచించారు. అవి భూమిలో డీ కంపోస్టు అవుతాయన్నారు. ఇవి ఎక్కడా కనిపించడం లేదు. అధికారులు వస్తున్నారంటే నిబంధనలు పాటిస్తారు. లేకపోతే ప్లాస్టిక్ సంచులే వాడుతున్నారు. పట్టణంలోకి వచ్చే వారికి మాత్రం అవగాహన కల్పిస్తున్నట్లు బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక వస్త్ర సంచుల పంపిణీ కూడా మొక్కుబడి తంతుగా మారింది. ఈ కారణాలతో రోజూ సేకరించే చెత్తలో దాదాపు 70 టన్నుల్లో 20 శాతానికి పైగా ప్లాస్టిక్ ఉంటుంది. సమూలంగా నియంత్రించాలంటే ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్లాస్టిక్ విక్రయాలను పూర్తిగా అరికట్టాల్సి ఉంది.

☛ ఆరు నెలల కిందట ప్రారంభించిన ప్లాస్టిక్ నిషేధం ఇంకా ఎందుకు కట్టడి చేయలేకపోయారు. పురపాలక అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు కనిపిస్తే సంబంధిత శానిటరీ సెక్రటరీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. దీన్ని బట్టి పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఏ విధంగా ఉందో అర్థమవుతుంది.

బయో ఎలైట్ ఉత్పత్తులు

వానాకాలంలోనూ దప్పికే

ఉండి మార్కెట్ చెరువులో తగ్గిన నీటిమట్టం

ఉండి, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన ఉండిలో వర్షాకాలంలోనూ తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. కుళాయిల ద్వారా ఇస్తున్న నీరు పూర్తిస్థాయిలో శుద్ధి కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో 16 వేల మంది జనాభా నివసిస్తుండగా మహంకాళమ్మ, కృష్ణమ్మ మంచినీటి చెరువులున్నాయి. కాలువలకు స్వచ్ఛమైన నీరొచ్చిన సమయంలో వీటిని పూర్తిస్థాయిలో నింపలేదు. ప్రస్తుతం గత 20 రోజులుగా పంట కాలువలోకి వరద నీరొస్తోంది. మహంకాళమ్మ చెరువులో నీటిమట్టం తగ్గిపోయింది. కాలువల్లో తిరిగి స్వచ్ఛమైన నీరొచ్చే వరకు ఈ చెరువును నింపే అవకాశాలు లేవని చెబుతున్నారు. దీనికి తోడు చెరువుల నిర్వహణపై యంత్రాంగం ప్రధానంగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. గట్లపై పెరుగుతున్న చెత్త తొలగించాలి. పచ్చగడ్డి కోసం కొందరు గొర్రెలు, ఇతర పశువులను గట్లపైకి వదిలేస్తున్నారు. ఈ అంశంపై గ్రామ కార్యదర్శి అనిల్‌కుమార్ స్పందిస్తూ మైక్రో ఫిల్టర్ల ద్వారా స్వచ్ఛమైన నీటినే సరఫరా చేస్తున్నామని, కాలువల్లోకి స్వచ్ఛమైన జలాలు వెంటనే పూర్తిస్థాయిలో నింపుతామని వివరించారు.

సోమేశ్వరుని సేవలో శ్రీధర్

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దన స్వామి ఆలయాన్ని మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సీహెచ్.శ్రీధర్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన వారికి ప్రధానార్చకుడు రామకృష్ణ, వేదపండితుడు శ్రీనివాస్ వేదాశీర్వాదం అందించారు. ఆలయ ఈవో డి.రామకృష్ణంరాజు శేషవస్త్రం, ప్రసాదం ఇచ్చారు.

మురుగు కాలువల గట్ల సంరక్షణకు చర్యలు

ఉండి, న్యూస్‌టుడే: మురుగు కాలువ గట్ల సంరక్షణకు ఎక్కడికక్కడ చర్యలు తీసుకుంటున్నామని డ్రైనేజీ శాఖ ఏఈ జయప్రకాష్ తెలిపారు. బొండాడ మేజర్ డ్రెయిన్ గట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఉండి నుంచి వాండ్రం వెళ్లే ప్రాంతంలో ఏర్పాటు చేసిన చేపలు, మాంసం దుకాణాలను మార్కెట్‌లోకి మార్చాలని ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారన్నారు. గట్ల సంరక్షణకు ఏఏ ప్రాంతంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై పరిశీలిస్తున్నామని వివరించారు. బొండాడ మేజర్ డ్రెయిన్ గట్టుపై మసీదు ముఖద్వారం, ఇతర కట్టడాలను తొలగించి ఆ ప్రాంతంలో అంతర్గత రహదారిని నిర్మించనున్నామని జయప్రకాష్ చెప్పారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆక్వా జోన్‌పై గ్రామసభ నిర్వహించారు. ఎఫ్‌డీవో వివేక్ మాట్లాడుతూ జోన్‌లో ఆకివీడు, ధర్మాపురం అగ్రహారం, మాదివాడ ప్రాంతాలు ఉన్నాయని, భూముల వివరాలు నగర పంచాయతీలో నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే మూడు రోజుల్లోపు తెలియజేయాలని వివరించారు. మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిందితుడి అరెస్టు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదేళ్లుగా పోలీసులకు పట్టుబడకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడ్ని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఓ కేసుకు సంబంధించి 2015లో పరారయ్యాడు. అప్పట్నుంచి గాలించినా ఆచూకీ దొరకలేదు. వేరొక కేసుకు సంబంధించి వాయిదా నిమిత్తం భీమవరం వచ్చినట్లు తెలిసి అదుపులోకి తీసుకున్నామని రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్ తెలిపారు.

చెరువులో చనిపోయిన చేపలు

కాళ్ల, న్యూస్‌టుడే: కోలనపల్లిలోని మంచినీటి చెరువులో నాలుగు రోజులుగా చేపలు చనిపోతుండటంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కారణం నీటి కలుషితమా, ఆక్సిజన్ అందకపోవడమా అనేది తెలలేదు. ఇటీవల చెరువులోకి నీరు నింపారు. అది తాగుతున్న తమకు ఏమైనా అవుతుందా అనే భయం ప్రజలను పట్టుకుంది. గ్రామ కార్యదర్శి విజయనిర్మల మాట్లాడుతూ చేపలను తొలగించి బ్లీచింగ్ చల్లిస్తున్నామని చెప్పారు.

జూద శిబిరంపై దాడి.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు సంత మార్కెట్ ప్రాంతంలో జూద శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేసి ఐదుగుర్ని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2,600 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

శాకంబరిగా అమ్మవార్లు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆషాఢమాసం శుక్రవారం సందర్భంగా రెండో పట్టణంలోని దుర్గాలక్ష్మి శాకంబరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మన్ పి.రమేష్ రాజ దంపతులు దాతల సహకారంతో వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించినట్లు ఈవో జి.సీతారామరాజు తెలిపారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని గంగానమ్మకోడు వీధిలో దండుమారెమ్మ, రైల్వే స్టేషన్‌రోడ్డులోని పెద్దింట్లమ్మ శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

CHANGE OF NAME

I, **MOHAMMAD ANWAR KAMAL BASHA** S/o. Mohammad Abdul Gafur, Resident of D.No.9-7-4/12, Nehru Colony, Near Ramalayam, Gunupudi, Bhimavaram, West Godavari District, A.P. 534 201.I Have Changed My Name from **ANWAR KAMAL BHASHA** (Old Name) to **MOHAMMAD ANWAR KAMAL BASHA** (NEW NAME) Hence forth I am being called as **MOHAMMAD ANWAR KAMAL BASHA** for all purposes.

పాస్‌పోర్టు పోయినది

తాడేపల్లి దీప్తి D/o. కృష్ణ, డోర్‌నెం.7-96, పెదపేట, చర్చ్ దగ్గర, మహదేవపట్నం గ్రామం, ఉండి మండలం, పిన్: 534199 ప.గో.జిల్లా, నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు **P7889916** ఒక పాలిథిన్ కవర్లో పెట్టుకుని ది. 10.07.2025 సం॥రం తేదీన జిరాక్స్ తీయించుటకు మహదేవపట్నం నుండి ఆకివీడు సెంటర్ కు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పెట్టిన కవరు జారిపడి పోయినది. ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయగలరు.

తాడేపల్లి దీప్తి D/o. కృష్ణ

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

సత్యనారాయణతో తెదేపా శ్రేణులు

పితానికి ఘన స్వాగతం

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ విదేశీ పర్యటన ముగించుకుని శుక్రవారం స్వదేశానికి చేరుకున్నారు. ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, జడ్పీటీసీ సభ్యుడు సురేశ్‌బాబుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

వారాహిమాతకు కుంకుమ పూజలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడిలో శ్రీవారాహి మాతకు శుక్రవారం ఉదయం అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి, పుష్పాలతో అలంకరించారు.

జననీ.. వన రూపిణీ

యలమంచిలిలో కనకదుర్గమ్మ

ఆచంటలో వనువులమ్మ

యలమంచిలి, న్యూస్‌టుడే: ఆషాఢమాస శుక్రవారం సందర్భంగా పలు ప్రాంతాల్లో అమ్మవార్లను శాకంబరి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. యలమంచిలి మండలం దొడ్డిపట్ల పరిధి మామిడితోటలో కొలువైన కనకదుర్గా దేవిని పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో ముస్తాబు చేశారు. అమ్మవారి సన్నిధిలో శ్రీచక్రం వద్ద కుంకుమపూజలు చేశారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్లలోని మిరియాల వారి వీధిలో కొలువైన కనకదుర్గమ్మను భక్తులు శాకంబరి రూపంలో అలంకరించారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరు గ్రామ దేవత వనువులమ్మను కూరగాయలు, పండ్లతో అలంకరించారు. ఆలయానికి వచ్చిన మహిళలకు పసుపు, కుంకుమ, వస్త్రాలు పంపిణీ చేశారు.

నరసాపురం పట్టణం, పాలకొల్లు ఆధ్యాత్మికం, పెనుగొండ, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి పాలంకి వారి వీధిలో కొలువైన పుంతలో ముసలమ్మ, పాలకొల్లు చింతలతోటలో వేంచేసి ఉన్న దేశాలమ్మ, అచ్చుగట్లపాలెం చిత్రాయి చెర్వుగట్టు వద్ద ముఖధారమ్మ, పెనుగొండలోని నగరేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి మాత శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

పోలేరమ్మకు సారె సమర్పణ..

ఆలయానికి ఊరేగింపుగా వస్తున్న మహిళలు

మార్టేరు, న్యూస్‌టుడే: వెలగలేరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళలు శుక్రవారం ఆషాఢ సారె సమర్పించారు. పానకం కావిళ్లు, పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, వివిధ రకాల మిఠాయిలు, పండ్లతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం సారె సమర్పించి ధూప, దీప నైవేద్యాలతో మొక్కుబడులు తీర్చుకున్నారు.

మార్టేరు, న్యూస్‌టుడే: నెగ్గిపూడిలోని వనువులమ్మ, కనకదుర్గమ్మవార్లు శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు భవానీకాలనీలో కొలువైన కనకదుర్గమ్మకు ఆర్యవైశ్య సంఘం మహిళలు శుక్రవారం సారె సమర్పించారు. తొలుత 50 రకాల పిండి వంటలతో ఆలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు.

కాలభైరవ స్వామికి అభిషేకాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగలో శ్రీఉమావాసుకీ రవి సోమేశ్వరస్వామి దేవస్థానంలో కొలువైన శ్రీకాలభైరవస్వామికి శుక్రవారం పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. శ్రీపార్వతీ దేవికి ఖడ్గమాలార్చన, కామాక్షి మాతకు కుంకుమార్చన, సోమేశ్వరస్వామికి రుద్రాభిషేకం చేశారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు: 80085 74510
ఆచంట: 91212 29087

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ? ఇలపర్రు శివారు గుడిపాడు వద్ద రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో పాటు పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. **- నాగేశ్వరరావు, స్థానికుడు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి చెత్త తొలగిస్తాం. **- శివరాం, పంచాయతీ కార్యదర్శి**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ శివారు చిన్నంవారిపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. **- సీహెచ్ గంగరాజు, స్థానికుడు** ✔ మరమ్మతులు చేయిస్తాం. **- టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో**

మితమే.. హితం

సామాజిక మాధ్యమాల అతివినియోగం వద్దు

మాట్లాడుతున్న సీఐ విజయకుమార్, చిత్రంలో ఎస్సై గంగాధర్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రామచంద్రరాజు తదితరులు

పెనుగొండ, పెనుమంట్ర, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల వినియోగంలో విద్యార్థులు, యువత అప్రమత్తంగా వ్యవహరించాలని.. లేకుంటే సైబర్ మోసగాళ్ల ఉచ్చులో చిక్కుకుని నష్టపోయే ప్రమాదం ఉందని పెనుగొండ సీఐ రాయుడు విజయకుమార్ పేర్కొన్నారు. 'సైబర్ నేరాల కట్టడి - తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో పెనుగొండ ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా సీఐ హాజరై విద్యార్థులకు పలు అంశాలను ఉదాహరణలతో వివరించారు. యువత వ్యక్తిగత చిత్రాలు, పరిమితికి మించి సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిర్గతం చేయొద్దని సూచించారు. చరవాణిలో అపరిచితులతో సంభాషించడం, వివరాలను వెల్లడించడం ద్వారా మోసాలు, వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి అంశాల్లో ఎవరైనా మోసగిస్తున్నట్లు అనుమానం వస్తే సమీప పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. ● బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ సంఖ్యలను ఇతరులతో పంచుకోవడం ద్వారా నగదు కోల్పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు, ఆకర్షణీయమైన జీతం, రుణాల పేరిట సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. ● పర్యటనలు, యాత్రలకు వెళ్లిన సమయంలో తీసుకున్న ఫొటోలు, వీడియోలను అప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఉంచిన సందర్భాల్లో దుండగులు మీరు ఇంట్లో లేరనే విషయాన్ని గుర్తించి చోరీలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయన్నారు.

హాజరైన విద్యార్థులు

1930 నంబరుకు ఫిర్యాదు చేయొచ్చు..

సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ వైవీవీ అప్పారావు మాట్లాడుతూ వాట్సాప్‌కు వచ్చే ఏపీకే ఫైల్స్‌ను, సామాజిక మాధ్యమాల్లో లింకులను తెరవవద్దని సూచించారు. పెనుగొండ ఎస్సై కొప్పిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్వీకేపీ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు చైతన్యంతో మెలగాలన్నారు. ఆంగ్ల అధ్యాపకుడు కె.శశికుమార్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి తానేటి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

కచ్చితత్వంతో వివరాల నమోదు: జేసీ

రేఖా పటాన్ని పరిశీలిస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

మొగల్తూరు, న్యూస్‌టుడే: భూ సర్వేలో అనుభవదారుల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని సంయుక్త కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని జగన్నాథపురం సచివాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాల రేఖా పటాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అడంగల్‌లో నమోదు చేసిన గ్రామకంఠం భూముల క్రయ, విక్రయ రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలని రైతులు జేసీని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థినిని అభినందిస్తున్న కళాశాల సభ్యులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సమూహ నౌక మోడలింగ్ పోటీలకు పాలకొల్లు చాంబర్స్ కళాశాల విద్యార్థిని ఎస్.చిన లక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కె.వి.ఆర్.నరసింహారావు, సభ్యులు, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

చదరంగంతో మేధస్సుకు పదును

పోటీలను ప్రారంభిస్తున్న ఆర్డీవో

పాలకొల్లు, న్యూస్‌టుడే: చిన్నారుల మేధాశక్తికి పదును పెట్టేందుకు చదరంగం దోహదపడుతుందని నరసాపురం ఆర్డీవో దాసి రాజు అన్నారు. ప్రపంచ చదరంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా చెస్ అసోసియేషన్, అనసూయ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో యూరోకిడ్స్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పట్టణ స్థాయి పోటీలను ఆర్డీవో ప్రారంభించారు. 78 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

మొగల్తూరు: ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న రామరాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కృషి చేస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రామన్నపాలెంలో పర్యటించారు. నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు తీరును తెలియజేశారు. మత్స్యకార సహకార సంఘాల ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, నాయకులు మోటుపల్లి రామభాస్కరరావు, బళ్ల శ్రీను, లక్కు శేషు, అడ్డగళ్ల నాని, లక్కు గణపతి, నాగిడి రాంబాబు, ఆకన సుబ్రహ్మణ్యం, వాతాడి ఉమ, కొల్లాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విజ్ఞప్తి

నరసాపురం, న్యూస్‌టుడే: బియ్యపుతిప్పలో ఫిషింగ్‌హార్బర్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవానీ యాదవ్, సభ్యులు ఆర్డీవో దాసి రాజుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించకుంటే ఉద్యమం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని భీమవరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నారపల్లి రమణారావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్యాడీ అండ్ రైసు వర్తకుల సంఘం హాలులో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు.

పేదలకు అండగా నిలిచేందుకే పీ-4 సర్వే

మాట్లాడుతున్న రమణ

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగింపు, పేదలకు అండగా నిలవడమే పీ-4 సర్వే లక్ష్యమని నియోజకవర్గ నోడల్ అధికారి బీవీ రమణ అన్నారు. ఎల్బీచర్ల పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన పీ-4 గ్రామ సభలో ఆయన మాట్లాడారు. సర్వేలో లోపాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గుర్తించిన పేర్లను చదివి వినిపించారు. పంచాయతీ వార్డు సభ్యులు బొడ్డు ఆశిష్‌కుమార్, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ దర్బరేవు డ్రెయిను ఆధునికీకరించి ముంపు సమస్య లేకుండా చూడాలని కోరారు. డీఎల్‌డీవో జి.రాణికి వినతిపత్రం అందజేశారు. డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్-ఛైర్మన్ గుబ్బల మార్రాజు, ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు, ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్, సర్పంచి గుబ్బల యమునా, ఉప సర్పంచి మామాజీ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్ బృందం పర్యటన

ఆశా కార్యకర్తతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

యలమంచిలి, న్యూస్‌టుడే: గుంపర్రు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం శుక్రవారం పర్యటించింది. వీధుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించడంతో పాటు ఇంటింటా సర్వే నిర్వహించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, ఆశాకార్యకర్తలతో విడివిడిగా సమావేశమై వివరాలు సేకరించారు. సర్పంచి తుంగా అమూల్య, ఈవోపీఆర్డీ జేడీవీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మన్నె మాధురి, వీఆర్వో ప్రభాకర్ బృందం వెంట ఉన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న డీయంఅండ్‌హెచ్‌వో

ఉత్తమ వైద్యసేవలే లక్ష్యం

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి గీతా బాయి సిబ్బందికి సూచించారు. పట్టణంలోని మునసబువారివీధి, ఎన్టీఆర్ కాలనీల్లో ఉన్న పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దస్త్రాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అమలులో పోలీసు చట్టం

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం డివిజన్ పరిధిలో ఈ నెల 17 నుంచి పోలీస్ చట్టం 30 అమలులోకి వచ్చిందని డీఎస్పీ జి.శ్రీవేద అరవింద తెలిపారు. శాంతి, భద్రతల పరిరక్షణ నిమిత్తం ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చామని.. వచ్చే నెల 17వ తేదీ వరకు ఇది కొనసాగుతుందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించకూడదని ఆమె సూచించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

ఆచంట, న్యూస్‌టుడే: కొడమంచిలిలోని లక్ష్మీ రాఘవేంద్ర ఆగ్రో కెమికల్స్ దుకాణంలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేశారు. రూ.3,67,062 విలువైన ఎరువుల నిల్వలకు దస్త్రాల్లో తగిన వివరాలు లేనట్లు గుర్తించి వాటి విక్రయాలపై ఆంక్షలు విధించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఐ.గోపాలకృష్ణ తెలిపారు.

గురువుల పాత్ర కీలకం

నరసాపురం, న్యూస్‌టుడే: భావితరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమని వైఎన్‌సీ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ స్వామినాయుడు, కోశాధికారి పోలిశెట్టి శ్రీరఘురామారావు అన్నారు. కళాశాలలో రెండురోజుల పాటు నిర్వహించిన బోధనోపకరణాల కార్యశాల శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పిట్టా శాంతి అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడారు.

షార్ట్‌సర్క్యూట్‌తో బేకరీ దగ్ధం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతంలో బెంగళూరు అయ్యంగార్ బేకరీ సముదాయంలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. భారీ శబ్దాలతో మంటలు ఎగసిపడ్డాయి. పాలకొల్లు అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి వచ్చేసరికి దుకాణం పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక అధికారి వైవీ జానకిరామ్ మాట్లాడుతూ విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించి దుకాణం మొత్తం దగ్ధమైందన్నారు.

తాగునీటి పథకాలకు రక్షణ కరవు!

కె.బేతపూడి-తుమ్మలపల్లిలో ట్యాంకు ఇలా..

పలు గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ఓవర్‌హెడ్ ట్యాంకులు తుప్పలు, డొంకలు, చెట్ల మధ్య దర్శనమిస్తున్నాయి. వీటిని గ్రామ పంచాయతీ సిబ్బంది, పాలకవర్గాలు పూర్తిగా గాలికొదిలేశాయి. ఓహెచ్‌ఆర్‌లు ఇలా ఉండటంతో పంచాయతీ సిబ్బంది ట్యాంకుల పైకి ఎక్కి శుభ్రం చేసేందుకు కుదరడంలేదు. దీంతో ట్యాంకుల్లో నీరు కలుషితమై కుళాయిల ద్వారా సరఫరా అవుతోందని ప్రజలు వాపోతున్నారు. కె.బేతపూడి తుమ్మలపల్లి, మల్లవరం పెదలంక, గొంది, కె.నవరసపురం తదితర గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ టి.లోకేశ్ మాట్లాడుతూ.. ట్యాంకుల చుట్టూ శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కార్యదర్శులకు సూచిస్తానన్నారు. **- న్యూస్‌టుడే, నరసాపురం గ్రామీణ**

12 కిలోమీటర్లు.. 8 మలుపులు!

పెనుమంట్రలో ప్రమాదకరంగా...

నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే మార్టేరు-పెంటపాడు రాష్ట్ర రహదారిలో మలుపు ప్రయాణికుల పాలిట ప్రాణసంకటంగా మారాయి. ఈ మార్గంలో వెలగలేరు వద్ద ఉన్న రెండు పెనుమంట్రలోని మూడు, ఆలమూరు సొసైటీ వద్ద మరో మలుపు అత్యంత ప్రమాదకరంగా మారాయి. మార్టేరు-నత్తారామేశ్వరం మధ్య సుమారు 12 కిలోమీటర్ల దూరంలో 8 మలుపులు ఉండగా.. అందులో ఆరు మలుపుల్లో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని స్థానికులు నిత్యం భయపడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. కనీసం ఇక్కడ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేసేందుకు అధికారులు చొరవ చూపడం లేదు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

ప్రజల పక్షాన పోరాడుతాం: వైకాపా

మాట్లాడుతున్న ప్రసాదరాజు

పోడూరు, న్యూస్‌టుడే: ప్రజల పక్షాన పోరాటాలు చేసేందుకు వైకాపా శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు పిలుపు నిచ్చారు. తూర్పుపాలెంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడూరి ఉమాబాల, పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

ఆహార పట్టిక అమలు తప్పనిసరి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి బడిలోనే మధ్యాహ్న భోజనం చేసేలా చూడాలని మధ్యాహ్న భోజన పథకం జిల్లా సమన్వయకర్త కె.కృష్ణారావు అన్నారు. కొత్తపేట ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వారానికి ఐదు కోడిగుడ్లు, మూడు రోజులు చిక్కీలు, రుచికరమైన సన్న బియ్యంతో భోజనం అందించాలన్నారు. ఆహార పట్టికను కచ్చితంగా అమలు చేయాలన్నారు.

వ్యాపారి మృతి.. నేత్ర దానం

యలమంచిలి, న్యూస్‌టుడే: పాలకొల్లులోని శ్రీరామ ఆటోమొబైల్స్ అధినేత, టూ వీలర్ ఆటో మొబైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గన్నమనీడి సోమరాజు(50) గుండెపోటుతో శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఆయన స్వగ్రామం యలమంచిలి మండలం శిరగాలపల్లి. మృతుడి నేత్రాలను శ్రీరాజేశ్వరి రామకృష్ణ లయన్స్ నేత్ర వైద్యశాలకు కుటుంబ సభ్యులు దానమిచ్చారు.

సంయుక్త ఎల్పీఎంలపై శిబిరాలు

యలమంచిలి, న్యూస్‌టుడే: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సంయుక్త ఎల్పీఎంల కారణంగా ప్రభుత్వ పథకాలు కోల్పోతున్న లబ్ధిదారుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని చించినాడలో శుక్రవారం నిర్వహించినట్లు తహసీల్దారు పవన్‌కుమార్ తెలిపారు. కాజ, మేడపాడు, శిరగాలపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో శనివారం గ్రామసభలు జరుగుతాయన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళల అక్రమ రవాణా కట్టడిపై ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాలకొల్లు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించారు. సీడీపీవో సీహెచ్ ఇందిర మాట్లాడుతూ మోసగాళ్లు పేద, మధ్యతరగతి యువతులకు డబ్బు ఆశ చూపి మభ్యపెడుతున్నారు. వీటిపై గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో చోటు చేసుకుంది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురం 7వ వార్డుకు చెందిన లంక అప్పారావు (23) పౌరోహిత్యం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం వెళ్లిన ఆయన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ఉల్లంపర్రు వద్ద ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. అప్పారావు తలకు తీవ్ర గాయంకావడంతో అక్కడక్కడే మృతి చెందారు. దీనిపై అతడి బంధువులు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రహదారి ప్రమాదంపై కేసు..

మొగల్తూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో వ్యక్తి గాయపడిన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై జి.వాసు తెలిపారు. ఇటీవల కాళీపట్నంలో లారీ, వ్యాను ఎదురెదురుగా ఢీకొట్టుకున్న ఘటనలో వ్యాను డ్రైవర్ రవికుమార్‌కు గాయమైంది. ఆయనను విజయవాడలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అప్రకటిత విద్యుత్తు కోతలతో యాతన

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట, పోడూరు మండలాల పరిధిలో రాత్రి వేళ అప్రకటిత విద్యుత్తు కోతలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. బుధ, గురువారాల్లో రాత్రి వేళ నాలుగైదు గంటల పాటు సరఫరా నిలిచిపోయింది. గురువారం అర్ధరాత్రి దాటి 1.30 గంటల వరకు పునరుద్ధరించలేదు. శుక్రవారం రాత్రి కూడా ఇదే తరహాలో సరఫరా నిలిచిపోయింది. ఉక్కపోతకు తోడు దోమల బెడదతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడు కారణంగా సరఫరాకు అవరోధం ఏర్పడుతుందని.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని స్థానిక సిబ్బంది చెబుతున్నారు.

CHANGE OF NAME
I, **Geddam Manga, W/o Geddam Solman,** D.No.1-30, Nehru Nagar, Penumanchili Village, Achanta Mandalam, W.G. A.P., Do hereby inform to the public that my name **Geddam Jyothi (Old Name)** has been changed to **Geddam Manga (New Name)** for all purposes.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి

తణుకు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపుదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం నివారిద్దాం- పర్యావరణాన్ని సంరక్షిద్దాం అనే నినాదంతో శుక్రవారం స్థానిక కూటమి కార్యాలయంలో వస్త్ర సంచులను రాధాకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమలో సంఘ కోశాధికారి అర్జి భాస్కరరావు, సభ్యుడు అకెళ్ల సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షుడు హుస్సేన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి వినతి పత్రం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టు కల్పించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతూ వందలాది మంది సుబ్రహ్మణ్య మాలధారణ భక్తులు శుక్రవారం సుబ్బారాయుడికి వినతిపత్రం అందించారు. ముందుగా స్వామివారికి పలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌ను రూ.కోట్లతో అభివృద్ధి చేసినప్పటికీ ప్రయాణికులకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు.

హెచ్చుతగ్గులు ఉంటే వీఆర్వోలను సంప్రదించాలి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పరిధిలో వ్యవసాయ భూములకు జరిగిన రీ సర్వేలో ఎలాంటి అవకతవకలున్నా తమ పరిధిలో వీఆర్వోలను నాలుగు రోజుల వ్యవధిలో సంప్రదించాలని తహసీల్దార్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కడకట్ల, యాగర్లపల్లి సచివాలయాల్లో రీ సర్వేకు సంబంధించిన రికార్డులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల కొలతల్లో హెచ్చుతగ్గులు, అండంగల్‌లో పేర్లు తప్పుగా ఉంటే వెంటనే తమను సంప్రదించాలని సూచించారు.

సైబర్ మోసాలకు అప్రమత్తతతో అడ్డుకట్ట వేద్దాం

తాడేపల్లిగూడెం అర్బన్, పెంటపాడు, న్యూస్‌టుడే: 'ప్రస్తుతం సైబర్ నేరాలు కొందరికి ప్రవృత్తిగా మారిపోయింది. అనేక మార్గాల్లో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారు. అవగాహనతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయొచ్చు' అని తాడేపల్లిగూడెం పట్టణ సీఐ బి.ఆదిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రిన్సిపల్ టి.అశోక్ పర్యవేక్షణలో 'సైబర్ మోసాల నివారణ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ సైబర్ నేరాల తీరు తెన్నులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 'ఎక్కువ శాతం విద్యావంతులు, వృద్ధులే సైబర్ మోసాలకు గురవుతుండటం బాధాకరం. ప్రతి ఒక్కరు వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి. ఏటీఎం, క్రెడిట్, ఆధార్, పాన్ కార్డుల సమాచారాన్ని ఇతరులకు తెలియపరచకూడదు. అనుమానిత నంబర్ల నుంచి వచ్చే లింకులు, ఓటీపీలను షేర్ చేయకూడదు. ఒక వేళ మోసపోతే వెంటనే 1930కు సమాచారం అందించి ఫిర్యాదు చేయాలి. తద్వారా నష్టపోయిన నగదును ఫ్రీజ్ చేసి తిరిగి బాధితులకు అప్పగించేందుకు కృషి చేస్తారు' అని సీఐ పేర్కొన్నారు.

సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

మాట్లాడుతున్న పట్టణ సీఐ ఆది ప్రసాద్

ఆ యాప్‌లకు జోలికి పోవద్దు.. చరవాణిల్లో బెట్టింగ్, లోన్, ఇతర యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దు. గుడ్డిగా గ్యాలరీ, కాంటాక్ట్స్, లోకేషన్ వంటి వాటికి అనుమతులు ఇవ్వకూడదు. ప్రధానంగా లోన్ యాప్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. చాలా మంది యువత అవసరాల కోసం లోన్ యాప్‌ల్లో రుణం తీసుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీసుకున్న అప్పు చెల్లించినప్పటికీ ఇంకా ఇవ్వాలంటూ వేధిస్తుంటారు. ఫొటోలను మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు పంపుతూ భయపెడుతుంటారు. ఇలాంటి సందర్భాల్లో భయపడకుండా సైబర్ నేరగాళ్ల చరవాణి, వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయడంతో పాటు రిపోర్టు చేస్తుండాలి. కాంటాక్ట్స్ లిస్ట్‌లో ఉన్నవారికి జరిగిన విషయం తెలిసేలా స్టేటస్ పెడితే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

కొత్త తరహాలో మోసాలు.. డిజిటల్ అరెస్టులు అంటూ సైబర్ నేరగాళ్లు కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు. కేసుల్లో నిందితులుగా ఉన్నారంటూ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ కేసుల నుంచి బయట పడేస్తామంటూ పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ దొరికినకాడికి దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. వాస్తవానికి డిజిటల్ అరెస్టులు అనేవి లేవు. అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. కార్యక్రమంలో ఆచార్యులు కేవీఎస్ఎన్ రాజు, ప్రశాంతి, సురేంద్ర, ఇప్రేమ్‌బాబు, పుత్రయ్య, సురేంద్ర, హీరా భట్టు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 79950 67078
పెంటపాడు	: 79939 36123
తణుకు	: 85558 50851
అత్తిలి	: 91548 46774

పెంటపాడు, న్యూస్‌టుడే : ? వెలమ యువజన సంఘం భవనం వద్ద ఉన్న మలుపులోని ప్రధాన మురుగు కాలువ వ్యర్థాలతో పూడిపోవడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- రమేశ్, స్థానికుడు**

✔ మురుగు కాలువలో పూడిక తొలగిస్తాం. **- బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

? పెంటపాడులోని కనకసుందరం కాలనీ ఆఖరి వీధిలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగంతా ఇళ్ల చుట్టూ, వీధుల్లో నిలిచిపోతోంది. **- దేవి, స్థానికురాలు**

✔ చర్యలు తీసుకుంటాం. **- బాలకృష్ణ, పంచాయతీ**

అమ్మవార్లకు సారె సమర్పణ

తణుకు, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, తులసి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేల్పూరులో మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని సారె, పట్టు వస్త్రాలు సమర్పించారు. మహాలక్ష్మి అమ్మవారు శాకంబరీదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. దువ్వలో దానేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు గ్రామంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి కావిడి మోసిన రాధాకృష్ణ దంపతులు అనంతరం అమ్మవారికి సారె, పట్టు వస్త్రాలు సమర్పించారు.

దువ్వలో సారె తీసుకొస్తున్న మహిళలు

కావిడి మోస్తున్న రాధాకృష్ణ

శాకంబరిగా లలితాదేవి

పెంటపాడు, న్యూస్‌టుడే : ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని తాడేపల్లిగూడెం పట్టణం జువ్వలపాలెం రోడ్డులోని లలితాదేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కూరగాయలతో శాకంబరిదేవీగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

అలంకరణలో అమ్మవారు

ఆరవల్లి కనకదుర్గమ్మ.. అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఆరవల్లిలో కనకదుర్గమ్మను శుక్రవారం శాకంబరీదేవిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కాయగూరలతో విశేష అలంకరణ చేశారు. ఆషాఢ శుక్రవారం సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఉరదాళ్లపాలెంలో కొలువైన పోలేరమ్మకు ఆషాఢ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి రకరకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో ఉరదాళ్లపాలెం పోలేరమ్మవారు

సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. శుక్రవారం ఆయన తాడేపల్లిగూడెం పట్టణంలోని 26వ వార్డులో పట్నాల రాంపండు అధ్యక్షతన జరిగిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను నాయకులు, ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు డబ్బులు అందుతాయన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, సబ్బినీసు కృష్ణమోహన్, షేక్ బాజీ, శీలి వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

ఆరో వార్డులో కరపత్రం పంచుతున్న బాబ్జీ

విలక్షణ నటుడు ఎస్వీఆర్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కూడలి వద్ద ఎస్వీఆర్ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ తన నటనా శైలితో దేశ వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న ఎస్వీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బోగి రెడ్డి రామ, పాటి నాగేశ్వరరావు, రాగిరెడ్డి ప్రసాద్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు

దోమ కాటుకు దూరంగా ఉండాలి

తాడేపల్లిగూడెం అర్బన్, తణుకు, న్యూస్‌టుడే: పుర ప్రజలు దోమకాటుకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్వీఎస్ ప్రసాద్ సూచించారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 27, 29 వార్డుల్లో శుక్రవారం పరిసరాల శుభ్రతపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● ఇల్లు, పరిసరాల్లో నీటి నిల్వలు గుర్తించి వాటిని తొలగిస్తే దోమకాటు వ్యాధులను అరికట్టవచ్చని తణుకు సబ్ యూనిట్ అధికారి జి వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో జాతీయ డెంగీ మాసోత్సవం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. ఇంట్లోని పాత్రలపై మూతలు ఉంచడాన్ని విధిగా పాటించి దోమ పుట్టుకకు చెక్ పెట్టాలన్నారు.

తాడేపల్లిగూడెం: ప్రదర్శనలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పురపాలక కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. లేని పక్షంలో మరోసారి సమ్మె బాట పడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ధనాల వెంకట్రావు, తాడికొండ జయరాం, ధనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

20న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన తణుకు పట్టణంలోని స్కైబ్రింగ్ స్కూల్ ప్రాంగణంలో జిల్లా స్థాయి చదరంగం పోటీలను నిర్వహిస్తున్నట్లు అకాడమీ జిల్లా కార్యదర్శి ఎస్ఎస్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

సవరణ నోటీసు

[illegible] I.P.No. 22/2025 ప్రకటన creditor IP కి బదులుగా పొరపాటున డెటార్ IP సందేశం వలె ప్రచురణ కాబడినది. కావున సదరు ప్రకటనను ఉపసంహరించుకోవడమైనది అని యావన్మందికి బహిరంగంగా తెలియజేయడమైనది. సరియైన ప్రకటన ఈ రోజున ప్రచురణ చేయడమైనది.

సం/- శనివారపు వెంకట రామకృష్ణ
Advocate for Petitioner
Tadepalligudem, Cell: 9866772026

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
క్రెడిటర్ I.P. No. 22/2025

మధ్య
నీలపోలు ఎన్.ఎస్.ఎస్.ఎల్.పి. వెంకటేష్ నాయుడు,
S/o రామానాయుడు, తాడేపల్లిగూడెం ... పిటీషనర్
మరియు
1. సైపురెడ్డి వెంకటేశ్వరరావు, S/o వెంకట కృష్ణారావు, తాడేపల్లిగూడెం
2. సైపురెడ్డి ఆనంద్ జే, S/o వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం
3. సైపురెడ్డి మౌనిక నిస్సీ, D/o వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం
4. సైపురెడ్డి మురళీ, S/o వెంకటకృష్ణారావు, తాడేపల్లిగూడెం
5. సైపురెడ్డి అభితేజ్, S/o మురళీ, తాడేపల్లిగూడెం
6. సైపురెడ్డి జెస్సీప్రియ, D/o మురళీ, తాడేపల్లిగూడెం
7. సమయం సాయి దుర్గ, W/o శ్రీనివాస్, రామచంద్రరావుపేట, తాడేపల్లిగూడెం
8. ది అఫిషియల్ రిసీవర్, ఏలూరు, ప.గో.జిల్లా ... రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్ గ్రంధములోని దాఖలా 4వ రెస్పాండెంటు వారు పిటీషనర్‌కు ది. 15-02-2023న వ్రాయించి ఇచ్చిన ప్రానోటు బాకీ తీర్చకుండా తనకు గల తాడేపల్లిగూడెం, SRO, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ తాలూకు రి.స.నెం. 17/1లో గల డోర్‌నెం. 13-13-11 కలిగిన 153.6 గజాల రెండతస్తుల ఆర్‌సీసీ భవనం, అసెస్‌మెంటు నెం. 1080011307, 1080005256, విద్యుత్తు సర్వీసు నెం. 019715, 008452, 008148 ఆస్తిని రెస్పాండెంటు-7 పేరిట ది. 23-05-2024వ తేదీన క్రయ దస్తావేజు నెం. 10742/2024రు దస్తావేజును తాడేపల్లిగూడెం SRO నందు రెస్పాండెంట్స్- 1 to 6 కలిసి రిజిస్టర్ చేసియున్నారు. సదరు దస్తావేజు రద్దు పరచుచూ 4వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని పిటీషనర్, పై పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ నోటీసు ఇవ్వడమైనది. అందుపై ఎట్టి అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న ఎడల ది. 05-08-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలియపర్చవలెను. లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియ జేయడమైనది.

సం/- శనివారపు వెంకట రామకృష్ణ
తాడేపల్లిగూడెం Advocate for Petitioner
19-7-2025 Tadepalligudem, Cell: 9866772026

రెండో వార్డు.. సమస్యలు మెండు

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పురపాలిక రెండో వార్డులో ఉద్యానవనాలు అధ్వానంగా మారాయి. వాటి నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో గడ్డి పెరిగి చిట్టడవులను తలపిస్తున్నాయి. ప్రధానంగా 2014లో బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 9.69 లక్షలు వెచ్చించి ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పించేలా చిల్డ్రన్ ట్రాఫిక్ పార్కు ఏర్పాటు చేశారు. దాని నిర్వహణ గాలికొదిలేయడంతో పలువురు వ్యాపారులు అందులో ఆవులను ఉంచుతున్నారు. అలాగే సంతమార్కెట్ సమీపంలో గోస్తని కాలువ గట్టున రివర్‌వ్యూ పార్కును పట్టించుకోకపోవడంతో అందులో సామగ్రి పాడయ్యాయి. అందులో పలువురు ఆలయ నిర్మాణాలు చేపట్టడంతో పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరవైంది.

చిల్డ్రన్స్ పార్కులో కట్టేసిన ఆవులు

దెబ్బతిన్న రోడ్లు

పట్టణంలోని సంత మార్కెట్‌కు ఆనుకుని ఉండటంతో వ్యర్థాలను తినేందుకు మూగజీవులు నిత్యం ఈ వార్డులో సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు సక్రమంగా లేక వర్షాలు వచ్చిన సమయంలో నానా అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ

2 వార్డు నివేదన

జనాభా: 3200
ముఖ్యప్రాంతాలు: సంతమార్కెట్, వెంకట్రామన్న థియేటర్, ఎస్ఎన్‌వీటీ కళాశాల

బస్టాండు ఆధునికీకరణకు చర్యలు: డీపీటీవో

పరిసరాలను పరిశీలిస్తున్న వరప్రసాద్

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ను పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. బస్టాండ్‌లో సౌకర్యాలపై ప్రయాణికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం మరుగుదొడ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వాడుకపు నీరు బయటకు వెళ్లకుండా బస్సులు నిలిచే చోట పేరుకుపోతోందని, సమస్య తక్షణం పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బస్టాండ్‌లో పార్కింగ్ సదుపాయానికి అవసరమైన స్థలాన్ని గుర్తించాలన్నారు. బస్టాండ్ ప్రాంగణాన్ని సీసీ రోడ్లతో అభివృద్ధి చేసి, మరుగుదొడ్లు ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ గిరిధర్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుబ్బారావుపేట భవిత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆట వస్తువులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నా రెడ్డి సతీశ్ క్రీడా సామగ్రి, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆకుల సతీశ్, సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఉపాధ్యాయుడు బాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆట వస్తువులను అందజేస్తున్న దాతలు

తెదేపా నాయకుడు బుచ్చిరెడ్డి మృతి

తణుకు, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకుడు, ఏలేటిపాడు మాజీ ఉప సర్పంచి పులగం బుచ్చిరెడ్డి (64) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి గ్రామంలో పెద్దలు, తెదేపా నాయకులు సంతాపం తెలిపారు. బుచ్చిరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి..

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పెద్ద రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. ఒకటో ప్లాట్‌ఫాంపై సుమారు 55-60 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి మృతి చెంది కనిపించడంతో.. ప్రయాణికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వద్ద ఆధారాలు లేకపోవడంతో మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు రైల్వే ఎస్సై పి.సైమన్ తెలిపారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి: సీపీఎం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజలకు షాక్ కొట్టే స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈమేరకు పట్టణంలోని సీతారాంపేటలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలంటూ కర ప్రతాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యుత్తు మీటర్లను తొలగించి వాటి స్థానంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయం మంచికాదన్నారు. దీనికయ్యే ఖర్చును ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు జవ్వాది శ్రీను, శేషు, శ్రీను, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు

అదనపు కట్నం కోసం వేధింపులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అదనపు కట్నం తీసుకురావాలంటూ భార్యను వేధింపులకు గురిచేస్తున్న భర్త, అత్తమామలు, మరో ఇద్దరు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తిలి మండలం వరిఘేడు శివారు ఎర్రనీలిగుంటకు చెందిన పెచ్చెట్టి పూజిత(23)కు అదే గ్రామానికి చెందిన మునగాల మనోజ్ కుమార్‌తో గతేడాది నవంబరులో వివాహం జరిగింది. ఆ సమయంలో పది లక్షల నగదు, పది కాసుల బంగారం కట్నంగా ఇచ్చారు. అదనపు కట్నం తీసుకురావాలంటూ తన భర్త, అత్త, మామ, మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కొంతకాలం నుంచి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని పూజిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తాడేపల్లిగూడెం మెయిన్ బ్రాంచ్(00922), తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన
(అనుబంధం IV చట్టంలోని రూల్ 9 (క్రింద) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం మెయిన్ బ్రాంచ్, [illegible]

తేది : 14.07.2025 సం/-అధీకృత అధికారి
ప్రదేశం : తాడేపల్లిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

LIC HFL LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసీ ఎస్టేట్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము [illegible]

Bank: HDFC Bank, Seethammadhara, Vsp Beneficiary Name: LIC Housing Finance Ltd Collections AC CMS1 Visakhapatnam
Account Number: LHFVK9711200001274, IFSC Code: HDFC0004011

రిజర్వు ధర రూ.13,00,000/- ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.1,30,000/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలం యొక్క వెబ్ సైట్	https://www.bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	02.08.2025 ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 03.00 గం॥ వరకు
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	19.08.2025 సా॥ 04.00 గం॥ లోపు
ఇ-వేలం తేదీ మరియు సమయము	20.08.2025 ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 3.00 గం॥ వరకు

[illegible] https://www.bankeauctions.com [illegible] "M/s. C1 India Pvt Ltd" [illegible] andhra@c1india.com [illegible] 93482 22077 & 90000 56563.

తేది : 18.07.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంతి వసతికి ఇదేం దుర్గతి!

చిత్రంలో కనిపిస్తున్న భవనం కడప నగరం మహిళా ప్రాంగణంలోని వసతి గృహం. ఉద్యోగం, ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చిన మహిళలకు ఆశ్రయం కల్పించేందుకు 2017లో ఏర్పాటు చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహణను గాలికి వదిలేసింది. దీంతో ముళ్లచెట్లు పెరిగి ఆ ప్రాంతం చిట్టడవిని తలపిస్తోంది. ఫ్లోరింగ్ దెబ్బతింది. ప్రస్తుతం పలువురు మహిళలు కొప్పర్తి పారిశ్రామికవాడలో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. వీరంతా సమీపంలోని ప్రాంతాలలో పాటు, నగరంలో రూ. వేలు అద్దెగా చెల్లిస్తూ నివాసం ఉంటున్నారు. వసతి గృహానికి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తే వీరందరికీ ఎంతో మేలు. - ఈనాడు, కడప

శాకంబరీ రూపం.. మురిసే భక్తజనం



జమ్మలమడుగు, న్యూస్‌టుడే: వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు స్థానిక ఆలయంలో శాకంబరీ దేవి అలంకారంలో భక్తులకు శుక్రవారం దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సభ, వాసవీ క్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తొలుత అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. కుంకుమార్చన, అష్టోత్తర పూజలు చేశారు. భక్తులు సామూహికంగా కీర్తనలు ఆలపించారు. మహా మంగళ హారతి అనంతరం ప్రసాదం అందుకున్నారు.

అదిగో చినుకు.. కడపకు వణుకు

◆ ఏళ్లుగా కదలని కాలువల నిర్మాణ పనులు
◆ చిన్నపాటి వర్షానికీ వాగులవుతున్న దారులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించడం, ఆదాయాన్ని పెంచడంలో నగరాలది కీలకపాత్ర. మౌలిక వసతులతో తులతూగే ప్రాంతాలకే పెట్టుబడులు వరిస్తాయి. అందుకే ప్రభుత్వాలు నగరాభివృద్ధికి ప్రాధాన్యమిస్తుంటాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారులను విస్తరించడం.. మురుగు నీటి పారుదల సాఫీగా సాగేలా చూడటం ఎంతో అవసరం. కడప నగరం అందుకు భిన్నంగా నిలుస్తోంది. ఆకాశంలో మేఘాలు కదులుతున్నాయంటే నగరంలోని పలు వీధులు వణుకుతుంటాయి. చినుకు పడితే రహదారులు కాలువలవుతున్నాయి. జనావాసాలు జలావాసాలుగా మారుతున్నాయి. నగరాన్ని ముంపు నుంచి కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలు నీటి మీద రాతలే అవుతున్నాయి.

● **నిర్మిస్తాం.. ఆక్రమణలు తొలగిస్తాం:** ప్రధాన కాలువల్లో పూడికతీత పనులపై ప్రత్యేకంగా పరిశీలన చేయిస్తాం. వరద కాలువల నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి చర్యలు తీసుకుంటాం. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో విద్యుత్తు నియంత్రికల తొలగింపునకు కావాల్సిన నిధులు త్వరలో మంజూరవుతాయి. ఎస్బీఐ కాలనీ వద్ద ప్రత్యామ్నాయ మార్గంలో నిర్మాణం ప్రారంభిస్తాం. వరద నీటి ప్రవాహ మార్గాలపై ఉన్న అన్ని ఆక్రమణలు తొలగిస్తాం. - **మనోజ్‌రెడ్డి, కమిషనర్, కడప నగరపాలక సంస్థ**

● **ఏళ్లు.. అడ్డుగోడలు తొలగించలేరు:** కడపలో వరద నీటి పారుదల వ్యవస్థ ప్రత్యేకంగా లేక పోవడంతో వర్షాలు కురిసినప్పుడు రహదారులు జలమయం అవుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో 23 వరద కాలువలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్లు మంజూరు చేసినా కేవలం నాలుగు చోట్ల పనులు చేపట్టారు. అవీ సత్ఫలితాలివ్వడం లేదు. ● ఆర్టీసీ బస్టాండ్ నుంచి కోటిరెడ్డి కూడలి మీదుగా బుగ్గవంక వరకు కాలువ నిర్మాణం పూర్తిచేసినా.. అడ్డుగా ఉన్న విద్యుత్తు నియంత్రికలు వదిలేశారు. బుగ్గవంకకు అనుసంధానించడంలో లోపంతో ప్రయోజనం ఉండటం లేదు. ● వై.జంక్షన్ నుంచి మినీ బైపాస్ రోడ్డు మీదుగా వరద కాలువ నిర్మించినా సంజన్న కూడలికి అవతలి వైపున ఆధునికీకరించలేదు. ● మినీ బైపాస్ కూడలి నుంచి ఎన్జీవో కాలనీ మీదుగా అప్సరా కూడలి వరకు పనులు ఇంకా పూర్తికాలేదు. ● చౌటపల్లి- ఎస్బీఐ కాలనీ వరద కాలువకు స్థల సేకరణ అడ్డుగా మారింది. ఎమ్మెల్యే మాధవి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించినా పనుల్లో కదలిక రాకపోతోంది.

● **పెద్దలను కొట్టి.. పేదలను వదిలి:** పెన్నా నది, కేసీ కాలువ, బుగ్గవంకల్లోకి వరద నీటిని తీసుకుపోయే వంకలు, వాగులు ఆక్రమణకు గురయ్యాయి. వీటిని గుర్తించడానికి నగరపాలక, రెవెన్యూ అధికారులు 2021లో సంయుక్తంగా సర్వే చేపట్టారు. ఆక్రమణలను గుర్తించిన తర్వాత వాటిని తొలగించడానికి నగరాన్ని ఏడు జోన్లుగా విభజించారు. అనంతరం పేదల కాలనీల్లోని ఆక్రమణలు తొలగించి పెద్దలకు తలొగ్గారు. మూడేళ్లు గడిచినా ఇప్పటికీ ముందుకు పోలేదు. ఆర్టీసీ బస్టాండ్ - అంబేడ్కర్ కూడలి- మినీ బైపాస్ కూడలి- అప్సరా కూడళ్లకు మధ్యన గల ఆక్రమణల వల్ల అనేక ప్రాంతాలు జలమయమవుతున్నాయి.

● **ప్రహసనంగా పూడికతీత:** ఇప్పటికే ఉన్న కొన్ని కాలువల్లో పూడిక పేరుకుపోవడం వరద నీటి ప్రవాహానికి అవరోధంగా మారింది. నామమాత్రంగా పూడికతీత పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నాయి. పారిశుద్ధ్య విభాగం నియంత్రణలో 250 కిమీ మైనర్ కాలువలు, వంద కిమీ మీడియం కాలువలున్నాయి. వీటి నిర్వహణ, పూడిక తీత పనులపై పటిష్ఠ పర్యవేక్షణ కొరవడింది.

యూరియా.. ఇంకా కావాలయ్యా!

◆ అవసరం మేరకు జిల్లాకు రాని ఎరువులు
◆ గోదాములు, తయారీ కేంద్రాల్లో అక్రమ నిల్వలు

ఎరువుల గోదాములో నిల్వలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ తదితరులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో వర్షాధారం, నీటి ఆధారం కింద ఖరీఫ్ కాలంలో 77 వేల హెక్టార్లలో పంటలు సాగు చేస్తుంటారు. వర్షాధారం కింద వేరుసెనగ, పత్తి, కంది, ఆముదాలు తదితర పంటలు., నీటి ఆధారం కింద ప్రధానంగా వరి, పూలు, కొన్ని రకాల పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయానికి ఖరీఫ్ కాలమే ఎంతో కీలకం. ప్రస్తుతం అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున రైతులు సాగుకు సిద్ధమయ్యారు. ఇలాంటి పరిస్థితిలో జిల్లాకు సరిపడా ఎరువులు ఇంకా అందలేదు. ఇదే అదునుగా జేబులు నింపుకొనేందుకు కొందరు వ్యాపారులు తమ వద్ద ఉన్న నిల్వలను నల్లబజారుకు తరలించడం ఆందోళన కలిగిస్తోంది.

● **తనిఖీల్లో దొరుకుతున్న నిల్వలు:** విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ శాఖ అధికారులు ఇటీవల సంయుక్తంగా జిల్లాలో పలు చోట్ల దాడులు చేపట్టారు. దుకాణాలు, తయారీ కేంద్రాలు, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విక్రయాలు, నిలువలకు సంబంధించిన దస్త్రాల నిర్వహణ, డీబీటీ అంశాలపై లోపాలను గుర్తించారు. కడప నగరంలోని ఓ తయారీ కేంద్రంలో రూ.32 లక్షల విలువైన ఎరువులను దస్త్రాల నిర్వహణ లోపంతో సీజ్ చేశారు. ఎక్కువ ధరకు విక్రయించేందుకు వీటిని దాచి ఉంచినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

● వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ అధికారులతో కలిసి కడపలోని ఓ గోదాములో శుక్రవారం తనిఖీ చేశారు. వచ్చిన నిల్వలు, విక్రయించినవి, ప్రస్తుతం ఉన్న వాటికి సంబంధించిన వివరాల దస్త్రాలు పరిశీలించారు. రిజిస్టర్ల నిర్వహణలో లోపం ఉన్నట్లు గుర్తించి రూ.26.94 లక్షలు విలువజేసే ఎరువులను సీజ్ చేశారు.

● **అధికంగా వినియోగం వద్దు:** వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు యూరియాను విరివిగా వాడొద్దని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ పేర్కొన్నారు. యూరియాకు బదులుగా ఇతర కాంప్లెక్స్ ఎరువులను వినియోగించవచ్చని సూచించారు. జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని.. ఇంకా వస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత రానివ్వమని తెలిపారు.

● **ఖరీఫ్‌నకు అవసరం:** 40,390 టన్నులు
● **ఇప్పటికి వచ్చింది:** కేవలం 7,146 టన్నులు
● **రిటైల్ వ్యాపారుల వద్ద నిల్వలు:** 15,627 టన్నులు
● **హోల్‌సేలర్ల దగ్గర ఉన్నవి:** 10,839
● **రైతు సేవా కేంద్రాల్లోని నిల్వలు:** 606 టన్నులు
● **ఎక్కువగా వినియోగిస్తున్నవి:** యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, ఎంవోపీ, ఎస్ఎస్‌పీ

● పాత నిల్వలతో పాటు కొత్తగా వచ్చినవన్నీ కలిపి 27,073 టన్నుల ఎరువులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.
● ఇందులో ప్రస్తుతం వచ్చిన 7,146 టన్నులు మినహా మిగిలిన ఎరువుల విక్రయాన్ని డీబీటీ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియతో మరింత తగ్గిపోనున్నాయి.
● పాత, కొత్త నిల్వలన్నీ కలిపినా ఈ సీజన్‌కు సరిపడా ఎరువు జిల్లాలో అందుబాటులో లేదు.
● యూరియా నాలుగు నెలల కాలానికి 12,025 టన్నులు అవసరమైతే 3,062 టన్నులే వచ్చింది.
● కాంప్లెక్స్ ఎరువులు 20,195 టన్నులకు గాను కేవలం 2,258 టన్నులే జిల్లాకు చేరింది. ● డీఏపీ 4,860 టన్నులకు 1,826, ఎంవోపీ 1,620 టన్నులు, ఎస్ఎస్‌పీ 1,690 టన్నులకు ఒకటి కూడా ఇప్పటి వరకు రాలేదు.

కలెక్టర్ చెబితే ఏంటి!

◆ గోదామును వీడని వైకాపా గుత్తేదారు
◆ పట్టించుకోని మార్కెటింగ్ అధికారులు

వైకాపాకు చెందిన గుత్తేదారు ఆధీనంలో ఉన్న గోదాము

ఈనాడు, కడప: అది మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రజాధనంతో నిర్మించిన గోదాము. రైతులు ధర లేనప్పుడు పంట ఉత్పత్తులను నిల్వ చేసుకుని.. ఆ తర్వాత విక్రయించుకునే సౌలభ్యం కోసం ఉద్దేశించిన కట్టడం. రైతులకు ఉపయోగపడాల్సిన గోదామును వైకాపా హయాంలో ఆ పార్టీకి అనుకూలంగా ఉండే ఓ గుత్తేదారు తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. అందులో తాగునీటి గొట్టాలను నిల్వ చేశారు. ఏళ్లతరబడి ఖాళీ చేయకుండా ఉండిపోతున్నారు. అద్దె కూడా చెల్లించడం లేదు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు నోటీసులిచ్చినా పట్టించుకోలేదు. ఈ విషయాన్ని ఇటీవల నిర్వహించిన డీఆర్సీ సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రస్తావించారు. దీంతో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ విషయంపై ఆరా తీశారు. మార్కెటింగ్ అధికారులపై మండిపడ్డారు. వెంటనే గోదామును సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొలతలు వేసి ప్రభుత్వ నిబంధనలు మేరకు గుత్తేదారు నుంచి అద్దె వసూలు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. అయినా మార్కెటింగ్ శాఖ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోలేదు. వైకాపా హయాంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు గుత్తేదారుకు కేటాయించామని, తమ ప్రమేయం లేదంటూ కొత్తగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి నోటీసు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అటు ఎమ్మెల్యే, ఇటు కలెక్టర్ చెప్పినా మార్కెటింగ్ అధికారులు గోదామును ఖాళీ చేయించకుండా ఉండటంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. వైకాపాతోనే అంటకాగుతూ రైతులకు నష్టం చేస్తున్నారనే విమర్శలను మూటగట్టుకుంటున్నారు.

మళ్లీ మొదటికి మేయర్ అనర్హత అంశం

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప మేయర్ సురేష్‌బాబు అనర్హత అంశంపై హైకోర్టు శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గత కొంతకాలంగా సాగుతున్న చర్చ మరోమారు తెర పైకి వచ్చింది. ● **మే 14:** వర్ధిని కన్‌స్ట్రక్షన్స్ పేరున మేయర్ కుటుంబీకులు నగరపాలక సంస్థలో కొన్ని పనులు చేశారని అధికారులు నిర్ధారించారు. సురేష్‌ను పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు రెండు వారాల అనంతరం అమల్లోకి వస్తాయని అందులో పేర్కొంది. ● **మే 29:** సదరు అనర్హత ఉత్తర్వులపై మేయర్ హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన న్యాయస్థానం 'పురపాలక శాఖ ఇచ్చిన అనర్హత ఉత్తర్వులను పక్కన బెట్టి మేయర్‌కు తన వాదన వినిపించుకోవడానికి అవకాశం ఇవ్వాలి' అని ఆదేశించింది. ● **జూన్ 13:** కోర్టు ఆదేశాల మేరకు సురేష్‌బాబు తన వివరణ ఇవ్వడానికి అవకాశం కల్పిస్తూ పురపాలక శాఖ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ● **జూన్ 16:** పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎదుట హాజరై సురేష్‌బాబు తన వాదన వినిపించారు. ● **జులై 18:** అనర్హత అంశంపై సురేష్‌బాబు తన వాదన వినిపించడానికి అవకాశం ఇవ్వాలని కోర్టు తాజాగా ఆదేశించింది. దీంతో ఆయనకు పురపాలక శాఖ మళ్లీ షోకాజ్ నోటీసు జారీ చేస్తుందా? ఈసారి కార్పొరేషన్ అధికారులు కూడా వివరణ ఇవ్వాల్సి వస్తుందా? ఈ పరిణామాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీయనున్నాయి? అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

బద్వేలును ముంచెత్తిన వాన

◆ 91.2 మి.మీ వర్షపాతం నమోదు ◆ జలమయమైన లోతట్టు ప్రాంతాలు

బద్వేలు ఆర్టీసీ గ్యారేజీలోకి చేరిన నీరు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలికను వరుణుడు ముంచెత్తాడు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు 91.2 మిమీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలవడంతో చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాల్లోని పలు ఇళ్లలోకి మురుగు నీటితో కలిసి వరద వచ్చి చేరింది. దీంతో నిత్యావసర సరకులు తడిసిపోయి పలువురు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ గ్యారేజ్‌లోని మురుగు కాలువ పూడిక తీయక పోవడం, వరద బయటకు వెళ్లే మార్గంలేకపోవడంతో ఆవరణలో నాలుగు అడుగుల మేర నీరు నిలిచింది. బస్సులకు మరమ్మతులు చేసే పిట్లలోకి నీరు చేరింది. దీంతో మరమ్మతులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. బస్సుల విడి భాగాలు భద్రపరిచే గది నీటితో నిండింది. మహబూబ్ నగర్‌లోని పలు ఇళ్లలోకి బురద నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

◆ **జిల్లా సచివాలయం:** జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా బద్వేలులో 91.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. బి.కోడూరులో 38.0, గోపవరంలో 36.2, పోరుమామిళ్లలో 27.0, సీకేదిన్నెలో 26.6, అట్లూరులో 20.2, చెన్నూరులో 14.6, సిద్దవటంలో 14.2, కడపలో 13.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. కడప నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. కోఆపరేటివ్ కాలనీ, లోహియానగర్, ఎస్బీఐ కాలనీ, తిలక్‌నగర్ తదితర ప్రాంతాల్లో కాలువలు పొంగి పొర్లడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

బద్వేలులో ఓ ఇంటిలోకి చేరిన వర్షపు నీరు

పుచ్చులిచ్చి పస్తులుంచుతున్నారు

అంగన్‌వాడీ కేంద్రాలకు నాసిరకం కందిపప్పు

పుచ్చుపట్టిన కందిపప్పు

బద్వేలు, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వాల సమున్నత ఆశయానికి కొందరు గండి కొడుతున్నారు. నాసిరకం, కాలం చెల్లినవి, పుచ్చులున్నవి సరఫరా చేస్తూ లబ్ధిదారులను పస్తులుంచుతున్నారు. బద్వేలు స్టాక్ పాయింట్ పరిధిలో బద్వేలు, గోపవరం, బి.కోడూరు, అట్లూరు మండలాలున్నాయి. వీటి కింద 181 అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వీటిలో 2,374 మంది చిన్నారులు, 979 మంది గర్భిణులు, 876 మంది బాలింతలు లబ్ధి పొందుతున్నారు. బాలింతలకు బియ్యం, కందిపప్పు, పాలు, నూనె, గుడ్లు, రాగిపిండి, అటుకులు, బెల్లం, ఖర్జూరా, చిక్కీలు అందించాల్సి ఉంటుంది. వీరికి ప్రతి నెలా అవసరమైన 5,833 కిలోల బియ్యం, 2,470 కిలోల కందిపప్పు, 1,262 లీటర్ల వంట నూనెను సరఫరా చేసే బాధ్యతను ఓ గుత్తేదారు తీసుకున్నారు.

పాత తేదీలతో ఉన్న కందిపప్పు ప్యాకెట్టు

● **పరిశీలించకుండానే సరఫరా:** సరఫరా బాధ్యత తీసుకున్న గుత్తేదారు నాణ్యతను పరిశీలించకుండానే పుచ్చినవి, కాలం చెల్లిన సరకులను సరఫరా చేస్తున్నారు. బద్వేలు స్టాక్ పాయింట్‌కు శుక్రవారం మూడు వందల క్వింటాళ్ల కందిపప్పు అందించారు. వీటిలో 200 క్వింటాళ్ల వరకు డీలర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేశారు. ఇవన్నీ పుచ్చు పట్టి ఉండటాన్ని లబ్ధిదారులు గుర్తించారు. ఈ విషయమై బద్వేలు గోదాము బాధ్యుడు అల్లీఖాన్‌ను 'న్యూస్‌టుడే' ప్రశ్నించింది. ఆయన మాట్లాడుతూ.. గుత్తేదారు పరిశీలించకుండానే నాసిరకం, కాలం చెల్లిన కందిపప్పు అందించారన్నారు. లబ్ధిదారులకు అందించిన వాటిని తిరిగి వెనక్కి తెప్పిస్తామని తెలిపారు. ఇదే విషయమై బద్వేలు సీడీపీవో శ్రీదేవి మాట్లాడుతూ.. పనికిరాని కందిపప్పును గోదాముకు అప్పగిస్తామని, ఇక మీదట నాణ్యమైనవి సరఫరా చేస్తేనే తీసుకుంటామని తెలిపారు.

30.74 లక్షల మందికి తాగునీరు

గండికోట జలాశయం వద్ద పరిశీలిస్తున్న ఎస్ఈలు

కొండాపురం, న్యూస్‌టుడే: గండికోట జలాశయాన్ని చిత్తూరు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్న, జలవనరుల శాఖ ఎస్ఈ కొండారెడ్డి, ఈఈలు రషీద్ ఖాన్, ఉమామహేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. జలాశయం సమీపంలో ఇన్‌టేక్ వెల్ నిర్మాణం, పంప్‌హౌస్, పైపులైన్ల ఏర్పాటుకు సంబంధించి స్థలాలను చూశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా పైపులైన్ ద్వారా గండికోట నుంచి నీటిని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు తరలించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రెండు విడతల్లో పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. తాగునీటి పథకాలు పూర్తయితే తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, చంద్రగిరి, కుప్పం నియోజకవర్గాల్లోని 40 మండలాలకు చెందిన దాదాపు 30.74 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు.

కొనసాగుతున్న పోలీసు వేట

◆ ఇంకా వీడని విద్యార్థిని హత్య కేసు మిస్టరీ

జమ్మలమడుగు, జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోటలో ఈ నెల 14న చోటుచేసుకున్న విద్యార్థిని హత్య కేసు మిస్టరీ ఇంకా వీడలేదు. బలమైన ఆధారాల కోసం అయిదు రోజులుగా పోలీసుల వేట కొనసాగుతూనే ఉంది. సుమారు 40 మంది పోలీసులు గండికోటలో శుక్రవారం కూడా గాలింపు చర్యలు చేపట్టారు. కోట బయట ఉన్న దుకాణాలన్నింటిని పరిశీలించి ఫోన్‌పే, స్కానర్ల వివరాలు సేకరించారు. మరోసారి సీసీటీవీ పుటేజీని పరిశీలించారు. హత్య చోటుచేసుకున్న రోజు గండికోట ప్రాంతంలో గుర్తించిన ఫోన్ నంబర్లను సేకరించారు. వారిని జమ్మలమడుగు పట్టణ పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఇద్దరు ఎస్సైలు విచారణ చేస్తున్నారు.

గండికోటలోని ఆయుధ కర్మాగారం వద్ద కొనసాగుతున్న గాలింపు చర్యలు

● **ఆలయ పరిసరాల్లో అఘాయిత్యం!:** హత్యకు గురైన రోజు విద్యార్థిని బ్యాగు రంగనాథ స్వామి ఆలయం వద్ద పోలీసులు గుర్తించారు. అక్కడికి 200 మీటర్ల దూరంలో ఉన్న ముళ్లపొదల్లో మృతదేహం లభ్యమైంది. ఆలయం పరిసరాల్లోనే అమ్మాయిని దారుణంగా కొట్టి చంపి ఉంటారని.. అనంతరం మృతదేహాన్ని తీసుకెళ్లి వేరేచోట పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. యువతిపై పాశవికంగా దాడి చేసిన వ్యక్తులు ఎవరై ఉంటారా అని ఆరా తీస్తున్నారు. విద్యార్థిని తరపు బంధువులను జమ్మలమడుగు ప్రాంతంలోని ఓ రహస్య ప్రదేశంలో విచారణ చేసినట్లు సమాచారం.

Wanted Teacher
Physical Science Teacher to teach up to 10th Class and IIT up to 9th.
Qualification : M.Sc. or B.Sc., B.Ed.
Exp. : Minimum 3 Years
Salary : Negotiable
Candidates may send their resumes to **9441011084** whatsapp.
Ushakiran High School
Vempalli, YSR Kadapa Dist.

చూస్తూ ఉంటాం.. తవ్వుతూ పోండి

■ పెన్నా నదిలో ఇసుక తోడేళ్లు ■ హద్దు మీరుతున్న అక్రమార్కులు

పెన్నానదిలో కమ్మపాలెం వద్ద ఇసుకను టిప్పర్ లారీకి ఎత్తుతున్న పొక్లెయిన్

సిద్దవటం, న్యూస్‌టుడే: ఇసుక క్వారీ నిర్వాహకులు బరితెగిస్తున్నారు. పెన్నా నదిలో ఇష్టారీతిన తవ్వకాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే అధిక బరువు వాహనాలతో అనుమతి లేని దారిలో రాకపోకలు సాగిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. తాజాగా తనకు నిర్ణయించిన హద్దులు దాటి ఇతర ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. అయినా అధికారులు కిమ్మనకుండా చోద్యం చూస్తున్నారు.

■ **బెంబేలెత్తిస్తున్న వాహనాలు:** ఒంటిమిట్ట మండలం గొల్లపల్లె పెన్నానదిలో కొందరు ఇసుక క్వారీ నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం సిద్దవటం సరిహద్దులో ఉంటుంది. నిబంధనల ప్రకారం నిర్ణయించిన పరిధిలో తవ్వకాలు సాగించాల్సి ఉంటుంది. కొద్దిరోజులుగా అందుకు విరుద్ధంగా సాగుతోంది. గొల్లపల్లెకు సరిహద్దులో ఉన్న సిద్దవటం మండలం కమ్మపాలెం వద్ద యంత్రాలతో తవ్వి తరలిస్తున్నారు. గొల్లపల్లె మీదుగా దారి సక్రమంగా లేదంటూ సిద్దవటం మండలం జంగాలపల్లె మీదుగా వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నారు. సామర్థ్యానికి మించిన బరువుతో రోడ్లు దెబ్బతిని అధ్వానంగా మారుతున్నాయి. సదరు వాహనాలతో ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటుండడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

■ **పునరావృతమవుతున్న గత పాపాలు:** గత వైకాపా పాలనలో కమ్మపాలెం వద్ద భారీగా ఇసుక తవ్వకాలు చేపట్టారు. ఫలితంగా పెన్నా గుంతలమయంగా మారింది. సమీపంలోని వ్యవసాయ, తాగునీటి బోర్లు ఒట్టిపోయాయి. మళ్లీ అదే ప్రాంతంలో తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయమై సిద్దవటం తహసీల్దార్ తిరుమలబాబు మాట్లాడుతూ.. ఇసుక తవ్వుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తామన్నారు. హద్దులు దాటి తవ్వకాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

SV COLLEGE OF ENGINEERING, KADAPA
(**AUTONOMOUS**. Accredited by **NBA** & **NAAC**). Ph: **888 66 44 501/ 504/ 505**
HAPPY TO ANNOUNCE THAT
SVCE KADAPA is now AUTONOMOUS
SVCK IS NOW CONVERTED TO **SVCE-OFF CAMPUS**. SAME AS **SVCE TIRUPATI**.
(NIRF RANKED, NBA & NAAC ACCREDITED & AUTONOMOUS)
COURSES OFFERED AT SVCE KADAPA:
CSE, CSE (AI & ML), ECE
APPLY ONLINE NOW
NEW EAPCET CODE:
SVCEOC

Visit the campus or call 888 66 44 501/4/5 for any enquiries regarding EAPCET COUNSELLING or ADMISSIONS

(c) eenadu

21న చలో విజయవాడ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : విద్యుత్తు శాఖలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం కడప ప్రెస్‌క్లబ్‌లో చలో విజయవాడకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పోస్టుల ఖాళీగా ఉన్నాయని, వాటన్నింటినీ కాంట్రాక్టు ఉద్యోగులతో భర్తీ చేయాలని డిమాండు చేశారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని డిమాండు చేశారు. విశ్రాంత పొందిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విద్యుత్తు ఉద్యోగులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు మల్లికార్జున్ రెడ్డి, నాగసుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకులం... సేవే పరమార్థం

❖ ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

దత్తాపురంలో ఏర్పాటు చేసిన పిరమిడ్ ధ్యాన కేంద్రం

కొండాపురం, పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : జాతి నిర్మాణ క్రతువులో యువ భాగస్వామ్యం ఎంతో కీలకం. దేశ సంపదను పెంచి పోషించే చోదక శక్తి యువతే. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు యువకులు సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ.. అందరి మన్ననలు అందుకుంటూ శెభాష్ అనిపించుకుంటున్నారు.

కొండాపురంలో ఉచిత సేవలకు సిద్ధంగా ఫ్రీజర్ బాక్స్

రుధిర దానం.. మా పథం : నాది 'ఒ' పాజిటివ్ రక్తం. నేను ఇప్పటికే 7 సార్లు రక్తదానం చేశాను. 'బ్లడ్ డోనర్స్ ఎమర్జెన్సీ 24×7 గ్రూపు'లో సభ్యుడిగా ఉన్నాను. అత్యవసర సమయంలో సాటి మనిషిని కాపాడేందుకు మన కున్న అవకాశమిది. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతగా నిలుస్తున్నందుకు నాకు ఎంతో సంతృప్తి కలుగుతోంది. యువతీ, యువకులు అత్యవసర సమయంలో రక్తం దానం చేయడానికి సిద్ధంగా ఉంటాను.

- రామ్‌ప్రసాద్‌రెడ్డి, యువ రైతు, రామిరెడ్డిపల్లె

పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏర్పాటు.. : యువత, గ్రామస్థుల సహకారంతో దత్తాపురం ఆర్అండ్ఆర్ కాలనీలో పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏర్పాటు చేశాం. నిత్యం కేంద్రంలో మహిళలు ధ్యాన సాధన చేస్తున్నారు. అలాగే యువకులందరం కలిసి డీటీపీ గ్రీన్ ఆర్మీ పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాం. అన్ని వీధుల్లో మొక్కలు నాటాం. అవి వృక్షాలుగా మారి నీడనిస్తున్నాయి. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న వారికి బాసటగా నిలుస్తున్నాం. ఉద్యోగాలు పొందేలా అవగాహన కల్పిస్తున్నాం. పదో తరగతిలో మార్కులు అధికంగా వచ్చినవారికి బహుమతులు అందజేస్తున్నాం.

- మహేష్‌రెడ్డి, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు, దత్తాపురం

పేదలకు అండగా..: ఎవరైనా చనిపోతే వారి కోసం ఫ్రీజర్ బాక్స్ కావాలంటే తాడిపత్రి, ముద్దనూరు నుంచి సుమారు రూ.7 వేల వరకు ఖర్చు చేసి తెచ్చుకోవాల్సి వచ్చేది. దీంతో చాలా మంది పేదలు ఫ్రీజర్‌ను తెచ్చుకోలేని పరిస్థితి ఉండేది. సుమారు రూ.80 వేలు ఖర్చుచేసి ఫ్రీజర్‌ను ప్రజలకు ఉచితంగా కొండాపురంలో అందుబాటులో ఉంచాను. అలాగే ప్రజలు సేదతీరడం కోసం పలు గ్రామాల్లో 45 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశాను. వేసవికాలంలో ఎస్‌బీఐ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నాను. కొవిడ్ సమయంలో ఉచితంగా మాస్కులు పంపిణీ చేశాను.

- ప్రభాకర్‌రెడ్డి, సాయిజ్యోతి ఫొటో స్టూడియో, కొండాపురం

గత పాపం.. తల్లులకు సంకటం

● భూ రీసర్వేలో దొర్లిన తప్పులు ● పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు

ఈనాడు, కడప : రెవెన్యూ అధికారులకు ప్రజల నుంచి చేదు అనుభవం ఎదురవుతోంది. రీసర్వే పేరిట చేసిన తప్పిదాలతో జిల్లాలో 'తల్లికి వందనం' పథకం కింద పలువురు అర్హులు కూడా అనర్హుల జాబితాలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసింది. ఒకటి నుంచి ఇంటర్ వరకు చదివే పిల్లలు ఎంత మంది ఉన్నా ఆ తల్లికి పథకం కింద రూ.13 వేలు చెల్లించింది. కొందరికి అర్హత ఉన్నా అవకాశం వరించకుండా పోయింది.

ఇదీ సమస్య : రీసర్వేలో భాగంగా పాత సర్వే సంఖ్యల స్థానంలో ఎల్‌పీఎం నంబర్లు నమోదు చేశారు. ఎల్‌పీఎం సంఖ్యల కింద భూమి భాగస్వామ్యులందరికీ భూమి మొత్తాన్ని చూపించారు. దీంతో రెండు ఎకరాల స్థానంలో పది ఎకరాలుగా రికార్డుల్లో నమోదయ్యాయి. ఈ భూమి ఆధార్ కార్డుతో లింకు కావడంతో తల్లికి వందనం పథకం కింద అనర్హులుగా మారారు. ఈ వ్యవహారం ఎక్కువగా వైకాపా హయాంలో చోటు చేసుకుంది. ఆ ప్రభుత్వంలో చోటు చేసుకున్న తప్పిదాలు పేదలకు ఇప్పుడు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. దీంతో రెవెన్యూ అధికారుల చుట్టూ నిత్యం ప్రదక్షిణ చేస్తున్నారు. సమస్య తెలుసుకున్న జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించారు. జిల్లాలోని ఆర్డీవోలతో శుక్రవారం మాట్లాడారు. ఇలాంటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం దిశగా చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

రామలింగారెడ్డికి పోలీసు భద్రత ఇవ్వండి

❖ కడప జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: రాజకీయ, వ్యాపార కార్యకలాపాలతో తనకు శత్రువులు పెరిగారని, వారి నుంచి ప్రాణహాని ఉన్నందున పోలీసు భద్రత కల్పించాలని వైఎస్సార్ కడప జిల్లా వేముల గ్రామానికి చెందిన లింగాల రామలింగారెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రామలింగారెడ్డి సొంత ఖర్చుల మేరకు మూడు నెలలపాటు 1+1 పోలీసు భద్రత ఇవ్వాలని కడప జిల్లా ఎస్పీని ఆదేశించింది. ప్రాణహాని విషయంలో భద్రతా సమీక్ష కమిటీ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని సంబంధిత అధికారులకు సిఫార్సులు చేయాలని స్పష్టం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

రెండు వ్యాయామ సంఘాల విలీనం

ఐక్యత చాటుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : రెండు వ్యాయామ సంఘాలు ఒకటయ్యాయి. కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ హాల్‌లో శుక్రవారం వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన ఏపీఎస్ ఏపీఈ అసోసియేషన్, ఏపీ పీఈటీస్ - ఎస్ఏ పీఈ అసోసియేషన్‌లో విలీనమైంది. ఈ సందర్భంగా సంఘం నాయకులు ప్రవీణ్‌కుమార్, శివశంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యాయామ ఉపాధ్యాయ వ్యవస్థ బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు అందించడం కోసం రెండు సంఘాలు ఏకమయ్యాయని అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలపై కలిసికట్టుగా పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపాల్‌రెడ్డి, సాజిద్, సునీల్, నిత్యప్రభాకర్, జిలానీబాషా, రమేష్, మహబూబ్‌బాషా, అరుణకుమార్, విజయలక్ష్మి, ప్రసాద్‌రెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ అమలుకు ఉపాధ్యాయుల డిమాండ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : వివిధ కారణాలతో ఆలస్యంగా నియామకాలు పొందిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆ ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కన్వీనర్ తిరుపాల్ మాట్లాడుతూ సీపీఎస్ అమలు తేదీ కంటే ముందే నోటిఫికేషన్ వెలువడిన నోటిఫైడ్ జాబితాలో ఎంపికైన తమకు కొన్ని కారణాల నేపథ్యంలో ఆలస్యంగా విధుల్లో చేరామన్నారు. ఈ నేపథ్యంలో తమకు పాత పింఛను విధానాన్ని అమలు చేసి న్యాయం చేయాలని కోరారు. దేశంలోని 16 రాష్ట్రాలతోపాటు రైల్వే, తపాలా, సెంట్రల్ బెటాలియన్ పోలీసు తదితర శాఖలకు పాత పింఛను విధానం అమలు చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 57 మెమో ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వారి ఆందోళనకు పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయభాస్కర్, సుధాకర్, ప్రదీప్‌కుమార్, వీరప్రతాప్, నాగేశ్వర్‌రెడ్డి, సునీల్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు

అభ్యసన సామర్థ్యాల పెంపునకు చర్యలు

ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఈఓ షంషుద్దీన్

కడప విద్య, న్యూస్‌టుడే : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఉపాధ్యాయ సంఘాలు ఆ దిశగా సహకారం అందించాలని డీఈఓ షంషుద్దీన్ కోరారు. శుక్రవారం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి సూచనలు సలహాలు, సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్లు పెంచామన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్ఏ-1 పరీక్ష పూర్తయిన తరువాత తల్లిదండ్రులతో విద్యార్థుల ప్రోగ్రెస్‌పై ఉపాధ్యాయులు చర్చించాలన్నారు. వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ఇప్పటి నుంచి దాన్ని అమలు చేయాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం రోజూ వందశాతం నమోదు కావాలన్నారు. విద్యార్థుల హాజరును సరైన సమయంలో నమోదు చేయాలన్నారు. అడకమిక్ పరంగా అభివృద్ధికి సంఘాలన్నీ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, నాయకులు మహేశ్‌బాబు, ఇలియాస్‌బాషా, జమాల్‌రెడ్డి, తిరుపాల్, ఖాదర్‌బాషా, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, నరసింహారెడ్డి, శివార్జున తదితరులు పాల్గొన్నారు.

కడప ఉక్కు సాధనకు దిల్లీలో ధర్నా

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

జమ్మలమడుగు (గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలంటూ శుక్రవారం దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ విభజన హామీల్లో స్పష్టంగా పొందుపరిచిన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. ఉక్కు పరిశ్రమ ఎన్నికల వాగ్దానంగా మాత్రమే మిగిలిపోయిందని, శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప పనులు ముందుకుసాగడంలేదన్నారు. కడప ఉక్కు సాధనకు జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అదిల్, కమిటీ సభ్యులు ప్రసాద్, సురేంద్ర, పిచ్చయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

జీతాల సమస్య పరిష్కరించాలని ఏపీటీఎఫ్ వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల జీతాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కడప కలెక్టరేట్‌లో జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు వెంకటేశ్వర్లుకు ఏపీటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ జూన్‌లో జరిగిన బదిలీల్లో భాగంగా నూతన పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు కేటాయించి జీతాలు చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. 24 ఏళ్లు పూర్తయిన ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేలు మంజూరు చేయడంలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు పింఛను మంజూరు పత్రాలను సంబంధిత సబ్ ట్రెజరీలకు పంపడంతో తీవ్ర జాప్యం జరుగుతోందని, వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సరెండర్ లీవు బిల్లులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌బాషా, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరిబాబు, జిల్లా కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, రామసుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో కొనసాగిన విచారణ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప కేంద్ర కారాగారంలో చరవాణులు లభ్యమవుతున్న అంశంపై రాజమహేంద్రవరం డీఐజీ రవికిరణ్ చేపట్టిన విచారణ మూడో రోజైన శుక్రవారం కూడా కొనసాగింది. చరవాణులు ఏవిధంగా జైల్లోకి వస్తున్నాయంటూ అధికారులను విచారించారు. చరవాణులను బయటి నుంచి ఎవరు తెస్తున్నారు.. సహకరిస్తున్నది ఎవరనేది తెలుసుకునే దిశగా ఆరా తీశారు. మూడు రోజుల పాటు సాగిన విచారణలో వెలుగు చూసిన అంశాలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదించారు.

నిందితులను గుర్తించడంలో పోలీసు వైఫల్యం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : గండికోటలో విద్యార్థిని హత్య జరిగి అయిదు రోజులైనప్పటికీ నిందితుల ఆచూకీ గుర్తించకపోవడం సిగ్గుచేటని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేశు యాదవ్ విమర్శించారు. విద్యార్థిని హత్య కేసు మిస్టరీని ఛేదించాలని కోరుతూ శుక్రవారం కడప అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయిదు రోజుల కిందట విద్యార్థిని హత్య జరిగితే ఇప్పటి వరకు నిందితులను గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. శవ పరీక్ష నివేదికను బహిర్గతం చేయాలని డిమాండు చేశారు. ఈ ఘటనలో రాజకీయ జోక్యం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. హోంమంత్రి ఈ ఘటనపై స్పందించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆంజనేయులు, గుర్రప్ప, జేవీ రమణ, ఓబయ్య, సంగటి మనోహర్, రామాంజనేయులు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ గారూ.. స్నాతకోత్సవానికి రండి

గవర్నర్‌కు మొక్క అందిస్తున్న వీసీ అల్లం శ్రీనివాసరావు

మారుతీనగర్, న్యూస్‌టుడే: యోగి వేమన విశ్వవిద్యాలయం 11, 12, 13, 14వ స్నాతకోత్సవాల నిర్వహణకు అనుమతివ్వాలని, కులపతి హోదాలో హాజరు కావాలని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల కులపతి అబ్దుల్ నజీర్‌ను విజయవాడలోని రాజభవన్‌లో కలిసి ఆహ్వానించినట్లు వైవీయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. సానుకూలంగా స్పందించిన గవర్నర్ ఆగస్టు చివరి వారంలో స్నాతకోత్సవం నిర్వహించుకోవాలని ఆయా తేదీల వివరాలు తమ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. మరోవైపు యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెండో సెమిస్టర్ పరీక్షలను ఉప కులపతి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణలో తీసుకుంటున్న జాగ్రత్తలను చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య కాత్యాయని వివరించారు.

ప్రమాదాల రహిత ఆర్టీసీగా తీర్చిదిద్దాలి

మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ చంద్రశేఖర్, చిత్రంలో ఆర్ఎం గోపాల్‌రెడ్డి తదితరులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : ప్రమాదాల రహిత ఆర్టీసీగా తీర్చిదిద్దాలని కడప జోన్ ఈడీ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో డ్రైవర్లకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ప్రయాణికులతో ఏ విధంగా వ్యవహరించాలనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు ఇప్పటికీ చాలా మంది మద్యం తాగి విధులకు వస్తున్నారన్నారు. ఇలా వచ్చే వారిపై ఏమాత్రం ఉపేక్షించమని స్పష్టం చేశారు. ప్రశాంతమైన మనసుతో విధులకు రావాలని సూచించారు. డ్రైవర్లు సమయానికి నిద్రపోతే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క డ్రైవరు పంచ సూత్రాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. అలానే ఇంధనాన్ని పొదుపుగా వాడాలని సూచించారు. వర్షాకాలంలో డ్రైవర్లు చాలా అప్రమత్తంగా బస్సులు నడపాలన్నారు. కార్యక్రమంలో డీఎం దిల్లేశ్వరరావు తదితరులున్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ఇండియన్ బ్యాంక్

ALLAHABAD

కడప శాఖ, ఫోన్ నెం. : 08562-241816

20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప, ఆం.ప్ర.

స్వాధీనత ప్రకటన (చరా మరియు స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) క్రింద

ఇందుమూలముగా, ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుకొనవలసిన సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60రోజుల లోపు నోటీసు **తేదీ.07.04.2025** నాటికి తెలిపిన బకాయి **రూ.7,40,04,742.00 (అక్షరాల ఏడు కోట్ల నలభై లక్షల నాలుగు వేల ఏడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.08.04.2025** నాటి నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ బకాయిలతో పూర్తిగా తిరిగి చెల్లించమని మా **కడప శాఖ** కు చెందిన **ఋణగ్రహీతలు**

1. శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : శ్రీ పిట్టర్ మహబూబ్ పీరా

చిరునామా 1: 14533 డైమండ్ పార్క్ లేన్, కాన్రో, టెక్సాస్-77384 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

చిరునామా 2 : 10503, ఫ్లాక్సెన్ మనోర్ CT స్ప్రింగ్, TX, 77379 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

చిరునామా 3 : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001, ఆం.ప్ర.

చిరునామా 4: డి.నెం.2-17-1, జిఎమ్ టాకీస్, బనగానపల్లె, నంద్యాల జిల్లా-518124 ఆం.ప్ర.

2. శ్రీమతి షేక్ తహేరా బేగం కోగటం, భర్త : శ్రీ పిట్టర్ బద్రుద్దీన్

చిరునామా 1 : 14533 డైమండ్ పార్క్ లేన్, కాన్రో, టెక్సాస్-77384 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

చిరునామా 2 : 10503, ఫ్లాక్సెన్ మనోర్ CT స్ప్రింగ్, TX, 77379 యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా

చిరునామా 3 : 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001,ఆం.ప్ర.

చిరునామా 4 : డి.నెం.2-17-1, జిఎమ్ టాకీస్, బనగానపల్లె, నంద్యాల జిల్లా-518124, ఆం.ప్ర.

వార్లను కోరుతూ **తేది.08.04.2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి లభించిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.**14-07-2025** న దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా ఋణం మొత్తం **తేది.13-07-2025** నాటికి **రూ.7,50,59,065/- (అక్షరాల ఏడు కోట్ల యాభై లక్షల యాభై తొమ్మిది వేల అరవై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు **తేది.14-07-2025** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా కలిపి **ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. **తేది.13.07.2025** నాటికి గల వివరములు దిగువ తెలుపబడినవి.

ఖాతా నెం.	పుస్తక బకాయి	జమకూడు వడ్డీ	అదనపు ఛార్జీలు	ఫీజులు / ఛార్జీలు/ ఎపీఓఎస్	మొత్తం
7492034562	Rs.7,03,15,862.00	Rs.46,79,212.00	Rs.25,674.00	Rs.38,317.00	Rs.7,50,59,065

ఋణగ్రహీతలు చట్టంలో సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

మీలో 1వ వారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1: నంద్యాల జిల్లా, బనగానపల్లి టౌన్, వార్డు నెం.2, సర్వే నెం.189/2 వద్ద ఖాళీ స్థలము శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.

స్థలము విస్తీర్ణం : ఎ.0-17 సెంట్లు లేదా 826.75 చ.గ.లు

హద్దులు : యల్‌యస్‌ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : పి. మహబూబ్ పీరా గారి నుండి దరఖాస్తుదారుడు కొనుగోలు చేసిన స్థలము, **పడమర:** మసూమ్ బాషా దర్గా రోడ్డు, **ఉత్తరం :** సర్కార్ రోడ్, **దక్షిణం :** జియమ్ సినిమా హాల్ ప్రహరీ గోడ.

హద్దులు : ఈవీఆర్ ప్రకారం : తూర్పు : దరఖాస్తుదారుని స్థలము, **పడమర:** రోడ్డు మసూమ్ బాషా దర్గా, **ఉత్తరం :** రోడ్, **దక్షిణం :** జియమ్ టాకీస్ ప్రహరీ గోడ.

ఆస్తి-2 : నంద్యాల జిల్లా, బనగానపల్లి మండలం, బనగానపల్లి గ్రామ పరిధిలో, సర్వే నెం. 189/1 లోని డి.నెం.2/17తో గల స్థలము మరియు నిర్మిస్తున్న జిఎమ్ పిక్చర్ ప్యాలెస్ శ్రీ పిట్టర్ బద్రుద్దీన్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.

స్థలము విస్తీర్ణం : 2914.88 చ.గ.లు

హద్దులు: యల్‌యస్‌ఆర్ మరియు డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : దామల వెంకట సుబ్బయ్య మరియు ఇతరులు స్థలము, ఇల్లు, **పడమర :** దరఖాస్తుదారు మరియు ఇతరుల రూములు, **ఉత్తరం :** ఫాతీమా బీ & ఇతరుల స్థలము, **దక్షిణం :** ఆర్ & బి నంద్యాల రోడ్డు.

స్థలము విస్తీర్ణం : 2420.00 చ.గ.లు

హద్దులు : ఈవీఆర్ ప్రకారం : తూర్పు : డి వెంకట సుబ్బయ్య, పి.బ్రహ్మయ్య, వి.రామకృష్ణయ్య గార్ల స్థలము & దరఖాస్తుదారుని స్థలము, **పడమర :** దరఖాస్తుదారుని స్థలము, **ఉత్తరం :** దరఖాస్తుదారుని ఇల్లు, **దక్షిణం :** రాస్తా & దరఖాస్తుదారుని స్థలము.

ఆస్తి-3 : నంద్యాల జిల్లా, బనగానపల్లి మండలం & గ్రామం, వార్డు నెం.2, సర్వే నెం.189/1 లోని ఖాళీ స్థలము శ్రీ బద్రుద్దీన్ పిట్టర్, తండ్రి : పిట్టర్ మహబూబ్ పీరా గారికి చెందినది.

స్థలము విస్తీర్ణం : 305.55 చ.గ.లు (40 చ.గ.లు + 110.00 చ.గ.లు + 155.55 చ.గ.లు)

హద్దులు: ఐటమ్ నెం.1 (40 చ.గ.లు) : తూర్పు : సర్వే నెం.189/2 స్థలము, **పడమర :** 22' రాస్తా, **ఉత్తరం :** జి.ఎమ్.టాకీస్, **దక్షిణం :** ఆర్ & బి రోడ్డు.

హద్దులు: ఐటమ్ నెం.2 (110 చ.గ.లు) : తూర్పు : 22' రాస్తా, **పడమర :** 22' రాస్తా, **ఉత్తరం :** జి.ఎమ్.టాకీస్, **దక్షిణం :** ఆర్ & బి రోడ్డు.

హద్దులు: ఐటమ్ నెం.3 (155.55 చ.గ.లు) : తూర్పు : 22' రాస్తా, **పడమర :** ఫాతీమా బీ గారి స్థలము, **ఉత్తరం :** జి.ఎమ్.టాకీస్, **దక్షిణం :** ఆర్ & బి రోడ్డు.

తేది: 14.07.2025, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పర్యవేక్షణ లేక దారితప్పిన యువత

రెండు వేర్వేరు కేసుల్లో 11 మంది విక్రేతల అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కడప ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్, అధికారులు వినోద్‌కుమార్, కృష్ణకుమార్, విశ్వనాథ్‌రెడ్డి, సిబ్బంది

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంటు పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన రెండు వేర్వేరు దాడుల్లో 11 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు కిలోల గంజాయి, ఆరు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, పది సెల్‌ఫోన్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అరెస్టైన వారిని శుక్రవారం కడప చిన్నచౌకులోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మీడియా ఎదుట హాజరుపరిచి.. అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి వివరాల వెల్లడించారు. సీకేదిన్నె మండలంలోని చెరువు వద్ద గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది దాడులు చేసి రెండు కిలోల గంజాయిని స్వాధీనపరుచుకున్నారన్నారు. గంజాయి సరఫరాదారులైన సీకేదిన్నెకు చెందిన కవ్వాజి పవన్‌కుమార్, మద్దెల వెంకటరమణ, విక్రేతలు ఖాజీపేట మండలం కొమ్మలూరు గ్రామానికి చెందిన రాజోలు చంద్రశేఖర్‌రెడ్డి, కడప అక్కాయపల్లె వాసి షేక్ ఇంతియాజ్, సీకేదిన్నె మండలం కృష్ణాపురం వాసి వెంకటసాయి, చప్పిడి దేవేంద్రలను అరెస్టు చేశామన్నారు. అలాగే మరో కేసులో ఇందిరానగర్ వద్ద గంజాయి సరఫరా చేస్తున్న సీకేదిన్నెకు చెందిన బాబీ, కడపకు చెందిన అజీజ్, అక్కాయపల్లెకు చెందిన దేరంగుల పవన్‌కల్యాణ్, కడపకు చెందిన ఓర్సు నరసింహ, గౌస్‌మొహిద్దీన్‌లను అరెస్టు చేశామన్నారు. వారి నుంచి మొత్తం నాలుగు కిలోల గంజాయి స్వాధీనపరుచుకున్నామన్నారు. కార్యక్రమంలో కడప ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవికుమార్, అధికారులు వినోద్‌కుమార్, కృష్ణకుమార్, విశ్వనాథ్‌రెడ్డి, మహేంద్ర, నరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని వదిలేశాడు

◆ వైకాపాకు చెందిన వ్యక్తిపై ఫిర్యాదు

డీఎస్పీ మురళీనాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న లావణ్య

పులివెందుల, న్యూస్‌టుడే : కడపలో చదువుకునే రోజుల్లో ప్రేమించి వివాహం చేసుకుని తీరా బిడ్డ పుట్టిన తర్వాత నాకు నువ్వు వద్దని వదిలేసి రెండో పెళ్లి చేసుకున్నాడని, తనకు న్యాయం చేయాలంటూ తిరుపతికి చెందిన వివాహిత కె.లావణ్య శుక్రవారం పులివెందుల డీఎస్పీ మురళీనాయక్‌కు ఫిర్యాదు చేశారు.. పులివెందుల వైకాపాకు చెందిన శ్రీపతి చక్రవర్తి తనను ప్రేమించి మా తల్లిదండ్రులను ఒప్పించి తిరుపతిలో వివాహం చేసుకున్నాడని తెలిపారు. అధిక కట్నం తీసుకుని రావాలని తన భర్తతో పాటు ఆడపడుచులు, అత్తమామలు వేధించారన్నారు. అధిక కట్నం ఇవ్వలేదని ఇటీవల రెండో వివాహం చేసుకుని తనకు అన్యాయం చేశాడని బాధితురాలు కె.లావణ్య అలియాస్ కె.రజని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పుట్టిన బిడ్డ నామకరణం చేసేందుకు రమ్మని పిలిచినా నువ్వెవరో తెలియదంటూ.. తాను పులివెందులకు చెందిన వ్యక్తినంటూ బెదిరించారన్నారు. తన బిడ్డను చంపేందుకు కూడా వెనుకాడ లేదని, బిడ్డను కిడ్నాప్ చేసి తిరిగి మళ్లీ వదిలేశాడని ఆమె వివరించారు. కుమార్తెను కోరుకున్న వాడితో పెళ్లి చేశామన్న ఆనందం కూడా లేకుండా చేస్తున్నాడని లావణ్య తల్లిదండ్రులు వాపోయారు. కేసును పులివెందుల పట్టణ సీఐ చాంద్‌బాషాకు అప్పగించామని, పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ తెలిపారు.

లారీ డ్రైవర్, క్లీనర్ దుర్మరణం

కమల్ సాహెబ్, ఫక్రుద్దీన్ (పాత చిత్రాలు)

ముద్దనూరు, న్యూస్‌టుడే: తాడిపత్రి-కడప ప్రధాన రహదారిలో శుక్రవారం ఉదయం లారీ అదుపుతప్పి కిందపడటంతో కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన లారీ డ్రైవర్ కమల్ సాహెబ్ (64), క్లీనర్ ఫక్రుద్దీన్ (45) దుర్మరణం చెందారు. ఎస్ఐ మైనుద్దీన్ వివరాల మేరకు.. బళ్లారి నుంచి చెన్నైకు పైపుల లోడుతో వెళుతున్న సమయంలో ముద్దనూరు మండలంలోని గంగాదేవిపల్లె గ్రామ సమీపంలోకి రాగానే లారీ అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్ మృతిచెందారు. వీరి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించిన పోలీసులు చిరునామా గుర్తించి సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేశారు. లారీ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రసవత్తరంగా క్రికెట్ పోటీలు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కడపలో ఏసీఏ సౌత్‌జోన్ అండర్-16 పురుషుల మల్టీ డే రెండో రౌండ్ క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. 3 వికెట్ల నష్టానికి 54 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో కడప జట్టు రెండో రోజు శుక్రవారం బ్యాటింగ్‌ను ఆరంభించి 51.2 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది. జట్టులో ఫైజాన్ 40, కశ్యప్‌రెడ్డి 23 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో రిత్విక్ కల్యాణ్ 5, సాయివిఘ్నేష్ 2 వికెట్లు తీసుకున్నారు. ఆపై కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి 57.5 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేసింది. జట్టులో రోహిత్‌గౌడ్ 51, హరిహరణ్ 22 పరుగులు చేశారు. కడప బౌలర్లలో జయప్రణవ శాస్త్రి 3, చెన్నకేశవ 2, గైబు 2 వికెట్లు తీసుకున్నారు.

అయిదు వికెట్లు తీసుకున్న రిత్విక్ కల్యాణ్ | అర్ధశతకం చేసిన రోహిత్‌గౌడ్ | మూడు వికెట్లు తీసుకున్న జయప్రణవ శాస్త్రి

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

3వ జన్మదిన శుభాకాంక్షలు

చి॥ ధన్విక్

మా ముద్దుల కుమారుడు చి॥ ధన్విక్‌కి 3వ జన్మదిన శుభాకాంక్షలు.

అమ్మ : గ్రీష్మ

నాన్న : S.సుధీర్ కుమార్

నాన్నమ్మ : S.నాగరత్నమ్మ

అబ్బ : S.వెంకటసుబ్బయ్య

ప్రతిమ జ్యువెలర్స్, BKM వీధి, కడప.

CHANGE OF NAME

I, Shaik Noorjahan Begum (Old Name), W/o, S.Jafarvalli R/o D.No: 4-6-235, New Colony, Yerraguntla-516309, Kadapa, Andhra Pradhesh. I Changed my name to Shaik Noorjahan. Henceforth, I will be known as Shaik Noorjahan.

FINANCIAL SERVICES

ప్రైవేట్ ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీకే ఇళ్ళు, స్థలాలు, పొలాలు, స్కూల్స్/ కాలేజీ ఫ్యాక్టరీలపై ఫైనాన్స్/ టేకోవర్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. నో సిబిల్/బ్రోకర్స్. M.S.R. గ్రూప్, వైజాగ్. ✆ 9491314477.

MARRIAGE SERVICES

శ్రీ పరిణయ మ్యాట్రిమోనీలో పెళ్లి సంబంధాల రిజిస్ట్రేషన్ అమ్మాయిలకు ఫ్రీ అబ్బాయిలకు 50% రాయితీ. జులై 31 వరకు మాత్రమే. మా వద్ద న్యూమరాలజీ, పామిస్ట్రీ, జ్యోతిష్యం, వాస్తు సేవలు కలవు. తిరుపతి ✆ 94918 40669.

REAL ESTATE

TDR Bonds for Sale or Purchase in entire A.P. Contact No.8861738550. Genuine Buyer's Only.

TO LET

సాయిరెసిడెన్సీ ఫ్లాట్ నెం. 107, 2 BHK డామినోస్ పిజ్జా వెనుక, నాగార్జున ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రక్కన, RTC బస్టాండ్ ఎదురుగా, కడప. ✆ 94400 46190, 93984 39598.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి పెట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ఒరిగిన గేటు.. రాకపోకలకు చేటు

ప్రొద్దుటూరు అనిబిసెంటు పురపాలక క్రీడా మైదానం లోపలకు వెళ్లే ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద నాలుగైదు నెలల కిందట రూ.1.47 లక్షలతో పెద్ద, చిన్న ఇనుప గేట్లతో కాంక్రీటు స్తంభాలను ఏర్పాటు చేశారు. కానీ రౌండ్ గేటు కింద బేరింగ్ బిగించకపోవడంతో తిరిగేందుకు వీలులేక ఒరిగిపోయింది. ప్రధాన ద్వారం మూసేసిన వేళలో రౌండ్ గేటు నుంచి వెళ్లేందుకు మార్గం లేకుండాపోయింది. దీనిపై పురపాలక ఏఈ దస్తగిరిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

విరిగిన స్తంభం... నడినెత్తిన అపాయం

పురపాలిక పరిధిలోని లక్ష్మీనగర్‌లో నెల రోజులుగా విరిగిన విద్యుత్తు స్తంభం వేలాడుతోంది. అసలే గాలి కాలం కావడంతో స్తంభం కింద నుంచి వెళ్లేందుకు స్థానికులు భయపడుతున్నారు. గాలికి అటూఇటూ ఊగుతూ ఎప్పుడు కింద పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు సిబ్బందికి చెప్పినా సరైన సమాధానం ఇవ్వడం లేదని వాపోతున్నారు. దీనిపై విద్యుత్తుశాఖ డీఈఈ రాజగోపాల్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నాలుగైదు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. -న్యూస్‌టుడే, జమ్మలమడుగు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966434431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

ప్రొద్దుటూరు వందనం

● ప్రొద్దుటూరు పట్టణం : ఇస్లాంపురంవీధిలోని కాలువల్లో మురుగు నిండడంతో దుర్వాసన వస్తోందని ఈనెల 15న సమస్యను ప్రస్తావించడంతో అధికారులు స్పందించారు. ఆ సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి పూడిక పనులను చేపట్టారు.

● ప్రొద్దుటూరు పట్టణం : హోమస్‌పేట నుంచి మసీదు వీధికి వెళ్లే ప్రాంతంలో ఉన్న చెత్తతో నిండిన డబ్బాను తొలగించాలని ప్రజలు కోరారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య అధికారి సమస్యకు స్పందించి చెత్తను తొలగించారు.

● ప్రొద్దుటూరు పట్టణం : సుబ్బిరెడ్డికొట్టాలవీధిలోని ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వెలువడుతున్న వ్యర్థ పదార్థాలను కాలువల్లో వేయకుండా చర్యలు తీసుకున్నారు. పూడిక తొలగింపు పనులను చేపట్టారు.

?: ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరురోడ్డులోని కేవీఆర్‌కాలనీ నుంచి ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లే దారిలో విద్యుత్తు తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. -నాగభరత్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగి, స్థానికుడు

✓: తీగలను సరిచేస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. -కృష్ణకుమార్, ఏఈ, ఈస్ట్ విభాగం, ఏపీఎస్పీడీసీఎల్

?: ప్రొద్దుటూరు పట్టణం గాంధీపార్కు ఎదురుగా ఉన్న వీధిలో విద్యుత్తు తీగలు చెట్ల మీదుగా వెళుతున్నాయి. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. -వంశీ, స్థానికుడు

✓: తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తాం. -సుహాసిని, ఏఈ, పశ్చిమ భాగం, ఎస్పీడీసీఎల్

?: ప్రొద్దుటూరు శివారున ఉన్న టీచర్స్‌కాలనీ అంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న పెద్ద కాలువలో పూడిక తొలగించాలని ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. పూడిక తొలగింపుపై చర్యలు తీసుకోవాలి. -శివ, స్థానికుడు

✓: పూడిక తొలగింపుపై చర్యలు తీసుకుంటాను. -రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, కొత్తపల్లెగ్రామం

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

పునరావాసం.. సమస్యలతో సహవాసం

● కాలనీల్లో కనిపించని మౌలిక వసతులు ● అవస్థలు పడుతున్న నిర్వాసితులు

-న్యూస్‌టుడే, కొండాపురం

గండికోట జలాశయ నిర్మాణం కోసం ఇళ్లు, భూములు త్యాగం చేసిన నిర్వాసితులు పునరావాస కాలనీల్లో సరైన మౌలిక వసతులు లేక నాలుగేళ్లుగా ఇబ్బందులకు గురవుతున్నారు. కొండాపురం, ముద్దనూరు మండలాల పరిధిలో 22 గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. లక్షల ఎకరాలకు సాగునీరందుతుందనే సదుద్దేశంతో జలాశయ నిర్మాణానికి ఆయా గ్రామాలవాసులు అంగీకరించారు. ముంపునకు గురైన కొండాపురం గ్రామానికి ఐదు చోట్ల పునరావాస కాలనీలను ఏర్పాటు చేశారు. ఆయా కాలనీల్లో సరైన మౌలిక వసతులు లేక నాలుగేళ్లుగా నిర్వాసితులు ఇబ్బంది పడుతున్నారు. రామచంద్రానగర్, పాత కొండాపురం ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు అరకొరగా పూర్తి చేశారు. స్త్రీశక్తి భవనం వెనుక ఏర్పాటు చేసిన కాలనీలో ఇప్పటికీ సీసీ, మురుగు కాలువలు ఏర్పాటు చేయలేదు. ఆర్‌అండ్‌ఆర్ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయలేదు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు సకాలం అందకపోవడంతో గుత్తేదారులు పనులు మధ్యలో నిలుపుదల చేశారు. దీంతో ఆయా కాలనీల్లో నివాసం ఉండే నిర్వాసితులు అవస్థలు పడుతున్నారు. ఎస్‌బీఐ సమీపంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన నీటి ట్యాంకుకు మంచినీటి వసతి కల్పించలేదు. దీంతో నిరుపయోగంగా దర్శనమిస్తోంది. పాత గ్రామంలోని జడ్పీ పాఠశాల, జూనియర్ కళాశాల, తహసీల్దారు కార్యాలయం, పశువైద్యశాల, పోలీస్‌స్టేషన్‌..తదితర ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని ఇప్పటికీ ప్రారంభించలేదు. అన్ని అర్హతలున్నా కొందరికి ఇప్పటికీ పునరావాస పరిహారం అందలేదు. కొండాపురంలో 547 మంది నిర్వాసితులను సప్లిమెంటరీ జాబితాలో గుర్తించినా వారికి పరిహారం అందలేదు. వీరికి రూ.53.86 కోట్లు కేటాయించాల్సి ఉంది. గండికోట ముంపు సమస్యలు, పునరావాస కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దారు గురప్పను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా గండికోట పునరావాస కాలనీల్లో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ పనులపై దృష్టిసారిస్తామని పేర్కొన్నారు.

ఆర్‌అండ్‌ఆర్ ఎస్సీ కాలనీలో రోడ్డు దుస్థితి ఇలా

వర్షం వస్తే బురదమయం..

ఎస్సీ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షం వస్తే రహదారి బురదమయంగా మారుతోంది. విద్యుత్తు తీగలు కిందికి ఉన్నాయి. నియంత్రిక ఏర్పాటు చేయాలి. మురుగు వ్యవస్థ అధ్వానంగా ఉంది. మౌలిక వసతులు కల్పించాలి. -సుదర్శన్, ఎస్సీ ఆర్‌అండ్‌ఆర్, కాలనీ, కొండాపురం

వసతుల్లేక ఇల్లు కట్టలేదు

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో ఇంటి నిర్మాణం చేపట్టలేదు. నాలుగేళ్ల కిందట ఎస్సీ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఇంటి స్థలం తీసుకున్నాం. అయితే సీసీ రోడ్డు, మురుగు కాలువలులాంటి కనీస వసతులు లేకపోవడంతో ఇంటి పనులు చేపట్టలేదు. వీధి దీపాలు లేవు. -ప్రసాద్, కొండాపురం

కన్యతీర్థంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేకాలంకరణలో బాలా త్రిపురసుందరీదేవి అమ్మవారు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: కన్యతీర్థంలో శుక్రవారం బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారికి ప్రొద్దుటూరుకు చెందిన సుమారు 120 మంది మహిళలు ఒడిబియ్యం, ఆషాడ మాసం సారెను సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేకాలంకరణ చేసి పూజలు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఎదుట దీపాలు వెలిగించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

శాకంబరి అలంకరణలో భద్రకాళీమాత..

చాపాడు, బద్వేలు గ్రామీణ: చాపాడు అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలోని భద్రకాళిమాత శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనలో అమ్మవారికి మంగళహారతినిచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. బద్వేలు పోరుమామిళ్లరోడ్డులో కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కనకదుర్గాదేవి అమ్మవారిని మహిళలు పలు రకాల కూరగాయలతో శాకంబరీ దేవిగా అలంకరించారు.

తహసీల్దారుకు పరిధి విభజించండి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: కార్పొరేషన్లు, గ్రేడ్-1, 2 పురపాలకల్లో తహసీల్దారుల పరిధిని విభజించాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగారెడ్డి శుక్రవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్కువ మంది ప్రజలు ఉన్న ప్రాంతాల్లో తహసీల్దారులకు పని భారం ఎక్కువై ప్రజలకు అందాల్సిన సేవల్లో జాప్యం జరుగుతోందన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రజలు 80 శాతం ప్రొద్దుటూరులో, 20 శాతం రాజుపాళెంలో ఉండగా ఒకే తహసీల్దారు కార్యాలయం ఉందన్నారు. ప్రొద్దుటూరులో ఇద్దరు, కడపలో ముగ్గురిని నియమించాలని కోరారు.

పుర కార్మికుల సమ్మెకు మద్దతు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మెకు ఛైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి మద్దతిచ్చారు. శుక్రవారం ఆమె శిబిరాన్ని సందర్శించి కార్మికుల పక్షాన మాట్లాడారు. కూరగాయల మార్కెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎన్‌ఆర్.జాఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కాశీం, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి మద్దతు తెలిపారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి కార్మికుల ఆందోళన శిబిరం వద్దకు వచ్చి సమ్మె విరమించాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానంటూ తమ ఆందోళనకు సంఘీభావం ప్రకటించినట్లు సంఘ నాయకులు తెలిపారు. శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన వారిలో పుర ఉపాధ్యక్షులు బంగారెడ్డి, ఖాజా, కౌన్సిలర్ పాతకోట వంశీధర్‌రెడ్డి ఉన్నారు.

వైద్యుడిపై దాడికి నిరసనగా ర్యాలీ

పోరుమామిళ్ల: డాక్టర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోరుమామిళ్ల డాక్టర్ల సంఘం అధ్యక్షుడు కల్యాణ్‌చక్రవర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌లో డాక్టర్‌పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం పోరుమామిళ్లలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చివరి దశలో రోగులు మృతి చెందితే వైద్యులను తప్పుగా భావించడం సరికాదన్నారు.

కలసపాడులో వ్యాధులపై అవగాహన

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని పెండ్లిమర్రి కేజీబీవీ, కలసపాడు పీహెచ్‌సీలో శుక్రవారం మలేరియా సబ్‌యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శైలజ, టి.నరసింహారెడ్డి విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు దోమలవల్ల వ్యాపించే డెంగీ, మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు.

చిరు ధాన్యాల మంజూరు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు మండలానికి చిరు ధాన్యాల పంట విత్తనాలు మంజూరయ్యాయని వ్యవసాయ శాఖాధికారి వరహరకుమార్ తెలిపారు. కంది ఎల్‌ఆర్జీ52, 105 రకాలు 6 క్వింటాళ్లు, మినుము వీబీఈ8, పీబీజీ 104 రకాలు 30 క్వింటాళ్లు, రాగులు వేదవతి రకం 2 క్వింటాళ్లు, జొన్నలు సీఎస్‌వీ 41 రకం 2 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయి.

నిందితులను శిక్షించాలని డిమాండ్

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: గండికోటలో విద్యార్థినిని దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుల గుర్తించి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ సమన్వయకర్త ఇర్ఫాన్ బాషా శుక్రవారం డిమాండు చేశారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మైదుకూరు, న్యూస్‌టుడే: మైదుకూరు, తెలుగుగంగకాలనీ, నంద్యాలంపేట, ఉప్పుగుంటపల్లె, ముక్కొండ, తువ్వపల్లె కూడలి విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 8.15 గంటల నుంచి 10.30 వరకు విద్యుత్తు సరఫరాలో నిలిపివేయనున్నారు. ఈమేరకు విద్యుత్తు శాఖ ఏఈ రామభద్రయ్య తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు

మైదుకూరు, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌పై మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అవినీతి ఆరోపణలు చేయడంపై పురపాలక ఛైర్మన్ మాచనూరు చంద్ర ఆగ్రహించారు. శుక్రవారం ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ తన నుంచి డబ్బు తీసుకోలేదంటే అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండు చేయడాన్ని తప్పుపట్టారు. పురపాలక ఎన్నికల సమయంలో తన వద్ద ఎంత డబ్బు తీసుకున్నారో గతంలోనే చెప్పినా ఇంతవరకు సమాధానం లేదన్నారు. నిజాయతీగా పనిచేస్తున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. అవిశ్వాస తీర్మానం పెడితే తెదేపాకు సహకరిస్తానంటున్న మాజీ ఎమ్మెల్యే కౌన్సిలర్లతో కలిసి చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ సమక్షంలో తెదేపాలో చేరాలని సూచించారు. ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్దమ్మ తల్లి దేవత వద్ద ప్రమాణం చేయాలని తాను సుధాకర్ యాదవ్‌కు డబ్బివ్వలేదని ప్రమాణం చేస్తానన్నారు.

చిచ్చుపెట్టే మాటలు తగదు : తెదేపా కార్యకర్తలు, నాయకుల మధ్య చిచ్చుపెట్టే మాటలు తగదని మైదుకూరు మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ కుర్రా రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చెప్పినట్లు వైకాపా మద్దతుతో పురపాలక ఛైర్మన్ పదవిని దక్కించుకునే దీనస్థితి తెదేపాకు లేదన్నారు. నాయకులు ఏపీ సుమలత, ధనపాల భారతి, యాపరాల సునీత తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్స్ కేటాయింపు వివాదంపై చర్చ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీపీపీలో క్వార్టర్స్ కేటాయింపు విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం ఆర్టీపీపీలోని పలువురు యూనియన్ల నాయకులు ఎస్ఈ (సివిల్) కృష్ణమోహన్‌ను ఆయన కార్యాలయంలో ఈ విషయంపై కలిసి చర్చించారు. సీనియారిటీని బట్టి క్వార్టర్స్ కేటాయించాలని కోరారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా క్వార్టర్స్ కేటాయిస్తున్నారని తెలిపారు. ఆర్టీపీపీ క్వార్టర్స్‌లో ఉద్యోగులకు కాకుండా బయట వ్యక్తులు అద్దెలకు ఇవ్వడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. బయట వ్యక్తులు రావడం వల్ల చోరీలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

సగిలేరు నది ఒడ్డున భూ ఆక్రమణ

ప్లాట్ల రూపంలో చదును చేసిన భూమి

బి.కోడూరు, న్యూస్‌టుడే: సగిలేరు కాలువ ఒడ్డున సుమారు 3 ఎకరాల ఇనాం భూమిని చదును చేసి ఇంటి స్థలాలకు విక్రయించేందుకు సిద్ధం చేశారు. మున్నెల్లి గ్రామ రెవెన్యూ పొలంలోని 313 సర్వే నంబరులో బయట ప్రాంతానికి చెందిన వ్యక్తులు చదును చేసి ప్లాట్ల రూపంలో రాళ్లను నాటారు. చుట్టూ కంచె కూడా వేశారు. మైదుకూరు-పోరుమామిళ్ల రహదారి పక్కనే ఉండటంతో అధిక ధరలు పలుకుతోంది. సుమారు ఎకరం రూ.20 లక్షల లెక్కన చేతులు మారాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. 50 మీటర్ల పక్కనే సగిలేరు కాలువ ఉంది. ఇక్కడ అనుమతులు లేకుండా రెవెన్యూ సిబ్బంది ఇంటి స్థలాలకు ఎలా అనుమతులిచ్చారో.. అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ విషయంపై బి.కోడూరు తహసీల్దారు దస్తగిరయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఈ భూమిలో ఇంటి ప్లాట్లకు తాను అనుమతులివ్వలేదన్నారు. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటానని చెప్పారు.

గంగ జలాశయం-1కు చేరిన కృష్ణమ్మ

కాలువలో ప్రవహిస్తున్న జలాలు

దువ్వూరు, న్యూస్‌టుడే : ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు జలాశయాలు నిండటంతో వెలిగోడు ప్రాజెక్టు నుంచి తెలుగుగంగ కాలువకు నీరు వదిలారు. ఈ కృష్ణా జలాలు దువ్వూరు మండలం చల్లబసాయపల్లె తెలుగుగంగ జలాశయం-1కు శుక్రవారం చేరాయి. ఇక్కడ వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అదునులో తెలుగుగంగకు నీరు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హామీల అమలులో పూటకో అబద్ధం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలు ఎప్పుడు అమలు చేస్తారని వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధా అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రచారంలో అదరగొట్టారని ఇప్పుడు హామీలు అమలు చేయడంలో పూటకో అపద్ధం చెబుతున్నారని ఆరోపించారు. అన్ని పథకాలకు అర్హులున్నా పథకం అమలులో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. 50 ఏళ్లు దాటిన వారు రాష్ట్రంలో 15 లక్షల మంది ఉన్నారు. వీరికి పెన్షన్ మంజూరు చేయకుండా మోసం చేస్తున్నారని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకానికి రైతులకు ఎదురుచూపులే దిక్కయ్యాయని విమర్శించారు. సాగు సమయంలో రైతుకు ఉపయోగపడని పథకం ఎందుకన్నారు. విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్యరెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సి. బాషా, జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ప్రసాదు, మండల ఉపాధ్యక్షుడు రాజశేఖర్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, పక్కన ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, తదితరులు

తెదేపాతో అన్ని వర్గాలకు న్యాయం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లు చేసుకుని అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 5, 6వ వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ తాను వెళ్లిన ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులు జమ అయినట్లు చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ జమ కావడంతో ప్రతి మహిళా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నవీన్, గోవిందు పాల్గొన్నారు.

బాధితులకు ఆసరాగా సహాయనిధి సొమ్ము

ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో 37 మంది బాధితులకు రూ.36.41 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాగులకట్ట వీధిలో కరపత్రాలను అందజేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

ఖాళీ స్థలాలు... దుర్వాసన నిలయాలు

● దోమలకు ఆవాసంగా మారిన దుస్థితి ● వ్యాధుల భయంతో అల్లాడుతున్న ప్రజలు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం ప్రాంతంలో ఉన్న మిట్టమడివీధి, వసంతపేట, రామేశ్వరంమోరీ, బిత్తలచావిడివీధి, అగ్రహారం, విజయమునిరెడ్డికాలనీ, వేపచెట్టు వెనుక ఉన్న వీధి, నీటిట్యాంకు వీధుల్లో సమస్యలు తిష్టవేశాయి. మిట్టమడిలో ఐదో వీధిలోని ఖాళీ స్థలంలో ముళ్లకంపలు పెరిగాయి. ఇక్కడి సమీపంలో ఉన్న మురుగుకాలువ దెబ్బతింది. దీంతో మురుగుతోపాటు వర్షపు నీరు ఖాళీ ప్రదేశంలో చేరడంతో దోమలకు, దుర్వాసనకు నిలయంగా మారింది. భూవారి సందులోని రెండు వీధుల్లో ఇంటింటి కసువు సేకరణ సక్రమంగా చేపట్టడం లేదు. కాలువల్లో పూడికతీత నెలకోసారి తొలగిస్తున్నట్లు మహిళలు ఆందోళన వెలిబుచ్చారు. విజయమునిరెడ్డికాలనీ సమీపంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మునిస్వామి దేవాలయానికి ఎదురుగా ఉన్న వీధుల్లో పందులు ఇళ్ల వద్ద సంచరిస్తున్నాయి. చెత్తడబ్బా ఏర్పాటు చేయకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని ఆప్రాంతవాసులు అంటున్నారు. కాలువల్లో పూడికతీత సకాలంలో పూర్తిస్థాయిలో తొలగించడం లేదన్నారు.

మూతపడిన ఉద్యానం

ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఉద్యానానికి తాళాలు వేశారు. అగస్త్యేశ్వరస్వామి దేవస్థానానికి ఎదురుగా ఉన్న పార్కులో రెండు వైపులా ప్రవేశ మార్గాలు ఉండగా ఒక వైపు మాత్రమే గేటు తెరుస్తున్నారు. రెండో వైపు గేటు తెరవకపోవడం వలన ఆ ప్రాంత మహిళలు చుట్టూ తిరిగి రావడం కష్టమైంది. పార్కులోకి వెళ్లలేకపోతున్నారు. ఈప్రాంతంలోనే మురుగుకాలువల్లో పూడికతీత సకాలంలో చేపట్టడం లేదు.

అధ్వానంగా వసంతపేటరోడ్డు

వసంతపేట ప్రధాన రహదారి తాగునీటికి కొన్నేళ్ల కిందట తవ్విన గుంతలతో దెబ్బతింది. రోడ్డు ఇరుకుగా ఉండడంతో పాటు పలు చోట్ల గుంతలు పడ్డాయి. ఈ రోడ్డులో ఒక వాహనం తర్వాత మరో వాహనం వెళ్లాల్సి వస్తోంది.

వసంతపేట ప్రధాన రహదారి ఇలా..

దోమలకు కేంద్రంగా మిట్టమడి ఐదో వీధిలోని ఖాళీ స్థలం, పక్కనే దెబ్బతిన్న కాలువ

ఫిర్యాదు చేసినా స్పందన కరవు

ఐదో వీధిలో ఖాళీ స్థలాన్ని యజమానులు పట్టించుకోవడం లేదు. పురపాలక అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఖాళీ స్థలంతో పాటు పల్లపుప్రాంతంగా ఉండడంతో వర్షపునీటితో పాటు కాలువ నీరు ఆ ప్రాంతంలో చేరుతోంది. కొందరు మరుగుదొడ్లను ఏర్పాటు చేయడం వలన దుర్వాసన వస్తోంది. దోమలకు నిలయంగా మారింది. పారిశుద్ధ్య కార్మికులు పలు వీధుల నుంచి తెచ్చిన మురుగంతా వేయడం వలన పందులకు ఆవాసంగా మారింది. పురపాలక అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. -శివారెడ్డి, మిట్టమడివీధివాసి

చికిత్స పొందుతూ లారీ డ్రైవర్ మృతి

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతులకు గురైన లారీని బాగు చేసేందుకు సాయం అందించే క్రమంలో ప్రమాదానికి గురైన ఓ లారీ డ్రైవర్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జమ్మలమడుగుకు చెందిన డ్రైవర్ శివశంకర్, క్లీనర్ ఇస్మాయిల్ లారీలో సామగ్రిని ఈనెల 17న సారపాక గ్రామంలోని భద్రాచలం పేపర్ బోర్డు లిమిటెడ్ (బీపీఎల్)కు తరలిస్తున్నారు. నాగారం చెక్‌పోస్టు సమీపంలోకి రాగానే లారీ మరమ్మతులకు గురైంది. పక్కనే సత్యసాయి జిల్లా, సూరపల్లికి చెందిన గార్ల సుందర్‌రాజు (35) లారీ సైతం ఆగింది. ఆయన పేపర్‌లోడుతో బెంగుళూరు వెళ్తూ నాగారంకాలనీ సమీపంలో విశ్రాంతి తీసుకునేందుకు ఆగారు.. ఇదేక్రమంలో శివశంకర్.. సుందర్‌రాజు వద్దకు వెళ్లి లారీ మరమ్మతులు చేయాలని కోరారు. స్పందించిన ఆయన హ్యాండ్ బ్రేక్‌ను గమనించకుండా లారీ కిందకు దూరి మరమ్మతులు చేస్తున్నారు.. హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో లారీ ముందుకు కదిలి సుందర్‌రాజు నడుం మీదకు ఎక్కి తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుడిని హుటాహుటిన కొత్తగూడెం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.. సుందర్‌రాజు అన్న ఫిర్యాదు మేరకు ఎస్సై సురేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో జింక..

మైదుకూరు: అటవీ ప్రాంతం నుంచి మైదుకూరు పట్టణం బద్వేలురోడ్డులోని విద్యుత్తు ఉప కేంద్రం పరిసరాల్లోకి వచ్చిన జింకను గురువారం కుక్కలు వెంటాడాయి. స్థానికులు గుర్తించి కాపాడారు. అటవీ సిబ్బందికి అప్పగించారు. తీవ్రంగా గాయపడి మృతి అదేరోజు మృతి చెందడంతో పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశామని డీఆర్వో లక్ష్మీకుమారి తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక మైదుకూరురోడ్డులో ఓ కాలనీలోని దేవాలయ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు శుక్రవారం తహసీల్దారు గంగయ్యకు ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు విలేకరులతో మాట్లాడారు.

ద్విచక్ర వాహనాల జప్తు

మైదుకూరు, న్యూస్‌టుడే: సంఖ్య పలక లేకుండా మైదుకూరు పట్టణంలో తిరుగుతున్న 22 ద్విచక్రవాహనాలను పోలీసులు జప్తు చేశారు. చైన్ స్నాచింగ్‌లు పెరుగుతున్న నేపథ్యంలో వాహన తనిఖీలు చేపట్టామని సీఐ కె.రమణారెడ్డి తెలిపారు.

పోలీసులపై దౌర్జన్యం.. కేసు నమోదు

కలసపాడు, న్యూస్‌టుడే: కలసపాడు పోలీసుస్టేషన్‌లో శుక్రవారం దౌర్జన్యానికి దిగిన అశ్విన్‌కుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ విజయకుమార్ తెలిపారు. ఆయన వివరాల మేరకు.. పోరుమామిళ్లకు చెందిన అశ్విన్ కుమార్‌కు పుల్లారెడ్డిపల్లెకు చెందిన యువతితో 8 ఏళ్ల కిందట వివాహమైంది. అప్పటి నుంచి అత్తగారి ఇంట్లో ఉన్నాడన్నారు. శుక్రవారం అశ్విన్‌కుమార్ కత్తితో తన భార్యను చంపుతానని బెదిరించడంతో పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారిస్తుండగా హెడ్‌కానిస్టేబుల్ రామగోవిందుపై దౌర్జన్యానికి దిగాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

అడ్మిషన్స్ ప్రారంభం
Open 10th, Open Inter, Distance and Regular UG, PG, BA, BCom, BSc, BBA, BTech, MBBS, MCA, MBA, Ag. BSc, B.Ed. and Etc.
Contact : 9553610886, 8500870503.

CHANGE OF NAME
I, NASRUDDIN KHADAR BASHA (Old Name), S/o MABU, residing at D.No.10/130-321, Indiramma Colony, Mydukur Town & Mandal, Y.S.R. District, AP hereby declare that I have changed my name as SHAIK NASIRUDDIN KHADAR BASHA (New Name) for all future purposes.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

డీఎల్‌డీఓ తనిఖీ

దస్త్రాలను పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ మైథిలీ

సిద్దవటం : సిద్దవటంలోని గ్రామ సచివాలయాన్ని శుక్రవారం డివిజన్ లెవెల్ డెవలప్‌మెంటు అధికారి మైథిలీ తనిఖీ చేశారు. పలు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిత రాయబారులు రోజూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారుల పరిసరాలను తప్పకుండా పరిశుభ్రం చేయాలన్నారు. సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బంది పాత బకాయిలపై ప్రత్యేకంగా దృష్టి సారించి వసూలు చేయాలన్నారు. ఆమె వెంట ఈఓపీఆర్‌డీ యాస్మిన్, సిబ్బంది ఉన్నారు.

ఉక్కు పరిశ్రమ సాధనకు చలో దిల్లీ

కడప రైల్వే స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు

కడప గ్రామీణ : కడప ఉక్కు పరిశ్రమ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చలో దిల్లీ కార్యక్రమం చేపట్టిందని ఆ పార్టీ నాయకులు సత్తార్ తెలిపారు. శుక్రవారం కడప రైల్వేస్టేషన్‌లో ప్రదర్శన చేశారు. అక్కడ నుంచి దిల్లీ వెళ్తున్నామన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని చెప్పినా ఇప్పటికీ చర్యలు లేవన్నారు. విభజన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాసిర్‌హుస్సేన్, నజీర్ అహ్మద్, ఆరీఫ్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

కడప : 8008573428, 8688701384
పులివెందుల : 8008573466, 8008573474
కమలాపురం : 8008573475

?: కడప నాగరాజుపేటలోని పలు ప్రాంతాల్లో కాలువల్లో వ్యర్థాలు తొలగించకపోవడంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది.
- మహమ్మద్, నాగరాజుపేట, కడప

✓: పారిశుద్ధ్య కార్మికులతో కాలువలు శుభ్రం చేయిస్తాం.
- చంద్రశేఖర్, వైద్యాధికారి, నగరపాలక సంస్థ, కడప

?: కడప మురళీథియేటర్ నుంచి జడ్పీకి వెళ్లే దారిలో కాలువపై బండలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- రాజేష్, కడప**

✓: ప్రమాదాలు జరగకుండా కాలువలపై బండలు వేయిస్తాం.
- చంద్రశేఖర్, వైద్యాధికారి, నగరపాలక సంస్థ, కడప. - న్యూస్‌టుడే, చిన్నచౌక్

ఫ్లెక్సీల తయారీకి అనుమతులు తప్పనిసరి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : నగరంలోని ఫ్లెక్సీ దుకాణదారులు పోలీసుల నిబంధనలు పాటించాలని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కడప డీఎస్పీ కార్యాలయంలో నగరంలోని ఫ్లెక్సీ దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ఏదైనా ఫ్లెక్సీ తయారు చేసే ముందు నగరపాలక సంస్థ వారికి చలానా కట్టాలన్నారు. కించపరిచేలా తయారు చేయొద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు చేశారు.

ధైర్యంగా ముందుకు సాగాలి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : సమస్య ఎదురైనప్పుడు మహిళలు కుంగిపోకుండా.. భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని న్యాయవాది కాంచం అనిత సూచించారు. శుక్రవారం సీకేదిన్నె మండలంలో అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. వరకట్న వేధింపుల వ్యతిరేక చట్టం, అదనపు వరకట్నం కోసం వేధించిన వారికి పడే శిక్షలు, సెక్షన్ల గురించి విద్యార్థులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మంగళగౌరి, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

మాట్లాడుతున్న మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శాంతమ్మ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ శక్తియాప్ సేవలు పొందాలని మహిళా ఎస్ఐ శాంతమ్మ అన్నారు. శుక్రవారం కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శక్తియాప్ మహిళలకు, బాలికలకు రక్షణ కల్పిస్తుందన్నారు. శక్తి యాప్ వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని, వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్క మహిళ తమ చరవాణుల్లో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

వేంపల్లె : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల వల్ల మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు అందరూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. యాప్‌ల ద్వారా ఎవరైనా వ్యక్తిగత సమాచారం కానీ, ఖాతా వివరాలు అడిగితే ఇవ్వకూడదని సూచించారు.

పాత కడప ఎస్సీల సమస్యపై పోరాటం

మారుతీనగర్, న్యూస్‌టుడే : పాత కడప దళితుల భూ సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని, కలిసొచ్చే అన్ని పార్టీలను కలుపుకుని పోరాటం ఉద్ధృతం చేస్తామని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో దళితులకు జరిగిన అన్యాయంపై కలిసి పోరాడదాం రండి అనే కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. పాత కడప దళితులకు జరిగిన అన్యాయంపై వాడవాడలా ఉన్న దళిత, గిరిజనులను చైతన్యపరుస్తున్నామన్నారు.

జీవన ఎరువుల వినియోగంతో లాభాలు

జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : పంటలకు జీవన ఎరువుల వాడకంతో నేల ఆరోగ్యం బాగుంటుందని దక్షిణ మండల ప్రాంతీయ పరిశోధన స్థానం తిరుపతి అసోసియేట్ డైరెక్టర్ సుమతి పేర్కొన్నారు. మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులకు సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు ఆమె హాజరై మాట్లాడారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రయోజనాలు పొందాలని సూచించారు. అనంతరం ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోని జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించి సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు సునీల్‌కుమార్, మాధురి, శ్రీవల్లి, భాగవతప్రియ, శిల్పకళ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

అనుమతులుంటేనే ఇళ్ల నిర్మాణాలు

మాట్లాడుతున్న పురపాలక కమిషనర్ రాముడు

పులివెందుల, న్యూస్‌టుడే : ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలంటే పురపాలక శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, లేదంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు స్పష్టం చేశారు. శుక్రవారం పురపాలక కార్యాలయంలో భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, పురపాలక, సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. పురపాలక పరిధిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలంటే తప్పకుండా పన్ను, ఖాళీ స్థలం పన్ను, దస్త్రాలు తదితర అన్నీ కూడా లైసెన్స్ కలిగిన సాంకేతిక నిపుణులను కలిసి సంబంధిత వారు ఆన్‌లైన్లో నమోదు చేసి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణ కాంట్రాక్టర్లు అనుమతులు ఉన్న వాటికి మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రణాళిక అధికారి అజయ్‌కుమార్, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ద్వితీయ వర్ధంతి

కీ.శే. శ్రీ యగ్గని రామయ్య
జననం : 01.07.1962 మరణం : 19.07.2023
భార్య : యగ్గని రాధమ్మ

ముక్కు మూసుకోవాల్సిందే!

● కదలని మురుగుతో ప్రజల బేజారు

రవీంద్రనగర్‌లోని బుగ్గవంక ప్రహరీ పక్కన కొత్తగా నిర్మించిన కాలువలో జమ్ము, గడ్డి, చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండింది. ఇలా ఉంటే మురుగు ఎలా పారుతుందని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మురుగు ముందుకు పారకపోవడంతో దుర్వాసన వస్తోంది. దీంతో దోమల సంతతి పెరిగి జ్వరాలు ప్రబలుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే : కడప నగరాన్ని మురుగు సమస్య పట్టిపీడుస్తోంది. ఇది ఏదో ఒక కాలనీ వాసులకే పరిమితం కాలేదు. నగరంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఆ సమస్యను ఎదుర్కొంటున్నారు. చాలా కాలువలు పిచ్చిమొక్కలు, వ్యర్థాలు, జమ్ము, గడ్డి, వ్యర్థాలతో నిండిపోయాయి. వాటి గురించి అటు ప్రజాప్రతినిధులు.. ఇటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులెవరూ పట్టించుకోవడంలేదు. నగరంలో నాగరాజుపేట, రవీంద్రనగర్, గౌస్‌నగర్, ఖలీల్‌నగర్, ఏఎస్‌ఆర్ నగర్, తిలక్‌నగర్, ఆటోనగర్, పీఎస్ నగర్ తదితర కాలనీల్లోని మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయి. కొన్ని చోట్ల పూడికలతో నిండిపోయాయి. ● బిల్టప్ సమీపంలోని రోడ్డు పక్కనున్న కాలువల పరిస్థితి దారుణంగా ఉంది. చాలా వరకు కాలువలపై కట్టడాలు నిర్మించడం సమస్యగా మారింది. కొంత మంది ఏకంగా బండలు, స్లాబ్ వేశారు. దీంతో కాలువలు పూడికతో నిండిపోయాయి. వాటిని తొలగించడం కష్టంగా మారింది. ఏఎస్‌ఆర్ నగర్, తిలక్‌నగర్, పీఎస్ నగర్ ప్రాంతాల్లో సరైన కాలువలు లేకపోవడంతో మురుగు రోడ్డుపై వదిలేయాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

ఎన్ని సార్లు విన్నవించినా..: కడప నాగరాజుపేటలో నివాసాల మధ్యలో నుంచి వెళ్తున్న కాలువ వ్యర్థాలతో నిండింది. కొందరు మురుగు ముందుకు వెళ్లకుండా కాలువను పూడ్చేశారు. గత రెండేళ్ల నుంచి పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. **- కరీముల్లా, నాగరాజుపేట, కడప**

వ్యర్థాలు పేరుకుపోయాయి : నగరంలో అరవింద్‌నగర్, ఎర్రముక్కపల్లె ప్రాంతాల్లో కాలువల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు కదలక నిలవడంతో దోమల ఉద్ధృతి పెరిగింది. కాలువలు శుభ్రం చేయడంలేదు. అధికారులు స్పందించి వాటిని శుభ్రం చేస్తే సమస్య ఉండదు. **- కిరణ్, అరవింద్‌నగర్, కడప**

నాగరాజుపేటలో నివాసాల వెనకాల ఉన్న కాలువ మొత్తం పూడికతో నిండిపోయింది. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తొలగించలేని పరిస్థితులున్నాయి. దుర్వాసన, దోమలతో స్థానికులు అల్లాడుతున్నారు. కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

కాలువల్లో పూడిక తొలగిస్తాం : నగరంలోని పెద్ద కాలువల్లో ఇది వరకే పూడిక తొలగింపు పనులు చేపట్టాం. నివాసాల వెనకాల, వేరే కాలువల్లో పేరుకున్న పూడిక, జమ్ము, వ్యర్థాలను యుద్ధప్రాతిపదికన తొలగించేలా చర్యలు తీసుకుంటాం.
- చంద్రశేఖర్, పారిశుద్ధ్య విభాగం అధికారి, కడప కార్పొరేషన్

సుపరిపాలనతోనే స్వచ్ఛతలో మూడో స్థానం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే : తాము అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి కడపను పరిశుభ్రంగా ఉంచేందుకు తీసుకున్న చర్యల నేపథ్యంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో కడప నగరానికి మూడో స్థానం లభించిందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేవాప్రజ్ఞాం కడపకు 31వ స్థానం రాగా ర్యాంకుల్లో మూడో స్థానం లభించిందన్నారు. ఏడాది కాలం నుంచి నగరపాలక అధికారులతో కలిసి తాము మూడు డివిజన్లలో పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదనపు కమిషనర్ రాకేష్‌చంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం 90 ఆటోలతో ఇంటింటా చెత్త సేకరిస్తున్నామన్నారు. మన కడప స్వచ్ఛ కడపలో భాగంగా రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినట్లు వివరించారు.

మారుతీనగర్ : ఆడికృత్తిక మహోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మహావీర్ కూడలిలో వెలిసిన సుబ్రహ్మణ్య స్వామిని ఎమ్మెల్యే మాధవి, తన కుమారుడు శ్రావణ్‌రాజురెడ్డితో కలిసి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కడప విద్య : కడప నగరం ఆగాడి వీధిలోని మున్సిపల్ ఉర్దూ హైస్కూలును శుక్రవారం ఎమ్మెల్యే మాధవి సందర్శించారు. పాఠశాల పరిస్థితులపై ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు అందించిన విజ్ఞప్తులను పరిశీలించారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.

కుమారుడితో కలిసి గోపూజ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. చెర్లోపల్లె పంచాయతీ పరిధిలోని పగడాలపల్లెలో శుక్రవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దారు అనురాధ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ చల్లని దొర, తెదేపా మండల సమన్వయకర్త ఎస్వీ గంగిరెడ్డి, నాయకులు అన్నమయ్య, కిశోర్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, చెంద్రాయుడు, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ, చంద్రబాబులతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం : సీపీఐ

ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య

మారుతీనగర్, న్యూస్‌టుడే : దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య విమర్శించారు. శుక్రవారం కడపలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి 7వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి పలు కూడళ్ల మీదుగా విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ సమావేశ మందిరం వరకు నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలతో ప్రదర్శన చేశారు. అనంతరం జెండా ఆవిష్కరించి ఆ సమావేశ మందిరంలో నిర్వహించిన మహాసభలో ఈశ్వరయ్య మాట్లాడారు. మోదీ, చంద్రబాబు డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చివేశారని ఆరోపించారు. సభలో జిల్లా కార్యదర్శి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి, చంద్రశేఖర్, వేణుగోపాల్, విజయలక్ష్మి, సుధాకర్, మద్దిలేటి, నాగార్జునరెడ్డి, చెంచయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక రెవెన్యూ స్థలమే

కమలాపురం : వల్లూరు మండలం దుగ్గాయపల్లె గ్రామానికి చెందిన శ్మశానవాటిక స్థలం అటవీ శాఖకు చెందినది కాదని, ఆర్ఎస్ఆర్ ప్రకారం రెవెన్యూ పరిధిలోని భూమే అని తహసీల్దారు శ్రీవాణి పేర్కొన్నారు. ఇటీవల ఆ భూమి అటవీ శాఖకు చెందినదని ఆ శాఖ అధికారులు ఆ స్థలానికి దారి లేకుండా గేట్లు ఏర్పాటు చేశారు. దీంతో చేసేది లేక గ్రామస్థులు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు శుక్రవారం సాయంత్రం ఆర్ఐ సందీప్, సర్వేయర్ మహేశ్, వీఆర్వో సుబ్బరాయుడు, సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి సర్వే నం:806, 807లోని శ్మశాన వాటిక స్థలాన్ని, రెవెన్యూ దస్త్రాలను పరిశీలించారు. రెవెన్యూ స్థలంలో ఉండటంతో ఆమె అటవీ శాఖాధికారులతో చరవాణిలో మాట్లాడారు. రెవెన్యూ నుంచి ఆ స్థలాన్ని అప్పట్లో తీసుకున్నామని, పరిధిలోనిదే అని వారు చెప్పడంతో సోమవారం దస్త్రాలు తీసుకురావాలని తహసీల్దారు వారికి సూచించారు. అందుకు వారు సమ్మతించారు.

వర్షాలు కురవాలని గోపూజ

గోవుల ఊరేగింపులో భజనలు చేస్తున్న గ్రామస్థులు

పులివెందుల, న్యూస్‌టుడే : వర్షాలు కురవక, చెరువుల్లో నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె గ్రామస్థులు గోపూజ నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం, శివాలయాల్లో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగించారు. ఊరేగింపులో మహిళలు గోవులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి వర్షాలు బాగా కురవాలని వేడుకున్నారు.

విశ్రాంత పీఆర్ ఏఈ వాహనంపై దాడి

సిద్దవటం : సిద్దవటం దిగువపేటకు చెందిన విశ్రాంత పీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం వాహనంపై శుక్రవారం గ్రామ సచివాలయ ఉద్యోగి దాడి చేశారు. వాహనం వెనుక అద్దాలు పగిలి దెబ్బతిన్నాయి. విశ్రాంత ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒంటిమిట్టలో పీఆర్ ఏఈగా తాను పనిచేస్తున్న సందర్భంలో ఒంటిమిట్ట మండలం గంగపేరూరు గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంటు పనులకు సంబంధించి బిల్లులు తప్పుగా రాశారన్నారు. కచ్చితంగా బిల్లులు రాసుకుని తేవాలని ఆయనకు సూచించానన్నారు. అప్పట్లో తనపై కక్ష పెంచుకున్న ఆ ఉద్యోగి శుక్రవారం తన వాహనం వెనుక అద్దాలు పగులగొట్టారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు.

వేంపల్లెలో సత్యసాయి రథోత్సవం

వేంపల్లెకు చేరుకున్న రథం

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లెలో శుక్రవారం సత్యసాయిబాబా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి సత్యసాయి సేవా సమితి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం వేంపల్లెకు వచ్చింది. ఈ సందర్భంగా ఆ రథాన్ని గండిరోడ్డు, కడప రోడ్డు మీదుగా పుర వీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో మహిళలు రథోత్సవానికి హారతులు పట్టారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శరత్‌బాబు, వేంపల్లె కన్వీనర్ సాయినాథ్, ప్రతినిధులు గోవర్ధన్, శివరంజని, నాగసుధ, రాధాకృష్ణ, శివకిరణ్, శంకరయ్య, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

మహా వారాహిదేవి విగ్రహావిష్కరణ

మారుతీనగర్, న్యూస్‌టుడే : ఆషాఢమాసం శుభ శుక్రవారం సందర్భంగా స్థానిక అక్కాయపల్లెలోని అక్కదేవతల ఆలయం సమీపంలో శుక్రవారం శ్రీమహా వారాహిదేవి విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మ వారికి అభిషేకాలు, ప్రత్యేక హోమాలు అనంతరం అమ్మవారి విగ్రహావిష్కరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

శాకంబరిగా రాజరాజేశ్వరీదేవి

కూరగాయలతో అమ్మవారి అలంకరణ

కడప మారుతీనగర్, న్యూస్‌టుడే : స్థానిక మున్సిపల్ మైదానంలో వెలిసిన శ్రీరాజరాజేశ్వరి దేవి ఆలయంలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారికి పలు రకాల కూరగాయలు, ఆకు కూరలతో అమ్మవారికి శాకంబరిదేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి శాకంబరి అలంకారంలో దర్శమిచ్చారు. తొలుత అమ్మవారిని పట్టువస్త్రాలు, పుష్పమాలికలు, ఆభరణాలు, కూరగాయలతో సుందరంగా అలంకరించారు.

వేంపల్లె : వేంపల్లె అమ్మవారిశాలలో వెలిసిన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారిని పలు రకాల కూరగాయలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అనంతరం కర్ణాటక నుంచి తెప్పించిన కూరగాయలు, పండ్లతో అలంకరించారు.

పులివెందుల : పులివెందులలోని శ్రీరామలింగ చౌడేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం ఘనంగా అష్టమి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే : స్థానిక రైతుబజారులో కూరగాయలు కిలో ధరలు **(నిన్నటివి)** ఇలా... బంగాళదుంప- 35, క్యాబేజి- 25, క్యారెట్- 60, బీన్స్- 75, బీట్‌రూట్- 40, కీర- 40, దోస- 35, దొండకాయలు- 40, ముల్లంగి- 35, అల్లం - 70, కాలీఫ్లవర్ -40, క్యాప్సికం - 60, టమాట - 24, మిరపకాయలు - 58, వంకాయలు - 25, బెండకాయలు - 30, బీర - 35, కాకర - 40, మట్టిక్కాయ - 40, చిక్కుడు- 50, అలసందకాయలు - 40, అనపకాయలు - 55, ఉల్లిపాయలు - 25, మునగకాయలు - 50

క్రమ శిక్షణతో కూడిన విద్యనందించండి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే : విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యనందించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రవర్తన, చదువు తదితర వాటిపై ఆయన ఆరా తీశారు. అధ్యాపకులు కూడా పిల్లలు ఏవిధంగా ప్రవర్తిస్తున్నారని గమనిస్తూ వాటికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. కళాశాలలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. సింహాద్రిపురం మండలం బలపనూరుకు చెందిన చరణ్ అనే పేద విద్యార్థికి గుండె సంబంధిత సమస్య ఉందని అధ్యాపకులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పూర్తి వివరాలు ఆరా తీసి వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ కె. లీలాధర్‌రెడ్డి, అధ్యాపక సిబ్బంది, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, తెదేపా నాయకులు మహేశ్, జ్ఞానేశ్వరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

Sri Rama Swamy Temple
Pothulapalli(V), Thonduru (M), Kadapa District
e-Procurement Tender
NIT No. P/COE/454/2024 Dt: 07-03-2024
E-Tenders are invited through the e-Procurement portal for the **Reconstruction of Temple.** Interested bidders may visit the official website **www.apeprocurement.gov.in** for detailed information, eligibility criteria, and submission guidelines.
Trustee

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
118వ వ్యవస్థాపక దినోత్సవం

★ బంగారు రుణం 15 నిమిషాల్లో చేయబడును.
కె.రవిప్రకాష్, గోల్డ్ అప్రైజర్
బ్యాంక్ ఆఫ్ బరోడా, పులివెందుల.
సెల్ : 9985562043

ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం
నా మీద నమ్మకంతో నన్ను గోనుమాకులపల్లె PACS ఛైర్మన్‌గా నియమించినందుకు పెద్దలు శ్రీ పుత్తా నరసింహారెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీ పుత్తా చైతన్యరెడ్డి గారికి ధన్యవాదాలు.
నేటి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక ఆహ్వానం.

సుంకిరెడ్డి వెంకటరమణారెడ్డి
సొసైటీ చైర్మన్, గోనుమాకులపల్లె,
పాయసంపల్లె, వి.యన్.పల్లె (మం).

కృతజ్ఞతాభివందనములు

గౌ॥ శ్రీ పుత్తా నరసింహారెడ్డి గారికి,
కమలాపురం ఎమ్మెల్యే
గౌ॥ శ్రీ పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి గారికి



లేబాక నాగేశ్వరరెడ్డి
వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్,
వల్లూరు, కమలాపురం (మం), కడప.

(c) eenadu